75 f3

ఆంధ్ర విశ్వకళాపరిషద్ గ్రంథమాల
(15-వ ప్రచురణము)

శ్రీ ర స్తు

వైయాకరణపారిజాతము

ఆంధ్రవిశ్వకళాపరిషత్

కళాశాలా పండిత

వఝ్ఝల చినసీతారామస్వామిశాస్త్రి

విరచితము.



వాల్తేరు

1937

మద్రాసు

ఆనందముద్రణాలయమునందు

ముద్రితము.

స్వరస్వామ్య సంకలితము] [వెల : 3-0-0

కృతిసమర్పణ శీర్షరత్నములు.

సీ. సర్వసర్వంసహా ధూర్వహాత్తేజక
తేజుఁ డే పశ్చిమోద్దీపకుండు
భారతసామ్రాజ్య శౌరిసేనాని యం
చలరు నేఘను "కే. సి. ఐ. ఇ" బిరుద
మానరబుల్ బిరుదాంక సార్థకముగా
మన్నింతు రాంగ్లసమ్రాట్టు లెవనిఁ
జెన్నపురీరాష్ట్ర సింహాసనాధ్యక్షు
సచివాగ్రగణ్యుఁ డే శక్తిశాలి
ప్రథితాంధ్రవిశ్వకళాపరిషత్తు ప్రా
భాస్వల రేభూపసత్తముండు
వైరిగోవృషభాల పాలిటికి బెబ్బులి
బొబ్బిలి నేలు నే భూపతీంద్రుఁ

తే-గీ. డట్టి-సర్-రాజ-రావు శ్వేతాచలపతి
రామకృష్ణరంగారావు రాజచంద్ర
మో మహాప్రభుశేఖరు నోపుఁగాక.
శ్రీతి శ్వేతాద్రిపతి రామకృష్ణ విభుఁడు.

{ శీర్షము = సీసము.
పద్మ = పద్మము,
పద్మ వంశము. }

సీ. కవిసార్వభౌముండు గణుతింపఁగాఁడను
సాహిత్యసామ్రాజ్యచక్రవర్తి
రావుసర్వజ్ఞ సింగావనీకాంతుండు
పార్థివాగ్రణి మీదు వంశకర్త
కారుణ్య మిత్రతా వీరతా ప్రభుతలఁ
దనియించి వంగివాకను జయించి
మెహరుబాన్. దోస్తాన. బహదరు. సాహెబు
రంగరా వాది కోత్తుంగవంశ్య
బిరుదాల 'పాదుషా' గురుతెఁ జూపఁగఁ గాంచు
పెదరాయ లింగప వేంకటేంద్ర

భువనేశు లవనీశ భవదీయ వంశంపు
    ముక్తాఫలంబులై పొగడు గనిరి
వేలకువేలిచ్చి వేణుగోపాల సీ
    తారామ దేవతాగారములకు
శాశ్వతస్థితిగ యాస్మాకవృద్ధప్రపి
    తామహ శ్వేతాద్రి ధరణి విభుఁడు
విద్యాప్రియుం డాంధ్రవిశ్వకళాపరి
    షద్గౌరవాధ్యక్షు సత్తముండు
మాతాత వేంకట శ్వేతాచలేశ్వరుం
    డాంధ్రగీర్వాణ వృద్ధ్యర్థమూర్తి
లక్షరూప్యము లీయ రాజేంద్ర పరిషత్తు
    ప్రచురించు నిట్టి సద్గ్రంథశతము
జనరంజనంబునం జనపి నాక్పాలనం
    బున రామదేవుఁ డనఁ బొగడు గనిన
శ్రీవేంకట కుమార కృష్ణ రంగారావు
    జగతీశ్వరుండు మా జనకుఁ డీశ
సర్వవిధంబులం బూర్వరాజాళిగ
    లోకోత్తర గుణోత్తముండ వౌచు
శౌర్యధైర్యౌదార్య వీర్యగాంభీర్యసు
    స్థైర్య ధీరోదాత్త చర్యుఁడౌచు
నుత్తరోత్తరవృద్ధి * నుదిత ముదితముగాఁ
    గుల ముద్ధరించు సద్గుణుఁ డవౌచు
ససహాయశూరత కడ నిడి గాదంచుఁ
    బెనఁగు జష్టిసుపార్టి విభుఁ డవౌచు
నాంగ్లేయ సార్వభౌమానుకూల్యంబున
    రాజభక్తికిని దార్కాణ వౌచు
దీనాసమర్థ ప్రజానురంజనముగాఁ
    బాలించు రాజతా శాలి వౌచుఁ

---

* "ఇదం వో యాజ్యానా ముదిత ముదితం యత్కులమభూత్"
(అనర్ఘరాఘవము, ౧ అంకము.)

తే-గీ. బరఁగు విద్వత్కవీశ్వర పారిజాత
జగతి వైయాకరణ పారిజాత సుమము
కృతిని గాన్కగ నీకు నంకిత మొనర్తుఁ
గొనుము జయమంగళంబులం గనుము చిరము. ౨

మ. సరసత్వంబు నుదారతాగరిమయుం సాద్గుణ్యముం గల్గు భూ
వర చంద్రుండవు వరుండవు సత్కృతికి సంప్రాప్తించు భాగ్యంబు బం
గరపుం భూషకు రత్నసంఘటనభాగ్యంబంచు శ్రీ రెడ్డిరాట్
పరిషత్స్వామి విమర్శకాగ్రణి ఘటింపం గల్గెఁగాదే భవ
ద్వరతాలాభము తావకీనపదవీధామంబు సామాన్యమే. ౩

ఉ. భూమిసుతాధినాథు పరిపూర్ణ కృపామహిమంబునం భువిం
దామర తంపరై వెలయుతం భవదీయకులంబు; రాజ్యముల్
శ్రీమగులంగ విస్తృతిని జెందుఁ; దగున్ నెల మూఁడు వర్షముల్
సేమము పాఁడి పంటయు నశేష జనోన్నతి నీదు మండలిన్. ౪

శ్లో. వాగ్దేవతాం కమలభూ ర్వదనేన యావ
ద్యావచ్చ లోకజననీం హృదయేన విష్ణుః
అంగేన శంభు రపి యావ దుమాం దధాతి
తావ ద్దధాతు విభు రేష చ రాజ్య లక్ష్మీమ్. ౫

విశాఖపట్టనము.
10-12-1936.

ఇట్లు,
కృతిసమర్పించు విధేయుఁడు
గ్రంథకర్త,
వజ్ఝల చినసీతారామస్వామిశాస్త్రి

విజ్ఞప్తి.

విచక్షణులారా, ఆంధ్రశబ్దచింతామణి నన్నయభట్టారక విరచితమనియు నయ్యది యాంధ్రవ్యాకరణప్రపంచమునఁ బ్రాథమిక మగుటంజేసి సంస్కృతసమ శబ్దానుశాసనము ప్రధానముగను నచ్చాంధ్రభాషానుశాసనమప్రధానముగను రచింపఁబడినదనియు నద్దానియందలి పరిశిష్టవిషయములను విపులముగఁ బూరించుటకయి యథర్వణాచార్యునిచే వికృతివివేక మనెడి యథర్వణకారికావళి రచింపఁబడినదనియు నా రచించియున్న చింతామణి విషయపరిశోధనమున విపులవిమర్శన పురస్సరముగ సిద్ధాంతీకరించి యుండుటచే నిట మరలఁ దద్విషయిక విమర్శనము చేయుట యనావశ్యకము. అట్టి నన్నయాథర్వణ గ్రంథములను జోడించి యావశ్యకతనుబట్టి యితరలక్షణ గ్రంథభాగములను నా రచించిన కారికలను నచ్చటచ్చటఁ జేర్చిన నన్నయాథర్వణీయ మనెడి మహాకవిప్రయోగమూల కాంధ్రభాషాస్వరూప నిరూపకమగు గ్రంథమును మూలముగఁగొని యద్దాని కితరాంధ్రలక్షణగ్రంథప్రపంచపరిశీలన పూర్వకముగను, వైదిక లౌకిక సంస్కృతభాషా వ్యాకరణ సంబంధ పరిశీలనపూర్వకముగను, ప్రాచీన మహాకవిప్రయోగ ప్రపంచ ప్రదర్శనపరిశీలన పూర్వకముగను, నితర ద్రావిడభాషాసంబంధి విశేష విమర్శనార్థక తొలుకాప్య కర్ణాటభాషాభూషణాది ద్రావిడవ్యాకరణ విషయ ప్రదర్శన పరిశీలన పూర్వకముగను, విపులమగు వ్యాఖ్యానముచేయుట యేతద్గ్రంథ పరమోద్దేశము. ఆంధ్రభాషా వాఙ్మయ కూలంకషపాండిత్య సంపత్తికి "శాస్త్రమపౌరుషమాద్యం। ప్రాయికనిత్యప్రయోగలక్ష్మైతత్। దృశ్య" మిత్యాది నన్నయభట్టారక సూక్తిచొప్పున వ్యాకరణ సంస్కార సంస్కృత సంస్కృతభాషావాఙ్మయ పరిజ్ఞానమేగాక యితర ద్రావిడభాషా వైదుష్యమును నత్యావశ్యకమనుటలో విప్రతిపత్తి లేదు.

గ్రాంథికాంధ్రభాషాస్వరూప నిరూపణవిషయమునఁ గథావస్తునిర్వహణ పరతంత్ర ప్రాచీనమహాకవి గ్రంథములలోని కవిప్రయుక్తములె యని విశ్వసింపఁదగిన సాధారణముగా మార్పురాని స్థలములందలి ప్రయోగ విశేషములతోపాటుగఁ బ్రాచీనగ్రాంథికాంధ్రభాషానుశాసనైకతానములగు నాంధ్రశబ్దచింతామణి వికృతివివేకాది ప్రాచీనలక్షణ గ్రంథములును బ్రాచీనమహాకవికృతములె యగుటంజేసి పరమ ప్రామాణికము లనుట నిర్వివాదాంశము. కాన, నట్టివానికి వ్యాఖ్యానముచేయుట ప్రాచీనగ్రాంథికాంధ్ర

భాషాసేవకుల కత్యంతోపకారకమును వ్యాఖ్యాకర్తకు ధన్యతాపాదకమును నై యుండు ననుటలో సందియము లేదు.

ఇప్పటికి వెలయించిన యీ యాఱు ప్రకరణములలోను దన్త్యన ప్రకరణమును ననుస్వార ప్రకరణమును నతుర ప్రకరణమును నంతస్థప్రకరణములోని రేఫ ఱకారవిషయమును మిక్కిలిగ విపులీకరింపఁబడినవి.

ఆంధ్రభాషలో వైకృతశబ్దముల తెగయు మిక్కిలి విశాలమైనదియై కాన, సంస్కృత శబ్దప్రపంచము వికృతినందిన పద్ధతులను నట్టి వికృతులు కల్గుటలోని శబ్ద తత్త్వశాస్త్రసిద్ధములగు నుపపత్తులను లఘువుగానైన దెలిసికొనుట యత్యావశ్యకమై యున్నది. అందు వికృతులు కల్గు జాడలు మాత్రమలంతిగ నర్వాచీనమగు కవిసంశయ విచ్ఛేదమున వివరింపఁబడి యున్నవి.

వర్ణోచ్చారణశుద్ధి. వర్ణవైశేష్యనిర్ణయము, వికృతిశబ్దావిర్భావములోని భాషా పరిణామోపపత్తిజ్ఞానము, మున్నుండట సంధిప్రభృతి వ్యాకరణ కార్యసాధన ప్రక్రియోపపత్తిజ్ఞానము, మున్నగు ననేక భాషాశాస్త్రవిషయముల కతుర తత్త్వశాస్త్రము మూలభూతమైయున్నది. అట్టి విషయ మాంధ్ర వ్యాకరణాభ్యాసకులకేగాక తాకిక సంస్కృత వ్యాకరణాభ్యాసకులకు సైతము విస్తరించి యుపదేశించు సంప్రదాయమె లేదు. అట్టి శాస్త్రము నుపపాదించు గ్రంథ మాంధ్రవాఙ్మయమున నిప్పటికిని వెలసియుండలేదు. వైదిక సంస్కృత వ్యాకరణములలో మాత్రమె యిట్టి శాస్త్రము విస్తరిల్లియున్నది.

అనుస్వార చరిత్రమింకను పింతదశలో నున్నది. హ్రాస్వముమీఁది యర్ధానుస్వారమునుండి పూర్ణానుస్వారమును జంతామణి సాధించుచున్నట్లు హోబలపతి వ్యాఖ్యచేసియుండెను. నన్నయ భట్టారకునకు ముందు సైతమర్ధానుస్వారము పూర్ణానుస్వారరూపముగనో యనునాసికరూపముగనో లిఖింపఁబడెడిదని కొందఱు విమర్శకులు వ్రాయుచున్నారు. అనుసున్న కర్ధచంద్రాకార లిపి నాధునిక ముద్రణకర్తలు కల్పించిరని కొందఱు తలంచుచున్నారు.

ఇంక రేఫ ఱకారవిషయకములగు సధర్వణకారికల యర్థమె దుర్జ్ఞేయమై యున్నది. వీనికి వింతవింతలగు విపరీతార్థములను గొందఱు పండితులు చేసియున్నారు.

పయి కారణములచేతఁ దత్తద్విషయములను గొంత విస్తృతమగు విమర్శనముతో వ్రాయవలసివచ్చెను. ఉచ్చారణ భ్రష్టములగు నర్ధానుస్వార శకటరేఫముల విషయమున నింతవిరివిగ వ్రాయనేల యని యెంతమాత్రమును దలంపరాదు. ప్రాచీన గ్రాంథికాంధ్రభాషా విషయమున వాని పరిశోధన మత్యావశ్యకమనియు నేఁటికిని బ్రామాణిక గ్రాంథికాంధ్రభాషా లేఖన

ముద్రణాదులలో నయ్యవి పట్టుదలతోఁ బాటింపఁబడుచునే యున్నవనియుఁ బాఠకమహాశయులు గ్రహింతురుగాక.

పఱిగన్నడము తమిటము మున్నగు నన్యదేశ్య శబ్దములలో వెలయు చున్న ఱకారపు లిపి 'ఱ' అనురీతిని దమిళముసందును 'ఱ' అను రీతిని ప్రాచీ నాంధ్రకర్ణాట సాధారణ లిపియందును నుండుటంజేసి, యట్టి శబ్దముల నుప యోగించునపుడా యాంధ్రకర్ణాట సాధారణలిపి యిం దుపయోగింపఁబడుచు వచ్చెను. నన్నయభట్టారకుని నాఁటి కిట్టివర్ణము తెల్గున, డకారాది రూపముగఁ బరిణమించి యుండుటంజేసి, యది యిందలి యచ్చాంధ్రవర్ణసమామ్నాయ మైన గ్రహింపఁబడదయ్యెను.

ఆంధ్రశబ్దచింతామణి కీవఱకుఁ బుట్టియున్న వ్యాఖ్యలలో విపులమయి యున్న సంస్కృతభాషామయమగు కవి శిరోభూషణమును రచించిన యాతని పేరు పురాణగాథలలో స్పష్టము "అహోబిలుఁడు" అని చెప్పఁదగియున్నను నీవఱకున్న లిఖితముద్రిత గ్రంథములందెల్ల "అహోబలపండితుఁడు, అహో బల పండితీయము" అని యిట్లు వెలసియుండుటంజేసి సంజ్ఞావిషయమున నట్లు పేర్కొన్నను క్షతిలేదన్న తలంపునఁ నట్టిపేరులిందు మార్పలేదు. (చూడుఁడు- ఆంధ్రవిజ్ఞాన సర్వస్వము, అహోబలశబ్దము.) మఱియు నహోబల శబ్దభవ మగు తద్భవరూపము "ఓబల, పౌబల ఓబ, ఓబమ్మ" అను రీతిని గ్రంథములలో వెలయుచుండుటంజేసి ప్రాచీన పండిత వ్యవహారము నందును 'అహోబల' అను వ్యవహారమె యుండెడిదని విశదమగుచున్నది. "ఓబాంబికాయాం సమపక్షితీంబాత్" (సదాశివదేవరాయుల దానశాస నము ఎపిగ్రాఫియా ఇండికా, ౪ పుస్తకము, ౧ పుట.)

నేను శ్రీ విజయనగిర మహారాజులవారి సంస్కృతకళాశాలయం దాంధ్ర ప్రధానోపాధ్యాయుఁడుగ నున్నపుడె నన్నయాథర్వణ గ్రంథములను జోడించి యద్దాని వ్యాఖ్య రచనమునకుఁ దగు సామగ్రిని సమకూర్చుకొను చుండెడివాఁడను. అట్లాంధ్రభాషా వాఙ్మయ పరిశోధనముచేయు సందర్భ మున నావఱకు రచించియున్న నను చరిత్రవిమర్శన హరిశ్చంద్రనలోపాఖ్యాన విమర్శనములకుఁ దోడుగ నథర్వణకారికావళీ విమర్శనమును సంతరించి, బాల సరస్వతీయ విమర్శన చింతామణివిషయ పరిశోధనముల రచనమునకుఁ గడం గితిని. ఇంతలో నేను జెన్నపురి విశ్వవిద్యాలయాంధ్రభాషా వాఙ్మయ పరి శోధకసభ్యుఁడుగ నియమింపఁబడుటచేతి దీర్ఘపరిశోధనము చేయుచు, నట్టి గ్రంథముల రచనమును గొనసాగించుట కవకాశము చిక్కెను. కాఁగా, నచట నున్న మూఁడేండ్లలో నా రచింపఁబూనియున్న నన్నయాథర్వణీయ వ్యాఖ్యాన మగు వైయాకరణ పారిజాతమనెడి గ్రంథమునందలి యీ మొదటిభాగ

మాఱు ప్రకరణములను రచించితిని. నేను దీనిని ముద్రింపించుకొని దీని స్వామ్యము ననుభవించుట కుదారహృదయులగు శ్రీ మద్రాసు విశ్వవిద్యాలయమువా రనుగ్రహించిరి. పిమ్మట నేను శ్రీ యాంధ్రవిశ్వకళాపరిషత్కళాశాలయం దాంధ్రోపాధ్యాయుఁడుగ నియమింపఁబడి యపు డాంధ్రవిశ్వకళాపరిష దుపాధ్యక్షులయియున్న శ్రీ ప్రొఫెసర్, సర్, సర్వేపల్లి రాధాకృష్ణ పండిత, కె. టి; యమ్. ఎ; డి. లిట్; వారితోనే తద్గ్రంథవిషయమును బ్రసంగించి ముద్రణరూపమున దీని వెలయింపవేఁడఁగా నమ్మహాశయు లాంధ్రవిశ్వకళాపరిషత్తువారి ప్రచురణములలో నొకటిగా నా యీ గ్రంథముండున ట్లేర్పాటుచేయ, శ్రీ సిండికేటువా రద్దాని నామోదించి నా భాషాసేవకుఁ బ్రోత్సాహ మొసంగిరి. పిమ్మట, నాంధ్రవిశ్వకళాపరిష దుపాధ్యక్షపదవి నధిరోహించిన పండిత విద్వత్కాగ్రేసరులగు శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి యమ్. ఎ; (Cantab) యమ్, ఎల్. సి; వా రట్లారంభింపఁబడిన యేతద్గ్రంథముద్రణమును బూర్ణముగావింపించి, దీనిని వెలయింపఁజేసిరి. పై రీతి నేతద్గ్రంథవ్యాప్తికి మూలహేతులగు ప్రభుమహాశయులందఱయెడలను, నే నత్యంత కృతజ్ఞుఁడ నగుచున్నాను.

ఈ గ్రంథమందలి తమిళ మలయాళభాషావిషయముల పరిశీలనమునకు వలయు తత్తద్వ్యాకరణాది గ్రంథసారములను నాకుఁ దెలిపిన తమిళాంధ్రకటర్ణామలయాళ భాషావిశారదులగు విద్వాన్, వి. వేంకటరాజులురెడ్డిగారియెడలను (మద్రాసు విశ్వవిద్యాలయమువారి తమిళ భాషావాఙ్మయ పరిశోధకసభ్యులు) కర్ణాటభాషావ్యాకరణాది విషయములను దెలిపినసంస్కృత కర్ణాటభాషా పాండిత్య పరిపూర్ణులగు శ్రీమాన్, హెచ్, శేషయ్యంగారు, ఆచార్యులుగారి యెడలను (మద్రాసు విశ్వ విద్యాలయమువారి కర్ణాట భాషా వాఙ్మయ పరిశోధక సభ్యులు) నే నత్యంత కృతజ్ఞుఁడ నగుచున్నాను. "

పాఠక మహాశయులు సావధానముగ నా యీగ్రంథమును జిత్తగించి యిందలి గుణలేశములను మన్నించి స్వభావ సులభమగు సమ్మోదము నందుదురు గాక.

అచిరకాలములో నేతద్గ్రంథశేషమును వెలయించు నుత్కంఠతో నున్నవాఁడను, శ్రీమదాంధ్ర వాగ్దేవతా కటాక్షమునఁ గొలఁది కాలములో గ్రంథపూర్తిని గావించి కృతార్థత నందుదునని విశ్వసించుచున్నాను.

విశాఖపట్టనము
5-11-1936.

ఇట్లు గ్రంథకర్త:
వజ్ఝల చినసీతారామస్వామి శాస్త్రి.

విషయసూచిక.

గ్రంథాదిసందర్భము. I



విషయ సంఖ్య.

విషయ సంఖ్య.

II తద్భవప్రకరణము.

విషయ సంఖ్య.

విషయ సంఖ్య.

అక్షరప్రకరణము.

విషయ సంఖ్య.

౧౭౯. తాలవ్యములు. యకారోచ్చారణమున జిహ్వాంతము తాలువును దాఁకు ననెడి యాధునిక మతము సరికాదు.

౧౮౦. ఓష్ఠ్యములు—వీనికి మీఁది పెదవి స్థానము; క్రింది పెదవి కరణము.

౧౮౧. ఓష్ఠ్యముల స్థాన కరణైక్యము శుక్లయజుః ప్రాతిశాఖ్యమునఁ జెప్పఁబడినది.

౧౮౨. మూర్ధన్యములు.—

౧౮౩. రేఫ ఋ వర్ణములు మూర్ధన్యము లనుట సరికాదు.

౧౮౪. బర్త్స్వ్యము కాము, బర్స్వ్యము; అది రేఫమునకు స్థాన మను నాధునికోక్తి సరికాదు.

౧౮౫. శాస్త్రీయములగు స్థానకరణముల నించుక తప్పించియు నాయాయి వర్ణములను బలికింప వచ్చును; కాని యట్టి యుచ్చారణములు దుష్టము లనిపించుకొనును.

౧౮౬. రేఫోచ్చారణమున జిహ్వాగ్రమునఁ గంపము కల్గుననెడి పాశ్చాత్యాశయము సరికాదు—అట్టి కంపము ఱకారోచ్చారణమునఁ గల్గును.

౧౮౭. అంతస్థముల లఘ్వలఘుతలు. అలఘు లకారోచ్చారణము చిరకాలము క్రిందటి నుండియు సంస్కృతమునఁ గలదు. లఘ్వలఘువులు వేర్వేఱు వర్ణములు కావు.

౧౮౮. దుఃస్పృష్ట డకార ఢకారములు.

౧౮౯. ఈ దుఃస్పృష్ట డకారము ప్రాఁగన్నడమువంటి సంస్కృత శబ్దములలోను నగపడుచున్నది. ద్రావిడ భాషలలో నైతే మిది డకార మూలకమును ళకారముగఁ బరిణమించునదియునై యున్నది. డకారముగఁ బరిణమించుటయు గలదు.

౧౯౦. సంస్కృతమునందు నైత మీ దుస్స్పృష్ట డకారమును ళకారముగఁ బలుకసాగిరి.

౧౯౧. అప్పకవియు నీ సంస్కృత డకారమును ళకారముగ భావించెను. ఆధునిక పండితులును నట్లే తలంచుచున్నారు. ఇది సరికాదు.

౧౯౨. "రలయో" రిత్యాద్యభేద ప్రతిపాదక కారిక స్థానైక్యబోధకము కాదు. అది శ్లేషాదులకయి చెప్పఁబడినది.

౧౯౩. మూర్ధన్య ళకారము ద్రావిడ భాషలలోఁ గలదు.

౧౯౪. ఇట్టి ద్రావిడళకార సంపర్కమునఁ నే యలఘు లకార దుఃస్పృష్ట డకారము లుచ్చారణమునందును లేఖనమునందును ద్రావిడ ళకార సామ్యము నందుచున్నవి.

౧౯౫. దంత్యములు—

౧౯౬. రకార లకారస్థాన విషయమునందలి యభిప్రాయ భేదములు.

౧౯౭. లకార మీషత్ స్పృష్టము కాదనియు స్పృష్టప్రయత్నవంతమే యనియుఁ బాశ్చాత్య పండితులు చెప్పుట సరికాదు.

విషయ సంఖ్య.

విషయ సంఖ్య.

విషయ సంఖ్య.

౨౪౨. పయి వార్త్తికమున దీర్ఘ ఌకారము విధేయమనెడి శబ్దకల్పద్రుమ సమన్వయము.

౨౪౩. భట్టోజీ దీక్షిత మతము ననుసరించుచు వాచస్పత్య కోశకర్త్త పాణినీయ శిక్షలో దుఃస్పృష్ట శబ్దమునకుఁ జేసిన యర్థము.

౨౪౪. వాచస్పత్యకోశకర్త్త సమన్వయమునందలి యనుపపత్తులు.

౨౪౫. నన్నయ దుఃస్పృష్ట ఌకారముతోనె పంచాశత్సంఖ్యను బూరించెను.

౨౪౬. అనంతామాత్యుఁడు క్షకారముతోఁ బంచాశత్సంఖ్యను బూరించెను.

౨౪౭. అనంతామాత్యమతమును నిరసించుచు నహోబలాప్పకవులు ళకారముతోఁ బంచాశత్సంఖ్యా పూరణము గావించిరి.

౨౪౮. అహోబలాప్పకవుల మతములోని యసంగతి.

౨౪౯. ఋౡ వర్ణా విత్యాదికారికావ్యాఖ్య. ప్రాకృతమున లోపించిన సంస్కృతవర్ణములు. ప్రాకృతమునకు వర్ణములు నలువదియనుటచేత నయితము ఌకారము సంస్కృత వర్ణమనెడి నన్నయాభిప్రాయము దృఢపడుచున్నది.

౨౫౦. ప్రాకృతవర్ణసమామ్నాయమును జెప్పునెడి ఋౡ వర్ణావిత్యాద్యప్పకవీయోదాహృత వచన మప్పకవి చెప్పినట్లు హేమచంద్రునిదనుట విశ్వసనీయము కాదు.

౨౫౧. వరరుచి హేమచంద్రాదుల వనుచు నహోబలపతి యుదాహరించిన కారికలును లక్ష్మీధర పండితోదాహృత కారికలును సరియై యుండలేదు.

౨౫౨. పయి వచనములు మహారాష్ట్రి ప్రాకృతము నే యుద్దేశించి చెప్పఁబడినవి.

౨౫౩. పయి వచనములందలి లోపములు.

౨౫౪. దుఃస్పృష్టము ప్రాకృతమునలేదు. అయ్యది ప్రాకృతమున ళకారమై కాలక్రమమున లకారముగఁ బరిణమించిన దనుటకు నిదర్శనములు గలవు.

౨౫౫. నన్నయభట్టును మహారాష్ట్రి ప్రాకృతమునకే వర్ణసమామ్నాయము నలువదియని చెప్పెననుట నిశ్చయము.

౨౫౬. 'అయి ఐ' అను సూత్రము చొప్పున 'ఐ' కారము న్నను ఐకారము లోపించె ననుటకు క్షతిలేదు. సంస్కృతశబ్దములలోనుండి లోపించినవి పదియని గ్రహింప నగును.

౨౫౭. పయి సమన్వయ పద్ధతినె యనుసరించి యహోబలపతి ప్రాకృతభాషావట్కము యొక్క వర్ణసమామ్నాయము నలువదియని సాధింపఁజూచెను. అందలి లోపములు.

౨౫౮. అలఘు లకారమును జేర్చి యహోబలపతి పయిరీతిని సమన్వయించుటయు నన్నయాభిప్రేతము కాదు.

౨౫౯. అలఘు లకారము ప్రాకృతమునఁ గలదు. కాని, యది వేఱువర్ణము కాదు.

౨౬౦. 'ళోలః' అనియా? 'లోళః' అనియా? అందలి విధేయము లఘు లకారమా?

విషయ సంఖ్య.

విషయ సంఖ్య.

IV. అనుస్వార ప్రకరణము.

విషయ సంఖ్య.

౩౩౬. చీకు శబ్దము సఖండ మను శబ్దరత్నాకరకర్త యాశయము సరికాదు. కాఁగా దానినిబట్టి సాధించిన చీకటిశబ్ద సబిందుకతయుఁ బరాస్తమగుచున్నది.

౩౩౭. కొందఱంగీకరించిన ఖండపూర్ణ ప్రాసము గ్రాహ్యము కాదు. అట్టి ప్రయోగములలో దీర్ఘపూర్వక పూర్ణముల నంగీకరించుటయె యుక్తము.

౩౩౮. దీర్ఘపూర్వక పూర్ణములను నిర్ణయించు నవ్యభిచరిత ప్రమాణములు లేమింజేసి కావలయుఁ బ్రాచీనులు రేఫ ఱకార విషయమునందు వలె నీ విషయమున గాఢ పరిశీలనము చేయలేము.

౩౩౯. శబ్దరత్నాకరకోశకర్త సఖండ శబ్దముల కిచ్చిన ప్రమాణములు సరియైనవి కావు. ఈ విషయమునందలి మార్గాంతరములు.

౩౪౦. ప్రాచీన శాసన లేఖనములును దాళపత్ర మాతృకల లేఖనములును దప్పుల తిప్పలును ననియత నియమకములును నగుటచే నవి సాకల్యముగాఁ బ్రమాణీకరింపఁ దగినవి కావు

౩౪౧. ప్రాచీన శాసనలేఖనపద్ధతులు కాలక్రమమున మాఱుచు వివిధరీతుల వెలసినవి. మొట్టమొదట బిందువుచోట వర్గపంచమములు వ్రాయఁబడెడివి.

౩౪౨. తొమ్మిదవ శతాబ్దమునాఁటికి జమలచోట బిందువు వ్రాయఁబడెడి సంప్రదాయ మంకురించెను.

౩౪౩. ప్రాచీనతమ కాలమున నరసున్నలను లేదా వానిచోట నిండుసున్నలను లేదా వర్గపంచమములను వ్రాసెడి సంప్రదాయమే లేదు.

౩౪౪. కన్నడమందువలెనె యర్ధానుస్వారము లుపేక్షింపఁ బడెడివి. ప్రాచీనకాలములోని యినేంద్రగణములు వేఱురీతి నుండెడివి. వానిలో గగ మగణాదులును నుండెడివి. వానిని గ్రహింపక యరసున్నలచోట నిండుసున్నలు వ్రాయఁబడెడివని భ్రమించుట సరికాదు.

౩౪౫. శాసన పరిష్కర్తలు ప్రతిబింబములలో లేని బిందువులను నిల్పఁజూచుట సరికాదు. ఉన్న బిందువులను లేనివానిఁగ భావింపవలె ననుటయు సరికాదు.

౩౪౬. యుద్ధమల్లుని బెజవాడశాసన కాలమునకు నైతము ఖండముచోటఁ బూర్ణమును గాఁ, దానికి బదులుగ వర్గపంచమమునుగాని వ్రాయు సంప్రదాయము రాలేదు. శాసన పరిష్కర్తలు బెజవాడ శాసనలిపిని నేఁటి తెలుగులిపితో వ్రాసిచూపుటలోఁ జాల ప్రమాదములు గలవు.

౩౪౭. నన్నయభట్టారకుఁడు ఖండము నాంధ్రమునఁ బ్రతిష్ఠించిన పిమ్మటనె యీఖండపూర్ణవ్యవస్థక లిపిపద్ధతి యంకురింపసాగెను.

౩౪౮. పైకారణములచే యుద్ధమల్లుని శాసనములోని బిందువులును వానిచోటి యనునాసికములును సాకల్యముగఁ బూర్ణములె యనఁదగును

౩౪౯. యుద్ధమల్లుని శాసనములోని ఫలబు మున్నగు బువర్ణకముచోట మువర్ణకమును బఠించుట సరికాదు.

విషయ సంఖ్య.

విషయ సంఖ్య.

౩౧౮. వర్గాక్షర పరకద్రుతము కాలక్రమమున ననుస్వార మగుచున్నది. అట్టి యను స్వార మర్ధమాత్రిక నకారజన్యమె యైనను ప్రాన్వపూర్వకత్వమున మాత్రిక మగుచున్నది.

౩౧౯. అర్ధబిందు పరిణతి విశేషములు, బిందువు తేలుటలోని యుపపత్తులు, నడి తొలి యచ్చుమీఁది పూర్ణము తేలకుండుట కుపపత్తులు.

౩౨౦. అవసానగత నమలు కొన్నియెడల లోపించునపు డవ్వియును బిందుపరిణతి ద్వారముననే లోపించుచున్న వనఁదగియున్నను, నాంధ్రు లట్టి బిందు పరిణామమును సూత్రింపలేదు. ప్రాకృతకర్ణాటములలో నట్టి బిందుపరిణతి మిక్కిలి విశాలముగ నున్నది.

౩౨౧. సమాన పదమధ్యగ తానునాసికములు బిందువులై తేలుచుఁ గాలక్రమమున లోపించును. అట్టి యనునాసికములు ద్రావిడభాషలలో నొక్కొకదాని యందు, నొక్కొక యవస్థలో నుండుటయుఁ గలదు. అట్టి శబ్దముల పట్టిక

V. అంతస్థప్రకరణము.

౩౨౨. లఘువోఽలఘువ ఇత్యాది సూత్రవ్యాఖ్య.

౩౨౩. యవల లఘ్వలఘుతలను జూపుటకు బాలసరస్వత్యప్పకవులు "హలి సర్వే షా" మ్మను పాణినీయసూత్రమును జూపుట సరికాదు. అహోబలపతి చూపిన "వ్యోర్లఘుప్రయత్నే" త్యాది సూత్రమె సరియై యున్నది. అలఘుశబ్దము నకుఁ బర్యాయముగ నీ విషయమున గురుశబ్దమును వాడఁబడుచున్నది.

౩౨౪. లకారద్వైవిధ్యము ప్రాకృతవ్యాకరణ ప్రసిద్ధము. అంతస్థములు వాఙ్మిటికిని లఘ్వలఘుభేద మాంధ్రమునఁ గలదని చింతామణి చెప్పుచున్నది.

౩౨౫. స్వరసంహితలో నుచ్చారణ సౌకర్యార్థముగ వచ్చు యకారము లఘువని సంస్కృత ప్రాకృత వ్యాకరణానుసారముగఁ జింతామణియుఁ జెప్పు చున్నది.

౩౨౬. లఘు వకార మిట్టి దని చింతామణి చెప్పలేదు. బాలసరస్వత్యాదులు ప్రథమమీఁది పకారమున కాదేశమగు వకారము లఘువని వ్యాఖ్యచేసిరి. అది సరికాదు. యకార తుల్యన్యాయమున సంహితలో నాగమముగా వచ్చు వకారమె లఘువనుట యుక్తము. అట్టిది తెల్గున మిక్కిలి యరుదు. ఈ సందర్భమున నప్పకవీయములోని సందర్భ మసంగతముగ నున్నదని తత్టీకా కర్తలు చెప్పుట సరికాదు.

౩౨౭. ర ల ల, లఘ్వలఘుతలు యవలవంటివి కావు.

౩౨౮. అట్లయినను లఘ్వలఘు యవలకువలెనె ద్వివిధ లకారములకును యతిప్రాస మైత్రిని సంస్కృత పండిత మతానురోధమునఁ జింతామణి యంగీకరించు చున్నది.

విషయ సంఖ్య.

విషయ సంఖ్య.

విషయ సంఖ్య.

విషయ సంఖ్య.

౪౨౬. వెల్లంకి తాతంభట్టు తనకవి చింతామణిలోఁ బై విషయములను వివరీకరించెను.

౪౨౭. ఇట్టి సమూలక విషయముల నప్పకవ్యాదులు నిరసించుట సరికాదు.

౪౨౮. అడిదము సూరకవి సైత మప్పకవ్యాదుల ననుసరింపలేదు.

౪౨౯. దీర్ఘ పూర్వక శకటములుండనేరవనుట సరికాదు. అట్టివి యితర ద్రావిడ భాషలందును గలవు.

౪౩౦. నన్నయ తద్భవములలో శకట రేఫములు లేవు. శకటరేఫ నిర్ణయ గ్రంథ కర్తయుఁ దద్భవములలో శకటము లుండవనియె చెప్పెను.

౪౩౧. 'అఱ, పెఱ, కఱకంఠుఁడు' అనునవి ఱకారయుతము లగునపుడు దేశ్యములు. నన్నయ వీనిని దేశ్యములనియే తలంచియుండును.

౪౩౨. నన్నయేతరకవులు తద్భవములందు ధారాళముగా ఱకారములను బ్రయోగించి యున్నారు. గొఱియశబ్దము దేశ్యము.

౪౩౩. నన్నయేతరకవుల గ్రంథములలో గురు లఘు వ్యత్యాసమును గలదు. అనఁగా నుభయరేఫక శబ్దములును గలవు.

౪౩౪. లఘుర్భవేదిత్యాది కారికావ్యాఖ్య. దీనికి ఛందఃపరముగఁ జేసిన యాధునిక వ్యాఖ్య; దాని నిరాకరణము.

౪౩౫. బాలప్రౌఢవ్యాకరణకర్త చేసిన వివరణము సరికాదు.

౪౩౬. తన నాఁటికిఁ గొన్ని శబ్దములలో రేఫ ఱకారముల ద్వైరూప్యము కనఁబడినను నట్టి ద్వైరూప్యము నంగీకరించెనేగాని, యథర్వణుఁడు వాని యతిప్రాస మైత్రి నంగీకరింపలేదు.

౪౩౭. తమిళ కర్ణాట పండితులు రేఫ ఱకారయుత శబ్దపరిశోధనము జేసియుండ లేదు.

౪౩౮. ఆంధ్రపండితు లట్లుగాక రేఫ ఱకార పరిశోధనము గాఢముగఁ జేసియున్నారు.

౪౩౯. అథర్వణుఁడు నన్నయభారత యతిప్రాస ప్రయోగములను మాత్రమె బాగుగఁ బరిశోధించెను.

౪౪౦. తాళ్లపాకము తిరుమలయ్య యీ విషయమున మొట్టమొదట గొప్ప పరిశోధ నము చేసెను. తర్వాత నప్పకవి యీ మార్గమునె విస్తరిల్లఁ జేసెను.

౪౪౧. తిరుమలయ్యాప్పకవుల రేఫ ఱకారనిర్ణయ పద్ధతులు. కూచిమంచి తిమ్మకవియు వీరిపిదప వీరిపద్ధతులనె విస్తరిల్లఁజేసెను.

౪౪౨. బద్దెపూఁడి భద్రన్న, గణపవరపు వేంకటకవి, చేసిన రేఫ ఱకార నిర్ణయ పద్య ము లసమగ్రముగ నాకు లభించినవి.

౪౪౩. ఓగిరాల రంగనాథకవి, బహుజనపల్లి సీతారామాచార్యులు చేసిన రేఫ ఱకార పరిశోధనము.

౪౪౪. నన్నయభట్టు ద్విరేఫకశబ్దాంగీకారము చేయలేదు. తిక్కనవారి రెల్ల రేఫ ఱకార ఘటిత రూపద్వయము నంగీకరించిన వారె యనఁదగును.

విషయ సంఖ్య.

విషయ సంఖ్య.

వి ష య సూ చి క.



విషయ సంఖ్య.

తత్సమములందు దంత్యత నంగీకరింపరాదు. శ్లేషసందర్భమున దంత్య తాలవ్యచజలమైత్రి విరుద్ధముకాదు.

౫-౨౫. ప్రాకృతే తద్భవేచాపీత్యాది కారికలోని ప్రాకృతశబ్ద మాంధ్రదేశ్యపరము. దానికి మహారాష్ట్ర్యాది ప్రాకృతపరముగా నహోబలపత్యాదులు చేసిన వ్యాఖ్యములు సరికావు. అధోక్షజ వచనార్థ విమర్శనము

౫-౨౬. ప్రాకృతమునందలి చజలకు దంత్యోచ్చారణము గలదనుటకుఁ బ్రమాణములేదు. మరాటీలో నిట్టి దంత్య చ జ లు గలవను కాల్డువెల్లు దొరగారి వాక్యముల తెల్గువివరణము. మాగధిలోని చవర్గ స్పష్టోచ్చారణము వేఱువిధము.

౫-౨౭. ఇట్టి దంత్యతారూప సరళోచ్చారణ మితర ద్రావిడ భాషలందును గలదు. అట్లు లేదను కాల్డువెల్లుగారి యభిప్రాయము సరికాదు.

ముఖ్యములగు తప్పొప్పుల పట్టిక

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
1	3 పంక్తి క్రిందఁ జేర్చునది.	...	1 గ్రంథాది సందర్భము.
6	23	నయావశ్యకమె	యావశ్యకమె
8	31	కుభకర్ణం	కుంభకర్ణం
14	17	జర్చించి	చర్చించి
18	27	కం॥	తే॥ గీ॥
21	29	(చూ. ౧౮ విమ)	(చూ. ౧౯. విమ.)
,,	24	త్తను	త్తునది
49	25	ప్రయోగానర్హా	ప్రయోగార్హా
53	5	ద్విచ	ద్వివచ
60	33	నిర్బంధము	నిర్బంధము
64	1 పంక్తి క్రిందఁ జేర్చునది.	......	II తద్భవ ప్రకరణము.
,,	24 పంక్తి క్రిందఁ జేర్చునది.	....	ఇది గ్రంథాది సందర్భము
,,	25	సీతా రామ పండితీయము. వైయాకరణ పారిజాతము.	వైయాకరణ పారిజాత మనెడి సీతా రామ పండితీయ వ్యాఖ్య.
69	2	ప్ర౹యా	ప్రక్రియ
75	5	ములను జేర్చు	ములకుఁ జేర్చు
78	9	సూ(ర్య)	సూ (ర్య)
,,	,,	హా(ర్య)	హా(ర్య)
,,	14	సద్భకంయ (జ)	సద్భకం (ఝ) జ
,,	19	సమల	శ స మ ల
,,	22	మకారళ్చ	శకారళ్చ
,,	23	(కవికల్పద్రుమము)	అని కవికల్పద్రుమమున శ స ల సంబంధము వ్రాయఁబడెను.
81	9	ఫోచ్చారణః	ఫోచ్చారణమ్
84	2	వర్ణములనైన	వర్ణములనైన

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
84	31	తెలున	తెల్గున
88	5	గౌరవము	గౌరవము = గురుభావము.
94	5	XI a	XI. ౪
95	19	XI a	XI. ౪
96	22	సమములయు	సమములనియు
97	18	ద్దముశ	శబ్దము
98	28	ముందుగ	లాకు ముందుగ
101	30	సహమన	సహజమన
108	8	యనినాలో	యనియాలో
,,	12	వ్యాఖ్య:—	వ్యాఖ్య:—'బొట్లు' ఇత్యాది
113	24	చద్రుడు	చంద్రుడు
114	8	మున్ననువాని	మున్నను నాంధ్ర వికర్ష
,,	25	వికర్ష	ఆంధ్రవికర్ష
122	16	పచరింసు	పచరించు
126	4	టతవర్ణముల	టతవర్గముల
127	30	ఉచ్చారణ	డుచ్చారణ
132	17	ప్రాణవాయు	సం స్పర్గేత్ = ప్రాణవాయు
,,	18	ప్రదేశమును	ప్రదేశము
134	14	వ్యాఖ్య—	వ్యాఖ్య - ఏకేత్యాది:—
135	30	ప్రకీర్తితమ్''	ప్రకీర్తితమ్'' (నాత్రావృత్రతి)
137	26	ర్థమ్. (వైదికాభరణ)	ర్థమ్''(వైదికాభరణ). రలసంపృక్తిచే వీనియందలి స్వరభాగ మర్ధమాత్రికమై యగునుగాన దానికి హ్రస్వసంజ్ఞా పునర్విధాన మావశ్యకమని భావము. వీని దీర్ఘత్వమునందలి మాత్రాకాల దైర్ఘ్యము స్వరభాగమునకే యని గ్రహించునది.
144	19	సన్నికృష్ణ	సన్నికృష్ట
146	14	ధోరణిని	పంక్తులను
158	20	కంఠోష్ఠ్య = కా	కంఠోష్ఠ్య=కా
159	16	సతయుతమ్	సంయుతమ్
160	26	స్థావమని	స్థానమని
161	14	ధోరణిని	ప్రసంగమును
162	5	స్థావముకు	స్థానమును
,,	32	వర్తనము	వర్తన్యము
165	1	ఓష్ఠోచ్చా	ఓష్ఠ్యోచ్చా
,,	5	ధోరణిని	ప్రసంగమును
168	20	పండితధోరణి	పండితాశయము
170	10	రెండింటిలోంగా	రెండిటిలో

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
173	8	చతుష్షష్టిర్వ	తుష్షష్టిర్వా । వ
174	9	లేల్లింగు	లేల్లిగుం
,,	32	దేశ్యభాష	దేశ్యభాషలో
175	24	'ఈ శే	'ఈశే
,,	32	ధోరణి	యాశయము
176	5	ధోరణికి	యాశయమునకు
,,	5	సక + లకల,	స+కలకల
,,	18	జల+అచ్	జల+అచ్
179	4	జిహ్వామూల	దంతమూల
187	30	ధోరణి	ప్రసంగము
191	8	(హు)	(హు)
200	19	ళ్లహ్వాల	ళ్లల్వా
206	27	లౌకిక	లౌకిక సంస్కృత
212	19	సర్వ	స్వర
213	23	౧౮౫. వి	౧౮౫-౧౮౬-వి
216	23	నీవాచస్పత్య	నీభట్టోజీ వాచస్పత్య
,,	24	ఈ వాచస్పత్య	ఈ
,,	26	గదా.	గదా. (చూ. వి ౧౮౫. ౧౮౬.)
,,	28	గర్భిత	యుత
217	17	,,	,,
217	6	గర్భితములగు హల్లుల	హల్లుల
228	5	వాల్మీకి	వాల్మీకి (త్రివిక్రమ)
231	21	వాల్మీకి—	వాల్మీకి (త్రివిక్రమ)
240	19	సైతముల	సైతమల
242	22-24	లిపియందు............ వాఁడయ్యెను.	తలకట్టు లిపిమార్పు సార్వత్రికముగ నగపడుచున్నది. దీనినిబట్టి నన్న యభట్టారకుఁ డప్పటికి లిపిసంస్కారముచేయ నారంభించెనని విశదమగుచున్నది. పరిశీలింపఁగా నీవిషయ మొక్కటియు చింతామణి నన్నయ కర్తృకమని స్థాపింపఁజాలి యున్నది.
,,	27	చిహ్నము '~' అను	చిహ్నము దానికి సంక్షేపముగ '~' అనుదాని
,,	28	అట్టి—	కాలక్రమమున నట్టి
247	18	వారగుటచేత	వారగుటచేతను నా కారికల యర్థము నె నరిగ నెఱుఁగనివా రగుటచేతను
270	9	స్వకపోలకల్పిత	స్వకల్పిత
281	22	తమిళ	తమిఱ

పుట.	పంక్తి.	తప్పు	ఒప్పు
283	11 పంక్తి క్రింద	...	ఇది యక్షర ప్రకరణము—
297	2	వి. ౭	విశ్వ
298	26	యర్థానుస్వారస్థితి	యర్ధానునాసికస్థితి
314	16	యీా పద్య	యీాపద్యములో
305	19	(చూ. ౯౭. వి.)	(చూ. ౯౭. వి.) లేదా "అంకర" శబ్దమహంకార శబ్ద భవమనియు నకారాకారణమున సాగ్ధబిందుకమని యు నెన్న నగును (చూ. సూర్య. ని.).
335	16	కలుంగు	కలుగ్గు
337	8	కేదకి = కేదై	కేదగి = కేదై
352	21	అణు	అణ్డు
361	27	స్వ్యారయుత	స్వారయుత
,,	29	దుగల.	గలదు.
367	6	సుగుఁగు	మురుఁగు
377	1	లడ్వాయ	లద్వాయ
398	27	రేఫనిగ్ణ	రేఫనిర్ణయ
441	27	పాళ్లపాక	తాళ్ళపాక
445	3	౧౯౬. పసి)	౧౯౬. ప.)
497	6-9	ఈ రెండును...తోఁచెడిని.	కాని తాళపత్ర మాతృకలలో"...కర్ణ ని వదనాం! భోరుహాముంగన నా శ్రమ! మారున్" అనుపాఠ మగ పడుచున్నది. "ఆ శ్రమము = కారవులవలనఁగల్గిన యాశోపము" అనునర్థము సుసంగతమై స్వారసిక మై యుండుటచే నీపాఠమె గ్రంథ కృత్ప్రయుక్తమని విశ్వసింపఁదగి యున్నది గదా.
499	20	కాని నెరయు	నెరయు

శ్రీరస్తు.

నన్నయాథర్వణీయము. (మొదటిభాగము)

సంజ్ఞాపరిచ్ఛేదము

ఆం-చిం॥ విశ్వశ్రేయః కావ్యమ్

వైయాకరణ పారిజాత మనెడు
సీతారామపండితీయ వ్యాఖ్య

గ్రంథాది సందర్భము.

(౧ వి) శ్లో॥ సుధియా పరిపూత మానసా
కలయేఽహం జగతః ప్రియంకరౌ।
పితరౌ మమ వేంకటాంబికా।
ముఖలింగేశ్వర జంపతీ హృది॥

శ్లో॥ పితామహ భ్రాతృసుతం*స్వవిద్యా।
గురుం చ చింతామణి సత్సమాఖ్యమ్।
శ్రీవత్స గోత్రోద్ధరణ ప్రశస్తిం।
నమామి నారాయణ సత్కవీంద్రమ్॥

శ్లో॥ శబ్దశాసన నన్నార్య।
మాంధ్రకావ్య కృతాం గురుమ్।
వందే కవిత్రయగురు।
మాంధ్రవ్యాకృతి కృద్గురుమ్॥

---

* 'భ్రాతృజాయా' మ్మను మేఘసందేశప్రయోగముచేత భ్రాతృసుతశబ్దసమాసము సప్రమాణ మగుచున్నది.

మొదటిశ్లోకమున మాతాపితృపరముగాను పార్వతీపరమేశ్వరపరముగాను నర్థద్వయ మెన్న నగును. రెండవశ్లోకమున గురువులగు నారాయణపండితుల పక్షముగాను విష్ణుపక్షముగాను నర్థద్వయ మెన్న నగును. రెండిటను నుపమాధ్వనిని బరిశీలింప నగును.

శ్లో॥ తచ్చింతామణి శిష్టార్థం ।
వ్యాచకారాంధ్ర లక్షణమ్ ।
యోఽస్మై ద్వితీయాచార్యాయ ।
నమోఽథర్వణ సూరయే ॥

శ్లో॥ నన్నయాథర్వణీయానాం ।
సూత్రాణాం మార్గదర్శకః ।
ప్రస్తౌమి తౌ బాలసర ।
స్వత్యహో *బలపండితౌ ॥

(౨. వి.) శ్రీమచ్చళుక్య సామ్రాజ్య ధురంధరుండగు, రాజనరేంద్రుని యాస్థాన పండితుఁడును, శబ్దానుశాసనుఁడునునగు నన్నయభట్టారకుఁడు తద్రాజనరేంద్ర ప్రేరణమునఁ బంచమవేదమనంబరగు వ్యాసమహర్షి ప్రణీత సంస్కృత మహాభారతసంహిత నాంధ్రీకరింపఁబూని యావఱ కాంధ్రభాష మహాకావ్యరచనోపయోగిభాషగా నేర్పడియుండమిఁ జేసియు, విశేషించి వివిధభావవిశాలంబగు మహాభారతసంహిత నాంధ్రీకరించుటకుఁ దగిన వైశాల్య మద్దానికి లేమింజేసియు, నావఱకుఁగల యాంధ్రదేశీయ పండిత వ్యవహారస్థ సంప్రదాయముచొప్పున నత్యంతవిస్తృత సంస్కృతభాషాశబ్దములకెల్లఁ దెలుఁగువిభక్తుల మేళగించుటచే నేర్పడునట్టి సంస్కృతపదముల సాహాయ్యమున నాంధ్రభాషకు మహావైశాల్యమును గల్పింపనెంచి తాదృశ సంస్కృత సమశబ్ద సాధన ప్రక్రియోపదేశము ప్రధానముగను, దక్కిన యుత్పత్స్యమా నాంధ్ర మహాకావ్యప్రయోగ వేద్యాచ్ఛాంధ్ర (తత్కాలోపదేశ యోగ్యవిషయము లల్పము లగుటంజేసి) భాషాస్వరూపనిరూపణ మప్రధానముగను, సూత్రింపనెంచి యీ యాంధ్రశబ్ద చింతామణిని రచించి శబ్దానుశాసనుఁడై యాంధ్ర మహాభారతము నాంధ్రీకరింపఁ దొడంగినవాఁ డయ్యెనని భారతాదను గ్రంథ విమర్శనమువలన విశదమగుచున్నది.

పయివిషయములెల్ల నారచించిన చింతామణివిషయ పరిశోధన గ్రంథమున విపులముగఁ జర్చింపఁ బడియుండుటచే నిటమరల విస్తరించి వ్రాయనయితిని. (చింతా 1-65 పేరాలు.)

(3. వి.) నన్నయ భట్టారకునినాఁటికొకటి రెండువందల సంవత్సరములకు ముందటినుండియుఁ దరువోజాక్కరాద్యాంధ్ర జాతిపద్యముల రచనము

---

* ('అహోబిల' మనియే పురాణపరిశీలనమువలనఁ దోఁచెడిని. అట్లయినను గవి శిరోభూషణ మాతృకలందెల్ల "అహోబల" శబ్దమే యగపడుచున్నది. ఆంధ్రవిజ్ఞాన సర్వస్వాదులలో నహోబలశబ్ద మంగీకరింపఁబడి యున్నది.)

వెలయ నారంభించెననియు, నప్పటికే సంస్కృతశబ్దములకుఁ దెనుఁగు విభక్తులను జేర్చిన సంస్కృత సమపదముల నుపయోగించుకొనెడి యాచారము నెలసియుండెననియు, సరళాదేశ ద్రుతాగమ యడాగమాది సంధికార్యములు మున్నగునవి యప్పటి పద్యములలోనే వెలయ నారంభించెననియు, నానటికే సంస్కృతశ్లోకముల ననుసరించిన పద్యములరచనము కన్నడమున వెలసియుండెననియు నట్టిసమయమున నిరర్గళ సంస్కృతి కవితాధారగల నన్నయ భట్టు తెనుఁగుపద్యములను రచించుట యసంభావ్యము కాదనియు, నట్టి యాపటికున్న సంప్రదాయముల ననుసరించి నన్నయ భట్టారకుఁడు చింతామణి రచనముచేతను నాంధ్రభారత రచనముచేతను నాంధ్రభాష కుత్తమ వాఙ్మయవత్త్వావస్థను సంఘటించి వాగనుశాసనుఁడును నాంధ్రకవితా గురుండును నయ్యెననియు, నెఱుంగనగును.

క॥ వెలయంగఁ దెలుఁగు బాసకు।
దళమయ్యెను సీసములును దర్వోజలు గీ।
తులు నక్కరలును ద్విపదలు పోలు।
పొందఁగ రేచఁడిష్టముగ నొనరించుచ్॥

(కవిజనాశ్రయము. జాత్యధికారము ౧౦ ప.).

(క్రీస్తు. శ. ౭౮౮ A. D.)

పండరంగుని అద్దంకి శాసనము. శ. స. ౭౭౦ ప్రాంతము.

తరువోజ. పట్టంబుగట్టిన ప్రథమంబు నేణ్డు,
బలగర్వ మొప్పఁగ బైలేచి సేన।
పట్టంబుగటి (ట్టి?) ఇచ్చి ప్రభుబణ్డరంగు,
బఞ్చినసమత్త (సామంత) పడువతో బోయ।
కొట్టంబులు వణ్ణెణ్డుగొణి (ని) వేంగినాణ్డిం,
గొఱల్చి (గొఱచి?) యత్రి భువనాంకుశభణ (బున?) నిల్పి।
కట్టెపు దుర్గంబుగడు బయల్సేసి,
కండు (దు) కూర్చెజవాడగా విఞ్చె మెచ్చి॥"

(మ॥ రా॥ శ్రీ॥ జయంతి రామయ్యపంతులవారి శాసన పద్యమంజరి.)

ఈ శాసనము నన్నయభట్టారకునకు రమారమి రెండువందల యేండ్ల క్రిందటిది.

"యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము."

శ. స. ౮౨౦ ప్రాంతము.

(క్రీ. శ. A. D. 898.)

మధ్యాక్కర. స్వస్తి నృపాంకుశాత్యన్త వత్సల సత్యత్రినేత్ర,
విస్తర శ్రీయుద్ధమల్లుణ్డన సద్యవిఖ్యాతకీర్త్తిఁ ।
ప్రస్తుత రాజాశ్రయుణ్డు త్రిభువనాభరణుణ్డు సకల
వస్తుసమేతుణ్డు రాజ సల్కిభూవల్లభుణ్డాత్తిఁన్. ॥
పరగగ బెజవాడ గొమరస్వామికి భక్తిన్దైగుడియు
నిరుపమమతి నృపధాముణ్డాత్తిచ్చె నెగినిర్చెమఠంబు,
గొరగల్గా కొసలిన్దువిడిసి బృన్దంబు గొనియుణ్డువారు
... ...రిగాక యబ్బారిపాసిప్రచ్చిన పాపబుగొణ్డు,
వెలయఁగ నియ్యోట్టు బస్సిమలినుకై విడిసినబ్రోల,
గలతానపతులును రాజు పట్టబుగట్టిన పతియు,
నలియంబయ్యాంల నెల్వఱంచిన నశ్వమేధంబు,
ఫలబునీక్షించిన లింగబంకిపిన పాపంబు దమకు,
జనుతచే బ్బోలనుణ్డి బెజవాడ జాత్రకునచ్చి
త్రిణయను నుతుణ్డొణ్డు నోటు మొచ్చకతి విఱయున్నెల వ
యన ఘుణ్డునేకొనియిన్దు ప్రత్యక్షుఁజయ(యు?)న్న నిచ్చ,
గనిమల్లణ్డాత్తించె గుడియు మఠంబును గాత్తిఁకేయునకు,
(దీని జేబ్రోలుయేలెడు (వా) రతిరబేలు (వా)రొణ్డు సోటిగొరగ,
లునుబెట్టు వేసఁగనుఁడ(ను) యీ స్తితి సేకొణి కాచు(వా)ర దీని,
న్దారునిల్పినవారు (స్థి)తిడప్పి యెఱిపుట వా(పం)బు గాన
రమనతో బెజవాడకెల్ల బెడఁగునురక్షయుంగాను
న్దమతాత మల్లపరాజు వేరెఱుదానుం గట్టించెం,
గ్రమబుసందానిక కలశబిడ్డబ్లుగా మొగమాడు
వమరంగ శ్రీయుద్ధమల్లుణ్డాత్తించె నమిత తేజుణ్డు,
తనధమ్ముఁ వ్రెడబడి కాచునృపతులకున్ద.

(శాసన పద్యమంజరి. అసంపూర్త్తి 2 శాసనము.)

పయి శాసనములభాష నన్నయ భారతభాషకుఁ జాల సన్నిహిత ముగనే యున్నదిగదా ! (220 విష. చూ.)

(ర. వి.) కొందఱు విమర్శకులు నన్నయ భట్టారకుని కాలమునాఁటికిఁ దెలుఁగున, మలయాళమునందుఁ బ్రసిద్ధమైయున్న మణిప్రవాళరీతిగల కవిత యుండెడిదనియు, నన్నయభారతాంధ్రీకరణము నట్టిరీతితోనే నడుపవలయునని రాజనరేంద్రుని సభలో ఘోరయుద్ధములు జరిగెననియు నపుడు నన్నయభట్టు కర్ణాట భాషాపండితుఁడగు నారాయణభట్టు సాహాయ్యము నందెనని యీక్రింది భారతపద్యము సూచించు చున్నదనియుఁ జెప్పుచున్నారు.

ఉ॥ పాయక పాకశాసనికి భారత ఘోరరణంబు నందునా ।
రాయణునట్లు వాసవ సరానుజనరశ విభూషణుండునా ।
రాయణభట్టు వాఙ్మయ ధురంధరుఁడుక్ దనకిష్టుఁడుక్ సహా ।
ధ్యాయుఁడు నైననా డభిమతంబుగఁ దోడయి నిర్వహింపఁగన్ ॥

(భార - ఆది - 1 ఆ.)

మఱియు నిట్లు నారాయణభట్టు సాహాయ్యమునంది నన్నయభట్టు కర్ణాటభాషాకవితారీతిని జూపియుఁ గర్ణాటభాషలోనట్టి మణిప్రవాళరీతి యప్పటికి నూటయేఁబదియేండ్ల క్రిందటనే నిరాకరింపఁ బడినదని నచ్చఁ జెప్పియు భారత రచనారీతిని స్థాపించెనని చెప్పుచుఁ దెనుఁగుతో నట్టిమణి ప్రవాళరీతి ప్రాచీనకాలమున గలదనుటకుఁ బాల్కురికి సోమనారాధ్యుని వృషాధిపశతకములోని యీ క్రిందిపద్యమును నిదర్శనముగఁ జూపుచున్నారు.

చ॥ అనయముఁ జేతులారు భవదంఘ్రి సరోజయుగం నమామినే
మ్మనమున సంస్మరామి యనుమాటల నిన్ నరివస్కరోమ్య హ
మ్మనుచు మణిప్రవాళమున సంకననేయుదు భక్తలోక హృ
ద్వనజవిహారలోల బసవా! బసవా! బసవా! వృషాధిపా" ॥

కాని యీ యూహ మెంతమాత్రమును సరికాదు.

వృషాధిపశతకములోఁ బాల్కురికి సోమనారాధ్యుఁ డీ సందర్భమున నిట్లేగాక తమిఱు సంస్కృత మేళనరీతిని, సంస్కృత కర్ణాట పదమేళరీతిని, కేవల సంస్కృత పదగుంఫిత రీతిని నింకను బహుభాషా పదగుంఫిత రీతిని ననుకారముచేసి ౫౦ పద్యము మొదలు ౬౪ పద్యమువఱకును బద్యరచనము చేసియున్నాఁడు. అట్టి రీతులెల్ల నాంధ్రమునఁ బ్రాచీనకాలమున నుండెడివని యెవ్వరును జెప్పఁజాలరు గదా? (ఈ సందర్భములోని యీ పద్యములు దుర్గ్రాహ్యార్థకములై తప్పుల తిప్పలై ముద్రింపఁబడియున్నవి.) సోమన కన్నడ మలయాళాదులలో విని యిట్టిరీతిని జమత్కరించి యుండును.

చ॥ "తిరువడినెమ్మనమ్మునను నే హృదయేశ్వర కింపరీయుతాం
బరికరితంబు గానినిను బాసిరిఁబోలుట శాసితాహితా
వరదనెగిల్లెయంచు నినుఁ బ్రస్తుతిసేయుదుఁ బెక్కుభాషలన్
వరదవివేకశీల బసవా ! బసవా ! బసవా ! వృషాధిపా ? ॥

ఇంతయేల ! నన్నయ భట్టారకుని నాఁటికి మహాకావ్యము లెవ్వియు లేకున్నను వెనుక వ్రాసిన రీతిగల కొన్ని శాసనపద్యములు వెలయుచున్నవి గదా ! వానియందెచ్చటను మచ్చునకైన మణిప్రవాళ రీతియనఁగా సంస్కృతాంధ్ర విభక్త్యంత మేళితపదరచన గలదా ? వానిరీతి చాలవఱకు నన్నయ భారత కవితరీతినే యున్నదిగదా !

పయి సందర్భమునుబట్టి యాంధ్రభాషలో నన్నయకాలము నాఁటికి మణిప్రవాళరీతి యుండెననుటయు నాతఁడు "ఘోరరణంబు" సల్పి యద్దాని నడఁగించెననుటయు నిరాధారము లగుటచే నెంతమాత్రమును విశ్వసనీయములు గానేరవు.

కాఁగా నన్నయభట్టు భారతము నాంధ్రీకరింపఁ బూనినవేళకుఁ దెలుఁగులోఁ గొంత సంస్కారమునందుట కెర్హమగునట్టియు భారత కవితా రీతి కొంత గల్గినట్టియుఁ బద్యములే శాసనాదులలో నుండెడివనియు నట్టివాని లోని నియమములను నప్పటికిఁ బ్రాచీనులు, సమకాలికులునగు పండితుల వ్యవహారములలోఁగల మఱికొన్ని నియమములను, ననుసరించి సంస్కృత శబ్దములను దెనుఁగులోనికిఁ దెచ్చుకొనెడి పద్ధతి నుపదేశించుటను బ్రధానముగాఁ జేసికొని నన్నయభట్టు చింతామణి రచనకుఁ గడంగెననియు నిశ్చయింపనగును. నేఁటి వ్యావహారికభాషను గ్రాంథికముగఁ జేయఁదలఁచు వారికిని నీపద్ధతి నయావశ్యకమె యగుచున్నదిగదా ! (అ. వి.) కాన నన్నయ భట్టు వ్యాకరణము మొదట రచించెననుట యసంభావ్యము కాదు.

(అ. వి.) నన్నయభట్టారకుఁడు పయిరీతి నాంధ్రశబ్దచింతామణిని రచింపఁబూని తద్గ్రంథాదిని శిష్టాచార ప్రాప్తమగు మంగళమును విశ్వేత్యాది ప్రకృత సూత్రముతో నాచరించియున్నాఁడు.

విశ్వేత్యాది:—కావ్యమ్ = ప్రబంధము.

విశ్వశ్రేయః = సకలశుభములును గలది.

"శ్రేయస్, న. అతిశయేన ప్రశస్యమ్. ఈయసుః, ప్రాదేశః, ధర్మే మోక్షే, శుభేచ. (శబ్దస్తోమమహానిధి.)"

శుభములనఁగానిట సకల పురుషార్థములును ననిభావము. అయ్యవి ప్రవృత్తి నివృత్త్యుపదేశక కావ్యాధీనములగుటచేత నద్దాని సేవనమువలన లభించునని తాత్పర్యము.

ఇందలి విశ్వశబ్దము ప్రపంచవాచకమగుటచేతఁగాని, సాకల్యమును బోధించునదగుటచేతఁగాని, శివదేవతా వాచకమగుటచేతఁగాని మాంగళ్య సూచకము కానోపును. మఱియు నామైకదేశగ్రహణన్యాయమున 'వి' శబ్దము విష్ణువాచక మగుటచేతఁగాని, యహోబల పండితుఁ డంగీకరించినట్లు గ్రంథాంత మంగళవాచక "విశేష" శబ్దార్థకమె యగుటచేతఁగాని యద్దానిచే మంగళాచరణము నడుపఁబడెనని యెన్నఁదగును. లేదా సకలశుభములు గలదను నర్థముగల 'విశ్వశ్రేయ' శ్శబ్దముచేతనే గ్రంథాది మంగళాచరణము నడుపఁబడె ననఁదగును. ఇట్టిస్థితిలో నహోబలపతి, (చింతామణి) గ్రంథాంతమునందు విశేషశబ్దముతోడను (వర్ణాగమోవిశేషః) గ్రంథ మధ్యమున నచ్చటచ్చట నథశబ్దములతోడను మంగళ మాచరింపఁబడెననియు గ్రంథాదిని మంగళాచరణమునకు బదులుగా వర్ణగణాది (వర్ణగణాది శుద్ధియే యిందు లేదు. చూ. ౭. విష.) శుద్ధియే గాక వస్తునిర్దేశము నయితము చేయఁబడెననియు నీ క్రిందిరీతిని వ్రాయుటకుఁ గారణము తెలియకున్నది. "విశ్వశ్రేయః కావ్యమితి వస్తునిర్దేశోఽపి (వర్ణగణాది శుద్ధియేగాక వస్తు నిర్దేశము నైతమునని యపి శబ్దార్థమచటి సందర్భమునుబట్టి విశదమగుచున్నది.) అత ఏవ దండి నోక్తమ్. "ఆశీర్నమస్క్రియావస్తు నిర్దేశోవాపి తన్ముఖమితి. నచ మంగళం కావ్యమాత్రసాధారణమ్ .... భగవతా పతంజలినా మంగళాదీని మంగళమధ్యాని మంగళాంతాని శాస్త్రాణి ప్రథంతే ఇత్యాద్యుక్త్యా .... అతఏవా చార్యేణాపిమధ్యే మంగళార్థత్వేన తత్ర తత్ర అథశబ్దః ప్రయుక్తః. అంతే మంగళార్థత్వేన విశేషశబ్దః ప్రయుక్త ఇతిజ్ఞేయమ్" (అహో. ౨౧ పుట.)

(ఉ. వి.) "ఇందు గ్రంథాదినున్న 'విశ్వ' శబ్దమునకుఁగాని, 'వి' శబ్దమునకుఁగాని, గ్రంథాంతమందలి 'విశేష' శబ్దమునకుఁగాని మంగళ వాచకత్వము కోశాదులలో నగపడదు. మఱియు నవియు, నథశబ్దములును, నాయాచోట్ల నర్థాంతరములందుఁ బ్రయుక్తములై యున్నవి. వానికెట్లు మంగళార్థకత్వము పొసఁగును?" వక్రతిమావథావప్యనుస్వారా, ఏజథోవక్రః, అథలోపల కకుయెుకాన్యా, అథభూజ్యాదిః పరిణతిః, ఏకత్వేఽథ బహుత్వే ముడుజా," అని యిట్లు చింతామణిలో వాడఁబడిన "అథ, అథో" అను శబ్దములు కొన్ని కోశములచొప్పున మంగళవాచకములయ్యు మంగళార్థమునఁ బ్రయుక్తములుగాక యానంతర్యాద్యర్థములందు వాడఁబడినవి. "ఏజథో

వక్త్రః" అనుచోటమాత్రమే 'అథో' శబ్దమునకు "మధ్యేమంగళార్థోవా" అని యహోబలపతి వ్యాఖ్య చేసియున్నాఁడు. వైకారణములచే నయ్యవి యెల్ల మంగళవాచకము లెట్లగును?" అని శంకింపవలదు. ఆ శబ్దము లాయా స్థలములలో మంగళార్థమునఁ బ్రయుక్తములు గాకున్నను వానికి సహజముగానున్న మంగళార్థమువాని శ్రవణమాత్రమున స్ఫురించునని యభిజ్ఞులు తలంచుచున్నారు. ఈ సంప్రదాయమునుబట్టి వృద్ధి, విస్తృతి మున్నగువానిని దెల్పుశబ్దములు గ్రంథాదిని మంగళార్థకములుగా నెన్నఁబడుట విరుద్ధము కానేరదు.

మఱియు "మంగళానంతరారంభ ప్రశ్నకార్త్స్న్యేష్వథో అథ" అని యిట్లమరకోశమున "అథో అథ" శబ్దములు రెండిటికిని మంగళవాచకత్వము చెప్పఁబడియున్నను ప్రామాణికులగు వాచస్పత్యాది కోశకారులు కొంఱఱవి సహజముగా మంగళవాచకములు కావనియుఁ, బయి నుదాహరించిన యితర విశేషాది శబ్దములవలెనే వాని శ్రవణముమాత్రమున మాంగళ్యము స్ఫురించుననియు వ్రాసియున్నారు. "అథ ... ... అన్య ... . మంగళంతు నాస్యార్థః. కింతు అర్థాంతర ప్రయుక్తోఽప్యయం శ్రుత్యా మంగళసాధకం భవతి.

శ్లో॥ ఓంకారశ్చాథశబ్దశ్చ ।
ద్వావేతౌ బ్రహ్మణః పురా ।
కంఠంభిత్వా వినిర్యాతౌ ।
తేనమాంగళి కావుభౌ ॥

ఇత్యుక్తేస్తస్య శ్రవణేన మంగళసాధనత్వమ్. అతఏవ శారీరక భాష్యే - అర్థాంతర ప్రయుక్తోఽప్యథశబ్దః శ్రుత్యా మంగళ మారచయతీత్యుక్తమ్... .. ...అథశబ్దానుశాసన మిత్యత్ర మంగళార్థతయోపాదానమ్. అర్థస్తు అధికారఏవ .. .." (**వాచస్పత్యకోశము**)

"ఓమ్, అథ." శబ్దములు బ్రహ్మదేవుని కంఠమును భేదించుకొని నిరుపప్లవముగ బయటికివచ్చినవిగాన నవి మంగళస్ఫోరకములు కానోపునని వారి యభిప్రాయమై యుండును. లీలగా సముద్రపానాదికమును జేసిన యగస్త్యాదుల స్మరణమున జీర్ణశక్తి గల్గునని మనవారు తలంచుచుండ లేదా ?

"అగస్త్యం కుంభకర్ణంచ । శివంచ బడబానలమ్ ।
ఆహార పరిణామార్థం । స్మరాభుచ వృకోదరమ్ ॥

ఇట్లే వైదికులు కుండలేష్టిచేసి యందుఁ గుండలములు ధరించువానికి నూఱేండ్లాయుపు గల్గునను నర్థముగల 'శతమానంభవతీ' త్యాదిమంత్రమును నెల్లరకును నాశీర్వాదవిషయమున నుపయోగించుచుండ లేదా? మంత్ర వినియోగములలోఁ బెక్కు లిట్టివేగదా!

(౨.) ఇఁకఁ జింతామణి గ్రంథాదిపద్యమున వర్ణగణాది శుద్ధిగలదా యనువిషయమును బరిశీలింపవలసి యున్నది. "విశ్వశ్రేయః కావ్యం, తద దోషౌ పరిష్కృతౌ చ ... ..." అను చింతామణ్యాదిమ శ్లోకమున నస్త్రగిరి రుద్రస్థానములలో "క, త, ప," లుండుటచేత వర్ణశుద్ధి లేదని చెప్పవలసియున్నది. అట్లయినను వర్ణగణాదిశుద్ధి కావ్యాదినిమాత్రమే పాటింపఁ దగుననియు వ్యాకరణాది శాస్త్రారంభములలో (మంగళాచరణముమాత్రము చాలును) దానిని బాటింప నక్కఱలేదనియు నన్నయభట్టారకుఁడు తలఁచినట్లా తఁడిం దుఁజెప్పనున్న "శుభవర్ణాః శుభశబ్దా యే చశుభగణా స్తపిచ కావ్యాదౌ। గ్రాహ్యాః పురాస్త్రరసగిరి రుద్రేష్వకచట తపానింద్యాః" అను కారికచే విశదపడుచుండుటం జేసి వర్ణగణాదిశుద్ధిని జింతామణిలో నాతఁడు పాటింపకుండుటయె స్వరసమైయున్న దనఁదగును. కొందఱీ సందర్భమునఁ జింతామణ్యాదిని మంగళవాచకశబ్ద ప్రయోగముండుటంజేసి యీ క్రిందివచనముచొప్పున వర్ణగణాదిశుద్ధి పాటింపఁబడకుండుటలో క్షతిలేదని తలంచెదరు. •

శ్లో॥ దేవతావాచకాశ్శబ్దా ।
యే చ భద్రాదివాచకాః ।
తే సర్వే నైవ నింద్యాః స్యు ।
ర్లిపితో గణతోఽపిచ ॥

• పరిశీలింపఁగా వర్ణగణాది శుద్ధియావశ్యకమయియున్న కావ్యాది విషయమునమాత్రమె యీ కారికను సమన్వయించుట యుక్తముగాని వర్ణగణాదిశుద్ధియే పాటింప నక్కఱలేని శాస్త్రారంభవిషయమున దీనిని సమన్వయించుట యుక్తముకాదు గదా! అట్లై తలంచియుండెనిచో నన్నయభట్టారకుఁడు వర్ణగణాది శుద్ధి యుండవలెనని చెప్పుటలో "కావ్యాదౌ" అను దళమును నిలిపియుండునా?

పయిరీతిని దలంపక యహోబలపతి చింతామణి గ్రంథాదిని మగణప్రయోగము శుభదమని వ్రాయుట స్వారసికమై యుండలేదు. అట్టియస్వారసిక పద్ధతిని బోవుటచేతనే యాతఁడచట శుభవర్ణా ఇత్యాది కారికయొక్క యుక్తార్థము బాధింపఁగా నద్దాని పూర్వార్థమును మాత్రమె యుదాహరించి దాటిపో వలసినవాఁడయ్యెను.

"మగణస్యాత్యంత శుభకరత్వాద్గ్రంథాదా వాచార్యేణ ప్రయోగః కృతః. తదుక్త మాచార్యైః - శుభవర్ణాశ్శుభశబ్దాశ్శుభప్రదాఇతి. ఆచార్యేణాప్యుక్తమ్. శుభవర్ణా శ్శుభశబ్దా యేచ శుభగణాఇతి".

(అహో. ౧౫ పుట.)

ఇంతియగాక యీ సంవత్సరమున నహోబలపండితకృత్యానివర్ణగణాది శుద్ధిమాత్ర, చింతామణికిఁ గలవని నిరూపించుచు మిక్కిలి విపులముగ వ్రాసి తుదికి "అల్పజీవితత్వ" మ్మను ఫలమొకి దానివల్ల లభించుచున్నదనియు నట్లైనను గుణబాహుళ్యమున నది దోషము నిర్మూలితమగుచున్నదని యీ క్రిందిరీతిని నవిమర్శితముగ వ్రాసియున్నాఁడు. "యద్యప్యస్మిన్ కావ్యే ప్రథమగణతారాయా ఆరభ్య ద్వితీయగణతారాపర్యంతం గణనాక్రియతే. తత్రోభయో ర్జ్యేష్ఠానక్షత్రకత్వేన సంఖ్యాయాః ప్రకృష్టత్వేన ప్రయోగే సంఖ్యా ప్రాగ్వృత్తిత్వేన ఫల మల్పజీవితత్వమ్. తథాపి.

"దోషమాత్రం నిరాకర్తుం
బ్రహ్మణోఽపి నశక్యతే।
బలవత్త్వం దుర్బలత్వం।
విచార్యం గుణదోషయోః॥"

"ఏకోహిదోషోగుణసన్నిపాతే, నిమజ్జతీందోః కిరణేష్వివాఙ్కః॥"

ఇతిన్యాయేనబలవదష్టవిధకూటగణస్థానకూటదోషః స్వల్పః పరిహృతఏవేతి" (అహో. ౨౦ పుట.)

ఇట్టి సమాధానముల యసంగ్రాప్తి యటుండఁగాఁ జింతామణికర్తకు వచ్చు స్వవచనవ్యాఘాతదోషమునకును సంప్రాప్తికిని యుగ్మ సమాధానము లేదుగదా ? కాఁగా నాతఁడు వర్ణగణాదిశుద్ధి కావ్యాదిమాత్రము చూడవలెనని తలఁచినట్లు గ్రహింపుమటయే యుక్తము. ఇట్లు గ్రంథకర్త్రభిప్రేత మగుటచేతనే యహోబలపతి వివరించిన వర్ణగణాదిశుద్ధి నెన్నియు నిటఁ బ్రదర్శించి విమర్శింపఁబోదు

(ఆ.) బాలసరస్వతీయమునందును నప్పకవీయమునందును గావ్యరచనము ధర్మకార్యములలో నెల్ల నుత్కృష్టమగుననని యీ క్రిందిరీతిని దీని కర్థము వ్రాయఁబడెను.

విశ్వశ్రేయః = సర్వధర్మములలోను శ్రేష్ఠము. (బాలసర.)

క॥ ధర్మములలోనను త్తమ।
ధర్మముకావ్యము నిజంబు ధరనెవ్వనికా।

ధర్మముచేకూరు నతండును ।
ధర్మను వసింపంచు బెక్కు దైవతయుగనుల్ ॥ (అప్పక-౧ ఆ-౧౮ ప)

ఇట్టి యర్థము కావ్యరచయితలకు రచనాభిరుచిని మాత్రమే గల్గించును గాని లోకమునకుం బఠనాభిరుచిని గల్గింపఁజాలదుగదా! ఇట్లు కావ్యము కవీంద్ర శ్రేయస్సాధనమని చెప్పుటకన్న నాంధ్రభాషా సేవకులకెల్ల శ్రేయస్సాధనమనుట మిక్కిలి స్వరసమై యుండునుగదా!

'కావ్యమే = కావ్యము, విశ్వ = ప్రపంచమునకు, శ్రేయః = శ్రేయస్కరము' అని యహోబలపండితీయ సిద్ధాంతార్థము బాలసరస్వతీయ మను పేరితో ముద్రింపఁబడిన యొక ప్రతిలోఁగలదు. బాలసరస్వతీయ తాళపత్త్ర మాతృకలలో నిట్టి యర్థము గానరాదు. కాఁగా నీటీక బాలసరస్వతీయము కాదని చెప్పవలెను. ఈ విషయమును నాచే రచింపబడిన బాలసరస్వతీయ పీఠికలో విపుల విమర్శన పూర్వకముగ సిద్ధాంతితము యున్నది. (బాలసరస్వతీయపీఠిక 8—9 పేరాలు.)

ఇట్లే అహోబలపండితుఁడును బాలసరస్వతివలెనె సూత్రములోని కావ్యశబ్దమును గ్రహించినను సరిగానే వ్యాఖ్య చేసియున్నాఁడని యీ క్రింద నుదాహరించు నహోబలపండితీయవాక్యములవలన విశదమగుచున్నది.

"కావ్యతే = ఆంధ్రదేశభాషామయం కావ్యమపి, విహాయ = పరిత్యజ్య, లోకే వైకృతకావ్యానిచ బహుమన్యంతే = బహూకరణ పూర్వకం కుర్వంత్యేవేత్యర్థః ... ... సంస్కృతకావ్యనిర్మాణధౌరేయా అప్యాంధ్రదేశవాసినః కవిచ ప్రాః ... ... ఆంధ్రభాషామేవ బహుమన్యమానాః తన్మయానికావ్యాని కుర్వంత్యేవేత్యర్థః. (అహో ౧౦౧ పుట)

అహోబలపండితుఁడు "కావ్యమే సకలశ్రేయస్సు" అని యర్థము చేసి శుద్ధసాహిత్యలక్షణచేఁ గావ్యమవ్యభిచరితముగాఁ గీర్త్యాది సమస్తశ్రేయస్సాధనముగునని వివరించెను. కావ్యమునందు శ్రేయస్త్వారోపణము చేసి లక్షణ నంగీకరింపఁ బనిలేనియట్టి యర్థము నా వ్రాసినరీతి బహువ్రీహిచే సిద్ధించుచున్నది. లక్షణయే స్వారసికమైయున్నదని తోఁచుచున్నది.

ఇంక నహోబలపతి యంగీకరించిన యారోపమే చేయునపుడు "విశ్వేషాం శ్రేయః" అను విగ్రహమును వివరించి కావ్యమెల్లరకును శ్రేయస్సాధన మగుచున్నదని యర్థము చేసినయెడల నాతనియర్థము మఱికొంత మెఱుగుగా నుండును. వేదశాస్త్రములు, పురుషులు, పరిణతబుద్ధులు నగువారికి మాత్రమె యతికష్టమునఁ బురుషార్థసిద్ధిని గలుగఁజేయుననియుఁ గావ్యమన్ననో యెల్లజాతులవారికిని స్త్రీ పురుషాది భేదము లేకుండ నెల్లజను

లకును సుకుమారబుద్ధులకును నానందమును గలిగించుచు సదుపదేశద్వార మున సుఖముగఁ బురుషార్థసిద్ధిని గలిగించునను సర్థ విశేషము పై రీతిని లభించును. కావ్యసేవనమున కిట్టి ప్రయోజనమునె విశ్వనాథ పంచాననుఁడు చెప్పియున్నాఁడు.

శ్లో॥ చతుర్వర్గఫలప్రాప్తిః, సుఖాదల్పధియామపి ।
కావ్యాదేవ ... ...”
చతుర్వర్గ ఫలప్రాప్తిర్హి వేదశాస్త్రేభ్యో నీరసతయా
దుఃఖాదేవ పరిణతబుద్ధీనామేవ జాయతే. పరమానం
దసందోహ జనకతయా సుఖాదేవ సుకుమారబుద్ధీ
నామపిపునః కావ్యాదేవ. నను తర్హి పరిణతి బుద్ధిభిః
సత్సువేదశాస్త్రేషుకావ్యేషు కిమితియత్నః కరణీయ
ఇత్యపినవక్తవ్యమ్. కటుకౌషధోప శమనీయస్యరోగ
స్య సితశర్కరోప శమనీయత్వే కస్యవా రోగిణః సిత
శర్కరాప్రవృత్తిస్సాధీయసీ నస్యాత్ ... ...”

సాహిత్యదర్పణము. ౧ పరి. ౫ పుట.)

(౯.) కావ్యమువలన సకలశుభములును గలుగుచున్నవని బాలసరస్వత్యాదులు మిక్కిలి విపులముగాఁ బ్రామాణికవచనముల నుదాహరించి యున్నారు.

శ్లో॥ తటాకో ధననిక్షేపో, ద్విజస్థాపనమేవచ ।
వనం శివాలయః కావ్యం, సుతశ్చ స్వర్గదాన్నృణామ్ ॥
ముక్తిదాస్సన్తసంతానా, మహాపాతకినామపి ।
తారయంతిచ దుర్గేభ్యః, పిత్రానుభయవంశజాన్ ॥

(బాలసరస్వ - విశ్వేత్యాది సూత్రవ్యాఖ్య

పయిరీతిగల బాలసరస్వత్యాద్యుదాహృత ప్రామాణికవచనముల నెల్ల గ్రంథ విస్తరభీతి నిచట నుదాహరింపనయితిని.

“కావ్యాలాపాశ్చ యేకేచి ।
ద్గీతకాన్యఖిలానిచ ।
శబ్దమూర్తిధరస్యైతే ।
విష్ణోరంశా మహాత్మనః”

(ఆగ్నేయపురాణము. సాహిత్యదర్పణోదాహృతము.
సాహిత్యద. ౬ పుట).

పయిరీతిని మహాకావ్య సేవనమునవలన సకలశుభములును సమకూరు నని వ్యాకరణాదిని నన్నయభట్టు సిద్ధాంతము చేయుటచేఁ దాదృశమహాకావ్య రచనా సామర్థ్యాదికము నొడవించుటలోఁ బ్రధానసాధనమగుచున్న వ్యాక రణమునకును గావ్యద్వారమున శ్రేయోదాయకత్వము లభించుచున్నదని యాతఁడు తలంచినట్లు విశదమగుచున్నది. సుశబ్దాప శబ్దోచ్చారణమువలనఁ బుణ్యపాపములు సంభవించును గాన వ్యాకరణము స్వయముగఁ బురుషార్థ సాధకమగుననుట సరికాదు. యజ్ఞాదివైదికకర్మములందే యట్టి నియమము నెన్నవలెనని మహాభాష్యకర్త స్పష్టముగాఁ జెప్పెను. "యదప్యుచ్యతే ... ... నియమ ఇతి ... .యాజ్ఞేకర్మణి సనియమః. అన్యత్రానియమః ... ... యాజ్ఞేకర్మణి పుసర్నాపభాషంతే ... ..." (వ్యాకరణ మహా భాష్యము. (1 అ-1 పా. 1 ఆహ్నికము)

సాహిత్యదర్పణ కర్తయగు విశ్వనాథుఁడును గావ్యము పురుషార్థ సాధకమగుటచేతఁ దత్కావ్యస్వరూపనిరూపణముచేయు తన యలంకార గ్రంథమును దద్ద్వారమునఁ బురుషార్థసాధకమగునని యీపద్ధతినే యీక్రింది రీతిని జెప్పియున్నాఁడు.

శ్లో॥ చతుర్వర్గ ఫలప్రాప్తిః। సుఖాదల్పధియామపి।
కావ్యాదేవ యతస్తేన। తత్స్వరూపం నిరూప్యతే॥

(చూ ౮-విష) (సాహిత్య. ౧ పరి. ౧ శ్లో)

(౧౧) మఱియు వ్యాకరణగ్రంథాదిని గావ్యప్రశంసచేయుటంబట్టి వ్యాకరణము కావ్యభాషా మాత్రవిషయకమె యని స్పష్టపడుచున్నది. పై నుదాహరించినరీతిని గావ్యములలో నపశబ్దోచ్చారణమునఁ బాపము సంభ వింపనేరదుగదా! ఇఁక " దోషాస్తస్యాపకర్షకాః " (సాహిత్యదర్పణము. 7 ... శ్లో) అను నాలంకారికోక్త కావ్యదోష సామాన్యలక్షణము చొప్పున రసప్రధానములగు కావ్యములయందే యపశబ్దప్రయోగాదులకును దోష త్వము సంభవించునుగాని తక్కినగ్రంథములందు సంభవింపనేరదు. కాఁగా "శక్తంపదమ్" అను చొప్పునఁ బదమునకు వివక్షితార్థబోధనశక్తి లోక ప్రసిద్ధమైయుండుట, "వాక్యంస్యాద్యోగ్యతాకాంక్షా। సత్తియుక్తః పదో చ్చయః" అను చొప్పున వాక్యమన్వయాది సౌష్ఠవమును గల్గియుండుట,

మున్నగు రచనాలక్షణములుమాత్రము కావ్యేతరగ్రంథములం దుండినం జాలునని చింతామణికర్త తలంచియున్నట్లగపడుచున్నది.

అట్లయినను గావ్యాలంకార చూడామణి, నరసభూపాలీయము, నప్పకవీయము, నాంధ్రభాషాభూషణము, మొదలుగాఁ గల కావ్యేతర ప్రాచీన పద్యగ్రంథభాగములును గావ్యభాషతోనే వ్రాయఁబడుటచేతను గావ్యములె కాక పద్యగ్రంథము లెల్లఁ గావ్యభాషతో రచించు నాచారమె నన్నయభట్టారకునకుఁ దర్వాత స్థిరపడియున్నట్లు విశదమగుచున్నది. ఇట్లు కేవలపద్యగ్రంథములనె గాక లక్షణగ్రంథాదులలోని గద్యములనైనను కావ్యభాషతోనె గ్రంథకర్తలు రచించియున్నట్లెల్లరకును విదితమే. వానియం దచ్చటచ్చట లేఖకకృత ప్రమాదములుండుట శంకాస్పదము కాదు. కావుననె యట్టివి నేఁటిముద్రణ సంస్కర్తలచేతి సవరింపఁ బడుచున్నవి.

ఇఁకఁ గావ్యేతరములును వ్యాఖ్యానరూపములును గల బాలసరస్వతీయాదులును, పద్యగద్యాత్మకములగు నప్పకవీయాదులలోని వచనభాగములును వ్యావహారిక భాషతోనే రచింపఁబడినవనియు నట్టివాని నెల్ల ముద్రణ సంస్కర్తలు యథేచ్ఛముగఁ గావ్యభాషామయములుగ మార్చినారనియు నది కేవలము నకృత్యమనియు నప్పకవీయ పీఠికాకర్తగారు చర్చించియున్నారు. అప్పకవీయ వచనభాగములలో నూఱుపంక్తులు మాత్రము కావ్యభాషతో నున్నవనియు నైదువందల యేఁబదిపంక్తులు వ్యావహారికభాషతో నున్నవనియు వారు పీఠికలో వ్రాసియున్నారు. కాని యట్లు వ్యావహారికభాషతో నున్నవని వారు చెప్పిన " 30—37 పుటలు. 48—55 పుటలు. 148—216 పుటలు. 'అన్న అనేటందుకు, అయ్య అనేటందుకుఁ (మూ-పు. 159)" అను చోటులు వ్యావహారికభాషతోఁ గనఁబడకుండుట మిక్కిలి యాశ్చర్యకరముగ నున్నది. 159 పుటలో 'అయ్య అనుటకు, అన్న అనుటకు, ' అనియే యున్నది, గాని వారు వ్రాసినట్లు లేదు. ఇఁక నప్పకవీయ తాళపత్రమాతృకలలో నట్లు వ్యావహారిక భాష యగపడుచున్నదనియుఁ బ్రకృతాంధ్రగ్రంథలోక సన్మతికై వారు సయితము కావ్యభాషామయముగ సవరించిరనియు నూహింపవలసియున్నది! వారు చూచినమాతృకనె ప్రమాణముగా నంగీకరించినను గ్రంథకర్త కొన్ని పంక్తులు కావ్యభాషతోను గొన్ని పంక్తులు వ్యావహారికభాషతోను రచించె ననుట సంభావ్యముగా నగపడదు. మఱియు వారు వ్యావహారిక భాషతో నున్నవని చెప్పుచున్నపంక్తులలో నెల్లయెడలను వారి పీఠికాభాషవంటి వ్యావహారికభాష వెలయుచున్నదా? లేక యెచ్చటనేని నేదేని కారణమున నొక్కొక్క వ్యావహారికపదము పడియున్నదా? యను విషయములను బరి

శిలింతమన్న నట్టి వ్యావహారిక భాషతో వారు పరిష్కరించిన పుస్తకమె ముద్రింపఁబడదయ్యె. ఇఁక వారు వ్యావహారికభాషామయమని చెప్పిన బాలసరస్వతీయ టీకలోని వ్యావహారిక భాషాప్రయోగములు సరస్వతీ ప్రయుక్తములు కావనియు నవి యెల్ల లేఖకాది ప్రక్షిప్తములె యనియు నారచించిన బాలసరస్వతీయ పీఠికలో విపులముగాఁ జర్చించి సిద్ధాంతీకరించి యుండుటచే గ్రంథవిస్తరభీతి నిట మరలఁ జర్చింపలేదు.

(బాలసరస్వతీయపీఠిక. 18 - 23 పేరాలు.)

(౧౧) 'ఆంధ్రశబ్దచింతామణి'యందు గీతిశ్లోకములు ప్రచురములై యున్నవి. "ఔపవిభక్తికః సంజ్ఞాః ... ..." (సంధి 30 శ్లో) "నిత్యం దారా దేశ్చ ... ." (అజంత 49 శ్లో) "అనుతాం స్త్రియామ్ ... ..." (అజంత 52 శ్లో) "ప్రాగ్వైకవచన .. .." (హలంత 54 శ్లో) అను నాలుగు శ్లోకములుమాత్ర మార్యాశ్లోకములై యున్నవి. 'కేషాంచిదుదంతానామ్ ... ." (అజంత 51 శ్లో) "ఆత్మన ఇమనంతానామ్ ... ..." (హలంత 56 శ్లో) "స్వాగుకర్మధారయా ... ..." (హలంత 69 శ్లో) అను మూఁడు శ్లోకములుమాత్రము సర్వివాదముగ నుద్గీతులై యున్నవి. తక్కిన వెల్ల గీతిశ్లోకములె యగుచున్నవి.

"లక్ష్మైతత్సప్తగణా। గోపేతా భవతి నేహ విషమే జః।
షష్ఠోయం చ నలఘూవా। ప్రథమేర్ధే నియతమార్యాయాః॥
షష్ఠే ద్వితీయలాన్లే। పరకే ముఖలాచ్చ సయతిపద నియమః।
చరమేర్ధే పంచమకే। తస్మాదిహ భవతి షష్ఠో లః॥

(వృత్తరత్నాకరము ఆర్యాప్రకరణము ౧-౨ శ్లోకములు)

"ఆర్యాప్రథమదళోక్తం। యది కథమపి లక్షణం భవేదుభయోః।
దళయోః కృతయతిశోభాం। తాం గీతిం గీతవాన్ భుజంగేశః॥

"ఆర్యా శకలద్వితయం, వ్యత్యయరచితం భవేద్యస్యాః।
సోద్గీతిః కిలగదితా, తద్వద్వ్యత్యంశభేదసంయుక్తా॥

(వృత్తరత్నాకరము గీతిప్రకరణము ౧-౩ శ్లో)

బాలసరస్వతియు నప్పకవియు నహోబలపండితుఁడును జింతామణిలోని శ్లోకములెల్ల నార్యలని వ్రాసియున్నారు.

"తొల్లి సకలకవితా ప్రవర్తకుండగు శబ్దశాసనుండు సకలకవిహితంబుగా యథోచిత సూత్రగర్భితంబుగా నార్యావృత్తంబులఁ బంచపరిచ్ఛేదకంబుగా ... ..."

(బాలసరస్వతీయము గ్రంథాది)

కం॥ "ఇలనెనుబది రెంపార్యలు। గలుగు పరిచ్ఛేదపంచకంబునఁ
దగు ... ...' (అప్పకవీయము ౧ ఆ-౫౮ ప)
"తత్ర పంచ పరిచ్ఛేదా। శ్శబ్దశాస్త్రే నియంత్రితాః।
ఆర్యాఖ్యపద్యై స్తత్సంఖ్యా। సమ్మితాస్స్యాద్ద్విజైర్ద్విజైః॥
(అహోబల పండితీయావతారిక)

విశ్వశ్రేయః కావ్యమ్మను ప్రకృతసూత్రపు వ్యాఖ్యానమున నహోబలపతి యీక్రిందిరీతిని వ్రాసియున్నాఁడు.

"సర్వాణి గ్రంథేస్మిన్ పద్యాన్యార్యా గీతివృత్తాని. లక్ష్మైతత్సప్త గణా,గోపేతా భవతి నేహ విషమేజః' ఇత్యాది సామాన్యలక్షణాత్. త్రిష్వంశకేషుపాదో,దళయోరాద్యేషు దృశ్యతే యస్యాః, పథ్యేతినామ తస్యా! శ్ఛందోవిద్భిస్సమాఖ్యాతమ్ "ఇతి విశేషలక్షణాచ్చ. ఆర్యాద్యర్థ సమాగీతి రితిపైంగళ సూత్రాచ్చ." అహో ౬-౭ పుటలు) -

పై సందర్భమును బట్టి వీరు ముగ్గురును జింతామణిశ్లోకము లెల్లనేక విధముననే యున్నవని తలంచిరే గాని, మూఁడుజాతులశ్లోకములున్నవని పరిశీలించిన ట్లగపడదు. మఱియు నివి జాతులయి యుండఁగా వీనిని వృత్తములని వాడుటయు ఛందస్సంప్రదాయము కాదు. ఇంతియకాక గీత్యుద్గీత్యాదులను సామాన్యముగా నార్యలని వ్యవహరించుటయు విశేషార్థబోధకము కానేరదు.

శ్లో॥ "గీతి చతుష్టయమిత్థం।
ప్రత్యేకం షోడశ ప్రకారంస్యాత్ ।
సాకల్యే నార్యాణా।
మశీతిరేవ. భేదాస్స్యుః"

అను హలాయుధ వృత్త్యుదాహృత వచనమునుబట్టి గీత్యాదు లెల్ల నార్యాభేదములే యనవలసియున్నను గీత్యాదులను వాడునపుడు "గీతి పథ్యార్య గీతివిపులార్య" మొదలగు రీతులను వాడుటయె సంప్రదాయము. గాని విభిన్నలక్షణ లక్షితములయి ప్రత్యేకసంజ్ఞలు గలవానినెల్ల సామాన్యముగ నార్యలనివాడుట సంప్రదాయముగాదు. గీత్యాదులం దార్యాలక్షణము సాకల్యముగాఁబట్టక యందలి కొంతలక్షణము మాత్రమే పట్టు చుండుటచేతఁ బయిరీతిని వాడుట సరికాదయ్యెనని యెన్నవగును. మఱియు నార్యాగీతి యను ప్రత్యేక సంజ్ఞ వేఱొక లక్షణము గల శ్లోకమునకీక్రిందిరీతిని వెలయుచుండఁగా నిందలి గీతుల నార్యాగీతులని యహోబల **పండితుఁడు వ్యవహరించుటయు సరిగా నుండలేదు.**

చి. _౨. తదదోషౌశబ్దార్థౌ సగుణావనలంకృతీ పునః క్వాపి

" ఆర్యాపూర్వార్థం యది, గురుణైకే నాధికేననిధనే యుక్తమ్।
ఇతరత్తద్వన్నిఖిలం। యదీయము దితేయమార్యాగీతిః "

(వృత్తరత్నాకరము గీతిప్రక. ౮ శ్లో)

(౧_౨) తదదోషావిత్యాది:—

అదోషౌ = చ్యుతసంస్కారతాపరనామక గ్రామ్యదోషరహితము లగునట్టియు,

పరిష్కృతౌ = కావ్యపరికరము లనఁదగు కావ్యశోభాకర ధర్మములతో నున్నట్టియు,

వాగర్థౌ = శబ్దార్థములై,

తత్ = ఆకావ్యము.

'పరిష్కృతౌ' అనుచో గుణాలంకారాలంకృతములని మాత్రమె యర్థముకాదు. అట్లైనచో సుమాగమమువచ్చి 'పరిష్కృతౌ' అను రూప ముండవలసి యుండును. " సంపరేస్సుమ్ " (ముగ్ధబోధవ్యాకరణము ౭౬౬) సూ) " అర్థానభిధానేపిభూషణ ఏవ. కాతంత్ర సంక్షిప్తసారైక వాక్యత్వాత్. భూషణాదన్యత్ర సంకరోతి. పరికరోతి" (దుర్గాదాసవ్యాఖ్య) "సం పరిభ్యాం కరోతౌభూషణే " (౬-౧-౧౩౭) "సమవాయేచ" (౬-౧-౧౩౮) (పాణినీయము) కాఁగా గ్రామ్యదోషదూషితములు గానట్టియు గుణాలంకార భావికాది (దండికావ్యాదర్శములోని భావికము) కావ్యపరికరములతోఁ గూడి నట్టియు రసవ్యక్తీకరణదక్షము లగు శబ్దార్థములై కావ్యమనిపించుకొను నని యర్థము తెలుచున్నది. కావ్యపరికరములనుటచేత గుణాలంకారవత్త్వమే గాక శబ్దార్థదోషరాహిత్యము పాత్రాద్యౌచిత్య సందర్భశుద్ధి ప్రభృతి భావిక సంపత్తి మున్నగునవి యును జెప్పఁబడుచున్నవి. కాఁగా "తదదోషౌ" అనునది పునరుక్తమగుచు దోషములలోని కెల్లగ్రామ్యదోష మత్యావశ్యక ముగాఁ బరిహర్తవ్య మని విశదీకరించుచున్నది. తన్మూలమున శ్రుతికట్వాద్య నిత్యదోషములు సహింపఁదగిన వనియు వ్యక్తమగుచున్నది. ఇట్టి యభిప్రా యము తోడనే సాహిత్యదర్పణ కర్తయు తదదోషౌ శబ్దార్థౌ సగుణావన లంకృతీ పునః కావ్యమ్మను మమ్మటోక్త కావ్యలక్షణమును నిరసించి "వాక్యం రసాత్మకం కావ్యమ్" అని కావ్యలక్షణమును జెప్పియున్నాఁడు.

" కించైవం కావ్యం ప్రవిరళ విషయమ్ నిర్విషయం వా
స్యాత్. సర్వథానిర్దోష స్యైకాంతమసంభవాత్ ...

నహికీటానువేధాదయో రత్నస్య రత్నత్వం వ్యాహం
తుమీశాః, కింతూపాదేయ తారతమ్యమేవ,
తద్వదత్ర శ్రుతిదుష్టాదయోపి కావ్యస్య. ఉక్తంచ.
శ్లో॥ కీటానువిద్ధరత్నాది। సాధారణ్యే నకావ్యతా।
దుష్టేష్వపి మతా యత్ర। రసాద్యనుగమఃస్ఫుటః ॥

(సాహిత్యదర్పణము. ౧ పరిచ్ఛేదము. ౯ పుట.)

పయిసందర్భమునుబట్టి విశ్వనాథుఁడు చ్యుతసంస్కారతా దోషము పయితము కావ్యత్వమునకు హానికరము కానేరదని తలంచిన ట్లగపడుచున్నది. కాని చింతామణి కర్తమాత్ర మట్టిదోషము కావ్యమున నెంతమాత్ర ముండరాదనియే తలంచినట్లు వెనుక నుదాహరించినరీతిని "తదదోషావి"త్యాది పునరుక్తదళముయొక్క స్వారస్యమున విశదమగుచున్నది. చింతామణి కర్తయొక్క యిట్టియాశయమునే యీక్రిందిరీతి నథర్వణాచార్యుఁడు వివరించి యున్నాఁడు.

"కవితోపాశ్రితం దోషం। నైవకించిత్సహామహే।
తదర్థమేవహివయం। భూయసాప్రయతామహే॥" (౩౮ విష.)

(౧౩) నన్నయ భట్టారకుని యభిప్రాయము వైరీతిగ నుండుటచేత నీక్రిందఁ జూపఁబడు బాలసరస్వత్యాదుల వ్యాఖ్యలు గ్రంథ కృదభిప్రేతములు కావని తోఁచుచున్నది.

"అదోషౌ = అపార్థాది దోషరహితములు, పరిష్కృతౌచ = గుణాలంకార యుక్తములునగు ... ...

క॥ 'డీకొని సురాసురేంద్రులు।
కాకోలూకముల కరణిఁ గడు నుద్ధతులై।
భీకరరణంబు సల్పిరి।

... ...

అను వాక్యము గుణాలంకారయుక్తమైనను నుపమాదోష సహితము కానఁ గాహ్యముకాదు." (బాలసరస్వతీయము.)

కం॥ కృతికిని పుడు శబ్దార్థముల్ రెండువలయు।
నవియలంకార యుతములు నఖిలదోష।
రహితములు గాఁగఁ జూచి కూర్పంగవలయుఁ।
గాఞ్చపలిభాళ గోపాళ గానలోల॥ (అప్పక. ౧ అ ౧౪౫ ప.)

చి. 3. సా వాగ్వ్యారసవృత్తిః ।

"అదోషా = వాక్యార్థదోషరహితౌ, పరిష్కృతౌ = గుణాలంకార సహితౌ చ.

అల్పోపిదోషః ప్రమాదేనాప్య నుపేక్ష్య ఇతిద్యోత యితుమాదా వదోషావితి విశేషణమ్; ఏకోహి దోషఇత్యాది న్యాయస్తు కావ్యవ్యతిరిక్త విషయక ఇతి ద్రష్టవ్యమ్, పదదోషాః శ్రుతికట్వాదయః, వాక్యదోషాః ప్రతి కూల వర్ణాదయః. అర్థదోషా అశ్లీలాదయః॥" (అహో)

ఈ సందర్భమున నప్పకవ్యహోబలపతులు కావ్యగుణదోషాలంకార రసాది స్వరూప నిరూపణాద్యాలంకారిక విషయము లతివిపులముగా నుదాహ రించిరి. వ్యాకరణగ్రంథమున వానిని జెప్పుట యంత ప్రసక్తముకాదని తలంచి యావిషయము లిందు వివరింపలేదు.

(౧౮) సావాగిత్యాదిః—

యా = ఏది

రసవృత్తిః = రసవ్యక్తీకరణ సమర్థమో

సా = అదియే

వాక్ = మీఁదిసూత్రమునఁ జెప్పఁబడిన వాక్కు కావలయును.

కావ్యమునకు రసము జీవితభూతమగుటచేత రసప్రత్యాయన ప్రవణ శబ్దార్థములె కావ్యమున సంఘటింపఁ బడవలెను. రసవ్యక్తియుఁ గావ్య సామగ్రిలోనిదే యగుటచేత నీయర్థము స్సైతము 'పరిష్కృతౌ' అను విశేషణము చేతనే లభింపఁదగియున్నను రసము జీవితభూతమగుటచేత నీరసవాక్యములకుఁ గావ్యత్వము లేదని దృఢీకరించుటకయి 'వాక్' శబ్దమిట్లు విశేషించి వివ రింపఁబడెనని తెలియనగును.

కం॥ "ప్రాతఃస్నానము సేయుదు ।
రాతతమతి సంధ్యవార్చి యాపాననముల్ ।
సీతాపతి పూజయుసం ।
ప్రీతిగ నొనరుతురుపురి ధరిత్రీదివిజుల్ ॥"

అనువాక్యము దోషరహితమైనను గుణాలంకారయుక్తము కాదుగానఁ గావ్యముకాదు." అని బాలసరస్వతియు వ్రాసియున్నాఁడు.

(బాలసరస్వతీయము, తదదోషా విత్యాదిసూత్ర వ్యాఖ్య.)

చి॥ ౧౬–సాధ్యోహిరసోయథాయథం కవిభిః

---

(౧౫) సాధ్యఇత్యాది:—రసః=రసము ; యథాయథమ్=యథాస్వభావముగా ; (యథోచితముగనని భావము) కవిభిః=మహాకవులచేత ; సాధ్యోహి=సాధింపఁదగినదిగదా ! వ్యక్తపఱుపఁ దగునుగదా ! 'యథాయథమ్. యథాతథమ్' అను రెండును బర్యాయములేగాన 'యథాతథమ్ కవిభిః' అను పాఠముపక్షమునను నిట్లె యర్థము చేయనగును. "యథాతథ. అవ్య ... ... యస్యవస్తునో యద్రూపంభవితుముచితం తథారూపభావే. యథాయథమప్యత్రార్థే (శబ్దస్తోమ మహానిధి.)

తత్తత్సందర్భోచితరసవ్యంజకి మహాకవిగ్రథిత వాక్యరచనా విశేషముచేత రసము వ్యక్తమగుచు సహృదయస్వాదయోగ్యము కావలసినదే, యనఁగా నిట్టిదని నిరూపింప శక్యముకానిదని తాత్పర్యము. కావుననే సాహిత్యదర్పణమున నీ క్రిందిరీతిని జెప్పఁబడియున్నది.

"సత్వోద్రేకాద ఖండస్వ। ప్రకాశానంద చిన్మయః ।
వేద్యాంతర స్పర్శశూన్యో। బ్రహ్మాస్వాద సహోదరః ॥
... ...
నాయం జ్ఞాప్యస్స్వ సత్తాయాం । ప్రతీత్య వ్యభిచారతః ।
విభావాదిపరామర్శ । విషయత్వాత్సచేతసామ్ ॥
పరానందమయత్వేన । సంవేద్యత్వాదపి స్ఫుటమ్ ।
ననిర్వికల్పకం జ్ఞానం । తస్య గ్రాహక మిష్యతే ॥
తథాభిలాపసంసర్గ । యోగ్యత్వవిరహాన్నచ ।
సవికల్పకసంవేద్యః । సాక్షాత్కారతయా న చ ॥
పరోక్షస్తత్ప్రకాశో నా । పరోక్షశ్శబ్ద సంభవాత్ ।
తస్మాదలౌకిక స్సత్యం । వేద్యస్స హృదయై రయమ్ ॥
ప్రమాణం చర్వణైవాత్ర । స్వాభిన్నే విదుషాం మతమ్ । ...
అవాచ్యత్వాదికం తస్య । వక్ష్యే వ్యంజనలక్షణే ॥"
(సాహిత్యదర్పణము. 3 పరి. ౩౭—౫౯ కా.)

"ఏతాదృశ కావ్యనిర్మాణే శక్త్యాదీనాంత్రయాణాం మిళిత్వా హేతుత్వముక్తమాలంకారికైః—ఉక్తం హి కావ్య ప్రకాశే. 'శక్తి, ర్నిపుణతాలోకశాస్త్రకావ్యాద్యవేక్షణాత్, । కావ్యజ్ఞశిక్షయాభ్యాస । ఇతి హేతుస్తదుద్భవే' హేతురిత్యేకవచనం మిళిత్వా హేతుత్వకథనార్థమితి" (అహో. ౭౬ పుట.)

"శ్లో॥ నియతికృత నియమరహితాం,
హ్లాదైకమయీ మనన్య పరతంత్రామ్ ।

నవరసరుచిరాం నిర్మితి,
మాదధతీ భారతీ కవేర్జయతి " ॥ (అహో. ౮౫ పుట.)

"రసప్రలుబ్ధధియో బహుమన్యంత ఇత్యనేనరస జ్ఞానామేవ పండితానాం కావ్యే స్వారసిక ప్రస్తుత్తిర్న కేవలతర్కకర్కశధియాం సుధియామపీత్యర్థో జ్ఞాప్యతే. త దుక్తమభియుక్తైః.

శ్లో॥ రసప్రసర నిర్భరాః కవిగిరాం ప్రసాదాః పరం ।
ముదం విదధతే హృది మృదిమభాజి కావ్యామృతైః ।
సుధాకర కరాంకురవ్యతికరేణ చంద్రోపలా ।
ద్రవంతి శిశిరాశ్చిరా దపి న వింధ్యవంధ్యోపలా॥ ఇతి"(అ. ౧౦౩ పు.)

౧౬. పయి యహోబలపతి వాక్యములోని కేవలశబ్ద స్వారస్యముచేత రసికులును మహాకవులును శాస్త్రజ్ఞులై యుండుట విరుద్ధముకాదని యెన్న నగును. కావుననే కావ్యకర్తకు వ్యాకరణాదశాస్త్రజ్ఞానముండితీరవలెనని యీక్రిందిరీతిని సరస్వత్యాదులచేఁ జెప్పఁబడి యున్నది.

శ్లో॥ " సత్కులీనశ్చ చిర్దతు । శ్ఛందోవ్యాకరణాదివిత్ ।
ప్రశాంతిస్సుభగాకారో । దైవజ్ఞశ్చక విర్భవేత్ ॥

(బాలసరస్వ. సాధ్యఇత్యాది సూత్రవ్యాఖ్య)

" కులీనత్వాది గుణములేల యనఁగా:—

శ్లో॥ 'గవిక్షీరమివగ్రాహ్యం । కావ్యం విప్రేణ నిర్మితమ్' (అ. ౮౫ పుట.)
"నశూద్రస్యవచో గ్రాహ్యమ్ ... ... అను
నీమొదలగు నిషేధములున్నవిగాన ... ..."

(బాలసరస్వ. సాధ్యఇత్యాదిసూత్రవ్యాఖ్య.)

తే॥ ఉపమగలిగిన శయ్యల నొప్పియున్న ।
యంఘ్రిభవుని కావ్యంబు గ్రాహ్యంబుగాదు ।
పాయసంబైన సంస్కారపక్వమైన ।
కాకమృష్టంబు హవ్యంబుగాని యట్లు ॥ ౧౩౬ ॥

(అప్పకవీయాంధ్రకృతి ౧-ఆ.)

పయి గవిక్షీరమిత్యాది సందర్భము కేవలము నసంగతమై యున్నది. ఈవిషయము ముందు నిరసింపఁబడును. (చూ. ౧౮ విష.)

చి-౫. స్వస్థానవేషభాషా, భిమతాస్సంతో రసప్రలుబ్ధధియః।
లోకే బహుమన్యంతే, వైకృతకావ్యాని చాన్యదపహాయ ॥

కవులకుంగల కవితారుచిభేదములనుబట్టి వారికి వేర్వేఱు నీక్రిందిరీతి నన్వర్థసంజ్ఞలు వాడఁబడుచున్నవి.

"సచవివేకీ, వాచికః, రౌచికః, కార్థికః శిల్పకః భూషణార్థీ మార్దవానుగతా ఖ్యాభిన్నస్సప్తవిధః. గుణదోషవిభాగజ్ఞో, వివేకీ పరికీర్తితః, అనుప్రాససమాబద్ధ పదబంధస్తువాచికః। ప్రసాదమధురాయత్తవచనో రౌచికో భవేత్, అర్థ సంగ్రహచాతుర్యయుక్తస్స్యాదార్థికః కవిః శిల్పకస్తుభవేద్యమకః। కవిర్నేయమ కాన్వితే। సాలంకృతిర్భూషణార్థీ। మార్దవీసరళోక్తిభిః॥ ఇతి తేషాం లక్షణాని సంప్రదాయసంజీవిన్యాం విద్యాచక్రవర్తినా ప్రతిపాదితాని."(అ. ర. పు).

సీ॥ గణవర్ణశబ్దార్థ గుణదోషనికరంబుఁ
బరికించికూర్చుఁ గబ్బమువివేకి।
బహుతరానుప్రాస పదబంధనియమంబు
వదలకకృతిసేయు వాచికుండు।
*మృదుమధురోక్తులు వెదకికావ్యంబెల్ల
రచియించుఁ బదపడి రౌచికుండు
మితశబ్దములలోన నతివిపులార్థంబు,
లిముడించునర్థాఖ్య నెసఁగునతఁడు॥

తే॥ గీ॥ సెప్పుయమకంబు నెప్పట్ల శిల్పకుండు।
పొందుపఱుచు నలంకృతుల్ భూషణార్థి।
సరళపదవిరళార్థ విస్ఫురణముగను।
జూపునెసమెందుమార్దవస్ఫుటకరుండు

(అప్పక ౧ ఆ. ౨౧౧)

(౧౭) స్వస్థానేత్యాదిః—రసప్రలుబ్ధధియః = రసాస్వాదన తత్పర హృదయులగు, సంతః = ఆంధ్రపండితులు (లేదా తత్తద్దేశవాసులగు తత్తద్భాషాపండితులు) స్వస్థాన = స్వదేశమునందలి, వేషభాషా = వేషభాష లందు, అభిమతాః = అభిమానము కలవారగుచు, లోకే = ఆంధ్రదేశ మందు, (లేదా లోకమందంతటను), అన్యత్ = వైకృత కావ్యములకంటె భిన్నమైన ప్రకృతిభూత సంస్కృతకావ్య జాతమును (లేదా ఇతరదేశభాషా కావ్యములను) అపహాయచ = విడిచియు, వైకృతకావ్యాని = ఆంధ్రభాషా

కావ్యములను (లేదా స్వస్వదేశ భాషాకావ్యములను) బహుమన్యంతే=బహూకరించుచున్నారు. అనఁగా శ్రవణపఠనపాఠన రచనాదులచే నాదరించుచున్నారని తాత్పర్యము.

సంస్కృతము వ్యవహారస్థము కాకుండుటచేఁ దద్భాషామయ కావ్యముల కన్న వ్యవహారస్థ మగుటచేత జీవకళాభాసుర ములగుచున్న స్వదేశ భాషాగ్రథితములగు కావ్యములు రసావిష్కరణ విషయమునఁ బ్రకృష్టతరములగుటంజేసి యట్టి సంస్కృతకావ్యజాతమును విడిచియు వైకృతకావ్యములనఁగా స్వస్వదేశభాషాగ్రథిత కావ్యములను పండితు లాదరించుచున్నారని తాత్పర్యము. ఇట్టి యాదరణము వెలయుచుండుటచేతనే యాంధ్రమున మహాకావ్యములు లేని కొఱంతను దీర్పనెంచి నన్నయభట్టారకుఁ డాంధ్ర మహాభారతమును రచింపఁగడంగుటయు సద్దాని కుపకారకమగు నీ యాంధ్రశబ్దచింతామణిని మొట్టమొదట రచింప నారంభించుటయు సుప్రసక్తము లగుచున్నవని తాత్పర్యము. గ్రంథకర్త కట్టి యభిప్రాయముండుటచేతనే యీ వ్యాకరణగ్రంథారంభమున కావ్యప్రసంగము సుసంగతమగుచున్నది.

పైని వ్రాసిన నీతి నిందలి వైకృతశబ్దమునకు "ఆద్యామహార్ణానామూలం । సర్వస్యేతి నిగద్యతే" అనుచొప్పున దేశభాషా సామాన్యపరముగా నర్థమును గ్రహించిన యాంధ్రభాషా విశేషపరముగా "ఆద్యప్రకృతిః ప్రకృతిశ్చాద్యే, ఏపాతియోర్భవే ద్వికృతిః" అనుచొప్పున నర్థము నెన్నుటలో క్షతిలేదు. నన్నయభట్టారకుని నాఁటికాంధ్రమున మహాకావ్యములు లేకున్నను ముక్తకాదికములు ద్రకావ్యములును నక్కరలు మున్నగుపాటలును బదములును గొన్ని పద్యమయదానశాసనములును మున్నగునవి వెలసియుండుట సుప్రసిద్ధమేగదా! అట్టివాని నాదరించుచుఁ దమిళ కన్నడాదులకువలె మహాకావ్య వాఙ్మయసత్తాపస్థ యాంధ్రమునకు లేదయ్యెనే యని పరితపించుచు నాంధ్రకావ్యసేవ యందలి తమ యాదరము నాంధ్రులు వెల్లడించుచుండుటచే నన్నయభట్టారకుఁడు భారతరచనమునకును దదుపకారక చింతామణి రచనమునకును గడంగెనని గ్రహింపనగును. (3-౪-౧౫ విషయ) ఇందలి 'సంతః' అను నది తాత్కాలిక పండితసభల పరమని యీ క్రింది భారత పద్యము వ్యక్తపఱుచుచున్నది.

చ॥ పరమవివేక సౌరభవి భాసితసత్కవి పుంజవారిజో ।
త్కరరుచిరంబులై సకల గమ్యను తీర్థములై మహామనో ।
హరసుచరిత్ర పావనప యః పరిపూర్ణములైన సత్సభాం ।
తరసరసీ వనంబులమదం బొనరంగొనియాడి వేడుకన్) (భార-ఆది. ౧ ఆ)

గు;—బాలసరస్వత్యప్పకవ్యహోబలాదులీ సూత్రములోని 'అన్యదపహాయ' అనుదానికి 'ఇతరదేశభాషామయ కావ్యములను విడిచి' అనియు 'బహుమన్యంతే' అనుదానికి స్వదేశభాషాకావ్యములను రచించుచున్నారని యును వేఱువిధముగ నర్థములు వ్రాసియున్నారు. ఇట్టివ్రాతలకు

"శ్లో॥ దేశభాషా పురాణాని । రచితానిచ మానుషైః ।
శ్రుత్వాకావ్యేతిహాసాంశ్చ । భయమాప్నోతి మానవః ॥"

(అహో ౧౦౧)

అనురీతి వచనములను ప్రమాణముగఁ జూపి మిక్కిలి విపులముగఁ జర్చించిరి.

"శాస్త్రేతు సంస్కృతాదన్య । దపభ్రంశతయోదితమ్" ।
"అపశబ్దం ప్రయుంజానో । రౌరవం నరకంవ్రజేత్ ॥"

అను వచనముల చొప్పున నపభ్రంశరూపదేశభాషాకావ్యములు గ్రాహ్యములు కావనునది మొదటిపక్షము. మహాభాష్యకర్త "శబ్దేనైవా (సుశబ్దేనైవా) ర్థోఽభిధేయో నాపశబ్దేనేతి, ఏవంక్రియమాణం కార్యమభ్యుదయకారిభవతీతి ... ... నియమఇతి యాజ్ఞేకర్మణిసనియమోఽన్యత్రానియమఃయాజ్ఞేకర్మణి పునర్నాప భాషంతే". (మహాభాష్యము. ౧ అధ్యా-౧పాద-౧ ఆహ్ని) అని చెప్పియుండుటచేత నపశబ్దప్రయోగము క్రతుమాత్రమునందే నిషిద్ధమగుటంజేసి దేశభాషాకావ్యములు నిషద్ధములు కావని యామొదటిపక్షమును ఖండించి (అహో ౮౭-౮౯ పుట) యహోబలపతి యవేద్యములగుటచే నన్యదేశభాషా కావ్యములు 'దేశభాషే'త్యాది వచనముచే నిషిద్ధము లగుచున్నవని సాధించెను. "దేశభాషేతినిషేధస్యాపేద్యరసాన్య దేశభాషాకావ్యపరిత్యాగ ఏవతాత్పర్యమ్." (అహో ౧౦౧ పుట)

పయి యహోబలపతి మార్గమును సరిమైయుండలేదు. అన్యభాషాపరిచయము లేనివారికిఁ దద్రచనమునఁ బ్రవృత్తియే కలుగదు. ఇఁకఁ దత్పరిచయము గలవారి కవేద్యత్వమ సంభవముగదా! ఇట్టిస్థితిలో నన్యదేశభాషాకావ్యములను విడిచి స్వదేశభాషా కావ్యములను రచించుచున్నారను నర్థము సుసంగతము కానేరదు. ఒకదేశమువారికి వేఱొకదేశపు భాషలోని కావ్యములు తెలియకుండుట యంతటను దుల్యమేగదా! దేశభాషాకావ్యములు రసావిష్కరణక్షమములగుటచేత గ్రాహ్యములని రసప్రలుబ్ధధియ యను వాక్యముచే నంగీకరించునపు డట్టియాదరము సకల దేశభాషాసాధారణమే యగునుగదా! మఱియు 'అన్యదపహాయ'అనుటచేత నావఱకుఁ

ప్రచారములోనున్న వానిని విడిచియని యర్థము లభింప దుండుటంజేసి యా వఱకుఁ బ్రచారములో నున్న సంస్కృతకావ్యములనువిడిచి యను నర్థమే సుసంగతముగానుండును గాని యావఱకుఁ బ్రచారములోలేని యన్యదేశభాషా కావ్యములను విడిచి యనునర్థము సంగతము కానేరదుగదా! మఱియు 'వైకృత కావ్యాని' యనుచోటనున్న వైకృతశబ్దపు స్వారస్యముచేత నన్యమునువిడిచి వైకృతకావ్యముల నాదరించుచున్నా రనువాక్యమున నన్యశబ్దము ప్రకృతి భూత సంస్కృత ప్రాకృత కావ్యములనే బోధించుననుట యెంతయు స్వారసికమై యుండునుగదా !

ఇఁక 'బహుమన్యంతే' యనుదానికి రచించు (ఆంధ్రకావ్యములను) చున్నారను వీరి వ్యాఖ్యానము సైతము సరియైయున్నట్లగపడదు. 'బహుమన్యంతే' యనుశబ్దము బహుమానించుచున్నారనఁగా నాదరముతో సేవించుచున్నారను నర్థమునిచ్చునె గాని రచించుచున్నారను నర్థము నీయనేరదు. మఱియు రచించుచున్నారను నీ యర్థము పక్షమునఁ గతిపయకవి మాత్రాదరణమే తోఁచును గాని స్వస్థానవేషభాషాభిమానము కల్గిన పండితులనేకుల యాదరణముతోఁచదు. కాన నీ యర్థము గ్రాహ్యము కాదు.

(౧౯) వెనుక నుదాహరించిన వ్యాకరణ మహాభాష్యోక్తుల చొప్పున యజ్ఞకర్మముల విషయమున ననఁగాఁ బారాయణాదికముచేఁ బుణ్యముకలుగు కార్యముల విషమున నపభ్రష్టములగుదేశభాషలలోని కావ్యము లుపచరింపమిం జేసియు, స్త్రీశూద్రద్విజ బంధులకు సంస్కృతగ్రంథ పఠనయోగ్యత లేమిం జేసియు, గత్యంతరాభావమున స్వదేశభాషాకావ్యములు మాత్రమె గ్రాహ్యములగుననియు, నన్యదేశభాషాకావ్యములు జప్యబుద్ధిచే గ్రాహ్యములు కామింజేసి వానిని విడుచుచున్నారనియు నిట్లు బాలసరస్వతి వ్యాఖ్య చేసియున్నాఁడు.

ఇట్లు స్త్రీ శూద్రులకు సంస్కృతగ్రంథమాత్ర పఠనమునందే యోగ్యత లేదనుట కేవలము నసంగతమనుటకు సందేహము లేదు. శూద్రుఁడగుసూతుఁడే యష్టాదశపురాణములను మహర్షులకెల్లఁ జెప్పియుండలేదా ? విదురుఁడు సంజయుఁడు మున్నగువారు సంస్కృతభాషామాత్రమునె చదువ లేదనుట యెంత వెఱ్ఱితనము ! ఎంద ఱెందఱు స్త్రీలు విద్యావతులయి పురాణాదులలోఁ బేరెక్కి యుండలేదు ? వసుచరిత్రమను ప్రబంధరాజమును రచించి విజయనగర సామ్రాజ్యధురంధరుఁడగు రామరాజు సభకలంకారభూతుఁడై రామరాజభూషణుఁడను బిరుదనామమునఁ [illegible] పండితసమ్మానితుఁ డగుచున్న బట్టుమూర్తికిఁగాని యాతని కృ[illegible]

రేమిం కొంతగలదు ? అనవేమారెడ్డి మున్నగు శూద్రరాజు లెందఱు మహావిద్వాంసులయి పండితస్తోత్రపాత్రులై ప్రసిద్ధి కెక్కియుండలేదు ?

ఈయురీతి నీ సందర్భమున బాలసరస్వత్యప్పకవ్యహోబల పండితులు వ్రాసిన విపులమగు నేతద్విషయక విమర్శనమెల్ల మిక్కిలి యయుక్తమై యుండుటంజేసి యట్టివిషయముల నిట విస్తరించి విమర్శింపనేల యని యుపేక్షించితిని. నాగరకతబలసిన నేఁటికాలమున నట్టి విమర్శనముల కించుకేని యావశ్యకతయు నుండనేరదని నా నమ్మకము.

(౨౦) ఈ సందర్భమున నహోబలపతి మఱొక వింతప్రసంగమును జేసియున్నాఁడు. దేశభాషలలోఁ బ్రాకృతమును, నాంధ్రమును, దత్సమ తద్భవరూప సంస్కృతసంబంధము గలవగుటం జేసి హేయములు కావనియుఁ దక్కిన యన్యదేశ్యము లిట్టివి కానేరవనియు, నందును దమిళభాషకు సంస్కృతానుసారిత్వమే లేదనియు, వింతగ వ్రాసెను.

"తత్రాపి ప్రాకృతాంధ్రయోర్నాన్య దేశభాషావ త్సర్వత్రాప శబ్దత్వేప్రామాణ్యమ్.

తథాహి. ప్రాకృతభాషా త్రిధా—తత్సమా, తద్భవా, దేశ్యా చేతి. తత్సమ ప్రాకృతస్య వేదవేదాంగరూఢత్వేన వైదికత్వేనామ్లేచ్ఛత్వస్య నిర్వివాదత్వాత్ ... ... ద్రావిడభాషా అసంస్కృతానుసారిణ్యపి ... ..." (అహో ౬౦ - ౬౨ పుట)

ఈ యహోబల పండితప్రసంగమెంతమాత్రమును సరికాదు. ఆంధ్రభాషలోవలెనే కర్ణాట మలయాళాదిభాషలలో నెల్ల సంస్కృతసమ సంస్కృతభవశబ్దములనంతముగాఁ జేరియున్నవి. తమిళభాషయందు సైతము సంస్కృతశబ్దములు పెక్కు చేరియుండకపోలేదు. కాన తమిళము సంస్కృతానుసారి కాదనుట సత్యము కానేరదు. తమిళవాఙ్మయములోని కెల్ల మొదటిగ్రంథమైనట్టియు దమిళులచే నత్యంతప్రామాణికముగా నంగీకరింపఁబడుచున్నట్టియు నత్యంత ప్రాచీనమయినట్టియుఁ దొలుకాప్యమునఁ దత్కర్తయగు తొలుకాప్పియ రీక్రిందిరీతిని జెప్పియున్నాఁడు.

"ఇయఱ్ చొల్, తిరిచొల్, దిశైచ్చొల్, వడచొల్, ఎన్ఱనైత్తే చెయ్యుళ్ ఈట్టచ్చొల్లే" (౧ సూ. ఎచ్చఇయల్ = ప్రకీర్ణ ప్రకరణము.)

చెయ్యుళ్ = కావ్యములలో, ఈట్ట = చేర్పఁదగిన, చొల్ = శబ్దములు,—ఇయఱ్ చొల్ = జనసాధారణ శబ్దములు, తిరిచొల్ = మహాఱు

చిం-౬. సిద్ధిర్లోకాద్దృశ్యా, లోకోఽనన్యాదృశశ్చనిత్యశ్చ
సంస్కారార్థో నియమో, ఽని యమాద్గ్రామ్యంహాయ త్వపభ్రంశః॥

మూల శబ్దములు; ద్విశైచ్చొల్ = అన్య దేశ్యశబ్దములు, వడచొల్ = ఉత్తర దేశ శబ్దములనఁగా సంస్కృత శబ్దములు, ఎన్న + అనై = అనునవియౌ.

"వడచొల్ కిళవి వడవె ఎళుత్తొరీఇ ఎళుత్తోడు పుణర్న్ద చొల్లాగుమ్ మే" (౬, సూ. ఎచ్చఇయల్ = ప్రకీర్ణ ప్రకరణము.)

వడచొల్ కిళవి = సంస్కృత భాషాశబ్దములు, వడఎళుత్తు = సంస్కృతము నందేగల యక్షరములును, ఒరీఇ = (విడిచి) మానివేసి, ఎళుత్తొడు = తమిళు సంస్కృతములనెడి రెండు భాషలలోను గలయక్షరములతో, పుణర్న్ద = చేరిన, చొల్లాగుమ్మే = శబ్దములగును. ఉ-అన్తమ్ = (తుది,) అమలమ్, కమలమ్, ము.

"చిదైన్దన వరినుమ్ ఇయైన్దన వరైయార్" (౫-సూ ఎచ్చఇయల్ = ప్రకీర్ణ ప్రకరణము.)

చిదైన్దన = వైకృతములైన శబ్దములు, వరినుమ్ = వచ్చినపుడు, ఇయైన్దన = తమిళమున కనుకూలములైన శబ్దములనె, వరైయార్ = (విడువరు) గ్రహింతురు ఉ—దశమ్ = (పది) తచమ్.

(౧౧) వ్యా:—సిద్ధిర్లోకాదిత్యాది.
సిద్ధిః = ఆంధ్రసాధు శబ్దములసిద్ధి (నిష్పత్తి)
లోకాత్ = పండితలోక వ్యవహారమువలన
దృశ్యా = గ్రహింపఁ దగినది.
అనన్యాదృశః = వేఱువిధము కానిదనఁగా నేకరూపమున నుండునదియు
నిత్యశ్చ = చాలవఱకు స్థిరపడినదియు నగులోకవ్యవహారమేయని
లోకః=మీఁది సూత్రములోఁ బేర్కొనఁబడిన లోకశబ్దముచే గ్రహింపనగును.

నియమః = వ్యాకరణము

సంస్కారార్థః = అట్టిలోక వ్యవహారమును బట్టియుఁ దత్తత్కాలికపండితాదరమునుబట్టియు సాధుశబ్దముల నెన్నిసాధించుట స్వరూపముగాఁ గలసంస్కారమే ప్రయోజనముగాఁ గలది.

యత్తు = ఎట్టిది
అపభ్రంశః = అపభ్రంశమని (మహాభాష్యములో) పేర్కొనఁబడెనో
తత్ = అట్టి
గ్రామ్యమ్ = గ్రామ్యభాష

అనియమాత్ = వైనిర్వాసిన లక్షణముగల వ్యాకరణము లేకపోవుట వలన.

భవతిహి = సంభవించునుగదా. సామాన్యుల కావ్యములలోఁ బ్రవేశించునుగదా.

"వర్ణలోపవర్ణాగమ వర్ణవ్యత్యయ ప్రకృతి భావలక్షణ స్సంస్కారః" అను కాత్యాయన ప్రాతిశాఖ్యవచనమును జూపుచు "సంస్కారము శబ్దముల నాశ్రయించి యుండునది. అనఁగా వాడుకలో వర్ణలోప వర్ణాగమాదుల చేఁగలుగు మార్పులే సంస్కార శబ్దమునఁ జెప్పబడును. ఇందుకొకయుదాహరణము:— 'వచ్చినవాఁడను' అనుశబ్దము 'వచ్చినాఁడను. వచ్చినాను. వచ్చాను' అనువిధముగా మాఱినది. ఇందలిమార్పే సంస్కారమనఁ బడును" అనియిట్లు వ్రాయుచు గొందఱాధునికులు. "సంస్కారార్థోనియమ" యనుసూత్రము సందర్భమునఁ బయి కాత్యాయనకృతార్థమును సయితము సమన్వయింపఁ జూతురు. ఈ యర్థమిా సూత్రసందర్భమున నెట్లుపొసఁగునో తెలియకున్నది.

'సంస్కారార్థో నియమ' యనుచొప్పున వ్యాకరణము మార్పుల నిమిత్తమనుట సరియా? వ్యాకరణము భాషకు మార్పులను జేయదుగదా! అయ్యవి లోకవ్యవహారమువలన సంభవించును. మఱియు సాధువులు నసాధువులునగు మార్పులనెల్ల వ్యాకరణము సాధింపదు. కేవల సాధువులగు లోకసిద్ధములగు మార్పులను మాత్రమె సాధించును.

నన్నయభట్టారకుని నాఁటికిఁ గావ్యవాఙ్మయ మాంధ్రమున లేకుండుటం జేసి యచ్చాంధ్ర శబ్దసిద్ధియు సంస్కృతిసమశబ్దసిద్ధియుఁ జాలవఱకుఁ బండిత లోక వ్యవహారమున నే గ్రహింపఁబడెనని యెన్నవలెను. మండలభేదములను బట్టియు నాయా పండితుల జ్ఞానభేదములనుబట్టియు నపండితలోక వ్యవహార సంసర్గమునుబట్టియుఁ బండిత వ్యవహారము సైతము వివిధముగా నుండును. మఱియు వ్యావహారికభాష దఱుచుగ స్వభావసిద్ధమగుమార్పు నందుచుండును. కావున నట్టి పండితలోకవ్యవహారములలోఁ జాలవఱకేకరూపముగ నుండి కొంత స్థిరపడి నిల్చినట్టి పండితవ్యవహారమే గ్రాహ్యమగును. అట్టి గ్రాహ్యమగు పండితవ్యవహారమునుబట్టియుఁ దత్తత్కాలిక పండితాదరమునుబట్టియు నుశబ్దాపశబ్దములను విభాగించియందు సాధుశబ్దములరూప సాధన ప్రక్రియనుమాత్రము (వాఙ్మయారంభదశలోని) వ్యాకరణము చూపును. అట్టి వ్యాకరణ సంస్కారము లేనపుడు సామాన్యకవులట్టి విభాగము చేసికొనలేక గ్రామ్యములనఁ దగు నపశబ్దములను బ్రయోగించుట సంభవిం

చును. మహాకవులును వ్యాకరణ కర్తలవంటి వారెగాన నట్టివారి వాఙ్మయము వెలసినకొలఁది నట్టివాఙ్మయములోని యా యామహాకవి ప్రయోగములును నాదర్శములై యుండును; కానియట్టి వాఙ్మయమును సయితము సాకల్యముగా సామాన్యులు పరిశీలింపఁ జాలరుగాన వాఙ్మయము వెలసినతర్వాత నైతమసాధారణజ్ఞాన సంపన్నుఁడు చేసిన వ్యాకరణముండుట యావశ్యకమె యని గ్రహింపవలెను. నన్నయ భట్టారకుని నాఁటికే కావ్యవాఙ్మయము వెలసియుండినచో నద్దానినుండియు సాధుశబ్దసిద్ధియగునని యాతఁడు చెప్పియుండునుగదా.

(౨౨) "అట్లయిన సంస్కృత వ్యాకరణ మహాభాష్యములో నైతము శబ్దసిద్ధిలోకమువలనఁ గల్గునని చెప్పనేలయని శంకింపవలదు. పాణినీయములోని లౌకిక శబ్దానుశాసన భాగమునైతము వైదిక కర్మోపయోగి శిష్టవ్యవహార భాషను మాత్రమె మూలముగాఁ జేసికొని రచింపఁబడినదిగాని యావఱకున్న సంస్కృత వాఙ్మయమును మూలముగఁ జేసికొని రచింపఁ బడియుండలేదు. (చింతామణివిషయ పరిశోధనము. 20-80-పేరాలు) అందలి వైదిక శబ్దానుశాసన భాగము మాత్రము వేదభాష నాధారముగఁ గొనియే సాధింపఁబడినది, కావుననే మహాభాష్యకర్త "సిద్ధే శబ్దార్థసంబంధే లోకతః" అనియు "వేదాన్నో వైదికాస్సిద్ధాః, లోకాచ్చ లౌకికాః" అనియుఁ జెప్పియున్నాఁడు. పాణినీయము పుట్టిననాఁటికి సంస్కృతరామాయణాది కావ్యవాఙ్మయమున్నను నద్దానిని మూలముగా మునిత్రయమువారు గ్రహింపలేదు. వైదికకర్మోపయోగి శిష్టవ్యవహారభాషయే వారిచే మూలముగ గ్రహింపఁ బడెను. అట్లే కానిచో వైదికశబ్దములకు వేదమువలెనే లౌకిక శబ్దములకుఁ గావ్యాది వాఙ్మయము నైతము లోకముతోపాటు మూలమనియైనఁ జెప్పఁబడి యుండదా! అట్లు చెప్పియుండలేదు సరేగదా! కవులభాష ప్రమాణము కాదనియు నీక్రిందిరీతిని మహాభాష్య కర్త నిరసించెను. మఱియు యజ్ఞాదులందు శిష్టులచేవాడఁ బడెడి భాషకు మాత్రమే వ్యాకరణనియమము పాటింపవలయుననియు వైదికకర్మోపయోగి శిష్టవ్యవహారభాషయే వ్యాకరణమునకు మూలమనియుఁ గంఠోక్తముగ నీక్రిందిరీతిని జెప్పియుండెను.

"నతర్హీదానీ మిదంభవతి
యస్మిన్ దశ సహస్రాణి, పుత్రేజాతే గవాందదౌ ।
బ్రాహ్మణేభ్యః ప్రియాఖ్యేభ్యః । సోయముంఛేన జీవతి"

"ఛందోవత్కవయః కుర్వంతి. నహ్యేషా ఇష్టిః" (మహాభాష్యము)

"నహ్యేషేతి అసాధవ ఏవైవమాదయః నతు తత్రాప్యనూణ్యాత్సాధుత్వ వ్యవస్థా" అని యిట్లు కైయటుఁడు వ్యాఖ్యానము చేసి యున్నాఁడు. (యాస్త్ర్యా

ఖ్యౌ నదీ (౧అధ్యా౪పాద౩సూ) అను సూత్రపుభాష్య సందర్భము చూడుఁడు.) పైసూత్రములోని 'స్త్ర్యాఖ్యౌ' అను శబ్దపుసాధుత్వము విషయమునఁ జర్చించుచు మహాభాష్యకర్తదానికిఁ బైప్రయోగమును జూపి కవిప్రయోగములనుబట్టి యనుశాసనము చేయుట యిష్టికాదనియుఁ గవులు నిరంకుశముగఁ బ్రయోగించుచుందురనియుఁ జెప్పియున్నాఁడు.

"సమానాయా మర్థావగతౌ శబ్దేన చాపశబ్దేన చ, ధర్మనియమః క్రియతే, శబ్దేనైవార్థో ఽభిధేయో నాపశబ్దేనేతి. ఏవం క్రియమాణం కార్య మభ్యుదయకారి భవతీతి ... ... యదప్యుచ్యతే ... ... నియమ ఇతి యాజ్ఞేకర్మణి స నియమో ఽన్యత్రానియమః ... ... యాజ్ఞేకర్మణి పునర్భాషంతే" (మహాభాష్యము ౧అధ్యా౧పా౧ఆహ్నికము.)

"పృషోదరాదీని యథోపదిష్టమ్ (౬అ౩పా౧౦౯సూ)*' 'యదితర్హి శిష్టాః శబ్దేషు ప్రమాణం కిమష్టాధ్యాయ్యా క్రియతే. శిష్టపరిజ్ఞానార్థాష్టాధ్యాయీ"
(౬. అధ్యా ౩ పాద ౩. ఆహ్నికము. మహాభాష్యము.)

పైసందర్భమును బట్టి పాణినీయమునకు వైదిక కర్మోపయోగి శిష్ట వ్యవహారభాషయె మూలమనియు, సంస్కృత కవులభాష పాణినీయమునకు లొంగవలయుననుట మునిత్రయాభిప్రేతము కాదనియు నెన్నఁదగును. అట్లయినను దర్వాతి వైయాకరణులు మాత్ర మట్లంగీకరింపక గత్యంతరాభావమున, నట్టి పాణినీయమునె కావ్యభాషకును ననుశాసనముగా నేర్పఱుచుచుఁ బ్రాచీనకావ్యాది సంస్కృత వాఙ్మయములో నెచ్చటను ననేకములకుఁ బ్రయోగము లేకున్నను నట్టివ్యాకరణ సాధితరూపముల నెల్ల గావ్యములలోఁ బ్రయోగింపవచ్చుననియుఁ దద్వ్యాకరణమునకు లొంగని ప్రయోగములు కావ్యములలో మహాకవులచేఁ బ్రయుక్తములైయున్నను నవియసాధువులే యనియుఁ జెప్పుచు 'అపశబ్దం ప్రయుంజానో రౌరవం నరకం వ్రజే' త్తను 'మొదలగు వాని నట్టికావ్య ప్రయుక్తాప శబ్దముల విషయమున నయితము సమన్వయించుచున్నారు. ఆలంకారికులును నట్టి యపశబ్దములు చ్యుతి సంస్కృతములనియు నట్టివానిని గావ్యములందుఁ బ్రయోగింపరాదనియు సిద్ధాంతీకరించుచున్నారు. నవ్యములగు సంస్కృత వ్యాకరణములను రచించువారు నయితమట్టి పాణినీయమునె తఱుచుగ మూలముగాఁ గొనుచువచ్చిరే గాని తమనాఁటికున్న కావ్యభాష కన్యూనానతిరిక్తముగ సాధుత్వమును సూత్రింపఁగడంగరైరి.

(౨౩) ఆంధ్రవ్యాకరణములకు సంస్కృత వ్యాకరణమే చాలవఱ కాదర్శమై యుండుటచేత నాధునికాంధ్రవైయాకరణులు నైతమట్టిసంస్కృత

*పృషోదరప్రకారాణి శిష్టైర్యథోచ్చారితాని తథైవ సాధూనిస్యుః (భట్టోజిదీక్షితవృత్తి).

వైయాకరణుల వలెనె వ్యాకరణములకు లొంగని మహాకవి ప్రయోగములను సైతమపప్రయోగములనుచు నిరాకరించుచున్నారు.

"పనిఁ గొంటనీకుఁ బ్రాభవముకాదే" ఇత్యాది శ్రీనాథవచనస్య ప్రామాదికత్వమేవేత్యవధేయమ్. (అహో ౪౯౯ పుట.)

"సుతులఁగనియెడుకొలుపు, నీప్రఘటించుకంటె, ఇత్యాదీనాం భాస్కరతిక్కయజ్వాది వచనాంకిం మూలమితిపయం నవిద్మః" (అహో ౫౦౦ పుట) అనియిట్లించుకేని సందేహింపక యహోబలపతి వ్రాసియున్నాఁడు.

కం॥ విరచించెను శ్రీ నాథుఁడు। ధరణిని శృంగార నైషధంబునఁగూర్చుం
డిరి యొండుకునని కావక। పరపురుష క్రియలఁ బ్రకృతిభావముకలదే॥
(అప్పకవీయము ౪ ఆ.

అని యిట్లప్పకవియుశ్రీనాథమహాకవి కజ్ఞతనాపాందిచినాఁడు.

ఇట్లే యాధునికులు ఛందోయతిప్రాసయమకశ్లేషాది ప్రతిబంధమున మహాకవులచేతఁ గావ్యములలోఁ బ్రయోగింపఁబడినను లక్షణవిరుద్ధములు సాధువులు కానేరవని వాదించుటయుఁ గలదు. మహాకవులని చెప్పుచు వారు ఛందోయతిప్రాసాది నిర్బంధవ్యగ్రులయి యపశబ్దములను బ్రయోగించిరనుట కేవలము పరిహాసనీయమైయున్నది. ఛందోయతిప్రాసాదుల నిర్బంధమున సైతము వారు తమకు సాధువులని తోఁచినశబ్దములనే ప్రయోగింతురు. అసాధుశబ్దముల నొతమాత్రమును బ్రయోగింపరు. వారు, వ్యాకరణ సూత్రములను సవరించుటకుఁగాని తమకునచ్చిన వ్యావహారిక భాషా ప్రయోగములకు సాధుత్వమును బ్రసాదించుటకుఁగాని సమ్మతించియే బుద్ధిపూర్వకముగనే యట్టి ప్రయోగముల నట్టిమార్పు రానిస్థలములందుఁ బ్రయోగించుచు వచ్చిరనుట యెంతయు యుక్తము. అట్లేకానిచో వారిని మహాకవులనుటయే యసంగతము. కాఁగా మహాకవుల కావ్యములందుఁ గవిప్రయుక్తములని విశ్వసింపక తీరని—అనఁగా ఛందోయతి ప్రాసశ్లేషయమకాదులనియమమున మార్పురానిరీతిగ నిబద్ధములై—యున్న ప్రయోగములను బ్రామాణికములుగ నంగీకరించి వానిప్రక్రియను జూపుసూత్రములను వ్యాకరణములలోఁ జేర్చుటయె యుక్తము. తత్తత్కాలిక ప్రామాణికులు చేయుచున్న పనియు నదియె. అట్లుకానిచో లేఖకాదికృత ప్రమాదములును గవిప్రయుక్తము లేమోయను సందేహము దుర్నివారమెయగును (౧౧౦ విషయము).

(౨౮) ప్రాచీనులగు నన్నయాథర్వణులు నూత్రముపై యాధునికులవలెం గాక మహాకవిప్రయోగములకే పరమప్రామాణ్యము నంగీకరించువారు. నన్నయభట్టారకునినాంటికిం గావ్యవాఙ్మయము లేకున్నను 'అన్యేషాంచ ప్రయోగ మహితానామ్' అనునదిమొదలగు సూత్రములచేత భావిమహాకవి ప్రయోగములకే ప్రామాణ్యము నంగీకరించియుండెను. ఇంక నథర్వణాచార్యుండన్ననో స్పష్టముగా మహాకవి ప్రయోగములకే ప్రామాణ్యము నంగీకరించుచుం దనగ్రంథమును నడపియున్నాఁడు. అప్పకవ్యహోబలపతులవలె నెచ్చటను నాతఁడు మహాకవిప్రయోగములను నిరాకరించియుండలేదు. మఱియు మహాకవి ప్రయోగములే వ్యాకరణమునకు మూలమని పెక్కుచోట్ల నీక్రిందిరీతిని గంఠోక్తముగఁ జెప్పియున్నాఁడు.

" వికృత్యాదిగతోయోఽత్ర స్యాచ్ఛబ్దాంతరయోగతః
ప్రాణమాత్రావశేషస్స్యా దత్ర శ్రీకవి సమ్మతేః "
" వినానుకరణం కేచి, దాద్యశబ్దం ప్రయుంజతే "
" స్యాద్వర్ణస్య వ్యత్యయశ్చ, కుత్రచిత్కవి సమ్మతః "
" భాషేయమమితా తత్ర, దేశ్యా చిత్రస్వభావయుక్
తచ్చిత్రతానుమంతవ్యా, పూజ్యపాదనుభాషితే "

ఇట్టివి పెక్కుస్థలములు గలవు. విస్తర భీతినుదాహరింపలేదు.

కం॥ మున్ను తెనుఁగునకు లక్షణ, మెన్నఁడు నెవ్వరును జెప్ప రేఁ జెప్పెదవి।
ద్వన్నికరము మదిమెచ్చఁగ, నన్నయభట్టాది కవిజనంబుల కరుణన్॥

అని యిట్లాంధ్ర భాషాభూషణకర్తయగు కేతనామాత్యుఁడును (౧౨౫౦ క్రీ.శ.) జెప్పియున్నాఁడు.

(౨౯) అట్లయిన నీక్రింది యథర్వణ కారికయెట్లు పొసఁగునని శంకింపరాదు.

" శాస్త్రప్రయోగవచసో। శ్శాస్త్రం బలవదుచ్యతే ।
అనిష్పన్నేపదే తేన । ప్రయోగా శ్రయణం హితమ్ "

ఇత్యాది యచ్ఛాంధ్రశబ్ద విషయమునఁ గాని సంస్కృత సమముల లోని యాంధ్రవిభక్తియోజన ప్రక్రియ విషయమునఁగాని చెప్పఁబడియుండ లేదు. వెనుక వ్రాసినరీతిని మహాకవి ప్రయోగములకుఁ బ్రామాణ్యము నిచ్చినయథర్వణుని నట్టియసంగతి పాల్పఱుచుట యుక్తముకాదుగదా. మఱియుఁ గవిప్రయోగమూలక మగువ్యాకరణమునకుఁ బ్రయోగముల కన్నఁ బ్రామాణ్యము గలదని యున్మత్తుఁడైనఁ జెప్పియుండఁడుగదా. పరిశీలింపఁగాఁ

[౨౬. వి.] శాస్త్రప్రామాణ్యము సంస్కృత శబ్దవిషయకము. ౩౩

బయిరీతి నీ శ్లోకము సంస్కృత శబ్దముల విషయమున మాత్రమే చెప్పఁబడె ననుటకు సందేహము లేదు. ప్రయోగములకన్న శాస్త్రమునకుఁ బ్రామాణ్యము నొసంగుట వెనుక వ్రాసిన రీతిని లక్షణైకచక్షుష్కులగు నాధునిక సంస్కృత వైయాకరణుల సిద్ధాంత మగుటచేతను నట్టి సంస్కృతమునుండి తెనుఁగులోనికిఁ దెచ్చుకొనుచున్న సంస్కృత శబ్దముల విషయమున నట్టి సిద్ధాంతమును పాటింపక తీరకుండుటచేతను నవ్విషయమునఁ బైరీతి నథర్వణుఁడు చెప్పవలసి వచ్చెనని గ్రహింపవలసియున్నది. ఈ విషయమును గ్రహింపఁ జాలక "నలకంఠాది శబ్దముల ప్రయోగ ప్రామాణ్యమును బైకారిక యుపదేశించుచున్నర" ని సూత్రార్థ ప్రకాశికాకారుఁడు వ్రాయుట (సంజ్ఞ. సూ. ౨౩- బాలవ్యా.గు.) యసంగతమనక తీరదు.

సంస్కృత శబ్దములను దెనుఁగులోనికిఁ దెచ్చుకొను నపుడు సంస్కృత వాఙ్మయములోఁ బ్రచుర ప్రయుక్తము లగుచున్నవానిని మాత్రమే తెచ్చికొని వానిలో వనవలెనని నిరుక్తేత్యాది సూత్రముచేఁ జింతామణికర్త నియమించెను. సంస్కృత మహాకవుల యట్టి నియమములో నిలువక "వ్యుత్పన్నమితి గాహన్తే, న్యాతిసూక్ష్మమపీష్యతే" అను నాచార్యదండి వచనము దొప్పన గాఢమార్గానుసారులై విశేషప్రయుక్త శబ్దములనేగాక యప్రయుక్తశబ్దములను సహితము ప్రయోగించుచు నమ్మెయిఁ జేసి తత్ప్రయోగ ప్రామాణ్యమున సంస్కృతవ్యాకరణ సాధువులనఁబడు విశేషప్రయుక్తములైనను దుదిక ప్రయుక్తములైనను సంస్కృత శబ్దములు వెలయించిన నిష్టములై యగుచున్నవనియు నింకను సంస్కృత సంప్రదాయమును దొప్పన, సంస్కృత శబ్దములవిషయమున శాస్త్ర ప్రయోగములకు విరోధమువచ్చునపుడు సంస్కృత వ్యాకరణశాస్త్రమునకే ప్రామాణ్యము నొసంగవలెననియు నిట్లు సుసంగతముగా సర్వోన్ముఖముగాఁ బై చింతామణి నియమమును 'సర్వే శబ్దా' ఇత్యాది సూత్రముతోను "శాస్త్ర ప్రయోగయోరపి" ఇత్యాది సూత్రముతోను సవరించియున్నాఁడు. ఇట్టి నన్నయాథర్వణుల యభిప్రాయములను గ్రహింపఁ జాలక యహోబల పండితాదులు పై సూత్రముల నాంధ్రశబ్ద సామాన్యపరములుగ నన్వయించి వానికి వ్యాంధ్రశబ్దముల నుదాహరించి యాంధ్రవ్యాకరణములను నయితము మహాకవిప్రయోగములకన్న నధిక ప్రామాణ్యము నంగీకరించి వానికిని నిరంకుశాధికార మొసంగుట యెంతయు శోచనీయమై యున్నది. (౨౩-విషయము.)

(౨౬) పయి సందర్భమునుబట్టి కవిప్రయోగములకుఁ బరమప్రామాణ్యము నంగీకరించుచున్న నన్నయాథర్వణీయగ్రంథము ప్రయోజనశూన్యమగుచున్నదని శంకింపఁ జనదు. నన్నయభట్టు స్వసమకాలిక పండితలోక

వ్యవహారమును నథర్వణాచార్యుఁడు తనకు లభించిన మహాకవిప్రయోగములను, ప్రయోగములు లభింపని విషయములలో స్వసమకాలిక పండితలోకవ్యవహారమును బాగుగఁ బరిశీలించి సుశబ్దముల నేర్చి, వాని ప్రక్రియను సూత్రించియుండుటచేత నట్టి లోకవ్యవహారమహాకవి ప్రయోగమూలకమగు వారి వ్యాకరణము మహాకవిప్రయోగములకు బాధకము కాఁజాలదు. (మహాకవులను నిర్ణయించుటకు నైయాకరణలోకమే ప్రమాణము.) మఱియు నసాధారణపాండిత్యశాలికృత్యమగుటచే దుష్కరమగు భాషావాఙ్మయదీర్ఘవిమర్శన పరిశ్రమము చేయఁజాలనట్టియు భాషాపాండిత్యమును సంపాదింపఁ గోరునట్టియు నభ్యాసకులకు విశాలమగు భాషాస్వరూపమును నిస్సంశయముగఁ జూపుటకును, నుత్తరోత్తర వ్యవహారమున నశించుటచే నవేద్యములగు ప్రాచీనపండితవ్యవహారములను సంరక్షించి యుత్తరోత్తరులకు గోచరింపఁ జేయుటకును, లోకవ్యవహార మహాకవిప్రయోగములను బరిశీలించి సాధుశబ్దము నేర్చుటలోను వానియందుఁ గల యనుగమములను గ్రహించుటలోను జూపవలసిన బుద్ధివికాసమును బ్రసాదించుటకును నట్టి దీర్ఘవిమర్శనము చేయఁజాలని సామాన్యకవుల కావ్యములలో నపశబ్దములు నిలిచిపోకుండ వారించుటకును, వారి వ్యాకరణము పరమోపకారకమగుచు సప్రయోజనమగుచున్నదని గ్రహింపవలెను. కాఁగాఁ బ్రాచీనపండితలోక సాధువ్యవహార మహాకవిప్రయోగమూలకమగు వ్యాకరణములు విరుద్ధములగు సామాన్యకవుల ప్రయోగములును నసాధు వ్యవహారములును దుష్టములని నిర్ణయించుటయం దాంధ్రవ్యాకరణముల కధికారముగలదను సిద్ధాంతము మగుచున్నది.

(౨౭) నన్నయభట్టారకుఁడు కావ్యభాషకే సలక్షణతాసంపత్తి యుండవలెనని తలంచియున్నను దర్వాతివా రాంధ్రవాఙ్మయమెల్ల గావ్యభాషతోనే యుండవలెనని సిద్ధాంతము చేసిరని యీ వ్యాసమునకు విపులముగఁ జర్చించి చూపియే యున్నాను (౧౦ విష.)

ఆంధ్రవాఙ్మయమునందలి కావ్యేతరపద్యవాఙ్మయము సైతము కావ్యభాషతోనే రచింపఁబడి యున్నదనుటలో నెవ్వరును విప్రతిపన్నులు కాఁజాలరు. ఆంధ్రగద్యవాఙ్మయమునందు భారతాది గద్యపద్యాత్మక కావ్యములలోని గద్యములు తక్కిన గద్యములకన్నఁ గావ్యభాషకు సన్నిహితముగాఁ దాళపత్రమాతృకలలో నగపడుచున్నవి. మొత్తముమీఁదఁ గావ్యేతరములగు నాంధ్రగద్య గ్రంథములు పెక్కుసాక్ష్యలముగాఁ గావ్యభాషతోఁ దాళపత్ర మాతృకలలో నగపడనిమాట నిజమే. కాని యొక గ్రంథమున కనేక తాళపత్రమాతృకలు లభించునపుడు వానియందుఁగొంత వ్యావహారిక భాష

యున్నను నొకదానిలోనున్న రీతి వేఱొకదానిలో నుండదు. దీనినిబట్టి యవి మొదట గ్రంథకర్తచేత సలక్షణభాషతోనే వ్రాయఁబడియుండఁగాఁ దర్వాతి లేఖక పరంపరవల్ల నట్లు వివిధ వ్యావహారిక శబ్దములు చేరెనని తోఁచును. కాన తాళపత్త్రమాతృకలుమాత్రము యథాస్థితముగాఁ బ్రమాణీకరింపఁ బడఁ జాలవు. తెలుఁగు వానిలోని పద్యములందుసైతము నర్ధానుస్వార శకటరేఫ నకారాదేశములు పాటింపఁబడియే యుండలేదు. "బ్రహ్మాండాద, వయ్యాకరణులు, గరియ్య, సంహ్వాతి, శేనాపతి, పాతృడు, కరుణాతోడా, చెరిత్ర, నాయడ" మున్నగు తప్పులకు మేరయే లేదు. పద్యాంత వ్యంజన నకారము 'ను' అనియు 'నూ' అనియు వ్రాయఁబడును. ఇంకను ననేకవిధములగు తప్పులు కుప్పలై యుండును. ఇంకను స్థానుస్వారలేఖనమునకై యేర్పడిన పద్ధతి చొప్పున వ్రాయఁబడక లేనిపోని ద్విత్వములు నియమశూన్యముగా వ్యాపించియుండును. ఏ తాళపత్త్ర మాతృకనైనను రెండుమూఁడువందల యేండ్ల క్రిందటి కాలము కన్నఁ బ్రాచీనములగు ప్రతులనుండకుండుటచేతను, చింతామణిమాట యటుండ నాంధ్రభాషాభూషణాదుల చొప్పులను బట్టి యెల్లఁ దప్పులే యనుకొనకుండుట చేతను నట్టివి కవిప్రయోగములు కావనియు లేఖకపరంపరాకృతములనియు వానిని వ్యాకరణానుసారముగా సవరింపక తీరదనియు నెవ్వరైన నంగీకరింపక తప్పదు. అట్లు సవరించుటలోఁ గొన్నిటిని సవరించి వ్యావహారిక పదములను గొన్నిటిని విడుచుట సరికాదుగదా! ఇస్త్రిని, చూసేరు, మోసేటివారు చేసువారు, తెచ్చుతారు మున్నగుజాతుల వ్యావహారికపదములు గ్రామ్యములని ౧౨౫౦ (క్రీ. శ) ప్రాంతము వాఁడగు కేతనామాత్యుఁడు చెప్పియుండుటచే నప్పటికే యవి వ్యావహారికభాషలో నున్నవని స్పష్టపడుచున్నది. అట్టి జాతులపదములకు మచ్చునకైనఁ బ్రాచీనమును మార్చరానిదియునగు పద్యవాఙ్మయ ప్రయోగములు లేకుండుటయే వానియందలి ప్రాచీన కవుల యనాదరమునకుఁ బ్రబలసాక్ష్యము కానోపును. "ఆ.వె॥ అందులోన గ్రామ్యమనఁగ నెవ్వరు నొప్ప రోయిలఁ బలుకు చోట నొప్పనదియు" అనెడి కేతనామాత్యుని ఘట్టికి చొప్పునఁ దట్టని పిత్వములోను 'గ్రామ్యం తత్త్వద్వధా' అను నథర్వణకారికి చొప్పున నాటక పాత్రముల సంభాషణములోను మాత్రమె గ్రామ్యములనుఁ బ్రయోగాస్పదం ప్రాచీనులచే సంగీకరింపఁ బడినట్లు స్పష్టపడుచుండఁగా నట్టానిని వారు వ్యాకరణకోశ వ్యాఖ్యానాద్యుత్తమ గ్రంథములను రచించునపుడు బుద్ధిపూర్వకముగా నుపయోగించిరనుట విశ్వసనీయమై యుండదుగదా. ఎన్నివిధముల నాలోచించినను బ్రాచీనులు వ్యావహారిక భాషతో గ్రంథములు వ్రాసిరనుట సత్యముకాదనియే తోఁచుచున్నది. సంస్కృతభాషలోఁ గావ్యేతరములగు వైద్య వ్యాఖ్యాకోశ వ్యాకర

గాదులగు గద్యపద్యగ్రంథములు కావ్యభాషతోనే వెలసియుండుటను బట్టి యాంధ్రపండితులును నట్టిమార్గమునే యవలంబించిరాయని యాలోచింపవలసియున్నది. అయినను నీవిషయమున సంస్కృతి భాష నాదర్శముగ గ్రహించుట సరియైయుండెఁబోదు. అంత్రను న గ్రామ్యమనఁబడుచున్న భాష శిష్టపండితుల వ్యవహారములో నున్నట్లు సంస్కృతమునం దుండెడిదనుటకుఁ బ్రమాణము లేదుగదా. మహాభాష్యకర్త యపభ్రష్టము లని చెప్పిన గావీగోణ్యాదిశబ్దములు ప్రాకృతములలో నుండుటంబట్టి యట్టివి వ్యావహారికములై యుండవచ్చు నవి కావ్యవినాయోగ్యములు ప్రత్యేకమగు భాషలోని పదములై యున్నవిగాని యాంధ్రగ్రామ్యములవలె నగ్రాంథికములై యుండలేదు. వేయేల! తెలుఁగునందుఁ గ్రామ్యభాషతో గ్రంథరచనము చేయఁజాలని నేటివారిస్థితి మట్టికావ్యభాషతోనే గ్రంథరచనము చేయఁగడంగుచు ననేకస్ఖాలిత్యముల నలుచుచున్నారు. [illegible] వ్యావహారిక భాషతో గ్రంథరచనము చేయుట కంగీకరింపని [illegible] దోష భూయిష్ఠగ్రంథములకంటె కేవల వ్యావహారిక భాషలో [illegible] గ్రంథములకన్న మేలనివిద్యాశాఖలవా రంగీకరించుచున్నారు.

(౩౮) ఇతరదేశంబుగా నిప్పటి దేశస్థితినిబట్టి [illegible] ప్రమును నయితము ప్రాచీనాంధ్రము నవీనాంధ్రము [illegible] విభాగములుగా విభాగించికొనుట యావశ్యకమై యున్నట్లగపడుచున్నది. నేటి సంఘవ్యవహారస్థభాషను గ్రాంథికముగాఁ జేయవలయునట యుక్తమేయైనను నయ్యది ప్రాచీనకవులచేతనే గ్రాంథికభాషగా నంగీకరింపఁబడినదని వాదించుట మాత్రము యుక్తమై యుండలేదు. తత్తత్కాలీన పండితాదరణముచే తత్తత్కాలికవ్యావహారికభాషల యోగ్యతకు మూలమై యుండునుగాన నిప్పటి పండితులు తమ వ్యవహారములోనున్న భాషను సంస్కరించి (దానిని) గ్రాంథికముగ నంగీకరించునప్పుడును, దాని నిప్పటికవులు గ్రంథములలో వాడునప్పుడును, నద్దానికి దోషశంకయే లేదనుటకు సందేహములేదు. ప్రకృతము పాశ్చాత్యవిజ్ఞానము తెనుఁగులోనికి రావలెనన్నప్పుడును, నట్టి విజ్ఞానముగలవారు కావ్యభాషతో గ్రంథములు వ్రాయఁజాలనప్పుడును, గ్రాంథికభాషకన్న వ్యావహారికభాష సుబోధమగునప్పుడును, బహుళవ్యవహారస్థాంధ్రభాషను గ్రాంథికభాషగా నెల్లవారును నంగీకరించి తీరవలెనుగదా. కాని యీనాఁటికట్టివారు వ్రాయుచున్న పద్ధతిని నియమశూన్యముగా వ్రాయుట పరిహాసనీయము. అట్టిరచనతోడి గ్రంథము వాఙ్మయములోనికిఁ జేరనేరదు. కాన నన్నయకాలమునందువలెనే నేఁడును నాంధ్రపండితులు సంఘముగ నేర్పడి కొన్ని సుగమములగు నియమముల నేర్పఱచి వ్యావహారికాంధ్రమును సంస్కరించు

నము చేయంబూనుటయు యుక్తమని నా యభిప్రాయము. అట్టి నియమములను గొన్నిటినిట దిఙ్మాత్రముగాఁ జూపెదను.

I. వ్యవహారభ్రష్టములగు నర్ధానుస్వార శకటరేఫముల నుపేక్షించుట.

II. వ్యవహారమున లేని సరళాదేశాదులను జేయమానుట. "కాబట్టి తెల్లవారెను." మొదలగు చోటులందు మాత్రమె సరళాదేశములను బాటించుట.

III. కళాద్రుతప్రకృతికత్వములతోడి సంధుల నుపేక్షించి విసంధిగ నజాదిపదములను యథాస్థితముగనె వ్రాయుట. అట్టియెడలఁ బదాంతద్రుతలోపాదికము (నాచేత నతఁడు మొ.) నంగీకరించుట.

IV వ్యవహారభాషనుండి యథారుచిగఁ బదములను సమాసపదములను గ్రహించుట. ఉదా: అనేకమంది, మనుష్యులు, మొ.

V. అన్యదేశ్యపదములతో సమానప్రసిద్ధ సంస్కృతాంధ్రపదములు దొరికినపుడు అన్యదేశ్యపదములనే యాంధ్రసంప్రదాయము చొప్పున ద్విత్వోత్వాదులను జేర్చి వాడుట మొ.

ఇట్లే ప్రాచీనాంధ్రభాషా స్వరూపము నెఱుఁగఁ గావ్యభాషాస్వరూపమును వాఙ్మయ విమర్శనమున బాగుగ గ్రహించి యెఱుఁగఁ దత్తత్కాలిక కావ్యభాషా పరిణామమును బాగుగఁ బరిశీలించి తత్తచ్చరిత్రమునకు సరిగ నివఱకు ముద్రితములగు వానిలోని స్ఖాలిత్యములను సవరింపించి ముద్రింపించుటయు నత్యావశ్యకమె యైయున్నది. ఈ విషయమున నన్నయ భారతభాగమునుగూర్చి దిఙ్మాత్రముగఁ జూపెదను.

I. పదాది యకారము నంగీకరించుట.

II. ద్రుతమున కాయాచోటులందు 'ను,' స్వరూపమును దొలఁగించుట.

III. 'ను' స్వరూపముపై గజడదబాదేశమును జేయకుండుట మొ.

ఆయాకవులు వ్రాసిన వ్యాకరణములకును వారివారి గ్రంథములలోని మార్పరాని ప్రయోగములకును విలక్షణముగా వారివారి గ్రంథముల భాషను నేటి వ్యాకరణమురీతిని సంస్కరించి ముద్రించుట కేవలము నయుక్తము గదా!

(౨౯) ప్రకృత మనుసరింతము:—సిద్ధిర్లోకాదిత్యాది ప్రకృతసూత్రమునకు బాలసరస్వత్యప్పకవ్యాహారోబలపండితులు వేఱువిధముగఁ జేసిన యీ క్రిందిరీతి వ్యాఖ్యానములు సరికావని చెప్పకతీరదు.

"లోకోనన్యాదృశశ్చ నిత్యశ్చ" యనుచోట 'నెప్పటికిని భాషా కవిత్వములు కలవెయనుట.' యని బాలసరస్వతి వ్రాసియున్నాఁడు. ఈ విషయమునే విస్తరించుచు నహోబల పండితుఁడును "నిత్యశ్చ = భాషాకవితావత్త్వేన ఆప్రళయం వర్తమానః. తేన లోకాత్సిద్ధిరిత్యర్థః." అని వ్రాసెను. ఈ సందర్భమున నహోబలపండితుఁ డాంధ్రభాషా కవితా వ్యాకరణములకు, సంస్కృతి పండితులు వేదశాస్త్రములకుఁ గల్పించినట్లే "ఆంధ్రభాషా కావ్యనిర్మాణే కవయః ప్రతియుగం ప్రవర్తంతే" (అహో. ౧౦౭ పుట) అను చొప్పున, ననాదిత్వమును శాశ్వతత్వమును గల్పించియున్నాఁడు. ఈ విషయమును జరిత్రాభిజ్ఞు లెవ్వరును నంగీకరింపఁ జాలరుగదా.

(౩౦) మఱియు నిచట నహోబల పండితుఁడు సృష్ట్యాది ప్రళయాంతమగు కాలములో నెప్పుడును నాంధ్రభాషాకావ్యములు నెలకొనియుండునవిగాన నట్టి కావ్యములనుండి శబ్దసిద్ధిని గ్రహింపవలయుననియు, నట్టి భాషాకావ్యములనుండి సిద్ధించు శబ్దములలో "వనముకు, రాముకు, జనని, కన్యా, లోకపాలులు," మున్నగు నసాధుశబ్దములను నివారించుటకు వ్యాకరణ మావశ్యకమనియు నీక్రిందిరీతిని వ్యాఖ్యానము చేసియున్నాఁడు.

"నియమోఽలక్షణం, సంస్కారార్థః = సంస్కారః = శబ్దసిద్ధి, అర్థః = ప్రయోజనంయస్యస సంస్కారార్థః. వనముకు, రాముకు, ఇత్యాది ప్రయోగే ప్రాప్తే 'నః కావి' తి శాస్త్రేణ నకారవిధానపూర్వకం శబ్దస్సంస్క్రియతే. తేన, వనమునకు, రామునకు ఇత్యాదిప్రయోగస్సాధుః, జననీకి న్యేత్యాదీనాం హ్రస్వఏవ సాధుత్వమ్. లోకపాలాది శబ్దానాం వ్యాదేశఏవ జనస్సాధుత్వమ్. ఇత్యేవమాదౌ సంస్కారార్థో నియమః. ప్రత్యయాదేశానాం లోకసిద్ధత్వేపి వ్యవస్థాశాస్త్రేణ క్రియతే. బహ్వాంధ్రస్యాపి సంస్కృతేనసమాసే 'సంస్కృతపదేన పరిమితమాంధ్రపదం కర్మధారయో భవతీతిశాస్త్రేణవ్యవస్థా క్రియతే, అన్యధా బహ్వాంధ్రస్య సంస్కృతేనసమాసే సంస్కృతిస్యాప్యాంధ్రేణచ సమాసే కోవానివారయితాభవేత్. అతస్సంస్కారార్థత్వేన నియమ ఆవశ్యక ఇతి సిద్ధమ్.... ... ...సహాచ్యం కవిప్రయుక్తమేవపదం ప్రయుంజానైః కవిభిరేవ అసాధుప్రయోగః పరిహ్రియతే. ఇతి శాస్త్రస్య ప్రయోజనమదృష్టమితి. క్వచిత్ప్రయుక్తేష్వపి స్ఖలనదర్శనాత్." (అహో ౧౦౪. ౧౦౫. ౧౦౬ పుట)

ఈ యహోబలపతి గ్రంథములోని పూర్వభాగ మీక్రిందరీతిని జాల వఱకు బాలసరస్వతీయమును సంబంధించినదే యగుటచేత నద్దానినే యీతఁడు విస్తరించి చెప్పెనని యెన్నదగును.

"కం॥ హరిముఖ సురపాలులకుం। బరికింపఁగరాని వెలుఁగు పరమేశమనో।
వరహంససరముసంతత। కరుణ శుభాలొసఁగుః శైలకన్యామాకున్॥

ఇందు 'సురపాలులకును, సరము, శుభాలు, శైలకన్యా,' అను నివి యుక్తలక్షణములు కావు కనుక గ్రామ్యములు; ఇవి సలక్షణములైన సౌమ్యములు.

కం॥ హరిముఖ సురపాలురకుం। బరికింపఁగరాని వెలుఁగు పరమేశమనో।
వరహంససరసి సంతత। కరుణ శుభములొసఁగు శైలకన్యక మాకున్॥

ఇట్లు గ్రామ్యసౌమ్యభేదములు తెలియునది."

పయి సందర్భమునుబట్టి 'సిద్ధిర్లోకాద్దృశ్యా' అను సూత్రములోని లోకశబ్దమును కర్తా బాలపండితుండు వ్యావహారికలోకము కావ్యలోకమునని వెనుక వ్రాసిన రీతి నర్థముచేసికొని, యందు వ్యావహారికలోకమునుండి కవులు శబ్దముల నెన్నుకొని కావ్యములందుఁ బ్రయోగించుచుందురనియు, నట్టి ప్రయోగములలోని 'వనమును, లోకపాలులు, కన్యా' మున్నగు స్ఖాలిత్యములను వ్యాకరణము వారించుచు సాధ్వసాధుతావ్యవస్థను జేయుననియు నభిప్రాయపడినట్లు విశదమగుచున్నది. ఇందలి చాలభాగము లక్షణైకచక్షుష్కులగు నాధునిక సంస్కృత వైయాకరణుల సిద్ధాంతముగాన సంస్కృతశబ్దవిషయమున నది నంగీకరింపక తీరకున్న నంగీకరింపనగునేమో కాని తక్కిన యాంధ్రభాషావిషయమున నట్లు పొసఁగదు. అట్లు మహాకవు లంగీకరించి ప్రయోగించియే యున్నపుడిఁక వానిని వారించుటలో నాంధ్రవ్యాకరణమున కేమి యధికారముండును? అట్టివ్యవస్థ నిర్మూలము కాదా? నన్నయకుఁ బూర్వకాలమునఁ గావ్యభాషయే లేదు. కవులు ప్రయోగించు టెక్కడ? వ్యాకరణము వారించు టెక్కడ? ఇంతకును 'జననీ, కన్యా' మున్నగు స్థానాంతరరూపములప్పటి వాడుకలోనుండెడివన్నచోఁ గాదని రుజువు చేయలేమేమోగాని యట్టివానిని గవులెవ్వరును బ్రయోగించి యున్నట్లే యగపడదు. ఇంకను నన్నయభట్టు ప్రయోగింపకున్నను నుత్తరోత్తర మహాకవులు ప్రయోగించుటచేత వనమును మొదలగునవి సాధువులె యని తర్వాతివా రంగీకరించుచునే వచ్చిరి.

కం॥ "కమలాసన నిను నావి। క్రమముకు వెలపెట్టిదేని ... "

(నిర్వ. 2 ఆ.)

కం॥ "రాముని శుభచరితంబును। రామాయణముగ రచించి ప్రాచేతసుకుః"

(భాస్కరరా:)

అని యిట్లు పెక్కురు ప్రాచీన మహాకవులు 'వనముకు' అను జాతి రూపములను బ్రయోగించియున్నారు.

“ సర్వేషామేవ చోదంత శబ్దానాంకాపరేభ వేత్,
నః ప్రాయఃస్యాదృకారాచ్చ సర్వపండితసమ్మతేః ॥”

అని యథర్వణాచార్యుఁడు నగాగనుము నిత్యము కాదనియుఁ బ్రాయికమనియు సూత్రించియున్నాఁడు. ఇట్టివాని నెఱుఁగక వీరికిఁ గొన్ని వందల యేండ్ల తర్వాతివారగు బాలసరస్వత్యహోబల పండితులట్టి రూపములు గ్రామ్యములని వ్రాయుట యుక్తము కాదుగదా !

(౩౧.) అథర్వణుఁడు తనకాలమునకున్న మహాకావ్యములలోని ప్రయోగములకు సాధుత్వమును సూత్రించుచు వచ్చెనేగాని యాతఁడితరులవలె గ్రామ్యత్వము నంగీకరించి మహాకవి ప్రయుక్తత్వ గౌరవమున దానికిననింద్య గ్రామ్యత్వ రూపమున సాధుత్వమును సూత్రింపలేదు. సామాన్యముగ నీయనింద్య గ్రామ్యత్వాంగీకారపద్ధతి సంస్కృత పండితులదనవగును. “మహాకవిప్రయోగత్వాత్సాధుః, కవీనాం నిరంకుశత్వాత్సాధుః” అను నీ రీతి నపశబ్దతను, దానికే సాధుత్వమును, నంగీకరించు సంప్రదాయము సంస్కృతమునఁ గలదు. అద్దాని ననుసరించియే విశ్వానిత్యాప సూత్రవ్యాఖ్యానమున బాలసరస్వతి “ ప్రయోగ ప్రసిద్ధము గ్రామ్యమైనను యోగ్యమె యని వాగనుశాసనుల విదక్షు”లని వ్రాసియున్నాఁడు. బాలసరస్వతి సంస్కృత శబ్దములను దెనుఁగులోనికిఁ దెచ్చుకొను విషయమున రచింపఁబడిన సూత్రపు వ్యాఖ్యాన సందర్భమునఁ బై వాక్యము వ్రాసియుండుటచేత నాతఁడు పై సంస్కృత పండితుల సంప్రదాయము చొప్పన సంస్కృత శబ్దముల విషయమున మాత్రమే పైరీతి ననింద్యగ్రామ్యత నంగీకరించెనని చెప్పినను జెప్పవచ్చునేమో గాని యట్టిదాని కాంధ్రశబ్దముల నుదాహరించిన యప్పకవ్యాదుల విషయమున నట్లుచెప్పుటకు వలనుపడదు.

ఆ. వె. “ గ్రామ్యమైన నాంధ్రకవులు సంకేతిత ।
సుప్రసిద్ధమనుచు సూత్రమునను ।
గలిమిపూర్వసుకవి కావ్యోక్తములు ప్రసి ।
ద్ధంబులైనఁగూర్పఁదలఁతు రెపుడు ॥ (అప్పక. ౧ ఆ. ౩౮౨)

అది యెట్లనినఁ గవియె ననవలసిన భూతార్థక్రియాపదైకవచనమునందు వర్ణలోపముచేసి 'కనెఁట'అని గ్రామ్యపదముగా వాగనుశాసనులు ప్రయోగించిరి.” అని యప్పకవి వ్రాసెను. నన్నయభట్టు దేశ్యక్రియల

రూపములను సాధింపనేలేదు. ఆతని ప్రయోగమునకు మొదట గ్రామ్యత యెట్లుసంభవించునో తెలియకున్నది. ఇట్టి జుగుప్సాశ్లీల స్ఫోరకమగు 'క్రక్కు' అను నాచ్ఛిక క్రియకు ననింద్యగ్రామ్యత నహోబలపతి యంగీకరించియున్నాఁడు. శబ్దరత్నాకరకోశమునందును బాలవ్యాకరణ ప్రౌఢవ్యాకరణముల యందును నీ యనింద్య గ్రామ్యత యంగీకరింపఁబడెను. ప్రౌఢవ్యాకరణమున బాలవ్యాకరణోదాహృతగ్రామ్యముల విషయమునమాత్ర మనింద్య గ్రామ్యత ప్రసంగింపఁబడినను దక్కిన విశేష ప్రయోగములకెల్ల సాధుత్వమే సూత్రింపఁబడెను.

" గ్రామ్యం తత్తద్విధాసాధు, కటికంఠముఖాహితాః ।"

అను కారికనుబట్టి యథర్వణుఁడును నట్టి యనింద్య గ్రామ్యత నంగీకరించెనని భ్రమింపరాదు.

గ్రామ్యభాషను నీచపాత్రముల భాషణముల ననుకరించునపుడు ప్రయోగించుట—('సగసినామేలు బాగెము సేసినాము' యయాతి చరిత్రము ౧ ఆ.) యుచితమే యనియుఁ గటికంఠాది శబ్దములన్ననో మహాకవి ప్రయుక్తములగుటంజేసి వానికి గ్రామ్యతయే లేదుగాన నవి హితములె యనఁగా నగ్రామ్యములె యనియుఁ నై కారికకర్థము నెన్ననగును.

(౩౨.) ఆలంకారికులు గ్రామ్యదోషమును వేఱువిధముగ వర్ణించిరి. వారి మతమున వ్యాకరణదుష్టము, 'చ్యుతసంస్కృతము' 'అపశబ్దము' అని పేర్కొనఁబడెను. అప్రౌఢధోరణి గ్రామ్యముగాఁ జెప్పఁబడెను.

కావ్యాదర్శ కర్తయగు దండ్యాచార్యుఁడు ప్రౌఢధోరణిలోనె యశ్లీల దోషమును ప్రాతిస్వికింపఁ జేసి చెప్పఁగాఁ దర్వాతివారు వ్రీడా జుగుప్సామంగళ స్ఫోరకము 'అశ్లీలము' అనియుఁ గేవల పామరోక్తి గ్రామ్యమనియు వాకొనిరి.

" అశ్లీలత్వం వ్రీడాజుగుప్సామంగళ వ్యంజకత్వాత్త్రిధా ... ...".
" గ్రామ్యత్వం యథా 'కటిస్తే హరతే మనః' అత్ర కటిశబ్దో గ్రామ్యః " ॥ (౩౯౪ పుట)

" స్వపిహిత్వం సమీపే మే, స్వపిమ్యేవాధునా ప్రియ; అత్రార్థో గ్రామ్యః " (౪౧౭ పుట) (సాహిత్యదర్పణము ౭ పరిచ్ఛేదము)

కటిగల్లాదిశబ్దములు గ్రామ్యములని దండ్యాచార్యుఁడు చెప్పకున్నను నాతఁడుచెప్పిన గ్రామ్య వివరణమును బట్టి యాతని కట్లు చెప్పుట విరు

ద్ధముకాదని యెన్ననగును. "శబ్దేఽపి గ్రామ్యతాస్త్యేవ। సాసభ్యేతరకీర్తనాత్ ......యథాయా భవతః ప్రియా" (యభుమైథునే) అను దండ్యాచార్య ధోరణినిబట్టి యశ్లీలమును గ్రామ్యదోషాంతర్భూతముగ నాతఁడు తలంచెనని యుఁజెప్పవచ్చును. వైవిషయములనె యహోబలపతి యీ క్రింది రీతిని బ్రసంగించి యున్నాఁడు.

"ఆలంకారికాస్తు శబ్దార్థయోర్గ్రామ్యత్వ మన్యథోచుః. తదుక్తం దండ్యాచార్యేణ ... ...కన్యే కామయమానం మాం। త్వం న కామయసే కథమ్। ఇతి గ్రామ్యోఽయ మర్థాత్మా। వైరస్యాయైవ కల్పతే। కామం కందర్ప చండాలో। మయి వామాక్షి నిర్దయః। త్వయి నిర్మత్సరో దిష్ట్యే। త్యగ్రామ్యోఽర్థో రసావహః। శబ్దేఽపిగ్రామ్యతాస్త్యేవ। సాసభ్యేతర కీర్తనాత్ ... .. యథాయా భవతః (యభుమైథునే) ప్రియా। ఖరం ప్రహృత్య విశ్రాంతః। పురుషో వీర్యవానితి ... ...గల్లాదయశ్శబ్దా గ్రామ్యాఇత్యూచుః॥ (అహో ౧౧౭ పుట).

ఆలంకారిక గ్రామ్యత యనిత్యదోషములలోని దగుటచేత నది వ్యవహారవశమున నదోషము, నొకప్పుడు గుణము నగుచుండును. భగినీ భగవత్యాది శబ్దములందలి గ్రామ్యత రూపుమాపికదని యాచార్యదండియె "భగినీభగవత్యాదిః సర్వత్రైవ ప్రయుజ్యతే" అని చెప్పియున్నాఁడు. ఇట్లు నిత్య దోషమగు గ్రామ్యతయేగాక నిత్యదోషమగు చ్యుతసంస్కారతయు మహాకవి ప్రయుక్తత్వమున నదుష్టమయిపోవునదె యనుటకు సంశయము లేదు. రెండును నజ్ఞానమువల్లనే సంభవించి క్రమక్రమముగాఁ బండితుల నచ్చికను గాంచి తత్ప్రయుక్తములగుచు నదుష్టము లగుచున్నవి. కావుననె చ్యుత సంస్కృతికిని గ్రామ్యమను పేరు సమంజసమగుచున్నది.

ప్రాచీన వైయాకరణులుగాని ప్రాచీనాలంకారికులుగాని గ్రామ్యశబ్దమును నపశబ్దపర్యాయముగా వాడినట్లగపడదు. కాని "ఏకైకస్య శబ్దస్య బహవో ఽపభ్రంశాః తద్యథా-గోరిత్యస్యగావీ, గోణీ, గోతా, గోపోతలికేత్యేవమాదయోఽప భ్రంశాః" (వ్యాకరణ మహాభాష్యము. ౧ అ ధ్యా. ౧ పాద. ౧ ఆహ్ని).

పతంజలిభగవానుఁ డపభ్రంశము లని పేర్కొన్న గావీ గోణ్యాది శబ్దములు ప్రాకృతభాషలలో వెలయుచుండుటంజేసియు గీర్వాణశబ్దములను బామరులు వాడుటలో నేర్పడిన యపభ్రష్టములె ప్రాకృతములగుటం జేసియు "పామరాది ప్రయుక్తం యు, త్తద్గ్రామ్య మభిధీయతే" అని దండ్యాచార్యుఁడు చెప్పియుండుటం జేసియుఁ బామరోక్తులకు వలెనె వ్యాకరణ దుష్ట

ములకును శిష్టకవి వ్యవహార ప్రవేశమున సహుష్టత యంగీకరింపఁ బడుటం జేసియు గ్రామ్యాపభ్రంశముల కైక్యము సంగీకరించుట యుక్తమని నన్నయ భట్టారకుఁడు తలంచియే "గ్రామ్యాస్తు యత్త్వపభ్రంశః" అని యిట్లు మహాభాష్యవ్యవహృతాపభ్రంశ శబ్దమును గ్రామ్యశబ్ద పర్యాయముగ వివరించి సూత్రించె నని యెన్న నగును.

అట్లయినను సంజలి యప్రౌఢోక్తి రూపమగు నాలంకారిక గ్రామ్యతి వ్యాకరణమునందుఁ జెప్పుట యప్రసక్తమని కావలయును నన్నయాధర్వణులు లీ గ్రామ్య భేదమును బ్రసంగించుట గాని దీనికిని వ్యుత సంస్కారతా పర్యాయమగు నపగు గ్రామ్యదోషమునకును నైక్యము నుపపాదించుట గాని చేసి యుండలేదని యెన్న నగును. అట్టి వారి యాశయమును గ్రహింపఁ జాలక కావలయును గేతనామాత్యాదులపలెనే యహోబల పత్యాదులును నపభ్రంశరూప గ్రామ్యతాశ్లీలతల కైక్యమును బ్రసంగించుచువచ్చిరి.

సీ॥ "పంచాంగమయ్యతో పించాకుమయ్య వాటీ దెచ్చుతాంగమష్మాదలంచి।
యేగగొంటూరనన్న యేదాలు వ్రాదాలు మాసేటివారాస సేనువారు॥
... .గద్ద గుద్ద నాఁగ గ్రామ్య నుయ్యె.(ఆం.భా.భూ. ౨౫ ప.)

సీ॥ "**బొందలు గుద్దలు బొక్కలు** ... ... సేసేవు లేసిరాకు॥
క॥ అనెడు క్రియలును మొదలైనయట్టి గ్రామ్య। శబ్దములు ... ..."
(కావ్యాలంకార చూడామణి ౯, ఉల్లా. ౨౨)

• కవిజనాశ్రయమునందు భీమకవిసైతి మపశబ్ద దోషములో నశ్లీలతకంతిర్భావము నుదాహరించి యపశబ్ద గ్రామ్య దోషముల కైక్యమును బ్రసంగించియున్నాఁడు. కవిజనాశ్రయ ముద్రణ సంస్కర్తలు దోషాధికారమును సరిగ నర్థముచేసికొనఁజాలక యందలి పద్యములను దార్మాణుగ ముద్రింపించి ద్వితీయ ముద్రణమునందైన సవరించి యుండలేదు. కాన, వాని పఠనను సరిగ మార్చి యిచట నుదాహార్యభాగము నుదాహరించుచున్నాను. (11—15 పద్యములను 16—20 పద్యములనుగాను 16-20 పద్యములను 11-15 పద్యములనుగాను మార్పవలయును).

క॥ వెలయంగ లక్ష్యలక్షణ। ముల సిద్ధములైన శబ్దములుగాని కుసం।
ధులు మొదలైన విరూపో। క్తు లెల్ల నపశబ్దనామ దోషము లయ్యెన్॥

క॥ నోడువులను సంధి నెగ్గులు
వ్రేడయిన శ్రుతి దుష్టమయ్యె భూతలమున ని
చ్చెడు నెడ ననుమడి సిరి యనఁ
బడు నీ చోటులను జుట్టు ప్రావగుఁ గృతులన్॥

క॥ ఇవి మొదలగు నోడువులనే
కవిధ గ్రామ్యోక్తు లెన్నికల వన్నియును
త్కృవు లపశబ్దములని స
త్కవితల మెచ్చరు కవీంద్రకల్పమహీజా ॥

(కవిజనాశ్రయము - దోషాధికారము)

పయి సందర్భమును బట్టి కవిజనాశ్రయ కర్త చ్యుతసంస్కృతికిని నశ్లీల గ్రామ్య (అలంకారిక) ములకును నైక్యము నంగీకరించె ననుటలో విప్రతిపత్తి లేదుగదా! నరసభూపాలీయకర్తయు గ్రామ్య శబ్దమును చ్యుత సంస్కారతాపరముగాను నశ్లీల ప్రయోగపరముగాను వాడియున్నాఁడు.

క॥ పామరుల భాష గ్రామ్యము
భామిని కటి గల్లములు విభాసిల్లుననెన్
గోమలి చన్నులు కన్నులు
గాముని పండు లోనర్చెఁ గడువడిననఁగన్. (౪ ఆ. ౧౦ ప)

కం॥ వ్యాకరణ దుష్టమగు పద
మేకడఁ జ్యుత సంస్కృతాఖ్య మిదియెట్లన్నన్. ... ... (౪ ఆ. ౧౧)

కం. అపగతలక్షణమును గ్రా
మ్యపు సంధియుఁడగ విసంధియనఁదగు నరిగి
స్నపరగిరికినుఁడ నంగా
నృపులొప్పుడు రధికగుణ విని ద్రతనంగన్ ॥ (౪ ఆ. ౨౪ ప).

అప్పకవియు గ్రామ్యదోషము నపశబ్దపరముగనే వివరించి కనులు చెవులు మున్నగు నవి దేశ్యములలో నగ్రామ్యములని చెప్పియున్నాఁడు.

క॥ కవులకు దేశ్యము లోక ।
వ్యవహారమువలనఁ దెలియనగు ... ...(౧ ఆ. ౧౧౫ ప.)

తే-గీ॥ అవనియందు లోక వ్యవహారమనఁగ ।
నాత్మదేశంబులను బెద్దలైనవార ।

లాఁపు భాషావిశేష వాక్యములలోన ।
వాడుకకు వచ్చునవి దుగ్ధవార్ధిశయన॥ (౧ ఆ ౧౧౬ ప)

వ॥ అవి యెట్లున్నవి యనిన—(౧ ఆ. ౧౧౭)

సీ. మదిరాక్షి చెప్పులు తొమ్మిది లెక్కలనరాదు
ముద్దియ కనులు తమ్ములనరాదు ... ...
క్రమత వీనికి వీనులు కన్నుఁదోయి । ... ...
అనుచు మునువాడిరవియు చేకొనఁగ వలయు. (అప్పక. ౧ ఆ ౧౧౮)

సంస్కృతాలంకారికు లుదాహరించిన కటిగల్లాది శబ్దములే గాక బట్టుమూర్త్యప్పకవ్యాదు లుదాహరించిన యీ 'చెప్పులు, కనులు' పదములు సైతము మహాకవిప్రయుక్తములయి యుండుటం జేసి యవి నిర్దుష్టములే యై యున్నవి. కాని యన్నయార్యాదు లట్టి యాలంకారిక గ్రామ్యతా విచారమును వ్యాకరణమున విచారింపు టప్రసక్తమని తలంచి యుపేక్షించియున్నందున నిటఁ దద్విషయమును విస్తరించి వివరింపవలయితిని.

అహోబలపండితుండు సైతము పైని వ్రాసినరీతి నాలంకారికోక్త గ్రామ్యత వేఱని వెనుక వ్రాసిన రీతి నచ్చటఁ జెప్పినను మదక్కిరింది రీతిని వాని యైక్యమునే యంగీకరించి యున్నాఁడు.

"మహాకవిప్రయోగరూఢంచేద్గ్రామ్యమపి ప్రయోగార్హ మిత్య చార్యతాత్పర్యమితి బాలసరస్వత్యోక్తమ్ .. ..

'నీ వెట్టి బంగారు గాను' ఇత్యాదీనాం గ్రామ్యత్వేఽపి ప్రయోగార్హతేతి సరస్వత్యాశయో నిర్ణేయః. అనేనైవ 'అపాంగ మాలికల్ మెఱుఁగులు గ్రక్క' నిత్యాదీనామపి ప్రయోగాణాం సాధుత్వమ్" (అహో- ౧౭౭- ౧౭౮ పుటలు)

'గ్రక్కు' అనునది యచట వమనార్థకముగాక గౌణవృత్తిచే 'క్రుమ్మరించు' అను నర్థమును నిచ్చునదగుటచేత దండ్యాచార్యాభిప్రాయము చొప్పున గ్రామ్యము కాకున్నను నట్టి శబ్దము శ్రుతి మాత్రమున "యాభవతః ప్రియా" అను దండ్యాచార్యాంగీకృత స్థలము నందువలెనే గ్రామ్యతను దోషముఁ జేయు నని యహోబలపతి యాశయమై యుండును. నన్నయాద్యర్వాణుల వలెనె బాల సరస్వతియు నిచటనె గాక యింకెచటను నాలంకారికోక్త గ్రామ్యతకును నపశబ్దతకును నైక్యము నంగీకరించు

ప్రసంగము చేసియుండలేదు. కాఁగా బాలసరస్వతి కట్టి యాశయము గల దని చెప్పుదు నహోబలపతి 'క్రక్కఁ' అనుదాని నుదాహరించుట సుప్ర సక్తముగ నున్నట్లగపడదు. మఱియు విశాలానిత్యాది సూత్ర వ్యాఖ్యలో నాతఁడు వ్రాసిన వాక్య మదటఁ బ్రస్తుతమగుటచేత నాతినియాశయమును వర్ణించుచోట సంస్కృతిసమ శబ్దముల యనింద్యగ్రామ్యతనుమాత్రమే చూపుట యుక్తముగాని 'క్రక్కఁ' 'నీవెట్టి బంగారుగాను' అను నాచ్ఛిక శబ్దముల యనింద్యత నుదాహరించుట సరికాదనియు గ్రహింపనగును. పయి నుదాహరించిన 'క్రక్కఁ' అను చోట నాచార్యునండి మతము చొప్పున నయితేను గ్రామ్యతి గలదని యహోబలపతి పలుకుచినట్లు ప్రమాదికముగ (అతని యీ క్రింద నుదాహరింపఁ బోవు పంక్తులలో 'న' శబ్దము ముద్రణ ములోఁ బోవుటను గ్రహింపక) శొంఠి భద్రాద్రి శాస్త్రులుగారు, తెనుఁగు టీక నీ క్రిందికేతిని వ్రాసియున్నారు.

"అనేనైవ 'అఱంగ మాలికల్ మెఱుఁగులు గ్రక్క' నిత్యాదీనా మపి ప్రయోగాణాం సాధుత్వమ్, ఏతద్గ్రామ్యాదు 'నిష్ఠ్యూతోద్గీర్ణ వాంతాది। గౌణవృత్తి వ్యపాశ్రయమ్। అతిసుందర, మన్యత్ర గ్రామ్యకక్ష్యాం విగాహతే' ఇతి దండినా ప్రతిపాదితమ్ (ఇచట 'నప్రతిపాదితమ్' అని యుండ వలెను) గుణవృత్త్యైవైషాం సాధుత్వ మితి నృసింహః." (అహో.౧౭౭ పుట.)

"వీనికి గ్రామ్యత్వమును దండి చెప్పినాఁడు ... . ఈ శబ్దములకు గుణవృత్తి చేతనే సాధుత్వ మని నృసింహుఁడు చెప్పెను" (శొంఠి భద్రాద్రి శాస్త్రులుగారి టీక). ఇట్టి ప్రమాదము లీ టీకలో ననేకములు గలవు.

(33) మఱియు నప్పకవి 'సిద్ధిర్లోకా ద్దేశ్యా' అను ప్రకృత సూత్రపు సందర్భమున దేశ్య శబ్ద సిద్ధిమాత్రము లోకమువలనఁ దెలియునని యర్థము చేసెను.

క॥ కవులకు దేశ్యము లోక। వ్యవహారమువలనఁ దెలియనగు నా లోక।
వ్యవహారము నిత్యంబును।భువి నిజదేశమున యోగ్యమును నగుఁగృష్ణా॥

(అప్పక. ౧ ఆ. ౧౧౫ ప.)

సంస్కృత సమములకు మూలము సంస్కృతమే యని యంగీకరించి వను బ్రాకృతసమ ప్రాకృతభవసంస్కృతభవములు లోకసిద్ధములె యనక తీరదు. అవి సంస్కృత (ప్రాకృత) ప్రకృతికములైనను వానిని సాధించు వ్యాకరణములు లేమిం జేసియు నున్న సూత్రములచే సాధింపఁబడు వైకృత ములెల్ల వ్యవహారస్థములు కానపుడు ప్రయోజ్యములు కాకుండుటం జేసియు

వికృ॥ సన్మూలవత్త్వా ద్రూఢత్వా । ద్గృహీతత్వాచ్చసాధుభిః,
నాపభ్రంశత్వమేతస్య । నియమాభావ తస్తుతత్ ।
నివారణాయ తస్యైవ । ప్రవృత్తి ర్విదుషామభూత్ ।
తదర్థమేవహి వయం । భూయసా ప్రయతామహే ।
కవితోపాశ్రితం (తోపశ్రుతం-పా ఠా.)దోషం। నైవ కించిత్సహామహే॥

దేశ్యములతోఁ బాటుగ వైకృతములును దెనుఁగున లోకవ్యవహారసిద్ధములె యని గ్రహింపవలెను. ఇంతయేల! సంస్కృతి సమములకు సైతము ప్రాతిపదికములను సంస్కృతభాషనుండి గ్రహించినను వానికిఁ దెనుఁగు విభక్తులు చేర్చు సంప్రదాయమునకును లోకమే మూలమనక తీరదు గదా. కాఁగా సామాన్యముగా నాంధ్ర శబ్దసిద్ధికిఁ లోకము మూలమని యర్థముచేయుట యుక్తము.

(౩౮) సన్మూలవత్త్వాదిత్యాది:—

సన్మూలవత్త్వాత్ = లక్ష్యలక్షణ వాఙ్మయము కలిమిచే స్థిరపడి యున్న సంస్కృతప్రాకృతములును, బండితలోకవ్యవహారమును మూలముగాఁ గలదగుటచేతను, రూఢత్వాత్ = మహాకావ్య ప్రపంచమందును బండిత ప్రపంచమునందును బ్రసిద్ధమై యున్నదగుటచేతను, సాధుభిః = మహాకవులచేత, గృహీతత్వాచ్చ = మన్నింపఁబడి కావ్యములందు వాడఁబడిన దగుటచేతను, ఏతస్య = ఈ యాంధ్ర కావ్యభాషకు, అపభ్రంశత్వమ్ = అపశబ్దత్వము, న = లేదు. తత్ = ఆ యపభ్రష్టత, నియమాభావతస్తు = వ్యాకరణము లేకుండుటచేతనైనచో, భవతి (అధ్యాహార్యము) = సంభవింపవచ్చును. తస్యైవ = అట్టియపశబ్దతయొక్కయే, నివారణాయ = వారించుటకొఱకు, విదుషాం = పాణిని నన్నయాది పండితాగ్రేసరులయొక్క, ప్రవృత్తిః = వర్తనమనఁగాఁ బ్రయత్నము, అభూత్ = ఆయెను ; జరిగెనని యర్థము. తదర్థమేవహి = అట్టి పనికేగదా, వయం = మేము (వ్యాకరణకర్తగాన బహువచనమర్హము) (లేదా అస్మదాదులము), భూయసా = అధికముగా, ప్రయతామహే = ప్రయత్నించుచున్నాము. కవితోపశ్రుతమ్ = కవిత్వములో ననఁగా సాధారణకవికృత కావ్యములలో వినఁబడెడి, దోషమ్ = అపశబ్దతాదోషమును (లేదా కవితోపాశ్రితమ్ = కావ్యముల నాశ్రయించిన దోషమును). కించిదపి = అల్పయమునైన ననఁగా నొక్కటినైన, నసహామహే = సహింపఁజాలము.

(౩౯) సంస్కృత ప్రాకృతాపభ్రంశ ప్రచురమగు వైకృతమున కపశబ్దత దుర్వారమను శంకరాఁగా నద్దానిని వారించుచుఁ బై కారణములచేత

నపభ్రష్టత రూపుమాయునని ప్రకృతకారికలతో వివరించుచున్నాఁడు. కృతకత్వమును, వ్యవహార ప్రసిద్ధ్యభావమును, మహాకవి ప్రయుక్తత్వాభావమును నపభ్రంశముల యపశబ్దతకు నిదానములని భావము. సంస్కృతసమప్రాకృతసమభాష సంస్కృత ప్రాకృతివాఙ్మయమూలక మగుటచేతను, దద్భవదేశ్యాత్మకభాష పండితవ్యవహారమూలక మగుటచేతను, నుభయమును నాంధ్రమహాకవిప్రయోగప్రసిద్ధమగుటచేతను, నాంధ్రమహాకావ్యభాష కపభ్రంశత్వము లేదని తాత్పర్యము. పైనిచెప్పఁబడిన మహాకవిప్రయుక్తతాదులు కావ్యభాషాపదములకెల్లఁ జూపుట దుర్ఘటమనుటకు సందేహము లేదు. ఒక్కొక్క ప్రకృతికిఁగల వివిధప్రత్యయ విశిష్టప్రయోగములను గావ్యములందుఁగాని వ్యవహారమందుఁగాని చూపుట సుకరముకాదుగదా. కాఁగా నసాధారణ ప్రజ్ఞాపాండిత్యసంపన్నులగు వైయాకరణు లట్టి పండిత ప్రయోగములను మహాకావ్య ప్రయోగములను సూలంకషముగాఁ బరిశీలించినవారును, స్వయముగా మహాకవులును, భాషా వ్యవహర్తలును నగుటచేత వారట్టి ప్రయోగప్రపంచమునుబట్టి సంకోచ వికాసన్యాయముల ననుసరించి చేయు నియమములు భాషాభ్యాసకులకును సాధారణ కవులకును బరమ ప్రమాణము లగుచున్నవనుట యుక్తమేగదా. సార్వత్రికములుగాని ప్రయోగములనుబట్టి నిపాతన్యాయమునఁ బ్రయోగదృష్టములకే ప్రామాణ్యమును సూత్రించుట సంకోచన్యాయ సిద్ధమనియుఁ బ్రాయికనిత్యాది ప్రయోగములనుబట్టి తత్తత్ప్రకృతిక తజ్జాతీయులకెల్ల సాధుత్వమును సూత్రించుట వికాస న్యాయసిద్ధమనియు గ్రహింపనగును. ఇఁక నట్టి వారేయగు వ్యాకరణ రచనాపరులు కానియితరపండిత మహాకవులును స్వస్వకాల లబ్ధభాషా వాఙ్మయ పరిశీలనమునుబట్టి యాపటికున్న వ్యాకరణముల నుల్లంఘించుటయావశ్యకమని తలంచి యట్లుల్లంఘించి ప్రయోగించు నపుడట్టి ప్రయోగ విశేషములు గ్రామ్యములని కాని, యనింద్యగ్రామ్యములని కాని యనిపించుకోనవు. ఇఁక వానిని వెనుకటివలెనె యుత్తరోత్తరులు పరమ ప్రమాణములుగను నగ్రామ్యములనఁగా సాధుశబ్దములుగను నంగీకరింప వలసినదేయని గ్రహింపవలెను.

(౩౬) మహాకవి ప్రయుక్తములగు వనముకు మున్నగురీతి ప్రయోగములకు వెనుకనుదాహరించిన విధమున (విష. ౩౦) బాల సరస్వత్యహోబలపతులు గ్రామ్యత్వమును గల్పించుచున్నవారగుటచేత (విష. ౨౩) నహో

బలపతి, మహాకావ్యములందును భ్రమ ప్రమాదములచేఁదప్పులు ప్రయుక్తములగునని జెప్పి వాని కసాధుత్వము నంగీకరించుచు నట్టి ప్రమాద ముత్తరోత్తరులకుఁ గలుగకుండఁ జేయుటకు వైయాకరణులు యత్నింతురని ప్రకృత కారికలలోని "నివారణాయే" త్యాది భాగమున కభిప్రాయ వర్ణనము చేసియున్నాఁడు. మహాకావ్యప్రయుక్తము లపశబ్దములే కావని యీవఱకీయభిప్రాయము నిరాకృతమె యైయున్నది గదా. (౩౦-విషయ, ౨౩-౨౬ విష.)

కాఁగా సామాన్య గ్రంథకర్తల గ్రంథములలో నపశబ్దములు పడకుండవారికి సుశబ్దముల నుపదేశించుటయు, నభ్యాసకులకు సుకరముగా భాషాతత్త్వ ముపదేశించుటయు, వ్యాకరణ పరమప్రయోజనములని సిద్ధాంతితమగుచున్నది. ప్రకృత సూత్రములలోని "కవితోపశ్రుతందోషం నైవకించిత్సహామహే" అను, నీక్రింది యభియుక్తోక్తుల సారమగు వచనము నయితము సామాన్య గ్రంథకర్తల కవితకె యని గ్రహించునది.

"తదల్పమపి నోపేక్ష్యం, కావ్యే దుష్టం కథంచన।
స్యాద్వపుస్సుందరమపి, శ్విత్రేణైకేన దుర్భగమ్॥
గౌర్గౌః కామదుఘా సమ్యక్, ప్రయుక్తా స్మర్యతే బుధైః।
దుష్ప్రయుక్తా పునర్గోత్వం, ప్రయోక్తుస్సైవశంసతి॥".

(అహో. ౧౦౨ పుట.)

ఇంక నహోబలపతి ప్రకృతములగు "సన్మూలవత్త్వా" దిత్యాదికారికలకుఁ, గావ్యప్రయోగానాయోగ్యతారూపమగు నపభ్రంశత యాంధ్రభాషకుఁ గలదనియుఁ గావ్యప్రయోగా యోగ్యతారూపమగు నపభ్రంశత లేదనియు ననుగుణముగ నర్థము చేసియున్నాఁడు.

"ఏవంచానార్థాపశబ్దస్యైవ అస్యాపి కవిప్రయోగానర్హత్వ ప్రయుక్త్యా నాపశబ్దత్వమ్. తస్య చండాల యవనాదౌ వినియోగకథనాత్, (చండాలయవనాదీనాముపభ్రంశః ప్రయుజ్యతే - అహో. ౧౩౦ పుట) ప్రయోగానర్హత్వేనాపశబ్దత్వమస్తు. ఏతద్భాషాయాస్తు శిష్టపరిగృహీతత్వేన, నతావ్యృతమ పభ్రంశత్వమ్. కింతు గ్రామ్యత్వే నాపభ్రంశత్వం స్యాత్." (అహో. ౧౦౯ పుట)

ఆసర్వాణోః మూలమున 'నాపభ్రంశత్వ మేతస్య' అని కంఠోక్తముగఁ జెప్పఁబడుచుండఁగా దానికిఁ గావ్య ప్రయోగార్హత్వరూపాపభ్రంశత గలదని వ్యాఖ్యచేయుట యుక్తము కాదుగదా. మఱియు సంస్కృతాపభ్రంశమునకు నాటకాదులలోని నీచపాత్ర సంభాషణమున నుపయోగము చెప్పఁబడి

వికృ— శ్రుతేఽపశబ్దేచోక్తేవా, ప్రమాదాత్పాణినిం స్మరేత్ ।
అథవాఫణినామీశం, చింతయేద్బహుశో బుధః ।
ప్రాకృతే షడ్విధేచాపి, వాల్మీకిం వా మహేశ్వరమ్ ।
ధ్యాయేదత్రతుమామేవ (న్నావేవ- పాఠా), స్మరేత్పండిత సత్తమః॥

నల్లే వ్యాకరణాంతరనామక నియమము లేని యాంధ్రములోని గ్రామ్యభాషకు సైతము నీచపాత్రసంభాషణోపయోగిత్వమును "గ్రామ్యం తత్తద్విధా సాధు" (3౧-వి) అని యథర్వణుఁడు చెప్పుచుండఁగా నగ్రామ్యమగు వ్యాకరణాంగీకృత భాష కపభ్రంశత గలదని యాతని కభిప్రాయమున్నట్లు చెప్పుట కేవలము నసంగత మనక తీరదుగదా. చిత్రము! ఈయహోబలపతియే కొన్నిచోట్ల నాంధ్రమున కపభ్రంశత లేదనియుఁ బ్రసంగించి యున్నాఁడు.

"ప్రాకృతాంధ్రయోర్నాన్యదేశభాషావత్సర్వత్రాపశబ్దత్వే ప్రమాణ్యమ్." (అహో. ౯౦ పుట.)

"వస్తుతస్తు వాఙ్మాత్రానుశాసనమాత్రస్య బ్రహ్మజన్యత్వ మేవేత్యాంధ్రభాషా తదనుశాసనయోర్బ్రహ్మకారణత్వమేవ... ...ఇతి నాస్య వ్యాకరణస్య వ్యావహారికాప్రామాణ్య శంకాంకురస్యాపి ప్రసక్తిః" (అహో. ౧౧౫-౧౧౬-పుటలు.)

(32) వ్యా. - శ్రుతేఽప శబ్దఇత్యాది.—

బుధః=వివేకశాలి, సంస్కృత భాషయందు (అధ్యాహార్యము) ప్రమాదాత్ =ప్రమాదమువలనఁబడిన, అపశబ్దే=అపశబ్దము, స్మృతే = వినఁబడినదై యుండఁగాను, ఉక్తేవా = పలుకఁబడినదియై యుండఁగాను, పాణినిమ్ = సంస్కృత శబ్దశాసనుఁడగు పాణిని మునిని, స్మరేత్ =తలంపవలెను. అథవా = కాదేని, ఫణినామీశమ్ = వ్యాకరణ మహాభాష్యకర్తయగు పతంజలి భగవానుని, బహుశః = నూటి మాటికిని, బుధః = వివేకి, చింతయేత్ = తలంపవలెను. "ప్రమాద వశమున నపశబ్దము వినఁబడినపుడును బలుకఁబడినప్పుడును" అను నర్థముగల "శ్రుత" ఇత్యాదికమును నీ క్రింది రెండువాక్యములందును నన్వయించుకొనునది. ప్రాకృతే షడ్విధే = మహారాష్ట్రీ (ప్రాకృత) శౌరసేనీ,మాగధీ, పైశాచీ, చూళికా పైశాచ్యపభ్రంశరూపములగు నాఱు విధముల ప్రాకృతభాషలందును, నపశబ్ద శ్రుత్యాదులు సంభవించునపుడు, వాల్మీకింవా=వాల్మీకిమహర్షిని గాని, మహేశ్వరమ్ = మహేశ్వర దేవుని గాని, ధ్యాయేత్ = ధ్యానింపవలయును. అత్రతు = ఈ యాంధ్రభాషయందన్ననో, మామేవ = నన్నే, యనఁగా నథర్వణునే, పండిత సత్తమః = వివేక

చిం—ఆద్య ప్రకృతిః ప్రకృతి। శ్చాద్యే ఏషాతయోః ర్భవే ద్వికృతిః।
కేవల తయోరనుసర్ప। త్యభేదయే యం యథా తథం భాషా॥

వంతుఁడు, స్మరేత్=తలఁపవలెను. 'నావేప' అను పాఠముపక్షమున, నావేప=మమ్ముల నిద్దఱను, ననఁగా, నన్నయ భట్టాథర్వణులనని యర్థము చేయవలెను.

సామాన్యకవికృత కావ్యములం దపశబ్దము వినఁబడినపుడు పాఠక శ్రోతలును, ప్రమాద వశమునఁ గావ్యమున నపశబ్దమును బ్రయోగించి స్వయముగనో, యితరులు చెప్పుటచేతనో, తెలిసికొనినపుడు ప్రయోక్తయు, శబ్ద శాసకస్మరణను చేయవలయును. తత్స్మరణమున శక్తి విశేష మావేశించు ననియు, మంగళవాచక శబ్దస్మరణమువలన మాంగళ్యము గలుగునట్లే (ఉ విష.) తన్మూలమున సాధుశబ్ద స్మృతిపరంపర యొదవుననియుఁ, దాత్ప ర్యము. ఇట్టి యభిప్రాయములు ప్రాచీనులకుండుట వింత కాదు.

అట్లు స్మరించుటలోఁ దెల్గుఁ సంస్కృతి సమాప శబ్ద శ్రుత్యాది సందర్భమునఁ బాణినిమునిని స్మరింపవలెను. లేదా "యథోత్తరం మునీనాం ప్రామాణ్యమ్" అను సిద్ధాంతమునొప్పినఁ బతంజలి భగవానుని స్మరింపవలెను. అట్లే ప్రాకృత సమాప్యాంశ శబ్దశ్రుత్యాది సందర్భమునఁ దద్భాషా వ్యాకర్త లలోని వాల్మీకి మహర్షినిగాని మహేశ్వర దేవతనుగాని స్మరింపనగును. తక్కిన తద్భవ దేశ్యరూపమగు నీ తెనుఁగు భాషలోని యపశబ్దముల శ్రుత్యాది సందర్భమున నన్నే యనఁగా నథర్వణునే స్మరింపనగును. సంస్కృతమున నుత్తర మునికిఁ బ్రామాణ్యాతిశయము నంగీకరించినన్యాయముచేత నాంధ్రమున ద్వితీయాచార్యుఁడగు తనకే యట్టి ప్రామాణ్య మంగీకార్య మనియుఁ జింతామణి సంస్కృతసమ శబ్దానుశాసనమాత్ర ప్రధాన మగుట చేతనైన మాధ్విక విషయమునఁ దనకే ప్రామాణ్యాతిశయ మంగీకరింపఁ బడుట యర్హమనియు నథర్వణుఁడు తలంచెనా యని యాలోచింపవలసి యున్నది. లేదా వై రెండు భాషల విషయముననున్న ప్రక్రమమును బట్టి యాంధ్రభాషా విషయమునందును నిద్దఱను బేర్కొనుట కవి హృదయమై యున్నట్లగపడుచుండుటచేత నథర్వణుఁ డిచట "నావేప" అని పఠించి యుండు ననియు, "చింతామణ్యథర్వణ కారిక"లకుఁ గల సంబంధమును సరిగ గ్రహింపని యహోబలపతిచేతఁగాని, తత్పూర్వు లెవ్వరిచేతనైనం గాని యట్టి "మామేవ" అను పాఠము ప్రక్షేపింపఁబడి యుండుననియు నూహింపవలసి యున్నది.

(౩౮) ఆద్య ప్రకృతిరిత్యాది:—

వ్యా.—ఆద్యప్రకృతిః = ఆద్యమగు ప్రకృతి యనఁగా సంస్కృతమును, ప్రకృతిః = ద్వితీయ ప్రకృతి యగు ప్రాకృతమును, ఆద్యే = మొద

టిని. ప్రకృతిభూతిములని భావము. ఏషా = ఈ యాంధ్రభాష, తయోః = ఆ రెండిటికిని, విక్రుతిః = వికారి మనఁగా వాని ననుసరించునది, భవేత్ = అయ్యెడిని; (ఈ దూదేద్ద్వివచనం ప్రగృహ్యమ్మను సూత్రము చొప్పున "ద్వే ఏషా" అను ముఁలనుఁ సంధి లేదు). యేయం భాషా = వికృతి యని ప్రసిద్ధి కెక్కిన యీ యాంధ్రభాష (యచ్ఛబ్దనిటష్ఠిత భాశబ్దః ప్రసిద్ధిం పరామృశతి. అహో. ౧౨౧ పుట.) కేవలతయా = ప్రాకృతముతో నుండియు (వేరుభాషగ నేర్పడియుండి) ఉభేచ = సంస్కృతి ప్రాకృతిములను, యథాతథమ్ = యథేచ్ఛముగ లేక యథార్థముగ, అనుసృతి= అనుసరించి వర్తిల్లుచున్నది గదా.

జన్య జనక భావ రూపసంబంధముచే నాంధ్రమునకు వికృతి సంజ్ఞ గల్గినదనియు నాంధ్రమెల్ల సంస్కృతి ప్రాకృతిములనుండి పుట్టినదనియుఁ బంతా మణి తాత్పర్యము [illegible] భాషాదులుల మాటలు కేవలము సత్యవిదూరములు. "ప్రకృతిస్సంస్కృతం, తద్భవాసమా, ప్రవాహినీదేశ్యా" అని చెప్పుచున్న చింతామణికి పలుగు సాకల్యముగ సంస్కృతి ప్రాకృతజన్యమను నభిప్రాయము గలదనుట కేవలము సాహసముగదా.

సంస్కృత ప్రాకృతాంధ్రములకుఁగల యీ ప్రకృతి వికృతి భావము "ప్రకృతివద్వికృతిః" అను మీమాంసా న్యాయాను సారముగ నంగీకరింపఁబడినది. ఆంధ్రమునందలి తత్సమ తద్భవ దేశ్య శబ్దముల రూపసాధన ప్రక్రియావిషయమున సంస్కృతి ప్రాకృత వ్యాకరణోక్త కార్యము లనేకము లీ యాంధ్ర వ్యాకరణమునఁ జెప్పఁబడవనియు, నట్టి యనుక్తములెల్ల "ప్రకృతివద్వికృతిః" అను చొప్పునఁ బ్రకృతివ్యాకృతులగు సంస్కృత ప్రాకృతవ్యాకరణములనుండియే గ్రహింపవలయుననియు నన్నయాదుల యాశయము. కావుననే 'మహతిస్సోర్ద్ధ ఇనితో భవేత్సుంసి' ప్రభృతులగు పెక్కుచోటులందు సంస్కృతవ్యాకరణోక్త సుప్రత్యయాది యోజన మంగీకరింపఁబడినది. ఇట్లు "ననతిరనుబంధకస్స్యాద్యత్రలడర్థో వివక్షిత స్తత్రే" త్యాద్యనేక స్థలములందు 'వర్తమానే లడి'త్యాది సంస్కృత వ్యాకరణ విధులనేకములు గ్రహింపఁబడుచున్నవి. ఇట్లే సమాన విషయములు కారకవిషయములు, ప్రాతిపదికాది సంజ్ఞలు మున్నగుననంతము లగు సంస్కృత వ్యాకరణ విషయములు గ్రహింపఁబడుచున్నవి. ఇట్టి వ్యాకరణ శాస్త్రవిధాన లాఘవమునకే యీ ప్రకృతి వికృతిన్యాయము సంస్కృత

ప్రాకృతాంధ్రములకుఁ గల్పింపఁబడెను; కాని జన్య జనక భావ సంబంధమునఁ గల్పింపఁబడలేదు. పయిరీతిని 'షష్ఠ్యా ఉతోఽచినుమ్ సేచే' త్యాద్యనేక స్థలములందు "సన్నమాసః" (౧-౧-౮-షడ్భాషాచంద్రిక) ఇత్యాది ప్రాకృత వ్యాకరణసంజ్ఞ లనుక్తములయు గ్రహింపఁ బడినవి. ఇట్లేఁ 'ద్వచనస్యబహువచనమ్' (౨-3-3౭షడ్భా.) 'బిందుల్'(౧-౧-౮౦ షడ్భా) ఇత్యాది ప్రాకృతసూత్రము లనుక్తములే యగుచు నాంధ్రమున నుపయోగింపఁబడుచున్నవి.

ఈవిషయమున బాలసరస్వత్యాదు లంతసరిగఁ జెప్పకున్నను నహో బలపతి మాత్రము పయిరీతినె వ్యాఖ్యచేసియున్నాఁడు.

"ఉభయానుసారిత్వేన ఉభయ విలక్షణత్వేనచ ఉభయాపేక్షయా వికృతిత్వమ్,వికృతిత్వ వ్యపదేశాత్ 'ప్రకృతివద్వికృతి' రితిన్యాయేన అనుక్తస్య కార్యస్యాత్ర తాభ్యాం ప్రాప్తిరిత్యాచార్యాశయః. తేన 'హలన్త్యమ్' 'సానునాసికోచ్చారణాం జేఙ్' ఇత్యాదీని కార్యాణి ప్రవర్తన్తే. ఇమ మర్థం సూచయితు మేవ తత్ర తత్ర నుమ్ నునాద స్యావహా... లభ్యత ఇతి జ్ఞేయమ్. అతఏవోక్తం ద్వితీయాచార్యేణ. 'ఆద్యామహార్హానామూలం। సర్వస్యేతినిగద్యతే। తదనుక్తస్యకార్యస్య। ఏక్తాభవతి పాణిని రితి'' (అహో.౧౨౦పు) (చూడుఁడు ౪3 వి.)

అహోబలపతి యిట్లు వ్రాసియు మరల బాలసరస్వతీ మార్గమును సమ్మతము చూపియున్నాఁడు. "యే యం భాషా వికృతిత్వేన ప్రసిద్ధా సా భాషా ఉభేచ ఆద్యే తత్సమాదిభిః అనుసృత్యానువర్తతే ... ... అనుసరణ ప్రకారస్త్వేవమ్"(అహో. ౧౨౨ పుట) అని యిట్లు వ్రాసిబాలసరస్వతీ మార్గమును జూపియున్నాఁడు. తత్సమ తద్భవములచే నాంధ్రభాష సంస్కృత ప్రాకృతములననుసరించుచున్నదని యీక్రిందిరీతిని జెప్పెను. ఈ పక్షమున దేశ్యానుసరణము లేకున్నను వికృతిత్వము ఛత్రిన్యాయమున సిద్ధించునని యెన్న నగును.

(౩౯) బాలసరస్వతిపద్ధతి —. కేవలసంస్కృతమును సంస్కృతసమ సంస్కృతభవములచేతను గేవల ప్రాకృతమును ప్రాకృతసమ ప్రాకృతభవములచేతను (వికృతి) ననుసరించుచున్నదని బాలసరస్వతి యర్థముచేసెను. "సముద్రానకు సంద్రము, చంద్రునకుఁ జందురుఁడు మొదలగునవి ప్రాకృతమును మించి మొదలి సంస్కృతమునకే తద్భవము లగుచున్నవి. ప్రాకృతమునకైనచో 'సముద్దము, చంద్దుఁడు' అని రావలెను. కృష్ణుఁడు మొదలయినవి సంస్కృతమునకే తత్సమములు ... ..." (బాలసరస్వతీయము) ఈ పక్షమున లోకవ్యవహారమునఁ గాని, కావ్య వ్యవహారమునఁ గాని ప్రసిద్ధిలేని 'సము

ద్రము, చంద్రుఁడు' మున్నగు నానిని వారించుటకు సూత్రములో "కేవల" శబ్దమేలొకో తెలియకున్నది. సంస్కృతభవ ప్రాకృతభవములగు 'లచ్చి' మున్నగునవి సయితి మీతనిచేత నంగీకరింపఁ బడినవేగదా. కాఁగా నీతని వ్యాఖ్యపక్షమున 'కేవలతయా' అనునది నిరర్థకమగుచున్నది మఱియుఁ జింతామణికర్తయే సంస్కృత ప్రాకృతముల యనుసరణ ప్రకారభేదము లచేఁ గల్గు భాషాభేదములను " ప్రాకృతభవ-సంస్కృతభవ సంస్కృతవ" దిత్యాది సూత్రముచేత హలంత పరిచ్ఛేదములో వివరించుచునె యున్నాఁడు.

అప్పకవి తత్సమానుసరణము నుపేక్షించి తద్భవానుసరణమును మాత్ర మంగీకరించి వివిధ తద్భవములను మాత్రమె యుదాహరించెను. తత్సమములు వికృతులు కామింజేసి వికృతిత్వవ్యపదేశవిషయమున వాని నెత్తనేల యని యాతఁడు తలంచెనేమో ? కాని యిచటి యనుసర్వణము సంస్కృత ప్రాకృత సంబంధి మాత్రరూపమెయని తలంచిన సరస్వతీమార్గము యుక్తతరమై యున్నది. మఱియు నల్పాల్ప సాఖ్యాకములగు తద్భవములచేత మాత్రమే యాంధ్రమునకు వికృతిత్వ వ్యపదేశము కల్గెననుట యసంగతమగును. ఛత్త్రిన్యాయము పొసఁగనేరదు.

హయగ్రీవశాస్త్రులుగారిదగు కృతికిబాలసరస్వతీయ టీకలో (చూ. బాలస. ౯ పేరా) "ఉభే" అనునది ప్రథమా ద్వివచనముగానన్వయింపఁబడినది. 'యథాతథా' అనుపాఠాంతరము కల్పింపఁబడినది. ఆ కారణమున సంస్కృత ప్రాకృతము లెట్లనుసరించుచున్నవో యట్లే యాంధ్రభాషయు ననుసరించుచున్నదని యిట్లు గ్రంథవ్యక్తియే లేకుండ నసంగతముగ నర్థము వ్రాయఁబడినది. ఉద్ద్యోతినీ వ్యాఖ్యాకర్త కవిశిరోభూషణాదులను బరిశీలింపక హాయగ్రీవ శాస్త్రులుగారి టీకనుమాత్రమె చూచినయాతఁడు గాన నట్టి టీకలోని యసంగతి పోవునట్లుగఁ, బ్రాకృతము సంస్కృతము ననుసరించునట్లే యాంధ్రము సంస్కృత ప్రాకృతములు రెండిటిని ననుసరించుచున్నదని యిట్లు సవరించి వ్యాఖ్యానము చేసెను. 'యే యమ్' అనుదానికి " అవ్యవహిత పూర్వోక్తా ప్రకృతిః" అని వ్యాఖ్యచేసెను. అందవ్యవహిత పూర్వోక్తమగు నది వికృతిగాని ప్రాకృతముగాదు. కావుననే వ్యాఖ్యాతలెల్ల "యే యమ్" అనుదానిని వికృతిపరముగానే యన్వయించిరి. మఱియుఁ జింతామణిలోని పాఠము 'యథా తథా', అనునది కాదు. " యథాతథమ్ " అనియె తాళపత్ర మాతృకలలోనెల్ల నున్నది. " యథాతథమ్ = యథేచ్ఛమ్ " అని యహోబలపండితీయమునను, " యథాతథమ్ = యథేచ్ఛముగా " అని బాలసరస్వతీయమునను వ్యాఖ్యానములు చేయఁబడుటచేతఁ దద్వ్యాఖ్యాతలు చూచిన మాతృకలలోసైతము " యథాతథమ్ " అని యున్నదనియె

యంగీకరింపక తీరదు. అప్పకవీయములో 'యథాతథా' అనియే ముద్రితమై యున్నది గాని దానికప్పకవి వ్రాసిన యీ క్రింది వివరణ పద్యమును బట్టి ప్రకారార్థకములగు యథాతథా శబ్దములు మూలమున నున్నట్లగపడమింజేసి యిప్పకవిపాఠమునుసైతము "యథాతథమ్" అనునదియే యని నిర్ణయింపనగును.

"కేవల తయాను సర్వత్త్యభేచయేయాం యథాతథాభాషా"

తే॥ గీ॥ ప్రకృతులను రెంటరెండు రూపములనమరు।
తద్భవములు ప్రత్యేక మాంధ్రంబు లగుచుఁ।
జంద్రునకుఁ జందురుండని సంస్కృతమునఁ।
జన్దుఁడని ప్రాకృతమున నీచందమునను" (అప్ప. ౧ ఆ.-౨౫-౨ ప.)

ప్రకృతులగు సంస్కృత ప్రాకృతములు రెండిటిలోను సంస్కృతమునకు వేఱుగను ప్రాకృతమునకు వేఱుగను రెండు తద్భవరూపము లేర్పడునను నర్థముగల వైవివరణ పద్యమును వ్రాసిన యప్పకవిపాఠమున "యథాతథా"అను ప్రకారార్థకశబ్దములు లేవనుటనిశ్చయముగదా. మఱియుఁ బ్రాకృతమునకుఁ బ్రకృతిభాష సంస్కృతమొక్కటే యగుటచే నందు ద్విప్రకారక తద్భవములుండునను సామ్యధర్మ మసంగతముగదా. నావద్దనున్న విజయనగరపుఁ దాళపత్ర మాతృకలోను (౧౦. తాళపత్రము) కరక వలసతాళపత్ర మాతృకలోను (౧ తాటాకు) వావిళ్ల రామస్వామిశాస్త్రులు & సన్సువారి కాగితపు మాతృకలోను (౫ కాగితము) "యథాతథమ్" అనుదానికిఁ బర్యాయమగు 'యథాయథమ్' అను పాఠమే యగపడుచున్నది. కాఁగా "యథాతథా" అను పాఠము గ్రంథకృత్ప్రయుక్తము కాదని యెన్నవగును.

(౮౦) వికృతి ప్రాకృతశబ్దములకు వివిధార్థములు వివిధ వ్యుత్పత్తులును వెలయుచుండుటంజేసి యొక్కొక్కరొక్కొక్కరీతిని వీనిని వివరించుచు వచ్చిరి.

అనుక్త వ్యాకరణ కార్యగ్రహణ విషయమునను దత్సమ తద్భవానుసర్వణవిషయమునను నాంధ్రము సంస్కృత ప్రాకృతములకు వికృతియగు నట్లే ప్రాకృతభాషయు సంస్కృతమునకు వికృతియగుటంజేసి యయ్యదియు వికృతియని వాడఁబడుట గలదు.

"భాషా ప్రదీపేచోక్తమ్—శామారపాణి నీయాది।
సంస్కృతా సంస్కృతాభవేత్।
ప్రకృతి స్సంస్కృతాభాషా।
వికృతిః ప్రాకృతీభవేత్॥ (అహో. ౧-౨౯ పుట)

మఱియుఁ బ్రకృతియగు సంస్కృతమునుండి వచ్చినదిగాన దానికిఁ బ్రాకృతసంజ్ఞయు సార్థకమగుచున్నది.

"ప్రకృతిః ప్రత్యయాదివ్యుత్పత్తిమత్ ప్రకృతమ్. తత ఆగతమితి ప్రాకృతశబ్దవ్యుత్పత్తిః" (అహో. ౧౩౮ పుట).

"ప్రకృతేః సంస్కృతశబ్దాదాగతః-అణ్- నాటకాదౌ ప్రసిద్ధేఽప శబ్దే." (శబ్దస్తోమమహానిధి).

ప్రాకృతములోని దేశ్య భాషకు సైతము ప్రాకృతసంజ్ఞ యన్వర్థకమగుచున్నది. ప్రకృతులనఁగా రాష్ట్రములోని జనులుగాన ప్రకృతులగు జనుల వాడుకనుండి సిద్ధించునదగుటచేఁ బ్రాకృత దేశ్యమునకును బ్రాకృతత్వ వ్యపదేశము సార్థకమగుచున్నది.

"తత్సమం సంస్కృతసమం । జ్ఞేయం సంస్కృత లక్షణాత్ । ప్రకృతేః సంస్కృతాత్సాధ్య । మానం సిద్ధంచ తద్భవమ్ ।....... దేశ్యమవ్యుత్పత్తిమత్త్వాత్ । ప్రాకృతత్వేన కథ్యతే" (అహో. ౧౩౮ పుట).

పయి కీతిని ప్రకృతులగు సంస్కృత ప్రాకృతములనుండి వచ్చినవగుటచేత నాంధ్రములోని తత్సమతద్భవభాగములకును సార్థకమగుచుఁ బ్రాకృతత్వ వ్యపదేశము చెల్లునవియు, నింకఁ గొఱవడిన యాంధ్రదేశ్యము సైతము జన వ్యవహార సిద్ధమే యగుటచేతఁ బ్రాకృత దేశ్యమునకు వలెనే యాంధ్రదేశ్యమునకును బ్రాకృతత్వ వ్యపదేశము సార్థకమగుచు వర్తించు ననియుఁ దలంచి కావలయును విన్నకోట పెద్దనాచార్యుండిట్లని జెప్పియున్నాఁడు.

విశ్రుతులు హేమచంద్ర త్రివిక్రమాదు ।
లానరంగఁ జెప్పిరి ప్రాకృతంబునకుఁ బ్రోవ
ఆంధ్రభాషయు ప్రాకృతాన్వయము కానఁ
దలయుఁ దల్లక్షణంబులు వరుసఁ దెలియ. (కావ్యాలం. ౧ ఉల్లా. ౪ ప.)

(౪౧) ప్రాకృతాంధ్రములకుఁ గొన్ని విషయములలోఁ భేదములును లేకపోలేదు. కాని దేశ వ్యవహారమాత్ర సిద్ధములైన దేశ్యములనుటలోను దేశ భాషా విభక్తులతో సాధారణముగా సంస్కృతశబ్దములనెల్ల భాషలో వాడికొనవచ్చునను విషయములోను బ్రాకృతాంధ్రములు తుల్యములే యనవచ్చును. తద్భవభాషవిషయమున రెండింటికిని జాల భేదము గలదు. తెలుఁగునఁ దద్భవ శబ్దములు దేశ్యములవలెనే లోక వ్యవహారసిద్ధములుమాత్రమె (ఏవేని యలంతి శబ్దములను గవులు కల్పించి వాడిరేమో కాని) యంగీకరింపఁబడును. ప్రాకృతమునందన్ననో యట్లుకాదు. దేశవ్యవహారసిద్ధ తద్భవముల నంగీకరించుటయే గాక కవులు సర్వశబ్దసాధారణముగా సంస్కృత

శబ్దములనుండి ప్రాకృతతద్భవములను సాధించి వాడుట సంప్రదాయమై యున్నది. "ప్రకృతే స్సంస్కృతా త్సాధ్య,మానం సిద్ధంచ తద్భవ" మ్మనెడి వెనుక నుదాహరించిన (విష. ౪౦.) కారిక పయివిషయమునె విశదీకరించుచున్నది. తెలుఁగున నాచ్చికకావ్యములు తద్భవ దేశ్యభాషలు రెంటిటితోడను నడపఁబడుచున్నవి. ప్రాకృతమునందట్లు కాదు. ప్రాకృత కావ్యములలో నేవేని యలంతి దేశ్య శబ్దములు పడినవ్వా లేక యపిరును గాల వ్యవధానముచే నజ్ఞేయ సంస్కృత ప్రకృతికములై యున్న తద్భవములె యేమోకాని సాధారణముగాఁ దత్సమ తద్భవ శబ్దములె యగపడుచున్నవి.

"సిద్ధంప్రాకృతంత్రిధా(౧-౧)" సిద్ధం = ప్రసిద్ధం ప్రాకృతంత్రిధా త్రిప్రకారం భవతి, సంస్కృత యోనిః ... ... సంస్కృతసమమ్ ... ... దేశీ-ప్రసిద్ధమ్, తచ్చేదమ్—ల్హాసియం-ఘట్టం చంద్రిజ్జలియం ఇత్యాది" (చండకృత ప్రాకృతలక్షణము) - నైవియును తద్భవరూపములె యనుట శాస్త్రవిదూరముగాదు. హ్లసితమ్ = హలిసిఅం = రిహాసిఅం = లిహాసి అం= ల్హాసిఅం = ల్హాసియం; స్పష్టమ్ = సుట్టమ్; చంద్రికోజ్జ్వలితమ్ = చంద్రికోజ్జలియం - మొ— నిరుపించి ప్రాకృతములలో దేశ్యపద ప్రాచుర్యము లేదనియు నపభ్రంశాదులలోన దేశ్యశబ్ద ప్రాచుర్యము గానిపించిదనియు ముందు విశదీకరించు విషయము (ర-౨ విష ౧౫౧) నెన్నవచ్చును.

ప్రాకృతవ్యాకరణములందుఁ గూడ తత్సమతద్భవభాషలకె యనుశాసనము వెలయుచున్నది. హేమచంద్రు డిట్లు చెప్పియున్నాఁడు.

"అథ ప్రాకృతమ్. (౮-౧-౧-) వృత్తి—సంస్కృతాదనంతరం ప్రాకృతస్య అనుశాసనమ్—సిద్ధసాధ్యమాన సంస్కృత యోనేరేవ తస్య లక్షణమ్. న దేశ్యస్యేతి జ్ఞాపనార్థమ్. సంస్కృత సమంతు సంస్కృతలక్షణేనై వగతార్థమ్." అని వివరించియున్నాఁడు.

"దేశ్య మార్షంచ రూఢత్వా। స్స్వతంత్రత్వాచ్చభూయసా।
లక్ష్మనాపేక్షతేతస్య। సంప్రదాయోహిబోధకః"
"దేశ్యమవ్యుత్పత్తిమత్వా। త్ప్రాకృతత్వేన కథ్యతే"

(అహో ౧-౨-పుట)

అను చొప్పున దేశ్యమునకు లక్షణముచేయుట శక్యము కాదని హేమచంద్రుని యాశయము విశదమగుచున్నది. దేశ్యమును ప్రాకృతమనుటలో నీతఁడీక్రిందిరీతిని వ్యుత్పత్తినెన్నెనఁగవలెను.

"ప్రకృత్యాస్వభావేన సిద్ధమ్ = ప్రాకృతమ్"

(ర-౨) ప్రాచీనకాలమునఁ బ్రకృతిభూత సంస్కృతమునుండి సాధ్యమానములగు తత్సమ తద్భవరూపభాషకే ప్రాకృతమను వ్యవహారముండెడి

దనియునట్టి ప్రాకృతము మహారాష్ట్రీ శౌరసేన్యాది భేదముల నందినదనియు నింకఁ బైశాచీద్వితయాపభ్రంశాది భాషలలో మాత్రమె దేశ్యశబ్దములు వెలసియుండెడివనియు నాకారణముననె వానిని దేశభాషలుగఁ దలంచెడి వారనియు నిటఁగొందఱు ప్రాకృతపండితులు తలంచుచున్నారు. (చూడుఁడు ప్రాకృతప్రకాశ పీఠిక, పర్వతీయ ఉదయరామ డవరాల కృతను) కాని యీ యభిప్రాయము సరిగానున్నట్లుగ పడదు.

శ్లో॥ తదేతద్వాఙ్మయం భూయః। సంస్కృతం ప్రాకృతం తథా ।
అపభ్రంశశ్చ మిశ్రంచే। త్యాహురార్యాశ్చతుర్విధమ్ ॥ 32
సాంస్కృతీనామదైవీవా। గన్వాఖ్యాతా మహర్షిభిః ।
తత్సమస్తద్భవో దేశీ। త్యనేకః ప్రాకృతక్రమః ॥ 33
మహారాష్ట్రోద్భవాంభాషాం। ప్రకృష్టాం ప్రాకృతంవిదుః ।
సాగరస్సూక్తిరత్నానాం। సేతుబంధాదియన్మయమ్ ॥ 34
శౌరసేనీచ గౌడీచ। లాటీచాన్యాచతాదృశీ ।
యాతిప్రాకృతమిత్యేవ। వ్యవహారేషు సన్నిధిమ్ ॥ 35
ఆభీరాదిగిరఃకావ్యే। ష్వపభ్రంశ ఇతిస్మృతాః ।
శాస్త్రేషు సంస్కృతాదన్య। దపభ్రంశతయోదితమ్ ॥ 36
సంస్కృతం సర్గబంధాది। ప్రాకృతంస్కంధకాదికమ్ ।
ఆసారాదీన్యపభ్రంశే। నాటకాదిషు మిశ్రకమ్॥

(కావ్యాదర్శము, ౧ పరిచ్ఛేదము)

ఇందపభ్రంశాది భిన్న మహారాష్ట్ర్యాది ప్రాకృతమందును దేశ్య భాగ మంగీకరింపఁబడెనుగదా. అట్లయినను బ్రాకృతములకన్న నపభ్రంశాదులలో దేశ్యశబ్దప్రాచుర్యముండిన నుండవచ్చునని తోఁచెడిని. పయి కారికలను బట్టి మహారాష్ట్రితోపాటు శౌరసేన్యాదులుమాత్రమె ప్రాకృతత్వ వ్యవహారము గలవనియు నపభ్రంశ మట్టిదికాదనియు దండ్యాచార్యుఁడు తలంచెనని విశదమగుచున్నది. దీనినిబట్టి దండ్యాచార్యుఁడు సైత మపభ్రంశాదులకుఁ బ్రాకృతత్వ వ్యవహారము నంగీకరించెనని వ్రాసిన యీక్రింది యహోబలపతిగ్రంథము ప్రామాదికమనక తీరకున్నది.

"భాషాప్రదీపేచోక్తమ్:—

కౌమారపాణినీయాది। సంస్కృతాసంస్కృతా భవేత్ ॥
షడ్విధేయం ప్రాకృతీచ శౌరసేనీచమాగధీ ।
పైశాచీచూళికాపైశా। చ్యపభ్రంశఇతిక్రమాత్ ।

విశ్వ.— ఆద్యామహార్హాసామూలం । సర్వస్యేతినిగద్యతే,
తదనుక్తస్యకార్యస్య । వక్తాభవతిపాణినిః॥

మహారాష్ట్రోద్భవాభాషా । ప్రాకృతీ పరికీర్త్యతే ।
శూరసేనోద్భవాభాషా। శౌరసేనీతి గీయతే ।
ప్రచక్షతే మాగధీంతాం। యాభాషా మగధోద్భవా
పిశాచదేశసంభూతం। పైశాచీద్వితయంభవేత్ ।
ఆభీరాదికజాం భాషా। మపభ్రంశంప్రచక్షతే ॥

షణ్ణామపి ప్రాకృతమిత్యేవ వ్యవహారః । దణ్డినాపి శౌరసేనీచ గాడీచ ... ..." (అహో. ౧౨౯ పుట.)

అపభ్రంశభాషకేగాక పైశాచీ ద్వితయాదులకును ప్రాకృతత్వ వ్యవహారము ప్రాచీనమతమున లేదని యొప్పక తీరదు.

"పురాణవాగ్భట్టేనాపి వాగ్భట్టాలంకారే. (౨-౧) సంస్కృత ప్రాకృతాపభ్రంశ భూతభాషి (పిశాచ=భూత) తేతిభేదేన చతుర్ధా విభజతే"

"ప్రాకృతసర్వస్వకార మార్కండేయేన - (౧)భాషా-(౨)విభాషా (3) (అ) పభ్రంశ (४)పైశాచీభేదాద్భాషాః (ప్రాకృతాః) చతుర్ధావి భక్తాః ॥ (ప్రాకృత ప్రకాశపీఠిక, ౨3. పుట.)

భరతమునియు నీరీతిని విభాగించెను.

"మాగధ్యవన్తిజా ప్రాచ్యా। శూరసేన్యర్ధమాగధీ ।
బాహ్లీకాదాక్షిణాత్యాచ। సప్తభాషాః ప్రకీర్తితాః ॥
శాబరాభీరచండాల। సుచేరద్రవిడాదయః ।
హీనావనేచరాణాంచ। విభాషానాటకేస్మృతా ॥"

పయి భరతముని కారికలలోని భాషలనఁబడెడి మాగధ్యాదులే ప్రాకృతములనియు విభాషలనఁబడెడి యపభ్రంశాదులు ప్రాకృతభిన్నము లనియు గ్రహింపనగును.

(४3) ఆద్యేతి:— ఆద్యా=సంస్కృతభాష, మహార్హా = మిక్కిలి పూజ్యమైనది. ఈ విషయమును జింతామణికర్తయే శాస్త్రమపౌరుషమిత్యాదిక ముచేఁ జెప్పుచున్నాఁడు. సా = ఆ సంస్కృతభాష, సర్వస్య = సకల భాషలకును, అనఁగా హిందూదేశములోనున్న యుత్తరమునందలి వివిధప్రాకృత భాషలకును దక్షిణమునందలి వివిధ ద్రావిడభాషలకును, మూలమ్ = ప్రకృతి భూతమైనది. (ఈవలికే సంస్కృతముతోడి ప్రకృతి వికృతిభావము విశదీకరింపఁబడును.) (3౮ విష.) ఇతి=అని, నిగద్యతే=చెప్పఁబడుచున్నది. తత్ =

ఆ కారణమువలన ననఁగాఁ బైరీతిని బ్రకృతి వికృతిభావము నంగీకరించుట వలన, అనుక్తస్యకార్యస్య=ఈ యాంధ్రవ్యాకరణమునఁ జెప్పఁబడని సంస్కృత ప్రాతిపదిక రూపసాధనము విభక్తిసంజ్ఞలు మున్నగు నెల్ల కార్యజాతమున కును, పాణినిః = పాణినిముని (అనఁగా సంస్కృతవ్యాకరణకర్త) వక్తా = చెప్పువాఁడై యున్నాఁడు. "ప్రకృతివద్వికృతిః" "అనుక్తమన్యశబ్దాను శాసనవత్" ఇత్యాదులచొప్పున నాంధ్రవ్యాకరణమునఁ జెప్పఁబడనివియు, నాంధ్రవ్యాకరణోక్తనులకు విరుద్ధములుగానివియు, సంస్కృతవ్యాకరణముల నుండి గ్రహింపవలెనని యెన్నవచ్చు. దీనినిబట్టి సంస్కృతశబ్దముల వ్యుత్పత్తులును సంధిసమాసాదికార్యములును సంస్కృత వ్యాకరణములనుండియుఁ దద్భవశబ్దములందలి వైకృతికార్యములు మున్నగునవి ప్రాకృత వ్యాకరణ ములనుండియు యథార్హముగ గ్రహింపవలెనని విశదమగుచున్నది. ఈ సంద ర్భమును బట్టి సైతము తెలుఁగున "పదాతయోర్భవేద్వికృతిః" అని చెప్పఁ బడిన వికృతిసంజ్ఞ జన్యజనక భావసిద్ధము కాదని స్పష్టమగుచున్నది.

(౨౨) మఱియు వెనుక నుదాహరించిన రీతిని ప్రాకృత భాషయు సంస్కృతజన్యమై యున్నపుడు ప్రాకృతసమ ప్రాకృత భవములను సైతము సంస్కృతసమ సంస్కృతభవములను గానె నిరూ పింపనగునుగాన నాంధ్రభాషకు సంస్కృతసంబంధిత్వమును మా త్రమె యంగీకరించుట తెన్నయని ప్రకృతి సూత్రవ్యాఖ్యార్థము చేత విశదమగుచున్నది. ఆంధ్రభాషకు సంస్కృతముతోనున్న సంబం ధమువంటి యత్యావశ్యక విశాలసంబంధము ప్రాకృతభాషతో లేదు. సంస్కృతములోనున్న ప్రాతిపదికములనెల్ల సాధారణముగాఁ దెనుఁగు విభక్తులనుఁ జేర్చి తెనుఁగులో వాడ నగుచున్నను. అట్లే సంస్కృతధాతువుల కెల్ల సామాన్యముగా నించుగాగమముఁ జేర్చి తెనుఁగులో నుపయోగింప వచ్చును. ఇంక ప్రాకృతసమము తత్సమభాగములో నొకటి యనుకొనుటయె గాని, ప్రాకృతభాషలోని ప్రకృతుల కెల్ల నట్లాంధ్రచిహ్నములను జేర్చి తత్సమములనుగా నుపయోగింపరాదుగదా. ఇంక దద్భవములనువలెనె ప్రాకృత పదములను సైతము లోకవ్యవహారప్రసిద్ధములై మహాకావ్యప్రయుక్త ములై యున్నపుడు మాత్రమె గ్రహించుట యాంధ్రభాషా సంప్రదా యమై యున్నదిగదా. కాఁగాఁ దెనుఁగునకు సంస్కృత సంబంధమువంటి యవర్జనీయ సంబంధము ప్రాకృతముతో లేదనుట నిశ్చయము.

ఆంధ్రపాఠకునకు సంస్కృత ప్రకృతులనువలెఁ బ్రాకృత ప్రకృతు లను దెలిసికొనక తీరదను నిర్బంధము లేదు. శబ్దవ్యుత్పత్తుల చరిత్రమును

జూపుట యాంధ్రవైయాకరణాభిప్రేతమేకాదు. 'సస్సమాస' ఇత్యాది ప్రాకృతసంజ్ఞలు నామైకదేశగ్రహణన్యాయాదులచేతనే గ్రాహ్యములు కాఁగలవు. "ద్వైక్యం సోన్వయే" అనినట్లు (ముగ్ధబోధవ్యాకరణము సమాస పరి. ౧-సూ.) 'స=సమాసః' అను సంజ్ఞ సంస్కృతవ్యాకరణములందునుగలదు. ఆంధ్రతద్భవములందలి వైకృత కార్యములకును ప్రాకృత వ్యాకరణోక్త వైకృత కార్యములకును జాల వైజాత్యముండుట చేతఁ (౭౫ విష.) ప్రాకృత వ్యాకరణోక్త వైకృత కార్యములు తెల్గుతద్భవముల సాధనమునకు మార్గదర్శకమాత్రములె యగును గాని సాకల్యముగా నుపచరింపఁ జాలవు. (కాలక్రమమున సూరకవ్యాదు లాంధ్రోపయోగి వైకృత కార్యముల నుపదేశించియున్నారు). ఆంధ్రభాషాభూషణ కావ్యాలంకారచూడామణి సర్వలక్షణసారసంగ్రహ శబ్దరత్నాకరాదులలోఁ బయి యర్థద్వయాభిప్రాయమే పాటింపఁబడియున్నది.

కం॥ లచ్చియన లక్ష్మిపేరగు। ... ... (ఆం. భూ. ౨౦ ప.)

మున్నగు చోటులందు లచ్చిశబ్దాములకు లక్ష్మీ ప్రభృతిసంస్కృతములె ప్రకృతులుగఁ జెప్పఁబడెను గాని లచ్చి ప్రభృతి ప్రాకృతములు ప్రకృతులుగఁ జెప్పఁబడలేదుగదా.

సంస్కృత ప్రాకృతములతో నాంధ్రమునకు జన్యజనక భావరూపసంబంధము లేదనుట కాయాభాషలలోని ప్రకృతులను దత్సమములుగా వాడునపుడు వానికిఁ దెలుఁగు విభక్తులను జేర్చి వాడుకొనుచుండు సనాతనసంప్రదాయము ప్రబలనిదర్శనమై యున్నదిగదా. సంస్కృత జన్యములగు ప్రాకృత శబ్దములలో నట్లుగాక సంస్కృత విభక్తులే వికృతములగుచు వానితుదిని నిల్చుచుండుట సార్వత్రికమై వెలయుచున్నది గదా. (౭౫. విష). ద్రావిడ భాషాకుటుంబములోనివగు తమిళ కన్నడాంధ్రాది భాషలలో ద్రావిడ విభక్తులే నిల్చుచున్నవిగాని సంస్కృత ప్రాకృత విభక్తులును వాని వికృతులును సాధారణముగా నిల్చుచుండ లేదనుటలో విప్రతిపత్తి లేదు గదా.

సంస్కృతాంధ్రములకు జన్యజనకభావరూపసంబంధము లేదనుటకింకను ననేకములగు నిదర్శనములున్నవి. అట్టివానినెల్లఁ జూపుట కియ్యది స్థలము కాదని విస్తరభీతిచే నిట విస్తరించి చూపనైతిని.

(౭౫)వ్యా—అపౌరుషమ్. పురుషసామాన్యకర్తృకముగాక పాణిన్యాది ఋషిప్రోక్తమగునట్టియు (లేదా యపౌరుషేయముగా నంగీకరింపఁ బడు

చిం. — శాస్త్రమపౌరుషమాద్యం । ప్రాయికనిత్యప్రయోగ లక్ష్మైతత్,
దృశ్యమతి స్థవిరం యత్, జ్ఞాత్వా శబ్దాః ప్రయుక్తా ఆర్షసమాః.

వేదమునకంగమగుటచే నపౌరుషేయమైనట్టియు) వేదశాస్త్రము లపౌరుషేయములనియు నీశ్వరోపదిష్టములనియుఁ బ్రాచీనుల సిద్ధాంతము. ఋషుల ముఖమున నంతర్యామియగు నీశ్వరుఁ డుపదేశించుచున్నాఁడని విమర్శకుల యాశయము. ప్రాయికనిత్యప్రయోగలక్ష్మ = ప్రాయికములు నిత్యములు, మున్నగాఁగల ప్రయోగముల లక్షణములు గలది యనఁగా వాని నుపదేశించునట్టియు (వెనుక వ్రాసినరీతిని గేవల కవిప్రయోగములను బట్టి సాధారణు లేవేవి నిత్యకార్యములో యేవేవి పాక్షికకార్యములో దెలిసికొనుట దుష్కరమని భావము. విసు. ౩౬) అతిస్థవిరం = మిక్కిలి ప్రాచీనమైనట్టియు (లేదా) లోకోత్తరజ్ఞానకలితమగునట్టియు (న తేనవృద్ధో భవతి । యేనాస్య పలితంశిరః । యోవాయువాప్యధీయాన । స్తం దేవాః స్థవిరం విదుః) ఏతత్ = ఆద్యమ్, శాస్త్రమ్ = ఈసంస్కృత వ్యాకరణశాస్త్రము (ఆద్యశబ్దము సంస్కృత భాషాపర్యాయముగా వాడుట నన్నయాది హృదయము) దృశ్యమ్ = తెలిసికొనఁదగినది. [దృశ్ (దృశా) ... ... దర్శనే, జ్ఞానే. [శబ్దస్తోమమహానిధి]. ఆంధ్రభాషా పాండిత్యమును గోరువారెల్ల నభ్యసింపవలసినదే యని భావము యత్ = ఏ సంస్కృత వ్యాకరణమును, జ్ఞాత్వా = తెలిసికొని, ప్రయుక్తాః = ప్రయోగింపఁబడిన శబ్దాః = శబ్దము, ఆర్షసమాః = ఋషిప్రయుక్తప్రయోగముతో సరియైనదనఁగా నపశబ్దతాశంకాలేశరహితమైనది (ప్రామాణికము), భవతి = (అధ్యాహార్యము) అగుచున్నదో యట్టి యాద్యశాస్త్రమునని పూర్వవాక్యముతో నన్వయము.

(౨౬) ఆంధ్రభాషలో నత్యధికభాగము సంస్కృతప్రచురమైయుండును గాన నందుఁ బాండిత్యమును గోరువారు సంస్కృతవ్యాకరణమును నభ్యసించి తీరవలెనని తాత్పర్యము. తత్సమక్రియలు, తత్సమశబ్దములు, సిద్ధసమాసములు మున్నగువాని నిర్మలజ్ఞానము సంస్కృత వ్యాకరణాభ్యాసము లేక సంభవింపనేరదని భావము.

నన్నయభట్టారకుఁడు తన యీ చింతామణిలో సంస్కృత వ్యాకరణ సిద్ధప్రకృతులనె మూలముగాఁ జేసికొని తత్సమరూపసాధనప్రక్రియ నడుపఁదలఁచినవాఁడు గావున నట్టిప్రకృతుల జ్ఞానము సంస్కృతవ్యాకరణమువలన గ్రహింపనగునని చెప్పుట నుప్రసక్తమగుచున్నది. అచ్ఛికప్రకృతుల జ్ఞానమున కాంధ్రపండిత వ్యవహారప్రవాహమే యాధారము కాఁగలదని 'ప్రవాహినీదేశ్యా' అను సూత్రముతో వ్యక్తపఱుపఁ దలఁచియున్నాఁడు. ఇట్టి

బ్రాకృతభవ ప్రకృతులను దెలిసికొనుటకు సంస్కృతమువలెనె ప్రాకృతమును సైతమభ్యసింప నక్కఱలేదా యని శంకింపఁజనదు. కేవలసంస్కృతభవములనువలెనె ప్రాకృతసమ ప్రాకృతభవములను సైతము పండితలోకవ్యవహారస్థములను మాత్రమె గ్రహించుట సంప్రదాయమై యున్నది గాని సంస్కృతసమములనువలె సాకల్యముగ వ్యాకరణ ప్రక్రియ చొప్పునఁ దెలుఁగుచేసి వానిని గ్రహించుట సంప్రదాయమై యుండలేదు. కాన కేవలసంస్కృతభవములనువలెనె ప్రాకృతసమ ప్రాకృతభవములను సైతము వ్యవహారమునుండియె తెలిసికొననగుననియు, నట్టి ప్రాకృతసమ ప్రాకృతభవముల ప్రకృతులగు సంస్కృతశబ్దములను గేవలసంస్కృతభవముల ప్రకృతులనువలెనె శబ్దాకారార్థసంబంధములనుబట్టి యథార్థముగ నూహించుకొన నగుననియు నక్కారణమునఁ బ్రాకృతసమ ప్రాకృతభవముల ప్రకృతిరూపములను వాని యర్థాదులను దెలిసికొనుటకు సైతము సంస్కృత భాషాభ్యాసమె యావశ్యకమనియు నేతత్సూత్ర స్వారస్యమున నూహింపవలసియున్నది. ఇట్టి చింతామణి హృదయము ననుసరించియె యథర్వణాచార్యుఁడు ప్రాకృత సమభవములకును సంస్కృత ప్రకృతులనె గ్రహింపనగునని వెనుక వ్రాసినరీతిని వివరించెనని యెన్నఁనగును. (౮౮ విష.)

(౮౭) ప్రకృతి చింతామణి కారికకుఁ బయిరీతిని జింతామణిలోఁ బ్రసక్తిని సమన్వయించికొనక కేవల సంస్కృతభాషా ప్రశంసామాత్రపరముగనె యన్వయించుకొనుటచేఁ గాఁబోలును బాలసరస్వతి యీకారికను జింతామణిలోఁ జేర్చి టీక వ్రాయఁడయ్యెను. ఆప్పకవియు దీనిని వివరింపలేదు. అహోబలపతియు నట్లే దీనిని మూలములోఁ జేర్పలేదు. అట్లయినను "ఆద్యప్రకృతిః ప్రకృతిశ్చాద్యే" ఇత్యాది సూత్రవ్యాఖ్యానములో సంస్కృతమున కాద్య ప్రకృతియను పేరన్వర్థకమని సాధించు సందర్భమున సంస్కృతముయొక్క యాద్యత్వమును నిర్వహించుటలోఁ బ్రమాణముగా దీనిని నన్నయభట్టకృతమెయని యాతఁడు నిశ్చయించుచు నీక్రిందిరీతి నుదాహరించెను.

"ఆద్యాచ సా ప్రకృతిశ్చాద్య ప్రకృతిః = సంస్కృతభాషా, తస్యాస్సకల భాషానిదానత్వాత్. "అతఏవశాస్త్రమపౌరుషమాద్యం । ప్రాలంబక నిత్యప్రయోగలక్ష్మేతత్ । దృశ్యమతి స్థవిరం యజ్ఞాత్వా శబ్దప్రయుక్త ఆర్షసమః" ఇతి క్వచిత్పుస్తకే సరస్వతీ కరలిఖిత ఏవ శబ్దానుశాసన ప్రణీతత్వేన పద్యంస్థితమ్. ఆర్షసమః = వైదిక శబ్దతుల్యః. ప్రామాణిక ఇతియావత్. శేషం సుగమమ్. తతోస్వర్థమాద్యప్రకృతి రితినామ" (అహో. ౧౧౯ పుట)

విశ్ర—వర్ణలోపాగమానైకే! సర్వస్మింస్తద్భవేపదే।
భిన్నత్వం యుక్తవర్ణస్య! లోపాదేశాగమాస్తథా॥

దీనినిబట్టి "శాస్త్రమపౌరుష" మిత్యాది ప్రకృతకారిక చింతామణి లోనిదిగ నన్నయభట్టుచే రచింపఁబడెనని యెఱిఁగియు బాలసరస్వత్యహోబలపతులు పైని వ్రాసినకారికను సంస్కృతప్రస్తావకతామాత్రపరముగ దీని కర్థముచేసికొని యవాస్తవమను బుద్ధితో దీనిని చింతామణిలోఁ జేర్పరైరని తోఁచుచున్నది. కాన నా వ్రాసినకారిక నిది సుప్రసక్తమై యుండుటచే నిదియట్లు ప్రత్యాఖ్యేయము కానేరదని యెన్నఁదగను. హయగ్రీవశాస్త్రులుగారి కృతకబాలసరస్వతీయములో (చూడుఁడు నా వ్రాసిన బాలసరస్వతీయ పీఠిక, 8-9 పేరాలు) నిది మూలముగ నంగీకరింపఁబడినది. అందులో నీ శ్లోక మాంధ్రశబ్దచింతామణి ప్రస్తావనముగా వ్యాఖ్యచేయఁబడెను. ఈ పద్యమున నన్నయభట్టు తన యీ చింతామణిని 'అపౌరుషమ్. ఆద్యమ్. అతిస్థవిరమ్' అనుచు నసంగతముగా స్తుతించుకొనెనని చెప్పవలసివచ్చును. ఉద్ద్యోతినీ వ్యాఖ్యాకర్త యీ శ్లోకము ప్రక్షిప్తమని తలంచి "ఇయమార్యా ప్రాచీన తాళపత్రపుస్తకే నదృశ్యతే. ప్రక్షిప్తత్వాద్భాతి". (౧౦ సూత్రపువ్యాఖ్య, ౧౧-పుట) అని యిట్లు వ్రాసెను. పాపము! ఈయన యహోబల పండితీయమునైన సరిగఁ జదువకయే యీ టీక వ్రాయుటచే నిట్టి ప్రమాదముల పాలగుచుండును. అహోబలపండితీయమునందున్న 'ప్రాలంబకనిత్య' అను పాఠమున ఛందోభంగము దుర్నివారము కావున లేఖకాది ప్రమాదకృతము కానోపును. కావున హయగ్రీవశాస్త్రులుగారి పాఠమే నాచే నంగీకరింపఁబడెను.

సీతారామ పండితీయము. వైయాకరణ పారిజాతము.

తద్భవ ప్రకరణము.

(౭౮) వ్యా:—సర్వస్మిన్ = పలువిధములుగల, తద్భవేపదే = తద్భవ పదమునందును, నైకే = అనేకవిధములగు, (దీనికి వాక్యత్రయమునందును నన్వయము) వర్ణలోపాగమాః = వర్ణలోప వర్ణాగమములు, ఆదేశములును (ముందటి వాక్యములోని 'లోపాదేశాగమాస్తథా' అనుచోటి తథాశబ్దముచే 'ఆదేశములు' అనియు నుపలక్షితమగుచున్నది.) భవంతి = అగుచున్నవి. "క్వచిదాద్యస్యేత్యాది కారికచొప్పున వర్ణమునందును నింకను

తద్భవే సంస్కృతీయేన్యు। రాదేశాద్యా స్త థాన్యతః।
స్యాద్వర్ణస్య వ్యత్యయశ్చ। కుత్రచిత్కవిసమ్మతః॥
కుత్రచిచ్ఛబ్దభేదేతు। భవేత్పర్య స్త లింగతా।
తద్భవస్యాపి శబ్దస్య। దీర్ఘాంతత్వం క్వచిద్భవేత్॥
క్వచిదాద్యస్య శబ్దస్య। వికారేష్వన్య వాచ్యతా.

మార్పుగల్గును. అర్థమునందును నాకారమునందును గొంత మార్పు గల్గుచుండఁగాఁ బ్రకృతితోఁడి బలమైన పోలిక వెలయుచుండుటయె తద్భవత్వమునకు లక్షణమని విశదమగుచున్నది. (ప్రహా. ౧-౨౩ మొ. ౧-౨౭. వ). ఉదా:—సప్త = సత; సఖము = సకము; మొ. తాలవ్యచకారము దాల్వ్య చకారముగా మారుట మాత్రముచేత నగుతమ తద్భవత్వము నంగీకరింపనగునని పౌర్తిక వ్యాకరణకర్త యాశయము. (పౌర్తిక-సంజ్ఞా-౭-సూ.) 'రాజు - మంచేము' నున్న గువాని తచ్ఛ పెల్లునొవ్యములలోఁ గిన్నలు వాసియున్నారు. ఇట్లె 'మూరిగి' -ను సంభ్రాశ ప్రాకృతమునం దర్థాను స్వారాగమముచేతి నైకమది ప్రాకృతభవముగ నంగీకరింపఁబడెను. యుక్తవర్ణస్య = హల్సంయోగముగల వర్ణమునకు, భిన్నత్వమ్ = విశ్లేషమును, తథా = అప్రకారముగానే యుండఁగా మీఁద జెప్పినట్లె, లోపాదేశాగమాః = వివిధములగు వర్ణలోప వర్ణాదేశ వర్ణాగమములును, స్యుః = అగుచున్నవి. విశ్లేష సహాకృతముగా వర్ణలోపాదులు యథాసంభవముగా సంభవించునని తాత్పర్యము. ఉ. చంద్రుఁడు = చెందురుడు; శ్రీ = సిరి; రత్నము = రతనము. అన్యతః = స్థలాంతరములందు. కుత్రచిత్ = కాదాచిత్కముగ, సంస్కృతీయే = సంస్కృత ప్రకృతికమగు. తద్భవే = తద్భవశబ్దమునందు, వ్యత్యయశ్చ = వ్యత్యయమునుఁగా. వర్ణములు తారుమారగుటయు, కవిసమ్మతః = కవిసమ్మతము, స్యాత్ = అగును. తథా = అప్రకారముగానే, ఆదేశాద్యాః = వివిధములగు వర్ణాదేశాదులును, భిన్నతయు, (వ్యత్యయము వచ్చు శబ్దముల లోనే) స్యుః = యథాసంభవముగ నగుచున్నవి. సూత్రములోని చకారబలముచేత నీవ్యత్యయ వికృతి భిన్నతలేకయె ప్రత్యేకముగ వచ్చుటయు, భిన్నతా సహాకృతముగ వచ్చుటయుఁగలదను నర్థలాభము గలుగుచున్నది. మఱియు దేశ్యములలో సయితి మీవ్యత్యయ వికారము గలదు. ఉదా. (సం). పారావతము = (తద్భ) పావురము. (వ్యత్యయము లేని తద్భవము-పారువము) (సం) ప్రేమ (తద్భ)-పెరిమె, పెరిమ; (సం.) ప్రేరించు = (తద్భ) పెర రేచు. మొ. దేశ్యములలోని వ్యత్యయము:—ఏఁడు+పది=డెబ్బది; వావురము=వారువము; ఇది యశ్వశబ్ద భవమని సూరకవిగారు వ్రాసిరి. కిట్టెలుదొరగారు దీనిని

బాడబశబ్ద భవముగ నుదాహరించిరి. అర్వశబ్ద భవమని కొందఱు తలంచు చున్నారు. కుత్రచిత్ = ఒకానొకప్పుడు, కొన్ని తద్భవశబ్దములందు, పర్యస్తలింగతా = వ్యత్యస్తమయిన లింగము కలుగుటయు, భవేత్ = అగును. ఉదా:—ఈర్ష్యా=ఈరసము. వీటిక = వీడ్యము. మొ. తద్భవస్య శబ్దస్య = తద్భవమైన శబ్దమునకు, క్వచిత్ = ఒకానొకప్పుడు, దీర్ఘాంతత్వమపి = దీర్ఘమునకు హ్రస్వమురాక దీర్ఘాంతముగనే యది నిల్చియుండుటయు, భవేత్ = అగును; ఉదా. పల్లకీలు = పల్లకులు. పల్యంకిక = పల్లకి, = పల్లకీ. "ప్రోల్లసత్పల్లకీ శబ్దైః" (అహో. 303) అను ప్రయోగమును జూచి యిది తత్సమమెయని యహోబలపతి సమర్థించెను. కాని యచటఁ దెనుఁగు శబ్దమె సంస్కృత సమాసములో దీర్ఘాంత సంస్కృతనామముగ ననుకరింపఁబడెననియుఁ, బల్లకీశబ్దము సంస్కృత వాఙ్మయమున లేదనియు నెన్నఁదగును. సంస్కృత కోశములందెందును నయ్యది లేదు. ("రేపల్లెవాడనగరీ నగరీయసీతి" అనునది మున్నగు వానియందువలె సిద్ధసమాసగతిని సమర్థింపఁదగును.)

క్వచిత్ = ఒకానొకప్పుడు. ఆద్యస్య శబ్దస్య = సంస్కృత శబ్దము యొక్క, వికారే = వికృతి యందనఁగాఁ దద్భవమునందు, అన్యవాచ్యతా = అన్యార్థకత్వమును గలుగుచున్నది. ఆకారమునువలెనె యర్థమునందును దద్భవత్వమున మార్పుగల్గునని భావము. (౭౮ విమ.) ఉదా:— గౌరవము = గారవము (ప్రేమ); కన్య = కన్నియ = కన్య (లేఁతది). స్వత్వము = సొత్తు; సొంతము. ఆశ్చర్యము = అచ్చెరువు. సంభ్రమము = సంబరము = సంబ్రము ; (సంతోషము, పండుగు).

(౪౯.) ప్రకృత సూత్రమునఁ గొన్ని యపపాఠము లహోబలపండితీయాదులందుఁ బడియున్నవి. నాయొద్దనున్న కాగితపు లిఖిత మాతృకలో "వర్ణలోపాగమానైకే" అనియె యున్నది. కాని ముద్రితాహోబలపండితీయమున "వర్ణలోపాగమానేకే" అని యున్నది. ఆహోబలపండితీయ ముద్రణమునకుఁ జాలముందటిదగు ద్విలింత్రిణీ సీతారామ కవిగారి వికృతివివేక టీకలో "వర్ణలోపాగమాన్, ఏకే," అని వ్యాఖ్య చేయఁబడియున్నది. కారికలోని ముందటి వాక్యమునందలి 'లోపాదేశాగమాస్తథా' అనెడి నిర్వివాదపాఠములోని ప్రథమయె యిచట సముచితము 'ఆగమాన్' అను ద్వితీయాపాఠము సరికాదని విశదీకరింపఁ జాలియున్నది. మఱియు వర్ణలోపాగమాదులు తద్భవమునందు వచ్చునని చెప్పుట సర్వసమ్మతముగాన "ఏకే" అనుమతాంతరత్వ బోధకశబ్దముండుట సరికాదు. కావున 'నేకే' అను పాఠము పేక్షితమయ్యెను. మఱియు నిచటి వికృతివివేకటీక యా

తప్పుతోనే గాక వివిధాపార్థములతో నిండియున్నందున నద్దాని నుపేక్షించు టలో సంకోచింప నక్కఱలేదు.

ఇచట ముద్రితాహోబల పండితీయములోని 'స్వభిన్నత్వం యుక్త వర్ణ। లోపాదేశాగమా స్తథా" అను పాఠము ముద్రణ ప్రమాదజనితము. అహోబలపతి దానికి వ్రాసిన "యుక్తవర్ణస్య = సంయుక్తవర్ణస్యేత్యర్థః" అను వ్యాఖ్యయె యీ విషయమును స్పష్టపఱుచుచున్నది.

"వర్ణలోపాగమానేకే। (నైకే) సర్వస్మింస్తద్భవే పదే" ఇత్యుక్త్వా పునః స్పష్టార్థం. 'భిన్నత్వం యుక్త... ... ...సమ్మతి' ఇత్యుక్తమ్" (అహోబల ౧౨౩ పుట) అనియిట్లచట వధర్వణుడు స్పష్ట ప్రతిపత్తికై పునరుక్తముగఁ జెప్పెనని యహోబలపతి వ్రాయుట సరికాదు. ప్రకృత కారికలలో వర్ణలోపాదులు వచ్చునను వాక్యము మూఁడుసారులు పడి యుండుట చేత వానిని సరిగ నన్వయించి కొనక యహోబలపతి యిట్లో కిస్థలము పునరుక్తమని వ్రాసెను. ఇవి మూఁడువస్థలమును సరిపెట్టు కొనుటకయి 'తథాన్యతః' అను చోట 'తదన్యతః' అను పాఠము నంగీ కరించి సంస్కృతి భవేతరములగు ప్రాకృతి భవములందు నయితము లోపాదులు వచ్చునని యన్వయించెను. ఇట్టి సమన్వయమున నహోబలపతి బుద్ధిపూర్వకముగ నగితిత్వమున నంగీకరించిన పౌనరుక్త్యమటుండఁగా వర్ణవ్యత్యయ రూపవికారము సంస్కృతిభవములలో రాదనెడి యనిష్టార్థ మునయితము దుర్వారమగుచున్నది. మఱియు నీ వర్ణవ్యత్యయవికారము పారావతాది శబ్దభవములగు "పావురము" మున్నగు సంస్కృతిభవముల లోనె సాధారణముగ నగపడుచున్నది. వర్ణవ్యత్యయ సహకృతముగ నాదే శాదులు వచ్చునని యర్థము చేయనపుడు "సర్వస్మింస్తద్భవే పదే" అను టచేతనే సిద్ధంచెడి వర్ణలోపాదులను ప్రాకృతిభవముల విషయమున మరలఁ జెప్పుట వ్యర్థమగునుగదా. "సంస్కృతీయేతద్భవే" అని మరల విశేషించి చెప్పుటచేత వ్యత్యయము సాధారణముగ సంస్కృతభవము లందే యగపడునని విశదమగుచున్నది. భిన్నతయు సంస్కృతభవములందే తఱుచుగ నగపడుచున్నది. అట్లని ప్రాకృతశబ్దములలో వ్యత్యయ భిన్నత లనెడి వికృతులు లేవని తలంపరాదు. తెల్గులోనికి వచ్చెడి ప్రాకృతసమ ప్రాకృత+భవశబ్దములలో నట్టి వికృతులు మిక్కిలియరుదని యెన్నవగును. ప్రాకృతసమములలో 'సిరి' అనుచో మాత్రము భిన్నతయగపడును. 'రత నము' అనునది ప్రాకృతభవమనరాదు. అది ప్రాకృతమున "రఅణం-రయణం" అని యుండును.

(౫౦.) "సంస్కృతీయే తద్భవే" అనుదాని స్వారస్యమునఁ దెనుఁగులోనికి వచ్చు ప్రాకృతి భవములును గలవను నభిప్రాయము తేలుననియు నది "ఆద్యామహాన్తే" త్యాదికారికా విరుద్ధమనియు (౨౩ విష.) శంకింపరాదు. ప్రాకృతభవాదులను సైతము సంస్కృత ప్రకృతులనుండియే సాధించుచున్నను గాని నా ప్రత్యగ్ర సంస్కృతమును నట్టి ప్రాకృతమును సైతె నభ్యసించుటలేని [illegible] 'ఆద్యే'తి సూత్రమువలనఁ జెప్పినవాఁడు ప్రాకృతభాషనుండి వచ్చిన తద్భవములు [illegible] యెచ్చటను జెప్పియుండలేదు. మఱియు వ్యుత్పత్తియందు సంస్కృతమునుండి వచ్చిన తద్భవములలోనె యనేకములున్నవని తెలుపుటకు మాత్రమె "సంస్కృతీయే" యను విశేషణము చెప్పఁబడి యున్నదనుట. ఇంతియకాక వ్యుత్పత్తి విషయములగు సన్నాహములు కేవల సంస్కృతభవములందు మాత్రమె వచ్చునవియు, 'సంస్కృతీయే' యను విశేషణము విశేషముగా నున్నది. ఇంకను గేవల సన్నాహాగమాదికము మాత్రమున్నను తద్భవము లుండవల్ల రావచ్చునని 'సన్నిష్టే' యను విశేషణము విశదముగా నున్నది.

(౫౧.) ప్రకృతిప్రత్యయములను జేయు వచ్చిన తద్భవముల నీసంస్కృతమున బాలవ్యాకృతి యుదాహరణముగా వారికిని మఱియొక్కటి కని చెప్పిన ప్రాకృత సూత్రప్రక్రియను [illegible]. [illegible] మట్టినాయింటో 'చంద్ర, లక్ష్మి, దుర్గ' శబ్దములు తద్భవ ప్రక్రియను గలిపియున్నవి చెప్పినవి బాల సరస్వతుల ప్రమాణములను [illegible] విస్తారముగా నటు నుదాహరించలేదు. [illegible] ప్రాకృత శబ్దముల యుదాహరణముల సందర్భమునఁ దెలిపియున్నవి లు [illegible].

(౫౨.) తద్భవ శబ్దములకు ప్రకృతులను [illegible] సంస్కృత శబ్దములనే గాక ప్రాకృతశబ్దములను సైతము చూపుచు, చింతామణికర్తను బాలసరస్వత్యాదులను నాధునికులగు బాలవ్యాకరణకర్తను సమ్మతము నైయున్నను వెనుక నుదాహరించిన రీతిగ నథర్వణాదులు సమ్మతమైయున్నట్లు [illegible]. [illegible] ప్రాద్ధ్యయ [illegible] సంస్కృత శబ్దములలవలెనట్లు ప్రాకృత శబ్దములు తెలియనేరవు. ఇంక "ఈ తద్భవమునకు ప్రకృతి యీ ప్రాకృతశబ్దము" అని తెలియుటకు మాత్రమె సూత్రాభ్యాసులు ప్రాకృతభాషనభ్యసింప వలయును. ఇంత శ్రమపడి నను నట్టి ప్రాకృతశబ్దము సయితము మాత్రాభ్యాసకులకుఁ దెలిసిన సంస్కృత శబ్దమునుండి పుట్టినదైయుండునుగాని యది వేఱు ప్రకృతి కాదు. మఱియుఁ బైనుదాహరించిన వైయాకరణులు సంస్కృత ప్రాకృత ప్రకృతులను

మాత్రము చూపిరేకాని యా యా వైకృతము లేర్పడుటలోని ప్రక్రియ నెవ్వరును జూపియుండలేదు. అప్పకవి మాత్రము, "చంద్ర; సముద్ర, లక్ష్మీ, ద్యూతి, శాణ, రాజకుల, మూక, యక్ష" శబ్దములందుఁ గల్గిన వర్ణవికృతులను జూపుటకు యత్నించెను. కాని యాతఁడు సైత మాశబ్దములు ప్రాకృతములోనికి వచ్చువఱకుఁ గలవికృతులను మాత్రమె ప్రాకృత వ్యాకరణ సూత్రముల నుదాహరించి చూపెనుగాని యట్టి ప్రాకృత ప్రకృతులనుండిగాని వాని సంస్కృత ప్రకృతులనుండిగాని యేర్పడిన తద్భవములందుఁ బ్రభవించిన వికృతుల కనుగమములను గల్పింప యత్నింపలేదు. ఇంక విస్తారమగు తద్భవప్రపంచ మేర్పడుటలోని వికృతుల ప్రక్రియ చూపలేదని వేఱుగఁ జెప్పనక్కఱలేదుగదా. ఆంధ్రవైయాకరణులలో నట్టి తద్భవప్రక్రియను వివరించిన ప్రామాణికుఁ డొక్కఁడుండెనను సూరకవి మాత్రమె యనవచ్చును. సూరకవి తెలుఁగుభాషలో నట్టితద్భవ ప్రక్రియను వివరించియుండఁగా నట్టి సూత్రములఁ గొంతవఱకు సవరించి బలారిసింహ నరసింహరాజసింహుఁడు కవిజనాంజనమను చింతామణి టీకలో * నా సూరకవి యనుగమములనె గీర్వాణించి యున్నాఁడు. కాని తానట్లు సూరకవి గ్రంథమునుండి సంగ్రహించి సవరించి శ్లోకరూపమునఁ జెప్పినట్లు వ్రాయలేదు. కాని యీతఁడు తన కవిజనాంజనములో నొకచోట నీక్రింది రీతిని గవిసంశయవిచ్ఛేదమును స్మరించియున్నాఁడు. "ఉకారాంతముల మీఁదను గలదని నిశ్చయించుటకుఁ గవిసంశయవిచ్ఛేదము ఆ॥ వె॥ కర్మధారయంబు గావించు నో సకారాంతమైన యట్టి యాంధ్రపదము। ... ..." (కవిజనాం ౧౧౦ పుట) ఈసందర్భమును బట్టి కవిసంశయవిచ్ఛేదములోనిదె, మూలమనియు దానినె నరసింహరాజుగారు సంస్కరించి గీర్వాణించిరనియుఁ జెప్పనగును. మఱియు వీరుచేసిన సంస్కారమును బట్టియు వీరిచ్చిన కవిసంశయ

* కవిజనాంజనమను చింతామణిటీక బలారిసింహ నరసింహ రాజసింహకృతమై యున్నది. దీనియందీతని కృతి చాల తక్కువ. ఈతఁడు బాలసరస్వతీయమను చింతామణిసూత్రవ్యాఖ్య గానెల్ల రొండలను వ్రాసి యప్పటప్పటఁ బైరీతిని గ్రంథాంతరస్థ విషయములను విశేషించి వ్రాయుచువచ్చెను. ఈతఁడిట్టి తన రచన కీ క్రింది పద్యమును మాత్రము గ్రంథాదిని జెప్పియున్నాఁడు. గీ॥ వ్రాస్యముగఁ దీక బాలసరస్వతుండు। చేసెదానికి నేను విశేషములను। కవిజనోత్తము లక్ష్యముల్ గాఁగఁ జేతుఁ। గవిజనాంజన మనెడు వ్యాఖ్యాన మొకటి॥ (కవిజనాంజనము గ్రంథాది సందర్భము).

విచ్ఛేదములోనివేయగు నుదాహరణములను బట్టియుఁ జై విషయము నిశ్చితము కాఁగలదు.

౫౩—౭౧. విషయములు - కవిజనాంజనతద్భవ సూత్రములు—

(౫౩)—"ఉత్వస్య వా భవేదోత్వ। మోత్వమాత్వస్యజాయతే। ఋకారస్య భవేత్రిత్వ। మేత్వమిత్వం భవేదుతా। ఏకారశ్చభవేద్దైత్వమ్"

ఉవర్ణ మొవర్ణమగును. ఉ. కులము = కొలము. (కూశ్మాండము = గుమ్మడి. ఇది సరియగు నుదాహృతికాదు.)

ఓకారమాకారమునకగును. ఉ. ప్రౌఢ = ప్రోడ. ఋకారమునకు 'రి, ఎ, ఇ, ఉ, లనువానిలో నేదేని యగును. ఉదా. ఋక్షము = రిక్క; మృగము = మెకము: మృత్యువు = మిత్తి; పృథివి = పుడమి మొ.

ఐకారమున కేకారమగును. ఉదా. వైరము=వేరము.

(౫౪.)—'బిందోర్లోపో భవిష్యతి.' బిందువు లోపించును. ఉదా—ఏకాంతము = ఏకతము. మొ.

(౫౫.) ఊర్ధ్వరేఫస్య లోపస్స్యా। దధో రేఫస్య వాభవేత్. సంయోగములో మీఁదనున్న రేఫము లోపించును. క్రింది రేఫము వికల్పముగ లోపించును. ఉదా. వర్తి = వత్తి, ధాత్రి = దాది, ప్రౌఢ = ప్రోడ. మొ.

(౫౬.) అధోయత్వస్య చైత్వంస్యా। దియోభవతితస్యచ. సంయోగములోని క్రింది యకారము 'ఎ, ఇయ' అనువానిలో నేదేనగును. ఉదా. కన్య = కన్నె, కన్నియ మొ.

అధోయత్వస్యలోపస్స్యాత్. సంయోగములోని క్రింది యకారమొకప్పుడు లోపించును. ఉదా. మాణిక్యము = మానికము మొ.

(౫౭.) ద్విత్వైకస్యచలుగ్భవేత్. సంయోగములో నొకవర్ణము లోపించినపుడు పరిశిష్టహల్లు ద్విరుక్తమగుటయు నట్టి ద్విత్వములో నొకటి క్వాచిత్కముగ లోపించుటయుఁ గలదు. ఉదా. కూశ్మాండము = గుమ్మడి; మాణిక్యము = మానికము. మొ. (ఈ సూత్రము కవిజనాంజన ముద్రణ ప్రమాదమున భ్రష్టమయినను నుదాహృతులనుండి వ్యక్తమగుచున్నది.)

(౫౮.) టవర్గస్య తవర్గస్య। మైత్రీస్యాదితరేతరమ్. టతవర్గవర్ణములు పరస్పర పరిణామము నందుచుండును. ఉదా. ఖడ్గము = కత్తి; చిత్రములు = చిట్టలు మొ.

(౫౯.) ఏకస్మిన్నేవ బిందుస్స్యాత్. ఒకానొకచో బింద్వాగమమును గల్గును. ఉదా. కేతకి = గేదంగి = గేదఁగి.

(౬౦.) క్షస్య ద్వికచసాః క్రమాత్. క్షవర్ణస్థానమున—'క్క, చ్చ, స' అనువానిలో నే దేని నిల్చును. ఉదా. ఋక్షము = రిక్క; లక్ష్మి = లచ్చి; క్షేమము = సేమము మొ.

(౬౧.) ద్వితీయస్య చతుర్థస్య। తదాదిర్భవతి క్రమాత్. తత్తద్వర్గ ద్వితీయ చతుర్థములకుఁ దత్తద్వర్గ ప్రథమ తృతీయములు వరుసగ నగును. ఉదా. ముఖము = మొకము; ప్రౌఢ = ప్రోడ మొ.

కఖ యోరపి గప్రాప్తిః. కఖలు గకారాకారమునందుటయుఁ గలదు. ఉదా. కుంతి = గొంతి; ఖాతము = గాత మొ.

(౬౨.) శషయోస్సత్వముచ్యతే. శషలు సకారరూపమునందును. ఉదా. ఆశ = ఆస; భాష = బాస మొ.

(౬౩.) తటయోర్ణళరేఫాణాం। డత్వాదేశో భవేదిహ. 'త' ట, ణ, ళ, ర' అనునవి డకారముగ మాఱనచ్చును. ఉదా. పతాక = పడగ; అటవి = అడవి; గ్రామణి = గామిడి; నారికేళము = నారికెడము; సంగరము = జగడము మొ.

(౬౪.) జ్ఞణలానాం భవేన్నత్వమ్. జ్ఞ, ణ,లలునకారరూపము నందును ఉదా. ఆజ్ఞ = ఆన; గుణము=గొనము; త్రిలింగము = తెనుఁగు మొ.

(౬౫.)—కహయోర్యత్వముచ్యతే.కహలు యకారరూపము నందును. ఉదా. మల్లిక = మల్లియ; సందేహము = సందియము మొ.

(౬౬.) తవర్గస్య చవర్గస్య। రలయోశ్చపయో స్తథా। పవయోశ్చాపి మిత్రత్వమ్. తచవర్గములకుఁ బరస్పరపరిణామము కల్గును. ఉ. భూతము = బూచి; సూచి = సూది; అట్లె రలలు పరస్పరము మాఱును. ఉ. స్థూలము= తోరము; గంధర్వులు = కత్తలాని (కత్తళము, కత్తళుఁడు); అట్లె చసల న్యోన్యము మాఱును. ఉదా. నారాచము = నారసము; హంస = అంచ.

అట్లె పవలు పరస్పరము మాఱును. ఉ. ద్రౌపది = ద్రోవది; శవము = సవము. మొ.

(౬౭.) హ్రస్వో భవతి దీర్ఘతః. దీర్ఘము హ్రస్వమగును. కస్తూరి = కస్తురి.

(౬౮.) హజబాం పూర్వ బిందూనాం। గత్వాదేశో భవేదిహ. బిందుపూర్వకములగు 'హజబ' అనువానికి బిందుపూర్వక గకారాదేశమగును. ఉదా. సింహము = సింగము; సింజిని = సింగిణి; కంబళము = గొంగళి మొ.

(౬౯.) యకారస్య జకారస్స్యాత్. యకారమునకు జకారమగును. ఉ. యజ్ఞము = జన్నము మొ.

అచాంవత్వమునీరితమ్. అపదాది స్వరము వకారయుతమగును. ఉ. (అన్నము = వణ్ణము - ఈ సూరకవి యుదాహృతి సరికాదు. వణ్ణము గ్రాంథికముకాదు). ఎన్ను = వెన్ను మొ.

మకారస్యవకారస్స్యాత్. మకారము వకారమగును. ఉ. హిమము = ఇవము. మొ.

వకారస్య చగోభవేత్. వకారము గకారమగును. ఉదా. ప్రవాళము = పగడము.

తవర్గస్య యకారః స్యాత్. తవర్గ యకారమగును. ఉదా. రాత్రి = రేయి.

రేఫో భవతిచ క్వచిత్. ఒకానొకప్పుడు రేఫాగమము నగును ఉదా. తంతువు = త్రాడు మొ.

(౨౦.) హకారోఽచంసమాప్నోతి. హకారము లోపించంగ దాని మీఁది స్వరము నిల్చును. ఉ. హంస = అంచ.

(౨౧.) ఇరీ రావుడి చైర్చిచ. 'ఇరి, ఇ', ఉడి, ఎరి' అను నాగమములును నగును. ఉ. సాక్షి = సాకిరి; భిక్ష = బికిరము; ప్రేమము ప్రేముడి; దేవి = దేవేరి మొ.

క్వచి దంత్యే సవర్ణస్స్యాత్. ఒకానొకప్పుడు తుదివర్ణమునకు సవర్ణమగు (మిత్రమగు) నక్షరమగును. ఉ. రేఖ=రేక; జటి = జడి; క్వచి దత్వం భవేదితామ్. ఒకప్పుడు తుది 'ఇ' కారము అకారమగును. ఉ. యువతి = ఉవిద; నిశ్రేణి = నిచ్చెన మొ.

క్వచిదస్య భవేదిత్వమ్. ఒకానొకప్పుడు తుది 'అ' కారమునకు 'ఇ' కారమగును. ఉ. ఖడ్గము = కత్తి. ఉవదస్య క్వచిద్భవేత్ = తుది 'ఉ' కారము చోట నొకప్పుడు 'ఉవ' నిల్చును. ఉ. అర్ఘము = అగ్గువ మొ.

(౨౨.) తద్భవప్రక్రియను ఈ పుటలో సూరకవి ప్రాకృతసమ ప్రాకృతభవములకు సైతము సంస్కృత ప్రకృతులనుండియే రూపసాధన ప్రక్రియను జూపియున్నాఁడు. కావున నన్నివిధముల సూరకవుల మార్గ మేకీభవించెనని చెప్పనగును. సూరకవిచే గాక సర్వలక్షణ సార సంగ్రహమును రచించిన కూచిమంచి తిమ్మకవియు సంక్షేపముగఁ దద్భవ ప్రక్రియను వివరించియున్నాఁడు. అట్లు వివరించుటలో నాతఁడును ప్రాకృత సమ ప్రాకృతభవశబ్దములను సైతము సంస్కృత ప్రకృతులనుండియే సాధించియున్నాఁడు.

ప్రాచీనులగు నాంధ్రభాషాభూషణకర్తయుఁ గావ్యాలంకార చూడామణికర్తయుఁ దద్భవశబ్దముల ప్రకృతులను జూపుటలోఁ బ్రాకృత సమ ప్రాకృతభవములకు సైతము సంస్కృత ప్రకృతులనే చూపిరిగాని ప్రాకృత ప్రకృతులను జూపియుండలేదు. అందును జూడామణికర్తయగు విన్నకోట పెద్దనార్యుఁడు సంస్కృతశబ్దములను దెనుఁగువారు వ్యవహరించుటలో నపభ్రష్టములగుచుఁ బ్రాకృతశబ్దములవలెనె తెనుఁగు తద్భవములును నేర్పడినవని యీక్రింది రీతిని స్పష్టముగాఁ జెప్పియున్నాఁడు.

"ఆంధ్రభాషయుఁ బ్రాకృతాహ్వయము" (కావ్య. చూ. ౯ ఉల్లా. ౮-పద్య.) (చూ. ౪౦ పుట).

ప్రాకృతాహ్వయ మనఁగా ప్రకృతి జనవ్యవహారసిద్ధమని తాత్పర్యము.

కం॥ వదలక సిద్ధాక్షరములఁ
బొదవిన వర్ణములఁదూలి పోఁబలుకఁగను।
గ్రథమై ప్రాకృతనిభమగు
పదియే దేశ్యముగాఁగ నభిమతమయ్యెన్॥ (౯. ఉల్లాసము, ౧౨ పద్య.)

సీ॥ యజ్ఞంబు జన్నంబు యత్నంబు జతనంబు చంద్రుముఁడను పేరు
చందమామ। .. .. (౯ ఉల్లా. ౧౨ పద్య.)

ఆంధ్రభాషాభూషణకర్తయగు కేతనమంత్రి పయికీరీతిని స్పష్టముగాఁ జెప్పియుండకున్నను "సిరి" మున్నగు ప్రాకృత సమములకును "కేసుఁడు" మున్నగు ప్రాకృతభవములకును సంస్కృతపదములనె ప్రకృతులనుగాఁ జూపెనుగాని ప్రాకృతశబ్దములనుజూపి యుండలేదు.

సీ॥ అర్ఘంబె యగ్గువ కీర్తికి కీగ్గియ, గుణములు గొనములు కులము కొలము
స్నిగ్ధంబు నిద్దంబు, శ్రీ సిరి, భంగిం(గ్నం)బు బన్నంబు, దశ దెస, భాష
బాస।
యతులు జక్కులు, యముఁడు జముండగు, నాజ్ఞప్తి యానతి, యాజ్ఞ
యాన
ద్యూతంబు జూదంబు, దోషంబు దోసంబు, ముగ్ధుండు ముగుదుండు।
ముఖము మొకము॥

తే॥ పసదనంబు ప్రసాదనం, బసము యశము।
సమ్మెటయె చర్మ యష్టి కర్జంబు కార్య
మీార సంబీక్ష్య, వేరంబు వైర, మిట్టి।
పగిదిపల్కులు తద్భవ పదములయ్యె॥ (ఆంధ్రభాషా భూష. ౨౧పద్య.)

(23) ఈ సందర్భమున నీక్రింది విషయములను విచారింపవలసియున్నది.

I. సంస్కృతమును మాటలాడెడి యార్యులు తెనుఁగుదేశమునకువచ్చి యట్లు సంస్కృతముతో మాటలాడుకొనుచుండఁగా వారికి లొంగిపోయి తెలుఁగువారును నట్టి సంస్కృతముతో మాటలాడ యత్నించుటలో నపభ్రష్టమై వికృతిభాష యేర్పడినదా?

II. "సంస్కృతసమము సంస్కృతభవము ప్రాకృతదేశ్యము" అను మూఁడు తెగలుగల ప్రాకృతమును మాటలాడువారు తెలుఁగుదేశమును వశపఱుచుకొని యట్టి ప్రాకృతముతో మాటలాడుచుండఁగాఁ దెలుఁగువారును నద్దానితో మాటలాడ యత్నించుటలో నపభ్రష్టమై యీ వికృతిభాష యేర్పడినదా?

III. సంస్కృత ప్రాకృతపండితులు ముఖ్యముగా సంస్కృతపండితులు తెల్గుదేశమునకువచ్చి, తెల్గురాజులను దమ విజ్ఞానాతిశయమున వశపఱ్చుకొని దేశమునఁ బ్రాముఖ్యమునంది తెలుఁగుభాష కలవారుపడి తెల్గుభాష యలవడి యగుటచేతను దమ సంస్కృత ప్రాకృతముల యలవాటుచేతను సంస్కృత శబ్దములకును గ్రామ్యముగాఁ బ్రాకృతశబ్దములకును తెలుఁగు విభక్తులను జేర్చి తెలుఁగుగా మాటలాడుచుండఁగా నట్టివాని నాంధ్రులు మాటలలో నపభ్రష్టములయి యీతద్భవము లేర్పడినవా?

చరిత్రమునుబట్టి పై విషయములను విమర్శించుట కవకాశములేదు. కొందఱు పాశ్చాత్యపండితులు చరిత్రమునుబట్టి పై విషయములనంటి వానిని విమర్శింప యత్నించిరె కాని కృతార్థులు కాలేకపోయిరి. వారికి మన దేశపు చరిత్రమున రెండువేల యేండ్లకు వెనుకటి విషయము లేమియుఁ దెలిసి యుండలేదు. ఆ తెలిసినదియు వెనుకకువెళ్లిన కొలఁదిని జాల సందేహాభూయిష్ఠముగనే యున్నది. ద్రావిడభాషలకుఁ గల సంస్కృత ప్రాకృతములతోడి సంబంధమన్ననో యంతకన్న మిక్కిలి ప్రాచీనమైనదియుఁ జరిత్రమున కందనినాఁటిదియు నయియున్నది. ఆ కారణముచేతఁ బయివిషయముల నాంధ్రభాషలోని శబ్దములనుబట్టి పరిశీలించుటయె సమంజసమని తోఁచి యట్లు చేయుచున్నాను.

(౨౮) పయిమూఁడు పక్షములలోను బూర్వపక్ష మెంతమాత్రమును సిద్ధాంతము కాదు. సంస్కృతముతో సంబంధమే లేని దేశ్యభాష యాంధ్రమున మిక్కిలి ప్రాచీనమై ప్రచురమై వ్యాపించియున్నది. సంస్కృతనామములను జేర్పు సుబ్విభక్తులుగాని సంస్కృతధాతువులపై నిల్చు తిఙ్విభక్తులుగాని వానివికృతులుగాని యాంధ్ర సుప్తిఙ్విభక్తులలో నగపడవు. సంస్కృత శబ్దములను దెలుఁగున వాడునపుడట్టి సంస్కృత ప్రకృతులకుఁ దెల్గువిభక్తులను జేర్చి వ్యవహరించుట యనాది సంప్రదాయమై యున్నది. ఇంతియ కాక యార్యులును నాంధ్రులును సంస్కృతమును వాడుటలోనె యపభ్రష్టమై యాంధ్ర మేర్పడినపుడు వాఙ్మయగంధము లేని సర్వజన వ్యవహారయోగ్య భాషలో సంస్కృతభవము లధికములుగ నుండి తీరవలయును గదా. కాని సంఖ్యావాచకములు, సర్వనామములు, 'తల్లి తండ్రి' ప్రభృతిశబ్దములు మున్నగు సర్వజన వ్యవహారభాషలో నాంధ్రదేశ్యపదములె యత్యధికములుగను సంస్కృత శబ్దము లత్యల్పములుగను వెలయుచున్నవి. కాఁగా సంస్కృత భాష వాడుకభాషగ నుండునపుడె యపభ్రష్టమై యాంధ్ర మేర్పడె ననుట సరికాదు.

(౨౯) పయిదానిలో రెండవపక్షమనఁగాఁ బ్రాకృతము నాంధ్రులు వాడుటలో నపభ్రష్టమయి తెనుఁగుభాష యేర్పడెనను పక్షము నయితము సరికాదు. ఈ విషయమునందును బైనిజెప్పినయుక్తులె చాలియున్నవి. విశాలమగు నాంధ్రదేశ్యభాషకుఁ బ్రాకృత వ్యాకరణ సిద్ధభాషలతోఁగాని ప్రాకృత వాఙ్మయస్థ భాషతోఁగాని యేమాత్రమును సంబంధము లేదు. ప్రాకృతదేశ్యమని చెప్పఁబడుచున్న దేశ్యనామార్థకోశాదులలోని భాషలో ననేకములు తద్భవములె యైయున్నవి. మఱియు నట్టి ప్రాకృత దేశ్య మత్యల్పము. అందును నత్యధికపదముల కాంధ్రదేశ్యపదములతో సంబంధమే యగపడదు. సంస్కృత జన్యములగు ప్రాకృతములలో సంస్కృతవిభక్తుల పరిణామ రూపములె వెలయుచున్నట్లుగా నాంధ్రసుప్తిఙ్విభక్తులు ప్రాకృతవిభక్తుల నేమాత్రమును సంబంధింపక ద్రావిడాచ్ఛాంధ్రశబ్ద తత్పరిణామ రూపములై యున్నవి. ప్రాకృతశబ్దము లేవేని తెనుఁగులోనికి వ[illegible] విభక్తులతోడనే వాడుక కెక్కినవి.

విశ్వవిద్యా[illegible] గ్రంథాలయ[illegible]

సంస్కృత విభక్త్యంతములు	ప్రాకృత భవిక్త్యంతములు	సంస్కృత విభక్త్యంతములు	ప్రాకృత విభక్త్యంతములు
రామః	రామో	పితా	పిఆ
దేవాః	దేవా	రాజా	రాఆ
చంద్రమ్	చంద్రం	బ్రహ్మ	బ్రహ్మా
హారేణ	హారేణ	సర్వే	సవ్వే
సురైః	సురేహి	ఇమే	ఇమే
పలాశాత్	పలాసాదో	సర్వస్మిన్	సవ్వస్సిం
డిత్థస్య	డిత్థస్స	త్వదీయమ్	తువం
నారాయణే	నారాఅణే	భవంతి	హోంతి
రసికేషు	రసిఏసు	వర్ధంతే	వడ్ఢంతి
ధర్మే	ధమ్మే	భవిష్యామి	హోస్సామి
అగ్నినా	అగ్గిణా	గంతవ్యః	గంతవ్వో
వాయునా	వాఉణా	గృహీతుమ్	ఘేత్తుం
అగ్నిభిః	అగ్గీహి	వర్ధితుమ్	వడ్ఢిఉం
బాలే (సంబో)	బాలె (సంబో)	భోక్తుం	భొత్తుం
భర్తృణా	భత్తుణా		

సంస్కృత విభక్తులతోఁగాని ప్రాకృతవిభక్తులతోఁగాని తెనుఁగు విభక్తుల కిట్టి సంబంధము గలదని యెవ్వరును జెప్పలేరుగదా !

మఱియుఁ గాలక్రమమున భాషలయందు మార్పు కలుగుచు వచ్చినను వాని స్వభావముమాత్రము తత్తత్పరిణామ పరంపరల నించుమించుగ ననుగమించుచునే యుండును. సంస్కృతశబ్దములనుండి ప్రాకృతశబ్దము లేర్పడుటలోని ప్రాకృతభాషా వైకృత స్వభావములకును సంస్కృతమునుండియే తెనుఁగులోనికి శబ్దములు పరిణమించునపుడు గల్గెడి యాంధ్రభాషా వైకృత స్వభావములకును జాల వ్యత్యాసమగపడుచున్నది. ఈ విషయము సైతమాంధ్రము ప్రాకృతజన్యము కాదనుటకుఁ గొప్ప నిదర్శనమయి యున్నది.

ఆంధ్రముననేగాక ద్రావిడభాష లన్నిటిలోను సంస్కృత శబ్దముల లోని వర్గద్వితీయ చతుర్థములు వరుసగా వర్గప్రథమ తృతీయములుగా మాఱిపోవును. వీని తద్భవములలో మచ్చునకైన వర్గీయ మహాప్రాణ వర్ణము నిలువనేరదు. కాఁగాఁ బ్రాచీనాంధ్రదేశ్య భాషలో వర్గీయమహాప్రాణ వర్ణములు లేనందున నట్టి స్వభావమే యా తద్భవములలోనికి వచ్చియుండుననుటకు సందియము లేదు.

ప్రాకృతములోనికి వచ్చెడి సంస్కృతభవములయం దన్ననో ధారాళముగా వర్గద్వితీయ చతుర్థవర్ణములు నెలయుచుండును. మీఁదు మిక్కిలిగ సంస్కృతములోని వర్గప్రథమ తృతీయములకును నీ మహాప్రాణ వర్ణములాదేశములగుచుండును.

	సంస్కృ.	ప్రాకృ.
'ఠోఢః' (ప్రాకృతమంజరి. ౨ పరి. ౨౨ సూ.)	మఠో	మఢో
'సటా శకట కైటభేషు ఢః' (,, ,, ౧౮ సూ.)	సటా	సఢో
'ఫోభః' (,, ,, ౨౩ సూ.)	రేఫః	రేభో
'కుబ్జేఖః' (,, ,, ౩౨ సూ.)	కుబ్జా	ఖుజ్జం
'బిసిన్యాంభః' ,, ,, ౩౫ సూ.)	బిసినీ	భిసిణీ
'షట్ శాతస ప్త పర్ణేషు ఛః' ,, ,, ౧౨ సూ.)	శాతః	ఛా ఓ. మొ.

సంస్కృత శబ్దములలోని మహాప్రాణహకారము తెనుఁగులోనికి వచ్చునపుడు లెఱుచుగా లోపించుచుండును ప్రాకృతమున నట్లులోపింపదు సరేగదా యది యితర వర్ణములకును నాదేశమగుచు నిల్చుచుండును.

'యథాదిషుహః' (ప్రాకృత మం ౨ ప. ౨౭ సూ.) యథా=జహా

'ఖఘథధభాం' (ప్రాకృత మం. ౨ ప. ౨౪ సూ.) మేఖలా=మేహాలా

విఘసః=విహాసో; నాథః=నాహో; విధిః=విహీ; శోభనమ్=సోహణం; ఇట్లు మహాప్రాణ స్థలములందేగాక యల్పప్రాణములచోటను హకారము వచ్చుటయుఁ గలదు.

వసతిభరతయోర్హః (ప్రాకృత మం. ౨ ప. ౮ సూ.) వసతిం=వసహిం; భరతం=భరహం.

దివసేసస్య (,, ,, ౪౨ సూ.) దివసః=దిఅహో.

యకారము జకారముగను, శ షలు సకారముగను మాఱుట మున్నగు కొన్ని విషయములందుఁ బ్రాకృతాంధ్ర తద్భవముల ప్రక్రియలోఁ గొంత సామ్యమున్నను నట్టి మార్పులు సైతము తెనుఁగునకు స్వాభావికములె యనఁదగును గాని ప్రాకృత సంబంధమున వచ్చినవనరాదు. యమునాశబ్దము ప్రాకృతమున 'జఉణా' అను రూపమందును. తెల్గునందన్ననో 'జమున' అని యేర్పడును. ఇట్లె 'రత్న' శబ్దము ప్రాకృతమున 'రఅణమ్' అని యేర్పడును. తెల్గునందన్ననో 'రతనము' అని యుండును. ఇట్టివానియందలి ప్రాకృతాంధ్ర వైకృతపద్ధతులు విజాతీయములనక తీరదుగదా. యకారము జకారముగ నుచ్చరింపఁబడుట కేవలప్రాకృత స్వభావసిద్ధమేకాదు. సంస్కృతమునందే యట్టి మార్పు గలదని యీక్రింది ప్రాతిశాఖ్య గ్రంథముచే విశదమగుచున్నది.

"అథాన్తస్థానా మాద్యస్య పదాదిస్థస్య, అన్యస్యాప్యసంయుక్తస్య, సంయుక్తస్యాపి రేఫహకారాభ్యాం ఋకారేణచ అవిశేషే నాదిమధ్యావసానే షూచ్చారణే జకారోచ్చారణమ్."

(శుక్లయజుః ప్రాతిశాఖ్యము. ప్రతిజ్ఞా సూత్ర పరిశిష్టము. ద్వితీయ ఖండికా).

ఉవ్వటభాష్యము:—"అన్తస్థానా మాద్యస్య యకారస్యస్థానే జ (య) కారోచ్చారణం భవతి .. ... పదాదిస్థస్య యథా-(యుం) జుంజానః ప్రథమం . . ...సూ(ర్య) ర్జవవడాః; హ (వ్య) ర్జ .. ...నామా (న్యా) జ్జల్గ్భిః... థా (ష్యా) జ్జా ...

ప్రాతిశాఖ్యే భగవతా కాత్యాయనేన ప్రాజ్ఞపత్యోక్త ఈషత్ స్పృష్టస్య యకారస్య పదాదిస్థలే పఞ్చదశ శాఖాసాధారణస్య స్పృష్టప్రయత్నతా విహితా. ఇతి స్పష్టం ప్రతిపాదిత విధి మకారో స్పృష్టప్రయత్నో జ్ఞాపనాయ మధ్యే బిన్దుం ప్రక్షిప్య . స్పృష్టప్రయత్నేన స్థానైక్యాచ్చ వర్గ తృతీయ సదృశోచ్చారణ (జ) కారోచ్చారణేచ ... ..."

శషలు ప్రాకృతములో సకారముగ మారుటకు మహారాష్ట్రి మున్నగు వానిలో మాత్రమె. మాగధిలో శవర్ణమె వెలయుచున్నది. సకారస్థానమున సైతము మాగధిలో శవర్ణమె నిల్చును. "సోశ్లౌ" (౩-౨-౬౭) సకార రేఫయోర్మాగధ్యాం శకారలకారౌ యథాక్రమం భవతః" (షడ్భాషాచంద్రిక. ౧౮౫ పుట). అచ్చ తెలుఁగునందు మచ్చునకయిన శవర్ణము లేదు. సషలపరస్పర సంబంధము సంస్కృతభాషలోనే ప్రసిద్ధమై యున్నది. ఇణ్ కవర్గములపై నున్న సకారము షకారముగఁ బలుకఁబడుట సంస్కృతభాషా ప్రసిద్ధము.

"సకారజావనుస్వార, పంచమౌ ఘులిధాతుషు। సకారజః షకారశ్చ, షాట్టవర్గస్తవర్గజః (కవి కల్పద్రుమము)"

అపదాదిస్థములగు, క గ చ జ త ద ప య వలు తఱచుగా లోపించి వానిమీఁది స్వరములు ప్రాకృతములోనికి వచ్చిన సంస్కృతభవములలో నిల్చుచుండును. ఇట్టిపద్ధతి యాంధ్రభాషలో నంతమాత్రము లేదని చెప్ప వచ్చును. (కీర్తికా ద్యత్యల్ప సంఖ్యాక శబ్దములలో 'కకారాదు' లోపము ప్రాకృత సంబంధమున నర్వాచీనముగ వచ్చియుండును).

"క గ చ జ త ద ప య వానాం ప్రాయో లోపః"

"యమునాయాంమస్య" (ప్రాకృతమంజరి ౨-పరి. ౨-౩ సూ.)

సంస్కృత.	ప్రాకృత.	తత్సమ.	ఆంధ్రతద్భ.
లోకః	లోఓ	లోకము	
నగః	ణఓ	నగము	
కాచః	కాఓ	కాచము	కాను.
భుజః	భుఓ	భుజము	బుజేము.
భూతం	భూఅం	భూతము	బూతము.
పదం	పయం	పదము	
పాపం	పావం	పాపము	
స్వయం	సయం	స్వయము	సాయము
సేవా =	సేఆ =	సేవ	
యమునా =	జఉణా =	యమున =	జేమున.

మఱొకటి యింత— సంస్కృత శబ్దము లెల్లఁ దెలుఁగులోనికి ధారాళముగాఁ దత్సమములగుచు యథాస్థితముగ రావచ్చును. వానికిఁ దద్భవరూపములున్నను దత్సమరూపములును నుండవచ్చును. ఈవిషయమునకును పైవానిలోనే యుదాహృతులు చూపఁబడెను. ప్రాకృతములో నన్నో యట్లుకాదు. తద్భవ సూత్రములచేఁ బడిన ప్రాకృతిని వర్ణవిపరిణామము చెప్పఁబడినస్థలములన్నట్లు విపరిణామము జరిగిన సంస్కృత శబ్దము ప్రాకృత భాషలోఁ దత్సమముగ రానేరదు. కాఁగా సంస్కృతశబ్దము ప్రాకృతములోనికిఁ గేవల తత్సమముగానో కేవల తద్భవముగానో మాత్రము ప్రవేశించును. ఈయికారణములచేతఁ బ్రాకృతములోని తత్సమశబ్దములకును దెనుఁగులోని తత్సమశబ్దములకును మిక్కిలి భేదము గలదనవలెను. అట్లై తద్భవములును నాడుకలోని కెక్కినపుడె వానికిఁ దెనుఁగున సాధుత్వము గలదు. ప్రాకృతములందన్ననో యట్లుకాదు. సంస్కృతములోని శబ్దముల కెల్లఁ బ్రాకృత వ్యాకరణ సూత్రములచొప్పున వర్ణవిపరిణామాదులను జేసికొని వ్యవహరింపవచ్చును. కాఁగాఁ దెనుఁగున సంస్కృత సమములు యథేష్టముగ వాడఁబడినట్లె ప్రాకృతమునఁ దద్భవములు యథేష్టముగా వాడఁబడునని యెన్నవగును. (చూడుము విష. ౮౧)

పయి రీతిని భాషాసంప్రదాయముల విషయమునను భాషాస్వభావముల విషయములను బ్రాకృతాంధ్రములకుఁ జాల భేదమున్నదనుట నిర్వివాదాంశము.

ఇఁకఁ బ్రాకృతవ్యాకరణసాధ్యములగునట్టియుఁ, బ్రాకృతవాఙ్మయస్థములగునట్టియుఁ, బ్రాకృతశబ్దములలోఁ దెనుఁగులోనికి వచ్చినవి

యత్యల్ప సంఖ్యాకములై యున్నవి. మొత్తముమీఁద నూటికిఁ బదిచొప్పున నైన వచ్చినట్లగపడదు. మఱియుఁ బ్రాకృతమె యాంధ్రముగఁ బరిణమించుట నిజమైనయెడలఁ బ్రాకృత భాషలో ధారాళముగావ్యాపించియున్న మహాప్రాణధ్వనులు ప్రాచీనాంధ్రమున వెలసియుండవా? అట్లె ప్రాకృతములో మృగ్యములగుచున్న " ఎ, ఒ, ఐ, ఔ, చే, జే, " మున్నగున వాంధ్ర దేశ్యములలోవలె నాంధ్రములోనికి వచ్చిన ప్రాకృతభవ శబ్దములందును వెలసియుండునా ?

ఉ. వైద్యః (వేజ్జో, ప్రా.) వెజ్జు. విష్ణుః = వెన్నుఁడు (విణ్హూ. ప్రా.) చతుర్థీ = చౌతి (చఉత్థీ. ప్రా) అప్సరాః = అచ్చెర. (అచ్ఛరా. ప్రా) మొ.

" కొందఱ మతంబున హ్రస్వైకారంబులును బ్రాకృతంబునందుఁగలవు. కొందఱు మతంబున వక్రతమంబులుం గలవు " (బాల. సంజ్ఞ. ౨ సూ.) అని సూరిగారు వ్రాసిరి.

ఐ దౌ తౌ చ కేషాంచిన్మతే భవతఏవ. కైతవమ్ = కైఅవం. సౌదర్యమ్ = సోఅరిఅం. కౌరవాః = కౌలవా ... . (చండ ప్రాకృ. స్వర విధానము. ౧౯ సూ.) అనియిట్లు చండవ్యాకరణమున 'ఐఔ'ల స్థితి విషయమున మాత్రము పయి సూరిగారివాక్యమునకు మూల మగపడుచున్నది. అట్లయినను బ్రాకృతమున 'ఐఔ'ల యునికి క్వాచిత్కమని యే చండుఁడు సైతము చెప్పియుండుటచేతను బ్రాకృత వాఙ్మయమున నట్టి " కైఅవం, సౌఅరిఅం " మున్నగు వానికిఁ బ్రయోగము మృగ్యమగుటచేతను నట్టి వానినిబట్టి యనేకములగు తెనుఁగు తద్భవములలో నగపడుచున్న 'ఐఔ' లు ప్రాకృత జన్యములు కానచ్చునని చెప్పుట యుక్తముకానేరదు. పరిశీలింపఁగా ద్రావిడభాషాసంపర్కమున నర్వాచీనముగాఁ బయిరీతిని క్వాచిత్కముగాఁ బ్రాకృతమున 'ఐఔ'ల స్థితి వ్రాయఁ బడెనేమో. కాని యవి ప్రాకృత భాషకు స్వాభావికములు కావు.

" ఐకారస్య భవేదేత్వ । ముత్సర్గేణ పదేపదే "
" ఔకారస్య భవేదోత్వ । ముత్సర్గేణ పదేపదే "

అని యిట్లు ప్రాకృతమంజరిలో 'ఐత ఏత్' (౧ పరి.౩౬.సూ.) "ఔత ఓత్ " (౧ పరి.౪౨ సూ.) అను వరరుచిసూత్రములకు స్పష్టముగ వివరణము వ్రాయఁబడియెను. (చూ. ౭౯ వి. IIV.IX.) (౨౫.౪౬-వి.)

" చజౌ తజ్జే ప్రాకృతేచ। దంత్యావేవ నసంశయః" అను నథోబిల వచనముకలదనుచు నుదాహరించి యప్పకవ్యాదులు ప్రాకృతమునందును

దంత్యచజలు కలవనుచు వ్రాసిన వ్రాతలు సైతము గ్రాహ్యములు కావు. ప్రాకృత వ్యాకరణములం దెచ్చటను నట్టిదంత్య చజలు విధింపఁ బడియుండ లేదు. కాఁగా నట్టి యధోక్తజవచనము నిర్మూలమనఁ దగును. లేదా యందలి ప్రాకృతశబ్ద మాంధ్ర దేశ్యపరమనియు, (ప్రాకృతశబ్దము దేశ్యపర్యాయమని యీవఱకు విశదీకరింపఁబడెను - వి. ౪౦) నందలి "తజ్జే" అనుదాని సాహచర్యమున "ప్రాకృతే" అనుదాని కాంధ్ర దేశ్యపరముగా మాత్రమె యర్థము కుదురుపడుననియు నెన్నఁదగును.

"చవర్గస్య స్పష్టతా తథోచ్చారణః." (ప్రాకృత ప్రకాశ. ౧౧ పరి. ౫ సూ.) అను మాగధీసూత్రముచేఁ జెప్పఁబడిన స్పష్టత దంత్యరూపమని కొందఱభిప్రాయ పడుదురు. కాని యచట స్పష్టత ఛఝలకు సైతము చెప్పఁ బడుటచేతను దెల్గునందు సైతము సార్వత్రికముగ 'చజ' లకు దంత్యత లేకుండుటచేతను, నచటిస్పష్టత స్పష్టతాప్రయత్నములోని స్పష్టతనే బోధింపఁజాలును గాని దంత్యతారూపమును బోధింపఁ జాలదని గ్రహింప నగును.

మఱియొకవిషయము—ప్రాకృతసమములు తెనుఁగులో నున్నవనుట మాత్రమే గాని యట్టి ప్రాకృతసమములలో బ్రాకృతభాషలోఁ గల యనాంధ్ర వర్ణ మొక్కచోట నైనను నిలిచియుండలేదు. సంస్కృతసమములలో ధారాళముగ ననాంధ్రవర్ణఘటితశబ్దములు వెలయుచుండుటయుఁ బ్రాకృతశబ్దములలోని యనాంధ్రవర్ణములు సాకల్యముగ నాంధ్రదేశ్యములలో నున్న వర్ణములుగా మాఱియే తద్భవములందెల్ల నిలుచుచుండుటయు నరయునపుడు ప్రాకృతముతో నాంధ్రమునకు బలమైన సంబంధము లేదనియు నట్టి ప్రాకృత సంబంధిశబ్దములలో నాంధ్రమున లేని కేవల ప్రాకృత స్వభావముతో నున్న యత్యల్పములగు "కంబము" మున్నగునవి తప్పఁ దక్కిన శబ్దము లెల్ల సంస్కృతమునుండియే తెలుఁగులోనికి వచ్చినవనియుఁ జెప్పుట యుక్తమని తోఁచక మానదు గదా. కావున యకారమునకు జకారము వచ్చుట శషలకు సకారము వచ్చుట సంయుక్తములలో నొక హల్లు లోపింపఁగాఁ దక్కినదానికి ద్విత్వము వచ్చుట మున్నగు విషయములు ప్రాకృతాంధ్రోభయభాషాసాధారణములయి యున్నంతమాత్రమునఁ బయిని జూపిన యనేకములగు విషయములలో నవి విరుద్ధ స్వభావములను గల్గియుండుటచేతఁ దెల్గునకు సంస్కృతముతోనే లేని జన్యజనక భావ రూపసంబంధమును బ్రాకృతములోఁ గల్పించుట కేవలము నసంగత మనుటకు సందేహము లేదు.

(౨౬. వి.) పయి కారణములచేత వెనుక నుదాహరించిన తుది పక్షమె (౨౩ వి.) యనఁగా సంస్కృతశబ్దములను దఱుచుగను బ్రాకృతశబ్దములన

రుడుగను నాంధ్ర విభక్తులతో నార్యులు వాడుచుండఁగా నాంధ్రులు వానిని వాడుటలో ననేకము లపభ్రష్టములు కాఁగా వానిలోఁ గవులకు నచ్చినవి దేశ్యములవలెనె సాధువులుగ గ్రహింపఁబడి గ్రాంథికము లయ్యెనన్న పక్షమె యుక్తి యుక్తమై యున్నదని సిద్ధాంతిత మగుచున్నది. చాలనజ కీ యభిప్రాయమునె యీ క్రింది కావ్యాలంకారచూడామణి పద్యము వ్యక్తపఱుచుచున్నది.

క॥ వదలక సిద్ధాక్షరములఁ
బొదివిన వర్ణములఁ దూలిపోఁబలుకఁగ న
ర్థదమై ప్రాకృత నిభమగు
నదియే తద్భవము నాఁగ నభిమత మయ్యెన్॥ (౯ ఉల్లా. ౧౭ పద్య.)

హిందూదేశములోని మూలభాషలన్నిటియందును నిట్లే సంస్కృత శబ్దములు తత్సమరూపములుగాను తద్భవరూపములుగాను ప్రవేశించి యున్నవి. ఒక్క విశేషము మాత్ర మగపడుచున్నది. ప్రాకృతికుల దేశ్య మత్యల్పమై యుండుటచేతను ప్రాకృతములలోని విభక్తులు సైతము సంస్కృత విభక్తులపరిణామములై యుండుటచేతను నుత్తరదేశములం దార్యుల బలమధికమై తద్దేశీయులను వారిభాషలను నడంచి వేసెననియు నక్కారణమున నచట సంస్కృతభవభాషలె వెలసెననియు, నటఁగా నచటి వారును సంస్కృతమునె మాటలాడ నారంభించినఁ దున వారి మాతృభాషలలోని పదము లల్పముగాను సంస్కృత భవములధికముగాను వెలసెననియు, దోఁచుచున్నది. దక్షిణహిందూ దేశమునం దట్లుగాక దాక్షిణాత్యుల మాతృభాషలె నిలిచియున్నవనియు వానిలో నార్యుల సంబంధమునఁ బయిను గనారించినరీతిని సంస్కృత ప్రాకృత పదములు చేరినవనియు నెన్నఁదగియున్నది. కావుననె హిందూదేశములోని యుదీచ్యుల భాషలకును దాక్షిణాత్యుల భాషలకును గొంత సంబంధముండుట సమూల మగుచున్నది. అట్లె తమిళ కర్ణాటాంధ్రాది దాక్షిణాత్య భాషల కత్యంత సన్నికృష్టతచేత నధిక సంబంధముండుటయు నక్కారణముననే యవి యేక (మూలద్రావిడ) భాషా జన్యములని భాషాతత్వశాస్త్రజ్ఞులు కల్పించుచుండుటయు సంభవించుచున్నది.

తమిళాంధ్రకర్ణాటాది దాక్షిణాత్య భాషలు గగనారవిందసదృశమగు మూలద్రావిడభాషయనఁబడెడి యొక భాషనుండి యొదవెననియు, నట్లె యార్య భాషలును గ్రీకు లాటిను మున్నగు భాషలును "ఇండోయూరపియను" భాషాకుటుంబము లనియు భాషాతత్వశా. నజ లిటు. పా. పంచిక భాషలకుఁ

గుటుంబ విభాగమును జేసియున్నారు. ఈ విషయము దేశ్యభాషా వివరణ సందర్భమున విపులముగా విమర్శింపఁబడును.

(౨౨. వి.) అడిదము సూరకవి కవిసంశయవిచ్ఛేదములోఁ దద్భవప్రక్రియను జూపియుండెనని యీవఱకు వ్రాసియే యున్నాను. కాని యట్టి ప్రక్రియ హేతుప్రదర్శనపూర్వకమయి యుండలేదు. తద్భవములందుఁగల వికృతుల కెల్ల సాకల్యముగ హేతువులను జూపుట దుఃశకము కావచ్చును. మఱియుఁ గాలవిప్రకృష్టతచేత సంభావితములగునట్టి హేతువులు కొన్నియెడల సరికాక పోవచ్చును. ఏదియెట్లయినను నట్టి హేతుప్రదర్శన మభ్యాసక బుద్ధివికాస కారణమగుచు మున్ముందు నైశాల్యము నందుటకు మూలము కాఁగలదను తలంపున నట్టి హేతువులను యథాసంభవముగను, యథాశాస్త్రముగను, యథాశక్తిగను జూపయత్నించుచున్నాను. మఱియు సూరకవి చూపిన తద్భవములలోఁ గొన్ని దేశ్యములని కొందఱు విమర్శకు లభిప్రాయ పడుచున్నారు. అయినను నిసందర్భమున సూరకవి గ్రంథమె చాలవఱకు మూలముగ గ్రహింపఁబడుటచే నాతని లక్ష్యములిందును నుదాహృతములగు చున్నవి.

(౨౩. వి.) ఉచ్చారణత్వర, యస్పష్టశ్రవణము వర్ణములకుఁగల స్థాన ప్రయత్నాది సంబంధము, నుచ్చారణసౌలభ్యాపేక్ష, యాయాదేశముల లోని శీతోష్ణాది స్థితిభేదములు, జనుల ముఖయంత్రములోని యీషద్భేదములు, వారివారికిఁగల భాషాంతర సంబంధమువలనఁ గలుగు నలవాటులు, మున్నగు కారణములచేత శబ్దములు వర్ణలోపాది వికారముల నందుచుండును. పయిం కారణములచేతనే దేశ కాల పాత్రాది భేదములను బట్టి యొక్కొక్క చోట నొక్కశబ్దమె వేర్వేఱు విధములుగా మార్పుల నందుచుండును. ఉదా. ఋషి = ఇరుడి, (అరవము) రిసి (కర్ణాట), రుసి (తెల్గు).

• పయి విధములుగల మార్పులను సూత్రించుటలో దక్షిణహిందూ దేశపు వైయాకరణుల కెల్లఁ బాలవరుచి ప్రాకృత వ్యాకరణ కర్తలె మార్గదర్శకులై రనవచ్చును. పయి విషయములనె యడిదము సూరకవిగారు వై మూలములతో వివరింపఁజేసిరి. నన్నయాధర్వణులు తద్భవ ప్రకరణమును విపులముగా సూత్రించియుండమింజేసి యడిదము సూరకవిగారి కవిసంశయ విచ్ఛేదములోని వైకృత సూత్రము లీసందర్భమున మూలముగా నంగీకరింపఁ బడుచున్నవి.

గీ॥ వర్ణములనైన మాత్రలవలననైన।
వికృతి తద్భవమునకుఁ గావింపవలయు।
నదియ ప్రాకృత రీతినై యతిశయిల్లు।
... ...(కవిసంశయవిచ్ఛేదము, 3 తరం. ౧వ.)
"కొన్నిమాత్రైక వికృతులగున్మహేశ (కవిసం. 3తర. ౧౦వ.)

వ్యాఖ్య—వర్ణైత్యాది—వర్ణములనైనన్ =హల్లులవలనఁ గాని, మాత్రలవలననైనన్ = అచ్చులవలనఁ గాని, వికృతి = ప్రకృతి శబ్దాకారమున వర్ణలోప వర్ణాగమ వర్ణాదేశాది వికారములను, తద్భవములకున్ = సంస్కృత భవాంధ్ర శబ్దములకు, కావింపవలయును = కలుగఁజేయనలయును. అట్టి మార్పేదెని కలిగినపుడే యవి తద్భవము లనిపించుకొనునని భావము. అట్టి వికృతి యించుకేని జరుగనపుడు వానికిఁ దద్భవతావ్యవహారము లేదనియు నవి తత్సమములె యగుననియుఁ దాత్పర్యము.

అదియ = అట్లు వికృతిని తద్భవములకుఁ గల్గించుటయె, ప్రాకృత రీతినై = ప్రాకృత వ్యాకరణపద్ధతినై, అతిశయిల్లున్ = ఒప్పును; లేదా 'అదియు' అని పాఠాంతరము నంగీకరింపనగును. ఆ పక్షమున— అదియు = అట్టి వికృతియు, ప్రాకృతరీతినై = ఆంధ్ర దేశ్యముయొక్క రీతిగల్గినదై - అనఁగా నాంధ్ర దేశ్యములోని వర్ణముల లక్షణములు మాత్రమె గలిగియుండునదై వెలయుచుండునని భావము. కొన్ని = కొన్నితద్భవములు, మాత్రైక వికృతులగును = హల్వర్ణ వికృతి లేకున్నను హ్రస్వదీర్ఘముల మార్పు మాత్రముచేతనే తద్భవము లనిపించుకొనునని యర్థము. మూలములోని మహేశ శబ్దము కృతినాయక సంబోధనపరము.

ఉదా.—నారాచము = నారసము, ఆకాశము = ఆకసము (ఇందు హల్లులకును మాత్రలకును వ్యత్యాసము గలిగెను).

కస్తూరి = కస్తురి (ఇందు మాత్రా వ్యత్యాసమాత్రమె గలదు).

ఇట్టి వ్యత్యాసములు గల్గునపుడును గొన్ని యెడల వికృతిత్వ మంగీకరింపకుండుటయుఁ గలదు. సంస్కృత పదములలో వర్గాక్షర పరకత్వమున నున్న తత్తద్వర్గ పంచమముగా మాఱుటయు, నవసానమున మకారపు పొల్లు నున్నగా మాఱకుండుటయు సంస్కృత సంప్రదాయమై యున్నది.

అట్లయినను 'మాతంగా'ది పద మధ్యస్థలములందు సైతము తెలుగు వర్గ పంచమాదేశము రాకుండుట సమ్మతమై యున్నదని యీ క్రింది కతి ప్రాస ప్రయోగములు విశదీకరించుచున్నవి.

శా॥ సింగం బాఁకటితో గుహాంతరమునన్ జేడ్పాటుమై నుండిమా।
తంగ స్ఫూర్జితయోధ" (భార. విరా.)

"తే॥ ధరయథాపూర్వ వర్ణశబ్ద ప్రతతికి
నొలిఁగొన్నిటి కాదేశముత్వమగును
దద్భవం బజ్వి భక్త్యైకతఁ భజించుఁ
దఱచుగావీని పద్ధతు లెఱుఁగ వలయు" (కవిసం. 3 తరం. 5 ప.)

ఇందలి నూతంగి శబ్దము సిద్ధసమాస మధ్యగత మగుటచేతఁ తద్భవ మనిపించుకొనదు గదా.

"బ్రహ్మ, చిహ్నము, పూర్వాహ్ణము, జిహ్వ," మున్నగు పదములం దలి సంయోగములలోని హకారము మొదటిదే యైనను నుచ్చారణమున రెండవదిగా వినఁబడుచున్నది. ఇట్టి యుచ్చారణవికృతి గల్గినను వీనిని దత్స మములని వ్యవహరించుటయే యాంధ్ర వైయాకరణ సంప్రదాయమై యున్నది. ప్రాకృతభాషలో నిట్టి వికృతి సూత్రింపఁబడుటయు నిట్టివానిని దద్భవములనుగా నెన్నుటయుఁ బ్రసిద్ధమై యున్నది. "హ్న, హ్ణ, హ్మేషు నల మా స్థితి రూర్ధ్వమ్" (ప్రాకృత ప్రకాశము. 3 పరి. 8 సూ.) (ఆంధ్ర మున. 'హ్ల' అనుచోట 'ల్హ' అను రీతిగల యుచ్చారణము లేదు. 'కల్హా రము' అపశబ్దము. 'కహ్లారము సుశబ్దము).

'క్ష, త్స, జ్ఞ, మున్నగు సంయోగములకు విజాతీయ ధ్వనులు కల్గినను నట్టివానితో నున్న శబ్దములను దద్భవము లనుట సంప్రదాయము కాదు, ఇంక నవి తత్సమములుగానే యాంధ్ర వైయాకరణులచే నుదాహరిం పఁబడుచున్నవి.

మఱియు, రాముఁడు మొదలగు చోటులం దవయవ సంబంధిమగు 'అ' కారము స్థానమున 'ఉ' కారము నిల్చుటయు, 'రమ' మున్నగు శబ్దములలో దీర్ఘముచోట హ్రస్వమునిల్చి మాత్రావికృతి జరుగుటయు, 'అంగిరుఁడు, కర్మము, హనుమ' మున్నగుచోటులందు సంస్కృతశబ్దావయవ వర్ణములు లోపించుటయు, 'జగిత్తు' మున్నగుచోట్ల ద్విత్వోత్వములు వచ్చుటయు మున్నగు మార్పు లనేకములు కల్గుచున్నను నవి యెల్ల నాంధ్ర విభక్తి నిమిత్త కములనియు, నట్లు శబ్దాంతమునఁ గల్గిన విభక్తిసంబంధములగు మార్పులవలన వాని తత్సమత్వమునకు భంగము లేదనియు నవి తద్భవము లనిపించుకొనవనియు నాంధ్ర వైయాకరణులెల్ల సాధారణముగాఁ దలంచి యున్నారు. అడిదము సూరకవి సైత మట్టివానినెల్లఁ దత్సమములుగానె యంగీకరించి యట్టి మార్పు లను సి వికృతి సందర్భమున సూత్రించి యుండలేదు. కాని, యట్టి మార్పుల వంటివే యనఁదగు నీక్రిందమార్పులు మాత్రము కల్గినపుడు తద్భవత్వము నంగీకరించుచు నీక్రింది రీతి నుదాహరించి యున్నాఁడు.

వ్యాఖ్య:—ధరేత్యాది—సంస్కృతశబ్దావయవాక్షరములు యథాపూ

ర్వముగనె నిల్చియున్నను గొన్ని యెడల నేకత్వమును నాచ్ఛికము, నజ్వ్యభక్తియందలి 'ఉ' కారము విభక్తికాదేశము వచ్చుటయు నద్దానితో సంధించిన శబ్దము తద్భవ మనుటయుఁ గలదని యర్థము. ఉదా.— పర్ణిరము + ఉ = పర్ణిర + ఉ = పర్ణిరు. ఇట్లు — రూపు (రూపము) కళంకు (కళంకము) మీను (మీనము) నాదు (నాదము) వాను (వానము) మొ. ఇట్టివెల్ల సూత్రము వేఱుమార్గమున సాధింపఁబడును. (చూడు. ౭౦ వి) ఇవి తద్భవములనుటలో విప్రతిపత్తి లేదు. కాని, సూరకవి, వైకృతశబ్దముల నుదాహరించుటయేగాక యీ సూత్రపు సందర్భమున "వృద్ధు (వృద్ధుఁడు) మూర్ఖు (మూర్ఖుఁడు) దుష్టు (దుష్టుఁడు) ధూర్తు (ధూర్తుఁడు) మూకు (మూకుఁడు) వగ్గు (వగ్గము=వగ్గు)" అనువానిని సైత ముదాహరించెను. ఇట్లు సంధర్భాంతరమున 'పయసు, తపసు, మనసు' అనువానిని సైత ముదాహరించెను. పై వానిలో వృద్ధ మున్నగునవెల్ల శబ్దరత్నాకర కోశమునఁ దత్సమములుగాఁ జూపఁబడెను. "దుష్టు" నుగూర్చి రత్నాకరమున లేదుగాని "దుష్టుకివెరుపు" అను వాక్యమే గలదు. లక్ష్మీనారాయణీయమను నాచ్ఛిక కోశమున "వగ్గు, పయసువాఁడు, మనసు" అనునవి మాత్ర మాచ్ఛికములుగాఁ జూపఁబడెను. ఆంధ్రభాషార్ణవకోశ మందుఁగూడ మూలముగాఁ జూపఁబడెను.

కాని, యీ శబ్దములు తద్భవము లనుటకుఁ బ్రమాణము లేదు. తద్భవ మచ్చాంధ్రముగఁ బరిగణింపఁబడెడిదగుటచేసి యాంధ్ర వాఙ్మయమునఁ గల యచ్చాంధ్ర కావ్యములలోఁ బ్రయుక్తములగు సంస్కృత సంబంధి శబ్దములనె తద్భవములనుగా నంగీకరించుట సుప్రమాణమై యుండుననిశబ్దరత్నాకర, వైకృతదీపికా, ప్రౌఢవ్యాకరణముల కర్తయగు బహుజనపల్లి సీతారామాచార్యులుగారు తెలుపుచియున్నట్లు వారి గ్రంథముల సందర్భమును బట్టి విశదమగుచున్నది. బాలవ్యాకరణ కర్తగారును వీనిని దత్సమములుగనె యెంచియున్నారు. ఇంతయేల! చింతామణి కర్తయును దద్వ్యాఖ్యాతలకును నిట్టి యభిప్రాయమె గలదని వారి తత్సమశబ్దరూపసాధనప్రక్రియవలన విశదమగుచున్నది. అచ్చతెనుఁగు కావ్యములలో నెచ్చటను వీని నెవ్వరును బ్రయోగించియుండలేదు. మఱియు 'రాముఁడు' మున్నగువానియందువలెనె 'వృద్ధుఁడు' మున్నగువానియందును 'ఉత్వము రాఁగా, బాహుళికముగా డ్వాదివిభక్తి లోపము కలిగినంత మాత్రమున వానిని వైకృతములనుట యుక్తము కాదు గదా. అట్లు 'వయస్సు, మనస్సు, తపస్సు' అనువాని ద్విత్వరూపములు తత్సమములని యంగీకరించుచు వాని ద్విత్వములో నొకహల్లు లోపించినంతమాత్రమున వానిని సైతము తద్భవము

“ చజలు గావవి రెండు చేజేలగు … … ” (కవిసంశయ. 3 తరం. ౧ వ.)

లనుట యుక్తము కాదు గదా. అట్టియెడ ‘ వాకు ’ (వాక్కు) మున్నగునవి కూడ దద్భవములై యనవలసివచ్చును గదా !

వ్యాఖ్య—చజేత్యాది. తాలవ్య చజలు దంత్యములగు నపు డాశబ్దములు తద్భవములగునని యర్థము.

సూరకవి “ రాజన్ = రాజు ” అని యిట్లు రాజశబ్దమున కుత్వము వచ్చుటచే నది తద్భవమైనట్లుదాహరించెను. ఉత్వము వచ్చిన రాజుశబ్దము తత్సమముగనె చింతామణికర్తచే నాదరింపఁబడియున్నది. అయ్యది తత్సమమని యంగీకరింపనపుడు “ ధర్మరాజు ” మున్నగునవి యపశబ్దములైనఁ గావలసి వచ్చును. లేదా యట్టి సమాసములెల్ల ననింద్య గ్రామ్యములగు తద్భవములని యైన నసంగతముగాఁ జెప్పవలసివచ్చును. కాఁగా ‘ రాజు ’ అనునది తత్సమమనక తీరదు. కాని యందలి జకారమును తాలవ్యముగాఁ బలుకక దంత్యముగాఁ బలుకునపుడు మాత్రము దానిఁ బట్టి “ చజేత్యాది ” సూత్రము వొప్పనఁ దద్భవమని చెప్పక తీరదు ‘ధర్మరాజు’ మున్నగు చోటులందుఁ దాలవ్యముగాఁ బలుకవలయును. ఇట్లే మంచాది శబ్దముల విషయమును నెన్నవలయును. కాఁగా ‘మంచము’ అను తాలవ్య చకార విశిష్టరూపము తత్సమమనియు “మంచము’ అను దంత్య చకార విశిష్టరూపము తద్భవమనియు నెన్నవలయునని గ్రహింపవలెను.

అహోబలపతి యిట్లంగీకరింపక తాలవ్యచకారమునకు దంత్యతకలిగి నంతమాత్రమునఁ దానికి వైకృతిత్వము నంగీకరింపరాదని చర్చించి యున్నాఁడు. (అహో. పం. ౧౨౭ పుట). అచ్చతెలుఁగు కావ్యము లందెల్లఁ బ్రయుక్తమైయున్న “ వలరాజు ” మున్నగు శబ్దముల గతియేమగు నని యీ యహోబలపండితుఁ డూహించెనో తెలియకున్నది. అచ్చతెలుఁగు కావ్యముల ప్రయోగములేగాక భారతాది గ్రంథములలోని “ వలరాజు ” మున్నగు ప్రయోగములందలి సమాసములును ‘రాజు’ అన్నది తత్సమమైనపుడు సాధువులు కానేరవుగదా. కాఁగా నప్పకవి ‘రాజు’ శబ్దము లోని ‘జ’ కారమును దంత్యముగాఁ గేవలాంధ్రులు పలుకుట సరికాదని చెప్పుటగాని, యహోబలపతి తాలవ్య చజలు దంత్యములగునపుడు వానికి వికృతిత్వము నంగీకరింపరాదనుటగాని సరికాదనుటకు సందేహము లేదు.

పయి సందర్భమునుబట్టి తాలవ్యచజలు దంత్యములుగ మాఱినంత మాత్రమునఁ దద్భవత్వమును గల్పించుట యాంధ్రమహాకవి సమ్మతమై యున్నదని గ్రహింపవలయును. ఆకారమునందు మార్పేమియు లేకున్నను

నర్థము నందించుక మార్పు కలిగినను తద్భవత్వమును గల్పింపనగునని యథర్వణాచార్యుఁడు చెప్పి నట్లీవఱకు వ్రాసియే యున్నాను. (వి. ౭౮)

ఉదా. (తత్సమము) కన్య = అవివాహిత. (తద్భవము) కన్య = లేఁతది – (తత్స.) గారవము = (తద్భ.) గారవము = ప్రేమము. మొ.

అర్థము మాఱుటలో సైతము మఱుఁగుల మార్పుకలుగు నప్పటివలెనె కొంత యుక్తియుండును. కాఁగాఁ బ్రకృతివికృతుల యర్థములు రెండిటికిని నే దేని సంబంధము వెలయుచుండును. ఉదా. గౌరవము=గారవము; నిజము = నిజేము మొ.

'అనుమానము, సంగతి, నైఖరి' మున్నగు శబ్దముల కర్థమునందు మార్పుకల్గినను వానిని తద్భవములని వాడెడి సంప్రదాయము లేదు. అట్టివి కవిప్రయోగములలో నిక్కపుకీర్తిని సిద్ధసమాసమధ్యగతములై యుండుట చేత వానిని తద్భవము లనుటకు వలనుపడదు. కావున నట్టియెడల వర్ణాదేశాదులచేత నాకారముల మార్పుగల్గినపుడు మాత్రమె తద్భవత్వము నంగీకరింపవలెనని (౭౮. విష.) గ్రహింపవలెను. 'కన్య' అనుదాని పరిణామ పద్ధతి వేఱు. [(తత్స.) కన్య = (తద్భ) కన్నియ = కన్య. (ముత్తియము = ముత్యము).] కావున విరోధము లేదు.

మ॥ అరిగాఁ బంచను మేనకించి కనలా లన్వేళ హిందోళవైఖరి సూపక్ ...
(వసు. ౧ ఆ. ౧౩౦ ప.).

(౭౯. వి.)——అవ్యక్కృతి.

అవర్ణము నిర్యాతా సంబంధము క 'ఒ' వర్ణముగా మాఱుటగలదు. ఉ-ఫల్గుః=పొల్లు; అర్పణము=ఒప్పనము; ఆళి= ఓలి మొ.

తాలవ్య హల్లు మీఁది 'అ' వర్ణము "ఎ" వర్ణముగమాఱుట గలదు. ప్రకృతిలోని హల్లు తాలవ్యమును, దానిమీఁది యచ్చు కంఠ్యమును నగుటచేతఁ గంఠ్యము తాలవ్యముగు 'ఎ' వర్ణము వచ్చుట సహజమేగదా. ఉదా.—శపియించు= సెపియించు; శయ్య=సెజ్జ; శ్రవము=చెవి ; చంద్రము= చెందిరము, శల్యుఁడు=సెల్లుఁడు. దర్శనము = దరిసెనము. వ్యవహారము = బేహారము. భాగ్యము=బాగెము. వ్యథ-వెత, త్యాగము=తేగము. మత్స్యము= మచ్చెము. విద్య=విద్దె. మొ. వ్యవహారాది శబ్దములలోని పరిణామ విశేషములు, '౯౮' విషయము చేత సాధ్యములగును. న్యాయము = నాయము మున్నగు నలంతి తావులందు '౯౮' సూత్రమును బ్రకృత సూత్రమును వర్తింపకుండుటయుఁగలదు. 'శయ్య' అనుదానికి 'సెజ్జ' అనియెగాక 'సజ్జ' అనియు వికృతి గలదని కూచిమంచి తిమ్మకవి యుదాహరించెను.

ఆ॥ వె. "శయ్య యనెడిచోట సజ్జ సెజ్జ"
(సర్వలక్షణ సారసంగ్రహము ౧ ఆ. ౭౭ ప.)
సీ॥ "ఉండు నేవీట మార్కండేయమునిరాజు,
సజ్జలింగ మనంగశాసనుండు" (కాశీ. సర్వ. ౧ ఆ. ౫౨)

ఈ శ్రీనాథ ప్రయోగము నందలి "సజ్జ" శబ్దము వికృతియేకాదు. 'సజ్జ' అను తత్సమ పదమె గలదు.

"సజ్జుఁడు = సం-విశే. (అ-ఆ-అ) (1) కవచము తొడిగినవాఁడు (2) అలంకరింపఁబడినవాఁడు" (శబ్దరత్నాకరము)

పయిఁ జెప్పిన విమర్శకవి సజ్జశబ్దభవమగు వేఱొక ప్రయోగమును సైతము ప్రామాదికముగఁ జూపెను.

చ॥ తెఱఁగు లొసంగె యోపలను దంతపు బావడ లర్చనాగృహం।
బులు గుడసిరుమేడలును భోజనశాలలు కెంపుటోడుబి
శ్రములు చికిలి సూరెల శిలాతలముల్ భువనేశ్వరంబులు
జ్వలదల యంత్రధామములు సజ్జలుచాటి ధరానతీర్ణనై॥
(సర్వల. ౧. ఆ. ౫౧ వసుచ)

ఇందలి సజ్జశబ్దము దేవగృహ వాచకమైయున్నది. శయ్యాపరమగు సజ్జాశబ్దమునకు ప్రసక్తియే లేదను తక్కిన పద్యసందర్భమువల్ల విశదమగుచున్నది కదా.

"సజ్జ. యు. దే. వి బుట్ట. .. ...నై ... దేవగృహము. ఉప్పరిగెల్ సజ్జలు చప్పరాలు చవికెల్ పైఁడిలేదెక్క ... ...(రామా. ౬ ఆ. శబ్దర.)

పై కారణము చేతనె యీ 'సజ్జ' శబ్దభవమని వైకృత దీపికలో వ్రాయఁబడెను. ఇట్లగుటచే 'అలంకృత గృహము' లేదా 'ఆయిత గృహము' అని యర్థము. దేవగృహము కట్టిన పిదపఁగదా గృహమాయితమయ్యె ననఁదగును.

III. ఇవర్ణము తాలవ్యతా సంబంధమున 'ఎ' వర్ణముగ మాఱుటకలదు. ఉదా—శిఖ = సిగ. సభము = నెపము. విషమము = బేసి - మొ-

IV. ఉవర్ణ మోష్ఠ్యతా సంబంధమున 'ఒ' వర్ణముగ మాఱుటగలదు. ఓష్ఠ్య హల్లు మీఁద నీమార్పు చాలవఱకు నియతముగ నగును. ఉదా. పూగము = పోక. వకుళము = పొగడ. కుమారుఁడు = కొమారుఁడు - కుంతి = గొంతి, స్థూలము = తోరము.

४०॥ ఋత్వమునకు నిత్వమ్మును నెత్వముసిద్ధించు ... (కవిసం. 3తరం. ౮వ.)
రిత్వమగును ఋత్వంబు (కవిసం. 3 తరం. ౧౦ వ.)
నుడితొలంగు ... (కవిసం. 3 తరం. ౨ వ.)

వ్యా:—ఋత్వమునకు ఇత్యాది—అర్థముస్పష్టము. నుడితొలంగు ననుటచేత 'ఱ' కారమునిల్చునని తాత్పర్యము (తెలుగు వ్రాతలో నుడి నిచ్చునపుడు తలకట్టును సైతము వ్రాయుట సంప్రదాయము గదా).

V. ఋవర్ణము, 'అ, ఇ, ఉ, ఎ, రి - రు' అనువానిలో నొకదాని రూపము నొందును. ఋ స్వరూపము తద్భవత్వమున నిలువదని యెన్నునది ఉదా:—

౧. అ - మృత్తిక = మట్టియ, తృతీయ = తదియ, మృత్స్న = మన్ను, వృద్ధి = వడ్డి.

౨. ఇ—శృంగారము = సింగారము, కృశము = కసుగు, మృత్యువు = మిత్తి, గృహము = గీము.

3. ఉ—పృథివి = పుడమి.

४. ఎ—హృది = ఎద. వృద్ధులు = పెద్దలు. నృత్యము = నెత్తము. గృహస్థుడు = గేస్తుడు.

౫. రి—ఋక్షము = రెక్క.

౬. రు—ఋషి = రుసి.

౧—'ఋ' అను దానికి 'అర్' అనుదాని వంటి యుచ్చారణము ప్రాచీన కాలమున సంస్కృత శబ్దములలో నుండెడిది. నేటికిని వేదమున నిట్టియుచ్చారణము ప్రసిద్ధమైయున్నది. కావుననె సంస్కృత సంధులలో ఋకారమునకు 'అర్' వచ్చును. (కృష్ణ+ఋద్ధి = కృష్ణర్ధి). వేదముల స్వరపారాయణమున 'ఋ, ౠ' అనువాని నాంధ్రబాలురు సైతము 'అరు, అరూ' అనుకీతిని బలుకుచుండుట సంప్రదాయమై యున్నది గదా. అందలి శేషము పరస్థహల్ సంయోగమున లోపించుట సహజమగుటచేత నట్లులోపింపఁగాఁ బరిశిష్టమగు 'అ' వర్ణము నిలుచుట సహజమగుచున్నది. అట్టి ఋవర్ణములఘువుగనె యుచ్చారణములో నలవాటుగ నుండుటచేత 'తదియ' మున్నగు చోట్లఁ బరహల్లునకు ద్విత్వము నొదవింపదయ్యెనని గ్రహింప నగును. ఇట్టి వికృతి ప్రాకృతమునందును గలదు. 'ఋతోఽత్' (ప్రాకృత ప్రకాశము ౧ పరి. ౨౭ సూ.).

౫. ఋవర్ణమును గొందఱు ‘రి’ యని పలుకుటయు నుండెడిది. అట్లు పలుకుటలోఁబదాది హల్లు రేఫసంయుక్తమువలె నేర్పడును. అపుడు పదాది సంయోగములోని రేఫము లోపించుట సహజమగుటచేత నదిపోఁగా నాహల్లుపై ‘ఇ’ కారమునిల్చుట సంభవించును. కావుననె హల్లుపై నిల్చిన ఋవర్ణము ‘ఇ’ వర్ణముగా మాఱుటయుఁ బదాదిని గేవలముగ నున్న ‘ఋ’ వర్ణము ‘రి’ అనునదిగా మాఱుటయు సంభవించుచున్నది. అట్టి ‘ఇ’ వర్ణము ‘ఎ’ కారమగుటయు విరుద్ధముకాదు గదా(111సూ.).

సంస్కృత భాషలోను నీజాతి వికృతిగలదు. (కృ) క్రియతే
(భృ) భ్రియతే. మొ.

ప్రాకృతమునందును బహుశ ఈ మార్పులుగలవు. “ఇత్కృపాదౌ” (షడ్భాషాచంద్రిక. ౮౭ పుట) కృపాది శబ్దములలోని పదాదిగత ఋకారమికారమగును. కృపా = కివా; ‘ఋణర్తి’ (ప్రాకృత ప్రకాశము. ౧పరి. ౩౦సూ.) వర్ణాంతరముతోఁ గూడని పదాది ఋ వర్ణము ‘రి’ అగును. ఋణమ్ = రిణం. మొ.

కర్ణాటకము నందును నిట్టివికృతి గలదు. ‘ఇవృతః’ (కర్ణాటక శబ్దానుశాసనము. ౨పా. ౧౫౮ సూ.) తృణ = తిణ. కృష్ణ = కిష్ణ. ‘రిఋత్తరస్య’ (కర్ణాటక శబ్దానుశాసనము. ౨ పా. ౧౫౯ సూ.) పదాది ఋకారము ‘రి’ అగును. ఋషి = రిసి. ఋణ = రిణ.

౬. [illegible] ‘ఋ’ వర్ణము ‘రు’ అనుదానివంటి యుచ్చారణముతోఁ బలుకఁబడసాగెను నేఁటికాంధ్రు లట్లేపలుకుచున్నారు. కాఁగా నట్టి యుచ్చారణమున దానితోఁగూడిన హల్లు రేఫసంయుక్తము వంటి దగును. అందలి రేఫము సహజముగ లోపింపఁగా ‘ఉ’ వర్ణము ఋకారస్థానమున నిల్చుట సంభవించుచున్నది. పదాదినుండెడి కేవల ‘ఋ’ వర్ణము ‘రు’ స్వరూపము తోనె నిల్చును.

ప్రాకృతమునందును నిట్టివి కృతిగలదు. ‘ఋతుగ’ (౮౭ పుట-షడ్భాషా చంద్రిక) ఋ తు ప్రభృతి శబ్దములలోని ఋవర్ణము ‘ఉ’ వర్ణముగా మాఱును. పృథివీ = పుహవీ. మొ.

అరవమునందును నిట్టివికృతిగలదు-‘ఋ వర్ణము రు అగును.’ (నన్నూలు ఎఴుత్తు అధికారము, పదవియల్ ౨౦ సూ.) ఋషి = ఇరుడి. ఇందుఁ దమిళ సంప్రదాయము చొప్పున షకారస్థానమున డకారమునిల్చెను. రేఫమునకు ముందు ‘ఇ’ వర్ణమాగమ మయ్యెను.

‘వట్రులు విరమణ మొందు శౌరి ఋషులకు శశ్వత్ ...’(అముద్రితముగు ఛందోదర్పణము) అనియిట్లు ఋవర్ణమునకు ‘రు’ వర్ణముతో యతిచెప్పఁ

కం. ... ఓత్వ మెసయును నుత్వం । బౌత్వమునకు నోత్వంబగు। నైత్వం
బేత్వమగు సు.నుశిరాసనముఖనా. (కవిసం. ౩ తరం. ౮ ప.)
సీ. ఐ ఔల కయి యవులగును .. (కవిసం. ౩ తరం. ౧ ప.).

బడెను. కవిప్రయోగములు దొరకకుండుటచే నది సరికాదని ముద్రణములలో దిద్దివేసిరి.

వ్యాఖ్య—ఓత్వమిత్యాది "ఓ = ఉ. ఔ = ఓ. ఐ = ఏ, అయి. ఔ = అవు" అనియును-తుల్యన్యాయమున జరుగు మఱికొన్ని వికృతులకును వీనికిని నుదాహృతు లీక్రింద వివరింపబడును

VI. ఏవర్ణము 'ఇ' వర్ణముగా మారును. ఉ. సందేహము=సందియము.

VII. 'ఐ' అనుదాని 'ఏ' 'అయి' లగును—'ఏ, ఐ' లను వర్ణములు కంఠ్యములును, దాలవ్యములును నై యున్నవి. ఐకారము చ్చారణమునందు 'అఇ' అనుకలిగి వినబడుట ప్రసిద్ధము. అట్టివి సంహితలో యకారము చేరగా 'అయి' అనురూప మేర్పడుట సహజమేగదా. ఉదా:- వైరము = వేరము. వైద్యుడు = వెజ్జు. వైశాఖము = వేసగి. పై = పయి. కైవర్తుడు = కయివర్తుడు. కై[illegible] = కయి[illegible]. దైవము = (దయివము=) దయ్యము. ఇట్టి వికృతి ప్రాకృతమునందును గలదు. (చూ. క్రింద)

"ఐతఏత్" (౧ పరి. ౩౫ సూ.) అనుసూత్రముచే 'ఐ' కారమేకారమగుట నిత్యముగాగును. చైత్యం = చేచ్చం "ఇదేత్యాదిష్వఇ" (౧ పరి. ౨౮ సూ.) దైత్యాది శబ్దములలోని ఐకారము 'అఇ' అనురూపమునందును - దైత్యః= దఇచ్చో. మొ.

VIII. ఓకారము 'అ, ఉ' అనురూపముల నందుట గలదు. ఉదా. సంతోషము = సంతసము. మౌక్తికము = ముత్తియము. ఓకారము కంఠ్యము నోష్ఠ్యమును. అకారము కంఠ్యము. ఉకార మోష్ఠ్యము.

IX. ఔకారము 'అ, ఓ, అవు' అనురూపములనందుట కలదు. ఔకారము కంఠ్యము నోష్ఠ్యమును. అకారము కంఠ్యము. ఓకార మోష్ఠ్యము కంఠ్యమును. ఔకారము చ్చారణమున 'అఉ' అను నాకారముతో నుండుట ప్రసిద్ధము. అట్టిసంహితె నడుమ వకారము నిలువగా 'అవు' అనురూప మేర్పడుచున్నది. అచ్చులసంహితలో వకారము నిల్చుట కన్నడము నందును దమిళము నందును గలదు. ఉ + అన్ = ఉవన్ = వాడు. (తమిళ) పర + అరశు = పరవరశు = ఇతరరాజు, (తమిళ) మను + ఇన = మనువిన (కన్నడము). తిరు + ఆరాధనము = 'తిరువారాధనము' అని పాండురంగ మాహా

త్మ్యమునందలి ప్రయోగమును బట్టి తెనుఁగులోను నట్టి వకారాగమ మరుదుగ ప్రవేశించినదగును. వ్యావహారిక కాంధ్రములో 'ఫూఁడు' మున్నగు వాడుకలు ప్రసిద్ధములై యున్నవి. ఉదా. క్రౌంచము = కొంచెము, ప్రౌఢ = ప్రోడ. ద్రౌపది = ద్రోపది. గౌరవము = గారవము, యౌవనము = జెవ్వనము (జవ్వ + వనము).

ప్రాకృతము నందును నిట్టివికృతిగలదు. 'ఔతఓత్' (ప్రాకృత ప్రకాశము ౧ ప. ౪౧.సూ.) ఔకారమున కోకారాదేశము నిత్యముగా నగును. కౌముదీ = కోముఈ ; "పౌరాదిష్వఉః" (ప్రాకృ. ప్ర. ౧ ప. ౪౨ సూ.) పౌరాది శబ్దములలోని ఔకారమునకు 'అఉ' అను నాదేశమగును. పౌరః = పఉరో. 'ఆచగౌరవే'(ప్రా. ప్ర. ౧ప. ౪౩). గౌరవమ్ = గారవం - గఉరవం. మొ.

X. 'ఐ ; ఔ' లును 'అయి, అవు' లును సమానముగఁ బరస్పరమును మార్పనగును. ఇట్టిమార్పువాని యుచ్చారణస్థితిని బట్టియే కలుగుచున్నదనుట స్పష్టము, కావుననే యాంధ్రశబ్ద చింతామణికర్త 'వాయిరవ్వౌక్రతమా' యని యుభయవిధముగను వ్యాఖ్య చేయుటకు వీలుగ సూత్రించి యుండెను. ఉదా - అయి = ఐ— సహితము = సయితము = సైతము. సహించు = సయించు = సైంచు = సైచు. కవిత = కయిత = కైత. ఐకి 'అయి' వచ్చుటకు—కైకయి = కైక = కయిక, ప్రాకృతము నందును "అయివ, (షడ్భా. ౧౦౮ పుట) అయిసిహా = ఐ (అఇ?) ఏసహా" అని యిట్టిపరిణామమును గలదు.

అవుకి 'ఔ' వచ్చుటకు—అవుగు = అవు=ఔ . రాహుత్తుఁడు = రఉతు= రవుతు = రౌతు. చతుః = చఉ = చవు = చౌ. చతుర్థి = చ + ఉతి = చవుతి = చౌతి. ఔకి, అవువచ్చుటకు - యౌవనము=జేవు + వనము = జేవ్వనము. మొ. (దవ్వు=దవు=దౌ, ఆంధ్ర)

XI-౧. ద్విత్వము పరమగునపుడు ముందటి దీర్ఘము నిత్యముగా హ్రస్వమగును. ఉ. ఆశ్చర్యం = అచ్చెరువు. ఆర్య = అయ్య. లాక్ష = లక్క.

XI-౨. హల్సంయోగమునకును బూర్ణబిందువునకును ముందటి దీర్ఘము కొన్నియెడల మాత్రము హ్రస్వమగును. ఉ. కార్యము = కర్జము. కాంస్యము = కంచు. ఆందోళము = అందలము. ఆమ్రాతకము = (అంబ్రాతకము) అంబాళము. హ్రస్వమురామికి:—గృహస్థుఁడు = గేస్తుఁడు. పాత్రము = పాత్రలు. ప్రాథమిక = పాడ్యమి. జ్యోతిషము = జోస్యము.

XI-౩. పూర్ణముకొప్పుడు ఖండమగుటయుఁ గలదు. అపుడు ముందటి దీర్ఘము హ్రస్వముకాదు. ఇట్టి వికృతులు కేవలము నుచ్చారణ

గీ. హ్రస్వవర్ణంబులగును దీర్ఘాక్షరములు (కవిసం. 3 తరం. 3 స.)

సౌలభ్యాపేక్షచేతనే సంభవించును ఉ. కాండము = కొండ. యంత్రము = ఏంతెను.

XI-a. ప్రాకృతములోను ద్విత్వపరకదీర్ఘము నియతముగా హ్రస్వము కావలెనని "దీర్ఘస్య హ్రస్వతా నిత్యా, సంయుక్తోత్తరతాయదా" (ప్రాకృతమంజరి. ౨ పరి. ౧ సూ.) యను వృత్తికారవచనము చెప్పుచున్నను నట్టియెడల దీర్ఘము నిల్చుటయే బహుళముగా నగపడుచున్నది. హ్రస్వము వచ్చుట యరుదయియున్నది. ఉ. ఏకమ్ = ఏక్కం. ఏతావత్ = ఏత్తిఅం. ఏతస్మాత్ = ఏత్తో. ఏతస్మిన్ = ఏత్థహ. ఏవ = ఏవ్వ. కుట్టిమమ్ = కోట్టిమం. గృహీతుమ్ = ఘేత్తుం. గృహీతవ్యమ్ = ఘేత్తవ్వం. యోగ్యః = జోగ్గో. నవమల్లికా = ణోమాల్లిఆ. నవతి = ణొల్లఇ. దైవమ్ = దేవ్వం. ప్రేమ = పేమ్మం. విదిత్వా = వేత్తూణ. శయ్యా = సేజ్జా. సేవా = సేవ్వా. స్తోత్రమ్ = సోత్తం. సౌమ్యః = సోమ్మో. భవిష్యామి = హోస్సామి. యౌవనమ్ = జోవ్వణం. తైలమ్ = తెల్లం. హ్రస్వమునకు క్వాచిత్కోదాహరణము, రాజ్యమ్ = రజ్జం. ప్రాకృత ప్రకాశములో సంయోగము పరమగునపుడు ముందున్న యచ్చు లోపించునన్న నియమే యీసూత్రమున నుండుటను గలవనియు దీర్ఘము హ్రస్వమగునన్న నియమము లేదనియు వ్రాయబడియున్నది.

" (సంయోగే పరేసర్వత్ర పూర్వస్యాచో లోపః (హ్రస్వశ్చ). యథా - నాస్తి = ణత్థి. సంక్రాంతిః = సంకంతీ. సిమ్హాంతిః = ణిసంకంతో. ఆర్తః = అత్తో.) ఏతత్ శ్లోకస్య శాంతక్తతి. శాణోనవార్వతిసః " (ప్రాకృత ప్ర. - ౨ పరి. ౧ సూ.). కాఁగానట్టి హ్రస్వము సూత్రస్థ బహుళ శబ్దము చేతనే సంపాదింపఁదగినదని యభిప్రాయమెన్న నగును. " జఉణ (డం = (యమునాతటః) ... ... బహుళగ్రహణాత్ నాఇత్యత్ర హ్రస్వత్వమ్ ..." (ప్రా. ప్రకా. ౨ పరి. ౧ సూ.). ఇట్లు సంయోగ పూర్వస్థలములలో హ్రస్వము రాకుండుట ప్రచురమైయుండుటయు సంయోగపూర్వకత్వము లేనపుడును హ్రస్వము వచ్చుచుండుటయు సరియఁగా నయ్యది తెనుఁగులోని నియమమువంటిది కాదనివిశదమగుచున్నది.

XII. వ్యాఖ్య:—హ్రస్వేత్యాది - కొన్నియెడల దీర్ఘము హ్రస్వమగును. ఈవిషయమును నిట్లుగ నెన్ననగును. ఏకాధిక గుర్వక్షరములు వరుసగ నొకపదములోనున్నపు డుచ్చారణసౌలభ్యమునకయి వానిలో నొక గుర్వక్షరమగు దీర్ఘము హ్రస్వమగును. ఉదా. కస్తూరి = కస్తురి. వాహ్యాళి = వయాళి, అమావాస్య = అమవస. నారాచము = నారసము. ఆకాశము =

౧. శ్లో. క్వచిచ్ఛబ్దభేదేను । భవేత్పర్యస్తలింగతా (వికృతివివేకము)

౨. సీ. అ, ఇ, ఉలేకారంబు లాదేశములు మువు । లాగమంబులుప్రథమైక వచన । మునకు ..(కవిసం 3 తరం - ౪ పద్య)

3. గీ. చెంను డుముపు లొక్క కొన్ని పదంబుల కరగభూమ-(కవిసం 3 తరం 3 ప)

౪. గీ. తద్భవముదేవమనుజశబ్దంబులైన । నుడుగు నొక్కొక్కచోట డుమాగమంబు. (కవిసం 3 తరం ౪ ప)

ఆకాసము. ఆధారము = ఆదరువు. కుమారస్వామి = కొమరసామి. మాలాకారి = మాలకరి. స్వర్ణకారి = సొన్నారి, సొన్నరి. సంతోషము = సంతసము. ఏకాంతము = ఏకతము. పరీక్షించు = పరికించు. మొ.

XIII. దీర్ఘము తరువాతి హల్లు ద్విరుక్తమగుటయు నట్టియెడల నాదీర్ఘమునకు హ్రస్వము వచ్చుటయుఁగలదు. ఉదా. నీవారము = నివ్వరి. మానవ = మన్నన. ఇట్టివానిలోని ద్విత్వము కొన్నియెడలఁ గాలక్రమమున నుచ్చారణమునందుఁ దేలుచు లోపించుటయు గలదు-ఉ, నివరి. ఇట్లెవెనుక నుదాహరించిన రీతిని గొన్ని యెడల దీర్ఘమునకు తేలి హ్రస్వమగును. (చూ-XII.) ఉ. రాహుత్తుఁడు = రౌతు.

ఈ సంయుక్తాక్షరమును బట్టి తెనుఁగులోని హ్రస్వద్విత్వములు సన్నియోగశిష్టములని చెప్పవచ్చును - ఇట్టినియత సంబంధము ప్రాకృతమునఁ లేదు. ఉ. సేవా = సేవ్వా. సువర్ణమ్ = సొవ్వణం - నీలమ్ = ణేల్లం. మొ. (XIa చూ.)

(౹౦.) వ్యాఖ్య. ౧ క్వచిదిత్యాది - ప్రకృతి లింగములు వికృతిలో మారుట యుఁగలదు. ఉదా - చీరము = చీర; కపిలము = కవిల. తాతుఁడు = తాత. మొ.

౨. అ, ఇ, ఉ, ఎ. లనునవి స్త్రీప్రత్యయములై శబ్దములతుదిని నిల్చును. ఉదా. ముస్త = ముస్తె; శ్రవము = చెవి. మొ.

3. వికృతుల తుదిని 'డు, వు, ము' అనునవి నిల్చుటయుఁ గలదు. ఉదా. ఈర్ష్య = ఈసుము. మొ.

౪. మహద్వాచకములకును 'డు' రాకపోవచ్చును. ఉదా - భటుఁడు = బంటు. మొ.

తెనుఁగుభాషలోఁ బదము తుదిని 'అ, ఇ, ఉ, ఎ' అనునవి నిల్చుటయు వానిని స్త్రీసమములని వాడుటయుఁ గలదు. "వికృతౌ సర్వేశబ్దాః, క్లీబసమాః స్త్రీసమాశ్చ నాన్యేస్యుః॥ క్లీబసమా అమహద్వత్ , స్త్రీవత్ స్యుః స్త్రీ

సమాః" అనియిట్లుచింతామణి కర్తచెప్పియున్నాఁడు. పైనివ్రాసిన 'అ' మున్నగునవి కొన్నిశబ్దములకుఁ గేవలము స్త్రీసమత్వవివక్షలో స్త్రీప్రత్యయ ములగుచు శబ్దాంతమైన నిల్చుచున్నవి. ప్రత్యయస్వరసంధి నిత్యముగాన నట్టిస్త్రీ ప్రత్యయములు ప్రకృతుల తుదనినిల్చుచున్నవి. ఉ. నిశ్శ్రేణి = నిచ్చెన. అర్ఘము = అగ్గువ. త్యాగము = తెగువ. హింగువు = ఇంగువ. తాతుఁడు = తాత. కాకము = కాకి. కుద్దాలము = గుద్దలి. నీవారము = నివ్వరి. చంపకము = సంపఁగి. మానుషుఁడు = మానిసి. శ్రవము = చెవి. సంధి = సందు. భటుఁడు = బంటు. వీణ = వీణె. ముస్త = ముస్తె. పట్టము = పట్టె. త్రికము = తీఁగె. కాష్ఠము = కట్టె. ('కమ్రుని' శబ్ద మచ్చ తెనుఁగు కావ్యములలో నగపడమింజేసి యిది తత్సమముగనె సాధింపఁబడెను). ఇట్టి స్త్రీసమములకుఁ బారిభాషికలింగమునఁబడిన సంస్కృతభాషాప్రసిద్ధలిం గము గలదనియు దానిప్రకృతి పుంవ్యక్తి తాత బంటు నిచ్చెన మున్నగు నాచ్ఛిక శబ్దములను కర్త ద్వావిష్వక్తు లందలి సర్వోదస్త మాను ణములలోని సత్యోదయము వ్యాకరణము సత్వసామ్యములను గోచరింపి వక్షించుటలోని భేదములచేతనె వ్యవహారపు స్త్రీసమత్వము లేర్పడిన వనియుఁ జెప్పవచ్చును. కానిప్పి ప్రత్యయమును కల్పించుట కాప్రకృతి సంస్కృత ప్రకృతులను చెప్పింపఁబడినది యెల చిక్కులు వ్యాకరణ మొదలి యావిధిచేత నాంధ్ర వైయాకరణులు తాత్సమశబ్దములను బుంలింగములు, నపుంసకలింగములు, స్త్రీలింగములుగ వ్యవహరింపఁగరి. పుంలింగ వాచక సంస్కృతసమశబ్దముల యొక్క రూపముల గలవి మకారాంతములగు తెనుఁగు శబ్దములు పుంలింగములగును. నపుంసకలింగ వాచక సంస్కృతసమ శబ్దముల యొక్క రూపములతోనున్న నయుగా స్త్రీప్రత్య యములోఁగూడినవి నపుంసకలింగములు లగును గద్దు స్త్రీలింగవాచక సంస్కృతసమశబ్దముల రూపాంతరములతోనున్న నయుగా బ్రహ్మోపచన లోపముతోనున్న శబ్దములు స్త్రీసమములని వ్యవహరించియున్నారు. కాఁగానాచ్ఛిక శబ్దములను బున్నపుంస్త్రీలింగ వాచకములనివాఁడుట సంప్ర దాయముకాదు. ఇక వానిని బుంలింగ సమములు నపుంసక లింగ సమములు స్త్రీ లింగసమములు ననిదొల వ్యవహరింపవలెను. తద్భవములందు లింగవ్యత్యా సము బహుళముగఁగల్గుచుండును. ఉ. ఈర్ష్య = ఈసు, తాతుఁడు=తాత. భటుఁడు = బంటు మొ. మఱియుఁ గొన్ని సంస్కృత శబ్దములు స్త్రీ లింగ వాచకాదులైయున్నపుడు వానివికృతులును స్త్రీ సమాసములైయున్నను స్త్రీప్రత్యయాకారములను స్వరములు మాఱుటయుఁ గలదు. ఉదా. ముస్తా= ముస్తె ; నిశ్రేణీ = నిచ్చెన ; మొ.

మఱివిభక్త్యేకలోప। ములగుపదములు తద్భవంబులగుఁ గొన్ని। (కవిల.)
3 తరం-౧౦౦ ప.

కొన్ని చోట్ల స్త్రీప్రత్యయములై నిల్చెనని సూరకవ్యాదులంగీకరించిన " అ, ఉ, " మున్నగు వానిచరిత్రమును వేఱుమార్గమున నూహించుట కవకాశము కలుగుచున్నది. అట్టిచరిత్రము ననుసరించి యీక్రిందిరీతిని సూత్రించుచున్నాను.

వ్యాఖ్య:—మఱీత్యాది - కపిలము మున్నగుచోట్ల విభక్తిలోపమున 'కవిల' మున్నగు తద్భవము లేర్పడునని యర్థము. వానిచరిత్రమిట్లూహింపనగును.

I. సంస్కృతశబ్దముల నాంధ్రులు వాడుటలో "చీరము" మున్నగు వాని తుదినున్నము వర్ణము నున్నగాఁబలుకఁబడుటయు నయ్యది క్రమక్రమముగాఁ దేల్చిపలుకఁబడుచు నానాఁటికి నశించుటయు సంభవించుటచేతఁ గొన్నిటికి స్త్రీసమత్వమంగీకరింపఁబడుచున్నదని యూహింపనగును. (అరవభాషలో ముప్రత్యయము చోట మకారవ్యంజనము నిల్చుటయుఁ గన్నడమునను వ్యావహారికాంధ్రమునను తెల్గువాఙ్మయములోవలెఁ బూర్ణానుస్వారము నిల్చుటయు సంప్రదాయము.) ఉదా. చీరము = చీరం = చీర; కుండము = కుండ; కపిలము = కవిల; ఫలకము = పలక; ఫనసము = పనస; శ్యామలము = చామన; లవము = రవ. కవిసంశయవిచ్ఛేదమున 'ఉవిద' శబ్దము 'అ' ప్రత్యయాంతమని చెప్పఁబడెను. కానిదానియందలి 'అ' వర్ణము 'యువతీ' శబ్దమునందు జరిగిన వర్ణవ్యత్యయమున సిద్ధించె ననుటలెస్స.

II ప్రథమా విభక్తియగు ముప్రత్యయము 'వు' వర్ణముగా మాఱుటయుఁ గొన్నిచోట్ల దాని మొదటి 'అ' కారము స్వరశక్తిచే నుకారమగుటయుఁ గలదు. మవలు రెండును నోష్ఠ్యములు. వకారమునకుఁ గల పాక్షికమగు నానునాసిక్యమును వివక్షించునపు డను నాసికమగు మకారమునకు వకారము కేవల సన్నిహితము కాఁగలదు. కావుననె పై మార్పు తత్సమములందును గలవని సూరిగారు సూత్రించిరి. ఉదా. ధర్మువు, కర్మువు, వర్గువు, ఉగ్ఘువు. వీనిలోఁ గొన్నిటియందు నాంధ్రాక్షరములు వెలయుచుండుటచేత వానికిఁ దద్భవత్వము సంభవమగుటంజేసి వానికిని వానిని బోలువానికిని దత్సమత్వమే యాంధ్రవైయాకరణులచే నంగీకరింపఁబడుచున్నది. ప్రకృత సూత్ర లక్ష్యములగు 'కనువు' మున్నగువాని యందున్నవో ముప్రత్యయ మకారము వకారమగుటయేగాక యితర వర్ణ వికృతులును నుండుటచేతను నీశబ్దము లచ్చతెలుఁగుఁ గావ్యములలో వాడఁబడియుండుటచేతను వీనికిఁ

దద్భవత్వ మభ్యుపగత మగు చున్నది. ఇంక ము ప్రత్యయాంతములెయన౯ దగు నీ తద్భవముల నపుంసకలింగ సమత్వము విస్మృత మగుటయు వీనికి స్త్రీ సమత్వ వ్యవహారము కల్గుటయు విచిత్రమనదగును. ఉదా. ఘాసము = కసవు ; ఉత్తరము = ఉత్తరువు, భరము = బరువు ఆధారము = ఆదరువు, సత్త్రము = సత్తరువు. సులభము = సుళువు, హితము = ఇతవు. మొద. ఇట్టి వానిపై మరల 'అ' అను స్త్రీ ప్రత్యయము నిల్చుటయుఁ గలదు. హింగువు= ఇంగువు = ఇంగువ. అర్ఘము = (అర్ఘువు) = అగ్గువ. మొద.

III. పయి సూత్రముచొప్పున మువర్ణకము వువర్ణముకముగా మారిన పిదపఁ గొన్నియెడల నట్టి వకారము నిత్యముగ లోపించుటయు దానిపై నున్న 'ఉకారము' పూర్వాచ్చుతో నిత్యముగా సంధించుటయుఁ గలదు పదము లో నితుని వాల్లగుట చేతను, నల్పప్రాణ మగుటచేతను, ఉకారద్వయముఖ్య వర్తియగుట చేతను నచటి వకారము లోపించుట స్వాభావికమె యనఁద గును. ఉ- తేజము = (తేజవు) = (తేజ+ఉ) = తేజు. 'కసవు' మున్నగు పూర్వ సూత్రపులక్ష్యములె స్త్రీసమములను నపుడు వీనినట్లు వ్యవహరించుట కైను త్యన్యాయ సిద్ధమగునుగదా. రూపము = రూపు. యూపము = ఉసువు, నీరము= నీరు, ఈసము = ఈసు, కాచము = గాజు, కాచము = కాసు, కపింజలము= కవుంజు, అంబకము = అంబు, అంచలము = అంచు. శబ్దము = సద్దు, సుభ గము = సొబగు, యామము = జాము. కాలము = కాలు, కుబ్జము = గుజ్జు, వేత్రము = బెత్తు, కళంకము = కళంకు, మీనము = మీను, నాదము = నాదు, వాదము = వాదు, సీతము = సీతు, పట్టము = పట్టు, అంగము=అంగు, ఇట్టివెల్ల 'ఉ' ప్రత్యయాంతములుగాఁ గవిసంశయ విచ్ఛేదమున నుదాహ రింపఁబడి యున్నవి. (3 తరంగము. ౨-౫ పద్యములు)

(౧౧.) కొన్నియెడలఁ బదాది రేఫమునకు ముందు, దాని మీఁది స్వరమువంటి స్వరమే చేరుట కలదు. ఉదా. రథము = అరదము, రాజు = అరసు, రూపము = ఉరువు. ఇట్టి యాగమములు వచ్చుసంప్రదాయము తమిళమునందు సార్వత్రికమై యున్నది. సంస్కృత పదముల పదాదిని యకారమునకు ముందుగ 'ఇ' కారము నిల్చుటయు రేఫమునకు ముందుగ అ, ఇ, ఉ అనువానిలో నేదేనొకటి నిల్చుటయుఁ దమిళమున నవ్యభిచరిత మగు విధియైయున్నది. రంగము = అరఙ్గమ్, రాముఁడు = ఇరామన్, రూప ము = ఉరువమ్, లక్షణము = ఇలక్కణమ్, లోభము = ఉలోబమ్, (నన్నూల్, ఎళుత్తు అదిగారమ్, పదవియల్ - ౨౧ సూ.) ప్రాకృతములలో వలెనే తమిళమునందును, సంస్కృత పదమునకు వైకృత రూపముండునపు డింక నద్దాని తత్సమరూపమును వాడుట ప్రాచీన సంప్రదాయమే కాదు.

గీ. వగవ వర్ణంబు లేక భువమునఁ జెలఁగు (కవిసం. ౩తరం-౧౧ప.)
సీ. పొల్లులోఁగుఁ బదాంతహల్లులఁబరమేశ- (కవిస. ౨తర-౪౯.)

(౮౨.) ఒక్కొకచో రేఫమునకుఁ బూర్వమందుండెడి యక్షరము మీఁది స్వరము లోపించి సంయోగమేర్పడుటయుఁ గలదు. ఉ. కిరీటి=క్రీడి, కురవకము=క్రోవి, కర్పూరము = కప్పురము = కపురము = కప్రము, (అబ్బురము = అబ్రము, అడుగుచు = అడ్రుచు. అచ్చాంధ్ర.)

(౮౩.) అనునాసికములమీఁది స్వరము సైతమొకప్పుడు లోపించుట కలదు. ఉదా. సముద్రము = సంద్రము, పణితము = పంతము. (పందెము)

(౮౪.) స్వరము స్వపార్శ్వస్థ స్వరముల కలిమిచేతఁ దత్స్వరూపమును నందుచుండుటయుఁ గలదు. దీనిని స్వరశక్తియని వాడుదురు. ('vowel **harmony**' అని యాంగ్లమున వాడుదురు.) ఉదా. తురుష్క = తురక, పూర్ణిమ, పున్నమ, చతుర్థి=(చఉత్థి) చవుతి=చవితి (వాడుక), ఉత్తరము = ఉత్తరువు, భుజంగుఁడు = బొజుగు, గ్రామణి = గామిడి, మానుషుఁడు = మానిసి, సముద్గ = మొగడ. బాంధవ = బంధువు, చతురంగము = చదరంగము, చత్వరము = చదరము, బాలిశుఁడు = పాలసుఁడు, మొద.

—హల్వికృతి—

(౮౫.) వ్యాఖ్య—ఏగివేత్యాః—పదాదివర్ణము మాత్రము తెలుచుగా నిల్చును. పదాంతహల్లు లోపించును. పదాదిగతములు కానట్టి యక్షరములయందు వక్తయును శ్రోతయును సాధారణముగ శ్రద్ధ తగ్గుచుండుట సహజము. పదాదినుండి నొకటి రెండక్షరములతోడనె సామాన్యముగాఁ దత్తత్పదార్థము తోఁచుచుండుటచేతఁ బిక్కిన వర్ణములందట్టి యశ్రద్ధ కలుగుట వింతకాదు. అట్టి యశ్రద్ధచే వానిని దేల్చి పలుకుచుండుటచేత సాధారణముగా వర్ణలోపము సంభవించుచుండును. ఈరీతిని వర్ణములు లోపించునపుడచటి యలవాటులోనున్న వర్ణముల లోపమును బూరించుటకయి వాని చోట ననుస్వారముగాని పూర్వస్వర దీర్ఘముగాని (ముందు విశదపఱుపఁబడును.) సంభవింపనేర్పు, ఉదా - వాక్కు = వా, రాట్టు = రా, రాజు=రా, కాననము = కాన, పారావతము = పావురము, తామరసము = తామర, దేవాలయము = దేవళము, సంభ్రమము = సంబరము. విజ్ఞాపనము = విన్నపము, ప్రగ్రహము = పగ్గము.

—లోపవికృతి—

(౮౬.) అట్లుగాక, ఉచ్చారణ, సౌలభ్యాపేక్ష, ఉచ్చారణత్వర, అస్పష్టశ్రవణము, నానాదేశములలోని ముఖయంత్రములందలి కొన్ని లోప

సీ. "హయుల కాదేశ మచ్చులగును" - (కవిసం. ౩౬. ౪౩.)

ములు, కొన్ని వర్ణములయుత్పత్తిలోఁ గాని పలుకుబడిలోఁగాని వెలయు బల హీనత, మున్నగు కారణములచేత నపదాదినేగాక పదాదియందును హల్వర్ణ లోపము సంభవించుచుండును. అట్లు లోపించిన హల్లులపై నుండుస్వరములు పూర్వాచ్చులతో మేళితములగుటలోఁ బి సాధారణముగాఁ బూర్వాచ్చును దీర్ఘముగా మార్చుచుండును. కాఁగానచటి వర్ణమును బలికెడి యులవాటు నందు గలకాలవ్యవధి పూర్వాచ్చునకు మాత్రాధిక్యము నొదవించుటచేత గతార్థమగును. పదాదివర్ణము లోపించునపుడట్టి లోపము కనఁబడనేరదు గాన నట్టియెడ మాత్రాధిక్యాపలు కలుగుటకుఁ బ్రసక్తియె యుండదు (దీనికి ముస్ముందుఁ జూ పదబాహ్యలోప స్థలములెల్ల నుదాహృతులు కాఁగలవు).
ఉదా. ఉపహారము = ఉప + ఆరము = ఉపారము

వ్యాఖ్య. హయేత్యాది:—హయలు లోపింపఁగావాని మీఁదియచ్చులునిల్చునని యర్థము.

(ఛాl.) హకారము మహాప్రాణమగుటచేత నుచ్చారణసౌలభ్యాపేక్షచేఁ దఱుచుగ లోపించును. (చూ. విష. ౯౧) అట్లు లోపించుటలోఁ బదాదీతరస్థలములందుఁ జైత్రిని బూర్వస్వరమునకు దీర్ఘము తఱుచుగా సంభవించును. ఉదా - ఉపహారము = ఉపారము. మహారాజు = మారాజు. సహజము = సాజము. సహాయము = సాయము. గ్రహము = గాము. ముహూసము = బాసము. గృహము = గేము. ముహూర్తము = మూరుతము. గృహస్థుఁడు = గేస్తుఁడు.

కొన్ని శబ్దములలోని కవర్గీయములు హకారముగా మాఱిన పిదపఁ బయికేతి వికృతి కలిగెనా యని యాలోచింప నగును. ఉ. ముఖము = మొహము = మోము. నగము = నహము = నాము. 'మొహము నహము' మున్నగునవి గ్రాంథికాంధ్రమున లేకున్నను వ్యావహారికాంధ్రమున వెలయుచునే యున్నవి. ఇంకను సుఖము = సుహము, మేఘము = మేహము మున్నగు ననేక స్థలము లిట్టివి పాడుకభాషలోఁ గలవు. (ఇట్లే కేవల త్వరితోచ్చారణమున శవర్ణముచోట సైతము హకారము వ్యావహారికాంధ్రమున వెలయుచున్నది. చదివేశాడు = చదవేహాడు. మొ.) గ్రాంథికాంధ్రము నందును ప్రాకారము = ప్రహరి మున్నగుచోట్ల నిట్టి వికృతి యగపడుచునే యున్నది.

తమిళ భాషలో హకారస్థానమున 'క' కారము నిల్చునని నన్నూలు వ్యాకరణమునఁ జెప్పఁబడెను. (పదప్రకరణము. ౨౦ సూ.) మోహమ్ = మోకమ్. నేఁటి కాలమునఁ దమిళ పండితులు సైతమిట్టి హకారస్థానజన్య

గీ. నున్న దొలఁగు - (కవిసం. ౩ త. ౨ వ.)
సీ. నెరనున్న। లరసున్నలగు నొక్క..రు వసరమున (కవిసం. ౩ త. ౧ వ.)

కకారమునేగాక యెల్ల కకారములను హకారముగ నుచ్చరించు చున్నారు. కహలుసమానస్థానికము లగుటచే నిట్టి మార్పులు సహజములై యనఁ దగును.

వర్ణాంతర లోపము నందును బూర్వస్వర దీర్ఘమగపడుచున్నది. దీర్ఘ పూర్వకత్వమున నాదీర్ఘమె నిలుచును. ఉదా. జీవితము=జీతము. కరండము= కరాటము. నిరభ్యవహారి = నిరాబారి = (నిరాహారి ప్రకృతికమనుట కంటె నిదియె లెస్స.) వ్యవహారను = బేరము. పదాదిని హకార లోపము మాత్రమే కలుగును. హీమము = ఇవము. హితము = ఇతవు. హేలలు = ఏలలు. హంస = అంచ. హనుమ=అనుమ. హరణము = అరణము. హరితాళము = అరిదళము. హర్షను = అరుసను. పదాది హకారలోపము తమిళమునం దును గలదు. హిమమ్ = ఇవమ్.

(౮౮.) "పూను, పొదవు, పొంపు, పొనరు, పొసఁగు," అను శబ్దము లందలి పదాది పకారము లోపించుట గలదు. ద్రావిడభాషాంతరమగు కన్నడ సంప్రదాయము చొప్పన నిట్టి పదాది పకారము హకారమగుచు లోపించెనాయని యాలోచింపవలసి యున్నది 'నీలుగు, నెగయు' అను శబ్దముల పదాది నకారము లోపించుట గలదు, ద్రుతసంధిలో నివి పదాది నకారకము లను తలంపున వీనికి హలాదులను వాడుక కల్గె నాయనియాలోచింపవలసి యున్నది. పదాదినున్న యకారమునకు సైతము లోపము పయి రీతి నరుసుగ నగపడును. ఉదా. యశము = అసము. యువతి = ఉవిద. యుక్తుఁడు=ఉత్తుఁడు. యకార మల్ప ప్రాణముగాన తేలిపోయి లోపించుట సహజమె. లోపమురాని శబ్దములలోఁ దాలవ్య సంబంధమున నయ్యది తెలుచుగ జకార మగుచున్నది. యముఁడు = జముఁడు. యజ్ఞము = జన్నము. యుక్తి = జిత్తు. యత్నము = జతనము. మొ.

(౮౯.) ద్విత్వములో నొకహల్లు లోపించి ముందటి స్వరమునకు దీర్ఘము వచ్చుటయుఁ గలదు ఏతత్సమాన న్యాయమునఁ బరహల్లునకు ద్విత్వమువచ్చి ముందటి దీర్ఘము హ్రస్వమగుటయుఁ గలదు. ద్వివిధ స్థలములందును, బూర్వాక్షరమున కుచ్చారణమునఁ గలయూఁది పలుకు నలవాటునకు భంగము కలుగకుండుటకయి యట్టిమార్పుగలుగుట సహజమునఁ దగును. ఉదా-పుష్పము = పువ్వు = పూవు. నీవారము = నివ్వరి. మాననము=మన్నన (చూ.౭౯ XIII) స్నేహము = నేలము = నేయము. నెయ్యము.

సీ. ఎత్వము లఘుత్వము భజించుదానికి
నాదేశ మియ యగు నళిః సేత్ర (కవిస ౩ తం ౦ ర ప)
సీ. కత్వహత్వ మలకు యత్వ మాదేశమా (కవిసం ౩ త. ౬ ప)

వ్యాఖ్య: (౯౦.) సున్నేత్యాది-ఉచ్చారణ సౌలభ్యాపేక్షచేతఁ గొన్ని యెడల సున్నలు తేలి (యరసున్న లగుట యం) లోపించుటయుఁ గలదు

ఉదా. తిరంగము = తిరిగ (నీనిలో నర్ధబిందువు కోశములలోఁ జూపఁ బడుచున్నది. అపక్షమున 'తిరంగ' అనుటకు తిన్ననుము తిర్భవమునునై యుండు [illegible]. తిరఁగ అనునది తద్భవ మాత్రమెయగును.) ఏకాంతము = ఏకతము. (కాంత=కాంతి. ఇది కవిసంశయ విచ్ఛేదమునఁ జూపఁ బడినది. కాని యిదియే కోశములయందును లేదు-) కూశ్మాండము = [illegible]. మాతంగుఁడు = మాదిగ. అమాత్రుఁడు = అమతి. మొ. అంతఃపుర'ము' మున్నగు చోట్ల 'అంతిపురము' అనుయిట్లు విసర్గము లోపించుటయు గలదు.

వ్యాఖ్య: (౯౧) ఎత్వము ఇత్యాది—అర్థముస్పష్టము. వీణ = వీణె = వీణియ; ఘటిక = గడియ ; సందేహము = సందియము. మొ.

ఇయ (ఇ + అ = ఎ) కు 'ఎ' వచ్చుట సహజముగాని 'ఎ' అనుదానికి 'ఇయ' వచ్చుట సహజముకాదు. కావున వీణకాశబ్దములనుండి వానిని సాధించుకొనుట యుక్తము.

అపదాదిస్థములగు 'క, చ, త, ద, వ, హ'అనువర్ణముల రూపుగలోపించి స్వరశేషము లగుటయుఁ గలదు. వీనిలో 'క' కారము పదాంతమున లోపించుట, చాలవఱకుఁ దెలుగుగ నగపడుచున్నది (౯౨ వి.) అట్టియెడ నేర్పడు సంహితలోని యచ్చులు సంధింప కుండుటయు నాంధ్రభాషా సంప్రదాయానుసారముగ నాయచ్చుల నడుమ సాధారణముగ యకారమె నిల్చుటయుఁ గలదు. క్వాచిత్కముగ నవ్యద్రావిడభాషా సంప్రదాయము చొప్పున వకారము నిల్చుటయుఁగలదు. ఇకారపూర్వాక్షరస్థలమున యకారమునిల్చుట పాక్షికమైయుండ 'ఇ' కారమును లోపించు యకారము నిల్చుటయుఁ గ్వాచిత్కముగ నగపడుచున్నది. ఇఁక యకారము నిలువని పక్షమున నచటి స్వరద్వయమును (ఇ + అ) సంధించి 'ఎ' కారముగ మారును. తాలవ్యమగు 'ఇ' కారమును కంఠ్యమగు 'అ'కారమును గలిసి కంఠ్యతాలవ్యమగు'ఎ' కారముగ మారుట సహజమెగదా. (వచ్చి నాఁడు=(నకారములోపమున) వచ్చి+ఆఁడు=వచ్చాఁడు= వచ్చేఁడు - మొదలగు వ్యావహారిక రూపము లీవిషయమున మంచి నిదర్శనములని చెప్పవచ్చును.

ఉదా:— కకారలోపము— ఘటిక = గడియ, గడె. దీపిక = దివియ, దివె = దివ్వె. దీర్ఘిక = డిగ్గియ, డిగ్గె. మల్లిక = మల్లియ, మల్లె. పేటిక = పేటియ, పెట్టె. మౌక్తికము = ముత్తియము = ముత్యము, ముత్తెము. ఛురిక = సురియ, సురె. వీటిక = వీడియము = వీడ్యము, వీడెము = విడెము. వర్ణకము = వన్నియ + వన్నె (రంగు). (ప్రత్యయమును సర్థమునందు 'వన్నె' అను రూప మగపడదు.) ('వన్నియ' అనుచోటి 'ఇ' కారము యకార తాలవ్య తాబలమునఁ గల్గియుండును). మాలిక = మాలియ = మాలె. వీణిక=వీణియ వీణె, భూమిక = బూమియ = బూమె. పుత్త్రిక=బొట్టియ = బొట్టె. మృత్తిక= మట్టియ = (మట్టి) కన్యక = కన్నియ = కన్నె, కన్య. కటకము = కడియము= కడెము. కుంచిక = కుంచియ = కుంచె. కంటిక = కంటియ = కంటె. అంకిక? = అంకియ = అంకె. దండిక? = దండియ = దండె. పట్టిక = పట్టియ = పట్టె, కోకల = కోయిల. ఘటికారము = గడియారము.

చకారలోపము:— మరీచము = మిరియము. పింఛిక = పించియము = పించెము. ఇది పింఛాశబ్ద భవము కాదు.

తకారలోపము:— చతుర్థి = (చ + ఉ + తి) = చవుతి. చతుష్కము = (చ + ఉ + కము) చవుకము.

రేఫ (రకార) లోపము:- ఉష్ట్రము = (ఉష్టరము = ఒంటియ.)

దకారలోపము:— ద్వైపము = (ద్వైయము, దయియము) = దయ్యము (దాయి + యము = దయ్య)

హకారలోపము:— పరిహాసకము = పరియాచేకము = (పరి + ఆచేకము =) పరాచేకము (పారిజాతకోశము). సహితము = సయితము. సైతము. సందేహము = సందియము (సందెము, అనురూప మగపడదు) సహించు = (సయించు) = (సైంచు) = సైంచు. రాహుత్తుడు = (రా + ఉత్తుడు) రవుతు = రౌతు. స్నేహము = (నే + అము = నేయము) = నెయ్యము (విష. ౮౯).

ఇట్లు పదమధ్యమున వలి వర్ణము లోపించి స్వర శేషమగుట ప్రాకృతమున మిక్కిలి ప్రచురము. కానియట్టి యచ్చులనడుమ వకారాగమము వచ్చుటలేదు. యకారాగమము మాత్రము 'అ' ద్వయమధ్యమున వచ్చునని కొందఱును 'అ' వర్ణపరకత్వ మాత్రమునఁ గల్గునని కొందఱును జెప్పిరి.

"యశ్రుతిః" (షడ్భా - ౧-౩-౧౦) ప్రాయోలుగిత్యాదినా కాదీనాం లోపేసతి (క గ చ జ త ద ప య వలు లోపింపఁగా) యోఽవశిష్యతే 'అ' వర్ణః-సః అవర్ణాత్పరో లఘుప్రయత్నతర యకారశ్రుతిర్భవతి, ఉదా—

గీ॥ అనుఁగులగుఁ గ్రిందిమీఁది సంగాక్షరములు (కవి-౩౮-౨వ.)

వచనమ్ = వఅణమ్ = వయణం, మకుటః = మఉటో, ఇచట యత్వము లేదు. "యత్వమవర్ణే, (చండవ్యా-౩ విధానము- ౩౯. సూ.) కకార వర్గతృతీయయో రవర్ణే స్థితయోః యత్వం భవతి, కాకాః = కాయా. నాగాః = నాయా. (క్వచి దన్యత్రాపి-) పిబతి = పియఇ."

వ్యాఖ్య:—(౯-౨.) అనుఁగు లిత్యాది—సంగాక్షరములు = విజాతీయములగు సంయుక్తాక్షరములు. అనుఁగులగును=సజాతీయములుగాఁ బరిణమించును. ఈద్విత్వమీ క్రింద మా గ్రాంతరమున సాధింపఁ బడుచున్నది.

—సంయుక్తవికృతి—

సంయుక్తవర్ణములలో నొకహల్లు మాత్రము నిల్చి తక్కిన హల్లు లుచ్చారణ సౌలభ్యాపేక్షచేత లోపించును. పదాంత్యస్థలములలో లుప్తశేషము ద్విరుక్తమగును. సంయుక్తములలో నొకహల్లుమాత్రమె నిల్చునపుడు తత్ పూర్వవర్ణమున (సజాతీయ దిట్టి ప్రక్రియ కావశ్యకతయే లేదు.) కుచ్చారణమున సలవాటయియున్న గౌరవమునకనఁగా నూనికకు భంగమునచ్చును గాన నట్టిగౌరవమునకు లోపము లేకుండ నట్టి లుప్తశేషహల్లునకు ద్విరుక్తి వచ్చుటకేవలము సహజమైయున్నది. ద్విత్వమును సంయోగమెయైనను సభిన్న ప్రయత్నోచ్చారణ మగుట హలంతర సంయోగము వలె శ్రమజనకము కాదు. ఉదా. లాక్షా = లక్క, లక్ష్మి = లక్కిమి; లచ్చి; లక్ష్మణుఁడు = లక్కుమనుఁడు

కూచిమంచితిమ్మకవి తమకావ్యములో హల్లులకంటెను కూడియుండి నేని యచట ద్విరుక్త కకారాదేశము రానేరదని యీక్రిందిరీతిని జెప్పియున్నాఁడు.

తే॥ గీ. సంవితో శబ్దమధ్యావసానములను
తొలఁగి ద్విత్వ కకారంబు గడచినిలుచు
నాక్షకారంబుతోడ హల్లంటెనేని
రాదుద్విత్వ కకారంబు రాజభూష (సర్వల. -౧ ఆ. ౩౮ ప.).

'లక్కుమనుఁడు; లక్కిమి' మున్నగుచోటులలోని 'క్ష్మ' అనుదాని యందలి మకారము వేఱుగ నిల్చుటచేత నచట విరోధము లేదనఁ దగును.

తద్భవములలోని ద్విత్వములకుఁ బయిరీతిని యుక్తి కల్పించుట ప్రాకృత వ్యాకరణ మార్గాను సారియైయున్నది.

" ఉపరిలోపః కగడతదపషసామ్" (ప్రాకృత ప్రకాశము. ౩ పరి. ౧ సూ.) (సంయోగములోని మొదటి కకారాదులు లోపించును.) 'అధో

గీ॥ **క్రౌరయూక్రొక్కచోఁ దొలంగకయ యుండు** (కవిసం. 3 తరం. ౨౨)

మనయామ్' (ప్రా. ప్ర. 3 పరి. ౨ సూ.) (సంయోగములోని పరస్థితమన యలు లోపించును) "సర్వత్రలవరామ్" (ప్రా. ప్ర. 3 పరి. 3 సూ.) (సంయోగములో నెచటనున్నను ల వ రలు లోపించును.) "శేషాదేశయోర్ద్విత్వ మనాదౌ" (ప్రా. ప్ర. 3 పరి. ౫౦) (పదాదీతరస్థలము లందలి లుప్త శేషాక్షరమునకును నాదేశాక్షరమునకును ద్విత్వము వచ్చును. ఉ. మార్గో = మగ్గో; మొ.)

ఉచ్చారణ సౌలభ్యాపేక్షాకృత మగుటచేత నీద్విత్వ పద్ధతి కేవల ప్రాకృత భాషా మాత్ర స్వభావము కాదని యొప్పనగును. తమిళ కర్ణాటము లందును నిట్టి పద్ధతి గలదు. నన్నూలు నందును (తమిళ వ్యాకరణము) కర్ణాట శబ్దానుశాసనమందును నిట్టి పద్ధతి సూత్రింపఁబడియున్నది. విస్తర భీతి నిటఁ జూపలేదు.

కవిజనాశ్రయకర్తపై యడిదము సూరకవి గారి రచనమును సరిగ గ్రహించినట్లు గపడదు. ఆతఁ డుదాహరించిన గుమ్మడి శబ్దమునందలి ద్విత్వమునకు మార్గము చూపఁబడలేదు. ఒక్క టకారమునకు మాత్రమె ద్విత్వకకార మాదేశింపఁబడెను. మఱియు 'అక్షాయత్వస్య చైత్వం స్యాత్' అను దానిచే నత్వమయి యున్నపుడు కక్కొన్నను వానిలోని సకార ద్విత్వమునకు మూల మగపడదు.

వ్యాఖ్య:—క్రౌంచేత్యాది—కొన్ని చోటుల సంయోగములోని రేఫ లోపింపదని యర్థము, తద్భవపదములలో రేఫ పరక సంయోగము మాత్ర మనుసరింపఁ బడదని బహుళ్యము వలన నగపడుచున్నది. ఉదా. క్రౌంచము = క్రొంచ, కొంచ. గృధ్రము = గ్రద్ద. ద్రౌపది = ద్రోవది. ప్రతిజ్ఞ = ప్రతిన. ప్రాకారము = ప్రహరి. ప్రాయశ్చిత్తము = ప్రాచితము. ప్రతినము = ప్రాఁత. ప్రేరించు = ప్రేరేఁచు. ప్రేమ. ప్రేముడి. ప్రాపము = ప్రాపు. ప్రబలించు = ప్రబలు. యంత్రము = జంత్రము. సముద్రము=సంద్రము. సంభ్రమము = సంబ్రము. కర్పూరము = కప్రము. కిరీటి = క్రీడి. వర్తులము = వట్రువ. కురువకము = క్రోవి, పదమధ్య మందు రేఫేతర సంయోగములును నరుదుగ నగపడుచున్నవి. ఉదా.—కస్తూరి = కస్తురి. పటోలి = పొట్లి. జ్యోతిషము = జోస్యము మొ.

గీ. "ద్విత్వ వర్ణంబులకును మీఁది డియ యాంచె
క్రిందిదియ యాంచె తొలఁగును —" (కవిసం. 3 తరం. 3 ప.)

(౯౩) ద్వ్యక్షర స్వత్వేత్యాది:—ఈయురీతిని వచ్చిన ద్విత్వ వర్ణములలో నొకటి లోపించుటయుఁ గలదు. లుప్తశేషమునను వచ్చుద్విత్వమును గాలక్రమమున దేశ్య [illegible] లావాయుచె నొకహల్లు లోపించుట సంభవింప నగును. ఉదా.—చికిసాల = చిక్కసాల = చికసాల. ఇష్టిక = ఇట్టిక = ఇటిక. తాంబూలము = తమ్ములము = తములము. అంబ = అమ్మ = అమ. వాహ్యాళి = వయ్యాళి = వయాళి. మాణిక్యము = (మానిక్కము) మానికము. మొ. మానిక్కమును కవుల వాఙ్మయమున గానరాదు. నాచనలో 'మాణిక్కము వంటి' అను రీతి ప్రయోగము గలదు. తాంబూలాది శబ్దములలోని సున్న ౯౪ వ విషయమున చెప్పిన మకారముగా ద్విత్వము నందుచున్నది.

(౯౪) సంస్కృత శబ్దములలోని వకార పూర్వక మకారమును బిందు పూర్వక [illegible] మకార ద్వయముగ జేయుదురు. [illegible] సంబంధముచే నిచటి బలుమకారములకు సహజమే గదా. వర్గీయ సంయోగములలో దనవర్ణము నిల్చి పూర్వవర్ణము లోపించుట సహజము (౧౦౩ విష.) గుటచే బకారవిషయమునందు నీ సూత్రము సంకేతింపబడియెను. ఉదా.-ఉన్మాదము = ఉమ్మాదము. ఉన్మత్తము = ఉమ్మెత్త. తాంబూలము = తమ్ములము. అంబ = అమ్మ. కుంభకారి = కుమ్మరి. [illegible] = [illegible]. జంబు = జమ్ము. తుంబి = తుమ్మి. కంబి = కమ్మి. [illegible] = [illegible]. ([illegible] నుండి నానాటికి [illegible]) ఈ సూత్రముచే నాథ [illegible] లక్ష్యములలోని బిందు [illegible] సంస్కృత సంప్రదాయ మగుటచే నీలక్ష్యములు [illegible] చేసినే [illegible] లని [illegible] శబ్దపరాక. సంస్కృత [illegible] వర్ణాదేశము నిల్చుట యాంధ్ర వైయాకరణ సంప్రదాయ [illegible] ట్టి యనునాసికములచోట బిందువు నిల్చు [illegible] ప్రకృతి [illegible] సంప్రదాయమగుటం జేసియు (౨౦ విష.) నీసంధ [illegible] ట్టి సున్న యనునాసికముగఁ బరిగణింపఁ బడ [illegible] చటవర్గీయ సంయోగములలో మొదటి హల్లు లోపించుటకును, ఉన్మాదము=ఉమ్మాదము. ఉన్మత్తము = ఉమ్మెత్త. [illegible] వాని సిద్ధికిని [illegible] వేఱుగ సూత్రింపఁ బడెను. మాతంగము మొదలగు శబ్దములలోని 'ఙ్గ = ంగ' అనుదానికిని 'సింగము' మొదలగు శబ్దములలోని 'ంగ' అనుదానికిని, భ్రాంతమైత్రి నంగీకరించి మహాకవులు ప్రయోగించుటయె సంస్కృత సమశబ్దములలోఁ బరసవర్ణానునాసిక స్థానమున సున్న నిల్చుట యాంధ్రపండితి సిద్ధాంతమును

టకుఁ బరమ ప్రమాణ మనఁదగును. మఱియు నట్లే (శాన్తా =) శాంతాది శబ్దములలోని 'ంతి' మొదలగు వాని నాంధ్రలాక్షణికులు బిందుయుతముల కుదాహరించుటయుఁ బ్రమాణాంతరముగఁ జెప్పఁదగును.

'ఙ, ఞ' వర్ణములు లచ్చాంధ్రమున లేమిం జేసి వాని చోటఁ దత్సమ పదములలోఁ బూర్ణబిందువె నిల్చును. ఉదా. అఙ్కః = అంకయ = అంకె. అఙ్కుశము = అంకుసము. హిఙ్గువు = ఇంగువ. అఙ్గుష్ఠము = అంగుటము. కిఙ్కేలి = కింగేలి. హిఙ్గులము = ఇంగిలము. కఞ్చుక = కంచు. కాఞ్చీ = కాంచి - కంచి. అఞ్చలము = అంచు. మఞ్చము = మంచము. మంచెము. పఞ్జరము = పంజరము = పంజరము - మూఞ్జ = మూంజ = ముంజ. 'ణ న' లు తెనుఁగులో నున్నను తద్భవసందర్భములఁ దత్సమములందు వలెనె వాని చోట ననుస్వారమె నిల్చును. ఉదా - కణ్ఠిక = కంఠిక = కంటియ = కంటె. ఘణ్టా = ఘంట = గంట. కుణ్డము = కుండము = గుండము. అన్తఃపురము = అంతఃపురము = అంతిపురము. ఆన్దోళము = ఆందోళము = అందలము. గ్రన్థి = (గంథి) గంతి. కొన్నియెడల మకార స్థానమునందును నున్నయె నిల్చుట గలదు. స్తమ్భము = స్తంభము = కంబము, తంబము. డిమ్బరము = డింబరము = డింబు. కొన్నియెడల బిందువు చోటి 'ఞ' కారము 'న' కారరూపమున నిల్చుటయుఁ గలదు. పఞ్చాశత్ = పంచాశత్ = (పన్నాస) పనస. సఞ్జ్ఞ = సంజ్ఞ (సన్న) = సన్న. (బాల క్రీడలలో 'సన్న' అనువాడుక కలదు). ప్రాకృత భాషలోనిట్లు నున్నయె యుండుట [illegible]. "[illegible]" యను ప్రాకృత సూత్రము [illegible] వికల్పముగా [illegible] మగును. (ప్రాకృత [illegible] సూ). సంస్కృత [illegible] నయి యుండఁగాఁ బ్రాకృతమునఁ [illegible] బాహు కత్వ మంగీకరింపఁబడెను. శఙ్కా = సఙ్కా = సంకా. [illegible] = [illegible] = [illegible].

(౯౫.) సంయోగములలోని [illegible] శేషము దీర్ఘపూర్వాక్షరమయ్యెనేని సంయోగపరత్వమునఁ గల్గు గౌరవము సంభవించుచున్నను గౌరవక్షతి లేదు గాన నట్టిచోట్లఁ గొన్నియెడల ద్విత్వము తొలఁగి యుండుటయుఁ గలదు. అట్టి యెడల ద్విత్వము వచ్చునపు డాదిదీర్ఘము వెనుకఁ జెప్పినట్లని హ్రస్వమగును. (వి. ౭౫. XII) ఉదా. [illegible]ప్రాక్ = [illegible] రాక. ఛాత్రి = చాప; పరీక్షించు = పరికించు. మొ.

గీ॥ బొల్లు ద్విత్వంబు లాగమంబులగుశబ్ద
సరళతకుఁగొన్ని యెడలను జంద్రమౌళి (కవిసం. 3 తరం. ౪ పద్య.)

(౯౬.) కొన్నియెడల సంయోగములోని లుప్తశేషము హ్రస్వపూర్వక మయియున్నను ద్విత్వము నందకుండుట గలదు. ఉ॥ సప్త = సత. సపత్ని = సవతి. ప్రతిజ్ఞ = ప్రతిన. మాణిక్యము = మానికము. వీనికిని మొదట ద్విత్వయోగము లుండియు నానాటికిఁ దేల్చిపలుకఁబడుట చేతి (౯౦ వి.) నశించెనా యని నాలోచింప వలసియున్నది. అపుడునయిన నీ సూత్రమునువిపుల మెచ్చును. 'ఇష్టిక = ఇటికె, కిక్కపాల = కసిపాల' మున్నగు చోట్లను వచ్చిన ద్విత్వము నానాటి కేకి శేషమై సంపదవదని తీయుగదా. (౯౩ విష.)

(౯౭.) వ్యాఖ్య:—స్పష్టార్థము. ఉదా. కేతకి = గేదఁగి. వక్ర=వంకర. నిద్ర = నిదుర. మొ.

ఇందలి 'శబ్దసరళతకు' అనుదానిని బట్టి ప్రకృతిప్రత్యయములో ననునాసికాది బిందు బీజములు లేకున్నను శబ్దము సరళముగా వినఁబడుటకై యూరికి బిందువు చేర్పఁబడునని యర్థము చేసిన యెడల నిఁక బలు యుదాహరణలు లక్ష్యములు కాఁగలవు. సంయోగ పూర్వాక్షర గౌరవము కాలక్రమమున తేలిపోయినపుడే పరస్థ శిథిలసంయోగము విక్షర్ష విక్రృతినందును (౧౦౭. విష.) గాన వక్రశబ్దము సంయోగ పూర్వాక్షర గౌరవ స్థానమున కయి బిందువు వచ్చెనని చెప్పరాదు. ఇంక 'శుల్కము = సుంకము' మున్నగు చోట్ల సంయోగములో నొక హల్లు లోపింపఁగాఁ బూర్వాక్షర గౌరవార్థమై పరస్థ లుప్త శేష హల్లునకు ద్విత్వము వచ్చుటకు మారుగా వాని నడుమ సున్న నిల్పుట క్వాచిత్కముగా నగపడుచున్నది. అట్టియెడల ద్విత్వాక్షరోచ్చారణము కన్న బిందూచ్చారణము సుకుమారతా గుణాధాయకమై సరళముగానుండు ననుపద్ధతిచే నట్టియెడల సరుదుగా బిందువు వచ్చుటయుఁ గలదని యుక్తిచెప్పుట సహజముగా నుండును. ఇక్షువు = ఇంచు. వర్ధకి = వడ్రంగి. ఉష్ట్రిక = ఒంటియ. పిష్టము = పిండి. స్వత్వము = సొంతము. స్పర్ధ = పంతము. నిర్యాసము = గింబూరి. వ్యాఘ్రము = వేఁగి. పరాక్షర ద్విత్వము సున్నగా మారువచ్చు సంప్రదాయము ద్రావిడ భాషాభేదములలో నగపడుచున్నది. (చూడుము ౨౬౪ విష.) ఈరీతి 'ఢక్క = డంక' మున్నగు తద్భవములందును నగపడుచున్నది.

ఇఁక "కేతకీ = గేఁదఁగి. వక్ర = వంకర" మున్నగువాట్లను వచ్చు నున్నకును బీజము లేకపోలేదు. సంస్కృత భాషలోని యలవలును స్వరములును బాహ్లికముగ సాను నాసికములై యున్నవని వైయాకరణులు చెప్పి యున్నారు. అట్టి యనునాసిక్యమె యధికముగ నిట్టిదును స్వారాగమమునకు బీజము కానోపును. "అను నాసికా ననునాసికా భేదేన యవలా ద్విధా" "సపవర్జనీయో... (౧౯) ప్రత్యేక మనునాసిక త్వా ననునాసిక త్వా భ్యాం ద్విధా" (సిద్ధాంత కౌముది)

'గేదఁగి' శబ్దమునందే గాక యిట్టి పదాంతర స్థలాంతరములను గలదు. నైశాఖము = వేసఁగి. చషకము = సంపఁగి. భండము = బంటు. పీఠము = పీఁట. మూక = మూఁగ. మొ.

'నిద్ర = నిద్దుర' అనునప్పుడు వర్ణ విశ్లేషము వచ్చుటచే దకార ద్విత్వము కలుగ ప్రసక్తి లేకుండుటచేసి 'నిదుర' అనియెప్పుడుటయె సహజము. అట్లయినను దత్ప్రత్య ప్రార్వావస్థ గౌరవ వాసనచే నిట్లరుదగు ద్విత్వము కల్గెనని యెన్నునది. (౧౦౭ పుట.)

"హల్లు స్వర్ణములు ..." అను ప్రక్రియా సూత్రమునకు సూరకవి 'లక్క' యనుదాని నుదాహరించుట సరికాదు. లాక్షాశబ్దములోని క్షకార సంయోగమునకే "అనుఁగులగు .." అనుదాని చేతనే 'క్క' అనునది సిద్ధించుచుండఁగా నది ద్విత్వమును శబ్దాంతరత్వము వచ్చిన దానినిగఁ దలఁచుట యుక్తము కాదుగదా. ఇది సూరకవిగారి దోషము కాదనియు లేఖకాది కృతమనియు నెన్నఁదగును.

• కవిసంశయ విచ్ఛేదములోని మూఁడవ తరంగ మందలి తత్సమ ప్రౌఢాహ్రాస్యములు సంశోబద్ధములు కామింజేసి లేఖకాది కృతములగు ప్రమాదము లంచుపుట వింత కాదు. ఇట్టి వింకనుగలవు. "అనుఁగులగును ..." (౨౮.) "ద్విత్త్వైక వర్ణములు ..." (౧౪పద్య.) "తత్త్వమం బఱ్వభ క్త్యేకత ..." (౮ ప.) అను వానినెవ్వరును విశదపఱుపఁజాల మహాత్ములు లేయఁబడనే లేదు. (కాంతి) = 'కాంతి' (కవిసం.) ఇది యే కోశమునను లేదు. ఒక్క = ఒక్కఁడు. నాసము, (కవిసం.) ఏవి ప్రకృతులు కానఁబడలేదు.

(౯౮.) కొన్నియెడల సంయోగములోని హల్లు లోపించునపుడు లుప్తశేషమునకు ద్విత్వము సంభవించుటయేగాక, దానిమీఁది స్వరము లుప్తవ్యంజన సజాతీయముగ మాఱుటయుఁగలదు. ఓష్ఠ్యమగు వకారము లోపించునపుడు చటి కంఠ్యమగు 'అ' వర్ణము కంఠోష్ఠ్యమగు

'ఒ' వర్ణముగమాఱును. ఉదా. స్వర్ణము = సొన్నము ; త్వక్కు = తొక్కు ; త్వర = తొర ; స్వరము = సొరము ; స్వమ్ము = సొమ్ము ; స్వత్వము = సొత్తు ; ద్వయి = దోయి. ద్వారము = దోరము ; ద్వికము = దుగ ; ద్విపటి = దుప్పటి ; (తుదరెండిటను 'ఇ' కారమును 'ఉ' కారమైనది.) యజ్వ = ఒజ్జ. 'య, శ' మున్నగు తాలవ్యములు లోపించునపుడు కంఠ్యమగు 'అ' కారము కంఠ్యతాలవ్యమగు 'ఎ' కారముగ మాఱును. ఉదా. మత్స్యము = మచ్చెము ; వ్యవహారము = బేహారము ; వ్యథ = వెత ; ఆశ్చర్యము = అచ్చెరువు ; భాగ్యము = బాగెము. త్యాగము = తేగము ; అన్యము = అన్నెము; పుణ్యము = పున్నెము ; విద్య = విద్దె ; కన్య = కన్నె. ఈ విధికొన్ని యెడల ప్రవర్తింపదు. ఉదా. యశము = అసము ; స్వామి = సామి. (వాడుకలో సోమి (నాయుఁడు) అనియున్నది) ; న్యాయము = నాయము ; శ్యామ = చామ ; శ్యామాకములు = చామలు ; శ్యామలము=చామన ; ఖాద్యము = కజ్జము (వాడుకలో 'కజ్జెము' అందురు) ; కావ్యము = కబ్బము ; నిశ్చయము = నిచ్చయము ; నిశ్చలము = నిచ్చలము మొ. (చూడు ౭౬ II. IV. వి.) భిన్నతావికృతిచేత (వి ౧౦౩) పున్నియము, విద్దియ, కన్నియ, అను రూపములు సిద్ధించిన పిదప వానిలోని యకారవ్యంజనము లోపింపఁగా (వి. ౮౭. ౯౧.) నిల్చు (పున్ని + అము) మున్నగు వాని నిత్య సంధిచే "పున్నెము, కన్నె, విద్దె" మున్నగునవి యేర్పడెనని ప్రక్రియ చూపుట కవకాశమున్నను 'అన్నెము, బాగెము' మున్నగుచోట్ల 'అన్నియము, బాగియము' మున్నగు రూపములె లేమింజేసి యట్టి ప్రక్రియను జూపుట కవకాశములేదు గాన నిరీతిని "ఎత్వము"ను సంపాదించుటయె యుచితము. ఇఁక, 'పున్నియము' మున్నగునవి (౧౦౩-౧౧౭ వి) భిన్నతావికృతిచేఁ బుణ్యము మున్నగువాని నుండియె సంభవించెనని చెప్పకతీరదు. మఱియుఁబున్నెము మున్నగు ప్రకృత సూత్రసాధ్యములు తప్పఁ దక్కిన 'డిగ్గె' మున్నగునవి వెనుక వ్రాసిన రీతిని (విష.౯౧) 'డిగ్గియ' మున్నగువాని నుండియె (డిగ్గి + అ = డిగ్గె) సంభవించెననియుఁ జెప్పక తప్పదు. 'డిగ్గె' మున్నగు వానిని బ్రకృత సూత్రముచే సాధింప శక్యము కాదుగదా. ఇఁక 'డిగ్గె' మున్నగువాని నుండియె 'డిగ్గియ' మున్నగునవి సయితము కల్గెనని చెప్పుటకు వలనుపడదు. మొదట 'దీర్ఘికా'ది శబ్దములనుండి 'డిగ్గె' మున్నగునవి కల్గెనను టయె సంభావ్యముకాదు. తర్వాత 'ఎ' అను దానినుండి 'ఇయ' అను నదిగల్గెననుట యంతకన్నను సంభావ్యముకాదు. 'ఇయ' నుండియె 'ఎ' అను నది వచ్చెననుట (ఇయ = ఇ + అ = ఎ ౯౧ విష) కేవలము సంభావ్యముగ నుండును. కావున సూరికవి చెప్పిన, 'ఎత్వమునకియ యాదేశమగు' అను

(౯౧ విష.) నది సరికాదు. కావుననె చింతామణి కర్తయాచ్ఛిక శబ్దములందు సైతము 'ఏదంతతాచ నామ్నా మన్యతస్యా మియాంతానామ్నని' చెప్పి యున్నాఁడు.

(౯౯.) సంయోగములోని హల్లులకు వైకృతవిధులు పర్యాయముగఁ బ్రవర్తించుటయుఁ గలదు. ఇదిమండల భేదములందలి వ్యవహార భేదమునఁ గల్గి కవుల వాడుకకెక్కి యుండు ననఁదగును. I కొన్నియెడల సంయుక్తముల లోపము పర్యాయముగ నగును. II కొన్నిచోట్ల లోపభిన్నతలు పర్యాయము గ నగును. III కొన్ని యెడల భిన్నత వచ్చునపుడు సైతము ద్విత్వబిందువులు పర్యాయముగ నగును. IV ఏక విధమగు సంయోగమె (శబ్దభేదములందు) భిన్న భిన్నవికృతుల నందును. ఉదా.

I లక్ష్మి = లచ్చి, లక్కిమి ; లక్షణము = లచ్చనము, లక్కనము.

II అగ్ని = అగ్గి, అగిని; నర్తకుఁడు = నట్టువ ; ముహూర్తము = మూరుతము; చిత్రములు = చిట్టలు; యాత్ర = జాతర; కార్యము = కర్జము, కారియము ; చంద్రుఁడు = చందురుఁడు ; చంద్రము = చేంద్రము; చంద్రముఁడు, చందమామ ; ద్వారము = దువారము, దోరము; గర్వము = గరువము; గిర్వ = గబ్బ.

III నిద్ర = నిద్దుర; వక్ర = వంకర.

IV లక్ష్మి = లచ్చి, లక్కిమి ; లక్ష్మణుఁడు = లక్కుమనుఁడు ; లక్షణము = లక్కనము : లచ్చనము; భిక్షువు = బిచ్చమ ; కక్ష = కచ్చె ; లాక్ష = లక్క; అక్షము = అక్క ; అక్షయము = అక్కజము; క్షారము = కారము; క్షేమము = సేమము ; త్యాగము = తేగము. నిత్యము = నిచ్చ ; ఆర్యం = అయ్య; కార్యము=కర్జము, కారియము; యజ్ఞము=జన్నము; ప్రజ్ఞలు పగ్గెలు.

(౧౦౦.) సంయోగములో నంతస్థోష్మములు తఱుచుగ లోపించును. మాణిక్యము = మానికము; ఖాద్యము = కజ్జము; ఖర్జూరము = కజ్జూరము; కర్పూరము = కప్పురము. ధాత్రి = దాది; చూర్ణము=సున్నము; స్వర్ణము= సొన్నము; ప్రసాదనము = పసదనము; ద్వయి = దోయి; కోష్ఠము = కొట్టు; నిశ్చయము = నిచ్చయము; ప్రశ్నము = పన్నము, శ్రేష్ఠి = సెట్టి; స్కంధము = కందము; స్మరుఁడు = మరుఁడు; చిహ్నము = చిన్నె; బ్రహ్మ=బమ్మ; పుష్పము = పువ్వు; స్వత్వము = సొత్తు; యజ్వ = ఒజ్జ; శుల్కము = సుంకము; స్పర్శవేది = పరుసవేది; అల్పప్రాణములగు నంతస్థములు సకారమును నుచ్చారణమున బలహీనము లగుటచేతను రేఫ హకారములు శ్రమాపాదక

సీ. జ్ఞ, ణ ల ల నత్వంబునంభవించు (కవి 3 తరం ఉ. ప)

ములగుటచేతను వర్ణాంతర సంయోగమున వీనిలోపము సహజమై యుండును. తఱచుగా ననుటచేత "కార్యము = కర్జము; ద్వితీయ = విదియ; క్షేమము = సేమము; సంధ్య = సంజ; వింధ్య=వింజ"; మున్నగుచోట్లఁ బై విధికి విపరీత ప్రవృత్తి కల్గుచున్నది. ద్రౌపది = ద్రోవది, ప్రౌఢ = ప్రోడ, మున్నగు చోటులందు సంయోగమే నిల్చుచున్నది. తద్భవములలోనే గాక దేశ్యము లందు సయితము రేఫ పరక సంయోగము మాత్రమె పదాదినిగలదు. 'స్వాది' అను వకార పరక సంయుక్త దేశ్యపదమొక్కటి మాత్ర మగపడుచున్నది. 'కర్జము' అనునది తప్పఁ దద్భవములలో రేఫ పూర్వక సంయోగ మెచ్చటను నగపడలేదు. "సంధ్య = సంజ; వింధ్య = వింజ" మున్నగు చోటులందు దకారము శేషించిన దన్నను జకారము రావచ్చును. (ద్యూతము = జూదము = జూజము) దకారమునిల్చు నపుడు 'సందె' అను రూపమును వెలయుచున్నది. 'మత్సరము' అనుచోటఁ బ్రకృతియందే దంత్య చకారము వంటి యుచ్చారణ ముండుటచే నచట దంత్య చకారద్వయమునిల్చుట స్వాభావిక మనఁదగును. (మచ్చరము)

ప్రాకృతము నందును నిట్టి పద్ధతియెగలదు. 'వర్గే' (చండవ్యా. వ్యాంజనవిధాన. 3 సూ.) వర్గాక్షరము పరమగునపుడు పూర్వస్థమగు వ్యంజనము లోపించును. "వర్గాదవర్గ్యమ్" (చండవ్యా. వ్యంజన విధాన. 2సూ) = వర్గాక్షరములకుఁ బరమగు వర్గేతరాక్షరము లోపించును.

(౧౦౧) అంతస్థోష్మములు పరస్పరము సంయోగించునపుడు హ, ర, య, ల, వ, స, లుత్తరోత్తరము బలీయములై నిల్చును. హకార రేఫములు శ్రమాసాదకము లగుటచేఁ దద్భవములలో నవి సర్వదాలోపించునని యెఱుంగునది. ఉదా - శ్యామ = చామ; సస్యము = సస్సెము; నిశ్రేణి = నిచ్చెన; శ్రవము = చెవి; స్వరము సొరము; స్వర్ణము = సొన్నము; శ్రీరంగరాజు; సిరంగరాజు, శ్రుతి = నుతి; స్వామి = సామి; గర్వము - గర్వి = గబ్బి; వ్యాఘ్రము = వేఁగి; కావ్యము = కబ్బము; శల్యుఁడు = సెల్లుఁడు; వాహ్యాళి = వయ్యాళి; ఆర్య = అయ్య.

(౧౦౨) వ్యాఖ్య. జ్ఞణలేత్యాది:—'జ్ఞణల' అను వానికి నకారాదేశ మగును. వర్గాక్షరముల పరస్పర సంయోగములోఁ బరహల్లు నిల్చును. సంయుక్త వర్ణోచ్చారణమున వక్తకుఁగల పర వ్యంజనోచ్చారణ ప్రయత్న త్వరచేఁ బూర్వహల్లులోపించుట కేవలము స్వాభావిక మనఁదగును. ఉదా.

సీ॥ ... ... ద్విత్రై ్యకవర్ణములు విడి యిరు వర్ణములగును
(కవిసం. 3 తరం. ౧ ప.)

ముక్తి=ముత్తి; ఖడ్గము=కగ్గము. ఉద్ఘాటించు=ఉగ్గడించు; ఉన్మాదము=ఉమ్మాదము ; ఉన్మత్తము=ఉమ్మెత్త ; ముగ్ధురాలు=ముద్దరాలు. మృత్స్న=మన్ను ; విజ్ఞాపనము = విన్నపము; 'జ్ఞ' అనుదానిలోని జకారము లోపింపఁగా మిగిలిన 'ఞ' కారము స్వపూర్వ రూపమగు నకార రూపము నందుట సహజము. ("నకారజా వనుస్వార పంచమౌ ఝలి ధాతుషు। నకార జశ్చకారశ్చ । షాట్టవర్గస్త వర్గజః") (కవికల్పద్రుమము) రాజ్ఞి = రాణి (రాజ్ + న్ + ఈ = రాజ్ఞీ) ; చిహ్నము = చిన్నె ; సంజ్ఞ = సన్న యజ్ఞము = జన్నము ; ఆజ్ఞ = ఆన (దీర్ఘము మీఁదిదిగాన దీనికి ద్విత్వము రాలేదు.) (౯౨ వి.) పఞ్చాశత్ =పనస (ఇచటి ద్విత్వము నానాఁటికి తేలియుండునని యెన్నఁగును.) (౯3 వి.)

ప్రాకృతము నందును నిట్టి మార్గముగలదు. 'వర్గే' (చండవ్యా. వ్యంజన విధాన. 3 సూ.) వర్గాక్షరము పరమగు నపుడు పూర్వస్థిత వ్యంజనము మాత్రము లోపించును. ఉదా. శక్తః = సత్తో, మొ.

—విశ్లేషము = భిన్నత.—

(౧౦౩.) వ్యాఖ్య. ద్విత్వేత్యాది:—

కొన్ని సంయోగములు భిన్నములగు నఁగా వియుక్తము లగును. ఇట్టి వికృతిని ప్రాకృత వ్యాకరణ కర్తలు విశ్లేషమని వ్యవహరించిరి. అథర్వణుఁడు దీనిని భిన్నతయని వ్యవహరించెను. ఇట్టిభిన్నతలో సయితము వర్ణాగమ వర్ణాదేశవర్ణ లోపవర్ణ వ్యత్యయాదులు యాథార్థ్యముగా సంభవించుచుండును. ఈ విశ్లేషము నందట్టి వియుక్తములగు హల్లులనడుమ యథార్థ్యమగు స్వరాగమము నిత్యముగా సంభవించును. ఉదా. చంద్రుఁడు = చందురుఁడు ఈర్ష్య = ఈరసను. ప్లవము = పడవ మొ.

ఈ విశ్లేషము ప్రాకృతము నందును నరుదుగఁగలదు. కాని వియుక్త వ్యంజన మధ్యమున నిల్చు స్వరాగమము విషయమున వేఱుమార్గముగ నుండును. "క్లిష్ట శ్లిష్ట రత్న క్రియా శార్ఙ్గేషు తత్స్వర వత్పూర్వస్య" క్లిష్టాది శబ్దముల సంయోగమునకు విశ్లేషము కలుగును. వానినడుమ పూర్వాక్షరము మీఁది స్వరము నిల్చును). ఉదా. క్లిష్టమ్=కిలిట్ఠం. శ్లిష్టమ్ = సిలిట్ఠం రత్నమ్ = రఅణం = రయణం. క్రియా = కిరిఆ. శార్ఙ్గమ్ = సారంగం. మొ.

"ఇః శ్రీహ్రీక్రీత క్లాంత క్లేశమ్లాన స్వప్నస్పర్శ హర్షార్హగర్హేషు" శ్రీప్రభృతి శబ్దములకు విశ్లేషము వచ్చును. అట్టిహల్లుల నడుమ ఇకారము

నిల్చును. ఉదా.—శ్రీ= సిరీ; స్పర్శము = ఫరిసో, హార్షము=హరిసో. అర్హము= అరిహో (ప్రాకృత ప్ర. 3 పరి. ౬౦ - ౬౨ సూ.)

ఇంక 'కృష్ణేవా' (౬౧సూ). " అఃక్ష్మాశ్లాఘయోః " (౬3 సూ). " స్నేహేవా " (౬౪సూ). " ఉఃపద్మతన్వీసవేషు " (౬౫సూ). "జ్యాయా యామిత్ " (౬౬సూ). అను ప్రాకృతప్రకాశసూత్రములచేతఁగతిపయ శబ్దములకుమాత్ర మీవికర్షము చెప్పఁబడినది. ప్రాకృతాంధ్రములలో వికర్షమున్నను వాని రూపములు ప్రాకృతములకు విజాతీయములుగా నుండును.(శ్రీ= సిరి అనునది తప్ప) ఉదా. రత్నము=(ప్రాకృ) రయణం, (తెల్గు) రతనము, హార్షము = (ప్రాకృ) హరిసో, (తెల్గు) అరుసము, (అరిసము అని పారిజాతము* నందు గలదు కాని శబ్దరత్నాకరకర్త నిరసించెను) అర్హము = (ప్రాకృ) అరిహో, (తెల్గు) అరువాఁడు, స్పర్శము = (ప్రాకృ) ఫరిసో. స్పర్శవేధి = (తెల్గు) పరుసవేది. మొ. ప్రాకృతమున వికర్షము వచ్చెడి తక్కినచోట్లఁ దెల్గున వికర్షమురాదు. తెల్గున వికర్షము వచ్చుచోట్ల ప్రాకృతమునఁ వికర్షము రాదు.

అరవ భాషలోను వికర్షముగలదు. అయిను స్వరాగమము ప్రాకృతమున కన్న విభిన్నముగనె యున్నది. యవల పరక సంయోగము విడినపుడు వానికి ముందు 'ఇకారము' నిల్చును. ఉదా. వాక్యము = వాక్కియమ్. వక్రము =వక్కిరమ్. శుక్లము = చుక్కిలమ్.

మవపరక సంయోగము విడినపుడు వానికి ముందు 'ఉకారము' నిల్చును. పద్మము = పదుమమ్. పక్వము = పక్కువమ్.

నకార పరక సంయోగము విడినపుడు దానికముందు 'అ'కారము నిల్చును. ఉదా.—రత్నము = అరతనమ్. (నన్నూలు, ౨౨ సూత్రము, పదవియల్. ఎలుత్తధికారము).

వికర్షస్వరాగమములు.

(౧౦౪.) భిన్నత నందుచున్న సంయోగము మీఁది స్వరమె యావికృష్ట హల్లులపై నిల్చును. ఉదా—చంద్రుఁడు = చందురుఁడు. కీర్తి = కీరితి, అగ్ని = అగిని. ముగ్ధుఁడు = ముగుదుఁడు. ఈర్ష్య = ఈరస. ప్లవము పడవ. యత్నము = జతనము. రాత్రి = రాతిరి. రత్నము = రతనము. యాత్ర= జాతర. దర్శించు = దరిసించు. ముక్తి = ముగితి. శ్రీ = సిరి. "ప్రేమ = పెరిమ, ప్రేరించు = పెరరేచు " అను చోటులం దుచ్చారణ సౌకర్యార్థముగ స్వరములుమాత్రె ననఁదగును.

(౧౦౫.) భిన్నత నందెడి "అవర్ణాంత" సంయోగము లో రేఫ మున్నచోఁ దొలిహల్లుమీఁద (అవికృష్ట హల్లులలో) 'ఉకారము' కొన్నియెడల నిల్చుట యుఁగలదు. ఉదా. రుద్రాక్ష = రుదురాక. సర్వవేధి = పరుసవేది. మహార్థము = మూరుతము. కొన్నియెడల ననుటచేత, ఈరసము. జాతర, వంకర, మున్నగు చోట్లయందుఁ బూర్వసూత్రమునె యుపయోగించునది.

(౧౦౬.) భిన్నతనందెడి సంయోగములోఁ బరహల్లు యకారమయ్యెనా దానికిముందికారము నిల్చును. ఉదా.—మర్యాద=మరియాద. కన్య = కన్నియ. విద్య = విద్దియ. పుణ్యము = పున్నియము. మొ. వీని ద్విత్వము పరసూత్రముచే సాధ్యము.

(౧౦౭.) సంయోగము విడునపుడు తత్పూర్వాక్షర గౌరవవాసనచే విశ్లిష్టహల్లులలో మొదటిది ద్విత్వము నందుటగాని బిందు పూర్వకమగుటగాని క్వాచిత్కముగ నగపడుచున్నది. (౯౭ విమ.) ఉదా.—కన్య=కన్నియ. విద్య= విద్దియ ; పుణ్యము = పున్నియము; శుక్రుడు = సుక్కురుఁడు ; సత్రము = సత్తిరువు; సత్వము = సత్తువ; చిత్రము=చిత్తరువు; నిద్ర=నిద్దుర; వక్రము = వంకర.

సంయోగ పూర్వాక్షరమును దేల్చి పలుకుట వాడుక కెక్కినపుడె యచటి శిథిల సంయోగమున కీవికర్షము సంభవించును. అపుడు సంయోగ పూర్వాక్షరపు గౌరవము వికర్షముచేఁ జెడును. ఏకమాత్రికమయినను నచటి సంయోగము వర్ణద్వయముగ నిల్చుటచే మాత్రాధిక్యము గల్గును గాన నచటి మాత్రలసంఖ్య మార్పులేక తుల్యముగనె యుండును. అట్లగుటచేని వికర్ష వికృతి కేవలము స్వాభావికమె యగుచున్నది. అట్లయినను గొన్నియెడల సంయోగ పూర్వాక్షరగౌర వోచ్చారణాభ్యాస వాసనచే నచట భిన్నతనందిన హల్లులలో మొదటి హల్లు ద్విరుక్తమగుట గాని బిందుపూర్వక మగుటగాని క్వాచిత్కముగా సంభవించునని ప్రకృతి సూత్రమునకుఁ దాత్పర్యము.

• (౧౦౮.) అకారాంత సంయోగములోఁ బరహల్లు 'ఓష్ఠ్యము' య్యేనేని దానికి ముందు 'ఉకారము' నిల్చును. ఉదా.—గర్వము= గరువు (విస్మయము= విసుమానము ?) విశ్వాసము = విసువాసము. ద్వారము = దువారము. లక్ష్మణుఁడు = లక్కుమనుఁడు. సత్వము = సత్తువ.

వ్యత్యయము.

(౧౦౯.) ప్రకృతి పదములలోని స్వరములును వ్యంజనములును దార్మారుగు చుండుటయుఁ గలదు. ఆథర్వణాచార్యులు దీనిని వ్యత్యయమని వాడిరి.

ఇది వచ్చునప్పుడును వర్ణాగమ వర్ణాదేశ వర్ణలోప భిన్నతా వికృతులు కలుగుచుండుటయుఁ గలదు.

ప్రాకృతమును సంస్కృతము నీవికృతి యందుఁగలదు. దీనిని స్థితి పరివృత్తి యని ప్రాకృత వ్యాకరణ కర్తలు వ్యవహరించిరి.

ప్రాకృత ప్రకాశములో నీక్రింద యలాంటి శబ్దములకు మాత్రమె వ్యత్యయ వికృతి సూత్రించఁబడెను. (౪ పరి. ౨౮ మొ. సూ. వ.) కరేణువు = కణేరూ. కరేణూ. ఆలానము = ఆణాల స్తంభో. ఈ క్రింది శబ్దములలో స్పష్టముగ స్థితి పరివృత్తి సూత్రింపఁ బడకున్నను వయ్యాది ధ్వనితమగు చున్నది. ఉదా- బృహస్పతి=భఅప్ఫఈ; మలినము=మఇలం (తెల్గు మయిల), మలిణం; గృహము = ఘరం.

ఉచ్చారణ త్వరలోనిఁడెడఁబాటు, సౌలభ్యాపేక్ష, అస్పష్ట శ్రవణము మున్నగు వానిచే నీస్థితివికృతి సంభవించును.

I. స్వరవ్యత్యయము:—యువతి = ఉవిద; శుచి = చిచ్చు; (ద్విత్వము వింత); యుక్త=ఉత్తు; శృంఖల = సంకెల; ఉరము = (ర + ఉము=రోము) రొమ్ము; (ఉరులు (ర + ఉలు) = రోలు).

II. హల్వ్యత్యయము:—ఆరాపతము = సాపును; కలంజము = గంజాయి; పతాక = పడగ; జ్యోతిషము = జోస్యము; కంపించు = పంకించు; ప్రలాపించు = (పరలాపించు) పలవరించు; మారూరము = మారేడు; వాద్యము = (వాదియము) వాయిద్యము. వర్ధకి = (వధ్రకి) వడ్రంగి; వర్తులము = (వత్రులము) వట్రువ; ప్రతిసము = (ప్రసతిము) ప్రాంత.

III. ఉభయవ్యత్యయము:—వినాయకుండు=(వెనకాయ) వెనకయ్య; గోహింసక = గోసంగి. మొదః.

వర్ణాదేశములు.

(౧౧౧.) ముఖ్యముగా నుచ్చారణ సౌలభ్యాపేక్ష చేత నీవర్ణాదేశ వికృతి గల్గుచుండును. మహాప్రాణ వర్ణాక్షరముల యుచ్చారణము శ్రమాసాదకమగుటచేత మహాప్రాణయుక్తములగు సంస్కృత పదము లాంధ్రమునకు వచ్చునపుడవి సవర్ణాల్పప్రాణములుగా మారిపోవును. ఇట్లే యుచ్చారణ సౌలభ్యాపేక్షాదికముచే మఱికొన్ని విధములగు వర్ణాదేశములును గల్గుచుండును. శషలు 'స' కారముగా మారిపోవును. కొన్నిచోటుల బహుషములు సరళవర్ణములుగ మారును. వర్గపంచమములు బిందువులుగా మారును. ఇట్లుగల్గెడియా యా యాదేశములు ముస్ముందుఁ జూపఁబడుచున్నవి.

సీ॥ వర్గంబుల ద్వితీయ వర్ణ చతుర్థ వర్ణములు తదాది
వర్ణత భజించు (కవిసం. ౩తరం. ౬ప.)

పైని వ్రాసిన సందర్భమును బట్టి యాంధ్రులు మహాప్రాణ వర్గాక్షరములు, శ ష లు; మున్నగు వానిని బలుకు నలవాటు లేని వారని యేర్పడుచున్నది. కాని వీరు తత్సమములలో నట్టి వర్ణముల నెల్ల యథాస్థితిముగ నుచ్చరింపఁ గలరని 'భీష్ముఁడు' మున్నగు తత్సమ పదములను బట్టి యంగీకరింపక తీరదు. కావున సంస్కృత భాషాసంబంధము కలుగక ముందటి కాలములోని యాంధ్రమున నట్టియక్కరలు మున్నగునవి లేవనియు, నా కాలపు టాంధ్రుల కట్టి వర్ణముల నుచ్చరించు నలవాటు లేకుండెడి దనియు, దరువాత సంస్కృత పండితులు తత్సమములను వాడఁగా నట్టిపదముల నాంధ్రులు వాడుటలోఁ గొందఱు వాడుకలందుఁ బైఁ జెప్పిన స్వాభావికములగు వికృతు లేర్పడిన వనియు, వానిఁ గొప్పలకు నచ్చినట్టియు, శాస్త్రసమ్మతములగు నట్టియు వికృతులు గ్రహింపఁ బడినవనియు నంగీకరింపక తీరదు. సంస్కృత సంబంధ మాంధ్రులకుఁ గలుగక ముందే యాంధ్రము వెలయుచుండెడి దనుటకీ యొక్క నిదర్శనము చాలును గదా.

తమిళమునందును (ద్రావిడము నందు వలెనె) సంస్కృత పదమును దెచ్చికొను నపుడు వర్గద్వితీయ తృతీయ చతుర్థ వర్ణములా భాషలో లేనందున సంస్కృత పదములలోని యట్టివర్ణముల చోటఁ దమిళములోనున్న వర్గాదిమ వర్ణము లేనిల్చునని దమిళవ్యాకరణములలో వ్రాయఁబడియున్నది. (నన్నూలు పదవి)యల్, ౨౧-౨౩ సూ. తొల్కాప్పియము,) ఎచ్చవియల్, (౫-౬ సూ.

కన్నడ భాషలో మహాప్రాణ వర్ణములు వెలయుచున్నను సంస్కృత భవముల విషయమున మాత్రమాంధ్ర భాషాపద్ధతియే యగపడుచున్నది.

సంస్కృతాపభ్రష్టరూపములగు ప్రాకృత భాషలు మొదట మొదట నీచపాత్రములకై నాటకాదులలో నుపయోగించుటకు మాత్రమె గ్రాంథికములుగ నంగీకరింపఁ బడినవగుటచేతఁ బదస్వరూపానభిజ్ఞత, యస్పష్టశ్రవణము, మున్నగు కారణముల చేత వ్యవహారమునందుఁ గల్గిన యపభ్రష్టోచ్చారణము లెల్లఁ బ్రయోగార్హములుగ నంగీకరింపఁబడినవి. కావున నందు 'ఖ ఘ ధ థ భ' లస్థానమున హకారము వచ్చుట మున్నగు వికృతు లెల్ల సూత్రింపఁబడినవి. అట్టివాని నాంధ్రపండితు లంగీకరింప రైరి. కాని యాంధ్రము నందును వ్యవహారములో 'మేఘము = మేహము, ముఖము = మొహము' మున్నగు నిట్టి వికృతులు లేకపోలేదు.

(౧౧౧.) వ్యాఖ్య.—వర్గేత్యాది. తదాదివర్ణ=వానికి బూర్వములగు వర్ణములు.

తత్తద్వర్గద్వితీయాక్షరములు తత్తద్వర్గ ప్రథమాక్షరములుగ నిత్యముగ మారును. హకారము సౌలభ్యాపేక్షచేత లోపించుట సహజము గాన వర్గద్వితీయము లందుండు మహాప్రాణరూప హకారావేశము లోపించఁగాఁ బరిశిష్టశ్వాస రూపములు నిల్చుట సహజమె గదా. అట్టిశ్వాసములు ప్రథమములగుటచేత నవి తఱుచుగ నాదేశములగుటయుఁ గలదని ముందు చెప్పఁబడును. (౧౧౫ విష.) ఉదా — ముఖము = మొకము = మొగము ; ప్రచ్ఛదము = పచ్చడము. అంగుష్ఠము = అంగుటము. స్థిరము = తిరము. సుభగము = సొబగు. రథము = రదము. ఈమొదలిలక్ష్యములను బట్టి యాంధ్రకవు లంగీకరించుచున్న థ ధ ప్రాసమైత్రికి మూలమగు థ ధల యుచ్చారణము నందలి యభేదము చిరకాలము క్రిందటనె యుండెనని విశదమగుచున్నది. (ప్రాకృతమున— నాథో = నాధో) (౧౧౭ విష.) "గ్రంథ = కంతి. స్థిరము = తిరము" అని యిట్టికొన్నిటిలో థకారోచ్చారణము నిల్చియుండె ననియు నెన్నఁ దగును.

(౧౧౨.) వర్గచతుర్థములు నిత్యముగ వర్గతృతీయములగును. వెనుకటి సూత్రము విషయము నందువలెనె యిచటను సైతము వర్గచతుర్థములలోని హకారావేశము సుఖోచ్చారణమునకయి యంతరించఁగా శేషములగు వర్గతృతీయము లచట నిల్చుట సహజమె యనియెన్న దగును. ఉదా— మేఘము = మేగము. ఘటిక = గడియ. గాథ = గాఁత. (బ్రహ్మ) ఇట్లు కొన్నియెడల నట్టి ఘోషములలోని ఘోషమియ్యంతరించి శ్వాసములు నిల్చుటయు విరుద్ధము కాదు. (౧౧౦ విష.)

ఈరీతిని వర్గద్వితీయ చతుర్థములకు వర్గప్రథమ తృతీయములాదేశములగుట ప్రాకృత భాషా పద్ధతికిఁ జాల విరుద్ధమై యున్నది. ప్రాకృత భాషలలో మహాప్రాణములు వెలయుచుండుటం జేసి యందువర్గ ప్రథమములకు వర్గద్వితీయములాదేశములగుట యున్నగు విపరీతపద్ధతి వెలయుచున్నది.

"ప్రథమద్వితీయయో ర్ద్వితీయ చతుర్థౌ" (చండవ్యా. వ్యంజన విధాన, ౧౧ సూ.) పరుషమ్ = ఫరుసం. నాథః = నాధో. ను.

(౧౧౩.) ఒకపుడు నాదములు శ్వాసములుగ మారుచుండుటయుఁ గలదు. శ్వాసములందు నాదము చేరుటయు, నాదములందలి నాదిత లోపించుటయు వింత కాదుగదా. ఏకవర్గతా సంబంధమె యీ వికృతికి మూలమనందగును.

ఉదా.—బాలిశుఁడు = పాలసుఁడు. ఘాసము = గాసము = కసవు. (గ్రాసము = గాసము, అనియు నెన్న వచ్చును), నిభము = (నిబము) నెపము. పూగము = పోఁక. గాఢము = కాటము. గుచ్ఛము = కుచ్చు.

తచ ... ... లఞ ... ... అన్యోన్య సంప్రాప్తి గలుగుచుండు.
(కవిసం. ౩ తరం. – ౬ పద్య)

కాచము = గాజు. ఖాతిము = (కాతము) గాతి. కుంతి = గొంతి. కేతకి = గేదఁగి. రాజ = రాచే (వారు). చక్రము = జక్కవ. జటా = జడ. అటవి = అడవి. అంతిమము = (సుందరము) అందము. ద్వీపము = (దీవి) దబ్బ. (దీబల నియు వాడుకలోఁ గలదు) తపము = తబము. తపసు = తబుసు. ము.

తమిళ భాషలో వర్గద్వితీయ తృతీయచతుర్థములు లేము చేసి తద్భవత్వమునఁ వర్గద్వితీయాదులచోట నెల్ల వర్గప్రథమములే నిలుచును. (నన్నూలు, పద ప్రకరణము ఏలుత్తధికారము, ౨౦సూ.), కన్నడమున ౧౧౧ - ౧౧౨ ౧౧౩ సూత్రములలోని సువిశేషములను పద్ధతులును గలవు. "తృతీయః ప్రథమ చతుర్థయోః" (౧౧౫ సూ.) "ద్వితీయస్య ప్రథమో వర్గాణామ్" (౧౧౭-౨ సూ.) (కర్ణాటక శబ్దానుశాసనము, ౨ పరి) ప్రాకృతము నందును ద్వితీయాదుల కాయా వర్గములలోని ప్రథమముల లాదేశములుగూడ కలవు. ఉదా. నగరమ్=ణకరమ్, "తృతీయ చతుర్థయోః ప్రథమద్వితీయౌ" (చండవ్యా. వ్యంజన. ౧౧ సూత్రము పాఠాంతరము.)

(౧౧౪.) వర్గయుక్కులు క్వాచిత్కముగా హకారయుక్తములు కాదు టయుఁ గలదు. అట్టిచోటుల నా హకారము నిలుచుటలోపించి పూర్వస్వరము నకు దీర్ఘము నొదవించుటయు సంభవించును. వ్యావహారిక భాషలో నట్టి హకారాగమము నిల్చుట గలదు. ఉదా. ముఖమ్ = (మొహము) మోము. వర్గయుక్కులలోని వర్గీయాంశము లోపించుటయు నందలి మహాప్రాణాంశము లోపించి పూర్వస్వరమును దీర్ఘముగ మార్చుటయు వింతకాదు. ఇట్లు హకారము వచ్చి నిల్చుపద్ధతి ప్రాకృత భాషలో గలదు. "ఖ ఘ థ ధ భాం హః" ఉదా. మేఘః=మేహో. వృషభః = వసహో (ప్రాకృత ప్ర ౨ పరి. ౨౭ సూ.)

• (౧౧౫.) వాఖ్య.—తచేత్యాది. తచలఞ = త వర్గ చ వర్గములకు.

ఉదాహృతములగు 'తుచు' అనువానికే త వర్గ చవర్గముల నేక యోగము లభించుట సంస్కృత వ్యాకరణ సంప్రదాయ మగుటచే నిట్లు సవరింప వలెననవాదు. ప్రాకృత భాషలో 'అ' కారవిశిష్టతలో నైతమట్టి యోగము వచ్చుట కలదు. "పవయోర్వః త్యాసః" (చండవ్యా. వ్యంజన. ౨౨ సూ.) భగినీ = వహిణి. (౨౫సూ.) (ఇచట 'వ' శబ్దము పవర్గవాచక మేగదా.)

తే॥ గీ॥ కలుగుబంధుత టత వర్గములకు శర్వ. (కవిసం. 3 తరం. 3 ప)
సీ... తథల కాదేశంబు డఢ్వ మగును (కవిసం. 3 తరం. ౬ ప.)

కాఁగా 'తచ' వర్గములకుఁ బరస్పర పరిణామము కొన్నియెడలఁ గల్గునని యర్థము లభించుచున్నది. ఉదా. త్యాగము = చాగము; తెమ్మ = చెమ్మ; చింత = చింత; సూచి = (సూజ) సూది; స్తనము = చన్ను; జాతి = జాది, జాజి. ఆద్యక్షర మైన లకారాది యుక్తములగునపుడు దంత్యములె యగును గాన వానికిఁ దవర్గతోడి సంబంధము సమూలమె యనఁదగును. ఇంక 'తెమ్మ చెమ్మ' యన్నచోట్లను సైతము గాలక్రమమున నట్టి సంబంధము వ్యాపించి యుండునని యెన్నవలెను.

(౧౧౬.) వ్యాఖ్య.—కలుగు ఇత్యాది. అర్థము స్పష్టము. తథలకు త్యాది సూత్రము మీఁద దానిచే గతార్థము కాఁగలదు. (త = ద = డ). ణనల పరిణామమున ణాకు నానస్పష్టియే యాప్రస్తుత సంప్రదాయము. (చూడు. ౧౨౨ వి.) ఉదా.—కంటకము=గొంటెము. పృథివి=పుడమి (థ=తి=ది = డి=డ). సంగతి = సంగడి (తి = ది=డి - ఇట్లు యంతటను గూచునవి) మేధి=మేడి గ్రథిక = డిగ్గియ - ప్రస్థానము = పస్పడము. వృద్ధి = వడ్డి. ప్రతీహారి = పడిహారి = పడిహారి.

"ఇండో యూరోపియను" భాషా కుటుంబములో 'ట' వర్గము లేమిం జేసి సంస్కృతమున గలిగిన 'ట' వర్గము ద్రావిడ భాషా సంపర్కమున 'త' వర్గమూలకమై వెలసెనని భాషాశాస్త్రజ్ఞులు చెప్పెదరు. పట్టణ శబ్దము ప్రాకృతమే యనియు నదికాలక్రమమున సంస్కృతమునఁ జొచ్చెననియుఁ దోఁచుచున్నది.) "పత్తనేచ" (ప్రాకృతమంజరి. 3 పరి. ౨౨ సూ.) పత్తనేచాపి యుక్తస్య। తకారస్య టకారతా। తత్రోక్తం పత్తనంహి। పట్టణం వాగ్మినోవిదుః) వాచస్పత్యాది కోశములలోఁ బట్టణ శబ్దము దాహరింపఁ బడకున్నను శబ్దరత్నాకరాదులలో నది సంస్కృతముగనె చూపఁబడినది.

సంస్కృత శబ్దములలోని నకారము ప్రాకృత్యములో ణకారమగును. 'నోణస్సర్వత్ర' (ప్రాకృత ప్ర., ౨ పరి ౪౨ సూ.) 'ప్రథమ శిథిల నిషేధేషుఢః' (ప్రా. ప్ర. ౨ పరి ౨౮ సూ.) అని యిట్లు 'త' వర్గీయములకు 'ట' వర్గీయాదేశము విధింపఁబడెను. పైశాచీ ప్రాకృతమునందు సాంస్కృతిక ట వర్గము త వర్గ మగుచున్నది. "టోస్తుతు" (షడ్భా. ౧౨౬ పు.) పైశాచీ ప్రాకృతమున 'ట' వర్గమునకు 'త' వర్గ మాదేశమగును.

పయి సందర్భమును బట్టి ప్రాకృతములకు ముందే సంస్కృతమున 'ట' వర్గ ముండెడిదని తెలుచున్నది. ఇంత యేల ఋగ్వేదమునందే ట వర్గము ధారాళముగ వెలయుచున్నది.

(౧౧౭) అనునాసికములు (వర్గీయ సంయుక్తములు) నియతముగ ననుస్వారము లగును. దీర్ఘము మీఁది పూర్ణము నియతముగ ఖండానుస్వారమగును. ౭౮ సూత్రముచొప్పున నిట్టి బిందుపరిణామ మాత్రమున శబ్దములు దద్భవములుకాకున్నను నితర వికృతులచే నవి తద్భవములు కానోపును. వర్గాక్షరములకు ముందర నుండు ననునాసికముల నుచ్చరించుట శ్రమాపాదకము గాన నవి యనుస్వారముగఁ బరిణమించుట సహజమే. అట్టి యనుస్వారము దీర్ఘము మీఁద నిల్చునపుడు తేలి ఖండమగును. వాడుకభాషలో నది నానాఁటికి నశించుచున్నది. ఉదా. అఙ్కిక = అంకియ. అఞ్చలము = అంచు. యన్త్రము = ఏఁతము. హిన్తాలము = ఈఁదు. కాణ్డము = కాఁడ. కణ్ఠికా = కంటెయ. అన్తము = అందము. స్తంభము = తంబము. లాఙ్గలము = నాఁగలి. తెలుఁగున ఙ ఞలు లేవు. కనుక వానిచోట ననుస్వారమె నిల్చును. ప వర్గ పూర్వక మ కారము సున్న వంటి ధ్వనితోనె పలుకఁబడుచున్నది. కావుననే ప్రాచీన శాసనములలో ట త వర్గాక్షర పూర్వక బిందువుచోట మాత్రమె తత్తద్వర్గీయానునాసికముల వ్రాయు నాచారము నిల్చెనని చెప్పఁదగును. ఆంధ్ర వైయాకరణులును నాంధ్రకవులును వర్గాక్షర సంయోగి పూర్వస్థానునాసికములచోట నియతముగ బిందువునె వ్రాయవలెనని నిశ్చయించుకొనిరని యీ వఱకు వ్రాసియే యున్నాను. (౭౮, ౯౪ విష.)

(౧౧౮) అథర్వణాచార్యుఁడు తద్భవత్వావస్థ లేకున్నను సంస్కృత శబ్దావసాన గత మ కారములుసయితము మనుకృతిలో ననుస్వారముగనే తెలుఁగున నిల్చునని యీ క్రింది రీతిని వచించియున్నాఁడు.

శ్లో. 'శబ్దానా మంత్యభాగేషు। యోనుస్వారః ప్రదృశ్యతే।
తస్యాచి పరతో మస్స్యా। త్సర్వత్ర కవిసమ్మతేః॥ (అహో. ౨౦౩ పుట)

తద్భవత్వమునందేగాక తత్సమములుగా సంస్కృతి శబ్దములను వాడునపుడును నింకను సంస్కృత విభక్త్యంతములె యనుకరింపఁ బడునపుడును వర్గాక్షర పరక సంయోగములోని యనునాసికములచోట బిందువునే నిల్పవలెనని యాంధ్రమహాకవి లాక్షణికుల సిద్ధాంతమై యున్నది. (౭౮. ౯౪ విష.) కొంద ఱట్టి విషయము పాక్షికమని తలంచుచున్నారు.

ప్రాకృతమునందును బయి విషయములు పాక్షికముగ సంభవించును. "యయి తద్వర్గాంత్యః" = (ప్రా. ప్ర. ౪ పరి. ౧౭ సూ.) యయి ప్రత్యాహార వర్ణములు పరమగునపుడు ముందటి బిందువుచోటఁ దత్తద్వర్గీయానునాసికము వికల్పముగా నిల్చును. ఉదా. పఙ్కం=పంకం- (సంస్కృ. పఙ్కమ్)

గీ॥ వరుస ... రల, చస, టడ, వప, నణ లకు।
కగల కన్యోన్య సంప్రాప్తి గలుగుచుండు॥ (కవిసం. 3 తరం. ౬ ప.)
మత్వమునకు వత్వంబగు। వత్వమునకు ... బత్వంబులగు॥ (క. 3 త. 2.ప.)
శ ష చ ల కెల్లను సత్వమగును. ... లళనణలకు ... డత్వమగును.
(కవి 3 తరం. ౬ ప.)

"మోబిందుః" (ప్రా. ప్ర. ౪ పరి. ౧౨ సూ.) = పదావసానగత మ కారము బిందువగును. భద్రమ్ = బద్దం, మొ.

"అచిమశ్చ" (ప్రా. ప్ర. ౪ ప. ౧౩ సూ.) అచ్చు పరమగునపుడు పదము తుదిమకారముచోట బిందువుగాని మ కారముగాని వికల్పముగా నిల్చును. ఫలమ్+అపహరతి = ఫల మపహరఇ, ఫలం అవహరఇ" మొ.

(౧౧౯) వ్యాఖ్య—వరుసేత్యాది. అర్థము స్పష్టము. ఈ సూత్రమునకు వేర్వేఱుగ నుదాహరణములును నందలి వికృతులబీజములును జూపఁబడును. అందు గతార్థము లుపేక్షితములగును.

1. చసలకు—

నారాచము = నారసము	హంస = అంచ
కాచము = కాసు	ప్రసరించు = పచరించు
కంసము = కంచము	కాంస్యము = కంచు

దంత్య చకారోచ్చారణము 'త్స' కారోచ్చారణమునకు దగ్గఱగ నుండును. అట్టి దంత్య చ కారమును సకారమును బరస్పర పరిణామమందుట సహజమె కదా. కాఁగాఁ దాలవ్య చకారము దంత్యమయిన పిదప నయ్యది సకారముగఁ బరిణమించుట సంభవించును. (లేదా) సాంస్కృతిక తాలవ్య చ కారము శ వర్ణమైన పిదప నది సకారమయ్యెననుటయు యుక్తి యుక్తముగనె యుండును.

II. గవలకు—

అగస్త్య = అవిసియ, అగిసియ	ప్రవాళము = పవడము, పగడము
త్రికము = తివ, తిగ.	బాంధవుఁడు = బందువు, బందుగు

గ వ లు పరస్పరము పరిణమించుటకుఁ దగిన యుక్తి యగపడదు. ఈ మార్పు పదాదీతరస్థలములలో మాత్రమె జరుగుచుండుటను ననాది కకారాదులె లోపించుట రూఢమగుటను బరిశీలింపఁగా 'క గ'లు హకార రూపమునంది (౯౧ విష.) లోపింపఁగా (౮౭ విష.) నచటి సంహితలో వకారాగమను నిల్చుట సహజమని యీ విషయమున యుక్తి నెన్నఁదగును. ఇకారాదుల

మీఁదనైతము వకారాగమము వచ్చుట కలదు (తమిళమున ఇ + అన్ = ఎ + అన్ = ఎవన్. మొ) ఇట్లు గకారము వకారమగుట రూఢమయిన పిదప వానికిఁ బరస్పర వ్యత్యాసము కలదను భ్రాంతిగలుగుటచేత వకారము గకారముగా మాఱుటయు సంభవించి యుండును.

III. పవలకు—

నిభము = నెపము, నెవము	పుష్పము = పువ్వు
కపిలము = కవిల	శపము = సపము
దీపము = దీవి	వకుళము = పొగడ
కపటము = కవుడు = కోవు	వేత్రము = పేము, బెత్తము
ద్రౌపది = ద్రోవది	వికిరము = (పికిరము) బికిరము
కాండపటము = గండవడము	

ఓష్ఠ్యములు నల్పప్రాణములు నగు పకారమునకును నట్టిదేయగు వకారమునకును బరస్పర పరిణామము సహజము. పకారము ఓష్ఠ్యము స్పృష్టము. వకారము మీఁదిపంటి స్పృష్టము, దంతోష్ఠ్యమును. ఇంతమాత్రమె (యజకువలె) వీనికి భేదముగలదు. ప్రాకృత భాషలలో నెల్లెడలను ననాది పకారము వకారమగును. "పోవః (ప్రా. ప్ర. ౨ పరి. ౧౫ సూ.) పకారస్యా యుక్తస్యానాది ప్రవర్తినో వకారాదేశో భవతి" ప్రాచీన తమిళవ్యాకరణము పేరగు 'తొల్కాప్పియము' అనునది 'తొల్కావ్యము' అనుదానినుండి వచ్చియుండునని యనేకుల యభిప్రాయము. కాని యనేకులగు తమిళపండితు లంగీకరింపరు. తొల్కాప్పియరు చేసినదిగాన నది తొల్కాప్పియమనఁబడుచున్న దందురు. ('కాప్పియరు = కావ్యకర్త' యనరాదా?)

IV. మవలకు—

హిమము = ఇవము,	పృథివి = పుడమి.
చామరము = సవరము,	

మవలు రెండును నోష్ఠ్యములు, నల్పప్రాణములును, వకారము దంతోష్ఠ్యమగుట విశేషము. మకారము సానునాసికము. వకారమున కానునాసిక్యము పాక్షికము. కాఁగా వీనిపరస్పర పరిణామము వింతకాదు.

V. లరలకు—

లవము = రవ	క్రూర = కూళ
స్థూలము = తోరము	అగరు = అగిలు
కాలము = కారు	

గీ. యతులకునువలె వర్ణైక్య మగును దఱుచు। ణనమలు తదాది వర్గబాంధవ

ముగాంచు। (కవిసం. 3 తరం. ౬౪.)

సీ. లళ నణల ... ... కాదేశంబు డత్వమగును। ...

జ్ఞణలల నత్వంబు సంభవించు (కవిసం. 3 తరం. ౬౪.)

లరలు రెండును దంతమూలీయము లెయని ఋగ్వేద ప్రాతి శాఖ్యమునఁ జెప్పఁబడెను. కొందఱు రేఫము వ ర్త్స్యమందురు.

"దంతమూలీయ స్తుత కారవర్గః" (ఋగ్వేద ప్రాతి. ౧ పటలము. 3౫ పుట) 'సకార రేఫ ల కారాశ్చ' (ఋగ్వేద ప్రా. ౧ పటల. 3౬ సూ.)

'రేఫంవ ర్త్స్య మే కే' (ఋగ్వే. - ౧ పట. 3౭ సూ.) పార్ష దవ్యాఖ్యా:—

"వర్త్స శబ్దేన దంతిమూలా దుపరిస్థాత్ ఉచ్ఛూనః ప్రదేశ ఉచ్యతే" సంస్కృతి భాషలోని రేఖాలేఖాది శబ్దముల ద్వైరూప్యము సయితము వీని సంబంధమునకు నిదర్శనమై యున్నది. "హరిద్రాదీనాంరోలః" (ప్రా. ప్ర. ౨ పరి. 30 సూ.) అనియిట్లు 'రా' వ 'లా' ప్రాకృతమునందును విధింపఁబడెను। "రలయో ర్లడయో స్తద్వ, ల్లళయో శ్శసయోరపి, వబయో ర్నణ యో శ్చాంతే. సవిసర్గావిసర్గయోః। సబిందు కాబిందుకయో। స్స్యాదభేదేన కల్పనమ్" (అహో. ౧3౯ పుట) అను భోజరాజవచనమును వీని యభేదమును వచించు చున్నది. - "శ్రోః శ్లో" "సకార రేఫయోర్మాగధ్యాం శకారలకారౌ యథాక్రమం భవతః" (షడ్భా. ౧౮౫ పుట.) అని యిట్లు మాగధీ ప్రాకృతమునందును వీని పరిణతి సూత్రింపఁబడినది.

(౧_౨౦) సంస్కృత శబ్దములలోని తాలవ్యచజలు' అ ఆ ఉ ఊ ఓ ఓ ఔ ' లతోఁ గూడిన చజలుగా మాఱి తద్భవములగునపుడవి నియతముగా దంత్యములగును. అట్లు కానపుడు వాని తాలవ్య త స్థిరపడు నట్లుచటి చజలపైనున్న 'అ' త్వ మెత్వమగుటయుఁ గలదు. అ ఆ ఉ ఊ ఒ ఓ ఔల తోఁ గూడినపుడు చజలకుఁ దాలవ్యత సంస్కృతమునందే కలదుగాని యచ్చాంధ్రమున లేదు. ఉదా. మంచము = మంచేము, చంద్రుఁడు=చందురుఁడు, చంద్రముఁడు = చందమామ, చతురంగము = చేదరంగము, చతురుఁడు = చేదురు, ఛందము (చందము) చేందము. ఛలము (చలము) చేలము. రాజు = రాచే (వాఁడు) రాజే. పంజరము = పంజేరము. చక్రము = (జక్కవ) జేక్కవ, చణ = (జణ)జేణ, గుచ్ఛము = కుచ్చు, కుజ్జము=గుజ్జు, చౌర్యము = చూఱ, జయ = జే.

(౧_౨౧) వ్యాఖ్య. యతులకు ఇత్యాది—వర్ణైక్యమనఁగా వర్ణముల కభేదము గలుగునని యర్థము. యతి విషయమున నెట్టి వర్ణమైత్రి చెప్పఁ

బడెనో యట్టిమైత్రి చొప్పునఁ దద్భవత్వమునందును వర్ణములకు మార్పు కలుగునని భావము.

ణనమలు వాని వాని వర్గాక్షరములతో బాంధవమందు ననఁగాఁ దత్తద్రూపమునఁ బరిణమించు నని భావము. ఉదా. అంగణము=అంగడి. అమ్బ= అమ్మ, మొద.

వ్యాఖ్య—లళేత్యాదికమున కర్థము స్పష్టము—

సంస్కృత శబ్దములలోని లకారమునకుఁ గొన్నియెడల 'ళ, డ, న' వర్ణములలో నే దేని యాదేశమగును. 'ల, న, 'లు దంత్యములు. నకారము సానునాసికము. లకారమున కానునాసిక్యము పాక్షికము. 'ల, ళ'లకు లఘ్వ లఘుతామాత్రభేదమె గలదు. (గోళము=గోలము. హాలి = హాళి, మొద.) అట్టియలఘు లకారమునకును, మూర్ధన్య ళకారమునకును నుచ్చారణమున మిక్కిలి సన్నికృష్ట సంబంధము రూఢమైయున్నది. 'ళ, డ' లకు మూర్ధన్యతా సంబంధము ప్రసిద్ధమె. ఉదా. లాంగలము = నాఁగలి. త్రిలింగము = తెలుఁగు = తెనుఁగు. ఖేలాకూలము = కేళాకూళి. దేవాలయము = దేవళము. నారికేళము = నారికెడము. ముకుళము = మొగడ. తాళము = తాడు (తాటిచెట్టు) వకుళము = పొగడ, ప్రవాళము = పవడము.

" రలయోర్లడయో స్తద్వల్లళయోః ... ... స్యాదభేదేనకల్పనమ్. " (లహో. ౧౩౯ పుట). "లోళః" "లకారస్య ళకారాదేశోభవతి. " (కర్ణాటక శబ్దానుశాసనము, ౨ పాదము, ౧౩౯ సూ.) "ళోలఃపై శాచ్యామ్" (షడ్భా. ౧౮౮ పుట) మున్నగు విషయము లిట స్మరింపనగును. పరిశీలింపఁగా లకారము నకారనుగా మాఱుటయె యగపడును గాని నకారము లకారమగుట తద్భవములలో నగపడదు.

(౧-౨-౨) ణకారమునకు సార్వత్రికముగ నకారాదేశమును గ్వాచిత్కముగ డకారాదేశమును గలుగును. డణలు మూర్ధన్యములు. ఉచ్చారణ సౌలభ్యాపేక్షచేత నే ణకారము నకారమగును. ణకారమునందలి యానునాసిక్యము సుఖముఖోచ్చారణమునకై లోపింపఁగాఁ బరిశిష్టనాదభూత డకారము నిల్చుట సహజమేగదా. (చూడు ౧౧౬ విష.) ఉదా.—శాణ = సాన, గుణము = గొనము (రేఫముమీఁద నీ మార్పు గలుగదు. హరణము = అరణము), అంగణము = అంగడి, గ్రామణి = గామిడి, గణన = గడన.

జ్ఞకారాంతర్వర్తి నకారము ణకారమగును. ఉదా.—విజ్ఞానము = విన్నాణము.

గీ॥ యత్వమునకు నాదేశము జత్వమగును. (కవిసం. 3 తరం. ౯ ప.)
గీ॥ శషచల కెల్లను సత్వమగును (కవి. 3 తరం. ౬ ప.)

టతవర్ణముల కన్యోన్యము మార్పుగల్గు ననుదానిచేతనే (౧౧౬ విష.) 'ణన'ల మార్పు సిద్ధించుచున్నది. అట్లయినను ణకారము నకారమగునే కాని నకారము సాధారణముగా ణకారము కానేరదని తెలుపుటకై యీ సూత్రము మరలఁ జెప్పబడెను. ఇఁక ణకారము నకారమగుట పైశాచీ ప్రాకృతమునఁ గలదు. 'నో ణనోః పైశాచ్యామ్' (షడ్భా. ౧౮౮ పుట) తక్కిన ప్రాకృతములందన్నను నకారమె ణకారమగును. ఉదా. జనః=జణో, మొ.

(౧౨౩) వ్యాఖ్య—యత్వేత్యాది - స్పష్టార్థము.

సంస్కృత శబ్దములలోని యకారము తద్భవములలో జకారమగును. అది 'అ, ఆ, ఉ, ఊ, ఒ, ఓ, ఔ' లతో నుండెనేని దన్త్యజకారముగ నేర్పడును. 'యజ'లు తాలవ్యములు. జకారము స్పృష్టము చూడఁగా యకారము మీషత్ స్పృష్టమగుట మాత్రమె భేదము గలదు. ఉదా. శయ్యా = సెజ్జ. యజ్ఞము = జన్నము. యోగి = జోగి. [illegible]. యత్నము = జేతనము. యంత్రము = జంత్రము. యాత్ర = జాతర. ద్యూతము = జూదము. కుబ్జము = గుజ్జు. కొన్నిచోట్ల యకారము లోపించు నని యీవఱకె వ్రాయఁబడెను. (౮౭ విష.) ఉదా. యశస్సు=అసము, మొ.

వైదికసంస్కృతమునందె యిట్టి మార్పు గలదు. (౭౫. విష.) ప్రాకృత భాషలలోఁ బదాది యకారము జకారమగును. "ఆదేర్యోజః" (ప్రా. ప్ర. ౨ పరి. ౩౧ సూ.) 'ఆదిభూతస్య యకారస్య జకారో భవతి.' కర్ణాటమునందును యకారము జకారమగును. 'యోజః' (కర్ణాటక శబ్దానుశాసనము, ౨ పా. ౧౮౧ సూ.) తమిళములో నియ్యది విపరీతమయి యున్నది. అందు జకారము యకారమగును. ఉ. గజః = గయమ్. (నన్నూలు, పదవియల్).

(౧౨౪) వ్యాఖ్య. శషేత్యాది అర్థము స్పష్టము—

సంస్కృత పదములలోని శషలు సకారముగ మారును. తాలవ్యాచ్చులతోనున్న సకారముగా సైతము శ వర్ణము మారుట గలదు. శషసలూష్మములు. శషలయుచ్చారణముకన్న సకారోచ్చారణమున సౌలభ్యము మిక్కిలి గలదు. ప్రాకృతమునందును గర్ణాటమునందును శషలు సకారముగా మారును. 'శషోస్సః' (ప్రా. ప్ర. ౨ పరి. ౪౩ సూ.) 'శషోర్వా సః' (కర్ణాట శబ్దానుశాసనము, ౨ పాద. ౧౩౫ సూ.) ఇట్లు మారిన సకారమె దంత్యచకారముగ మారునని యెన్నవగును. ఉదా.—శాల = సాల, ఆశ = ఆస

శల్యుఁడు = సెల్లుఁడు, శపియించు=సెపియించు, శుక్రుడు = (సుక్క) చుక్క, శాస్త్రము (సాస్త్రము) చేట్టము, శర్కర=(సక్కెర) చెక్కెర, శంక=(సంకు)-చేంకు. జంకు. శూర్పణఖ = (సుప్పనాక) చుప్పనాక, భాష = బాస, వేషము= వేసము. షట్కము = (సక్కు) చెక్కు, (చూడు ౧౧౯ విష.).

(౧౨౫) శవర్ణమును దాలవ్యాచ్చులతోఁ (ఇ, ఈ, ఎ, ఏ.) గూడిన సవర్ణమును దాలవ్య చకారముగా మాఱుటయుఁ గలదు. ఉదా. శిక్యము = చిక్కము, శిరోనామము = చిరునామ, సిందూరము=చెందిరము (చంద్రము= చెందిరము, అని కొందఱందురు).

౧౨౪-౧౨౫ విషయముల రీతి కొంత తమిళమునందును గలదు. తమిళమున శవర్ణము చకారమగును. ఇది తాలవ్యమనియె తమిళవైయాకరణులు చెప్పుదురు. అద్వైత్వమునందుఁ దమిళ చకారమును బండితులునై తము సకారముగానే పలుకుదురు. ఉదా. శంఖము = చఙ్కు. దీనిని 'సంగు' అని పలుకుదురు. పదాదీతరస్థలములలోని శవర్ణము యకారముగాను షకారము డకారముగాను సకారము తకారముగాను క్షకారము 'క్క' కారముగాను మాఱును. పదాదిని 'ష, స, క్ష' అనునవి చకారముగా మాఱును. ఉదా.- దేశః = తేయమ్ ('త్రేచమ్' అనియు నందురు). విషయః = విడయమ్. ఋషిః= ఇరుడి. ఆసనమ్ = ఆతనమ్. ('ఆసనమ్' అనియు నందురు) లక్షణమ్ = ఇలక్కణమ్. అక్షరమ్ = అక్కరమ్ (ఆధునికులు 'అట్చరమ్' అందురు.) షష్ఠి = చట్టి (సట్టియని పల్కుదురు) సభ = చవై ('సవై') అనిపల్కుదురు.) క్షేమమ్ = చేమమ్ ('సేమమ్' అనిపల్కుదురు.)

(౧౨౬) హకారము (ఘకారమై) గకారముగ మాఱును. హఘలు మహాప్రాణములు కంఠ్యములును నైయున్నవి. ఉదా. ఆహారము = ఆఘారము) ఓగిరము. సింహము = (సింఘము) = సింగము. తమిళమున హకారము కకారమగును. (అందు'గ'లేదు). దానిని హకారముగనె పల్కుదురు. ఉదా. మోహః=మోకమ్ ('మోహమ్' అనియే పల్కుదురు.) (నన్నూలు, పదలియల్, పద ప్రకరణము, ౨౦సూ.)

(౧౨౭) సంస్కృత శబ్దములలోని రేఫము క్వాచిత్కముగాఁ దద్భవత్వమున శకట రేఫమగును. అయినను లఘ్వలఘు లకారములవంటి మైత్రి వీనికి లేదని చింతామణి కర్తయాశయము. అథర్వణాచార్యు లుచ్చారణమునుబట్టి వీనికి మార్పుగలుగునని యంగీకరించెను. ''నాస్యేషాం వైధర్మ్యం లఘ్వలఘూనాం రయోస్తు నిత్యంస్యాత్॥'' (ఆంధ్రశబ్ద చింతామణి సంజ్ఞ)

ఇరి యిర యువ యుడి యేరు లాదేశంబు। లగుఁగొన్నిపదముల కయుగనేత్ర॥
(కవిసంశయ. ౩ తరం. ౪ ప.)

"లఘుర్భవేద్గురుః క్వచిత్। చిద్గురుశ్చ లఘుర్భవేత్। ఉచ్చారణస్య కల్పత్వా। న్నిదానంత్ర సద్వచః॥" (వికృతి వివేకము)

ఉదా.—భీరుక = పిఱికి, పరుఁడు = పెఱ, చౌర్యము = చూఱ, కారిక - కాఱియ, మూర్ఖుఁడు = మొఱకు. మొద. బాలవ్యాకరణకర్త దద్భవములందు శకటరేఫము లేదనిచెప్పఁగాఁ (సంజ్ఞ. ౧౮) బైరీతి నుదాహృతులను జూపి ప్రౌఢవ్యాకరణ కర్త "తద్భవంబులయందును శకటరేఫము కలదు" అని సూత్రించెను. (ప్రౌఢ. సంజ్ఞ సూ. ౯) ఈ విషయము రేఫ శకటరేఫ వైర సందర్భమున విపులముగ విమర్శింపఁ బడును. (౨౮౩ విష.)

(౧౨౮) వ్యాఖ్య. ఇరీత్యాది - స్పష్టము.

ఉదా. సాక్షి = సాకిరి, భిక్ష = బికిరము, అర్ఘ్యము = అగ్గువ, ప్రేమ= ప్రేముడి, దేవి = దేవేరి. వీనిలో బికిరము వికిరశబ్ద భవమనియు (౧౧౯ వి.) 'అగ్గువా' దులు స్త్రీప్రత్యయాంతములనియు (౮౧ వి.) నీవఱకు వ్రాసి యున్నాను.

కవిసంశయ విచ్ఛేదమున నింకనుఁగొన్ని యీక్రింది విధములగు వికృతులు చూపఁబడినవి కాని యవి శాస్త్రసమ్మతములనిగాని, యనుభవానుకూలములనిగాని, తోఁచనందున వానిని మూలమునఁ జేర్చి విసరింపలేదు. వాని నిటఁజూపుచున్నాను.

(౧౨౯) "రేఫలకు ... ...డత్వమగును (౩ తరం. ౬ ప.) "సంగరము= జగడము" అని యుదాహరింపఁ బడెను. లరలన్యోన్యము మాఱునుగాన రేఫము లకారముకాఁగా దానికి డకారము వచ్చిన రావచ్చునేమోగాని యీ యుదాహృతి యంత సరియై యున్నదని తోఁచదు. సంగరశబ్దములోని పదాది స్వరముమీఁది నిండుసున్న యూరకయే లోపించినదనుట సరికాదుగదా. 'కావ్యనే వైకృత దీపికలో జేగడమనునది ఝకటశబ్ద భవమని యుదాహరింపఁ బడినది. "ఝకటః = అ-(సీ) కలహః." (సర్వశబ్దసంబోధిని)

(౧౩౦) "హజబలకు బిందుపూర్వములయ్యేనేని। గత్వమాదేశమగుచుండుఁ గాలకంఠ (కవి. ౩ తరం. ౯ ప.) హకారము గకారముగ మాఱిన మాఱవచ్చును. (౧౨౬ వి.) కాని బిందుపూర్వకములయిన జబలు గకారము లగుటకు బీజమగపడదు. "సింజిని = సింగిణి; కంబళము = గొంగళి" అని యుదాహరింపఁ బడెను. శబ్దరత్నాకరమున 'గొంగళి' శబ్దము దేశ్యముగా

వ్రాయఁబడినది. సింగిణి శబ్దము 'శార్ఙ్గ' శబ్దభవమని వైకృతదీపికలో నుదాహరింపఁబడి యున్నది.

(౧౩౧) గీ॥ "ఊష్మలంతస్థములు భేదమొందకుండు" (కవిసం-౩తరం. ౮ ప-) ఊష్మాంతస్థములు యథేచ్ఛముగ నన్యోన్యము మాఱుచుండు నను టలో యుక్త్యనుభవము లగపడవు. "గృహము = గివము ; గుహా = గవి; కలశము = కడవ; కుటీరము = గుడిసె ; శేఫాలిక = వావిలి; వైశ్యులు = బేరులు" అని యుదాహరింపఁ బడెను.

ఇందలి కడవ శబ్దము 'కటాహ' శబ్దభవమని వైకృతదీపికలో వ్రాయఁ బడెను. ఇది కొంత సరిగా నున్నట్లు తోఁచుచున్నది. కటాహ శబ్దములో హకారము లోపింపఁగా (౮౭ వి.) నచటి సంహితలో వకారము (౮౦ వి.) వచ్చిన దన నగును. ఈరీతినె 'గుహ = గవి' అనుదానిని సాధింప నగునుగాని, యది దేశ్యముగ శబ్దరత్నాకరమున నుదాహరింపఁబడెను. 'గివము' శబ్దము (గృహ = గిల = గివ) బ్దరత్నాకరాది కోశములలో నగపడదు. 'గుడిసె' శబ్దము కుటీర శబ్దమునుండి పుట్టినని వైకృత దీపికలో వ్రాయఁబడెను. కాని యందు 'సె' వర్ణము చేరుటకుయుక్తి కానిపింపదు. 'వావిలి' శబ్దము దేశ్యముగా శబ్దరత్నాకరమున నుదాహరింపఁబడెను. 'బేరులు' అనునది 'వ్యవహారి = బేహారి, బేరి' అను రీతిని సాధింపనగును.

(౧౩-౨) గీ॥ "అచ్చులకు వత్వ మాదేశమగును" (కవిసం. ౩ తరం. ౧౦ ప.) ఇట్టి వకారాగమమునకును యుక్త్యనుభవములు కనఁబడవు. "అన్నము = వణ్ణము; అశ్వము = వారువము; ఉష్ణము = వెచ్చ ; ఓఢ్రము= వడ్డె" అని యుదాహరింపఁబడియెను. ఇందలి "వణ్ణము, వడ్డె" అను పదము లేకోశమునందును నగపడవు. మఱియు "ప్రథమదిక్కున నొడ్డె పాత్ర సామంతుల దట్టించి కంబము మెట్టుగొనియె" మొదలగు ప్రయోగ ములచే వడ్డెశబ్దము గ్రాంథికము కాదని స్పష్టమగుచున్నది. 'వెచ్చ, వారు వము' శబ్దములు శబ్దరత్నాకరమున దేశ్యములుగ నుదాహరిపఁబడెను. "వారువము" అనునది 'అశ్వము' అను దానికన్న 'అర్వము' అను దానికి సన్నిహితముగా నున్నది. కిట్టెలు దొరగారి కన్నడ కోశమున నిది బాడబ శబ్దభవముగా వ్రాయఁబడియున్నది.

(౧౩౩) "తాలకును యాలు జనియించు నీలకంఠ" (కవిసం. ౩ తరం. ౧౧ ప.)

"రాత్రి = రేయి ; వక్త్రము = వాయి" అని యుదాహరింపఁ బడెను. ఈ వికృతికిని యుక్త్యనుభవములు కానరావు. వాయిశబ్దము వాక్

ఛబ్దభవమని వైకృత దీపికలో వ్రాయఁబడియున్నది. 'రాత్రి' శబ్దమునందలి తకార రేఫములు లోపించి స్వరము శేషింపఁగా సంహితలో యకారాగమము వచ్చినదనిన ననఁదగునేమో గాని తవర్ణమునకు యకారాదేశమగు ననుట మాత్రము సరికాదనుటకు సందియము లేదు.

(౧౩౪) "కలుగు బంధుత్వ మనునాసికలకు నెపుడు" (కవిసం. 3 తరం. ౧౧ ప.) 'జ, ఞ' లు తెనుఁగున లేవు. 'ణ, నల' కన్యోన్య వ్యత్యాస మంగీకృతమైయున్నది. ఇఁక 'ణకారమునకు మకార మాదేశమగు నను విషయము యుక్త్యనుభవదూరమైయున్నది. ఉదా. ద్రోణము = తూము ; ఫణి = పాము ; ద్రోణశాకము = తుమ్మి. ఇందలి పాము శబ్దము దేశ్యముగ శబ్దరత్నాకరమున వ్రాయఁబడెను. తుమ్మిశబ్దము తుమ్మ్యాశబ్దభవమనియు, తూముశబ్దము తుమ్బికాశబ్దభవమనియు వైకృత దీపికలో నుదాహరింపఁబడెను.

(౧౩౫) "అదుకఁబడుఁ గ్రార లొక కొన్ని పదములకును" (కవిసం. 3 తరం. ౧౧ ప.) "తంతువు=త్రాఁడు; కబరి=క్రొమ్ముడి" అని యుదాహరింపఁబడి యున్నవి. ఈ వికృతియు యుక్తికిఁగాని, యనుభవమునకుఁగాని సరిపడి యుండలేదు. "త్రాడు, క్రొమ్ముడి" శబ్దములు దేశ్యములని శబ్దరత్నాకరమున నుదాహరింపఁబడెను. "క్రొత్త + ముడి" అను పదముల మేళనమున సిద్ధించుచున్న క్రొమ్ముడి శబ్దమును గబరీ శబ్దభవమనుట కేవల ప్రామాదికమై యున్నది.

కవిసంశయ విచ్ఛేదములోని తద్భవ ప్రకరణములోని కొలఁదినడిన సూత్రములు నే నిందుదాహరించిన సూత్రములచేతఁ గతార్థములయి యుండుటం జేసి వానిని మూలముగ నుదాహరింపలేదు. వాని పునరుక్తత యిటఁ జూపఁబడుచున్నది.

(౧౩౬) "గిలుక .. . క్రారయుఁ గియ్య దొలఁగు"

(కవి. 3 త. ౨ ప.)

(౧౩౭) "తొలకు జసలు కకారంబు చేకూరు" (కవి. 3 త. ౬ ప.)

ఇందు గిలుక క్రారి కియ్య దొలఁగుటయు, తొలకు జస కకారములు వచ్చుటయు, "౬-౨-౬-3" విషయములకు మూలములగు "అనుఁగు లగును... ..." "ద్విత్వ వర్ణంబులకును మీఁదిదియయొండె... .." అనునవి మొదలగు సూత్రములచేతనే సిద్ధించునుగదా,

(౧౩౮) " ద ధలకు ట ఢలకాదేశంబు డత్వమగును "

" వత్వమునకు ... ... పత్వంబు ... ... లగున్ ... ... "

(కవిసం. 3 తరం. ౬. ౭. ప.)

(౧౩౯) " ఖత్వమునకు వరుస కత్వము। గత్వంబగు చుండు శైల కన్యాభరణా " (కవిసం. 3 తరం. ౨ ప.)

ధకారము " వర్గంబుల ... ...(౬ ప.)" అను సూత్రము చేతనే దకారమగును. ఇఁక దకారము " కలుగు బంధుత ... ... " (కవిసం. 3 తరం. 3 ప.) అను సూత్రముచేతనే డకారము కాఁగలదు. అట్లె ఢకారము సైతము 'వర్గంబుల' (కవిసం. 3 తరం. ౬ ప.) అను దానిచేతనే డకారము కాఁగలదు. 'ట, డ' (౬ ప.) అనుదానిచేతనే టకారము డకారము కాఁగలదు. అట్లే 'వ, ప' (కవిసం. 3 తరం. ౬ ప.) అను దానిచేతనే వకారమునకు పత్వము కలుగును'. పయి రీతినే " వర్గంబుల ... ... " (కవిసం. 3 తరం. ౬ ప.) అను సూత్రముచేత 'ఖ' కారము 'క' కారమగుచున్నది. "కగల కిన్యోన్య సంప్రాప్తి ... ... " (౬ ప.) అను దానిచేతనే యట్టి (ఖకారదేశ) కకారము గకార మగుచున్నది.

(౧౪౦) ఈ సందర్భమున సూరకవిగారు చెప్పిన (౧౨౯—౧౩౯) పదివిషయము లందలి వికృతి సూత్రములును సంభావ్యములుగ నున్నట్లగపడ లేదు. తక్కినను నేనంగీకరించిన తద్భవములలో నయితము కొన్నిటి విషయమున నభిప్రాయభేదము లుండవచ్చును. దేశ్య తద్భవములను విడఁదీయుట సుకరముకాదు. ఘుణాక్షర న్యాయమునఁ గొన్ని దేశ్యములె యాకారమునందును నర్థమునందును సంస్కృతశబ్దములను బోలియుండుటచే నవి తద్భవములను నభిప్రాయము కలుగవచ్చును. కాల విప్రకృష్టతచేఁ గొన్ని తద్భవము లత్యధిక వికృతి నందుటచే సంస్కృత శబ్దముల పోలిక స్ఫురింపమింజేసి దేశ్యములను తలంపు కలుగవచ్చును. ఏది యెట్లయినను ప్రకృతి వికృతి భావమును గల్పించు శబ్దముల సంబంధము శబ్దతత్వ శాస్త్ర సమ్మతమును సంభావ్యమును నై యుండుట మాత్ర మావశ్యకమని యెన్నవగును.

ఇది తద్భవ ప్రకరణము.



అక్షరప్రకరణము.

శ్లో॥ అనుప్రదానాత్సంసర్గాత్। స్థానాత్ కరణవిభ్రమాత్।
జాయతే వర్ణవైశేష్యం। పరిమాణాచ్చ పంచమాత్॥

వైయాకరణ పారిజాతమనెడు సీతారామపండితీయ వ్యాఖ్య.

—— అక్షరప్రకరణము. ——

(౧౮౧) 'ఏషాతయో ర్భవేద్వికృతిః' అను చోఁప్పున వికృతు లేర్పడుటలో సంస్కృతవర్ణము లెంతవఱకు లోపించునో యనువిషయమును విశదపఱచుటకయి నన్నయభట్టారకుఁడు సంస్కృత వర్ణసమామ్నాయ సంఖ్యను "ఆద్యాయా" ఇత్యాది సూత్రముతోఁ జెప్పుచున్నాఁడు. ఆంధ్రవిద్యార్థు లెట్లును సంస్కృతమును జదివెదరన్న తలంపున నట్టివర్ణసమామ్నాయమును నట్టివర్ణముల యుత్పత్తివిషయమును వివరింపఁడయ్యె. అట్టి వర్ణస్వరూప నిరూపణ విషయమును వర్ణోత్పత్తి విషయమును నన్నయభట్టారకుఁడేగాక యథర్వణుఁడును వివరించి యుండమింజేసి "అనుప్రదానా" దిత్యాద్యభి యుక్తోక్తి మూలముగ గ్రహింపఁబడి వివరింపఁ బడుచున్నది.

వ్యాఖ్య.—అనుప్రదానాత్ = గళవివరసంకోచ వికాసరూప బాహ్యప్రయత్న భేదమువలనను, ప్రాణవాయు సంసర్గమునందలి మహత్త్వాల్పత్వముల వలనను; స్థానాత్ =జిహ్వాప్రదేశమును స్పృశించెడి జిహ్వామూల తాలుమూర్ధాది స్థానభేదములవలనను, కరణ విభ్రమాత్ = ఆ యాస్థానములను స్పృశించు జిహ్వాప్రదేశ స్పర్శనాది వ్యాపార విశేషములవలనను, (లేదా) ఓష్ఠోప సంహారాదులగు వ్యాపార విశేషములవలనను, పంచమాత్ = అయిదవదగు, పరిమాణాత్ = హ్రస్వదీర్ఘాది మాత్రాపరిమాణ విశేషమువలనను, వర్ణవైశేష్యం = వర్ణవిశేషత, జాయతే = కలుగును.

నిశ్వాసవాయువు శ్వాసకోశములనుండి వాయుమార్గ ద్వారముగ నభిప్రాయావేదక శబ్దప్రయోగేచ్ఛా సహకృతమై వచ్చునపుడు కలిగెడి బాహ్యాభ్యంతర ప్రయత్నాదులచేత ధ్వనియై విధ్యము సంభవించును. ఈ విషయమె ఋగ్వేద ప్రాతిశాఖ్యమున నీక్రిందిరీతిని జెప్పఁ బడియున్నది.

"వాయుః ప్రాణః కోష్ఠ్యమనుప్రదానం ; కంఠస్యఖే వివృతే సంవృతేవా। ఆపద్యతే శ్వాసతాం నాదతాంవా, వక్త్రీహాయామ్"(౧౩ ప ౧సూ.)

"ప్రయోక్తురీహా గుణసన్నిపాతే। వర్ణీభవన్ వర్ణవిశేష యోగాత్।
ఏకః శ్రుతీః కర్మణాప్నోతి బహ్వీః" (౧౩ పటలము, ౧౩ సూ.)

(ప్రాణవాయువు వక్తయొక్క శబ్ద ప్రయోగేచ్ఛతో సహకృత మగుచు (కోష్ఠ్య మనుప్రదానమ్) గళవివరముయొక్క (కంఠస్యఖే) వివృతి సంవృతులచేత శ్వాసనాద భేదముల నందును. ఏకవిధమెయగు ప్రాణవాయువు వక్తయొక్క యిచ్ఛా విశేషములచేతఁగల్గు వివిధప్రయత్నములచేత వివిధ శ్రుతులను బొందుచున్నది.)

(౧౪౨)—పయివిషయమునఁ బాణినీయ శిక్షయందును నీక్రిందిరీతిని జెప్పఁబడియున్నది.

"ఆత్మా బుధ్యా సమేత్యర్థాన్ । మనోయుఙ్క్తే వివక్షయా ।
మనః కాయాగ్నిమాహన్తి । స ప్రేరయతి మారుతమ్ ।... ...
సోదీర్ణో మూర్ధ్న్యభిహతో । వక్త్రమాపద్య మారుతః ।
వర్ణాన్ జనయతే తేషాం । విభాగః పంచధా స్మృతః ।
స్వరతః కాలతః స్థానాత్ । ప్రయత్నానుప్రదానతః ।
ఇతివర్ణవిదః ప్రాహు । ర్నిపుణం తన్నిబోధత ।
ఉదాత్త శ్చానుదాత్తశ్చ । స్వరితశ్చ స్వరాస్త్రయః ।
హ్రస్వోదీర్ఘః ప్లుతఇతి । కాలతో నియమా అచి ॥ ..."

ఇందు 'అనుప్రదానా' దిత్యాదికారికలోని 'సంసర్గాత్' అను దళము వివరింపఁబడలేదు. 'పరిమాణాత్' అనుదానికి బదులుగా నిందలి 'కాలతః' అనునదే చెప్పఁదగియుండఁగా 'స్వరతః' అను విశేషదళము చేర్పఁబడినది. కాని యుదాత్తాది స్వరవైశేష్యమునుబట్టి వర్ణవైశేష్యము నంగీకరించుట సంప్రదాయము కాదు.

"ఉచ్చై రుదాత్తః" (తైత్తి. ౧ అధ్యా. ౩౮ సూ.)
"నీచై రనుదాత్తః" (తైత్తి. ౧ అధ్యా. ౩౯ సూ.)
"సమాహారః స్వరితః" (తైత్తి. ౧ అధ్యా. ౪౦ సూ.)

"సమానే స్థానే మూర్ధ్న ఆసన్నే ఉపరిభాగే జాతేన ప్రయత్నేన ఉచ్చార్యమాణః స్వర ఉదాత్తగుణకత్వా దుదాత్త సంజ్ఞోభవతి. సమానే స్థానే హృదయాసన్నే అధోభాగే జాతేన ప్రయత్నేన ఉచ్చార్యమాణః స్వరః అనుదాత్త గుణకత్వా దనుదాత్త సంజ్ఞోభవతి. సమాహారం ఉభయో స్సంభేదాత్మకః ... ..." (వైదికాభరణ వ్యాఖ్య.).

అచ్చులు నాదములని ముందు విశదీకరింపఁబడును. (౧౫౧. వి.) అట్టి యచ్చుల నాదముయొక్క యుచ్చత్వ నీచత్వములచేత వాని కుదాత్తత్వా నుదాత్తత్వములు కల్గును. అట్టి స్వరవిశేషములు కలవి గనుకనే వానికి స్వరములను సంజ్ఞ కల్గెనని యీక్రిందిరీతి నువ్వటుఁడు చెప్పియున్నాఁడు.—

శ్లో॥ ఏకమాత్రో భవేద్ధ్రస్వః। ద్విమాత్రో దీర్ఘ ఉచ్యతే।
త్రిమాత్రస్తు ప్లుతోజ్ఞేయః। వ్యంజనం త్వర్ధ మాత్రకమ్॥

"ఉదాత్తాను దాత్తస్వరితి ప్రచయా ఏవ్వాక్షరేషు (స్వరేషు)స్థితాః స్వర్యంతే శబ్ద్యంతఇతి స్వరాః" (ఋగ్వేద ప్రాతిశాఖ్యము. పార్షదవ్యాఖ్య. ౨౦. పుట).

(౧౮౩)— పయిరీతి నీ యుదాత్తతాదులు **నాదమునందలి** యుచ్చత్వ నీచ**త్వా**దికమును **మాత్ర**మే మూలముగాఁగొని వ్యవ**హ**రింపఁ **బడును గాన** నియ్యవి స్వరపరి**మా**ణములోఁ జేర్పఁబడవు. కావుననే **వీ**నివలనఁ గలుగుభేదములకుఁ బ్రాతిశాఖ్యములలో వర్ణసమామ్నాయమునఁ బృథగ్గణనము లేదు. అక్కారణముననే **వర్ణ వైశేష్యమును** ...పుభేదములను జెప్పుచున్న "అను ప్రదానాదిత్వాది ప్రకృతి కారికలో నీ భేదము పేర్కొనఁ బడదయ్యెనని యెఱుంగునది.

(౧౮౪)— **వ్యాఖ్య**—నన్నయాథర్వణులు **వి**వరించి **యుం**డమింజేసి వర్ణోచ్చారణ పరిమాణమును **దెల్పు**నట్టియభియుక్తోక్తకారిక యిచట మూలముగ గ్రహింపఁబడెను. స్వరముల విషయమున వర్ణ పార్థక్యమును గలిగించునది గుటచేత సి పరి**మా**ణ భేదము మున్ముందుగ వివరింపఁ బడుచున్నది. ఏక**మాత్రః**= ఉచ్చారణమున నొక్క మాత్ర కాలముగలది, హ్రస్వః=హ్రస్వము, **భవేత్** = అగును; ద్విమాత్రః = ఉచ్చారణమున రెండు **మాత్రల** కాలము గలది, దీర్ఘః= దీర్ఘమని, ఉచ్యతే= చెప్పఁబడును. త్రిమాత్రస్తు = ఉచ్చారణమున **మూఁడు మా**త్రలకాలము గలది. ప్లుతః=ప్లుతమని, జ్ఞేయః = తెలియఁదగినది. వ్యంజనమ్ = వ్యంజనమనఁగా హల్లు అర్ధ**మా**త్రకమ్ = ఉచ్చారణ**మున** నర్ధమాత్ర కాలము గలది.

(౧౮౫) **ఈ**సందర్భ**ము**న **మా**త్రాకాల పరిమితిని గుఱించి యీక్రింది రీతిని బాణినీయశిక్షలోఁ జెప్పఁబడియున్నది.

" చాషస్తు వదతే మాత్రాం। ద్విమాత్రం త్వేవ వాయసః।
శిఖీ రౌతి త్రిమాత్రంతు। నకుల స్త్వర్ధమాత్రకమ్॥ "

క**ర్ణా**ట శబ్దాను శాసనవ్యాఖ్యలో నీక్రిందరీతి **నుదాహరింపఁ బడెను.** (3. సూత్రము)

" చటకో రౌత్యేకమాత్రం। ద్విమాత్రం **రౌతి వా**యసః॥
త్రిమాత్రంతు శిఖీ రౌతి। నకుల స్త్వర్ధ మాత్రకమ్॥ "
(చటకము = ఊరఁబిచ్చుక.)

పాలపిట్ట రుతమున (లేదా) ఊరఁ బిచ్చుక రుతమున నేకమాత్రాకాలమును, కాక రుతమున ద్విమాత్రాకాలమును నెమలి యఱపునఁ ద్రిమాత్రాకాలమును ముంగిస రుతిలో నర్థమాత్రాకాలమును బట్టునని పయి కారికల కర్థము నెన్నునది. కుక్కుట రుతమున వరుసగా మూఁడు కాలములును వేర్వేఱ వినఁబడునని వైయాకరణులు చెప్పుచున్నారు. కుక్కుటరుతే ఉకారస్య ప్రసిద్ధత్వా దకారాదయోనోక్తాః సూత్రకారేణ. (సిద్ధాంతకౌముదీ టిప్పణము. 3పుట). ప్రాతఃప్రాతస్స ముత్థాయ। క్రమాత్త్రీన్ శుద్ధకంధరః హ్రస్వదీర్ఘ ప్లుతాన్ రౌతి। కృకవాకు రనాతురః॥ (కర్ణాట శబ్దాను శాసనవ్యాఖ్య, మకరందవాఖ్య 3 సూత్రము).

హ్రస్వాకారమును బల్కుకాలము మాత్రాకాలమనుచు నీ క్రిందిరీతిని దైత్తిరీయ ప్రాతిశాఖ్యమునఁ జెప్పఁబడి యున్నది.

"అకారశ్చ" (౧ అధ్యా. 3౨ సూ.) "తేనచసమానకాలః స్వరః" (33 సూ.) "ద్విస్తావాన్దీర్ఘః" (3౫ సూ.) "త్రిఃప్లుతః" (3౬ సూ.) "హ్రస్వార్ధకాలం వ్యంజనమ్" (3౭ సూ) "అకారో హ్రస్వసంజ్ఞో భవతి ... ... అకారేణ తుల్యకాల స్స్వరోపిహ్రస్వ సంజ్ఞో భవతి ... ... హ్రస్వాద్ద్విగుణ కాలః ... ... దీర్ఘసంజ్ఞో భవతి ... ... హ్రస్వత్రిగుణకాలః ... - ప్లుతసంజ్ఞో భవతి ... . వ్యంజనం హ్రస్వార్థ తుల్యకాలం అర్థమాత్రా కాలంభవతి" (వైదికా భరణవ్యాఖ్య)

"స్వస్థోయువా ఋజుశ్శ్వాస। ఉచ్చర త్యక్షరం లఘు।
కాలేన యావతా సాస్యా। న్మాత్రేతి మునయో విదుః
అంగుళిస్ఫోటనం యావత్। కాలేమాత్రేతిసూచ్యతే।" (అంగుళిస్ఫోటనం = మిట్టకాయ) (కర్ణాటశబ్దాను శాసనము. 3. సూ. మకరందవ్యాఖ్య.)

ఈ క్రింది సూర్యసిద్ధాంత వచనములను బట్టి మాత్రాకాల నిర్ణయము చేయుట కవకాశ మగుపడుచున్నది.

"తీక్ష్ణ సూచ్యాబ్జ పుష్పస్య। దళభేదస్త్రుటిర్భవేత్। తచ్ఛతం లవమిత్యుక్తం। తత్త్రింశస్తు నిమేషకం। నిమేషైస్స్తవింశత్యా। కాలోగుర్వక్షరస్తతః। దశగుర్వక్షరోచ్చార। కాలఃప్రాణ స్సమీరితః। షడ్భిఃప్రాణై ర్వినాడీ స్యాత్। తత్షష్ట్యా నాడికాస్మృతా। నాడీషష్ట్యాతు నాక్షత్ర। మహోరాత్రం ప్రకీర్తితమ్" (గూఢార్థదీపికతో ముద్రితనుగు సూర్యసిద్ధాంతమున "షడ్భిః ప్రాణైః ... ... " అనునది మొదలుగిమాత్రమె యున్నది.

"వాఁడిగల సూఁది మొనతోఁ దామరపూ రేకును బొడుచుటకుఁ బట్టు కాలము 'త్రుటి.' నూఱుత్రుటు లొక లవము. ముప్పదిలవము లొక నిమేషము

ఇరువదేడు నిమేషము లొక గుర్వక్షరము పలికెడికాలము. పది గుర్వక్షరములు పలుకుకాల మొకప్రాణము. ఆఱుప్రాణము లొకవినాడిక. అఱువది వినాడిక లొకనాడిక. అఱువదినాడిక లహోరాత్రకాలము.'' అని పై శ్లోకముల కర్థము. కావున మాత్ర యనఁగా నలువదివేల యేనూఱు త్రుటులకాలమని తేలుచున్నది. అనఁగా నొక సెకండులో నయిదుమాత్రలు పలుకవచ్చునని తాత్పర్యము. దీనినిబట్టి మాత్ర యనఁగా సెకండులో నయిదవ వంతు కాలమని తేలుచున్నది. కావున నయిదు కందపద్యములు చదువుటకొక మినెటుపయిని నాల్గు సెకెండ్లు పట్టునని యెన్నఁగును. కందము పదునాఱు చతుర్మాత్రాగణములు కలదనఁగా నఱువదినాల్గు మాత్రలు గలది కావున గంటకు నేకాశీత్యధికద్విశత కందపద్యములు చదువవచ్చునని గ్రహింపవలెను.

సమాసమునందలి పదములను బృథక్కరించుటలో నయ్యెడి కాలము మాత్రాకాలమనుచు నీక్రిందిరీతిని ఋగ్వేద ప్రాతిశాఖ్యమునఁ జెప్పఁబడియున్నది.

''మాత్రా హ్రస్వః; తావదవగ్రహాంతరమ్; ద్వేదీర్ఘః. తిస్రః ప్లుత ఉచ్యతే స్వరః''

పార్షద వ్యాఖ్య:—'' హ్రస్వ స్వరో మాత్రా కాలో వేదితవ్యః ... ... అవగ్రహః - నానాగ్రహైస్సమాస వర్తినోః పదయోః పృథక్కరణమ్. మాత్రా కాలం భవతీత్యర్థః. పురః, హితమ్, రత్న ధా, తమమ్; ద్విమాత్రా కాలో దీర్ఘస్వరో వేదితవ్యః ... .. స్వరసంజ్ఞా ప్లుతస్యానేన విధీయతే. సచ తిస్రో మాత్రా భవతి.''

'క్త' అనునది యేకమాత్రాకమనియే గ్రహింపవలయును. కకార తకారములు కలిపి యొక్క మాత్ర యనియు, 'అ' కార మొకమాత్ర యనియు లెక్కించి యద్దానినిద్విమాత్రాకముగా గ్రహింపరాదు. స్వరముతో నెన్ని హల్లులున్నను నందలి స్వరము నుచ్చరించుకాలములోనే యా హల్లుల యుచ్చారణముసైతము జరిగిపోవును గాన వాని పరిమితిని వేఱుగఁ బరిగణింపఁ దగదు. 'కన్' మున్నగు చోటులందలి స్వరపూర్వకమగు హల్లు నుచ్చరించునపుడే యర్ధమాత్రాకాలము వేఱుగఁ బట్టునని గ్రహింపవలయును. కావుననె యిట్టిది గురువుగా నాంధ్రవైయాకరణులు తలంచుచున్నారు. సంస్కృతమున నిట్టిది లఘువుగ నెన్నఁబడును. భుజ్ మున్నగు ధాతువులు లఘూపధకము లనియుదాహరింపఁ బడుచున్నవి. ఆంధ్ర వైయాకరణుఁడే యైన సూరిగారు సైతము సంస్కృత సమధాతువులగు 'భుజించు' మున్నగు

వానిలోని 'భుజ్' మున్నగు భాగములు గురు విరహితములనియె యుదాహరిం
చెను. " లఘ్వోః కాక్షర పూర్వక్రియాంతిమస్యానయో భవేదిద్వౌ " అని చింతా
మణియుఁ జెప్పుచున్నది. సంయుక్తాక్షరము పరమందున్నపుడు పూర్వాక్షరము
యొక్క యుచ్చారణమున నూనిక సంభవించును. అట్లద్దాని నూఁది పలుకు
టలో నయ్యది హ్రస్వమయ్యును ద్విమాత్రాకాలము పట్టునని గ్రహింప
వలెను. " మాత్ర యనఁగా నక్షరావయవము. క్ చ్ మున్నగునవి మాత్ర
లనఁబడును " అను నాథుని కాశికా మింపులకు విరుద్ధము.

(౧౭౬) ఋ ఌ వర్ణముల యుచ్చారణమున ర ల సంపృక్త స్వరము
వినఁబడుచున్నను నవి ప్రత్యేకముగ నొక్కొక్క మాత్ర కాలముగలవే
యనియు వానియందు మొదటి స్వర భాగము పాదమాత్రాకమనియు
వానిలోని వ్యంజనమర్ధ మాత్రాకమనియుఁ దర్వాతిది పాదమాత్ర స్వర
భాగమె యనియు వరరుచి చెప్పియున్నాఁడు.

" స్వరభక్తి స్వరూపంతు విస్పష్టం వ్యాచష్టే వరరుచిః—' ఋకా
రాదిరణుమాత్రా, రేఫోఽర్ధమాత్రా, శేషాస్వరభక్తి రణుమాత్రా ' ఇతి
అస్యాయమర్థః—

'ఇన్ద్రియా విషయో యోసా । వణురిత్యుచ్యతే బుధైః ॥ చతుర్భి రణు
భిర్మాత్రా । పరిమాణ మితి స్మృతమ్ ' మాత్రికస్య ఋకారస్యాదిరణు
మాత్రః స్వరభాగం మధ్యే రేఫ అర్ధమాత్రః, అంత్యేప్యణు మాత్రః
స్వరభాగః । ఏతత్ ఋకార స్వరూపమ్. " (త్రిభాష్య రత్నవ్యాఖ్య,
'రేఫోష్మ..' అను ౨౧ అధ్యాయపు ౧౫ సూత్రపువాఖ్య. తైత్తిరీయ
ప్రాతిశాఖ్యము. ౭౨౬ పుట.)

" ఋకారల్కారౌ హ్రస్వౌ " (తై. త్రి. ౧ అధ్యా. ౩౧ సూ) ఋకార
శ్చ ఌ కారశ్చ హ్రస్వ సంజ్ఞౌ భవతః " (త్రిభాష్య రత్నవ్యాఖ్య) " తేనచ
సమానకాలః స్వరః ఇతి (౧ అధ్యా. ౩౩ సూ) వక్ష్యమాణే నాత్రాపి సిద్ధే
పృథగ్వచనం మాత్రా వైషమ్య శంకా నివృత్యర్థమ్. (వైదికాభరణ)

(౧౭౭) ఇంక ననుస్వారము విసర్గమువలెనె వ్యంజనమగుటంజేసి
యయ్యదియు నర్ధమాత్రా కాలికమే యనఁ జనదనియు నయ్యదిమాత్రా
కాలికమనియుఁ బ్రాతిశాఖ్యములలోఁ జెప్పఁబడియున్నది. ఇంతియగాక
యనుస్వారము హ్రస్వపూర్వకమగునపుడు పూర్వస్వరములోని యణుభాగ
మనఁగాఁ బాదమాత్రా భాగ (అర్ధమాత్రా భాగమని కొందఱు) మను
స్వారమున సంక్రమించుననియు నక్కారణమున నట్టి యనుస్వారము పాదా
ధిక (అర్ధాధిక) మాత్రాకమగుననియు, నచటి పూర్వాచ్చు పాదోన (అర్ధోన)

మాత్రాకమగుననియు నట్లె దీర్ఘపూర్వకానుస్వారము పాదోన (అర్ధోన) మాత్రాకమనియు నచటి పూర్వస్థదీర్ఘ స్వరము పాదాధిక (అర్ధాధిక) మాత్రాకమనియుఁ గొందఱు తలంచెదరని యీ క్రిందిరీతిని ఋగ్వేద ప్రాతిశాఖ్యమునఁ జెప్పఁబడియున్నది.

"హ్రస్వార్ధ స్వరభక్త్యా సమాప్తా మనుస్వార స్యోపధామాహు రేకే। అనుస్వారం తావతై వాధికంచ హ్రస్వోపధమ్॥ (౧౩ పట. ౩౨ సూ.) "దీర్ఘ పూర్వంత దూనమ్" (౧౩ పటలము, ౩౩ సూ.)

పార్షద వ్యాఖ్య:—"హ్రస్వా మనుస్వారో పధామ్ అర్ధస్వర భక్త్యా అసమాప్తామ్ పాదమాత్రయావా అర్ధమాత్రయావా న్యూనామ్ ఆహు రేకే ఆచార్యాః. అనుస్వారంచ తావతా కాలేన అధికమ్... ...దీర్ఘ పూర్వ మనుస్వారం తథైవార్ధ స్వరభక్త్యా న్యూన మాహుః దీర్ఘా ముపధాం తావతై వాధికాంచ... ..."

శుక్ల యజుః ప్రాతిశాఖ్యమున హ్రస్వ పూర్వకానుస్వార మర్ధాధిక మాత్రాకమనియు నచటి హ్రస్వ స్వరమర్ధ మాత్రాకమనియు నట్లె దీర్ఘ పూర్వకానుస్వార మర్ధ మాత్రాకమనియు నచటి పూర్వస్థ దీర్ఘస్వర మధ్యర్ధ మాత్రాక మనఁగా నర్ధాధిక మాత్రాకమనియుఁ జెప్పఁబడియున్నది.

"అనుస్వారో హ్రస్వ పూర్వోఽధ్యర్ధ మాత్రా పూర్వా చార్ధ మాత్రేతి" (శుక్ల. ౪ అధ్యా. ౧౪౮ సూ.)

"దీర్ఘాదర్ధ మాత్రా పూర్వాచాధ్యర్ధ మాత్రా" (శుక్ల. ౪ అధ్యా. ౧౪౯ సూ.)

అనుస్వార పరకస్వరము విషయమున వాడఁబడిన యిచటి మాత్రా శబ్దము స్వతస్సిద్ధ మాత్రాపరము. అనఁగా హ్రస్వము విషయమున మాత్రా శబ్దమున కేకమాత్ర యని యర్థము. దీర్ఘము విషయమున వాడఁబడిన యిచటి మాత్రా శబ్దము ద్విమాత్రాపరము.

"అనుస్వారశ్చ" (తైత్తి. ౧ అధ్యా. ౩౪ సూ.)

"భవత్యనుస్వారోఽపి హ్రస్వ సంజ్ఞః ... ...హ్రస్వార్ధకాలం వ్యంజనమ్. (౧ అధ్యా. ౩౭) ఇత్యర్ధ మాత్రత్వే ప్రాప్తే తన్మాభూదితి హ్రస్వత్వం విధీయతే" (త్రిభాష్య)

(౧౪౮, పయిరీతి ననుస్వారము మాత్రా కాలికమని యంగీకరించియుఁ దైత్తిరీయ ప్రాతిశాఖ్య కర్త దానిని వ్యంజనముగనే తలంచెను.

"అనుస్వారోత్తమా అనునాసికాః" (తై. ౨ అ. ౩౦ సూ.).

శ్లో. ఖయాంయమాఃఖయఁకఁపౌ। విసర్గ శ్శరఏవచ।
ఏతే శ్వాసాను ప్రదానా। అఘోషాశ్చ వివృణ్వతే।
కంఠ ; మన్యే తు ఘోషా స్స్యు। స్సంవృతా నాదభాగినః ;।
అయుగ్మా వర్గ యమగా। యణ శ్చాల్పాసవః స్మృతాః॥

"అనుస్వారో వ్యంజనంవా స్వరో వేతి పరమతమ్. తన్నిరాసార్థ మిద ముచ్యతే. అనుస్వారో ప్యుత్తమవత్ (వర్గ పంచమవత్) వ్యంజనమే వాస్మచ్ఛాఖాయామ్." (వైదికాభ).

ఋగ్వేద ప్రాతిశాఖ్యములో ననుస్వారమునందుఁ గొన్ని స్వరధర్మములును గొన్ని వ్యంజన ధర్మములును నుండుటచేత నయ్యది స్వరమును వ్యంజనమును ననఁదగునని యీ క్రిందిరీతిని జెప్పఁబడెను. కాఁగా నిది యుభయమని కాని యనుభయ మని కాని చెప్పఁదగునని తేలుచున్నది.

"అనుస్వారో వ్యంజనం వా స్వరోవా" (ఋగ్వే. ౧ పట. ౨౨ పుట) ఉవ్వటుని పార్షదవ్యాఖ్య:— 'అం' ఇత్యనుస్వారో వర్ణ సమామ్నాయే పఠ్యతే. సకాంశ్చిత్ స్వరధర్మాన్ గృహ్ణాతి. కాంశ్చిద్వ్యంజన ధర్మాన్. తద్యథా—హ్రస్వత్వం దీర్ఘత్వం ప్లుతత్వమ్. ఉదాత్తత్వ మను దాత్తత్వం స్వరితత్వమితి. అర్ధమాత్రా కాలతా, స్వరవశే నోదాత్తా నుదాత్త స్వరితత్వం సంయోగి శ్చేతి వ్యంజన ధర్మాః. తత్రోభయ ధర్మయోగా దుభయ స్వభావం స్వరవ్యంజనయో రన్య ద్వర్ణాంతరం ప్రకాశయతి... ... ...స్వర వ్యంజనాతి రిక్త మన్య ద్వర్ణాంతర మే తదిత్యేతత్ ఖ్యాపన పరమేవైతత్సూత్రమితి సిద్ధాంతితమ్.

పయిశౌనక సూత్రమునకీ క్రింది వాచస్పత్య గ్రంథము ప్రతి కూలముగ నున్నది.

"అనుస్వార విసర్గయోశ్చ అక్షర సమామ్నాయ సూత్రేషు 'అఇ ఉణ్' ఇత్యాదిషు మాహేశ్వరేషు చతుర్దశసు సూత్రేషు అమ్నానాభావేన భాష్యకృతా అట్సూప సంఖ్యానేపి న స్వర వర్ణత్వమ్.

'అయోగవాహా విజ్ఞేయా। ఆశ్రయస్థానభాగినః. ఇత్యుక్త్యా స్వయం విరాజమానత్వా భావాత్ ఉదాత్తాది స్వరవత్త్వా భావాచ్చ. తయో స్స్వర వర్ణాభావేపి అట్సూప సంఖ్యానంచ షత్వణత్వకార్యార్థమ్."

(వాచస్పత్యము. ౧౫౯౭ పుట. స్వరవర్ణ విభాగాది.) మాహేశ్వర సూత్రములు వర్ణ సమామ్నాయ సూత్రము లనెడు నీయభిప్రాయము సరి కాదు. (చూ. ౨౧౯-౨౨౦. వి.)

(౧౪౯) వ్యాఖ్య. ఖయా మిత్యాద:— నన్నయా ధర్వణులు వివరించి యుండమిం జేసి పయిసిద్ధాంత కౌముదీవచనము మూలముగ గ్రహింపఁ

బడెను. ఖయాం యమాః = ఖయ్ ప్రత్యాహార వర్ణములలోని యమములును, ('పలిక్క్నీ' మున్నగు చోటులలోని వర్గాది వర్ణ చతుష్టయమునకును వర్గ పంచమములు పరమగు నపుడు వానినడుమ పూర్వసదృశ వర్ణము జనించును. అట్టి దానికి యమమనియు నాస్యమనియు నాసిక్యమనియుఁ బేరులు చెల్లును. అవి వేద మాత్ర ప్రసిద్ధములు.) ఖయః = ఖయ్ ప్రత్యాహార వర్ణములును, (ఖ ఫ ఛ ఠ థ చ ట త క ప) ఁకఁపౌ = జిహ్వామూలీయోపధ్మానీయములును, విసర్గః = విసర్గమును, శర ఏవచ = శర్ ప్రత్యాహార వర్ణములును, (శ ష స) ఏతే = అనెడి యీవర్ణములు, శ్వాసాను ప్రదానాః = శ్వాస మనెడి బాహ్య ప్రయత్నము గలవియు, అఘోషాశ్చ = అఘోషములును, నగుచున్నవి. కంఠం వివృణ్వతేచ = కంఠమును వివారవంతమును జేయుచున్నవి. అన్యేతు = తక్కిన వర్ణములన్ననో, అనఁగా నచ్చులును వర్గ ప్రథమ తృతీయ పంచమములును, య ర ల వలును, ఘోషాః ఘోష ప్రయత్న వంతము లును, సంవృతాః = సంవార ప్రయత్నము గలవియు, నాదభాగినః = నాద ప్రయత్నము గలవియు, స్యుః = అగును. అయుగ్మాః = వర్గ ప్రథమ తృతీయ పంచమములును, వర్గయమగాః = వర్గములలోని తృతీయ చతుర్థములగు యమములును, యణశ్చ = యణ్ ప్రత్యాహార వర్ణములును, (య ర ల వ) అల్పాసవః = అల్ప ప్రాణసంజ్ఞ గలవి - తక్కినవి మహా ప్రాణసంజ్ఞ గలవని గ్రహింప నగును.

(౧౫౦) వెనుక వివరించిన రీతిని జాఠర ప్రేరణమున బయలు వెడలిన నిశ్వాసము వక్త్రములోని గళ వివరము ద్వారమునఁ బోవును. శ్వాసవర్ణోచ్చారణేచ్ఛ గల్గు నపుడు గళ వివరము వివృతముగనఁగాఁ దెఱవఁబడును. కావున నట్టి వివృతగళ వివరములో నుండి నిశ్వాస వాయువు నిర్నిరోధముగఁ బోవునపుడు జనించెడి వర్ణములు నాదరహితము లనఁగా శ్వాసములును, ఘోషవంతములు - నినఁగా నఘోషములును నయి శ్వాసములు నఘోష ములు ననెడి యన్వర్థసంజ్ఞల నందును. వీని యుచ్చారణమునఁ గంఠమునందు వివృత ప్రయత్నము జరుగును గాన నది వివార మనిపించుకొనును. ఈవిష యమునె ప్రాతిశాఖ్యము లిట్లు చెప్పుచున్నవి.

"వివృతేశ్వాసః" (తైత్తి. ౨ అధ్యా. ౫ సూ.)

"వివరణం = కంఠస్య విస్తరణం, సఏవ వివారాఖ్యో బాహ్య ప్రయత్నః, తస్మిన్సతి శ్వాసోనామ బాహ్య ప్రయత్నః క్రియతే. ఇతి శిక్షాయాం స్మర్యతే." (వైదికాభరణవ్యాఖ్య.)

"అంత్యాస్సప్త తేషా మఘోషాః" (ఋగ్వేదప్రా. ౧ పటల.) "సప్తోష్మాణా మఘోష సంజ్ఞా వేదితవ్యాః, యథా-శ ష స అః, ౘ క, ౘ ప, అం, ఇతి .. .. వర్గేవర్గే ప్రథమ ద్వితీయానజ్ఞా అఘోష సంజ్ఞే వేదితవ్యా, యథా—క ఖ చ ఛ ట ఠ త థ ప ఫేతి, పారిశేష్యా దన్యాని ఘోషవత్సంజ్ఞాని వ్యంజనాని" (ఉవ్వటకృత పార్షదవ్యాఖ్య.)

(౧౫౧)—ఇంక వక్త్రము నాదోచ్చారణేచ్ఛ కల్గునపుడు గళవివరము సంవృతి మనఁగా మూయఁబడిన దగును. కావున జాఠర ప్రేరణమున బయలు వెడలిన నిశ్వాస మట్టి సంవృత గళవివరమును భేదించుకొని పోవుటచేతఁ గంఠవివర మధ్యస్థ చర్మాగ్రములందుఁ గంపము కల్గును. కావనట్టి యెడలఁ బుట్టెడి వర్ణములు నాదవంతములు ఘోషవంతములునయి నాదములు ఘోషములు ననెడి యన్వర్థసంజ్ఞలనందును. ఇట్లుగంఠ సంవరణరూప ప్రయత్నము సంభవించును గాన నట్టి ప్రయత్నమునకు సంవార సంజ్ఞ సార్థకమగు చున్నది.

పయిని వ్రాసిన వివార సంవారాది ప్రయత్నము లోష్ఠప్రభృతి జిహ్వామూలాంతాధిక వక్త్రమునకు బహిః ప్రదేశమున జరుగును. కాన నవి బాహ్యప్రయత్నము లనిపించుకొనును. ఈ బాహ్యమగు ప్రథమ ప్రయత్నమున వర్ణములు పుట్టింపఁబడును గాన దీని ననుప్రదానమనియు సార్థకముగ వ్యవహరింతురు.

పయి విషయముల నీ క్రిందిరీతిని ప్రాతిశాఖ్యములు చెప్పుచున్నవి.

"సంవృతే కంఠేనాదః క్రియతే" (తైత్తి. ౨ అధ్యా. ౮ సూ.)

అథ వర్ణానాం విశేషరూపోత్పత్తౌ ప్రథమ కారణభూతా అనుప్రదానాఖ్యా నాదాదయో బాహ్య ప్రయత్నా ఉచ్యంతే. సంవరణం=కంఠస్య సంకోచః। సఖలు సంవారోనామ బాహ్యప్రయత్నః। తస్మిన్సతి నాదాఖ్యోబాహ్యః ప్రయత్నః క్రియతే=ఉత్పాద్యతే; నాదధ్వని సంసర్గాద్వ్యంజనేషు ఘోషోనామ బాహ్య ప్రయత్నోజాయతే; ఇతి శిక్షాయాం స్మర్యతే" (వైదికాభరణ వ్యాఖ్య).

"నాదోఽనుప్రదానం స్వరఘోషవత్సు" (తైత్తి. ౨ అ. ౮ సూ.) "స్వరేషు ఘోషవత్సుచ వర్ణేషు, నాదః అనుప్రదానంభవతి. అనుప్రదీయతే అనేన వర్ణఇత్యను ప్రదానం = మూలకారణమ్. అనుప్రదీయతే = ఉపాదీయతే జన్యత ఇత్యర్థః (త్రిభాష్యరత్న వ్యాఖ్య).

"వాయుః ప్రాణః కోష్ఠ్య మనుప్రదానం కంఠస్య ఖే వివృతేసంవృతేవా ఆపద్యతేశ్వాస తాంనాదతాం వా వక్త్రీహాయామ్."(ఋగ్వేద. ౧౩ పటలము).

"... ... .ప్రాణోవాయుః, కోష్ఠ్య ముదరం, కోష్ఠేభవం కోష్ఠ్యమ్, అనుప్రదానం = వాయురనుప్రదీయతే ఇత్యనుప్రదానమ్, ... కంఠస్య = గ్రీవాయాః, ఖే = గళస్యబిలేఛిద్రే, వివృతే = విశాలేమహతి, సంవృతే = సంకుచితే సంశ్లిష్టే అల్పేవాసతి, ఆపద్యతే శ్వాసతాం, శ్వాసత్వం, నాదతాం = నాదత్వంవా, వక్త్రీహాయామ్ = ఈహా=చేష్టా, వక్తురీహా= వక్త్రీహా; తస్యామ్ = వక్త్రీహాయామ్" (పార్షదవ్యాఖ్య).

(౧౫౨) పయిసందర్భమును బట్టి "వివారము = (కంఠసంకోచము) సంవారము = (కంఠవికాసము)" అనెడి యాంధ్రవిజ్ఞాన సర్వస్వ వివరణము. ప్రాతిశాఖ్యములకుఁ గేవలము విరుద్ధమని విశదమగుచున్నది.

(౧౫౩) వర్గాక్షరములలోని ద్వితీయ చతుర్థవర్ణములకు సోష్మములనెడి సంజ్ఞ కలదు. వానియుచ్చారణమున నధికమగు నిశ్వాస వాయువు బయలు వెడలునని గ్రహింపనగును. హ శ ష స వర్ణములును, విసర్గ జిహ్వామూలీయోపధ్మానీయములును ననుస్వారమును సహజముగ నూష్మములై యగుచున్నవి. కావున నట్టియూష్మములును సోష్మములును మహాప్రాణములనెడి యన్వర్థ సంజ్ఞ నందుచున్నవి. అట్టివాయ్వాధిక్యము లేని వర్గప్రథమ తృతీయ పంచమములును, నంతస్థములును, నల్పప్రాణములనెడి సార్థక నామము నందుచున్నవి. ఈవిషయములకీ క్రింది ప్రాతిశాఖ్యములు మూలములయి యున్నవి.

"ఉత్తరేష్టా ఊష్మాణః" (ఋగ్వేద ౧ పటల.)

"... ...ఊష్మా=వాయుః, తత్ప్రధానావర్ణా ఊష్మాణః, యథా, హ శ ష స అః ᳵక ᳶప అం ఇతి" (పార్షదవ్యా.)

"యుగ్మౌ = సోష్మాణౌ" (ఋగ్వేద ప్రాతి. ౧ పట.).

"యుగ్మౌ = ద్వితీయ చతుర్థౌవర్గౌ, సోష్మాణౌ వేదితవ్యౌ. అన్వర్థసంజ్ఞేయమ్, ఉష్మా = వాయుః, తేన సహావర్తంత ఇతి సోష్మాణః, ...(పార్షద వ్యాఖ్య).

(౧౫౪) హాకారమును వర్గచతుర్థములను బల్కనిచ్ఛ గల్గునపుడు కంఠ వివరము కేవల సంవృతము కాదనియు, నింకఁ గేవల వివృతమునుగాదనియు నట్టిమాధ్యమికమగు బాహ్య ప్రయత్నముఁ గల్గుధ్వనికి హాకారమను సంజ్ఞ చెల్లుననియు, హాకారమును వర్గచతుర్థములును ఘోషవంతములలోని మహాప్రాణములనియు నల్పవర్గ ప్రథమములకన్న వర్గద్వి యముల యుచ్చారణమున నధిక నిశ్వాసము బయల్వెడలును గాన నవి యఘోషములలో మహాప్రాణ సంజ్ఞ నందుచున్నవనియు నీక్రిందిరీతిని దై

_త్తిరీయ ప్రాతి శాఖ్యమునం జెప్పంబడి యున్నది. పై సందర్భమును బట్టి శ ష స లును ననుస్వారవిసర్గాదులును నల్ప ప్రాణములె యని తేలుచున్నది.

" మధ్యేహాకారః " (తై_త్తి - ౧ అధ్యా -౬ సూ).

" సంవృత వివృతయోర్మధ్యే = మధ్య ప్రకారే, యః శబ్దః క్రియతే స హాకార సంజ్ఞో భవతి (త్రిభాష్యరత్న వ్యాఖ్య).

" హాకారో హచతుర్థేషు " తై_త్తి ౧ అధ్యా. ౯ సూ).

" హశ్చచతుర్థాశ్చ హచతుర్థాః, తేషుహాకారాఖ్యః ప్రయత్నః అను ప్రదానంభవతి. హచతుర్థాఘోషవత్సుమహా ప్రాణా ఇతరే అల్ప ప్రాణాః. (శ ష స విసర్గాదు లల్ప ప్రాణములనుట యుచ్చారణాను భవమునకు సరిగ నేయున్నది).

" భూయాన్ ప్రథమే భ్యోఽన్యేషు " (తై_త్తి - ౧ అ. ౧౧ సూ.)

" సాన్నిధ్యచ్ఛ్వాసఇతిలభ్యతే. ప్రథమేభ్యః అన్యేషు అఘోషేషు శ్వాసః భూయాన్ = అధికః, భవతి " (త్రిభాష్యరత్న వ్యాఖ్య).

" తతశ్చ ప్రథమా అల్పప్రాణా అఘోషేషు; ఇతరేతుమహా ప్రాణాః తదుక్తంశిక్షాయామ్ ... ... మహతి వాయామహాప్రాణాః, అల్పేవాయా నల్ప ప్రాణాః, ఇతి " (వైదికాభరణ వ్యాఖ్య).

(౧౫౫) మహాప్రాణ శ్వాస నాదములను మాత్రమె శ్వాసములు నాదములునని వాడుటయు నల్పప్రాణశ్వాస నాదములను నీషచ్ఛ్వాసములు నీషన్నాదములు నని వాడుటయుం, గొండఱకు సమ్మతమైయున్నది.

" అమోను నాసికా నహౌ । నాదినో హఝషః స్మృతాః ।
ఈషన్నాదా యణో జశశ్చ । శ్వాసినస్తు ఖఫాదయః ॥

ఈషచ్ఛ్వాసాం శ్చరోవిద్యా । ద్గోర్ధామైత త్ప్రచక్షతే. " (గోః = వాక్కు యొక్క, ధామ = స్థానము = వ్యాకరణము) (పాణినీయశిక్ష).

(౧౫౬) పయివిషయములనె పాశ్చాత్య పండితులును సంగ్రహించుకొని రనదగును.

నిశ్వాసమువెడలెడి వాయుమార్గమున (**Larynx**) నర్ధచంద్రాకారములగు రెండు చర్మములుండుననియు(**Vocal chords**)నాదవర్ణోచ్చారణేచ్ఛ గల్గినపు డాచర్మములు మీఁదికి లేచుటచేతఁ దచ్చర్మాగ్ర సంయోగమున నిశ్వాసము నిరోధింపఁబడుననియు, నట్టియెడల నిశ్వాసము వానిసంధిని భేదించుకొని పోవునపుడు నాదము జనించుననియు, నచ్చుల నుచ్చరించునపుడట్టి చర్మాగ్రకంపజ మగు నాదమందు కంపముల సంఖ్యయొక్కన్యూనా

ధికత్వములచేతి నుదాత్తాదిస్వర భేదములు గల్గుననియు, నీకశ్వాసవర్ణో చ్చారణేచ్ఛ గల్గునప్పుడట్టి చర్మాగ్రములు వికాసమునందక తటస్థము లై యుండుటచేత నిశ్వాసమునిర్నిరోధముగ వెడలుననియు, నప్పుడు శ్వాసరూపమగు నవర్ణోత్పత్తి యగుననియుఁ బాశ్చాత్య పండితులు చెప్పుచున్నారు. ప్రాచ్య పండితులు చెప్పెడి కంఠవివరమె పాశ్చాత్య పండితులు చెప్పుచున్న చర్మ ములు (Vocal chords) వివరముగా గ్రహించునపుడు వారియభిప్రాయము లందు భేదమగపడనేరదు.

(౧౫౨) నిశ్వాసము కంఠవివరము నుండి వెడలి మూర్ధమును దాఁకి వక్రముగఁ బ్రవేశించునని (సోద్ఘోష్మ మూర్ధన్యభిహతో, వక్త్రమాపద్య మారుతః) యాపిశలిచే వ్రాయఁబడియున్నది (౧౮౭ వి). ఈ విషయమునఁ బాశ్చాత్య పండితులు భిన్నాభిప్రాయులై యున్నారనియు, కొందఱు పాశ్చాత్య పండితుల యభిప్రాయమె సమంజసతరముగ నున్నదనియు నీక్రిందిరీతిని నాధునిక ప్రాచ్యపండితులు చెప్పుచున్నారు.

"మనవారి యభిప్రాయము చొప్పున మొదటి మూర్ధపర్యంతము గాలి వెళ్లినవలుపపుడు మూర్ధసన్నికృష్టమగు నాసాద్వారమునకుఁ బోకుండుటకుఁ గారణము కాన్పింపదు. అటులు పోయిన ననునాసిక నిరనునాసిక విభాగము సిద్ధింపదు. మఱియు మూర్ధపర్యంతము వెళ్లిన గాలి మరలి పేటికా వివరమునకు వచ్చునపుడు ముఖనాసికాద్వారములు సన్నికృష్టములు కావున నటులు ప్రసరించినచోఁ బేటికా వివరమున కధోభాగమునందున్న నాసిక మార్గమునందుఁ గల్గెడు శ్వాసనాద విభాగమున కవకాశముండదు. కావున నిటఁ బాశ్చాత్యులరీతియె సమంజసమని యనవచ్చును" (ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక, ౨ సంపుటము, చెన్నపురి విశ్వవిద్యాలయ పుస్తక భాండాగారము, ౭౫౧ పుట).

పరిశీలింపఁగా నీవిషయమునఁ బ్రాచ్య పాశ్చాత్య పండితులకభిప్రాయ భేదమున్నట్లగపడదు. చర్మాగ్రములనుండి వెడలెడి నిశ్వాసము పేటికాకారమగు వివరమునఁ (Pharynx) బ్రవేశించుననియు, నట్టి పేటికాకారమగు వివరమున కధోభాగమున వాయుమార్గమును నాహారమార్గమును ననెడి రెండు మార్గములున్నవనియు, నచట నొకమాంసఖండ (Epiglottis) మున్నదనియు, నయ్యది యభ్యవహార సమయమున వాయుమార్గమును నిరోధించుననియు నట్లే యాపేటికాకార వివరము నందూర్ధ్వమున ముఖనాసా మార్గములు రెండు గలవనియు నచటను నొక మాంసఖండ (Uvula) మున్నదనియు, నయ్యది కేవలోచ్ఛ్వాస నిశ్వాస గమనాగమన సమయములందును

శ్లో. కంఠ్యావహావిచుయశా । స్తాలవ్యాఓష్ఠజావుపూ।
స్యుర్మూర్ధన్యాఋటురషా । దంత్యా ఌ తులసా స్స్మృతాః॥
జిహ్వామూలేతు కుః ప్రోక్తో । దంత్యోష్ఠ్యోవః స్స్మృతో బుధైః ।
ఏఐతు కంఠతాలవ్యా । ఓఔ కంఠోష్ఠజౌ స్మృతౌ ।
అనుస్వారయమానాంచ ! నాసికాస్థానముచ్యతే ।
అయోగవాహావిజ్ఞేయా । ఆశ్రయస్థానభాగినః॥

(పాణినీయశిక్ష)

ననునాసిక వర్ణోచ్చారణ సమయములందును, దటస్థముగ నుండుననియు, నిరను నాసిక వర్ణముల నుచ్చరించు నిచ్ఛగల్గునపుడు నాసామార్గమును గప్పుననియు, నట్టిపిధానము లేనపుడు ముఖనాసామార్గములు రెంటను నిశ్వాసము ప్రసరించునుగాన ననునాసిక వర్ణములు జనించుననియుఁ బాశ్చాత్య పండితులు చెప్పుచున్నారు. ప్రాచ్య పండితులు చెప్పిన "మూర్ధన్యభిహతః" అనుదానిచే నుద్దేశింపఁబడిన మూర్ధము పాశ్చాత్యపండితులు చెప్పెడి పయి నుదాహరించిన పేటికాకార వివరమునకుఁ దిన్నగా మీఁద నుండెడి భాగమే గాని వేఱుకాదు. కావున వాయుమార్గమున మీఁదికిఁ బ్రవహించెడి నిశ్వాసము పేటికాకార వివరోర్ధ్వభాగమును దాఁకియె యా ప్రక్కనున్న ముఖ నాసామార్గములలోనికిఁ బోవుట సహజమగుటచేత నచట 'మూర్ధన్యభిహతః' అని చెప్పుట స్వభావానువాదమే గాని వేఱుకాదు. కావున నచటఁ బ్రాచ్య పాశ్చాత్యపండితుల కభిప్రాయభేదమేమియు లేదు. శ్వాసనాదాన్యతర రూపము నందిన నిశ్వాసమే మూర్ధమును దాఁకి పోడనే ముఖ నాసామార్గములం బోచ్చునుగాన మూర్ధాభిఘాతపక్షమున శ్వాసనాదాన్యతరరూప సంభవమునకు, ప్రతిబంధ మేమియు లేదు. సానునాసిక నిరనునాసికోచ్చారణేచ్ఛాభేదములను బట్టియే యచటి మాంసఖండము మూలముగ నాసామార్గ పిధానతదభావములు సంభవించును గానఁ దద్విషయము నందును ననుపపత్తి లేదు.

(౧౫౮) వ్యాఖ్య. నన్నయా ధ్వర్వణులు వర్ణోత్పత్తి స్థానములను జెప్పియుండమిం జేసి యిటఁ బాణినీయ శిక్షావచనములు మూలముగ గ్రహింపఁబడినవి. కంఠ్యావిత్యాది:—

అహౌ = అవర్ణ హకారములు, కంఠ్యౌ=కంఠస్థాన భవములు. స్యుః = అగుచున్నవి. ఇచుయశాః = ఇవర్ణమును, 'చ' వర్గమును. (ఉకారముతోఁ బలుకఁ బడిన వర్గాద్యక్షరములు తత్తద్వర్గములకు సంజ్ఞలగును) యకార శ వర్ణములును, తాలవ్యాః = తాలుస్థాన భవము లగుచున్నవి. ఉపూ = ఉవర్ణ

మును, 'ప' వర్గమును, ఓష్ఠజౌ = ఓష్ఠస్థానభవము లగుచున్నవి. ఋటురషాః = ఋ వర్ణమును, 'ట' వర్గమును రేఫషకారములును, మూర్ధన్యాః = మూర్ధస్థాన భవము లగుచున్నవి. ఌ తులసాః = ఌ వర్ణమును, 'త' వర్గమును లకార సకారములును, దంత్యాః = దంతస్థాన భవము లగుచున్నవి. కుః = కవర్గము, జిహ్వామూలేతు = జిహ్వామూలము నందగునని, ప్రోక్తః = చెప్పఁబడినది. వః = వకారము దంతోష్ఠ్యః = దంతోష్ఠ స్థానద్వయభవమని, [పాణినీయ శిక్షలోని యీ శ్లోకమున 'దంతోష్ఠ్యస్తు' అనియే ముద్రితమై యున్నది. అట్లయినను వేర్వేఱుగ దంతములందును నోష్ఠములందును జనించు నపుడే దంతోష్ఠ్య మన వలెననియు రెండిటి సంయుక్తమున నేకముగ జనించు నపుడు దంతోష్ఠ్యమనవలెననియు నీ ద్విస్థానికములగు వకారాదులు(చే, జే, వ, ఏ, ఐ, ఓ, ఔ) స్థానద్వయమునందును నేకముగా జనించునేగాని ప్రత్యేకముగ స్థానద్వయమునుచే వేర్వేఱుగఁ బలుకఁ బడనేరవనియు, నీక్రింది వాచస్పత్య కోశధోరణిని బట్టి విశదమగుచున్నది. "దంతోష్ఠ్యస్య ఇత్యాదా ఉభయోరేవ వకారస్య స్థానత్వం. నతు ప్రత్యేకస్య. తథాసతి దంతోష్ఠ్యతా పరిశిష్యేత. అత స్తస్య దంతౌష్ఠ భవకార్య భాక్త్వమ్" [వాచస్పత్య కోశము ౧౬౦౦, పుట. వ్యంజన వర్ణ విభాగాదు సందర్భము] బుధైః = పండితులచేత, స్మృతః = చెప్పఁబడినది. ఏఐతు = ఏకారైకారములు, కంఠతాలవ్యౌ = కంఠతాలు స్థానద్వయ భవములని, స్మృతౌ = చెప్పఁ బడినవి. ఓఔతు = ఓకారౌకారములు, కంఠోష్ఠజౌ = కంఠోష్ఠస్థానద్వయ జాతములని చెప్పఁబడినవి. అనుస్వారయమానాంచ = అనుస్వారములకును, యమములకును, నాసికా = నాసిక, స్థానమ్ = స్థానమని, ఉచ్యతే = చెప్పఁబడు చున్నది. అయోగవాహాః = అనుస్వార విసర్గ జిహ్వామూలీయోపధ్మానీయములు (అ+యోగ+వాహాః = అక్షరాదుల యాశ్రయము చేత వ్యక్తినందునవి) ఆశ్రయస్థానభాగినః = తామాశ్రయించిన వర్ణములయొక్క స్థానములను వహించుచున్నవి.

(౧౫౯) ఇంతవఱకును బాహ్య ప్రయత్నములు చెప్పఁబడినవి. ప్రస్తుతకారికలచేత నాభ్యంతర ప్రయత్నములు చెప్పఁబడుచున్నవి. వక్త్రమునకు బహిర్భాగమున జరుపఁబడు ప్రయత్నములు బాహ్యప్రయత్నములని యీవఱకుఁ జెప్పఁబడియెను. వక్త్రాభ్యంతరమున ననఁగా వక్త్రమధ్యమున జరపఁబడు ప్రయత్న మాభ్యంతర ప్రయత్న మనఁబడును. అయ్యది యస్థిత స్థానకరణ స్పర్శనాది రూపమై. (౧౬౪. ౧౬౫ వి.) యుండును. ఇచట ప్రసంగవశమున వక్త్రస్వరూపము దిఙ్మాత్రముగ విశదీకరింపఁబడుచున్నది.

(౧౬౦) పేటికాకారమగు గళ వివరమున కూర్ధ్వభాగమున నొక ప్రక్కను ముఖనాసాబిలములు గలవని యీ వఱకు వ్రాసియున్నాను. అట్టి ముఖబిలము నారంభమున నున్న కాలుక మనఁగాఁ గొండనాలుక మొదలుగ నోష్ఠముల వఱకుఁ గల భాగము వక్త్రమనిపించుకొనును. అందలి జిహ్వ యొక్క మొదటి భాగము జిహ్వామూలమనఁ బడును. దానికి మీఁదుగా నున్న శిరోభాగము హనుమూలమనఁ బడును. దీనికి విపరీతముగ సైతము వాడుక గలదు. "హనుమూలే జిహ్వామూలేన కవర్గేస్పర్శయతి" (తైత్తి. ౨. అధ్యా. ౩౪ సూ.) (౧౭౭ వి.) 'జిహ్వామూలీయానుస్వారా హనుమూలేస' (శుక్లయజుః ప్రా. ౧ అధ్యా. ౮౩ సూ.) (౧౭౭ వి.) "ఋకారల్కారావథషష్ఠ ఊష్మా జిహ్వామూలీయాః ప్రథమశ్చ వర్గః" (ఋగ్వేద ప్రా. ౧ పటల. ౮ సూ.) (౧౭౭ వి.) జిహ్వామూలము మొదలుగ నోష్ఠముల వఱకునున్న వక్త్రమున కిరుప్రక్కలయందల నావరించియున్న దౌడల భాగమునకు హనువులని పేరు. జిహ్వామూలముపైగా నుండెడి శిరోభాగమెల్లఁ దాలువనఁబడును. అందలి గోళాకారమగు తాలు భాగము మూర్ధమనఁ బడును. మూర్ధమునకు దిగువను దంతమూలమునకు మీఁదుగను నుండెడి ప్రదేశము వర్త్స్యమనఁ బడును. దానికి మీఁదుగను మూర్ధమునకు దిగువగను నుండెడి చోటు బర్శ్వమనఁ బడును. ('రేఫంవర్త్స్యమేకే' ప్రాతిశాఖ్య వ్యాఖ్య:—వర్త్స్యశబ్దేన దంతమూలాదుపరిష్టాదుచ్ఛూనః ప్రదేశ ఉచ్యతే. (ఋగ్వేద = ౧ పటల, ౧౮౩ వి.) "ఉప సంహృత తరేచజిహ్వాగ్రమృకార ల్కార రేఫేషు బర్శ్వేషూప సంహరతి" - (తైత్తి. ౨ అధ్యా. ౧౮ సూ.) (౧౭౭ వి.) - "బర్శ్వోనామ రేఫ టకారస్థానయోః మధ్యప్రదేశః-" (వైదికాభరణ వ్యాఖ్య). దంతముల మొదటిభాగమునకు దంతమూలమని పేరు. తర్వాత దంతములును దర్వాత నోష్ఠములును గలవనుట విదితమె. అభ్యంతర ప్రయత్న వివరణ సందర్భమునఁ బయివిషయములకుఁ బ్రమాణములు విశదములగును.

తాలుశబ్దమునకు దౌడయర్థమనికొన్ని కోశములలో వ్రాయఁబడియున్నది.

"తాలువు - సం = వి-ఉ. న. ఏ వు ఁ, కాకుదము" "కాకుదము=సం వి-అ-న. తాలువు - దౌడ". "దౌడ- దే-వి-బుగ్గలోపలి భాగము; తాలువు. సీ. ఆరేయికడ నెల్లవారునుగోఁ అదా, డలును నల్లనిమేనుగల నెలంత ... భార. మౌస ౧ ఆ (శబ్దరత్నాకర కోశము)." "తాలు. ఉ న-కాకుదమ్. తె-నోటి

లోపలిదౌడ'' "కాకుదము - అ-న-తాలు, తె-నోటి లోపలిదౌడ." (సర్వశబ్ద సంబోధినీ కోశము) ఇట్టి వ్రాతలకు మూలము లింగాభట్టీయమె యనఁదగును- "తాలుతు కాకుదమ్'' (అమరకోశము, ద్వితీయ కాండము. మనుష్యవర్గము, ౯౧శ్లో.) "తలతి=ప్రతితిష్ఠతి జగ్ధ (దగ్ధ - తిన్న) శేషమత్రేతి తాలు. ఉ-న- తల ప్రతిష్ఠాయామ్. భుక్త శేషము దీనియందు నిలుచును. నకారాంతంబును గలదు. ౧. కాకు ధ్వని విశేషం దదాతీతి కాకుదమ్. దా-దానే. కాకు ధ్వని నిచ్చునది. ౨. దౌడపేళ్లు'' (లింగా భట్టీయమనెడి గురుబాల ప్రబోధిక, ౨౦౬ పుట).

భుక్త శేషము దీనియందు నిల్చునని యర్థము వ్రాయుటచే లింగాభట్టుగారికి 'తాలుకాకుద' శబ్దములకు బుగ్గలలోపలి భాగమనెడి శబ్దరత్నాకరార్థమె యభిప్రేతమనక తీరదు. బుగ్గలోపలి భాగము (కాకు) ధ్వని నిచ్చునదెట్లగునని తలంపఁ బడినో తెలియకున్నది. ప్రామాణికములగు ప్రాతిశాఖ్యము లందును, వాచస్పత్యాదికోశము లందును దాలువనఁగాఁ బైని విస్తరించిన మూర్ధోపరి భాగమగు తాలువనియె తలంపఁబడెను. ఇట్టి స్థితిలో నీ గురుబాల ప్రబోధికాకారుఁడీ యపార్థము నేల వ్రాసెనని పరిశీలింప వలసి యున్నది. అదియనరయ నిందుల కమరకోశోద్ఘాటన మనఁబడు క్షీరస్వామి కృతవ్యాఖ్య మూలము కానోపునని తోఁచుచున్నది. "తలత్యాహారోఽస్మిన్తాలు'' "ఈషత్కవతే, కాకుందదాతి వా కాకుదమ్'' (క్షీరస్వామికృతామరకోశోద్ఘాటనము) దీనిని జూచియు, 'తల ప్రతిష్ఠాయమ్.' అను ధాతువు నర్థమును దలంచియు నాహారము తాలువున నెట్లునిల్చునని యాలోచించి కావలయును. 'ఆహారమ్' అను దానికి భుక్తశేషాహారమనియుగా లింగాభట్టుగా రర్థము చేసి యుండురని తోఁచుచున్నది. కాని క్షీరస్వామి వ్యాఖ్య కిట్టి యపార్థమును జేయ నక్కఱలేదు. నమలిన యాహారము జిహ్వామూలము మీఁదుగాఁ గంఠబిలమునఁ బ్రవేశించుటకు ముందట్టి తాలువునకు సంబంధించియున్న జిహ్వపయినె నిల్చును గాన నట్టి యర్థమునె క్షీరస్వామి యుద్దేశించి యుండ వచ్చును. ఇంకనిట నిట్టి సందేహమేల యని వాచస్పత్యాది కోశకర్తలీ క్షీరస్వామికృతవ్యుత్పత్తినే యుపేక్షించి 'తరంత్యనేన వర్ణాఇతి తాలు' అనువ్యుత్పత్తిని జూప సాగిరి. ఈ వ్యుత్పత్తి తాలుశబ్ద పర్యాయమగు కాకుదశబ్ద వ్యుత్పత్తికి సరియగుచు నెంతయు యుక్తముగా నున్నది.

"తాలు-క్లీ. (తరంత్యనేనవర్ణాఇతి-తౄ +'ఓరశ్చలః.' ఉణామ్- ౧-౫. ఇతిఞుణ్. రస్యలశ్చ. జిహ్వేంద్రియాధిష్ఠానమ్. యథాభాగవతే, 'ముఖత

స్తాలు నిర్భిన్నం' జహ్వాత త్రోప జాయతే .. ...'' ''కాకుదమ్, క్లీ (కాకుంద దాతీతి-కాకు + దా + క) తాలుఇత్యమరః. ౨-౬-౯౧. (శబ్ద కల్పద్రుమ కోశము).

''తాలు. స.తరన్త్యనేనవర్ణాః. తౄ - ఞుణ్. లస్యలః. జిహ్వేంద్రియాధిష్ఠానే. (తేలో) స్థానభేదే. 'ముఖాత్తాలు నిర్భిన్నం। జహ్వాత త్రోపజాయతే, ...(భాగ) ... తాలుని చైకమష్టి, తచ్చకపాలాకారమ్.'' .. ''కాకుద-స. కాకుందదాతి-దా + క. ఉప-స. తాలుని అమరః. తాలునాకాకూచ్చారణాత్ తస్య తథాత్వమ్ ..'' (వాచస్పత్య కోశము).

తాలు. **N** (తరంత్యనేనవర్ణాః. తౄ-అణ్. (ఞుణ్ ?) లస్యలః **cfun 1-5) The palate** ''తృషామహాత్యా పరిశుష్క-తాలవః ..'' కాకుదమ్- **''The palate''** (ఆప్టే కోశము.)

ఈయి సందర్భమును బట్టి తాలు శబ్దమునకు బుగ్గలలోపలి భాగమర్థము కాదనియు, మూర్ధభాగమే యర్థమనియు విశదమగుచున్నది గదా. నాలుక యొక్క మధ్యభాగము తాలువునకుఁ దాఁకుటచేత 'చ' వర్గము జనించుచున్నదనెడి ప్రాతిశాఖ్యములచేత (ప ౧౭౯) సయితము తాలు శబ్దమునకు మూర్ధోపరి భాగమర్థమనియే విశదమగుచున్నది గదా.

పయిరీతినున్న ప్రామాణికుల యభిప్రాయముల నాలోకింపకయె యాధునిక వైయాకరణులు సయితము శబ్దరత్నాకరాదుల మాత్రమె చూచికొని తాలుశబ్దమునకు దౌడలర్థమని ప్రమాదికముగా వ్రాసియున్నారు.

''ఇ ఈ ఎ ఏ'' లను సేయుచ్చులతోఁ గలిసిన 'చ, జ' అనునవి తాలవ్యములు. (దౌడల సాహాయ్యమున నుచ్చరింపఁ బడునవి) (బాలవ్యాకరణ గుప్తార్థ ప్రకాశిక. బాల. సంజ్ఞా ౮ సూత్రవ్యాఖ్య. ౫ పుట).

తాలవ్యములను బలుకునపుఁడు దౌడలు కదులును గాన వానిసాహాయ్యము సైతముండుటచేఁ బైయాధునిక కృతార్థము సమర్థించికొనవచ్చుననుటకును వీలు లేదు- తాలవ్యములనే గాక యోష్ఠ్యాదీతర వర్ణములను బలుకునపుడును దౌడల కదలిక యుండునుగదా. మఱియు తాలువును జిహ్వామధ్యము తాఁకుటచే జనించుటవల్ల 'చ' వర్గమునకుఁ దాలవ్యత సార్థకమైయుండఁగా వానియుచ్చారణమున దౌడలు కదులును గాన నవి తాలవ్యములనియు, నక్కారణమునఁ దాలువనఁగా దౌడయనియుఁ జెప్పుట యుక్తము కాదుగదా.

(౧౬౧)—'అకుహవిసర్జనీయానాం కంఠః' అను సిద్ధాంతకౌముదీవాక్యము కంఠ జిహ్వామూలముల పార్థక్యమును బాటించినట్లు గపడదు. ఈ విషయమున నాధునిక పండితులు క్రింది రీతిని జెప్పుచున్నారు.

'కవర్గము—దీనికి జిహ్వామూలము స్థానము-"అకుహవిసర్జనీయానాం కంఠః' అనుసిద్ధాంత కౌముదీ గ్రంథమునుబట్టి దీనికిఁ గంఠము స్థానమైనట్లు గాన్పించును. గాని యచటఁ (కవర్గవిషయమున) గంఠమనఁగా జిహ్వామూలమని యే యర్థము. ఇట్లు శేఖరమున నంత నిరూపింపఁ బడినది" (ఆంధ్ర. సా. పరి. పత్రిక- ౭ సంపుటము చెన్నపురి విశ్వ. పుస్తకభాండాగారము, వర్ణోత్పత్తి).

'హనుమూలే జిహ్వామూలేన స్పృశ్యతి' (తైత్తి. ౨ అధ్యా. ౧౫సూ.) 'కంఠస్థానౌ హకారవిసర్జనీయౌ' (తైత్తి. ౨ అధ్యా. ౪౬సూ.) అనియిట్లు కవర్గమునకును హకార విసర్గములకును విభిన్నస్థానికత్వము తైత్తిరీయ ప్రాతిశాఖ్యమున వక్కాణింపఁ బడెను. మఱియును ప్రాతిశాఖ్యము 'అకారమునకు' హనువులుస్థానమని చెప్పుచున్నది - అకారము కంఠ్యమని చెప్పెడి ఋగ్వేద ప్రాతిశాఖ్యము నయితము 'అ' వర్ణమును 'క' వర్గమును విభిన్నస్థానికములను నుద్దేశముతోనే 'కంఠ్యోऽకారః' 'ఋకారల్కారావథ షష్ఠ ఊష్మా జిహ్వామూలీయాః ప్రథమశ్చ వర్గః' (ఋగ్వే. ౧ పట. ౮ సూ.) 'అనియిట్లు' అవర్ణమును' గంఠ్యముగాను 'క' వర్గమును జిహ్వామూలీయముగాను బృథక్కరించి చెప్పుచున్నది. పాణినీయశిక్షలోని కంఠ్యావహావిత్యాది ప్రకృతికారికయందును 'అహాలు' కంఠ్యములనియుఁ గవర్గము జిహ్వామూలీయమనియు ఋగ్వేదప్రాతిశాఖ్యమందు వలెనె చెప్పఁబడియున్నది. అట్లే శుక్లయజుః ప్రాతిశాఖ్యము నందును 'ఋకారకౌ జిహ్వామూలే' (శుక్ల. ౧ అధ్యా. ౬౫ సూ.) 'అహావిసర్జనీయాః కంఠే' (శుక్ల ౧ అధ్యా. ౭౧ సూ.) అనియిట్లు వానియుత్పత్తిస్థానములకుఁ బార్థక్యమె యంగీకరింపఁ బడినది. అహాల యుచ్చారణము నందును గవర్గోచ్చారణము నందును స్థానభేదమనుభవసిద్ధమైయున్నది. కావున 'అకుహ'ల కేకస్థానికత్వము దుర్ఘటమనక తీరదు.

(౧౬౨)— స్థానకరణ స్వరూపమచ్చుల కొకరీతిగను హల్లుల కొకరీతిగను జెప్పఁబడియున్నది. ఏ యవయవము సందవయవాంతరము యొక్క యుపసంహారము సంభవించునో యా యవయవము స్వరములకు స్థానమనఁ బడును. ఏయవయవ మవయవాంతరమును నుపసంహరించునో యది స్వరములకుఁ గరణమనఁ బడును. అవర్ణోచ్చారణమున హనువులందు విశాల్యతరములగు నోష్ఠము లుపసంహరించును. కాన. 'అవర్ణమునకు'

హనువులు స్థానము. ఓష్ఠములు కరణము. ఉపసంహారమనఁగా నుపశ్లేషణము. అనఁగా సమీప స్థితినందుట. పయివిషయమునఁ బ్రాతిశాఖ్యము లిట్లు చెప్పుచున్నవి - "స్వరాణాంయ త్రోపసంహార స్తత్ స్థానమ్" (తైత్తి. ౨ అ. ౩౧ సూ.) వైదికాభరణ వ్యాఖ్య:—" స్వరాణాంతత్ స్థానమ్. యస్మిన్నవయవే అవయవాంతరస్య ఉపశ్లేషః క్రియతే, యథాహనూ అవర్ణస్య. తత్ర హి విచాల్యాతరౌ ఓష్ఠౌ ఉపసంహ్రియేతే... ... "

"యదుపసంహరతి తత్కరణమ్" (తైత్తి - ౨ అధ్యా ౩౨ సూ) వైదికాభరణవ్యాఖ్య—"యదంగ మంగాంతరే వక్త్రా ఉప సంహ్రియతే తత్ స్వరాణాంకరణమ్ - యథాఓష్ఠావ వర్ణస్య"

(౧౬.౩)—ఏయవయవము నందవయ వాంతరము యొక్కస్పర్శము కలుగునో యాయవయవము హల్లులకు స్థానము. ఏయవయవ మవయవాంతరమును స్పృశించునట్లు చేయఁబడునో యా యవయవము హల్లులకుఁ గరణము. చవర్గోచ్చారణమునఁ దాలువు మధ్యమునందు జిహ్వామధ్యము యొక్కస్పర్శము సంభవించును. కావున 'చ' వర్గమునకు స్థానము తాలువు. జిహ్వామధ్యము కరణము. ఈవిషయము క్రింది రీతిని బ్రాతిశాఖ్యము లందుఁ జెప్పఁబడి యున్నవి.

"అన్యేషాంతు యత్రస్పర్శనం తత్ స్థానమ్" (తైత్తి. ౨ అధ్యా. ౩౩ సూ.) వైదికా—"స్వరేభ్యోన్యేషాం వ్యంజనానాంతత్ స్థానమ్, యత్రస్పర్శనం క్రియతే, యథాహనుమూలం కవర్గస్య... ... ... ఉత్తరోష్ఠః పవర్గస్య ... ... ఊష్మాదిషుతుస్పర్శనాభావాత్ అతిదేశాదినా స్థానావగతిః."

"యేనస్పర్శయతి తత్ కరణమ్" (తైత్తి. ౨ అధ్యా ౩౪ సూ.) వైదికా:—"వ్యంజనానాంతత్కరణమ్, యేనాంగేనస్థానం స్పర్శయతి యథా జిహ్వా కవర్గాదీనాం చతుర్ణాంవర్ణానాం, య ర ల వానాంచ, అధరోష్ఠంపవర్గ వకారయోః. ఊష్మాదీనాంతు కరణానగతిర్వక్ష్యతే"

(౧౬.౪)—పయిరీతిని స్థానకరణ స్పర్శనరూప ప్రయత్న మాత్రమె వర్ణాక్షర విశేషోత్పత్తికిఁ గారణమని చెప్పఁబడినను నట్టిసందర్భమున నిశ్వాస మప్పటి స్పర్శమును విడఁగొట్టుకొని వైకినచ్చుట సహజమెయగుట చేతఁ బాశ్చాత్య పండితులు చెప్పెడి విశ్లేషముకూడఁ బ్రాచ్యపండితులకు సమ్మతమె యనఁదగును. కాని యీ విషయమున నాధునిక ప్రాచ్య పండితులీ క్రింది విధమున వ్రాసియున్నారు.

"పాశ్చాత్య పండితులు స్థానకరణ సంయోగానంతర మందు విభాగముండవలయునని చెప్పిరి. మనవారు చెప్పలేదు. ఇచ్చట నుచ్చారయితల యనుభవమె ప్రమాణము. సజాతీయాసన్న సంయుక్త తత్తద్వర్ణోచ్చారణ స్థలమునందుఁ బూర్వవర్ణోచ్చారణమున విభాగమున్నట్లు గాన్పింపదు. కావున విభాగమునకు నిమిత్తము సందిగ్ధముగినున్నది." (ఆంధ్రసాహిత్య పరి. ౭ సంపు. ౨౫౬ పుట చెన్నపురి విశ్వ. ప్ర.) తాల్వాదులను జిహ్వామధ్యాదులు తాఁకియేయున్న యెడల నిశ్వాసము పైకివెడల నేరదుగాన ధ్వన్యుత్పత్తియే కలుగఁ బోదు. ఇంతియగాక. బాహ్యప్రయత్న సిద్ధమై నిశ్వాసము నందావేశించియున్న శ్వాసనాద భేదము వర్ణములాఁదు సంక్రమింప నేరదు 'క్క' మొదలగు ద్విరుక్తస్థలములందు రెండువర్ణములు వేర్వేఱుగా నున్నవనుట యనుభవ విరుద్ధము. ద్విత్వవర్ణము యొక్కయు చ్చారణమున ద్విగుణ ప్రయత్నమొండునని మాత్రమె యెన్నఁదగును. అట్టిద్విరుక్త వర్ణోచ్చారణమున గాఢస్పర్శమును బలవత్ విశ్లేషమును సంభవించును. కావునఁ గేవలస్పృష్టముల యుచ్చారణమున స్పర్శానంతర భావి విశ్లేషమే లేదనుట గాని ప్రాచ్యపండితుల కిట్టి సహజస్థితి యసమ్మత మనుటగాని సరికాదు. ఇంత యేల! యాక్రిందిఋగ్వేద ప్రాతిశాఖ్య గ్రంథమున బట్టిశౌనకుఁ డట్టి విశ్లేషమును నిర్ణించియున్నాఁడని విశదమగుచున్నది.

"స్పృష్ట మస్థితమ్" (ఋగ్వేద ప్రా. ౧౩ పట. ౯ సూ.)

పార్షదవ్యాఖ్య. "స్పృష్టం కరణం (అను ప్రదానమ్) స్పర్శానామ్." పరిశేషాత్త దస్థితం వేదితవ్యమ్. అస్థితమితి యత్ర కరణస్థాన మాత్రస్య జిహ్వా న సంతిష్ఠతే త దస్థితమిత్యుచ్యతే."

వర్గాక్షరములకుఁ గలస్పృష్ట ప్రయత్న మస్థితమె యగును. అనఁగా జిహ్వ తాల్వాది స్థానమును స్పృశించెడి స్పర్శము నిల్చునది కాదని యర్థము. అట్టి స్పర్శము నిశ్వాసముచే విడఁగొట్టఁ బడునుగాన నయ్యది యస్థితమని పించుకొనునని తాత్పర్యము. ఇంక స్వరముల యొక్కయు నూష్మముల యొక్కయు నుచ్చారణమున నట్టిస్పర్శ మక్కఱ లేదుగాన నట్టి యెడల జిహ్వ యుచ్చారణ కాలమునందలి స్థితి నుండి మార్పునందదు. కావున నచటి యస్పృష్ట ప్రయత్నము మాత్రమె స్థితమనిపించుకొనుననియు నీ క్రిందిరీతిని శౌనకుఁడు సూత్రించి యున్నాఁడు.

"స్వరానుస్వారోష్మణా మస్పృష్టం స్థితమ్" (ఋగ్వేద ప్రా. ౧౩ పట ౧౧. సూ.)

పార్షదవ్యాఖ్య. "స్వరాణా మనుస్వారస్య ఊష్మణాం చాస్పృష్టం స్థితం వేదితవ్యమ్, యత్ర సర్గస్థానమాశ్రిత్య జిహ్వా అనతిష్ఠతే తత్ స్థితమిత్యుచ్యతే." (ఋగ్వే- ౨౯౯ పుట.)

(౧౬౫) పయిని వ్రాయఁబడిన యాభ్యంతర ప్రయత్నములు నాలుగు విధములు. వర్గాక్షరముల ప్రయత్నము స్పృష్టము. అంతస్థముల ప్రయత్న మీషత్ స్పృష్టము. ఊష్మములకును స్వరములకును బ్రయత్నము వివృతము. (ఏ ఓ ల ప్రయత్నము వివృతతరము. ఐ ఔల ప్రయత్నము వివృత తమము.) హ్రస్వాకారోచ్చారణము నందలి ప్రయత్నము మాత్రము సంవృతము. ఈ విషయ మీ క్రిందిగీతిని వ్రాయఁబడి యున్నది.

"యత్నోద్విధా—ఆభ్యంతరో, బాహ్యశ్చ, ఆద్యశ్చతుర్ధా:—స్పృష్టేషత్ స్పృష్ట వివృత సంవృతభేదాత్, తత్ర స్పృష్టం ప్రయత్నం స్పర్శానామ్, ఈషత్ స్పృష్టమంతస్థానామ్, వివృత మూష్మణాం స్వరాణాంచ, హ్రస్వస్యా వర్ణస్య ప్రయోగే సంవృతమ్. ప్రక్రియా దశాయాంతు వివృతమేవ." (సిద్ధాంతకౌముది. సంజ్ఞా ప్రకరణము.)

"స్పృష్టమస్థితమ్." (ఋగ్వేద ప్రా. ౧౩ పట. ౯ సూ.)

పార్షద:—స్పృష్టం కరణం స్పర్శానామ్ ... ...

"దుఃస్పృష్టంతు ప్రాగ్ఘకార చతుర్ణామ్." (ఋగ్వే. ౧౩ పట. ౧౦ సూ.) పార్షద వ్యాఖ్య—"సుస్పృష్టే మీషత్ స్పృష్ట మిత్యర్థః హకారాత్ ప్రాక్ చతుర్ణాం వర్ణానాం యరలవానామ్"

"స్వరాను స్వారోష్మణా మస్పృష్టం స్థితమ్" (ఋగ్వే. ౧౩ పట. ౧౧ సూ.) పార్షద వ్యాఖ్య:—"స్వరాణామను స్వారస్య ఊష్మణాంచ అస్పృష్టంస్థితం వేదితవ్యమ్ .. ... " ఋగ్వేద ప్రాతి. ౨౯౯ పుట.)

"శిక్షాయాంచ స్మర్యతే, వివృతమూష్మణాం స్వరాణాంచ, సంవృత మకారస్య ఇతి." (వైదికాభరణ వ్యాఖ్య తైత్తిరీయ ప్రాతి. 23 పుట.)

(౧౬౬) ఈ స్పృష్టాది ప్రయత్నములును వీనివలనఁ గల్గిన స్పర్శాది సంజ్ఞలును నర్థవంతములై యున్నవి.

అచ్చుల యుచ్చారణమునందు జిహ్వాది భాగములు తాల్వాదిస్థానముల నించుకేని స్పృశింపక సన్నిహితములై మాత్రము ముండుటచేత నపుడు వక్త్రము వివృతమై (తెఱవఁబడి) యుండునుగాన నట్టి స్వరోచ్చారణ ప్రయత్నమునకు వివృతసంజ్ఞ కల్గినది. సంధ్యచ్చుల (ఏ, ఓ, ఐ ఔ) యుచ్చారణ

మున వక్త్ర మధికముగాఁ దెఱవఁబడును గాన నట్టివాని ప్రయత్నములకు వివృతతరాది సంజ్ఞలు కలిగినవి. హ్రస్వాకారోచ్చారణమున నోష్ఠహనువులు నాతి సంహృతములై యుండునుగాన నట్టి ప్రయత్నమునకు సంవృత సంజ్ఞ కలిగినది.

వర్గాక్షరముల యుచ్చారణమునఁ దాల్వాది స్థానములను జిహ్వాదుల భాగములు స్పృశించును గాన నట్టి ప్రయత్నము స్పృష్ట మనిపించుకొనుచున్నది. అట్టి ప్రయత్నముచే జనించెడి వర్ణములును స్పృష్టము లనిపించుకొనుచున్నవి.

(౧౬౭) అంతస్థముల యుచ్చారణమునఁ దాల్వాది స్థానములను జిహ్వాదులభాగము లించుక స్పృశించునుగాన నట్టి ప్రయత్నమున కీషత్ స్పృష్టసంజ్ఞ కలిగినది. మఱియు నంతస్థములు నాల్గిటి యుచ్చారణము నందును జిహ్వాదుల యంతములే తాల్వాదిస్థానములను స్పృశించునుగాన (౧౭-. వి.) నట్టి ప్రయత్నమున జనించిన వర్ణములకు 'అంతస్థ' సంజ్ఞ కలిగినది. ఈ విషయమున నభిప్రాయభేదములు గలవు. ఆధునికు లీవిషయమున నీక్రింది తిని జెప్పుచున్నారు.

"స్పర్శములకును (కకారాది మకారాంతవర్ణములకును) నూష్మములకును (శ ష సాదులకును) మధ్యమమునఁ బడియుండుట చేత వీని కంతస్థములను పేరువచ్చినది." 'స్పర్శోష్మణాం మధ్యే తిష్ఠంతీతి అంతస్థాః' (ఋగ్వేద ప్రాతిశాఖ్య పార్షద వ్యాఖ్య. ౨౭౮ పుట.) ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక, ౭ సంపుట. చెన్న. విశ్వ. పుస్త. ౨౫౮ పుట.)

"అంతస్థములు:— ఉచ్చారణమున నచ్చులకును స్పర్శములకును నడుమ నుండుటచేతఁగాని వర్ణసమామ్నాయ మాతృకాపాఠమున స్పర్శలకును నూష్మలకును నడుమ నుండుటచేతఁగాని యంతస్థముల పేరునామము కలిగి యుండును." (ప్రమోదూతవత్సరాశ్వయుజ భారతి.)

"య ర ల వ లకు నంతస్థములని పేరుకలుగుటకుఁ బాశ్చాత్య పండితులు వేఱొక కారణమును జెప్పెదరు. 'ఇ. ఉ. ఋ. ఌ' ఈ యచ్చులు య ర ల వ లుగా మార్పునొందుటయు, య ర ల వ లు 'ఇ, ఉ, ఋ, ఌ' లుగ మార్పునొందుటయు సంస్కృతభాషయందు గనబడుచున్నందున య ర ల వ లు అజ్ధర్మములు హల్ ధర్మములుగలవి. అట్లు రెంటికిని మధ్యస్థము లగుటచేత నంతస్థములని పేరువచ్చినదని వారు చెప్పెదరు. ఈ కారణమునుబట్టి వీని కీనామమువచ్చినచోఁ దుల్యన్యాయమున 'ఇ, ఉ, ఋ, ఌ' వర్ణములకుఁ

గూడ నీ నామము రావలసియున్నదని సందేహము పొడముచున్నది." (ఆంధ్ర సా. ౭ సంపుట. చెన్న. విశ్వ. పుస్త. ౨౫౩ పుట.)

పై రీతిని స్పర్శోష్మములకు నడుమ నుండుటచేతనే యాపేరు వానికి వచ్చినచోఁ దుల్యన్యాయమున స్పర్శములకు ఆదులనియు నూష్మములకు 'అంతిము' లనియు సంజ్ఞలు కలుగవలదాయనియు సందేహము పొడమక మానదుగదా. కావున 'అంతస్థ' శబ్దములోఁ బూర్వావయవము 'అంతర్' శబ్దము కాదనియు, నింక 'అంత' శబ్దమనియు గ్రహించుటయె యుక్తమని తోఁచుచున్నది. స్థానములను గిరణములు స్పృశించుటచేత స్పర్శసంజ్ఞ వానికిఁ గల్గినదనుట సర్వసమ్మతమగుటం జేసి తదనుకూలముగా జిహ్వాంత భాగములె యంతస్థములు వానికి యుచ్చారణము నందును నాయాస్థానములను స్పృశించుచునుగాన (౧౭౯ వి.) వానికి 'అంతస్థ' సంజ్ఞకల్గెననుట సంగతముగా నున్నట్లగపడుచున్నది. ఇట్టివ్యుత్పత్తియే వైదికాభరణ వ్యాఖ్య యందీ క్రింది రీతిని వ్రాయఁబడి యున్నది.

"ఏవం యకారాదీనాం చతుర్ణాం కరణాంత వ్యాపారనిష్పాద్యత్వా దంతస్థా ఇత్యాఖ్యా" (తైత్తిరీయ. ప్రా. ౨ అధ్యా. ౨౩ సూత్రపువ్యాఖ్య)

"జిహ్వామధ్య ప్రభృతీనాం కరణానా మంతైర్జన్యత్వాద్ యరలవా అంతస్థా ఇత్యాఖ్యాయంతే" (తైత్తి. ౧ అధ్యా. ౮ సూ. వ్యా.)

(౧౬౯) ఉష్మమనఁగా వాయువు. కాన వాయు ప్రధాన ములగు వర్ణము లూష్మములను నన్వర్థ సంజ్ఞ వానికి వెలయు చున్నది. వానియుచ్చారణమున స్థానకరణ స్పర్శమించుకయు నుండదు. వక్త్రము తెఱచియుండఁగా నిశ్వాసము బహిర్నిర్గతమగును. శౌనకునిచే సూష్మముగనే పేర్కొనఁబడిన విసర్గము యొక్క యుచ్చారణమున నిశ్వాస వాయువు కేవలముగ విసర్జింపఁబడునుగాన 'విసర్గము, విసర్జనీయము' అను పేరు లన్వర్థములగుచున్నవి. జిహ్వామూల స్థానికములగు 'కఖల నాశ్రయించి యుండునుగాన 'ᳵక' అనుచోటి విసర్గమునకు జిహ్వామూలీయసంజ్ఞ సార్థకమగుచున్నవి. ఉపధ్మానము చేయఁబడుననఁగా నిశ్వాసమువలె నూఁదఁబడునుగాన 'ప ఫ' ల నాశ్రయించుటచే నోష్ఠ్యమగు 'ᳶప' అనుదాని కుపధ్మానీయ సంజ్ఞ యర్థవంతి మగుచున్నది. ఈ విషయములనె యీ క్రింది వచనములు వక్కాణించుచున్నవి.

"ఊష్మా వాయుః, తత్ప్రధానా వర్ణాః, ఊష్మాణః, యథా 'హ శ ష సఅః ᳵక ᳶప అంఇతి' (పార్షదవ్యాఖ్య.)

"అః ఇతివిసర్జనీయః. వాయోర్విసర్జనేన జన్యత్వాత్. 'ᳵక' ఇతిజిహ్వామూలీయః. జిహ్వామూలేనజన్యత్వాత్, 'ᳶప' ఇత్యుపధ్మానీయః ఉపధ్మానేన

జన్యత్వాత్'(తైత్తిరీయ. ప్రా. ౧ అధ్యా. ౧౮ సూత్రపు వైదికాభరణ వ్యాఖ్య.)

"ఉపధ్మానీయస్య ఉత్పత్తిస్థానమోష్ఠః, సర్వశాస్త్రసవదుచ్చారణమ్." (ముగ్ధబోధవ్యాకరణము, సంజ్ఞా. ౨౦ సూత్రపు దుర్గాదాస వ్యాఖ్య.)

ఉపధ్మానీయ శబ్దమున కీ క్రిందిరీతిని వాచస్పత్య కోశమున వ్యుత్పత్తి వ్రాయఁబడెను. ఉకారమును 'పకార' మనునే స్థానముచేత నూఁదఁబడునో యాయోష్ఠ స్థాన ముపధ్మానము, లేక 'ఉపాధ్మానము'నన బడును. అట్టి యోష్ఠమునఁ బుట్టినదిగాన 'ఁప' అనునది యుపధ్మానీయము లేక యుపాధ్మానీయమునన బడుచున్నది. అగ్ని నూఁదునపుడు ఉకార పకార (పూ?) శ్రవణమును ప్రసిద్ధమే గదా. "ఉశ్చపశ్చ ఆధ్మాయేతే అనేన స్థానేనేతి వ్యుత్పత్తేః ఉపాధ్మానశబ్దః ఓష్ఠవచనః, తత్ స్థానోచ్చార్యత్వాదన్వత నామతా (ఉపధ్మానీయస్య) చాపధేయా" (వాచస్పత్యకోశము. ౧౬౦౧ పుట. వ్యంజన వర్ణవిభాగ సందర్భము) "ఉపధ్మాన. పు. ఉ., ఉపస్పర్శః. ఉశ్చపధ్మాయతే అనేన ఉపధ్మాః. కరణేల్యుట్, ఓష్ఠే" (వాచస్పత్యము.)

"ఉపధ్మానీయ. పు. ఉపధ్మానే ఓష్ఠేభవః, ఛ. 'ఁప' పరేవిసర్గస్థానికే గజకుంభాకృతితయా లేఖనీయే వర్ణభేదే ఉపధ్మానశబ్దే. ఉపాధ్మానీయ ఇతి కేచిదాహుః" (వాచస్పత్య కోశము.)

(౧౬౫) అచ్చు ననుసరించి యుచ్చరింపఁ బడునదిగాక నదియను స్వారమనఁబడు చున్నది. వ్యక్తముగా వర్తిల్లుచు బడునదిగా ధ్వనించును గాన నయ్యది వర్ణమనఁ బరఁగు చున్నది. స్వయముగాఁ బ్రకాశించునదియగుచు ని తరాపేక్షలేక యుచ్చరింపఁదగి యుండునది స్వరమనఁ బడును. లేదా "ఉదాత్తాది' స్వరములతో ధ్వనించునది గాన స్వరమనఁ బడును. అచ్చుల సాహాయ్యమున వ్యక్తములగు ననఁగా నుచ్చరింపఁ బడునుగాన హల్లులు వ్యంజనములను సార్థక నామమును బడయు చున్నవి. పై విషయములకుఁ బ్రమాణములు.

"అను స్వర్యతే పశ్చాద్భరే స్వరవదుచ్చార్యతే ఇత్యనుస్వారః" (తైత్తిరీ. ౧ అధ్యా. ౧౮ సూత్రపువైదికాభరణ వ్యాఖ్య). "వర్ణ్యంతేవ్యక్తం ధ్వన్యంత ఇతి వర్ణాః" (తైత్తి. ౧ అ. ౧ సూత్రపువైదికాభరణ వ్యాఖ్య).

"స్వయంరాజన్తే నాన్యేనవ్యజ్యంత ఇతి స్వరాః ... ... పరేణ స్వరేణవ్యజ్యత ఇతి వ్యంజనమ్. ... ... యస్స్వయం రాజతే తంతు। స్వరమాహపతంజలిః। ఉపరిస్థాయినా తేన। వ్యంగ్యం వ్యంజనముచ్యతే' (తైత్తి. ౧ అధ్యా. ౫-౬ సూత్రముల వైదికాభరణ వ్యాఖ్య).

"తేద్వాదశ స్వరసంజ్ఞా వేదితవ్యాః, ఉదాత్తానుదాత్తస్వరిత ప్రచయా ఏష్వేతేషు స్థితాః, స్వర్యంతే శబ్ద్యంత ఇతిస్వరాః" (ఋగ్వేద, ౧ పటల, ఏతేస్వరా ఇతి సూత్రవ్యాఖ్య).

(౧౭౦) కంఠ్యములు:—

'కంఠ్యావహా' విత్యాది ప్రకృతి కారికయం దవర్ణహాకారములు కంఠ్యములని చెప్పఁబడియున్నది. అయోగవాహములలోని దగువిసర్గము స్వాశ్రయస్వర సమానస్థానిక మగునని యుఁ జెప్పఁబడెను. దీనినిబట్టి 'అహ' ల యుచ్చారణమున వక్త్రాభ్యంతర స్థానకరణ సంబంధమే గొమియులేదని విశద మగుచున్నది.

(౧౭౧) ఁకారము కంఠ్యమని ప్రాతిశాఖ్యములలో నెచ్చోటను జెప్పఁబడలేదని విట్నీగారుగారు వ్రాసిరి. (ప్రమోదూత సంవత్సరాశ్వయుజ భారతి.)

కాని శుక్లయజు ప్రాతిశాఖ్యమునందును ఋగ్వేద ప్రాతిశాఖ్యమునందును సయ్యాని కంఠ్యమని యీ క్రిందికీతిని (౧౭౩ వి.) స్పష్టముగాఁ జెప్పఁబడియున్నది. మఱియు నీ 'ఁ' వర్ణమునకు హనువులు స్థానమనియు నోష్ఠములు కరణమనియుఁ దైత్తిరీయ ప్రాతిశాఖ్యమునఁ జెప్పఁబడియున్నది. అవర్ణోచ్చారణమున హనువులనఁగా సృక్కులును నోష్ఠములును నాతివిశ్లిష్టములును నాత్యుపశ్లిష్టములును నైయుండును. అనఁగాఁ గేవలము నెడపడకయుఁ గేవలముకలిసికొనకయు నుండునని తాత్పర్యము. దీర్ఘప్లుతావర్ణముల యుచ్చారణమున విశ్లేషమించుక యధికముగను హ్రస్వావర్ణోచ్చారణమున నుపశ్లేషమించుక యధికముగను నుండునని యీ క్రిందిరీతిని వ్రాయఁబడియున్నది.

"అవిన్నే నాత్యుపసంహృత మోష్ఠహను నాతివ్యస్తమ్" (తైత్తి. ౨ అధ్యా. ౧౨ సూ.) దీనివైదికాభరణ వ్యాఖ్య:—"అవర్ణే ఉచ్చార్యే ఓష్ఠయో రీషదసమాప్తః పరస్పరోపశ్లేషః కార్యః, ఏవంహన్వోశ్చ. తథా ఈషదసమాప్తః పరస్పర విశ్లేషఓష్ఠయోః కార్యః, ఏవంహన్వోశ్చ... ... హ్రస్వేఅవర్ణే ఉపశ్లేషభూయస్త్వమ్. దీర్ఘప్లుతయోస్తు విశ్లేషభూయస్త్వమితి. ... ... అవర్ణస్య హనూస్థానమ్. ఓష్ఠౌకరణమ్"

మఱియు నీయవర్ణోచ్చారణమున జిహ్వాయెట్లుండునో పయిసూత్రమునఁ జెప్పఁబడలేదుగాన నట్టి యనాదేశవిషయమున జిహ్వా చలింపక యథాస్థితముగాఁ బ్రసరించి యుండునని యీ క్రిందిరీతిని జెప్పఁ బడియున్నది.

"అనాదేశే ప్రణ్యస్థాజిహ్వా" (తైత్తిరీయ ప్రా. ౨ అ. ౨౦ సూ.)
వైదికాభరణవ్యాఖ్య:—"యత్ర జిహ్వయా వ్యాపారోనాదిశ్యతే అవర్ణాదౌ తత్ర సా ప్రణ్యస్థా ప్రసారితైవ భవేత్."

(౧౭౨) పయిరీతిని 'అ' వర్ణమునకు హనువులు స్థానమని చెప్పఁబడినను నయ్యది కంఠ్యమనుట విరుద్ధము కాదు. అద్దాని యుచ్చారణమున నిశ్వాసము కంఠబిలమునుండి వచ్చునుగాన నయ్యది కంఠ్యమనుటలో విప్రతిపత్తి లేదు. ఇట్లయినఁ దక్కిన వర్ణముల యుచ్చారణమున మాత్రము నిశ్వాసము కంఠబిలమునుండి రాదా? యని శంకింపఁజనదు. 'అ' వర్ణేతరముల యుచ్చారణమున నిశ్వాసము కంఠబిలము నుండి వచ్చునపుడు వక్త్రాభ్యంతర స్థానములందు వ్యాపారాంతరము లుండును. అవర్ణోచ్చారణమునందన్ననో సకలస్వర సాధారణమగు వివృత ప్రయత్నము యొక్క యాధిక్య న్యూనత్వములు తప్ప వేఱు వ్యాపారము లెవ్వియు నుండవు. ("యద్యపి సర్వేషాం వర్ణానా ముచ్చారణే కంఠవ్యాపార ఆవశ్యకస్తథాపి చకారాద్యుచ్చారణే తాల్వాది వ్యాపారోఽధికోఽప్యపేక్షిత ఇతి. తస్మాత్ ప్రకృతత్వేన వర్ణానాం వైలక్షణ్యమ్.")

కావున కంఠబిలమునుండి నిశ్వాసము రానిచ్చుట మాత్రమె యపుడు సంభవించును గాన నద్దానికిఁ గంఠ్యత చెప్పఁబడెను. కావుననే కొన్ని ప్రాతిశాఖ్యములలో 'అ' వర్ణము కంఠ్యమనియుఁ జెప్పఁబడియున్నది.

"కంఠ్యోఽకారః." (ఋగ్వేద ప్రా. ౧ పట).

పార్షదవ్యాఖ్య:—"... 'హ్రస్వాదేశే హ్రస్వదీర్ఘౌ సవర్ణౌ' వితివక్ష్యత్యత 'అకార, ఆకారౌ' గృహ్యేతే"

"అహ విసర్జనీయాః కంఠే." (శుక్లయజుః ప్రా. ౧ అధ్యా. ౭౧సూ.)

ఉవ్వటభాష్యము.—'అకారో మాత్రికో ద్విమాత్రికః త్రిమాత్రిక ఇత్యేతే త్రయః హకారః విసర్జనీయః ఇత్యేతే పంచ వర్ణాః కంఠ్యాః ప్రత్యేతవ్యాః."

(౧౭౩) అకారోచ్చారణమునందువలెనే హకార విసర్గముల యుచ్చారణమునందును నిశ్వాసము కంఠబిలము నుండి వెడలివచ్చుటమాత్రమె సంభవించును గాన నవియుఁ గంఠ్యములె యనఁదగి యున్నవి. అకారోచ్చారణమునందువలెఁ గాక హకార విసర్జనీయముల యుచ్చారణమునందధికమగు నిశ్వాస మురస్సునుండియుఁ బెల్లగిలి వచ్చినట్లుండుట యనుభవ సిద్ధమనుచుఁ గొందఱు వీని నురస్యములని చెప్పియున్నారు. అంతస్థములతోను వర్గపంచమములతోను సంయోగించినట్టి హకారము యొక్క యుచ్చార

ణమునందు మాత్రమె యట్లు నిశ్వాస మురస్సునుండి వెల్లగిలి వచ్చునట్లుండుట యనుభవ సిద్ధమనియు నట్టియెడల మాత్రమె హకార మురస్య మనియుఁ దక్కిన యెడల నయ్యదియఁగా ననంయుక్త హకారము కంఠ్యమె యనియు మఱి కొందఱు చెప్పియున్నారు.

"అహ విసర్జనీయాః కంఠే" (శుక్లయజుః ప్రా. ౧ అధ్యా౭౧ సూ.) (ఈ సూత్రమును దీనివ్యాఖ్యయుఁ బైనుదాహరింపఁబడియున్నవి).

"ప్రథమపంచమాచ ద్వా వూష్మణామ్" (ఋగ్వేద ప్రా. ౧ పట).

పార్షదవ్యాఖ్య;-"... .. .. ప్రథమోహ కారః, పంచమో విసర్జనీయః, ఏతౌచోష్మణాం మధ్యేకంఠస్థానౌ వేదితవ్యౌ ... ..." "కేచిదేతావురస్యౌ" (ఋగ్వేదప్రా. ౧ పటలము.) పార్షదవ్యాఖ్య:-"కేచిదాచార్యా ఏతౌ హకార విసర్జనీయౌ ఉరఃస్థానా విచ్ఛంతి—హ-అ"

"కంఠస్థానౌ హకార విసర్జనీయౌ" (తైత్తిరీయప్రా. ౨ అధ్యా. ౪౬. సూ.) వైదికాభరణవ్యాఖ్య:—హకారస్య తూత్తమాంతస్థ పరస్య ఉరస్యత్వం వేదితవ్యమ్. ... ... శిక్షాచైవమాహ.

శ్లో. హకారం పంచమైర్యుక్తం! మంతస్థాభిశ్చ సతయుతమ్! ఉరస్యం తం విజానీయాత్ । కంఠ్యమాహు రసంయుతమ్" (పాణినీయశిక్ష.)

(౧౭౪) పైకి "అయోగవాహా విజ్ఞేయా! ఆశ్రయస్థాన భాగినః" అను మూలసూత్రము యోగవాహములను స్వాశ్రయస్థాన భాగిత్వమును గల దని విశదమగుచున్నది. అయోగవాహములలో జిహ్వా మూలీయము (ఁక) పరాశ్రితమై యుండు నదిగా 'కఖల' నాశ్రయించి యుండునుగాన ("నువీపూర్వేణ సంయుక్తా । మూన్యోతు పరగామినే ౨౨౬. వి.) వాని స్థానమగు జిహ్వామూలమె దీనికి స్థానమగుటలో విప్రతిపత్తిలేదు అట్లె యుపధ్మానీయ ములకును 'పఫ'ల స్థానమగు నోష్ఠమే స్థాన మగుటయు ననుభవ సిద్ధమగుచున్నది. ఇంకఁబరిశిష్ట మగు విసర్గమునకును ననుస్వారమునకును వానికిఁ బూర్వమందున్న స్వరము యొక్కస్థానమును జెప్పవలయుననుట మాత్ర మనుభవసిద్ధమై యున్నట్లగపడదు. అట్లె హ కారమును దనపై నిల్చిన స్వరము యొక్కస్థానము కలదగునన్న యభిప్రాయము నైత మనుభవసిద్ధమయి యున్నట్లుతోఁచదు. కావునన యివి కేచిన్మతములుగాఁ బ్రాతిశాఖ్యము లలోఁ జెప్పఁబడి యున్నవి. "పూర్వాంత సస్థానో విసర్జనీయః" (తైత్తిరీయ ప్రా. ౨ అ. ౪౮ సూ.) వైదికాభరణ వ్యాఖ్య—"... ... ... విసర్జనీయ

పూర్వస్యస్వరస్య అంతేన సమానస్థానో భవతీ త్యేకేషాంమతమ్ ... ...''
"ఉదయస్వరాది సమానోహకార ఏకేషామ్" (తైత్తి. ౨ అ. ౪౭ సూ.)

త్రిభాష్యరత్నవ్యాఖ్య:— "ఏకేషాంమతే హకారః ఉదయ స్వరాది సస్థానః ఆత్మన ఉపరిస్వరాది సస్థానః భవతీతి వారరుచోక్తమ్."

పయిసూత్రములలో "పూర్వాంత" అనియు, 'స్వరాది' అనియు నంతాది శబ్దముల ప్రయోగము సంధ్యచ్చులకై చేయఁబడెనని గ్రహింపవలయును. సంధ్యచ్చులలో స్వాద్యయవములుండును గాన నట్లు చెప్పుటయావశ్యకమగుచున్నది. ఔకారముపై విసర్గము నిల్చునపుడు 'ఔ' కారములోని యుత్తరాంశమగు 'ఉ' కారము యొక్క స్థానమచటి విసర్గమునకు గ్రహింపవలెనని తాత్పర్యము. అట్లే హకారముపై 'ఔ' కారము నిల్చునపు డందలి పూర్వాంశమగు 'అ' కారము యొక్క స్థానమా 'హ' కారమునకు గ్రహింపవలెనని యభిప్రాయము.

(౧౭౫) అయోగవాహ వసానమందలి విసర్గమునకుఁ బూర్వస్వరస్థానికత్వము నంగీకరించుట యనుభవసిద్ధమై యున్నట్లు కనఁబడుచున్నది. అవసానమునందలి విసర్గము హకారమువలె నుచ్చారింపఁబడు వినఁబడుచుండును. మఱియు నట్టివిసర్గమునకు ముందుండెడి స్వరము నైతమట్టి హకారశ్రుతిలో మేళగించి యుండుట యనుభవసిద్ధమై యున్నది. దీనిని బట్టి యవసానమునందలి (అయోగవాహములలోనిదగు) విసర్గమునకు నైతమాశ్రయస్థానభాగిత్వ మనుభవసిద్ధమై యుండునని యూహింపఁదగుచున్నది.

(౧౭౬.) జిహ్వామూలీయములు—

జిహ్వామూలేతుకః ప్రోక్తః" అని యిట్లు ప్రకృతికారిక కవర్గీయములను మాత్రము జిహ్వామూలీయములనుగాఁ జెప్పుచున్నది. 'క' ముందుగల విసర్గము నైతము కఖల నాశ్రయించునదగుటచేత "అయోగవాహావిజ్ఞేయా! ఆశ్రయస్థానభాగినః" అను మూలముచొప్పున జిహ్వామూలీయ మగుచున్నది. తైత్తిరీయ ప్రాతిశాఖ్యమునందు 'క' వర్గమునకు హనుమూలములు స్థానమనియు జిహ్వామూలము కరణమనియుఁ జెప్పఁబడియున్నది. మఱియు నిందు జిహ్వామూలీయము (౯క) కవర్గస్థానికమె యని చెప్పఁబడెను. జిహ్వామూలముతో హనుమూలములనఁగా మీఁదిశిరో భాగమును స్పృశించుటచేత 'క' వర్గము జనించుననియు జిహ్వామూల హనుమూలములు మిక్కిలి సన్నిహితములై యుండుటచేత (ఇదియూష్మములలోనిది గాన స్థానకరణ స్పర్శముండదు). జిహ్వామూలీయ ధ్వని కల్గుననియుఁ దైత్తిరీయ ప్రాతిశాఖ్యమునఁ జెప్పఁబడియున్నది. పై సందర్భమును బట్టి క వర్గము కంఠ్యమనియు

'అ' కు హ విసర్గములు సమానస్థానికములనియుఁ దెల్పెడి 'అ కు హ విసర్జనీయానాం కంఠః' అను సిద్ధాంత కౌముదీ వాక్యము సరికాదని విశదమగుచున్నది. కావుననె యిచటి కంఠశబ్దము కంఠమూల పరమనఁగా జిహ్వామూలపరమని వాచస్పత్యమున వివరింపఁ బడెను. "జిహ్వామూలేతు కుః ప్రోక్త ఇతిపాణిని శిక్షాభిధానాత్ కవర్గస్య కంఠమూలీయత్వమ్. కంఠ్యత్వ వ్యవహారస్తు కంఠశబ్దస్య కంఠమూలీయ పరతయా భాక్తఏవ ; తవర్గస్య దంతమూలీయ త్వేపి దంత్యత్వవత్, అన్యథాభగ్న దంతస్య తదనుచ్చారాపత్తేః; జిహ్వామూలీయస్య ఆశ్రయస్థాన భాగిత్వేనోక్తేః తదాశ్రయస్య కోఽపి జిహ్వామూల స్థానత్వోచిత్యాత్." (వాచస్పత్యము, ౧౬౦౦ పుట, వ్యంజన వర్ణవిభాగ.) "హనుమూలే జిహ్వామూలేన కవర్గే స్పర్శయతి" (తై త్తి. ప్రా. ౨ అధ్యా. ౩౫ సూ.) "స్పర్శస్థానేషూష్మాణ ఆనుపూర్వ్యేణ" (తైత్తి. ప్రా. ౨ అధ్యా ౪౪ సూ.) త్రిభాష్య రత్నవాఖ్య:— "ఊష్మాణ ఆనుపూర్వ్యేణ యథాక్రమేణ స్పర్శస్థానేషు ఉచ్చారణీయా భవంతి. యథాజిహ్వామూలీయః కవర్గ స్థానే. ..."

(౧౭౭)—ఋగ్వేద ప్రాతిశాఖ్యమునందు 'ఋ ౡ' వర్ణములు సైతము జిహ్వామూలీయములె యనిచెప్పఁబడెను. శుక్లయజుః ప్రాతిశాఖ్యమున ఋవర్ణము జిహ్వామూలీయమనియు ౡ వర్ణము దంత్యమనియుఁ జెప్పఁబడెను. తైత్తిరీయ ప్రాతిశాఖ్య ధోరణిని బట్టిచూడఁగా 'ఋ' వర్ణోచ్చారణమున స్వర రేఫములయు, ౡ వర్ణోచ్చారణమున స్వర లకారములయుఁ, బ్రయత్నముల ఛాయలు సంభవించునని తేలుచున్నది. ఇట్లయినను నై ప్రాతిశాఖ్యములకుఁ బరస్పరవిరోధము లేదనఁదగియున్నది. ఋవర్ణము కంఠ్యమనుటలోఁ దైత్తిరీయ ప్రాతిశాఖ్యమునకు నైమత్యము లేనట్లె (౧౭౨ వి.) ఋ ౡ వర్ణములు జిహ్వామూలీయము లనుటయందును నద్దానికి నైమత్యము లేదని చెప్పవచ్చును. ఋ ౡ వర్ణముల యుచ్చారణమున స్వరోచ్చారణ ప్రయత్నచ్ఛాయలును రేఫల కారోచ్చారణ ప్రయత్న చ్ఛాయలును గలవనిమాత్రమె తైత్తిరీయ ప్రాతిశాఖ్యము చెప్పుచున్నదిగాని యవి జిహ్వామూలీయములగుటకు విరుద్ధముగ నేమియుఁ జెప్పియుండలేదు. ఋ ౡ వర్ణముల యుచ్చారణమున నట్టి స్వరవ్యంజన ధర్మములు మేళితములై యుండుటచేతి వానిలోఁ గొందఱు స్వరధర్మముల నాశ్రయించియు మఱికొందఱు వ్యంజన ధర్మముల నాశ్రయించియు స్థానకరణములను జెప్పసాగిరి. ఋగ్వేద ప్రాతిశాఖ్యము ఋ ౡ వర్ణములందలి స్వరాంశము నాశ్రయించి వానిస్థానమును జెప్పుచున్నది. శుక్లయజుః ప్రాతిశాఖ్య మన్ననో ఋ వర్ణస్థానమును స్వరధర్మము

నాశ్రయించియు ఌ వర్ణస్థానమును వ్యంజనధర్మము నాశ్రయించియుఁ జెప్పుచున్నది. ఌ వర్ణము సాధారణముగ పదాదినుండక వ్యంజనస్థ మగుచునే భాషలో నగపడుచుండుటం జేసి ప్రాచీనులును దానియందు స్వరధర్మభావమల్పీయమని తలఁచి యద్దానికి వ్యంజనధర్మము నాశ్రయించి స్థానమును జెప్పెనని తోఁచుచున్నది. 'కంఠ్యావహౌ' ఇత్యాది ప్రకృతకారిక యందున్న ఋ ఌ వర్ణములందలి వ్యంజనధర్మముల నాశ్రయించి వానిస్థానముల నుపదేశించుచున్నదని గ్రహింపవలయును. వీనిలోని స్వరభాగము కంఠ్యము కాక జిహ్వామూలీయమయినట్లు రేఫ లకారభాగములు సైతము దంతమూలీయములుగాక దంతమూల సన్నిహితమగు బర్స్వము స్థానముగాఁ గలవగుచున్నవి. పయి విషయములందుఁ బ్రాతిశాఖ్యము లిట్లు చెప్పుచున్నవి.

"ఋకారల్కారావథ షష్ఠ ఊష్మా జిహ్వామూలీయాః ప్రథమశ్చ వర్గః" (ఋగ్వేద ప్రా. ౧ పట. ౮ సూ.)

పార్షదవ్యాఖ్యా:—ఋకారశ్చ ఌకారశ్చ షష్ఠశ్చోష్మా జిహ్వామూలీయః ప్రథమశ్చ కకారాదివర్గః ఏతే జిహ్వామూలస్థానా వేదితవ్యాః"

"ఋల్కౌ జిహ్వామూలే" (శుక్లయజుః ప్రా. ౧ అధ్యా. ౬౫ సూ.)

ఉవ్వటభాష్యము:—ఋ ౠ ఋ౩ ఇతి త్రయః జిహ్వామూలీయాః కవర్గ ఇత్యేతే నవవర్ణా జిహ్వామూలస్థానాః"

"ఌలసితా దంతే" (శుక్ల. ప్రా. ౧ అధ్యా. ౬౯ సూ.)

ఉవ్వటభాష్యము:—"ఌ ౡ ఌ౩ ఏతే త్రయః లకారః సకారః తవర్గ ఇత్యేతే దశ వర్ణా దంత్యాః."

"ఉపసంహృతతరేచ జిహ్వాగ్ర మృకారల్కారేషు బర్స్వేషూపసంహరతి" (తై. ప్రా. ౨ అధ్యా. ౧౮ సూ.)

త్రిభాష్య రత్నవ్యాఖ్యా:—"ఋకారే ౠకారే ఌకారే ఌకారే చ కార్యే హనూ ఉపసంహృతతరే భవతః జిహ్వాగ్రంచ బర్స్వేషూపసంహరన్ నిక్షిపేత్. బర్స్వేష్వితి దంతపంక్తే రుపరిష్టా దుచ్చప్రదేశేషు స్థితేషు...."

వైదికాభరణవ్యాఖ్యా:—"బర్స్వానామ రేఫటకారస్థానయోర్మధ్యస్థ ప్రదేశః... ...ఏతేషాం బర్స్వాః స్థానమ్. జిహ్వాగ్రం కరణమ్."

ఋ ఌ వర్ణము లుచ్చరింపఁబడునపుడు హనువులు సంహృతతరము లనఁగా సమీపానీతములగును. ఇది స్వరధర్మము. జిహ్వాగ్రము బర్స్వము లందుంపఁబడును (ఇది రేఫలకారముల ఛాయ). బర్స్వమనఁగా రేఫ ట కార స్థానముల మధ్యప్రదేశము. అనఁగా రేఫస్థానమగు (౧౮౩ వి.) వర్త్స్యము

నకు మీఁదుగను 'ట' కారస్థానమగు (౧౮౨ వి.) మూర్ధమునకుఁ గ్రిందుగను నుండు ప్రదేశము. పై సూత్రములలో నోష్ఠవ్యాపారము చెప్పఁబడలేదు గాన నట్టి యనాదేశస్థలమున నోష్ఠములు నాత్యుపసంహృతములై యుండును. (వి. ౧౭౧-౧౭౯.) (ఇదిస్వరధర్మము.) ఋ ౡ వర్ణములు రేఫలకార సంపృక్తములని యీవఱకే వ్రాయఁబడెను, (౧౪౮. వి.)

పయిరీతి సంగీకరించినచో ఋ ౡ వర్ణములకు భేదము లేకపోవలసి వచ్చును గాన జిహ్వాగ్రము ఋ వర్ణోచ్చారణమున బర్స్వమునం దుంపఁబడు ననియు ౡ వర్ణోచ్చారణమున దాని దిగువ భాగమగు వర్త్స మందనఁగా దంతమూలములకు మీఁది భాగమందుంపఁబడుననియు గ్రహింపనగును.

(౧౭౮)—పయి నుదాహరింపఁబడిన ఋగ్వేద ప్రాతిశాఖ్యమును బట్టియు శుక్ల యజుః ప్రాతిశాఖ్యమును బట్టియు, 'జిహ్వా మూలేతు కుః ప్రోక్తః' అనెడి ప్రకృత కారికను బట్టియు, 'క' వర్గమునకు జిహ్వా మూలము స్థానమని విశదమగుచున్నది. కిని గిరణము హను మూలమని సైతము శుక్ల యజుః ప్రాతిశాఖ్యమున నిక్రింది రీతిని సూత్రింపఁబడెను.

"జిహ్వా మూలీయానుస్వారా హనుమూలేన" (శుక్ల. ప్రా. ౧ అధ్యా. ౮౩ సూ.) ఉవ్వట భాష్యము:—'జిహ్వా మూలస్థానా అనుస్వారశ్చ హనుమూలేన క్రియతే... ...'

ఇది వెనుక వ్రాసిన తైత్తిరీయ ప్రాతిశాఖ్యాభిప్రాయములకు (౧౭౬ వి.) విపరీతముగ నున్నది.

తక్కిన వర్గముల స్పర్శములందును జిహ్వావయవములకే కరణత్వము చెప్పఁబడుచుండుటచేత నికవర్గ స్పర్శములకును జిహ్వాభాగమగు జిహ్వామూలమునకే కరణత్వము సంగీకరించుట యుక్తమని తోఁచుచున్నది. తక్కిన వర్గముల యుచ్చారణమునందువలెనె యీ కవర్గము నుచ్చారణమునందును జిహ్వా భాగముతోనె హనుమూల మనఁదగు మీఁది శిరోభాగము తాఁకఁబడుచుండుట యనుభవసిద్ధమైయున్నది. కావున ఋగ్వేద ప్రాతిశాఖ్యమును శుక్ల యజుః ప్రాతిశాఖ్యమును ననుభవ విరుద్ధముగాఁ జెప్పినవనుటకన్న జిహ్వామూలము నకు సరిగా మీఁద నుండెడి తాలుభాగమునె జిహ్వామూలమనియు నట్టిక్రింది జిహ్వామూలభాగ మనఁబడెడి ప్రదేశమునె హనుమూల మనియు నీ గ్రంథములు తలంచుచున్నవనుట యుక్తతరమై యుండును. (చూ. ౧౬౦. వి.)

(౧౭౯).—తాలవ్యములు:—

"ఇచు యశా స్తాలవ్యాః" అని యిట్లు ప్రకృతకారిక 'ఇ' వర్ణమును 'చవర్గమును యశారమును దాలవ్యము' లని చెప్పుచున్నది.

ఇ వర్ణోచ్చారణమున జిహ్వామధ్యము తాలువునం దుపసంహరింపఁబడును. ఇందోష్ఠము లెట్లుండవలయునో చెప్పఁబడలేదు గాన "అకారవదోష్ఠౌ" (తైత్తి. ౨ అధ్యా ౨౧ సూ). వైదికాభరణ వ్యాఖ్య:—"ఓష్ఠావపి వ్యాపారానాదేశే అకారవద్భవతః—అకారే యథానాత్యుపసంహృతౌ తథాస్యాతామ్ ... ..." అను చొప్పున 'అ' కారోచ్చారణమునందువలెనే యత్యంత సమీపస్థితములు కాకుండును. దీనికిఁ దాలువు స్థానము. జిహ్వామధ్యము కరణము.

చవర్గోచ్చారణమున జిహ్వామధ్యముచేఁ దాలువు స్పృశింపఁబడును. శ వర్ణమును నీ స్థానమునందే జనించును గాని యది యూష్మము గాన నద్దాని యుచ్చారణమున స్థానకరణ స్పర్శముండదు. ఇంక నయ్యవి సమీపస్థితినందును. యకారోచ్చారణమున జిహ్వామధ్యముయొక్క యంతములచేఁగాఁ బార్శ్వములచేఁ దాలువినుచుక స్పృశింపఁబడును. ఈ విషయములను బ్రాతిశాఖ్యము లిట్లు చెప్పుచున్నవి.

"తాలౌ జిహ్వా మధ్య మివర్ణే" (తైత్తి. ౨ అధ్యా. ౨౨ సూ.)
వైదికా—ఉపసంహరతీత్యన్వయః"

"తాలౌ జిహ్వా మధ్యేన చవర్గే" (తైత్తి. ౨ అధ్యా. ౨౩ సూ.)

వైదికా—"స్పృశయతీత్యన్వయః"

"స్పర్శస్థానే షూష్మాణ అనుపూర్వ్యేణ (తైత్తి. ౨ అధ్యా. ౪౫ సూ.)

"తాలౌ జిహ్వా మధ్యాంతాభ్యాం యకారే" (తై. ప్రా. ౨ అధ్యా. ౪౦ సూ.)

వైదికాభరణ వ్యాఖ్య—"జిహ్వాయా మధ్యం = జిహ్వామధ్యమ్ తస్యాంతౌ పార్శ్వభాగౌ ... ..." (తైత్తి. ౨ అధ్యా. ౧౭—౪౦ సూత్రముల వ్యాఖ్య.)

త్రిభాష్యరత్న వ్యాఖ్య.—"జిహ్వాయామధ్యం తస్యాన్తౌ తాభ్యాం= జిహ్వ మధ్యాన్తాభ్యామ్. (తైత్తి. ప్రా. ౨ అధ్యా. ౧౭—౪౦ సూ. వ్యాఖ్య.)

ఏతత్సూత్రార్థము నాధునికు లొకరు వేఱు విధముగ వ్రాసి యున్నారు.

"యకారము నుచ్చరింపఁబడునప్పుడు జిహ్వామధ్యాంతములతోఁ దాలువును స్పృశింపవలయును. 'తాలౌ జిహ్వామధ్యాం తాభ్యాం యకారే' అను సూత్రముచే నీ యంశము చెప్పఁబడెను. చ వర్గమునకు జిహ్వా మధ్య

స్పర్శముండును. యకారమునకు జిహ్వాంతస్పర్శముకూడనుండును." (ఆం గ్ర సాహిత్య పరిషత్పత్రిక, ౭ సంపుటము, చెన్న-విశ్వవిద్యాలయ పుస్తక భాం. ౨౫౬ పుట.)

ఈ ధోరణిని బట్టి పైని వ్రాసిన తైత్తిరీయ ప్రాతిశాఖ్య సూత్రములోని "జిహ్వా మధ్యాంతాభ్యామ్" అను దానికి "జిహ్వా మధ్యముచేతను, జిహ్వాంతముచేతను," అని యిట్లు వీరర్థము చేసిన ట్లగుచున్నది. యకారోచ్చారణమునం దాలువునకు జిహ్వాంత స్పర్శమొకటి (= జిహ్వా తుదిభాగపు స్పర్శము.) మాత్రమును నుండఁబోదుగాన వీరి యర్థము ప్రమాదికమనియుఁ దైత్తిరీయ ప్రాతిశాఖ్య వ్యాఖ్యాతలు చేసిన యర్థమె సరియై యున్నదనియు గ్రహింపనగును.

(౧౮౦)—ఓష్ఠ్యములు:—

"ఓష్ఠ్యా వుపూ" అని యిట్లు 'ఉ' వర్ణమును 'ప' వర్గమును ఓష్ఠ్యములని ప్రత్యాకారికః చెప్పుచున్నది.

ఉవర్ణోచ్చారణమున నోష్ఠము లుపసంహృతము లగుటా సమీపగతము లగును. మఱియు నిందు జిహ్వ 'అనాదేశే ప్రత్యాస్తా జిహ్వా' అను చొప్పునఁ (౧౭౧ వి.) ప్రసారితె మాత్రమె యుండును. దీనికి మీఁది పెదవి స్థానము. క్రింది పెదవి కరణము.

ఇందోష్ఠములు వర్తులత్వమునందు ముందునకుఁ ద్రోయఁబడిన ట్లగునని పాశ్చాత్య పండితులు చెప్పెదరు. కాని యిట్టిస్థితి లేకుండుట యనుభవ విరుద్ధము కాదు.

పవర్గోచ్చారణమునఁ గ్రింది పెదవితో మీఁది పెదవిని స్పృశించుట సంభవించును. పఫలనాశ్రయించెడి యుపధ్మానీయమును నోష్ఠ్యమె యయ్యు నది యూష్మముగాన నద్దాని యుచ్చారణమున స్థానకరణములు సన్నిహితములై యుండునేగాని వానికి స్పర్శముండదు. పయి విషయములీ క్రింది రీతిని ప్రాతిశాఖ్యములచేఁ జెప్పఁబడినవి.

"ఓష్ఠోపసంహార ఉవర్ణే" (తై త్తి. ప్రా. ౨ అధ్యా. ౨౪ సూ)

వైదికా—"ఉవర్ణే ఉచ్చార్యే ఓష్ఠోపసంహారః కార్యః" "ఓష్ఠాభ్యాం పవర్గే (తై త్తి. ప్రా. ౨ అధ్యా. ౩౯ సూ.) వైదికా—"తత్రాధరేణతు విచాల్యతరేణ ఉత్తరం (ఓష్ఠమ్) స్పర్శయతి."

(౧౮౧)—పయి సందర్భమును బట్టి యోష్ఠ్యములకుఁ గ్రింది పెదవి కరణమనియు మీఁది పెదవి స్థానమనియు విశదమగుచున్నది.

శుక్లయజుః ప్రాతిశాఖ్యమునందు ఓష్ఠ్యములకు స్థాన కరణైక్యము చెప్పఁబడి యున్నది. అట్లయినను క్రింది పెదవితో మీఁది పెదవిని దాఁకు నట్లు పలుకుట యనుభవ సిద్ధమైయున్నది.

"సమానస్థాన కరణా నాసికౌష్ఠ్యాః" (శుక్ల. ప్రా. ౧ అ. ౭౫సూ.) ఉవ్వట భాష్యము—"హకారో నాసిక్యః, నవనాసికాస్థానః. ఉపాధ్మా ఓష్ఠ ఇత్యోష్ఠ్యస్థానాః, ఏతేషాం యదేవస్థానం తదేవకరణమ్."

(౧౮౨)— మూర్ధన్యములు:—

"ఋటురషాః మూర్ధన్యాః" అని యిట్లు ఋవర్ణమును 'ట' వర్గమును, రషవర్ణములును మూర్ధన్యములని ప్రకృత కారిక చెప్పుచున్నది.

మూర్ధన్యోచ్చారణమునందుఁ బ్రతివేష్టితము గనఁగా మడవఁ బడిన జిహ్వాగ్రముచే మూర్ధము స్పృశింపఁ బడును. షవర్ణ మిట్లుష్మము గాని స్పర్శాని యుచ్చారణము స్పృష్టమగుచున్నది. ఇందు స్పృష్ట ప్రతివేష్టిత జిహ్వాగ్రము మూర్ధమునకు సన్నిహితమై యుండఁగా నాసరూప సశ్వాసము వెడలి పోవును. కాఁగా వీనికి మూర్ధము స్థానము, ప్రతివేష్టిత జిహ్వాగ్రము కరణము. కాని యిట్టి ప్రయత్నము టవర్గ షకారముల యుచ్చారణములో మాత్రమె యనుభవ సిద్ధమైయున్నది. ఋవర్ణ రేఫముల యుచ్చారణము లోని ప్రయత్నము దీని కించుక భిన్నముగా నుండుట యనుభవ సిద్ధమై యున్నది. ఋ వర్ణ విషయమున నివలనకుఁ గొంత వ్రాసియున్నాను. (౧౭౭-వి. ౧౭౬) కావునఁ బ్రాతిశాఖ్యములందెల్ల షటవర్గములు మాత్రమె కేవలము మూర్ధన్యములుగా నిక్రిందిరీతిని జెప్పఁబడి యున్నవి. "జిహ్వాగ్రేణ ప్రతివేష్ట్య మూర్ధని టవర్గే॥ (తై. ప్రా. ౨ అ. ౩౭ సూ) వైదికాభరణ వ్యాఖ్య:—"మూర్ధాశిరః తత్ర ప్రతివేష్టితేన జిహ్వాగ్రేణ స్పృశ్యతి" "స్పర్శస్థానే షూష్మాణ ఆనుపూర్వ్యేణ" (తై. ప్రా. ౨ అ. ౪౪ సూ.) "మూర్ధన్యా షకార టకారవర్గౌ" (ఋగ్వే. ప్రా. ౧ పటల ౩౬ పుట) "షటౌ మూర్ధని" (శుక్ల. ప్రా. ౧ అధ్యా. ౬౭ సూ.)

"మూర్ధన్యాః ప్రతివేష్ట్యాగ్రమ్" (శుక్ల. ప్రా. ౧ అధ్యా. ౭౮ సూ.) ఉవ్వట భాష్యము—"మూర్ధన్యాః షకారటవర్గౌ ఏతౌ ప్రతివేష్ట్య జిహ్వాగ్రేణ క్రియంతే."

(౧౮౩)—రేఫము తవర్గ లకార సకారములతో పాటుగ దంతమూలీయమె యనియుఁ గొందఱిమతమున నది వర్త్సస్థాన (దంతమూలములకు మీఁదిభాగము) భవమనియు శౌనకుఁడు చెప్పియున్నాఁడు. తైత్తిరీయ

ప్రాతిశాఖ్యమునందును రేఫోచ్చారణమున జిహ్వాగ్రమధ్య భాగము దంతమూలముల యుపరిభాగము నించుకస్పృశించుట సంభవించునని చెప్పఁబడెను. కాత్యాయనుఁడు సైతము రేఫము దంతమూలస్థానికమనియే శుక్లయజుః ప్రాతిశాఖ్యమునఁ జెప్పియున్నాఁడు. ఇందును జిహ్వాగ్రమె కరణ మని చెప్పఁబడెను. టవర్గమునకువలెఁ బ్రతివేష్టితజిహ్వాగ్రము కరణమని యెందును జెప్పఁబడియుండలేదు.

రేఫలకారములు రెండును దంతమూలీయములె యన్నచో వానికి భేదమే లేక పోవలసి వచ్చునని కాఁబోలును శౌనకుఁడు 'రేఫంవర్త్స్యమేకే' యని మతాంతరము నుపన్యసించెను. కాత్యాయనుఁడు రేఫము దంతమూలీయమనియు లకారము దంత్యమనియుఁ జెప్పుటచే విరోధము లేదయ్యెను. తైత్తిరీయ ప్రాతిశాఖ్యము నందును రేఫముయొక్క స్థానము దంతమూలము నకు పైభాగమనియు లకారమునకు స్థానము దంతమూలమనియుఁ జెప్పు టచే విరోధములేదయ్యెను.

ఋగ్వర్ణమునకు బర్స్వముస్థానమనియు బర్స్వమనఁగా రేఫ ట వర్గ స్థానమధ్య భాగమనియు నేనిదివఱకు వ్రాసియేయున్నాను (౧౭౭ వి.)

ఈ విషయములు క్రిందికీతిని ప్రాతిశాఖ్యములలోఁ జెప్పఁబడియున్నవి.
"దన్తమూలీయస్తు తకారవర్గః" (ఋగ్వే. ప్రా. ౧ పటల ౩౬ పుట)
"సకారరేఫ లకారాశ్చ (ఋగ్వేద. ప్రా. ౧ పటల ౩౬ సూ.)
"రేఫంవర్త్స్యమేకే" (ఋగ్వేద. ప్రా. ౧ పటల ౩౭ సూ).

ఉవ్వటవ్యాఖ్య:—"వర్త్సేభ్యో వర్త్స్యః. వర్త్స శబ్దేన దంతమూలా దుపరిష్టా దుచ్చూనః ప్రదేశ ఉచ్యతే"

"రేఫే జిహ్వాగ్రమధ్యేన ప్రత్యగ్దంత మూలేభ్యః" (తైత్తి. ప్రా. ౨ అధ్యా. ౪౧ సూ.) వైదికాభరణవ్యాఖ్య—"దంతమూలానా ముపరి స్పృశ్యతి..."

"రదంతమూలే" (శుక్ల. ప్రా. ౧ అధ్యా. ౬౮ సూ).
ఉవ్వటభాష్యము:— "రేఫోదంతమూలస్థానః ప్రత్యేతవ్యః"
"ఋశ్చ" (శుక్ల. ప్రా. ౧ అధ్యా. ౨౨ సూ.)
ఉవ్వట భాష్యము:— "రేఫశ్చ జిహ్వాగ్రేణ క్రియతే ... ..."

(౧౬౪)—ఆధునిక పండితులొకరు రేఫమునకు స్థానముబర్స్వమని వ్రాసియున్నారు.

"రేఫముచ్చరింపఁ బడునపుడు జిహ్వాగ్రమధ్యభాగము దంతమూలముల యూర్ధ్వభాగమును స్పృశింపవలెను. ఈ భాగమునకు "బర్స్వము" అనిపేరు. ఇదియే ఋకారమునకు స్థానము. ఈ విషయము "రేఫో జిహ్వాగ్ర మధ్యేన ప్రత్యగ్దంత మూలేభ్యః" అనుసూత్రము చేఁ దెలుపఁబడెను." (ఆంధ్రసాహిత్య - పత్రిక, ౭ సంపు. ౨౫౬ పుట. చెన్న. విశ్వ. పుస్త).

పయిపంక్తులను బట్టి వీరు తైత్తిరీయ ప్రాతిశాఖ్యమును మూలముగాఁ గొని వ్రాసినటు స్పష్టము. అందు 'బర్స్వము' అనియున్నది గాని బర్స్వము అనియుండలేదు. ఆప్టే కోశములో నీ శబ్దము 'బర్స్వ'ఁ మని చూపఁ బడినది. "(बर्स्व=బర్స్వ)Barswa. M. (Prob) The socket of a tooth V S; Krath."

మఱియు "ఉపసంహృతతరేచ జిహ్వాగ్రస్పృకా రల్కారేషు బర్స్వేషూపసంహారతి" (తై. తి. ప్రా. ౨ అధ్యా. ౧౫ సూ.) "బర్స్వానాను రేఫ ఋకారస్థానయోర్మధ్య ప్రదేశః" (వైదికాభర.) అను ప్రమాణములను బట్టి చూడఁగా ఋకార రేఫస్థానములు విభిన్నములనియు ('రేఫో జిహ్వాగ్రమధ్యేన ప్రత్యగ్దంత మూలేభ్యః' (తై. తి. ప్రా. ౨ అధ్యా. ౪౧ సూ.) రేఫస్థానమున కించుక మీఁదిభాగము 'బర్స్వ' మనెడి ఋవర్ణపుస్థాన మనియు రేఫస్థానము దానిక్రింది వర్త్స మనఁదగు ప్రదేశమనియు విశదమగుచున్నది. కావున "ఋకార రేఫములకుస్థానము బర్స్వము" అనెడి పయి యాధునిక పండిత ధోరణి సరికాదనక తీరకున్నది.

(౧౮౫)—పయిరీతిని రేఫమునకు స్థానము దంతమూలమని గాని దానికిని మూర్ధమునకు క్రింది బర్స్వమునకును మధ్యప్రదేశమనిగాని తెలుచున్నది. అంతియకాని మూర్ధము రేఫమునకు స్థానమని ప్రాతిశాఖ్యములందుఁ జెప్పఁబడలేదు. పాణినీయ శిక్షయందును నితరపాణినీయ గ్రంథములందును (సిద్ధాంత కౌముది - ఋటురషాణాం మూర్ధా. 'స్యుర్మూర్ధన్యా ఋటురషాః' పాణినీయ శిక్ష) మాత్రము రేఫము మూర్ధన్యమని చెప్పఁ బడియున్నది. ఇంక ననుభవమును బట్టిపరిశీలింతమనుటకును వీలులేదు. సామాన్యముగా నీరేఫమునె గాక యనేకవర్ణములను వానివానికిఁ జెప్పఁబడిన స్థానకరణములకు ముందువెనుకటి భాగముల చేతను సైతము పలికింపవచ్చును. వేయేల రేఫమునుపై స్థానములందేగాక తాలువునందును

బలికింపవచ్చును. కావుననే కొన్నియెడల—వెనుక వ్రాయఁబడిన 'అకారము' విషయమునందును, ముందు వ్రాయఁబడు 'లకారము' విషయము నందును ప్రాతిశాఖ్యములకు సైతమభిప్రాయ భేదములు వెలయుచున్నవి. కవర్గమును జిహ్వామూలము మొదలుగ మూర్ధము వఱకుఁ గలస్థానము లందెల్లఁ బలికింపవచ్చును. అట్టివానియం దీషద్భేదముండక పోదు. కావునఁ బ్రాచీనకాలమందలి శుద్ధోచ్చారణమును గమనించి ప్రాతిశాఖ్య కర్తలు వానివాని స్థానకరణముల నుపదేశించిరను నమ్మికతో నాయాయివర్ణములకుఁ బ్రాతిశాఖ్యములలోఁ జెప్పఁబడిన స్థానకరణముల ప్రయత్నము చేతఁ గల్గెడి ధ్వనులె శుద్ధములనియు దక్కిన ధ్వనులు కలుషితములె యనియు గ్రహింప వలయును. అట్టి యుచ్చారణకాలుష్యము వలననే వర్ణములందు వివిధములగు మార్పులు సంభవించుచుండును. అట్టి దుష్టోచ్చారణములు కొన్ని ఋగ్వేద ప్రాతిశాఖ్యప్రభృతులలోఁ జూపఁబడినవి (ఋగ్వేద. ప్రా. ౧౪ పటల) (౧౮౬. వి.)

ఒక్కొక్క వర్గమున కొక్కొక్క స్థానము చెప్పఁబడుటచేత సమాన వర్గీయవర్ణముల స్థానమొక్కటియని చెప్పకతీరదు. ప్రయత్నించి పలికినపు డట్లేకస్థానమునందే సమాన వర్గీయములను బలికింప వచ్చునేగాని యప్రయత్నసిద్ధముగా నిపు డొక్కొక్క వర్గములోని వర్ణములను బలుకునపుడు మాత్రమవి యొక్కచోటఁ బుట్టక స్వల్పభేదము గలతావులందుఁ బుట్టుచున్నట్లు తోఁచక మానదు. అట్లయినను వట్టిస్థానముల సమష్టినే యొక్కొక్క స్థానముగాఁ బ్రాతిశాఖ్యములు చెప్పుచున్నవని గ్రహింప నగును.

(౧౮౬) రేఫోచ్చారణమున జిహ్వాగ్రమునందుఁ గంపముగలుగునని పాశ్చాత్య పండితులు చెప్పుచున్నారు. కాని లఘువైనదగు గీర్వాణ భాషలోని రేఫమునం దట్టికంపము గలుగుట యనుభవసిద్ధమై యున్నట్లగపడదు. ఇంక నట్టి కంపము ద్రావిడభాషామాత్ర ప్రసిద్ధమగు శకట రేఫమనెడి ఱకారము నుచ్చరించుటలోను ద్విరుక్త ఱకారము నుచ్చరించుటలోను మాత్ర మగపడుచున్నది. సంస్కృతమున రేఫ ద్విత్వముండదు గదా. అట్టి కంపము సాంస్కృతిక రేఫోచ్చారణమున నున్నచో నట్టి యుచ్చారణము దుష్టమనిపించుకొనును. రేఫోచ్చారణమున బర్బరతా దోషము త్యాజ్యమని ఋగ్వేద ప్రాతిశాఖ్యమునఁ జెప్పఁబడెను. "అతిస్పృష్టో బర్బరతా చ రేఫే" (ఋగ్వేద. ప్రా-౧౪ పటల. ౨౬. సూ) పార్షదవ్యాఖ్య:—"దుస్స్పృష్టో (ఈషత్ స్పృష్టః) రేఫః, సోఽతి స్పృశ్యతే - బర్బరతా చోచ్యతే. తౌ దోషౌ రేఫస్య వర్జయేత్-బర్బరతా ప్యసౌకుమార్యమేవ."

(౧౮) అంతస్థములు లఘువులనియు నలఘువులనియు రెండువిధములు గలవని నన్నయ భట్టారకునిచే జెప్పఁబడును. (3౭ వి.) అంతస్థముల యుచ్చారణమునఁగల్గు స్థానకరణముల యీషత్ స్పర్శ మించుక శిథిలముగా జరగునపుడు జనించునవి లఘువులనియు నట్టి యీషత్ స్పర్శ మశిథిలముగా జరగునపుడు జనించు ధ్వనులు 'అలఘువు' లనియు గ్రహింప వలయును. ఈవిషయమునె వైయాకరణు లీక్రింది రీతిని జెప్పియున్నారు.

"యస్యోచ్చారణే జిహ్వాగ్రోపాగ్రమధ్యమూలానాం శైథిల్యం స లఘూచ్చారణః" (సిద్ధాంత కౌముది) "లఘూచ్చారణేస్థాన కరణ శైథిల్యం జాయతే" (కాశికావృత్తి). ఈ రెండిటిలోఁగా గాశికాలక్షణమె యుక్తతరమై యున్నది. కౌముదీలక్షణమునఁ జెప్పఁబడినట్లొక వర్ణము నుచ్చరించునపుడు జిహ్వాగ్రాదుల కన్నిటికిని బ్రయత్నమే యుండదుగదా. కానసందు జిహ్వాగ్రాదులలో నొక్కొక్కటి యని వివరించికొనవలసియున్నది. మఱియు నీలక్షణము "వ్యోర్లఘు ప్రయత్నతరశ్శాకటాయనస్య" అనుసూత్రమునొద్ద యవల లఘ్వలఘుతలను నిరూపించు సందర్భమునఁ జూపఁబడినది. అట్టి స్థితిలోని కౌముదీలక్షణమున నకారాలఘుత్వము నందలి యోష్ఠశైథిల్యము చెప్పఁబడనేలేదు. కాఁగా నిందలి జిహ్వాశబ్ద ముపలక్షణార్థకమని విస్తరించికొన వలసియున్నది.

సంస్కృత భాషలో యవలమ మాత్రమె లఘ్వలఘూచ్చారణ భేదము గలదని చెప్పఁబడెను.

"వ్యోర్లఘు ప్రయత్నతరః శాకటాయనస్య" (౮ అ - 3 పా. ౧౮ సూ.) భట్టోజీవృత్తిః—"పదాంతయో ర్వకార యకారయో ర్లఘూచ్చారణౌవయౌ వాస్తోఽచి పరే."

పదాంతములగు యకార వకారములకు "అచ్" ప్రత్యాహార వర్ణములు పరమగునపుడు వానిని లఘువులుగా నైతము పలుక వచ్చునని తాత్పర్యము. "భోయచ్యుత-అసావాదిత్యః" అనునవి లఘుయవల కుదాహరణములు.

సంస్కృత భాషలో రలలకు లఘ్వలఘుతా భేదమున్నట్లు శిక్షా ప్రాతిశాఖ్య వ్యాకరణములం దెచ్చటను జెప్పఁబడలేదు కాని ఋగ్వేద ప్రాతిశాఖ్యమున రలల యుచ్చారణములో నపపాఠములుకొందఱు చేయుచున్నారని యీక్రింది రీతిని జెప్పఁబడెను. రేఫ లకారోచ్చారణములందు స్థానకరణముల కీషత్ స్పర్శము విధియై యుండఁగా నతిస్పర్శముచేయుదురనియు, శ్రుతికటుధ్వని (బర్బరధ్వని) చేయుదురనియుఁ జెప్పఁబడెను. మఱియు లకారోచ్చా

రణమున జిహ్వాగ్రాన్తములచే స్థానమును స్పృశింతురనియు దోషముగాఁ జెప్పఁబడెను.

"అతిస్పర్శో బర్బరతాచ రేఫే" (ఋగ్వే. ప్రా.-౧౪ పటల ౨౯ సూ.)

పార్షదవ్యాఖ్య—"యఃస్పృష్టో రేఫః-సోఽతిస్పృశ్యతే, బర్బరతా చోచ్యతే-తౌ దోషౌ రేఫస్య వర్జయేత్. బర్బరతా వ్యసౌకుమార్యమేవ."

"జిహ్వాగ్రాన్తాభ్యాంచ వచనం లకారే" (ఋగ్వే. ప్రా. ౧౪. పటల ౨౭ సూ). పార్షదవ్యాఖ్య—"జిహ్వాగ్రేణ వక్తవ్యః లకారః యదా జిహ్వాయాః అంతాగ్రాభ్యాం ఉచ్యతే తదా సదోషో భవతి. పూర్వోక్తాచాతిస్పర్శ బర్బరత్వయో దోషౌ లకారస్య భవతి." లకారము యొక్క యిట్టి దుష్టోచ్చారణమె క్రమక్రమముగా వ్యాళ గవళ గోళాది సంస్కృతశబ్దములందలి యలఘు లకారోచ్చారణమునకు బీజమయ్యెనా యని యాలోచింప వలసియున్నది. లకారముయొక్క యీ యలఘూచ్చారణము శిక్షా ప్రాతిశాఖ్యాదులలోఁ జెప్పఁబడియుండుటచే నది యర్వాచీనమనుటకు సందియము లేదు. కాని యెప్పటినుండియు నిది యారబ్ధమై వాఙ్మయమున కెక్కెనో తెలియకున్నది. ఉపరి బల వింశతీయమున నుదాహరింపఁబడిన యీ క్రింది కారిక భోజరాజుని చెప్పఁబడియుండుటం జేసి పదునొకండవ శతాబ్దమునాఁటికె యిది సంస్కృతమున రూఢమై వెలసియున్నదని నిశ్చయింపనగును.

"తదుక్తం భోజరాజేన:—ఎలయో ర్లడయో స్తద్వ ల్లళయోశ్శసయోరపి। వబయో ర్నణయో శ్చాంతే। సవి సర్గా విసర్గయోః।సబిందు కాబిందుకయో। స్స్యాదభేదే కల్పనమ్." (ఉపరి. ౧౩౭ పుట). (ఇందలి భోజరాజేన యనుదానిని నా యొద్ద నున్న లిఖిత మాతృకలో నున్నది. శాంతి భద్రాత్రి శాస్త్రులుగారి టీకతో ముద్రించిన పుస్తకములో 'త్రిభోజనే' అని యుండుట ప్రమాదకము.)

పయి రీతిని గోళగవళ వ్యాళాది కతిపయ శబ్దములలో మాత్రమె యలఘు లకారోచ్చారణ మాంధ్రదేశమున వాడుకలో నున్నను సంస్కృతశబ్దములం దల్లెడను నట్టి యుచ్చారణము సాక్షికముగాఁ గర్ణాటదేశమున నున్నదని యీ క్రింది కర్ణాట శబ్దానుశాసనమువలన విశదమగుచున్నది.

"లోళః" (౧౩౯ సూ.) వృత్తి:—"లకారస్య ళకారాదేశో వాభవతి—జల = జళ, తిలక = తిళక ... ... అయ మేవ తు శవ్యాః దేశభాక్."

ప్రాకృత వ్యాకరణములలో నిట్టి సాంస్కృతికాలఘు లకారమునకు లఘు లకారము నీ క్రింది రీతిని విధించుట నరయఁగా నట్టి యుచ్చారణ

మింకను జిరకాలము క్రిందటనే సంస్కృతమునం బ్రసిద్ధమై యుత్తరదేశమున నిత్యమై వాఙ్మయమున కెక్కెనని చెప్పవలసియున్నది.

“ళో లః” (౩—౨—౮౮) పైశాచ్యాం ళో లకారః స్యాత్. ముకుళో = ముకులో ; కోమళో = కోమలో ; (ఈ ళకారవిధానమునుగూర్చి మున్ముందు విపులముగా వ్రాయఁబడును).

ముందుదాహరింపఁ బోవు (౨౬౭ వి.) ద్రావిడభాషా ప్రసిద్ధమగు సమ్యాళీత్యాది శబ్దగత మూర్ధన్య ళకారము సంస్కృతమునఁ గ్రమక్రమముగా నీయలఘు ళకారధ్వనియు బుట్టి మూర్ధన్య డకారధ్వనితో నభిన్నమగుచు నద్దానిలిపితోనె (ళ) వ్రాయఁబడ సాగెనని యెన్నఁదగును.

అనుప్రదానాదిత్యాది కారికోక్తములగు వర్ణవైశేష్య సంపాదక లక్షణము లెవ్వియు లేమిచేత లఘ్వలఘువులుగా విభిన్నాక్షరములుగా కానేరవు. (సంస్కృతము లఘ్వలఘూచ్చారణములలో బాహ్యాభ్యంతర ప్రయత్నములు తుల్యములై యగుటఁ జేసియు, స్థానకరణ స్పర్శనమందలి శైథిల్యతారతమ్య భేదము మాత్రమె వెలయుచుండుటఁ జేసియు వానివి వేర్వేరు వర్ణములుగాఁ బరిగణింపఁ దక్కుండలేదు.) కావుననే యీ ప్రాతిశాఖ్యాదులలో సంస్కృత వ్యాకరణ ప్రసిద్ధములగు లఘు యవలను వర్ణసమామ్నాయమునఁ బృథగ్గణనము లేదయ్యెను. అట్లె ప్రాకృతవర్ణసమామ్నాయమునందును దేశభాషా ప్రసిద్ధములగు లఘుయకార లకారములకుఁ బృథగ్గణనము లేదయ్యెను. కావుననే నన్నయ భట్టారకుఁడును సంస్కృత మార్గానుసారియై తెలుఁగునందా నంగీకరించిన లఘు యవలములను నలఘు రలలను వర్ణసమామ్నాయమునఁ బృథగ్గణనమును జేయఁడయ్యెను. (౨౧౭ వి.)

(౧౮౮)— ఇటుకీత్యాది ద్రావిడభాషాస్థిత మూర్ధన్య ళకార సంపర్కమునఁ దాద్రూప్యము నొంది పుట్టి ళకారముగనే నేఁటి యుచ్చారణములో నున్నను, “అగ్నిమీళే, ఏళిఱమ్ దేవహేళనమ్” మున్నగు వైదిక సంస్కృత స్థలములందలి యలఘు లకారము కాదనియు దుఃస్పృష్ట డకారమనియు నెన్నఁదగును. స్వర మధ్యగత డకారము నీషత్ స్పృష్టముగఁ బలుకుటచే నియ్యది జనించుచున్నది. స్వరమధ్య గతమగు డకారమును మూర్ధన్యముగఁ బలుకక కొన్ని శాఖలవారు జిహ్వామూలీయముగఁ బలుకుచున్నారని ఋగ్వేద ప్రాతిశాఖ్యమునఁ జెప్పఁబడియున్నది. ఇచటి డకారమీషత్ స్పృష్టముగఁ బలుకఁబడుటచేత దీనిని దుఃస్పృష్టమని వాడుచున్నారు. (౨౫౮ వి.) పాణిని శిక్షలోను క్రింది రీతిని బేర్కొనఁబడిన దుఃస్పృష్టశబ్ద వాచ్య మిదియే యనఁ దగును. “విసర్జనీయస్య దుఃస్పృష్ట

స్యైవ నోష్మ స్వరితిర్భాషః— 'ఊష్మ విసర్జనీయ' ఇతి (౧—౧౨) పృథగ్గ్రహణాత్ —'పృక్త స్వరాత్పరో ళకారః' (౧౩—౧౬) ఇతి నిర్దేశ సామర్థ్యాచ్చ... ... .. . అత్ర డకార ళకారయోః (ళ్ఢదః ?) రస్మత్సాంహితాయాం మవిద్యమానత్వే పి శు క్రియః బ్రాహ్మణే పితృమేధాదౌ చ విద్యమానత్వాత్ సమామ్నాయత్ర క్రియతే'' (తైత్తిరీయ ప్రాతిశాఖ్య వ్యాఖ్య—వైదిక—౧ ౬ ౧ సూ.)

త్రిషష్టిశ్చ చతుష్షష్టి ర్వర్ణాశ్శంభు మతేమతాః ... .. । అనుస్వారో విసర్గశ్చ । ం కం ః పౌచాపి ఃరాశ్రితౌ । దుఃస్పృష్టశ్చేతి విజ్ఞేయః । ళకారః ప్లుత ఏవ చ '' (పాణినీ శిక్ష) (ఈవిషయము ముందువిపులముగా విమర్శింపఁబడును —౨౧౫ వి.)

"జిహ్వామూలం తాలు చాచార్య ఆహ స్థానం ళకారస్యతు వేదమిత్రః" (౯ సూ. ఋగ్వేద - ౧ పట - ౩౮ పుట) (ఇందలి తాలుశబ్దమునకు, జిహ్వామూలముకు సరిగామీఁదనుండెడి తాలువని యర్థము.)

"ద్వయోశ్చాస్య స్వరయోర్మధ్య మేత్య సంపద్యతే సడకారో ళకారః" (౧౨) (ఋగ్వేద ప్రా - ౧ పటల - ౩౮ పుట). ళ్హకారతామేతి సవిచాస్య ఢకారస్స న్నూష్మణా సంప్రయుక్తః" (౧౧ సూ. ఋగ్వేద ప్రా - ౧ పటల. ౩౮ పుట) "ఇలా సాళ్హా చాత్రనిదర్శనాని ... ..." (ఋగ్వేద ప్రా - ౧ పటల ౩౯ పుట).

ఋగ్వేద సాయన భాష్యము నందును నీవిషయమె వ్రాయఁబడియున్నది.

"అగ్నిమీళే పురోహితమ్" (ఋగ్వేద ప్రా - ౧ అధ్యా. ౧ వర్గ ౧ ఋక్కు ౨౭ పుట).

'సాయన భాష్యము.—"అగ్ని నామకం దేవ మీడేస్తౌమి. 'ఈడ స్తుతౌ' ఇతిధాతుః - డకారస్యళకారో బహ్వృచా మధ్యేత్సంప్రదాయ ప్రాప్తః - తథా చాభ్యతే:—

"అజ్మధ్యస్థ డకారస్య । ళకారం బహ్వృచాజగుః । అజ్మధ్యస్థ ఢకారస్య । ళ్హకారంవై యథాక్రమ్".

'ఏకసీలమ్' (తైత్తిరీ యారణ్యకము. ౧౦ ప్రశ్నము - ౧ పన్నము) 'దేవహేళనమ్' (తైత్తిరీ యారణ్యకము. ౧౦ ప్రశ్నము. ౬౦ పన్న). తెలుఁగు భాషలో నయితెమిట్టి ళకారము ప్రాచీన కాలమున నుండెడిది. అయ్యది కాలక్రమమున మరల స్వస్వరూపము ననఁగా డకారరూపమునె తెలుచుగఁ బొందినది. ఈ విషయమును, కె. వి. లక్ష్మణరావుగారిట్లు వ్రాసియున్నారు. "తెనుఁగు భాషయందు నీవర్ణము యుద్ధమల్లుని శాసనకాలము

వఱకు నుండెననుట స్పష్టము... .. ...ఇందును గుఱించి శోధింపఁగా ౧౧ శతాబ్దమునకుఁ బూర్వపు తెనుఁగు దేశపు శాసనములలో నీయక్షరము కానవచ్చుచున్నది .. .." (లక్ష్మణరాయవ్యాసావళి. యుద్ధమల్లుని బెజవాడ శాసనము, ౧౭౯ - ౧౮౦ పుట)

వీనుసరిగఁ బరిశోధింపక పయిరీతిని వ్రాసిరే గాని పదునొకండవ శతాబ్దమునకుఁ బిమ్మటి శాసనములలో సయితి మీయక్షర మగపడుచున్నది.

"ఖళ్గి (౧పంక్తి, మూఁడవజేరకు పెడప్రక్క) నలువు ...ఒలు నుటిమ యల్లికు ట్రగుంట (౨ పంక్తి, ౫ జేరు) లేళ్లొంగుట కోలు (౭ పంక్తి, ౫ జేరు) కాకణ్డివాల, నుయ్యాలి కట్టు. ఉత్తరాన మద్దిగుంట ఉడమొరిని గుంటమను". (ద్వితీయ కులోత్తుంగ చోళదేవుని పొందువగ్రామశాసనము, ౧౧౦౮ క్రీస్తుశకము. ఇండియను ఆంటిక్వరీ, ౧౮ వాల్యుము).

(౧౮౯)—ఇట్టి ళకారము ఆఱిగన్నడమునందు లౌకికసంస్కృతి పదములలో సయితము వినఁబడుచున్నది. తమిళ భాషలో నేఁటికి నీధ్వని వాడుకలోనున్నది. ఈద్రావిడ భాషలలో నైతము మాటికారము తఱచుగా డకారమునుండియే వెలయుచున్నది. అందును నిదన్వాని సార్వత్రికమయియే యుండును. కర్ణాట శబ్దాను శాసనకర్తయగు భట్టాకలంకుఁడు వ్యాకరణ శాదులగు సంస్కృతశబ్దములలోని లకారస్థానమున ళకారమును విధించి నట్లు నాఁడుగాఁ శబ్దములలోని డకారస్థానమున ళకారమును విధించి యున్నాఁడు.

"ళోళః" (కర్ణాటశబ్దా - ౨ ౧౯ - ౧౭౫ సూ.) వృత్తి:—"లకారస్యళకారాదేశో భవతి - ప్రయోగః— ... లి = ళి, జల = జళ."

"డో బహుళమ్" (కర్ణాటశబ్దా. ౨ - ౧౮౦ సూ.) వృత్తి "డకారస్య ళకారాదేశో బహుళం యథాలక్ష్యం భవతి-గుడం=గుళం.విడంగ=విళంగ. గాడి గాళి=నాడి. నాళి. ఖడ్గం = ఖళ్గం."

ఇట్టి ఖళ్గశబ్దము సంస్కృత సమాసమధ్యమునందును బ్రయోగింపఁ బడుట గలదని యి క్రింది శాసన శ్లోక భాగము వలన విశద మగుచున్నది.

"యద్ధస్తఖళ్గ పరిమా, (ధూ :) త మదాంధమత్త । మాతంగమస్తక వినిర్గత మౌక్తికౌఘైః" (ద్వితీయ కులోత్తుంగచోడ దేవుని పొందువగ్రామ శాసనము. 3 జేరు - రెండవప్రక్క మొదటిపంక్తి - ఇండియను ఆంటిక్వరి-౧౮ నెంబరు. వాల్యుము-).

(౧౯౦)—కర్ణాటమున దేశ్యభాష నైతము మనేకస్థలములందు డకారము ళకారముగా మాఱును. ఇంతియగాక ప్రాచీన కర్ణాటభాషలోని

ఴకారము నవీన కర్ణాటమున ళకారముగా మాఱుట నియతమై యున్నది. దీనినిబట్టి డకారము యొక్క ప్రథమపరిణామము ఴకారమనియుఁ దదనంతరపరిణామము ళకారమనియు విశదమగుచున్నది గదా. ఈరీతినే వైదిక సంస్కృతము నందలి మొదటి పాఠమున 'అగ్నిమీడే' అను రీతిని డకారముండెడిదనియుఁ దర్వాతి పాఠమున 'అగ్నిమీఴే' అను రీతిని ఴకారముండెడిదనియుఁ దదనంతర పాఠమున, అనఁగా నేఁటి పాఠమున 'అగ్నిమీళే' అను రీతిని ళకార మేర్పడిన దనియు నూహింప నగును. కావుననే వేదకాలమున నున్నయట్టి ఴకారము ద్రావిడ మూర్ధన్య ళకారముగా నర్వాచీనులచే నుచ్చరింపఁబడుచున్నది. అట్లె సంస్కృతములో వ్యాళగోళాద శబ్దములలోని యలఘు లకారము సైతము మూర్ధన్య ళకారము వలెనే పలుకఁబడుచున్నది. కావున ఴకార పరిణామ ళకారమును వ్యాళగోళాదులలోని యలఘు ళకారమును 'ళ' యను లిపితోనే సంస్కృతమున వ్రాయఁబడుట సంభవించెను.

(౧౯౧)—అప్పకవియుఁ బైని వ్రాసిన 'ఏకనీఴమ్, దేవహేఴనమ్, (౨౮౭. వి.) మున్నగు వానిని ళకార ఘటితములుగనే తలఁచి యీక్రింది రీతిని జర్చించి యున్నాఁడు. "సీ॥ ఏకనీళము దేవహేళనంబు నటంచు యాజుషామ్నాయంబునందు లేదా । కాళనీరవ్యాళ గోళహింతాళంబు లనుచు సంస్కృతభాష యందు లేదా । గయ్యాళి త్రుళ్ళు నగిళ్లు వజ్రపుఁ దళుకు దాళికనంచు నాంధ్రమున లేదా। సాళంబెఱుంగని కూళ విరాళిపిసాళించు ననియు దేశ్యమున లేదా । ... ... (అప్పక-౨ ఆశ్వా. ౬౭-పద్య) "వేదమున మూర్ధన్య ళకారమొకటి కలదు. ఇది యచ్చుల మధ్యను డకార స్థానమునఁ గొన్ని శాఖా పాఠములలోఁ గనఁబడు చుండును. ఉ. ఈడే లేక ఈళే .. ..." అని యిట్లాధునిక పండితులు సైతము వ్రాసియున్నారు (ప్రమాదూత సంవత్సరాశ్వయుజ భారతి).

'ఈఴే, దేవహేఴనమ్, ఏకనీఴమ్' మున్నగుచోట్ల లందలివి మూర్ధన్య ళకారములు కావనియు నవి జిహ్వామూలీయములగు నీషత్ స్పృష్ట డకార ధ్వనివిశేషములనియుఁ బైని వ్రాసిన ప్రాతిశాఖ్యముల వలన స్పష్టపడుచుండుటచే నీయర్వాచీనాభిప్రాయములు సరికావనుటలో సందేహము లేదు గదా. వేయేల! ళకారమెన్నఁడును నెవ్వరిచేతను నీషత్ స్పృష్టముగఁ బలుకఁబడ నేరదు గదా. ఇట్టిస్థితిలో ద్రావిడ మూర్ధన్య ళకారమును లకారమూలకమగు గోళవ్యాళాది శబ్దములలోని యలఘుళకారమును నీషత్ స్పృష్ట డకారము జిహ్వామూలీయమునగు వైదిక ఴకారమును నభిన్నములనెడు నప్పకవిధోరణి కేవలము నసంగతమనుటలోను నెవ్వరు విప్రతిపన్నులు కాఁజాలరు గదా.

(౧౯-౨)—"లరయోర్లడయోస్త ద్వల్లళయోశ్శసయోరపి। వబయోర్ణణయోశ్చాంతే। సవిసర్గావిసర్గయోః। సబిందుకా బిందుకయో। స్స్యాదిభేదే నకల్పనమ్. (అహో. ౧౩౭ పుట.) అను భోజరాజ వచనము సైతము పైయప్పకవి ధోరణికి హస్తావలంబ మీయజాలదు "సకలం కళం(సక+లకల, సకల+కళా) పురమేతజ్జాతం సంప్రతి సుధాంశుబింబమివ" మున్నగు కవిప్రయోగములలోని శబ్దశ్లేషములందలి లఘ్వలఘు లకారములయభిన్నతను మాత్రమె యీ వచనము చెప్పుచున్నది, గాని యద్రావిడ మూర్ధన్య డకారముతో లకారమునకును దాని యలఘు రూపమునకును నభిన్నతను చెప్పుచుండ లేదు.

పయి భోజరాజ వచనములోని ల డ ల యభిన్నతను జలజడాది రూపములలోఁగల పర్యాయస్థితిని బరిశీలించు నప్డు సైతము, సంస్కృతమునందుఁ బ్రాచీన కాలమున డకారముండెడి దనితోఁచక మానదు. పై నుదాహరించిన ప్రాతిశాఖ్య వచనముల వలనఁ గొన్ని శాఖలవారు 'జడము' మున్నగువానిలోని యజ్మధ్యస్థ డకారమును డకారముగా బలుకుచుండుటయు, నది నానాఁటికి మూర్ధన్య ళకారముగా మాఱి కాలక్రమమున లకారముగా మాఱుటయు సంభవించుటచే నట్టి జడ జలాది ద్వైరూప్యమేర్పడి యుండునని తోఁచుచున్నది. "జల-త్రి-జల-అచ్. డస్యలో వా. ౧ జడే ౨. ఉదకే.. … …" (వాచస్పత్యము) "జడం. క్లీ. (జలతీతి. జీవయతీతి జల+అచ్, లడయో రైక్యాత్-లస్యడత్వమ్.) జలం ఇత్యమరటీకా భూరి రాయముకుటః. (జలతి ఘనీభవతీతి-) సీసకమ్ ఇతి-రాజనిర్ఘంటః. (శబ్దకల్పద్రుమకోశ).

పై విధమునఁనే కొన్ని సంస్కృత శబ్దములలోని డకారములను గొన్ని శాఖలవారు ళకారములుగాఁ బలుకుచుండుటయు, నవి నానాటికి మూర్ధన్య ళకారములుగా మాఱి కాలక్రమమునఁ బ్రాకృత భాషలలో లకార రూపము నందుటయు సంభవించెనని యూహింపవలసి యున్నది. ఈ క్రింది రీతిని డకారము లకారమగుట కింతకన్న యుక్తతమమగు మార్గము వేఱొండు లేదన వచ్చును.

"టోర్వడిశాదౌలః" (౧-3-౨౮) ద్విత్వాను వర్తతే. బశాదా టోష్ట వర్గస్య లత్వంతుస్యాత్-గుడః = గులో,గుడో.

'లల్డోనుడుగే' (౧-3-3౦) అస్తోస్యగ్ (అయుక్తస్యా నాద్యస్థితస్య) నచః పరస్య డస్య లకారో భవతి. అనుడుగే ఉడ్వాదిగణం వర్జయిత్వా. లిత్వా న్నిత్యం. గరుడః = గలులో-" (షడ్భాషా చంద్రిక, ౫౨—౫౩ పుటలు)

"డోలః" (౮-౧-౨౦౨)స్వరాత్పర స్యాసంయుక్త స్యాఽనాదే ర్డస్య ప్రాయో లో భవతి-వడవాముఖః = వలయాముహం, గరులో. (సిద్ధహేమ చంద్ర శబ్దానుశాసనము, ౩౮ పుట.)

పయిరీతిని స్వరమధ్యగత డకారములు నిత్యముగా [లేదా ప్రాయిక ముగా] లకారములుగా మాఱిన సంస్కృత శబ్దములు ప్రకృతమున నెలయు చుండుట నరయఁగా సంస్కృత భాషలో స్వరమధ్యగత డకారమును లకార ముగఁ బ్రాయికముగఁ బలుకుచుండిరి వారని తోఁచకమానదు గదా.

లఘ్వలఘు లకారములును దుఃస్పృష్ట డకారమును ద్రావిడ భాషా ప్రసిద్ధ మూర్ధన్య ళకారమును విభిన్నస్థానకరణ ప్రయత్నములు గలవై యున్నవి. సంస్కృతమున వివరము నుండి బయలు వెడలు నాదరూప నిశ్వాసము జిహ్వామూలమునకును మీఁదనున్న మృదు తాలుభాగమునించుక తాఁకియున్న జిహ్వాగ్రమును వియుక్తముగఁ జేయుటచే దుఃస్పృష్ట డకారము జనించును. దంతమూలము నించుక తాఁకియున్న జిహ్వాగ్రము నట్టి నాదరూప నిశ్వాసము వియుక్తముగఁ జేయుటచేత లఘులకారము జనించును. అట్టి స్పర్శమున శైథిల్యమున్నచో లఘులకారము జనించును. అలఘు లకారముయొక్క యుచ్చారణము ముద్దుమాటలలోని లకారోచ్చారణమువలె నుండును

(౧౯౩)—ఇంక ద్రావిడభాషలలోని మూర్ధన్య ళకారముయొక్క యుచ్చారణ మన్ననో మిక్కిలి విజాతీయమైనది. ప్రతివేష్టిత మనఁగా మఱవఁ బడిన జిహ్వాగ్రము మూర్ధమును నించుక తాఁకెడు స్పర్శము నిశ్వాసముచే విడఁగొట్టఁబడుటవలన ద్రావిడ ళకారధ్వని సంభవించుచున్నది. మఱియు దీని యుచ్చారణమున నట్టి స్పర్శమును నిశ్వాసము విడఁగొట్టిన పిదప వక్త్ర వివరార్ధాభాగమున జిహ్వా చదికిలఁబడుటయు ననుభవసిద్ధమై యున్నది. ఇట్లు జిహ్వా చదికిలఁబడు జాడ యించుక మూర్ధన్య ణకారోచ్చారణము నందు నైతమగపడుచున్నది. పయిరీతి నియ్యవి పరస్పర విభిన్నములగుట చేతనే కర్ణాట వైయాకరణులు వీనిని అఱ, ౘళ, కుళ ములని మువ్విధ ములుగా నిట్లు విభజించియున్నారు.

"అత్రాయం నిష్కర్షః—లకార స్థానికాః ౘళాః (సంస్కృతశబ్దగతా లఘులకారములు-ముకుళ, వకుళ మొ.)ఆ దాడిమస్ఫటికా ద్యన్య స్థానికా గణ పతితాశ్చఅఱాః. (ఱ కార ఘటితములు— దాఱిమ=దాడిమ—మొ.) శేషా స్సర్వే కుళాః. (ద్రావిడదేశ్య మూర్ధన్య ళకారములు గయ్యాళి)"—మంజరీ మకరంద వ్యాఖ్య, ౯౦ పుట.)

(౧౯౪)—ఇట్టి ద్రావిడ ళకారము సంపర్కముననే తెలుగుభాషలోఁ గాలక్రమమున 'ఊళ్లు' (ఊళ్ళు) మున్నగు బహువచన శబ్దములలోని యలఘు లకారములయును, వ్యాలము (వ్యాళము) గోలము (గోళము) మొన్నగు తత్సమ శబ్దములలోని యలఘు లకారములయును నీ ద్రావిడ మూర్ధన్య ళకారముయొక్క యుచ్చారణమును లిపియు సంభవించియుండునని విమర్శకులు గ్రహింతురు గాక.

దంత్యములు

(౧౯౫)-"దంత్యా ఌతుల సాః స్మృతాః" అని యిట్లు ప్రకృతకారిక ఌవర్ణమును 'త వర్గమును' లకార సకారములును దంత్యములని చెప్పుచున్నది. శుక్ల యజుః ప్రాతిశాఖ్యమునఁ గాత్యాయనునిచేత నయిత నిట్లె చెప్పఁబడెను. మఱియు వీనికి జిహ్వాగ్రము కరణమని కాత్యాయనుఁడు చెప్పియున్నాఁడు. కాఁగా జిహ్వాగ్ర దంతముల స్పర్శమును నిశ్వాసము నిరోధించుటచేత 'త' వర్గము పుట్టుచున్నదని తెలుచున్నది. సకార మూష్మముగాన నద్దాని యుచ్చారణమున నట్టి స్పర్శ ముండదు. ఇంక నట్టి జిహ్వాగ్రమును దంతములును సమీపానీతములై యుండఁగా నిశ్వాసము వెడలిపోవును. కావున నీ తవర్గ సకారములకు దంతములు స్థానము. జిహ్వాగ్రము కరణము.

"ఌ తు ల సితా దంతే" (శుక్ల యజుః ప్రా. ౧ అధ్యా. ౬౯ సూ.)

ఉవ్వట భాష్యము:—"ఌ, ఌా, ఌ౩, ఏతే త్రయః లకారః సకారః తవర్గ ఇత్యేతే దశవర్ణా దంత్యాః."

"దంత్యా జిహ్వాగ్ర కరణాః" (శుక్ల య. ౧ అ.—౭౬ సూ.)

ఉవ్వట భా: ..."దంత్యా జిహ్వాగ్రేణ క్రియంతే .. ..."

(౧౯౬.)—వెనుక వ్రాసిన రీతిని స్థాన కరణములందు సమీపస్థాన వ్యత్యాసము సంభవించుట సహజమె యగుటచేఁ బై రీతిని బాణినీయ శిక్ష యందును శుక్లయజుః ప్రాతిశాఖ్యమునందును జెప్పఁబడినను వీనికి దంతమూలములు స్థానమును యనుభవసిద్ధమై యుండును. కావుననే ఋగ్వేద ప్రాతిశాఖ్యమునందును తైత్తిరీయ ప్రాతిశాఖ్యమునందును వీనికి దంతమూలమే స్థానమనియు జిహ్వాగ్రము కరణమనియుఁ జెప్పఁబడెను.

పై పాణినీయ శిక్షలోని దంతశబ్దము పైనము దంతమూల పరమె యని వాచస్పత్య కోశమున నిట్లు వ్రాయఁబడియున్నది.

"కవర్గస్య కంఠమూలీయత్వమ్. కంఠ్యత్వ వ్యవహారస్తు కంఠమూల పరతయా భాక్త ఏవ. తవర్గస్య దంతమూలీయత్వేపి దంత్యత్వవత్. అన్యథా. భగ్న దంతస్య తదనుచ్చారాపత్తేః." (వాచస్పత్య కోశము, ౧౬౦౦ పుట, వ్యంజన వర్ణ విభాగ సందర్భము.)

అందును ఱ వర్ణ లకారముల యుచ్చారణమున నింకను వైలక్షణ్యము కలదు. ఱ వర్ణోచ్చారణ క్రమ మీ వఱకే వ్రాయఁబడెను. ల వర్ణమునకుఁ జిహ్వా మూలమునందలి మీఁదిభాగము స్థానమని తైత్తిరీయ ప్రాతిశాఖ్యమునఁ జెప్పఁబడియున్నది. అల్లె జిహ్వాగ్ర మధ్యభాగము కరణమని చెప్పబడియున్నది. కాఁగా జిహ్వాగ్రముతో దంతమూలమును స్పృశించుటచేత 'త' వర్గము జనించుననియు జిహ్వాగ్ర మధ్యభాగముతో దంతమూలము లందలి యుపరిభాగమును సోఁచుకొ స్పృశించుటచేత లకారము జనించుననియు విశదమగుచున్నది. దీనినిబట్టి త వర్గస్థానమగు దంతమూలములకు మీఁది భాగము లకార స్థానమనియు; దానిమీఁది భాగము రేఫ స్థానమనియు గ్రహింపవలయును. అట్లు కానిచో 'రేఫే జిహ్వాగ్ర మధ్యేన ప్రత్యగ్దంత మూలేభ్యః' అనియు, 'దంత మూలేషు లకారే' అనియు విభిన్నతను బోధించుచు సూత్రద్వయము నుపదేశించుట సంభవించదు గదా. పై విషయములకుఁ బ్రమాణములు—

"దంత మూలీయస్తు తకారవర్గః" (ఋగ్వేద ప్రా. ౧. పటల ౩౯ పుట.)

'సకార రేఫ లకారాశ్చ" (ఋగ్వేద ప్రా. ౧ పటల. ౪౬ పుట.)

"రేఫం వర్త్స్య మేకే" (ఋగ్వేద ప్రా. ౧ పటల. ౩౭ సూ.)

పార్షదవ్యాఖ్య:—"వర్త్స శబ్దేన దంతమూలాదుపరిష్టాత్ ఉచ్ఛూనః ప్రదేశ ఉచ్యతే."

"జిహ్వాగ్రేణ తస్గే దంతమూలేషు" (తైత్తిరీయ ప్రా. ౨ అ. ౩౮ సూ.)

'వైదికాభరణ వ్యాఖ్య:—"జిహ్వాగ్రేణ యథావస్థితేన ఉత్తర దంత మూలేష్వధో భాగే స్పర్శయతి."

"స్పర్శ స్థానే షూష్మాణ అనుపూర్వ్యేణ" (తైత్తి. ౨ అధ్యా. ౪౪ సూ.) "దంత మూలేషు లకారే" (తైత్తి. ౨ అధ్యా. ౪౨ సూ.)

వైదికాభరణ వాఖ్య:—"దంతమూలేషు ఉపరిభాగే స్పర్శయతి."

(౧౯౭)—శౌనకునివలెనే పాశ్చాత్య పండితులును లకార త వర్గములకు స్థానైక్యము నంగీకరించుచున్నారు. ఇంతియ గాక లకార మీషత్ స్పృష్టము కాదనియు, దాని యుచ్చారణమునందును 'త' వర్గోచ్చారణమునందువలెనే కఠిన స్పర్శమె స్థానకరణములకు వెలయుచుండుననియుఁ జెప్పుచున్నారు. ఈ పక్షమున 'ద' కార లకారములకు భేదములేదని చెప్పవలసివచ్చుచున్నది. దకార లకారములు రెండిటి యుచ్చారణమునందును జిహ్వాగ్రము దంత

మూలములను దాఁకుట తుల్యమే యైనను దకారోచ్చారణమున నట్టి స్పర్శము ను నాదరూప నిశ్వాసము భేదించుట సంభవించుననియు లకారోచ్చారణమున నట్టి స్పర్శము భేదింపఁ బడెననియు నీఁక నాసిరూప నిశ్వాసము జిహ్వాగ్ర పార్శ్వ ములనుండి వెడలిపోవుననియుఁ బాశ్చాత్య పండితులు వానికి భేదమును జెప్పు చున్నారు. అవసాన లకారోచ్చారణమునందువలెనే యవసాన నకారోచ్చార ణమునందును స్పర్శము నీడకుండుట యనుభవసిద్ధమై యున్నది. కాని పాశ్చాత్య పండితులు నకారవిషయమున నిట్లు చెప్పకుండుట కేమి కారణమో తెలియకున్నది.

దంత తాలవ్యములు

(౧౯౮)—ఆంధ్రభాషలో దంత్య చ జలును గలవు. గీర్వాణభాషలో 'చ జ' లే యచ్చుతో నున్నను దాలవ్యములుగనే పలుకఁబడుచున్నవి. ఆంధ్రభాషయందన్నను యట్లుగాక 'చ జ లు' 'అ ఆ ఉ ఊ ఒ ఓ ఔ' అను నచ్చులతో నుండునపుడు దంతితాలవ్యములుగను, 'ఇ ఈ ఎ ఏ' లతో నుండునపుడు తాలవ్య మాత్రములుగను బలుకఁ బడుచున్నవి. సీవిషయ మున నాధునిక పండితు లొక రీతిగ్రిందివిరీతిని వ్రాసియున్నారు.

"కాలక్రమమున నీ చ జ ల నుచ్చరించుటలోఁ గొంత మార్పుగలిగి తాలుస్థానమునకు దూరమై దంతస్థానమునకు సన్నికృష్ట మాయెను. ఈసన్ని కర్షమును బట్టి దంత్య చకారమునకుఁ జిహ్నముగా 'తకారసకార సంయోగ చిహ్నమును వ్రాయ మొదలిడిరి. ఈ యంశములు ప్రాచీన లిపిమార్గమును బాగుగఁ బరిశీలించిన వారందఱును గమనించియె యుందురు. (ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక, 7 వాల్యము, ౨౬౧ పుట. చెన్న. విశ్వ. పుస్త - భాం.)

ఈ యభిప్రాయము సరియై యుండలేదు. ఆంధ్రభాషలోని దంత్య చ జ లయందుఁ దాలవ్యతా సామగ్రి యంతరింపలేదు. తాలవ్యములనఁగాఁ గేవల తాలవ్యతా సామగ్రి గలవనియు, దంత్యము లనఁగాఁ దాలవ్య తానామగ్రియేగాక దంత్యతా సామగ్రి సైతము గలవనియు నాంధ్రములోని చ జ ల విషయమున వాడిన దంత్యతాలవ్య శబ్దముల యర్థమును గ్రహింప నగునేగాని దంత్య చ జ లందుఁ దాలవ్యతా సామగ్రి యెడపడి దంత్యతా సామగ్రి యావేశించినదని భ్రమింపరాదు. దంత్య చ జ ల నేఁటియుచ్చా రణమునందును దాలవ్య చ జ లందువలెనే జిహ్వామధ్యము తాలువును స్పృ శించుచునే యున్నది. మఱియు 'త ద' లకువలె జిహ్వాగ్రము దంతమూల ములను స్పృశింపలేదు. అట్లయిన వీనిని దంత్యములని యెట్లుచెప్ప నగునని శంకింపరాదు. ఈ దంత్య చ జ లందుఁ దాలవ్యతా సామగ్రి పయిరీతిని వెలయుచుండఁగా జిహ్వామధ్యముయొక్క పార్శ్వభాగము, తనప్రక్కనుండు

దంతములను నయితము తాఁకుచుండుట యనెడిదంత్యతా సామగ్రియు వెల యుచున్నది. కాఁగా వీనిని దంత తాలవ్యములనుటయు సహజమె యైనను కేవల తాలవ్య చ జలకు వ్యావర్తకముగా దంత్య చ జ లన్నం జాలియుండు టచే నట్టివ్యవహారము కుదురకుండెను వ్యవహార న్యాయమును విస్తరించినది. మఱియు వీనిని 'చ జ' లనుటచేతనే (తాలవ్య) వీని యందలి తాలవ్యతా సామగ్రి వ్యక్తమగుచుండుటచేత నైనను వీనికి 'దంత్య చ జ లు' అను వ్యవహారము దంతతాలవ్య చజలను నర్థమునీయ సమర్థమగుచున్నది.

ఇఁక దంత్య చకారమును గొందఱు తాళపత్ర మాతృకా లేఖకులు 'త్స' అనెడు తకారసకార సంయోగ చిహ్నముగా వ్రాయుట దాని కేవల దంత్యతకొక ప్రమాణమని భ్రమింపరాదు. వారి లేఖనము తప్పులకుప్ప యనుట సాహసము కాదు. వారు 'శత్రువులు' అను దానిని 'శత్రృవులు' అనియు వ్రాయుదురు. 'వృత్తి' అను దానిని 'వ్రిత్తి' అని వ్రాయుదురు. 'సింహము' అను దానిని 'సింహ్వము' అని వ్రాయుదురు. 'అమరంగ' అను దానిని 'అమ రంగ్గ' అని వ్రాయుదురు. ఇవియెల్లఁ బ్రామాణికము లనిపించుకొనవు గదా. మఱియునట్టి లేఖనమె వివేకకృతమైనయెడల దంత్య జకారమునైనను 'ద్స' అను దకార సకార సంయోగలిపితో వ్రాయఁబడి యుండవలెను గదా? అట్టి లేఖనమును గలదని యెవ్వరును జెప్పఁజాలరు గదా.

దంత్య చ జ లు నేఁడు 'చేజే' అనురీతిని వ్రాయఁబడుటయుఁ గలదు. వానిమీఁది (౨) అనుగుఱుతు తకార సంశ్లేషరూపమై తాలవ్యతయందలి దంత్యతా సాంకర్యమును స్ఫురింపఁ జేయుచు నెంతయు సహజమై యున్నది. నన్నయ భట్టారకుఁ డక్షరాకారముల నుపదేశించు సందర్భమున 'చ జలపై దంత్యతా స్ఫోరకముగ నొక బొట్టును నిల్పవలె' ననుచు "దంత్య చజౌ గురు రలౌ చ బిందు యుతౌ" అని చెప్పియుండెను. ఇట్లు లేఖన సౌకర్యమునకై మఱి కొన్ని నూతనపు గుర్తులను నుపదేశించెను. అట్లైనను నాతని కాలపు శాసనము లందుఁగాని యాతనికి ముందు వెనుకలఁ బుట్టిన శాసనములలోఁ గాని యట్టి లేఖనము పాటింపఁ బడలేదు. లేఖకులు యథా పూర్వముగాఁ బ్రాచీన పద్ధతి చొప్పున నాంధ్రకర్ణాట సాధారణ లిపితోనె వ్రాయుచు వచ్చిరి. (౨౭౨ వి.)

వకారము దంతోష్ఠ్యము.

(౧౯౯) వకారోచ్చారణమునఁ గ్రిందిపెదవి యొక్క బాహ్యాభ్యంతరములగు తుది భాగములు మీఁదిదంతములను స్పృశించును. ఓష్ఠ్యస్వరమధ్యమగునపుడు మాత్ర మోష్ఠబాహ్య ప్రదేశాంతము మీఁది దంతములను స్పృశించును. కావున దీని కుత్తర దంతములు స్థానము-అధరోష్ఠము కరణము. కాఁబట్టి దీనికి 'దంతోష్ఠ్యత' సమర్థమగుచున్నది. కంఠ్యావహా విత్యాది ప్రకృత కారికలో

'దంతోష్ఠ్యో వస్సశ్రుతో బుధైః' అని చెప్పఁబడి యున్నది. ఇందులకుఁ బ్రమాణాంతరములు:—

"ఓష్ఠాంతాభ్యాం దంతైర్వకారే" (తై. ప్రా. - ౨ అధ్యా. ౪౩సూ.)

వైదికాభరణవ్యాఖ్య:—(ఓష్ఠస్య బాహ్యాభ్యంతర భాగ భిన్నతయా ద్వైవిధ్యం ప్రదర్శ్యతే... తత్రోత్పత్తౌ స్వభావతోఽన్తరోష్ఠస్యాభ్యంతరోఽతః, కరణం భవతి, యత్ర తు అసౌ ఓష్ఠోపసంహారయో రోష్ఠ్యస్వరయోర్మధ్య వర్తీభవతి తత్ర సామర్థ్యాద్బాహ్యోఽతః కరణమ్..." "వోదంతాగ్రైః" (శుక్లయ. ౧ అధ్యా. ౮౧ సూ.) ఉవ్వటభాష్య:—'వకారస్తు ఓష్ఠేఽపి దంతాగ్రైః క్రియతే".

సంధ్యచ్చులు.

(౨౦౦):—'ఏ ఓ ఐ ఔ' అను నాల్గచ్చులును సంధ్యచ్చు లనఁబడుచున్నవి. అందు 'ఏఐ' లు కంఠతాలవ్యములు. 'ఓఔ'లు కంఠోష్ఠ్యములు. 'ఏఐలు' 'అకారేకార' సంధిభవములు. ఓఔలు 'అకారోకార' సంధిభవములు. ఈ నాల్గిటిలోను మొదటిభాగమున 'అ' వర్ణాంశముకలదు. ఏ ఐ ల లో 'ఇ' వర్ణాంశమును, 'ఓ ఔ' లలో 'ఉ' వర్ణాంశమును నుత్తరావయవములై యున్నవి. అందేకారములోని 'అ' కారేకారములును 'ఓ' కారములోని 'అ' కారోకారములును సంశ్లిష్టావయవములై యున్నవి. అట్లవి క్షీర నీరన్యాయమున సంశ్లిష్టములై యుండుటచేతనే యుచ్చారణమున వానికిఁ బ్రత్యేక భాగమగపడదు. అట్లయినను వాని యుచ్చారణమున నట్టి సంశ్లిష్ట స్వరముల ఛాయలు మాత్రము తెలియుచుండును.

(౨౦౧)—ఐ ఔ లలో వలెనే 'ఏ ఓ' లలో నుత్తరార్ధమున 'ఇ,ఉ' లు వినఁబడ లేదుగాన నవి సంధ్యచ్చులు కానేరవని పాశ్చాత్య పండితులభిప్రాయపడుచున్నారు. విసర్గము హకారమువలె వినఁబడుననియు దానికిముందటి స్వరము దానిపైని వినఁబడుచుండు ననియు నట్టి నిదర్శనమును బట్టి పరిశీలించునపుడు 'శంభుః = శంభుహు; హరిః = హరిహి' అనుచోటులందు వలెనే "రామైః = రామైహి; గ్లౌః = గ్లౌహు" అనుచోటులందును నుత్తరార్ధమున 'ఇ, ఉ' వర్ణములు వినఁబడుచుండుటచేత 'ఐ, ఔ' ల యుత్తరావయవములు 'ఇ' కారోకారములనుట యుక్తమనియు "హరేః = హరేహె; రామయోః= రామయోహో" అనుచోటులందట్లు 'ఇకారోకారములు' వినఁబడక 'ఏ, ఓ' అనునవి వినఁబడుచుండుటచేత వాని యుత్తరావయములు 'ఇ, ఉ' అనునవి కావనియు నక్కారణమున 'ఏ, ఓ' అనునవి సంధ్యచ్చులనుట యనుభవవిరుద్ధమనియుఁ గొందఱు చర్చించుచున్నారు. ఈ విషయనఁ బాశ్చాత్యాశయ

ములనే యెత్తి వ్రాసిన భాషా శాస్త్రసంగ్రహము నుండి కొన్ని పంక్తులుదాహరించుచున్నాను—

"సంస్కృత భాషాయాం విద్యమానా అసంకీర్ణా అచః 'అ, ఇ, ఉ, ఋ, ౡ, ఏ, ఓ' ఇతి. తేషా మంత్యే సంధ్యక్షరే ఇత్యభ్యసనీయాః. నైతద్యుక్తమ్. తథాహి. సంధ్యక్షరం ద్వయోర్వర్ణయో రవ్యవహితోచ్చారణేన సంజాయతే. యద్యేకార అకారేకారయో స్సంధ్యక్షరంస్యాత్, తర్హి తయో రవ్యవహితోచ్చారణేన సంజాతః స్యాత్. ఏవ మోకారోపి. ఆనుభావికీ కాచి దప్యాతర్వా యుక్తిరప్యత్ర ప్రదర్శ్యతే. రామః హరిః శంభుః ఇత్యత్ర విసర్గ శ్రవణే సునిపుణంవిమృశ్యమానే 'రామహ, హరిహి శంభుహు' ఇతిదృశ్యతే, ఏవమత్ర విసర్గ పూర్వవర్తినః తత్తదచః హకారాత్పరతోపి శ్రూయంతే, ఏవమేవ 'రామైః, గౌః' ఇత్యత్ర 'రామైహి, గౌహు' ఇతి శ్రూయతే. నతు, 'రామైహై, గౌహౌ' ఇతి - తథాచాత్ర సునిశ్చితె సంధ్యక్షరస్థలేపి విసర్గావ్యవహిత పూర్వవర్తి ఐకారస్యాంత్యావయవభూతః ఇకారో వా ఔకార స్యాంత్యావయవభూత ఉకారోవా శ్రూయతే. నతు ఐకారాత్మకం ఔకారాత్మకం సర్వమపి సంధ్యక్షరమ్. 'హరేః, శంభోః' ఇత్యత్ర 'హరేహె, శంభోహొ' ఇతి శ్రూయతే - (ఇచట టిప్పణము రామాహా (రామాః) మతీహీ (మతీః) వధూహూ (వధూః) ఇత్యేతేష్వివాత్రాపి హకారాత్ పరి హ్రస్వభూతఏవాచ్ శ్రూయతే. అనేన దీర్ఘానాం ప్రాతిశాఖ్యోక్తం హ్రస్వ ద్వయాత్మకత్వంస్పష్టమ్) నతు 'హరేహి, శంభోహు' ఇతి. అత్రాపియది ఏకారే ఇకారః, ఓకారే ఉకార శ్చాంత్యావయవత్వే నాభవిష్యత్ తర్హి విసర్గావ్యవహిత పూర్వవర్తిత్వా త్సఏవా శ్రోష్యేత. తస్మాన్నైతే సంధ్యక్షరే. కింత్వఖండా జ్ఝ్యుతానా మకారాదీనా మివానయోరేవ శ్రవణ మిత్యనయో రఖండాచ్త్వం సుస్థ మిత్యల మతివిస్తరేణ. అత్ర ద్వే సంధ్యక్షరేస్తః "ఐ, ఔ" ఇతి - అకారేకారయోస్సంధినా ఐకారః, అకారోకారయోస్సంధినా ఔకారశ్చ భవతి"—(భాషాశాస్త్ర సంగ్రహము, ౧౮ పుట).

ఈక్రింద వివరింపఁబోవు రీతిని 'ఏ ఓ'లు ప్రశ్లిష్టావయవములగుటచే వాని తుదినున్న 'ఇ ఉ'ల శ్రవణము విశ్లిష్టావయవములగు 'ఐ ఔ' ల తుదిని వలె వినఁబడలేదను ప్రాతిశాఖ్యముల యాశయమును భాషాశాస్త్ర సంగ్రహకారులు గ్రహింపకుండుట వింతగానున్నది. ఈ సందర్భమున హకార హ్రస్వశ్రుతిసమర్థనమునకయి వీరు గజతీయమునుగ సంగీకరింపక తీరని టిప్పణసందర్భమె వీరికి మంచిసమాధాన మగుచున్న దనవచ్చును. ఆకారాదిదీర్ఘము లకారాది హ్రస్వద్వయాత్మకములనియు వానిలోని

తుది హ్రస్వములు మాత్రమె హాకారముపై వినఁబడుననియు వీరి యాను
భావికా పూర్వయుక్తి స్థిరపఱుచు చున్నదిగదా. అట్టి యాకారాది దీర్ఘము
లెల్ల సంధ్యచ్చులే యని మీ రంగీకరింతురా?

మఱియు 'తత్' మున్నగుచోట్ల 'తతు' మున్నగురీతిని 'రామాత్'
మున్నగుచోట్ల 'రామాత్తు' మున్నగు రీతిని వినఁబడునుగదా వానితుది
'ఉ'కారములుగాని ద్విశ్లోత్వములుగాని తత్రత్యములని యంగీకరింతురా?

(౨౦౨)—ఇంతియగాక "తేషామంత్యే (ఏ ఓ) సంధ్యక్షరే ఇత్యస్మ
దీయాః .." అను వీరి వ్రాఁతయు సరికాదు. అస్మదీయులగు ప్రాచ్యపండితు
లందఱును 'ఏ ఓ' లు సంధ్యచ్చులని చెప్పియుండలేదు. శుక్లయజుః ప్రాతి
శాఖ్యమునందు "ఏ" కార మికారముతోపాటు తాలవ్యమాత్రముగను,
'ఓ' కార ముకారముతోపాటుగ నోష్ఠ్యమాత్రముగను జెప్పఁబడెను.
మఱియునందు 'ఐ ఔ' లకోమాత్రమె కంఠ్యస్వరము (అ) పూర్వావయవ
మనియు వానిలో 'ఐ' కారమునఁ (ఇ) దాలవ్యమును 'ఔ' కారమున (ఉ)
ఓష్ఠ్యము నుత్తరావయవములనియు నీక్రిందిరీతిని జెప్పఁ బడెను. దీనిని
బట్టి కాత్యాయనుఁడు "ఐ, ఔ" లను మాత్రమె సంధ్యచ్చులనుగా
ద్విస్థానికములనుగా నంగీకరించెనని విశదమగుచున్నది గదా.

"ఇచశేయాస్తాలౌ" (శుక్ల. ౧ అ. ౬౬ సూ.)

ఉవ్వటభాష్యము:—"ఇ ఈ ఇ ౩ ఇతి త్రయః చవర్గః శకార ఏకారో
యకార ఇత్యేతే ఏకాదశ వర్ణా స్తాలు స్థానాః"

"ఉవ్రోపోపధ్మా ఓష్ఠే" (శుక్ల. ౧ అ. ౭౦ సూ.)

ఉవ్వటభా:—"ఉ ఊ ఉ ౩ ఏతే త్రయః వకార ఓకార ఉప ధ్మానీయః
పవర్గ ఏతే ఏకాదశ వర్ణా ఓష్ఠ్యాః."

"ఐకా రౌకారయోః కంఠ్యా పూర్వామాత్రా; తాలవ్యోష్ఠయో రు
త్తరా" (శుక్ల. ౧ అధ్యా. ౭౩ సూ.)

ఉవ్వట భా:—"ఐకారస్య ఔకారస్యచ కంఠ్యా పూర్వామాత్రా,
అకారమాత్రా ఉభయోరపి పూర్వా, ఉత్తరా ప్రథమస్య తాలుస్థానా
(ఇ) ... ...ద్వితీయస్యోత్తరా ఓష్ఠ స్థానా (ఉ) ... ."

(౨౦౩)—పయిరీతిని శుక్ల యజుః ప్రాతిశాఖ్య కర్త చెప్పియు
న్నను బ్రాతిశాఖ్యాంతరాను రోధమునఁ గావలయు నువ్వటుఁడు "సంధ్యక్ష
రంపరమ్" (శుక్ల. ౧ అ. ౭౫ సూ.) అను కాత్యాయన సూత్రమున
'ఏ ఓ' లును సంధ్యక్షరములుగనె తాత్పర్యపడియున్నట్లు వివరించియున్నాఁడు.
ఇది సరికాదని ముందు విశదీకరింపఁబడును (చూడుఁడు ౨౦౯వి.)

(౨౦౮)—పరిశీలింపఁగా 'ఏ ఐ ఓ ఔ' లు నాల్గును సంధ్యక్షరములె యని గ్రహించుటయె యుచితమై యున్నట్లగపడుచున్నది. ఏకారమున కచ్చుపరమగునట్టి సంధిలో 'అయ్' జనించును. అందు 'ఏ' కారములోని మొదటి 'అ' కారాంశమును దర్శాతి తాలవ్య స్వరాంశ ధర్మమును స్పష్టముగా నగపడుచున్నవి గదా. అట్లె 'ఓ' కారమున కచ్చుపరమగు నట్టిసంధిలో 'అవ్' అనునది జనించును. అందును మొదటి 'అ' కారాంశమును దర్శాతి యోష్ఠ్య స్వరాంశధర్మమును వెలయుచున్నవి గదా. మఱియు విశ్లిష్టావయవములగు 'ఐ ఔ' లు వికృతి నందుటలోఁ బ్రాకృత మునఁ బ్రశ్లిష్టావయవములగు 'ఏ ఓ' లుగఁ బరిణమించుటయు వాని యభిన్నతకు నిదర్శనమై యున్నదన వచ్చును.

"ఐతఏత్" (౧ ప. ౩౬ సూ.) (కాత్యాయన సూత్రము).

"ఐకారస్య భవేదేత్వ। ముత్సర్గేణ పదేపదే। శైలో నిగద్యతే సేలో శైవలం సేవలం మతమ్" (ప్రాకృతమంజరి).

"ఔతఓత్" (౧ పరి. ౪౨ సూ.) (కాత్యాయన = వరరుచి సూత్రము) ప్రాకృతమంజరీ వివరణము:—"ఔకారస్యభవేదోత్వ। ముత్స ముత్సర్గేణ పదేపదే। కౌముదీ కోముదీ త్యత్ర। తౌల్యస్తుభ శ్చాపి తోత్థహాకే'।

ఇంతియగాక 'ఏఓ'ల యుచ్చారణమునందు నైసర్గిక క్రియాకృతిని ద్విస్థా నికత్వము భాసిల్లుచున్నది.

(౨౦౯)—ఏకారము:-ఏకారోచ్చారణమున హనువు లుపసంహృతము లగును. ఓష్ఠములించుక సన్నికృష్టములగును. (ఇవి 'అ' కారాంశచ్ఛాయలు) ఇంక జిహ్వామధ్యముయొక్క యంచులతో నసఁగా నిరుపార్శ్వములతోను మీఁది జభ్యముల నసఁగా హనుపాలికల యుపరిభాగమును స్పృశించుట సంభ వించును. (ఇది ఇకారాంశచ్ఛాయ) ఇంక నిది వ్యంజనమునై నిలుచునపుడు జిహ్వామధ్యమును దాలువునం దుపసంహరించుట (ఇదియు నికారచ్ఛాయయె) యనఁగా సమీపస నయనము సంభవించును. దీనికి హనువులును దాలువు లును స్థానములు, ఓష్ఠమును జిహ్వామధ్యమును గరణములు. అకారమునకు వలెనే దీనికిని బహ్వాంతరమున హనువులకు బదులుగాఁ గంఠమును స్థాన ముగా గ్రహింపవలెను. కావుననే 'కంఠ్యావహా' త్యాది ప్రకృతికారికలో 'ఏఐ' తుకంఠతాలవ్యా, అని చెప్పఁబడెను. పై విషయమునకుఁ బ్రమా ణములు:—

'ఈషత్ప్రకృష్టా వేకారే' (తైత్తి. ౨ అధ్యా. ౧౫ సూ.)

త్రిభాష్య:— "ఏకారే కార్యే ఓష్ఠౌ ఈషత్ప్రకృష్టౌ స్యాతామ్. ప్రకృష్టతా సన్నికృష్టతా."

"ఉపసంహృతతరే హనూ" (తై_త్తి. ౨ అధ్యా. ౧౬ సూ.)

వైదికా— "హనూతు పరస్పరముపశ్లేషితతరే భవతః"

"జిహ్వామధ్యాంతాభ్యాం చోత్తరాన్ జభ్యాన్ స్పృశ్యతి" (తై_త్తి. ౨ అధ్యా. ౧౭ సూ.)

వైదికా:—జిహ్వాయామధ్యం జిహ్వామధ్యం తస్యాంతౌ పార్శ్వభాగా ... ... హనుమూలయో రుపరిప్రదేశా ఉత్తరజభ్యాః ... ... అవ్యంజనపూర్వక ఏకారే స్పర్శనమ్. వ్యంజనపూర్వకేతు న స్పృశ్యనమితి విభాగఃతత్రైవ దర్శనాత్.

"ఏకారేచ" (తై_త్తి. ౨ అధ్యా. ౨౩సూ) ఏకారే కార్యే జిహ్వామధ్య తాలావుపసంహ_ర్తవ్యమ్ ... ... సవ్యంజనే త్వేతత్ ... ..."

(౨౦౬)—ఓకారము:—ఓకారోచ్చారణమునందును హనువులు నాతి వ్య_స్తములై యుండును. (ఇది 'అ'కారాంశపు ఛాయ) ఓష్ఠములు పరస్పరమును మిక్కిలిగా నుపసంహృతము లనఁగా సమీపానీతము లగును. (ఇది 'ఉ'కారాంశపుఛాయ) దీనికి హనువులు ను త్తరోష్ఠమును స్థానములు. అధరోష్ఠము కరణము. అకారమునకు వలెనే దీనికిని బాహ్యాంతరమున స్థానములలో హనువులకు బదులుగాఁ గంఠమును గ్రహింపవలెను. కావుననే ప్రకృత కారిక 'ఓఔ కంఠోష్ఠజౌ స్మృతౌ' అని చెప్పుచున్నది. పై విషయములకుఁ బ్రమాణములు.

"ఓకారేచ" (తై_త్తి. ౨ అధ్యా. ౧౩ సూ.)

త్రిభాష్య:— ఓకారే ఉచ్చార్యమాణే హనూ అతివ్య_స్తే నభవతః (ఇది 'అ'కారాంశపు ఛాయ.)

"ఓష్ఠౌ తూపసంహృతతరౌ" (తై_త్తి. ౨ అధ్యా. ౧౪ సూ.)

త్రిభాష్య:—"ఓకారే కార్యే ఓష్ఠౌ ఉపసంహృతతరౌ స్యాతామ్.

వైదికా:—"ఓకారస్య హనూ ఉత్తరోష్ఠశ్చస్థానమ్. అధరోష్ఠః కరణమ్."

ఋగ్వేద ప్రాతిశాఖ్యమున నచ్చులు సమానాచ్చులుగను సంధ్యచ్చులుగను విభజింపఁ బడినవి. అందు "అకారాదులు(ఋ ౩ వర్ణములుతప్ప) సమాన

స్వరములనియు" 'ఏఐఓఔ' అనునవి సంధ్యక్షరములనియుఁ జెప్పఁబడినవి. ఇందులకుఁ బ్రమాణములు.

"అష్టౌ సమానాక్షరా ణ్యాదితః" (ఋగ్వే. ౧ పట. ౧. సూ. ౧౭ పుట.)

"తత శ్చత్వారి సంధ్యక్షరా ణ్యుత్తరాణి (ఋగ్వే. ౧ పట. ౧ సూ. ౧౭ పుట.)

(౨౦౭)—ఐఔలు:—ఐకారౌకారములు సంధ్యక్షరములనుట సర్వసమ్మతమై యున్నది. ఈరెండిటి మొదటను నర్ధమాత్రికమగు 'అ'కారభాగము కలదనియు, నుత్తరభాగ మైకారమునఁ సార్ధైకమాత్రాకమగు 'ఇ'కారమనియు, నౌకారమున నట్లె యర్ధమాత్రికమునఁగా సార్ధైకమాత్రాకమగు 'ఉ'కారము త్తరభాగమనియుఁ జెప్పుచున్నారు. అట్లగుటచేత నైకారమున యథాంశముగ 'అ'కారేకార స్థానకరణ ప్రయత్నములును, నౌకారమున యథాంశముగ 'అ'కారోకారస్థానకరణ ప్రయత్నములును సంభవించునని గ్రహింపవలయును. పయివిషయములకుఁ బ్రమాణములు.

"అకారార్ధ మైకారౌకారయోరాదిః" (తైత్తి. ౨ అధ్యా. ౨౬ సూ.)

వైదికా:—'అకారస్యార్ధ మకారార్ధమ్. తత్ ఐకారస్య ఔకారస్యచ ఆద్యవయవో భవతి। తేన తదీయాః స్థానకరణ ప్రయత్నాః తస్మిన్నంశే భవంతి"

"ఇకారోఽధ్యర్ధః పూర్వస్య శేషః" (తైత్తి. ౨ అధ్యా. ౨౭. సూ.)

వైదికా:—"అధికమర్ధం యస్మిన్ సోఽధ్యర్ధః. అధ్యర్ధ మాత్ర ఇకారః పూర్వస్య ఐకారస్య శేషోభవతి. తేన తదీయాః స్థానకరణ ప్రయత్నాః తస్మిన్నంశే భవంతి.

"ఉకారస్తూత్తరస్య" (తైత్తి. ౨ అధ్యా. ౨౮ సూ.)

వైదికా:—"ఉకారోఽధ్యర్ధమాత్రః ఔకారస్య శేషః తేనతదీయాః స్థానకరణ ప్రయత్నాః తస్మిన్నంశే భవంతి."

పయి సందర్భమును బట్టి "ఇచటఁ (ఐఔలలో) బరమందున్న 'ఇ, ఉ' అను నక్షరములు అర్ధమాత్రలు గనుక వానిని త్యజించి పూర్వమందున్న అకారమునకే ప్రాధాన్యత (ఇట్టి యపశబ్దము లింగ నేకము గలవు) యొసంగిరి" అను నాంధ్రవిజ్ఞాన సర్వస్వధోరణి కేవలమును భ్రామాదికమని విశదమగుచున్నది. (ఆంధ్రవిజ్ఞా. ౧ వాల్యము, అక్షరసమామ్నాయ, ౪౦౭ పుట.)

పయిని వ్రాసినరీతి నేకారమునం దకారేకారములును (అ+ఇ) నోకారమునం దకారోకారములును (అ+ఉ) దుల్యభాగికములై సంధించుటచేత నవి క్షీరోదకన్యాయమునఁ బ్రశ్లిష్టావయవములై నవనియు నక్కారణమున వానియందు సంధించిన యచ్చులకుఁ బృథక్ శ్రవణము భాసిల్లకున్న దనియు నైకారమునం దకారేకారములును నౌకారమునం దకారోకారములును బయిని వ్రాసిన రీతిని న్యూనాధికాంశములతో సంధించినవగుటచేత నవి విశ్లిష్టావయవము లైనవనియు నక్కారణమున వానికిఁ బృథక్ఛ్రవణము భాసిల్లుచున్నదనియు ఋగ్వేదప్రాతిశాఖ్యమున నీక్రిందిరీతిని జెప్పఁబడియున్నది.

"మాత్రా సంసర్గా దవరేఽ పృథక్ శ్రుతి" (ఋగ్వే. ౧౩ పట. ౪౦ సూ.)

పార్షదవ్యాఖ్య:—"అవరే పూర్వే ఏఓ ఇత్యేతే మాత్రాసంసరాత్ మాత్రయోస్సమయోః క్షీరోదకవత్ సజ్జాయతే. కార్యేఽవర్ణమాత్రా, ద్వేవేవర్ణోవర్ణయోరితి. తస్మాత్తే ఉత్తరే అపృథక్ శ్రుతీ భవతః .. .."

"హ్రస్వానుస్వారో వ్యతిషంగవత్ పరే" (ఋగ్వే. ౧౩ పట. ౪౧ సూ.)

పార్షదః:—"పరే సంధ్యక్షరే ఐ ఔ ఇత్యేతౌ ... ... హ్రస్వపరానుస్వారౌ పాదమాత్రాధికః ఉపధాచ తావతా న్యూనా, (౧౭ పుట) ఏవమిహాపి ద్రష్టవ్యమ్. ఇవర్ణోవర్ణయో ర్భూయసీమాత్రా. అల్పీయసీ అవర్ణస్య. యస్మాత్తయోర్వైషమ్యా న్న క్షీరోదకవత్ సంసర్గో భవతి తస్మాత్తయో రవర్ణస్య ఇవర్ణోవర్ణయోశ్చ పృథక్ఛ్రవణం భవతి"

"యద్యప్యైకారాదీనాం చతుర్ణా మపి సంధ్యక్షరాణామేవం ద్విస్వరాత్మకత్వం సమానం తథాపి ఏతయోః (ఏ ఓ వర్ణయోః) ప్రశ్లిష్టావయవత్వాత్పృథగాకారాంతర మేవోక్తమ్" (తైత్తి. ౨ అధ్యా. ౨౯ సూత్రపు వైదికాభరణవ్యాఖ్య)

(.౨౦౮)—పయిసందర్భమును బట్టి 'ఐ, ఔ' అనువానిలో నుత్తరావయవములు 'ఇ, ఉ' అనునవేగాని 'ఏ, ఓ' అనునవి కావని విశదమగుచుండుటచేత నీ క్రింది యువ్వటవ్యాఖ్య సరికాదనక తీరకున్నది.

"తతశ్చత్వారి సంధ్యక్షరాణి" (ఋగ్వే. ౧ పట. ౨౦ పుట)

వాష్టిదః—"... ... ...ఉత్తరాణి చత్వారి సంధ్యక్షర సంజ్ఞకాని భవంతి, అకారస్య ఇకారేణ ఉకారేణ ఏకారేణ ఓకారేణ చ సహ సంధాయాస్యక్షరాణి నిష్పాద్యంతే తాని తథోచ్యంతే. యథా. ఏఓఐఔ."

ఉవ్వటుఁడు శుక్లయజుః ప్రాతిశాఖ్య వ్యాఖ్యలో నయితమిట్లే మూలవిరుద్ధముగ వివరించియున్నాఁడనక తీరకున్నది.

"ఐకారౌకారయోః కంఠ్యా పూర్వా మాత్రా, తాలోష్ఠయో రుత్తరా" (శుక్లయ. ౧ అధ్యా. ౭౩ సూ.)

ఉవ్వటవ్యాఖ్య:—ఐకారస్య ఔకారస్య చ కంఠ్యా పూర్వా మాత్రా అకారమాత్రా ఉభయోరపి పూర్వా. ఉత్తరా ప్రథమస్య తాలుస్థానా, ఉత్తరా పూర్వే ఏకార ఇత్యర్థః. తద్యథా అ + ఏ = ఐ ఇతి. ద్వితీయస్యోత్తరా ఓష్ఠస్థానా. ద్వితీయస్యోత్తరా ఓకార ఇత్యర్థః. తద్యథా:—అ + ఓ = ఔ ఇతి అత్ర కేచిదాహుః. అకారస్యార్ధ మాత్రా, ఏకారస్యాధ్యర్ధా ఐకారే, అకారస్యార్ధమాత్రా ఓకారస్యాధ్యర్ధా ఔకారే ఇతి. తథా చోక్తమ్. (అర్ధమాత్రాతు కంఠ్యస్య, ఐకారౌకారయోర్భవేత్. ఇతి—అనేనైవ క్రమేణ ఏకారౌకారౌ వ్యాఖ్యాతౌ.

(౩౧౯)—పై కాత్యాయన సూత్రములో 'ఐ'కారమునందలి యుత్తరావయవము మాత్రికమగు తాలవ్యమనియు 'ఔ'కారమునందలి యుత్తరావయవము మాత్రికమగు నోష్ఠస్వరమనియు మాత్రమె చెప్పఁబడి యున్నది. కాఁగా ఐకారోత్తరావయవము 'ఇ'కారమనియు 'ఔ'కారోత్తరావయవము 'ఉ'కారమనియుఁ గాత్యాయనుఁడు చెప్పెనని సైతము గ్రహించుటలో విరోధమేమియు లేదు. మఱియుఁ గాత్యాయనుని మతమున 'ఇ' కారముతోపాటు 'ఏ' కారము తాలవ్యమాత్రమనియు, 'ఉ'కారముతోపాటు 'ఓ' కార మోష్ఠ్యమాత్రమనియుఁ జెప్పఁబడియున్నను బ్రకృత సూత్రమున మాత్రికమగు తాలవ్య మికారమే యనియు నట్లె మాత్రికమగు నోష్ఠ్య ముకారమే యనియుఁ గాత్యాయనాభిప్రాయమును గ్రహించుట యెంతయు యుక్తమై యున్నది. ఏ ఓ లలోఁ బూర్వభాగమునఁ గంఠ్యాంశమున్నదని కాత్యాయనుఁ డంగీకరించి యుండమిం జేసి యాతనికి 'ఐ ఔ' లలో సంభవించిన యిచ్చెలకు మాత్రావైషమ్యము నంగీకరింప వలసిన ప్రసక్తి లేదయ్యెనని తోఁచుచున్నది. కాత్యాయనుని యిట్టి సందర్భమునకు విలక్షణముగా నువ్వటుఁడు 'ఏ, ఓ' లకును సంధ్యక్షరత్వము నంగీకరించుటయుఁ బై వ్యాఖ్యలో "అనేనైవ క్రమేణ 'ఏ' కారౌకారౌ వ్యాఖ్యాతౌ" అని వ్రాయుటయు వింతగా నున్నది. "బ్రహ్మైక్యమ్ - భీమౌద్ధత్యమ్" మున్నగుచోటులందలి 'ఐ,ఔ' ల సంధులలో 'ఏ, ఓ' లుత్తరావయవములగుట నరసి యువ్వటుఁడట్లు పొరపడ విభజించెనా యని యాలోచింప వలసియున్నది. పై రీతిగల సంధులలో నుత్తరావయవములగు 'ఏ, ఓ' లలోని యాద్యవయవమగు 'అ' కారాంశము పూర్వాకారముతో నైక్యము నందఁగాఁ బరిశిష్టము లుత్తరావయవమున 'ఇ, ఉ' అనునవే యగునుగాన

నట్టి సంధులును 'ఐ, ఔ' లలో 'ఇ, ఉ' అనునవే యుత్తరానయనము లను సిద్ధాంతమున కనుకూలములగుచున్నవని విమర్శకులు గ్రహింతురుగాక.

(౨౧౦)—'ఎ, ఒ' అను హ్రస్వము లాంధ్రభాషలో సుప్రసిద్ధము లయి యున్నవి. ఇట్టి హ్రస్వములు వైదిక సంస్కృత భాషయందును గలవు. ఈ విషయమున నాధునిక పండితులలో కరెల్లు వ్రాసిరి. "సుజా 'తే' అనుటకు బదులుగా 'సుజాతె' అని హ్రస్వము నుచ్చరింతురు. తెనుగులో హ్రస్వము సుప్రసిద్ధము." (ఆంధ్రసా. పరి. పత్రి. ౭ వాల్యము. ౨౬౦ పుట. వర్ణోత్పత్తి. చెన్న. విశ్వవి. పుస్త. భాం.) పరిశీలింపగా నీయాధునిక పండితుల వ్రాత ప్రామాదికమె యైనను నీక్రిందిరీతిని వైదిక సంస్కృతమున హ్రస్వములగు 'ఎ,ఒ' లుగలవనుటలో సందియము లేదు. "సుజాతే అశ్వసూనృతే" 'అధ్వర్యో అద్రిభిస్సుతమ్' మున్నగు చోటులందు 'ఏ, ఓ' లకు బరమైన 'అ'కారము కొన్నియెడల లోపింపదనియు నట్లు లోపింపనపు డట్టి 'అ'కారము కొంకటి మరిమునం బూర్వస్థములగు 'ఏ.ఓ'లకు కొన్ని శాఖాంతరములందు హ్రస్వమగు టచే మాత్రికమై యుండునని చెప్పబడి యున్నది.

"లుప్యతే త్వకార ఏకార ఓకార పూర్వః" (త్రైత్తి. ౧౧ అధ్యా. ౧సూ.)
"అర్థాకారలోపః" (త్రైత్తి. ౧౧ అధ్యా. ౨ సూ.)
వ్యాఖ్య:—"అథఇత్యధికారః ... ..."
"సర్వత్రాస్య స్వార్ధసమ మేకేషామ్" (త్రైత్తి. ౧౧ అధ్యా. ౧౮ సూ.)

వైదికాభరణవ్యాఖ్య:—యోయ మకార ఏకారౌకారప్రాయో నలు ప్యతే సఖలు స్వస్మాత్ పూర్వస్యవర్ణ స్యార్ధేన సదృశంరూప ముపగచ్ఛతి..."

పయిశ్రుతుల నుదాహరించు నపుడు "సుజాతే ఎశ్వసూనృతే" అను రీతి నుదాహరింపక 'సుజాతే ఎ అశ్వసూనృతే' అని యుదాహరించుట ప్రామాదిక పాఠమని యీక్రిందిరీతిని గైయటోద్యోతములలో వ్రాయం బడి యున్నది. "ననుసధ్యా శ్ఛందోగానాం సాత్య ముగ్రిరాణాయనీయా అధీ యతే 'సుజాతే ఎ అశ్వసూనృతే' 'అధ్వర్యోఒ అద్రిభిస్సుతమ్' 'శుక్రంతే ఎ అన్యత్' ఇతి" (మహాభాష్యము.)

"అంతః పాదస్థస్య అవ్యపరస్య అకారస్య అర్ధ మేకారమర్ధ మోకా రంచ విదధతి- 'సుజాతే ఎత్రే (శ్వే?) త్యకారలేఖస్తుప్రామాదికః-" (ఉద్ద్యోతము.)

(౨౧౧)—అనుస్వారము:—"అనుస్వార యమానాంచ నాసికా స్థాన ముచ్యతే" అనుచోప్పున ననుస్వారమునకును యమములకును నాసిక స్థానమని ప్రకృతకారిక చెప్పుచున్నది. యమములకును ననుస్వారమునకును నాసిక్య

మునకును (ఋగ్వేద ప్రసిద్ధమగు ‘హు’ అనునది) నాసిక స్థానమని శుక్లయజుః ప్రాతిశాఖ్యమునందును జెప్పఁబడి యున్నది. వర్గపంచమములకనఁగా ‘ఙ-ఞ-ణ-న-మ’లకు ముఖమునందలి తత్తద్వర్గోక్తావయవములును నాసికయు స్థానములగుటచేత నవి ద్విస్థానికములు. యమములు నైతము ద్విస్థానికములు కానోపునని తైత్తిరీయ ప్రాతిశాఖ్యమునఁ జెప్పఁబడెను. యమములకు నాసికామూలము కరణమనియు, ననుస్వారమునకు హనుమూలము కరణమనియు శుక్లయజుః ప్రాతిశాఖ్యమునఁ జెప్పఁబడి యున్నది. నాసిక్యమునకు (హు) నాసికయే స్థానమును గరణమును నని శుక్లయజుః ప్రాతిశాఖ్యమునఁ జెప్పఁబడెను. అనుస్వారోచ్చారణమునందును వర్గ పంచమోచ్చారణమునందును నాసికారంధ్రము విస్తరించుననియు యమముల యుచ్చారణములందు నాసాబిలము సంవృతమై యుండుననియుఁ దైత్తిరీయ ప్రాతిశాఖ్యమునఁ జెప్పఁబడెను. అయోగవాహములలోనిదగు ననుస్వారమునకుఁ బూర్వస్వరస్థానికత్వమును గలదను ‘అయోగవాహే’ త్యాది ప్రకృత కారిక యీవఱకె విమర్శింపఁబడినది. పై విషయములకుఁ బ్రమాణములు:—

“యమానుస్వార నాసిక్యానాం నాసికే” (శుక్ల. ౧ అధ్యా. ౭౪ సూ.)

ఉవ్వటభాష్యము:—“వర్గోత్తమాః ఙ ఞ ణ న మా అనునాసికా భవంతి. చకారాత్ స్వస్వస్థానా ద్యుచ్చరిత్యాగద్వారేణ నాసికాస్థానం ద్వితీయమేషామిత్యర్థః”

“ముఖనాసికాకరణోఽనునాసికః” (శుక్ల. ౧ అధ్యా. ౭౫ సూ.)

ఉవ్వటభాష్యము:—“ముఖసహితయా నాసికయా క్రియతే ఇతి ముఖనాసికాకరణః ముఖనాసికాకరణో వర్ణోఽనునాసిక సంజ్ఞో భవతి”

“నాసిక్యా నాసికాస్థానాః” (తైత్తి. ౨ అధ్యా. ౪౯ సూ.)

త్రిభాష్యరత్నవ్యాఖ్య:—“నాసిక్యాః యమాః ... ...”

“ముఖనాసిక్యావా” (తైత్తి. ౨ అధ్యా. ౫౦ సూ.)

వైదికాభరణవ్యాఖ్య:—“ముఖంచ నాసికాచ ముఖనాసికమ్. తత్ర భవాః ముఖనాసిక్యాః ... ... ముఖశబ్దే నాత్ర పంచాపి వర్గస్థానాని సంగృహీతాని ... ...”

“నాసికావివరణా దానునాసిక్యమ్” (తైత్తి. ౨ అధ్యా. ౫౨ సూ.)

వైదికా:—“అనునాసికాయేవర్ణా అనుస్వారోత్తమాదయః తేషామానునాసిక్యం నాసారంధ్రస్య విస్తరణాద్భవతి. నాసిక్యేషు (యమములందు) నాసికా సంవృతైవ భవతి ... ...”

(౨౧-౨)—అనుస్వారము స్వపూర్వస్వరము నాశ్రయించియే యుండును. వర్గాక్షరములు పరమగు నపుడయ్యది తత్తద్వర్గ పంచమవర్ణ రూపమునందుట సంస్కృత భాషలోఁ గలదు. ఆంధ్రభాషలో నట్టియెడల ననుస్వారమె నిల్చును. మఱియు నాంధ్రమున వర్గేతరాక్షర పరకమగు ననుస్వారముండనేరదు. సంస్కృతమునం దట్లు బిందువు వర్గపంచమాకారమందు నపుడు పరహల్లుతో సంయోగ మేర్పడునుగాన నట్టి యెడల నయ్యది పరస్వరము నాశ్రయించుననియు నంగీకరింప నగును. అవసానమున నుండు ననుస్వార విసర్గములుగాని వ్యంజనములుగాని స్వపూర్వ స్వరమున కంగములై యుండుననియు, స్వరద్వయ మధ్యగత వ్యంజనము పరస్వరమున కంగమనియు, స్వరద్వయ మధ్యగతములగు ననుస్వార విసర్గములు మాత్రము స్వపూర్వ స్వరమునకే యంగములగు ననియు, సంయోగములలోని వ్యంజనములలో మొదటిది పూర్వస్వరమునకుఁగాని పరస్వరమునకుఁగాని యంగమగు ననియు, సంయోగములందలి తక్కిన వ్యంజనములు పరస్వరమునకే యంగములగు ననియు, వర్ణములలో స్వరములకు మాత్రమె యక్షరసంజ్ఞ చెల్లుననియు, ఋగ్వేదప్రాతిశాఖ్యమున నీ క్రిందిరీతిని జెప్పఁబడెను.

"ఉభయేత్వక్షరాణి" (ఋగ్వేదప్రా. ౧ పట.)

పార్షదవ్యాఖ్య:—"యేఇమే ప్రాక్స్వరేభ్యః సంజ్ఞాః స్వరాః నిర్దిష్టాః ..."

"అనుస్వారో వ్యంజనం చాక్షరాంగమ్" (ఋగ్వే. ౧ పటల)

పార్షదః:—"అనుస్వారో వ్యంజనం చ అక్షరాంగం స్వరాంగమిత్యర్థః ... 'ప్ర' ఇత్యస్య పకారరేఫా అకారస్యాంగమ్. దక్రం యదిత్యత్ర కకారరేఫానుస్వారా అకారస్యాంగమ్.

"స్వరాంతరే వ్యంజనాన్యుత్తరస్య" (ఋగ్వే. ౧ పట.)

పార్షదః:—"... ...యత్త్రైకస్వరః తత్ర పూర్వాణి పరాణిచ వ్యంజనాని తస్యైవాంగం భవంతి. అనేకస్వరేషు యాని స్వరయోర్మధ్యగతాని తాని ... ఉత్తరస్యైవాంగం భవంతి - న పూర్వస్య."

"పూర్వస్య త్వనుస్వారవిసర్జనీయౌ" (ఋగ్వే. ౧ పట).

పార్షదః:—"స్వరాంతరే వర్తమానౌ (అనుస్వార విసర్జనీయౌ) పూర్వస్య స్వరస్యాంగం భవతః ... ."

"సంయోగాదిర్వా" (ఋగ్వే. ౧ పట.)

పార్షదః:—"సంయోగాదిభూతో వర్ణః స్వరాంతరే వర్తమానః పూర్వస్య వా స్వరస్యాంగం భవతి - పరస్య వా ..."

(౨౧౩)—అనునాసిక్య మూఁదఁబడినపుడు పూర్ణానుస్వార మనియుఁ దేలికగా నుండినపుడు ఖండానుస్వారమనియు ద్వివిధముగ ననుస్వారము పరిగణింపఁ బడుచున్నది. అనునాసిక్యము తేలికగా నుండుట యనఁగా నద్దానితో నున్న స్వరముయొక్క యుచ్చారణమున నాసాబిలము పూర్ణముగాఁ దెఱవఁబడక యీషద్వివృతమయి యుండుటయని గ్రహింపనగును. అట్టి యర్ధానుస్వారమునందలి ధ్వని సంస్కృతమునందును లేకపోలేదు. స్వరములు సానునాసికములనియు నిరనునాసికములనియు వైయాకరణులచేత ద్వివిధములుగాఁ బరిగణింపఁబడుచున్నవి. "తస్య నవవిధోఽపి (హ్రస్వ దీర్ఘ ప్లుతములు ప్రత్యేకముగా నుదాత్తానుదాత్త స్వరిత భేదములచే నగుచు నొక్కొక్కటియును తొమ్మిదేసి విధము లగుచున్నవి.) ప్రత్యేక మనునాసికత్వా ననునాసికత్వాభ్యాం ద్విధా" "ఇ ఉ ఋ ఏ షాం వర్ణానాం ప్రత్యేక మష్టాదశ భేదాః ... ..." (సిద్ధాంత కౌముది ౧ పుట)

అట్లయినను వర్ణోత్పత్తిని వర్ణించునపుడు శిక్షా ప్రాతిశాఖ్యములలోఁ జేయఁబడలేదు. అనుస్వార విసర్గ స్వరముల కెట్లు వేర్వేఱ పృథగ్గణనము లేదో యట్లే సానునాసికములగు స్వరములకుఁ గూడ వేర్వేఱ వర్ణ సమామ్నాయమునఁ బృథగ్గణనము లేదనుటయే సిద్ధమగుచున్నది. కావున ననుస్వార విసర్గస్వరములను వేర్వేఱ పృథగ్గణనము సేయని వారియొక్క యనుస్వారమును పృథగక్షరముగా బరిగణించియు నర్ధానునాసికములగు స్వరములను వేర్వేఱుగా గణించక యట్టి యర్ధానునాసిక మగు ఖండానుస్వారమును పృథగక్షరముగ నంగీకరించుట యుక్తమని తోఁచదు. కావుననే నన్నయభట్టారకాద్యాంధ్రలాక్షణికు లర్ధానుస్వారమును పృథగక్షరముగఁ బరిగణించియున్నారు.

(౨౧౪)—సంస్కృతభాషలో య వ ల ల కారములు సైతము పాక్షికముగ సానునాసిక్యము గలవు. వీనియందలి యానునాసిక్యము సైతము పూర్ణము కాదనియు దేలికగా యుండుననియు ననుభవమువలన విశదమగుచున్నది. కావున సానునాసికములగు య వ ల ల యుచ్చారణమునందు నాసాబిలము వర్గపంచమముల యుచ్చారణమునఁ దెఱవఁబడినట్లు (పూర్ణముగ) వివృతము కానేరదనియు వీని యమముల యుచ్చారణమునందువలె సంవృతమై లేదా యీషద్వివృతమై యుండుననియు గ్రహింపవలయును. యవలల సానునాసికోచ్చారణమనఁగా నట్టి యానునాసిక్యము వానియందుండుట యుపధాభూత మగుస్వరమును సానునాసికముగాఁ బలుకుటయే యని యెన్నఁదగును. ఈ విషయమును నే యువ్వటుఁడు శుక్లయజుః ప్రాతిశాఖ్య వ్యాఖ్యా సందర్భమున విశదీకరించి యున్నాఁడు.

"స్వరాణా మయం వైకల్పికో ధర్మః (సానునాసికత్వరూపః). అంతస్థానాం రేఫవర్జితానాంచ. వాచనికశ్చాయం ధర్మః. తద్యథా అనునాసిక ముపధా ప్రాగంతస్థాయాః ..." (శుక్ల. ౧ పట - ౭౫ సూత్రము. 'ముఖనాసికా కరణోనునాసికః' అను సూత్రపు వ్యాఖ్య. ౨౭పుట.)

"అనునాసిక ముపధా ప్రాగంతస్థాయాః" (శుక్ల 3 అధ్యా ౧౩౧ సూ.)

ఉవ్వటః - ప్రాస్వోదీర్ఘః "ప్లుతః సానునాసికో నిరనునాసిక ఉదాత్తో౽నుదాత్త స్స్వరిత ఇతి స్వరధర్మాః."

"అంతస్థా మంతస్థా స్వనునాసికాం పరసస్థానమ్" (శుక్ల. ४ అధ్యా. ౧౦ సూ.)

ఉవ్వటః—"అంతస్థామాపద్యతే మకారః. అంతస్థాసు పరాసు పరస్యాం తస్థాయాః సమానస్థానాం = యది నామానునాసికాం సమానామ్. యథా (౧) సమ్‌యామి = సఁయ్యామిదమ్. (౩) సవ్వసామి .. (४) తఁల్లోకమ్ పుణ్యమ్. రేఫేనున్వాహోవిహితః."

"అనునాసి కాననునాసికా భేదేన యవలా ద్విధా (సిద్ధాంతకౌముది-౬ పుట.)

"హేలస్తోః" శే షశ్చే తోర్ల్కాంనాస్యాత్. తల్లయః విద్వాఁల్లిఖతి. "వాపదాంతస్య" (౮-४-౫౯) ... ... సయ్యఁంతా, సఁయింతా, సవ్వఁత్సరః = సంవత్సరః. యల్లోకమ్ = యఁల్లోకమ్. అత్రాను స్వారస్యపక్షే అను నాసికాయవలాః (సిద్ధాంతకౌముది ౨౯-పుట.)

శ్లో. "యలోద్విధా౽౽నిరను। నాసికః స్సానునాసికః। ఇమోఽను నాసికస్తేన। తత్ స్థానే సాను నాసికః" (ముగ్ధబోధ వ్యాకరణము. హస్ సంధి ४౮ సూ.)

(౨౧౫)—పయి నుదాహరించిన యుత్పత్తిక్రమముగల వర్ణములలో వెనుక నుదాహరించిన స్థాన కరణ నిభ్రమానుప్రదాన సోష్మతా పరిమాణ భేదములచేత వర్ణవిభేదము కలుగుచుండును. కకార ఖకారము లేక స్థానికములును నేకకరణకములును శ్వాసములును నయినను వానిలో ఖకారమునందు సోష్మతారూప వాయు సంసర్గాతిశయ ముండుటచేత నట్టి ఖకారము కకారమునకన్న వేఱువర్ణముగఁ బరిగణింపఁ బడుచున్నది. అట్లే 'కగ' లును సమాన స్థాన కరణకములు నల్పప్రాణములును నయి యున్నను గకారమునందు నాదానుప్రదాన ముండుటచేత నయ్యది పృథగ్వర్ణముగఁ బరిగణింపఁ బడుచున్నది. అట్లే "గఘ" లు సమానస్థాన ప్రయత్నాను ప్రదాన

"శ్లో॥ ఆద్యాయాః పంచాశద్వర్ణాః ప్రకృతేస్తు తే దశోనాస్స్యుః"
శ్లో॥ "ద్విధాశ ఏచోనుస్వారో విసర్గ, ష్షోడశ స్వరాః।
స్పర్శా అంతస్థతోష్మాణ శ్చతు స్త్రింశద్ధలః స్మృతాః"

కములయి యున్నను ఘకారమునందు సోష్మతయనంగాఁ ప్రాణవాయు సంసర్గాతిశయ ముండుటచేత నయ్యది గకారమున కన్న భిన్నముగ నెన్నఁబడుచున్నది. 'అ, ఆ' అను రెండిటికిని స్థానకరణాను ప్రదానములు తుల్యములె యైనను మాత్రా పరిమాణ భేదముచేత నయ్యవివే ర్వేఱు వర్ణములుగఁ బరిగణింపఁ బడుచున్నవి. అట్లు తక్కినవిషయములలో భేదము లేకున్నను యకార మీషత్ స్పృష్టతా రూపభేదముచేత స్పృష్టమగు జకారముకన్న భిన్నవర్ణమగుచున్నది. శ వర్ణమునకు వివృతము ప్రయత్నమగుటచేత స్పృష్టమగు చకారముకన్న భిన్నవర్ణమగుచున్నది,ఇట్లె యెల్లయెడలను వర్ణవైశేష్యమున కుపపత్తు లూహింప నగును.

(౨౧౬)—వ్యాఖ్య:—అద్యాయా ఇత్యాది పయిఁ జెప్పిన వర్ణములు సంస్కృత ప్రాకృతభాషలలో నెన్నెసి గలవో యనువిషయమున ననేక మతభేదములు గలవు. నన్నయభట్టారకుఁ డీక్రిందిరీతిని సంస్కృతమునకు వర్ణసమామ్నాయ మేఁబది యనియు మహారాష్ట్రీ ప్రాకృత మునకు నలువది వర్ణము లనియు నాద్యాయా ఇత్యాదికారి కార్థముచేఁ జెప్పుచున్నాఁడు.

ఆద్యాయాః = సంస్కృత భాషకు, పంచాశద్వర్ణాః = ఏఁబదివర్ణములు, స్యుః = అగును. ప్రకృతేస్తు = ప్రాకృతములలోఁ బ్రధానమగు మహారాష్ట్రీ ప్రాకృతమునకన్ననో. దశోనాః = పదిచేతఁ దక్కువయగు, తే = ఆయేఁబది వర్ణములె, స్యుః = అగును.

"తత్రతు ప్రాకృతంనామ। మహారాష్ట్రోద్భవంవిదుః" తదుక్తం దండినా—"మహారాష్ట్రాశ్రయాం భాషాం। ప్రకృష్టాం ప్రాకృతం విదుః" (షడ్భాషాచంద్రిక. 3 పుట.) అను చొప్పునఁ బ్రాకృత భాషల షట్కములో మహారాష్ట్రి యనఁబడు ప్రాకృతమె ప్రకృష్టమైనదియుఁ బ్రధానమైనదియు నై యున్నది.

"వినావిశేషం సర్వేషాం। లక్ష్మ ప్రాకృత వన్మతమ్"
"శేషం ప్రాకృతివత్" (౩ అ-. ౨ పా. ౨౬ సూ.)

అను ప్రాకృత వైయాకరణసూక్తులు పై విషయమునకుఁ బ్రమాణము లగుచున్నవి.

(౨౧౭)—వ్యాఖ్య:- ద్విధాశ ఇత్యాది-"శాస్త్రమ పౌరుష" మిత్యాదికము చొప్పున నాంధ్రవిద్యార్థులు సంస్కృతమును దదంతర్భూతమే యగు

ప్రాకృతమును దెలిసియె యుండునని తలంచి నన్నయభట్టారకుఁడు విస్తర భీతి నిట సంస్కృత ప్రాకృత వర్ణములను వేర్వేఱుగఁ బేర్కొని యుండలేదు. అథర్వణుఁడు స్వతము సంస్కృత వర్ణసమామ్నాయము ననందర్భముగ వివరించియుండమిం జేసి వరరుచి వచనమనుచు నొక్కని యుదాహరించి "స్వధాక" ఇత్యాదికముగు స్వకారిక యుటమూలముగఁ గ్రహింపఁబడెను.

స్వధాకః = హ్రస్వదీర్ఘప్లుతయుతములైన, 'అక్' ప్రత్యాహార వర్ణములును, (అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ) ఏచః=ఏచ్ ప్రత్యాహార వర్ణములును, (ఏ ఐ ఓ ఔ) అనుస్వారః = అనుస్వారమును, విసర్గః=విసర్గమును, అనెడి, షోడశ=పదునాఱును. స్వరాః సంస్కృత వర్ణసమామ్నాయ గతములైన యచ్చులు. "స్పర్శాః = కకారాది మకారాంతములగు ('కాదయో మావసానాః స్పర్శాః,') యయిదు వర్గముల యాతుకములును [క ఖ గ ఘ ఙ=(కవర్గము); చ ఛ జ ఝ ఞ=(చవర్గము); ట ఠ డ ఢ ణ = (టవర్గము); త థ ద ధ న=(తవర్గము); ప ఫ బ భ మ = (పవర్గము)] అంతస్థోష్మాణః = అంతస్థములగు 'యరలవ' లును, ఱకారమును, ఊష్మములగు శషసహలును," అనెడి, చతుస్త్రింశత్ = ముప్పదినాలుగు వర్ణములును, 'హలః = సంస్కృత వర్ణసమామ్నాయ గతములగు హల్లులు; అని, స్మృతాః = చెప్పఁబడినవి.

అహోబలపతియు నీనిని వరరుచివచనముగనె యుదాహరించి యున్నాఁడు. (పా. వి. ౨౫౧.)

స్వధాకఏచో ... ... | షోడశ సంస్కృత శబ్దానామ్ ... | ఋషిప్రజ్ఞా ... ఇత్యాదవనుచు హేమచంద్ర వ్యాకరణ ప్రసంగోక్తి ర్జ్ఞానమ్ (హేమ. ౧౩౫ పుట).

(౨౧౮)—ఈయువర్ణములలోని 'ఱ' అనునది యాంధ్రకర్ణాట భాషా లిపిలోనిది. ప్రాచీనకాలమున నాంధ్రమునకును గర్ణాటమునకును లిపి యొక్కటియై యుండెను. నానాఁటికి స్వల్పములగు మార్పులంది యయ్యది రెండు లిపులుగ నేర్పడెను. నేఁటికిని నాంధ్రకర్ణాట భాషల లిపులయందంతగా భేదము లేదు. ఈ విషయము మున్ముందు విస్తరింపఁబడును. ఈ 'ఱ' అనులిపిచే గుఱుతింపఁబడు నక్షరమిపుడు తెలుఁగుభాషలో లేదు. ప్రాచీనకాలమున నుండెడిది. దానిమాటలో స్పష్టముగఁ బలుకఁ బడనపుడు కలిగెడి ధ్వని యీలిపిచే గుఱుతింపఁబడునని గ్రహింపవలయును. తమిళ భాషలోనియ్యది 'ழ' అనులిపిచే గుఱుతింపఁబడుచున్నది. ఈ ధ్వని యాంగ్ల భాషలోని 'Plea-sure' అనుశబ్దము నందలి 'ష' యనుదానిని జాలవఱకుఁ బోలియుండును. "In the Tamil country it has often the Sound of the's' in Pleasure (the Frenchj)"అని దీని విషయమున 'పోపు' దొరగారు వ్రాసియున్నారు.

నాగర లిపిలో నియ్యది 'ळ' అను నాకారముతో లిఖింపఁబడు చున్నది. దీనినాధునిక పండితులు ళకారముగనే పలుకుచున్నారు. ఇట్టియుల వాఁడుచే దీనిని లళల యభేదము నాశ్రయించిన వారు లకారముగ (ल) సైతము వ్రాయుట గలదు. (చూ. 'తస్మిల్లహాల ...' శుక్లయజుః ప్రాతిశాఖ్యము. ౧. అధ్యా. ౨౯ సూ.) (చూ. 'ల్ల కారతామేతి ... ... ఇలాసాళ్హా ...' ఋగ్వేద ప్రాతిశాఖ్యము, ౧ పటలము, ౩౮-౫౯ పుటలు.)

ఆంధ్ర భాషలో నీధ్వని యెప్పుడంతరించినది. ఆంధ్రము నందును నియ్యది ప్రాచీన శాసనములలో నగపడుచున్నదని కీర్తిశేషులగు కె. వి. లక్ష్మణరావుగారు వ్రాసియున్నారు (చూ. లక్ష్మణరాయ వ్యాసావళి). తమిళములో నీధ్వనిగల శబ్దము లాంధ్ర భాషలో నున్నపుడు ప్రకృతిములు నవి డకారముతోఁగాని ళకారముతోఁగాని వెలయుచుండును. పఴగన్నడమున నీధ్వని విపులముగ నున్నది. హళగన్నడమున నియ్యది ళకారముగ మారిపోయినది. (ప్రాచీన కర్ణాటకము 'పఴగన్నడము, హళగన్నడము' నని వాడఁబడును. నవీన కర్ణాటము హొసగన్నడమని వాడఁబడును.)

ఈధ్వని ద్రావిడాక్షర మనియు, సంస్కృతమున నీధ్వని లేదనియు నాధునికు లందఱును దలంచుచున్నారు. ఇయ్యది సంస్కృతమున సైతముండెడిదనియు, ద్రావిడభాషల సంపర్కమున నిది కాలక్రమమున ళకారముగ సంస్కృత పండితులచేత సైతము పలుకఁబడుచున్నదనియు నవజ్ఞకు విపులముగ వ్రాసియే యున్నాను. (౧౮౧—౧౯౪. విష.) ప్రాచీనులగు పర రుచి పన్నయ భట్టులకును నట్టి యభిప్రాయమే యున్నదని తెలంపనగు నను నుద్దేశముతో బయిలాటికిలో నప్పకవీయమున ళకారమున్నను నిందు ఱకారముగ మార్చి వ్రాసి నాఁడను.

(౨౧౯)—మాహేశ్వర సూత్రములలో నివర్ణము పేర్కొనఁబడ లేదు గాన నిది సంస్కృతాక్షరము కాదనుకొనరాదు. మాహేశ్వర సూత్రములలో ఱకారమేకాక ళకారమును బేర్కొనఁబడ లేదు. సర్వసమ్మతములగు మఱి కొన్ని సంస్కృతాక్షరములు సైతము మాహేశ్వర సూత్రములలోఁ బేర్కొనఁబడి యుండ లేదు. ప్రక్రియా సౌకర్యమునకై యు మాహేశ్వరసూత్రములలో వర్ణములు గుదిగ్రుచ్చఁబడినవేగాని యవి సంస్కృత వర్ణసమామ్నాయపారాయణమునకై చెప్పఁబడ లేదు. కాన వానిలోఁ జేరని వర్ణములు సంస్కృతమున లేవనుట సరికాదు. వాని క్రమము మాతృకాపాఠ క్రమమనియు భ్రమింపరాదు. దుస్స్పృష్టమను పేరితో నీఱకారము పాణినీయ శిక్షలోనే వర్ణసమామ్నాయమునఁ గణింపఁబడి యున్నది. ఆధునికుల యభి

ప్రాయము చెప్పిన నట్టి దుస్స్పృష్టము శికారమని (పాణినీయ శిక్షలో) యంగీకరింపఁ బడినను నదియు మాహేశ్వర సూత్రములలోఁ జేర్పఁబడ లేదుగదా. అట్లే పాణినీయ శిక్షలో వర్ణాంతరములుగఁ బరిగణింపఁబడిన యనుస్వారము విసర్గము మున్నగునవియును మాహేశ్వర సూత్రములలోఁ జేర్పఁబడి యుండలేదు. అనుస్వార మనునాసికముల చేతను విసర్గము రేఫశషసల చేతను నుక్తప్రాయములై యుండిమన్న నిదుఃస్పృష్టము సైతము (ఌ) ఢకారముచే (౧౮౮—౧౮౯ వి.) నుక్తప్రాయమే యన వచ్చునుగదా. అట్టి యెడల 'ఌకారము' సంస్కృతాక్షరము కాదనుట పొసఁగనేరదు గదా. ఇంతయేల! మాహేశ్వర సూత్రములలో హకారము రెండుసార్లు పఠింపఁ బడుటయే యీ సూత్రములు వర్ణసమామ్నాయ పారాయణమునకై సూత్రింపఁ బడలేదనుటకును, ప్రక్రియోపయోగార్థమై సూత్రింపఁ బడినవనుటకును బ్రబల నిదర్శనమై యున్నదిగదా.

(౨౨౦)—పయిరీతినే కర్ణాటకశబ్దానుశాసన కర్తయగు భట్టాకలంకుఁడు చర్చించి యున్నాఁడు.

"తర్హి కిమర్థం పాణిన్యాదిభిః అక్షర సమామ్నాయః పృథగారబ్ధ ఇతి చేత్ కార్యార్థ మితి బ్రూమః. తత్ర హి ప్రత్యాహారా ద్యనువాదేన కార్య విధానమ్. న తు త ఏవ వర్ణాః స ఏవ సన్నివేశః, తత్రాపఠితస్యాపి (ఌ) కారస్య తల్లక్ష్యేషు ప్రయోగ దర్శనాత్. అత ఏవ తత్ర హకారస్య ద్విరుపదేశః, అత ఏవ చ ఏతం జల్ః పఠితస్యాపి ఇవర్ణస్య ప్రత్యాఖ్యాన మపఠితానామ ప్యయోగవాహానామట్యుపదేశం చాచూచుదత్ ..." (కర్ణాటకశబ్దాను శాసనము. మంజరీ మకరంద వ్యాఖ్య. ౯ పుట.)

(౨౨౧)—మహేశ్వర సూత్రములచే లభించెడు సంజ్ఞలు ప్రకృత గ్రంథమునందును నుపయోగించునవే యగుట చేత వాని నిట నుదాహరించుచున్నాను.

"అ ఇ ఉ ణ్, ఋ ఌ క్, ఏ ఓ ఙ్, ఐ ఔ చ్; హ య వ ర ట్, ల ణ్, ఞ మ ఙ ణ న మ్, ఝ భ ఞ్, ఘ ఢ ధ ష్, జ బ గ డ ద శ్, ఖ ఫ ఛ ఠ థ చ ట త వ్, క ప య్, శ ష స ర్, హ ల్."

ఈపదునాల్గు సూత్రములును మాహేశ్వర సూత్రములని వ్యవహరింపఁ బడుచున్నవి. పాణినిమునికీశ్వరుఁడు ప్రసాదించుట చేత నట్టి పేరు వీనికిఁ గల్గెననియుఁ జెప్పుదురు. వీనిలోని తుదినుండెడి హల్లులు 'ఇద్వర్ణములు' అనఁ బడును. పూర్వపూర్వ వర్ణము నుత్తరోత్తరమగు నిద్వర్ణముతోఁ జేర్చునపు డొక్కొక్క ప్రత్యాహార మేర్పడును. అక్ ప్రత్యాహార మనఁగా 'అ ఇ ఉ

ఋ' వర్ణములని యర్థము. ఇట్లు ప్రత్యాహారములు ఘటించుట చేతనే 'అచ్' 'హల్' అను సంజ్ఞ లేర్పడినవని గ్రహింపవలెను.

(౨-౨-౨)—వెనుక నుదాహరించిన రీతిని భట్టాకలంకుఁడు చెప్పినట్లు మాహేశ్వర సూత్రములలోని వర్ణక్రమము సరియైనది కాదు. లోక ప్రసిద్ధికి సరిగనున్న 'ద్వధాక'' ఇత్యాది ప్రకృత కారికలోనిదే బహు సమ్మతమైన వర్ణక్రమమని గ్రహింపవలెను. ప్రాతి శాఖ్యములలో నెల్లఁ జాలవఱకీ క్రమమే యంగీకరింపఁబడి యున్నది. అందు శుక్లయజుః ప్రాతి శాఖ్యము నుండి యీక్రింద సూత్రము లుదాహరింపఁబడు చున్నవి.

"తత్ర స్వరాః ప్రథమమ్" (శుక్ల ౧ అధ్యా ౧ సూ.)

మాతృమోదాఖ్య మగు నువ్వటభాష్యము:—వ్యాఖ్యాయంత ఇతి శేషః తద్యథా:—"అఇతి, ఆఇతి, ఆ3ఇతి; ఇఇతి, ఈఇతి; ఈ3ఇతి. ఉఇతి, ఊఇతి, ఊ3ఇతి ; ఋఇతి, ౠఇతి, ౠ3ఇతి, ఌఇతి ; ౡఇతి, ౡ3ఇతి;" ('3'=ప్లుత చిహ్నము).

"అథ సంధ్యక్షరాణి" (౧ అధ్యా. ౨ సూ.) "ఇతిస్వరాః" (౧ అ. 3 సూ.)

మాతృ:—"వ్యాఖ్యాయంత ఇతి శేషః. ఏఇతి. ఏ3ఇతి; ఐఇతి, ఐ3ఇతి; ఓఇతి, ఓ3ఇతి ; ఔఇతి, ఔ3ఇతి."

"అథ వ్యంజనాని" (౧ అధ్యా. ౪ సూ.) "స్పర్శాః" (౧ అ. ౫ సూ.)

మాతృ:—"వ్యాఖ్యాయంత ఇతి సూత్ర శేషః: తద్యథా:—కితి, ఖితి, గితి, ఘితి, ఙితి, కవర్గః; చితి. ఛితి, జితి, ఝితి, ఞితి, చవర్గః; టితి, ఠితి, డితి, ఢితి, ణితి, టవర్గః; తితి, థితి, దితి, ధితి, నితి, తవర్గః; పితి, ఫితి, బితి, భితి, మితి పవర్గః.'

'అథాంతస్థాః'' (౧ అ. ౬ సూ.)

మాతృ:—"వ్యాఖ్యాయంత ఇతి శేషః: యితి, రితి, లితి, వితి."

"అథోష్మాణః" (౧ అ. ౭ సూ.)

మాతృ:—"వ్యాఖ్యాయంత ఇతి శేషః, శితి, షితి, సితి, హితి;"

"అథాఽయోగవాహాః" (౧ అ. ౮ సూ.)

మాతృ:—"వ్యాఖ్యాయంత ఇతి శేషః: అకారాదినా వర్ణ సమామ్నాయేన సహితాస్సంతః ఏతే నవాం త్యాత్మలాభం ప్రాప్నువంత్యే యోగవాహాః. (అ = అకారాదులతోడి, యోగ = కూడికచేత, వాహాః = ఆత్మస్థితి నందు చున్నవి. గాన నవి 'అయోగవాహము' లైనవి.)

"కఇతి జిహ్వామూలీయః"(౯ సూ.); "ఃప ఇత్యుపధ్మానీయః" (౧౦); "అంఇత్యనుస్వారః" (౧౧ సూ.); "అఃఇతి విసర్జనీయః" (౧౨సూ.); హుఇతి నాసిక్యః" (౧౩ సూ.)

మాతృః—"౼యాం ఋక్శాఖాయాం ప్రసిద్ధః."

" , ఖు, గు, ఘు ఇతియమాః" (౧౪ సూ.)

"ఏతేపంచషష్టిర్వర్ణా బ్రహ్మరాశి రాత్మవాచః" (శుక్ల.) "త్రయో వింశతి రుచ్యంతే। స్వరాశ్శబ్దార్థ చింతకైః। ద్వాచత్వారింశ ద్వ్యంజనా। న్యేతావానిహ సంగ్రహః (శుక్ల. ౮ అధ్యా. ౨౮ సూ.)

ఈ శుక్లయజుః ప్రాతిశాఖ్యమున దుఃస్పృష్టములు వేఱుగఁ బరిగణింపఁ బడకున్నను గాత్యాయనముని వానిని వెనుక వ్రాసినరీతిని (౨-౧౯ వి) పై ఫలచేతనే తాత్పర్యములుగ సంగ్రహించెనని గ్రహింపవలసి యున్నది. అతఁడుక్తై "త్రయోవింశతి" రిత్యాది సూత్రమున నుద్దేశించిన యఱువదియేడు వర్ణములలోను కొన్ని మాధ్యందిన శాఖలో లేవని చెప్పుటలో దుఃస్పృష్ట వర్ణములను ప్రతి మాక్రింపఁ దిని చేర్చాని యున్నాఁడు. కాఁగాఁ బై సందర్భమున దుఃస్పృష్టములు వేఱుగఁ జెప్పఁ బడకున్నను నవి యీ పంచషష్టి వర్ణములలో నంతర్భావములని తద్గ్రంథ కర్తృ హృదయము నెఱుఁగఁదగును.

"తిప్పిల్లక్ప్లులు (...) జిహ్వామూలీ యోపధ్మానీయ, నాసిక్య న ... తి మాధ్యందినానామ్." (శుక్లయ ౮ అ. ౨౫ సూ.) ఈ సందర్భమును బట్టి యీ 'ల, ళ్హ' అనెడి దుస్పృష్టములను సైతము పరిగణించి మొదల నల్వది యేడు వర్ణము లగుచున్నవని గ్రహింపనగును.

ఇందు చేర్పఁబడిన వర్ణసమామ్నాయమున దోష్మ్యప్లుతము లును రెండు జిహ్వామూలీ యోపధ్మానీయములును "హు" కారమును, నాలుగు యమములును నను పదునాఱు వర్ణములు "ద్విధాక" ఇత్యాది ప్రకృతి సూత్రమున లేనివి చెప్పఁబడినవి. కావ్యవాఙ్మయమున వీనికి వాడుక లేనందున నివి ప్రకృతి సూత్రమున నుపేక్షింపఁబడినవి.

(౨-౨౩)— అనుస్వార విసర్గములు ప్రకృత సూత్రమున (ద్విధాక ...) స్వరములలోఁ జెప్పఁబడి యుండఁగా పయిప్రాతిశాఖ్యమున హల్లులలోఁ జేర్పఁబడినవి. అనుస్వారమునందు స్వరవ్యంజన ధర్మములు రెండును నుండుటచేత నయ్యది యుభయము ననుభయము ననఁదగును. విసర్గమును దాని పరిణామములై యగు జిహ్వామూలీ యోపధ్మానీయములును శ్రుతి

శాఖ్యములం దెల్ల వ్యంజనములుగనె పరిగణింపఁబడియున్నవి. అనుస్వారము నందున లెనే విసర్గజిహ్వామూలీయోపధ్మానీయములందును స్వరధర్మము సైతము గలదని పాణినీయులు చెప్పుచున్నారు. మహాభాష్యమున ననుస్వార విసర్గముల కట్ ప్రత్యాహారమం దుపసంఖ్యానము చేయఁబడెను.

"అనుస్వార విసర్గ జిహ్వామూలీయోపధ్మానీయానా మకారోపరి శర్షుచ పాఠ స్యోప సంఖ్యానమ్" (సిద్ధాంత కౌముది.)

ముగ్ధబోధవ్యాకరణ వ్యాఖ్యాతయు నిట్లే యభిప్రాయపడి యున్నాఁడు. "నువీష్మాన్వేణసంయుక్తా! పరాన్యాతు పరగామినో! చత్వారో౽యోగవాహాస్స్యు! ర్గత్వాకర్ణ్యాద్బోమతా!! అచః స్వయం విరాజన్తే! హాసస్తు పరమాశ్రితాః" (ముగ్ధబోధవ్యాఖ్య. దుర్గాదాస విరచితము. ౨౦ సూత్రవ్యాఖ్య) ("ను = అను స్వారము ; వి = విసర్గము ; మూ = జిహ్వామూలీయము ; నీ = ఉపధ్మానీయము ; అచః = స్వరములు ; హాసః = హల్లులు;" అనునివి ముగ్ధబోధవ్యాకరణ సంజ్ఞలు.)

ఈరీతిని మతభేదములుండుటచేతనే యనుస్వార విసర్గములు మాతృకాపాఠమున నజ్ఝల్లుల నడుమఁ బఠింపఁబడుచున్నవి.

(౨ ౨౮)—ఋకారాదులు బొడ మాత్రస్వరూపమగు 'అ' కారాంశము వినఁబడుచున్నదని కొందఱును నయ్యది వర్ణక్రమమునఁ 'అ' వర్ణము నకుఁ దర్వాతి ఋగ్వేద ప్రాతి శాఖ్యమునఁ బఠింపఁబడినది.

"అకారర్కారా వి ఉ ఏ ఓ ఐ ఔ" (ఋగ్వేద ప్రా. ౧ పట-౧ సూ.)

ఇందు 'ఏచ్' ప్రత్యాహార వర్ణముల వరుసలో సైతము మార్పు గలదు. ప్రశ్లిష్టావయములగు (వి ౨ ౨) సంక్రములు చెప్పఁబడిన తర్వాత విశ్లిష్టావయవములగు వక్రతిమము లింకఁ జెప్పఁబడినవి. ఌకారమింపఁగ పడదు. 'కౢప్' ధాతువునందలి ఋకారము రేఫసంపృక్తమగుటకు మాఱుగ లకారసంపృక్త మయ్యెనేని ఌకారమేర్పడునుగాని ఌకారమును వేఱుగఁ బఠింపనక్కఱ లేదని శౌనకుఁడు తలంచి నట్లిందలి సందర్భాంతరమున విశదమగు చున్నది.

"తస్యైవ లకారభావే ధాతౌ స్వరః కల్పయతౌ ఌకారః" (ఋగ్వేద ప్రాతిశా. ౧౩ పట. ౩౫ సూ.)

పార్షదవ్యాఖ్య:—తస్య ఋకారస్య స్థానే రేఫస్య లకారభావే యదాయదా స రేఫః లకారం మాపద్యతే తదా ఌకారో భవతి - స్వరసంజ్ఞి కశ్చ భవతి."

పయిరీతినే హల్లుల పాఠముయొక్క క్రమములో సైత మలంతి వ్యత్యాసము లిందుఁ గలవు. విస్తరభీతి నుదాహరింపలేదు.

(౨౨౫)— పాణినీయ శిక్షయం దఱువదిమూఁడు వర్ణములుగాని యఱువదినాల్గు వర్ణములుగాని సంస్కృత వర్ణసమామ్నాయమని యీక్రింది రీతిని జెప్పఁబడెను.

శ్లో॥ " త్రిషష్టి శ్చతుష్షష్టిర్వా। వర్ణాశ్శంభుమతే మతాః। ప్రాకృతే (వైదిక భాషయందు) సంస్కృతే చాపి। స్వయం ప్రోక్తా స్స్వయంభువా॥ స్వరావింశతి రేకశ్చ। స్పర్శానాం పంచవింశతిః। యాదయశ్చ (అంతస్థోష్మములు) స్మృతా హ్యష్టౌ। చత్వారశ్చ యమాస్స్మృతాః। అనుస్వారో విసర్గశ్చ। ఃకఃపౌ చాపి పరాశ్రితౌ। దుఃస్పృష్టశ్చేతి విజ్ఞేయః। ఌకారః ప్లుతఏవచ. "

ఇందు 'స్వరావింశతి రేకశ్చ' అని మొదట స్వరములను వేఱుగఁ జెప్పి తుదనఁగా హల్లులను సయితము చెప్పిన పిమ్మట 'ఌకారః ప్లుత ఏవచ' అని చెప్పుటచేత ఌకార ప్లుతమును గణించుట స్వరసము కాదనియు, నద్దానిని గణించిన పక్షాంతరమందె యఱువదినాల్గగునని పయి శ్లోకములోఁ జెప్పఁబడెననియు, విశదమగు చున్నది. ఌకారమునకుఁ బాణిని దీర్ఘమునే యంగీకరింపలేదు గాన దానిప్లుతమును స్వరసముగా గ్రహింపకుండుటయు న్యాయ్యమే యనఁదగును. కావుననే వాచస్పత్య కోశకర్త ఌవర్ణమునకుఁ బ్లుతము కలదనుట సరికాదని యీక్రిందరీతిని వ్రాసెను.

" ఌకారః - స్వరవర్ణభేదః - సచదంతమూలీయః ... ... అస్యప్లుతత్వోక్తిశ్చింత్యా." (వాచస్పత్యము ౧౪౬౦ పుట.)

దుఃస్పృష్ట (ఈషత్ స్పృష్ట)డకారము దుఃస్పృష్ట(ఈషత్ స్పృష్ట)ఢకారము ననెడి రెండువర్ణములు శుక్లయజుః ప్రాతిశాఖ్యమునందును, ఋగ్వేదప్రాతిశాఖ్యమునందును జెప్పఁబడినను వానిలోని దుఃస్పృష్టఢకారమునకుఁ దచ్ఛాఖలోఁ బ్రయోగాభావమునఁ గావలయుఁ దైత్తిరీయప్రాతిశాఖ్యమున ముందుదాహరింపఁ బోవురీతిని నది పరిగణింపఁబడలేదు. ఒక్కదుఃస్పృష్ట డకారము మాత్రమె పరిగణింపఁబడెను. అట్లే పాణినీయ శిక్షయందును నొక్క దుఃస్పృష్టము మాత్రమె పేర్కొనఁబడెను. కాఁగాఁ బయిశుక్లయజుః ప్రాతిశాఖ్యమున నుద్దేశింపఁబడిన వర్ణము లఱువదేడిటిలోను ౡకారదీర్ఘమును దుఃస్పృష్టఢకారమును నాసిక్యమనఁ బడెడి 'హ్ఁ' కారమును నను మూఁడువర్ణము లిందుఁ బేర్కొనఁబడలేదనియు నక్కారణమున నిం దఱువదినాల్గు వర్ణముల సంఖ్య యేర్పడెననియు గ్రహింపవలెను.

(౨.౨౬)—పాణినీయ శిక్షావచనములోని యీ దుఃస్పృష్టశబ్దము చేతఁ బయిగీతి నీషత్ స్పృష్ట డకారమును గ్రహింపరాదనియు, 'హ్రస్వ ఌ కారః' మున్నగుచోటులందు 'ఌ తి సవర్ణే ఌ వా' అను వార్తికముచే విధింపఁ బడిన మాత్రిక లకారద్వయగర్భ ఌకారమును గ్రహింపవలెననియు వాచస్పత్యకోశములోని యీ క్రింద ప్రసంగమువలన విశదమగుచున్నది.

"దుఃస్పృష్టశ్చేతి విజ్ఞేయః ఌకారః ప్లుత ఏవ చేతి శిక్షోక్తేః ... ... ఌకారస్య లకారద్వయయుక్తత్వేన ఈషత్ స్పృష్టతయా దుఃస్పృష్టత్వేన ..."
(వాచస్పత్యము ౧౫౬౭ పుట. స్వర వర్ణ విభాగాది సందర్భము.)

ఈ విషయము ౡకార దీర్ఘవర్ణ విమర్శసందర్భమున (౨౩౭వి.) విపులముగా విమర్శింపఁబడును గాన నిట ముఖ్యములగు యుక్తులుమాత్రమె చూపఁబడుచున్నవి.

లకారద్వయగర్భిత ఌకారమును దుఃస్పృష్టముగా నట్లుగా నీషత్ స్పృష్టముగాఁ బలుకుట యనుభవవిరుద్ధము. మఱియు వైదిక సంస్కృతమునఁ బ్రసిద్ధమైయున్న "అగ్నిమీళే దేవహేళనమ్" ఏకవింశమ్, ఇళా" మున్నగు చోటులలోని యీషత్ స్పృష్టమగు డకారప్రకృతిక ళకారమును వర్ణసమామ్నాయమునఁ బరిగణింపలేదనుటయు, వైదికభాషలో నెచ్చటను బ్రయోగములేని లకారద్వయ గర్భమాత్రిక ఌకారము పరిగణింపఁబడెననుటయు సరికాదుగదా. మఱియుఁ బ్రాతిశాఖ్యములలో నెల్ల డకారప్రకృతిక ళకారమె సంస్కృతవర్ణ సమామ్నాయములో దుఃస్పృష్టముగఁ బరిగణింపఁబడుచుండుటచేతఁ దద్విరుద్ధమగు నీ సమన్వయము సంప్రదాయ సిద్ధమును గానేరదుగదా.

(౨.౨౭)—తైత్తిరీయ ప్రాతిశాఖ్యమునం దేఁబదితొమ్మిది వర్ణములు సంస్కృత వర్ణసమామ్నాయమని చెప్పఁబడెను. పైని వ్రాసిన పాణినీయ శిక్షలోఁ జెప్పఁబడిన యఱువదినాల్గువర్ణములలోను 'ఋ, ఌ, ఏ, ఐ, ఓ, ఔ' అను వానిప్లుతము లాఱును నుపేక్షింపఁబడిన వని "షోడశాదితః స్వరాః" (తై. ౧౪-౫సూ.) అను సూత్రమువలన వ్యక్తమగుచున్నది. ఈ విధమున నేఁబదియెనిమిదియే కావలసియున్నను నీశాఖలో యమములైదని యంగీకరింపఁబడుటచేత నేఁబదితొమ్మిదివర్ణము లేర్పడుచున్నవి. ఈ విషయమె వైదికాభరణవ్యాఖ్యలో నీ క్రిందిరీతిని విశదీకరింపఁబడెను.

"అథవర్ణసమామ్నాయః" (తై. ౧ అ. ౧ సూ.)

వైదికా ... ...

" శ్లో॥ హ్రస్వదీర్ఘప్లుతావర్ణే । వర్ణోవర్ణా ఋౠఌశ్చ ।
ఏ ఐ ఓ ఔ ఇతిజ్ఞేయాః । షోడశైవోదితాః స్వరాః ॥
కఖౌ గఘఙా చఛజా । ఝఞౌటఠడఢాణతౌ ।
థదౌధనౌపఫబభ । మాః స్పర్శాః పంచవింశతిః ॥
యరౌలవౌ చతస్రోఽంతః । స్థాశ్చ శకశషస సహాః
షడూష్మాణోఽవిసర్గాను । స్వారౌళో నాస్యపంచకమ్ ॥
ఇత్యేకోనాః షష్టివర్ణా । అస్మత్ స్వాధ్యాయవృత్తిషు ॥"

(౨౨౮)—పాణినీయ మతానుసారముగనే ఌవర్ణదీర్ఘము నంగీకరింపని పై వ్యాఖ్యయందలి స్పైకారికలలో దుఃస్పృష్టమని సందర్భముగఁ జెప్పక 'ళో' (ళ) అని స్పష్టముగాఁ జెప్పఁబడుటచేత నిచట డకారప్రకృతికమగు ళ వర్ణమె పరిగణింపఁబడె ననుటలో విప్రతిపత్తియే లేదు. ఇంతయేల! ఆ వ్యాఖ్యాతయే "ఋక్తస్వరాత్పరో ళోడమ్ (౧౩ అ. ౧౬ సూ) ఇతి ళకారః" అని వివరించియున్నాఁడు. ఋక్తస్వరాదిత్యాది సూత్రమును నీ క్రింది రీతిని వ్యాఖ్య చేసియున్నాఁడు.

"ఋక్తస్వరాత్పరో ళోడమ్" (తైత్తి. ౧౩ అ. ౧౬ సూ.)

త్రిభాష్యరత్నవ్యాఖ్య:—"ఋక్తస్వరాత్ = ఋకారాత్పరో, ళకారః దుఃస్పృష్టసంజ్ఞో డకారమాపద్యతే పౌష్కరసాదేర్మతే యథా 'మృడా తీదృశే. ఋక్తస్వరాదలకమ్ - నబంస్లపమ్. ఇతి శాఖాంతరే ..."

వైదికాభరణవ్యాఖ్య—"ఋక్తస్వరో నామ ఋకారః. ఌకారశ్చ రేఫలకారసంపృక్తత్వాత్. తస్మాత్పరో ళకారః డకారమాప్నోతి, పౌష్కరసాదేర్మతాత్ ..."

ఋ ఌ వర్ణములకుఁ బరమగు ళకారము డకారమగునని పయి సూత్రమున కర్థము (స్వరమధ్యగతమయ్యు ళకారము నిలువదని భావము.)

(౨౨౯)—వర్ణసమామ్నాయమునఁ గొందఱు స్వరముల కన్నిటికిని హ్రస్వదీర్ఘప్లుతముల నంగీకరించి పరిగణించుటయుఁ గొందఱు పయిని వ్రాసిన రీతిని గొన్నిటి ప్లుతములను మాత్రమె పరిగణించుటయు నింకను గొందఱు ప్లుతములనే పరిగణింపకుండుటయుఁ గలదు. "... ... ...తదుచ్యతే వాసిష్ఠ సంహితాయామ్" "ఌవర్ణదీర్ఘం పరిహాప్య స్వరాః షడ్వింశతిః ప్రోక్తాః" ఇత్యాదినా అష్టవర్ణానుక్త్వా అష్ట పంచాశత్పక్షార్థం పునరపి ఋవర్ణప్లుతం ఌవర్ణప్లుతం సంధ్యక్షర హ్రస్వ ప్లుతాంశ్చేతి దశస్వరాన్ పరిహాప్య షోడశ స్వరపక్ష ఉక్తః ... ..." (తైత్తి. వైదికాభరణ వ్యాఖ్య. ౧ అధ్యా. ౧. సూత్రపు వ్యాఖ్య.)

"తస్మింల్లుప్తా ల జిహ్వామూలీ యోపధ్మానీయ నాసిక్యా స సంతి మాధ్యం దినానామ్. (శుక్లయ. ౮ అ. ౨౫ సూ.)

"ఌకారో దీర్ఘః ప్లుతాశ్చోక్త వర్జమ్" (శుక్లయ. ౮ అ. ౩౪ సూ.)

(౨౩౦).—'సంస్కృత వర్ణసమామ్నాయ కథన విషయమునఁ బలురీతిని వివిధములగు మతములు గలవు. అందు "అద్యాహురాః పంచాశద్వర్ణాః" అను ప్రకృతకారికలో నన్నయభట్టుద్దేశించిన యేఁబదివర్ణములును నెవ్వి యని పరిశీలింపవలసి యున్నది,

"అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ఏ ఐ ఓ ఔ" అను స్వరములు పదుమూఁడును అనుస్వార విసర్గములు రెండును స్పర్శము లిరువదియైదును నంతస్థోష్మము లెనిమిదియును లౌకిక సంస్కృతమునం దెల్లయెడలను సుప్రసిద్ధముగ నగపడుచుండుటం జేసి యీ నలువదెనిమిదింటిని నుద్దేశించె ననుటలో విప్రతిపత్తి యుండనేరదు. కాఁగాఁ దక్కిన రెండును నేవియో యని యాలోచింపవలసియున్నది.

పయిని విశదీకరించిన యమములు నాల్గని కొందఱును నైదని కొందఱును నిట్లు చెప్పియుండుటం జేసియు నయ్యవి వైదిక సంస్కృతి మాత్రప్రసిద్ధలగుటం జేసియు వానిని విడిచెననుటలో సందేహము లేదు. అట్లు తైత్తిరీయ ప్రాతిశాఖ్యములో నంగీకరింపఁబడినట్లు 'అ, ఇ, ఉ' అనువాని ప్లుతములు మూఁడిటిని మాత్రము గ్రహించినను బంచాశత్సంఖ్య కుదురుపడదు. కాన నన్నయభట్టు ప్లుతములనె యపేక్షించె ననుటకును సందియము లేదు.

(౨౩౧)—ప్లుతము "వాక్యస్య టేః ప్లుత ఉదాత్తః" "దూరాద్ధూతేచ" ఇత్యాద సూత్రములచే నుదాత్త స్వర సిద్ధ్యాదికమునకయి విధింపఁబడినదే గాని దానికి వాడుక లేదనియు నయ్యది శాస్త్రవిధాన సిద్ధమనియు నీ క్రిందిరీతి మహాభాష్యపతి చెప్పియున్నాఁడు.

"హ్రస్వస్యైవ దీర్ఘస్యాపి సిద్ధత్వేన (లోకవ్యవహార సిద్ధత్వేన—సిద్ధిశ్లోకాద్రుత్యా) ద్వయోః పర్థక్యేన పరిగణనా. ప్లుతస్యతు విధివిషయత్వా న్న పరిగణనేతి హి సంప్రదాయః" (అహో . ౧౨౬ పుట.)

దూరాహ్వాన గాన రోదనాదు లందలి ప్లుతస్వరమునందుఁ ద్రిమాత్రా కాలము కన్న నధికమగు కాల దైర్ఘ్యము వెలయుచుండుట యనుభవ సిద్ధమై యున్నను ననవస్థా ప్రసంగముచేఁ గావలయును బ్రాచీనులు త్రిమాత్రా కాల పరిమితిని మాత్ర మంగీకరించియున్నారు. లౌకిక సంస్కృతి సంబోధనములందు 'రామ, శంభో, హరే' అని యిట్లు హ్రస్వదీర్ఘ స్వర

ములు మాత్రమే ప్రయుక్తము లగుచుండుటచేతఁ బ్లుతస్థితి సంగీకరింపవల సిన యావశ్యకత యగపడదు.

"ఉ॥ ఏ జనకాత్మజన్ దశరథేశ్వరు కోడల రాముభార్యఁ జూం।
ఓ జనులార యక్షులార సురలార . . . . ." (భాస్కర రా).

ఇట్టి దూరాహ్వానాదులందలి స్వరములు లఘువులుగా నవఁగా హ్రస్వ ములుగా సైతము ప్రయుక్తములై యుండుట విపులముగ నగపడుచున్నది. ఇంకఁ బాత్రికి ప్లుతి స్థితికి మూలము మృగ్యమై యున్నది.

మఱియు "హ్రస్వం లఘు" "సంయోగే గురు" "దీర్ఘంచ" అనెడి పాణిని సూత్రములలోఁ బ్లుతము గురువని వేఱుగఁ జెప్పఁబడమిం జేసి యది లఘువే యనియుఁ బాలు పద్యములోని ప్రయోగములవంటి స్థలములలో 'జనులార' మున్నగువాటియందలి తుద 'అ' కారము లఘువగు ప్లుతమే యగుననియుఁ గొందఱు తలంచుచున్నారు. ద్విమాత్రాక స్వరమే గురు వగునపుడు త్రిమాత్రాకము గురువగు ననుట కైముత్యన్యాయ సిద్ధమె గదా. ఈ విషయమె యీ క్రింది యువ్వటకృత ఋగ్వేద ప్రాతిశాఖ్య వాఖ్యలో విశదీకరింపఁబడియున్నది.

"గురూణి దీర్ఘాణి" (ఋగ్వే. ౧ పటలము.)

పార్షదవ్యాఖ్య:—"యాని దీర్ఘాక్షరాణి తాని గురుసంజ్ఞ కాని వేదితవ్యాని, ప్లుతస్యాప్యత్ర గ్రహణం ద్రష్టవ్యమ్, యో హి ద్విమాత్రం గురుం కల్పయతి కల్పయత్యేవా సౌ త్రిమాత్రమపీతి"

ఇంతయేల ! సంస్కృతాంధ్ర కవులెల్లరును జతుర్మాత్రా గణములతో నడచు నార్యా కందాదులలో దూరాహ్వానాది సంబోధనములందలి స్వరము లను హ్రస్వములుగను దీర్ఘములుగను మాత్రమె తలంచుచు హ్రస్వము ల నేకమాత్రాకములుగాను దీర్ఘములను ద్విమాత్రాకములను గాను బ్రయోగించుచు వచ్చిరే గాని యెచ్చటను దూరాహ్వాన సంబోధనాదుల లోని స్వరమును త్రిమాత్రాకమునుగా లెక్కించి ప్రయోగించి యుండలేదు. వైయాకరణులు ప్లుత మన్నది వైభాషికమె యని చెప్పియున్నను నట్టి పాత్రిక స్థితినైన నరూపము ప్రబల ప్రయోగ మొక్కటైన లౌకిక వాఙ్మయమున లేమిం జేసి నన్నయభట్టారకుఁ డద్దాని నుపేక్షించె ననియె నిశ్చయింపనగును.

(౨౩౨)—అప్పకవ్యాదులు సరిగా నాలోచింపక ప్లుత యతిని జెప్పు సందర్భములో యథా ప్రసిద్ధగాఁ బ్లుతము త్రిమాత్రాకమనుచుఁ జెప్పిరే గాని లౌకిక వాఙ్మయమునఁ ద్రిమాత్రాక ప్లుత స్వరాంగీకారము నకుఁ గల యావశ్యకత యేమో పరిశీలింపరైరి.

క॥ పలుకుల తలఁ గల ప్రాలకుఁ । వలనగుచోఁ బ్లుతము నిలిపి వానికి రెంటన్ ।
వళులుగఁ జెప్పిన కావ్యం । బుల నది కాకుస్వరంబు ప్లుతసంధియు నగున్॥
(అప్పక. 3 ఆ. ౨౮౧ ప.)

ఆ॥ వె॥ ఏకమాత్ర హ్రస్వ మిసుమడించిన దీర్ఘ మయ్యె మూఁడుమాత్ర [లైనఁ బ్లుతము ।
గీతిశోక తర్క గీతి దూరాహ్వాన । సంశయార్థములను జరుగు బ్లుతము ॥
(అప్పక. 3 ఆ. ౨౮౨ ప.)

దూరాహ్వానప్లుతము:—

తే॥ ఆది తే యార్పితాం ఘ్రి పద్మా యనంగ । ద్వారకాపుర మధ్య సద్మా [యనంగ ।
దనుజకులవైరి వీరులారా యనంగ । రసికచిత్తాబ్జవాసులారా యనంగ॥

పై సంబోధనముల తుదిస్వరములు దీర్ఘ మాత్రములె యన్నను క్షతిలేదు గదా. (అప్ప - 3 ఆ. ౨౫౦ ప)

(౨౩౩)— అథర్వణాచార్యుఁడు సంబోధనమున దీర్ఘమునే స్వరసముగా విధించి దూరాహ్వానాదులలోఁ బ్లుతమును గొంటను చెప్పదురని యీ క్రిందిరీతిని జెప్పియున్నాఁడు.

" సంబోధనే వా దీర్ఘః స్యాత్ । ప్రయోగిస్య తథాగతేః "
భవే దత్రాదితా మేవ! దీర్ఘత్వం ప్రకృతే శ్చ్యుచే ॥ ౧౦॥
సంబోధనే ప్లుతం ప్రాహుః! కేచి ద్దూరాది కేభితః ॥ ౧౧॥
(అథర్వణ కారికావళి - అజంతపరిచ్ఛేదము).

ఇట్లు ప్లుతస్థితి నన్నయభట్టారకునకు గాని యథర్వణునకును నస్వరసమె యైయున్నది. నన్నయ భట్టారకుఁడు చింతామణిలోఁ సంబోధన దీర్ఘమును విధించియే యుండలేదు. అతఁడు విధించినట్లు చేసిన యహోబల పతివ్యాఖ్య (అహో. ౨౦౬ పుట) మూలాభిప్రేతము కాదని తత్సూత్రవ్యాఖ్యా నావసరమున విశదపఱుపఁ బడును. పరిశీలింపఁగా సంబోధనమునఁ బ్లుతము దీర్ఘస్వరరూపముగ (ద్విమాత్రాక) సంశయతర్కాది స్వరములవలెనే నిల్చుచుండును గాన నట్టి దీర్ఘస్వరములను విధింపనక్కఱ లేదని నన్నయభట్టు తలంచియే దీర్ఘ విధానము చేసియుండ లేదనితోఁచు చున్నది. ఆపక్షమునసనే యిట్టిస్వరముల కుభయ యతులు సమూలములగును,

అట్లు దీర్ఘరూప ప్లుతిస్వరము యథావ్యవహారముగ నచ్చు ననుతలంపుగల వాఁడగుట చేతనే " ముజతౌతున ప్లుత స్వ్యాత్సంబుద్ధా వితిత్యాం విదుః కేచిత్ " అని యిల్లుకారాంత సంబోధనములందు " శంభ, శంభా " మున్నగు రూపములను వారించుచు " శంభూ " అను రూపము నంగీకరించి యుండెను. త్రిమాత్రాకప్లుత విధానము పై " ముజతౌత్వి " త్యాది చింతామణి సూత్రము చేయు చున్నదను వ్యాఖ్యానములాభిప్రేతముకాదు. అకారాంతాదులకుఁ బ్లుత విధానము నేగాక దీర్ఘ విధానమునైనఁ జేయని చింతామణి సూత్ర 'ఉ' కారాంతములకు మాత్రము ప్లుతవిధానమును జేసియుండునా ? ఇంక 'అ త్తనడు జ్జులు' రావనియు దీర్ఘరూపప్లుతను తక్కిన వానికి వలెనె 'ఉకారాంతములకును' వచ్చునియు మాత్రమె యాసూత్రముచేఁ జెప్పఁబడు చున్నదని గ్రహింపఁగును. భారతాది పద్యమున నన్నయ భట్టు ప్రయోగించిన 'జరత్కారూ' అను సంబోధనము నందలి స్వరము దీర్ఘరూపమే యనియు నది ప్లుతమనఁబలసిన దూరాహ్వానాది ప్రసక్తి యచట లేదనియు నెఱుఁగునది.

" వాసుకియుఁ దన వారుల వలన సంతతియు నెఱింగి నిజసహోదరియైన జరత్కారుం దోడ్కొని జరత్కారు మహాముని పాలికిం బోయి యిట్లనియె.

శా॥ ధన్యం బన్వ్యో భవత్కులం బతికృతార్థం బయ్యె నస్మత్కులం।
బన్యోన్యానుగుణాభిధానములఁ జిత్తానంద మొందెఁ జె విన్!
కన్యాయాప్వతి భూసురోత్తమ జరత్కారూ జగన్మాన్య యి!
కన్యాభిక్షఁ బరిగ్రహింపుము జరత్కారుని మదీయానుజన్ ॥

(భార. ఆది. ౨ ఆ. ౧౫౪ ప).

(౨౩౫)—లౌకిక దూరాహ్వానములందు ద్రాఘిష్ఠ స్వరోచ్చారణము ప్రసిద్ధమై యున్నను గ్రాన్య వాఙ్మయమున సంబోధనము లందట్టి స్వరదైర్ఘ్య మనావశ్యక మనితలంచు వాఁడు కావుననే నన్నయభట్టారకుం డీక్రింది దీర్ఘస్వర ప్రయోగార్హ దూరసంబోధన స్థలములందును హ్రస్వ స్వరములనే ప్రయోగించియున్నాఁడు.

సీ॥ హా మహారాజ మహామహీ రక్షణ దక్షదక్షిణ బాహుదండ దండి।
తారాతి నిషధ రాజాగ్రణి ... " ఆ. " వె. పొదలలోనడాఁగి పొడసూపకిల్లేల। యున్నవాఁడవు ... ... "

(భార: అర. ౨ ఆ. ౮౧ ప.)

ఆ. వె. ఇంకనైన నన్ను నేలయాలింపవు। నాకు శరణ మగుము నాథ యనుచు। నఱచుచున్నదాని యాక్రందన ధ్వని। వినుచు నొక్క యొఱుక వేగవచ్చి (భాగ - అ౮ ౨ ఆ - ౮౭ ప.)

(౨౩౫)—ప్రకృత మనుసరింతము—ఇంకఁ బంచాశత్సంఖ్యకుఁ గొఱవడియున్న యారెండువర్ణములు నెవ్వియను విషయము పరిశీలింప వలసియున్నది. అట్టి రెండువర్ణములును నన్నయ జిహ్వామూలీ యోప ధ్మానీయము లని తలఁచెనో లేక ళాకార దుఃస్పృష్టడకారములని తలఁచెనో యనురెండు పక్షములు ముఖ్యముగా విమర్శింపఁదగియున్నవి.

“కుప్వోః ≍క≍పౌచ” (౮ - ౩-౩౭) కవర్గే పవర్గేచ పరే విసర్జనీయస్య క్రమాత్ జిహ్వామూలీయోపధ్మానీయౌ స్తః చాద్విసర్గః ... . క≍కరోతి కఃకరోతి. క≍ఖనతి. కఃఖనతి. క≍పచతి - కఃపచతి” (సిద్ధాంత కౌముది.) అను వాక్యమున జిహ్వామూలీయోపధ్మానీయములు విసర్గాపరాకారములై యగుటచేతను కప పరస్థితి కఖ ప ఫ లను బట్టి పాక్షికముగఁ గల్గిన విసర్గపరిణామ రూపములై యగుట చేతను వెనుక ప్రాసిపరీతిని శుక్లయజుః ప్రాతిశాఖ్యమునఁ మాధ్యందిన శాఖ వారు వీనిని వేఱుగ నంగీకరింపనట్లు నన్నయ భట్టారకుఁడును వీనిని బరిగణింపక ళాకారదుస్పృష్ట డకారములతో డనె పంచాశత్సంఖ్యాపూరణము గావింప నెంచెననుట యుక్తము. ఇట్లు గ్రహించునపుడే “ప్రకృతేస్తు తే దశోనాఃస్యుః” అనెడి యనంతర సూత్రమును సులువుగ విమర్శింపఁబోవు రీతిని సుసంగతము కాఁగలదు.

(౨౩౬)—అహోబల పండితుఁడును నిట్లె యభిప్రాయపడియున్నాఁడు- “జిహ్వామూలీయోపధ్మానీయయోస్తు నోభయత్రాపి పరిగణనమ్. తయోర్విసర్గాత్మకత్వేన వర్ణాంతరత్వాభావాత్.” (అహో. ౧౩౮ పుట).

అధునాతన పండితులును నిట్లె యభిప్రాయపడియున్నారు. “పదాంత రేఫ సకారములు క కార ఖకారములకుఁ బూర్వము విసర్గలోనికి కాక జిహ్వామూలీయములోనికిని, పకార ఫకారములకు పూర్వ ముపధ్మానీయ ములోనికిని, మాఱునని కొందఱును మాఱవచ్చునని కొందఱును, నైయాకరణులు చెప్పియున్నారు. ఈ భేదము నైయాకరణులు కల్పించినది గాని నిజముగా నాలోచింప విసర్గమునకును వీనికిని భేదమున్నట్లగపడదు. గ్రంథములో నివి సాధారణముగా వేఱు వేఱు గుర్తులతో సూచింపఁబడుటలేదు.” (ప్రమోదూతసంవత్సరాశ్వయుజ భారతి.)

(౨౩౭)—పయిరీతిని జిహ్వామూలీయోపధ్మానీయముల నుపేక్షించి ళాకార దుఃస్పృష్ట డకారములను నన్నయభట్టుద్దేశించె నను పక్షమునకు “ఇవ

ర్ణస్య దీర్ఘాభావాత్త్”ని యిట్లు ఌకారదీర్ఘము నంగీకరింపని పాణిని మతము బాధకమై యున్నది. ౡ కార దీర్ఘమునకు సంస్కృతమునఁ బ్రయోగములేదని కొందఱు తెలుపుచున్నారు. తైత్తిరీయప్రాతిశాఖ్యమునందును ఌకార దీర్ఘ మంగీకరింపఁ బడలేదు. అట్లయినను ఋగ్వేదప్రాతిశాఖ్యమునందును, శుక్లయజుః ప్రాతిశాఖ్యమునందును, నయ్యది పరిగణింపఁబడినది. శుక్లయజుః ప్రాతిశాఖ్యమునందలి పై విషయ మీవఱ కుదాహరింపఁబడియున్నది. (వి. ౨.౨.౨.) ఋగ్వేదప్రాతిశాఖ్యమున నీ క్రిందిరీతి నున్నది.

“పంచస్వపితానిసంతి” (ఋగ్వే- ౧౪౮-౨ సూ.)

పార్షదవ్యాఖ్యా:—తానికాని దీర్ఘాణీత్యర్థః పంచస్వపిహ్రస్వేషు (అ ఇ ఉ ఋ ఌ) ద్వితీయాభవంతి.

ప్రాతిశాఖ్యాదులలోఁ బ్రసిద్ధమైయున్న సంస్కృత వర్ణసమామ్నాయమునఁ గొన్నివర్ణములు లోపింపఁగాఁ గొఱవడిన వర్ణములే ప్రాకృతమునందు వర్ణసమామ్నాయ మగుచున్నవని చెప్పుటలో హేమచంద్రాచార్యుడు ౡకారవిషయమున నీక్రిందిరీతిని బ్రసంగించి యుండుటంజేసి సంస్కృతవర్ణసమామ్నాయమునందలి ౡ కారస్థితి నాతఁ డంగీకరించెనని విశదమగుచున్నది.

“ఋ ౠ ఌ ౡ ఐ ఔ ఙ ఞ శ ష విసర్జనీయ ప్లుతవర్జో వర్ణసమామ్నాయో లోకాదవసేయః” (సిద్ధహేమచంద్రప్రాకృత శబ్దానుశాసనవృత్తిః ౮ అధ్యా. ౧ పాద ౧ సూత్ర).

(౨౩౮)—ముగ్ధబోధవ్యాకరణమునఁ (వోపదేవకృతము) ఌ కారమునకు హ్రస్వదీర్ఘప్లుతములు మూఁడును గలవని చెప్పఁబడుటయేగాక దానికి సవర్ణదీర్ఘము సైతము సూత్రింపఁబడియున్నది.

“ఌత్రయం త థ ద ధ న ల సప్రోదంత్యాః (సంజ్ఞా. ౬. సూ).

“సవర్ణేర్ఘః” “ర్ణే (సవర్ణే) పరే పూర్వస్య ర్ణేన సహ ఘః (దీర్ఘః) స్యాత్ ... . శకౢ+ఌ దంతః = శకౣదంతః.”

దుర్గాదాసవ్యాఖ్య:—“శకౢధాతుః,శకౢనామా కశ్చిద్వా,శకౣదంత ఇతి ౡ కార దీర్ఘస్య ప్రయోగో నాస్తీతి పాణినిక్రమ దీశ్వరా...” (సంజ్ఞా-౨౨ సూ.)

(౨౩౯)—శబ్దకల్పద్రుమకోశమున ఌకార దీర్ఘము గలదని చర్చింపఁబడుటయే గాక యట్టి ౡకారమున కాగమ శాస్త్రమునందుఁగల యుపయోగమును, కోశములలోని ౡశబ్ద తదర్థములును నుదాహరింపఁబడి యున్నవి.

"ౡ-వ్య. దేవనారీ, నార్యాత్మా, మాతా ఇతి మేదినీ. ౡః, స్త్రీ, దైత్యస్త్రీ, ఇత్యేకాక్షరకోశః, దనుజమాతా, కామధేనుమాతా, ఇతి కశ్చిదే కాక్షరకోశః. ౡః-పుం. సర్వః మహాదేవః-ఇతి కశ్చిదేకాక్షరకోశః. ౡ-దీర్ఘ ౡ కారః. సతు దశమస్వరవర్ణః. అస్యోచ్చారణ స్థానం దంతః. (యథాముగ్ధ బోధే "ఌత్రయం త థ ద ధ న ల సా ష్యోదంత్యాః ... ...")

"ౡకారం పరమేశాని। పూర్ణచంద్ర సమప్రభం। పంచదేవాత్మకం వర్ణం। పంచప్రాణాత్మకంసదా। ... ..."ఇతి కామధేనుతంత్రమ్ - (వంగీయ భాషాయామ్) అస్య లేఖన ప్రకారోయథా:—

"తతోఙ్కడ తుల్య రూపాచ । రేఖా సా వైష్ణవీ స్మృతా। తాసు వం ద్యాః సురేశానీ। దుర్గావాణీ సరస్వతీ" ఇతి వర్ణోద్ధార తంత్రమ్. తన్నా మాని యథా.—

"ౡకారః కమలా హర్షా। హృషీకేశో మధువ్రతః। సూక్ష్మకాంతి ర్వామగండో। రుద్రః కామోదరీ సురా। ... ...ఇతితంత్రశాస్త్రమ్, (మాతృ కాన్యాసే వామగండే న్యస్యతయా తన్నామ్నా వ్యభిధానమ్. మాతృకాన్యా సమంతో౽యథా:—

"ఌం నమో దక్షిణగండే. ౡం నమో వామగండే"

"ముగ్ధబోధమతే తంత్రమతేచ ఌకారస్య దీర్ఘత్వమస్తి. అత్రేదం జ్ఞాతవ్యమ్—ఌకారస్య (పాణినిమతే) దీర్ఘత్వాభావేపి "ఌతి ౡవేతి వార్తి కోక్తేః ౡకార ఏవ తత్ర విధేయః—తేనహోతౄకార" ఇత్యాదా ౡకార స్యవ్యవహారః ముగ్ధబోధేపి ఏతదనుసారేణ ఏకమాత్ర ద్విమాత్ర త్రిమా త్రా పేక్షా 'ఌత్రయ' మిత్యుక్తం తేన న విరోధః."

(౨౮౦)—పాణిని మతమున ఌకార దీర్ఘము లేకున్నను 'ఌతి ౡవా' అను వార్తికము చొప్పున ౡకార దీర్ఘము గలదనుచుఁ బయిరీతిని శబ్దకల్ప ద్రుమమున వ్రాయఁబడినది. ఈ వార్తికమునకు పలు విధము లగు నభిప్రాయము లగపడుచున్నవి. ఆ విషయ మిట దిఙ్మాత్రముగఁ జూపఁ బడును.

'అకస్సవర్ణే దీర్ఘః' (౬-౧-౧౦౧) అను పాణినీయ సూత్రము చొప్పున 'అ, ఇ, ఉ, ఋ, ఌ' అనువానికి సవర్ణమగు నచ్చుపరమగునపుడు దీర్ఘ మే కాదేశము సిద్ధించుచుండఁగా ఋఌ వర్ణముల విషయమున వార్తిక కారునిచే విశేషవిధి యీ క్రింది రీతిని జేయఁ బడెను.

"ఋతి ఋవా'. "ఌతి ఌవా" సవర్ణమగు ఋవర్ణము పరమగునపుడు హ్రస్వ ఋవర్ణము వికల్పముగ నేకాదేశమగును. పక్షాంతరమున సవర్ణ దీర్ఘముగ ౠకారము వచ్చును. హోతృ+ఋకారః=హోతృకారః, హోతౄ

కారః. అట్లే సవర్ణమగు ఌవర్ణము పరమగునపుడు హ్రస్వ ఌవర్ణము వికల్పముగ నేకాదేశమగును. పక్షాంతరమున సవర్ణదీర్ఘము వచ్చును. అనఁగా ఌవర్ణదీర్ఘము పాణినీయ సమ్మతము గాదుగాన "ఋ ఌవర్ణయోర్మిథస్సావర్ణ్యం వాచ్యమ్" అనుచోటను ఋ ఌ వర్ణములు సవర్ణములుగాన దీర్ఘమగు ౠకారమె వచ్చును. (హోతృ+ఌకారః = హోతౢకారః, హోతౄకారః) అని యిట్లు ప్రాచీన వైయాకరణులు వ్యాఖ్యచేసిరి. ఈ విషయమీ క్రింది తత్త్వబోధిన్యాది వాక్యములవలన వ్యక్తమగు చున్నది. "ఏతేన దీర్ఘే ప్రాప్తే హ్రస్వ ఋకారో హ్రస్వ ఌకారశ్చ విధీయత ఇతి ప్రాచో వ్యాఖ్యాన మాకర విరుద్ధమ్" (౨౨ పుట, తత్త్వబోధినీసహిత సిద్ధాంత కౌముది.) "వర్ణద్వయంద్వి మాత్రమితి - యత్తుప్రాచావ్యాఖ్యాతం దీర్ఘే ప్రాప్తే హ్రస్వఋకారో ఌకారశ్చ విధీయతఇతి తద్భాష్యకైయటాది విరోధాదుపేక్ష్యమ్, (ప్రౌఢమనోరమ. ౧౯ పుట)

(౨౮౧)—పయి వ్యాఖ్యలచే సూచితమగు ప్రాచీన వ్యాఖ్యచొప్పున హ్రస్వ ఋ ఌ వర్ణవిధానము వైవార్త్తికములచేఁ జేయఁబడలేదనియు నా వార్త్తికములలోని ఋ ఌ వర్ణములు సామాన్యస్వరములు కావనియు నందలి ఋవర్ణము ద్విమాత్రికమును రేఫద్వయ గర్భితము ననియు, నట్టి రేఫద్వయమొక మాత్ర యనియు దాని కిర్వంకలనున్న ఋకారము మాత్రిక సర్వభాగమనియు నట్లె రెండవ వార్త్తికములోని ఌ వర్ణమును ద్విమాత్రికమును లకారద్వయ గర్భితముననియు నట్టి లకారద్వయ మొక మాత్రయనియు దాని కిర్వంకలనున్న ఌకారము మాత్రిక స్వరభాగమనియు గ్రహించుట భాష్యాదిసమ్మతమని భట్టోజీ దీక్షితుల యభిప్రాయము. కాఁగా "హోతృ+ఋకారః" అనుచో 'హోతౄకారః' అను పాక్షికరూపమును బయిసి వ్రాసిన రీతిని రేఫద్వయగర్భితమగు ఋకార రూపమును సిద్ధించుచున్నవి. ఇట్లే 'హోతృ + ఌకారః' అనుచోటను 'హోతౢకారః' అను పాక్షికరూపమును బయిని వ్రాసిన రీతిని లకార ద్వయగర్భిత ఌకార రూపమును సిద్ధించుచున్నవి.

"ఋ తి ఋ వా ఌ తి ఌ వే త్యుభయత్రాపి విధేయం వర్ణద్వయం ద్విమాత్రమ్; ఆద్యస్యమధ్యే ద్వౌరేఫౌ. తయోరేకా మాత్రా. అభితోఽజ్భక్తే రపరా. ద్వితీయస్యతు మధ్యే ద్వౌలకారౌ, శేషం ప్రాగ్వత్"(సిద్ధాంత కౌముది. ౨౧ పుట.)

పాణిని మతమున ద్విమాత్రికదీర్ఘ ఌకార మప్రసిద్ధ మను సిద్ధాంతము ననుసరించుటకయు ద్రొక్కఁబడిన యీమార్గమునం దెవ్వరిమతమునను బ్రసిద్ధిలో లేనట్టియుఁ బలుకశక్యముగానట్టియు (చూ. విష ౧౮౬) మాత్రిక

స్వర మధ్యగత వ్యంజన ద్వయస్థితి నంగీకరింపవలసిన యనుపపత్తి దుర్వార మగుచున్నది. వాచస్పత్య కోశమున నట్టి రేఫద్వయము లకారద్వయమును లేఖనమునందును జూపఁబడినవి.

పయి వార్త్తికద్వయములో మొదటిదానిని 'ఋ తి సవర్ణే ర్ర్వా' అని పఠించి దానిచే రేఫద్వయయుత ఋవర్ణము విధింపఁబడినదని గ్రహింపవలయుననియు (హోతృ+ఋకారః = హోత్ ర్ర్ కారః హోత్ౄకారః), నట్లే రెండవదానిని 'ఌతి సవర్ణే ల్ల్వా' అని పఠించి దానిచే లకార ద్వయయుత ఌకారము విధింపఁబడుచున్నదని గ్రహింపవలయుననియు నీ పక్షమున నట్టి హల్లుల ద్విక మొకమాత్రయు వాని కిర్వంకలను గల స్వరభాగ మొక మాత్రయు కలిసి యీ విధేయవర్ణము ద్విమాత్రిక మగుచున్నదనియు నిట్లు వాచస్పత్యకర్త్తయు సమన్వయించి యున్నాఁడు.

"ల్ల్కారః—(ॡ कारः)తంత్రమతే ముగ్ధబోధమతేచ స్వర వర్ణభేదః పాణినిమతే తస్య దీర్ఘత్వంనాస్తి... ...అత్రేదంబోధ్యమ్—ఌవర్ణస్య (పాణినిమతే) దీర్ఘత్వాభావేపి ఌతిల్ల్వేతి వార్త్తికోక్తేః లకార ద్వయయుత ఌవర్ణ ఏవ తత్ర విధేయః. తత్ర లకార ద్వయ రూప వ్యంజన ద్వయస్య ఏకా మాత్రా. అచశ్చాపరా. ఇతి ద్విమాత్రత్వమ్. తేన హోత్ ల్ల్కార ఇత్యాదౌ దీర్ఘత్వ వ్యవహారః... ...ఏవం సర్వసామంజస్యే ఌవర్ణస్య న దీర్ఘకల్పనమితి సూక్ష్మమీక్షణీయమ్," (వాచస్పత్యము. ౧౮౫౭ పుట.)

ఈ దీక్షిత వాచస్పత్య సమన్వయపద్ధతి సంప్రదాయ విరుద్ధముగ నున్నది. అక్షరముల మాత్రా పరిగణనమున హల్లులపరిమాణములను లెక్కించుట కేవలము నప్రామాణిక విషయమై యున్నది. అట్లేపరిగణించినచో 'క్త' అనునది ద్విమాత్రికమనియు (౧౮౫-వి) 'క' అనునది యధ్యర్థమాత్రాకమనియును నప్రమాణముగాఁ జెప్పవలసి వచ్చునుగదా. ఈ విషయ మింకను విపులముగా మున్ముందు నిరాకరింపఁబడును. (౨౮౮ వి.)

• పయిరీతినే యీ విషయమున నహోబలపతియుఁ గొన్ని యపమార్గములను ద్రొక్కి సమన్వయించి యున్నాఁడు. "ఌ వర్ణస్య ద్వైవిధ్య మిత్యత్ర తస్య దీర్ఘాభావాత్ ప్లుతేన ద్వైవిధ్యమితి కేచిదూచుః. తస్య సాక్షాద్దీర్ఘాభావేపి ఋ వర్ణ సవర్ణత్వేన తద్దీర్ఘమాదాయ దీర్ఘవత్త్వమితి కేచిదవదన్. అత్రేయం చింతా :—హ్రస్వస్యేవ దీర్ఘస్యాపి సిద్ధత్వేన ద్వయోః పార్థక్యేన గణనా, ప్లుతస్య తు విధివిషయత్వాన్న పరిగణనేతి హి సంప్రదాయః. ఏవం స్థితే ఌ వర్ణ ప్లుతస్యైవ విశిష్య గ్రహణ మిత్యప్రామాణి

కమేవ, నవా తేన ప్రయోజనమితి. ఋ వర్ణ దీర్ఘేనైవ దీర్ఘవత్త్వం ప్రామాణికమ్, అణుదిత్సవర్ణస్య చాప్రత్యయ ఇతి గ్రాహక శాస్త్రానుగతా దృకార త్రింశత స్సంజ్ఞా ౡ కారశ్చ తథా విధ ఇతి సిద్ధాంతాత్. అతఏవ హోతృ + ౡ కార ఇత్యత్ర సవర్ణదీర్ఘే హోతౄకార ఇతిరూపం సిద్ధమ్. (అహో ౧౩౬ పుట.)

హ్రస్వదీర్ఘ ప్లుత భేదములచేఁ ద్రివిధమగు స్వర ముదాత్తానుదాత్త స్వరిత భేదములచేఁ దొమ్మిదివిధము లగుచున్నదనియు నయ్యవి మరల ననునాసి కాననునాసిక భేదములచే నష్టాదశభేదము లగుచున్నవనియు ౡ వర్ణమునకు దీర్ఘము లేకుండుటచే నద్దానికిఁ బండ్రెండు భేదములు మాత్రమే వెలయుచున్నవనియు ఋ ౡ వర్ణములకు మిథస్సావర్ణ్య ముండుటచేత ఋ వర్ణముయొక్క పదునెనిమిది భేదములతోను ౡ వర్ణ ద్వాదశ భేదములను జేర్పఁగా నయ్యవి ముప్పది భేదములు గలవగుచున్నదనియుఁ బాణినీయులు వివరించి యున్నారు.

"ఊకాలో జ్ఝ్రస్వదీర్ఘ ప్లుతః" (౧ - ౨ - ౨౭) ఉశ్చ ఊశ్చ ఉ '౩' శ్చవః. వాం కాల ఇవకాలో యస్యసోచ్ క్రమాత్ హ్రస్వదీర్ఘ ప్లుతసంజ్ఞ స్స్యాత్. స ప్రత్యేక ముదాత్తాదిభేదేన త్రిధా ... ... స నవ విధోపి ప్రత్యేక మనునాసి కాననునాసికత్వాభ్యాం ద్విధా ... తత్రత్థమ్. అ ఇ ఉ ఋ ఏషాం వర్ణానాం ప్రత్యేక మష్టాదశభేదాః. ౡ వర్ణస్య ద్వాదశ ... ... ఋకారస్త్రింశతః సంజ్ఞా. ఏవం ౡ కారోపి ... ... (సిద్ధాంత కౌముది. సంజ్ఞా, ౮-౬ పుటలు.)

హ్రస్వ మాఱువిధములును దీర్ఘ మాఱువిధములును బ్లుత మాఱు విధములును గలసి పదునెనిమిది భేదము లగుచున్నవి. ౡ వర్ణమునకు దీర్ఘము లేమిఁజేసి పండ్రెండు విధములే యగుచున్నది. ఇట్టి పాణినీయ మతమునే యనుసరించి వివరించుచు నహోబల పండితుఁడు "ద్విధాక" ఇత్యాది సూత్రముచొప్పున ౡ వర్ణ ద్వైవిధ్యమును వివరించుటలోఁ బ్లుతము శాస్త్ర మాత్ర సిద్ధమగుటచే (౨౩౧ వి.) నద్దానికిఁ బరిగణనము లేదనియు 'ద్విధాకః' అనుచోటి అక్కఱలలోని 'అ, ఇ, ఉ, ఋ' అనువాని ద్వైవిధ్యము పక్షమున హ్రస్వ దీర్ఘములను బరిగణించి ౡ కార ద్వైవిధ్య పక్షమున మాత్రము హ్రస్వ ప్లుతములను బరిగణించుట యసంగతమనియు నక్కారణమున ౡ కారమునకు సహజముగ దీర్ఘము లేకున్నను "హోతృ + ౡ కారః = హోతౄకారః" అనుచోట సిద్ధించిన ౠకారరూప దీర్ఘమునే ౡ వర్ణ దీర్ఘముగఁ బరిగణింపనగు ననియుఁ బైరీతిని వ్యాఖ్య చేసియున్నాఁడు.

కాని యీ రీతిని సవర్ణదీర్ఘ విధిలో సిద్ధించిన ౠకారమును సహజమగు ౠకారమును నభిన్నములే యగుటచేత వానికిఁ బృథగ్గణన మసంగత మగుచు ఘట్టకుటీ ప్రభాత న్యాయమునకు బంచాశత్సంఖ్యా పూర్తి కాకుండుట యీతని సమన్వయమున దుర్వార మగుచున్నది.

“రలయో ర్లడయో స్తద్వదిత్యాదిషు (౧౯౨. వి.) చెప్పిన నభిన్నములగు ర ల లు మున్నగు వానికివలెనే యభిన్నములగు సహజ ౠకారమునకును వైవిధమున ఋవర్ణ జన్య ౠకారమునకును బృథగ్గణన మవిరుద్ధమని వ్యక్తమగుచున్నది కావలయు నను పక్షమున యీ సందర్భమున నట్టి ర ల లు మున్నగు వానికి గల యభిన్నతా వ్యవహారమును బ్రసంగించియున్నాఁడు. కాని యట్టి ర ల లు మున్నగు వాని యభిన్నత శ్లేషాదులలో మాత్రము పరిగణింపఁ దగిన దగుటచేతను (౧౯౨. వి.) నట్టి ర ల లు మున్నగు వాని యుచ్చారణమునకు స్థాన ప్రయత్నాది భేదము వెలయుచుండుటచేతను వాని సామ్యము లిపి కెంతమాత్రమును సరిపడ నేరదు. సంప్రదాయాదత్వాదిషు (౧౯౦. వి.) చెప్పిన ఋ ౠ కారజన్య ౠకారమునకు వర్ణ వైశేష్యము ... లేదుగదా.

(౨౮౨)—ఇంక వెనుక నుదాహరించిన (౨౩౯. వి.) శబ్దకల్పద్రుమ సమన్వయపక్షము న్యాయవిరుద్ధము ... పక్షమున నయిన వార్త్తికములలో ... దానిని “ఋతి ఋ వా” అని ... వలయుననియు నీ వార్త్తికమునందలి ... భేదము ... మనియుఁ బాణిని మతమున ఌవర్ణ దీర్ఘము లేకుండుటచే ఋ ఌ వర్ణ సావర్ణ్యమునుబట్టి “శక్ల + ఌకారః” అను చోట “శక్లౄకారః” అని సవర్ణదీర్ఘసంధి నిత్యముగా సిద్ధించుచుండఁగా వార్త్తికకారుఁడు ఌవర్ణ దీర్ఘము నంగీకరించి ఌతి ఌ వేతి వార్త్తికమును రచించి వైకల్పికమగు ౡకార ఘటిత (శక్ౡకారః) రూపమును సైతము విధించెననియు విశదమగుచున్నది. ఇట్లు “ఋతి ౠ వా” అని మొదటి వార్త్తికమును సైతము ... యు నచట ‘హోతౄకారః’ అని సిద్ధించుచుండఁగా ‘హోతౄకారః’ అను ... రూపము నయి వార్త్తికమతమున సిద్ధించుచున్నదనియు శబ్దకల్పద్రుమ సమన్వయపక్షమున నెన్నఁదగును.

(౨౮౩)—వాచస్పత్య కోశకర్త యీ వార్త్తికద్వయమును వెనుక వ్రాసిన రీతిని సంప్రదాయసిద్ధముగ సమన్వయించుటగాక వెనుక నుదాహరించిన (౨౧౪ వి..) పాణిని శిక్షావచనములోని దుఃస్పృష్ట శబ్దము చేతం దన సమన్వయమునకుఁ జెప్పిన సిద్ధాంతము రేఫద్వయగర్భిత ఋ వర్ణమును లకారద్వయగర్భిత ఌ కారమును గ్రహింపఁ బడుచున్నవనియు నీ క్రిందిరీతిని వ్రాసియున్నాఁడు.

"ఌకారః (ऌकारः) తంత్రమతే ముగ్ధబోధమతే చ స్వరవర్ణభేదః. పాణినిమతే తస్య దీర్ఘత్వం నాస్తి... ...అత్రేదంబోధ్యమ్. ఌవర్ణస్య దీర్ఘత్వాభావేపి 'ౡ తిౡ వే'తి వార్త్తికోక్తేః లకారద్వయయుత ఌవర్ణ ఏవ తత్ర విధేయః. తత్ర లకారద్వయాత్మక వ్యంజనద్వయస్య ఏకా మాత్రా, అచశ్చాపరా, ఇతి ద్విమాత్రత్వమ్. తేనసామాన్య ౡకార ఇత్యాదౌ దీర్ఘత్వ వ్యవహారః .. ..అతఏవ శిక్షాయాం 'దుస్స్పృష్టశ్చేతి విజ్ఞేయః, ఌకారః ప్లుతఏవచేతి ఋకార ఌకారయోః దుఃస్పృష్టత్వోక్తిః, దుఃస్పృష్టత్వంచ ఈషత్ స్పృష్టత్వమ్. తస్య రకార లకారాంశత్వేన సంభవతి. "అచోऽస్పృష్టా యణస్త్వీషత్. నేమస్పృష్టాః శలస్తథా" ఇతి శిక్షాయాం యరలవానామీషత్ స్పృష్టత్వోక్తేః, తేన ఋకార ఌకారయోః ఈషత్ స్పృష్టత్వాద్దుః స్పృష్టత్వమ్. ఏవం సామ్యసామాన్యస్య ఌవర్ణస్య న దీర్ఘ కల్పన మితిసూక్ష్మ మీక్షణీయమ్" (వాచస్పత్య. ౧౮౪౮ పుట.) ఈ విషయమే వాచస్పత్య కోశమున స్థలాంతరమునందును (స్వరవర్ణ విభాగాది సందర్భము. ౧౫౯౭ పుట.) వ్రాయఁబడియున్నది.

(౨౮౯)—ఈ వాచస్పత్యకోశకర్త సమన్వయము సరియైనయుండ లేదని యీనడుమనే వ్రాసియున్నాను. (౨౮౧) వాచస్పత్య కోశము శబ్దకల్పద్రుమమును జూచి వ్రాయఁబడిన దగుటచేత నీ గ్రంథములోని శబ్దకల్పద్రుమ కోశసమన్వయమున నంగీకరింపఁబడిన ౡకార దీర్ఘరూపమును (శబ్దాదంతః) నిరాకరించుటకే యిట్లీతని వాచస్పత్య కోశకర్త వ్రాసె ననుటలో సందేహము లేదు - వెనుక వ్రాసినరీతిని (౨౮౧. పి.) స్వరాంగములకు హల్లులకు మాత్రా పరిగణనము చేయుటలో పృథగ్గణనము సంప్రదాయ విరుద్ధమగుటచేత నీవాచస్పత్య కోశసమన్వయము కేవలము నిరాకరణీయమై యున్నది. ఈ వాచస్పత్య సమన్వయపక్షమున 'క్త' మున్నగు దానిని ద్విమాత్రికములనుగా లెక్కింపవలసిన యవసరగతి దుర్వారము గదా.

మఱియుఁ బాణినీయమని శిక్షా వచనములోని దుఃస్పృష్ట శబ్దముచే లకారద్వయ గర్భిత ౡకారమును గ్రహించి యద్దానిని ౡకార దీర్ఘ రూపముగ సమ్మతించియే యున్నయెడల 'ౡ తిౡ వే'తి వార్త్తిక ఘటనము సిద్ధసాధనమే యగుచు ననావశ్యకమే యగును గదా. ఇంతియ గాక తుల్య న్యాయమున ౡకారముతో పాటు ౠకారమును సైతము

(ఋతిర్ౄవేతి వార్తికసిద్ధము) దుఃస్పృష్ట ఋకారదీర్ఘ రూపాంతరముగా నంగీకరింపవలసియుండుటచేత నఱువదియైదు వర్ణములు సంస్కృతవర్ణ సమామ్నాయమున కేర్పడవలసి వచ్చునుగాన "త్రిషష్టి శ్చతు ష్షష్టిర్వా! వర్ణాః శంభుమతేమతాః" అనెడి యీ శిక్షావచనములోని యారంభ వాక్య మసంగతము కావలసి వచ్చునుగదా. మఱియునట్టి గర్భితములగు హల్లుల ద్విత్వమునకు ముందటి స్వరమునకు సంయుక్త పూర్వస్థితిచే ననిష్టమగు గురుత్వము దుర్వారమగును గదా. ఇంతియ కాక యిందలి దుఃస్పృష్టతచేతఁ గల్గిన వర్ణవిశేషముల నంతస్థములలోఁ బరిగణించి యుండుటచేత వానికే యిచటఁ బునఃపరిగణనము కేవలము నసంగతమగుచున్నది. మఱియు ద్విమాత్రాక దీర్ఘ ఋూ కారము సర్వసమ్మతమయి యుండఁగా "పాలకై ఱాలు మోసిన" రీతిని "ఌతిల్లవే" తి వార్తిక తుల్యన్యాయమున 'ఋతిర్ౄవే' తివార్తిక పాఠమునంగీకరించుటయు నచటనైతము రేఫద్వయగర్భిత ఋకార రూపమునంగీకరించుటయు సంస్కృత భాషలో నప్రసిద్ధమగు రేఫద్వయ సంయోగావస్థితి నంగీకరించుటయుఁ (ఢ్రలోపే పూర్వస్య దీర్ఘోణః) గేవలము నసంగతములై యున్నవి. ఇంతియగాక యేతాదృశ ఌ కారదీర్ఘ రూపతుల్య న్యాయమున ఌ వర్ణప్లుత విషయమునందు నైతము లకారచతుష్టయగర్భిత ఌ కారము నంగీకరించుట న్యాయ్య మగుటచేతను నట్టిప్లుత ఌ కారము నైతము దుఃస్పృష్టమే యగుటంజేసి 'ఌ కారఃప్లుత ఏవచ' అనెడి పాణిని శిక్షావచనములోని ఌ కారప్లుతపరిగణన మప్రసక్తమగుచున్నది. మఱియునిట్టి విపరీతకల్పనము చేసి పాణినిశిక్షలోని దుఃస్పృష్ట శబ్దమునకు వేఱువిధముగ గతికల్పించి వైదిక భాషలోఁ బ్రసిద్ధమై యున్నట్టియు వెనుక నుదాహరించిన రీతిని ఋగ్వేద ప్రాతిశాఖ్యము నందును శుక్ల యజుః ప్రాతిశాఖ్యము నందును తైత్తిరీయ ప్రాతిశాఖ్యమునందును బరిగణింపఁబడియున్నట్టియు ళకారమునకుఁ (ళ) బాణినిశిక్షలోఁ బరిగణనము లేదనుట యెంతి మాత్రము యుక్తము కానేరదు గదా.

(౨౮౫)—ప్రసంగ వశమున నింతగా వ్రాయవలసి వచ్చెను గాని తుదికిఁ బాణినీయ శిక్షలో నెట్లున్నను వెనుక నుదాహరించిన రీతిని (వి. ౨౩౯) ప్రాతిశాఖ్యములు తంత్రగ్రంథములు కోశములు మున్నగువానియందును ఛందశ్శాస్త్రమునందును (ళాకారము గగనబీజము) ప్రసిద్ధమయి యున్న ళా కారమును సన్నయభట్టు పరిగణించి యుండెననుటలో ననుపపత్తి యేమియు లేదుగదా. అట్టియెడలనిఁకఁ బంచాశద్వర్ణ సంపత్తికొక్క వర్ణము మాత్రమె కొఱవడియుండునుగాన నయ్యది ప్రాతిశాఖ్యములలోను వైదిక సంస్కృత

భాషలోను గర్ణాటాది దేశములలోని లౌకిక సంస్కృత శబ్దములలోను వెనుక నుదాహరించిన రీతిని ప్రసిద్ధమై యున్న (వి. ౨౧౮, ౧౮౮) డకార ప్రకృతికమగు ళకారమె నన్నయాభిప్రేతమై యుండునని చెప్పుట మిక్కిలి యుక్తము గదా.

(౨౮౬)—ఇట్లేఁబదవ వర్ణము ళకారమని గ్రహింపక యాంధ్రవైయాకరణులు వివిధములుగ క్రింది రీతిని వ్యాఖ్యలు చేయుచువచ్చిరి. అనంతామాత్యుఁడు వెల్లంకి తాతంభట్టు మున్నగువారు ల ళ లభిన్నములె యనుచు నాగమ శాస్త్రము ననుసరించి క్షకారమును జేర్చి పంచాశత్సంఖ్యను బూరింప సాగిరి. అప్పకవి వ్యవహారబలపండితాదు లలఘు లకారమును జేర్చి పంచాశత్సంఖ్యను బూరింపసాగిరి.

కం॥ కచటతపవర్గ వర్ణము
లెచటఁ స్పర్శలగునిరువదేనై మఱియం।
దుచితగతిఙ్ జఞణనమ ।
ప్రచయం బనునాసికాఖ్యఁ బ్రస్తుతి నొందున్ ॥ ౧౨౩.

కం॥ యరలవ లంతస్థలు నాఁ ।
బరగును శషసహలు తేటపడ నూష్మలనన్ ।
సొరిది క్షకారముగూడఁగ
సరి నేఁబదియయ్యె వర్ణసంఖ్య ధరిత్రిన్ ॥ ౧౨౪.

కం॥ ళలలకు భేదము లేదను
పలుకున ళాదొలఁగి యైదుపదులగు వర్ణం
బులు సంస్కృత భాషకు మఱిఁ
దెలుఁగున ఱళలనఁగ రెండధిక మండ్రు హరీ॥ ౧౨౫.

(అనంతుని ఛందోదర్పణము)

ఆ. వె. వ్యంజనములు హల్లులనఁ గకారాదిగా ।
వొంతమైన వర్ణసంచయంబు । ... .
... ... (తాతంభట్టు కవిచింతామణి, ప్రాచ్యలిఖిత
పుస్తకభాం. ౧౧ - ౧౪ - ౬ నెంబరు తాళపత్రమాతృక.)

(౨౮౭)—ఆగమ శాస్త్రమున బీజాక్షరములను జెప్పుటలో క్షకారమును గలిపి యేఁబదివర్ణములు చెప్పఁబడుటచేత సద్దాని ననుసరించి యనంతామాత్యాదులు పైరీతిని క్షకారమును బరిగణించిరనియు నయ్యది కకారషకార సంయోగ రూపమగుటచేత వర్ణసమామ్నాయమునఁ బ్రత్యేక వర్ణముగ గణించుట సరికాదనియు గోళగరళ వ్యాళాది శబ్దములలోని యలఘు

ళకారమును బరిగణించుటయే యుచితమనియు నయ్యది లకారమునకన్న భిన్న మనుట యనుభవ సిద్ధమును బహు సమ్మతమును నయి యున్నదనియు నప్పకవ్యాదు లీ క్రింది రీతిని జర్చించి యున్నారు.

"చమత్కారచంద్రికాయామ్:—శ్లో. అకారాదిక్ష కారాంతా వర్ణాః స్యు ర్మాతృకాహ్వయాః।" (అప్పక. ౧ ఆ. ౪౧౦ ప.)

"మహావిద్యలోని శ్లోకములు—శ్లో. మూలాధారం గుదస్థానం। స్వాధిష్ఠానం తుమేహనమ్। నాభిస్తుమణి పూరాఖ్యం। హృదయాబ్జ మనాహతమ్। తాలుమూలం విశుద్ధాఖ్య। మాజ్ఞాఖ్యం నిటలాంబుజమ్। సహస్రారం బ్రహ్మరంధ్ర మిత్యాగమ విదో విదుః॥

శ్లో. ఆధారస్తు చతుర్దళో ఽరుణరుచి ర్వాసాంత వర్ణాశ్రయః। స్వాధిష్ఠానమనేక వైద్యుతనిభం బాలాంతషట్పత్రకమ్। రత్నాభం మణి పూరకం దశదళం డాద్యంఫకారాంతకమ్। పత్రైర్ద్వాదశభి స్త్వనాహతపురీ హైమీ కఠాంతాన్వితా। ద్వ్యష్టాంగ స్వరషోడశై శ్చ సహితం జ్యోతిర్విశుద్ధాంబుజమ్। హంక్షేత్యక్షర పద్మపత్రయుగళం రత్నోపమాజ్ఞాపురీ। తస్మాదూర్ధ్వ మధో ముఖం వికసితం పద్మంసహస్రచ్ఛదమ్। నిత్యానందమ యీ సదాశివపురీ, శక్త్యై నమ శ్శాశ్వతమ్॥ (అప్పక. ౧ ఆ. ౬౧౮ ప.)

ఇందు శక్తిదేవత యొక్క యవయవములను మూలాధారాది పద్మ సంజ్ఞకములనుగాఁ జెప్పి యా యా పద్మముల దళముల సంఖ్యలను జెప్పుచు నందొక్కొక్క దళమున నొక్కొక్క యక్షరమును నిల్పవలెనని చెప్పఁబడెను. అందలి సంస్కృత వర్ణముల సంఖ్య క్షకారమును గలిపి యేఁబదిగఁ జూపఁబడెను. అహోబలపతి యిట్టి యాగమశాస్త్ర ప్రామాణ్యమున క్షకారమును బ్రత్యేక వర్ణముగ నెన్నరాదని యీ క్రింది రీతిని వ్రాసి యున్నాఁడు.

"ఆదిక్షాంతాః స్మృతా వర్ణా ఇత్యాగమవ్యవహార మాత్రేణ న క్షకారస్య వర్ణాంతరత్వేన గణనా। అన్యథా సంయుక్తత్వా విశేషాత్ స్త్రాదీనామపి వర్ణాంతత్వేన గణనాస్యాత్। క్షస్య వర్ణాంతరత్వా భావే ధాతుపారాయణోక్తే ర్భిక్షాది ధాతూనాం షాంత మధ్యే పాఠ ఏవ మానమ్... .. .. నచైవం ళకారస్యా ప్యవర్ణాంతరత్వమ్. తస్యమాహేశ్వర సూత్రా నుక్తత్వేపి 'లళయోర్ల డయోశ్చైకత్వమితిశాబ్దిక శిఖామణిభిరుక్తత్వాత్ లోళఇతి వాల్మీకిభిరుక్తత్వాత్. లళయోరుచ్చారస్య లోకవేదయోర్భిన్న త్వేన ప్రతీయమానత్వాచ్చ న ళస్యావర్ణాంతరత్వం వక్తుం శక్యతే. (అహో. ౧౩౩ పట).

అహోబల పండితుఁడు సరిగా నాలోచింప లేదు గాని గళ్, తుళ్, త్వేళ్, దళ్ మున్నగు ధాతువులు మాత్రము లాంత ధాతువులలోఁ బరిగణింపఁబడ లేదా ? కాళనీళాది శబ్దము లమరకోశా (నానార్థవర్గ) దులలో లాంత శబ్దములలోఁ బరిగణింపఁ బడలేదా ? కొన్ని శబ్దములందు లకారమున కలఘూచ్చారణము వాడుకలో నవీనముగఁ బ్రసిద్ధికెక్కి యుండుట చేతఁ గొంద ఱాధునికులు 'లళయోరభేదః' అని శిక్షాస్థితిని జేకొన్నంత మాత్రమున నది వర్ణాంతర మనిపించు కొనఁగల్గునా ? అప్పకవియు నిట్లె ళకారము వర్ణాంతర మనుచు నీక్రింది రీతిని జర్చించి యుండెను.

గీ. కాకు షా జడ్డయై తుకారమగుట ।
దలఁప కేఁబది లిపులలో దానిఁ గలిపి ।
తొలుత భిన్నాక్షరం బైన దొడ్డ ళాను
విడిచిపెట్టె ననంతుఁడు వెఱ్ఱిగాఁడె॥ (అప్పక. ౨ ఆ. ౬౫ ప.)

సీ. ఏకనీళము దేవహేళనంబు నటంచు ।
యాజుషామ్నా యంబునందుఁ లేదొ ।
కాళనీళవ్యాళగోళ హింతాళంబు।
లనుచు సంస్కృత భాషయందు లేదొ।
గయ్యాళి తుళ్ళు నగళ్ళు వ్రజపుఁదళ్కుఁ ।
దాళికినంచు నాంధ్రమున లేదొ ।
పాళంబెఱుంగని కూళి విరాళి పి ।
నాళించుమనియు దేశ్యమున లేదొ॥

తే.గీ॥ యోగమజ్ఞులు దొడ్డ బీజాక్షరంబు ।
లాడు లేకున్కి సన్నంబు నదియుఁగూడ ।
నొకటిగాఁజేసి బీజోపయోగిగాన ।
తాను జేకొని రది శబ్దసరణి గాదు॥ (అప్పక. ౨ ఆ. ౬౭ ప.)

(౨౬౮)—పయిని వ్రాసిన యహోబల పత్యప్పకవుల యుక్తుల వలన నలఘు లకారమె వేఱుగలేదను ననంతామాత్యాదుల మతము పరాస్త మగుచున్నదిగాని యీ యలఘు లకారమును బృథగ్వర్ణముగాఁ బరిగణించుట సరి కాదని యీవఱకు విపులముగా విమర్శించి చూపియే యున్నాను. అట్లే యేకనీల దేవహేలనాది శబ్దములలోని లకారమును గోళగళాది శబ్దములలోని యలఘు లకారమును, గయ్యాళీత్యాది దేశ్యశబ్దములలోని మూర్ధన్య ళకారమును నేకముచేసి ప్రసంగించుట కేవలము నసంగతమనియు నీవఱకు సప్రమాణముగ విశదపఱిచియే యున్నాను. (వి. ౧౯౧)

ఋౡవర్ణా హ్రస్వదీర్ఘా । వైజ్విసర్గా వినా స్వరాః ।
దుఃస్పృష్టఌం శషౌవర్ణా । వినా స్యుః ప్రాకృతే హలః॥

---

(౨౮౯)—చింతామణికర్త "ప్రకృతే స్తు తే దశోనాస్స్యుః" అని చెప్పుటచేత సయితి మాతఁడు సంస్కృత పంచాశద్వర్ణములలో ఌకారము నుద్దేశించెనని విశదమగు చున్నది. తద్విషయమిట విశదీకరింపఁబడు చున్నది.

ఋౡవర్ణావిత్యాది కారికా వ్యాఖ్యా:—"ప్రకృతేస్తు తే దశోనాః స్యుః" అను దానిచే నన్నయ భట్టారకుఁడుద్దేశించిన పది వర్ణము లెవ్వియో యనువిషయము నథర్వణుఁడు వివరించియుండమిం జేసియు హేమచంద్రాదులు చెప్పిన ప్రాకృత వర్ణసమామ్నాయసంగ్రహవచనములు సుసంగతము లయి యుండమిం జేసియు నారచించిన ఋౡవర్ణావిత్యాదకారిక మూలముగఁ జేయఁబడినది.

హ్రస్వదీర్ఘౌ = హ్రస్వదీర్ఘములగు, ఋౡవర్ణౌ = ఋౡ వర్ణములను, (ఋ ౠ ఌ ౡ) ఐజ్విసర్గౌ = ఐచ్ ప్రత్యాహార వర్ణములను, (ఐ ఔ) విసర్గమును, వినా = వినాగా, మిగిలిన సంస్కృత స్వరములె, ప్రాకృతే = మహారాష్ట్రియనఁ బడెడి ప్రాకృత భాషాభేదములో, స్వరాః = అచ్చులు, స్యుః = అగును. దుఃస్పృష్టఌమ్ = దుఃస్పృష్ట ఌకారమును, శషౌవర్ణౌ = శషలను, వినా = వినాగా, మిగిలిన సంస్కృత హల్లులె, ప్రాకృతే = మహారాష్ట్రిభాషలో, హలః = హల్లులు, స్యుః = అగును.

(౨౯౦)—ఈపట్టున నప్పకవి యీ క్రింది హేమచంద్ర వచనము నుదాహరించి యున్నాఁడు.

శ్లో. "ఋౡవర్ణౌ హ్రస్వదీర్ఘౌ। వైజాద్యా ననునాసికా।
శషౌ చ దశ తే న్యూనాః। ప్రాకృతోక్తిషు సర్వశః॥"

ఇయ్యది హేమచంద్ర వచనమనుట విశ్వసనీయమై యుండ లేదు. హేమచంద్రుఁడు రచించిన ప్రాకృత శబ్దానుశాసనవృత్తిలో విసర్గమును సైతము సంస్కృత వర్ణములలోనుండి తొలఁగించి ప్రాకృత వర్ణసమామ్నాయము నుపదేశించి యున్నాఁడు. మఱియు నాతఁడు సంస్కృత వర్ణసమామ్నాయ మేఁబది వర్ణములే యను తలంపు గల్గియుండమిం జేసి శిక్షా ప్రాతిశాఖ్యాదులలోఁ జెప్పఁబడిన వైదిక సంస్కృత వర్ణసమామ్నాయమునందలి ప్లుతస్వరములను సైతము నిషేధించి యున్నాఁడు. ఇంతియకాక ఙఞలు స్వవర్గ సంయుక్తము లగుచుఁ బ్రాకృతమున వెలయుచున్నవనియును జెప్పి యున్నాఁడు.

"ఋ ౠ ఌ ౡ ఐ ఔ ఙ ఞ శ ష విసర్జనీయ ప్లుత వర్జో వర్ణసమామ్నాయో లోకాత్ సిద్ధింతిప్యః। ఙ ఞౌ స్వవర్గ సంయుక్తౌ భవతఏవ... ... ..." (సిద్ధహేమచన్ద్ర శబ్దానుశాసనవృత్తి ౮ అధ్యా. ౧ పా. ౧. సూత్రము).

ఇట్టి యభిప్రాయమును సంగ్రహించని యిట్లని వ్రాసిన యప్పకవీయోదాహృతివచనముగాని చూచి యభిప్రాయముగాని హేమచంద్రుని దనుట విశ్వసనీయము కాదు గదా.

(౨౫౧)—సంస్కృతమున కేబది వర్ణములనియుఁ బ్రాకృతమునకు నలువది వర్ణములనియు నన్నయ భట్టారకుని లక్ష్మీధర పండితుండు క్రిందివిధిని వ్రాసియున్నాఁడు.

శ్లో॥ సిద్ధిః సంస్కృత శబ్దానాం। భవేత్పంచాశదక్షరైః।
ప్రాకృతానాంచ సిద్ధిస్స్యాత్ తైశ్చత్వారింశదక్షరైః।
ఋౠవర్ణౌ వినైకారౌ। కారాభ్యాంచ దశ స్వరాః।
శషా వసంయుక్త ఙఞౌ। వినై వాన్యే హలో మతాః।

"అసంయుక్త ఙకారఞకారయోః ప్రయోగాభావాత్ సూత్రకారైర్వ్యవహారాదేవ నిర్ధారితః, 'ఙల్యే' ఇతి సూత్రేణ ఙల్ల శక్తిసంయుక్త ఙః ప్రాప్తి గకారవిధానాత్, 'ప్రాక్శ్లాఘా ప్లక్ష శార్ఙ్గే శ్లేష' ఇతి సూత్రేణ ఙాత్ప్రాగిత్వ విధేశ్చ 'క్షేం వృశ్చికే ఞ్చుర్వా' ఇతి సూత్రేణ వృశ్చిక శబ్దే 'శ్చ' ఇత్యస్య ఞ ప్రాప్తి చకారవిధేశ్చ," (షడ్భాషాచంద్రిక, ఉపోద్ఘాతము ౫ పుట.)

ఇట్లని వ్రాసిన ఋ ౠ వర్ణా విత్యాద్యప్పకవీయోదాహృత వచనమును, సిద్ధిరిత్యాదిషడ్భాషాచంద్రికోదాహృత వచనములును, వెనుక నుదాహరించిన "స్వధాక" ఇత్యాద్యప్పకవీయోదాహృత వచనమును వరరుచిహేమచంద్రాదుల వనుచు వచనములపగిదిఁ డీక్రిందిరీతిని వ్రాసి యున్నాఁడు. కాని యుపలబ్ధములగుచున్న వారి గ్రంథములలో నియ్యవి యగపడలేదు.

"శిష్య ప్రార్థ్యాత్వే కస్య చ ప్రాప్యత్వే వర్ణస్య ద్వైవిధ్యే-
శ్లో॥ స్వధాకః ప్రథమోను స్వారో। విసర్గ షోడశ స్వరాః।
స్పర్శా అంతస్థ ఊష్మాణ। శ్చతుస్త్రింశద్ధలః స్మృతాః।
సిద్ధిస్సంస్కృత శబ్దానాం। భవత్పంచాశదక్షరైః।
ప్రాకృతానాంచ సిద్ధిస్స్యాత్। తైశ్చత్వారింశదక్షరైః।
ఋ ౠ వర్ణా వినైకారా। కారాభ్యాంచ దశ స్వరాః।
శషా వసంయుక్త ఙ ఞౌ, వినైవాన్యే హలో మతాః"

ఋ ౠ వర్ణౌ హ్రస్వదీర్ఘౌ । వైజాద్యా వనునాసికా ।
శషౌచ దశతే న్యస్యానాః । ప్రాకృతోక్తిషు సర్వతః ॥

ఇత్యాది వగగుచి హేమచంద్రాది వ్యాకరణ ప్రవణోక్తిర్నాపమ్. ''
(అహోబలపండితీయము ౧౩౫ పుట) హేమచంద్రుడు శిష్ట ప్రాకృ శాఖ్యములలోని సంస్కృత వర్ణసమామ్నాయమును మనమునం దిడికొని పయికెత్తిని చెప్పినదిగాని వేసిన ప్లుతి నిషేధమును బట్టి విదితమగుచున్నదని యీరావళ్ళో వ్రాసియేయున్నాను. (౨౫౦ వి.) పట్టి హేమచంద్ర వాక్యము కీక్రింది వంతు వ్యాకరణ గ్రంథములు ములందు కానోపును.

''వర్లుతి జ న ఞాః'' (చండిక్కృత ప్రాకృతలక్షణము. ద్వితీయమగు స్వరవిధానము ౧౦ సూ.) ప్లుతి వర్ణాః జకార నకార ఞకారాశ్చ ప్రాకృతే న భవంతి. శ్లోకః —

''ఐ ఔ స్వరా ... తిశఃపశ్చాత్ । ఋ ... ౠ ఌ చతుః స్వరాః ।
అః జ ఞ న శ షా స్వరా ప్రాకృతే నైవ సిద్ధ్యతి'' ఙకారము ణకారముగాం గాని ఞ కారముగాం గాని మారును నను నిర్దేశముతో గావలయుం జాడుము నకారము సైతము ప్రాకృతమున నుండదని సూత్రించెను. ఇట్లయినను బదాది నకారము ణకారముగ మారుటయుం గలదుగాని నకారము లేదనుట సరికాదని కావలయు వట్టి ... మను హేమచంద్రుడు పాటింపకపోయె.

''నోణః'' స్వరాత్పరస్యాసంయుక్తస్య అనాదే నకారస్య ప్రాయో ణో భవతి. సమానసం = సమాణం. స హణాం (చండ. ప్రాకృ. స్వరవి 35)
''తవర్గస్య చ టవర్గా'' తవర్గస్య స్థానే టవర్గా భవతిః యథాసంఖ్యం. నిత్యం= ణిచ్చం ... .'' (చండ ప్రాకృ. వ్యంజన. వి. ౧౭ సూ.)

''ఆదేన్మ్య'' (౧ - ౩ - ౫౩) ఇత్యేను వర్తతే. ఉదే న్నకారస్య ణో వాస్యాత్. నాః=ణో, న ... ణతిః=ణతి, ... ఉన్నోరి త్యేవ(అసంయుక్తస్యేవ). న్యాయః=నాఓ'' (షడ్భాషాచంద్రిక ౫౫ పుట). ఈ పక్షమున నాతిచు యాను ములను, దుఃస్ప్రష్టయును, జిహ్వామూలీయమును గానున్నను నుపధ్మానీయమును, నిషేధింపకుండుటయు గాంణము తెలియుచున్నది. (కేనికహోబలపతి చెప్పిన సమాధానము సురాదు వ్రాయుచున్నాను. (౨౫౮ వి.)

ఇంకను బయిని వ్రాసిన ''ఋ ౠ వర్ణా వినైకారా । కారాభ్యాం'' మిత్యాదివచనము సైతము సరియైయుండలేదు. జ ఞ లు సంయుక్తతా వస్థలోం బ్రాకృతశబ్దము లందుండునని యంగీకరించుచున్న తద్వచనకర్త

వానిని వర్ణసమామ్నాయమునుండి తొలఁగించుట కేవలము నయుక్తికమై యున్నది.

(౨౫౨)—పయి వచనములయొక్కయు హేమచంద్రాచార్య వృత్తి యొక్కయుఁ బ్రమాణానిబట్టి పరిశీలింపఁగా వానియందుఁ జెప్పఁబడిన ప్రాకృత వర్ణసమామ్నాయము మహారాష్ట్రీ ప్రాకృత మాత్రమునకే యనెడి నా వ్యాఖ్యానము రూఢమూల మగుచున్నది. అట్లు కానియెడల మాగధీ ప్రాకృతియందు శవర్ణముండుట యీ క్రింది రీతిని నిర్వివాదమై యుండఁగా నయ్యాది పయిని వ్రాసిన యెల్లవచనములందును నిషేధింపఁబడుట విరుద్ధమౌ గదా. (పైనికని సర్వోబలపతి సమానాగము ౨౫౭ విషయములోఁ జూడఁ దగును.)

"స్రోః శ్లౌ" (౩-౨-౩౬) "సకార రేఫయోర్మాగధ్యాం శకార లకారౌ యథాక్రమం భవతః" (షడ్భాషా చంద్రిక ౧౮౫ పుట.) "రసో ర్లశౌ" (౮-౪-౨౮౮) 'మాగధ్యాం రేఫస్య దన్త్య సకారస్యచ స్థానే యథా సంఖ్యం లకార స్తాలవ్య శకారశ్చ భవతి.' నరే (నలే) కరే (కలే) స—హంసే, శుసం, (హంసే. సుదం,) ఉభయోః (పసలకు నుదాహృతులు) శాలశే, పులిశే (సారసే, పురుషే.) (సిద్ధ హేమచంద్ర శబ్దానుశాసనము.)

అట్లె పైశాచీ భాషలో నసంయుక్త ఞ కారము సైతము మీ క్రిందికరీతిని వెలయుచుండుటచేత నద్దానిని నిషేధించుటయు విరోధించుచున్నది.

"రాజ్ఞో ఞో వా చిఞ్" (౮-౪-౩౦౪) పైశాచ్యాం రాజ్ఞ ఇతిశబ్దే యో జ్ఞ కారః తస్య చిఞ్ ఆదేశో వా భవతి. ఉ. రాచిఞా లపితం. రఞ్ఞా లపితం. రాచిఞో ధనం రఞ్ఞోధనం (సిద్ధ హేమచంద్ర శబ్దానుశాసనము.)

అట్లె మాగధీభాషలో విసర్గ మీ క్రిందరీతిని వెలయుచుండుటచేత నద్దానిని హేమచంద్రుఁడు నిషేధించుటయు విరుద్ధ మగును గదా.

"క్షస్యఃకః (౮-౪-౨౯౬.) మాగధ్యా మనాదౌ వర్తమానస్య క్షస్య 'ఽక' జిహ్వామూలీయో భవతి. యఽకే (యక్షే) లఽకశే (రాక్షసే) (సిద్ధ హేమచంద్ర శబ్దానుశాసనము.)

హేమచంద్రుఁడుపధ్మానీయమును నిషేధింపకుండుటచేత నాతఁడు చేసిన విసర్గని షేధము జిహ్వామూలీయోపధ్మానీయములను సైతము స్పృశించు చున్న దనకతీరదు.

పయి సందర్భమునుబట్టి జిహ్వామూలీయోపధ్మానీయములేగాక విసర్గము సైతము మాధునిక వ్యాకరణములలోఁ బరిగణింపఁబడకుండుట

సరికా దనకతీరదు. హేమచంద్రాదుల వలెఁగాక వీరు మాగధ్యాదులలోఁ గల శవర్ణమును సైతము పరిగణించుటచే నిట్లు మాగధిలోనే యున్న జిహ్వామూలీయమును బరిగణింపకుండుట, పా, మాదిక మనకతీరదు.

(౨౫౩).—పయి సందర్భమునుబట్టి ఋ ౠ వర్ణా విత్యాదివచన కర్తయు హేమచంద్రుఁడును మహారాష్ట్రీ ప్రాకృతవర్ణ సమామ్నాయమును మాత్రమె యుద్దేశించి చెప్పిరనుటకు సందేహములేదు. కాని యాపక్షము నందును "ఋ ౠ వర్ణా విసే" త్యాది వచనకర్త, మహారాష్ట్రీ ప్రాకృతమునలేని విసర్గమును నిషేధింపకుండుట యుక్తముకాదు. ఇఁక నట్లు నిషేధించినచో సంస్కృతవర్ణ సమామ్నాయ మేఁబది వర్ణములలోను బదునొకండు వర్ణములు నిషిద్ధములై, "ప్రాకృతానాంచ సిద్ధిః స్యాత్, త్రైశ్చత్వారింశ దక్షరైః" అను వాక్యము పరాస్తము కాఁగలదు. ఇంక విసర్గమును నిషేధించినను శిక్షాప్రాతిశాఖ్యముల ననుసరించిన హేమచంద్రుఁడీపట్టున జిహ్వామూలీయోపధ్మానీయములు రెంటిని సైతము నిషేధింపకుండుట సరికాదు. మఱియు నీ క్రిందిరీతిని మహారాష్ట్రీ ప్రాకృతమునందు 'ఐ' కారము వెలయుచున్నదిగాన తిప్పనందున ఋ ౠ వర్ణా విత్యాదివచన కర్తయు హేమచంద్రుఁడును 'ఐ' కారమును నిషేధించుటయు సరికాదనక తీరదు.

'అయి ఐ' (౧-౧-౭౮) అయీత్యర్థే ఐ ఇతి, వా, ప్రయోజ్యమ్. అతఏవ వచనాన్నైకాన్యాపి ప్రాకృతే ప్రయోగః - ఐ సహి. పక్షే, అఇ సహి, (అయిసఖి) (షడ్భాషా చం. ౧౬౮ పుట.)

"అయూ వైత్" (౮-౧-౧౬౯) "అయిశబ్దే ఆదేః స్వరస్య పరేణ సస్వర వ్యంజనేన సహ ఐత్ వా భవతి. ఐ, బీహేమి. అఇ ఉమ్మత్తిఏ (అయి ఉన్మత్తే) వచనాన్నైకాస్యాపి ప్రాకృతే ప్రయోగః" (సిద్ధ హేమచంద్ర శబ్దానుశాసనము).

• పయి సందర్భమునుబట్టి "ఐ ఔ లుగిలవని చిన్నయసూరి వ్రాసెను గాని ఐ ఔ లే ప్రాకృతమునందును గనఁబడలేదు" అనెడి యాధునిక వైయాకరణ వాక్యము సరికాదనకతీరదు.

ఇఁకఁ బయి సూత్రములనుబట్టి 'ఐ' కారమును నిషేధింపనియెడలఁ జత్వారింశత్సంఖ్య కుదురుపడనేరదు.

శిక్షా ప్రాతిశాఖ్యముల ననుసరించిన హేమచంద్రుఁడు దుఃస్పృష్టమును, ద్విధాక ఇత్యాదివచనమున 'శోష్మాణః' అనుపాఠము నంగీకరించిన

ఋ ౡ వర్ణా వినేత్యాది వచనకర్త యలఘు లకారమును, నిషేధించి యుండ నందున హేమచంద్రుని మతమున దుఃస్పృష్ట లకారమును, వచనకర్త మతమున నలఘు లకారమును ప్రాకృత వర్ణసమామ్నాయమునఁ గలవని తేలుచున్నది.

(౨౫౪)—కాని దుఃస్పృష్ట డకారము (ళ) ప్రాకృతమున నున్నదనుటకు నిదర్శనము లగపడవు. ఇందును గూర్చి లేదనుటకుఁ గొన్ని నిదర్శనములు కనుపట్టుచున్నవి. సంస్కృత శబ్దములలో దుఃస్పృష్ట డకారము ళకారముగా మాఱి నానాటికింకను లకారరూపము నందిన ప్రాకృతాభాసవచనములు ప్రాకృతమునఁ గలవని యీక్రింది సూత్రములవలన దెలియుచున్నది. (వి. ౧౫౬.)

“టోఽస్పృష్టే ళాదోలః” (౧-౩-౨౮) “త్రివిక్రమ వృత్తే. ఇతిళాదా టోఽస్పష్టస్య లత్వంతు స్యాత్. గుడః = గుళో - గులో.”

“లృతోఽనుబంగే” (౧-౩-౩౦) “క్లృప్తే (సంయుక్త స్యాద్యా వర్తమానస్య) ఋతః పరస్య లస్య లకారో భవతి, అనుబంగే లస్యా గణో వర్ణయుత్వా. లిత్త్వాన్నిత్యమ్. గలుబుః = గలుబో” (షడ్భాషా చంద్రిక. ౫౭-౫౮-పుటలు.)

“డోలః” (౮-౧-౨౦౨) “స్వరాత్పరస్య సంయుక్తస్యానాదేర్డస్య ప్రాయో లో భవతి, బడవాముఖమ్. వలయాముహం, గరుడో=గరులో.
(సిద్ధహేమ చంద్రశబ్దానుశాసనము ౭౮ పుట).

(౨౫౫)—ఇట్టి యలఘు లకారోచ్చారణము సంస్కృతమున నన్నయ భట్టు నాఁటి కున్నదనుట నిశ్చయమైనను నన్నాతికి వర్ణసమామ్నాయమునఁ బృథగ్గణనము చేయుట “అనుప్రదానాది” త్యాది వ్యర్థశైల్య ప్రతిపాదక మూలకారికకే గాక నన్నయసిద్ధాంతమునకును విరుద్ధమని మే మీ పట్టున విశదీకరించియే యున్నాము. (పి. ౧౫౮) కాన నట్టి యలఘు లకారమును (ళ) జేర్చి నన్నయ భట్టారకుఁడు సంస్కృతమునను వర్ణము లేఁబదియని చెప్పె ననుట కేవలము నసంగతము గదా.

పయి సందర్భమును బట్టి ప్రాకృత భాషాభేదములయొక్క వర్ణసమామ్నాయ సంఖ్య నలువది యనుట యెట్లును బొసఁగ నేరదనియు, మహారాష్ట్రీ ప్రాకృతమునకు సైతము హేమచంద్రుఁడును ఋ ౡ వర్ణా వినేత్యాది వచనకర్తయుఁ జెప్పిన రీతిని చత్వారింశత్సంఖ్య కుదురుపడ నేరదనియుఁ జెప్పుటకు సందేహము లేదు.

కాఁబట్టి నా రచించిన కారికయందువ్వున 'ఋ ౠ ఌ ౡ ఐ ఔ శ ష వర్ణములును దుఃస్పృష్ట ఌకారమును (ఌ) విసర్గమును దప్పఁ దక్కిన యేఁబది సంస్కృత వర్ణసమామ్నాయములోని నలువది వర్ణములును మహారాష్ట్రీ ప్రాకృతమునకు వర్ణసమామ్నాయమని చెప్పుటయె యుక్తమని గ్రహింపవలయును.

(౨౫౬)—ఈ క్రింది చండకృత ప్రాకృతలక్షణ గ్రంథమునుబట్టి 'ఐ ఔ' లును మహారాష్ట్రిలో గలవని శంకించుట కవకాశ మగపడుచున్నది. "ఐదౌతౌ చ కేషాంచిన్మతే భవతః. కైతవమ్ = కైతవం. సౌన్దర్యమ్ = సౌఅరిఅం. కౌరవాః = కాలవా ..." (చండ-ప్రాకృ. స్వరవిధానం ౧౫ సూ.)

కాని పయివానిలోని 'కాలవా' అను నుదాహృతినిబట్టి యిట్టి రూపములు పైశాచి మాగధీ ప్రాకృతవిషయము లయియుండవచ్చునని యూహింపవలెను. "పైశాచ్యాం రణయోర్లనౌ" పైశాచ్యాం రేఫస్య లకారో భవతి. ... ..." "మాగధికాయాం రసయోర్లశౌ" (౨౩ సూ.) 'మాగధికాయాం రేఫసకారయోర్లశౌ భవతః ... ..." (చండ. ప్రాకృ. వ్యంజనవిధానము ౨౨—౨౩ సూ.)

ఈ క్రింది హేమచంద్ర గ్రంథమునుబట్టి 'కౌరవా' అనియే యున్నదని శంకింపరాదు. "ఐదౌతౌ చ కేషాంచిత్. కైతవమ్=కైఅవం. సౌన్దర్యమ్= సౌఅరిఅం, కౌరవాః = కౌరవా (సి. హేమచంద్ర శబ్దానుశాసనము ౮ అధ్యాయము ౧ పా. ౧ సూ. త్రివిక్రమవృత్తి) ఈ హేమచంద్ర వాక్యములు వెనుక వ్రాసినట్టి (౨౫౧ పు.) యీ చండకృత ప్రాకృత లక్షణ గ్రంథమునుండి యెత్తి వ్రాసినవే గాని యిందు వ్రాయబడిన "కౌరవా" అనుచో "కాలవా" అనియె యుండవలయుననుట సద్వాక్య ప్రతీతినిబట్టియె విశదమగుచున్నది గదా. ఇచట నేగాక 'సౌన్దర్యము' అనుచోట నియమము తప్పుచున్నది. అచట "సౌదర్యమ్" అని యుండవలయును. 'సౌన్దర్య' శబ్దములోని దకారము నకార సంయుక్తమగుటచేత "కగచజతదపయవాం ప్రాయో లుక్" (చండ - ప్రాకృ - వ్యంజనవిధానము ౧౦ సూ.) 'స్వరాత్ పరేషా మనాది భూతానా మసంయుక్తానాం కగచజతదపయవాం ప్రాయో లుగ్భవతి" అను నియమమును బొంది లోపింపనేరదు గాన "సౌఅరిఅం" అను రూపమె సిద్ధింపదు గదా.

(౨౫౭) మఱియుఁ జండుఁడును హేమచంద్రుఁడును 'ఐ ఔ' ల స్థితి సమ్మతము కాకుండుటచేత నే 'కేషాంచి' చ్ఛబ్దముతో నిరసించిరి. ఆ కారణమునను

నవి వాఙ్మయమున మృగ్యములగుటచేతను జండ హేమచంద్రులెగాక వరరుచి వాల్మీక్యాదులు సయితము నట్టి రూపములకు సూత్రరచనముచేసి సాధింపరైరి. కాఁగానే నన్నయ భట్టారకుఁడు సయితము వానిస్థితిని బాటింపఁడయ్యెనని చెప్పినను జెప్పవచ్చును. ఇఁక వెనుక నుదాహరించిన 'అయి ఐ' అను వాల్మీకి సూత్రము చెప్పిన 'ఐ' శబ్దము మహారాష్ట్రీ ప్రాకృతమునఁ గలదనక తీర నందును 'ఐ' కార నిషేధము సరికాదను నాక్షేపము తగులక తీరకున్నది. అయినను నట్టి శబ్దమొక్కటిమాత్రమె సాక్షికముగా నుండుటచేత తద్దానిని నన్నయభట్టారకుఁడు పాటింపఁడయ్యెనా యని యాలోచింపవలసి యున్నది. లేదా ప్రమాణీకుఁడగు నన్నయ భట్టారకునంతమాత్రపు లోపమును నంగీకరించుటకన్న 'అయి ఐ' అను సూత్రముచేత సిద్ధించుచున్న 'ఐ' శబ్దము సంస్కృత శబ్దగతము కాదనియు నయ్యది ప్రాకృత వ్యాకరణ సూత్రసిద్ధమనియు, సంస్కృత శబ్దగతములగు నేఁబది వర్ణములలోను నేయే వర్ణములు సంస్కృతభవములగు మహారాష్ట్రీ ప్రాకృత శబ్దములలో లోపించునో లేదా వర్ణాంతరములుగాఁ బరిణమించునో యని మాత్రమె యావర్ణములనుచు 'ప్రకృతేస్తుతే దశోనాః స్యుః' అని యిట్లు నన్నయభట్టారకుఁడు సూత్రించెననియుఁ జెప్పుట యుక్తతరమై యున్నది. పరిశీలింపఁగా 'అయి ఐ' అనుచోట "అయి అఇ" అను పాఠము గ్రంథకర్తృనిర్దేశిత మేమోయనియు 'ఐ' అను పాఠము లేఖకుల ప్రమాదకృత మేమోయనియుఁ దోఁచెడిని. (చూ. ౭౯ VII వి.)

(౨౫౮)— [illegible] సంశీలుఁడు "ప్రకృతేస్తు తే దశోనాః స్యుః' అను సూత్రమును బ్రాకృతభాషా షట్కర్ణసమామ్నాయపరముగా సమన్వయించుటకయి యత్నించు సందర్భమునఁ జాలపడు కష్ట మార్గమునె త్రొక్కి యున్నాఁడు.

"ప్రకృతేస్తుతే దశోనాః స్యురితి—దశవర్ణా ఊనాయేషాం తే - దశోనాః-ప్రకృత్యాం దశోనాస్తే పంచాశద్వర్ణా భవంతి. ప్రాకృతశబ్ద నిష్పత్తిశ్చత్వారింశద్వర్ణైరిత్యర్థః. తత్ర ఊనా దశవర్ణాశ్చ ఋ ౠ ఌ ౡ ఐ ఔ వర్ణౌ పదసంయుక్త ఙ ఞ శ ష విసర్గోక్తంచ భాషా శబ్దానుశాసనే, శషావసంయుక్త ఙ ఞ ఇతి. [దీనినిబట్టి హేమచంద్రుని శబ్దానుశాసనము నీతఁడు చూడలేదనియు నట్టి గ్రంథముగలదని మాత్రము వినియుండెననియుఁ దోఁచుచున్నది. "శషా వసంయుక్త ఙఞా విత్యాదికారిక సిద్ధహేమచంద్ర శబ్దానుశాసనమున లేదు. దాని యభిప్రాయము మాత్రముగలదు. (౨౫౦ వి.) శషావిత్యాదికారిక గ్రంథాంతరములోనిది - షడ్భాషా చంద్రికలో నగపడు

చున్నది. (వి ౨౪౧)]. తేనశుల్కేజ్జమిత్యాది సూత్రనిష్పాదితానాం 'సుజ్ఞో, మజ్ఝులో' ఇత్యాదరూపాణాం సంయుక్త జ ఞ వర్ణాన్విత త్వేపి నకశ్చిద్దోషః [ఋ ౠ ఌ ౡ ఐ ఔ వర్ణా అసంయుక్త జ ఞ గా వర్ణాన్విత త్వేపి నకశ్చిద్దోషః' అని ముద్రితాహోబల పండితీయములో నున్నది. గ్రంథభ్రంశ జనితమగు నీయసంగతినైనఁ జూచికొనక 'మక్షికే మక్షికా' 'ముక్కస్య ముక్కోల్లేఖః' అనునట్లు గాఁ డీక వ్రాయఁబూనిన శ్రీరం భట్టాద్రి శాస్త్రులు గారు "ఋ ౠ ఌ ౡ ఐ ఔ వర్ణములు సంయుక్తములుగాని జ ఞ గ వర్ణములు ఇతర వర్ణములతోఁ గూడినను దోషము లేదు." అని వ్యాఖ్య చేసిరి. (ఇచటి వ్యాఖ్యయెల్లఁ జాలవఱకిట్లే యున్నది. ఇచటి గ్రంథపాతమును నా యొద్దనున్న లిఖితమాతృకనుబట్టి పైరీతిని సవరించి వ్రాసితిని)]. శ ష వర్ణ నిషేధస్య సంస్కృతీయ విషయత్వేన "స్రోః శ్లా" వితి మాగధ్యాం శ వర్ణస్య విద్యమానత్వేపి నవిరోధః. (శోభనమ = శోభణం.) ప్రాకృత్యాం విసర్గస్య సద్భావేపి 'ఛః కి' ఇతి సూత్రే ప్రోక్త స్థానికస్య జిహ్వామూలీయస్య సత్త్వాత్ తస్యాపి విద్యమానతుల్యతేతి తావన్మాత్రా శయేన భాషాశబ్దానుశాసనగ్రంథే దశస్వరా ఇత్యుక్తమితి తత్తాత్పర్యాం తాత్పర్య విదో విదాంకుర్వంతు." (అహో ౧౨౮-౧౩౯ పుటలు).

పయిరీతిని 'ఛః కః' అనుమాగధీ సూత్రముచేతఁ బ్రాకృతవర్ణ సమామ్నాయములో విసర్గస్థితి నంగీకరించుటనుబట్టి పరిశీలించునపు డహోబలపతి ప్రాకృతభేద షట్కసామాన్యమునకు వర్ణసమామ్నాయము నలువదియక్షరములని సాధించుటకు యత్నించినట్లు తోఁచకమానదు గదా. అట్లయినను నీ పక్షమునకు వెనుక నుదాహరించినరీతిని 'రాచిఞాలపిలెమ్' అని యిట్లు పైశాచీభాషలో నసంయుక్త ఞకారము నయితము వెలయుచుండుట బాధకమె యగుచున్నది. ఈ ఞకారము సంస్కృత శబ్దగతమె యగుటచేత నాతఁడు త్రొక్కిన మార్గమున సమాధానాంతరము లభింపనేరదు.

(౨౪౯)—అహోబలపతియు 'శోష్మాణః' అను పాఠము నంగీకరించి ద్వ్యాధాక ఇత్యాది శ్లోకము చెప్పిన (పే. ౨౧౭) న లఘు లకారమునకు సంస్కృతవర్ణ సమామ్నాయమునఁ బృథగ్గణనము చేయువాఁడును, నట్టి యలఘు లకారమును నిషేధింపని కారణమునఁ బ్రాకృతవర్ణసమామ్నాయమునందును నద్దానిని బరిగణించువాఁడును నగుటచేత నయితమీతని సమన్వయము నన్నయభట్ట సిద్ధాంత విరుద్ధమై యగ్రాహ్య మగుచున్నది. వర్ణవైశేష్య లక్షణములను బ్రతిపాదించు 'అనుప్రదానా' దిత్యాదికారికను బట్టియు 'లఘుత్వా లఘువశ్చేతీ' త్యాది చింతామణి కారికనుబట్టియు నంతస్థముల

లఘ్వ లఘువులకుఁ బృథగ్గణనము చేయుట సరికాదని యీయాలోచన విపులముగాఁ జర్చించి చూపియేయున్నాను గదా. (సూ. ౧౮౯).

ఈ లఘు లకారమునకు సంస్కృతమునందు వలెనే ప్రాకృతమునందును పృథగ్గణనము వలనుపడదని మాత్రమె నా యభిప్రాయము కాని యది ప్రాకృతమున లేదని కాదు. సంస్కృతమునందు వలెనే ప్రాకృతమునందును సంస్కృత సమములలో 'కోమళ్', మొదలగు శబ్దములలో నయ్యది యున్నదనుటకు విప్రతిపత్తి యేమియు లేదు. కాబట్టి యది గల దనుట కుపపత్తి స్థాపితమగుచున్నది. పైశాచిభాషలో నట్టి లఘు లకారమునకు లఘూచ్చారణమె గలదని యీ క్రింది ప్రాకృత వైయాకరణులు సూత్రించియున్నారు.

"ళోల" (౩-౨-౪౮) "పైశాచ్యాం ళకారస్య లకారస్స్యాత్ - సలమా, కోమలో, ..." (షడ్భాషాచంద్రిక. చెన్నపురి ప్రభుత్వ లిఖిత పుస్తక భాండాగారము. Cl-No-35-1886 సంవత్సరము ప్రాచ్య విద్యాలయమున ముద్రితము)

(౨౬౦)— ఈ విషయమున నభిప్రాయభేదములు గలవు. పైశాచీతర ప్రాకృతములలోను లఘు లకారము లేదనియు పైశాచీ ప్రాకృతమునందు మాత్రమె లఘు లకార స్థానమున లఘులకారము 'లోళః' అను సూత్రముచే సిద్ధింపఁబడుచున్నదనియు చెప్పుచు కొందరు వ్యాకరణులు క్రింది కీతిని బయి సూత్రమును దాని యుదాహరణమును దాఖలుచేసి ముద్రించుచున్నారు.

"లోళః" (౩-౨-౪౮) పైశాచ్యాం లకారస్య ళకారస్స్యాత్. కమళో, కోమళో, మకరో, (1916 సంవత్సరమున ముద్రితమగు బాంబాయి గవర్నమెంటు గ్రంథమాల, షడ్భాషాచంద్రిక).

"లోళః" (౮-౪-౩౦౮) పైశాచ్యాం లకారస్య ళకారో భవతి- సీళం—కుళం—జళం—సళిళం—కమళం. (1900 సంవత్సరమున ముద్రితమగు బొంబాయి గవర్నమెంటు గ్రంథమాల, 60 నెంబరు పుస్తకము. చెన్న-విశ్వ-పుస్తక భాం. సిద్ధహేమచంద్ర శబ్దానుశాసనము.)

ఇట్లుండఁగను సీ శబ్దానుశాసన పుస్తకములోని పాఠాంతరములుగఁ బై "సీళం" మున్నగు శబ్దములు లకార ఘటితములుగఁ జూపఁబడియున్నవి. ఇంతియకాక యీ సూత్రమున కుదాహరణముగఁ జూపఁబడిన కుమారపాల చరితములోని 'కిలజేతవ్వా' (౮ సర్గము - ౬ శ్లోకము) అను శ్లోకము

నందును, "కిల—లోలః" (౩౦౮) అనెడి యద్దాని వివరణమునందును లకారఘటితరూపములె యగుపడుచున్నవి. భామహకృత ప్రాకృత ప్రకాశమునఁ (ఇది వరరుచి సూత్రములకు వృత్తి) జూపఁబడిన టిప్పణమునందు 'లోలః' (౮—౪—౩౦౮) 'లకారస్య లకార ఏవ - సీలం, కులం— సలిలం' అని యిట్లు పఱు హేమచంద్ర సూత్రమును, దాని వృత్తియు నుదాహరింపఁబడియున్నవి. (౧ం పరిచ్ఛేదము, ౧౨౭ పుట.)

పఱు రీతి రఘునాథ ప్రాకృత పండితు లీవిషయమున భిన్న భిన్నాభిప్రాయులగుచు వారి వారికి సమ్మతములగు రీతులను ముద్రింపించుటం జేసి వాస్తవికి హేమచంద్రుల సూత్రములగు పాఠము లెవ్వియో నిర్ణయించుట దుశ్శకమై యున్నది.

ఇటీవలి పండితులు వెనుక నుదాహరించిన "రలయో ర్లడయో స్తథా ల్లళయో" రిత్యాది భోజరాజ వచనముచేఁ బూర్వ సంస్కృతమునందె చాల కాలము క్రిందట—నిస్సందేహముగా హేమచంద్రునికిఁ బూర్వకాలమున— తెలిసియున్న యీ మూలము లకారమున విధానము లేకయే ప్రాకృతమున లకారళకారములన్నవి యుక్తిమూలము గానేరదు. సంస్కృతాంధ్రము లందువలెనే ప్రాకృతమున నను విధాన మున్నఁజేసినచో యీ లక్ష్యముల ఘటనలు సమర్థింపఁజాలము నిలుచునేమో. అట్లు గానిచో పైశాచీ భాషలో మాత్రము తప్పకమున నలకు లకార విధానము చేసినేల ?

మఱియుఁ బైశాచీ ప్రాకృతమునఁ బూర్వాచార్యుల చోట్ల నెల్ల నంతట లకారము ... ద్రావిడ వాఙ్మయసూత్రముల ... సంస్కృతమును బోలిన యుచ్చారణము గల మూలము లకారమునకు లఘుల విధానము చేయఁబడెను పక్షమె పైశాచ ప్రక్రియకు సహజమైయుండునని యీ సందర్భమున వ్రాయవచ్చును. లక్ష్యలక్షణ లకారములు రెండును ... మూలము తేనైనను గాలక్రమమున ద్రావిడ మూర్ధన్యళకార ... లఘు లకారమునకు కట్టి యుచ్చారణము సంభవించె నేమోనని యీ వఱకు వ్రాసియే యున్నాను.

పైశాచీ భాషలోని దంత్య విధానములు

"నో ణనోః పైశాచ్యామ్" (౩—౨—౮౩) "పైశాచ్యాం భాషాయాం ణకార నకారయోః నకారో భవతి—ఉ. రామేన (రామేణ) ణకార

చి॥ శ్లో. షట్త్రింశ దత్ర తేఽన్యే।
చాను ప్రవిశంతి శబ్దయోగవశాత్।
ద్వివిధా ది దు దే దో తోఽ;
చోవక్రతమా వనుస్వారా।
క గ చ జ యు గ ట డ ణ త ద న,
ప బ మ య ర ల వ స హ శంతు హాల్వర్గః॥

స్యాపి ప్రసక్తానాం విధానం నానాదేశభాషాణామ్— " (షడ్భాషాచంద్రిక - ౧౮౮ పుట.)

"టోస్తుతు" (౩—౨—౫౧) "పైశాచ్యాం టు ఇత్యేస్య తు ఇతి వాస్యాత్ - పటుకః = పతుకో, కుటుంబం = కుతుంబం, పటుదేహః = పతు దేహః—(షడ్భాషాచంద్రిక) ౧౮౯ పుట.)

(౨౬౧) వ్యాఖ్య—షట్త్రింశదిత్యాది-అత్ర = ఈ యాంధ్రభాష యందు. షట్త్రింశత్ = ముప్పదియాఱు వర్ణములు, అగును. తేచ = ఆ ముప్పదియాఱును, అనగా ముప్పదియాఱింటిలో నున్న సంస్కృతాక్షరములును. అన్యేచ = ఆ ముప్పదియాఱింటికంటె నితర సంస్కృతాక్షరములును, శబ్దయోగవశాత్ = సంస్కృత సమశబ్ద ప్రయోగములవలన, అనుప్రవిశంతి = ప్రవేశించుచున్నవి. ఉ. పిత్రాణాము, క్లప్తము, శాస్త్రము, ఆజ్ఞ, దుఃఖము, శంక, షండము మొదలైనవి.

ఆంధ్రమున గల యీ ముప్పదియాఱు వర్ణములను జెప్పుచున్నారు. ద్వివిధాః = ప్రహ్రస్వదీర్ఘ రూపములగు, అదిదు దేదోతః = 'అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఒ ఓ' అను వర్ణములును, వక్రతమౌ = ఐ ఔ లును, అనుస్వారౌ = పూర్ణానుస్వార ఖండానుస్వారములును, ఏవం = ఆంధ్ర వర్ణ సమామ్నాయము నందలి యచ్చులగు యున్నవి.

కగ = కకార గకారములును, చజయుగ = చకార ఛకార జకార ఝకారములును, ట డ ణ ... శంతు = టకార డకార ణకార తకార దకార నకార పకార బకార మకార యకార రేఫ లకార వకార సకార హకార శకారము లనునవ్వియు, హాల్వర్గః = ఆంధ్ర వర్ణ సమామ్నాయమందలి హల్లుల సముదాయము.

"వక్రతమా వథాఖ్యనుస్వారా" అనుపాఠమునకుమున ఖండపూర్ణానుస్వారములు రెండును హల్లులలోని వేయని యూహింపనగును. "అనుస్వారో వ్యంజనం వాస్వరంవా" అను ప్రాతిశాఖ్యసూత్ర మట్టిసమన్వయమున కాధారము కాగలదు.

(౨౬౨)—పయిసందర్భమునుబట్టి, యచ్చాంధ్రమున (ఆంధ్ర దేశ్య తద్భవములందు) వర్గయుక్కులనఁగా 'ఖ ఛ ఠ థ ఫ ఘ ఝ ఢ ధ భ' అను మహాప్రాణవర్ణములు లేవని తేలుచున్నది. తమిళదేశ్య తద్భవములలో నయితే మీ వర్గయుక్కులు లేవు. కర్ణాటదేశ్య తద్భవములలో నయితే మివి సాధారణముగా నుండవని నాగవర్మ యీ క్రిందివిధమునఁ జెప్పియున్నాఁడు.

"నాత్ర ప్రాయేణ వర్గాణాం ద్వితీయ చతుర్థాః" (కర్ణాటభాషాభూషణము, సంజ్ఞా. వి. ౧౧ సూ.) వృత్తి "... . ప్రాయేణేతి వచనాత్ సంఖ్యానుకరణాదౌ దృశ్యంతే... .. ఇర్ఛాసిరం (రెండువేలు)... ..ఘణ నె... ...". కర్ణాటశబ్దములలో [illegible] కేశిరాజున్ను సంఖ్యావాచకేతరము లందును నీ వర్గయుక్కు [illegible] యీ క్రిందివిధమునఁ జెప్పెను.

సూ. "ఒలవుమహాప్రాణ [illegible] కర్ణాట భాషెయొళ్ కెలవుని శ్రో। జ్జ్వలమాగి ... ..." (అక్షరసంజ్ఞా ప్ర. ౧౫ సూ.) .. ..ఖ్ఖాణం, దెఖ్ఖాం...

ఇట్లయినను కర్ణాటభాషా [illegible] ప్రసిద్ధమై యుండుట చేత నీ వర్గయుక్కుల [illegible] ప్రయోగములు గలవా లేవా యని విచారి [illegible].

ఇట్లే తెలుఁగు [illegible] వర్గయుక్కులు గలవని యర్వాచీనులు తలంచు [illegible] యచ్చాంధ్ర [illegible] ములు [illegible] యని [illegible]

ఖడ్డి(దే)=[illegible].
ఖాణము-(వై.గ్రా.)=[illegible]
ఖణించు } (దే)=[illegible].
ఖణేల్లు }
ఖరి } (దే)=నేర్పరి
ఖరు }
ఖరె }
ఠవళి(దే)=మానసము.
ఠవిణ(దే)=[illegible].
ఠింగణ(దే)=బాలుడు.
ఠీవి(దే)=వైభవము.
ఠేవ(దే)=ఒప్పిదము.
ఠోలో(దే)=తెగ.

థాపు(వై-గ్రా)=స్థానము.
థాయి(వై-గ్రా)=స్థాయి.
ఝఘుఝఘుము(దే)=మిక్కిలి-వ్యాపించు.
ఝఘుఝఘుల(దే)=సామర్థ్యము, వ్యాపనము.
[illegible](దే)-వ్యాపనము.
ఢింభి-(దే)=[illegible].
[illegible](వై.గ్రా.)=[illegible].
[illegible] (కన్నడభాషలో [illegible]).
ఫెళ్లు } =ధ్వన్యనుకరణ శబ్దము.
ఫఠిల్లు }
ధాంధూమితి=ధ్వన్యనుకరణము.

పయిరీతిగల శబ్దములలో తాయి మున్నగు వైకృతములం దట్టి యనాంధ్రవర్ణము లుండుటచేతఁ గావలయునవి 'గ్రా' అను చిహ్నముతో (గ్రా = అనింద్యగ్రామ్యము) శబ్దరత్నాకరమున నుదాహరింపఁబడినవి. రోజు, వజీరు మున్నగు పదములు హిందుస్థానీపదములనియు, రోడ్డు మున్నగునవి యాంగ్ల పదములనియు శబ్దరత్నాకరమున వ్రాయఁబడి యుండఁగాఁ బయిని వ్రాసిన ఖడ్గి ప్రభృతు లన్యదేశ్యములుగ నుదాహరింపఁ బడకుండుటం జేసి యవి యనాంధ్ర దేశ్యములే యనుట శబ్దరత్నాకర హృదయమని చెప్పుటలో సందేహముండదు. అట్టియెడల నా ఖడ్గి ప్రభృతిశబ్దములు సయితి మనాంధ్రవర్ణయుక్తము లగుటం జేసి యవి మాత్రమేల యనింద్యగ్రామ్యములుగా నుదాహరింపఁ బడవయ్యెనో తెలియరాకున్నది. శబ్దరత్నాకరమునం దగపడుచున్న యింకొక సంప్రదాయమును బట్టి చూచిన ఖడ్గిప్రభృతులు 'కిడ్డి' మున్నగు రీతినైన నుదాహరింపఁ బడవలసి యుండెను. వీనిలోని మహాప్రాణ వర్ణస్థితి ననఁగా వర్గయుక్కులస్థితిని సమర్థించెడి ప్రాసాదఘటిత ప్రామాణిక ప్రయోగములను శబ్దరత్నాకరము చూపియుండలేదు. కాని యప్పకవి వర్గయుక్కులు ప్రాసమగునపుడు [illegible] నుదాహరించు సందర్భములో నిచ్చిన ప్రయోగములలో నొక రెండు ప్రయోగము లగపడుచున్నవి. "టవర్గద్వితీయమునకు తైత్తిరీయ [illegible] వ్యాఖ్యానములోని [illegible] ప్రయోగము.

కం. [illegible] భైరవుని శిఖికంఠ విశాలాక్షి దండకరు జాహ్నవి వైకుంఠ [illegible] గురుని లోలా [illegible] భూవరుఁడు పాడగనిమ్ము"

(అప్పక. ౨ ఆ. [illegible])

టవర్గచతుర్థమునకు [illegible] చార్యుల [illegible]మునందు—

గీ. [illegible] భేరికాధ్వాన [illegible] మున్ను మ్రొట్ట నాశఁబంబు [illegible] గాచు సౌగంధికంబుఁ దేఁగలరె యొకులు (అప్పక. ౨ ఆ. [illegible] పద్య.)

ఇట్టి ప్రయోగములనుబట్టి యచ్చాంధ్రపదముల వర్గయుక్కు లుండుట ప్రాచీనమహాకవి సమ్మతము కాకున్నను నర్వాచీనకవిసమ్మతమనుటలో సందేహము లేదనియు, గర్ణాటమునందువలెనే తెల్గునందును గాలక్రమమున వర్గయుక్కులస్థితి యరుదుగ వాడుక కెక్కెననియు నంగీకరించుట యుక్తమని తోఁచుచున్నది.

ధ్వన్యనుకరణశబ్దముల నుదాహరించుటలో సయితము శబ్దరత్నాకరమున నొక నియమ మగపడకున్నది. కటిల్లు పెటిల్లు మున్నగు కొన్నిశబ్దములు వర్గయుక్కులతోడనే యంగీకరింపఁబడియున్నవి. అవి యనింద్యగ్రామ్యములని వ్రాయఁబడలేదు.

"కఠిల్లు, దే-వి. హతియందగు ధ్వన్యనుకరణము ... ..."

"పెఠిల్లు, దే-వి. 1 హతియందగుధ్వన్యనుకరణము ... ... 2 పిడుగుపడుట యందగు ధ్వన్యనుకరణము. (ఆమ్రేడితమునందు పెఠిల్లు పెఠిల్లు. పెఠిల్లు పెఠిలు "క॥ ధళధళమెఱపులు మెఱయఁగఁ । బెళబెళ నుఱుముచుఁ బెఠిల్లు పెఠిలునఁ బిడుగుల్ । నలుగడఁబడ బెసిదపుధారలుగల బలువాన జలధరంబులు గురిసెన్॥ కళా. ౪ ఆ.)" (శబ్దరత్నాకరకోశము)

ఈ యుదాహృతిలోని ధళధళశబ్దము శబ్దరత్నాకరమున నుదాహరింపఁబడలేదు. (అప్పకవి చూపిన ధ్రాంఘమిత శబ్దములును లేవు) సరిగదా యది తళతళ శబ్దముగా మార్పఁబడినట్లును దోఁచుచున్నది.

"తళతళ - దే-వి ... ... మెఱయుటయందగు ధ్వన్యనుకరణము-" క॥ ... పార్థునిపై స । గ్గలిక నడరెఁ దాఁచిపిడము । తళతళమని మెఱయఁ గురుపితామహుఁ డధిపా॥ భా. భీష్మ. ౨ ఆ. (శబ్దరత్నాకరకోశము).

ఇచట నీటిమార్పు మాత్రమే యగుపడియున్నను నీక్రింద వ్రాయు చేతగల కొన్నిచోటుల పట్టువేయుటకు కవిలోక వకృత్యమని చెప్పక తీరకున్నది.

"గుబాలు. దే-వి. 1. గుభేలుయొక్క రూపాంతరము "గుబాలునన్ లకుముకుల్ క్రుంగ్రపడుచు లేచు" ఆము. ౧ ఆ. 2. గుబలుటయందగు ధ్వన్యనుకరణము. "నగులు గుబాలుగా బగిల" శేష. ౧ ఆ.. ...(శబ్దరత్నాకర)
"గుభేలు - దే. వి. 1 పడుటయందగు ధ్వన్యనుకరణము. క॥ మఘవాహితుఁడున్ । దనరారునఁ దేలోబంగి । బెనుగుబ్బలిపడినగతి గుబేలునఁ బడియెన్" రామా. ౮ ఆ." (శబ్దరత్నాకరకోశము).

"దిం దిం. దే. వి. దిమిదిమి యొక్క రూపాంతరము." (శబ్దరత్నాకరము).

"దిమి దిమి. దే. వి. మద్దెల మ్రోఁతయందగు ధ్వన్యనుకరణము. "దిమి దిమి యనుచు మద్దెల మ్రోయ" పా. రా. కిష్కిం. కాం." (శబ్దరత్నాకరము).

"బోరు. దే. వి. వాన కురియుటయందగు ధ్వన్యనుకరణము. (వాన బోరున కురియుచున్నది). ..." (శబ్దరత్నాకరము).

శబ్దగతములగు వర్గయుగ్వర్ణములను మార్చుటలో నింకను ననేక స్థలములందు శబ్దరత్నాకరకర్త యిట్లు యపమార్గమునఁ బోవుచు వచ్చెను.

"మక్కా. వై. వి. యావన దేశమునందలి ముఖ్య పట్టణము. * (ఈ పువ్వు గుఱుతుచేత దీని ప్రకృతియొక్క యర్థ మీ వికృతిలో మాఱినదని తెలుపఁబడుచున్నది)." (శబ్దరత్నాకరము).

“ మక్కా- (వికృతి) ద్వీపాంతరమునందలి యొక పట్టణము. * (ప్రకృతి) **మఖ.** ” (వైకృతదీపిక).

“ **మఖ.** ... లి - పుం - ము. 1 యజ్ఞము. 2. ఒకానొక దేవి.” (శబ్దరత్నాకరము).

ఈయు సాదృశ్యమును బట్టి మక్కా- శబ్దము వైకృతమనియు స్థలవిశేష వాచియగు **మఖ** శబ్దము ప్రకృతిగాఁ గలదనియు శబ్దరత్నాకర కోశకర్త తలంచెననుటకు సందేహము లేదు గదా. అరబ్బీ దేశములోని యొక పుణ్య క్షేత్రమునకు వాచకముగాఁ బరికెలు 'దీనిని' మక్కా యందురు. కాని దీనిని సంస్కృత భవమగు ఆంధ్ర శబ్దముగాఁ దలంచుటచే నిందు మహా ప్రాణమగు ఖకారమున్నదనుటకు శబ్దరత్నాకర కోశకర్త యంగీకరింపఁ బయ్యెను. కాని తుళువ రాజ్యము కాలములోనిదగు (A. D. 1442 ప్రాంతము) రాజసభాస్థానియైన మాత్రికవి యొకని 'మక్కా' యను రూపము లోనె గ్రహించి ప్రస్తావము నిబంధించు పద్య ప్రసంగము చాతురిని జూపియున్నాఁడు.

* శా. మక్కా మంచుల నుంచునా భయద దోర్దర్పాహవ ప్రక్రియా, ధార మహా ।
[illegible] ప్రతిపక్ష భూభుజ హిందూరాజ్య సంస్థాపనా ।
ప్రాక్షిప్తోద్ధత ఖడ్గ ఘాతి ధ్వజపతే ప్రాయ ప్రసన్నప్రభ ।
[illegible] సమస్త జాల కోలాహలా ॥
(... భూపాలీయము, ౪ ఆ - ౨౨౨ ప.)

ప్రసిద్ధాంధ్ర మహాకవి ప్రయోగ మిట్లుండఁగా శబ్దరత్నాకర కోశ కర్త పరిశీలించి వ్రాయుట కేవలము ప్రమాదిక మనక తీరదు గదా.

ఈ విధముగనే యిట్టి పదముల ను వైకృతదీపికా శబ్దరత్నాకర ములలో నిచ్చిన ప్రయోగము లనేకములు మిగిలియున్నవి. గ్రంథ విస్తర భీతిచే నొక్క టిండును మాత్రము చూపుచున్నాను

“ పక్కా (వికృతి) కులాయము * (ప్రకృతి) పక్షము యను మాత్రమని పుస్తక గుంజుతుచే సూచింపఁబడు చున్నది) పక్ష - (ప్రకృతి) (వైకృతదీపిక)

ఈ పది శబ్దముల వికృతరూపము శబ్దరత్నాకరమునఁ జూపఁ బడలేదు సరే గదా పల్లి, పసారి, సగారి శబ్దములు సమగ్ర శబ్దార్థకములగు దేశ్యములుగా సుదరి ... జేయుచున్నవి. కాని సంస్కృతకోశములలో పసర, పక్షర శబ్దములు రెండును జెప్పబడుచున్నవి.

* మక్కా...మక్కా యనెడి కుటీరములో నుంటయు పండుగగాఁ గల తుగళుల కథయు

"వటర. పుం. వట (సామర్థ్యే) అరన్, మూర్ఖే. లంబస్త్రేచ; శఠే, మందేచ. త్రి; (త్రిలింగకము)" (శబ్దస్తోమ మహానిధి; (వాచస్పత్యమునను.) ఇందు వటరశబ్దము లేదు).

"వటరః - అ - త్రి, శఠః - ౨ మందః - "

వటరః - ౧ - పు. కుక్కుటః - ౨ వేష్టః - ౩. శఠః - ౪. చోరః - ౫ చంచలః - (సర్వ శబ్ద సంబోధిని).

ఇట్లు వటర వటార శబ్దములు సంస్కృత కోశములలో గలయుచుండఁగా వైకృత దీపికలో వటారి శబ్దము వటర శబ్దభవమని వ్రాసిన శబ్దరత్నాకరకోశకర్త, శబ్దరత్నాకరమున విక్రీడితిని 'వటర. వటారి, వటారి, వటా శబ్దములు దేశ్యములని వ్రాయుట విరుద్ధమునక తీరదు గదా.

"వటా - దే - విశే. స్వారి. క. కొమ్మపయిఁ బడుచాతిరు ! నెమ్మొయి నెఱపుచు విదేల యేఁటా వటారి ! కమ్మఁగ నవాతుచక్కెర ! కమ్మగ మాటాడు సౌరు కలవారి వటా విజ - ౨ - ౩" (కొమ్మ = స్త్రీ - శాఖ. నవాతు = గడ్డ చక్కెర)

"వటా. దే - వి. సమర్థుఁడు. స్వ. వటారి కైకొని చెఱ వారిపైఁ బాఱు 1 ఉన్న మా మనుజుల విడిచి పల్లవులు. (భాగ - ౧. స్కం. వటరకు మారు రూపము)" (ఇచట కోశకర్త టకార ప్రాసమును సైతి మంగీకరించెను).

"వటారి. దే-విశే. వటరయొక్క రూపాంతరము సీ॥ జలజ కేసరరాజి జల్లెడ మూఁటిగా । దాఁటునవటారి సఖ్యములతోఁ డు. హరి. ౨. ఆ."

"వటారి, దే. విశే. సమర్థము. వటారి తనంబున గోపాలకులు వెదకి కొని. ఉ. హరి. ౬. ఆ. (వటారియొక్క రూపాంతరము. శబ్దరత్నాకరము).

పయి ప్రయోగములలోని టకార ప్రాసక విజయవిలాస ప్రయోగ మనియతి శబ్దాలంకార ఘటితి మగుటచేతను 'ట' కార సాధకమగు భాగవత ప్రయోగము నియతిమగు ప్రాసమున నిబద్ధమగుటచేతను 'ట' కార యుక్త రూపము నంగీకరించిన యుక్తమగుచున్నది. ఈ ప్రసిద్ధ ట. వి ప్రాసాంగీకారమునచే భాగవత ప్రయోగమును వారించికొని టకార యుక్త రూపము నంగీకరించుటయు నందును శబ్దార్థ సామ్యము గల ప్రకృతి యగపడుచుండఁగా నట్టి రూపమును వైకృత మనుట మాని దేశ్యమనుటయుఁ నిరాధారములయి యసంగతములగుచున్నవి.

(౨౬ 3)— ప్రాకృత సమములు తెనుఁగునఁ గలవని చెప్పఁబడి యున్నను ప్రాకృత శబ్దములలో నచ్చాంధ్రవర్ణ యుక్తములగు శబ్దములను మాత్రమే తెనుఁగులో వాడుకొనుట సంప్రదాయమై యున్నది. సంస్కృత

శబ్దములను వలె సాధారణముగా నెల్ల ప్రాకృత శబ్దములను దెనుఁగున వాడు కొనెడి సంప్రదాయము లేదు. అచ్చాంధ్రవర్ణములలోఁ జేరని వర్గ ద్వితీయ చతుర్థాదులు ప్రాకృత శబ్దములలో నెలయుచున్నను నట్టి యక్షరములతోఁ గూడిన ప్రాకృత శబ్దములు తత్సమములుగ, నే కవిచేతను ప్రయోగింపఁబడి యున్నట్లగపడదు. కావున నే గదా యథర్వణుఁడు సంస్కృత శబ్దములనే ప్రకృతులనుగాఁ గొని తత్సమములను దద్భవములను దెనుఁగున నుపదేశించి యున్నాఁడు. ఇంతే యేల! నన్నయభట్టారకుఁడు సైతము సంస్కృత శబ్దములనుండి సంస్కృత సమములను సాధించు సూత్రములను విపులముగా నుపదేశించెనే గాని ప్రాకృత శబ్దములనుండి ప్రాకృత సమములను సాధించెడి సూత్రము నొక్కటి నైనను ప్రత్యేకముగా సూత్రించియుండ లేదు గదా. నన్నయభట్టారకుఁడు దంత్య చ జ లను వేఱుగా నాచ్ఛిక వర్ణ సమామ్నాయమున గణించుటం బట్టి ప్రాకృతవర్ణ సమామ్నాయమునఁ దంత్య చ జ ల స్థితి నాతఁ డంగీకరింపలేదనుట నిశ్చయము. కావున 'జడ, జమో' అను ప్రాకృత శబ్దముల తత్సమ రూపములు 'జడ, జముఁడు' అని బాలవ్యాకరణ కర్త యుదాహరించుట నన్నయాభిప్రాయ విరుద్ధముగ గ్రహింపనగును. మంచ శబ్ద భవము మంచె యనునట్లు, రాజశబ్ద భవము 'రాజు' అనియుఁ జెప్పుచున్నట్లు 'జాడ' శబ్ద భవము 'జడ' అనియు. యమశబ్ద భవము 'జముఁడు' అనియు గ్రహించుట నన్నయాశయానుకూలమై యుండును. లేదా యవి ప్రాకృత భవములని యైనఁ జెప్పవలసి యుండును.

(౨౮౪)—షట్త్రింశ ద్వైతేత్యాది ప్రాకృత కారికలప్పకవీయ చింతామణిలో నీయం విధముగ నుదాహరింపఁబడి యున్నవి.

"సప్తత్రింశదిహాస్యా, చానుప్రవిశంతి శబ్దయోగవశాత్ ।
ద్వివిధా... య రయుగల యుగ వస హాశ్చహాలః॥"

(అప్పకవ్యుదాహృత చింతామణి.)

శకటరేఫమును వర్ణాంతరముగఁ బరిగణించుట యుక్తమనియుఁ, దత్పక్షమున నాంధ్రమునకు ముప్పదేడు వర్ణము లగుచున్నవనియు, సకారణమునఁ బయి పాఠాంతరము సాధువే యనియు నహోబల పండితుఁ డీ క్రింది రీతిని వ్రాసియున్నాఁడు.

"షట్త్రింశదత్ర:—అత్ర శుద్ధ సికృతౌ, సప్తత్రింశద్వర్ణానాం వ్యవహారః. రస్త్వత్ర గృహ్యతే ద్వివిధ ఇతి రేఫస్య ద్వైవిధ్య కథనేన గురురేఫస్య వర్ణమధ్యే పరిగణన దశాయాం। సప్తత్రింశదిహాస్యే, ఇత్యప్పకవి పుస్తక

పాఠోపి సాధు రేవ తస్య రేఫ భేదత్వేన అవర్ణాంతరత్వా దపరిగణన దశాయా మయం పాఠ ఇతి వివేకః." (అహో. ౧౪౯ పుట.)

ఈయు గీతి నహోబల పండితుండు షట్త్రింశత్వాది సప్త త్రింశత్వాదులు రెండును సాధువులె యనుట విమర్శ సహమై యుండలేదు. సప్త త్రింశదిత్యాద పాఠము ప్రక్షిప్తమనుటకు సందేహమును లేదు. వెనుక నుదాహరించిన రీతిని (౧౫౭ వి.) లఘ్వలఘువులు రెండిటికిని బృథగ్గణనము చేయుట 'అనుప్రదానా' దిత్యాద (౧౩౧ వి.) శాస్త్రమునకు విరుద్ధమును నన్నయాభిప్రాయమునకు (౧౫౭ వి.) విరుద్ధమును నగుటం జేసి సప్త త్రింశదిత్యాది పాఠము గ్రాహ్యము కాదని గ్రహింప నగును. "యచ్ఛ్రుతిమార్గ్యా లఘు యాం ప్రవదంతి ప్రాణతః పరం ప్రాణమ్" అని యిట్లు నింతో క్తరీతిగా జెప్పఁబడిన లఘు యకారమునకు సయితము నన్నయభట్టారకుండు పృథగ్గణనము చేయకుండుట చేత లఘ్వలఘువులకుం బృథగ్గణనము చేయుట చింతామణికర్త్రభిప్రేతము కాదనుటలో సందేహము లేదు. "లఘువౌ లఘుశ్చేతి, ద్వేధాంతిస్థా స్త్రివదంతి శాస్త్రాదః।" అను చోటను నంతస్థములు నాల్గింటికిని తుల్యముగనే లఘ్వలఘుతలను జెప్పి యుండు యవల విషయమునం బృథగ్గణనము చేయక లల విషయమున మాత్రము చేయుట నన్నయాభిప్రాయమని యెంతమాత్రమును విశ్వసింపఁజాలము గదా. మఱియు సిద్ధాంతకౌముదీకారుఁడు 'లయుగ' అనుటాని శ్లోకమునకు 'ల యుగ' అని చెప్పుటచే నవయంగా నలఘు లకారమును (ఊళ్లు) నచ్చాంధ్రవర్ణ సమామ్నాయ గతి లకారమును (గయ్యాళి) నభిన్నములుగం బాటింపఁబడినట్లు సూచించు చున్నది. నేఁటి యుచ్చారణమున వీనికి భేద మగపడుచున్నను నలఘులకారము దంత్యమును ళకారము మూర్ధన్యమును నగుటచేత వీని యభిన్నత చింతామణి హృదయమనిగాని శాస్త్రీయమనిగాని యెంతమాత్రమును జెప్పరాదు గదా.

బాలవ్యాకరణకర్తయు నవి భిన్నములనియె గ్రహించి 'ఏళులు, పాళులు, త్రాళులని బహుత్వమందు లడలకాదేశమయిన ళకారమలఘువు ... ... వర్ణసమామ్నాయమందలి ళకారము వర్ణాంతరముగాని యలఘు ళకారముగాదని యెఱుంగునది.' (బాల. సంజ్ఞా. ౧౮. సూ.) అనియిట్లు వ్రాసి యున్నాఁడు. ఈ మార్గమునే యనుసరించుచు త్రిలింగలక్షణశేషకర్తయు "యవలలనలె నేరంబును ప్రయత్నై (లఘ్వలఘు) భేదంబుచే ద్వివిధంబుగాన శబ్దానుశాసనాదులచే నలఘు రేఫము వర్ణాంతరముగ గ్రహింపఁబడదయ్యె." అని యిట్లు నన్నయభట్టారకాశయము విశదీకరించెను.

పయి బాలవ్యాకరణవాక్యమునకు "వర్ణసమామ్నాయగత ళకారము వర్ణాంతరముగానట్టి యలఘు లకారము కాదు. అనఁగా వర్ణాంతరమైన యలఘు ళకారమని నిశ్చితార్థము" అని యుల్లు సిద్ధాంత ప్రకాశికాకర్త వ్యాఖ్యానము చేయుట కేవలము సాహసమూలకమై యున్నది. బాలవ్యాకరణకర్తకే యట్టి యభిప్రాయమున్నయెడల 'పళులు పాళులు త్రాళు'లని బహుత్వమందు "ఎలడల కాదేశమైన ళకార మలఘువు" అని యుల్లని గ్యాళీత్యాది శబ్దగత ళకారమును బృథక్కరించి లకారవిశేషమునకే లఘుత్వమును విశేషించి చెప్పియుండునా? మఱియు నుల్లని నలఘు లకారమునే వర్ణసమామ్నాయమునఁ బరిగణించి యున్నయెడల నల్పప్రాణమున నలఘు కేమును సైతము సూరివర్ణసమామ్నాయములోఁ బరిగణింపకుండునా?

నన్నయభట్టు కాలమున "త్రాడు" మున్నగు శబ్దముల డకారమునకు బహువచనప్రత్యయమున నలఘు లకారపరిణామము సంభవించినట్లు స్మృతమై యుండ లేదనియు నప్పటి కాలపు తునిగిల శబ్దముల బహువచన రూపము లాదు మాత్రమె యలఘు లకార పరిణామము సమ్మతమగుచు యుండెడిదనియు "ఉల్లః" అనెడి సూత్రపు వ్యాఖ్యానము సందర్భమున నిర్ధారింపఁబడును. ఈ లేక లకారాంత శబ్ద బహువచనరూపములలో సైతం మర్యాచిన బాల వ్యాకరణాదులు నాడి చుఱితి శబ్దావయవ వర్ణాదేశమైన బహువచన లకారము సైతము లఘువేనా పలుకవలయునని చింతామణి హృదయమై యున్నది. 'ఉల్లః' అను సంజ్ఞాసూత్రములోని ఉల్లుశబ్దమును లకారముగను దాని వ్యక్తపరచనిదిగానున్న వర్ణమును లఘులకారముగను బలుకుట యొంతమాత్రమును సత్యముకాదు గదా. చింతామణికర్త యుల్లాదులందు లఘుత్వమునుగాని లఘుత్వమునుగాని యాదేశించుట యనావశ్యకము, వానిలఘ్వలఘుతలు పండితవ్యవహారమును బట్టి గ్రాహ్యము లగుచుండు ననియు (కొన్ని సంస్కృతశబ్దములలో గోళిగరళాది శబ్దములందలి యలఘూచ్చారణమును కొన్నిలాటి శబ్దములలోని లఘూచ్చారణమును వ్యవహార వేద్యము లగుచున్నట్లు) తలంచినవాఁడగుటఁ జేసి నాటి యుల్లు లఘ్వలఘుతల నాదేశించి యుండలేదు. ఉల్లాది శబ్దములలోని కేవలము లకారము వచ్చునని చెప్పుటమాత్ర మావశ్యకమగుటచేత "ఉల్లః" అని మాత్రమె సూత్రించి "ఉల్లు" మున్నగు రూపములను సాధించినవాఁ డయ్యెను. ఇటి లకారములు రెండును నలఘూచ్చారణము కలవేయనుట పండిత వ్యవహార వేద్యమే కాఁగలదని యాతఁడు తలంచినవాఁ డయ్యెను. కాఁగా "ఉల్లు" అనుచోటి లకారములు రెంటికిని నలఘూచ్చారణమే యుండుననుటలోఁ జింతామణి

ప్రక్రియవిరోధింపదు. బాలవ్యాకరణమునందట్లుగాక ర ల డ ల కు మాత్రమే బహువచన లకారము పరమగునపు డలఘుళకార మాదేశింపఁబడుటచేత నచటి బహువచన లకారమున కలఘుత్వము సిద్ధింపనేరదు. చింతామణి యొక్క పయి గభీరాశయమును గ్రహింపఁజాలక యందు శబ్దావయవ రేఫము నకుమాత్ర మలఘుళకార మాదేశింపఁబడి బహువచన లకారమున కలఘుత్వ మాదేశింపఁబడలేదన్న తలంపున బాలవ్యాకరణకర్త యిట్టి ప్రమాదమునకు లోనయ్యెనా యని యాలోచింపవలసి యున్నది.

పయి సందర్భమునుబట్టి యాంతస్థముల లఘ్వలఘురూపములకుఁ బృథగ్గణనముచేయు పక్షములోనిదగు సప్తత్రింశ దత్యాదిపాఠము నన్నయ సమ్మతము కాదనియుఁ బ్రక్షిప్తమనియుఁ జెప్పుటకు సందేహములేదు. అలఘు లకారమును లఘులకారము వలెనే దంతమూలీయము. వర్ణసమామ్నాయగత ళకారమన్ననో మూర్ధన్యము. అయినను వానికిఁగల యుచ్చారణభేదము కాల క్రమమున నశించుటనుబట్టి 'యరలవసహ శంతు హల్వర్గః' అనుదానిలోఁ జేర్పఁబడిన ళకార మలఘులకారమే యని భ్రమించి యీపక్షమునందుఁ దుల్యన్యాయమున నలఘురేఫము సైతము పరిగణింపఁబడుట యుక్తమనుతలంపునఁ బ్రక్షిప్తపాఠకర్త యట్టిపాఠమును గల్పించెనాయని యాలోచింపవలసియున్నది.

'1 తాటాకు 2. మఱ్ఱాకు' మున్నగు శబ్దములలోని యికారాకార సంధిని జనించిన విలక్షణమగు 'అ' వర్ణ మొకటి వినఁబడుచున్నది. 'త్స, క్ష' అను సంయోగములలోఁ దత్తత్సంయుక్తాక్షరములవలనఁ గలుగవలసిన ధ్వనులకు విలక్షణములగు ధ్వనులు వాడుకలో నున్నవి. మఱియు 'బ్రహ్మ, మధ్యాహ్నము, జిహ్వ' మున్నగు హకారఘటిత సంయోగములలోఁ బరాక్షరధ్వని మొదట వినఁబడుచున్నది. 'ఫ్రాఫులు, సాఫుగా' మున్నగుచోట్ల వింతయగు ఫకారరూప (f) న్యదేశ్యధ్వని తెల్గునఁ బ్రవేశించినది. ఇట్టివెల్ల వైయాకరణోపేక్షితములై యున్నవి.

౨౬౫:—నన్నయభట్టారకునికాల మాంధ్రలిపిలోఁ (ఆంధ్రకర్ణాట సాధారణలిపి) గొంతిమార్పుకలిగెడి కాలమై యుండెను. క్రీస్తుశకము ౧౦౨౨ సంవత్సరమునఁ జేయఁబడిన రాజరాజు కోరుమల్లి శాసనమందలి తలకట్లంతకు ముందటిస్థితికంటెఁ గేవలముగా మాఱియున్నవి. అనఁగా నంతకు ముందటిశాసనములలో '-' అనురీతిని దిన్నని రేఖగా వ్రాయఁబడెడి తలకట్టా శాసనములో '⌣' అనురీతిని జంద్రవంకను బోలియున్నది.

అప్పటి కాంధ్రకర్ణాటముల కొక్కలిపియే వాడుకలో నుండెడిది. (నేటికిని నాంధ్రకర్ణాటలిపుల కంతగా భేదములేదు) అట్లగుటచేత నట్టి

చిం॥ బాలేందు పరిధి శృంగా । వర్త కుశగ్రంథి దాత్ర పరశుసమాః ।
ఆద్యా ఇభకరతుల్యా। స్తద్దీర్ఘా శూర్పాలసన్నిభా వన్యా।
దర, శార్ఙ్గ, పిప్పలదళాం, కుశ, పన్నగ, సన్నిభాః క్రమాత్పరుషాః ।
స్తంభవిలేఖాధికైస్త్ర । స్తఏవ వర్గద్వితీయ వర్ణాద్యాః ।
కీర, తరి, హస్తిమస్తక, । శుక్తి, తులా, సన, వితర్ది, సీర, సమాః ।
అంతస్థా శ్చోష్మాణో । దంత్యచజౌ గురు గ లౌచ బిందుయుతౌ ॥

యాంధ్రకర్ణాటలిపిలోని కొన్నిలోపములను మాన్పియుఁ గొన్నినూతన కల్పనములను జేసియు నాంధ్రమునకు సులభలేఖ్యమును సంశ్లిష్టతరమును సయుక్తికమును నప్పటికి వాడుకలోనున్న లిపి నెఱిఁగినవారికి సుగ్రహమునగు దగినదియు నయియుండు ప్రత్యేకలిపిని నన్నయభట్టారకుఁడు వెలయింపనెంచెను. అప్పు డాంధ్రకర్ణాట సామాన్యలిపిని వ్రాయుటలో నాంధ్రులు కొంత మార్పుచేసి వ్రాయుట ప్రారంభించుచుండుటచేత నాంధ్రప్రబంధ వాఙ్మయారంభకాలమగు నా సమయమున భావిగ్రంథస్థైర్యమున కనుగుణతిని లిపి సంస్కారముచేసి యద్దాని యాకారమును దన వ్యాకరణమున నిరూపించుట యావశ్యకమని యాతఁడు తలంచి యుండెను. క్రీస్తుశకము ౧౦౦౩ సంవత్సరపు దనఁబడుచున్న శక్తివర్మ ప్రభువు శాసనము పఱికిను (చెన్న. విశ్వ. పుస్త. ౨. వాల్యము. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక ౩౯౯ పుట) ప్రాచీన లిపియే యనఁగా నావఱకున్న యాంధ్రకర్ణాట సాధారణలిపియే వెలయుచున్నను ౧౦౨౨ క్రైస్తవాబ్దమున చాళుక్యుఁడేయగు రాజరాజుచేసిన కోరుమల్లి శాసనమున (ఇండియన్ ఏంటిక్వరి ౧౪ వాల్యము ౫౦ పుట) నట్టి లిపియందుఁ గొన్ని భేదము లగపడుచున్నవి. అట్టిభేదములలోఁ గొన్నిస్వల్ప విషయములను నన్నయ యుపేక్షించినను దలకట్టువిషయమునఁ గల్గిన పయిని వ్రాసిన భేదమును మాత్రము స్వీకరించినవాఁ డయ్యెను. అచ్చులకును, గొన్నిహల్లులకును, ప్రత్యేకస్థితిలోను గుణితములోను గల్గు నాకార భేదముల నుపేక్షించి యట్టియాకారద్వయములో నొక్కయాకారమే యెల్ల యెడలను నుండునట్లు సంస్కరింపఁ దలంచుటచేత 'అ' అను నాకారముగల 'అ'కారపుచిహ్నము '◡' అనురీతిని జంద్రవంకవలె నెల్లయెడల నుండుటయె యుక్తమని యాతఁడు తలంచి యుండెను. అట్టిసంస్కారమేగాక మఱికొన్ని యావశ్యకము లనఁదగు సంస్కారములను సైత మాంధ్రకర్ణాట సాధారణ లిపిలో నంగీకరించి యీ క్రిందిరీతిని లిపిస్వరూపము నుపదేశించెను.

వ్యాఖ్య:— బాలేంద్విత్యాది— ఆద్యాః=(అ + ఆద్యాః) అవర్ణాదికములగు నక్షరములు, బాలేందు = బాలచంద్రుని తోడను (ˇ = అ), పరిధి =

పరివేషము తోడను (○ = ఇ), శృంగ = వృషభాముల కొమ్ముతోడను ([illegible] = ఉ), ఆవర్త = నీటి సుడితోడను ([illegible] = ఋ), కుశగ్రంథి = దర్భముడితోడను (శ్రాద్ధాదులలో నాడెడి పవిత్రపు దర్భముడితోడను) ([illegible] = ౡ), దాత్ర = కొడవటితోడను ([illegible] = ఎ), పరశు = గండ్ర గొడ్డటి తోడను ([illegible] = ఒ), సమాః=తుల్యములగు నాకారములు గలవగుచున్నవి. తద్దీర్ఘాః = వాని దీర్ఘములు, ఇభకరతుల్యాః = ఏనుఁగు తొండము వంటి యాకారము గలవగుచున్నవి. 'అ' కారాది చిహ్నములతో నట్టి దీర్ఘపుగుర్తును జేర్పవలెను. [[illegible] = ఆ ; [illegible] = ఈ ; [illegible] = ఊ ; [illegible] = ఏ ; [illegible] = ఓ ; ([illegible] = ఓ. ఇట్లు కొన్ని యెడల నగపడుచున్నది)] అన్యౌ = తక్కిన వనఁగా 'ఐ' కారమును 'ఔ' కారమును, శూలసన్నిభౌ = శూలమువంటి ([illegible]) యాకారము గలవగుచున్నవి. అనఁగా 'ఎ' కారచిహ్నముతో శూలాకారమును జేర్పఁగా 'ఐ' కారచిహ్నమును ([illegible] = ఐ) 'ఒ' కారచిహ్నముతో శూలాకారమును జేర్పఁగా 'ఔ' కారచిహ్నమును ([illegible]) నేర్పడునని భావము. ఇట్లు యంగీకరించినచో కేవల శూలమాత్రాకారమె ([illegible]) రెండిటికిని చిహ్నమని యథాశ్రుతముగా నర్థముచేసిన నారెండిటికిని భేదము లేకుండ నన్నయ చెప్పె ననవలసివచ్చును గదా. కాఁగాఁ బైని వ్రాసినరీతి నావలకు గుణితములో నున్న యచ్చుల చిహ్నములె వాని ప్రత్యేకస్థితిలో సైతముండెఁ దగునని సవరించె ననవలెను. ఔకార మావలకు 'ౌ' అనురీతి నున్నను నది 'ఒ ఓ' లయాకారములలో నభిన్నమెయై పోవునని సందేహించియు వక్రితమములు రెంటికిని నాకారములో నేకరీతియుండుట యుక్తమని తలఁచియుఁ గావలయును 'ఎ, ఒ' అను వాని యాకారముల మీఁద నేకాకారమగు '[illegible]' శూలచిహ్నమును జేర్పఁగా 'ఐ, ఔ' లు వరుసగా నేర్పడునని సవరించియుండెను.

పరుషాః = పరుషములగు క చ ట త ప లు, వరుసగాఁ, దర = శంఖము తోడను ([illegible]=క్), శార్ఙ్గ = ధనుస్సు తోడను ([illegible] = చ్) (ఇది నారి యాకర్షించిన యనఁగా నెక్కిడిన వింటివలె నున్నది), పిప్పలదళ = రావియాకులోని సగము తోడను ([illegible] = ట్), అంకుశ = ఏనుఁగును ద్రోలెడి యాయుధము తోడను ([illegible] = త్), పన్నగ = పాము తోడను ([illegible] = ప్) (ఇది పడిగయెత్తిన పాము వలెనున్నది), తుల్యములగు నాకారములు గలవగుచున్నవి. పరుషముల యీ యాకారము లప్పటికున్న యాంధ్ర కర్ణాట సాధారణ లిపిలోనివేగాని నన్నయ కల్పించినవి గావు. స్తంభవిలేఖాధిక్యైః = స్తంభాకారరేఖల విలేఖనములయొక్క యాధిక్యములచేత ; తఏవ = ఆ కచటతపలె, వర్గ ద్వితీయ వర్ణాద్యాః =

వర్గులలోని ద్వితీయ వర్ణములు మున్నగునవి యగుచున్నవి (దీని నథర్వణ కారికలు నవరింపఁగలవు). ఇంక నీక్రింద నంతస్థోష్మములు యాకారములు వర్ణింపఁ బడుచున్నవి. వానిలో యకార లకారములు తప్పఁ దక్కిన వాని యాకృతులు ప్రాచీనాంధ్రకర్ణాట సాధారణ లిపిలోనివేగాని కల్పితములు కావు. మఱియు నవి గుణితములోను ననఁగా హలంతర సంయోగావస్థలోను బ్రత్యేక స్థితిలోను నొక్కరీతినేయున్నవి. ఇంక యకార లకారములకు మాత్ర మాంధ్రకర్ణాట సాధారణ లిపిలోని గుణితము నందున్న వ్వటి - అనఁగా హలంతరముపై నిల్చియున్నప్పటి-యాకారము లె గ్రహింపఁబడెను. కాఁగా నచ్చులకు వలెనె హల్లులకును హలంతరముపై నిల్చునపుడు వ్రాయఁబడెడి గుణితములోని సంక్షేపరూపములే నన్నయచే సంగ్రహింపబడెనని యెన్నఁగను. సంయోగమునకు సూచకముగఁ గ్రింద వ్రాయుటలో యకారాకారము వృవర్ణ లిపికిని లకారాకారము 'ఉ'కారలిపి కినఁగాఁ గొమ్మునకును నభిన్నముగా నగపడును గాన వాని గుణితరూపములను దీసికొనుట యావశ్యకమయ్యెను. అంతస్థాశ్చ=య ర ల వ లు ను, ఊష్మాణః = శషస హ లును - వరుసగా - కీర=చిలుక తోడను (ఌ = య్.) (ఇది తోఁక నిచుక యెత్తిన చిలుకవలె నున్నది గదా.), తరి = (నౌ. పాఠాంతరము) ఓడతోడను (U = ర్), హస్తిమస్తక = గజశీర్షము తోడను (ౡ = ల్), శుక్తి = ముత్యపుఁ జిప్ప తోడను, (ఎ = వ్), తులా = తరాను తోడను (A = శ్), ఆసన = వేత్రాసనము తోడను, (ఒ = ష్), వితర్ది = వేదికతోడను (ఎ = స్), సీర = నాఁగలి తోడను (ఌ = హ్), సమాః = సమాన మైనయాకారములు గలవగుచున్నవి. దంత్యౌచ జౌ = చేజలును, గురురలౌచ = అలఘువులగు రలలును, బిందుయుతౌ = ఊర్ధ్వమున నొక బిందువుతోఁ గూడియేర్పడు మన్నవి. (ఎ = చేకారము. ఎ = జేకారము. U̇ = అలఘు రేఫము, అకారము. ణ = అలఘులకారము.) ఆంధ్ర కర్ణాట సాధారణ లిపిలో 'ఱ ళ' అనునాకారములు గలవు. కాని దంత్య చ జ ల కు విశేషా కారములు లేవు. నన్నయ 'ఱ ళ' అను వానిని సైతము పేక్షించి నయుక్తికముగఁ బయి యాకారములను గల్పించెను. అట్లె వర్గద్వితీయాదులకును సయుక్తికము లనఁదగు నాకారములను గల్పించెను. అట్టి సయుక్తికత్వ మిటఁ జూపఁబడుచున్నది.

వెనుక నుదాహరించిన వర్ణోత్పత్తి సందర్భమును బట్టి (౧౮౭ - వి) యలఘురలలు లఘురలలకు భిన్నములగు వర్ణాంతరములు కామిం జేసి వానికి లఘురలచిహ్నములె యలఘుత్వ సూచకముగు నలంతి మార్పుతో

నుండుటయు నట్లెదంత్యచజలయందును దాలవ్యత వీడ కుండుటచేతఁ (౧౯ ర.వి) దాలవ్య చజలచిహ్నము లె దంత్యతారూపవిశేషమునకు గుఱుతగు నలంతి మార్పుతో నుండుటయు మిక్కిలియు క్తియు క్తముగా నుండునుగదా.

పయి రీతినె వర్గ ద్వితీయములందుఁ బ్రథమముల కన్న సోష్మతా రూపవిశేషము మాత్రము కలదు గాన నద్దానికి సూచకముగ వర్గప్రథమ చిహ్నము పైనొక స్తంభాకారరేఖను నిల్పినచో నది వర్గ ద్వితీయ చిహ్నమ గును. అట్లె వర్గ తృతీయములందు నాదితా రూపవిశేషమునకు గుఱుతు గను వర్గద్వితీయ చిహ్నమునకు వ్యావర్తకముగను వర్గములలోని ద్వితీయ విశేషమునకు సూచకముగను వర్గ ప్రథమలిపిపై రెండు స్తంభాకార రేఖలను నిల్పినచో నది వర్గతృతీయ చిహ్నమగును. అట్లె వర్గతృతీయముల కన్న సోష్మత్వ విశేషము మాత్రము వర్గచతుర్థము లందుండును గాన వర్గతృతీయ విశేషమునకు సూచకముగా వర్గతృతీయముపై మఱొక స్తంభాకారరేఖను నిల్పఁగా నదఁగా వర్గప్రథమ లిపిపయిని మూఁడు స్తంభాకారరేఖలను నిల్పఁగానది వర్గచతుర్థ లిపియగును. ఆ విధముననే వర్గప్రథమమునఁ లేని నాదానునాసిక్యమేళనమనెడి నాల్గవ విశేషమునకు సూచకముగను వర్గచతుర్థలిపికి వ్యావర్తకముగను వర్గతృతీయ నాదవర్ణ లిపిపై రెండు స్తంభాకారరేఖలవఁగా వర్గప్రథమ లిపిపై నాల్గు స్తంభాకార రేఖలను నిల్పినచో నది వర్గపంచమ లిపియగును. ఈ విషయములనె నన్నయ భట్టారకుఁడు "స్తంభవిలేఖాధిక్యే స్తపన వర్గ ద్వితీయ వర్ణాద్యాః" అనుదాని చేత నుపదేశించియున్నాఁడు.

ఈ స్తంభవిలేఖేత్యాది కారికచేఁ జెప్పఁబడిన యా స్తంభాకార రేఖ లాయావర్ణముల మీఁదను నిల్పవలెనో క్రిందను నిల్పవలెనో యన్న విషయమును నిర్ణయ మాకారికలో స్పష్టముగాఁ జెప్పఁబడకున్నను శ్వాసము నకుఁ బయినె సోష్మతాదులు వినఁబడుట యనుభవసిద్ధమగుటం జేసి యట్టి వానికి గుఱుతులగు నీ స్తంభాకారరేఖలను శ్వాసములగు వర్గప్రథమ ముల మీఁదను లిఖంచుటయే గ్రంథకృదుద్దేశమై యుండునని తలఁప నగును.

కార ప్రత్యయము చేర్చుట వర్ణపారాయణము చేయుట వర్ణ నిర్దే శము చేయుట మున్నగుచోటులం దుచ్చారణార్థకముగ 'అ'కారమును హల్లులపై నిల్పుట సంప్రదాయమగుటంజేసి యట్టి 'అ' కారచిహ్నమగు చంద్రవంకవంటి '⌣' అనుగుర్తుతోఁ జేర్చి కవర్గమును జూపుచున్నాను. ఉ, [ఆకారము] = క ; [ఆకారము] = ఖ ; [ఆకారము] = గ ; [ఆకారము] = ఘ ; [ఆకారము] = ఙ. ఇట్లె తక్కిన వర్గాక్షరములను లిఖంచి కొనునది.

పయి రీతిని వర్గమున నొక్కొక్క యక్షరమును మాత్రమంగీక రించి తక్కిన వర్గీయాక్షరముల నద్దాని మీఁది స్తంభాకారరేఖల సంఖ్యను బట్టి గ్రహించునట్లు చేసిన యీ యేర్పాటావఱ కాంధ్రకర్ణాటలిపి కల వాటు పడినవారికి సుగ్రహామె యగుటచేత నీ నన్నయ రచన యెంతయు శ్లాఘ్యమై యున్న దనకతీరదు.

(౨౬౬)—నన్నయభట్టు కాలమునాఁటికి వాడుకలో నుండెడి దని యంగీకరింపఁ దగియున్న శాసన ప్రసిద్ధమగు నాంధ్రకర్ణాట సాధారణ లిపిలో 'అ' కారాద్యచ్చులు హల్లులపై నిల్చునపుడు మాత్రము చాలవఱకుఁ బై యాకారములతో నున్నను (కొన్ని భేదములు లేకపోలేదు. అకారమున కుఁ బ్రాచీన చిహ్నము '-' అను తిన్ననిగీఁత, ఇప్పటి మాత్రలో '~' అను చంద్రవంక వంటిగీఁత) ఇవి ప్రత్యేకముగ నిల్చునపుడు మాత్ర మీక్రిందకోని వేఱువిధములగు నాకారములలో నెలయు చుండెడివి. అట్లె వర్ణాక్షరములలో నయితేము వర్గద్వితీయాదులకు వర్గప్రథమములను సంబంధించిన పైనిఱూపిన కల్పితరూపములకన్న భిన్నములగు నాకారములు వేర్వేఱుగ నుండెడివి.

"ఌ = అ, ఌ = ఆ, ∴ = ఇ, (= ఉ, ◯ = ఎ, ఖ = ఖ, గ = గ, ఘ = ఘ, జ = జ, డ = డ, ఙ = ఞ, ఫ = ఫ, ద = ద, ద = ధ, న = న, బ = ఫ, బ = బ, భ = భ, మ = మ," (భారతీయ ప్రాచీన లిపిమాల. ౮౫. లిపి పత్రము. ౧౦ శతాబ్దపులిపి) పదవ శతాబ్దమునకును బూర్వపుదే యని యెల్లరును నంగీకరించుచున్న శాలంకాయన నందివర్మ పెదవేఁగి శాసన పత్రమునఁ (రక్తాక్షి సంవత్సర శ్రావణమాసపు భారతి. చెన్న. విశ్వ. పుస్త. ౧ వాల్యుము - ౧౨౨ పుట) దక్కిన మఱికొన్ని యక్షరముల యాకృతు లగపడుచున్నవి. "ఙ = జ, ఠ = ఢ, ౦ . = న, శ = ఇ, ఌ = ఐ" - ఈ శాసన లిపిలో 'క' కారాదులగు కొన్ని యక్షరముల యాకృతు లలో నించుక భేదముగల యాకృతులును నగపడుచున్నవి.

(౨౬౭)—పయిరీతిని వర్గద్వితీయాదులకును ప్రత్యేకముగనుం డెడి యచ్చులకును వేఱు విధములగు చిహ్నములు ప్రసిద్ధములయి యుండు టయే గాక చింతామణి కర్త కొన్ని వర్ణములకుఁ జేసిన నవ్యకల్పనముగల యాకారములతో వ్రాయఁబడిన శాసనాదిప్రమాణ మొక్కటైనను నగ పడదు. కాఁగాఁ జింతామణి కర్తయాంధ్రకర్ణాట భాషలకు సమష్టిగానున్న ప్రాచీన లిపిని గొంత సవరించి యాంధ్రమునకు శ్రేష్ఠమగు ప్రత్యేక లిపిని

వెలయింప సమకట్టె ననియు నప్పటి లేఖకు లావఱకున్న యాంధ్రకర్ణాట సాధారణ లిపి కలవాటుపడి యున్నవారగుటచే నట్టినూతన లిపిని బాటింప రైరనియుఁ జెప్పుటకు సందేహములేదు. చింతామణి కర్త సంస్కరించిన యా నూతన లిపిలో వర్గద్వితీయాదుల చిహ్నము లావఱకున్న యాంధ్ర కర్ణాట సాధారణలిపిలోని చిహ్నములకన్న భిన్నములై యున్నను, వర్గ ప్రథమ ములయు సంత స్థోష్మములయుఁ జిహ్నములు భేదింపక యా పదవ శతాబ్దపు లిపిలోనివే యైయున్నవి. తరువాత నట్టివానిలోనివగు " ఏ = (చ) ౬ = (త) ౭ = (ప) U = (ర) A = (శ) ౭౧ = (హ) 7 = (అ -) ౧ = (ఈ) ౧ = (ఊ) ౧ = (ఓ) "—అను నాకృతులు బొత్తిగా మాఱిపోయి నవి. అట్లు మాఱిపోవుటచేత నట్టియాకారముల నుత్తరోత్తరాంధ్ర లోకము విస్మరించిన దనుటలో సందేహము లేదు. అట్లు విస్మృతము లనఁదగిన యా ప్రాచీనాంధ్రకర్ణాట సాధారణ లిపిలోని వర్గ ప్రథమ ములయు సంతిస్థోష్మములయు నాకృతులనే యుపపాదించుచున్న చింతా మణిలోని లిప్యుద్ధారక శ్లోకము లప్పక వ్యాహాబలపండితా ద్యర్వాచీను లచేఁ బ్రక్షిప్తము లయినవని చెప్పుట కించిన్మాత్రమును నవకాశము లేదు. ప్రాచీన కాలపు లిపులను గ్రహించుటకుఁ దగిన నదుపాయము లేని కాలములోని వారగుటచేత నర్వాచీనులట్టి ప్రాచీన లిపుల యాకారము లను జెప్పెడి కారికలను బ్రక్షిప్తములు చేసిరనుట యెంతమాత్రమును విశ్వసనీయమై యుండనేరదు గదా.

(౨౬౮)—ప్రాచీనమగు నాంధ్రకర్ణాట సాధారణలిపియందుఁ జింతామణి కర్తచేసిన సంస్కారము పునర్దృష్టవశమున వాడుక కెక్కకున్నను నయ్యది మిక్కిలియుక్తమై యున్నదనుటకు సందేహములేదు.

అచ్చులకుఁ బ్రత్యేకస్థితిలో నొకయాకారమును, హల్లులపయి నిల్చు నపుడు వేఱొకయాకారమును నుండుటకన్న నెల్లయెడలను నొక్కధ్వని కొక్క యాకారమే యుండుట యుక్తతరమును లేఖనసౌకర్యకారియు ననావశ్యకలిపి విస్తృతి సంక్షేపకారియు నయి యుండుననుటకు సందేహ ముండదుగదా. అట్లే హల్లులకును హలంతరసంయోగమున నాకృతిమాఱక యేకరీతినె యుండుటయు మిక్కిలి యుక్తమయి యుండును గదా. అట్లే యాభ్యంతర ప్రయత్నతౌల్యము గల యొక్కొక్కవర్గములోని వర్ణముల కొక్కొక్క చిహ్నమే ప్రధానమై యుండుటయు సద్ధానియం దావేశించిన విన్నవై శేష్య సంపాదక సోష్మతా నాది తానునాసిక్యాదుల కనుమాపకములుగా నట్టి ప్రధానలిపి పైనే స్తంభాకారాది రేఖలను లిఖించుట, వానివానికెల్ల వేర్వేఱుగఁ బ్రత్యేక లిపులుండుటకన్న నెంతయు యుక్తతరమును వర్ణోత్పత్తిచరిత్ర స్ఫోరకమును

సంక్షేపమార్గమును నయి యుండుననుటలో విప్రతిపత్తిలేదు గదా. ళకార ధ్వని చింతామణికర్త కాలముననే చాలవఱకు లఘు లకారధ్వనికి సన్నిహితమై వెలయుటచేతను ద్రావిడ మూర్ధన్య ళకారధ్వని సైతము చాలవఱకట్టి యలఘు లకారధ్వనికే సన్నిహితమై వెలసియుండుటచేతను ళకారమూర్ధన్య ళకారములు సైతమలఘు లకారలిపిచేతనే గ్రహింపఁబడుఁగాక యని తలఁచి కావలయును చింతామణికర్త వానికి వేర్వేఱు చిహ్నములను వర్ణింపఁడయ్యె. ఇంక ఖండపూర్ణానుస్వారముల "ఁ,ం" అనునాకారములు "సిద్ధస్యాస్య శ్చానుస్వారః పూర్ణార్ధభేదతో ద్వివిధః। హ్రస్వాత్పూర్ణోఽపిభవే। దీర్ఘాచ్ఛేత్ఖండ ఏవ సక్షేయః" అనెడి (౩౦౮ వి.) సూత్రములోని పూర్ణశబ్దము చేతను నర్ధఖండశబ్దములచేతను వ్యక్తములు కాఁగలవని తలంచి కావలయును చింతామణికర్త వానిని వర్ణింపఁడయ్యె. పూర్ణానుస్వారలిపులు రెండిటిని లిఖించినచో విసర్గలిపి యేర్పడుట ప్రసిద్ధమగుటచేత విసర్గాకారమును సైతము వేఱుగ వర్ణింపఁడయ్యెనని చెప్పనగును. అనుస్వారమును బంధిలిపిన్నము తలపై వ్రాసెడి ప్రాచీనసంప్రదాయ మాంధ్రకర్ణాట సాధారణలిపిలో నన్నయ నాఁటికే మాఱి పూర్వాక్షరమునకుఁ గుడిప్రక్కను వ్రాసెడి యలవాటు వచ్చియుండుటచేతఁ జింతామణికర్తచే చింత్యాదే జే లకారము లఘు రలలసను లిఖింపవలసినదిగాఁ జెప్పఁబడిన బొట్టును వాని యూర్ధ్వమున (అనుస్వారవ్యావర్తకముగా) వ్రాయవలెనని చింతామణికర్త యభిప్రాయమును వర్ణింపనగును.

(౨౬౯)—అనుస్వారలేఖనవిషయమున నద్యతన శాసన పరిశోధకుల యభిప్రాయములు కొన్ని యిచట విమర్శింపఁ బడుచున్నవి. "ఈ శాసనములందు నర్ధానుస్వారమును గుఱించి యొకవిశేషము కలదు. అది యెప్పుడును బూర్ణానుస్వారముగనే వ్రాయఁబడుచుండెను. తాటాకుగ్రంథములలోఁ గూడ నిట్లే వ్రాయుచుండిరి. ... .. ఇటీవలి యాంధ్రవైయాకరణులు అర్ధానుస్వారమునకు 'ఁ' అను గుర్తును గల్పించిరి. ... ... పురాతనశాసనములలో నీగుర్తు కానరావందునను దీనికి బదులు పూర్ణబిందువే కానవచ్చుచున్నందునను ఈ గుర్తు ఉచ్చారణలో లోపించిన తర్వాత నాంధ్రవైయాకరణులచే వాడఁబడెనని తోఁచుచున్నది." (ఆంధ్రవిజ్ఞాన సర్వస్వము. ౧ వాల్యుము. ౩౮౦ పుట.)

"దీనికి బిందువని పేరుండుటచే నిది మొదటఁ జుక్కగ నుండెను. ... ... అనుస్వారము గీటునకు పైభాగముననే కానవచ్చును. ౧౩ వశతాబ్దము తరువాతను నది గీటుమీదనే (గీటుకంటుకొని) వ్రాయఁబడియె. పిదప నక్షరమునకుఁ బరముగ వ్రాయు నాచారము వచ్చెను. ... ...—౧౫ వ శతాబ్దమునకుఁ బూర్వము వర్గాక్షరములకుఁ బూర్వము బిందువు నుపయోగించు వారు

కారు. కాని యప్పటి నుండియు 'జ ఞ న మ' అను హల్లులకు మాఱుగ వర్గాక్షరములకుఁ బూర్వము బిందువునే యిప్పటి వఱకు వాడుచున్నారు. కొన్ని దినముల వఱకు 'ణ' కారమునకు మాఱుగా వ్రాసెడువారు కారు. తరువాత దానికి మాఱుగను వాడఁజొచ్చిరి .. .." (ఆంధ్రవిజ్ఞాన సర్వస్వము. ౧ వాల్యము. ౩౭౮. ౩౭౯ పుట).

"శాసనములందుఁగాని పూర్వపు వ్రాతపుస్తకములందుఁ గాని యఱసున్న యెచ్చటను గానరాదు. అది యుండవలసిన చోటఁగూడ నిండు సున్నయే కనఁబడుచున్నది. ప్రాచీన శాసనములలో నిండు సున్నకు బదులు వర్గాంత్యానునాసికాక్షరములు కనఁబడుచున్నవి. అనగా—కట్టిఞ్చె తన్మూణ్డు, అన్త యేనియు, ఫలమ్బు, ఇత్యాది రూపంబులు కనఁబడుచున్నవి. వీనిని బట్టి చూడఁగాఁ నేఁడు మనలో నిండు సున్నయని వాడఁబడుచున్నది వర్గాంత్యానునాసికాపరరూపమనియు అది తొలుత ననునాసికాక్షరముగనే వ్రాయఁబడు చుండి కొంతకాలమైన పిదప సౌకర్యార్థము బిందురూపముగ వ్రాయఁ బడెననియు ... ..." (శాసన పద్యమంజరి - పీఠిక IV పుట).

"అనుస్వార పూర్వాక్షరము పెక్కు తావుల ద్విగుణీకరింపఁబడినది. అట్లు కాని చోటులును గలవు." (శాసన పద్యమంజరి. పీఠిక. VI పుట).

(౨౭౦)—ఈకాలపు శాసన పరిశోధకులలో సమగ్రాన్యులగు కె. వి. లక్ష్మణరావుగారును, జయంతి రామయ్యపంతులవారును నిట్లు వ్రాయుట చాల వింతగ నున్నది. ఇట్లు వ్రాసిన లక్ష్మణరావుగారే యుదాహరించిన విజ్ఞాన సర్వస్వమునందలి యా సందర్భములోని దేయగు (౩౭౬ పుటకుఁ దర్వాత) ౧౨౩౧ క్రీస్తవాబ్దపు కాకతి గణపతి శాసనపుఁ బ్రతిబింబమున నంతటను యెల్ల యెడలను ననుస్వారము పూర్వాక్షరమునకుఁ బరమందే వెలయుచున్నది గాని గీటుమీఁదను గాని గీటుక్రింద గాని యెచ్చటను నుండలేదు. వర్గాక్షరములకుఁ బూర్వమును ("ప్రాప్తి, కాన్త. సమున్నాత" అను మూఁడు చోటులు మాత్రము తప్ప) యెల్లెడలను ననుస్వారమే లిఖింపఁ బడియున్నది. "శ్రీ కాంతా, (౧ పంక్తి) బ్రహ్మాండఖండే (౪ పంక్తి) శంభోః (౫ పంక్తి) గంగా (౭ పంక్తి) కించిన్న్యేషు (౨౬ పంక్తి)" మున్నగు చోటులందెల్లనందు బిందువులె వ్రాయఁబడియున్నవి. ఆ సందర్భముననే చూపఁబడిన నందంపూఁడి (క్రీ. శ. ౧౦౫౮) శాసనపుఁ బ్రతిబింబమునం దెచ్చటను బిందువు లిఖింపఁబడి యుండలేదు. దాని చోట ననునాసికములె వ్రాయఁ బడినవి. ఈ శాసనములో నంతటను విసర్గముల బిందువులు బొట్టులుగానే యున్నను 'విశాన్వతః' (౭ పంక్తి) అను చోటఁ బూర్ణచంద్రాకారముగ

నున్నవి. తొమ్మిదవ శతాబ్దములోనిదగు నద్దంకి తరువోజ శాసనమునందును బిందువులు పూర్ణచంద్రాకారములుగనె యున్నవి. (శాసనపద్యమంజరి. 1929 సంవత్సరపు భారతిలో సైతి మీ శాసనపుఁ బ్రతిబింబము గలదు.) యుద్ధమల్లుని బెజవాడ శాసనపుఁ బ్రతిబింబమునందుఁ గొన్ని యెడల బొట్టులె యగపడుచున్నను గొన్నియెడలఁ బూర్ణ చంద్రాకారపు సున్నల వ్రాఁత యగపడుచున్నది. అశ్వమేధంబు (౧౯ పంక్తి); నుతంబును (౨౮ పంక్తి); దానుం గట్టించె (౪౦ పంక్తి); అమరంగ (౪౩ పంక్తి); ఇట్లే మూఁడవ రేకు యస్పష్టశాసన భాగ ప్రతిబింబములోని పెక్కు చోటులందలి బిందువులు 'ం' అను రీతిని బూర్ణ చంద్రాకారముగనె యగపడుచున్నవి. దీనినిబట్టి నన్నయభట్టారకునకుఁ బూర్వకాలమందె బిందువునకు బొట్టుయొక్క యాకారము పోయి పూర్ణ చంద్రాకారము వచ్చినదనియు, లేఖన సౌకర్యమునకయి యది బొట్టుగఁ గొన్నియెడలఁ బడుచు వచ్చెననియు నక్కారణముచేతనే నిండు సున్నను బూర్ణమనుచును, అరసున్నను ఖండమనుచును నాతఁడు వాడె ననియు గ్రహింపవలయును. అట్లయినను బ్రాచీనకాలమునందు శాసన ప్రతిబింబములలోఁ బెక్కుచోటుల బొట్టుల యాకారములును నగపడుచుండు టంబట్టి యనుస్వారమునకు వాడు శబ్దమును రూఢమై నిల్చిపోయెనని గ్రహింప నగును.

పయిని వివరించిన నందంపూండి శాసనముఁ సర్థానుస్వార ముండఁ దగిన చోటులం దొక్కచోటనైన బిందువుగాని దానికి బ్రతియగు వర్గపంచమము గాని లిఖింపఁబడి యుండలేదు.

౧ పంక్తి. "ఇయ్యారియు బిల్లెమ ... నెరపులయు బొలగరును."

౨ పంక్తి - "నెరపులయు బొలగరునున."

ఇట్టి చోటులందెల్ల నేబిందువును నగపడదు. కాని యాయా చోటులందు నేఁటి తెనుఁగుతో వ్రాసి చూపుటలో మాత్రము లక్ష్మణరావుగారు పూర్ణ బిందువులను వ్రాసియున్నారు.

అట్లె యుద్ధమల్లుని బెజవాడ శాసనపు ప్రతిబింబమునందును (క్రీ. శ. ౯౦౮) సర్థానుస్వార ముండఁదగిన చోటులం దేబిందువుయొక్కయుఁ జిహ్నము లగపడవు. రామయ్యపంతులుగారు మాత్ర మట్టి చోటులలోఁ గొన్నిట నేఁటి తెనుఁగుతో వ్రాసి చూపుటలోఁ బూర్ణ బిందువును వ్రాసిరి.

"పరగగ, (౭ పంక్తి); బెజవాడ గొమరస్వామికి (౭ పంక్తి); విడిసిన బ్రోలగల (౧౫, ౧౬ పంక్తులు); చేబ్రోలు (౨౨ పంక్తి); ఇచ్చుగని (౨౭ పంక్తి); దీని జేబ్రోలు (౨౯ పంక్తి); ఒడబడి (౪౬)."

దీనిని బట్టి యానాఁటి లేఖనమున సరసున్నను వ్రాసెడి యలవాటు లేదని విశదమగుచున్నది. అట్లయినను నీ శాసనమునఁ గొన్నియెడల బిందువు లును బిందు స్థానీయ వర్గపంచమములును నుండుటం జూచియు వేఱు శాసన ములలో బిందువునకుఁ బరమందలి హల్లులకు ద్విత్వలేఖనము కొన్నిటఁ జూచియు బిందు పూర్వక హల్లు ద్విరుక్తముగ వ్రాయఁబడు సంప్రదాయ మాది నుండియుఁ గలదని భ్రమించినవారగుటం జేసి శాసన పరిశోధకు లా నిండు సున్న లున్నచోటులెల్ల సరసున్నలుండు చోట లనుకొనుచుఁ బయి రీతిని వ్రాయసాగిరని తోఁచుచున్నది. నన్నయకాలము వఱకుఁ గల శాసనములం దెచ్చటను నిండు సున్నకుఁ దర్వాతి హల్లును ద్విరుక్తముగ వ్రాయు సంప్ర దాయ మగపడదు. అట్టి సంప్రదాయ మర్వాచీన శాసనాదులలోను దాళ పత్రమాతృకలలోను నుండుటను జూచి యెల్ల యెడలను నాదినుండియుఁ గల దనుట సర్వవిరుద్ధ మనక తీరదు. ఇట్టి యర్వాచీన లేఖనము తన కాలము నాఁటి తాళపత్ర మాతృకలలో సైతము వెలసియుండుటను జూచియె యప్ప కవి యీ క్రమమును నిరసించి యుండెను.

కం॥ వల బొట్టులపై వర్ణం
బులు క్రిందటి విధిగొ మఱల మూఢమతులు జ
డ్డులు చేసి వ్రాయుచుందురు
విలిఖింపరు వాని నెందు ద్విత్వము లార్యుల్॥

ఆ॥ వె॥ హల్లుమీఁదిసున్న హల్లుదానికి ద్విత్వ
మొందుఁగాని వేఱ యొకటఁగాదు
సంధివేళ నది విచారించి వ్రాయుచోఁ
బాపరింత్రు దానిఁ బ్రాజ్ఞులెల్ల॥

(అప్పకవీయము ౨. ఆ. ౮౫. ౮౬.)

ఇఁక యుద్ధమల్లుని శాసనములో వ్రాయఁబడియున్న యనుస్వార ములు పూర్ణములే గాని యర్ధములు కావు. అచటఁ బూర్ణములున్నను నర్ధ ములున్నను ఛందోభంగము లేదు. కాన నవి ఖండములకు బదులుగ వ్రాయఁబడిన వనెడి శాసన పరిశోధకుల యభిప్రాయము సరికాదు. తెలుఁగు నందలి యక్కరల యింద్ర గణములలో మగణ సగములును,. సూర్య గణ ములలో గగ సగణములును నుండెడివి. ఇందులకు బెజవాడ శాసనాక్కరల లోని 'భూవల్లభుం డత్తిక్' 'కొమరస్వామికి' 'గొరగల్లాక' అను స్థల ములు ప్రబలసాక్ష్యము నిచ్చుచున్నవి.

ఆ॥ వె॥ "ఒలి రెండు మూఁడు నాలుగు గురువుల
నైన గణము లిన సురాధిపేంద్ర
గణము లక్షరోప కరణంబు లవి యాది
లఘుగణంబు మొకల లఘువు నిలుప॥"
(కావ్యాలంకారచూడామణి. ౮ ఉల్లాసము.)

అను ప్రాచీనాక్కరల గణములను దెలుపు వెన్నెలరాజు పద్యము సైతము పై విషయమునఁ బ్రబల నిదర్శనమగుచున్నది. కవి జనాశ్రయమునందు నిట్లె చెప్పఁబడెను. తెల్గులోని యిట్టి యినేంద్ర గణములకు మాఱుగ నున్న కర్ణాటములోని బ్రహ్మవిష్ణు గణము లెల్లపట్ల జాతులందును నిట్టి స్థితితోనె యున్నవి. ద్వితీయ తృతీయచ్ఛందః ప్రస్తారసిద్ధ గణములలో నొకటి యొకటి రెండు గణములను విడిచి తక్కినవానిని మాత్ర మినేంద్ర గణములనుగా గ్రహించు సంప్రదాయ మప్పటి నుండునాఁటికి వెలసినది. కాఁగా బెజవాడ శాసనాక్కరలలోని యీ క్రింది చోటులందలి పూర్ణానుస్వారములను వానికి మాఱుగ నుండు ననునాసికములను ఖండానుస్వారముల నుగా గ్రహింప నక్కఱలేదు. (చూ. 'ఉపగణములు' అను నా వ్యాసము. ఆంధ్రవిశ్వకళాపరిషత్తు పత్రిక యువ సంవత్సరాది సంచిక.)

"విస్తర, శ్రీ యుద్ధ, మల్లు, ప్రాభవస్య, విఖ్యాత, కీర్తిః, (౫ పంక్తి)

"... రక్షయుంగాను ప్రమతాత మల్లపరాజు, వేరెఱు, దానుం గట్టించెం గ్రమంబున" (౩౮—౮౦ పం)

పయి రీతినె, పంబు (౬ పంక్తి), త్రిణయను, నుత్తింబ్తిన్ను (౨౧ పంక్తి), మంబును (౨౪ పంక్తి), అను చోటులందు నియమిత మాత్రాలపు టక్కరల గణముల వేఱు విధమగు వైలక్షణ్యముచేత నిర్వాహము సమర్థింప నగును. ఈ మూఁడు స్థలములను బట్టి బెజవాడ శాసనకర్త యగు కం॥ "ఒక గురువు రెండు లఘువులు। సకలంకిత సమము గాన..." (కావ్యాలంకార చూడామణి. ౮ ఉల్లాసము.) అను ఛందస్సంప్రదాయము ననుసరించి గగ తుల్యమగు జగణమును నిపగణముగను, మగణ తుల్యములగు యాలమును జలమును నింద్రగణములుగను నంగీకరించెనా యని యాలోచింపవలసి యున్నది. లేదా ప్రస్తరింపఁబడిన ద్వితీయ తృతీయచ్ఛందముల గణములలో నన్నిటికిని మొదట నొక గురువు చేర్చి యినేంద్రగణములనుగ వాని నంగీకరించియుండునా యని యైన నాలోచింప నగును.

పయిరీతినున్న ప్రాచీనకాలపుటినేంద్ర (చంద్ర)గణముల స్వరూపమును గ్రహింపక యాయాచోటులందలి పూర్ణబిందువులను దేల్చి యర్ధ బిందువు

లుగఁ బలుకవలెననుచు శాసనపరిశోధకులర్వాచీనములగు నినేంద్రగణములతోఁ గుదురుపాటుచేయ యత్నించుట యుక్తముకాదుగదా. ఎన్ని లేనిపోనిదారులు త్రొక్కినను 'గొరగల్గా, అర్థిక్, కొమర (స్వా)' అనుస్థలములు నా చెప్పిన గణముల నంగీకరింపనిచోఁ గుదురుపాటు కానేరవుగదా.

మఱియు 'నొకరీతిని వ్రాయుట వేఱొకరీతిని జదువుట' అనుపద్ధతి నన్నయకాలమునకుఁ బూర్వముఁ గల ప్రాచీనశాసనములలో నగపడదు. తర్వాతి వారట్టి ఛందోవిశేషములను గ్రహింపఁజాలక వానియందట్టి యపమార్గములు గలవని భ్రమించి యట్టియపమార్గములతో వ్రాసిన వ్రాసియుండవచ్చును.

బెజవాడ శాసనమునందు "పరగంగ (౭ పంక్తి;) ఫలం బుపేక్షి (౧౯ పంక్తి); నుం గార్తికేయునకు (౨౬ పంక్తి); దీనిం జేబ్రోలు (౨౬ పంక్తి); ఒడంబడి (౩౬ పంక్తి);" అని యిట్లు ప్రతిబింబమున లేని బిందువులు రామయ్యపంతులవారు వ్రాసి చూపుటకుఁ గారణమేమో తెలియకున్నది.

కేవలప్రాచీనమగు శాలంకాయన నందివర్మ శాసనమునందుఁ బదమధ్యమందలి యనుస్వారమునకు బదులుగా వర్గాక్షర పరకత్వమునఁ దత్తద్వర్గ పంచమాక్షరము లెల్లెడలను వ్రాయఁబడియున్నవి. అట్టివర్గపంచమములు పరమందున్న వర్గాక్షరములతో సంయుక్తములుగ వ్రాయఁబడియున్నవి. పదమధ్యేతరస్థలములందును వర్గేతరాక్షర పరకస్థలములందును బిందువులే లిఖింపఁబడియున్నవి. అట్టిబిందువులు పరాక్షరముల తలపై వ్రాయఁబడియున్నవి. (రక్తాక్షి సంవత్సర శ్రావణ భారతి. చెన్న, విశ్వ, పుస్త, ౧ వాల్యుము. ౧౨౨ పుట) ఇయ్యది సంస్కృతభాషామయమగు శాలంకాయన నందివర్మ సేనవేఁగిశాసనము. ఏడవ శతాబ్దము నాఁటిది. ఇట్లే ప్రాచీనశాసనముల లేఖనము వెలయుచున్నది. వీనిలోఁ బదమధ్యమున వర్గాక్షర పరకత్వమున మాత్రము 'అనుస్వారస్యయయి పరసవర్ణః' అను పాణిని సూత్రము చొప్పున బిందువుచోట ననునాసికము వ్రాయఁబడినంత మాత్రమునఁ దక్కినచోటులం దెల్ల బిందువులే యుండఁగా బిందువునకుఁ బ్రథమమున స్థితియే లేదనుట యుక్తమా? కాలక్రమమున 'కపవర్గ' పరకబిందువులును నింకను గొన్నాళ్లకు 'కచప'వర్గ పరకబిందువులును, బదమధ్యమునందు సైతము బయలు వెడలలేదా?

యుద్ధమల్లుని బెజవాడశాసనమునందు 'టత' వర్గాక్షరములకుఁ బూర్వమందున్న బిందువు మాత్రమే తత్తద్వర్గ పంచమములలో వ్రాయఁబడెనుగాని తక్కిన మూఁడువర్గములకును బూర్వమందున్న బిందువు తత్తద్వర్గ పంచమాక్షరరూపమున లిఖింపఁబడి యుండలేదు. ఆ లిఖింపఁబడిన బిందువులఁ

సైతము గొన్నియెడలఁ బరాక్షరముల తలపైని, గొన్నియెడలఁ బూర్వపరాక్షరముల నడుమను లిఖింపఁబడి యున్నవి. అట్లు తలపై వ్రాయఁబడుటలో సైతము పూర్వాక్షరమును జేరవలసిన యీ యనుస్వారము పరాక్షరము తలపై (సంయోగమును బంటిది గాన) లిఖింపఁబడుచు వచ్చెను. ఉ. మకంబు (౧౦. పం_క్తి.) ఇందలి బిందువు 'కబు' అను వానినడుమ నున్నదిగాని వానిలో దేనితలమీఁదను లేదు. 'వెలయంగి' (౧౪ పం_క్తి.) ఇందలి నున్న గ కారము తలమీఁద నున్నది. 'వెల్వజేంచిన' (౧౬ పం_క్తి.) ఇందలి నున్న 'ంచి' అను వానినడుమనే యున్నదిగాని దేనితలమీఁదను లేదు. 'లింగ' (౧౭ పం_క్తి.) ఇందలి నున్న 'లిగ' అను వానినడుమనే యున్నది.

రాజనరేంద్రుని కోరుమల్లి శాసనములో (క్రీ. శ. ౧౦౨౨.) "క చ ప" వర్గాక్షరపరకత్వమున బిందువే వ్రాయఁబడియున్నది. అయ్యది పూర్వపరాక్షరముల నడుమనే వ్రాయఁబడి యున్నదిగాని దేనితలమీఁదను వ్రాయఁబడియుండలేదు. ఉ. 'పంకరుహ = పంకేరుహ' పదునొకొండవ శతాబ్దము నాఁటియందే కచప వర్గ పరకత్వమున బిందువే వ్రాయఁబడుటయు నయ్యది పూర్వపరాక్షరముల నడుమ వ్రాయఁబడుటయు వెలసియుండఁగాఁ బదునాఁడవ శతాబ్దమునకుఁ దర్వాత బిందువు పూర్వాక్షరమునకుఁ బరముగ వ్రాయఁబడు నాచారము వచ్చినదని యొకరును బదునేనవ శతాబ్దము వఱకును బిందువు వర్గపంచమరూపముననే వ్రాయఁబడినదని యొకరును జెప్పుట యెంతమాత్రమును సరికాదుగదా.

ద్వితీయ కులోత్తుంగచోళ దేవుని పాడూరగ్రామ శాసనమునందు (ఇండియన్ ఏంటిక్వరీ. ౧౪ నెంబరు ౫౭ పుట) 'క చ ప వర్గ' పరకత్వముననే గాక ట త వర్గ పరకత్వమునందును ననేకస్థలములలో బిందువే వ్రాయఁబడి యున్నది. అయినను 'త'వర్గ పరకత్వమున సంస్కృత పదములయందును బిందువే పెక్కుచోట్ల వ్రాయఁబడియున్నది. ఉ. నల్లభేంద్ర (౧ రేకు. ౯ పం_క్తి); చంద్ర - (౩ రేకు రెండవప్రక్క ౮ పం_క్తి;) గుంట (౫ రేకు) ఇది పెక్కుచోట్లఁ గలదు.

ఈ సంప్రదాయమును బట్టి పండ్రెండవ శతాబ్దము నాఁటికే సకల వర్గ పంచమాక్షర పరకత్వమునందును బిందువు ధారాళముగ లిఖింపఁబడెడి యాచారము వచ్చె ననక తీరదుగదా.

ఈ సందర్భమున నాంధ్రలిపి స్వరూపము దిఙ్మాత్రముగ 'భారతీయ ప్రాచీనలిపిమాల, యాంధ్రవిజ్ఞాన సర్వస్వము, బర్నెలుదొరగారి దక్షిణ హిందూదేశ లిపిశాస్త్రము' అనువానినుండియు నీక్రింది కొన్ని శాసనముల నుండియు సంగ్రహించి వ్రాయఁబడుచున్నది.

రక్తాక్షి సంవత్సర (క్రీ. శ. ౧౯౨౪) శ్రావణ భారతిలో (చెన్న. విశ్వ. పుస్త. ౧ వాల్యు. ౧౨౨ పుట). నయిుడవ శతాబ్దపు (కొందవేడవ శతాబ్దపు దండురు). శాలంకాయన నందివర్మ పెదవేఁగి శాసనము గలదు. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక యెనిమిదవ వాల్యమునఁ (చెన్న. విశ్వ. పుస్త). పదవశతాబ్దపు యుద్ధమల్లుని బెజవాడ శాసనపు ప్రతిబింబము గలదు. ఇండియన్ ఏన్టిక్వెరీ పదునాల్గవ వాల్యమున నేఁబదవపుటలోఁ గోరుమల్లి శాసనపు (క్రీ. శ. ౧౦౨౨) ప్రతిబింబము గలదు. ఇందే కులోత్తుంగ చోడదేవుని (క్రీ. ౧౧౩౪) పాంబన గ్రామశాసనపు ప్రతిబింబమును గలదు. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక రెండవవాల్యమున "పభుబజ్జు" (క్రీ. ౧౦౦౯) శాసనప్రతిబింబము గలదు.

ఆంధ్రుల పెదవేఁగి శాసనములో (౭ శతాబ్దపుది) హల్లులమీఁది 'అకార' చిహ్నము '-' తీసివేయఁగాఁ బొల్లుహల్లుయొక్కయు సంయోగములోని పరహల్లుయొక్కయు జిహ్వామేర్పడుచు వచ్చెను. ౘ=మ్. ᒐ=ట్. నేఁటిపొల్లు హల్లులు కేవల మర్వాచీనము. పై శాసనమునందలి హల్లులకు గుణితములోను ప్రత్యేకస్థితిలోను నాకారభేదము లేదు. ఎ ఏ లందును, ఒ ఓ, లందును ద ట డ ల లకును బరస్పరభేద మగపడదు. పదమధ్యమునందు వర్గాక్షరములు పరమగునపుడు మాత్రము బిందువు తత్తద్వర్గ పంచమరూపమున నున్నది. తక్కిన యెల్లయెడలను నిండుసున్నే వెలయుచున్నది. ఆ బిందువు పూర్వాక్షరము తలపై వ్రాయఁబడియున్నది. ఈ శాసనమునఁ గల 'F' అను నాకారమే నేఁటి 'క' అను లిపికి మూలము కానోపును. 'ƒ' అను నాకృతియె నేఁటి కావడికిని (ᒼ) మూలము కానోపును. '৩' అను తకారరూపమే నేఁటి తావడికి మూలము కానోపును. పై శాసనములోని 'h' అను నకారాకారమే నేఁటి నావడికి (౨) మూలమనఁ దగును. 'h' అను నకారాకారము మీఁది 'అ' కార చిహ్నము పోఁగా మిగిలిన 'h' అనునది సకారలిపికి భిన్నముగా నుండుటకయి దాని నర్వాచీనులు 'న' అని వ్రాయసాగిరి. ఇట్టి వావడితోడి భిన్నత్వకై 'ౕ' అను నేఁటి వావడి యేర్పడియుండును. పెదవేఁగి శాసనములోని 'ౘ' అను మకార వ్యంజనపు చిహ్నము నేఁటి మావడికి (-ౘ) మూలము కానోపును. ఈ శాసనములోని లకారమునందలి (ᘐ) క్రిందిభాగమే నేఁటిలావడికి మూలము కానోపును. ప్రాచీన రేఫరూపమే (U) నేఁటి రావడికి మూలము కానోపును.

ఆంధ్రలిపి వికాసము; తత్సంబంధి లిపులు.

నేటి తెలుగు లిపి	అశోక శాసనలిపి	బ్రాహ్మీలిపి	నేటి నాగర లిపి	నేటి తమిళలిపి	నేటి కర్ణాట లిపి	౪ శతాబ్దపు తెల్లు నందివర్మ పెదవేగి శాసనలిపి	౧౦ శతాబ్దపు తెలుగు బెజవాడ శాసనలిపి	౧౦౬౩ క్రీ. శ కీర్తివర్మ పధుబల్లు శాసనలిపి	౧౦౮౫ క్రీ. రాజరాజ కోరుమల్లి శాసనపు లిపి	౧౩౩౮ క్రీ. పొంనువ గ్రామ శాసనలిపి
అ	𑀅	𑀅	अ	அ	ಅ	అ	అ	అ		అ
ఆ	𑀆	𑀆	आ	ஆ	ಆ	ఆ	ఆ		ఆ	ఆ
ఇ	𑀇	𑀇	इ	இ	ಇ		ఇ	ఇ		ఇ
ఈ	𑀈	𑀈	ई	ஈ	ಈ		ఈ		ఈ	ఈ
ఉ	𑀉		उ	உ	ಉ		ఉ	ఉ	ఉ	ఉ
ఊ			ऊ	ஊ	ಊ					
ఋ			ऋ		ಋ					
ౠ			ॠ		ೠ					
ఌ			ऌ		ಌ					
ౡ			ॡ		ೡ					
ఎ				எ	ಎ	ఎ	ఎ			
ఏ	𑀏	𑀏	ए	ஏ	ಏ			ఏ		
ఐ			ऐ	ஐ	ಐ					
ఒ				ஒ	ಒ					
ఓ	𑀑	𑀑	ओ	ஓ	ಓ					
ఔ			औ	ஔ	ಔ					
క=క	𑀓	𑀓	क	க	ಕ	క	క	క	క	క
ఖ	𑀔	𑀔	ख		ಖ	ఖ	ఖ	ఖ	ఖ	ఖ
గ	𑀕	𑀕	ग		ಗ	గ	గ	గ	గ	గ
ఘ	𑀖	𑀖	घ		ಘ	ఘ	ఘ	ఘ	ఘ	ఘ
ఙ	𑀗	𑀗	ङ	ங	ಙ	ఙ				
చ	𑀘	𑀘	च	ச	ಚ	చ	చ	చ	చ	చ

నేటి తెలుగులిపి	అశోక శాసనలిపి	బ్రాహ్మీలిపి	నేటి నాగరలిపి	నేటి తమిళలిపి	నేటి కర్ణాటలిపి	౫ శతా. బృహత్పల్లవ నందివర్మ పెదవేంగి శాసనలిపి	౧౦ శతా. బ్రహ్మతెల్గు బెజవాడ శాసనలిపి	౧౦౦౩ క్రీ. శ. కీర్తివర్మ పధుబజ్జు శాసనలిపి	౧౦౨౨ క్రీ. రాజరాజ కోరుమిల్లి శాసనలిపి	౧౧౩౪ క్రీ. వాం... బ్రాహ్మ శాసనలిపి
చే										
ఛ	𑀙		छ		ಛ	[illegible]			[illegible]	[illegible]
జ	𑀚	𑀚	ज	ஜ	ಜ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
జే										
ఝ	𑀛	𑀛	झ		ಝ					
ఞ	𑀜	𑀜	ञ	ஞ	ಞ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ట	𑀝	𑀝	ट	ட	ಟ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ఠ	𑀞	𑀞	ठ		ಠ	[illegible]		[illegible]		
డ	𑀟	𑀟	ड		ಡ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ఢ	𑀠	𑀠	ढ		ಢ					
ణ	𑀡	𑀡	ण	ண	ಣ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
త	𑀢	𑀢	त	த	ತ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
థ	𑀣	𑀣	थ		ಥ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ద	𑀤	𑀤	द		ದ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ధ	𑀥	𑀥	ध		ಧ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
న	𑀦	𑀦	न	ந	ನ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ప	𑀧	𑀧	प	ப	ಪ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ఫ	𑀨	𑀨	फ		ಫ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
బ	𑀩	𑀩	ब		ಬ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
భ	𑀪	𑀪	भ		ಭ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
మ	𑀫	𑀫	म	ம	ಮ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
య	𑀬	𑀬	य	ய	ಯ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

ఆంధ్రలిపి వికాసము; తత్సంబంధి లిపులు.

నేటి తెలుగులిపి	అశోక శాసనలిపి	బ్రాహ్మీ లిపి	నేటి నాగర లిపి	నేటి తమిళలిపి	నేటి కన్నడ లిపి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ర	[illegible]	[illegible]	र	[illegible]	ರ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ఱ				[illegible]	ಱ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ల	[illegible]	[illegible]	ल	[illegible]	ಲ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ళ	[illegible]		ळ	[illegible]	ಳ					
వ	[illegible]	[illegible]	व	[illegible]	ವ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
శ	[illegible]	[illegible]	श		ಶ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ష	[illegible]	[illegible]	ष		ಷ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ఴ			[illegible]	[illegible]	ೞ		[illegible]			[illegible]
స	[illegible]	[illegible]	स		ಸ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
హ	[illegible]	[illegible]	ह		ಹ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
క్ష	[illegible]	[illegible]	क्ष		ಕ್ಷ					
జ్ఞ			ज्ञ							
✓			—		[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ా			ा	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ి			ि	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ీ			ी	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ు			[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ూ			[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ృ			[illegible]		[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ౄ			[illegible]		[illegible]	[illegible]				
[illegible]				[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]			[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

నేటి తెలుగులిపి	అశోక శాసనలిపి	బ్రాహ్మీ లిపి	నేటి నాగర లిపి	నేటి తమిళలిపి	నేటి కర్ణాట లిపి	౫ శతాబ్దపులిపి. నందివర్మ పెదవేంగి శాసనలిపి	౧౦ శతాబ్దములిపి. బెజవాడ శాసనలిపి	౧౦౦౩ క్రీ. శక్తివర్మ పఠుబణ్ణు శాసనలిపి	౧౦౭౨ క్రీ. రాజరాజ చోడు మల్లి శాసనపు లిపి	౧౧౩౪ క్రీ. కొండువ గ్రామ శాసనలిపి
ై			ै	ை	ೈ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ొ				ொ	ೊ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ో			ो	ோ	ೋ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ౌ			ौ	ௌ	ೌ	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ం			ं		ಂ	•	[illegible]	•	[illegible]	ం
ః			ः		ಃ	:	[illegible]	:		ః
[illegible]										
[illegible]							[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]							[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]								[illegible]	[illegible]	[illegible]
[illegible]							[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]							[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]							[illegible]	[illegible]	[illegible]	[illegible]
ఽ										
[illegible]							[illegible]	[illegible]	[illegible]	
.										

(౨౭౨)— వెనుక నుదాహరించినరీతిని బైనివ్రాసిన యాంధ్రకర్ణాట సాధారణలిపిని సంస్కరించి యాంధ్రమునకుఁ బ్రత్యేకలిపిని నన్నయభట్టారకుఁడు గల్పించినను నయ్యది వాడుక కెక్కలేదనియు నన్నయభట్టునకు ముందును వెన్కను నట్టి యాంధ్రకర్ణాట సాధారణలిపియే వాడుకలో నిల్చెననియుఁ బై నుదాహరించిన శాసనముల లిపులవలన విశదమగుచున్నది గదా. ఎంత యుక్తమయినదయ్యును మార్పు జనసామాన్యముచే నంగీకరింపఁబడకుండుటయుఁ బ్రాతపద్ధతియే యవలంబింపఁబడుచుండుటయుఁ గ్రొత్తవిషయములు కావు.

నన్నయభట్టు తెలంచిన ఖండానుస్వార చిహ్నము కాలక్రమమున ముద్రణములలో వాడుక కెక్కినది. దంత్య చ జ లకుఁ దాలవ్య చ జ లవై నన్నయభట్టు చెప్పినట్లు బొట్టునిడకున్నను నర్వాచీనులు '౨' అను చిహ్నమును వ్రాయుట గలదు. దీనిని నయిత మంతెటను వ్రాయు నలవాటులేదు. ఇయ్యది దంత్యమగు తకారముయొక్క గుణితములోని నేఁటి యాకారమని యెన్నఁనగును.

నన్నయభట్టారక కల్పిత నూతన చిహ్నములు శాసనాదులను వ్రాసెడి జనసామాన్యపు వాడుక కెక్కకున్నను నాకాలపు పండితుల యెఱుకలో నుండెడివని చెప్పవచ్చును. కావుననే యట్టి నన్నయ భట్టారకలిపి నిక్రిందరీతి నథర్వణాచార్యుఁ డించుక సవరించుట తటస్థించెను. నన్నయభట్టారకలిప్యుద్ధారక కారికలలో వర్గద్వితీయాదుల యాకారములు "స్తంభవిలేఖాధిక్యే స్తవవ వర్గద్వితీయ వర్ణాద్యాః" అను రీతిని జెప్పఁబడెను. అట్లే యర్ధానుస్వార పూర్ణానుస్వార చిహ్నములు వేఱుగఁ జెప్పఁబడక ఖండపూర్ణ శబ్దములచేతనే సూచింపఁబడెను. కాన నట్టివానినెల్ల నథర్వణుఁడు కొన్నిసవరణములతో లెస్సగా నీక్రిందరీతిని వివరించెను.

ప్రాచీనతమకాలమున 'అ'కారచిహ్నమగు తలకట్టు హల్లులమీఁద '-'అను నాకారము గలదిగ వ్రాయఁబడు సంప్రదాయ ముండెడిది. అట్టి సంప్రదాయము నన్నయనాఁటికే మాఱుట కారంభించెను. నన్నయనాఁటికే తలకట్టు '✓' అనురీతిగ వ్రాయువాడుక వచ్చినది. నన్నయభట్టారకుఁడె యట్టి మార్పు నంగీకరించి 'అ'కారచిహ్నమే తలకట్టుగాన నది బాలచంద్రాకారముగ నుండునని బాలేందు పరిధీత్యాదికముచే నుపదేశించి యున్నాఁడు.

విక్రు — పంచ వర్గాదయో వర్ణాః శ్శంఖశార్ఙ్గాదిసన్నిభాః
తిర్యగ్రేఖాయుజశ్చోర్ధ్వం, దండరేఖాన్వితా అధః॥
తపవప ద్వితీయాః స్యుః రూర్ధ్వరేఖాద్వికాన్వితాః॥
ప్రథమాస్తుతృతీయాః స్యుః స్తృతీయాస్తే చతుర్థకాః॥
రేఖాద్వయాధో దండేన యుక్తాః స్యు రనునాసికాః
మిళద్దండద్వయోపేతాః ప్రథమాలిపయః స్మృతాః
పూర్ణేందు సదృశః పూర్ణః స్త్వర్ధ స్త్వర్ధేందు సన్నిభః॥

---

(౨౨౩)— వ్యాఖ్య:- పంచవర్గాదయ ఇత్యాది- శంఖశార్ఙ్గాది సన్నిభాః = నన్నయ భట్టారకుని పెదశార్ఙ్గేత్యాది కారికలచే వర్ణించిన శంఖశార్ఙ్గాదులతో సమానములైన పరిమాణముల మాకారములు, ఊర్ధ్వం = పై భాగమున, తిర్యగ్రేఖాయుజశ్చ = అడ్డురేఖతోఁ గూడినవియునగుచు, వర్గాదయః = వరుసములగు కాది వర్గముల ప్రథమాక్షరములైన, పంచవర్ణాః = ఐదు వర్ణములును (అగుచున్నవి). తేన = ఆ వర్గ ప్రథమములె. అధః = క్రిందను, దండ రేఖాన్వితాః = దండాకార రేఖతోఁ గూడినవగును. ద్వితీయాః = కాదివర్గ ముల ద్వితీయములు, స్యుః = అగుచున్నవగును. ([illegible] = ఖ్ ; [illegible] = ఛ్ ; [illegible] = ఠ్ ; [illegible] = థ్ ; [illegible] = ఫ్ ;). ఊర్ధ్వ రేఖా ద్వికాన్వితాః = తలమీఁద రెండు తిర్యగ్రేఖలతోఁ గూడిన. ప్రథమాస్తు = కాదివర్గముల మొదటి వర్ణ ములె, (ఆ వర్ణముల బొల్లమ ల్లగుటను సూచించు రేఖయుండఁగా నాసికాసూ చకమగు మఱొక రేఖను నూర్ధ్వమునను జేసను) తృతీయాః = తత్త ద్వర్గతృతీయ వర్ణములు, స్యుః = అగును. ([illegible] = గ్ ; [illegible] = జ్ ; [illegible] = డ్ ; [illegible] = ద్ ; [illegible] = బ్ ;) తే తృతీయాః = ఆ వర్గతృతీయ వర్ణములె, రేఖాద్వ యాధో దండేన = ఆ రెండు తలమీఁది నున్న రేఖాద్వయముననుండి దోఁకుగాఁ గ్రింద నొక దండాకార రేఖతో, యుక్తాః = కూడినవగుచు, చతుర్థకాః = ఆ యావర్గముల చతుర్థవర్ణములు, స్యుః = అగును. ([illegible] = ఘ్ ; [illegible] = ఝ్ ; [illegible] = ఢ్ ; [illegible] = ధ్ ; [illegible] = భ్ ;) ప్రథమాః లిపయః = కాదివర్గముల ప్రథమాక్షర చిహ్నములు, మిళద్దండద్వయోపేతాః = కలిసికొన్న దండాకార రేఖల ద్వయ ములోఁ గూడికొన్నవై, అనునాసికాః = ఆయావర్గముల యనునాసికాక్షరములుగా, స్మృతాః = చెప్పఁబడును ([illegible] = ఙ్ ; [illegible] = ఞ్ ; [illegible] = ణ్ ; [illegible] = న్ ; [illegible] = మ్). కాదివర్గములు 'ఁ' కారాది స్వరవిశిష్టము లగునప్పుడును నిట్టి వర్ణవై శేష్య చిహ్నములను 'ఁ' కారాదుల గుణితములను బోలవ్రాసి కారాదులపై నిలుపవలెనని యెన్నుకొని. మార్గదర్శకములనిట 'ఁ' కారవిశిష్టవర్గ చూపఁ బడుచున్నవి. [illegible] = గ ; [illegible] = ఖ ; [illegible] = గ ; [illegible] = ఘ ; [illegible] = జ. పూర్ణేందు సదృశః = పూర్ణచంద్రునివంటి యాకారముగలది, పూర్ణః =

పూర్ణబిందు విసర్గలును (ం); అర్ధేందు సదృశః=అర్ధచంద్రాకారముగలది, అర్ధః = ఖండబిందు చిహ్నమగును (ఁ).

(౨౭౪)—ప్రాచీన శాసనములలో నాయా వర్ణముల తలకట్టు గీఁత (‐) తీసివేయుటచేతనే వాని వాని పొల్లులకు గుఱుతు లేర్పడుట ప్రసిద్ధమై యున్నది. (నందివర్మ పెదవేగి శాసనమున నిట్లున్నవి—[glyph] = త్; h = [illegible]; ȷ = మ్. యుద్ధమల్లుని శాసనమున - ౭ పంక్తి, [glyph] = న్.) కాని నన్నయభట్టుకాలమునాఁటికి పొల్లులపై నడ్డుగీఁత గీయుటయు ననెడు వాడుక [illegible]. లిపిసంస్కరణకాలమువాఁడగు నన్నయభట్టారకుఁడు పొల్లుగుఱుతుగ తిర్యగ్రేఖను వ్రాయని ప్రాచీన పద్ధతియే [illegible] తలకట్టు గీఁత వ్రాయనినాఁటి పద్ధతియె యుక్తమును సంక్షిప్తమును [illegible] తిర్యగ్రేఖాలేఖనమును పొల్లు గుఱుతుగా నుపదేశించియున్నాఁడు. ఇంక ప్రాచీన పద్ధతి [illegible] తలకట్టు [illegible] ప్రథమాక్షర లిపులనే [illegible] నుపదేశించియున్నాఁడు. నన్నయభట్టాభిప్రేతములగు పొల్లులగు [illegible] ఆకారములివి:- [glyph]=క్. [glyph]=చ్. [glyph]=ట్, [glyph]=త్; [glyph]=ప్; బాలేందు పరిభాషా [illegible] రేఖయగు బాలేందు చిహ్నముతో [illegible] నన్నయాభిప్రేత [illegible] మాతృకాక్షరాకారము లివి—[glyph] = క, [glyph] = చ; [glyph] = ట; [glyph] = త, [glyph] = ప.

[illegible] ప్రాచీనపు పొల్లుల పై తిర్యగ్రేఖను [illegible] యాదరించిన [illegible] రూపము [illegible] నన్నయాభిప్రేతమని సవరించుటకై తిర్యగ్రేఖను [illegible] "[illegible] వర్ణాః శంఖ శార్ఙ్గాది సన్నిభాః [illegible] తిర్యగ్రేఖా యుతశ్చేత్ [illegible]" అని సవరించినవాఁడయ్యెను. ఈ [illegible] పొల్లు [illegible] గుఱుతుగ వర్ణముల మీఁద తిర్యగ్రేఖ నుపదేశించి [illegible] ప్రాచీనములనఁగా [illegible] నట్లగుటం జేసి యావి నన్నయ [illegible] ప్రయోగ [illegible] మొంతెయు [illegible] గదా.

(౨౭౫)—[illegible] తిర్యగ్రేఖాశబ్దముచేఁ దలకట్టులు చెప్పఁబడుచున్నవని వ్రా[illegible]యున్నది.

"అయిదు వర్గముల ప్రథమాక్షరములు (క చ ట త ప) శంఖ శార్ఙ్గాదుల [illegible] మువలె నుండును. ఆ యక్షరములమీఁది భాగమందు తిర్యగ్రేఖలు (వంక

గీట్లు అనఁగా తలకట్లు) ఉండును." (ఆంధ్ర విజ్ఞానసర్వస్వము, ౧ వాల్యుము. ౩౮౩ పుట, 'అక్షరములు' అను శబ్దమునొద్ద.) నేనును నింతవఱకు ముద్రించియున్న నారచించిన పుస్తకములందును నట్టి యుపమార్గమునసే తదనుసారముగ వ్రాసియున్నాను. అట్లగుటను బాలచంద్రాకారమగు '✓' అనునది తలకట్టునకు గుఱుతుగను సర్వరేఖయగు '/' అనునది పొల్లు హల్లునకు గుఱుతుగను నథర్వణునిచేఁ జెప్పఁబడెనని యెన్నుటయే యుక్తమని గ్రహింపనగును. అథర్వణోపదిష్ట పరుసనముల పొల్లు రూపములివి:— [illegible] = క్ ; [illegible] = చ్ ; [illegible] = ట్ ; [illegible] = త్ ; [illegible] = ప్ ; ఇంక నథర్వణోపదిష్టములగు తలకట్టులుగల పరుసములివి— [illegible] = క ; [illegible] = చ ; [illegible] = ట ; [illegible] = త ; [illegible] = ప.

(౨౭౬)—ఆంధ్ర శబ్దచింతామణిలో తలకట్టు లిపియు పొల్లు గుఱుతు లిపియు, మాత్రమే సంధి కాలములోనివి గనుక యథేచ్ఛముగా వర్గద్వితీయ చతుర్థముల యొత్తులకు గుఱుతుగ నధోదండ రేఖలిడెడు సంప్రదాయము వచ్చుచున్న సంధికాలములోనిదై యుండెను. ఈ యధోదండరేఖ బర్నెల్ దొరగారి సాదించిన పేలియాగ్రఫీలోని పండ్రెండవ శతాబ్దపు (క్రీ. శ. ౧౧౩౪) కునిమిడపు పటములో నొక్కచోట మాత్రమే యగపడుచున్నది. మఱియు నందలి తొమ్మిదవ పటమున (క్రీ. శ. ౧౩౫౬) 'ఫ భ' లకు ధారాళముగ నధోదండరేఖ లగపడుచున్నవి. ఆ శాసనములోనే కొన్నిచోట్ల నధోదండరేఖ యుండుటయు మఱికొన్నిచోట్ల లేకుండుటయు గలదు. అనితల్లి కలువచేరు శాసనములో (క్రీ. శ. ౧౧౨౫) నధోదండ రేఖలు లేకుండుటయే తఱచై యున్నను గొన్నిచోట్ల మాత్రమగపడుచున్నవి—"పుష్యత్పుష్ప ఫలావనమ్రశాఖిభిః" (౨ ౨ పంక్తి) యను నందలి ఫభలు, 'భ మేశః' అనుచోట (౧౯ పంక్తి) భకారము మొదలగునవి యధోదండ రేఖాంకితములై యున్నవి. రాయబహాదూర్ పండిత గౌరీశంకర హీరాచంద ఓఝా రచితమగు భారతీయ ప్రాచీన లిపిమాలలోని పదునేనవ శతాబ్దపు పదునొకటవ లిపి పత్రమునం దొక్కచోటనైనను నొత్తువర్ణముల కధోరేఖాంకితత్వ మగపడదు.

(౨౭౭)—పయిని నొత్తువర్ణముల యధోదండ రేఖాంకితత్వము ప్రాచీనశాసనములలో నరుదుగ నుండుటకుఁ గారణము నాలోచింపవలసియున్నది. పరిశీలింపఁగాఁ బ్రాచీనమగు నాంధ్రకర్ణాట సాధారణ లిపియందలి వర్గప్రథమ ద్వితీయములకును, నట్లే వర్గతృతీయ చతుర్థములకును లిపిలో భేదము వెలయుచుండుటంజేసి యట్టి వర్గయుగ్మముల నధోదండ రేఖాంకితత్వమనావశ్యకమగుటయు పేక్షితమగుచు వచ్చెనని చెప్పవచ్చును [illegible], ఖ (క ఖ) గ, ఘ (గ, ఘ) [illegible], ఛ (చ, ఛ) జ, ఝ, (జ, ఝ) [illegible], ఠ (ట, ఠ) [illegible].

డ (డ, ఢ) [illegible], [illegible] (త, థ) [illegible], [illegible] (ద, ధ) [illegible] [illegible] (ప, ఫ) బ [illegible] (బ, భ). ఇట్లు నన్నయాథర్వణోపదిష్టలిపియందున్నట్లు వర్గప్రథమాక్షరమే వర్గద్వితీయాదులకును ప్రధానలిపియై యుండుటం జేసి యట్టి స్తంభాకార రేఖలకును నధోదండాకార రేఖలకును నావశ్యకత కల్గియున్నది.

పయిన వ్రాసినదానిని బట్టి యొత్తువర్ణముల కథర్వణోపదిష్టములగు నధోదండాకార రేఖ లాంధ్రకర్ణాట సాధారణలిపిలో సార్వత్రికముగా నావశ్యకములు కాకున్నను గొన్నిటికి గొన్నింటి కావశ్యకములని తోచుటం జేసి జనసామాన్యము నన్నయాథర్వణోపదిష్టలిపి సంస్కారమును బూర్తిగా వాడుకకుం దేకున్నను నీ యొత్తువర్ణముల కధోదండాకార రేఖలనిచ్చు పద్ధతిని మాత్ర మొక్కొక్కప్పు డపేక్షించుచు నొక్కొక్కప్పు డుపేక్షించుచు రాగా రాగ కాల క్రమమున నట్టి యధోదండాకార లేఖ లాంధ్రకర్ణాట సాధారణలిపిలో విస్తరించెననగా నాంధ్రములును గర్ణాటములును నట్టియొత్తుల నానార్త్రికముగ వ్రాయనారంభించిరని తోచుచున్నది. ఇట్లే యాథర్వణుండు చెప్పిన నానునాసికముల గుఱుతగు మీదిదండపు వ్రాత రేఖ 'ఙ, ఞ' లమీదనిడ సిద్ధమైనట్లు తోచుచున్నది. తక్కిన చోట్ల లిపిసాదృశ్యము గల్గనేరమిం జేసి యీ రేఖ పెల్లుపట్ల ననావశ్యకమై యుపేక్షితమయ్యె ననందగును.

(౨౭౮)—ఒత్తువర్ణముల కీ యధోదండరేఖ నిడుట శాసనములందు బ్రాచీనతమమగు నా [illegible] దేముని [illegible] శాసనమై యున్నది. (క్రీ. శ. ౧౩౦౦ ఆంధ్రవిజ్ఞాన సర్వస్వము ౨౭౮ పుట) ఇందును నీరేఖ కొన్నిచోటుల మాత్రమే వ్రాయబడియున్నది. ఉదా-యు '1' [illegible] నున్నది. (చూ - పాలఫలకి (౭ పంక్తి) నాభి (౭ పంక్తి) త్రిభిః (౧ పంక్తి). పయి సందర్భమును బట్టి యధోదండరేఖను నుపదేశించుచున్న యాథర్వణాచార్యకాలవిషయము పదుమూడవ శతాబ్దము నాటిదను నభిప్రాయము బాధితమూలమగుచున్నది గదా.

(౨౭౯)—ఒత్తువర్ణముల కధోదండరేఖనిడుట పద్ధతి యారంభమయ్యే లోకములోనికి రాగా దద్దానిని నథర్వణుం డుపదేశించె ననుటకన్న నథర్వణుండు నన్నయోపదిష్టలిపి సంస్కారములో నధోదండరేఖ నొత్తువర్ణములకు లిఖింపవలెనని చెప్పగా నది కాలక్రమమున వాడుకకెక్కెననుటయే విశ్వసనీయమై యున్నదని చెప్పవచ్చును. అధోదండరేఖ యొత్తువర్ణముల కిడుట పద్ధతి యెంతమాత్రమును నన్నయకాలమునందే నన్నయభట్టు స్తంభాకార రేఖలను వర్గద్వితీయాదులకు గుఱుతుగా లిఖింపవలెనని యొక నూతనకల్పనమును జేసి యుండుటచేతను, నట్టిలిపిని సంస్కరించుటలో నథ

ర్వణుఁ డట్టి స్తంభాకారరేఖను నొత్తువర్ణముల కధోభాగమున నిడవలెనని సంస్కరించుటచేతను, నట్టి యధోదండ రేఖాలేఖనము పైని వ్రాసిన రీతిని ప్రాచీనమగు నాంధ్రకర్ణాట సాధారణలిపిలో లేకుండుటయేగాక యనావశ్యకమై (౨౭౭-విష) యుండఁగా నన్నయాథర్వణోపదిష్టలిపి కత్యావశ్యకమై యుండుటచేతను, నిట్టి యధోదండ రేఖాలేఖనము నన్నయాథర్వణోపదిష్టలిపి మూలకమే యనుట యెంతయు విశ్వసనీయమై యున్నది గదా. ఇట్లే మిళద్దండద్వయరేఖ 'ఙ ఞ'ల మీఁదనిల్పుటకును నథర్వణుఁడు నవరించిన సవరణమే మూలమగుచున్నదనుట యుక్తము గదా.

నన్నయభట్టారకుఁడు తత్తద్వర్గాక్షరములకెల్లఁ దత్తద్వర్గ ప్రథమాక్షర చిహ్నమే సామాన్యపు గుఱుతై యుండునట్లుగఁ గల్పించినవాఁడగుటం జేసి వర్గద్వితీయాది వర్ణవైశేష్యమునకు గుఱుతుగాఁ దత్తద్వర్గ ప్రథమలిపులపయి స్తంభాకారరేఖలను లిఖింపవలెనని యొకకల్పనము చేసి యుండఁగా నట్టి లేఖనమున వర్గాక్షరములపై నుండెడి మూఁడేసి నాలుగేసి స్తంభాకార రేఖలు శీఘ్రలేఖనాది విషయమున సుగ్రహములు కానేరవని తలంచి కావలయు నథర్వణు డట్టి లేఖనమును సవరించుటలో నట్టి స్తంభాకారరేఖలను గేవల మొక్కచోటనే మీఁదనే వ్రాయక క్రిందనొత్తి గుఱుతులను మీఁదను బక్కను నాదవత్త్వాది విశేషముల గుఱుతులను స్తంభాకారరేఖలనుగా లిఖింపవలెనని యేర్పాటు చేసెను. (= క; = ఖ; = గ; = ఘ; = ఙ.) ఇట్లే తక్కిన వర్గాక్షరములకు వ్యావర్తకముగ నుండునట్లును వర్గప్రథమములపైఁ బెట్టుచున్న నాదతానునాసిక్య మేళన రూపవర్ణవైశేష్యమునకు సూచకమగునట్లును మిళద్దండద్వయరేఖాకల్పనము సైతము వర్గపంచమముల విషయమున నెంతయు యుక్తమై యున్నది.

(౨౮౦)—చింతామణి వికృతివివేకములలోని యీ లిప్యుద్ధారక కారికల కర్థము చేయుటలోఁ బలువురు వ్యాఖ్యాతలు పలుపోకలను బోయి యున్నారు.

చింతామణి వ్యాఖ్యాతయగు బాలసరస్వతి మహోపాధ్యాయుఁడు బాలేంద్విత్యాది చింతామణి కారికల కర్థము తెలిసికొన లేకయే వానిని మూలములోఁ జేర్పక విసర్జించెనని తోఁచుచున్నది. వికృతివివేక వ్యాఖ్యాతయగు ద్వతంత్రిపు సీతారామకవి 'పంచవర్గాదియ' ఇత్యాద్యథర్వణ కారికలను మూలములోఁ జేర్చియు వ్యాఖ్య చేయలేదు-అప్పకవియు నహోబల పండితుఁడును వీని కొకరీతిని వ్యాఖ్యచేసి యున్నారు. అట్టివ్యాఖ్యలు ముందు విమర్శింపఁబడును.

(౨౮౧)—దక్షిణ హిందూదేశలిపి శాస్త్రమును రచించిన బర్నెలు దొరగా రాథర్వణములని 'పంచవర్గాదయః' ఇత్యాది కారికల నుదాహరించి వానికి సరిగ నర్థమునుగూర్చి [illegible] యాక్రింది విధమున వ్రాసియున్నారు.

" There is much here very unintelligible, but the description of the letters clearly points to about 1200 A.D. The Canarese Basavapurana (of 1360 A. D.) mentions the Telugu Canarese, Grantha, Tamil (Dravila), Lata (i. e. Lata or Gujarat) and Persian alphabets, and this would seem to indicate that there was then a greater distinction between the Canarese and Telugu alphabets than we actually find " (South Indian Paleography Page 31.)

బర్నెలు దొరగారు పైయాథర్వణ కారికల యర్థము సరిగ గ్రహింపఁ జాలకున్నను నాకారికలలో [illegible] లిపి [illegible] క్రీస్తవాబ్దపు నాఁటిదని మాత్రము నిశ్చయించిరి. పదునాల్గవ శతాబ్దము (క్రీ.శ. ౧౩౬౦) లోనిదగు కన్నడ బసవపురాణమున నాంధ్ర కర్ణాట [illegible] వర్ణసమామ్నాయములు ప్రసంగింపఁబడుటచే [illegible] క్రిందటనె యాంధ్రకర్ణాటములకు వర్ణభేదమును లిపిభేదమును [illegible] నిప్పుడు మనము గ్రహించినదానికన్న నధికభేద మాంధ్రకర్ణాటముల కుండి యుండవలయునని [illegible] యట్టి [illegible] నాంధ్రలిపియై [illegible] యేమోయని బర్నెలు దొరగారు పైరీతిని వ్రాసియున్నారు.

(౨౮౨)—[illegible] కె. వి. లక్ష్మణరావు గారు, బర్నెలు దొరగారివలె [illegible] యాథర్వణకారికల యర్థము తెలియలేదని [illegible] వివరించిరి (ఆంధ్రపత్రిక - ౧ సంపుటము - ౩౮౩ పుట - చూడుఁడు). మఱియు [illegible] సందేహించి సరియగు [illegible] పండితులు భిన్నాభిప్రాయులు [illegible] వ్రాసిరి. ఇటులు బర్నెలు దొరగారు [illegible] శతాబ్ద [illegible] వాసియుం దర్థా [illegible] చేసెను, నర్థాను [illegible] (౧౬ లేక ౧౭) [illegible] శతాబ్దమునఁ గాని [illegible] చేతను [illegible] తు '౧' ౧౭ లేక ౧౮ శతాబ్దము [illegible] మాత్రము [illegible] నా కారికలుగల వికృతి వివేకము పురాతన గ్రంథము [illegible] వ్రాసిరి. ఎట్లు వ్రాసినను

"అయినను ఈ విషయ మింకను విచారణీయము" అని వీరు వ్రాసి యుండుట చేత (౩౮౪ పుట) వీరి వ్రాత యంతగా విమర్శింపవలసిన యావశ్యకత లేదు.

(౨౮౩)—శాసనలిపి పరిశోధన విషయమున నగ్రగణ్యులగు బర్నెలు దొరగారును లక్ష్మణరావుగారును పై నివ్రాసిన యప్పకవి యాధర్వణ కల్పిత లిపి యొకప్పుడు వాడుకలో నుండెడిదని తలంచుట మిక్కిలి వింతగానున్నది. "ఈ యక్షరముల యాకారము లెట్టివియైనను ఆవియప్పకవి కాలపు వర్ణస్వరూపములని చెప్పుటకు వీలు లేదు. అంతకుం బూర్వ కాలపు లిపియై యుండ నోపును...." (ఆంధ్రవిజ్ఞాన. ౧ వాల్యము. ౨౮౩ పుట. మొదటిపరిషను) అని యిట్లు లక్ష్మణరావుగారు వ్రాసియున్నారు. ప్రాచీన శాసనములలో నున్న లిపిని బాలికా గుణితస్వరములయు వ్యంజనాక్షరములయు నాకారముల వర్ణనమును జూచి తక్కిన యక్షరముల యాకారములును నొకప్పుడు వాడుకలో నుండెనని వీరు భ్రమించిరట్లగపడుచున్నది. గుణితస్వరూపముల యాకారములతో బ్రత్యేకించిలోని స్వరములను వ్రాయుట గాని వర్గ ప్రథమెతరాక్షరములను ప్రథమ రేఖాగుణితము లంటి వర్ణయాథర్వణాద్రి తాకారములతో వ్రాయుట గాని యప్పయ చెప్పినట్లుగల చాళుక్య శాసనములందే గాక యెప్పటిను దేశభాష శాసనములందును నున్నట్లైన నొకని చెప్పుటం జేసి యట్టి లిపి వెనుక నుదాహరించి చెప్పిన జంతువులయొక్కటి మాత్ర ముండెననియు నక్కాలమున నట్టాని నుపలభ్యమాన శాసనము మగ్రి చే నిరూపించుట వ్యర్థమాత్రమని తెలియుచున్నది. పై యాథర్వణకారిక లలో లక్ష్మణరావుగారును కొన్నట్లు పాటి ప్రమాణములు లేవనియు గ్రహింపవలెను.

(౨౮౪)—వికృతి వివేకము బాలసరస్వతీయప్పకవులకు లభించకున్నను వారి కంటెలి కొన్నికారికలు సంప్రదాయానుగా లభించి యుండెనని వారి వివరణములవలన విశదమగుచున్నది. బాలసరస్వతీయ వ్యాఖ్యానమున ననేకస్థలములం దాథర్వణకారిక లాయా సందర్భములలో బ్రమాణములుగా నుదాహరింపబడి యున్నవి. అప్పకవీయమున ననేకస్థలములం దాథర్వణకారికల యర్థము వివరింపబడియున్నది. అప్పకవి చాళుక్యత్వాన్వయమునకు కారికలను వివరింపకపోయినను బాలసరస్వతీయాథర్వణ కారికా పంక్తుల నియ్యకొని యాథర్వణకారికలోని యప్పకవి గ్రంథములో నుదాహరించి యున్నాము.

"ముకుటసుధాబాలేందుకలిత శృంగాలకృతికంటి స్వాత్ర్యర్తనమాః॥
ఆద్యా ఇభకరతుల్యా। స్త్రీద్వితీయాస్తోలసన్నిభావనేన్యా॥"

సీ. విదియ చంద్రునిమాడ్కి నలయుఃత్వము నాని,
కుడినంక శృంగంబు కొసకు నిలిపి।

ప్రభవించుఁ దక్కినప్రాణంబు లెల్లను,
నడిమికి గుడిఁజుట్టి విడువ నిస్తు ।
గుడినావృతోన్ముఖ్యకై నడిప్రాయ నుత్పాంబు,
క్రిందను నుడినిల్ప బుత్వాసమ్యె ।
పలుపల మీఁదికి మొలిగొన్న బెప్పాని ।
మెడిమ (నె తప్పు) కెత్పం బొప్పఁ గొడవలిక్రియ ॥

తే-గీ. యామ్యమున నింద్రగోష్ఠలి యుక్తానప్పఁ ।
ప్రాలునోత్వ మిన్నంటి కేష్ఠములు కండిని ।
గడిక రాకృతిఁపక్క డాకడపలుపల ।
నమరు నైతోత్పత్వములు త్రిశూలములకుఁగణి ॥

(ఈ పద్యము క్రింద నింద నక్షిణములగు రేఖలనుమిఁగొన్న యుదాహరింపఁబడినవి. అవి ముందు విమర్శింపఁబడును.) (అప్ప. ౨ ఆ. ౨౧ ప.)

"మూ- శాఖ పల్లవ ... క్రమాత్ పరుషాః।
స్తంభవిలేఖాధికైస్తు ... వర్గద్వితీయాస్తాద్యాః ॥"

సీ. శంఖశాఙ్గద్విపాశనకాంకుశపద్మ,
గాకృతులు (ను. తప్పు) మీఁదనడ్డురేఖ ।
పలుపలనొక్కటి నిలుపఁగఁ బరుపంబు,
నై డునువరుసఁజెన్నాహుమింపఁ ।
క్రింద నొంపుపొల్క గీటొక్కఁటిడిన నా,
ద్యములు రెండవ వొప్పునై గొనంగ ।
బైనున్న లు (లి. తప్పు) వ్యవశేయఁ బ్రథమాక్ష,
రంబులు నశివర్ణంబు లగును ॥

తే-గీ. గంబకొక్కఁటి రేఖాయుగంబు క్రింద ।
వాసిఁ ప్రతీయములు (ను. తప్పు) పత్రుఖంబుల (న. తప్పు)గును ।
పిలుప్ర గీలులరెండును గిరిసితమ్ము ।
గడియఁడ బ్లింటి నునాసికంబులగును ।

(ఇందు నక్షిణములగు రేఖలను నప్పకవీయమున నుదాహరింపఁ బడి యున్నవి. అవియు ముందు విమర్శింపఁబడును.) (అప్ప. ౨ ఆ. ౨౮ పద్యము)

"మూ. కీరతరిహాస్తిమస్త ... కీలాను పిర్విసి సమాః ।
... స్థాళోచ్ఛ్వాస్మాః, ... బిందుయుతౌ."

తే-గీ. శుకతరి మతంగ భపసంభక ... నన్ని ।
భంబు లంతస్థములు తులా భద్రపీఠ ।

వేదికా హాల నిభములు శాదిలిపులు।
దంత్యచజ గురురలలకుఁ దనరు బొల్లు॥

ఇందు వర్ణితములగు రేఖలిచట వ్రాయఁబడినవి. అవియు ముందు విమర్శింపఁబడును.) (అప్ప - ౧. ఆ - ౩౫ ప.)

(౨౮౫)---ఈ గ్రంథమున నీ యక్షరములను సంబంధించిన మఱి కొన్ని పద్యము లప్పకవీయమునఁ గలవు. వాని నిట నుదాహరించుచున్నాను.

తే॥ గీ॥ [illegible] జాల్లి పత్ర వ్రాయ [illegible]గము నున్న।
నిడుద జాల్లి [illegible] వ్రాయ ని[illegible] నున్న।
య[illegible]య్యె నీ ధే[illegible] లెక్క [illegible] గూ[illegible]ృతుల।
వ్రాయ[illegible] బొ[illegible]ప్పులు [illegible] చేయు[illegible]కు ॥ ౩౩ ॥

కం॥ [illegible]ల్లులగు తా[illegible] ప్పట్టియు।
హల్లులు [illegible] బుధి [illegible]।
వల్లభ [illegible] దా [illegible]ల।
[illegible]ల్లి [illegible]లు శ్వ[illegible]లును మొ[illegible] దాల్పు ॥ ౩౬ ॥

(వీని క్రిం[illegible] మొ[illegible] దాహరింపఁబడెను.)

తే॥ గీ॥ ఎన్ని హల్లులు జడ్డలై యున్న నేమి।
హల్లులం [illegible] వహి హల్లులెల్ల।
[illegible]ను వ్రాయు [illegible]మొ[illegible] తాల్పు।
దా[illegible] ల్ల [illegible] వెనెల్ల ॥ ౩౭ ॥

(ఇం[illegible] శబ్ద[illegible] [illegible]యోగ[illegible] ప్రథమే[illegible] హల్లు చెప్పఁబడును.)

తే॥ గీ॥ మొ[illegible]ల [illegible] నా[illegible] దాని
[illegible]మును [illegible] జము[illegible]ను
[illegible] వ్రాయు [illegible] బము[illegible]।
[illegible] ములు ॥ ౪౧ ॥

(అప్ప. ౧ ఆశ్వా.)

(౨౮౬)— [illegible] పద్యములలో నిది "సీ॥ శంఖశార్ఙ్గ ద్విపాశః." ను [illegible] నుదాహరించి "[illegible]శార్ఙ్గ పి[illegible] కుశ [illegible]" మచింతామణి భాగము మాత్రమె యాంధ్రీకరింపఁబడె [illegible]యు, "[illegible] విలేఖాధిక్యే [illegible] ఏవ [illegible] వర్ణాద్యాః" అను చింతామణి కారికాభాగ మాంధ్రీకరింపఁబడలేదనియు

నింకను "పంచవర్గాన్యయోవర్ణాః। శంఖశార్ఙ్గాది సన్నిభాః। తిర్యగ్రేఖా యుజశ్శోర్ధ్వమ్..." అనునది మున్నగు (వి. ౨౮౩) వెనుక నుదాహరించిన యథర్వణునిచే సవరించి చెప్పిన వచనములే యాంధ్రీకరింపఁబడినవనియుఁ జెప్పుటకు సందేహము లేదుగదా. ఇట్లే "తే॥ సగము జాబిల్లివలె వ్రాయ..." మున్నగు పద్యములు "పూర్ణేందు సదృశః పూర్ణః..." అనెడి వెనుక వివరించిన యథర్వణకారికా యాంధ్రీకరణమని చెప్పుటయందు సంశయము లేదుగదా.

సయుక్తిని ఇంతా మణ్యాథర్వణ కారికలను జోడించి యాంధ్రీకరించుటయే గాక యట్టి యాంధ్రీకరణములో గొన్ని స్వకపోలకల్పితములగు విధానములను సయితి మప్పకవి చేసియున్నాఁడు. ఆ విషయ మిటుఁ జూపఁబడుచున్నది.

(౨౮౭)—హల్లులవలె నిల్చునట్టి స్వరముల యాకారములె వాసిన ప్రత్యేకిలోని యాకారములను నలనట్లు చెప్పక చి తామిశ్యశయమును నప్పకవి మార్చి చెప్పెను. కాని యట్టి స్వర స్వరూపములను నిరూపించుటలో నొక విధమగు మార్పును జేసియున్నాఁడు. నేటికాలమందే గాక ప్రాచీనకాలమందును హల్లులవలె స్వరమును ఋకారమును నిల్చునపుడు స్పష్టముగా తలకట్టు '[illegible]' అనునది ప్రాచీనకాలమందును '[illegible]' అనునది సర్వాక్షరములకును శీర్షముచేసి వ్రాయబడుచుండెను. ఇట్టి సంప్రదాయమును మూలముగాఁగొని [illegible] యకారాదులను నెల్ల స్వరముల యాకారములను '[illegible]' కార చిహ్నముగ తలకట్టుగ కేరేఖా విశేషములను [illegible] "[illegible] మాత్ర వెలయునట్టి [illegible] ప్రభవించు [illegible] ప్రాణంబు తెల్లను" అని యిట్లు వర్ణించియున్నాఁడు. ఇట్టి ప్రభిప్రాయముతోడ నెల్ల స్వరముల యాకారములను నిరూపించుటలోను నాతఁ డిట్టి తలకట్టు గుఱుతునకే రేఖావిశేషముల నిక్రింద చేర్చి [illegible] వర్ణించియున్నాఁడు. "సగము గుడిచుట్టి విడువ నిత్తు" ([illegible] = ఇ) "గుడినాపు కొమ్ము కై వడి వ్రాయ నుత్వంబు" ([illegible] = ఉ) "క్రిందను నుడినిల్ప ఋత్వమమ్యో" ([illegible] = ఋ) "[illegible] వెలుగొన్న [illegible]" ([illegible]) "ఎడమ [illegible] గొడవలిక్రియ" ([illegible] = ఎ) "[illegible] త్రాలు [illegible]" ([illegible]) "[illegible] ములు త్రిశూలముల [illegible]" ([illegible] = ఐ) ([illegible] ఔ). ఇట్లే నానివాని దీర్ఘములు [illegible] మాదిరా స్వరముల యాకారములును [illegible] కారము [illegible] (J = అ) అను నాకారము నిల్చునదియుఁ జెప్పెను. (అప్పకవి నాఁటి శాసనములలోని 'అ' కార దీర్ఘ మిట్లెయున్నది.) "ఇన్నింటి

దీర్ఘములు కుడిని। గరికరాకృతిఁ దనరు" అని యిట్లు చెప్పియున్నాఁడు—
[glyph]=ఆ, [glyph]=ఈ, [glyph]=ఊ, [glyph]=ఋూ, [glyph]=ౠ, [glyph]=ఏ, [glyph]=ఓ.

(౨౮౭)— ప్రాచీన శాసన లిపిలో సైతము హల్లులపై నుత్వ ఋత్వములు నిల్చునపుడా హల్లు స్పష్టమైన 'అ'త్వ చిహ్నమగు తలకట్టుతోఁ గూడి యుండుట నిజమే యైనను నట్టి తలకట్టుతో నుత్వ ఋత్వ చిహ్నము లదికి యుండుట యొంతమాత్రమును నేకాలపు శాసనములందును లేదు. నేఁటి లిపిలో సైతము (గొలుసుకట్టు లిపిలో నుండునేమో) నట్లుదికియుండ లేదు. ఇఁక నట్టి చిహ్నము లా హల్లు క్రిందను నలుపలను లిఖించుట మాత్రము వాడుక. ([glyph]=కు. [glyph]=కృ.) ఇఁకఁ దక్కిన స్వరములు నిల్చునపుడు తలకట్టు చిహ్నము లేశమైనను నుండదు. ([glyph]=కి, [glyph]=కె, [glyph]=కో) ఇంతియ గాక యప్పకవి సమస్త స్వరములును హల్లులపై నిల్చునపుడొక యాకారమును, ప్రత్యేకస్థితిలో నొక యాకారమును గలదని చెప్పినవాఁడు కాకుండ జేసి ప్రత్యేకస్థితిలోఁ దక్కిన స్వరములకే గాక ఉత్వ ఋత్వములకు సమానముగ 'త్వ' చిహ్నములతో సంబంధము గలదని చెప్పుట యసంగతమును నయుక్తమును నగుచున్నది. కావున నీ స్వరముల ప్రత్యేకస్థితిలోని యాకారములను జెప్పు "గాత్రేష్వత్వాని" చింతామణి కారికలో 'అ' కారేతర స్వరముల యాకారములందు 'అ'త్వ చిహ్నమున కేమాత్రమును సంబంధము చెప్పఁబడలేదు. [illegible] చింతామణి తక్కిన స్వరములే గాక 'ఉ'త్వ ఋత్వములు సైతము హల్లులపై నిల్చునపుడు వ్యక్తమగు తలకట్టు లిఖించెడి శాసన సంప్రదాయము నపేక్షించెననియె యద్దాని సందర్భమును బట్టి స్పష్టమగుచున్నది.

మఱియు 'ఐత్వౌత్వంబులు' శూలసన్నిభములని చింతామణి కారికలోఁ జెప్పఁబడియుండఁగా నప్పకవి 'త్రిశూలముల కరణి' అని చెప్పియున్నాఁడు. ఈ మార్పునకును మూల మగపడదు. మఱియు ఱ కారమునకు శగ్రంథవంటి యాకారము గలదని చింతామణి కారిక చెప్పుచుండఁగా నప్పకవి 'మెలి'వలె నుండునని చెప్పుటకును గారణము తెలియకున్నది. ఱకారము శాసనములలో సాధారణముగా భిన్నభమగుటం జేసి యీ విషయమున నేమి చెప్పుటకును నవకాశము లేకున్నది.

(౨౮౮)— అప్పకవీయమున నుదాహరింపఁబడిన యీ లిప్యుద్ధారక శ్లోకముల యుదాహరణములందలి రేఖలు విజ్ఞానసర్వస్వకారులు చెప్పినట్లే యొక్కొక్క మాతృకలో నొక్కొక్క విధమున నున్నవి. ముద్రణములందు సైతము నొక్కొక్క దానిలో నొక్కొక్క రీతి నున్నవి. కొన్ని ముద్రణములం

[illegible] చే వ్రాయబడిన [illegible] యున్నవి. అప్ప కవీయమునుండి [illegible] యుదాహరింపబడిన [illegible] [illegible] లలో [illegible] [illegible] కేవలము [illegible] యున్నవి. కొన్నిటిలో [illegible] "[illegible] అ ఇ ఈ" [illegible] [illegible] "[illegible] ఖ [illegible] ఘ" [illegible] [illegible] లను నుదాహరించబడియున్నవి. [illegible] విజ్ఞానసర్వస్వమున నుదాహరింపబడిన ([illegible] వాల్యుము, [illegible] పుటను వెనుక) 'అప్ప కవి' [illegible] మాత్రము [illegible] [illegible] చున్నది. విజ్ఞాన సర్వస్వకారు లప్పకవీయ [illegible] [illegible] యసంగతిని [illegible] [illegible] [illegible].

(౨౯౦—) [illegible] [illegible] యప్పకవీయమున "ఈ రూపములు [illegible] [illegible] [illegible] తెలియ [illegible] [illegible] వ్రా[illegible] '[illegible]' [illegible] ముగాని ఆంధ్రవిజ్ఞాన సర్వస్వముగాని [illegible]" [illegible] (ఫుట్ నోటులో) వ్రాయ బడియున్నది. [illegible] విజ్ఞానసర్వస్వమును [illegible] [illegible] [illegible] నుదాహరించుటలో [illegible] [illegible]. విజ్ఞానసర్వస్వకారు లప్పకవీయ [illegible] "[illegible] [illegible] ప్రభవి [illegible] దక్కన [illegible]" [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] విజ్ఞానసర్వస్వ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నాదముగా "[illegible]" [illegible] [illegible] [illegible] యుదాహరించిరి. మఱియు, [illegible] "[illegible] [illegible]" [illegible] [illegible] కృతి [illegible]" [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యుదాహరించిరి.

[illegible] ఇది అకారము. [illegible] ఆకారము [illegible] ఇది ఇకారము. [illegible] ఇది ఈకారము. [illegible] ఇది ఉకారము [illegible] ఇది ఊకారము. (అప్పక. [illegible] పుట. [illegible])

"[illegible]" అను [illegible] [illegible] చింతామణి [illegible] "ఇభకరతుల్యాః" [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వర్ణించిన [illegible] చింతామణి [illegible] బట్టియు నచటి

యిభకరాకృతిని 'J' అను రేఖగా నెన్నుట యుక్తము (ᗑ=పా ᗅ = శా. యుద్ధమల్లునిశాసనము ౧ పంక్తి). కాలక్రమమునఁ బ్రాచీనదీర్ఘలిపి "ᒣ= J = ᒣ= ᒣ = ᒣ ᒣ = ᒣ" అనురీతిని బ్రకృతదీర్ఘలిపిగాఁ బరిణమించి యుండును. అట్లే 'ఇ'కారాదుల దీర్ఘముల యాకృతులును బ్రకృతాకారముగాఁ బరిణమించి యుండవచ్చును. "ᘎ=ᘎ = ᘎ = ᘎ=ᘎ = ᘎ (ఈ);" ᘎ= ᘎ = ᘎ = ᘎ = ᘎ = ᘎ = (ఊ). కావునఁ బ్రాచీనాకారములను దెలుపుఁ జింతామణి [illegible] శ్రీకరణములు [illegible] సప్పకవీయవాక్యములోని కరికరాకృతిగల దీర్ఘమును [illegible] 'J' అను రేఖను జూపుట యుక్తముగాని 'ᒧ' అను రేఖను [illegible] యుక్త[illegible]. [illegible] సప్పకవినాఁటికిసైతము 'అ'కారదీర్ఘము 'ᒣ' అను నాకారముతో నున్న[illegible] (చూడుఁడు. సౌదిండి యన్ పేలియాగ్రఫీ—XXXI పటము) 'ᒧ' అనునది యప్పకవీయ సంస్కర్తలు చూపిన నేటి యాకృతితో నుండదు.

(౨౯౧)—ఆంధ్రవిజ్ఞానసర్వస్వము [illegible] దన్నను పైరీతినిగాక యప్పకవీయములోని "దానికిఁ [illegible] శృంగించు [illegible] గుణించఁ బ్రభవించుఁ దక్కను ప్రాణంబులెల్ల" (వి. ౨౦ ౭) అను వాక్యమునకు [illegible]రీతిని సరిగ నుండునట్లు హల్లులపై నిల్చు నాయా [illegible]ముల గుణితాకారములు [illegible]బడినవి. [illegible]కారాదుల దీర్ఘమాత్ర[illegible]'ᒧ' అను [illegible]తో నే యుండును నుదాహరింపఁబడినను. [illegible] ౦, [illegible] = [illegible], ఇ = ᘎ. ఈ = ᘎ, ఉ. ᘎ. ఊ = ᘎ; ఎ= ᘎ, ఏ = ᘎ, ఐ = ᘎ. ఒ = ᘎ. ఓ = ᘎ, ఔ=[illegible] [illegible]=[illegible], ౦=౦. (ఆంధ్రవిజ్ఞానసర్వస్వము, [illegible] సంపుటము. [illegible] పుట, మొదటిమొఱవను.)

విజ్ఞానసర్వస్వ[illegible] [illegible] స్వరములను స్వరముల యాకారముల [illegible] [illegible] హల్లులను [illegible] స్వరములు నిల్చునప్పటి యాకారములు మాత్రము [illegible] వి[illegible] [illegible]నారు— ᘎ = క; ᘎ = కా; ᘎ = కి, ᘎ = కీ; ᘎ = [illegible]; ᘎ = కూ మొదలయినవి.

[illegible] [illegible] [illegible]హృతులను [illegible] [illegible] గుణితములో 'అ'కారాది స్వరములు హల్లులపైనన్ నిలువ [illegible] [illegible]ను నిల్చునని యప్పకవి చెప్పినట్లు [illegible] [illegible]చుచున్నది. కాని యట్టి [illegible] చింతామణి [illegible]గాని యప్పకవి [illegible] [illegible] [illegible]నట్టి యుదాహృతులు ప్రమాణ[illegible] తీరము. అయినను [illegible] యుదాహరణ సందర్భమున [illegible] ప్రమాణములను [illegible] [illegible] [illegible] చెప్పియున్నారు. "ఈ [illegible]లిపులు [illegible]యొక్క [illegible] వ్రాతప్రతులలో నొక్కొక విధముగ నున్నవి. కావున వీని స్వరూపము స్పష్టముగఁ జూపుటకు వీలులేదు. కావున నొకటి రెండు ప్రతులలోనుండి యీ అక్షర

ములను ఎత్తి "అప్పకవి" అన్నపదమునందుఁ జూపఁబడినవి" (ఆంధ్రవిజ్ఞాన, ౧ వాల్యుము, ౩౮౨ పుట, మొదటి యెడిషను).

(౨౯౨)—హల్లుల యాకారములను జెప్పుచున్న "దరశార్ఙ్గ పిప్పలేత్యాది చింతామణి కారికలను యథాస్థితముగ నాంధ్రీకరింపక వానిని సవరించిన 'పంచవర్గానయ' ఇత్యాద్యప్పకవికారికలలోని సవరణములను జోడించి యప్పకవి యాంధ్రీకరించెనని యీ వఱకే వ్రాసియున్నాను. ఆ యాంధ్రీకరించుటలో సైతము కొన్ని వ్యత్యాసము లగపడుచున్నవి. "తిర్యగ్రేఖాయుజశ్ఛిద్రమ్" అను మూలములో లేని 'వలపల' అనుదాని నచటఁ జొనిపియున్నాఁడు. హల్లునొక్క పొల్లు వలపలికె యడ్డముగా నక్షరముపయి గీయుట శాసనములందును గనపడుచుండుటచేత నయ్యది విరుద్ధము కాదు. కాని వర్గప్రథమమునకు నధోదండ రేఖనిడుటచేత వర్గద్వితీయ మేర్పడు నని చెప్పినట్లే వర్గతృతీయమునకు నధోదండ రేఖ నిడుటచేత వర్గచతుర్థ మేర్పడు నని చెప్పుట మూలకారికాభిప్రాయమును న్యాయ్యమును నయి యుండఁగా "కంబ మొక్కటి రేఖాయుగంబుక్రింద వ్రాసినఁ దృతీయంబులు చతుర్థంబు లగును" అని యిట్లు వేఱువిధముగాఁ జెప్పియుండుట న్యాయ్యమయియున్నట్లగపడదు. పరిశీలింపఁగా "తృతీయాస్తే చతుర్థకాః। రేఖాద్వయాధో దండేన। యుక్తాః స్యుః" అను చింతామణివచనమునకు నప్పకవి రేఖాద్వయముయొక్క యధోభాగమున దండాకారరేఖ నిడుటచేత వర్గతృతీయములే వర్గచతుర్థము లగుచున్నవని యర్థముచేసినట్లగపడుచున్నది. ఆ కారికలందు యర్థము సైతము చెప్పినం జేయనమ్మనుగా [illegible] యర్థము [illegible] వెనుక కారికలచే స్వీకరింపఁబడి యుండలేదు.

ఉదాహరణల [illegible] నప్పకవి [illegible] యీ క్రిందిరీతిని "పంచవర్గానయ" ఇత్యాద్యప్పకవి కారికల కర్థము వ్రాసియున్నాఁడు.

"తిర్యగ్రేఖాయుజశ్ఛిద్రమ్" ఇత్యస్య వ్యాఖ్యానస్యయః, అధో దండరేఖాన్వితాస్తు ప్రథమవర్ణా ద్వితీయవర్ణాః స్యుః. ప్రథమా ఏవోర్ధ్వ రేఖాద్వయాన్వితాః సంతః తృతీయాః స్యుః, రేఖాద్వయాధః ప్రదేశే దండ రేఖాః (రేఖాయుతాః) తృతీయాశ్చతుర్థా భవంతి. మిళ్ళర్ధ్వరేఖాయుగాన్వితాః ప్రథమాః పంచమవర్ణా భవంతీత్యర్థః. ...([illegible]. ౧౧౧ పుట.)

స్థలాంతరమునందును నిట్లు వ్యాఖ్యానము చేసెను. "ఏతేషాం (పరుషాణామ్) మధ్యప్రదేశే ఏకా లఘు రేఖనే ద్వితీయవర్ణా భవంతి... ...ఆద్యాక్షరాణాం (కాదీనామ్) ముపరి తిర్యగ్రేఖాద్వయస్య లేఖనే గాదివర్ణా భవంతి .. ఏతేషాం (వర్గతృతీయానామ్) వర్ణానాముపరిగత రేఖాద్వయస్యాధః ఏకా లఘు

రేఖా లేఖనే చతుర్థాక్షరా భవంతి.. ...ప్రథమాక్షరాణామధః ఉపరిగత తిర్యగ్రేఖాస్పర్శ పర్యంతం లఘుద్వయ లేఖనే అనునాసికా భవంతి ... ... (అహో. ౧౮౩ పుట)

ఇట్లహోబల పత్యప్పకవు లేకరీతిని వ్రాసినను బయిని వ్రాసినరీతిని వర్గప్రథమమున కధోదండ రేఖ నిచ్చిన సోష్మమగు వర్గద్వితీయ మేర్పడు నని చెప్పినట్లు వర్గతృతీయమున కధోదండ రేఖ నిడినచో సోష్మమగు వర్గచతుర్థ మేర్పడు నని గ్రంథకర్త చెప్పియుండు ననుట యెంతయు విశ్వసనీయమై యుండుననుటకు సందేహము లేదు గదా. కావున వర్గతృతీయము మీఁద నియ్యఁదగిన రేఖాద్వయమెగాక యధోదండ రేఖనుసైత మిడినచో వర్గతృతీయమె వర్గచతుర్థముగ స్పష్టముగ యర్థముచేయుటయె యుక్తము. కాఁగా '[illegible]' అనునదే ఘకారపు గుఱుతునియు '[illegible]' అనునది ఙకారనియుఁ జింతామణి హృదయమును గ్రహింపవలసి యున్నది.

ఇయిటీవలనే ముద్రింపబడిన అహోబలపండితులు వర్గప్రథమాక్షరముల క్రింద 'మిళిద్దండద్వయోపేత' రేఖను నిచ్చినచో వర్గపంచమము లేర్పడుననిరి ([illegible]=ఙ). కాని యట్టి రేఖ రాదు. సిద్ధాకారము నుంచినవాని కభిన్నమై సందేహాస్పద మగుననియు, నాదచిహ్నమగు తిర్యగ్రేఖను నక్షరముమీఁద వ్రాయునపుడు నాదానునాసిక్య మేళనమును సూచించు నీ మిళిద్దండద్వయ రేఖనుసైత మచటనే యునఁగా వర్ణముమీఁదనే ([illegible]) వ్రాయుట యుక్తమనియు నా యభిప్రాయము.

(అధ ౨)—పయిరీతి నీ విషయమున నప్పకవి యహోబల పండితులు చేసిన వ్యాఖ్యను సరిగతిని విజ్ఞానసర్వస్వకారులు పరిశీలింపక 'పంచ వర్గాదయ' ఇత్యాది కారికల క్రిందరీతి నర్థము వ్రాయుట మిక్కిలి వింతగనున్నది, "అయిదు వర్గముల ప్రథమాక్షరములు (కచటతప) శంఖశార్ఙ్గాదికముల వలె నుండును. ఆ యక్షరములకు మీఁదిభాగమందు తిర్యగ్రేఖలు (వంకరగీట్లు లేఁగా తలకట్లు) ఉండును. ఈ యక్షరములకే నెత్తి మీఁద రెండు రేఖలుండెనేని యవి వర్గద్వితీయాక్షరము (ఖ ఛ ఠ థ ఫ) లగును. ప్రథమాక్షరముల వలెనే వర్గతృతీయాక్షరములు (గజడదబ), వానితరువాతి చతుర్థాక్షరములు (ఘ ఝ ఢ ధ భ) వచ్చును. క్రింద రెండు లేఖలు ఒక నిలువు రేఖతోఁ గలిసియున్నయెడల వర్గముల చివరివియైన యను నాసికాక్షరము లగును... .. ...అధర్వణ కారికలయొక్క పరిశుద్ధప్రతి లేనందున నీ శ్లోకముల తాత్పర్యమును గుఱించి పండితులు భిన్నాభిప్రాయులు కావచ్చును.... ..." (ఆంధ్రవిజ్ఞా, ౧ వాల్యము, ౩౮౩ పుట. 'అక్షరములు' అను శబ్దము).

(౨౯౭)—పదునేడవ శతాబ్దమున వ్రాయఁబడిన విజ్ఞానసర్వస్వమునందలి 'ఉప్పుకవి' అను పద్యములోని యుదాహరణము లయినను నట్టి యర్థమున కను కూలముగ లేవు. ఇందలి 'కచట' లు నేఁటివే. ఒకొన్నము నేఁటితావడి (౨) యై యున్నది. ఒకొన్నము మాత్రము నేఁటిది కాదు. కొంచెమునకుఁ బ్రాచీనమగు పన్నామును బోలియున్నది. అంత్యస్థోష్మములలో సైతము యరలు మాత్రము నేఁటి గుణితాక్షరములు. తక్కినవి యూర్ధ్వపృష్ఠీకములుగ గీతలె. ఇంకనర్గద్వితీయాయిల కిచిన రేఖలు సైతము "[illegible]" ఇత్యాదికారికకుఁ దాము చేసిన వ్యాఖ్యకే గాక యే వ్యాఖ్యానము సరిపడియుండలేదు. ఉ. క్రొ = క్ ; క్ష = [illegible] ; క = గ్ ; క్ష = ఘ్ ; S = జ్ ; ఇట్లే, చ = [illegible] ; ట = ట్ ; త్రో = [illegible] [illegible] ; ష్ల = త్ర్ ; వ = [illegible] ; త్రా = శ్ , నా = ష్ ; నా = న్ ; [illegible] ; [illegible] ; [illegible] . ప్ర, ద్యు, మ్ను గుణయు = ప్ర, ద్యు, మ్ను. [illegible]

ఇందలి వ్రాసిన [illegible] రామస్వామి శాస్త్రులవారు [illegible] నన్నువారి [illegible] ప్రమాద భూయిష్ఠములకు నుదాహరణలు గలవు. [illegible] విమర్శనములు [illegible] కాని మధ్య [illegible] యమును [illegible] చూపుచున్నాను. ఉదా. 'S = ఇది [illegible]. S ఇది ఘ్ కాదు, క్ష ఇది గ్ కాదు, క్ష్య ఇది [illegible]. S ఇది [illegible].' కాని ప్రత్య [illegible] మఱియు [illegible] 'క [illegible]' [illegible]. ఇం[illegible] ప్రమా[illegible] లేదు గదా.

(౨౯౮)—[illegible] "[illegible] జక్ష [illegible] యున్న [illegible] ... ..." (౨౯౫వి.) [illegible] సైతము [illegible] ప్రతిలిపికిని సరి పడియుండలేదు. [illegible] దేవనాగరిలిపి సంప్రదాయము. సాధారణముగాఁ బ్రాచీన శాసనములలోను నేఁటి లిపిలోను నున్న హల్లుల సంయోగములోని మొదటి యక్షరము మీఁదనే తలకట్టు యున్నగుఱుతు నిల్చుట సంప్రదాయమై యున్నది. ఇట్టిస్థితిలో [illegible] "[illegible] వ్రాయు [illegible] మొక్కటియె తాల్చు" అని చెప్పియున్నాఁడు. [illegible] సంయోగ[illegible] తుదిహల్లు మీఁద మాత్రము తలకట్టు యున్నగుఱుతు నిల్చునని చెప్పెను. అట్లు చెప్పుటయె గాక యాతఁ డుదాహరించిన 'ప్రద్యుమ్నుఁడు' అనుదాని లేఖనము (వి. ౨౯౭) నందు సైతము 'ప్రొ' అను వోటు తప్ప దక్కిన రెండు వోటు లందును నట్లె వ్రాసియున్నాఁడు. ఉదా. [illegible] = ద్యు; [illegible] = మ్ను.

(౫౯౬)—వెనుక నుదాహరించిన (వి. ౫౮౫) "గీ. మొదల రేఫాక్షరంబు నా పిదప దాని, జడ్డయును ... ..." అనెడి పద్యముతో నప్పకవి నిరసించిన వలపలిగిలుక చరిత్రమిట్టి దజ్ఞాతమ్రముగఁ జూపెదను. ప్రాకృతమున నప్పకవి చెప్పినట్లు "ర్క = క్ర" అను వ్రాఁత గలదనుట నిశ్చయమె. అప్పకవికాలపు దగ్గఱదగు (క్రీ. ౧౬౭౦) సౌతిండియను పేలియోగ్రఫీలోని XXXI. పటములో 'ర్వ' అనుచో గిలుక లేకున్నను 'దుర్గా' అనుచోట 'దుగా౯' (౧ పంక్తి) అనియే యున్నది.

ప్రాచీన లేఖనముల బ్రాహ్మిలిపిలో 'J' అను రీతిగను నంతకంతకు 'ᒍ' అను రీతిగను రేఫము వ్రాయఁబడెను (వి. ౫౭౧). అయ్యది సంయోగాది నుండు నపుడు వర్ణములమీఁది నిల్చుటలోఁ గాలక్రమమున 'J, ᑕ, ᑎ' అను రీతిని బరిణమించుట వింత కాదు గదా. రేఫముమీఁది తలకట్టు పోయిన "ᑎ" అను నాకారముననే గిలుక యనుపేరు వచ్చియుండును. ఉ. ... = దమ్మ౯ (యుద్ధమల్లుని బెజవాడ శాసనపు తుదిపంక్తి). నాగరలిపిలో ... నేఁటికిని నిల్లె గిలుక యున్నది. 'ర్క' క్కి తలమీఁది గిలుక, తలమీఁది యనునాసిక లిపి యనుస్వారరూపమున వలపలికి దిగినట్లె కాలక్రమమున వర్ణము వలపలికి దిగి '౯' అను రూపములోనికిఁ బరిణమించినదని గ్రహింప నగును. ఈ విషయమున నొక్క వింతమాత్రము గలదు. అనుస్వారము ప్రాచీనకాలమున నర్ధబిందువుగా వ్రాయఁబడెడి నాఁడది ద్వివిధముగా వలపలికిని దాఁపలికని దిగుట సంభవించెను. గిలుక యన్నను వలపలికే దిగినది. అర్క = అక౯. అనునాసికాక్షరములకు బదులుగాఁ బరాక్షరము తలపై వ్రాయఁబడెడి యనుస్వారము దాఁపలికి దిగుచువచ్చెను. (రాముణ్ణు=రాముఁడు=రాముండు.) తక్కిన చోట్లయందలి తలమీఁది యనుస్వారము వలపలికి దిగుచువచ్చెను. ఉ. వంశము=వంశము. రేఫము వలపలికె దిగుటచేతనే దానికి 'వలపలి గిలుక' అనుపేరు వెలసినది. ... = అక౯.

(౫౯౭)—ఇఁకను నప్పకవి తనకాలమునకు వాడుకలోనున్న శాసనతాళపత్రమాతృకా లేఖనపద్ధతులను నీ క్రిందిరీతిని నిరసించి యున్నాఁడు.

కం. పద్యాది ప్రాణంబుల, నాద్యంతాంతస్థములుగ నజ్ఞులు కృతులన్ ।
వైద్యవార వ్రాయుదురు తము, విద్యాధికులెల్లఁ జూచి వికవికనవ్వన్.

(అప్ప. ౨ ఆ. ౭౩ ప.)

కం. ఇరులేక లుఱులి లూళ్ళై,
వ్వరు నేఁటి కొక్కఁడోపువానికి ననునీ।
కరణిఁ బదంబుల మొదలివి,
స్వరములనుచు దెలిసి వ్రాయఁజనుఁ బద్యాదిన్.
(అప్ప. ౨ ఆ. ౪౪ ప.)

నన్నయ భట్టారకుఁడు పదాది యకారమును గొన్ని యచ్చులతో నుండునవి యంగీకరించి యుండుటచేత నట్టియెడలఁ బద్యాది ప్రాణంబుల నాద్యంతస్థములతో వ్రాయుట యీకాలమున దుష్టమనుట సరికాదు. కాని యప్పకవి, యట్టి పదాది యకారాంగీకార వాక్యమును త్రోసిపుచ్చి, పదాది యకారస్థితిని నిరసించు ప్రక్షిప్త వాక్యము నంగీకరించినవాఁ డగుటచేత నాతఁడు పదాది యకారలేఖనము దుష్టమనుట విరుద్ధము కానేరదు. ఇంక 'ఊరు' 'ఓడ,' మున్నగుచోట్ల 'వూరు, వోడ' మున్నగునట్లని వ్రాయుట దుష్టమనుటలో విప్రతిపత్తియే లేదు. ఇట్లె మఱికొన్ని యీకాలపు లేఖన పద్ధతులను సయితె మాతఁడు నిరసించి యున్నాఁడు.

(ఠా)—కం. బలుపొట్టుల పైవర్ణం,
బుల క్రిందట నవిను నురల మూఁకమతులు జ।
డ్డలుచేసి వ్రాయుచుందురు,
విలిఖింపరు వానినెందు స్వాత్వను లాన్యుల్.
(అప్ప. ౨ ఆ. ౪౫ ప.)

ఆ. వె. హల్లుమీఁదనున్న హల్లుదానికి ద్విత్వ,
మొందుఁగాని వేఱె యొకటిగాదు।
సంధివేళ నది విచారించి వ్రాయుచోఁ,
బాపరెందు దానిఁ బ్రాజ్ఞులెల్ల. (అప్ప. ౨ ఆ. ౪౬ ప.)

శాసనము లందును (12 శతాబ్దము మొదలుగ గనవచ్చును), దాళపత్ర మాతృక లందును, ననాది పలుకఁబడు బిందుపూర్వక బరముగానున్న హల్లు నూరకయె ద్విరుక్తము జేసి (కట్టించ్చి) వ్రాసెడి యలవాటుండెడిది. ఆ పద్ధతి నియతముగా నుండెడిదని చెప్పరాదు గాని మిక్కిలి విపులముగా నుండెడి దనుటకు సందేహము లేదు. అట్లె 'చెట్లు, గుడ్లు' మున్నగు చోటులందలి ద్విత్వములలో రెండవ హల్లును వ్రాయకుండుట విస్తరించిన యలవాటుగా నేటికిని వెలయుచున్నది. నేటి బాలవ్యాకరణాదులలో సైతమట్లె యుదా

వ్యాత్తులు వెలయుచున్నవి. ఇట్టివెల్లఁ దనకాలమునను నుండుటచే నప్పకవి వాని బైరీతిని నిరసించి యుండెను.

(౨౯౯)—అప్పకవి చెప్పినవే గాక యింకను ననేక విధములగు తప్పులు శాసనములందును దాళపత్రమాతృకా లేఖనములందును వెలయు చున్నవి. అట్టివెల్ల నిరాకరింపఁ దగినవే గాని సంప్రదాయ విశేషములుగఁ బరిగణింపఁ దగినవి కావు. కావునసే భాషాపరిశుద్ధ్య విషయమున శాసనము లును దాళపత్రమాతృకా లేఖనములును సాకల్యముగాఁ బ్రమాణములు కానేరవు. అయ్యవి ప్రాచీనస్థితిని నప్పటి పద్ధతులను మాత్రము చూపుటలోఁ గొంత యుపచరించును. శాసనములలో వట్రునుడి వ్రాయవలసిన తావులందు కారయు, గుడియు లిఖించిరి (వృక్షము = విృక్షము). కారయుఁ గొమ్మును వ్రాయఁదగు చోటులందు వట్రునుడిని వ్రాసెదరు (శేతృవులు = శత్రువులు). ఇంకను 'శేతృవులు' అని యిట్లూరకయ శవర్ణము నెత్వసహితముగా వ్రాయు దురు. పద్యాంతములందలి పొల్లు నకారము నుత్వసహితముగను నూత్వసహిత ముగను ననంగతముగ వ్రాసెదరు.(వచ్చెను,వచ్చెనూ; కం. 'అతిశయముగ బుద్ధి మంతుఁడగు బుధశేఖను, శేవనూ') రేఫపూర్వక సంయోగమునందలి పరహ ల్లును ద్విరుక్తముగ వ్రాసెదరు (ఓచ్చేను).ఇట్టి ద్విత్వము కన్నడమునఁ గొన్ని యెడల సాధువైయెనను దెనుఁగున సాధువుకాదు. నేఁడు "చిన = చ్నిగాన = గ్నా" అని యీ రీతిని గొందఱు తప్పుగ వ్రాయుచున్నట్లే "ఇష్టులకు = ఇష్ట్లకు, దృష్టులు = దృష్ట్లు" అని యీరీతిని తప్పులు వ్రాయుటయుఁ గలదు. విస్తర భీతిని విడిమింపితిని గాని యిట్టివింకను ననేక విధములు గలవు. ఇట్టి తప్పుల కుప్పలగు శాసనములును దాళపత్రమాతృకలలోని లేఖనములును సాకల్య ముగఁ బ్రమాణము లనుటకంటెఁ బరిహాసనీయమగు విషయము వేఱొకటి యుండదు గదా.

(౩౦౦)—లిపిచరిత్రము విషయమున నాంధ్రవిజ్ఞానసర్వస్వము మొదటి వాల్యములోని 'అక్షరము' అను శబ్దమునందు మిక్కిలి విపులమగు వ్యాసము వ్రాయఁబడియున్నది. ఇం దట్టి విషయములు సంక్షేపముగ వ్రాయఁబడు చున్నవి.

ఆంధ్రవిజ్ఞానసర్వస్వపు వ్యాసములోఁ బాశ్చాత్యపండితులగు మాక్సు మూలరు (Maxmuller) బర్నెలు (Burnell) మున్నగువారందఱును వ్రాసిన వ్రాఁతలు విపులముగ విమర్శింపఁబడినవి. మొత్తముమీఁద నిప్పటి లిపుల కన్నిటికిని మూలము చిత్రలిపియనియే నిశ్చయింపఁబడెను.

(౩౦౧)—పాశ్చాత్యపండితులు చాలమంది చిత్రలిపినుండి క్రమ క్రమముగా 'సెమిటికు'లిపి యేర్పడెననియు, దానినుండియే లిపులన్నియు నేర్పడినవనియు దాని భేదములలో నొకటగు ఫొనీషియా లిపినుండియే కుడి ప్రక్కనుండి యెడమకు వ్రాయఁబడెడి యపసవ్యమగు ఖరోష్ఠీలిపియు నెడమనుండి కుడికి వ్రాయఁబడెడి సవ్యమగు బ్రాహ్మీలిపియు నేర్పడినవనియు నందలి బ్రాహ్మీలిపినుండియే హిందూదేశములోని లిపులన్నియు నేర్పడెననియు హిందూదేశములో బుద్ధునికాలమున లిపివచ్చెననియు నట్టి బ్రాహ్మీ ఖరోష్ఠీ లిపులు హిందువులకుఁ బాశ్చాత్యులవల్ల లభించినవనియు వ్రాసియున్నారు. లాసను మున్నగు కొందఱు పాశ్చాత్యపండితులు హిందూదేశములోని బ్రాహ్మీ ఖరోష్ఠీలిపులు సైతము స్వతంత్రములేగాని ఫొనీషియాలిపి పరిణామములు కావనియు నవి వేఱొక చిత్రలిపినుండి పుట్టెననియు, వ్రాసియున్నారు. ఇందులకు సెమిటిక్వర్ణములయొక్క యాకారమునగాని యుచ్చారణమునగాని భారతీయవర్ణములను బోలి యుండకుండుటయే నిదర్శనమని వీరు చెప్పియున్నారు. బ్రాహ్మణ లిపులకుఁ గల రహస్యములు దెలియకుండుటకయి బుద్ధిపూర్వకముగా నట్లు తారుమారు చేసిరని వీరు వ్రాయుచున్నవారి సమాధానమై యున్నది. మఱియు వీరు, వేదములు శ్రుతు లను పేరుగలిగియుండుటచే నప్పటివారు లిపినెఱుగరనియు నొకరివల్లనొకరు విని నేర్చుకొనుచుండిరనియు నూహింపనాగిరి.

(౩౦౨)—మెక్సులర్ నాఁటికాలమున వేదములసంహితలు విడివిడిగా నున్నవని కేవల స్వరరూపమున నున్నను నాగరాక్షరములు సంహితలుగా నేర్పడిన నాఁటికి లిపి పుట్టియుండు ననుట యుక్తమనియు నందును నతి విపులములగు బ్రాహ్మణములు వ్రాయబడియుండినటో ధారణాయోగ్యములగుట యసంభావ్యమనియు, లిఖితవాఙ్మయము స్వరసంవాదియగు కానందున జేసి గురుపరంపరనుండి వేదములు విని నేర్చు సంప్రదాయ మేర్పడియుండు ననియు, విజ్ఞానసర్వస్వకారు లభిప్రాయపడిరి. మఱియుఁ గ్రీస్తునకుఁ బూర్వ మయిదునూఱడల సంవత్సరములనాఁటివాఁడగు బుద్ధుని మరణానంతరమునందలి, 'పిప్రవా', శాసనము నుదహరించియు, క్రీ. పూ. ౩౨౨ మొదలు ౨౯౮ వఱకు నున్న చంద్రగుప్తుని కాలమందు గుడ్డలపై రేఖలను వ్రాసెడివారని యులెగ్జాండర్ చే గ్రేసునకు వచ్చిన, 'ఇండికా' యను నాతఁడు వ్రాసియుండుట జేసియు, క్రీ. పూ. ౨౭౨ మొదలు ౨౩౧ వఱకు నున్న యశోకుని కాలపు శాసనము లనేకము లిపులందుండియుండుటఁ జేసియు, హిందూదేశములో నీకాలమునకుఁ బూర్వము లిపియుండెడి దనుటకు తీరదని విజ్ఞానసర్వస్వకారులు నిశ్చయించిరి.

(303)—వర్ణముపంగా రంగుగాఁ [illegible]తో [illegible]చేసి వ్రాయఁ బడునది వర్ణమనియు, పట్టి[illegible] గల[illegible]నియు, పట్టిలిపి పురాతనకాల మున భూర్జపత్ర[illegible]లపైని [illegible]పైని బట్టలపైని చెట్టుపట్టపైని రంగు[illegible] [illegible]బిల్లలపై[illegible] వ్రాయఁ[illegible]చేపట్టిలిపియు దాని ధ్వనియు [illegible]నియు, [illegible] ఖురములు [illegible]తో [illegible]బడునవియు, రాగి [illegible]లమీఁదను [illegible]లమీఁదను [illegible]వియు [illegible]లగుటంజేసి [illegible] వర్ణము [illegible] [illegible]నియుఁ, [illegible] ఋగ్వే[illegible] [illegible] [illegible] లిపి [illegible]లేఖనా [illegible] లిపి [illegible] క్రీస్తుపటి [illegible]యు, [illegible] [illegible] భాషా [illegible] [illegible]యున్నారు. [illegible] మొదలు [illegible]

[illegible]" [illegible]ములు [illegible] [illegible]తో [illegible] [illegible] [illegible] యూరిపి [illegible] మూర్ధన్య [illegible] లేదు. [illegible] యశోక శాసనలిపి [illegible] [illegible]యు [illegible] [illegible]న్నారు. కాని, [illegible] మూర్ధన్య ములు నెలయు[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మని [illegible] ఋగ్వే[illegible] [illegible] మూర్ధన్య ములు వెలయుచుండుటచేతను ఋగ్వేదకాలమున కాన్య [illegible] సంబం

ఘము గలదనుటకుం బ్రబలమగు నాధారము లేకుండుటచేతను దక్కన యుండో యూరోపియను భాషల ప్రాచీనస్థితిలో మూర్ధన్యములు లేవనుటకు సైతము తగిన కేవల ప్రాచీన లిఖితనిదర్శనము లెవ్వియు లేకుండుటచేతను నీ పాశ్చాత్య పండితుల వాదమంతయు [illegible]నున్నట్లగపడదు.

"ఖ. ను" మున్నగు వర్గయుక్తాక్షరములు ప్రాచీన ద్రావిడభాషలందు లేవు. సంస్కృత ప్రాకృతములందు విపులములుగా యున్నవి. అట్టివాని లిపు లశోకశాసనలిపిలో నగుపడుచున్నవి కాంగా నశోకశాసనలిపి సంస్కృత ప్రాకృతములదే యనియు నద్దానిని ద్రావిడులు సంపాదించికొనిరనియుం జెప్పుటయే యుక్తిమత్తమై యున్నయది.

పాశ్చాత్యులు [illegible] నాగరలిపికి మూలమగు దేవనాగరలిపికి సైతము మశోకలిపికాలపు బ్రాహ్మీలిపియే మూలమనియు నద్దిలిపి చిత్రలిపి మూలకమై యుండెననియు వ్రాయుచు మైసూరు కాలేజీ సంస్కృతాధ్యాపకులగు శ్యామశాస్త్రిగారు తాంత్రిక చిత్రలేఖ పద్ధతి నుదాహరించియున్నారు. (ఆంధ్రవిజ్ఞా-౧ సంపుటము, ౩౬ [illegible] పుట.)

[illegible] చిత్రలిపి పద్ధతి [illegible] నక్షత్రములు [illegible] మున్నది. గ్రీకుభాష లోనున్న 'ఆల్ఫా' యను [illegible], హీబ్రూ 'అలెఫ్' ను ఇయ్యది యింగ్లీషు భాషలోని 'ఏ' (A) యను [illegible] 'అలెఫ్' [illegible] యనువది యూరోపు [illegible]; '[illegible]' యనగా నెద్దు [illegible] గాన [illegible] యనుచుండువారు. కాలక్రమమున [illegible] ముఖాకృతమైన యింగ్లీషులోని 'A' యను [illegible] యను [illegible] జనించినవి.

(౩౦౫.)— [illegible] (పుట) నక్షత్రశాస్త్రమునందు మొదట '[illegible]' [illegible]. ఈ నక్షత్రచిహ్నము [illegible] గారుండెను [illegible] వచ్చు [illegible] మశ్వినీ [illegible] క్రమమున్నది [illegible]. ఈ [illegible] దేవనాగరము మూలమగు ప్రాచీన దేవనాగరిలో [illegible] బ్రాహ్మీలిపిలో '+' ను గుఱుతుగ నేర్పడెను. దీని నుండి దేవనాగరిలోని 'క' యను గుఱుతేర్పడెను. ఇట్లు తక్కిన వర్ణముల యుత్పత్తి పద్ధతియు విజ్ఞాన సర్వస్వమునందు [illegible]బడెను.

(౩౦౬.)— ఇట్టి విషయములను [illegible]చియే కావలయును కీర్తిశేషులగు వంగూరి సుబ్బారావుగా రాంధ్రలిపియే దేవనాగరిలిపికి మూలమనియు, నాంధ్రము ప్రాకృత భేదములలో నొకటనియు నట్టి ప్రాకృతమె సంస్కృతమునకును మూలమనియు నార్యనాగరికతయె యుత్తరమునుండి క్రమక్రమ

ముగా నైరోపాఖండమున వ్యాపించె ననియు నాంధ్ర వాఙ్మయ చరిత్రమున వ్రాయ సాహసించిరి.

(302)—ఎవ రెట్లు వ్రాసినను చిత్రలిపి మొదటనెట్లుగ నేర్పడెనో యెట్టి చిత్రలిపియే లిపిగా నెట్లుమాఱెనదో చెప్పుట కెవ్వరికని నాధారము లెవ్వియు లేవు. తద్విషయమును జెప్పుటకెల్ల నట్టి నిర్ణాయకములగు సూచనలు లేవు. వేదాదుల కాలనిర్ణయమును నట్టిదే. కావున నీ పైవిషయము లందొక్కొక్కరొక్కొక్క విధముగాఁ దోఁచినట్లు వ్రాయుచున్నారు. ఇంకేమేల! బుద్ధునికిఁ బూర్వపు హిందూదేశ స్థితిగతులు చరిత్రాంశములు గాథాంధకారమగ్నములగుట యటుండగా నిట్టి యనూహ్య అంశములను విమర్శకులు లోనగు విమర్శకులెట్లు పరిశీలింతురుగాక!

శ్రీరస్తు

నన్నయాథర్వణీయము

IV అనుస్వార ప్రకరణము

చి॥ సిద్ధస్సాధ్యశ్చానుస్వారః పూర్ణార్ధభేదతో ద్విధా ।
వ్యాస్తస్స్యాత్పూర్ణోపి [illegible] ద్విస్సాధ్యే [illegible] జ్ఞేయః ।

వైయాకరణపారిజాతమనెడి

సీతారామీయవ్యాఖ్య

IV అనుస్వార ప్రకరణము

[illegible] బడెను.

[illegible] = [illegible] నుస్వా [illegible] [illegible] = [illegible] లు [illegible] ర్వాత, [illegible] = [illegible] ఖండి [illegible] ను [illegible] సర్వాత నన్నవో, ఖండపద = ఖండమునూ [illegible] వ్యాకమ [illegible], జ్ఞేయః = తెలియఁదగును.

౧. సిద్ధపూర్ణము — కలుగు, చెలగు; ౨. సిద్ధఖండము - కలఁగు చెలఁగు, తోఁచు, పైఁచు; ౩. సాధ్యపూర్ణము — అలంత, మగండు, కెందమ్మి

సమఁగని; ౘ సాధ్యమున కుదా—అలఁతి, మాఁడు, సమఁగని ప్రోఁజదువు, మొదలగునవి.

(౩౦౯)—ఇందు నియమము సిద్ధానుస్వార విషయమున మాత్రమె సార్వత్రికముగఁ జెల్లుననియు సాధ్యానుస్వార విషయమున వైలక్షణ్యము గలదనియు గ్రహింపవలెను. వ్యాకరణకర్త ప్రయోగమున దీర్ఘము మీఁద నయినను సాధ్యానుస్వారమును విధించినచో విధానమును బైనా మాన్యనియమము ప్రయోగవిరుద్ధాలమగదా. [illegible] "[illegible]దారాదేశ[illegible]" ఇత్యాదులందు "[illegible]" మున్నగు [illegible] సాధ్యవర్ణములు [illegible]మున్నవి.

[illegible] సాధ్యానుస్వారవిషయమున సూత్రకర్త [illegible] "[illegible]" "[illegible]శ్చమహా[illegible]త్రియా[illegible]" [illegible] బూర్ణము యుక్తమగుచున్నట్లు [illegible] "[illegible]స్తాపి[illegible]కేపు[illegible]" "[illegible]" "[illegible]దారాదేశ[illegible]" "సలం[illegible]యు [illegible]" [illegible] ప్రదేశములందని [illegible] మాత్ర[illegible] మాత్రమె పై నియమము చెల్లునని [illegible] "[illegible] సూత్ర ప్ర[illegible] న్యస్త [illegible]" [illegible] "[illegible]జనితో ధవేత్ప[illegible]" "[illegible]" [illegible]టుల [illegible] స్థలముల యందు విట్టె మఱికొన్ని [illegible] మాత్ర[illegible] నియమము చెల్లదని గ్రహింపలయును. ఉదా. [illegible], [illegible], [illegible], [illegible]లు, [illegible]లు, మ్రా[illegible]లు, [illegible] మొదలగునవి.

(౩౧౦)—ఈ సూత్రమునకు బాలసరస్వతీ ప్రభృతులు వేఱు విధముగ నర్థము వ్రాసియున్నారు.

"ప్రాస్వతి = లఘ్వక్షరముతోడఁ గూడినది; సం = అర్ధబిందువు; పూర్ణోఽపి = నిండుసున్నయు; భవేత్ = అగును" (బాలసరస్వతీయము, సంజ్ఞా. ౧౫ సూత్ర వ్యాఖ్య).

తే-గీ॥ జగతిపై సిద్ధసాధ్య సంజ్ఞలఁ బొసఁగు
ఖండములు హ్రస్వలిపులపై నుండెనేని
వానిఁ బూర్ణములను జేయవచ్చుఁ గృతులఁ
బూర్ణములు ఖండములు సేయఁబోనఁగ దెందు. ౨౦

క॥ కోలఁకోలకుఁ గోలం [illegible] నా .. ([illegible]నీయము. ౨. ఆ.)

"సః = [illegible] ఖండానుస్వారః, [illegible]స్వారః = లఘ్వక్షరా [illegible] భవేత్ .." ([illegible] పుట).

[illegible] బాల[illegible] ముప్పగును [illegible]మందలి "[illegible]" అనుదానికి ఖండానుస్వారమనియే [illegible]చేసి యున్నారు. [illegible] సూత్రముల [illegible] ఖండించెదు [illegible] ప్రాన్నగును [illegible].

"[illegible]" (చిం. తా. క్రి[illegible]. ౧౭ సూ.)

"[illegible] 'సానునాసి[illegible]' అను [illegible]" (బాలసరస్వతీయము)

"[illegible] దన్స్యాత్" (చింతా. [illegible] సూ.)

"సీ॥ [illegible] బులె[illegible]
[illegible]
[illegible]లు [illegible]
[illegible]

... .

ఆ॥ వె॥ ... ...
ఇట్టి [illegible] ముక్క లెల్లఁ [illegible]
లిపుల [illegible]
గిడమ [illegible]" ([illegible]. ౫ ఆ. ౧౮౦ ప.)

"మహ [illegible] భవే[illegible]" (చింతామణి).

"... ... ... [illegible] శబ్దానుశాసనపదపా న్యాయేన సానునాసికోచ్చారణా [illegible] సూత్రేణ సానునాసికత్వే - రాముఁడు; హ్రస్వాత్ పరత్వాత్ - రాముండు; ఇతి[illegible]."

([illegible]బాలసరస్వతీయము. ౨౭౭ పుట).

(౩౧౧):—బాలసరస్వత్యాదు లిట్లు ప్రమాదకార్థమును జేయుట కిట్టి శిష్టవ్యక్షలములె మూలములయ్యె నని తోఁచుచున్నది. చింతామణిలో

ననేకస్థలములందు "డుజ్, కుజ్" అని యిట్లు ఇత్త్వము మాత్రమె యుపదేశింపఁబడెనుగాని యెచ్చటను జిత్త్వఫలము చెప్పఁబడలేదు. కాఁగా నట్టి జిత్త్వమునకు ఫలముగా "అనుక్తమన్య శబ్దానుశాసనవత్" అను న్యాయము చొప్పునఁ బ్రాకృత వ్యాకరణములోని "సామాన్యాసి కోర్వ్యాకరణం జిత్" అను సూత్రముచే సిద్ధించు సామాన్యాదిత్వము గ్రహించి దానికి సరిగ నర్థబిందుపూర్వకత్వమును జెప్పుటయుక్తమని తలంచి బాలసరస్వత్యాదులీమార్గమును ద్రొక్కిరని యాలోచించి తెలిసియున్నది.

కాని యీ [illegible] బాలసరస్వత్యాదుల వ్యాఖ్యలు కేవలము [illegible] యున్నవని చెప్పక తీరకున్నది. చింతామణిలోని [illegible] శబ్దములు కేవల [illegible] యాధారములు [illegible]. మీఁదు మిక్కిలి [illegible] "విత్యాం దారాదేశ్చ [illegible]" [illegible] 'నారింజ, చేమంతి, [illegible]' [illegible] జేసి యచట [illegible] వచ్చును. [illegible] తీరదు. ఈ పక్ష మున [illegible] గాని [illegible] యుదాహరణము [illegible] కేవలము [illegible] చరిత్రానుకూలము [illegible] చరిత్రానుకూలము కానేరదు.

చింతామణిలో 'డుజ్' మొదలగు [illegible] ఫలము చెప్పఁబడ [illegible] మార్గమును ద్రొక్కుటయుక్తము [illegible] పూర్వకత్వము జిత్త్వఫలముగాఁ జెప్పుటకు [illegible] బాలసరస్వతియే యొకచోట నట్లు [illegible] యుండలేదా?

"అనుక్తమన్యతో గ్రాహ్య" మ్మను న్యాయముచే 'హలంత్యమ్' = 'ఉపదేశేఽన్త్యం హలిత్ స్యాత్' అను సూత్రముచొప్పున డుఙ్జులోని జకారము పోవును; దాఁపల నర్ధబిందువు వచ్చును. ఇట్లుకారమును నర్ధబిందువును రాఁగా 'రాముఁడు' అని యగును. అంతటను మహావిభ్రునివృత్తియందు నిటువలెనె తెలియునది. డుజ్జు ప్రత్యయమునం దనుస్వారముతోఁ గూడియుండును. ఆ యను స్వారము ప్రత్యయమును మీఁదనుండునది కనుక 'ప్రత్యస్యాన్యోఽపి భవేత్' అనుచొప్పునఁ బూర్ణమును ఖండమునుగా రెండువిధములఁ గనుపించును. అనుస్వారమునకు డుజ్ ఫలిష్టానప్రయోగము మహాకవి ప్రయోగ శరణమని తెలియునది ... ." (బాలస. - ఉజ.తి. ౧౧ సూత్రపు వాఖ్య).

పయివ్యాఖ్య చాలవింతగా నున్నది. మహాకవి ప్రయోగములనుబట్టి జిత్త్వఫలము బిందుపూర్ణకత్వ మాత్రముగా గ్రహించుటకు పట్టి బిందువు పూర్ణఖండ సాధారణమె యనుటలో నిష్పపత్తి యేమున్నదో తెలియకున్నది. ఇచట ననుక్త న్యాయమున నట్టి యనుస్వారము 'సానునాసికోచ్చారణం జిత్' అను ప్రాకృత సూత్రము చొప్పున నర్ధానునాసిక మగునని ఖండానుస్వార రూపమున వచ్చునని చెప్పవలెను. ఇట్టి ప్రాకృత వ్యాకరణోక్త జిత్త్వఫలమును బ్రాకృతమున సంస్కృత వ్యాకరణమును విభిన్నవిషయములై యున్నట్లు తెలియు... కేవలము సమగ్రమై యున్నది.

(౩౧౨)— "సానునాసికోచ్చారణం జిత్" అను చొప్పున బ్రాకృతమున జిత్తునకే సానునాసికత్వము విధింపఁబడినది. "హిం, హిఞ్, హి, భిసః" అను సూత్రముచొప్పున వచ్చు 'హిఞ్' అనుదాని జిత్త్వము 'హి' అనుదానిలోని 'ఇ' అనుదానికే సానునాసిక్యమును గలిగించుచున్నది.

ఉ. రామేహిఁ. (షడ్భాషాచంద్రిక) ఇట్టి ప్రాకృత వ్యాకరణ సంప్రదాయము తెలుఁగునఁ గొంతమాత్రము ననుసరింపఁ జాలదు. తెనుఁగున 'డుఞ్' 'కుఞ్' మున్నగువానిలోని జిత్త్వము ప్రాకృత సంప్రదాయము చొప్పున 'డు' 'కు' అను వానిలోని 'ఉ' కారమునకు సానునాసిక్యమును గలిగించుట యనఁగా నట్టి 'ఉకార' మునకుఁ బూర్వమున నర్ధబిందువు నొడవించుట సమ్మతము కాదు. అట్టి 'డు' 'కు' అనువానికి నవ్యవహిత పూర్వస్థితస్వరమునకు సానునాసిక్యము నొడవించుట యనఁగా నట్టి 'డు' 'కు' లనువానికి దాపల నర్ధబిందువు నొడవించుటయె యిచటి జిత్త్వమున కాంధ్రవైయాకరణాభిప్రేతమగు ఫలమై యున్నది. కాఁగా 'సానునాసికోచ్చారణం జిత్' అనెడి ప్రాకృత వ్యాకరణ

సంప్రదాయము దుజాదులలోని జిత్త్వవిషయమున నుపచరింపఁ జేయుట కేవలము నసంగతమనుటకు సందేహము లేదు.

కావునను బాలవ్యాకరణకర్త 'జిత్తుబిందు పూర్వకంబగు' (తత్స. ౧౯ సూ.) అని యిట్లు ఖండపూర్ణాన్యతరబిందు పూర్వకత్వమును జిత్త్వఫలముగా సూత్రించెను.

పయి సందర్భమునుబట్టి చింతామణిలోని "సజ్ఞేయః" అను చోటిలోని 'సః' అనెడి తచ్ఛబ్దము బిందుమాత్రపరమని నా చెప్పినట్లు గ్రహించుటయె యుక్తమని యెన్నవలయును.

(౩౧౩)—ఈ పక్షమునఁ జింతామణి సూత్రములోని 'పూర్ణోపిభవేత్' అను వచనముయొక్క స్వారస్యముచేతఁ బూర్ణము తెలిపోయిన ఖండ బిందు యుతరూపము ప్రసిద్ధమై యున్నపుడే యీ సూత్రమునకుఁ బ్రసక్తి యని విశద మగుచుండుటంజేసి, 'నారింజ, చేమంతి, అపరంజి' మున్నగు పూర్ణము పాక్షికముగా నైనఁ దేలిపోని స్థలములందు ఖండానుస్వారశంక యంకురింప నేరదు. ఇట్టిశబ్దముల పట్టిక నుంగుదాహరింపఁ బడును. (చూ. ౩౭౦ వి.)

(౩౧౪)—బాలవ్యాకరణ కర్తయుఁ జింతామణిలోని యిట్టి స్వారస్యమును గ్రహింపఁ జాలక బాలసరస్వత్యాదుల వ్యాఖ్యలను జూచిన వాసన చేతఁ జింతామణిలోని 'సజ్ఞేయః' అనుచోటి 'సః'అను తచ్ఛబ్దమును ఖండాను స్వార పరముగనే యర్థముచేసి యీ క్రిందిరీతిని సూత్రించినను నాతఁడు జిత్త్వ (దుజ్ మున్నగు చోటులందలిది) ఫలమును ఖండమాత్రముగా నంగీకరింపమింజేసియు, నట్టి ఖండమునుండి పూర్ణము నెచ్చటను సాధించియుండమింజేసియు, నీ క్రిందియాతని సూత్రములు సైతము హ్రస్వాదిత్యాది చింతామణి సూత్రార్థపరములై యగుచుఁ బయినివ్రాసిన బాలసరస్వత్యాది వ్యాఖ్యలకుఁ దగిలినదోషముల బారినుండి తప్పి నుసంగతములై యగుచున్నవి.

"హ్రస్వముమీఁది ఖండబిందునకుఁ బూర్ణబిందువు వైకల్పికముగ నగును. అడఁకువ, అడంకువ; అరఁటి, అరంటి ఎఱుఁగుట, ఎఱుంగుట; బలఁగము, బలంగము; మగఁటిమి, మగంటిమి" (బాల. సంజ్ఞా. ౧౪ సూ.)

"దీర్ఘముమీఁద సాధ్యపూర్ణము లేదు.

వాఁడు, వీఁడు, నాఁడు, లేఁడు, కాఁబోలు, కాఁబట్టి, గోఁగులు, రేఁగులు. (బాల. సంజ్ఞా. ౧౫. సూ.)"

వీనిలో మొదటిదగు 'హ్రస్వముమీఁద' ఇత్యాది సూత్రము కేవల సిద్ధబిందు మాత్రవిషయకమై యను గ్రంథ కృదాశయమందలి లక్ష్యములచే

విశదీకరింపఁబడుచున్నది. డుజాదులలోని జిత్త్వమునకు ఫలము "జిత్తుబిందు పూర్వకంబగు" (బాల. తత్స. ౧౯ సూ.) అనుదానిచేత ఖండపూర్ణ సాధారణముగఁ బ్రత్యేకము విధింపఁబడి యుండుటచే బాలవ్యాకరణమునందలి 'హ్రస్వముమీఁద' అను సూత్రమునకు సాధ్య విషయమునఁ బ్రక్రియలో నెచ్చటను బ్రసక్తియే లేదు. కాఁగా ద్వివిధబిందువులును సిద్ధవిషయమున హ్రస్వము మీఁదనుండునని మాత్రమె యా సూత్రమునకుఁ దాత్పర్యము నెన్నవలసియున్నది. మఱియు నేతత్సూత్రరచనాస్వారస్యముచేత సిద్ధవిషయమున దీర్ఘముమీఁద నిందునున్న రూప ముండనేరదనియు ధ్వనితమగుచున్నది. మఱియు 'నారింజ, చేమంతి, అపరంజి' మున్నగుచోటులం దర్ధబిందు శంకయంకురింపకయే యుండుటకై కావలయు నిట్లనుస్వారచరిత్రకు విలక్షణముగ ఖండము పూర్ణమగుననెడి ప్రక్రియ యంగీకరింపఁబడెనని తోఁచుచున్నది.

పయి బాలవ్యాకరణ సూత్రములలో రెండవదగు "దీర్ఘముమీఁద" ఇత్యాది సూత్రము కేవలసాధ్యబిందు మాత్ర విషయకమె యని యందలి లక్ష్యములచే విశదమగుచున్నది. కాని యా సూత్రములోని సాధ్యశబ్దము మాత్రము ప్రసిద్ధమగు చింతామణిలోని సాధ్యశబ్దమువలె వ్యాకరణసాధ్యసామాన్యపరముకాదు. 'తేండ్లు' మున్నగు పెక్కుచోటులందు బాలవ్యాకరణము సాధ్యపూర్ణములను విధించుచున్నదిగదా. కాఁగా నీ సూత్రము జిత్త్వాదులచే ఖండపూర్ణ సాధారణమగు ననిర్దిష్టబిందువు విధింపఁబడు ప్రక్రియలో దీర్ఘమునిమీఁద బూర్ణము రానేరదని బోధించుటకు మాత్రమె సూత్రింపఁబడెనని యెన్నఁదగును. ఇట్టి తాత్పర్యము స్వారస్యము చేతనే యట్టి యనిర్దిష్టబిందు విధానస్థలములలో హ్రస్వముమీఁద ద్వివిధ (సాధ్య) బిందువులును నిల్చుననెడి గ్రంథకృదాశయము వ్యక్తమగుచున్నది.

(౩౧౫)—పయిరీతినున్న బాలవ్యాకరణ తాత్పర్యమును గ్రహింపఁజాలక గుప్తార్థ ప్రకాశికాకర్త యపమార్గమున నీక్రిందిరీతిని వ్యాఖ్యచేయుచు వచ్చెను.

"ఇచ్చట 'డుజ్' అనుదానియందలి జ కారమిత్తు గనుక 'జిత్తుబిందుపూర్వకంబగు' అను పందొమ్మిదవ సూత్రముచే షుబ్జునకు ముందు బిందువు వచ్చి... 'డిద్ధుఁడు' అనియైనది. తరువాత 'హ్రస్వము మీఁదనున్న యరనున్న నిండునున్నయగును' అనునర్థమునిచ్చు సంజ్ఞాపరిచ్ఛేదమునందలి పదునాల్గవ సూత్రంబున 'డిద్ధుండు' అని యగును." (బాలవ్యా. తత్స. ౨౨ సూత్ర వ్యాఖ్య)

ఇట 'జిత్తుబిందు పూర్వకంబగు' అను సూత్రములోని యనిర్దిష్టమగు బిందు శబ్దమునకుఁ గేవల ఖండ బిందుపరముగా వ్యాఖ్య చేయుటకుఁ నాధార మేమో తెలియకున్నది. మఱియు 'ఆదేశ సరళములకు ముందున్న ద్రుత మునకు బిందుసంశ్లేషములు విభాషనగు' (బాల. సంధి-౧౭ సూ.) అనునది మొదలగు సూత్రములలోని బిందుశబ్దమునకు 'అరసున్నయు నెఱసున్నయు' అని యిట్లు పూర్ణార్ధ సాధారణముగ వ్యాఖ్యచేసియు నిచటఁ దద్విలక్షణముగ వ్యాఖ్యానము చేయుటకు నాధారమేమో తెలియ రాకున్నది.

మఱియు గుప్తార్థ ప్రకాశికాకర్త బాలవ్యాకరణములోని "దీర్ఘము మీఁద" ఇత్యాది సూత్రములోని సాధ్యశబ్దము వెనుకవ్రాసిన రీతిని వ్యాకరణసాధ్య సామాన్యపరము కాదని సయితము గ్రహించియున్నచో "దీర్ఘాక్షరము తర్వాతను నిండుసున్న శబ్దముయొక్క పుట్టుకలోనే యుండవలయునుగాని వ్యాకరణముచేత నిండుసున్న రానేరదు. అరసున్న శాస్త్రముచేత రావచ్చును. ఉ. తాఁజెప్పె, వాఁడు" (బాల. సంజ్ఞా. ౧౫ సూత్రపు వ్యాఖ్య). అని యిట్లు వ్రాసియుండఁడు గదా.

"వేఁటకాండ్రు, తేండ్లు, తేంట్లు, వాండ్రు, వీండ్రు" మున్నగు ననేక స్థలములలో సాధ్యపూర్ణమును విధించిన (బాల-ఆచ్ఛి-౭-౮-౧౧-౧౫-౨౮, మొ.) బాలవ్యాకరణకర్తకిట్టి యభిప్రాయము గలదనుట కేవలము నసంగత మనుటకు సందేహము లేదుగదా. మఱియు "దీర్ఘముమీఁద" ఇత్యాది ప్రకృతసూత్రపు స్వారస్యముచే దీర్ఘముమీఁద సిద్ధపూర్ణము వైయాకరణ సమ్మతమని తలఁచుచు "దీర్ఘాక్షరమునకుఁ దరువాతను నిండుసున్న శబ్దముయొక్క పుట్టుకలోనె యుండవలయు" నని వ్రాసిన వ్రాఁతయు బాలవ్యాకరణ సమ్మతము కానేరదు గదా. 'తోఁచు, సైఁచు, ప్రాఁతె' మున్నగు సిద్ధఖండముల చోఁట 'తోంచు,' సైంచు, ప్రాంత' మున్నగురీతిని సిద్ధపూర్ణములను సాధువులుగ నంగీకరించుట సకలాంధ్రవ్యాకరణవిరుద్ధ విషయమనుటకు సందేహము లేదుగదా. ఈ పట్టున నిల్చి మఱికొంద ఱాధునికవ్యాకరణ కర్తలును వివిధములగు నపమార్గములఁ బడియున్నారు.

(౩౧౬.)—ప్రాచీనులగు మూలఘటికి కేతనామాత్యుఁడు, విన్నకోట పెద్దనామాత్యుఁడును జింతామణికర్తవలెనె మిక్కిలి జాగ్రత్తగా సూత్రించిరేకాని వెనుకవ్రాసినవారిరీతిని బ్రమాదముగ సూత్రింపలేదు.

క॥ కుఱుచలతుది వ్రాల్లులకున్ ।
మీఱఁద న్నెలకొన్నయట్టి బిందువులెల్లన్ ।
తెఱయఁగ నూఁదుచుఁ దేలుచు ।
నొఱవై యిరుతెఱఁగు చెల్లుచుండుం గృతులన్ ॥

క॥ ననుఁ గిను నన్నుంగనుఁ దా।
ఘనుఁడు ఘనుండనఁగఁ జెల్లుఁ గవ్యనుమతిచేఁ।
దనబోఁటి లోభివాఁడితఁ।
డన, నిడుపులమీఁది బిందు లర బిందులగున్ ॥

క॥ కుఱుచలపై యరబిందులు।
నెఱయఁగ నూఁదినను జెల్లు నిడుపులమీఁదన్।
నెఱయవు; పద్యంబులనౌ।
నెఱబిందువు; లేదు గద్యనికరములోనన్ ॥

(ఆంధ్రభాషాభూ. 55-56-57 ప.)

క॥ అలఁతుల (హ్రస్వముల) తుద, హల్లులకును।
నలవడ వామమున నుండు నచ్చోటులనే।
పలుమఱుఁ దేలుచు నూఁదుచు।
విలసిల్లుట గలుగు లక్ష్యవిధి నెఱుఁగఁ దగున్ ॥

క॥ తినుఁ బొగడుఁ దనుం బొగడును
జనుఁడు జనుండనఁగఁ దెనుఁగు జాడలు గలుగున్
మనవాఁడు వీఁడు నాఁగాఁ।
జను; నిడుపుల వలవ దూఁద సరళతకొఱకున్ ॥

(కావ్యాలం. ౯ ఉల్లాసము. 62-63 ప.)

(౩౧౭)—దీర్ఘమునకుఁ దర్వాత సిద్ధమగు నిండునున్న నిలువదను నది చింతామణ్యభిప్రాయమని యీ క్రింది శబ్దరత్నాకరాది కోశస్థశబ్దములనుబట్టి చెప్పవలసియున్నది.

ఈండ్రించు = పిసించు	తాండ్ర = విభీతకవృక్షము
గాండ్రించు = (ముఖము) ఉబ్బ	తీండ్రము = దురద
గాండ్ల=నూనెయమ్మి జీవించు జాతి	తీండ్ర = తేజము
గాండ్లవాఁడు=నారాయముపువాఁడు	మేండ్రించు = భేదించు
జీండ్రము = దురవస్థ	వేండ్రము = తాపము

సాంబ్రాణి = ఉత్తమాశ్వము, సుగంధద్రవ్య విశేషము.

ఇట్టి సంయోగపరక దీర్ఘపూర్వక పూర్ణములు స్వాభావికములై యున్న వనవచ్చును. సంయోగము పరమగునపుడు పూర్ణబిందూచ్చారణమునఁ బ్రత్యేక శ్రమముండనేరదుగాన నయ్యది ఖండబిందువుగాఁ దేలిపోవ

నేరదు. సంయోగపరకములు కానివి సైతము దీర్ఘపూర్వక పూర్ణములు కొన్ని శబ్దరత్నాకరాది కోశములలోఁ జూపఁబడియున్నవి.

అమాంతము=అకస్మాత్తుగ,చిల్లరబేరము	ఏకాండము = అఖండమైనది
కాంచనము = కోవిదారము	పూంచు = పూనఁజేయు
కకోంజి, కాకోంజి = తమ్మపడిగము	ప్రేంకణము = ప్రియాళువృక్షము
కాంచు = కనఁజేయు	చాంగు బళా = ప్రశంసార్థకము
చాంగణ = మల్లబంధవిశేషము	మాందాళి=కృత్రిమరత్నము, పట్టుచీర
తాంబాళము = పళ్ళెరము	వాంచు = (వంచు) వంగఁజేయు
వేంచేయు = వచ్చు	

పయివానిలోఁ గొన్నిటికి మాత్రమె ప్రయోగములు చూపట్టుచున్నవి.

గీ. "మలిచి యేకాండముగ నొక్క మానికమున" (నై. ౬ ఆ.)

"రగడ. పుడుకు మల్లన గండవృకీని ప్రేంకణము
తడయకీటు నిత్తుఁ దగ రత్నకంకణము" (స్వారో. 3 ఆ.)

"సీ. జిలుఁగు పావడమీఁదఁ జికుర ధిక్కృత మిళిం,
దాళి యొక్కటిన మాందాళిఁగట్టె" (పంచ. వేం. ౪ ఆ.)

క॥ కాంచనమాలాలంకృత, చంచత్తను లీల మెఱయ జవనాశ్వములన్ ।
బూంచి రథంబున మణిమయ, పంచాననకేతు వెత్తె బంధురభంగిన్.
(భార. విరా. ౪ ఆ.)

క॥ కులపతియు వేత్రధరులో । త్తిలి చాంగు బళా యనంగఁ దేరు డిగి ...
(వసుచరిత్రము, ౧ ఆ. ౧౫౪.)

పయిశబ్దములలో "పూంచు వాంచు" శబ్దములు ప్రేరణార్థకములగుటం జేసి యందలి పూర్ణములు సాధ్యము లనిపించుకొనునుగాన వానివిషయమున నంతగా వివాదము లేదు. 'కాంచు' అనునది శబ్దరత్నాకరమునఁ బ్రేరణార్థకముగా వ్రాయఁబడలేదు. సకర్మకక్రియగాఁ వ్రాయఁబడియున్నది. ఆపక్షమునందును దానిని స్వార్థేంచు గాగమాంత మనఁదగును గాన నందలి బిందువు సాధ్యమె యనవచ్చును.

తక్కినవి వ్యవహారమాత్రగతము లగుటచేత "దీర్ఘాచ్ఛేత్ఖండ ఏవ న జ్ఞేయః" అను చింతామణి సూత్రము నిర్బాధ మనఁ దగును. మఱియు నట్టి బిందువులెల్ల హ్రస్వపూర్వకములె యన్నను క్షతి యగపడదు కాని యట్టి యలంతిస్థలములలో దీర్ఘముమీఁది బిందువు నయితము దేలక నిల్చినదనుట లెస్సయని తోఁచెడిని.

(౩౧౮)—శబ్దరత్నాకరాది కోశము లంగీకరింపని 'మూండు = మూఁడు, పోండి = పోఁడి' మున్నగు శబ్దములు కొన్ని గలవనుచు నీ క్రింది ప్రయోగములను గొందఱు చూపుచున్నారు.

కం॥ పోండిగ నగజ తపశ్శిఖి । మూండుజగంబులను దీవ్రముగఁ బర్విన బ్ర ।
హ్మాండము కాఁచిన కాంచన । భాండముక్రియఁ దాల్చెఁ దత్ప్రభా భాసితమై.
(నన్నెచోడుని కుమారసంభవము)

ద్విపద. పాండురాంగంబైన పడఁతి గర్భమునఁ ।
బోండిగా వెలుఁగుచుఁ బుత్త్రుఁ డక్రియను । (బసవపురాణము)

ప్రగీతి. మూండు సేసినగణములు రెండునలములు ।
మూండినగణములును మొగి నహంబు ।
పోండిగాఁగ నర్థమునకిగు మీఁదని ।
ట్లుండఁ జెప్పవలయు నొగిఁ బ్రగీతి.
(కవిజనాశ్రయము, జాత్యధికారము.)

ఇట్టి చోటులందెల్ల 'బూర్ణములు లేవనియు నచట నర్ధబిందువులె నిల్పనగుననియు నట్టియెడల ఖండపూర్ణప్రాస మనఁబడెడి పూర్ణార్ధబిందుప్రాసమంగీకార్యమనియుఁ గొందఱభిప్రాయపడుచున్నారు. కాని యిట్టి ప్రాసము భారతాది మహాగ్రంథములలో నగపడదు. అప్పకవ్యాది లాక్షణికులును నంగీకరించి యుండలేదు. కాఁగాన యిట్టి శబ్దములలోని బిందు వసాధువని శబ్దరత్నాకరకారాదులు తలంచి యుపేక్షించిరి. ఇట్లె "పరుషే సరళేచైవ పరఏవహి దృశ్యతే" అను నాథర్వణక నియమమునకు విలక్షణముగా 'కంసాలి' మున్నగు పదములు వాడుకలో నగపడుచుండఁగా శబ్దరత్నాకర కారాదులు వానిని "కమసాలి" మున్నగురీతి నుదాహరించి "కంసాలి" మున్నగు చోటులలోని పూర్ణమునం దసాధుత్వమును వ్యక్తపఱచియున్నారు.

అట్లయినను పాల్కురికి సోమనాథుఁడు మున్నగు కవుల గ్రంథములలోఁ బ్రయుక్తములై యుండుటంజేసి "మూండు, పోండి" మున్నగు దీర్ఘపూర్వక పూర్ణబిందువులను బాక్షికముగా నంగీకరించుటయె యుచితమని గ్రహింపవలెను.

(౩౧౯)—ఇంక హ్రస్వము మీఁది పూర్ణములు పాక్షికముగా నయిన ఖండములుగాఁ దేలిపోక పెక్కు నిలిచియున్నవి. కావునఁ జింతామణి కర్త చెప్పిన "హ్రస్వాత్పూర్ణోపి భవేత్" అను నియమముచేత హ్రస్వము మీఁద ఖండము సార్వత్రికమని యెంచరాదు. "ప్రథమాద్వైభక్తిక మోర్ధిం

దుశ్చ మహాన్ పతిక్రియార్థేషు" "మో స్తువిభక్త్యేక వచనకే పుంపూ" అనియు "ఔపవిభక్తిక సంజ్ఞా వర్ణాష్టింట్యాదయో భవంతీహ" అనియు నిట్లు చింతామణియే "భయపడు, భయంపడు, నిద్దంపు = నిద్దపు, మూఁడింటి = మూఁడిటి" మున్నగు చోటులందు ఖండబిందువు లేదని విశదీకరించుచున్నది. అచట నర్ధబిందువులే సమ్మతములయినయెడల 'మహాన్ బిందుశ్చ' అనియు, "టి ంటు" లనియు, 'పుంపు' లనియు వేర్వేఱ నుపదేశింపఁబడియుండవు గదా. 'పదంపడి' 'పదపడి' మున్నగుచోటులందు రూపాంతరములో నిందుసున్న చోట నరసున్నను నిల్పి వాడుచేదు. (పదను+పడి = పదంపడి కానోపును.)

(౩_౧౧)—కొన్నియెడల నున్న పూర్ణములు తేలిపోకయె వాడుకలో నిల్చిపోవుటచేత నర్ధబిందుఘటిత రూపాంతరములే లేకుండుటయుఁ గలదు. అట్టివానిని శబ్దరత్నాకరాది కోశములనుండి యేర్చి యిటఁ జూపుచున్నాను.

అడ్డంకి = నిరోధము
అపరంజి = బంగారము
అబ్బెంప = ఒక చెట్టు
ఆటంకము = నిరోధము
ఆఁడంగి = స్త్రీస్వభావముగల పురుషుఁడు.
ఆడంగులు = స్త్రీలు
ఆరంగపువక్క = మంచిజాతి పోఁక చెక్క
ఆరంజోతి = అగరుపత్తి
ఆలంకి = పల్లకి
ఆలంకులు = బాలక్రీడావిశేషములు
ఇల్లిండ = ఇంద్రవల్లి
ఉట్టంకము = సంగ్రహము
ఉటంకించు = సంగ్రహించు, సాక్షిపించు
ఉత్తండములు = భూషణవిశేషములు
ఉల్లింప = ఒకజాతిచెట్టు
ఉల్లంకి = పక్షివిశేషము
ఒప్పందము=బేరములోని యేర్పాటు
ఒల్లెంక = ఒకచేఁప

కలగుండు = కలఁత
కలబంద = ఒకదినుసు మందుచెట్టు
కలంకారి = వ్రాఁత పనిగల బట్ట
కసింద = ఒక జాతిచెట్టు
కాంతము = కుక్కనుగట్టు కొయ్య
కామంచి = కొత్తృణము (వృక్ష)
కొండెంగ = కొండముచ్చు
కొండవాజి = ఎక్కువాఁడు
కోదండము = బాలశిక్షావిశేషము
కోరింద = ఒక తీఁగె
గంటుబారంగి = ఒక మందుదినుసు
గరుత్మంతుఁడు = గరుత్మంతుఁడు
గిత్తంగి - చెఱసాల
గున్నంగి = ఒకపక్షి
గురివెంద = గురిజపూస
గోరంక = గోరువంకపక్షి
గోరింపు = ఎగపు
గోరువంక = గోరువంక పిట్ట
చిగిరింత = తృణవిశేషము
చేమంతి = పుష్పవిశేషము [దూల
తీఁటకసివెంద, తీఁటకసింద = తేగటి

దావంతము = దుఃఖము
దినంతు = నింద
నారింజ = నారంగవృక్షము
నిస్సంతు = వంశహీనము
నెరవంజి = వృక్షవిశేషము
నెరవెంద = తీక్ష్ణగంధమను చెట్టు
ఫటాపంచ = అగోచరము
పరంగి = శ్వేతముఖుఁడు
పరంగీలాగి = కెంపుజాతి దినుసు
పరవంజు = వేష్టించు
పరియంకము = మంచము
పావంచ = సోపానము
పిరంగి (పిరంగీ) = తుపాకి
పూనకామంజి - తృణవిశేషము
పొన్నంగి = పక్షివిశేషము
బండిగురివెంద = లతావిశేషము
బగ్గుండి = రక్తవర్ణచూర్ణము
బయ్యంకలు = వేవిళ్లు
బరివెంక = పక్కెచెట్టు
బలవంతము, బవంతము = బలాత్కారము
బవంతి = చిత్రవస్త్రము, గృహవిశేషము
బాలెంత = పురుటాలు
బావంజి = వృక్షవిశేషము
బెలంచి = పక్షివిశేషము
మడిమంచ, మడిమంచము = బలహీనము

మిసిమింతుఁడు = శ్రీమంతుఁడు
ముచ్చంగి = మత్స్యవిశేషము
మొగరంబము - తుమ్మెద
మోళంగి = ములక
లోహాండి = పచనపాత్రము
లేదుబంతి = బొంకు
లోలాంక = మల్లబంధవిశేషము
వందొందు = మత్స్యవిశేషము
వడ్రంగము = వర్ధకికర్మము
వడ్రంగి, వడ్రంకి = వర్ధకి
వయ్యాంది = ఇనుపగోలెము
వసంతము = పసుపు సున్నము కల్పిననీరు
వాయువిళంగము = ఒక మందుదినుసు
వాయింట, వావింట } ఒక దినుసు కూరాకు
వియ్యాంకుఁడు = వీరకాఁడు
విళంగీలు = తిట్టులు
సరంగు = నావికుఁడు
సలించు = చలించు
సిరంగుఁడు = శ్రీరంగఁడు
సిరంగము = శ్రీరంగము
సిరిమంతుఁడు = శ్రీమంతుఁడు
సొరంగము = గుహవంటి రంధ్రము
సోరంగి = మత్స్యవిశేషము
హలురుమంజ = మౌక్తికవిశేషము
హలురుముంజ = దేశవిశేషము
హొరంగు = విలాసము

వి. ౭ నఖండః ప్రథమా ద్ధ్రస్వా। న్నస్య లోపశ్చ నేష్యతే
తృతీయే ప్రథమే వర్ణే। పర ఏవ హి దృశ్యతే।
బిందు ర్వ్యాకృతమధ్యే చ। నాన్యవర్ణే పరే తు సః॥

(౩_౨౧)-వ్యాఖ్య-నఖండ ఇత్యాది:- హ్రస్వాచ్చునకుఁ దర్వాతి పూర్ణము వికల్పముగాఁ దేలిపోవుననెడి చింతామణి సూత్రము పదాది హ్రస్వమునకుఁ దర్వాత నుపచరింపమిం జేసి యద్దాని నథర్వణుఁడు సవరించుచున్నాఁడు. మఱియుఁ దెల్గున బదాది హ్రస్వమునకుఁ దర్వాత ద్రుతము లోపింపదనియు స్థిరపరకబిందువు నిలువ నేరదనియు విశేషములను విశదపఱుచుచున్నాఁడు.

ప్రథమాత్ = శబ్దాదనున్న, హ్రస్వాత్ = హ్రస్వమునకుఁ బరమున, ఖండః = ఖండబిందువు, న = లేదు; నస్య = అట్టిచోటనుండెడి ద్రుతమునకు, లోపశ్చ = లోపము సైతము, నేష్యతే = అంగీకరింపఁబడదు. అచ్చతెలుఁగు శబ్దమునందును, తృతీయే = వర్గతృతీయమగు సరళ వర్ణముగాని, ప్రథమే = వర్గప్రథమమగు పరుషవర్ణముగాని, పరేఏవ = పరమైనదై యుండఁగా మాత్రమే, బిందుః = ఖండపూర్ణాన్యతరమగు నున్న, దృశ్యతే = అగపడుచున్నది. అన్యవర్ణే = అట్టి పరుషసరళములకు భిన్నమగు స్థిరవర్ణము, పరేతు = పరమైనదై యుండఁగా, సః = అట్టిబిందువు, నహి = అగపడదు గదా. హి శబ్దము ప్రసిద్ధార్థకము.

(౩_౨౨)—ఈ సూత్రముల యర్థము బాలవ్యాకరణమున నీ క్రింది రీతిని వివరింపఁబడెను.

"అటు గాక యుండు" శబ్దములందప్ప నుడి తొలి హ్రస్వంబు మీఁద ఖండబిందువును, ద్రుతంబునకు లోపంబును లేవు." (సంధి - ౨౨ సూ.)

"సంస్కృత సమీకరణంబులగు తెలుఁగుశబ్దములయందుఁ బరుష సరళములకు ముందే బిందువు కానంబడుచున్నది." (సంజ్ఞా. ౧౬ సూ.)

(౩_౨౩)—ఈ విధానములు సంస్కృత సమనిర్దిష్టబిందు విధానముల సందర్భములలోఁ బదాది హ్రస్వమునకుఁ దర్వాతి ద్రుతమునకు లోపమును గాని, ఖండబిందువునుగాని చేయరాదనియు, స్థిరపరకత్వమున ఖండమును గాని, పూర్ణమునుగాని నిలుపరాదనియుఁ బ్రక్రియా విషయమున నుపదేశించుచున్నవి. ఉ. 'క్రొత్త + పసిఁడి = క్రొంబసిఁడి' ఇట్టిచోటులందు 'క్రొఁబసిఁడి' అనురీతిని ఖండము రానేరదు. 'కన్దోయి' ఇట్టిచోటులందు 'కదోయి' అనురీతిని ద్రుతలోపమును జేయరాదు. "ఏఁడు—ఏండ్లు; వేసంగి = వేసఁగి = వేసవి" మున్నగుచోటులందు, "ఏంళ్ళు; ఏఁళ్ళు, వేసంవి; వేసఁవి" మున్నగురీతిని రూపసాధనమును జేయరాదు.

(3_౨౮) — వెనుక వివరింపఁబడిన (3౦౮ విషయము) హ్రస్వాత్పూర్ణో పీత్యాది సూత్రములును, ప్రకృతములగు 'నఖండ' ఇత్యాది సూత్రములును పై రీతిని ప్రక్రియలో నుపయోగించుటయే గాక యుచ్చారణ భ్రష్టమగు వరనున్నయొక్క స్థితిని సూచించుటలో సైతము నుపయోగపడుచున్నవి.

పరుషసరళములకు ముందే బిందువుండు నను నియమముచేత స్థిర పరకత్వమున నున్నయుండునేమో యని సందేహించి కోశాదులను జూచి కొనవక్కఱలేదు. ఉక్లేషవాది హ్రస్వమునకుఁ బర్వాత ఖండము నిలువనేర దను నియమముచే నట్టిచోటులు పరుష సరళ పరకములయి పూర్ణబిందు ఘటిత రూపములుకలవై ఖండస్థితి యోగ్యము లగుచున్నను నట్టియెడల ఖండానుస్వారఘటిత రూపాంతరమున్నదేమో యను సందేహము నంద నక్కఱలేదు. ఉచ్చారణభ్రష్టమునకు జేసి సుజ్ఞేయమగు హ్రస్వపూర్వక సిద్ధ పూర్ణములో నున్న రూపమును నరిలేని రూపమును గోచరములగుపు డానించుచున్నచోట నున్నయున్నచో గ్రహింపవలెను. (ఉ. ౦లయు = కలఁగు ము.) నాస్థాబిందువుయొక్క కలిమిలేములు వ్యాకరణము వలననే సుజ్ఞేయములు కాఁగలవు. ఇంకఁ 'బరుషసరళ పరకత్వాభావము దీర్ఘపూర్వకత్వ మును గల తావులందలి సిద్ధ ఖండముయొక్క కలిమిలేములను మాత్రము సందేహించి కోశాదుల సాహాయ్యము గ్రహింపవలసియుండును.

(3_౨౯)—ఇంక నిండునున్న తేలిపోవుటలోని స్వాభావికత యిట పరిశీలింపఁబడుచున్నది.

అనుస్వారోచ్చారణమునకయి నిశ్వాసమును నాసామార్గమున నుండి విడిచి యనుపదమునకనె యగు పరుషసరళవ్యతిరిక్త వ్యంజనోచ్చారణమునకయి యట్టి నిశ్వాసమును ముఖమార్గమునుండి విడుచుట యను నీ ద్వివిధ ప్రయత్నములను గొంత యవ్యవహితముగ జరపుట శ్రమాపాదకమగుటం జేసి యుచ్చారణ సౌకర్యాపేక్షచే నిశ్వాస నాసామార్గ నిస్సరణ యత్నము సడలిపోవునుగాన బిందువు తేలిపోయి యర్ధానుస్వారస్థితి నడుచుట స్వాభావిక మగుచున్నది. ఇట్టి యర్ధానునాసిక్యము సైతము నేఁటికి నిశ్శేషముగా నుచ్చారణ భ్రష్టమయి నడచుట యెల్లరకును విదితమె. ఇట్లగుటను నుచ్చారణములో నలవాటుపడియున్న యాయా శబ్దములలోని తత్తద్వర్ణముల గౌరవమునకు భంగము కలుగుట నసంభవముకాదుగాన నట్టి లోపమునకు గొంత ప్రతిబంధమును గలుగుచుండును. దీర్ఘములకుఁ బర్వాతినున్నలు లోపించినను బలుకుబడిలో నలవాటయియున్న పూర్వాక్షర గౌరవము చెడనేరకుండుటం జేసియు దీర్ఘమునకుఁ బర్వాత నిండునున్నను బలుకుట కేవలము శ్రమాపాదక మగుటం జేసియు దీర్ఘపూర్వక పూర్ణము తేలిపోవుట ప్రచురమగుచువచ్చెను.

పరస్థిత సంయోగోచ్చారణమునకయి యూఁదుటకు యత్నించునపుడు పూర్వా చ్చును సవర్ణానునాసిక్యముతో నుచ్చరించుట యనఁగాఁ దేలిన (యర) బిందువుతోఁ గూడిన దానిఁగాఁ బలుకుట సులభము కాదుగాన సంయోగ పరకత్వమునను దృఢము సైతము పూర్ణముగా మాఱిపోవును. శబ్దముల నుచ్చ రించుటలో నుచ్చారయితలకుఁ బ్రథమాత్మకమున నున్నంతటి శ్రద్ధ యుత్త రోత్తరవర్ణములపై నుండనేరదు గాన బదాదిస్థలేతర హ్రస్వమునకు దర్వాత నున్న సున్న కాలక్రమమున సంభవించఁదగు తత్తద్వర్ణ గౌరవ విస్మృతిమూల మునఁ దేలిపోవుట కొండఱ యుచ్చారణములో సంభవింపవచ్చును.

(౩_౨౬)—ఇట్టి కారణమునకనే దీర్ఘము మీఁద నిత్యముగాను బదాదీ తర హ్రస్వము మీఁదఁ బాక్షికముగాను సాధారణముగాఁ బూర్ణము ఖండ ముగా మాఱుచుండుటను మహాకవులును వైయాకరణులును నంగీకరించిరని గ్రహింపనగును. పూర్ణబిందువు తేలిపోవుటనఁగాఁ బూర్వాచ్చునందర్ధాను నాసిక్య మావేశించుటయే. వ్యవహారమున నుచ్చారణ సౌలభ్యాపేక్షచే నట్టి యర్ధానునాసిక్యము సైతము వెనుకటి యుచ్చారణమున నానాఁటికి నశించినను నాంధ్రభాషకు వ్యాకరణ వాఙ్మయములచే స్థైర్యము నొదవించిన యాంధ్ర కవి పండితుల కాలమున నంతగా నశించి యుండమింజేసి యాంధ్రవాఙ్మయ మున నర్ధానుస్వారము నిలుపఁబడిన దయ్యెను. వేయేల! నేఁటికిని గొన్ని మండలములలోఁ గొందఱ యుచ్చారణమున దీర్ఘ హ్రస్వోత్తరస్థలములందు సైతము పూర్ణానుస్వారము వినఁబడుచునే యున్నది. ఇంక హ్రస్వపూర్వ కస్థలములందుఁ గూడనని వేఱ చెప్పనేల! ప్రాచీనాంధ్ర మహాకవులనాఁటికి బిందుశకటోచ్చారణములు నశించియె యున్నయెడల వ్యవహారమున లోపిం చిన పలుకులన్ని యుక్తములనువలెనె వీనిని సయితము వారుపేక్షించియే యుందురు గదా. ఆంధ్ర మహాకవు లట్లువిడువక వాని నీక్రిందికీతిని బాటిం చుచు వచ్చుటంజేసియే యాంధ్ర వైయాకరణులు వానిని సంగ్రహింపవలసిన వారయిరి.

ఉ. వాఁడిమయూఖముల్ గలుగువాఁ డపరాంబుధిఁ గ్రుంకె ధేనువుల్
నేఁడిట వచ్చె నేకతమ నిత్తమొయిన్ భవదగ్నిహోత్రముల్
పోఁడిగ వేల్వఁగాఁబడియెఁ బ్రొద్దును బోయెఁ గచుండు నేనియున్
రాఁడు వనంబులోన మృగరాజునపన్నగ బాధ నొందెనో॥

(భార. ఆది. ౩ ఆ.)

(౩_౨౭)—ఇట్టి నియమ మనఁగా ఖండబిందువులను బ్రాసములలో నవ్యభిచరితముగఁ బాటించుట, యొక్క నన్నయ భట్టారకుని భారత భాగ

మున మాత్ర మగపడుచున్నది. కాలక్రమమున నట్టి యర్ధానునాసిక్యము సైతము నశించుచు వచ్చుటంజేసి యుత్తరోత్తర మహాకవు లట్టివానికి సఖండ నిర్బిందు రూపములను రెండిటిని నంగీకరించి ప్రాసాదులలోఁ బ్రయోగించుచు వచ్చిరి. కాని సఖండాఖండ రూపముల వినికిలో వైరూప్య మంతగా భాసిల్లనిం జేసికొనలయు నాంధ్రలాక్షణికులు రేఫ శకారముల విషయమునందువలె నీవిషయమున నుభయరూపాంగీకారము చేయక ఖండాఖండ ప్రాసము నంగీకరించిరి. రేఫ శకార మైత్రిని నిరసించినట్లు ఖండాఖండ ప్రాసమైత్రిని వైయాకరణులు నిరసింపకుండుటయు నిందులకుఁ గారణము కానోపును. కాని యొకప్పుడు సబిందుకముగా నుండు శబ్దము కాలక్రమమున వాడుకలో నిర్బిందుకముగా మారినపుడు దానియుభయరూపముల నంగీకరించుటయె యుక్తమును శబ్దచరిత్రానుకూలమును నైయుండు ననుటకు సందేహములేదు. అట్లు కానియెడల నేటివాడుకలో ఖండబిందు శ్రుతి యొందును లేమిం జేసి యిందు నర్ధానుస్వారయుతరూపముల నంగీకరింపవలసిన ప్రసక్తియే లేకపోవలసి వచ్చునుగదా.

ఒక్కశబ్దమునకు బిందునిర్బిందురూపములు రెండు కలిగినప్పుడు నొక్కదానికిట్లు రూపద్వయము నంగీకరించుట సరికాదని శంకింపఁబడరాదు. ఇట్లయిన శబ్దముల కింక రూపాంతరోత్పత్తియే యసంభావ్యము కావలసి వచ్చును. దేశకాలాది భేదములనుబట్టి యట్టి రూపద్వయమునకును వ్యవహారస్థితి విరోధింపనేరదు. ఇట్లే వర్ణములు బూర్ణబిందు ఘటితరూపమును నిర్బిందుక రూపమును నొక్కదానికే యంగీకరించి శబ్దమణిదర్పణకారుడు 'కేతిరాజు' సూత్రించియుండలేదా? ([illegible] ఘటితావస్థ గ్రహింపఁబడలేదు. [illegible] బూర్ణబిందువులను. లేదా దానిని నిర్బిందుక మందురు.) "కొన్ని కలవునిజబిందులు గొన్ని కలవు ఖండబిందువులు ...... (శబ్దమణి - 47 పుట) (కొన్ని పూర్ణానుస్వారములును గొన్ని ఖండానుస్వారములును గలవు) ...... నిత్యబిందుగ - [illegible] - [illegible] - [illegible] ...... ఇవు మొదలావు. వికల్పబిందుగ కదంపు = కదపు = (దవుడ, బుగ్గ) [illegible] = [illegible] = (చెవి-) జనుంగు = జనుగు = ([illegible], [illegible])" (శబ్దమణి. ౮౭ పుట.) (ఇట్లే తమిళ పండితులును సర్ధానుస్వారస్థితిని గ్రహింపఁజాలరైరి.) ఇంతయేల యాంధ్రలాక్షణికులు సమస్త ప్రాసోష్ట్రపరిపూర్ణబిందుయుతముల విషయమునఁ బూర్ణఖండయుత రూపద్వయము నంగీకరించియుండలేదా?

(౩౨౮)—మఱియు నాంధ్రలాక్షణికులు రేఫ అకారముల విషయమునఁ జేసినంతటి పరిశ్రమము సఖండాఖండ శబ్దముల విషయమునఁ జేసినట్లగపడదు. ముద్దరాజు రామనయు ననంతుఁడును మొట్టమొదట నీవిషయమునఁ గొంతపరిశ్రమము చేసిన ట్లగపడుచున్నది - ముద్దరాజురామన దీర్ఘములమీఁద మాత్రమె ఖండాఖండ ప్రాసము గలదని చెప్పియున్నాఁడు. హ్రస్వముల మీఁదను సైతము చెల్లుననుచుఁ దిమ్మకవి యీ క్రిందిరీతిని విమర్శించెను. అనంతుఁడు పకార టకారముల విషయమున మాత్రమే సఖండాఖండ ప్రాసము నీ క్రిందిరీతి నంగీకరించెను.

గీ. సార్ధబిందువులై తేలిపట్టి పటల, కరయఁ బ్రాసంబు నిర్బిందు వైనఁ జెల్లు
వీఁపుమూఁపులు మఱితలమూపులయ్యె, మాటతేటికి సుటితాఁబేటికనఁగ.

(ఛందోదర్పణము ౧ ఆ. ౫౨)

ఈతఁ డీక్రింద నుదాహరించు నన్నయభట్టు ప్రయోగములోని 'వీపు' శబ్దము సార్ధబిందుకముగా నెంచియు 'తాఁబేటికి' అను దానిలోని టి వర్ణము సైతము ఖండపూర్వకమేయని తలంచియు నిట్లు చెప్పియుండునని తోఁచుచున్నది. కాని వీపుశబ్దము నిర్బిందుకమె యగుటంజేసియు 'తాఁబేటికి' అను స్థలములోని చతుర్థీవిభక్తికి టి వర్ణము ఖండపూర్వకము కామిం జేసియు నితని యభిప్రాయము సరికాదని చెప్పకతీరదు. ఔపవిభక్తిక టి వర్ణము హ్రస్వపూర్వకమగునపుడు పూర్ణబిందుపూర్వకమయి యుండుటం బట్టి దీర్ఘపూర్వకత్వము కలుగును నది ఖండపూర్వకమై యుండునని యీతఁడు తలంచెనాయని యాలోచింపవలసి యున్నది. పరిశీలింపఁగా నీ యభిప్రాయము యుక్తియుక్తమె యనఁ దగి యున్నను నాంధ్రశబ్దచింతామణికర్త యౌపవిభక్తికముల నుపదేశించుటలో "ఔపవిభక్తికస్య జ్ఞా నద్ధాష్టిం టిర్నయో భవంతీహ" అని యిట్లు పూర్ణబిందుపూర్వక టి వర్ణమును వేఱుగా నుపదేశించి యుండుటం జేసి 'టి' వర్ణము ఖండపూర్వకమనుట కాతఁడు సమ్మతింపలేదనుట (ప్రాచీనకాలమున లేమిం జేసి) నిశ్చితమగుచున్నది. ఇట్లె "మోస్తు విభవక్త్యైక వచనే పుంపుః" అని యిట్లుచింతామణికర్త పూర్ణపూర్వక పు వర్ణకము నుపదేశించుటంబట్టి 'పు' వర్ణకము నయితము ఖండపూర్వకము కాదని విశదమగుచున్నది.

(౩౨౯) కూచిమంచి తిమ్మకవి వైయనంతుని పద్యమును ముద్దరాజు రామన మతమును నుదాహరించి యీక్రిందిరీతిని విమర్శించెనేగాని 'తాఁబేటికి, అను ననంతుని లక్ష్యమును మాత్రము నిరాకరించి యుండలేదు.

గీ. అర్ధబిందువు నిర్బిందువగు పదముల
ప్రాసములు దీర్ఘముల మీఁదఁ బలుకఁ జెల్లు

ననుచుఁదగ ముద్దరాజు రామన వచించె
ప్రహ్రస్వముల మీఁద నటువలె నలరు కుద్ర.

గీ. అర్థబిందున్నై తేలినయట్టి టపల, కరయఁ బ్రాసంబు నిర్బిందువైన నమరు
వీఁపుమూఁపును మఱితలమోపునన్యో.నూట లేటికి ధాత్రిఁదాఁ బేటికనఁగ.

అని యనంతుఁడు టప లకుమాత్రమె చెప్పినాఁడుగాని న్నింటికిఁగద్దు.

(1) క. నాకొఱఁతెఁ దీర్చివచ్చితి, నీ కొఱఁతయ యుఁక సూతునిం దెగఁ జూచెన్
లోకము ఎంచింపఁజేసిగు, చీఁకటియొదవె నీఁక నేమి సేయుదుఁ జెపుమా.

(భార. విరాట. ౨ ఆ. ౨౭౧)

(చీకటిశబ్ద నిర్బిందుకత సాధింపఁబడును 'చీకటికే యొదవె నేమి' అని పాఠా).

(2) క. వీఁకఁబరతెంచి నలుగడఁ
దాఁకి నకులుఁడెరిగె ఘోరతర శరహతి నా
మూఁకలు విఱియఁగ నజ్జనుఁ
డాకరముగ దాఁకె నుగ్రుఁడై రణభూమిన్. (భార. ఆది ౮ ఆ. ౨౦౦)

(3) ద్విపద. మూఁగి చరించు నమ్మొక్కరి తుమ్మెదల
బాగొప్పఁ గొప్పనఁ బ్రబలినదాని (రంగనాథరామా.)

(4) క. ఆచింతామణి ముని దన, పీఁచ మణఁచుదాఁక నీక పృథు లోభముచే
దాఁచుకొనుఁగాక నాచే, నీచే నీఁక మోసపోవునే నరనాథా.

(వరాహపు.)

(5) క. మీఁటుగల రథికులను నొక, నాఁటను వేవుర వధించు నగుశౌర్యములు నో
నాటి పడవైచు నంతకు, వేఁటాడెడుఁ బ్రతిబలంబు వీరులనెల్లన్.

(భార. ఉద్యో. ౪ ఆ. ౪౦౭)

(6) క. ఓసితిమె యేసు రణమునఁ, గ్రీడికిఁ గేడించి రాక గెలుపే యతఁడున్
వేఁడీ డాఁగెనొకో * మా, కోడిబవర మట్లు దాను దొలఁగింజనునే.

(భార. ద్రోణ. ౨౭౪)

(7) క. ఆతఁడును బుష్కరిణియను, నాతికి వైరిణి సమాఖ్య నందనఁ గనియెన్
బ్రీతియెసఁగనుత్పలయను,గోఁతియతనిపలనఁగాంచెఁ గొడుకులవరుసన్.

(ఎఱ్ఱా. హరివంశము)

---

* వావిళ్లవారి ముద్రణమున 'అతఁడే ! డీడాఁగి పోయెనొకొ...' అని సవరింపఁబడి
నది నీపాఠము సైతము చూపఁబడెను. నావద్దనున్న తాళపత్ర మాతృకలో 'ఏఁడీ డాఁగె
నొకో' అనియేయున్నది. (౧౩౦ తాళపత్రము). కాన - 'పోయె' అనుపదముగల పాఠము
ప్రతిప్రతులలో సందేహములేదు.

(8) క. ఆపన్నగ ముఖ్యులందఱ, వీఁపునఁ బెట్టికొని పఱచి విపినములు మహా
ద్వీపములు నదులు నిఖిలది, శాపాల పురములుచూపి చని వారలకున్.
(భార. ఆది. ౨ ఆ. ౪౫)

(9) క. ఆపార్థుఁడు కోపానల, దీపితుఁడై విశిఖశిఖలఁ దీవ్రనిహతి న
త్తూఁపుల గమియేర్చి జముని, కోపుఁ గుడువఁబనిచె వారిఁ గురువంశనిధీ.
(భార. ద్రోణ. ౧ ఆ. ౨౫౩)

(తునుము ధాతు మూలకమగుటచే 'తూఁపు' సబిందుకమని తిమ్మకవి తలఁచియుండును. 'తూపు' శబ్దరత్నాకరమున నిర్బిందుకము. "ప్రోపుఁగుడువఁ బుచ్చెవారి పురువంశనిధీ". (తాళపత్ర మాతృకాపాఠము)

కుఱుచలమీఁది యర్ధబిందుప్రవహ.

(10) చ. తగవులఁబోక రాజు బెడిదమ్ములు పల్కఁ దయేని సైఁచి యో
ర్పఁగ నిలువిమ్ము ధర్మజ్ఞ బాహుపంగల వారికి బెద్దవారి మా
టఁ గొనుమి దా సుయోధనుకడ న్నిలుచున్ మఱమెల్ల గౌరవం
బుగఁ గులవృద్ధ పల్కుఁ దలఁపుం జప నిచ్చిన మెచ్చరే జనుల్.
(భార. ఉద్యో. 3 ఆ. ౨౮)

("యో! ర్పగనిలువిమ్ము ధర్మత్వము ప్రభుత్వమునుంగల పెద్దవారిమాట గొనుమి." అని యిట్లు ముద్రణములందు గలదు. ఈ పాఠము పక్షమున నిది లక్ష్యము కానేరదు.)

(11) క. తగి నక్కఁడు వృద్ధవరు నొ, సఁగె నాఁటికి నెల్లసృష్టి సాత్వికతేయుం
డగణితి తెంక ప్రభావంబుగని యుధిక విస్మయ ముంబొంద జనంబుల్.
(భార. ఆశ్రమవాస. ౨ ఆ. ౧౨౧) (సర్వలక్షణ. ౨ ఆ. ౨౫ ౪౧ ప)
("ఉ... అంటి నలుంగులో జలమి మార్చి యోగిరి ఖ్యాత నస్త్రముల్"
హారవిలా.)

• (330)—అప్పకవి తిమ్మకవివలెఁ బయికేమి యంత విశాలముగ విమర్శింప కున్నను ఖండాఖండ ప్రాసను నంగీకరించి కొన్ని లక్ష్యములను జూపి యున్నాఁడు. మఱియు నీతఁడు సంగీత మతంతు ననుసరించి దీర్ఘ పూర్వక ఖండాఖండములకే ప్రాసమైత్రి నుపదేశించి యున్నాఁడు

క॥ నిడుపులు సరసున్నలు దమ, కెడమనుగల కచటతపల కిలఁ బ్రాసములై
దొడరును నిర్బిందువు లొ, క్కెడ ఖండాఖండ సంజ్ఞ నిన శశినయనా.
(అప్పకవీయము. 3 ఆ. 30౨ ప.)

ఈ యప్పకవి గ్రంథము సైతము వెనుక నుదాహరించిన సర్వలక్షణ సారసంగ్రహోదాహృత తిక్కయజ్వ ప్రయోగముచే నిరాకృతమగుచున్నది.

(౩౩౧)—తిమ్మకవి యిచ్చినలక్ష్యములలో 1-2-3-4-5-8- లక్ష్యము లప్పకవి యిచ్చినవే. ఇంక నప్పకవి యిచ్చిన లక్ష్యములలోఁ గొన్నిటిని దిమ్మకవి,విడిచి కొన్నిటిని గ్రొత్తగాఁ జేర్చియున్నాఁడు. ఈ ట్లప్పకవి లక్ష్యములను విడుచుటలో నీ క్రిందివి కారణములు కానోపును.

సీ. "మూఁకలు విరిగియుండి వీఁక నాచార్యాది, యోధులకెల్లను నొక్కదెసను"

(భార. ద్రోణ. ౨ ఆ. ౧౨౬.) (అప్ప. 3 ఆ. ౩౦౫)

ఈ లక్ష్యము కేవలము నసంభవదోషదూషితమై యున్నది. 'మూఁక వీఁక' శబ్దములు రెండును సార్థబిందుకములై యున్నవి. "మూఁకశబ్దమును శబ్దరత్నాకరకర్త సార్థానుస్వారముగఁ జేర్చి యీ సీసపాదమునే యుదాహరించినాఁడు. కాని "యప్పకవి మతమున సార్థానుస్వారము గాదు" అని మ॥ రా॥ శ్రీ. రావుసాహేబు గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారు తమ సంస్కరణములో లఘుటీకగా వ్రాసియున్నారు. అట్లయినచో నప్పకవి యిచ్చిన "మూఁగిచరించుచు నమ్మొనకత్తమ్మొనల । బాగొప్ప... ..." అను రామాయణములోని లక్ష్యమసంగతము కావలసి వచ్చును. కాఁగా నప్పకవి కిట్లును నసంగతి పూర్వాపరమగుచున్నది. కావున నిట్టి యసంగతిఁ దొలఁగించి "మూఁకలు విరిగియుండి వీఁక" యనునట్టి (అప్పకవీయములోని) ద్రోణపర్వ లక్ష్యమును 'వీఁక' శబ్దముచేతను శబ్దరత్నాకరాదికోశప్రసిద్ధి నిర్బందుక వీను శబ్దమును త్యజించినాఁడను. (ఆచార్యాది యోధుల వీఁకు సరిగా నుద్ధతిని వెలిచెనని తాత్పర్యము.)

పయి సందర్భమునుబట్టి యప్పకవి మతమునఁ 'మూఁగు, మూఁక' శబ్దములు సార్థబిందుకములు యని నిశ్చయింపఁ దగియుండుటచే జేసి యప్పకవి ఖండాఖండ ప్రాసలక్ష్యముగా నిచ్చిన "సీ. వీఁకఁ బరతెంచు" ఆ నడి యాదిపర్వ లక్ష్యములో సముచితము నాఁగ వచ్చినదియగు "ఆకరమున" అను పాఠమె యప్పక వ్యభిప్రేతమనియు పద్మాది యాగ్రహ శబ్దభవమనియు నక్కారణమున నిర్బిందుకమేయనియు నప్పకవి తలంచెనని గ్రహింపవలసియున్నది. ఈవిషయమున రావుసాహేబు గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారి సంస్కరణమునఁ దప్పుపడియుండుటచేత వారియభిప్రాయ మేమో తెలియకున్నది. అందు రెండు పాఠములు చూపఁబడినవి. రెండిటియందును 'ఆఁకతిమున' అనియే పడియున్నది. 'ఆఁకతము' శబ్దము కోశములలో నగపడదు. 'ఆ+

కతము—ఆకారణము' అని గ్రహింతమన్న నం దరనున్న యుండ నేరదు గదా. తప్పొప్పుల పట్టికలో నియ్యది చేర్పఁబడలేదు. మఱియు వీరు తమ యభిప్రాయము చొప్పున 'మూకలు' అను దానిని నిర్బిందుకముగనె తృతీయ చరణమున నిలిపిరి. కాని పయి నుదాహరించిన రీతిని 'మూఁక' శబ్దము సార్ధబిందుక మగుటచేత (అప్పకవిమతమున) నచటఁ దక్కిన రెండుచరణము లందువలెనె సార్ధబిందుక రూపమె గలదని యప్పకవి తలంచెననియు నక్కారణమున నాల్గవచరణమందు నిర్బిందుక శబ్దముండుటయె యప్పకవ్యభిప్రాయమనియు గ్రహింపక తీరదు.

నన్నయ భట్టారకుఁడు నయితము ఖండాఖండ ప్రాసమును ప్రయోగించెనని తలంచినవాఁడగుటం జేసి యప్పకవి యట్లుదాహరించినను బయి 'వీకఁ బర తెంచి' అనెడి యాదిపర్వపద్యమునఁ దక్కిన మూఁడుచరణములందువలెనె నాల్గవ చరణములోని ప్రాసమునందును సార్ధబిందుకశబ్దమె నన్నయభట్టారకునిచేఁ బ్రయోగింపఁబడెనని నిశ్చయించుటయె యుక్తమని నా యభిప్రాయము. నన్నయభట్టారకుఁ డెచటను ఖండాఖండప్రాసప్రయోగమును జేయ లేదనియే నా నమ్మకము. అట్లయిన శబ్దరత్నాకరముచొప్పున నాగ్రహాశబ్దము నుండి పుట్టిన దనఁబడుచున్న "అఁకరము" అనుదానిలో నర్ధబిందు వెట్లు పొసఁగునని శంకింపరాదు. నిర్బిందుక కేతకీశబ్దభవమగు 'గేదఁగి' శబ్దము సబిందుకమై యున్నదనుటలో నెవ్వరును విప్రతిపన్నులు కాఁజాలరుగదా! (చూ. ౯౭ వి.)

ఇట్లె యప్పకవి యిచ్చిన—

"ఉ. ఓ కరుణాకలాప ... ... । కాకులు దంపకుండ ... ... కృపాగుణం
బే కిలిగాక ... ... భర్తపైఁ । గాఁకలు సేసినట్టి ... ...".

అను సుక్తాంగదచరిత్ర పద్యములోని 'కాకలు' అనుచోట 'కాకులు' అని సవరించినచో నయ్యది ఖండాఖండ ప్రాసోదాహృతి కానేరదని యద్దానిని దిమ్మకవి గ్రహింపఁడయ్యెనని తోఁచుచున్నది. ('కాకు, దే. వి. 1. గాసి ... ... 2. తిరస్కారము.' శబ్దరత్నాకరము.)

ఆ. వె. " పోఁటియొకతె పెండ్లిపాట పాడఁగఁజొచ్చె ... ... "

అను నప్పకవీయములోని లక్ష్య మేగ్రంథమునుండి యప్పకవి గ్రహించెనో విశదపఱుపనందున నద్దానిని సైతము తిమ్మకకవి యుపేక్షించె నని తోఁచెడిని.

మత్తకోకిలము. తీఁగయుయ్యెల నూఁగుఁ, జల్లని తియ్యమామిడి మోకలం
డాఁగుఁ బువ్వుల తేనె సోనలఁ దారుఁ గేతకిఁ జేరుఁ బు

న్నాగ పూగ మహాగ వీథుల నాట్యముల్ పచరించు నా
భోగనాగ లతాగృహంబుల భోగముల్ గనువేడుకన్.

అను నప్పకవీయములోని ఖండాఖండ ప్రాసలక్ష్య మాదిపర్వములోని దని వ్రాయఁబడియున్నది. కాని యిది యాదిపర్వములోని గాక నన్నయ భారతభాగమున నెచ్చటను లేదు. కనుక నప్పకవీయములో వ్రాయఁబడిన 'ఆదిపర్వము' అనునది దేనికో బదులుగఁ దప్పుపడి యుండునని తోఁచుచున్నది. కావుననే దీనిని సైతము తిమ్మకవి యుపేక్షించెనని చెప్పవచ్చును.

(33౨)—ఇఁక నప్పకవియుఁ దిమ్మకవియు ఖండాఖండ ప్రాసలక్ష్యము నుదాహరించిన "ఆపన్నగముఖ్యుల ..." అనెడి యాదిపర్వపద్యములోని వీపు శబ్దము నిర్బిందుకమే యని యంగీకరింపనగును. ఇయ్యది సార్ధబిందుకముగ శబ్దరత్నాకరాదికోశములలో నుదాహరింపఁబడినను నట్టి సార్ధబిందుకతను సాధించు ప్రమాణ మగపడదు. వెన్నుశబ్దములోని నకారమునుబట్టి శబ్దరత్నాకర కోశకర్త దీనిని సార్ధబిందుకముగా నుదాహరించెనా యని యాలోచింపవలసి యున్నది. కాని 'వెన్ను, వీపు' శబ్దములకు సంబంధమున్నట్లగపడదు. కన్నడమున "బీవు = వెన్నుమీఁది నరము" అను నొకశబ్దము గలదు. తెనుఁగున నట్టి యర్థవిశేషము పోయినదనియు నది వెన్నునకుఁ బర్యాయముగ వాడఁబడెననియు బీవు, వీపుశబ్దము లభిన్నములే యనియు గ్రహింపనగును. తమిళమున వీనికి సరియగు శబ్దమగపడదు. ఇంకఁ దెనుఁగులోని వెన్, వెనుక, వెంట, శబ్దముల కభిన్నమగు వెన్నుశబ్దమును సంబంధించిన శబ్దములు వేర్వేఱుగఁ దమిళకర్ణాటములు రెంటను గలవు. తమి. వెరిన్ (వెన్ను) కర్ణా - బెన్ను (వెన్ను). పయి సందర్భమునుబట్టి వీపు వెన్ను శబ్దములు పరస్పరభిన్నములనియు వెన్నుశబ్దములోని నకారమునుబట్టి వీపుశబ్దమున నరసున్న గలదని యూహింపరాదనియు నక్కారణమునఁ బైపద్యమునుబట్టి నన్నయభట్టు ఖండాఖండప్రాసమును బ్రయోగించెనని నిర్ణయింపరాదనియు గ్రహింపవలెను.

(333)—సార్ధబిందుకత నిర్ణయించుటలో శబ్దరత్నాకర కోశకర్త కొంత యపమార్గమునఁ బోయెననక తీరకున్నది. అతఁడు సార్ధబిందుకతను నిర్ణయించుటకుఁ దిక్కనాదుల యర్ధబిందు ప్రాసస్థలములను జూపుచు వచ్చెను.

పైనుదాహరించిన తిక్కయజ్వప్రయోగములను బట్టి యాతఁడు ధారాళముగా ఖండాఖండప్రాసము నంగీకరించెనని చెప్పక తీరదుగదా. ఇట్టి స్థితిలో నిట్టి వారి ప్రాసయోగము లెట్లు పదములలోని సార్ధబిందుకత్వమును నిర్ణయింపఁగలుగును? నియతముగ నర్ధబిందుప్రాసమును బాటించిన కవి

యొక్క ప్రాసప్రయోగము మాత్రమే యట్టి నిర్ణయమునఁ బ్రమాణీకరింపఁ దగినదని గ్రహించుట యుక్తముగదా.

(33౮)—నన్నయభట్టారకుని భారతభాగమునం దెచ్చటను బై రీతిని ఖండాఖండ ప్రాసాంగీకార నిర్ణాయక ప్రయోగ మొక్కటియు నగపడ నందున నొక్క నన్నయభట్టారకుఁడు మాత్రమే యర్ధబిందుప్రాస నియమమును సరిగఁ బాటించెనని యంగీకరింప నగును.

సీ. గీ. వీఁగి తనతల్లిదాస్యంబు నీఁగఁబూని (ఆది. ౨ ఆ. 84 ప.)

ఉ. వాఁడి మయూఖముల్ ... ..., నేఁడిటవచ్చె ... ...
పోఁడిమ ... ..., రాఁడు ... ...
(ఆది. 3 ఆ. ౧౧౨ ప.)

ఆ. వె. ఆఁగఁబడినవాని లోఁ గక చేయుట (ఆది. 3 ఆ. ౨౨౦ ప.)

సీ. ..., మ్రాఁకుల మొదళులు వీఁకఁబట్టి (ఆది. ౫ ఆ. ౧౬౬ ప.)

మత్తకోకిలము. వేఁడుట ... ..., వేఁడికోలు ... ...
వేఁడినన్ ... ..., పాఁడికుఱ్ఱుల .. . .
(ఆది. ౫ ఆ. ౨౧౭ ప.)

తే. గీ. వీఁడు పుట్టిన పదియగు నాఁడు వెలుచ ...” (ఆది. ౬ ఆ. ౨౭౮)

ఉ. వీఁడొక ... ..., నేఁడు ... ...
పోఁడిమ ... ..., వాఁడి ... ...
(భార. ఆది. ౬ ఆ. 3౦౯)

క. వీఁక ... ..., తాఁకిన ... .
మ్రాఁకలు .. .., ఆఁకరమున ... ...
(ఆది. ౭ ఆ. ౨౦౦ ప.)

(ఇందలి ‘ఆఁకరము’ శబ్దమున నర్ధబిందు వుండుట విరుద్ధము కాదని య్యావలకు నిర్ణయించి యున్నాను.)

సీ. వీఁకతోఁ గడుఁ బూచు మ్రాఁకుల విఱుపును ... (సభా. ౨ ఆ. ౮౧)

గీ. పోఁడిగా నీకు నీఁగల వాఁడనేను ... ... (సభా. ౨ ఆ. ౧౭౮)

ఆ. వె. వేఁడిరక్త మానువాఁడ నేను ... ... (సభా. ౨ ఆ. ౨౯౬ ప.)

తే. గీ. వీఁడు నీచేత వధ్యుండు గాఁడు ... ... (అర. ౧ ఆ. ౧౭౭)

సీ. మ్రాఁకుల విఱుచుచు వీఁకలోఁ దీవల ... ... (అర. 3 ఆ. 3౧౨)

సీ. తాఁకె జటాసురు వీఁకతోడ ... ... (అర. 3 ఆ. 3౯౮)

నన్నయభట్టారకుని పై యర్థబిందు ప్రాసప్రయోగములలో నొక్కచోటనైన నిర్బిందుకతను నిర్ణయింపఁజాలెడి శబ్దము లేదనుటలో విప్రతిపత్తి లేదు. ఇంకను వానిలో రాఁడు, మూఁకులు, వీఁడు, వాఁడు, కాఁడు మున్నగునవి సాధ్యఖండములును నై యున్నవి. మఱియు నాఁడు, నేఁడు, పోఁడిగ మున్నగువానిలోని యరసున్నలకు నన్నెచోడదేవాదికవి ప్రాసములలోను శాసనాదులలోను గల పూర్ణబిందువులు సాధకము లయియున్నవి.

క. పోండిగ నగజ తపశ్శిఖి । మూండు జగమ్ములను దీవ్రముగఁ బర్విన బ్ర
హ్మాండము కాఁచిన కాంచన। భాండముక్రియఁ దాల్చెఁ దప్తభా భాసితమై.
(నన్నెచోడదేవుని కుమారసంభవము)

ఇంతియగాక నన్నయభట్టారకుఁడు ప్రయోగించిన నిర్బిందుకతా నిశ్చయము గల శబ్దములలో నుండెడి ప్రాసములలో నొక్కటనైనను సార్థబిందుకతను నిర్ణయింపఁదగిన శబ్ద మగపడదు.

క. వేడుక ... ..., పోరాడి ... ...
కూడి ... ... మే, యాడెడి ... ... (ఆది. ౫ ఆ. ౧౭౦ ప.)

క. నీకూర్మి ... ..., నాకవి ... ...
నాకిచ్చి ... ..., చేకొని ... ... (సభా. ౨ ఆ. ౬౭)

(౩౩౫)—ఇంకే నన్నయభట్టారకుని ప్రాసప్రయోగములలో నీ విషయమున నొకటి రెండుచోటులు శంకాస్పదములై యున్నవి.

సీ. ఆ-వె. "వీఁక దలఁగి కాందిశీకు లయిరి" (ఆది. ౨ ఆ. ౧౦౦)

నన్నయభట్టారకుఁడు 'వీఁక' శబ్దమును సార్థబిందుకముగా ధారాళముగఁ బ్రయోగించి యున్నాఁడని యంగీకరింపక తీరకుండఁజేసి యీ ప్రయోగము ఖండాఖండప్రాసలక్ష్యమనుట కవకాశము కలుగుచున్నది. కాని యిచట వీఁకదలఁగ, అనుచో "వీకుదలఁగి" అను పాఠాంతర మగపడుచున్నది. శబ్దరత్నాకరకోశములో నిర్బిందుక 'వీకు' శబ్ద ముద్ధత్యర్థకముగ నగపడుచున్నది. "వీకు. దే. వి. 1. ఉన్నతి ... 2 ఉద్ధతి 3 పరాక్రమము" (శబ్దరత్నా.)

నన్నయభట్టారకుఁ డిచటనేగాక మఱిరెండుచోటులందు సైత మీ 'వీకు' శబ్దమును నిర్బిందుకతా నిశ్చయముగల సంస్కృత శబ్దములతోఁ బ్రాసములందుఁ బ్రయోగించి యున్నాఁడు.

ఉ. మీ కులగోత్రనామములు మిమ్మును నెమ్మి నెఱుంగ వేఁడి చిం
తాకులుఁ డైనవాఁడు ద్రుపదాధిపుఁ డాతనికిం బ్రియంబుగా

నా కెలఁగింపుఁ డింతయు ఘనంబుగ నాతతమత్స్యయంత్రముష్
వీకున నట్టు లేసిన సువిక్రము నాతఁడు గోరుఁ జూడఁగన్.

(ఆది. ౭ ఆ. ౨౩౦ ప.)

ఉ. వీకున నశ్వమేధములు వే యొనరించిన ధర్మశీలుఁ డి
క్ష్వాకు కులోద్భవుండు ... ... (అరణ్య. ౩ ఆ. ౨౦౦ ప.)

పయి రెండుస్థలములందును 'వీకున' అను చోట 'వీఁకను' అని నన్నయ భట్టారకుఁడు ప్రయోగించె నేమోయని శంకించుటకు వీలు పడదు. నన్నయ భట్టారకుని మతమున ద్రుతమునకు 'ను' స్వరూప మెంతి మాత్రమును లేకుండుటను సముచ్చయాద్యర్థ విశేషబోధము లేకయె యూరక 'నున్' అను నవ్యయము నాతఁ డెచ్చటను బ్రయోగించి యుండకుండుటను, బయిరెండు పద్యములందును 'వీఁకను' అనియే యాతఁడు ప్రయోగించె ననుటలో సందియము లేదు ద్రుతమునకు "ను" స్వరూపము నన్నయభట్టారకు సమ్మతము కాదని యీవఱకు నేను రచించి ప్రచురించిన "చింతామణి విషయ పరిశోధన"మను గ్రంథములోని మూఁడవ భాగమునందు మిక్కిలి విపులముగాఁ జర్చించి సిద్ధాంతీకరించి యున్నాను. ఈ గ్రంథమునందును మున్ముందట్టి విషయము విశదీకరింపఁబడును.

పయి సందర్భమును బట్టి నిర్బిందుక 'వీకు' శబ్దము నన్నయభట్ట సమ్మత మనుటలో విప్రతిపత్తి లేకుండుట చేతను నాతఁడు మఱెచ్చటను ఖండాఖండి ప్రాసమును బ్రయోగించకపోవుటవలన నిర్ణయించుట కవకాశము లేకుండుట చేతను బయి నుదాహరించిన చోటను సైతము "వీఁక దఱిఁగి కాందిశీకు లైరి" అను పాఠము నన్నయభట్ట ప్రయుక్తము కాదనియు "వీకు డఱిఁగి కాందిశీకులైరి" అను పాఠమే నన్నయభట్టప్రయుక్తము కానోపుననియు నిశ్చయింపవలసి యున్నది.

(౩౩౮)—మ త్త. మీకు నగ్గొనరించియున్న యమిత్రులన్ హతబుద్ధులం
జీకురాజు తెనూజులన్ గురుసింహ నీవుఁ బ్రియంబుగా
నేకమాత్రన పోరిలో వధియించి నాగపురంబు నా
నా కులాద్రిశిలావళీ గహనంబు సేయుదు నావుడున్.

(అరణ్య. ౩ ఆ. ౩౧౨ ప.)

ఇట్టి నన్నయభట్ట ప్రయోగమును జూచికొనక "చీకు" శబ్దము సార్ధబిందుకమని యీ క్రిందిరీతిని శబ్దరత్నాకర కోశకర్త వ్రాసియున్నాఁడు.

"చీఁకు. దే. వి. గ్రుడ్డితనము - అంధత్వము. ఈ యర్థమునం దిట్లు దీనిని సబిందుకముగఁ జెప్పుట చీఁకటి శబ్దమునకు వ్యుత్పత్తి కల్పించుట

కనుకూలముగా నున్నవి. ఇట్లు చెప్పుటచేఁ బ్రయోగములకు విరోధము కనఁ బడదు. విణ - అంధుఁడు (ఇట్లు 'చీఁకు కొక్కెర. చీఁకురించు, చీఁకువాఁడు' అను నీ పదములను సబిందుకములుగా గ్రహింపవలెను)." (శబ్దరత్నా.)

చీఁకుశబ్దమును బయిరీతిని నన్నయ భట్టారకుఁడు నిర్బిందుకముగాఁ బ్రాస స్థలమునఁ బ్రయోగించి యుండఁగా శబ్దరత్నాకర కర్త "ప్రయోగములకు విరోధము కనఁబడదు" అని యెట్లు వ్రాయ సాహసించెనో తెలియకున్నది. మఱియు నట్లు 'చీఁకుకొక్కెర' యున్నను వానిని సబిందుక ములుగా సిద్ధాంతము చేసియు నాతఁడా శబ్దములనెల్ల నిర్బిందుకములనుగానె యుదాహరించుటకుఁ గారణమేమో తెలియకున్నది. "చీఁకుకొక్కెర. దే. వి. కోయష్టికము. చీఁకురించు - అ = క్రి - అంధమగు" మొ. (శబ్దరత్నా.)

పయిరీతిని 'చీఁకు' శబ్దమును దానితో సంబంధించిన యిపుడగు 'చీఁకటి' శబ్దమును నిర్బిందుకములె యనియు నట్టి చీఁకుశబ్దము, 'చివుకు' (నిస్సారము, నిస్సారమగు, తడిసి పాడైనయది) శబ్దము యొక్క పరిణామమనియు నంగీకరింప నగును. ఈ సిద్ధాంతమునుబట్టి యప్పకవి తిమ్మకవు లుదాహరించిన యీ క్రింది విరాటపర్వపద్యము సైతము ఖండాఖండ ప్రాస లక్ష్యము కానేరదని విశదమగుచున్నది.

క. " నాకొఱంత పేర్చివచ్చితి, నీ కొఱంతయు ... ...
లోకము ... ..., చీఁకటి ... ... "

(విరాట. ౨ ఆ. ౨౭౧ ప.)

పయి సందర్భమును బట్టి యాంధ్రవాఙ్మయమున నొక్క నన్నయభట్టభారత భాగము మాత్రమె యర్ధబిందు ప్రాస నియమమును సరిగఁ బాటించుచున్నదని సిద్ధాంతిత మగుచున్నది. ఆంధ్రమహాకవులలో నొక్క నన్నయభట్టారకుఁడైనను ఖండాఖండ ప్రాసము నంగీకరింప లేదని సమ్మతింపని పక్షమున నర్ధానుస్వారస్థితియే యజాగళస్తన న్యాయమున వ్యర్థమై యనుపపన్నము కావలసివచ్చును గదా. "

(332)—కొందఱు ఖండ పూర్ణ ప్రాసమును నయిత మీ క్రిందిరీతి నంగీకరించుచున్నారు.

"మఱియు నన్నెచోడుఁడు సోమనాథుఁడును బూర్ణ బిందువునకు నర్ధ బిందువునకుఁ బ్రాసముఁ గూర్చిరి.

క. పోఁడిగ నగజ తపశ్శిఖి
మూఁడు జగమ్ములను దీవ్రముగఁ బర్విన బ్ర

పోణ్ణండముఁ గాఁచిన కాంచన
భాండము క్రియఁ దాల్చెఁ దత్ప్రభా భాసితమై.
(నన్నెచోడుని కుమారసం.)

ద్విపద. పాండురాంగంబైన పడఁతి గర్భమునఁ
బోఁడిగా వెలుఁగుచుఁ బుత్త్రుఁ డీక్రియను. (బసవపు.)

వర్గప్రాసమును సమీప ప్రాసమును సంగీకరించునపుడు పూర్ణార్ధ బిందు ప్రాసమునుగూడ సంగీకరించుట సంగతమే యగును."

(బసవ పురాణ పీఠిక, ౯౧ పు.)

ఇట్టియెడల ఖండపూర్ణ ప్రాసము సంగీకరించుటకంటె గవి ప్రయోగ ప్రామాణ్యముచే నిట్టిచోటు లందలి 'పోఁడి, మూఁడు' మొన్నగు శబ్దములలో దీర్ఘపూర్వక పూర్ణబిందు స్థితి సంగీకరించుటయె యుక్తమని నా యభిప్రాయము. శివకవుల కావ్యములలో నిట్టి ప్రయోగము లరుదుగ నున్నను నన్నయాది మహాకవులెవ్వరును నిట్లు దీర్ఘపూర్వక పూర్ణలను సంస్కృత దీర్ఘపూర్వక పూర్ణములతోఁ బ్రాసములందుఁ బ్రయోగించి యుండ లేదు. నన్నయాది మహాకవులు వర్గప్రాసమును సైతము ప్రయోగించి యుండ లేదు. మఱియు నాంధ్రలాక్షణికు లెల్ల ఖండాఖండ ప్రాసము సంగీకరించిరేగాని ఖండపూర్ణ ప్రాసము నంగీకరించి యుండలేదు. శబ్దాలంకారాపరావతార మగుటను ప్రాసమున ఖండపూర్ణ ప్రాసరూప శబ్దాలంకార నియమభంగ మంగీకరింపఁ దగినదియుఁ గాదు. కావుననే లాక్షణికులు శబ్దాలంకార భంగములేని ఖండాఖండ ప్రాసమును మాత్రమె యంగీకరించి ఖండపూర్ణప్రాసము నెవ్వరును నంగీకరింపరైరి.

ఆంధ్ర నైయాకరణులు దీర్ఘపూర్వక పూర్ణబిందు వుండనేరదని చెప్పి యున్నను కవి ప్రయోగముల ప్రామాణ్యమును జేసి, 'పోఁడి, మూఁడు' మొన్నగు నలంతి శబ్దములలో మాత్రము నిండునున్న, తక్కిన చోటులలో వలె నిత్యముగాఁ దేలిపోక హ్రస్వముమీఁదవలెనె ప్రాచీన కాలమునఁ బాక్షికముగ నిల్చి యుండినని యంగీకరించుటలో విరోధమేమియు నగపడదు.

ఈ క్రింది ప్రాచీనశాసన లేఖనములలో దీర్ఘపూర్వక పూర్ణబిందువుల మీఁది హల్లులు ద్విరుక్తములుగా వ్రాయఁబడి యుండుటయుఁ బయి యభిప్రాయమునకు హస్తావలంబ మొసఁగుచున్నది.

చ. ఇలవెల నాంట్టిచోడ నృపు ... (శాసన పద్యమంజరి, ౪౨ శాసన, ౧ ప.)
గ. స్వస్తి శకవర్షంబులు ౧౦౬౭ గునేంట్టి చైత్రబహుళ ... ...
(శాసనప. ౯౫ శాస. తుదిగద్యము.)

పయిని వ్రాసిన రీతిని ఖండపూర్ణప్రాసము నంగీకరించువారు వీనిని దీర్ఘపూర్వక పూర్ణములుగ నంగీకరింప వలనుపడదని సైత మీ క్రిందిరీతిని వింతగ వ్రాసియున్నారు.

“పోఁడి, మూఁడు, మొదలగునవి యానాఁడు పూర్ణబిందువులుగనే యున్నఁబడుచుండ నచ్చుననియు నిది పూర్ణబిందు ప్రాసమే కావచ్చుననియుఁ గొందఱందురు. అది యట్లు గాదు. పోఁడి, మూఁడు పదములను మరల నీ కవులే యర్ధబిందు ప్రాసమునఁ గూడఁ గూర్చిరి గావునను నాకాలపుఁ గవులెల్లరు నాపదముల నర్ధబిందు విశిష్టములుగనే ప్రయోగించిరి గావునను నది పూర్ణార్ధబిందు ప్రాసమనియె తలఁపవలెను”. (బసవపురాణ పీఠిక, ౯.౨ పు.)

ఈ వ్రాఁత యెంత మాత్రమును సరియై యుండలేదు. కొన్ని హ్రస్వపూర్వక స్థలములందువలెనే యీ యలాంతి దీర్ఘపూర్వక స్థలములందును బూర్ణార్ధములు రెండును నిల్చియుండుట యెట్లు విరుద్ధమగునో తెలియకున్నది. వీనిలోఁ బూర్ణములున్న వనుటకు నన్నయాది ప్రాచీనకవి ప్రయోగములు లేవందురేని ఖండపూర్ణ ప్రాసములకు మాత్రము వారి గ్రంథములలోఁ బ్రయోగములు కలవా? ఇఁక నీపక్షమున వినిగమనాభావముచేత ఖండపూర్ణ ప్రాసమును సంగీకరించుటలో మాత్రము విరోధమేమి యనుటకును వలనుపడదు. ఖండపూర్ణ ప్రాసము శ్రుతివిరుద్ధమగుటచేతను వెనుక నుదాహరించినరీతి ననేకస్థలములలో (302 - 30౮-వ) దీర్ఘపూర్వక పూర్ణములు నేఁటికిని నిల్చియుండుటచేతను “పోఁడి, మూఁడు” మున్నగు నీయలాంతి ప్రాచీనకవి ప్రయుక్తశబ్దములలో సైతము పూర్ణార్ధముల పర్యాయస్థితి సంగీకరించుట కేవలము యుక్తమయి యుండునుగదా.

(33౮)—కాలక్రమమున నుచ్చారణభ్రష్టమగు శకటము విషయమునందువలె నానాఁటి కుచ్చారణభ్రష్టమగు నీ ఖండానుస్వారము విషయమునను నాంధ్రలాక్షణికు లంతగాఁ బరిశీలనము చేసియుండలేదు. వెనుక నుదాహరించిన రీతి నన్నయేతరకవులెల్ల ఖండాఖండప్రాసమును బ్రయోగించినవారై యగుటచేతను నన్నయభారత భాగములోని ప్రాసస్థలస్థగిత ఖండానుస్వార ఘటితశబ్దము లలంతులయి యుండుటచేతను నట్టి పరిశీలనము చేయుట నిరాధారమని వా రుపేక్షించిన ట్లగపడుచున్నది.

(33౯)—శబ్దరత్నాకర కోశకర్త యొక్క నన్నయ ప్రయోగములనే గాక తక్కిన తిక్కనాది మహాకవుల ప్రాసప్రయోగములను సయితము ప్రమాణముగాఁ గొంతవఱకుఁ జూపుచు దీర్ఘపూర్వక సిద్ధఖండములను నిర్ణయించి తన కోశమున నుదాహరించెను. తిక్కనాదులు సయితము ఖండానుస్వార ప్రాస

నియమమును జాలవఱకుఁ బాటించినవారె యగుటచేతఁ దఱుచుగఁ బయినిర్ణయము సరిపడుచుండును గాని, వారు సన్నయభట్టువలె సాకల్యముగ నట్టినియమమును బాటింపక ఖండాఖండ ప్రాసమును సైతము క్వాచిత్కముగ నంగీకరించి ప్రయోగించిన వారగుటచేతఁ దత్ప్రయోగ ప్రామాణ్యమునఁ జేసిన శబ్దరత్నాకర నిర్ణయము నయితము సాకల్యముగఁ బ్రమాణీకరింపఁ దగినది కాదనక తీరకున్నది.

ఇట్లే యీ ఖండబిందువును నిర్ణయించుటకుఁ గల మఱికొన్ని మార్గములు నయిత మీక్రింది కారణములచేత సాకల్యముగఁ బ్రమాణీకరించుట కవకాశము లేదనక తీరదు.

సాధ్య ఖండములు వ్యాకరణములవలన సుజ్ఞేయములగుటచేత వానిని గ్రహించుట సుకరమె యనవచ్చును. ఇంక సిద్ధఖండములలో హ్రస్వపూర్వక ఖండములను నచటఁ బాత్షికముగ వినఁబడెడి పూర్ణములనుబట్టి నిర్ణయింపవచ్చును. కాని, శబ్దరత్నాకర కోశకర్త యిట్లు హ్రస్వపూర్వక సిద్ధఖండముల కెల్లఁ బూర్ణబిందు ప్రయోగములను జూపియుండలేదు. కొన్నికొన్ని స్థలములందు మాత్రము చూపుచువచ్చెను. మఱియు నెల్లయెడలను బూర్ణప్రయోగములు దొరకుట నయితము సులభమని చెప్పఁజాలము.

ఇంకఁ బరిశిష్టములగు దీర్ఘపూర్వక సిద్ధఖండములను దెలిసికొనుటకుఁ బయిని వ్రాసిన రీతినున్న యర్ధబిందు ప్రాసనియమ స్థలములెగాక మఱికొన్ని యాధారములును గనిపించుచున్నవి. ప్రాచీన తాళపత్ర మాతృకలలోను బ్రాచీన శాసనములలోను, ఖండబిందువు లున్నచోటులందుఁ బూర్ణములు వ్రాయఁబడుచుండెడి సంప్రదాయము గలదు. ప్రాచీనకాలమున నర్ధచంద్రాకారముగ ఖండమును వ్రాసెడి యలవాటు లేమిం జేసి బిందువును దేల్చి పలుకునపుడు పూర్ణమునె వ్రాయుటయు, నూఁదిపలుకునపుడు వ్యాపకముగఁ బరస్థిత హల్లును ద్విరుక్తముగ వ్రాయుటయు సంప్రదాయ సిద్ధమయి యుండెడిది. ఈ సంప్రదాయమొకటి యర్ధానుస్వారస్థితిని దెలిసికొనుటకుఁ గొంతవఱకు మంచియాధారమే యనఁదగును. శబ్దరత్నాకరకర్త యీ సంప్రదాయమునె యాధారముగఁ గొని నిర్ణయించిన నిర్ణయించి యుండునేమో కాని, యట్టి విషయము నెచ్చటను విశదపఱిచి యుండలేదు.

ఖండానుస్వారస్థితి నూహించుట కింకను మార్గాంతరములు గలవు. వైకృత శబ్దములకు మూలములగు సంస్కృత శబ్దములందును, దేశ్యశబ్దములను సంబంధించియున్న తమిళ కర్ణాటాది ద్రావిడశబ్దములందును ననునాసికములుగాని బిందువులుగాని యుండునపు డట్టి యచ్చాంధ్ర శబ్దములలోని బిందువు తేలిపోయినను నచట ఖండస్థితిని నిర్ణయింపనగును. ఉ. సహించు =

సైచు, లాంగలము = నాఁగలి, - (తెల్గు) - తోఁట = (కన్న) - తోంట. (తెల్గు)-కోఁట = (కన్న) - కోంటె. (తెల్గు) - మూఁడు = (తమి) - మూన్ఱు. (తెల్గు) - వీఁగు (అతిశయించు) = (తమి) - వీంగు (అధికమగు) మొ.

శాసనలేఖనమును దాళపత్రమాతృకాలేఖనమును బ్రసంగవశమున నిట దిఙ్మాత్రముగ నుదాహరించుచున్నాను. నా యొద్దనున్న తాళపత్రమాతృకలలో నీ విషయమున మిక్కిలి బాగుగనున్న కేయూరబాహుచరిత్రమునుండి యథామాతృకముగ నొక పద్యము నిటఁజూపెదను. అట్లె శాసన పద్య మంజరినుండియు నుదాహరించెదను.

మ. తనమేనల్లుని సోమదత్తు బహుతంత్ర ప్రౌఢి ధీమంత్రుం జ
య్యాన నచ్చోటికిం బిల్చి తేం బనిచి యేకాంతంబ్బునన్ రాజన
ర్తనమున్ జారులచేత విన్నదియు మీఁదన్ దారు శాయుంద్ధలం
చినకార్యాంబ్బును జెప్పి సస్మితరుచిన్ సన్వక్త్రుండై వానికిన్. (కేయూ)

క॥ శ్రీకమనియ్యుండు పుణ్య, శ్లోకుం (డు)ఘకృతివిలాససురవిభుండు జితా
మిత్రానీకుండుయశ, శ్రీకరుణ్డు వెలనాంటి గొంక్క నృపసింహుం డిలను॥

పాఠకుల సౌకర్యమునకై యీపద్య వ్రాఁత తప్పులను దొలఁగించి చూపుచున్నాను.

క॥ శ్రీకమనీయుండు పుణ్య, శ్లోకుం డఘకృతి విలాసనువిభుండు జితా
నేకామిత్రుం డురుయశ, శ్శ్రీకరుణ్డు వెలనాంటి గొంక్క నృపసింహుం డిలన్॥

{శాసనపద్యమంజరి. 32 శాసనము, అవనిగడ్డ
గ్రామములోనిది, శ. స. ౧౦౭౬.}

---

(౩౮౧)—తాళపత్ర మాతృకలందును శాసనములందును నిట్టి నియమము సార్వత్రికముగఁ బరిశుద్ధముగా నియతమై యుండి యున్నచో నర్థానుస్వారస్థితి సులభముగా నిర్ణయింపనయ్యెడిది. కాని పయిరీతిని నియతముగాను శుద్ధముగాను నుండుట మృగ్యమై యున్నది. ఆ కాలలేఖకులు ప్రామాణికపండితులు కారుగదా. కావుననే 'యిట్టి తప్పులొప్పుల నాధారముగఁ గొని ఖండానుస్వారనిర్ణయము చేయనేల' యని ప్రాచీనలాక్షణికు లుపేక్షించి యుందురు. తాళపత్రమాతృకలును శాసనములును దప్పులొప్పులనుటలో నెవ్వరును విప్రతిపన్నులు కాఁజాలరు. అట్లయినను నొకటి రెండు తావు లుదాహరించెదను.

మ॥ పదుమూణ్డేణ్డ్ల నాణ్డమాత్యపదవిం బ్రాపించ్చి తత్సంప్పదా
స్పదుణ్డై సత్కవిబంద్ధు మిత్రజన సంపత్కారియై సాధున

మ్మదశుద్ధప్రతిభా ప్రపంచ్చిత లసన్మార్గస్థితిని సంతతా
భ్యుదయుణ్డై విలసిల్లె నెల్లణ్డు జగత్ప్రాణ్ణాంచ్ఛ కీర్తిఁచ్ఛవిని॥

పాఠకుల సౌకర్యమునకయి వ్రాఁతతప్పులు తొలఁగించి చూపెదను.

మ॥ పదుమూణ్డేణ్డుల నాణ్డమాత్యపదవిం బ్రాపించ్చి తత్సంప్పదా
స్పదుణ్డై సత్కవి బంధుమిత్రజన సంపత్కారియై సాధుస
మ్మతశుద్ధప్రతిభా ప్రపంచిత లసన్మార్గస్థితిఁ సంతతా
భ్యుదయుణ్డై విలసిల్లె నెల్లణ్డు జగత్ప్రాణ్ణాంచ్ఛ కీర్తిఁచ్ఛవిఁ॥ ౮॥

{శాసనపద్యమంజరి, ౮౧ శాసనము, శ. స. ౧౧౮౦, అనురావతీ గ్రామములోనిది.}

ఇందు 'సంపత్కారి' అనుచోటి పకారమునకును 'సంతతాభ్యుదయుణ్డై' అనుచోటి తకారమునకును ద్విత్వము లిఖింపఁబడలేదు. 'బంద్ధు' అను చోటి ధకారమును ద్విరుక్తముగా వ్రాయుటకును బయిచోటులలోని పకార తకారములనట్లు ద్విరుక్తములుగా వ్రాయకుండుటకును నినిగమక మేమియు లేదుగదా. వేయేల! సంచ్ఛబ్దములోని "తత్సంప్పదాస్పదుణ్డై" అనుచోటి పకారము ద్విరుక్తముగాను "సంపత్కారి" అనుచోటి పకార మద్విరుక్తము గాను వ్రాయఁబడుటకేమియు సుపపత్తి యుండఁబోదుగదా.

(౩౮౧)—ఇయ్యుక్తిని శాసన లేఖన నియమములకు నియతత్వము లేకుండుట మున్నగు ప్రమాదశతము లుండుటయేగాక లేఖనసంప్రదాయమునందును గాలక్రమమున నిమియుచుయుండు వివిధపద్ధతు లేర్పడుచు వచ్చినట్లు శాసన పరిశోధనమువలన విశదమగుచున్నది.

తొలుదొల్తటి శాసనములు సంస్కృత భాషామయములే యైయుండుట చేత వాని నాంధ్రకర్ణాట సాధారణలిపితో వ్రాయునపుడును ననుస్వారముల చోటఁ బరసవర్ణ వర్గపంచమములె వ్రాయఁబడుచు వచ్చెడివి. కొంతకాలము నాఁటికందు జమలచోట బిందువు వ్రాయుటను సంప్రదాయ మేర్పడెను.

(౩౮౨)—"(శ. స. ౭౭౦ ప్రాంతము) ... .

తిరువూరు—పట్టంబుగిట్టిన ప్రథమంబునేణ్డు
బలగిస్వాఁలు బొప్పంగ బైలెచిసేఁ।
పట్టంబు గిట్టిశ్చి ప్రభు బణ్డారంగు
బత్తిన సమ తెపడువతో బోయ।

కొట్టంబు ల్పన్నెణ్డు గొని వేంగినాణ్టి
గొఱల్చి యా త్రిభువనాంకుశబాణ నిల్పి
కట్టెపుదుర్గంబు గడుబయల్సేసి
కణ్డుకూర్బెజవాడ గావిఞ్చె మెచ్చి ॥

(శాసనపద్యమంజరి - ౧ శాసనము, పండరంగుని యద్దంకి శాసనము.)

క్రీ. శ. ౮౪౮ సంవత్సరపు దనఁబడుచున్న యీ పండరంగుని యద్దంకి శాసనములో 'కప' వర్గపరకస్థలములలో బిందువులును దక్కిన చటత వర్గపరకస్థలములలో వర్గపంచమములును లిఖింపఁబడియున్నవి.

(౩౮౩)—అరసున్నలుగాని వానిచోట నిండుసున్నలుగాని యిందు లిఖింపఁబడనేలేదు. "ఒప్పంగిఱ్ఱై లేచి, ప్రభుబణ్ణాలుబఞ్చ" అను మూఁడు చోటులందును సున్నలుండవలయును గదా. శాసన సంస్కర్త లిట్టిచోట నిండుసున్న వ్రాయఁబడుచుండెడి దను తమ వాదమును నిల్పుకొనుటకయి "బొప్పంగిఱ్ఱై లేచి, ప్రభుంబణ్ణాలుం, అని చదువునది" అని వ్రాసిన వ్రాఁత కేవలము నిరాధారమును, సత్యవిదూరమును, అయియున్నది. ఆ చోటులందు సున్నలు వ్రాయుటయే లేఖకునకు సమ్మతమగునచో దక్కినచోటులందువలెనె "గఱ్ఱై, భుఁ, గుబఞ్చ." అను చోటులలోని బకారముపైని బొట్టులు చెక్కఁబడియుండును గదా. బిందువును బకారముమీఁది బొట్టుగాఁ జెక్కుట శాసనములోని దక్కినచోటులందు కనఁబడుచున్నది గదా. అట్టిబొట్టులు లేకుండుటచేత నానాటికిని దేలిక బిందువున కనుమాపకముగా బిందువునుగాని వర్గపంచమమునుగాని వ్రాయునాచారము రాలేదనియు, ఇట్లే యీనాఁడు బిందువున కనుమాపకముగా బిందువునుగాని యనునాసికమునుగాని వ్రాసి పొల్లునకు లేని ద్విత్వమును వ్రాయుట యనెడి సంప్రదాయము సైతము రాలేదనియు, విశదమగుచున్నది. కావుననే శాసనములోని యీఁడు కల్పిలసిన బిందువులకు బదులుగనున్న హల్లెచ్చుటను ద్విరుక్తముగ వ్రాయఁబడియుండలేదు. అయినను ప్రాచీనకాలమున నాంధ్రకర్ణాటములకు లిపిలో వలెనె కొన్ని భాషాసంప్రదాయములలోను నైక్యముండెడిదని తోఁచుచున్నది. కర్ణాటభాషలో దేలిపోయిన బిందువుచోట విడఁబడు నర్ధానునాసిక్యమును కనుమాపకముగ లిపిని వ్రాయు సంప్రదాయము లేదు. [illegible] కర్ణాట నైయాయికుల కర్ధబిందుస్థితి స్ఫురింపదయ్యె. అప్పటి వైయాకరణులున్ను యట్లుగాక సూక్ష్మబుద్ధిని బరిశీలించి యర్ధానునాసిక్యమునకు [illegible] ఖండబిందువును లిఖింపవలెనని సూత్రించిరి. అట్టిసూత్రములు [illegible] వడిలు [illegible] ప్రాచీనాం

ధ్రశాసనములలో నట్టి ఖండానుస్వారమున కనుమాపక చిహ్నమును వ్రాసెడి యలవాటు తెల్గున (కర్ణాటములో వలెనే) రాలేదయ్యెనని గ్రహింపనగును.

(౩౮౮)—పయిశాసనములో "వేంగి నాణ్డిం గొళల్చి" అనుచోటి యనుస్వారము తేలిక దేయనియు నచట సద్దాని కనుమాపకముగాఁ బూర్ణము వ్రాయఁబడినదనియు, నచటి బిందువు తేలినదని యంగీకరింపనిచో 'నాణ్డిం' అనునది గగమై ఛందోభంగము నొదవించునవియు శంకింపరాదు. కర్ణాట చ్ఛందమునందువలెనే యాంధ్రచ్ఛందమునందును నాకాలమున గగము సైతము నగణముగా నెన్నఁబడెడిదిగాన నచట ఛందోభంగము లేదనియు 'నాణ్డిం' అనుచోటిది యూఁదిన బిందువేయనియు గ్రహింపనగును. ద్వితీయ తృతీయ చతుర్థ చ్ఛందములను బ్రస్తరించి వానిలోని లఘ్వాదిగణము మొదల మఱొక లఘువు నిల్పుటయు నట్లేర్పడినవానిని వరుసగా నినేంద్ర చంద్రగణములని యాంధ్రులు గ్రహించుటయుఁ గర్ణాటులు వానిని వరుసగా బ్రహ్మ విష్ణు రుద్రగణములనుగా గ్రహించుటయు సంప్రదాయమై యుండెను. ఆట్టి సంప్రదాయమె నేఁటికిని గర్ణాటమున వెలసియున్నది. నానాఁటి కాంధ్రసులక్షణకారులు దక్షిణదక్కను సీసగీతాది జాతులలో శ్రుతిసుఖము నపేక్షించి కవులు ద్వితీయ తృతీయ చ్ఛందములలోని మొదటి రెండేసి గణములను వాడకుండుటఁ గాంచిలయును చూడామణికర్త యా రెండేసి గణములను బోఁగా మిగిలిన గణముల నటుగా ద్వితీయచ్ఛందములోని నగణ హగణములను, తృతీయ చ్ఛందములోని నల, నగ, సల, భ, ర, త, గణములను విజాతీయములనుగ నెంచి వానికి "సీసగణములు=నలనామక గణములు" అను ప్రత్యేకనామమును లిడెను. వానినాతఁడెచ్చటను నినేంద్రగణములని వ్యవహరింపలేదు. అనంతామాత్యాది సప్తర్షులు సీసగణములు వేఱనియు నక్షర గణములు వేఱనియు గ్రహింపఁజాలక యా సీసగణములకేతి నేర్పడినవానిని యేకముగ నినేంద్ర చంద్రగణములనుగా వ్యవహరించిరి.

క॥.. సీసగ । ణావళిలఘుణము లెఱుఁగినగుఁ జతురులకున్ ॥ ౨౮

క॥ నలనగసలభరతగణం ।
బులును నహాంబులును నసగఁ బొలుపగు సీసం ।
బులు గీతులు వాఁగిదా ।
యలవఱుపఁగవలదుఁ గృతుల కింపొంబరియన్ ॥ ౨౯

(కావ్యాలం. ౮. ౬౪.)

క॥ ద్విత్రి చతుర్థోద్భవముల ।
పాత్రిస్తిని రెండు మడుపఁ దక్కిన గణముల ।

మిత్రేంద్ర చంద్రులంజను ।
మాత్రాదిగణంబు మొదల మాత్రలిడంగన్ ॥
(ఛందోదర్పణ. ౧. ఆ. ౧౫. ప.)

కావ్యాలంకార చూడామణి కర్తయన్నను కర్ణాటలక్షణ కర్తలవలెనె మొదటి రెండేసి గణములను సూర్యనివే యేకముగ సూర్యగణములనియు నింద్ర చంద్ర గణములనియుఁ జెప్పియున్నారు.

క॥ ఎరడుం మూఱుం నాల్కుం, గురువిం ప్రస్తరిసలంబునిధిగజఘనశే
ష్వరగణమొగెగు మదన్కెం, సరసిజ భవవిష్ణురుద్ర సంజ్ఞెగళక్కుం ॥
(కర్ణాటచ్ఛందోంబుధి)

ఆ-వె॥ ఓలి రెండు మూఁడు నాలుగు గురువుల
నైన నగణము శిల సురాధిపేంద్ర
గణము లక్షోపకరణంబు లని యాది
లఘుగణంబు మొదల లఘువు నిలుప॥ (కావ్యాలం. ౮. ఉల్లా.)

పయి సందర్భమునుబట్టి ప్రాచీనమగు పై యద్దంకిశాసనములోని 'నాణ్ణిం' అను గగమిగగణ మనిపించుకొనుటలో వివాదములేదు. కాని యచటి బిందుపూర్వ ఎలుకటుబడు పూర్ణమే యనుటకు సందేహమునేదు. ప్రాచీనకాలమున నింద్రగణము లేకతి ను... నంగీకరించినపుడే 'బలగర్వో' 'కొట్టంబుల్' అను రెండు స్థలములందును ఛందోభంగము నివారితమగును.

(3రగ)—శాసనపరిష్కర్తలు పయి కేపి నేఁటి యింద్రగణములకును ప్రాచీనకాలపు నాఁటి యింద్రగణములకును భేదములవని గ్రహింపని వారగుటంజేసియు నద్యాపి శాసనములయందలి ప్రాచీన శాసనములందును బయిని వ్రాసితిని పూర్ణబిందు... లేఖనము స్వైరముగా నుండె దని భ్రమించువారగుటం జేసియు 'నాణ్ణిం' నుదాహరణగముగ నంగీకరింపక హాగణముగ నంగీకరించి యచటి బిందువు పడనున్నగఁ దలంచి కావలయును దక్కిన చోటులయందరి సున్నలకు బదులుగ వ్రాయవలసిన నిండు సున్నలు లేఖక ప్రమాదమునఁ బోయినవనియు వాని నున్నవానిగ నెంచి చదువవలెననియు వ్రాసియున్నారు.

“బొప్పంగఁబ్రైలేచి” “ప్రభుంబడురంగుం” “...ని చదువునది” అని యిట్లు టిప్పణములు శాసనముక్రింద వ్రాసిరి. కాని స్వవాదానుకూలముగఁ బూర్ణార్ధబిందులకు వ్యవస్థ ... నేను చెప్పుచున్నరీతిని శాసనమున నూఁదపల్కు బిందుపూర్వ ... బకమగు హల్లులను ద్విత్వముగా వ్రాయుట యొక్కచోటనైనను లేకుండుటంజేసి తాముకొనుచున్న ఖండపూర్ణ లేఖన పద్ధతి యీ శాసనమునాఁటికి రాలేదని గ్రహింపరైరి. ఇటు లేని సున్నల

నున్న వానినిగ భావించి చదువవలెనని వ్రాసినట్లు ఛందోభంగనివారణమునకయి కొన్ని యెడల నున్న సున్నలను లేనివానినిగా భావింపవలెననియు నీక్రింది రీతిని వ్రాసియున్నారు.

"కొట్టముల్వ... అని చదువవలె" అని వ్రాసిరి. ఇంకను 'బలవర్వం బొప్పంగ' అనుచోటి ఛందోభంగమును వారించుకొనుటకయి 'బలగర్వ మొప్పంగ' అని చదువుమని వ్రాయ మఱచియుందురు.

(౩౮౬)—శాసన పరిష్కర్తలనుకొన్న ఖండ పూర్ణలేఖనపద్ధతి యీ శాసనమునాటికేగాక యింకను గొంతకాలమువఱకును రాలేదు. యుద్ధమల్లుని బెజవాడ శాసనము (శకసం. ౮౩౦ = క్రీ. శ. ౯౦౮ ప్రాంతము) లో సైత మట్టి పద్ధతిలేదు. ఇందు కన్నడశాసనమునందువలె కవర్గపరకస్థలములందేగాక చవర్గపరకస్థలములందును వర్గపంచమ లేఖనపద్ధతి గనిపించినది. టతవర్గపరకస్థలములందు మాత్రమె యింకను బిందుస్థానమున వర్గపంచమములు లిఖింపఁబడియున్నవి. ఇందును నర్ధానుస్వారలేఖన ముపేక్షితమె యయ్యెను.

మధ్యాక్కర. "స్వస్తి నృపాంక శాస్త్రాస్త్రవత్సల సత్యత్రినేత్ర
విస్తార శ్రీ యుద్ధమల్లుణ్డనవద్యవిఖ్యాతకీర్తి
ప్రస్తుత రాజాశ్రయుణ్డు త్రిభువనాభరణుణ్డు సకల
వస్తుసమేతుణ్డు రాజసల్కిభూవల్లభుణ్డార్తిన్.
పెంపున బెజవాడ గొమరసామికి భక్తుణ్డై గుడియు
నిలిపమమతి నృపధాముణ్డర్తిచ్చె నెగిడెచ్చెన్ మఠంబు
గొంగిల్లా కొంగులిన్ను విడిపి బృన్దబు గొనియుణ్డువారు
...రిగాం యబ్బ్యాంగాసి ప్రస్సిన పాపబు గొణ్డ్రు
వెలుమగ నివయ్యేట్టు చిప్పి మలినుణ్డై విడిపిన బోయల
గలతాం సెతులును రాజు పట్టబు గట్టిన పతియు
నలియు బయ్యాలల వెల్వఱించిన నశ్వమేధంబు
ఫలబు సేక్కించిన లింగ బెఱిపిన పాపంబు డమకు
జనములం చేబ్బోలనుణ్డి బెజవాడ జాత్రకు వచ్చి
త్రిణాయను సుతుణ్డొక్క పోటు మెచ్చక తివిరి యిన్నెలవ
యానఘుణ్డ సేనాని యన్న ప్రత్యేకబయన్న నిచ్చ
గని మల్లణ్డెత్తించ గుడియు మఠంబును గార్తికేయునకు.
దీని ప్రోల్లు ... . అస్పష్టము . .. .
... ... అస్పష్టము ... ...
రమనతో బెజవాడకెల్ల బెడంగును రచియుంగాను

ద్దమ తాతమల్లపరాజు వేరెఱు దానుంగిట్టించెం
గ్రమబునం దానిక కలశబిడ్డట్లుగా మొగమాడు
వమరంగ శ్రీ యుద్ధమల్లు డ్గెత్తించె నమిత తేజుణ్డు
తన ధమ్మ్నణ వ్రుడబడి కాచునృపులకున్ద ... ...

(శాసన పద్యమంజరి, ౨ శాసనము.)

ఈ శాసనమునందు "బెజవాడ గొమరస్వామికి, పరగగి, విడిసిన భోగ్ల గల, నెగినీచ్చె, చేబ్రోలనుండి, నిచ్చగిని, చేబ్రోలు, ఒడబడి" అనెడి ఖండబిందువుండవలసిన స్థలములు తొమ్మిదిటియందును ఖండములుగాని వానికి బదులుగాఁ బూర్ణములుగాని లిఖింపఁబడ లేదు. వీనిలోఁ 'విడిసిన భోగ్లగల' అనుచో 'విడిసినం భోగ్లంగల' అనియు 'యిందు ప్రత్యక్షబయన్న నిచ్చగని' అనుచో 'యిందుం బ్రత్యక్షమైయున్న నిచ్చంగిని' అనియుఁ జదువవలెనని శాసనపరిష్కర్తలు వ్రాసిరి. "ఇందు" అను శబ్దము నుపేక్షించి 'ఇందు' అను శబ్దమును వాడియుద్దానిని బ్రథమగా భావించి నకారాదేశమును శాసనకర్త చేసియుండునుగాన '(?)' అని సవరించుట యుక్తముకాదు. ఇంక నిచట నున్నలనాఁడిచదివినచో వీరిపక్షములోని యనేక ప్రగణముల వొప్పిన ఛందోభంగమగును. కావున నాచోటులందు నున్నలను చేర్చి చదువవలెనని వీరి యభిప్రాయమై యుండును. ఇట్లు తక్కిన యేడుచోటులందును నేల వ్రాయరైరో తెలియకున్నది. అందుఁ గొన్నియెడల నున్నలున్నవని తోఁచఁజేయుచు నేఁటి తెనుఁగు లిపితో వ్రాసినవారి వ్రాఁతలో లేని నున్నలను వ్రాయుట వింతగ నున్నది.

"పరగిం, చేబ్రోలు, ఒడంబడి," అని యిట్లు లేని నున్నలు వ్రాయఁబడియున్నవి: *

పయిరీతిని ఖండబిందువులుండవలసిన చోటులు తొమ్మిదింటియందును నియతముగా ఖండమునుగాని దానికి బదులుగాఁ బూర్ణమునుగాని శాసనములో వ్రాయకుండుట నరయఁగా నాకాలమున నాఁటికి ఖండబిందువును లిఖించు సంప్రదాయమె లేదని యెవ్వరికేని తోఁచక మానదు.

(౩౮౭)—నన్నయ భట్టారకుఁడు, గసడదవాదేశము ప్రథమాన్త శబ్దపూర్వకమనియు గజడదబాదేశము ద్రుతప్రకృతిక శబ్దపూర్వక

* ఇట్లె వీరు నేఁటి తెనుఁగున వ్రాసి మాపుటలో నింకను ననేకములగు ప్రమాదములు పడినవి. లేని నున్నలను మఱికొన్నిచోటులందును లిఖించిరి. ఉదా. ప్రచ్చినపాపంబు, రాజపట్టంబు, ఫలంబుపే, లింగంబటేసిన, తిరంబేలు, మొ. 'క్రమబున' యున్నచోటులనున్న నిండునున్నలు వ్రాయఁబడలేదు. 'తేజుణ్డు' అని ప్రతిబింబములో నుండఁగా నట్లుండుటయే యుక్తమైయుండఁగా 'తేజుండు', అని వ్రాయించిరి.

మనియు సూక్ష్మవిచారణము చేసియు, నట్టి యాదేశ సరళ పరకస్వరము మాత్రమె యర్ధానునాసికమై వాడుకలో వెలయుచుండుట నరసియు, నడఁగి యున్న యర్ధానుస్వారస్థితిని బ్రతిష్ఠించునటుకును నర్ధానుస్వారలేఖన మాంధ్ర కర్ణాట సాధారణ లిపులో లేదనియు నాంధ్రులును గర్ణాటులవలెనె యూఁది పలికెడి బిందువును మాత్రమె వ్రాయుచు వచ్చిరనియు గ్రహించుట మిక్కిలి యుక్తమైయుండును.

ఖండబిందువునకు బదులుగాఁ బూర్ణమునె వ్రాయుటయు నట్టియెడలఁ బూర్ణార్థములగు వ్యావర్తకముగాఁ బూర్ణబిందుపూర్వక హల్లును ద్విత్వ యుక్తముగ వ్రాయుటయు ననెడు పద్ధతి శాసనపద్యమంజరిలోని మొదవ దగు (క్రీ. శ. ౧౧౦౯) నమరావతీశాసనమునకును నగపడదు. అది మొద లొక్కన్న శాసనములలో నట్టి పద్ధతి విపులముగా వెలయుచున్నది. దీనినిబట్టి యాంధ్రకర్ణాట సాధారణలిపిలో ఖండానుస్వార లిపి లేమింజేసి యర్ధాని స్థితియు దాని లేఖనము పద్ధతియు నన్నయభట్టారకునిచేఁ బ్రతిష్ఠితమైన తర్వాతఁ గొంతకాలమునాఁటికిఁ బైని వ్రాసిన ద్విత్వలేఖనపద్ధతి యేర్పడె ననియు నన్నయభట్టారకుని వెలయించిన యర్ధచంద్రాకార ఖండానుస్వార లేఖనపద్ధతి మఱచిపోఁబడెనని యు విశదమగుచున్నది.

(౩౯౧)—ఇందు సందిగ్ధమునుబట్టి " మల్లుణ్డనవద్య - రతుయుంగా నుద్దమతాత - ఇని మల్లణ్డు - నుతుణ్డొణ్డు - తానుంగిట్టించెం - మరంబును - భక్తుణ్డె - బెడంగును - కృంఢాముణ్డు - మల్లుణ్డెత్తించె" అను స్థలములందలి పూర్ణబిందువులు ఖండానుస్వారములకు మాఱుగా వ్రాయఁబడినవి కావనియు నట్టియెడల బిందువు నుచ్చరించుటయె శాసనకర్త్రభిప్రాయమనియు గ్రహించుట యుక్తమని విశదమగుచున్నది. అట్లూఁది పలికినచో ఛందోభంగమగునని భ్రమింపరాదు. నేనుఁ బద్యమునకు శాసనవిషయమునందు దుదాహరించిన ప్రాచీన లాక్షణికుల యుపేంద్రగణములను గ్రహించినచో నీయక్కర పద్యములందలి గగ, సగణములు సైతము మినగణము లగుటకును మగణసగురువులు సైతము మింద్రగణములగుటకును విప్రతిపత్తి యుండనేరదు. ఇంతయేల! శాసనాక్కరలలోని నిర్వివాదస్థలములగు, "అత్తింక్, గొరగల్లా, కొమర(స్వా), నలియంబ(యూ్వా)" అను చోటులం దట్టిగణముల నంగీకరింపక తీరదుగదా. ఇంక "(నెగిళ్చ్చె) మరంబు, (త్రిణయను) నుతుణ్డొణ్డు, మరంబును (గార్త్తికేయునకు), బెడంగును" అను స్థలములందు మాత్రము "మరబు, నుతుడు, మరబును, బెడగును" అని లిఖింపఁబడవలసియుండఁగా నచటి శిలాఖండము లేదేని కారణమునఁ దునిసిపోవుటచేతనో, లేఖకాది ప్రమాదముననో

యట్టి బిందుస్థితి సంభవించియుండునని యెన్నఁదగును. అందు 'సుతుండ్డు' అను చోటి ణకారము రేఖకాని ప్రమాదజనితమె యునక తీరదు. 'నృపాంకుశా' అనుచోటి బిందురేఖనను రేఖకాని ప్రమాదమయిన స్థాపించిననికాదా? 'ంబు, బు' లను రెండు విభక్తులకు రూపములును శాసనమున ననేక స్థలములందు నిర్వివాదముగా వెలయుచుండుటం జేసి. 'ముంబు' అని చదువవలసిన చోట 'సుతంబు' అని వ్రాయుట సప్రమాదమనుటను వాదింపుటకవకాశ మొంతమాత్రమును లేదుగదా. పరిశీలింపగా నా నాల్గు ఆక్షేపణలును ప్రమాణసతితములు కానివియు ద్వితీయ తృతీయ విభక్తుల ప్రత్యయములలో లఘ్వాదిగణములకేగాక సర్వాదిగణములందు సైతము మొదటి నారు లఘువును ద్రుతంగా నేర్పడెడి వాని సర్కనాల మునుపటి ప్రయోగములనుగా గ్రహించి సంప్రదాయ మాకాలమున నుండెడిదేమో యని సందేహించినను సంగ్రహించవచ్చును.

(3౮౯)—ఈయా సంప్రదాయమునుబట్టి మన శాసనములు కాలమునాటికిఁ బ్రథమావిభక్తిలో 'ంబు' 'బు' అను ప్రత్యయములను ధారాళముగాఁ బ్రయోగించు సంప్రదాయము కలదని విశదమగుచుండుటం జేసి, "[illegible] బు (౨ పంక్తి) కలబు, లింగబు (3 పంక్తి) ప్రత్యేకుబు (౫ పంక్తి) క్రమబు, కలశబు (౮ పంక్తి)" అను స్థలములందు "కలము, లింగము, ప్రత్యేకము, క్రమము, కలశము" అని యిట్లు మువర్ణకముగ [illegible] శాసనకర్తలు వ్రాయుట యొంతమాత్రము సరికాదనియు [illegible] ప్రమాదములు గానియుఁ జెప్పుటకు సందేహము లేదు. ఇంకొక విశేషము — ఈ బెజవాడశాసనమునందును [illegible] శాసనములందును [illegible] గ్రామ శాసనములందును 'ంబు, బు' ప్రత్యయములు మాత్రమే ప్రయోగింపబడియున్నవి గాని ముప్రత్యయ మొక్కచోటనైనను బ్రయోగింపఁబడియుండ లేదు. కాఁగా నట్లు ముప్రత్యయముగా సవరించుట శాసనకర్త యభిప్రాయమునకును, నాకాలపు ప్రథమావిభక్తిచరిత్రమునకును విరుద్ధమని యెన్నఁదగును.

(3౯౦)—సంయోగములోని హల్లును ద్విగుణీకృతముగా వ్రాసినపుడు యద్దానికిఁ బూర్వముననుండు వర్ణమును గురువుగా నొత్తి పలుకుటయు నట్లు ద్విత్వము వ్రాయనపుడు సంయోగపూర్వమును సడలించి తేల్చి లఘువుగానే పలుకుటయు (దీనికి శిథిలద్విత్వ మని పేరు) ప్రాచీనకర్ణాట సంప్రదాయమైయున్నది. అట్టి సంప్రదాయము ప్రాచీనాంధ్ర శాసనములలో లేదుగాని రేఫపూర్వక సంయోగములోని హల్లును ద్విత్వముగా వ్రాయు సంప్రదాయమమాత్ర మగపడుచున్నది. (చూడుఁ యుద్ధమల్లుని బెజవాడశాసనము

కీర్తిఁ, అర్తిఁన్, శార్తిఁ-కేయునరు, ధమ్మువ్రుఁ, తిచ్చెఁ) ఇట్టి వాసనచేతనే కావలయుఁ బ్రాచీనాంధ్రశాసన లేఖనపద్ధతిలో నన్నయభట్టారకాదులు చెప్పిన యర్ధచంద్రాకార ఖండానుస్వారము వ్రాయకుండుటయు, నూఁది పలుకవలసిన బిందుపూర్వ బరమందలి హల్లునకు ద్విత్వము నిచ్చుటయు ననెడి యలవాటు కాలక్రమమున నాంధ్రలిపిలో వెలయసాగెనని తోఁచుచున్నది.

(౩౫౧)—'సలియాం బయ్యారల' అనుచో శాసనపరిష్కర్తలు 'సలియాంబై వారల' అని సవరించుటయు సరికాదు. తెనుఁగుభాషలో 'ఐ' అనునది 'అయి' అనుదాని [illegible] భిన్నరూపముగా ను[illegible]యే సార్వత్రికమై యున్నను "ఐ = అయ్" అను తెనుఁగుభాషాసంప్రదాయము మాత్రము సరుదుగ నుండెడిదని గ్రహింపక తీరదు.

"[illegible] త్రి[illegible]."([illegible] లుకారాంతము [illegible] సూ.) 'ఉకార పూర్వకమగు హల్లు యకారము [illegible]' అని పై సూత్రము నర్థము. ఇట్టిపద్ధతి తెలుఁగునను [illegible] ను [illegible] యంగీకరింపనిచో "[illegible]యియు = ఐయు = ఏయు = [illegible]" ను వానిలోని "[illegible]" అను ప్రసిద్ధరూపము [illegible]. ఇట్టి ప్రయోగము బెజవాడశాసనములోనే స్థలాంతరమున "ప్రత్యక్షం[illegible]" అని [illegible]చున్నది. కావునచట సైతము శాసనపరిష్కర్తలు వ్రాసిన "ప్రత్యక్షమై యున్న" అని సవరింపరాదనియు "ప్రత్యక్ష[illegible]" [illegible]నియు గ్రహింపవగును.

(౩౫౨)—[illegible] ప్రతి[illegible] మను[illegible]:—వెనుక నుదాహరించినరీతిని ఖండానుస్వారము [illegible] బూర్ణానుస్వారమును వ్రాయుటయు నక్కారణమున ఖం[illegible] [illegible] [illegible] [illegible] పలుకవలసిన బిందువులకు బరమందున్న హల్లును [illegible]గా వ్రాయుటయు ననెడి సంప్రదాయము ప్రాచీనశాసనము[illegible] [illegible] యొక [illegible] వెనుక వ్రాసినచొప్పున శాసనపద్యమంజరిలోని క్రీస్తుశకము ౧౧౦౦ సంవత్సరము మొదలుకొనిన యమరావతీశాసనము మొదలుగాఁగల శాసనములందు సైతము మట్టినియమము సరిగాఁ బాటింపఁబడి యుండలేదు. [illegible] [illegible] [illegible]త్వమున బిందువుచోట [illegible]లను వ్రాయునపుడు [illegible] [illegible] ద్విత్వము వ్రాయు సంప్రదాయ మెచ్చటను లేదు. [illegible]ట్టి చోటుల [illegible] ఖ[illegible] [illegible] వ్యా[illegible] లిఖిని [illegible]చుటకే గావల యును గాలక్రమమున శాసనములలో 'టత' వర్గ [illegible]త్వమున [illegible] [illegible]లను వ్రాయునలవాటు [illegible] పక్షి[illegible]చుచు నట్టిచోటులందు సైతము [illegible]నున్న [illegible] నిల్చి పరస్థహల్లులకు ద్విత్వము నిచ్చెడి సంప్రదాయము వెలయసాగెను. ఖండ పూర్ణభేదమును దెల్పుచుండెడి పయిపద్ధతులు సైతము శాసనములందెచ్చ

టను నవ్యభిచరితముగాఁ బాటింపఁబడి యుండలేదు. ఈ విషయమును విశద పఱుచుటకయి శాసనపద్యమంజరినుండి కొన్ని స్థలములను దిఙ్మాత్రముగ నుదాహరించుచున్నాను.

ఉ. అంబరమూర్తికిన్ [illegible] నగ్రభూ
మ్యంబు దివాకరాత్మకులయం [illegible] భక్తిఁ [illegible]
పంబమరేశ్వరార్ధముగ బాలక [illegible] లవిశాలకీర్తి గౌ
మాంబిక [illegible] భక్తిమతియై యొఱనాంబరనూజ శ్రీ [illegible].

(శాసన పద్యమంజరి. ౫ శాసనము శ. సం. ౧౦౩౦. క్రీ. శ. ౧౧౦౮ అమరావతీ గ్రామశాసనము. ౫ పద్యము.)

ఉ. రాజవిభూషణుండు [illegible]
భ్రాజితు [illegible]
న్నోజనుతుండు [illegible]
తోఁజతు విశ్వకర్మ [illegible].

(శాసన పద్యమంజరి. ౭ శాసనము. శ. సం. ౧౦[illegible]. క్రీ. శ. ౧౧౧౮-౬. పద్యము.)

చ. ప్రస్తుతి (మ) [illegible] (గ్రా) [illegible].

(౭ శాసనము, చేబ్రోలు. శ. స. ౧౦[illegible] క్రీ. శ. ౧౧౧౮. ౨ పద్య.)

శా. శ్రీ నాకపతి నాభి [illegible] శ్రీ [illegible]
[illegible] భాను [illegible]
[illegible]
భూనాథా [illegible] య్యె [illegible].

(౧౦ శాసనము, చేబ్రోలు గ్రామము, శ. స. ౧౦౬౭, క్రీ. శ. ౧౧౪౫, ౧ పద్య.)

స్రగ్ధ. శ్రీరమ్య [illegible] నాథుని గ్రా
[illegible] గ్రవిజ [illegible] బుద్ధ్యా
[illegible] శాసనంబొప్పంగ గన్నొ
దాడు [illegible] మార్గ [illegible] త్రయము [illegible] నాతాని [illegible]
లీలను.

(౧౧ శాస) చేబ్రోలు గ్రామము, శ. స. ౧౦౬౭, క్రీ. శ. ౧౧౪౫. ౨ పద్య.)

ప్రాచీన [illegible] శాసనపద్యములు [illegible] దోషభూయిష్ఠముగను దప్పులతప్పగను [illegible] ప్రాచీనాంధ్రలాక్షణికులు తమకు

లభించిన తాళపత్త్రమాతృకలనుబట్టియు శాసనాదులనుబట్టియు ఖండానుస్వార నిర్ణయముచేయుపనికి దొరకొనరైరని గ్రహింపనగును. మఱియు ఖండపూర్ణ వివేచన సాధకమగు నీ ద్విత్వలేఖనపద్ధతి యర్వాచీన మగుటచేతను నీకాలమున కర్ధానుస్వార ముచ్చారణభ్రష్టతి నందియుండునని తోఁచుచుండుట చేతను నిట్టి శాసనాదుల లేఖనపద్ధతి నియమశూన్య మగుటచేతను నియ్యావి ఖండపూర్ణ నిర్ణయమునకుఁ బ్రమాణములు కానేరవని వారు నిశ్చయించుకొని యిట్టిపని నుపేక్షించి యుందురనుటకు సందియము లేదు.

(3x3)—తుదికి శబ్దారత్నాకర కోశకర్త కొంత పరిశ్రమముచేసి యేదో యొకతీరుగ ఖండానుస్వారనిర్ణయము చేసికొని తన శబ్దరత్నాకర కోశమున నాయా శబ్దములను నర్థానుస్వారకములతో నుదాహరించి యున్నాఁడు. అట్టిసిద్ధఖండయు శబ్దములనెల్ల నేఱుగ నేర్చికూర్చి బాలచంద్రోదయమను పేర నొక చిన్నపుస్తకమును శబ్దరత్నాకర ముద్రణమునకు ముందే ప్రచురించెను.

బాలచంద్రోదయమునందలి కొన్నిస్థలములను నవరించియుఁ బ్రామాణిక ప్రయోగములను, మఱియు శబ్దరత్నాకరమున నట్టి విషయమును గొంత విపులపఱచెను. కాని యున్నంతవఱకును సాకల్యముగ నేతద్విషయమునఁ బ్రయోగములను ... పు నియమమును జేసికొనియుండలేదు. హ్రస్వము మీఁది పూర్ణములకుఁ బ్రయోగములను జూపినచో నచటిఖండములు సప్రమాణములు కానోపును; కాని యా విషయమునందును గొన్ని స్థలములందు మాత్రమె ప్రమాణములు చూపఁబడెను. ఒసఁగు, (వి. 3—౨౯.), నెలఁత, పడఁతి, పొలఁతిమొదలగు ననేక శబ్దముల పూర్ణబిందు ప్రయోగములు చూపఁబడియుండ లేదు. ఇట్లే దీర్ఘముమీఁది ఖండములలోఁ గొన్నిటికి మాత్రము ప్రాచీనార్వాచీనకవుల ప్రాస్థలములు ప్రమాణముగాఁ జూపఁబడినవి. పరిశీలింపఁగానట్లు చూపఁబడిన కతిచిత్స్థలములు నైతము ప్రామాణికములు కానేరవు. నన్నయేతరాంధ్రకవులెల్ల ఖండాఖండ ప్రాసము నంగీకరించినవారె యనియీయవలకు విపులముగాఁ జర్చించి చూపియె యున్నాను. అట్టిస్థితిలో నట్టి ప్రాసప్రయోగములా యా చోటులందలి ఖండానుస్వారస్థితిని నిర్ణయింపఁజాలవుగదా.

"నాఁడు. దే. వి. । ఆకాలము. ఉ. వేఁడిన ... । చూఁడిన ... । నాఁడు ... । నేఁడు ... (రా. ఆ. కాం.) ... ... ప్రామాణికకవిప్రయోగములందిది నిర్బిందువుగాను గానంబడియెడి కి. మీటుగిల ... నొక । నాటికి ... నో । నాటి ... । వేఁట ... " (భార-ఉద్యో - ౪ ఆ.) ఉ. నాటికి ... ।గాటపు ... ఘూఁ । దోఁటకు ... సిభు ... ... (కి. కా. ౪ ఆ.) మఱియు చూ. రెన్నాళ్లు, మూన్నాళ్లు మొ." (శబ్దరత్నా. నాఁడుశబ్దము.)

ఇట్టి విమర్శనము ప్రామాణికము కానేరదుగదా. నాఁడుశబ్దము నిర్బిందుకమని నిర్ణయించుటలోఁ జూపిన పద్యములలో "మీఁటుగల .. ..." అను భారతోద్యోగపర్వ పద్యమె యప్పకవీయమందును సర్వలక్షణసారసంగ్రహము నందును ఖండాఖండ ప్రాస లక్ష్యముగాఁ జూపఁబడినది. (చూ. ౩౭౯ వి.) మఱియు 'వేఁటాడెద' అను సఖండ శబ్ద మొకపాదమున నున్నపుడల్లె "నాఁటికి" అను చోట సయితము ఖండముకలదనుటలో విప్రతిపత్తి యుండదు గదా. తిక్కయజ్వయు ధారాళముగా ఖండాఖండప్రాసము నంగీకరించి ప్రయోగించినవాఁడెగదా (వి. ౩౭౯). అట్టి స్థితిలోఁ బయి ప్రయోగము 'నాఁడు' శబ్దము నిర్బిందుకమని యెట్లు నిర్ణయింపఁ జాలును ?

దీర్ఘముమీఁది పూర్ణమును బాక్షికముగా నంగీకరించిన ప్రయోగములుగల నన్నెచోడుని కుమారసంభవము మున్నగు కొన్ని గ్రంథములు శబ్దరత్నాకర రచనాకాలమునకు లభింపమిం జేసి 'మూఁడు' మున్నగుకొన్ని శబ్దములు నిర్బిందుకములనియు శబ్దరత్నాకరకర్త చర్చించి వ్రాసియున్నాఁడు.

"మూఁడు. దే. స. రెండు నొకటి. (ఇది సార్ధబిందుకమనుటకుఁ గవిత్రయమువారి ప్రయోగములయందుఁ దగిన యుదాహరణములు దొరకమిగాక యిది బహువచనమున మూళ్లని వాడఁబడుచున్నది)" (శబ్దరత్నా. మూఁడు శబ్దము.)

వెనుక నుదాహరించిన (332. వి.) ప్రయోగముల నొప్పున 'మూండు శబ్దము సబిందుకమనక తీరదుగదా. తమిళములో నిది 'మూన్ఱు' అను రూప' ముతో నెలయుచున్నది.

(౩౫౮)—ఇంక వైకృత శబ్దములకుఁ బ్రకృతులగు సంస్కృత శబ్దములందును దేశ్యశబ్దములను సంబంధించియున్న తమిళ కన్నడ శబ్దములందును గల యనునాసికములను బట్టి కొన్ని యెడల ఖండానుస్వార నిర్ణయము చేయ వచ్చు నను విషయము సయితము సాకల్యముగాఁ బ్రామాణికము కానేరదు.

సం.	వై.	సం.	వై.
కేతకి	= గేదంగి	ఆమంత్రణము	= ఆమెత
వ్యాఘ్రము	= వేంగి	స్కందనము	= కదము
వైశాఖము	= వేసంగి	మూక	= మూఁగ
చంపకము	= సంపంగి	స్త్రీ	= ఇంతి
ఇక్షువు	= ఇంచు		

ఇట్లనేకస్థలములం దట్టి నియమము భగ్నమగుచునే యున్నది.

(౩౫౫) ఇట్లె ద్రావిడభాషా కుటుంబములోఁ జేరిన తమిళ కర్ణాటాంధ్రాదులలో నొకదానియందు నిండుసున్నతో నున్న పదము మఱొకభాషలో నిర్బిందుకముగా నుండుట యీ క్రింద నుదాహరించిన రీతి ననేక స్థలములం దగపడుచుండుటం జేసి యట్టి నియమము సైతము సార్వత్రికముగఁ బ్రమాణీకరించుటకు వలనుపడదు.

సబిందుక శబ్దము నిర్బిందుకముగాఁ బరిణమించునపుడు వాని మధ్యమావస్థ యర్ధానునాసిక్య శ్రుతికలదై యొకటియుండి తీరుననుట కేవలము స్వాభావికమును ననుభవసిద్ధమును ననుటకు సందేహము లేదు. అట్టి మధ్యమావస్థను గ్రహింపని తమిళ కర్ణాట పండితుల నిర్బిందుక ప్రయోగములలో స్థలాంతరములందును బిందువుండెడిదేమో యను నూహ సావకాశ మనఁదగును గదా. కర్ణాట పండితులలో నొకఁడగు కేశిరాజు కర్ణాట శబ్దములలో బిందువుండిన నుండుట లేకుండిన లేకుండుట యనెడి యవస్థాద్వయము నె యంగీకరించి యున్న విషయ మీవల నుదాహరించియె యున్నాను. (౩౭౭. వి.)

౩౫౫ ద్రావిడభాషలలోని సబిందు నిర్బిందుకతా వ్యత్యాసము.

తెలుగు.	తమిళము.	కన్నడము.	సంస్కృతం	వివరణము.
అనుఁగు	అణుగు	అణుగు		తె. క - ప్రియమైనది. త - దేవతాస్త్రీ.
అలఁగు	అలఙ్గు	అలుగు		తె శోకించు. వెనుదీయు త. క. చలించు
ఉలుఁగు	ఉలకు	ఉలకు		క త్తి. బాణాగ్రము -
ఎఱఁగు	ఇఱఙ్గు	ఎఱగు		నమస్కరించు
ఏఁబది	ఐమ్బదు	ఐవత్తు		
ఒడఁగూడు	ఉడఁకూడు	ఒడెకూడు.		
ఒడఁబడు	ఉడఁపడు			
కరఁగు	కరై	కరగు		
కీఁచు	కీచ్చు	కీచు		
కుండ	కుడ		కుండః	
కుఱఁగలి	కుఱుకల్			
కొఱఁతె		కొఱతె		
కోఁట	కోట్టై	కోంటె		
గూఁడు	కూడు	గూడు		కులాయము
గొజ్జఁగ		గొజ్జిగె		
చూఁడు	చుడు	సూడు		కాల్చు
చేఁదు	చేద్దు	సేదు		నీరుతోడు
తేఁకు	తేక్కు	తేంగు		
టేఁకు				
తాఁకు	తాక్కు	తాగు		స్పృశించు
తూఁగు	తూఙ్గు	తూగు		
తొడఁగు	తొడఙ్గు	తొడగు		ఆరంభించు
తొలఁకు	తులఙ్గు	తొళగు		ప్రకాశించు
తోఁక	తోకై	తోగె		తె. క. పుచ్ఛము. త. నెమి [లిపురి
తోఁట	తోట్టమ్	తోంట		

ద్రావిడభాషలలోని సబిందు నిర్బిందుకతా వ్యత్యాసము.

తెలుఁగు	తమిళము	కన్నడము	సంస్కృతము	వివరణము
తోఁడు	తోణ్డు	తోడు		వెల్లగించు
తోఁపు	తోప్పు	తోపు		తోఁట
త్రేఁచు	తేక్కు	తేగు		ఉద్గారించు [ట్టు
దోఁటి	తోట్టి	దోంటి		అందనిపండుకోయు పనిము
నలఁగు		నలుగు		(కృశించు. కన్న.)
నాఁగలి	ఞాఞ్జిల్	నేగిల్	లాంగలమ్	
నీఁగు	నీక్కు, నీఙ్గు	నీగు		తె. నివర్తిల్లు - (త. ౧. విడుచు. ౨ పోవు, క. పోవు)
నూఁకు	నూక్కు	నూంకు		
పలుఁగు	పళింగు	పళికు	స్ఫటికః	స్ఫటికము
పాఁచి	పాచి			శైవలము
పాఁడి	పాడి	పాడి		తె. పాలు. త-క-వ్యాజము
పెనఁగు	పిణఙ్గు	పెణగు		
బలఁగము		బళగం		
బీఁట	విడర్	బీడె		
పునుఁగు	పునుగు	పుణుగు		గంధద్రవ్యము
బోఁదె	పోత్తికై	బోదిగె		
మండెఁగ		మండిగె		
మడఁత	మడిప్పు	మడితె		
మఱుఁగు	మఱుక్కు	మఱుగు		
మూఁగు	మాఙ్గు	మాగు		
మాఁడు	మాణ్డు (చచ్చు)	బాడు		
మీఁదు	మీదు			
మునుఁగు	ముఙుగు	ముఙుంగు		
ముసుఁగు	ముసుకు	ముసుంకు		
మూఁగ	మూఙ్గై	మూగ	మూకః	
మెఱుఁగు		మిఱుగు		

ద్రావిడభాషలలోని సబిందు నిర్బిందుకతా వ్యత్యాసము.

తెలుఁగు	తమిళము	కన్నడము	సంస్కృతము	వివరణము
మోఁకాలు	ముళంగాల్	మోకాళ్		
మోఁదు	మోదు	మోదు		
లాఁగు		లాగు	లంఘనమ్	[మగు
పీఁగు	పీఙ్గు	బీగు		తె. గర్వించు-త. క - అధిక
వెఱఁగు		వెఱగు		
వెలుఁగు	విళఙ్గు	బెళగు		
వేఁగి	వేఙ్గై	బగ్గ	వ్యాఘ్రః	
వేఁట	వేట్టై	బేంట		
వేసఁగి / వేసవి		బేసగె	వైశాఖః	
సంపఁగె		సంపగె	చంపకః	
సరిఁబడు	సరిప్పడు	సరిపడు		
సాఁకు	తాఙ్గు	సాకు		[ష్కరించు
సుఱుఁగు	సుఱుఙ్గు	సొరగు		తె - లీనమగు - త-క- శు

పయిరీతిని వ్యత్యాసము విపులముగా నుండుటచేతఁ దమిళ కర్ణాటములలోని యనునాసికములను సిందుసున్నలనుబట్టి తెల్గునందలి ఖండమును నిర్ణయించుట సార్వత్రికముగాఁ బ్రామాణికము కానేరదు. తెల్గున హ్రస్వముమీఁద ధారాళముగా ననుస్వారము వినఁబడుచున్న పదములు కొన్ని తమిళ, కర్ణాటములలో నిర్బిందువులయి యగపడుచుండుటం జేసియుఁ దెల్గులోని బిందుస్థితికిఁ దమిళకర్ణాటములలో నొకభాషయందు సంవాద మగపడుచుండఁగా వేఱొకట నిర్బిందుస్థితి వెలయుచుండుటం జేసియు సబిందుకతా నిర్ణయము విషయమునఁ దమిళ కర్ణాటములు ప్రామాణికములని చెప్పుట యెంతమాత్రమును బొసఁగదుగదా. స్పష్ట ప్రతిపత్తికై పై పట్టికనుండియే యట్టివానిని గొన్నిటి నిటఁ జూపుచున్నాను.

ద్రావిడభాషలలోని సబిందు నిర్బిందుకతా వ్యత్యాసము.

తెలుఁగు	తమిళము	కన్నడము	సంస్కృతము	వివరణము
ఎఱంగు	ఇఱఙ్గు	ఎఱగు		నమస్కరించు
తాఁకు	తాక్కు	తాగు		స్పృశించు. తమిళములోని ద్విత్వము బిందుస్థానీయ మనఁదగును.
తూఁగు	తూఙ్గు	తూగు		
తొడంగు	తొడఙ్గు	తొడగు		ఆరంభించు
తొలంకు	తులఙ్గు	తొళగు		ప్రకాశించు
తోఁడు	తోణ్డు	తోడు		వెల్లగించు
తోఁపు	తోప్పు	తోపు }		తమిళ ద్విత్వము బిందుస్థానీయ మనఁదగును.
తేఁచు	తేక్కు	తేగు }		
నాఁగలి	ఞాఞ్జిల్	నేగిల్	లాంగలమ్	
నీఁగు	నీక్కు	నీగు		తె. నివర్తిల్లు త. విడుచు - పోవు. క. పోవు. తమిళ ద్విత్వము బిందుస్థానీయ మనఁదగును.
పెనంగు	పిణఙ్గు	పెణగు		
మఱుంగు	మఱుక్కు	మఱుగు		తమిళ ద్విత్వము బిందుస్థానీయ మనఁదగును.
మాఁగు	మాఙ్గు	మాగు		
మాఁడు	మాణ్డు	బాడు		
మునుంగు	ముఱుగు	ముఱుంగు		
మునుంగు	మునుకు	మునుంకు		
మూఁగ	మూఙ్గై	మూగ		
వీఁగు	వీఙ్గు	బీగు		తె. గర్వించు. త-క. అధికమగు.
వెలుంగు	విళఙ్గు	బెళగు		
సాఁకు	తాఙ్గు	సాకు		
సురుంగు	సురుఙ్గు	సొరగు		తె. లీనమగు త - క. శుష్కించు.

(౩౫౬)—పయిరీతిని వెనుక నుదాహరించిన (౩౩౯. వి) ఖండానుస్వారస్థితిని దెల్పు పద్ధతులం దవ్యభిచరితమగు పద్ధతి యొక్కటేనియు లేదనుటకు సందియములేదు. అట్లయ్యును నట్టిపద్ధతుల ననుసరించి ఖండానుస్వారస్థితిని స్థూలదృష్టిని దెలియఁజేయుట యుక్తమే యనవచ్చును. నన్నయేతర ప్రాచీన మహాకవులు సైతము క్వాచిత్కముగా ఖండాఖండప్రాసము నంగీకరించినను వారి ప్రయోగప్రణాళిని బట్టి చూచునపుడు వారు ప్రచురముగా ఖండబిందుప్రాసనియమమును బాటించు కోర్కిగలవారని తోఁచకపోదు. కాఁగా నట్టి ప్రాచీనమహాకవుల ప్రాసప్రయోగముల నుదాహరించుచు దీర్ఘపూర్వకసిద్ధఖండములను జూపుటయు నాంధ్రమహాకవి పద్యములలోని నిండుసున్నల తోడి ప్రయోగముల నుదాహరించుచు హ్రస్వముమీఁది ఖండములను జూపుటయు నావశ్యకమే యైయున్నది. అట్టి పని కోశకారులదె యైనను శబ్దరత్నాకరకోశము సైత మట్టిపనిని సాకల్యముగఁ జేసియుండలేదు. అట్లయినను గ్రంథవిస్తరభీతిచే నట్టిపనిని భావికోశకారులకు విడిచి యిచట ఖండానుస్వారయుతాంధ్రశబ్దములను సంబంధించిన తమిళకర్ణాటశబ్దములను మాత్రమొక పట్టికగాఁ జూపుచున్నాను.

తెలుఁగు	అర్థము	తమిళము	కన్నడము
అడఁగు } అణఁగు }	నమ్రమగు	అడఙ్గు, అఙ్గై = ఉపశమిల్లు	అడంగు = విలీనమగు
అనుఁగు	ప్రియమైనది-మనోజ్ఞమైనది	అణుగు = దేవతాస్త్రీ	అణుగు. అణుగుదమ్మ = ప్రియానుజ
అరఁగు } అర }	వేదిక సగము	అరఙ్గు = చిన్నగది	 అరె = సగము
అలఁగు	శోకించు - వెనుదీయు	అలఙ్గు = చలించు అలై = చలించు; తరంగము	అలుగు = చలించు అలె = చలించు. తరంగము అలెత = చలనము
అలుఁగు	కత్తి	అలకు = అలగు = బాణాగ్రము	అలగు = బాణాగ్రము
ఆఁదోఁక	గోపుచ్ఛాకారము	ఆన్ = ఆవు	
ఇఁడి	అభావార్థకప్రత్యయము.	ఇలి = అభావార్థకము	ఇలి = అభావార్థకము
	ముక్కిఁడి = ముక్కులేనివాఁడు	నాణిలి = లజ్జలేనివాఁడు	మూగిలి = ముక్కులేనివాఁడు
ఈఁగ	మక్షిక	ఈ = మక్షిక	
ఈఁటె	కుంతము	ఈట్టి = కుంతము	ఈటి=కుంతము, ఈంటు=త్రాగు (రక్తము [త్రాగునది)
ఈఁత	ఈఁదుట - తిర్యక్కు ప్రసవించుట	నీన్దు = ఈఁదుట, నీన్దల్ = ఈఁత, ఈన్ = తిర్యక్కు ప్రసవించు	 ఈసు = ఈఁదు ఈన్ = తిర్యక్కు ప్రసవించు

తెలుఁగు	అర్థము	తమిళము	కన్నడము
ఈఁదాడు	హింతాలవృక్షము	ఈన్దు = హింతాలము	
ఈఁదు	తరించు - ఈఁత చెట్టు	ఈన్దు = ఈఁత చెట్టు	ఈసు = జలోత్తరణముచేయు
		నీన్దు = ఈఁదు	
ఊఁత	అవలంబము	ఊన్రు = అవలంబము	ఊఱు = అవలంబము
ఊఁదు	ఊఁదు - ఆఘ్రానించు	ఊత్తు = నోటితో నూఁదు	ఊదు = ఆఘ్రానించు
ఎఁడు	పరిమాణార్థక ప్రత్యయము	ఎడై = తూనికలోని మానవిశేషము	
ఎన్నఁడు	ఏనాఁడును	ఎణ్ణాన్రు = ఎప్పుడు	ఎన్నాల్
ఎఱఁగు }	దిగు - మ్రొక్కు	ఇఱఙ్గు = దిగు	ఎఱగు = పడు - మ్రొక్కు
ఎరఁగు }		ఇఱైఞ్జు = మ్రొక్కు	
ఎఱుఁగు	తెలిసికొను	అఱి = తెలియు	అఱి = తెలియు
ఎసఁగు	అతిశయించు	ఇయఙ్గు = చలించు	ఎసగు = గాలివీచు
		ఇశై = సమ్మతించు ఒప్పిదమగు	
ఏఁకట	మిక్కిలి కాంక్ష.	ఏఙ్గుదల్ = ఉత్కంఠ	
	ఉత్కంఠ	ఏఙ్గు = ఉత్కంఠించు	
ఏఁడు	సంవత్సరము - ఎవఁడు	యాణ్డు = సంవత్సరము - ఎక్కడ	
(ఏడు)	ఆఱునొకటి	ఏఱు = ఆఱునొకటి	ఏఱు = ఆఱునొకటి
ఏఁబది	ఐదు పదులు	ఐమ్బదు = ఏఁబది	ఐవత్తు = ఏఁబది

ఏనుఁగు	గజము	యాన్నై = ఏనుఁగు	ఆనె = ఏనుఁగు
ఒడఁగూడు	సిద్ధించు	ఉడన్ కూడు = సిద్ధించు, చేరు	ఒడగూడు=(ఒడనె + కూడు) కలిసియుండు
ఒడఁబడు	సమ్మతించు	ఉడన్‌పడు = సమ్మతించు	ఒడంబడు = సమ్మతించు
ఒదుఁగు	తొలఁగు	ఒదుఙ్గు=తొలఁగు, ఇచ్చు సహాయము [చేయు	
కడఁగు	పూను		కడంగు = ఉత్సాహము
కడఁజు	గోకర్ణ మృగము	కడమై = హరిణవిశేషము	కడమె = హరిణవిశేషము
కడిఁది	అధికము - కఠినము - ఆపద	కడిదు = కఠినము	కడిదు = కఠినము
కడుందురు	కందురీఁగ	కడున్దెఱు = కందురీఁగ	కడుందుఱు = కందురీఁగ
కణఁజము	గరిసె	కళఞ్జియమ్ = గరిసె	కణజము = గరిసె (హాసగన్నడము)
కముఁజు			
కవుఁజు	కపింజలము		కవింజు = కాఁజుపిట్ట
కాఁజు			
కరఁగు	ద్రవించు	కరై = కరఁగు, కరఁచు. కరఞ్జి = కరఁగి. కరైన్దదు = కరఁగినది, కరైత్తాన్ = కరఁగినాఁడు.	కరగు = ద్రవించు
కలఁగు	కలఁతపడు	కలక్కు = కలఁతపడఁజేయు, కలఙ్గు = కలఁతపొందు	కలంకు = కలఁతపెట్టు, కలఁతపడు
కలఁకు	రణరంగము		
	కళ్లము	కళఙ్గళ్ = యుద్ధరంగములు, కళ్లములు	కళంగళ్ = యుద్ధరంగములు, కళ్లములు.
కలుఁజు	వాలుగొమ్మ - తాతికట్టడము	కలుంగు = వాలుగొమ్ము	

తెలుఁగు	అర్థము	తమిళము	కన్నడము
కాఁక	కోపము, తాపము	కాఙ్ఞ = తాపము	కాయ్ = కోపించు, తపించు, ఫలించు.
కాఁగు	తపించు, పెద్దకుండ	కాయ్ = ఫలించు, కోపించు, తపించు, కాయ్చ్చు = కాఁగఁజేయు (కా = రక్షించు)	కాయిసు = కోపింపఁజేయు (కా - రక్షించు)
కాఁచి	ఒక చెట్టు	కాఞ్జి = ఒక గొప్పచెట్టు	
కాఁచు	కాఁగఁజేయు	కాయ్చ్చు = కాఁగఁజేయు	కాయిసు = కాఁగఁజేయు
కీఁచు	ధ్వని విశేషము	కీచ్చు = ఒకధ్వని	కీచు = ఒకధ్వని
కురుఁజు	మంచె		కురుజు = దేవతకుఁ గట్టిన యున్నతాసనము.
కుఱుఁగలి	సమీపము	కుఱుగు = సమీపించు	
కూఁక, కూఁత	అఱపు	(కూ-ధాతువు) కూచ్చల్ = కూఁత కూవు = శబ్దించు	కూగు = శబ్దించు
కెలఁకు	కెల్లగించు - పార్శ్వము	కలక్కు = కెల్లగించు	కెల = పార్శ్వము
కొఱఁత	తక్కువ	కుఱైచ్చల్ = కొఱఁత	కొఱతె = న్యూనత
కొలఁకు	సరస్సు	కుళజ్గళ్ = సరస్సులు	కొళంగళ్ = కొళగళ్ = సరస్సులు
కోఁట	ప్రాకారము	కోట్టై = కోఁట	కోంటె = కోఁట

కోఁడు	బియ్యము చెఱుగు	కొటి = బియ్యము చెఱుగు	
కోఁత	కోయుట	కోయ్‌దల్ = కోఁత	
క్రోఁతి	కోఁతి	కురజ్గు = క్రోఁతి	
గానుఁగ	నూనెయాడు యంత్రము	కాణమ్ = గానుఁగ	
గీఁచు	గీటుగీయు	కీచ్చు = గీయించు. కీఱు = గీఁత	
గీఁత (గీటు)	గీటు	కీట్టు	
గూఁడు	కులాయము	కూడు = పక్షి గూఁడు	గూడు
గేదఁగి	కేతకి	కేదకి = కేదై = కేతకి	
గొజ్జెఁగ	చేమంతి	... ...	గొజ్జిగె = చేమంతి
గోఁగు	కొండగోఁగు	కోజ్గు = ఒక మ్రాను	
గోరఁట	గోరంట, కురంటకము		గోరంటె
చాఁదు	మర్దించు - ద్రవద్రవ్యము	సాన్దు=చందనవృక్షము, కలపము నల్లని [బొట్టు	సాందు = కృష్ణద్రవ ద్రవ్యము
చాఁచు, చాఁపు	చాఁగఁజేయు	చామ్బు = మనుష్యుఁడు ఒరగిపడుట	
		చాయ్‌చ్చు = ఒరగఁజేయు	
చినుఁగు	వస్త్రము చిరుఁగు	కిటి = చినుఁగు-చించు	
		కిటిన్దు = కిటిత్తు = చినిఁగి, చించి	
చివఁగి=చివ్వఁగి	తరక్షుమృగము	సివిజ్గి = చివ్వంగి (నవ్యము)	
చీఁకు	చప్పరించు	చూమ్బు = చప్పరించు (నవ్యము)	
చీఁదు	ముక్కు శోధించు	చీన్దు = చీఁదు	
చూఁడు	కాల్చు	చుడు = కాల్చు, చూడు = వేఁడిమి	సూడు = దహించు

తెలుఁగు	అర్థము	తమిళము	కన్నడము
చెనఁగి = చెన్నఁగి	నారికేళవృక్షము	తెఙ్గు = టెంకాయచెట్టు	
చెఁఱఁగు	వస్త్రాంచలము	... ...	సెఱఁగు = వస్త్రాంచలము
చెలఁది	సాలెపురుగు	చిలన్ది = సాలెపురుగు	
చేఁదు	ఆకర్షించు	సేన్దు = ఆకర్షించు (నవ్య)	సేదు = నూతినీరుచేఁదు
చోఁపు	త్రోలు	ఓప్పు = పక్షులనుదోలు	
జినుఁగు	అల్పము - సన్నని వస్త్రము	సినుఙ్గు = గోణుఁగు	జినుంగు = భ్రమరాద్యవ్యక్తశబ్దము
టేఁకు, తేఁకు	వృక్షవిశేషము	తేక్కు = టేఁకుచెట్టు	తేగు = టేఁకుచెట్టు
తడఁబడు	తొట్రుపడు	... ...	తడంబడు = తొట్రుపడు
తరఁగ	అల	తిరఙ్గమ్ = అల (తత్సమము)	
తాఁకు	చెనకు	తాక్కు = యుద్ధములోఁ గొట్టు తాఙ్గు = అడ్డగించు, ఓర్చు	తాగు = తగులు
తాఁడి	తాండ్రచెట్టు	తాన్డి = తాండ్రచెట్టు	
తిణేఁగి	మల్లబంధవిశేషము	... ...	తి.ఋకు = కుదియు
తీఁట	గజ్జి	తినవు = దురద	తీంటె = దురద
తునుఁగు	త్రుంచు	తుణ్ణు = ఖండనము, తుణి = ఖండించు	
తూఁగు	ఆందోళించు	తూఙ్గు = తూఁగు	తూగు = తూఁగు
తూఁట	తుంట	తుణ్డు = ఖండము	తుండము = ఖండము (హళగ)

తూఁటరి [గు	దుర్జనుఁడు	... ...	తుంట = దుష్టుఁడు
తెనుఁగు-తెలుఁ	తెల్గు	తెలుఙ్గమ్ = తెల్గుదేశము	తెనుంగ=ఆంధ్రుఁడు, తెనుగితి=ఆంధ్రి
తెఱఁగు	విధము	తిఱమ్ = తిఱన్ = విధము	తెఱం = ప్రకారము
తేఁజెట్టు	నారికేళవృక్షము	తెన్నై = నారికేళవృక్షము	తెంగు = కొబ్బెరచెట్టు
		తేఙ్గాయ్ = కొబ్బెరకాయ	తెంగినమరం = కొబ్బెరచెట్టు
తేఁకువ	భయము	తేఙ్గు = దుఃఖించు	
తేఁటి	తుమ్మెద	తేన్ = మధువు, తుమ్మెద	జేన్ = తేనె
తొడఁగు	ఆరంభించు	తొడఙ్గు = ఆరంభించు	
తొరఁగు	స్రవించు	చుర = స్రవించు, తుఱై = రేవు	తొఱె = నది
తొఱఁగు	విడుచు	తుఱ = విడుచు	తొఱె = విడుచు
తొలఁకు	ప్రకాశించు, చలించు	తులక్కు = ప్రకాశింపఁజేయు, తుల ఙ్గు=ప్రకాశించు, తుళఙ్గు = చలించు	తొళగు = ప్రకాశించు తొళల్ = చలించు
తొలఁగు	అపసరిల్లు	తొలై = చెడు, నశించు, దూరముగాఁ [బోవు	తొలగు = అపసరిల్లు
తోఁక	పుచ్ఛము	తోకై = నెమిలిపురి	సోగె = పుచ్ఛము
తోఁచు	స్ఫురించు, ఉదయించు	తోన్ఱు = తోఁచు, తోన్ఱ్రు=తోఁపజేయు	
తోఁట	ఉపవనము	తోట్టమ్ = ఉపవనము	తోంట = తోఁట
తోఁడు	పెల్లగించు	తోణ్డు = త్రవ్వు	తోడు = త్రవ్వు
త్రేఁచు	ఉద్గారించు	తేక్కు = ఉద్గారించు	తేగు = ఉద్గారించు
దాఁటు	లంఘించు	తాణ్డు = దాఁటు	దాంటు = దాఁటు
దూఁట	అరఁటిదూఁట	తణ్డు = అరఁటిదూఁట	దంటు = అరఁటిదూఁట

తెలుఁగు	అర్థము	తమిళము	కన్నడము.
దూఁటు	పొడుచు	తూణ్డు = ప్రేరించు, నీపమెగఁద్రోయు	దూంటు = అతిక్రమించు
దోఁటి	దొని, అందనిపండ్లుకోయు సాధ[నము	తోట్టి = దొని-అంకుశము	దోంటి = దొని
నడుఁకు	కంపించు	నడుంగు = కంపించు [(నవ్య)	నడుంగు=నడుగు = కంపించు
నలఁగు	పీడితమగు, ఉద్వర్తనము	నలి = కృశించు, నలుఙ్గు=ఉద్వర్తనము	నలుగు = కృశించు
నాఁగలి	లాంగలము	ఞాఞ్జిల్ = నాఞ్జిల్ = నాఁగలి	నేగిల్ = నాఁగలి
నాఁడు	దినము కాలము	ఞాన్టు = దినము	నాళ్ = దినము
నీఁగు	నివర్తించు	నీఙ్గు = పోవు, నీక్కు = విడుచు	నీగు = విడుచు
నురుఁగు	ఫేనము	నురై = ఫేనము	నొరె = ఫేనము
నూఁక	ఒక చెట్టు	నూక్కు = ఒక చెట్టు	
(నూక)	తండులకణము	నుఱుఙ్గు = తండులకణము	
నూఁకు	త్రోచు, త్రోలు	నూక్కు = మీఁదికెత్తు,త్రోయు	నూంకు = త్రోయు
నెఱుఁకు	జీవస్థానము	నిఱం=నెఱుఁకు	నెఱ = నెఱుఁకు
నేఁడు	ఈదినము	ఇన్టు = నేఁడు	
నేఁత	నేయుట	నెయ్ = నేయు, నెయ్దల్ = నేఁత	
నోఁచు	వ్రతమాచరించు	నూల్ = నోఁచు	నోన్ = నోఁచు
నోఁత	నోముట	నోన్దల్ = నోట్రల్ = నోఁత	
నోము	వ్రతము	నోన్బు = నోము	నోంపి = నోము

పఱఁగు	ప్రసిద్ధమగు	పిఱజ్ఞు = ప్రసిద్ధమగు	
పలుఁగు	స్ఫటికము	పళిజ్ఞు = స్ఫటికము	పళికు = స్ఫటికము
పాఁగెము	సంబంధము	పాజ్గన్=మిత్రుఁడు, పాజ్గు = పార్శ్వము	పాంగు = రీతి
పాఁచి	శైవాలము	పాచి=శైవాలము	పావసె = శైవాలము
పాఁడి	పాలు	పాడి = గొల్లపల్లె	పాడె = గొల్లపల్లె
(పాడి)	ధర్మము	... ...	పాతె = ధర్మము
పిల్లఁగ్రోవి	మురళి	పుల్లాజ్గుఴల్ = వెదురుగ్రోవి	
పీఁకు	పెఱుకు	పిడుజ్గు = పెఱుకు	
పీఁట	పీఠము	పీఠమ్ = పీఠము (తత్సమము)	పీటం = పీఠము (తత్సమము)
పీనుఁగు	శవము	పిణమ్ = శవము	పెణమ్ = శవము
పునుఁగు	గంధద్రవ్యము	పుఴుగు = గంధద్రవ్యము, పునుగు = గంధద్రవ్యము (నవ్య)	పుణుగు = గంధ ద్రవ్యము
పులుఁగు	పక్షి	పుళ్ = పక్షి	
పూఁచుపూంచు	పూనఁజేయు	పూట్టు = పూన్చు	
పూను	పూనుట	పూణ్ = పూను	పూన్ = పూను - ప్రతిజ్ఞచేయు
పెనఁగు	పెనఁగులాడు	పిణజ్గు = వివదించు	పెణగు=పోరు-జోడించు-మల్లయుద్ధము
పోరఁటు	పోరలించు	పురట్టు = పోరలించు	పొరంటు = ఉద్గమించు
పోఁక	పూగము	పాక్కు = పాకు = పూగము [ఒప్పయి	
పోఁడి (పోలు)	ఒప్పిదము	పోల్=ఒప్పు, సాదృశ్యమొందు, పోన్దు =	పోల్ = సాదృశ్యమొందు
ఒలఁగము	పరివారము	... ...	బళగ = సమూహము

తెలుఁగు	అర్థము	తమిళము	కన్నడము.
బీఁట	పగులు	విడర్ = బీఁట	బీడె = పగులు
బాఁపన	బ్రాహ్మణుఁడు	పార్ప్పాన్ - పార్ప్పనన్ = బ్రాహ్మణుఁడు	పార్వమ్ = బ్రాహ్మణుఁడు
బూఁజు, బూఁదు	బూఁదు	... ...	బూదుబణ్ణమ్ = మలినవర్ణము
బెడఁగు	ఒప్పిదము	విడిఙ్గు = విలాసము	బెడంగు = విలాసము
మండిగె	భక్ష్య విశేషము	... ...	మండిగె = భక్ష్యము
మడఁగు	వంగు	మడిఙ్గు = వంగు	
మడఁత	వస్త్రపు మడఁత [తుక	మడిప్పు = మడఁత	మడితె = మడఁత
మడఁతి, మడఁ	స్త్రీ	మడవాళ్ = స్త్రీ, మడవియాళ్ = స్త్రీ	
మడుఁగు	ధౌతవస్త్రము	మడి = ధౌతవస్త్రము	మడి = ధౌతవస్త్రము
మఱుఁగు	చాటగు - సంతాపించు	మఱుకు = సంతాపించు	మఱుగు = సంతాపించు
మలఁగు	తిరుగు. మరలు. వంకరయగు	మలఙ్గు = క్లేశపడు	మలంగు = శయించు
మలుఁగు	మత్స్యవిశేషము	మలఙ్గు = ఒకచేఁప	
మసఁగు	విజృంభించు	మయఙ్గు = కవియు	మసగు = విజృంభించు
మ్రాఁకు (మ్రాఁకు)	వృక్షము	మరమ్ (గళ్) = చెట్టు	మరం (గళ్) = చెట్టు
మాఁగు	కమియఁబండు, దేహమునందలి [నల్లని పొడ	మాఙ్గు = దేహమునందలి నల్లనిపొడ	మాగు = కమియఁబాఁకు

మాఁడు	కమరు	మాళ్ = మాణ్ = చనిపోవు మాణ్డు = చనిపోయి	బాడు = పోఁడిమిచెడు
మావఁతి	మావటివాఁడు	మావుత్తన్ = మావటివాఁడు (నన్య) మావ్ = మృగము	మావంతం = మావటివాఁడు
మీఁదు	ఉపరిభాగము	మీదు = ఉపరిభాగము	
ముడుఁచు	ముడుఁగఁజేయు	మడి= ముడుఁగు, మడక్కు = ముడుఁచు	
మునుఁగు	క్రుంకు	ముళుగు = మునుఁగు	ముళుంగు - ముళుగు = క్రుంకు
మునుఁగు	కప్పుడు	ముసుక్కు = కప్పుడు	ముసుంకు = ఆచ్ఛాదించు
మూఁగ	మూకుఁడు (మూకః సం.)	మూక్ణ = మూఁగ (కంబగుకవి వాడెను)	మూగ = మూకుఁడు
మూఁడు	రెండునొకటి, సంభవించు	మూన్ఱు = రెండునొకటి మూళ్ = కలుగు	మూఱు = రెండునొకటి
మూఁత	ఆచ్ఛాదనము	మూడి = ఆచ్ఛాదనము [మూణ్డు = కలిగి	
మూఁపు	అంసము	మొయ్ప్పు = అంసము	ముయ్యు - ముయ్యు = అంసము
మెఱుఁగు } మెఱుఁగు	కాంతి	... ...	మిఱుగు = ప్రకాశించు
మెసఁగు	భుజించు	మిసై = తిను	
మేఁడి	నాఁగటిదుంప	మేటి = మేఁడి	మేణి = మేఁడి
మేఁత	పశ్వాద్యాహారము	మేయ్తల్ = మేఁత	మేపు = మేఁత
మోఁకాలు	జానువు	ముఴఙ్గాల్ = మోఁకాలు	మొణకాళ్ = మోఁకాలు
మోఁచెయ్యి (ముంజేయి)	కూర్పరము	ముఴఙ్గై - ముక్కై = ముంజేయి	ముంగై = మోఁచేయి

తెలుగు	అర్థము	తమిళము	కన్నడము
మోఁదు	కొట్టు	మోఁదు = కొట్టు	మోదు = కొట్టు
మ్రాఁకు	మ్రాను	(మరఙ్గళ్ = చెట్లు) మరమ్ = చెట్టు	మరగళ్ = చెట్లు
మ్రోఁగు	శబ్దించు	ముఱఙ్గు = ధ్వనించు	మొఱగు = ధ్వనించు
లాఁగు	లంఘించు, చల్లడము		లాగం = దాఁటు, లాగు = లాఘవము
లేఁత	తరుణము	ఇళమై = బాల్యము	ఎళమె = బాల్యము
లోఁబడు	అధీనమగు	ఉళ్ + పడు = ఉట్పడు = అధీనమగు	ఉళ్పడు = అధీనమగు
వీఁగు	గర్వించు-అతిశయించు	వీఙ్గు = అధికమగు	బీగు = అధికమగు, పొంగు
వెఱఁగు	ఆశ్చర్యము		వెఱగు = ఆశ్చర్యము
వెలఁగ	కపిత్థము	విళ = వెలఁగ	బేల = వెలఁగ
వెలుఁగు	ప్రకాశించు, ప్రజ్వలించు	విళఙ్గు = ప్రకాశించు	బెళగు = ప్రకాశించు
వేఁగి	వ్యాఘ్రము	వేఙ్గై = పులి	బగ్గ = వ్యాఘ్రము
వేఁగు, వ్రేఁగు	తపించు	వే = ఉడికించు, వఱు = వ్రేఁచు	బే = దహించు, బేగె = దహనము
వేఁట	మృగయ	వేట్టై = వేఁట	బేంటె = వేఁట
వేఁడు	ప్రార్థించు	వేణ్డు = ప్రార్థించు	బేడు = వేఁడు
వేఁత	వేయుట	వైత్తల్ = వేయుట	

వేఁపచెట్టు	నింబవృక్షము	వేమ్బు = వేఁపచెట్టు, వేప్పమరమ్=వేఁప [చెట్టు	బేవు = వేఁపచెట్టు, బేవినమరమ్ = వేఁప [చెట్టు
వేసఁగి	వేసవి	వేనిల్ = వేసవి	బేసగె = వేసవి
వ్రాఁత	లేఖనము	వరై త్తల్ = వ్రాఁత, వరై = వ్రాయు	బరె = వ్రాయు, బరెగ = వ్రాయుట.
సంపఁగె } సంపెఁగ }	చంపకము	సణ్బకమ్ - సమ్బకమ్ = చంపకము (తత్సమము)	సంపగె = చంపకము
సరిఁబడు } సరిపడు }	సమమగు	సరిప్పడు = సరిఁబడు	సరిపడు = సరిఁబడు
సాఁకు	రక్షించు	తాఙ్గు = కాపాడు, వహించు	సాకు = రక్షించు
మరుఁగు	అదృశ్యమగు	సురుఙ్గు = శుష్కించు	సొరగు = శుష్కించు, సంకుచితమగు
సోఁకు	తాఁకు,	... ...	సోంకు = స్పృశించు, స్పర్శము

N 44

(౩౫౭)-ప్రసంగ వశమున నిట ననుస్వార చరిత్రమును నద్దానియితర ద్రావిడభాషలలోని ప్రవృత్తియు దిఙ్మాత్రముగా విశదీకరించుచున్నాను.

ఆంధ్రవైయాకరణులు పరుష సరళ పరకత్వమున బిందువునే యంగీకరించిరి గాని దానిచోఁ దత్తద్వర్గపంచమముల సంగీకరించి యుండలేదు. పదాంతసంధిలో మాత్ర మనుస్వార స్థలమున నట్టియెడ నకారస్థితిని వైభాషికముగ నంగీకరించియున్నారు. తమిళ వైయాకరణులు సున్ననే యంగీకరింపలేదు. ఎల్లయెడలను ననునాసికముచోట వర్గపంచమములనే నిల్పుదురు.

"క చ త ప ముదలియు ... ..." (తొలు. ౧౪౪ సూ.)

అచ్చునకుఁగాని హల్లునకుఁగాని తరువాతఁ క చ త ప లు నిల్చిన పుడు వాని నడుమనున్న యనునాసికము తత్తద్వర్గీయముగ మాఱును. విళ + కోడు=విళఙ్కోడు = వెలగకొమ్మ. ఇట్టి చోట్ల ననునాసికాగమము వచ్చునని "మరప్పెయర్ క్కిళవి ... ..." (తొలు. ౨౧౭ సూ.) (వృక్షవాచక శబ్దము లకారాంతములకుఁ బరమగునపుడు విభక్తి సమాసములో ననునాసికాగమ మగును) మున్నగు సూత్రములచే విధింపఁబడియున్నది. మరమ్+కుఱిదు = మరఙ్గుఱిదు = చెట్టుచిన్నది - మొ.

తమిళమునఁ బదావసానమున ననునాసికములు స్వస్వరూపముతో నిలుచును. మకారము క చ త ప లు పరమగునపుడు పయిరీతిని దత్తద్వర్గపంచమముగ మాఱును. తక్కిన యనునాసికము లేయక్షరము పరమైనను స్వస్వరూపముతోనె నిలుచును. ఉదా. మరమ్ - అవన్ -ఉడన్ కూడు (= ఒడఁగూడు). ఉడన్ పడు (= ఒడఁబడు).

కర్ణాటవైయాకరణు లవసానమున 'న మ' ల చోట నిత్యముగా బిందువునె యంగీకరించిరి. వర్గాక్షర పరకత్వమున వానికి బిందువును బరస్థిత వర్గీయ పంచమవర్ణాదేశమును బర్యాయముగా నగుట శబ్దానుశాసనకర్త యంగీకరించెను. ప్రాచీనుఁడగు నాగవర్మ యన్ననో వర్గాక్షర పరకత్వమునఁ దమిళుల వలెనె వర్గపంచమాదేశమునె నిత్యముగా నంగీకరించెను.

"మనయోర్బిందుః" (కర్ణా. భూష - ౧౧౨ సూ.)

అవసానమున మకార నకారములకు బిందువు నిత్యముగా నగును. ఉదా. అవం = (వాఁడు.) ఆతం = (ఆతఁడు) మొ.

"వర్గే తద్వర్గాంత్యః" (కర్ణా. భూష. ౧౧౩ సూ.)

మకార నకారములకు వర్గాక్షరము పరమగునపుడు తత్తద్వర్గ పంచమాక్షర మాదేశమగును - తాన్ + చలచిత్తమ్ = తాఞ్చలచిత్తం = (తాను

జలచిత్తుఁడు) - తామ్ + చలచిత్తర్ = తాఞ్చలచిత్తర్ (= తామ చలచిత్తులు) మొ.

కాఁగా నవసానమునఁ గర్ణాటమున బిందువే నిలుచును. తమిళమున బిందువే లేనందున ననునాసికమే నిల్చును. తెలుఁగునందుసైత మవసానమున బిందువు నిలువదు. నకార వ్యంజనముగాని యుత్వేత్వవిశిష్టనకారముగాని నిల్చును. ఉదా. తాను, హరిని, వచ్చెన్, మొదలయినవి.

అంతస్థోష్మములు పరమగునపుడు తమిళ కర్ణాటములలో నకార మకారములు స్వస్వరూపముతోనె నిల్చును. తెలుఁగున శబ్దములు కళలు ద్రుత ప్రకృతికములు నని రెండు విధములుగ మాత్రమె యుండును గానఁ గళాభిన్న శబ్దములెల్ల సాధారణముగ నకారాంతములుగ మాత్రమె యుండును తత్సమ శబ్దములలో సైతము జ ఞ ణ లు పదాది నుండుట యసంభవముగాన నట్టి పదాంతస్థ, ద్రుతమునకు జ, ఞ, ణలు పరమగుట సంభవింప నేరదు. ఇంకఁ దక్కిన యే హల్లుపరమైనను నవసానమునందును ద్రుతము చోట 'న్, ని, ను' అనునవి నిల్చును. లేదా ద్రుతము లోపించును. ఆదేశ సరళ పరకత్వమున మాత్రము ద్రుతమునకు ఖండపూర్ణములు వైకల్పికముగ నిల్చును.

(౩౫౮)—లయగ్రాహి. కమ్మని లతాంతములకు మ్మొనసివచ్చు మధుపమ్ముల నుగీతనినదమ్ము తెనఁగెన్ ... ... (భార. ఆది ౫ ఆ. ౧౩౮)

ఈ నుడితిని బ్రయోగము లుండుటంజేసి తిర్వగ్యోగమాత్ర ప్రామాణ్యమునకయి ప్రాసములందు మాత్రము మకార పరకత్వమున ద్రుతము మకార రూపమును వైకల్పికముగా నందునని నవ్యులు తలంచుచున్నారు. "ప్రాసంబున మకారంబు పరంబగుచో ద్రుతంబునకు మకారాదేశంబగు." (ప్రౌఢవ్యా. సంధి. ౨౭సూ.) అప్పకవి నకార మకార పరకత్వమున వర్గయుక్ సరళ పరకత్వ మందువలెనే ద్రుతము నిండుసున్నగా మాఱుననియు నట్టి బిందుపూర్వక నకార మకారములకును ద్విత్వనకార మకారములకును బ్రాసము చెల్లుననియు నీక్రిందిరీతిని జెప్పియున్నాఁడు.

తే. గీ. తమకుఁదాము ద్విత్వంబులై తనరు నవియు
బిందువులు డాపలను వెలుఁగొందునవియు
నొక్కరూపయి పూర్వప్రయోగ సరణి
న మలు ప్రాసంబులకు నిల్చుఁ దమకుఁదాము.

క. మిన్నేఱు పాదమున భాతం నాభిని గుసుమశరు నెదం గాంచిన నీ
సాన్నిధ్యము దొరకుటకయి! సన్నుతిసేయుదురు నిన్ను సనకాదు లజా.

క. తమ్ములను మల్లికాకును। మమ్ముల మరువాది పత్రమాలికలను భ
క్తిం మురసంహారు పూజలు।సమ్మదమున సలుపఁ గలుగు సకలార్థంబుల్.

(అప్పకవీయము, ౩ ఆ. ౩౮౦ - ౩౮౨; ౫ ఆ. ౧౫౯ - ౧౬౧.)

(పై లక్ష్యములలో 'ధాతన్నాభిని, భక్తిమ్ముర' అని ముద్రణములం దెల్ల నుండుట ముద్రాపక ప్రమాదకృతము. ఆ పక్షమున నచట లక్షణ లక్ష్యము లసంగతములె యగునుగదా.)

పై విషయములకు "బిందుం ప్రవదంతి తం క్వచి త్కేచిత్ "అను చింతామణిసూత్రమును, "కేచి ద్వదం త్యభిన్నత్వ మనుస్వార మకారయోః" అను నథర్వణకారికయు హస్తావలంబము నొసఁగుచున్నవి. కానియందు నకారపరకత్వమున ద్రుతమున కప్పకవి నున్ననంగీకరింపకున్నను బ్రయోగబాధయుగ పడదు.

(౩౫౯)— వెనుకఁ జెప్పిన చొప్పునఁ బదాంత సంధిలోఁ దెల్గున ద్రుతము బిందురూపముతోఁగాని స్వస్వరూపముతోఁగాని నిలువ వచ్చును. ఇఁక బదమధ్యమున నకారమేగాక యే యనునాసికమును బరుష సరళ పరకత్వమున స్వస్వరూపముతోఁ దెలుఁగున నిలువదు, అయ్యది బిందురూపమున నే వెలయుచుండును. (కిన్క. వెన్క. మున్నగుచోటులుతప్ప). మఱొకవింత! సంస్కృతశబ్దములు తెనుఁగులోనికిఁ దత్సమములై వచ్చినపుడుసయితము వానిలోఁ బరుషసరళ పరకత్వమున వర్గపంచమములు నిలువ నేరవనియు వానిలో బిందువే నిల్చుననియు నాంధ్రలాక్షణికుల సిద్ధాంతము. సంస్కృతమునఁ బదాంత మందనుస్వారమునకు వర్గపంచమాదేశము వైకల్పికమె యైనను (సంగమః = సఙ్గమః) బదమధ్యమున నిత్యమైయున్నది. [ఉ. శఙ్కా, సఞ్చయః, కణ్ఠః, శాన్తః, కుమ్భః,"అనుస్వారస్య యయి పరసవర్ణః""వాపదాన్తే" ౮-౪-౫౮-౫౯] అట్లయినను నవి తెనుఁగులోనికి వచ్చునపుడు పదాంతమందును, బదమధ్య మందును వానిలో ననుస్వారమె నిల్చునని యాంధ్రపండిత సిద్ధాంతమై యున్నది.

సబిందువర్గవళి.

తే. ట త ప వర్గాక్షరములకు డాపలించి
యొనర నూఁదినబిందువు లుండెనేని
వరుస ణ న మలు వళులగు వానికెల్ల
ననిఁ గొందఱు సుకవుల యనుమతమున.

(కావ్యాలంకార చూడామణి, - ౭ ఉల్లా ౫౭ ప.)

చ. కినుకఁ జళుక్యవిశ్వనృపకేసరి జేసినచోఁ గృపాణదం
డనమునఁ గల్గుఁజో సురగణత్వము తత్పదవారిజాత వం
దనమునఁ గల్గుఁబో మనుజనాథత తద్భటదర్శనావలం
బనమునఁ గల్గుఁబో గహనమధ్య నివాసము వైరి కోటికిన్.
(కావ్యాలం. ౭ ఉల్లా. ౫౮ పద్య.)

బిందుయతి.

క. పనిఁబూని నిలుచుఁ దమతమ
యనునాసికములకు బిందుయతులను వెనుకన్
గనుపట్టు నాల్గులిపులను
జెనుసున్నలు డాసి తమకుఁ బెఱుఁదఁ గదియుచోన్. ౫.౨-

తే. జ్ఞానవేద్యాయ తప్తకాంచనవిభూష
ణాయ మేచకవర్ణకంఠప్రియాయ
నగధరాయ నమోస్తు సౌందర్యవిజిత
మనసిజాతాయ గోపడింభాయ యనఁగ. (౫౩ అప్పక. ౩ ఆ.)

పయిస్థలములందు బిందువులే నిల్చియున్నవని యంగీకరింపనపుడవి 'సబిందువర్గవళి' లేక 'బిందుయతి' అనుదానికి లక్ష్యములు కాఁజాలవుగదా. ఇంక నచట వర్గపంచమములై యున్న వన్నయెడలఁ బై లక్ష్యములు సంయుక్తయతి లక్ష్యములై యనిపించుకొనును గదా.

(౩౬౦)—ఆంధ్రమహాకవుల ప్రయోగములనుబట్టి పరిశీలించినను సంస్కృతశబ్దములందలి వర్గపంచమాదేశ ముపేక్ష్యమె యని విశదమగుచున్నది. (౯౪. వి.)

శా. సింగం బాఁకటితో గుహాంతరమునన్ జేడ్పాటుమై నుండి మా
తంగస్ఫూర్జితయోధదర్శన సముద్యత్క్రోధమై వచ్చు నో
జం గాంతార నివాసఖిన్నమతి నన్నత్సేనపై పేఁడె వ
చ్చెం గుంతీసుతమధ్యముండు సమరస్థేమాభిరామాకృతిన్.
(భార - విరా - ౪ ఆ ౯౫ ప)

ఉ. ఇంచుకయేని పాపమున కెన్నఁడు రోయక యెల్లవారి బా
ధించి మనుష్యమాంసములు దించును క్రొవ్విటి వాని నెల్లఁ గ్రు
క్కించెద నీ మదాంధ్య ముడిఁగించెద నిప్పుడ కాలు ప్రోలికే
గించెదఁ జక్కనై నిలుము గిట్టి రణంబున రాక్షసాధమా॥
(భార. ఆది. ౬ ఆ. ౨౯౪)

ఉ. నిండుమనంబు నవ్యనవనీత సమానము పల్కు దారుణా।
ఖండల శస్త్రతుల్యము జగన్నుత విప్రులయందు నిక్క మీ।
రెండును రాజులందు విపరీతము గావున విప్రుఁడోపు నో।
పం డతిశాంతుఁడయ్యు నరపాలుఁడు శాపముఁ గ్రమ్మఱింపఁగా॥
(భార. ఆది. ౧ ఆ. ౧౦౦)

కం. అంబాలికకును గుణర।
త్నాంబుధి పాండుర విరాజితాంగుఁడు ప్రభవిం।
చెం బాండురాజు కురువం
శంబు ప్రతిష్ఠింప ధర్మసంజ్ఞాఢ్యుఁ డై॥ (భార. ఆది. ౪ ఆ. ౨౫౬.)

పయి పద్యములలోని మాతంగ ఖండలాంబాలికాంబుధి శబ్దంబులలో బిందువే గలదని యంగీకరింపక తీరదు గదా.

తమిళ కర్ణాటభాషా సంప్రదాయముల ననుసరించి కొందఱాధునికుల వలె నచ్చ తెలుఁగుపదమును వర్గాక్షర పరత్వమున వర్గపంచమాదేశము నంగీకరించినచోఁ బయి పద్యములలోని మాతంగాది శబ్దములలోని సంస్కృత భాషా ప్రసిద్ధ పర సవర్ణ భూతవర్గపంచమాదేశమునకు భంగము లేదని సమర్థింపరాదు. అచ్చ తెనుఁగులం దట్టి పర సవర్ణాదేశము నన్నయ తిక్కనాది ప్రామాణికులకు సమ్మతము గాదని పయి పద్యములె విశదీకరించుచున్నవి. "ప్రభవించెం బాండురాజు, ఓ జంగాంతా, నచ్చెం గుంతీసుత" అను చోటులందు మకారఙకారములు లేవని (ఙఞలు తెలుఁగున లేవుగదా.) "పరుషా ద్రుత ప్రకృతికాత్సరళాః స్యుస్తస్తుతింద బిందుః స్యాత్" అను చింతామణిసూత్రమువలన నిశ్చితమగుచున్నది గదా. అట్లె "బాధించి" మున్నగు చోటులలోని "ఇంచు" గాగమమునందు సున్నయే గలదని "బిందు పరస్య తకారోఽత్ః స్యాత్" అను చింతామణి సూత్రమువలన నిశ్చితమగుచున్నది గదా. మఱియు నీ పద్యపుఁ బ్రాసములలోని సున్నలకుఁ బర సవర్ణాదేశమును జేసినచో 'ఇంచుక' అనుచోటి 'చు' అనునది దంత్యమనగుటచేతఁ బూర్వస్థబిందువునకుఁ బర సవర్ణాదేశము వచ్చినచో నకారాదేశమును రావలసియుండును. తక్కిన మూఁడు చోటులందలి చకారములును దాలవ్యములగుట చేత వాని ముందటి బిందువునకు ననాంధ్రవర్ణ ఞకారాదేశము రావలసియుండును. కాఁగా నచటఁ బ్రాసభంగము దుర్వారమగును. 'ఓపండు' అనుచో 'ఓపఁడు' అనుచోటి యర్ధబిందువునుబట్టి యచట "హ్రస్వాత్పూర్ణోపి భవేత్" అను చొప్పునఁ బూర్ణ బిందువువే గాని ణకారము లేదని చింతామణివలన నిర్ణీతమగుచున్నది. "శాపరే మస్య బిందుః స్యాన్నా పరే మేళనం

భవేత్'' అను నథర్వణ వచనముచొప్పున 'వంశంబు' అనుచో 'శం' అను నది బిందుపరకమే గాని మకార పరకము కాదని స్పష్టపడు చున్నది. పయి సందర్భమునుబట్టి ప్రాచీనాంధ్ర శాసనములందు బిందువులచోట వర్గపంచమములను వ్రాయు నలవాటు వెనుక వివరించిన రీతిని సంస్కృతభాషామయశాసన లేఖన వాసనచే నంస్కారి లేఖకుల యలవాటున కెక్కినదే గాని యాంధ్రమహాకవి పండిత సమ్మతము కాదనియు నకారణమున నే యట్టి యలవాటును గాలక్రమమున నశించినదనియు సిద్ధాంతిత మగుచున్నది.

ఇక సంస్కృత తమిళ కర్ణాట సంప్రదాయముల నుపేక్షించి యాంధ్రమహాకవి పండితులు వర్గాక్షర పరత్వమున బిందువునకు వచ్చు వర్గపంచమాదేశమును నిరసించి బిందువునే యంగీకరించుట యెంతవఱకు యుక్తమో పరిశీలింపవలసియున్నది.

(౩౬౧)—''నకారజావనుస్వార। పంచమౌ ఝలి ధాతుషు। సకారజశ్శకారశ్చ। షాట్టవర్గ స్తవర్గజః'' అను (కవికల్పద్రుమము) సంస్కృత వైయాకరణ సిద్ధాంతము చొప్పున వర్గాక్షర పరక బిందువునకును వర్గపంచములకును నకారమె మూలమని చెప్పవచ్చును. ఇట్టి నకారము పరస్థ వర్గాక్షరములతో సంయోగించు నపుడట్టి సంయోగములోని పూర్వవర్ణమును హల్లును నగు నా నకారము ''సంయోగాదిర్వా'' (ఋగ్వేద ప్రాతిశాఖ్యము, ౧ పట.) (౨౧_౨ వి.) అను చొప్పునం బూర్వ స్వరమునకుం గాని పరస్వరమునకుం గాని యంగము కావచ్చును. కాంగా నట్టి నకారమును బరస్వరాంగముగం బలుకునపుడు పరస్థిత వర్గాక్షరములతోడ నవ్యవహిత సంబంధము గల్గుటం జేసి యా నకారము తత్తద్వర్గ పంచమముగా మాఱుట స్వాభావికమె యనుటకు సందేహము లేదు. మఱియు నట్టి నాదభూత నకార సంయోగము గల యవ్యవహిత పరుషమగు శ్వాసవర్ణము నాదమగు సరళముగా మాఱుటయు సహజమె యనుటకును సంశయము లేదు. ఈ రెండు మార్పులును నేక కాలమునందే గల్గుట కేవలము స్వభావసిద్ధమె యుండు ననుటలోను విప్రతిపత్తి లేదు.

(౩౬_౨)—కాని యిట్టి సహజములగు పరిణామములకు సైతము కొంత కాల వ్యవధానము కలుగుచుండుట యనుభవసిద్ధమై యున్నది. వ్యాకరణాది జ్ఞానము విస్తరిల్లుటచేం గల్గు పదస్వరూపజ్ఞానము, తన్మూలకమును భాషాభిమానమూలకమును నగు స్థితస్థాపనపరత్వము, పరిణామాపర పర్యాయ భాషాపథభ్రంశాసహిష్ణుత, మున్నగు కారణము లుచ్చారణ సౌలభ్యాపేక్షాది కృతములగు ముఖయంత్ర సహజములైన పరిణామములను గొంతకాలమువఱకు విస్తరిల్లనీయక యాంపుచుండుట యనుభవసిద్ధమనుటలో భాషాతత్త్వశాస్త్రజ్ఞ

లెవ్వరును విప్రతిపన్నులు కాఁజాలరు. భాషాభిమానులగు వ్యవహర్తల యట్టి పట్టుదలను మఱపించి పరిణామస్వభావము విస్తరిల్లుట కత్యధికమగు కాలము పట్టుచుండుననుటకు సందేహము లేదు. యౌవనమున రావలసిన మీసలు బాల్యముననే యంకురింపఁజాలవుగదా. వార్ధకమున రావలసిన స్వాభావికములగు పలితత్వాదులు బాల్యయౌవనాదులలోఁ బొడచూపనేరవు గదా.

(3౬3)-కాఁగా వర్గపంచమాదేశ సరళాదేశములును స్వాభావికములే యయ్యును నవి కాలక్రమమునం గాని రాఁజాలకుండుటయు నట్లు వచ్చుటలో నైత మొక్కొక్కటిగ రాఁజొచ్చుటయుఁ గేవలము సహజములయి యుండును. అట్లగుటంజేసియే ప్రాచీనావస్థలోఁ దమిళమునందు సంస్కృతమునందువలెనే మూలద్రావిడభాషలో లేనట్టిగు వర్గపంచమాదేశము మొదటఁబ్రవేశించి యుండునని యెన్నఁదగును. అట్లు నకారము వర్గపంచమముగా మాఱినను దత్సహకృతముగా రావలసిన సరళాదేశమును బయి నుదాహరించిన స్థితస్థాపన పరత్వాది కారణములచే నాఁపుచు వ్యవహర్త లట్టి సంయోగాదిస్థ నాదమగు వర్గపంచమమును బూర్వాక్షరాంగముగఁ బల్క యత్నించుటచేత నట్టి సరళోచ్చారణము ప్రాచీనకర్ణాట (పఱగన్నడ) తమిళ సంస్కృతముల వ్యవహార కాలములలో సంభవింపకుండుట విరుద్ధము కాదయ్యెను.

పఱగన్నడము—నూఙ్క = త్రోయు; కోణ్టె = కోట; నోమ్పు = నోము; మొ. (ఇట్టి యెడల 'నూంకు, కోంట, నోంపి' అను బిందుఘటితరూపములును బాహుళికముగఁ గలవని శబ్దానుశాసనకర్త చెప్పియున్నాఁడు). తమిళము—అన్తు = అట్లు; అణు = సమీపించు; అఞ్చు = భీతినందు; మొ. సంస్కృతము—శఙ్క; సఞ్చయము; కణ్టకము, సన్తతి, సమ్పద. మొ.

లేదా యాంధ్రులును వారి ప్రాంతములందలి కర్ణాటులును గొన్ని యెడల మొదటినుండియు నట్టి నకారమును బూర్వాక్షరాంగముగఁ బల్కుచుండుటయు నుచ్చారణ సౌలభ్యాపేక్షావశమున నందలి వర్గీయతాధర్మ మంతరించుటచే నది సున్నగాఁ బరిణమించుటయు సంభవించి యుండనగును. అట్టి సున్న "పూర్వస్యానుస్వార విసర్జనీయౌ" (౯౮ వి.) అను చొప్పునఁ బూర్వస్వరమునకే యంగమగుటచేతను, "అనుస్వారశ్చ" (తైత్తి. ౧ అధ్యా. 3౮ సూ.) (౧౮౭ వి.) అనుచొప్పున సున్న మాత్రాకాలికమగుటంజేసి యుచ్చారణమున దానికిని బర హల్లునకును నీషద్వ్యవధానము సమ్మతమును సహజమును నగుటచేతను, నద్దాని సోఁకుడు పరస్థిత పరుషమునకుఁ దగులమింజేసి యచట సరళాదేశము రానేరదయ్యె ననఁదగును. తెల్గు—చంక, పంచ, పంట, పంతము,

కంప. కన్నడము—నూంకు = త్రోయు, కోంట = కోట, నోంపి = నోము (ఇట్టి బిందుస్థితిని నాగవర్మ చెప్పకున్నను శబ్దానుశాసనకర్తయే గాక కేశిరాజును నంగీకరించియే యున్నాఁడు.)

ఆంధ్రులును గర్ణాటులును గొన్నిశబ్దములలో నట్టి సంయోగాది గత నకారమును బరాక్షరాంగముగనే పల్కుచుండుటయు, నట్టియెడల నట్టినాదభూత నకారము తాఁకునఁ బరస్థపరుషములు సరళములుగ మాఱుటయు, నట్టిస్థితిలో నచట వచ్చెడి పర సవర్ణాదేశరూపానునాసికమునుగాని యాదేశము రాకుండినయవస్థలోని నకారమునెగాని సంయుక్తవర్ణోచ్చారణ క్రమాసహిష్ణుతారూప సుఖతరోచ్చారణాపేక్షచే వక్తలు పూర్వాక్షరాంగముగఁ బల్కుటయు సంభవింపఁగా నుచ్చారణసౌలభ్యాపేక్షావశమున నందలి వర్గీయధర్మ మంతరింపఁగా నది యనుస్వారముగఁ బరిణమించుటయు ననేకస్థలములందు సంభవించె నని చెప్పనగును. ఉ. తెలుఁగు—వంగు, గంజి, పండు, అందు (ఆచోటు) ఇంబు, మొ. కన్నడము—అడంగు = లీనమగు, తాంగు = యుద్ధమున నెదిరించు, అందు = ఆ దినము, ఇంబు = విశ్రాంతిస్థలము (వీనిలోఁ బాక్షికముగఁ దత్తద్వర్గపంచమములును నుండనగునని కర్ణాటపండిత సిద్ధాంతము).

(౩౬౪)—వెనుక వ్రాసినరీతి నేర్పడిన వర్గపంచమ పరుషవర్ణసంయోగములోని (౩౬౩. వి.) యుచ్చారణ క్రమము నోర్వక దమిళులా యనునాసికములలోని యానునాసిక్యము నంతరింపఁజేయఁగా నచట ద్విరుక్త పరుష సంయోగ మేర్పడుటయుఁ దమిళమునఁ గలదు.

నేఁటి తెలుఁగు	ప్రాచీనాంధ్రము	పటగన్నడము	తమిళము	వివరణము
ఊఁదు	ఊందు	ఊదు	ఊత్తు	ప్రాచీన తమిళమున సరళోచ్చారణమె లేదు.
ఈఁటె	ఈంటె	ఈంటి (ఈంటి=రక్తముత్రాగు)	ఈట్టి	
కోఁట	కోంట	కోంటె	కోట్టై	
తోఁట	తోంట	తోంట	తోట్టమ్	
తోఁపు	తోంపు	తోపు	తోప్పు	
నూఁకు	నూంకు	నూంకు	నూక్కు	
పొరఁటు } పొరఁటు	పొరంటు	పొరట్టు	పురట్టు	
వేఁట	వేంట	బేంటె	వేట్టై	
వేఁపచెట్టు	వేంపచెట్టు	బేవినమరం	వేప్పమరమ్	
దోఁటి	దోంటి	దోంటి	తోట్టి	
చేయఁబడు } చేయంబడు	చేయంబడు	మాడల్పడు	చెయప్పట్టాక్	ప్రాచీనతమిళమున సరళోచ్చారణమే లేదు.

వక్తలు స్థితస్థాపనపరత్వాద్యభినివేశము నపేక్షించి కేవలమగు నుచ్చారణసౌలభ్యమాత్రము నపేక్షించి బద్ధకముగాఁ బలుకునపుడె యిట్టి పరిణామము సంభవించును. తెనుఁగులో సైతము పడిసెము పట్టినవారలయుఁ గొందఱు బద్ధకముగలవారలయు నుచ్చారణమున 'చేయగ్గా, చెప్పగ్గా' మున్నగు పరిణామములు వినఁబడుట గలదు.

సానునాసికోచ్చారణమున వచ్చెడినిశ్వాసము ద్విధావిభక్తమయి వక్త్ర మార్గమునను నాసామార్గమునను బ్రసరించునట్లు వక్త ప్రయత్నింపవలయును. కాన నట్టి ద్వివిధప్రయత్నము లేకకాలమునఁ జేయుట కొంత శ్రమాపాదకమగుటచేత నుచ్చారణ సౌలభ్యము నపేక్షించు వక్తలాను నాసిక్యమును లోపింపఁజేసి యచ్చటి పూర్వాచ్చునం దభ్యస్తమయి యున్న గౌరవమునకు భంగములేకుండఁ బరహల్లును ద్విరుక్తముగాఁ బలుకుట స్వాభావికమె యనఁదగును.

అనునాసిక పరుషసంయోగమునఁ బరుషము సరళముగ మాఱిపోవుట గాని యనునాసిక లోపమూలకద్విత్వము వచ్చుటగాని తప్పక సంభవించు టయె సహజమైనను వెనుక వ్రాసినరీతిని స్థితస్థాపనపరత్వాదికారణముల చేతను (3౬౩ వి.) ప్రాచీన ద్రావిడభాషలలో సరళోచ్చారణమె లేకుండుట చేతను ప్రాచీన తమిళమున ననేకస్థలములం దనునాసిక పరుషసంయోగమె నిల్చియుండెను. కొన్నిస్థలములందుమాత్రమె సమానపదములలో నీ ద్విత్వ పద్ధతి పై నుదాహరించిన రీతిని వెలసినది.

ఇంకఁ బదద్వయ సంధిలో నన్నో యీ ద్విత్వపద్ధతి తమిళమున మిక్కిలి విపులముగా వ్యాపించి యున్నది. పదద్వయ సంధిలో నీ ద్విత్వపద్ధతి వర్తింపని కొన్నిస్థలములలోఁ బయిరీతిని సమానపదములందువలెనె యనునాసిక పరుషసంయోగమె ప్రాచీనతమిళమున నిల్చియున్నది.

(3౬౫).—కాలక్రమమున నుచ్చారణ సౌలభ్యాపేక్షచేత స్థితస్థాపన పరత్వాద్యభినివేశములు క్షీణించుటంజేసి సరళోచ్చారణము విస్తరిల్లినది. ఆంధ్రకర్ణాటములందువలెఁ గతిచిత్స్థలములలో వచ్చుటయేగాక సమానపద ములందుఁ బదాదీతరస్థలములలో సరళోచ్చారణము నవీన తమిళమున నియత మైయైనది. పదాదినిసైతము ద్విత్వము రానపుడు చకారము సకారరూప సార ళ్యమునందుట నియతమై యున్నది. పదద్వయ సంధిలోఁ బ్రాచీనతమిళములోని ద్విత్వ పద్ధతిచే రూఢమై నెలకొనియున్న పదాది పారుష్యముమాత్రము సారళ్య మందఁజాలదయ్యెను. అట్టిపదద్వయ సంధిలోఁ బయి ద్విత్వపద్ధతి వర్తింపని స్వవర్గీయానునాసికసంయోగమునఁ బదాది పరుష మనేకుల యుచ్చా రణములోఁ సరళముగనే వెలయుచున్నది. వేయేల! కొందఱు నేఁటి తమిళ పండితులును దుదికిఁ గాల్డువెల్లుదొరగారు మున్నగు పాశ్చాత్యపండితులును నీ సరళోచ్చారణము తమిళమున కనాదిగ సహజమై యున్నదని సిద్ధాంతీకరించు కొనునంతటి నియతత్వము నేఁటి తమిళములో వ్యాపించి యున్నది. తమిళమున సరళముల లిపి తొలుకాప్యమున లేదు సరేగదా సరళస్థితిని సూచించు ప్రసంగ ము సైతమేమాత్రమును నందులేమింజేసి తొలుకాప్యము నాఁటికి సరళములు తమిళమున లేవనుటకు సందేహము లేదు. తర్వాత నేకాలమున నిట్టి సర్వ వ్యాపకమగు సరళోచ్చారణ మందుఁ బ్రవేశించినదో తెలియరాకున్నది.

ప్రాచీన తమిళము.	అర్వాచీన తమిళము.	తెలుఁగు.	సంస్కృతము.
ఆకు	ఆగు	అగు	
అఙ్కై	అఙ్గై	అంక	అఙ్కమ్ (పార్శ్వము)
అఞ్చమ్	అఞ్జమ్	అంచ	హంసః
చిఱియ	సిఱియ	చిఱు	
అటఙ్కు	అడఙ్గు	అడంగు	
యాణ్టు	యాణ్డు	ఏఁడు	(ము
అన్తమ్	అన్దమ్	అందము	అన్తమ్ (సుందర
అమ్పు	అమ్బు	అంబు	అమ్బు (బాణము)
అపిని	అబిని	అభిని-(నల్లమందు)	
విళఙ్కోటు	విళఙ్గోడు	వెలగకొమ్మ (కోడు= మంచపుఁగోడు)	
అఙ్కై	అఙ్గై	(అఱకై)=అఱచేయి	

(౩౬౬)—కాలక్రమమున ద్రావిడభాషా కుటుంబములోని యాంధ్రకర్ణాటములందును సరళోచ్చారణము కొంతవిపులముగనె విస్తరిల్లినది. అట్లు విస్తరిల్లిన వెనుకనె యాభాషలకు సంస్కారము జరుగుటయు వాఙ్మయము వెలయుటయు సంభవించుటంజేసి వానియందు సరళవర్ణములును వాని లిపియు ధారాళముగ నంగీకరింపఁబడెను. అట్లువానిలో సరళోచ్చారణము రూఢమయినను వెనుక నుదాహరించిన స్థితస్థాపన పరత్వాది కారణములచేత వానియందు సమానపదములలో సైత మనునాసికసంయుక్త పరుషము లనేకస్థలములందు సరళములుగా మాఱఁజాలవయ్యెను. (వి. ౩౬౩). కొన్ని యెడల వర్గపంచ మాదేశము వెలసియున్నది.

తెలుఁగు.	కన్నడము.	తమిళము ప్రాచీనము.	సంస్కృత సమము.	వివరణము.
అంకె	అంకి			
అంగడి	అంగడి	అఙ్గాడి	అఙ్గణము	
అంచె	అంచె	అఞ్చమ్	హంసము	
అంజు	అంజు	అఞ్చు	... ...	భీతిసందు
అంటు	అంటు	అణ్టు	... ..	
అండ	అండు	అణ్టై	... ...	సమీపము
అంతె	అంతె	అన్తు	... ...	క. త. అట్లు
అందము	అందం	అన్తమ్	అన్తము	రమ్యము
ఇంపు	ఇంపు	ఇమ్పు	... ..	ఇష్టము
ఉంబళి	ఉంబళి	ఉమ్పళమ్	... ...	పన్ను వేసిన [ఇనాము

(౩౬౭)—తెల్గువారు పదద్వయసంధిలో సకార సంయోగమునఁ బరస్థపరుషము నిత్యముగా సరళమగుట కంగీకరించియు నట్టియెడల నట్టివర్గీయ సంబంధమున సకారము వర్గపంచమముగా మాఱవలసియున్నను వెనుక నుదాహరించిన స్థితస్థాపసఃపరత్వా ద్యభినివేశముచే నట్టి పర సవర్ణానునాసికాదేశమును రానీయక యుచ్చారయితి లట్టినకారమును బూర్వావశరాంగముగనె పల్కుచు వచ్చుటంజేసి యట్టి నకారము పూర్వాచ్చు నంటియుండి వక్తల యుచ్చారణ సౌలభ్యాపేక్షచేత ననుస్వారముగఁ బరిణమించుచు వచ్చెనని గ్రహింపవలెను. ఉ. నాకున్‌గలదు = నాకుంగలదు = నాకుఁగలదు. ఆంధ్రభాషకు జకారఞకారోచ్చారణము స్వాభావికము కాకుండుటయుఁ బయిసిద్ధాంతమునకు హస్తావలంబ మగుచున్నది. ఈ క్రింది మహాకవి ప్రయోగములు సయితము పై సిద్ధాంతమును రూఢ మూలముఁ గావించుచున్నవి.

కం. త్వరితముగఁ జనుము సఖుఁడున్ ।
గురుఁడు గదా నీకు నర్జునుం డుపకృతి త ।
త్పరుఁడై ... ... (భార-ద్రోణ. సర్వలక్షణ ౧ ఆ ౮౯ ప.)

శా॥ "... పుణ్యాచార భీమాంబకున్ ।
గారామైన తనూజు నన్నఘు శ్రీనాథాఖ్యుఁ బిల్పించి ... ..."
(శృంగారనై. సర్వలక్ష. ౧ ఆ ౮౮ ప.)

(౩౬౮)— ఉచ్చారణ సౌలభ్యాపేక్షచే నిట్టి పూర్వావశ రాంగభూత నకారములోని వర్గీయతాధర్మ మంతరింపఁగా నది యనుస్వారముగఁ బరిణ

మించుననని యీవఱకు వివరించియే యున్నాను. అట్టి యనుస్వార మట్టియర్థ మాత్రాక నకారాదజన్యమే యయినను నావఱకుఁ బరస్థిత తాదృశ నకార సంయోగముచేఁ బూర్వస్వరమునకు గురుత్వము ననఁగా నూనికను గలిగించు నలవాటు రూఢమై యుండుటం జేసి కావలయు నట్టియనుస్వార మర్ధమాత్రిక ముగా నేర్పడక మాత్రికమగుచుఁ బూర్వస్వరముయొక్క గౌరవమును గాపాడుచుండుట సంభవించుచు వచ్చెను.

"అనుస్వారశ్చ" (తైత్తిరీయప్రాతి-౧ అధ్యా ౩౪సూ.)

"భవత్యనుస్వారోఽపి హ్రస్వసంజ్ఞః .... హ్రస్వార్ధకాలం వ్యంజ నమ్" తైత్తి - ప్రాతి - ౧ అధ్యా - ౩౭ సూ.)

"అర్ధమాత్రత్వే ప్రాప్తే తన్మాభూదితి హ్రస్వత్వంవిధీయతే" (త్రిభాష్యరత్నవ్యాఖ్య.)

ఈ యనుస్వారము హ్రస్వపూర్వక మగునపుడట్టి హ్రస్వస్వరము యొక్క మాత్రాకాలములోని కొంతభాగమును నాకర్షించి సార్ధమాత్రిక మయి యుచ్చారణ విశ్రాంతిస్థలమై వెలయుచుండుననియు దీర్ఘపూర్వకమగు నపుడట్టి దైర్ఘ్యమునకులోనై స్వీయభాగమును గొంత యాదీర్ఘములో విడిచి యర్ధ మాత్రికముగా వినఁబడుననియు శబ్దతత్వ శాస్త్రజ్ఞులభిప్రాయ పడి యున్నారు.

"అనుస్వారో హ్రస్వపూర్వో౽ధ్యర్ధ మాత్రా పూర్వాచార్ధమాత్రా చేతి" (శుక్ల-ప్రా. ౪ అ. ౧౪౫ సూ.)

(౩౬౯)—పయినీతి ననుస్వారము దీర్ఘపూర్వకత్వమున దుర్బలమగు టయు హ్రస్వపూర్వకత్వమున బలిష్ఠమగుటయు ననుభవసిద్ధములయి యుం డుటచేతనే యుచ్చారణ సౌలభ్యాపేక్షచే ననుస్వారము కాలక్రమమునఁ దేల్పఁబడుటయు నట్టితేలిక (అర్ధానుస్వారమగుటయు) దీర్ఘపూర్వకత్వమున నియతమును హ్రస్వపూర్వకత్వమునఁ బాక్షికమును నగుటయు నాంధ్రభా షలోఁ బ్రసిద్ధమై యున్నది. తమిళ కన్నడములలో సైత మర్ధానుస్వారమిట్లై యాంగిక ర్తవ్యమేయైనను దత్తత్పండితు లాంధ్రపండితులవలె సూక్ష్మముగ వివే కింపరైరని యెన్నఁదగును. అట్లు బిందువు తేలిన స్థలములు తమిళ కన్నడము లలో నిర్బిందుకములుగనే పరిగణింపఁ బడుచున్నవి. నేఁటికిని గొన్ని మండల ములవారి యుచ్చారణములో నట్టిదీర్ఘముమీఁది తేలిన బిందువులచోట నయి తము పూర్ణబిందువు వినఁబడు చుండుటయు హ్రస్వముమీఁద ధారాళముగాఁ బూర్ణశ్రుతి వెలయుచుండుటయుఁ బ్రసిద్ధమై యుండుటం జేసి యవి నిర్బిందుక ములేమోయని సందేహింప నక్కఱలేదు. ఇఁకఁ దమిళకన్నడములలో సైత

మట్లు బిందువునశించుట దీర్ఘపూర్వకత్వమునఁ బ్రచురముగను హ్రస్వ పూర్వకత్వమున నరుదుగను నైయున్నదనుటంలో విప్రతిపత్తిలేదు.

దీర్ఘపూర్వకానుస్వారము తేలిపోయినను బూర్వస్వరమున కలవాటులో నున్నయూనిక (గౌరవము) చెడదుగాన నట్టియెడల నుచ్చారణ సౌలభ్యాపేక్ష చే ననుస్వారము తేల్చి పలుకఁబడుటయు నానాఁటికి లుప్తప్రాయమగుటయు విరుద్ధములు కావు. ఇంక హ్రస్వపూర్వకానుస్వారము తేలిపోయినచో నట్టి హ్రస్వమున కలవాటులో నున్న యూనికకు (గౌరవమునకు) భంగము కల్గును గాన నట్టియెడల ననుస్వారము తేలిపోవుటకుఁ జాలకాలము పట్టును. అనఁగా నట్టియూనిక యుచ్చారయితల యశ్రద్ధచేత, తరంగమాలికాన్యాయ మునఁ (వీచీతరంగన్యాయ) దేలిపోవుట చిరకాలమునకుఁ గాని సంభవింపదు. పదమునందలి యర్థబోధకతాశక్తి పదాద్యక్షరమునం దధికముగను, నుత్త రోత్తరవర్ణములం దల్పాల్పతరాది విధములను నుండును గాన వక్తృశ్రోతల శ్రద్ధ పదాద్యక్షరమున నధికముగను నుత్తరోత్తరాక్షరములపై నల్పాల్పతరాది విధములను వ్యాపించియుండును గాన నుడి తొలివర్ణముమీఁది హ్రస్వ పూర్వకానుస్వారమెన్నఁడును దేలిపోనేరదు(అర్ధబిందుతాపరిణతి నంద నేరదు). ఇంకఁ బదాద్యక్షరేతరస్థలములందలి హ్రస్వపూర్వకానుస్వార స్థలములలోని యూనిక వక్తృశ్రోతల యశ్రద్ధచేత నానాఁటికి విస్మృతముకాఁగాఁ గాల క్రమమున నట్లుచ్చారణ సౌలభ్యాపేక్షచేతఁ దేలిపోవుచుండును. అట్టితేలి పోయిన స్థలములం దనుస్వారస్థితి తమిళ కర్ణాటములలో విస్మృతమె యైనను నాంధ్రమునఁ గొందఱ యుచ్చారణములనందలి యర్థానునాసిక్య శ్రుతిమూ లమున నైత మర్ధానుస్వార మంగీకరింపఁబడెనని యెఱుంగనగును.

(౩౭౦)—పదవాక్యావసానములందు నిల్చెడి వర్గపంచమములగు నకార మకారములు నైతి మనుస్వారరూప పరిణామమునందుట యంగీక రింపఁ దగినదే యని తోఁచుచున్నది. అట్టివాని కనుస్వారవిధాన మొక్క కర్ణాటభాషలో మాత్ర మగపడుచున్నది.

• "మనయో ర్బిందుః" (కర్ణాటక భాషాభూషణము. ౧౧౨ సూ.)

మకార నకారముల కవసానమున బిందువగును. ఉ. కులం = కులము, అవం = వాఁడు, తాం = తాను, తాము మొదలయినవి.

ఆంధ్ర వైయాకరణు లట్టి యవసానానుస్వారము నపభ్రష్టముగాఁ దలఁచి కావలయును దాని సాధుత్వమును సూత్రింపలేదు. కాని యాంధ్ర భాషలో నైత మట్టి పరిణామముండెడి దనుటకు సందేహము లేదు. నేఁటి పండితుల వాఁడుకలో నైతము మువర్ణాంతశబ్ద మువర్ణకముచోట నను

స్వారమె తఱచుగాఁ బలుకఁబడుచున్నది. అనుస్వారము కాలక్రమమునఁ దేలిపోవుటయు (అర్ధానుస్వారముగాఁ బరిణమించుటయు) ననఁగాఁ బూర్వ స్వరము సానునాసికముగఁ బలుకఁబడుటయు నానాఁటి కట్టి యానునాసిక్యము కూడ నంతరించుటయు నుచ్చారణ సౌలభ్యాపేక్షచే జరుగుట స్వాభావిక మగుటచేత మువర్ణాంతనామముల మువర్ణకము బిందువుగా మాఱి కాల క్రమమున నంతరించుట పెక్కునామములలో నగపడుచున్నది.

ఉ. శూన్యము = సున్న; అర్పణము = అప్పనము = అప్పన = ఒప్పన; హంసము = (హంసం) హంస; చరిత్రము = (చరిత్రం) చరిత్ర; చరిత్రాది గణమెల్ల నిట్టిదియే యనఁదగును.

ఆంధ్ర వైయాకరణులు మువర్ణకాంతశబ్దములను లుప్తమువర్ణక శబ్దములను నిట్లు గ్రాంథికములనుగా నంగీకరించి "చరిత్రం" మున్నగు ననుస్వారాంతశబ్దములను సాధువులుగా నంగీకరింపరైరి. అట్టి యనుస్వారము త్వరగాఁ బలుకుటలో మువర్ణకస్థానమున వినఁబడుచుండుననియు, నక్కారణమున నచట మువర్ణకమునె యంగీకరింపనగుననియు 'చరిత్రం' అను ననుస్వారావస్థలోని రూపము నంగీకరింపరాదనియు నాంధ్రమహాకవులును వైయాకరణులును దలంచిరని తోఁచుచున్నది. ఎల్లయెడలను 'చరిత్రము, చరిత్ర' అను రీతిగల రూపములె ప్రయుక్తములై యున్నవిగాని 'చరిత్రం' అను రీతిగలవి ప్రయుక్తములై యుండలేదు.

ఇంక నకారాంతముల విషయము వేఱు రీతిగ నున్నది. నువర్ణాంతములును నకారాంతములును లుప్తనకారాంతములును నగు ముత్తెఱంగుల రూపములును గవిప్రయోగములలో వెలయుచున్నవి. ఉ. చదివెదను = చదివెదన్ = చదివెద. కాని వానిపరిణామములో నడిమియవస్థయందలి బిందుఘటితములగు 'చదివెదం - చదివెదఁ' అను రీతిగల రూపము లెచ్చటను బ్రయోగింపఁ బడియుండలేదు. అట్లయినను నచటి 'ను న'లు నిర్హేతుకముగ లోపించిన వనుట యుక్తిసహము కామింజేసి పయిరీతి నవి యనుస్వార పరిణతినందిన వనుటయే యుక్తము. వైయాకరణులు మహాకవిప్రయోగ స్థిత రూపములను సాధించు ప్రక్రియను మాత్రము చూపువార లగుటంజేసి వారు శబ్దచరిత్రమును సూచింపక యట్లు 'చరిత్రము-చరిత్ర' మున్నగు చోట్లఁ బాక్షిక మువర్ణస్థితిని 'చదివెదన్, చదివెద' మున్నగుచోట్లఁ బాక్షిక నకారస్థితినిమాత్రమె సూత్రించిరని గ్రహింపనగును.

" చరిత్రాదుల మువర్ణకంబునకుఁ లోపంబు బహుళంబుగానగు (బాల.తత్స. ౫౮ సూ)" "అవసానఁబున ద్రుతంబునకేని ద్రుతస్వరంబునకేని లోపంబు బహుళంబుగానగు (బాల సంధి ౨౦ సూ.)."

ఆంధ్ర వ్యవహారస్థములగు " చరిత్రం " మున్నగు చోటులందలి బిందువు నపభ్రష్టముగా నుపేక్షించినను నాంధ్రవైయాకరణు లనుకృతిలో సంస్కృతశబ్దముల తుదిని బిందుపరిణామము నంగీకరించి యున్నారు.

"శబ్దానా మంత్యభాగేషు । యోనుస్వారః ప్రదృశ్యతే । తస్యాచి పర తో మః స్యా । త్సర్వత్ర కవిసమ్మతేః ॥ " (అధర్వణకారికావళి)

ప్రాకృతభాషలో ధారాళముగాఁ దత్సమముల తుదిని బిందుస్థితి యంగీకరింపఁ బడియున్నది.

"బిందుల్" (౧-౧-౮౦) శబ్దానామంత్య మకారస్య నిత్యం బిందుః స్యాత్. లోపాపవాదః-రామం (రామమ్). (షడ్భా. చం.)

కర్ణాటభాషలో నకార మకారములు రెండిటికిని బిందుస్థితి సూత్రింపఁబడి యున్నది.

"మనయోర్బిందుః" (కర్ణాటభాషా భూషణము) అవసానమందలి మకార నకారములు బిందువుగ మాఱును. అవన్ = అవం. (వాఁడు) బింకమ్ = బింకం = (బింకము.)

(౩౭౧)—పయి నుదాహరించినరీతి నవసానమునందును బదాంతర సంధియందును మాత్రమెగాక పదమధ్యమందును వర్గపంచమ పూర్వక వర్గాక్షర సంయోగములోని మొదటి వర్గపంచమరూప వ్యంజనమును వక్తలు దేశకాలాభ్యాస భేదములచేఁ బూర్వాక్షరాంగముగ నుచ్చరించుటయు నట్టి యనునాసికములు వెనుక నుదాహరించినరీతి నుచ్చారణ సౌలభ్యాపేక్షచేతి ననుస్వార రూప పరిణామమునందుచు నతోధిక సౌలభ్యాపేక్షచేతఁ దేలిపో వుచుఁ గాలక్రమమున లోపించుటయు సంభవించునని యెఱుంగనగును. కావుననే కొన్ని శబ్దము లొక భాషలో సానునాసికములుగ లేక పూర్ణాను స్వారయుతములుగి వాడఁబడుచు భాషాంతరములలో నిరనునాసికములుగ లేక నిర్బిందుకములుగను లేదా సార్ధబిందుకములుగను వాడఁబడుట సంభవించు చున్నది. మఱియు నొకటఁ బాక్షిక బిందుకత్వమును దుగల. అట్టి శబ్దములను వెనుక నుదాహరించిన ౩౫౬ విషయములోని పట్టికనుండి యేర్చి యిట స్పష్టతకై చూపుచున్నాను.

తెలుఁగు	తమిళము	కన్నడము	సంస్కృతము	వివరణము
అడఁగు, అడంగు, అణఁగు, అణంగు	అడఙ్గు	అడఙ్గు, అడంగు		[మయినది.
అనుఁగు, అనుంగు	అణుగు	అణుగు		త. దేవతాస్త్రీ, తె. క. ప్రియ
అరఁగు, అరంగు	అరఙ్గు	...		త. చిన్నగద, తె. వితర్ది
అలఁగు, అలంగు	అలఙ్గు	అలుగు	...	తె. శోకించు, త. క. చలించు
అలుఁగు, అలుంగు	అలకు	అలగు		కత్తి, బాణాగ్రము
ఈఁదు	నీన్దు	...	...	నీటిలో మీఁదికి దేలు
ఎఱఁగు, ఎఱంగు	ఇఱఙ్గు	ఎఱగు	...	నమస్కరించు
ఏఁడు	యాణ్డు	...	...	సంవత్సరము
ఏఁబది	ఐమ్బదు	ఐవత్తు	...	
ఒడఁగూడు, ఒడంగూడు	ఉడన్కూడు	ఒడకూడు		
ఒడఁబడు, ఒడంబడు	ఉడన్పడు	...		
ఒదుఁగు, ఒదుంగు	ఒదుఙ్గు			
కడఁక, కడంక	...	కడంక. కడఙ్క	...	ఉత్సాహము
కడఁతి, కడంతి	కిరన్ది	...	గ్రన్థి	పుండు
కవుంజు, కవుఁజు	...	కవిఞ్జు, కవింజు	కపిఞ్జలము	
కరంగు, కరఁగు	కరై	కరగు		

కలంగు - కలఁగు	...	కలఙ్కు, కలంకు		
కలుంజు - కలుఁజు	కలుఙ్గు	...	...	వాలుగొమ్ము
కాఁక	కాఙ్క			
కీఁచు	కీచ్చు	కీచు		
కుండ	కుడమ్	...	కుండము	
కుఱంగలి, కుఱఁగలి	కుఱుకల్			
కొఱంత, కొఱఁత	...	కొఱతె		
గూఁడు	కూడు	గూడు		
గొజ్జెంగ, గొజ్జెఁగ	...	గొజ్జిగె		
గోఁగు	కోఙ్గు	..	...	కొండగోఁగు
గోరంట, గోరఁట	...	గోరణ్టె, గోరంటె	కురణ్టకము	
చాఁదు	చాన్దు	సాన్దు, సాంధు	...	మర్దించు
చీఁదు	చీన్దు	...	...	నాసిక శోధించు
చూఁడు	చుడు	సూడు	...	కాల్చు
చెన్నంగి, చెన్నఁగి } చెనంగి, చెనఁగి }	తేఙ్గు			
చెఱంగు, చెఱఁగు	...	సెఱఙ్గు, సెఱంగు		
చెలంది, చెలఁది	చిలన్ది	...	...	సాలెపురుగు
చేఁదు		సేదు	...	నీరు చేదు
జినుంగు, జినుఁగు	చిణుఙ్గు	జినుఙ్గు, జినుంగు		

తెలుఁగు.	తమిళము	కన్నడము	సంస్కృతము	వివరణము
తేకు - ఱేఁకు	తేక్కు	తేఁగు, తేజు		
తాఁకు	తాక్కు	తాగు		
తాఁడి	తాన్ఱి			
తీఁట	తినవు	తీన్తె, తీఁటె		
తూఁగు	తూఙ్గు	తూఁగు		
తూఁట. తుఁట	తుణ్డు	తుఁడు		
తేఁకువ	తేఙ్గు	..	...	తె. భయము. తమి. దుఃఖించు
తొడఁగు, తొడఁగు	తొడఙ్గు	తొడగు	...	ఆరంభించు
తొలంకు, తొలఁకు	తుళఙ్గు	తొళగు	...	ప్రకాశించు
తొలంగు, తొలఁగు		తొలగు		
తోఁక	తోకై	సోగె	...	తమి. నెమిలిపురి
తోఁట	తోట్టమ్	తోట్ట, తోంట		
తోఁడు	తోణ్డు	తోడు	...	పెల్లగించు
తోఁపు	తోప్పు	తోపు		
త్రేఁచు	తేక్కు	తేగు		
దాఁటు	తాణ్డు	దాంటు, దాణ్టు		

దూఁటు	తూణ్డు	దూణ్టు, దూంటు	.	తె. పొడుచు. త. ఎగఁద్రోయు,
ద్రోఁటి,	తోట్టి	దోణ్టి, దోంటి	.	[క. అతిక్రమించు
నడుంకు, నడుఁకు	నడుఙ్గు	నడుఙ్గు, నడుంగు, నడుగు	...	కంపించు
నలంగు, నలఁగు		నలుగు	...	కృశించు
నాఁగలి	ఞాఞ్జిల్	నేగిల్	లాఙ్గలము	[(తె ౨-పోవు.)
నీఁగు	నీక్కు, నీఙ్గు	నీగు	...	తె. నివర్తిల్లు, ౧ త. క. విడుచు
నూఁకు	నూక్కు	నూఙ్కు, నూంకు	.	త్రోయు
పలుంగు, పలుఁగు	పళిఙ్గు	పళికు	స్ఫటికము	
పాఁచి	పాచి	...		శైవలము
పాఁడి	పాడి	పాడి	...	తె. పాలుగల్గుట. త. క. వ్రజము
పెనంగు, పెనఁగు	పిణఙ్గు	పెణగు		
బలంగము, బలఁగము		బళగ		
బీఁట	విడర్	బీడ		
బెడంగు, బెడఁగు	విడఙ్గు	బెడంగు		
మండేంగ, మడేఁగ	...	మండిగె		
మడంగు, మడఁగు	మడఙ్గు			
మడంత, మడఁత	మడిప్పు	మడితె		
మఱుంగు, మఱుఁగు	మఱుక్కు	మఱుగు		[క్లేశించు. క. శయనించు.
మలంగు, మలఁగు	మలఙ్గు	మలఙ్గు, మలంగు		తె. ప్రక్కకు తిరుగు, త.
మలుంగు, మలుఁగు	మలఙ్గు	...	. .	మత్స్యవిశేషము

తెలుఁగు	తమిళము	కన్నడము	సంస్కృతము	వివరణము
మసంగు, మసఁగు	మయఙ్గు	మసగు	...	విజృంభించు
మాఁగు	మాఙ్గు	మాగు		
మాఁడు	మాణ్డు	బాడు	...	త. చచ్చి
మావంతి, మావఁతి		మావంతం		
మీఁదు	మీదు			
మునుంగు, మునుఁగు	మునుకు	మునుంకు		త. క. ఆచ్ఛాదించు
మూఁగ	మూఙ్గై	మూగ	మూకుఁడు	
మేఱుంగు, మెఱుఁగు		మిఱుగు		
మోఁకాలు	ముழఙ్గాల్	మొణగాలే		
మోఁదు	మోదు	మోఁదు		
మ్రోఁగు	ముழఙ్గు	మొళగు,	మృదంగము	
లాఁగు		లాగు	లంఘనము	
వీఁగు	వీఙ్గు	బీగు		తె. గర్వించు, త. క. అధిక [మగు
వెఱుంగు, వెఱఁగు		వెఱగు	...	
వెలుంగు, వెలుఁగు	విళఙ్గు	బెళగు		
వేఁగి	వేఙ్గై	బఙ్గ	వ్యాఘ్రము	
వేఁట	వేట్టై	బేణ్టె, బేంట		

వేఁడు	వేణ్డు	బేడు		
వేసంగి, వేసఁగి	...	బేసగె	వైశాఖ	
సంపంగె, సంపఁగె	సమ్పకమ్	సమ్పగె, సంపగె	చమ్పకము	
సరింబడు, సరిఁబడు	సరిప్పడు	సరిపడు		
సాఁకు	తాఙ్గు	సాకు		[శుష్కించు
సురుంగు, సుళుఁగు	సురుఙ్గు	సొరగు		తె. మాయమగు, త. క.
సోఁకు	..	సోఙ్కు, సోంకు		

ఇది యనుస్వార ప్రకరణము.



నన్నయాథర్వణీయము

V. అంతస్థ ప్రకరణము.

చిం - లఘవోఽలఘవశ్చేతి, ద్వేధాంతస్థా స్విదంతి శాస్త్రారః ।
అన్యేన్యవ్యాకరణ, స్పష్టా రస్త్వత్ర గృహ్యతే ద్వివిధః ॥

వైయాకరణపారిజాతమనెడి

సీతారామపండితీయ వ్యాఖ్య

V. అంతస్థ ప్రకరణము.

(322)—వ్యాఖ్య - లఘవ ఇత్యాది:—శాస్త్రారః = లక్షణకర్తలు, అంతస్థాన్ = యరలవలను, లఘవః = లఘువులనియు, అలఘవశ్చ = అలఘువులనియు, ద్వేధా = రెండువిధములుగా, విదంతి = ఉచ్చారణమునుబట్టి తెలిసికొనుచున్నారు. అన్యే = రేఫేతరములగు నంతస్థములు, అన్యవ్యాకరణ స్పష్టాః = ఆంధ్రేతరములగు సంస్కృత ప్రాకృత వ్యాకరణములందు, విశదములై యున్నవి. రేఫస్తు = రేఫముసైతము, అత్ర = ఈ యాంధ్రభాషయందు మాత్రము, ద్వివిధః = రెండువిధములై యున్నది. తు శబ్దమహిమచే యలవలును నాంధ్రమున ద్వివిధము లయి యున్నవని గ్రహింపనగును. 'నాన్యేషాం వైధర్మ్యగ' మిత్యాది సూత్రముచేత గ్రంథకర్త వానిద్వైవిధ్యమును ముందు విశదీకరించుచున్నాఁడు.

(323)—"యవలకు హలి సర్వేషా మితి సూత్రమునందుఁ బాణినీయములో రెండువిధము లాయెను" (బాలసరస్వతీయము) "యవలు రెండు విధములైనందునకు "హలి సర్వేషాం" "భో, భగో, అఘో, అ, పూర్వస్య లఘ్వ లఘూచ్చారణస్య యకారస్య లోపస్స్యాద్ధలి సర్వేషాం మతేన భో దేవాః, భో లక్ష్మీః, భో విద్వద్బృంద, భగో నమస్తే, అఘో యాహి, దేవా నమ్యాః" (అప్పక. ౨ ఆ. ౧౭౩ ప) అని యిట్లు బాలసరస్వత్యప్పకవులు సంస్కృత వ్యాకరణమునందలి యవల ద్వైవిధ్యము నుదాహరించిరి. కాని యీ సూత్రములో వకార ప్రసక్తియే లేదు. ఈ పాణిని సూత్రమునొద్దఁ దత్త్వబోధినిలో నీ క్రిందిరీతిని వ్రాయఁబడి యున్నది. "యకారస్యేతి వకారస్తు నానువర్తతే, భో, భగో, అఘో, అపూర్వస్య అసంభవాత్ ..." (తత్త్వబోధినీ

వ్యాఖ్య) 'భో, భగో, అఘో, అ' అనువానికిఁ బరమగు లఘ్వలఘు యకారములకు హల్లు పరమగుచుండఁగా లోపము సర్వసమ్మతముగ నగునని పై సూత్రమున కర్థము. అట్టివానికిఁ బరమందు వకారస్థితికే ప్రసక్తి లేమింజేసి వకారమున కాసూత్రమున ననువృత్తియే లేదని పయి తత్త్వబోధినీవాక్యమున కభిప్రాయము. పయి సందర్భమునుబట్టి సంస్కృత వ్యాకరణమునందలి లఘుప్రయత్నతర యకార వకారములను జూపుటంగో బాలసరస్వత్యప్పకవులు "హలి సర్వేషా" మ్మనుసూత్రము నుదాహరించుట సరికాదని విశదమగుచున్నది. ఆ సూత్రము కేవల యకారముయొక్క లఘ్వలఘుతలస్థితి కుదాహరించిన నుదాహరింపనగును. ఇఁక "వ్యోర్లఘు ప్రయత్నతర శ్శాకటాయనస్య. (౮-3-౧౮) వృత్తి:—పదాంతయో ర్వకార యకారయో ర్లఘూచ్చారణౌ వయా, వాస్తోఽశిపరే" (దేవా యిహ,అసా వాదిత్యః) అను చోటి యవలు రెండును లఘువులు నలఘువులును గావచ్చును గాన నీ సూత్రము నుదాహరించుట యుక్తము. పై సూత్రమున లఘుప్రయత్నతర మనుటచేతఁ బ్రయత్నలాఘవాతిశయము వ్యక్త మగుచున్నది.

అహోబలపండితుఁడు పై సూత్రమునె యీక్రిందిరీతి నుదాహరించియున్నాఁడు. "అంతస్థాన్ = యరలవాన్, లఘవః అలఘవశ్చేతి ద్వేధా, విదంతి = జానంతి ... ...నన్వేతేషాం వర్ణానాం లఘుత్వం గురుత్వంచ కుత్ర కుత్ర ప్రసిద్ధ మిత్యాశంక్యాహ - అన్యేష్వితి ... ...వ్యోర్లఘు ప్రయత్నతరశ్శాకటాయన స్యేతిపాణినీయ సూత్రే యవయో ర్లఘ్వలఘు భేదేన ద్వైవిధ్యం స్పష్టమ్" (అహో ౧౮౭ పుట.) (అలఘు రలలను గురు రలలనియు నన్నయాథర్వణులు సైతము వ్రాసియున్నారు - "దంత్యచజౌ గురురలౌచ బిందుయుతౌ" (ఆంధ్రశబ్ద చింతామణి) "లఘు ర్భవేద్గురుః కుత్రచి ద్గురుశ్చ లఘు ర్భవేత్ ... ..." (వికృతి వివేకము ౮౩౮ వి.)

(౩౭౮)—ఇఁక లకారద్వైవిధ్య విషయమున నీక్రిందిరీతిని బాలసరస్వత్యప్పక వ్యహోబల పండితులు ప్రమాణమును జూపియున్నారు.

"లకారము 'లోళః' అను ప్రాకృతి వ్యాకరణసూత్రమందు రెండువిధములయ్యెను" (బాలసరస్వతీయము.) "లకారము రెండువిధము లైనందునకు వాల్మీకిసూత్రము - 'లోళః పైశాచ్యామ్'" "లకారస్య ళఃస్యాత్ - ముకులస్య ముకుళః - గలస్యగళః - ప్రలయస్య ప్రళయః" (అప్పక. 2 ఆ. ౧౭3) (మ. రా. శ్రీ. రావుసాహెబు గిడుగు వేంకట రామమూర్తి పంతులు గారు నవరించిన వావిళ్లవారి ముద్రణము ౧౯౩౮ సం.)

“ లస్య ద్వైవిధ్యం లోళ ఇతి వాల్మీకీయే సూత్రే స్ఫుటః ” (అహో. ౧౪౮ పుట).

తొలికి సంస్కృతభాషలోని యలఘులకారమె (ఇది మహారాష్ట్రిమున్నగు వానిలో వ్యాపించినది) పైశాచీ ప్రాకృతమున లఘువుగా మాఱు నని పయి వ్యాఖ్యలకు విరుద్ధముగ ‘లోళ’ ఇత్యాది సూత్రమున కర్థముచేయుట మున్నగు నిపుణులు లేఖలకు విపులముగా వ్రాయఁబడి యుండుటచే (౨౪౯-౨౬౦ వి) నిట మఱల వివరింపనైతిని.

“నాన్యేషాం వైశేష్యం, లఘ్వ లఘూనాం యయోస్తు నిత్యం స్యాత్” అను చింతామణికారిక లఘ్వలఘువు లగు నంతస్థములకు యతిప్రాసమైత్రి నాంధ్రమున నుపదేశించుచుండుట వలనఁగా నాంధ్రభాషలో నంతస్థములు నాల్గిటికిని ద్వైవిధ్యము గల దనుట నన్నయభట్టాభిప్రేతమే యనుటకు సందేహము లేదు. కాని యాతఁ డేయే స్థలములందలి యంతస్థములు లఘువులో యేయే చోటులలోని యంతస్థము లలఘువులో యను విషయమును సాకల్యముగా నుపదేశించి యుండలేదు. “యశ్రుతి మార్యా లఘుయం ప్రవదంతి ప్రాణతః పరం ప్రాణమ్” అను చింతామణిసూత్రముచేత నొక్క లఘు యకారస్థలమును మాత్ర ముపదేశించి యున్నాఁడు. ఇందలి ‘ప్రవదంతి’ అను దానినిబట్టి చూడఁగా సంస్కృతప్రాకృతానుసారముగాఁ దెల్గునఁ బ్రాణసంధిలోని యకారమును లఘుయకార మనుచున్నారేగాని యట్టి యుచ్చారణభేద మగపడ లేదని యాతఁ డుద్దేశించినట్లు వ్యక్తమగుచున్నది. సంస్కృతవ్యాకరణములోఁ జెప్పఁబడిన (౫౦౫ - ౫౨౧ వి.) లఘుయవల యుచ్చారణభేదము నయితము చిరకాలము క్రిందటనే యంతరించెననుటలో సందేహము లేదు. ‘యశ్రుతిమ్’ అనుచోటి శ్రుతిశబ్దమునకు గీర్తిశేషు లగు వేదము వేంకటరాయశాస్త్రుల వారు వేఱువిధమునగా వ్యాఖ్యానమును జెప్పియున్నారు. ఈ విషయము ముందు వివరింపఁబడును. (౫౧౩ వి.)

౩౨౫—“ నాన్యేషాం వైధర్మ్య ” మిత్యాది సూత్రముచే లఘ్వ లఘు యవలకు యతిప్రాసమైత్రి వెలయుచుండుటచేత నేయే చోటులందలి యవలు లఘువులో యేయే చోటులందలి యవ లలఘువులో యనువిషయమును వివరింపవలసిన యావశ్యకత లేదు. (లఘ్వలఘు రలలను వాని యుచ్చారణమునుబట్టియే తెలిసికొనవచ్చును.) అట్లయినను నాంధ్రమున స్వరసంహితలో సంధిప్రకరణమున లఘు యకారాగమము నెట్లును జెప్పవలసియే యుండుట చేత నద్దాని నిచటఁ బ్రసంగవశమున వివరించినవాఁడయ్యెను.

'యశ్రుతి రః' (౧-౩-౧౧) "ప్రాయోలు గిత్యాదినా కాదీనాం లోపే సతి యోవశిష్యతే అవర్ణః సః అవర్ణాత్పరో లఘుప్రయత్నతర యకారశ్రుతిర్భవతి" (షడ్భాషాచంద్రిక) అని యిట్లు ప్రాకృతమున 'అ' వర్ణద్వయమధ్యమున మాత్రము లఘుతర యకారశ్రుతి గల దని చెప్పఁబడి యున్నది.

స్వరసంహితలో యకారాగమమె గాక వకారాగమము వచ్చుట సయితము తమిళ కర్ణాటములలో విపులముగఁ గలదు. కాని యట్టి యావలు లఘువులని వేఱుగా నందుఁ జెప్పఁబడ లేదు. ఆంధ్రమున నట్టి వకారము మిక్కిలి యరుదై యున్నది.

(౩౭౬)—ఇఁక "నాస్యైషా" మిత్యాది సూత్రము చొప్పునఁ దెలుఁగునఁ గల దని నన్నయభట్టుద్దేశించిన లఘువకార మెద్దియై యుండు నని యాలోచింపవలసి యున్నది. "వ్యోర్లఘుప్రయత్నతరః శాకటాయనస్య" అను సంస్కృత వ్యాకరణసూత్రమునఁ జెప్పఁ బడిన లఘువకారమె తెలుఁగున ననుకరణాది రూపమున రావచ్చు నని యాతఁడు తలంచి యుండిన నుండవచ్చును. లేదా "తిరువారాధనము (పాండురంగమా. ౩ ఆ.) రవుతు, చవితి (౭౯. IX. వి.) కోవెల (కోవిల? కో=రాజు; ఇల్) మున్నగు చోటులందుఁ గ్వాచిత్కముగఁ దెలుఁగున నగపడుచున్న స్వరసంహితలో నుచ్చారణసౌకర్యార్థము వచ్చెడి వకారము నుద్దేశించి యుండు నని యూహింప నగును.

'యశ్రుతి మార్యా లఘుయం ప్రవదంతి ప్రాణతఃపరం ప్రాణమ్' అను చింతామణి సూత్రము చొప్పునఁ బ్రత్యేకస్థితిలో స్వరముగ వినఁబడుచు సంధిలో యకారశ్రుతి గల 'హరి + అతఁడు=హరి యతఁడు' మున్నగు స్థలములలోని యకారమె లఘుయకార మనిపించుకొనును గాని తత్తుల్యన్యాయమున 'తిరు + ఆరాధనము = తిరువారాధనము' మున్నగు పదాంతస్థలములలోని వకారము మాత్రమె లఘువకార మనిపించుకొనుఁగాక. రవుతు - చవితి - మున్నగు రూఢశబ్దములలోని పదమధ్యస్థలములందలి వకార మెట్లు లఘువకార మనియు స్వరసంధిజాత మనియు నిర్ణయింప నగును? అట్లే నిర్ణయించినయెడలఁ బదమధ్యస్థములగు గడియ, డిగ్గియ మున్నగు చోటులలోని యకారములు సయితము లఘుయకారములే యనవలసివచ్చును గదా" అని శంకింపఁ జనదు. ఇది యిష్టాపత్తియె యగుటచేత నీశంక నిరస్త మగుచున్నది. 'ఘటిక = గడి + అ = గడియ, దీర్ఘిక = డిగ్గి + అ = డిగ్గియ' అని యిట్టి వ్యుత్పత్తి గల గడియ మున్నగు శబ్దములలోని యకారము లఘువనుటలో విప్రతిపత్తి లేదు. అట్లె 'చతుర్థి = చ + ఉతి = చవుతి, రాహుత్తుఁడు = ర+ ఉతు = రవుతు' మున్నగుచోటులందును స్వరసంహితలో నిల్చిన వకారరూప స్వర వ్యవధాయకవర్ణము లఘు వనుటలో విరోధ మేమియు నగపడదు.

తత్సమేతరవిషయక మగుటచేఁ జింతామణి చెప్పలేదు గాని నన్నయభట్టే తఱచుగాఁ బ్రయోగించిన 'గెలువన్ పిలువన్' (గెలు + అన్, పిలు + అన్ చకారలోపమున) మున్నగుచోటుల వకారమును స్వరవ్యవధాయకమె యని చెప్పవచ్చును. కాఁగా నీక్రిందను విమర్శింపఁబడు వకారము ననఁగాఁ బ్రథమ మీఁది పకారమున కాదేశముగా వచ్చు వకారము నర్వాచీన వైయాకరణులు లఘువకారముగాఁ జెప్పుటకన్న "క్వచిద్గకారోవః" అను చింతామణి సూత్రముచొప్పున వచ్చెడి "చివురు" మున్నగు చోటులలోని యాదేశ వకారమును లఘువకారముగాఁ జెప్పియుండినయెడల నంతకన్న యుక్తి యుక్తముగా నుండెడిది. "చిగురు" మున్నగు చోటులలోని గకారము లోపింపఁగా నచట నేర్పడెడి స్వరసంహితలో నుచ్చారణ సౌకర్యార్థముగ వకారము నిల్చుచున్నది గాన నద్దానిని లఘువకార మనుట పయి నుదాహరించిన యవల లఘుత్వోపదేశసంప్రదాయమునకు మిక్కిలి యనుకూలముగానుండును. పాశ్చాత్యపండితు లంతస్థముల నర్ధాచ్చు లనుట యిట్టి యవల యందు సార్థకమై యున్నది. ఇరువురు, మూవురు మున్నగుచోటులలోని వకారము కేవలము స్వరసంహితలో వచ్చిన వ్యవధాయకవర్ణమె యనుటకుఁ దమిళ కర్ణాటములు ప్రబలసాక్షులై యున్నవి గదా.

బాలసరస్వత్యహోబలపండితులు పయిరీతిని జెప్పక "గసడదవాఃస్యు" రిత్యాది సూత్రముచేఁ బ్రథమమీఁది పకారస్థానమున నాదేశముగ విధింపఁబడిన వకారమును లఘువకారముగా నుదాహరించిరి. "ప్రథమాంతము మీఁద నున్న పకారమునకు వచ్చిన యాదేశ వకారము లఘు వకారము" (బాలసరస్వతీయము, లఘువ్రాఽలఘువ ఇత్యాది సూత్రటీక).

"గసడదవాః స్యురితి సూత్రేణ పస్య యో వకారః సోఽత్ర లఘువకారః.- సచ 'అతఁడు వలికె, నిత్యాదౌ' స్ఫుటః" (అహో ౧౮౮ పుట.) ఇట్లుచెప్పి 'గెలువన్ పిలువన్ చివురు' మున్నగు చోటులలోని యాదేశ వకారము నేల చెప్పరైరో తెలియకున్నది.)

అప్పకవియు నిట్టి ప్రథమమీఁది పకారస్థానమున వచ్చిన వకారమునె 'లఘువకారముగాఁ బయి చింతామణిసూత్రపు వివరణ సందర్భమున నుదాహరించెను.

తే. గీ. పాలుపడి నిల్చు లాఁతివా, (ఇది కర్త) ప్రాసమునకు
జాతివాకు సవర్ణమై శంక లేక
యతికిఁ బంచమ వర్గాద్య మగుటఁ జేసి
చెల్లును వకారమునకు లక్ష్మీభుజంగ.

తే. గీ. అవని తనయునిచేతఁ బట్టువడి యున్న
పడుచుకొమ్మలఁ హరి చెట్టవట్టి యేలెఁ
దవిలి పదియాఱువేవురు దమకుఁ దాము
మేలువాఁ డని తను నిచ్చ మెచ్చికొనఁగ.

తే. గీ. లాఁతి జాతికి వడికి నిల్పఁ దగు ననుచు
సూత్రమునఁ జెప్పలే దని చూడ వలదు
నన్నయార్యుఁడు పంచమామ్నాయమునను
నిలుపు లక్ష్యంబులకు మాఱు వలుక వశమె.

(లాఁతివా = ఆదేశభూత లఘువకారము. జాతివా = అలఘు వకార మనఁగా సహజ వకారము.)

"ఉ. భానుతకీర్తి బ్రాహ్మణుఁడు వుట్టఁగ దోడనె పుట్టును త్తమ। జ్ఞానము ...
(ఆది ౧ ఆ. ౧౫౭ ప.) (అప్పక. ౨ ఆ ౨౪౯-౨౫౨ ప.)

పయిపద్యములలో మొదటిపద్యము నాల్గవచరణములోని 'చెల్లును' అనుచో 'చెల్లదు' అనియు, మూఁడవపద్యము మొదటిచరణమునందలి 'తగు ననుచు' ననుచోట 'తగ దనుచు' అనియు నున్న ప్రామాదిక పాఠముల నాశ్రయించి యప్పకవీయ పీఠికా కర్త (క్రీ. శ. ౧౯౨౭ వావిళ్ల వారి ముద్రణము) లఁ చటి యప్పకవీయసందర్భము కేవలము నసంగతముగ నున్నదని వ్రాసియున్నారు. (పీఠిక XII) అట్టి పాఠములు లేఖకాది ప్రమాద కృతము లనుట కప్పకవి యిచ్చిన "పడుచుకొమ్మల హరి చెట్ట వట్టి యేలె" "భానుతకీర్తి బ్రాహ్మణుఁడు వుట్టఁగ" అను నుదాహరణములె ప్రబల నిదర్శనములై యున్నవి. అట్లె యప్పకవి యభేదవర్గయతి నంగీకరించి యుదాహరించిన తృతీయాశ్వాసమునందలి లక్ష్య లక్షణములును - [అప్ప. 3. ఆ. ౧౦౦-౨ ఆ. ౨౫౨ ప.] క. ... ...పరమధ్యానో । పరతేంద్రియవృత్తి నున్నవాని శమీకుఁ. (ఆది. ౨ ఆ. ౧౭౨ ప.) క. కోరి యనేకయుగంబు లపారతపోయుక్తులైనవారికిఁ బడయన్. [అరణ్యా. ౧ ఆ. ౩౭౧ ప.]- ప్రబల నిదర్శనములు కానోపును. పవర్గముతోడనే జాతివాకే మైత్రి యున్నపుడిఁక 'ప'కారజన్య మగు లాఁతివాకును జాతివాకును మైత్రియుండుట కైముత్య న్యాయసిద్ధము గదా. పీఠికాకర్త లప్పకవి యుదాహరించిన యభేద వర్గయతి యుదాహృతులలోఁ బాఠభేదములు గల వని పీఠికలో వ్రాసియుఁ దృతీయాశ్వాసమునందలి యా సందర్భమున నట్టి పాఠ భేదములను

ఱాపరైరి. మఱియుఁ బ్రాచీనకాలమున గ స డ ద వాదేశము నిత్యమె యై యుండుటంజేసి వీరికాకర్తలు పవయతికై యుదాహరించిన "వేణి సరస్వతి పెన్న మైరావతి" యను సీసపద్యభాగమునందలి (సభా. ౧ ఆ. ౭౧ ప.) పెన్న యనుచోట "వెన్న" అనియే యుండఁదగి యుండుటచేత నది జాతి వారును లాంతివారును నన్నయచేసిన యతిమైత్రి కుదాహరణ మనఁదగును. కాఁగాఁ బీరికాకర్తలు "ఉచ్చారణలో పవలకుంటు" లాంతిజాతివాలకు మైత్రి యెక్కువగానే యున్నది. అయితే వీరిమైత్రి గల పద్యము నన్నయభారత మందు మాకు కనబడలేదు" అనుట సరికాదనక తీర కున్నది.

పై సంశ్లేషము దోష్పుగఁ బై నుదాహరించిన పాలుపడీత్యాది పద్యములలో నా చేసిన సవరణలు సంభావ్యములును, సుసంగతములును నగుటచే నవియే గ్రంథకర్తృప్రయుక్తములై యుండు ననుటకు సందేహము లేదు. ఇఁక నట్టిచో నపపాఠము లేల కలిగియుండునో యాలోచింపవలసి యున్నది.

లఘ్వలఘు వకారములకు యతిప్రాసములు రెంటను మైత్రి యున్న యెడలఁ బై పాలుపడీత్యాది పద్యమునందు వానిమైత్రిని వేర్వేఱ నుపదేశింపనేల యని యెవ్వరేని పాఠకులు శంకించుకొని యచటఁ బ్రాసమునకు మాత్రమె మైత్రి గల దనియు యతికి లే దనియు గ్రంథకర్తృహృదయమై యుండు నని సాహసించి పెద్దలయి యపపాఠములను గల్పించి యుందు రని లోఁచుచున్నది. కాని యచట నట్లు యతిమైత్రిని వేఱుగను ప్రాసమైత్రిని వేఱుగను చెప్పుటవి "పాలుపడీ"త్యాది పద్యమునఁ జెప్పుటకుఁ గారణము లేక పోలేదు. పాలుపడీత్యాది పద్యసందర్భమునకు ముందటిభాగమున లఘ్వలఘు వకారముల నైక్యమును బ్రమాణములను జూపుచు నప్పకవి యీ క్రింది ప్రాచీన లక్షణగ్రంథపద్యముల నుదాహరించి యుండెను.

క. ... ...మకారలవములను నేస
క్షరములు తమతమకె వళ్లు కమలాధీశా. (కవిజనాశ్రయము.)

క. ధర నెక్కటి వళ్లై చను
లరమఱవలు వానిలోఁ దొలంగక లాకుక్
సరి శా యని విశ్రమవే
శ రమాధిప రెండునుం గలసి వర్తించుస్. (అనంతుని ఛందము.)

క. లరమఱవ లేకతర వళు
లరయఁగఁ దమతమకె కవుల యనుమతి వళులై

పరఁగు ... ... (కావ్యాలంకార చూడామణి.)

(అప్పక ౨ ఆ. ౨౩౬. ప. మొ ౨౩౭. ప. వ)

పై ప్రాచీనలక్షణ గ్రంథకర్త లవిమర్శితముగ వకారమునకు సైత మేకతరయతి నంగీకరించుట సరియై యుండ లేదు. లాఁతివాకే గాక జాతి వాకు సయితము పవర్గముతోడి యతులు ధారాళముగా నన్నయ భారత భాగముననే వెలయుచున్నవి. అట్లగుటనే యప్పకవి యట్టి ప్రయోగములలోఁ గొన్ని యుదాహరించి యభేదవర్గయతి నంగీకరించినవాఁ డయ్యెను. (అప్పక 3 ఆ. ౯౮ ప. ౧౦౩ ప.) కావుననే "పాలుపడు" త్యాది పద్యమున సంధిగతప్రాసమున కెవ్వగను బ్రతిఘటించియే యుండునను "శంకయే లేక" జాతివాకును లాఁతివాకును మైత్రి ఘటిల్లు ననియు, నిఁక యతివిషయమున లఘు వకారముగా మాఱని పంచమ వర్గాద్యమగు పకారమునకే జాతివాతో యతి యుండుటంజేసి యట్టి పంచమవర్గాద్యమూలక మగు లాఁతివాకు మైత్రి చెల్లుననుటయు విరుద్ధము కా దనియు వేర్వేఱఁ జెప్పియుండుట సుసంగతమై యున్నది. ఇఁక "నాన్యేషాం నైకత్వ"మిత్యాది సూత్రము ప్రాసమైత్రిని మాత్రమె బోధించుచున్నదనియు జాతివాకును లాఁతివాకును యతి మైత్రియుఁ జెల్లు నని ప్రత్యేకముగఁ జెప్పకపోవుటచే నా సూత్రము చెప్పమింజేసి వకారమున కేకతరయతి నంగీకరించెడి లక్షణకర్తల యనుల్లేఖమున యతి మైత్రి చెల్లదనియుఁ జెప్పరాదా యని శంకింపఁజను గనిన, యతిమైత్రిని నన్నయ యే ప్రయోగించి యుండెననియు, "గీ॥ లాఁతిజాతికి" త్యాది లక్షణ పద్యములోడను, "ఉ. భూనుతకీర్తి" త్యాది లక్ష్యములోడను నప్పకవి విశదపఱచి యున్నాఁడు. భూనుతకీర్తి త్యాదిపద్యము నందలి 'బ్రాహ్మణుఁడు వుట్టఁగ' అను చోటె లాఁతివాకును జాతివాకును నభిన్నమగు బవర్ణమును సంబంధించిన భవర్ణముతో యతిమైత్రి ప్రయుక్త మగుటంజేసి జాతివాతోడి యతిమైత్రి కైముత్యన్యాయసిద్ధమగుచున్నది గాన నీ లక్ష్యము నుప్రసక్తమై యున్నదనుటకు సందేహము లేదు.

కాని యప్పకవిచెప్పిన చొప్పున నిట్టి వకారము లఘు వనుటలో యుక్తియేమియు నగపడదు. వకారము పరుషమేదైనను దజ్జన్య వకారమును బలుకుటలో సహజ వకారము కన్న లాఘవమేమియు నగపడదు గదా. స్వర సంహితలో నాగమముగ నిల్చు వకారమన్ననో యకార తుల్యన్యాయమునఁ బ్రాచీన కాలమందైనను లఘువుగా నుచ్చరింపఁ బడెడి దనుకొనుటకుఁ గొంత యవకాశ మగపడుచున్నది. పకార వకారములు రెండును నోష్ఠ్యములే యగుటచేత, 'ప'కారముచోట వకారము వచ్చుచున్నదనియే చెప్పనగునుగాని

యచట 'ప'కారలోపము కలుగఁగా నచటి స్వరసంహితలో వకారము నిల్చి చున్నదని చెప్పుట సరికాదు గదా. ఇఁక సంధ్యభావస్థితిలో 'ప' కారముగను సంధివేళను వకారముగను నుండుటచేత నట్టి వకారమునకుఁ దక్కిన సహజ వకారములతో యతిప్రాసమైత్రి కుదురు పడుటకయి దీనిని లఘువుగా నంగీకరించుట యావశ్యకమని చెప్పుటకును వీలులేదు. ఛాందస్సంప్రదాయ సిద్ధ 'సంధి గతిప్రాసాం' గీకారముచేతనే యాదేశసరళములతోపాటుగను నాదేశ సకారముతోపాటుగను దీనికి సహజవర్ణముతో యతిప్రాసమైత్రి సిద్ధించును గదా.

(౩౨౨)—లఘుత్వ ప్రతిపాదన చరిత్ర విషయమున యవలకును రలలకును జాల వైజాత్యము కలదు. స్వరసంహితలో నాగమములుగా వచ్చుట ద్రావిడభాషలలో లఘు యవలకు మాత్రమే గలదు గాని లఘు రలలకు లేదు. ఉచ్చారణమున లఘు యవలకువలెనె లఘు రలలకును స్థానకరణ స్పర్శశైథిల్యము తుల్యమయి యుండుటచేతను, యవలతోపాటు లరలును నంతిస్థము లగుటచేతను నేకవిధమున వీనికి లఘుత్వము ప్రతిపాదింపఁ బడినదేగాని వీని కీవిషయమున సాజాత్యము లేదు. స్వరసంహితలో నుచ్చారణ సౌకర్యార్థముగ నిలుచుటచే నప్రధానములై లఘుతరముగఁ బలుకఁబడునవి లఘుయవలు. అలఘు రలల యుచ్చారణమున కన్నఁ దేలికయగు నుచ్చారణము గలిగిన కారణమున లఘువు లనఁబడుచున్నవి లఘు రలలు. అలఘు రలల యుచ్చారణమునకుఁ గలి యలఘుత్వమునకుఁ గారణము లీ వఱకుఁ గొన్ని చూపఁబడినవి. ఇంకను మున్ముందుఁ గొంతవఱకుఁ జూపఁబడును. అలఘు లకారోచ్చారణము ద్రావిడ మూర్ధన్య ళకార సాహార్క్యమున నేఁటికి లఘు లకారోచ్చారణముకన్న విజాతీయమై వెలయుచున్నది.

(౩౨౪)— అట్లయినను నుచ్చారణ భేదమంతరించిన లఘ్వలఘు యకారములతోపాటుగ నుచ్చారణ భేదమగపడుచున్న లఘ్వలఘు లకారములకును సంస్కృత లాక్షణిక మతానురోధమునఁ గావలయును నన్నయ భట్టారకుఁడు యతిప్రాస సాధర్మ్యము నంగీకరించి యున్నాఁడు. సంస్కృతమున యతిప్రాస నియమము లేకున్నను, శ్లేషయమకాది శబ్దాలంకారములపట్ల లఘ్వలఘు లకారములమైత్రి యంగీకరింపఁ బడియున్నది.

" సకలకలం పురమేతజ్జాతం సంప్రతి సుధాంశు బింబమివ" (సాహిత్య దర్ప. ౧౦. పరి. ౪౪. కా.) పట్టనము కలకల ధ్వనులతోఁ గూడియున్నది. చంద్రబింబము సకలకళలతోఁ గూడియున్నది. కావునఁ బట్టనము

చంద్రబింబమువలె నున్నదని యిందు నిర్వహింపఁ బడెను. ఇచటఁ గలకల శబ్దములోని లఘు లకారమునకును (చంద్ర) కళాశబ్దములోని యలఘు లకారమునకును నభేద మంగీకరింపఁ బడినదనుటకు సందేహము లేదుగదా. ఇట్టి సంస్కృత మహాకవిప్రయోగముల ననుసరించియే భోజరాజు కొన్ని వర్ణముల మైత్రి నీ క్రిందరీతిని వక్కాణించి యుండెను. 'తదుక్తం శ్రీభోజరాజేన' ('ఇచటఁ ద్రిభోజనే' యని శొంఠి భద్రాద్రిశాస్త్రిగారు ముద్రింపించుట శోచనీయము. లిఖితమాతృకలలో 'శ్రీభోజరాజేన' అనియే యున్నది).

రలయోర్లడయో స్తద్వల్లళయో శ్శసయోరపి।వబయోర్నణయోశ్చాంతే।
సవిసర్గావిసర్గయోః। సబిందుకాబిందుకయోః స్యా దభేదేన కల్పనమ్॥

(అహో. ౧౩౭ పు.)

నన్నయభట్టు పై వర్ణముల జంటలకుఁ జాలవఱకు యతిమైత్రి నంగీకరించి యత్యైక్యనియమముగల ప్రాసము విషయమునఁ బయివానిలో స్థానకరణ భేదములేని లఘ్వలఘు లకారములకు మాత్రమే మైత్రి నంగీకరించి యున్నాఁడు. మఱియు నలఘు లకారము చాలవఱకు ద్రావిడ మూర్ధన్య ళకారమువంటి యుచ్చారణము గలదియె యగుటచేత నుచ్చారణ సామ్య ప్రయోజనకమగు ప్రాసవిషయమున లఘ్వలఘు లకారములతో ద్రావిడ మూర్ధన్య ళకారమునకును దంత్యతాలవ్య చజలకువలెనే మైత్రి నంగీకరించినవాఁ డయ్యెను. ఆ. వె. సెల్లుఁ డట్లు నేలఁ ద్రెళ్ళిచెచ్చెరలేచి ... (భార. ఆది. ౨ ఆ. ౧౦౨ ప.)

ఇట్టి యభిప్రాయముగలవాఁడు కావుననే విభిన్నచరిత్రము గలదగుట చేతను స్థానకరణభేదము గలదగుటచేతను వర్ణాంతరముగఁ బేర్కొనఁబడినను ద్రావిడమూర్ధన్య ళకారమున కనఁగా వర్ణసమామ్నాయగత ళకారమునకు వేఱుగ లిపి నుపదేశింపక యలఘు లకారలిపితోనే గుఱుతింపఁ బడుఁగాక యని తలంచిన వాఁడయ్యెను.

అప్పకవ్యాదులును బయిప్రయోగముల ననుసరించియే లళలకు యతి ప్రాసమైత్రిని జెప్పియున్నారు.

తే॥ రేఫమునకు బైనుండు మాతృకకుఁ బెద్ద।
ళా యభేదాహ్వయ ప్రాసమై యెసంగు।
ఖలజనవిపక్ష జలరుహాదళ నిభాక్ష।
కాళియోరగ మదవన కేలి యనఁగ॥ (అప్పక. 3 ఆ. ౩౬౩ ప.)

తే॥ పెద్దళాకును ఎనకు నభేదమగుట ।
లళలకు నభేద మట్లను గల్గుకతన ।
క్షితిని మూఁడన సరళంబు యతులఁ బ్రాస ।
ములను లఘ్వలఘు లకారములకు నిలుచు ॥

(అప్పక. ౩ ఆ. ౩౬౫ ప.)

ఇట్లు చెప్పఁబడినను ప్రయోగములందు సాధారణముగా లకార విని మయోగ్యస్థానస్థ ళకారమునకు మాత్రమె లళలతో యతిమైత్రి కవిప్రయోగములలో నగపడుచున్నది. కాని యీ క్రింది యనంతుని పద్యమునుబట్టి నియమ మగపడదు.

క॥ కాకుస్వర యతియును నితరేతరకిసలక్ జలధిఁ బవ్వళించె ననఁగఁ బ్ర ।
శ్నాకలిత స్థానము నిల । ... రేఫము గడవె నిమ్ముల ననఁగన్॥

(అనంత - ఛందో॥ ౧ ఆ. ౭౫ ప.)

క॥ విరమణకాలకును బ్రాస ।
క్రమములకును లళలు దోడ్త సన్నము లను మ ।
ప్పామును లెంకగాని చెల్లును ।
హానుతి లళయో రభేద యను సూత్రమునన్ ॥

(అప్పక. ౨ ఆ. ౨౮౭ ప.)

పైని తెలిపిన్న ప్రయోగముల యాదృచ్ఛిక యతిప్రాసమైత్రి యున్నంత మాత్రమున 'క్లిష్ట' మున్నగు శబ్దములలోని వర్ణసమామ్నాయ గతి ప్రాచీన మహాప్రాణ ళకారమును మలఘు ళకారముగ నప్పకవ్యాదుల వలె జెప్పుట నన్నయాభిప్రేతము కాదనియు, గోళ గరళాది సంస్కృత శబ్దములలోని లకారమును 'ఊళ్లు' 'కాళ్లు' మున్నగు శబ్దములలోని లకారములను మాత్రమె లఘు లకారములనియు నీ వరుస విశదీకరించి యున్నాను. (వి. ౧౭౭ - ౧౯౦ - ౧౯౩)

(౩౨౯)—కర్ణాటకపండితులు నీ విషయమున సంస్కృతము ననురోధించి యుండలేదు. వారు ఱళ కుళ క్షళములు మూఁడిటికిని ప్రాసమైత్రి సంగీకరింపలేదు.

“ ..(ఏవం) ఱళ కుళ క్షళ విభాగో విజ్ఞేయః ...కందవృత్తాది చ్ఛందో నిబద్ధప్రబంధేషు ప్రాసస్థానే యః ప్రథమం ప్రయుక్తః సఏవ సర్వత్ర ప్రయోక్తవ్య ఇత్యారాతీయ మహాకవీనాం సంప్రదాయః” (కర్ణాటక శబ్దానుశాసన వ్యాఖ్య, మంజరీమకరందము, ౯౦ పుట) (ఱళ క్షళ కుళ స్వరూప

మీఁదటకు విశదీకరింపఁబడియున్నది. (౧౭౩ వి.) వర్ణాగమములను బరస్పర ప్రాసమైత్రి సంగీకరించియుఁ గర్ణాట పండితులు వీని నట్లంగీకరింపమి సరి కాదని తలంచి సంస్కృత లాక్షణిక మార్గమునె నన్నయభట్టు నడిపించుట యుక్తము యుండదగి యున్నది.

కాఁగా ఱళము లనఁదగు గోలఁ గెంటలాది శబ్దములలోని లఘు లకార ములకు సాంస్కృతిక లఘు లకారములును, ఏళ్లు, (ఏన్ను) మున్నగు బహు వచనరూపములందలి లఘులకారములకు మాఱుగ నాచ్చిన లఘులకార ములును అళములనఁ దగు [illegible] మూలాక్షరములుగ నాచ్చిన మూర్ధన్య ళకారములును 'కుళము' లనఁగ నాచ్చిన సహజ మూర్ధన్య ళకారములును, దెనుఁగున నియమించుగా నిప్పు [illegible] బడుచున్నవి ఇవియేక విధమైయగు 'ళ' అను లిపిలోనే వ్రాయఁబడుచున్నవి వానికన్నిటికిని యతి ప్రాసమైత్రి నన్నయభట్టారకుఁడు [illegible] ప్రాసి యున్నాను. పైని వ్రాసిన తెల్గు [illegible] విధములలోను [illegible] విధములగు నాచ్చిన మూర్ధన్య ప్రాకృత [illegible] శబ్దరత్నాకర కోశమునందు ననేకములు [illegible]. వారివల్ల గ్రంథవిస్తరభయముచే నుదాహరింపమాని [illegible] శబ్దములను మాత్రమే చూపుచున్నాను.

"[illegible] మల యాళి మాయిత్తిన్నమ" (ప. తా. రాజరాజనరేంద్రుని కోశాసనము. పీఠిక, ౫ పుట).

తమిళము [illegible] విధములు [illegible] భ్రష్టములలో ([illegible]) నొకటియే మలయాళి భాషయని [illegible]. [illegible] ననుసరించి తెల్గునకుఁ గర్ణాటముతోను తమిళముతోను సంబంధము [illegible] చాలునని తలఁచి యీ గ్రంథమునందు సాధారణముగా నాంధ్ర శబ్దములకుఁ దమిళ కర్ణాటములతోడి సంబంధమును మాత్రము చూపుచు వచ్చితిని:—

తెలుఁగు	అర్థము.	తమిళము.	కన్నడము.
వై. అప్పళించు	చఱచు (ఆస్ఫాలించు. ప్ర)	అప్పళి	అప్పళిసు
వై. అరిదళము	హరితాళము (ప్ర)	అరితార	అరిదళం [తము)
అవఘళము	అతిశయము	...	అవగళియం (అతిక్రాం
వై. అళది	హరిద్రావర్ణము (హరిద్ర. ప్ర)	...	హళది
అళము	ఉప్పుకోటు	అళమ్	
అళుకు	భయము	...	అల్కు = జీర్ణించు
ఆళువారు	హరిభక్తులు	ఆళ్వార్	ఆళ్వర్ = నిమగ్నుఁడు, (ఆళ్ =నిమజ్జించు)
ఉంబళి	పన్ను లేనిది (దుంబాళా, నాడుక)	ఉమ్బళమ్	ఉంబళి = భూదానము
వై. ఉక్కళము	పురాభిముఖ రామాజగ్గము (ఉప నిష్కారమ్)	ఉల్కు	ఉక్కడం = శుల్కఘట్టము
ఉప్పళము	లవణ జన్మస్థానము	ఉప్పు + అళమ్ = ఉప్పళమ్	...
ఊళ	నక్కకూఁత	ఊళై (నక్కశబ్దము)	ఊళ్
ఎళ్ళు	ఎద్దులు	ఎరుతుగళ్	ఎరుదుగళ్
వై. ఏరాళము	విస్తారము (ప్ర. హేరాళము)	...	...
ఒళవరి	మర్మజ్ఞుఁడు	ఉళవఱి (అఱి = తెలియు)	ఉళవఱి (అఱి = తెలియు)
వై. కంబళి	కంబళము (ప్ర)	...	...

కప్పతాళము	ముద్దబీగము	తాళ్	తాళ్
కళ	ఉపశాఖ	కిళై = చిన్నకొమ్మ, బందుగులు	...
వై. కళంకు	(కళంకము. ప్ర) కాలుష్యము, మచ్చ (ఇది శబ్దరత్నాకరమున లేదు)	కళజ్గమ్ (తత్సమ మగుఁదగు)	...
కళవళించు	తొట్రుపడు. సంభ్రమించు. క్షోభపడు	కలవరమ్ = కలహము	కళవళిసు = దుఃఖించు
వై. కళ్ళియము	ఖలీనము (ప్ర)	కళివాళమ్	కడివాణాం = కీట్
కళ్ళెము, కళ్యము			
వై. కళ్ళము	ఖలము (ప్ర).	కళమ్	కళ
వై. కాళంజి	కలాచి (ప్ర). పతద్గ్రహము.	కాళాఞ్జి	కాళంజ
వై. కాళియ	వాద్యవిశేషము (ప్ర. కాహళము)	...	కాళె
వై. కుళాయి	తలపాగా (ప్ర. ఖోలకము)	...	..
వై. కువాళము	కపటము (ప్ర. కువాట(ఁ)ము)	...	...
కూళ	కుచ్చితుఁడు	కూటై = పొట్టిది. కూళన్ = కుచ్చితుఁడు]	ఖూళం
వై. కేళాకూళి	జౌత్ ఖానా (ప్ర. ఖేలాకూలము)	..	...
గంగాళము	నీళ్ళకొప్పెర	గఙ్గళమ్	కంగాళమ్
వై. గళకత్తెర,	మల్లబంధ విశేషము (ప్ర. గలకర్తరి)	...	..
గళ = కళ్ళె	కఫముముద్ద	సళి	...
గుప్పళించు }	పుక్కిలించు, బట్టలు ఉనుము	కొప్పళి - కొప్పళి	ముక్కళిసు
గుబాళించు }	వాసనకొట్టు		

తెలుగు.	సంస్కృతము.	అరవము.	కన్నడము.
వై. [illegible]. ([illegible])	[illegible] (ప్ర)	[illegible] - [illegible]	[illegible]
వై. గొంగళి	[illegible] (ప్ర)	...	
చిలుకతాళి	[illegible]	తా[illegible]	తా[illegible]
వై. జమిలి	[illegible] (ప్ర యమళీ)	..	...
జళిపించు	[illegible]	...	[illegible]
జాలించు	[illegible]	..	[illegible]
తెంబడి	[illegible]	[illegible]	తెమ్మన్ని
తెరిగె = [illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible] = [illegible]	[illegible] = [illegible]
తావళము / తావడము	[illegible]	తా[illegible] ([illegible])	...
తాళము	మల్ల [illegible]	తా[illegible]	తా[illegible] ([illegible])
తాళికె	[illegible]	తా[illegible] = [illegible]ంచు	తా[illegible] = [illegible]ంచు
తాళు	[illegible]ంచు	తా[illegible] = [illegible]	తా[illegible] = [illegible]ంచు
వై. తొళసి	తులశి (ప్ర)	[illegible], తుళచి	తొణచి
తుళ్ళు	ఎగిరి[illegible]	తుళ్	...
వై. [illegible]వాయి	సేనాపతి (ప్ర. [illegible]వాహి)	[illegible]వాయ్	దళవాయ్

వై. దాళిమ్మ	దాడిమము (ప్ర)	...	దాళింబం
దువాళము	అశ్వగతివిశేషము	...	ధువ్వాళిసు = అశ్వము ధారా [గతిని నడచు
వై. దేవళము	దేవాలయము (ప్ర)	..	.
వై. నిమ్మళము	నిష్ప్ర[illegible] (ప్ర. నిమ్మల[illegible] ప్ర.)	...	... [ళించు
నివ్వాళి	[illegible]	...	నివా[illegible]సు-నీ[illegible]ళిసు = నివా
నే[illegible]ళము	[illegible]విశేషము	[illegible]	[illegible]
పవ్వళించు	[illegible]	...	[illegible]
వై. పళ్లెరము - పళ్లెము.	భోజ[illegible]పాత్ర	పళ్ళెము	[illegible] = మానవిశేషము
పళ్యము.			
పాళ	[illegible]	[illegible] = గెల.	[illegible]
వై. [illegible]ళము	[illegible] (ప్ర [illegible])	...	... చోటు
పా[illegible]ళము	[illegible]	[illegible]	[illegible] = [illegible]
పిళ్ళ	[illegible] నామము	[illegible] = ప్రధానుడు	..
పిళ్ళారి.	వినా[illegible]	[illegible] = (మాంసస్వామి) వినా[illegible]	...
వై. పుత్తళి	పుత్తడి (ప్ర. పుత్తళి[illegible] [illegible]గాను.		...
వై. పోళి	బొబ్బట్టు (ప్ర. పోళి[illegible])	...	పోళిగ
వై. [illegible]గాళము	[illegible]గదేశ[illegible] (ప్ర. వంగ[illegible])	...	[illegible]గాళమ్ (వంగ+అళమ్)
బత్తళిక	[illegible]మ్ములవా[illegible]	...	బత్తళికె

తెలుగు.	అర్థము.	తమిళము.	కన్నడము.
బెళకు	చలించు	..	బళుకు=వంగునమస్కరించు
{ బెళగు బెళుకు	ఒప్పిదము, బెడగు, ప్రకాశించు	విళజ్గు = ప్రకాశించు	బెళగు = ప్రకాశించు
బోళము	గంధరసము (ప్ర. బోలము) [ము)	...	...
వై. మంగళారతి	మంగళహారతి (ప్ర. మంగళారాత్రిక		...
వై. మళిగ	చిల్లరదుకాణము (ప్ర. మఠిక)	నుళికె	మళిగె
మళ్ళు	మడులు	...	మళల్
వై. మాళిగ	మాడుగు (ప్ర. మాలిక)		...
వై. మేళము	వాద్యములమొత్తము (మేళనము. ప్ర)	మేళమ్	మేళం
వై. రవళి	రవము (ప్ర.) ధ్వని.	...	రవళి
వై. రోదాళము	ధ్వని (ప్ర. రవము) [రేకు		...
లాళము.	లాడెము, గజ్జపుగిట్టకొన నొప్పు నిసుప	లాడెమ్ (నస్య)	లాళం (హాస)
వై. వక్కళించు	మాఱునులయు (ప్ర. వక్రించు.)	...	...
వక్కరించు			
వై. వయ్యాళి	విహారము	వైయాళి	వయ్యాళి
వాహ్యాళి			
వాయివిళంగము	వాయువిడంగము, క్రిమిఘ్నము	వాయ్విళజ్గమ్	వాయవిళంగం

వై. సంబళము	దారిబత్తెము (ప్ర. శంబలము)	సమ్బళమ్	సంబళం
సంబళిక	అడపము (ప్ర. సంపుటము)	సమ్బుడను = కరాటము	సంబళిగె
వై. సంబెళ			
వై. సంబాళించు	ఆదరించు (ప్ర. సంభావించు)	...	...
వై. సన్నగాళె	వాద్యవిశేషము(ప్ర. సంజ్ఞాకాహళము)	...	సన్నెగాళె
సజళము	ఆయుధవిశేషము	చవళమ్	సబళం
సళించు	దుఃఖించు	సలి = శ్రమించు	...
వై. సళ్ళు	సడలు (ప్ర. శిథిలము) వదులగు	...	సడిలం = శిథిలము
వై. హరిదళము	అరిదళము(ప్ర. హరితాళము)	అరితారమ్	అరిదళం
వై. హళది	హరిద్ర (ప్ర)		...

N—40

(౩౮౦)-లళసమాన న్యాయమున ర ఱ లకును యతిప్రాసమైత్రి నంగీకరించుటయె న్యాయ్యమై యున్నను "నాన్యేషాం వైధర్మ్యం లఘ్వలఘూనాం రయోస్తు నిత్యం స్యాత్" అని యిట్లు వానికి యతిప్రాస వైరమును సూత్రించుట విరుద్ధముకాదు. లళలమైత్రి నంగీకరించుటకును సంస్కృత పండిత ప్రయుక్త లక్ష్యలక్షణములు మూలములై యుండెనని యీవఱకు విశదీకరించియె యున్నాను. ఇంక రేఫఱకారములమైత్రి నంగీకరించుటకట్టి యాధారము లెవ్వియు లేవు. సరేగదా రేఫఱకార వైరము నన్నయభట్టు నాఁటికి గ్రాంథికతావస్థ నందియున్న తోడి ద్రావిడ భాషలగు తమిళ కర్ణాటములలోఁ బ్రసిద్ధమై యుండెను. శకటము కేవల ద్రావిడభాషా గతమగుటచే నద్దాని విషయమున నావఱకు వెలసియున్న తమిళ కర్ణాట పండితుల ప్రయోగములను బ్రమాణీకరింపకుండుట యుక్తముకాదుగదా. మఱియుఁ బ్రాచీన చరిత్రము నరసినపుడు ర ఱ లవంటి వైజాత్యము తక్కిన యంతస్థ లఘ్వలఘువులకు లేదు.

(౩౮౧)—ర ఱ లకుఁ బ్రాచీనకాలమున నుచ్చారణమునం దత్యంత వైలక్షణ్య ముండెడిది. కావుననె యితర ద్రావిడభాషలగు పఱిగన్నడమునందును దమిళమునందును బ్రాచీన వాఙ్మయమున (తమిళమున యతిప్రాస నియమము నారంభించినది మొదలు) వీనికి యతిప్రాసమైత్రి లేకుండెడిది - కావుననె తెనుఁగున నన్నయ భట్టారకుఁడును నట్లె వానికి నిత్య వైధర్మ్యమును 'రయోస్తు నిత్యాన్యా'త్తను సూత్రముచే నుగ్గడించి యున్నాఁడు.

(౩౮౨)—తమిళభాషలో శకటద్విత్వము ద్విరుక్త టకారమువలెఁ నేఁటికిని బలుకఁబడుచున్నది. దీనినిబట్టి యద్విరుక్త శకటోచ్చారణమునందును బ్రాచీనకాలమున 'టకార' ధ్వన్యావేశ ముండెడిదనియు నది యితర ద్రావిడ భాషాభేదములలో నంతరించినను దమిళమున ద్విత్వావస్థలో మాత్రము నిలిచి యున్నదనియు నూహింపఁదగి యున్నది. కావుననె శకటవిశిష్ట ధాతువులనుండి పుట్టిన కృదంతాది రూపములందును, శకటరేఫ సంధులలోను శకటాంత నామముల విభక్తి మేళనమందును, దెలుఁగునను దమిళమునను 'టకారము' పుట్టుట తటస్థించుచున్నది. ఉదా. తెల్గున:—ఊఱు—ఊట; చిఱు + ఎలుక = చిట్టెలుక; కుఱు + ఉసురు = కుట్టుసురు. ఏఱు —ఏటికి. తమిళమున:—కూఱు (చెప్పు.) కూఱ్ఱు ('కూట్రు' అని పలికెదరు) (మాట). ఊఱు (నీరూఱు,) ఊఱ్ఱు (ఉచ్చారణము — ఊట్రు) (ఊట). ఆఱు (నది) ఆఱ్ఱై ('ఆట్రై' అని యుచ్చరింపవలెను) (నదిని). ఆఱ్ఱునీర్ ('ఆట్రు నీర్' అనవలె) ఏటినీరు. పెఱు (ప్రసవించు) పెఱ్ఱ (= 'పెట్ర' అనవలెను) ప్రసవించిన. కుఱ్ఱి ('కుట్రి' అనవలెను) పొట్టి మొఱడు. చిఱు + ఎలి =

చిత్త్రలి ('చిత్త్రలి' అనవలెను) చిట్టెలుక. కుఱు + ఉయిర్ = కుఱ్ఱుయిర్ = ('కుట్ట్రుయిర్' అనవలయును) ప్రాస్వాచ్ఛ్వ.

ప్రాచీన కర్ణాటభాషలో 'గిఱ్ఱనె, తిఱ్ఱనె' అను రెండు శబ్దములందు మాత్రమే ద్విరుక్త శకటముగలదు. మఱెచ్చటను ద్విరుక్తశకటమే లేకున్నను నది యుండఁదగినచోట ద్విరుక్త తకారరూపము వెలయుచుండును. ఉదా. గిఱు (భావించు). గిఱు + తమ్ = గెత్తమ్ = భావించెను. కిఱు (వ్యవధానమగు) - కిఱు + తమ్ = కిత్తమ్. కిఱు + అడి= త్తడి (వ్రతి); కిఱిదు—కిఱు + ఎసళ్ = కుత్తెసళ్ (చిన్నపూవుదళము).

(౩౮౩) తమిళ వాఙ్మయమునఁ బ్రాచీన మహాకవులు త్తఱ్ఱలకును, క్కచ్చలకును, ట్టత్తలకును బ్రాసమైత్రి నంగీకరించిరే గాని రేఫ ఱ కారములకుఁ బ్రాసమైత్రి నంగీకరింపరైరి. అట్లే కర్ణాట లాక్షణికులును వర్గప్రాసము నంగీకరించిరేగాని ర ఱ ల ప్రాసము నంగీకరింపరైరి. ఆంధ్రమునందును, "ఛ థలు, ఋ రలు, సంయుతా సంయుతములు, ళశలు,ంబమ్మలు" మున్నగు వానికిఁ బ్రాసమైత్రి యంగీకరింపఁ బడెనే గాని గతానుగతికముగా రేఫఱకార మైత్రి యంగీకరింపఁ బడదయ్యె. కోశకర్తలు శకటములతోనె, యయ్యె శబ్దముల నుదాహరించు చున్నారు. లాక్షణికులు రేఫ ఱకారయుత శబ్దముల పట్టి కలనే యేర్చి కూర్చియున్నారు. ఇంతయేల! సామాన్య గ్రంథ కర్తలు సైత మనఁగా రేఫఱకారముల తత్త్వమును సరిగాఁ దెలియనివారు సైతము తప్పులుగనో యొప్పులుగనో తమ గ్రంథములందు శకటములను నిల్పుచునే యున్నారు. ఇంకఁ గొందఱాంధ్ర లాక్షణికులు, వీని భేదమును బాటింపని వారి నీక్రిందిరీతిని నిరాకరించియు నున్నారు.

తే. గీ. జ్ఞాతి వైరంబు నొంది ప్రాసంబులందు,
విశ్రమములందుఁ దనులోన వేఱుగిలిగి,
దేవ దానవులట్లన తెనుఁగు లందు,
మించిరేఫ ఱకారముల్ మెలఁగుఁ గృష్ణ.

(అప్పకవీయము. ౨ ఆ. ౨౫ ప.)

క. భ్రమయక రేఫములకు రే,
ఫలములను ఱాలకును ఱాలఁ బ్రాసములను వి,
శ్రమములను జెప్పఁదగు నీ,
క్రమ మెఱుఁగక రెండునుం గుకవి గూర్చుఁ గృతిన్.

(అప్పక. ౨ ఆ. ౨౩౦ ప.)

తే. గీ. చెల్లునని ముందు భీమన చెప్పెననుచుఁ,
గలుపుదురు రేఫములును ఱకారములును,

దుష్టకవు లవి యొకఁడైనఁ దొంటిపెద్ద,
లందఱును నేల విభజింతు రని తెలియరు. (అప్ప. ౨ ఆ. ౨౩౨)

ఆ.వె. ఎన్ని లక్షణంబు లెఱిఁగిన రేఫలు. బండిఱాలు నెఱ్ఱగకుండి నట్టి,
కవి కవిత్వమెల్ల గవ్వకుఁ గొఱగాక, కొఱఁతఁ జెందు, రజత కుధర నిలయ.

గీ. దేవదానవులట్లు విద్వేష మెపుడుఁ,
గలిగియుండును రేఫ ఱకారములకు,
నట్లుగావున నవి గలియంగ నీక,
కావ్యములఁ గూర్పనలయు సత్కవు లెఱింగి.

క. నన్నయ భట్టాదులు కృతు, ల న్నిలిపిన లక్ష్యములును లక్షణము లెఱుఁగ,
గ న్నెరక యిది కల్లని, యెన్నదు కొంకక కొంచె ఱిందు కేమి యనఁ జనున్.
(సర్వలక్షణ సారసంగ్రహము ౨ ఆ. - ౭౫ ప.)

ద్రావిడ భాషలలోని రేఫ ఱకారముల యుచ్చారణములు ప్రాచీన కాలమున వెనుక నుదాహరించిన రీతిని గేవలము విలక్షణములై యుండుటం జేసి ప్రాచీన ద్రావిడభాషా పండితకవులు, కవితా వనితకు మట్టియలు మంగళసూత్రంబును బలె నిత్యముగ నుండఁదగిన శబ్దాలంకారములె యనఁ దగు యతి ప్రాసములలో వానికి మైత్రి నంగీకరింపరైరి. అంత కంత కట్టి యుచ్చారణ భేద మాంధ్రమున సడలిపోయినను గతానుగతికముగా రేఫ ఱ కార మైత్రి నింద్యముగనె లాక్షణికులచే నిరసింపఁబడుచు వచ్చెను. తమిళము నందును నద్వ్యక్త శకటోచ్చారణమున 'ట'కారావేశము చిరకాలము క్రిందటనే మాసిపోయినది.

(౩౫౮)— పరిశీలింపఁగా నన్నయభట్టారకుని కాలమునాఁటికె రేఫద్వయోచ్చారణ భేదమునకుఁ బ్రబలనిదర్శన మనఁదగు శకటోచ్చారణమునందలి 'ట' కారావేశము పూర్తిగ మాసెనని తోఁచుపోదు. స్థానకరణములకు శకటోచ్చారణమున శైథిల్యాభావమును రేఫోచ్చారణమున శైథిల్యమును మాత్రమే యప్పటి కుండుటంజేసి యాతఁడు వానికి లఘ్వలఘుతా మాత్రభేదము నంగీకరించి వర్ణసమామ్నాయమున నేకాక్షరముగఁ బఠించెను. లఘ్వలఘువులను భిన్నాక్షరములుగాఁ బఠించుట సంస్కృత వ్యాకరణ సంప్రదాయము కామింజేసియుఁ దమిళ కర్ణాటములలో లఘ్వలఘుతాంగీకార పద్ధతియే లేమింజేసియు నీ విషయమున వర్ణసమామ్నాయమున వేఱుగఁ బఠించెడి తమిళ కర్ణాట సంప్రదాయము నుపేక్షించిన వాఁడయ్యెను. "వ్యో ర్లఘు ప్రయత్నతర శ్శాకటాయనస్య" అను పాణిని సూత్రమునందలి "వ్యోః" అను దానిచేతనే లఘుయకార వకారములును నలఘుయకార వకారములును

జెప్పఁబడియుండుటం జేసి రేఫఱకారముల ద్వంద్వములో నేకశేషమును సైతము నంగీకరించి "రసావస్తునిత్యాన్యాత్" అని సూత్రించినవాఁ డయ్యెను. ఇట్లయిన నిక్కమగ లఘ్వలఘువులను వదలి వీనికిని యతిప్రాసాదిమైత్రి నేల యంగీకరింపలేదని శంకింపఁ జనదు. సంస్కృతమునఁ డలకేగాక లళలకును వెనుక నుదాహరించినరీతిని (వి. ౩౭౬) నభేదము ప్రసిద్ధమై యుండుటం జేసి తదనుసారముగ వాని యతిప్రాసాదిమైత్రి యంగీకరింపఁబడెను. రేఫఱకారభేద మన్ననో సంస్కృతభాషాగతము కాక ద్రావిడ భాషామాత్ర ప్రసిద్ధమగుటం జేసి తిక్కనాది మహాకవి మార్గముననే తానును వాని వైరమును సూత్రించి నన్నయ భారత భాగమున నవ్యభిచరితముగ దానిని పాటించినవాఁ డయ్యెను.

(౩౮౫)—అథర్వణాచార్యుని కాలమునాఁటికి రేఫ ఱ కారముల లఘ్వలఘూచ్చారణ భేదమును సడలనారంభించి యుండుటచేతను, వానికి యతిప్రాసమైత్రియే యొనఁగూర్చు నన్నయాదుల శబ్దముల ప్రయోగము లవతరించుటచేతను నాఁటివారు రేఫ ఱకారముల భేదమును సున్నితముగా వారు గ్రహించుట కాధారముగ (ఉచ్చారణ భేదము నెరిఁగించు నిదర్శనము) గొన్ని నియమములను సూత్రింప నాఁగను.

(౩౮౬)—అప్పటికి వెలసియున్న యాంధ్రవాఙ్మయమున నొక్క నన్నయభట్టారకుని భారత భాగమునందు మాత్రమె రేఫ ఱకారములకు యతిప్రాసమైత్రి లేకుండుట శుద్ధముగ నుండుటం బట్టి కావలయు నాతఁడు నన్నయ భారత భాగమును మాత్రము ప్రమాణీకరించి వక్ష్యమాణములగు "క్రియాతి" ఇత్యాద్యనేక నియమములను రేఫఱకారముల విషయమున నుపదేశించెను. పరిశీలింపఁగా నన్నయభట్టు శకటములనెల్ల యతిప్రాసములలో బంధించె నను నియమమును నిక్షేపించియు నేమిం జేసి యాతని పద్యములందలి యతిప్రాసములలో నున్నవి మాత్రమె శకటయుత పదములని నిశ్చయించుట యుక్తము కాకున్నను గత్యంతరము లేమిం జేసి దిక్ప్రదర్శనార్థముగఁ దావన్మాత్రమునే మూలముగఁ గొని సూత్రించెనని గ్రహింపవలెను. ఇంతియకాక నన్నయేతరమహాకవుల పద్యములలోని యతిప్రాసస్థలములకును బ్రామాణ్యము నంగీకరించి నన్నయ ప్రయోగములలో లేనివానిని గ్రహించుటయేకాక రఱల లాఘవగౌరవముల వ్యత్యాసమును సైతి మంగీకరింపవలయు ననుచు 'లఘుర్భవేద్గురుః క్వచిత్' ఇత్యాదికారికను సయితము పదేశించి యున్నాఁడు.

(౩౮౭)—కొందఱీ విషయమునఁ బ్రాచీనశాసన లేఖనమును బ్రమాణీకరింప నిచ్చగించుచున్నారు గాని యదిసరికాదు. శాసనభాషను సాకల్యముగ

నన్నయభట్టాదులు కావ్యభాషగా నంగీకరించి యుండలేరు. ఆ విషయ మట్లుండఁగా రేఫఱకారముల విషయమునందుసైతము శాసనలేఖనమునకుఁ బ్రామాణ్య మంగీకరింపఁబడలేదు. నన్నయభట్టుకన్నఁ గొంతవఱకు ప్రాచీనమగు యుద్ధమల్లుని మధ్యాక్కరల బెజవాడశాసనములో "పాపంబుగొన్ఱు" అనుచోఁ గ్రియాప్రత్యయము శకటరేఫముగా వ్రాయఁబడియున్నది. అట్లు 'చేఱ్బ్రోలు' అనుచోటి రావడి యొకచోట శకటరేఫముగాను మఱొకచోట రావడిగాను బైశాసనమునందే యున్నది. పండరంగుని యద్దంకి శాసనములోని తరువోజ పద్యములో 'కొట్టంబు లన్ఱెండు' అని యిట్లు రెండు శబ్దములలోని రేఫము సంయోగమున శకటముగా వ్రాయఁబడి యున్నది. ఇట్టి ప్రయోగములు నన్నయ ప్రయోగ సమ్మతములు కానియు వానినెవ్వరును నంగీకరింపఁ జాలరనియుఁ జెప్పుటకు సందేహ లేదుగదా.

(౩౮౮)— అథర్వణాచార్యునకుఁ దర్వాతి కొందఱు లాక్షణికులు సైతము ప్రాచీనాంధ్ర మహాకవులను మాత్రమె యీ విషయమునఁ బ్రమాణీకరించుచు వచ్చిరిగాని తమ తమ కాలములవఱకును గలయెల్ల మహాకవులను బ్రమాణీకరించి యుండలేదు.

తే. గీ. ప్రకృతి శబ్దానుశాస నోభయకవిసఖ,
శంభుసేవక సోమ భాస్కరులచేత,
భారతాదుల విభజింపఁబడియెఁ దొల్లి,
గరవరడ రేఫములును ఱకారములును. (అప్పక. ౨ ఆ. ౧౯౫ ప.)

క. తెలిపితి నన్నయభట్టా,
దులకావ్యములందు నాకు దొరకిన రేఫం,
బులు ఱాలు మఱియు నెందులఁ,
గలిగినఁ దగఁడనక యవియుఁ గైకొను టొప్పున్.

(అప్పక. ౨ ఆ. ౨౧౭ ప.)

పయి సందర్భమునుబట్టి పదునేడవ శతాబ్దములోని వాఁడయ్యు నప్పకవి పదునాల్గవ శతాబ్దమువఱకుఁ గల కవులను మాత్రమె ప్రమాణీకరించి రేఫ ఱకార నిర్ణయ సీసములను జెప్పెనని విశదమగుచున్నది గదా. అప్పకవి తాను జూపిన రేఫ ఱకారముల పట్టికలకు దిఙ్మాత్రముగ నుదాహరణములిచ్చుటలోఁ సైతము పదునాల్గవ శతాబ్దమువఱకుఁ గల కవుల గ్రంథముల నుండి మాత్రమె యుదాహరించి యున్నాఁడు. దీనినిబట్టి పదునాల్గవ శతా

ద్దము తుదికే రేఫ ఱకారోచ్చారణ భేదము పూర్తిగా నశించెనని యప్పకవి తలంచినట్లు విశదమగుచున్నదిగదా. ఇఁక నర్వాచీకవులు పూర్వ పూర్వ కవుల ప్రయోగములను జూచుకొని రేఫఱకారములను బ్రయోగించుచు వచ్చుటచేత వారి ప్రయోగములకుఁ బ్రామాణ్యము నంగీకరింప వలసి యున్నదని యీ క్రిందిరీతిని జెప్పియున్నాఁడు:—

క. తొలుతటి వారలు వాడని,
తెలుఁగుల పలుకులఁగల ద్వితీయాంతస్థం,
బులు గూర్పగు తద్భేదం,
బులు దెలియమి బుధులు ప్రాసములకు యతులకున్.

(అప్ప. ౨ ఆ. ౨౧౮ ప.)

పయి యభిప్రాయమును బట్టియే కావలయును నర్వాచీనులగు కూచిమంచి తిమ్మకవి ప్రభృతులచే శ్రీనాథాదిసుప్రసిద్ధ మహాకవుల గ్రంథములనుండియు నుదాహరణము లియఁబడియున్నవి. అట్లయినను దిమ్మకవి కొన్నిచోట్ల వారు రేఫ ఱకార సాంకర్యమును జేసిరని యాక్షేపించి యుదాహరించి యున్నాఁడు.

"క. అలసానిపెద్దకవి పింగళి సూరన రామభద్రకవి వర్యుఁడు పి,
ల్లలమఱ్ఱి వీరభద్రుఁడుఁ, గలిపిరి గన కృతుల నాలఁ గడు రేఫములన్.

(సర్వలక్ష. 3 ఆ. ౨౮౮ ప.)

పెద్దన రేఫ ఱకారములం గలుపుటకు

శా. శ్రేణుల్ గట్టి నభోంతరాళమునఁ బాతెం బక్షులు ...

(మనుచరిత్రము. సర్వలక్ష. 3 ఆ. ౨౮౯ ప.)

... ...

వ. ఇటువలెనే మహాకవులకును రేఫ ఱకారములపట్లు పరిశీలనము లేకపోయినది."

(సర్వలక్ష. 3 ఆ. ౨౯౧)

(౩౮౯)—తిమ్మకవియును బెద్దనాదుల ప్రయోగములను బట్టి కొన్ని శబ్దములకు రేఫ ఱకార ద్వైరూప్యము నంగీకరించియు నిట్లు చెప్పుట నరయఁగా నీతఁ డప్పకవి చెప్పిన నన్నయాది ప్రాచీనమహాకవి ప్రయోగములకు విరుద్ధములు కానంతవఱకే మధ్యముగ కవుల ప్రయోగముల కీ విషయమునఁ బ్రామాణ్యము నంగీకరించెనని తోఁచుచున్నది. అట్లయినను మహాకవిగా నంగీకరించిన పిదప నాతని నొకవిషయమునఁ బ్రమాణీకరించుటయు వేఱొక

విషయమునఁ బ్రమాణీకరింపకుండుటయు సరికాదని జేసి యిట్టి పెద్దనాది ప్రయోగముల ప్రామాణ్యమున 'పాలు' ప్రభృతిశబ్దములం గలి శకటస్థితికి సైతము తిక్కనాదులు ప్రయోగించిన యన్ని స్థలములందుని శకటస్థితికివలెనే విమర్శకులు ప్రామాణ్యము నంగీకరించుచున్నారు. ప్రామాణ్య నిర్ణయవిషయమునం దేకవి ప్రయోగములలో నగాధ … భాసిల్లుచు నుండునో యిట్టి వానిని మహాకవిగా నంగీకరించి యాతని ప్రయోగములలో నెందేని లక్షణ విరోధ మగపడినపు డాతని ప్రయోగమునకే ప్రామాణ్యము నొసగు నటయే గదా సంప్రదాయము. ఇట్టి కవ్యాకరణాయి … స్థల సాధు శబ్దప్రయోక్త ప్రామాణికుఁ డని శ్రీ పతంజలి భగవానుఁడు నిర్ణయించెను. "సూ. పృషోదరాదీని యథోపదిష్టమ్" "వా. పృషోదరాదీని శిష్టైర్యథోచ్చారితాని తథైవ సాధూని స్యుః" మహాభాష్యము "...కై రుపదిష్టాః శిష్టైః ... యది తర్హి శిష్టాః శబ్దేషు ప్రమాణం కి మష్టాధ్యాయ్యా క్రియతే, శిష్టపరిజ్ఞానార్థా ష్టాధ్యాయీ. కథం పునరష్టాధ్యాయ్యా శిష్టాశ్శక్యా విజ్ఞాతుమ్, అష్టాధ్యాయీ మధీయానోఽన్యం పశ్యత్యనధీయానం యేఽత్ర విహితాః శబ్దాః తాన్ ప్రయుంజానం స పశ్యతి. సోఽయం నూనమస్య దైవానుగ్రహః, స్వభావో వా, యోఽయం న చాష్టాధ్యాయీ మధీతే. యే చాన్యే విహితాః శబ్దాః తానపి ప్రయుంక్తే, అయం నూనమన్యానపి జానాతీతి, ఏవ మేషా శిష్టపరిజ్ఞానార్థా ష్టాధ్యాయీ.

(మహాభాష్యము. ౬. అధ్యా. 3 పా. 3 ఆహ్ని).

(౩౯౧)—పై విషయమును శబ్దరత్నాకర కర్తచే సిద్ధించిన లఘు కౌముది పీఠికలో వ్రాయఁబడెను. "అలఘు రేఫ విషయమై నన్నయభట్టు తిక్కన సోమయాజి ఎఱ్ఱాప్రెగడ నాచన సోమన భాస్కరుఁడు శ్రీనాథుఁడు అమరన సూరన మొదలగు మహాకవుల ప్రయోగములనే యేర్చుచుగాఁ గొని దొరకిన యన్ని ప్రయోగములు నేర్చి కూర్చి యాలఘు కౌముది యను పేరిట నొక పుస్తకము వ్రాయఁబడెను. పై వారి ప్రయోగములు దొరకిన కొన్నిటికి (అనఁగా వానికి విరుద్ధములుగానివానికి) యిక్కటి యవి ప్రయోగములు ప్రమాణములుగా నెత్తుకొనఁబడి యున్నవి. ఉపాంతకాలముగఁ గవులు పెక్కండ్రు లఘ్వలఘు రేఫములకు మైత్రిఁ గలుగఁ జెప్పి యున్నటుం జేసి వారి ప్రయోగములను గొని రేఫములను నిర్ణయించుటకు సన్నియు సలఘు రేఫములుగాను లఘు రేఫములుగాను నేర్పడునుగాన యట్టివారి ప్రయోగములను వీనికిఁ బ్రమాణములుగా నెత్తికొనఁగూడదు ... ... ఆముక్తమాల్యద కారుఁడు లఘు రేఫములుగాఁ బ్రయోగించినవాని నితరకవులట్లు ప్రయోగింపకుండుటచే

నతఁడు లఘ్వలఘు రేఫములకు మైత్రి గలుగఁ జెప్పినవారిలోఁ జేరినవాఁడని యెంచుట యుక్తము.'' ఈ విషయము విమర్శింపవలసియున్నది.

(౩౯౧)—లోకమునఁ దనకీర్తిశరీరమును జిరస్థాయిగ వెలయించుటకయి గ్రంథమును రచించు గ్రంథకర్త యెప్పుడును గోరి యపప్రయోగములను జేయఁడనుట నిశ్చయము. పూర్వాపూర్వ కవుల గ్రంథములలోని ప్రయోగములను బట్టి సంకోచ వికాసాది న్యాయములచేత భాషాస్వరూపము నాయా లక్షణవేత్తలు సూత్రించుచుండుటయు, నుత్తరోత్తరు లాయా లక్షణముల ననుసరించి ప్రయోగించుచుండుటయుఁ, దన్మూలమునఁ గొన్ని విరోధములు సంభవించుచుండుటయుఁ, దటస్థించుచుండును. రేఫ ఱకారములవిషయము ముందు విశదీకరింపఁబోవు రీతిని (౨౧౫. వి.) యతిమైత్రి నంగీకరింప వచ్చుననియు, దీర్ఘపూర్వకస్థలములలోను బదాదిస్థలములలోను రేఫములేగాని ఱాలుండ నేరవనియుఁ గొందఱు లాక్షణికులు చెప్పియుండుటచే ననేకులు కవు లట్టి లక్షణముల ననుసరించి ప్రయోగించుటయు నట్టి లక్షణముల నంగీకరింపని తర్వాతి వా రట్టి ప్రయోగములు నియమశూన్యములని పయిరీతిని జెప్పుటయు నట్టి ప్రయోగములను బ్రమాణీకరించెడి నవ్యులు రేఫ ఱకార భేదమును బాటింప నక్కఱలేదని తలంచుచు ధారాళముగా రేఫ ఱకార సాంకర్యమును జేయుటయు సంభవించె నని గ్రహింపవలయును. కాఁగా బుద్ధిపూర్వకముగా రేఫ ఱకారములమైత్రి నంగీకరించినట్లు విశదపడు వఱకును నాయా మహాకవుల గ్రంథముల నప్రమాణములుగ నిరసింపరాదు. ఆయా కాలముల రేఫ ఱకార నిర్ణాయక లక్షణములను బట్టి యాయా గ్రంథకర్తల యభిప్రాయములను బరిశీలించి ధారాళముగా రేఫ ఱకారభేదము నుపేక్షించినట్లు విశదపడిన గ్రంథములను విడిచి తక్కిన గ్రంథములనెల్ల నీ విషయమునఁ బ్రమాణీకరించుట యుక్తము.

ఇట్టి పద్ధతి ననుసరించియే కూచిమంచి తిమ్మకవి బమ్మెరపోతరాజు కవిత్వమునకుఁ బ్రామాణ్యమును నిర్ణయించి యున్నాఁడు.

ఆ-వె. కాకునూరి యప్పకవి యహోబలపతి ముద్దరాజు రామనముఖ్యులెల్లఁ,
బోతరాజు కబ్బమున ఱాలు రేఫలుగదిసె నంచుఁ బలికి రని హుళిక్కి.

ఉ. బమ్మెరపోతరాజ కృత భాగవతమ్ము సలక్షణముగా
కిమ్మెయి నేమిటం గొదువ; యెంతయు నారసి చూడఁగాను రే
ఫమ్ములు ఱాలునుం గదిసి ప్రాసములైన కతమ్మునం గదా
యిమ్ముల నాదిలాక్షణికు లెల్లరు మాని రుదాహరింపఁగా.

అని రామన్న చెప్పినాఁడు.

సీ. అఖిలవేదాంత విద్యా రహస్యవిదుండు, సహజపాండిత్య విశారదుండు,
పటుతర కవితా విభాసిత ప్రతిభుండు, సకలాంధ్ర లక్షణ చక్రవర్తి,
బమ్మెరపోత సుకవి,

ఎన్న రేఫ అకారంబు తెలుఁగఁ డనుచు,
నజ్ఞు లొక కొంద ఱాడుదు రమ్మహాత్ము,
కవిత కెందును లోపమ్ము గలుగ దభవ.

వ. పోతరాజు చెప్పినవి ప్రథమస్కంధమును ద్వితీయస్కంధమునఁ గొంతయు షష్ఠసప్తమాష్టమ నవమస్కంధంబులును దశమస్కంధము పూర్వ భాగము కొంతయు నున్నవి. అందులో రేఫ అకార సాంకర్యము లేకుండుట కుదాహరించుచున్నాను.

ఉ. మాఱుపడంగలేని యసమర్థుల సుప్తుల నస్త్రవిద్యలం
దేఱని పిన్నపాపల నతిత్వరితమ్మునఁ ద్రుంచెఁ గ్రూరుఁడై
పాఱుఁడు గాని పాతకుఁడు ప్రాణభయంబున వెచ్చనూర్చుచుం
బాఱెడు వీనిఁ గావుము కృపామతి నర్జున పాపవర్జనా.

చ. వెఱచినవారి దైన్యమున వేదురునొందిన వారి నిద్రమై
మఱచినవారి సౌఖ్యమున మద్యము ద్రావినవారి భగ్నులై
పఱచినవారి సాధుజనభావము వారిని గావుమంచు వా
చఱచినవారిఁ గామినులఁ జంపుట ధర్మముగాదు ఫల్గునా.

(సర్వల. 3 ఆ. ౨౬౨. మొ. ౨౬౮-వ)

ఇట్లు రేఫ అకార వైరమును పాటించిన యుద్దేశమును జూపు ప్రయోగములను పోతన భాగవతభాగమునుండి పెక్కు చూపియున్నాఁడు.

రేఫ అకారముల కుచ్చారణములో భేదము తెలసియున్న కాలమున వాని పట్టికలు వ్రాయఁబడియుండనందున నిపుడు సాకల్యముగ శకటములను జూపుట శక్యముకాదు. ప్రాచీనమహాకవి ప్రయోగములను బట్టి సంకోచ వికాసాది న్యాయముల ననుసరించి చేసిన లక్షణముల నుపేక్షించి (పదాదిని శకటముండదు. దీర్ఘపూర్వక శకటముండదు. మొ.) కేవల ప్రాచీనమహా కవుల యతిప్రాస స్థలములలోని రేఫ అకారములను నిపాతన్యాయమునఁ బ్రమాణీకరించుట యుక్తమని నిష్కర్ష చేసికొన నగును.

(వికృ) క్రియాంతే చాన్యవర్ణేచ, లఘురేఫాః ప్రకీర్తితాః,
ద్వివిధాది దుతశ్చ స్యు, రయవౌచ కగౌతథా.
చసౌ పబౌ తదౌ వర్ణా, నమవా అసంయుతాః,
ఏతేద్వితయ సంయుక్తా, రేఫోన్యత్రతు సమ్మతః,
లఘు, ర్నాస్తి బకార స్యా, లఘుస్సస్య కదాపి న.

(౩౯౨)— వ్యాఖ్య: క్రియాంత ఇత్యాది:— క్రియాంతేచ = క్రియాపదముల తుదిని నిల్చెడి బహువచన ప్రత్యయములందును; అన్యవర్ణేచ = (వర్ణ=వర్ణక) క్రియేతర ప్రత్యయములం దనఁగా—నృపాలురు, బాలురు, మున్నగు నామ బహువచన ప్రత్యయములందును; లఘురేఫాః= లఘురేఫములె, ప్రకీర్తితాః =(నన్నయ భారత భాగమునఁ బ్రయుక్తములయియున్నవి గాన) కీర్తింపఁబడినవి. ఉదా:— చొచ్చిరి, పుట్టిరి, పూజించిరి; వారు, వీరు, మీరు, తారు; నృపాలురు, వేల్పులార ము.

ద్వివిధ=హ్రస్వదీర్ఘ రూపములయిన; అ ది దుతశ్చ=అవర్ణేవర్ణోవర్ణములును; ఐయవౌ చ = (ఎ+ఒ = ఎయొ; దీని ద్వివచనము అయవౌ) ఎ కారమును, ఒ కారమును; (ప్రత్యేకించి చెప్పుటచేత 'ద్వివిధ' అను సమాసగత విశేషణము దీనిని జెందదు.) తథా = ఆ ప్రకారముగనే; కగౌ = కకార గకారములును; చసౌ = చకార సకారములును; పబౌ = పకార బకారములును; తదౌ=తకార దకారములు ననెడి; వర్ణాః=వర్ణములును; నమవాః=నకార మకార వకారములనెడి ఏతే=ఈ యక్షరములు; అసంయుతాః = హలంతరసంయుక్త రేఫములు పరమందుఁ గలవికానివై ద్వితయ సంయుక్తాః = రేఫ ఱ కారములు రెండును ననఁగా వానిలోనే దేని పరమందుఁ గలవి; స్యుః = అగుచున్నవి; అన్యత్ర = పైనిజెప్పిన స్థలములు తప్పఁ దక్కినచోటులందు; లఘుః రేఫస్తు = లఘు రేఫమే; సమ్మతమగును.

బకారస్య = బకారమునకుఁ దర్వాత, అలఘుః = అలఘు రేఫము; నాస్తి = నన్నయభట్టారక ప్రయోగములలో లేదు. ఆ ఱకారము, సస్య=సకారమునకుఁ దర్వాత నన్ననో; కదాపి = నన్నయ కాలమందెగాక, ఎన్నఁడును, న = లేదు.

(౩౯౩) పయిని జెప్పఁబడిన స్థలములందేగాక మఱికొన్నిచోట్లను నయితము దర్వాతికవుల ప్రయోగములలో రేఫ ఱకారములు గలవు. కాన పై కారికలు నన్నయభట్ట భారతభాగ ప్రయోగములకు మాత్రమె సరియైన యనుగమములుగఁ గల్పింపఁబడిన వనుటలో సందేహము లేదు.

అకారము రేఫమువంటి యుచ్చారణమే గలదిగఁ బరిణమించుటం జేసి యది యుండెడిచోటు లుచ్చారణమునుబట్టి తెలిసికొనుటకు వీలులేదయ్యెను. కావున రేఫ అకారము లుండు చోటులను గొంతవఱకయినఁ జూపుట యావశ్యకమని తలఁచి నన్నయభట్ట భారతభాగమందలి యతి ప్రాసస్థలములలోని రేఫ అకారములను బోధించు ననుగమను లుపదేశించుటకు యత్నించి యథర్వణుఁ డావిషయమునఁ గొంతవఱకుఁ గృతార్థుఁడయ్యెను. ఇట్లే యీతఁ డుచ్చారణ భ్రష్టమగు నసున్న యుండు తావులను సైతము వీలు పడునంతవఱ కుపదేశించుటకు యత్నించియుండెను.

(౩౯౪)— పయికీతి నథర్వణుఁడు చేసిన రేఫ అకార సూత్రములె తర్వాతి వారికెల్ల మార్గ దర్శకము లయ్యెను. అథర్వణ కారికలలోని 'క్రియాంత' ఇత్యాది ప్రకృత సూత్రముల ఛాయ తరువాతి లక్షణ గ్రంథములు పెక్కిటిలో నగపడుచున్నది. తాళ్లపాకవారు పెదతిరుమలయ్యాయు నప్పకవియు నీ యథర్వణ సూత్రములను వివరించియున్నను వారి రేఫ అకారములపట్టిక లీ "క్రియాంత" ఇత్యాది సూత్రములలోఁ జెప్పఁబడిన వానినే వెలయుచున్నవి. వారికి లఘు సుగ్రహముగ నుండుటకై రేఫ అకారయుత పదముల నకారాది వర్ణక్రమానుసారముగఁ జెప్పుటలో శబ్దరత్నాకరాది కోశములందువలెఁగాక వీనియందు "ద్వివిధాదదుత" ఇత్యాది ప్రకృత సూత్రపుఁ బద్ధతియే యవలంబింపఁబడి యున్నది. విస్తరభీతి నొకటి రెండుదాహృతులను మాత్రమే చూపుచున్నాను. 'అందఱు' అను శబ్దము శబ్దరత్నాకరాదులలోవలె వీనియం దకారాది శబ్దములలోఁ జూపఁబడ లేదు. దకారపూర్వక శకట పదములలోఁ జూపఁబడెను. ఇట్లె 'ఏమఱు' అనునది 'ఏకారా' ది శబ్దములలోఁ జూపఁబడలేదు. ఇంక మకారపూర్వక శబ్దములలోఁ జూపఁబడెను. ఇట్లె యింతటను గ్రహింపవలెను.

(౩౯౫)—"ద్వివిధాదదుత" ఇత్యాది ప్రకృత సూత్రమును, నన్నయ భారతభాగ పద్యముల యతి ప్రాసస్థలములందలి శబ్దములను మూలముగాఁ గొని యథర్వణుఁడు రచించి యుండుటచేతను దిరుమలయ్యాయున్నగువారు నన్నయభట్టునకుఁ దర్వాతి మహాకవుల ప్రయోగములను సయితము మూలముగాఁ గొని రేఫ అకార నిర్ణయ పద్యములను జెప్పియుండుట చేతను "ద్వివిధాద దుత" ఇత్యాది ప్రకృత సూత్రములకును దిరుమలయ్యా మున్నగువారి లక్షణములకును గొన్ని సహజములగు భేదము లుండుట విరుద్ధము కాదు. కాఁగా నన్నయకుఁ దర్వాతి కవుల పద్యములలో నుండుటం జేసియే తిరుమలాద్యకవుల పద్యములలో అకారాదిక శబ్దములును 'ఏ ఓ ఔ' అను నక్షరముల తర్వాతి శకటములు గల శబ్దములును జెప్పఁబడుటయు

"ద్వివిధాదిదుత" ఇత్యాది కారికలలో నట్టివి చెప్పఁబడకుండుటయు విరుద్ధము లనిపించుకొనవు.

(౩౯౬)—అప్పకవీయము ౧౬౫౫ క్రీస్తు సంవత్సరము నాఁటిది. ఈ విషయము నప్పకవియే చెప్పియున్నాఁడు. ఇఁకఁ దిరుమలయ్య కృష్ణదేవ రాయల కాలమునాఁటి వాఁడని (క్రీ. శ.) 1509—1530. యాంధ్ర విజ్ఞాన సర్వస్వమునందలి యష్టమహిషీ కల్యాణ మను శబ్దము నొద్ద వ్రాయఁ బడియున్నది. తాళ్లపాకను పెదతిరుమలయ్యగారి కయిదుగురు పుత్త్రులని యు నందుఁ దిరువెంగళనాథుఁ డనునాతఁ డష్టమహిషీకల్యాణ, పరమయోగి విలాసము లనెడి ద్విపద కావ్యములను రచించె ననియు "చిన్నన్న ద్విపద కెరఁ గును" అను దానిచేఁ బేర్కొనఁబడు చిన్నన్న యీ తిరువెంగళనాథుఁడే యనియు, నతఁడో యీతని తమ్ముఁడగు తిరువేంకటాఖ్యుఁడో గురుబాల ప్రబోధిక యను నమరటీకను రచించెననియు నీ యష్టమహిషీ కల్యాణ కర్తకు సదాశివదేవరాయలు శాలివాహన శకము ౧౪౬౭ విశ్వావసు సంవత్సర మున (క్రీ. శ. ౧౫౪౫) మల్లపరగ్రామము నగ్రహారము చేసె ననియు విజ్ఞానసర్వస్వమున వ్రాయఁబడెను. మఱియు నీక్రింది తిరుమలయ్యగారి వర్ణన పద్యము లుదాహరింపఁబడి యున్నవి.

"... ...ఆ తిరుమలాచార్య నర్యుండు,
వేదాంత విద్యా ప్రవీణుఁడై యాంధ్ర,
వేదాంత మొనరించె ద్విపద రూపమున.

హరివంశకావ్య మాయత రసస్ఫూర్తి,
హరివంశ మిగుదొత్త నను వొందఁ జేసె.

చక్రవాళములోన సరిలేదు నాఁగఁ
జక్రవాళముగ మంజరి రచియించి.

శ్రుతుల చిక్కులు దీర్చు శుకుతాత వోలె,
సతత రేఫ ఱకార సరణు లేర్పఱిచి.

సంగీత సాహిత్య సార్వజ్ఞికత్వ,
మంగళ సామ్రాజ్య మహితుఁడై యలరె".

(అష్టమహిషీకల్యాణ పీఠికలోనివి. ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము 3 సం పుటము. ౧౬౯౯ పుట.)

(౩౯౭)—శకటరేఫ నిర్ణయ మను గ్రంథములో "ద్వివిధాదిదుత" ఇత్యాది కారిక యీ క్రిందిరీతిని మార్పఁబడియున్నది.

"శ్లో. ఏకత్రి నవమాత్పూర్వ, మేకత్రి నవమాత్పరమ్,
అచ్చంచక పరంచైవ, యలసాత్పూర్వ మేవవా.... ..."
(శకటరేఫ నిర్ణయము, ౨౬-౧౨౭ పుటలు.)

"కకారాది వర్గములలోని ప్రథమ తృతీయ వర్ణములకు ముందటను, వెన్కను, నకార వకార మకారములకుఁ (నవమాత్) బూర్వమందును బరమందును, నచ్చంచక మనఁగా 'అ, ఇ, ఉ, ఎ, ఒ' అను హ్రస్వాచ్చులకుఁ బరమందును, యకార లకార సకారములకుఁ (యలసాత్) బూర్వమందును శకటముండిన నుండవచ్చును." అని పై శ్లోకమునకుఁ దాత్పర్యము. 'ద్వివిధాది దుత, ఇత్యాది ప్రకృతి కారిక యర్థము నయ్యది మిక్కిలి సన్నిహితమై యుండుటంజేసి యీ యథర్వణకారిక యీతనికి లభించి యుండెనా యని యాలోచింపవలసి యున్నది. ఇదియును నథర్వణకారికలలో లేని కొన్ని స్వల్ప విషయము, లనంతరకవి ప్రయోగముల మూలమునను జేరియున్నవి. జకార టకార డకారములకుఁ బర్వాతి సన్నయాదికవుల పద్యములలోని యతి ప్రాసస్థలములందు శకటములు వెలయుచుండుటంజేసి (అథర్వణ కారికలలో లేని) యిందయ్యవియును జెప్పఁబడినవి. ముందు వివరింపఁబోవుకృతి నీ శకట రేఫ నిర్ణయ కర్త మతమునఁ బదాది శకటములును, దీర్ఘ ప్రాస్వక శకటములును నంగీకరింపఁబడవు గాన నిందయ్యవి చెప్పఁబడలేదు.

'ణ ర ఱ ళ హ' అను వర్ణములు తప్పఁ దక్కిన వర్ణములకు మాత్రమె పూర్వమందు శకట ముండునని తన కాలమునందుఁ గల ప్రయోగముల ననుసరించి యీతఁ డథర్వణునికారికలలో లేని స్థలములను నయితము నుపదేశించెను. శకటస్థలములను మాత్రము చెప్పినచోఁ బరిశిష్టములెల్ల రేఫ స్థలములె యగునని తలఁచి యీతఁడు పై రీతిని జెప్పియున్నాఁడు. అథర్వణుఁ డీతనివలె రేఫ ఱకారముల కెల్ల ననుగమమును గల్పింప నుద్యమింపక నన్నయభట్ట పద్య యతిప్రాసస్థలస్థ రేఫ ఱకార ఘటిత శబ్దములకు మాత్రమె యనుగమములు గల్పించినవాఁడగుటంజేసి యచట రేఫములుండు తావులును శకటములుండు తావులును వేర్వేఱుగఁ జెప్పినవాఁ డయ్యెను.

(౩౯౮) ఈ శకటరేఫ నిర్ణ గ్రంథముయొక్క కాలము తెలియదని దాని పీఠికలో వ్రాయఁబడియున్నది. ఈశ్వరుఁడు తన స్వప్నమున సాక్షాత్కరించి ప్రేరింపఁగాఁ దానీ గ్రంథము నీశ్వరునితోనె చెప్పుచున్నట్లు గ్రంథాదిని గ్రంథకర్త యీ క్రిందిరీతిని జెప్పియున్నాఁడు.

"వక్ష్యామి శకటాన్ రేఫాన్ । శృణుత్వాంధ్రే ప్రవర్తితాన్,
గౌరీపతే యత స్స్వప్నే । ప్రవక్తుం మా మచూచుదః,

యస్మా న్నే న్మ ప్రేరకశ్చాసి । అధిదైవం యతో హి మే,
య దంధ్రభాషా స్రష్టా త్వం। తతో వాచయితా భవాన్
... ... (గ్రంథాది పీఠిక)
భారతామ్నాయావధాని, "లక్ష్మీపత్యభిధానినా,
సంధానితోఽయం శకట, రేఫ నిర్ణయ నామకః"
... ... (గ్రంథాంత శ్లోకము)

పయిరీతినుండుటచే గ్రంథకాలము దుర్ణిరూపమగుచున్నను సందర్భాంతరములో "ధాత్రీశ్వరులుగాని ధాత్రీశ్వరులుగాకు పురుషు, వాగనుభూతి భూతిగతుల,.. అనెడి వసుచరిత్ర పద్యము (వసు-౧ ఆ-౪౧ ప.) మున్నగునవి యుదాహరింపఁబడి యుండుటచేత నీ గ్రంథము (క్రీ. శ.) 1580 సంవత్సరము నకుఁ దర్వాతిదే యనుట నిశ్చయము.

(౩౯౯)-కూచిమంచి తిమ్మకవి 'ద్వివిధాదిదుత' ఇత్యాది ప్రకృతకారికలను సహజాబల ప్రకృతీయమునుండి సంగ్రహించి యీ క్రిందిరీతి నాంధ్రీకరించెనని గ్రహింపవగును. కాని యీ యర్థము సుగ్రహము కామింజేసి ముద్రిత సర్వలక్షణ సారసంగ్రహములో నీ పద్యము ప్రమాదభూయిష్ఠముగఁ బడియున్నది.

క. కగచజటతదపల ప బములఁ, దగ పసలంద ఇ ఎఓల
తక్కఁగ నెరుకఁ, మిగిలిన వర్ణంబులపైఁ, దగులప్రుగద బండి
ఱాలు ఘనపతి మిత్రా, (సర్వలక్ష-౩ ఆ.-౧౨)
ఇప్పుడి ప్రకృతార్థప్రకారము నననుసరించిన నీ క్రిందరీతి నుండనోపును.

క. క గ చ జ ట ద న లు ప బ ము లు, త గ స ర లు ను అ ఇ ఉ ఎ ఒ లు
తక్కఁగనెరుక్, మిగిలిన వర్ణంబులపైఁ, దగులవుగద బండిఱాలు
ఘనపతి మిత్రా.

(౪౦౦)—తిరుమలయ్యగారి రేఫ అకార నిర్ణయపద్యముల మొదట నయితము 'క్రియాంతి' ఇత్యాది ప్రకృతికారికల ఛాయ యగపడుచున్నది.

క. ఇచ్చిరి తెచ్చిరి యనియెడి, యచ్చతెనుంగులఁ గ్రియాపదాంతంబులపై,
వచ్చినవి ఱాల్ల రేఫలు, రచ్చలు ... (గ్రంథపాతము) ... రచనలు కృష్ణా.

క. ఇల ఘోషాక్షరములపైఁ, గలుగవు తెలుఁగునను ఱాలు కడఁగును రేఫల్,
తలపఁగ సంస్కృతపదములఁ, గలిగినవియు రేఫలగును గనుఁగొనఁ గృష్ణా.
(ఆంధ్రసాహిత్యపరిషన్ముద్రణము.)

ఈ పద్యముల వెంబడినిగల తిరుమలయ్యగారి రేఫ అకారపద్యములలో ఘోషాక్షరముల పయి ననఁగా నచ్చులవైని గజదబలవైని నమలవైని

శకటములుగల శబ్దములు వెక్కు చెప్పఁబడియుండుటచేత నీరెండవ పద్యము ప్రమాద బహుళ మనక తీరదు. పరిశీలింపఁగా నిది యీ క్రిందిరీతి నుండ నోపు ననఁదగును.

క. ఇల భాషాక్షరములపైఁ, గలుగవు తెలుఁగునను జాలుకడఁగును రేఫల్,
తలఁపఁగ సంస్కృతభవములఁ, గలిగినవియు రేఫలగును గనుఁగొనఁ గృష్ణా.

(౪౦౧)—పయి పద్యములోని భాషాశబ్దము గీర్వాణపర్యాయమని గ్రహింపక లేఖకాదులు ఘోషాక్షరములని సవరించిన ట్లగపడుచున్నది. అప్పకవీయములోని యీ క్రిందిపద్యము చూడఁగా నాతఁడు పయి తిరుమలయ్యగారి పద్యములో 'భాషాక్షరము' లను పాఠమునే చూచి యున్నట్లు తోఁచుచున్నది.

సీ. చనిరి కాంచితిరి చేకొనియెద రనియెదు నవి మొదలైన క్రియాపదముల,
తుదలను సంస్కృతపదములందును దద్భవములయందును అకారములు లేవు
... ... (అప్పకవీయము. ౨ ఆ.)

(౪౦౨)—పయి నుదాహృతములగు గ్రంథములను బరిశీలించి ప్రకృతకారికల కొకవిధముగ నర్థముచేసికొని యహోబలపండితీయోదాహృత పాఠమునె సరిపెట్టికొని ద్విరేఫవర్ణదర్పణకర్తయగు రంగనాథకవి క్రియాంత ఇత్యాది ప్రకృతకారికల నొకవిధముగ వివరించెను. ఈతఁడు శకటరేఫ నిర్ణయకర్తను స్మరింపకున్నను నాతని గ్రంథములోని యనేకవిషయములను గ్రహించియుండుటచే (ఆయా సందర్భములలోఁ జూపఁబడును) నద్దానిని జూచియె యుండెనని చెప్పవచ్చును.

ద్విరేఫవర్ణ దర్పణకర్త యంగీకరించిన యహోబలపండితీయోదాహృత ప్రకృత కారికల పాఠ మథర్వణ ప్రోక్తము కాదనియు నా సవరించిన యల్పమగు సవరణములు చేయక తీరదనియు విశదీకరించుటకయి యిట యథాస్థితముగ నహోబలపండితీయములోని ప్రకృత కారికల పాఠమును వ్రాసి రంగనాథ కవిగారి వ్యాఖ్యలోని లోపములను జూపుచున్నాను.

శ్లో. "క్రియాంతే చాన్యవర్ణేచ । లఘు రేఫాః ప్రకీర్తితాః
ద్వివిధాడడుతశ్చన్యు । రయవౌచ కగౌ తథా,
చజౌ పబౌతదౌవర్ణ । సమరావస సంయుతౌః,
ఏతే ద్వితీయ సంయుక్తా । రేఫో స్యత్రతు సమ్మతః,
లఘుర్నాస్తి జకారస్యా । లఘు స్సస్య కదాపి నా.

అన్యేంతరితః ఖ దృశో, న్యేనయుక్తాః కదాపిచ,
... ..."

విశేషాస్తే నైవ్రోక్తాః (తేనైవాథర్వణేనైవ). అన్యవర్ణ ఇత్యత్ర అద్రువ, చిద్రుప, వట్రువ ఇత్యాద్యుదాహరణం ద్రష్టవ్యమ్" ('హార్యంఘ్రిశబ్దః గగన పరత్వేన బిందువాచకః-' అని నా యొద్దనున్న వ్రాతపుస్తకమున నున్నది) (అహోబ. ౧౪౯. ౧౫౦. పుటలు).

పై యహోబల పండితీయ పాఠములలో నీ క్రిందిరీతి సవరణములు ద్విరేఫవర్ణ దర్పణమునఁ జేయఁబడినవి.—

"చజౌ పబౌ తదౌ వర్ణౌ, నమరౌ వససంయుతాః,
ఏతే ద్వితయ సంయుక్తాః" (ద్విరేఫ. ౧ ఆ. ౫ పుట).

పయి వాని క్రిందిరీతిని రంగనాథకవి వ్యాఖ్య చేసెను.

(౮౦౩)—"అథర్వణ కారిక:—క్రియాంతే చాన్యవర్ణేచ, లఘురేఫాః ప్రకీర్తితాః॥ వ్యాఖ్య:—అన్యవర్ణేచ = రేఫేతర వర్ణములయందున్నవి యనఁగా నద్రువ, విద్రువ, వట్రువ మొదలైనవి: క్రారలనుట ..."

(ఇది వెనుక నుదాహరించిన యహోబల పండితీయ వ్యాఖ్య ననుసరించి చేయఁబడిన టీక).

"గీ॥ తఱచు త్రిలఘు క్రియాపదాంత్యంబు క్రార ... లఘువు"

"వ్యాఖ్య:—తఱచు త్రిలఘు క్రియాపదాంత్యంబు = మూఁడులఘ్వక్షరములు పరిమితిగల క్రియాపదములకు నంత్యమందుఁగల రేఫము తఱచుగా లఘువు అనఁగా—తనరె, పొనరె, అడరె, అలరె, గదిరె, అదరె, బెదరె మొదలగునవి. తఱచుగ నని చెప్పుటచేత గురురేఫంబును గ్వాచిత్కమై యుండు ననుట. "ఇద్దఱు పదఱుట పెద్దఱికంబును" అని యప్పకవి పదఱుటను గురురేఫముగాఁ జెప్పె. డగ్గఱ, క్రమ్మఱ, పగఱ, మెఱయుట, మొదలగువాని యందు గురువులుండుటవలనఁ "త్రిలఘు—క్రియాపదము—అంత్యము" అను విశేషణములు మూలమునఁ జేర్పఁబడియె."

(ద్విరేఫవర్ణ. ౨ ఆ. ౫౨, ౫౩ పుట).

పయి వ్యాఖ్య యీ క్రింది శకటరేఫ నిర్ణయగ్రంథస్థ విషయములను సంగ్రహించి చేయఁబడి యుండును.

"తృతీయో । లఘు త్ర్యక్షరకర్మసు । ...లఘువైన త్ర్యక్షర క్రియలయందు మూఁడవవర్ణమైన రవర్ణము రేఫమగుచున్నది. ఎట్లనిన:— అమరె, కమరె. ... ... (శకటరే. ౫౩ పుట)."

క్రార = రేఫము—అద్రువ, విద్రువ, వట్రువ, క్రాలె, త్రావె, క్రుంకె, బ్రుంగె మొదలగునవి యెప్పుడును లఘువులె. ఇట్టి నియతములగు క్రారలకెగాని పొల్లులతో సంబంధించిన రేఫములకీ వివక్షకాదు. అట్టియెడల నే రేఫము సంధించినచో నా రేఫమే, గాని లఘువని చెప్ప వలనుగాదు. ఉదాహరణము ... ...కంటికిఁ । తెప్పయుఁబోలె మాటయి నెఱిం బను లారసి. ... ..." (ద్విరే. ౨ ఆ. ౫౩ పుట).

ఈ రంగనాథకవి, మనుచరిత్రము, అప్పకవీయము, ఆంధ్రభాషార్ణము, మున్నగు నర్వాచీనకవుల గ్రంథములనుండి 'క్రియాంత' ఇత్యాది ప్రకృతకారికల కుదాహరణముల నిచ్చియుండుటం జేసి (ద్విరేఫ. ౨ ఆ. ౪౮) యాతఁడు 'క్రియాంత' ఇత్యాద్యథర్వణ కారికలు నన్నయపద్య యతిప్రాసస్థల మాత్రమూలకము లని తలంచి యుండలేదనుట నిశ్చయము. కాఁగా నట్లు పదునేడవ శతాబ్దము తుదివఱకుఁగల కవిప్రయోగములెల్లఁ బ్రకృతకారికల కుదాహరణములె యను నీ పక్షమునుబట్టి రంగనాథకవి వ్యాఖ్యను విమర్శించుచున్నాను.

"క్రియాంతే" అనుదానిచేత నా చెప్పినట్లు క్రియాప్రత్యయములను గ్రహింపక రంగనాథకవ్యాదుల చెప్పిన ధాత్వవయవాంత్యవర్ణములను గ్రహించినయెడల "అఱు, ఆఱు, ఉఱు, ఏఱు, కాఱు, క్రమ్మఱు, గీఱు, చీఱు, చేకూఱు, చేకుఱు, జాఱు, డగ్గఱు, తాఱు, తీఱు, తూఱు, తెప్పిఱు, తేఱు, దూఱు, నూఱు, నెఱవేఱు, (పాడఱు) పాఱు, (పిలుకుమాఱు) పెలుకుఱు, పోకాఱు; మాఱు, మీఱు" అనునవి మొదలగు ననేకస్థలములు బాధకము లగును. ఇంక నచటి క్రియాంతశబ్దముచేతఁ ద్రిలఘు క్రియాపదాంత వర్ణములు గ్రహింత మన్నను నద్దానికి సైత మతిచారము గలదని రంగనాథకవియే యుదాహరించెను గదా. ఇంతియగాక కారికాకర్తకే యట్టి యభిప్రాయ మున్నయెడల నట్లు "త్రిలఘు క్రియాంత్యాక్షరములని యేల చెప్పకుండును? మఱియు నచ్చాంధ్ర ప్రకృతులలోని రేఫ ఱకారములను "ద్వివిధా దిదుత" ఇత్యాది సూత్రముచే నుపదేశించుచు నిట్లు తదంతర్గత కతిపయప్రకృతులను సవ్యభిచారానుగమములతో వేఱుగ నేల చెప్పఁగడంగును? ఆ పక్షమున నామముల యవయవములందును నీ క్రింది శకటరేఫ నిర్ణయగ్రంథమందువలె నేల చెప్పకుండును?

"అద్వంతా శ్శకటా స్సర్వే । ఉమ్వంతాః ప్వంతకా అపి... ...
ఉభా వియంత స్సర్వేచ । కియంతః కతి చాగ్రతః ।
జ్యేష్ఠత్వ కన్యా త్వాద్యాశ్చ ।... .. .. (శకటాః)"

(ఉదా—కొఱడు, పొఱడు, పోఱడు, వఱడు, నఱుము, నుఱుము, ఉఱుము, ఱుఱుము, మెఱుపు, ఒఱపు, చెఱుపు, పఱుపు, ఎఱుపు, ఇద్దఱు, ఇందఱు, అందఱు, ఎందఱు, కొందఱు, ముందఱ, పెద్దఱికము, కన్నెఱికము).

పయి సందర్భమును బట్టి "సర్వక్రియాంతా భూమాంతాః ... ... ఇచ్చిరి, తెచ్చిరి, వెళ్లిరి, నెయ్యురు, బలియురు, మాస్తురు, పగతురు, కాల్వురు, బాలురు, మొ." అనుశకటరేఫనిర్ణయగ్రంథము చెప్పిన "క్రియాంతే చాన్యవర్ణేచ" అను ప్రకృత సూత్రమునకుఁ గ్రియాప్రత్యయములును నామ (బహువచన) ప్రత్యయములును రేఫములయియే యుండునని నా చేసిన వాఖ్యయే యుక్తమైయున్నదని గ్రహింపఁదగును.

కం. 'ఇచ్చిరి తెచ్చిరి యని యెడి । యచ్చ తెనుఁగుల క్రియా ప
దాంతంబులపై । నచ్చినవి యెల్ల రేఫలు ... ...' అని యిట్లు
తిరుమలయ్యగారును గ్రియాపదాంత శబ్దమును నా చె
ప్పిన యర్థమందె వాడియున్నారు.

సీ. 'చనిరి కాంచితిరి చేకొని యెదురనియెడు, నవి మొదలైన క్రియా
పదముల । తుదలను ... ... ఱకారములు లేవు' అనియి ట్ల
ప్పకవియుఁ జైరీతినె చెప్పియున్నాఁడు.

ఇంతియేల! రంగనాథకవిగారు సైతము పైసందర్భమున నట్లు (శకట రేఫనిర్ణయ గ్రంథవిశేషములను పొనుపుటకై కావలయు) క్రియావయవాంత పదముగ నర్థము వ్రాసినను స్థలాంతరమందు నా చెప్పినరీతినె వ్రాసి యున్నారు. "క్రియాంతివర్ణములు ... ... చేతురు, చేయుచున్నారు, చేయఁగలరు ... . మొదలగు బహువచన ప్రత్యయరేఫము లఘువు. 'క్రియాంతేచ' అను వాక్యమున కర్థమిదియేయని యెఱుంగవలయును."

(ద్విరేఫ. ౫౭ పుట.)

పయిరీతిని 'క్రియాంతేచ' అనుదానిచేఁ గ్రియాప్రత్యయములు చెప్పఁబడినపుడు దానివెంటనేయున్న 'అన్యవర్ణేచ' అనుదానిచేతఁ గ్రియాప్రత్యయేతరములగు నామ ప్రత్యయములు చెప్పఁబడు ననుటయు యుక్తమేగదా. మఱియు సుప్తిఙ్ ప్రత్యయములం దవ్యభిచరితముగ వర్తించుచున్న యీ యనుగమమును 'క్రియాంత' ఇత్యాదికముచే మొదట సూత్రించి వేసి తర్వాతఁ బ్రకృతులలోని రేఫ ఱకారముల విషయమున యథావకాశముగ ననుగమములను గారికావళీకర్త "ద్వివిధాదిదుత" ఇత్యాదికముచే నుపదేశింప సాగెననుట యెంతయు యుక్తము కాదా?

(౪౦౪)—పయిరీతిని "ద్వివిధాదిదుత" ఇత్యాది కారికకును రంగనాథ కవి వ్యాఖ్య వేఱువిధముగ నున్నది. అతఁడు "ద్వివిధ" అనుదానిని 'అయవౌ' అనుదానితోఁ సైతి మన్వయించి "అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఒ ఓ" అను నచ్చులకును నట్టి యచ్చులతోఁ గూడిన "క్, గ్, చ్, జ్, త్, ద్, న్, ప్, బ్, మ్, వ్, స్" అను హల్లునకును దర్వాతి రేఫ అకారములు రెండును నుండవచ్చుననియు జకారమునకుఁ దర్వాతి లఘురేఫ ముండదనియు సకారము తర్వాత నలఘు రేఫ ముండదనియు వ్యాఖ్యచేసెను. మఱియు 'నమరా' అనుచోటి రేఫము విషయమునఁ దక్కిన వాని విషయమునవలె వ్యాఖ్య చేయరాదనియు నచటఁ బవాదిని రేఫ అకారములు రెండును నుండవచ్చునని యర్థము చేయవలయు ననియు నీ క్రిందిరీతిని (నిర్మూలమని సంశయింపక) వ్రాసెను. "రేఫాది శబ్దములలో నాదివర్ణము ద్వివిధమనియుఁ (రేఫ అకారములు రెండును బదాది నుండుననియర్థము) దాత్పర్యము. ఇంతియకాని యితర వర్ణమునకువలె రేఫమునకును బదంబున గురులఘువు లున్నవని చెప్ప రాదు. అట్టి శబ్దంబు లెచ్చటనేనియుఁ గానరావు." (ద్విరేఫవ. ౧ ఆ. ౬, పుట) మఱియు నిట్లె రంగనాథకవి, ప్రకృతసూత్రమున జసలకుఁ దర్వాత రేఫఅకారములు రెండును నుండునని చెప్పి జకారమునకుఁ దర్వాత లఘురేఫ ముండదనియు సకారమునకుఁ దర్వాతి నలఘు రేఫ ముండదనియు నిషేధించుటచేతి జకారమునకుఁ దర్వాత రేఫమును సకారమునకుఁ దర్వాత అకారమును నరుదుగా నుండునని యీ క్రిందిరీతిని నిర్మూలముగ సమర్థించెను.

సీ. కంజాతనాభ జకారపరంబునఁ, గలుగదు లఘువు సకారపరము,
నందు లే దెపుడు శతాంగ రేఫంబైన మొదల నా రెంటిని మూలకారుఁ,
డుభయ యుగ్వర్ణాళి నుచ్చరించుటఁ జేసి యత్యల్పముగ నుండు నంచుఁ దలఁచి,
చెప్పెద వాని పెంజెరయును జరగుట, నుఱనుఱ మ్రుక్కె నను ఱను ఱనఁగ,

తే. గీ. నింకఁ బ్రాక్కవు లెచ్చట నేనిఁ బ్రాస,
యతుల నిడ నవి తక్కంగ నా జకార,
పరమునను లేదు లఘువు సవర్ణపరము,
నందు గురువును లేదు దయాపయోధి.

(మూలకారుఁడు = అథర్వణాచార్యులు- (ద్వి రే. ౨ ఆ. ౪౭ పుట.)

(౪౦౫)—'ద్వివిధాదిదుత' ఇత్యాది కారికాకర్తకే 'ద్వివిధ' అను దళమును 'అయవౌ' అను దానికి సైతము తగిలింపవలయు నను నుద్దేశ మున్నయెడల 'ద్వివిధాదిదు దేదోతో। భవేయుశ్చ కగా తథా।' అని యిట్లు

సూత్రింపక 'ద్వివిధ' శబ్దమును అదిదుత్తు' లకు మాత్రము చెందునట్లు సమాస ఘటితముగ బంధించి యుండఁడుగదా. మఱియు రేఫశకట పరకాక్షర ములను వేర్వేఱను ప్రక్రమమున నసంగతముగను నిశ్శక్తికముగను బదాది శకటములను వివక్షించుచు 'నమరాః' అని చెప్పియుండుననుట యెంతమాత్ర మును సరికాదు గదా. ఇఁక రంగనాథకవి సమన్వయమును విడిచి 'నమరాః' అనుచోట నమలతోఁపాటు రేఫమును రేఫద్వయపరకమై యుండునని యర్థము చేయుద మన్న శకటపరక రేఫము గగనారవిందప్రాయమగుటచే నచట 'నమ' అను దానికిఁ దర్వాత 'రాః' అను దానిపాఠమె గ్రంథకర్త్రభి యుక్తము కాదనక తీరదు. ఇఁక 'లఘుః' అను దానిని 'జకారస్య' అను దానితోఁ నన్వయించి జకారమునకుఁ దర్వాత లఘురేఫమును సకారమునకుఁ దర్వాత నలఘువును నరుదుగ నున్నవని స్వారస్యము చెప్పిన రంగనాథకవిగారి వ్యాఖ్యానము నయితము సరియైయుండలేదు. రంగనాథకవిగారు, చూపినవాని యందే గాక శబ్దరత్నాకరకర్త చూపిన రేఫఱకారశబ్ద ప్రపంచమునందును రేఫ పరక జకార మరుదనుట పొసఁగనేరదు. ఱకారపరక జకారమంతకంటెను నరుదయి యున్నది. శబ్దరత్నాకరమున "జెర, జేరగు, జేరత, జేరపు" అను నవి మొదలగు పదునేడు శబ్దములు హ్రస్వాకార విశిష్ట జకార సందర్భమునఁ గలవు. అల్లె యికారాది విశిష్ట జకారముల సందర్భమున 'జిరా, జీర, జీరా, జీరలాడు, జీరువాఱు' మున్నగు ననేక శబ్దములు చూపఁబడియున్నవి. శకట పరక జకారములను 'జేఱభి, జిఱగొను, హజాఱము, తుజాఱము, జిఱాబొ, జిఱజిఱ' (ద్వి రే. ౧౧౦ పుట) అను కతిచిత్సంఖ్యాకములనే రంగనాథకవి యుదాహరించెను. ఇఁకను 'జాఱు' మున్నగునవి యరుదుగ శబ్దరత్నాకర మున నున్నను లఘురేఫపరక జకారములకన్న నవి యల్పసంఖ్యాకములె యై యున్నవి. కాన రంగనాథకవిచేసిన సమన్వయము విపరీతమగుచుఁ బరాస్త మగుచున్నది. ఇంక శకటపరక సకారములకు రంగనాథకవి యిచ్చిన రెండు దాహరణములలోను 'ఉసుఱుసురను' అను దానిలోఁ నప్పకవి శకటము నంగీకరించుటకుఁ బ్రమాణ మగపడదు. శబ్దరత్నాకరమున నది రేఫ ములతోఁ జూపఁబడియున్నది. ఇంతెకును నది స్రుక్కుటలోని యనుకరణమై యున్నది. ఇంక రంగనాథకవి చూపిన 'సుఱసుఱ' అనునదియు ననుకరణ శబ్దమె యైయున్నది. అనుకరణ శబ్దములలోఁ నేరేఫమున్నదన్నను ననవచ్చును. మఱియు నట్టివి నన్నయభట్ట యతిప్రాస స్థలములలోఁ నెచ్చటను లేవు. కాఁగా వాని నథర్వణుఁడు పాటింపలేదనుటయె యుక్తము. ఇంతియగాక జనవిషయ మునఁ గ్వాచిత్కతను బోధించుటకయి యిట్లు చెప్పునపుడు రంగనాథకవిగారు చూపినవానిలోఁ నయితము రెండు మూఁడు శబ్దములలోఁ మాత్రమున్న శకట

పరక దకారము విషయమునను నాలుగయిదు శబ్దములలో మాత్రమున్న శకటపరక బకారము విషయమునను నట్టి రచనమును గారికాకర్త చేసి యుండ కుండునా? పై సందర్భమునుబట్టి రంగనాథకవి చేసిన సమన్వయము సరికాదనియు, నచట నే నంగీకరించిన పాఠాంతరములె గ్రంథకృదభిప్రేతము లనియు (నన్నయభారత భాగ యతిప్రాస స్థలములకుఁ గుదిరియుండుటచేత) నా చేసిన యట్టి రెండు సవరణములును మిక్కిలి సంభావ్యము లగుటచేత నవశ్యముగ నంగీకర్తవ్యములనియు విమర్శకులగు విద్వాంసులు గ్రహింతురు గాక.

వెనుక నుదాహరించిన రీతిని బయిరకారికల లోని యనుగమములు నన్నయ భారతభాగ యతిప్రాసస్థలస్థిత రేఫశకారాదుల విషయమున మాత్రమె కుదురుపడుచుండుటంజేసి వానిని సకల కవిప్రయోగ ప్రపంచపరముగా సమన్వయింపఁ బూనుటయు నట్లు కుదురుపడనపుడు విపరీతములగు వింత వింత వ్యాఖ్యలను జేయుటయు యుక్తముకాదని గ్రహింపఁగును. పై విషయము పాఠక మహాశయులకు విదితమగుటకయి యీ సందర్భమున నన్నయభట్ట భారత భాగ యతిప్రాసస్థల ప్రయుక్త రేఫశకారాదులనెల్లఁ జూపుట యావశ్యక మనితోఁచి యట్టి వాని నుదాహరించుచున్నాను.

(౪౦౬) {నన్నయ భారత భాగ యతిప్రాసస్థలస్థిత నుప్రత్యయ రేఫము లనఁగా నామ ప్రత్యయ రేఫములు.}

నల్వురక్ — ఆది. ౮ ఆ. ౩౧౯ ప.

ముప్వురు — అర. ౨ ఆ. ౩౪౭ ప.

ఏగురు — ఏవురు — ఆది. ౬ ఆ. ౨౪౦ ప. ౭. ఆ. ౨౧౬ ప.

కాల్వురు — ఆది. ౧ ఆ. ౮౧ ప.

వేల్పులార } ఆది. ౭ ఆ. ౨౦౯ ప.
ఈశులార }

తారు — (తమరు) సభా. ౧ ఆ. ౧౭౮ ప.

లోకపాలురక్ — సభా. ౧. ఆ. ౨౨౫ ప.

పల్వురన్ — అర. ౧ ఆ. ౧౨౮ ప.

ఎవ్వరు — ఆది. ౬ ఆ ౨౭౧ ప. ౭ ఆ. ౭౯, ౨౦౭ ప. ౮ ఆ. ౨౮౪ ప. సభా. ౧ ఆ. ౧౭౩ ప. అరణ్యా. ౨ ఆ. ౧౮౫-౨౧౪ ప.

వారు—ఆది. ౨ ఆ. ౧౪. ౮ ఆ. ౧౪౯ ౧౯౯ ౨౧౧ ప. ౭ ఆ. ౫౭-౨౪౯ ప. ౬ ఆ. ౧౬౭ ప. సభా. ౨ ఆ. ౧౭, ౨౬౨ ప. అర. ౧ ఆ. ౩౨, ౧౦౦, ౧౨౨, ౩౭౯ ప. ౨ ఆ. ౪౯ ప.

మీరు—ఆది. ౩ ఆ. ౫౩ ప. ౮ ఆ. ౧౩౮ ప. ౭ ఆ. ౨౪౯ ప. సభా. ౨ ఆ. ౧౩౯ ప. అర. ౨. ఆ. ౩౧౮ ప.

వీరు—ఆది. ౮ ఆ. ౩౬-౯౬-౧౯౯ ప. ౬. ఆ. ౨౯ ప. అర. ౩ ఆ. ౧౯౧ ప.

క్రియాప్రత్యయరేఫములు

చొచ్చిరి - ఆది. ౨ ఆ. ౧౨౨ ప.
పుట్టిరి - ఆది. ౩ ఆ. ౬౧ ప.
పూజించిరి - ఆది. ౩ ఆ. ౧౫౭ ప.
చూపిరి - ఆది. ౩ ఆ. ౧౬౪ ప.
చనుదెంతురు - ఆది. ౪ ఆ. ౫౮ ప.
ఇచ్చిరి — ఆది. ౪ ఆ. ౫౮ ప.
ఏసిరి - ఆది. ౪ ఆ. ౨౨౧ ప.
కారు - ఆది. ౪ ఆ. ౨౩౮ ప.; అర. ౩ ఆ. ౧౯౧ ప.
చూచిరి - ఆది ౫ ఆ. ౧౫౦ ప.; సభా ౧ ఆ. ౨౨౧ ప.
జీవింతురు - ఆది. ౮ ఆ. ౧౬౩ ప.
నివేదింతురు ఆది. ౮ ఆ. ౨౪౦ ప.
(సమర్పించు)
ఓపరు — ఆది. ౭ ఆ. ౮౦ ప.
అర. ౪ ఆ. ౬౬ ప.
ప్రార్థించిరి - ఆది. ౭ ఆ. ౧౫౪ ప.
అందిరి. - ఆది. ౭ ఆ. ౧౯౭ ప.
సేవించిరి - సభా. ౧ ఆ. ౬౮ ప.
కాంచిరి - సభా. ౧ ఆ. ౧౭౩ ప.
ఏగుదెంచిరి — అర. ౧ ఆ. ౧౧ ప.
ఆలింపరు - అర. ౧ ఆ. ౧౩౭ ప.
పత్తురు — అర. ౨ ఆ. ౨౧౪ ప.
కాంతురు - అర. ౨ ఆ. ౨౩౫ ౨౭౩ ప.

(౪౦౭)—సంయుక్త రేఫములు; నన్నయ భారత భాగ యతిప్రాసస్థములు—

మ్రింగు - ఆది - ౨ ఆ. ౧౫ ప.

విగుర్వించు (విఱుచు+విఱుచు, శబ్దరత్నా) (తత్సమమెయని కొందఱు) ఆది. ౭ ఆ. ౨౭౫.

పేర్మి (ప్రేమ, గౌరవము) ఆది ౬ ఆ. ౭౦ ప. సభా. ౨ ఆ ౨౮౯, ౨౬౨ ప. అర. ౧ - ఆ. ౪౨, ౨౩౯ - ప. ౩ ఆ. ౨౭౯ ప.

నన్నయ భారత భాగ యతిప్రాసస్థలస్థితములగు తద్భవములలోని రేఫములు.

పరికించు (పరీక్షించు-ప్రకృతి) ఆది. ౩ ఆ. ౧౩౧ ప. సభా. ౧ ఆ. ౪౯ అర. ౮ఆ. ౮౧౪ ప.

రూఢి (రూఢి ప్రకృతి) ఆది. ౧ ఆ. ౨౦ ప.

అచ్చెరువు (ఆశ్చర్యము. ప్ర) ఆది. ౧ ఆ. ౧౫౬ ప. ౮ ఆ. ౧౧౪ ౩ ఆ. ౮౧౬. సభా. ౧ ఆ. ౮౬౩ ప. అర. ౮ ఆ. ౮౨౩ ప. ౩ ఆ. ౭౩ ప.

రమణ (రమణము, ప్రకృతి) ఆది. ౪ ఆ. ౧౫. ౫౫ ప.

తిరము (స్థిరము-ప్రకృతి) ఆది. ౫ ఆ. ౧౪౫ ప. ౨ ఆ. ౮౧౬ ప. ౭ ఆ. ౫౬ ప. ౬౨. ౧౬౨ ప. సభా:— ౧ ఆ. ౮౬-౭౫ ప. అర. ౧ ఆ. ౩౭౬ ప. ౪ ఆ. ౭౪ ప.

గారవము (గౌరవము-ప్రకృ). ఆది. ౨ ఆ. ౭౨ ప.

పేర్మి-(ప్రేమ- ప్రకృతి) ఆది. ౭ ఆ. ౨౦ ప.

పరుసము (పరుషము - ప్రకృతి. కఠినము కఠినస్పర్శము) అర. ౩ ఆ. ౮౯౯ ౩౦౦ ప.

నీరు - (నీరము) ఆది. ౫ఆ. ౮౦౦ ప.

(౪౦౭)—నన్నయ భారత భాగ యతి ప్రాసస్థ ప్రకృతిగత రేఫములు.

అరిది—ఆది. ౧ ఆ. ౧౦౬ ప. ౩ ఆ. ౧౭ ప. సభా. ౮ ఆ. ౧౯ ప.

అరుదు—ఆది. ౮ ఆ. ౧౦ ప. ౪ ఆ. ౬౭ ప. ౬ ఆ. ౮౦౨ ప. ౭ ఆ. ౬౯ ప. అర. ౧ ఆ. ౩౮౧ ప. ౮ ఆ. ౩౧. ౮౨౩ ప. ౩ ఆ, ౮౪౧-౩౬౪-౩౨౩ ప. ౪ ఆ. ౬౧-౧౩౨.

అరుగు—(వచ్చు-వెళ్లు) ఆది. ౩ ఆ. ౧౪౦ ప. ౫ ఆ. ౧౪౫-౧౯౭ ప. ౬ ఆ. ౧౪౩-౧౬౧ ప. ౭ ఆ. ౧౧౯-౧౨౬-౧౯౬-౮౭౩-౩౧౪ ప. సభా. -౧ ఆ. ౮౮౨ ప. ౮ ఆ. ౮౯౧ ప. అర. ౧ ఆ. ౫ ప. -౮ ఆ. ౧౬౩-౩౩౯ ప. ౩ ఆ. ౧౨, ౭౩, ౧౫౯, ౩౨౩ ప.

అరి (పన్ను) ఆది. ౬ ఆ. ౮౨౧ ప. సభా. ౧ ఆ. ౮౩౩ ప.

ఆరయు—ఆది. ౧ ఆ. ౮౬ ప. ౬ ఆ. ౩౭, ౮౪౮ ప. సభా. ౧ ఆ. ౧౮౩. ప. ౮ ఆ. ౭౮ ప.

ఆరు (నిండు)
ఆరంగన్ } ఆది. ౮ ఆ. ౭౪ ప. ౩ ఆ. ౧౬ ప. ౬ ఆ. ౮౫ ప. ౭ ఆ. ౧౭౮ ప. సభా. ౧ ఆ. ౩౫ ప. అర. ౧ ఆ. ౮౮౯ ప. ౮ ఆ. ౮౮. ౯౨ ప.

ఇరువురు—ఆది. ౨ ఆ. ౧౦ ప. ౪ ఆ. ౧౨౧-౧౪౭-౧౯౪ ప. ౮. ఆ. ౧౯౩-౨౮౬ ప. సభా:—౨ ఆ. ౧౧౨ ప. అర. ౧ ఆ. ౧౩౨- ప. ౨ ఆ. ౩౩౯ ప.

ఊరార్చు—అరణ్య. ౩ ఆ. ౧౬౦ ప.
అమ్యెర—(ఆమెడ) ఆది.౧ ఆ. ౧౫౩ ప.
ఎఱఁగు—(నమస్కరించు) ఆది. ౭. ఆ. ౧౧౨ ప.

ఒరులు ఒండొరు } ఆది. ౧ ఆ. ౧౬౦. ప. ౨. ఆ. ౨౧౨ ప. ౩ ఆ. ౧౬౮ ప. ౪ ఆ. ౧౯౪ ప. ౫ ఆ. ౭౬-౧౫౦-౨౧౦ ప. ౬ ఆ. ౮౬-౨౬౯ ప. ౭ ఆ. ౨౭. ౨౦౫ ప. సభా. ౨ ఆ. ౧౧౨ ప. అర. ౩ ఆ. ౩౯౪ ప.

ఒక్కరుఁడు. ఆది. ౧ ఆ. ౧౦౫ ప. ౨ ఆ. ౧౦౫ ప. ౮ ఆ. ౧౬౭ ప. అర. ౨ ఆ. ౬ ప.

కరము (అత్యంతము) ఆది. ౧ ఆ. ౧౨౦ ప. ౨ ఆ. ౭౭ ప. ౩ ఆ. ౧౮౪ ప. ౫ ఆ. ౧౪౫-౨౧౧ ప. ౬ ఆ. ౧౪౯ ప. ౮ ఆ. ౬౩.౬౯ ప.
సభా—౧ ఆ. ౪౩ ౧౫౭. ౨౨౧ ప. ౨ ఆ. ౨౦ ప.
అర—౧ ఆ. ౧౩౨, ౨౯౨.౨౯౪ ప. ౨ ఆ. ౨౧౮. ౩౩౯. ౩౪౭ ప.

కారించు (పీడించు) ఆది. ౫ ఆ. ౧౬౬ ప.

కురియు (వర్షించు) ఆది. ౨ ఆ. ౮౨ ప. ౫ ఆ. ౧౨౪ ప. అర—౧ ఆ. ౧౮౮ ప. ౨ ఆ. ౨౧౮ ప. ౩ ఆ. ౨౯౭ ప. ౪ ఆ. ౬౧-౬౮ ప.

సమకూరు సభా. ౧ ఆ. ౧౫౧ ప.

కోరు (వాంఛించు) ఆది. ౩ ఆ. ౨౦౦ ప. ౫ ఆ. ౧ ౨౯-౧౬౬ ప. సభా. ౧ ఆ. ౮౮-౧౫౧ ప. అర. ౧ ఆ. ౪౦-౩౭౧ ప.

గారవము. ఆది. ౭ ఆ. ౮౭ ప. అర. ౨ ఆ. ౧౨౪ ప.

విగుర్వించు (విఱుచు + విఱుచు. శబ్దర) (తత్సమమె యని ప్రామాణికులు) ఆది. ౭ ఆ. ౨౭౫ ప.

అచ్చెరువు. ఆది. ౧ ఆ. ౧౫౬ ప. ౨ ఆ. ౧౧౪ ప. ౩ ఆ. ౨౧౬ ప. సభా—౧ ఆ. ౨౬౩ ప. అర—౨ ఆ. ౨౭౩ ప. ౩ ఆ. ౮౩ ప.

చెచ్చెర ఆది—౨ ఆ. ౧౨౯ ప. ౪ ఆ. ౨౪౯ ప. ౫ ఆ. ౨౫౦ ప. ౬ ఆ. ౧౨౬ ప. ౭ ఆ. ౨౭౬ ప. సభా—౧ ఆ. ౫. ౨౬౩ ప. ౨ ఆ. ౩౫ ప. అర—౨ ఆ. ౨౦౮. ౨౯౮ ప. ౩ ఆ. ౧౭ ప.

చేరు (సమీపించు) ఆది. ౨ ఆ. ౧౦౩ ప. ౫. ఆ. ౧౬౬ ప. అర ౨. ఆ. ౨౭౧ ప. (కలుగు. లభించు.)

తరము (పురుషాంతరము) ఆది. ౪ ఆ. ౨౨౨ ప.

తిరము (స్థిరము) ఆది. ౫ ఆ. ౧౪౫ ప. ౭ ఆ. ౨౧౬ ప. ౮ ఆ. ౫౬ ౬౭-౧౬౭ ప. సభా. ౧ ఆ. ౨౬. ౮౫ ప. అర—౧ ఆ. ౩౮౬ ప. ౪ ఆ. ౮౪ ప.

తిరుగు (సంచరించు) ఆది. ౧ ఆ. ౧౫౩ ప. ౬ ఆ. ౨౦౨ ప (కంటి గ్రుడ్లు తిరుగు). అర. ౪ ఆ. ౯౪ ప. (దిద్దిరం దిరుగు).

తెరలు (వికసు - సమృద్ధమగు) ఆది. ౮ ఆ. ౨౮౩ ప. సభా. ౧ ఆ. ౨౨౭ ప. అర:—౧ ఆ. ౧౮౮. ౧౯౫ ప. అర. ౪. ఆ. ౬౮ ప. (తెరలంగవైచు = తిరుగంద్రోయు). .

తెరువు (దారి) ఆది. ౭ ఆ. ౧౧౨ ప.

తేరక్ (తెచ్చుట నిమిత్తము = తేక్) అర. ౩ ఆ. ౭౬ ప.

చనుదేరక. ఆది. ౫ ఆ. ౬౮ ప. సభా. ౨ ఆ. ౧౩౯. ప.

తొరంగు (పడు) ఆది. ౬ ఆ. ౨౧౦ ప.

ముందర (తొలుత) అర. ౩ ఆ. ౨౪౧ ప.

దరికొను (ప్రజ్వరిల్లు) సభా. ౧ ఆ. ౨౫౧ ప.

దొర (సాటి) ఆది. ౬ ఆ. ౪౫ ప.

నర (పలితము) ఆది. ౩ ఆ. ౧౯౪ ప.

ఒనరు. సభా. ౨ ఆ. ౮౧ ప.

నారలు (వల్కలము) అర. ౨ ఆ. ౩౨౯ ప.

నీరు (జలము) ఆది. ౫ ఆ. ౨౦౭ ప.

నెరయు (ఆచ్ఛాదించు, వ్యాపించు) ఆది. ౩ ఆ. ౧౫౭ ప. ౮ ఆ. ౧౯౬ ప.

రానేరరు. ఆది. ౫ ఆ. ౬౮ ప. ౭ ఆ. ౧౯౯ ప. ౮ ఆ. ౩౦౪ ప. అర. ౩ ఆ. ౧౬౨. ౩౦౨.౩౨౭ ప.

పరంగు (వర్తిల్లు, ప్రసిద్ధమగు) ఆది. ౧ ఆ. ౩౨ ప. ౨ ఆ. ౧౩౯ .ప ౩ ఆ. ౮౮ ప. ౪ ఆ. ౧౧౦ ప. ౫ ఆ. ౭౬. ౨౨౬ ౮ ఆ. ౧౨౦. ౧౮౭

ప. సభా—౧ ఆ. ౬౬-౨౬౪ ప. ౨ ఆ. ౧౨ ప. అర. ౧ ఆ. ౧౧౬. ౧౩౧ ప. ౨ ఆ. ౨౬౩.౩౧౦ ప. ౩ ఆ. ౨౯౯. ౩౩౧. ౩౬౪ ప.

దెప్పరము (అసహ్యావాక్యము) సభా. ౨ ఆ. ౨౫౫. ప.

పరికించు. ఆది. ౩ ఆ. ౧౩౧ ప. సభా. ౧ ఆ. ౪౯. అర. ౨ ఆ. ౧౧౪ ప.

పరువడి (క్రమము) ఆది. ౩ ఆ. ౧౪౦ ప. ౬ ఆ. ౮౧. ౨౯౯ ప. సభా. ౧ ఆ. ౨౨౮ ప. ౨ ఆ. ౨౦౦ ప. అర. ౧ ఆ. ౧౧ ప.

పరుసము అర. ౩ ఆ. ౨౯౯. ౩౦౦ ప.

పురుడు (సాటి) ఆది. ౮ ఆ. ౨౮ ప.

(ప్రసవము) అర. ౩ ఆ. ౨౪౧ ప.

పెరుఁగు (వర్ధిల్లు) ఆది. ౩ ఆ. ౧౨ ప. సభా. ౨ ఆ. ౨౫౫ ప. అర. ౩ ఆ. ౨౪౦ ప.

పొరయు (పొందు) ఆది. ౧ ఆ. ౧౬౦. ప. ౩ ఆ. ౧౨. ౧౪ ప. ౬ ఆ. ౨౬౯ ప. ౮ ఆ. ౧౦౪ ప. ౭ ఆ. ౭౩ ప. సభా. ౧ ఆ. ౪౮ ప. ౨ ఆ. ౩౫ అర. ౧ ఆ. ౨౪౨ ప.

పొరి (క్రమము మిక్కిలి) అర. ౧ ఆ. ౧౧౭ ప.

పొరచి (వ్యర్థము) ఆది. ౫ ఆ. ౧౨౯ ప.

పోరు (యుద్ధము) ఆది. ౩ ఆ. ౧౦౩ ప. సభా. ౧ ఆ. ౬౬ ప. అర. ౧ ఆ. ౧౦౨. ౨౮౪ ప. ౩ ఆ. ౩౯౪ ప. ౪ ఆ. ౨౧ ప.

బోరన (శీఘ్రముగ.) ఆది. ౨ ఆ. ౩౯. ౨౩౬ ప. ౪ ఆ. ౧౯౨ ప. ౮ ఆ. ౧౮౩ ప. అర. ౨ ఆ ౨౯ ప.

బోరు (వర్షాదిపాతమునందలి ధ్వన్యనుకరణశబ్దము) ఆది. ౨ ఆ. ౧౦౦ ప. అర. ౧ ఆ. ౨౭౮. ప. (ఇది 'శీఘ్రమున' అనుటకు సరిపడును).

మీరలు.ఆది. ౨ ఆ. ౧౪౮ ప. (ఇది ప్రత్యయగతమె యననగును).

రమణ. ఆది. ౪ ఆ. ౧౫. ౫౫ ప. ౬ ఆ. ౧౨ ప. ౮ ఆ. ౧౬౬ ప. ౭ ఆ. ౬౬ ప. సభా—౧ ఆ. ౨౧౫ ప.

రమ్ము, సభా. ౨ ఆ. ౨౪౮ ప. అర. ౧ ఆ. ౬౩ ప. ౨ ఆ. ౧౨౪ ప.

రాఁగన్ ఆది. ౩ ఆ. ౧౭౨ ప.

రాఁడు (రాలేదు) ఆది. ౩ ఆ. ౧౧౨ ప.

రావించు. సభా. ౨ ఆ. ౧౪౮ ప. అర. ౨ ఆ. ౨౭ ప.

రూఢి. ఆది. ౧ ఆ. ౭౦ ప. ౮ ఆ. ౧౫౬ ప.

రెండు. ఆది. ౧ ఆ. ౧౦౧ ప. ౨ ఆ. ౮౮ ప. సభా. ౨ ఆ. ౨౬ ప. అర. ౧ ఆ. ౨౧ ప.

రేఁగు (విజృంభించు) అర. 3 ఆ. ౧౪ ప.

రేయి (రాత్రి) ఆది. ౨ ఆ. ౧౫౬ ప. అర. 3 ఆ. ౧౪ ప.

వరవుడు (దాసి) సభా. ౨ ఆ. ౨౦౦ ప.

వరుస. ఆది. ౪ ఆ. ౨౨౨ ప. ౬ ఆ. ౧౦౨ ప. సభా. ౧ ఆ. ౨౫౧ ప. అర. ౪ ఆ. ౬౧ ప.

వారకములు. ఆది. 3 ఆ. ౧౫౨ ప. (ఎవిచ్చినసాముఁ)

వారలు. ఆది. ౧ ఆ. 3౪ ప. ౨ ఆ. ౯౦. ౧౯౯ ప. 3 ఆ ౧౦3 ప. ౪ ఆ. ౨౦౨ ప. ౫ ఆ. ౧౬౬ ప. ౬ఆ ౭౪ ప. ౮ ఆ. ౪3 ప సభా. ౧ ఆ ౪౨. ప. అర. ౧ ఆ. ౧౦౦.౨౭౨. ౨౭౯. ప. ౨ ఆ. ౧3౯. 3౦౮ ప. 3 ఆ. ౫౯ ప. ౨౯౪-3౨౭ 3౯౪. ప. (ఇది ప్రత్యయగతమె యనసగును).

విరియు (నశించు) ఆది. ౭ ఆ. ౪౪ప. అర. ౨ ఆ. ౧౧౧ ప.

వీరలు. ఆది. ౫ ఆ ౬౮ ప. ౧౫౦ ప. ౬ ఆ. 3 ప. ౮ ఆ. 3౦౪ ప. సభా. ౨ ఆ. ౨౮౬ ప. అర. ౧ ఆ. ౨౬3 ప. (ఇది ప్రత్యయగతమె యననగును).

సరి. (సాటి) సభా. ౧ ఆ. ౬౦ ప. ౨ ఆ. ౧౧౭ప. అర. ౧ ఆ. 3౦౬ ప. 3 ఆ. 33౧ ప.

సిరి. అర. ౨ ఆ. ౧౧౧ ప.

సూఁ రెలు. (పార్శ్వములు) ఆది. ౨ ఆ. ౧౯౯ ప.

సెరగు. (ఆపద) ఆది. ౮ ఆ. ౧౧౯ ప.

(౪౦౯) నన్నయభట్ట భారతభాగ యతిప్రాసస్థలములలో ద్విరుక్తఱ కార మొక్కచోటను మాత్రమె గలదు.

క॥ ...కొ౹ ట్టులఁబెట్టితి నీవునీచిఱుతకాలము ... ...(ఆది. ౪ ఆ. ౨౭౧ ప.)

ఇట 'కొట్టు' శబ్దములోనిది ద్విరుక్త ఱకారమనుటలో విప్రతిపత్తిలేదు.

(౪౧౦) {నన్నయభట్ట భారత భాగ యతిప్రాస స్థలస్థిత (శకట) ఱకారములు}

అఱ. (కీడు) ఆది. 3 ఆ. ౧౨ ప.

అఱ. (సగము) అర. ౭ ఆ. ౧3౫ ప.

అఱకడ. (స్కంధము) ఆది. ౬ ఆ. ౧౧౫. ౧౬౧ ప.

అఱచు. అర. ౨ ఆ. ౧౧౧ ప. ౩ ఆ. ౧౫౩ ప.

ఆఱు. (ఉపశమిల్లు) ఆది. ౪ ఆ. ౧౯ ప.

ఇఱుకు. (ఇఱికించు) ఆది. ౨ ఆ. ౭౦ ప.

ఉఱు. (లక్ష్యపెట్టు) ఆది. ౬ ఆ. ౧౬౦ ౧౯౫ ప. సభా. ౨ ఆ. ౩౦౬ ప. అర. ౪ ఆ. ౬౮ ప.

ఉఱుము. (గర్జించు) ఆది. ౮ ఆ. ౨౭౦ ప.

ఊఱడు- (ఉపశమిల్లు. విశ్రాంతిపొందు) ఆది. ౪ ఆ. ౧౯ ప.

ఎఱచి- (మాంసము) ఆది. ౫ ఆ. ౫౩ ప.

ఎఱుక- (జ్ఞానము) ఆది. ౩ ఆ. ౧౨. ౨౦౩ ప. సభా. ౨ ఆ. ౨౬౫ ప. అర. ౧ ఆ. ౨౨౨ ప. అర. ౨ ఆ. ౯౧ ప.

ఎఱుకు. (బోయ) ఆది. ౫ ఆ. ౫౩ ప. అర. ౧ ఆ. ౩౨౬ ప. అర. ౨ ఆ. ౯౧ ప.

ఎఱుంగు. (తెలిసికొను) ఆది. ౩ ఆ. ౨౦౩ ప. ౪ ఆ. ౬౮. ౭౨ ప. ౫ ఆ. ౬౦. ౧౭౮-౧౮౫ ప. ౬ ఆ. ౧౦౩-౧౪౭-౧౫౫-౧౬౧-౧౯౫. ప. ౭ ఆ. ౭౪ ప. ౮ ఆ. ౧౧౫.౧౮౭.౩౧౫ ప. సభా—౨ ఆ. ౨౯. ౨౦౯ ౨౬౫ ప. అర. ౭ ఆ. ౧౫౮ ప. ౩ ఆ. ౪౬.౧౫౩.౧౭౯ ప.

ఒఱవ. (వక్రము) అర. ౨ ఆ. ౧౩౫ ప.

ఒఱపు (తాపము) అర. ౨ ఆ. ౧౩౫ ప.

కఱ. (నలుపు. కఱకంఠుడు) అర. ౧ ఆ. ౩౨౬ ప.

కఱకు. (కఠినము) ఆది. ౭ ఆ. ౨౨౬ ప.

కఱచు. (కాటువేయు) ఆది. ౧ ఆ. ౧౪౭ ప.

కఱచు (అభ్యసించు) ఆది. ౩ ఆ. ౧౨. ౨౦౩ ప. ౮ ఆ. ౨౭౪ ప.

కఱటి. (మూర్ఖుడు) ఆది. ౪ ఆ. ౭౨ ప.

కఱపు. (ప్రేరించు) ఆది. ౩ ఆ. ౧౨ ప.

కఱపు. (నేర్పు) సభా. ౨ ఆ. ౨౬౫ ప.

కాఱడవి. (సాంద్రారణ్యము) ఆది. ౪ ఆ. ౧౯ ప.

ఒక్కఱు. (ఉగ్రత) ఆది. ౫ ఆ. ౨౫౬ ప.

కొఱ. (ప్రయోజనము) అర. ౨ ఆ. ౧౩౫ ప.

కొట్టు. (మేఁకు) ఆది. ౪ ఆ. ౨౭౧ ప.

కొఱుకు (ఖాదించు) ఆది. ౬ ఆ. ౨౦౨ ప.

గిఱుపు. (త్రిప్పు) ఆది. ౫ ఆ. ౧౬౪ ప.

గుఱుకొను. (యత్నించు) ఆది. ౫ ఆ. ౧౭౮ ప. ౬ ఆ. ౧౦౩ ప. ౮ ఆ. ౨౭౦.౩౧౫ ప.

చఱచు. (అఱచేతితోఁ నదుము) ఆది. ౨ ఆ. ౭౦ ప. సభా. ౧ ఆ. ౨౧౨ ప.

చిఱుత (చిన్న) ఆది. ౪ ఆ. ౨౭౧ ప. సభా. ౨ ఆ. ౨౨౮ ప.

చిఱు (చిన్న) ఆది-౫ ఆ. ౨౫౬ ప. (చిఱుదొడ = పిక్క).

చెఱుచు. (చెడఁజేయు) ఆది-౫ ఆ. ౧౮౫ ప. ౬ ఆ. ౧౧౫. ప. సభా. ౨ ఆ. ౩౦౬ ప.

తఱి. (సమయము) ఆది. ౬ ఆ. ౧౧౫ ప. అర. ౩ ఆ. ౧౫౩ ప.

తఱుచు (సాంద్రము) సభా. ౨ ఆ. ౩౦౬ ప.

తఱుసలి. (ఉద్ధతుఁడు) సభా. ౨ ఆ. ౨౨౮ ప.

తీఱు. (నివర్తిల్లు) ఆది. ౪ ఆ. ౧౯ ప.

తెఱఁగు. (విధము) అర. ౩ ఆ. ౪౬ ప.

వాతెఱ = (అధరము) } ఆది. ౭ ఆ. ౭౪ ప.
తెఱ = తెఱపి.

అందఱు (సర్వతావదర్థక బహువచనము) ఆది. ౫ ఆ. ౧౬౪ ప.

ఇందఱము. (ఇయదర్థక బహువచనము) ఆది. ౬ ఆ. ౧౫౫ ప.

నెఱయు (నిండు) ఆది. ౬ ఆ. ౧౬౧ ప.

నెఱఁకులు. (మర్మస్థలములు) ఆది. ౪ ఆ. ౨౦౩ ప.

నెఱి. (పరాక్రమము వ్యాప్తి - ఆదము). ఆది. ౪ ఆ. ౨౦౩ ప. ౬ ఆ. ౧౫౫ ప. ౭ ఆ. ౭౪ ప. అరణ్య ౧ ఆ. ౩౨౬ ప.

నుఱుము. (చూర్ణము). ఆది. ౬ ఆ. ౧౬౧ ప. అర. ౪. ఆ. ౬౮ ప.

{ అంపఱ. (బాణ సమూహము). ఆది. ౪ ఆ. ౨౦౩ ప.
పఱ (సమూహము).

పఱచు. (పాఱిపోవు, పరుగిడు) ఆది. ౨ ఆ. ౭౦ ప. ౫ ఆ. ౫౩. ౧౬౪ ప. ౮ ఆ. ౨౭౪ ప. అరణ్య. ౨. ఆ. ౧౧౧ ప.

పఱతెంచు. (పరుగున వచ్చు) ఆది. ౫. ఆ. ౨౫౬ ప.

పఱపు. (శయ్య.) ఆది. ౭. ఆ. ౨౨౬ ప.

పెఱ. (అన్యము) ఆది. ౨ ఆ. ౭౦ ప. ౮ ఆ. ౧౧౫ ప.

మఱసువ. (అజ్ఞానము ప్రమాదము) అర. ౧ ఆ. ౩౨౬ ప.

మఱచు. (విస్మరించు) ఆది. ౩ ఆ. ౨౦౩ ప. ౪ ఆ. ౬౮. ౭౨ ప. ౫ ఆ. ౫౩, ౬౦ ప. ౬ ఆ. ౧౦౩ ప. ౮. ఆ. ౩౧౫ ప. సభా. ౨ ఆ. ౨౬౫ ప.

మఱి } (ఇంతేగాక.) ఆది. ౪ ఆ. ౭౧ ప. ౫ ఆ. ౧౭౮ ప.
మఱియు } ౮ ఆ. ౨౭౦ ప.

మఱుపు. (చాటు) ఆది. ౬ ఆ. ౨౦౨ ప.

ఏ మఱ (ఏమఱిల్లు) ఆది. ౬ ఆ. ౧౫౫. ౧౯౫ ప. ౮ ఆ. ౩౧౫ ప.

మెఱపు. (విద్యుత్తు) ఆది. ౭ ఆ. ౧౬౦ ప.

మెఱయు. (ప్రకాశించు - ప్రకాశింపఁజేయు) ఆది. ౫ ఆ. ౧౬౪ ౧౭౮ ప. ౬ ఆ. ౧౬౧ ప.

మెఱచు (యు?) (ప్రకాశించు.) ఆది. ౬. ఆ. ౨౦౨ ప.

మెఱుగు (కాంతి) అర. ౩ ఆ. ౧౭౯ ప.

వఱలు. (ఒప్పు) ఆది. ౬ ఆ. ౧౧౫. ౧౬౦ ప. ౮ ఆ. ౨౭౦ ప. సభా— ౧ ఆ. ౨౧౨ ప. అరణ్య. ౩ ఆ. ౧౫౩ ప.

విఱుచు. (భగ్నముచేయు). సభా. ౧ ఆ. ౨౧౨ ప.

వెఱ (భయము). ఆది. ౫ ఆ. ౨౫౬ ప. సభా. ౧ ఆ. ౨౧౨ ప. ౨ ఆ. ౩౦౬ ప.

వెఱమ. (భీతిల్లు) ఆది. ౧ ఆ. ౪౭ ప. ౪ ఆ. ౨౦౩ ప. ౬ ఆ. ౧౯౫-౨౧౨ ప. ౮ ఆ. ౨౭౪ ప.

(౪౧౧)—నన్నయ భట్ట భారత భాగములోని పయి యతిప్రాసస్థలములందు రేఫ ఱకారములు రెండును "అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఎ, ఒ" అను నచ్చులకును వానితోఁగూడిన, "క్, గ్, చ్, త్, ప్, న్, మ్, వ్" అను హల్లులకును దరువాత మాత్రమె యుండుటచేతను, నా యచ్చులతోఁ గూడిన 'స్, బ్' అనువానికిఁ బరమందు రేఫము మాత్రముండుటచేతను, 'చేరు, తేరు, పోరు' మొదలగుచోట్ల నున్న 'ఏ, ఓ' అనువానికిఁ బరమున

రేఫము మాత్రమె యుండుటచేతను బయి కారికలు నన్నయ భట్ట భారత భాగ యతిప్రాసస్థలస్థిత రేఫ ఱకారములను మాత్రము వర్ణించుటకయి యుపదేశింపఁబడిన యనుగమనములె యనుటకు సందేహము లేదు. ఆ కారణము చేతనె యట్టి నన్నయ భారత భాగ యతిప్రాసస్థలస్థిత రేఫ ఱకారములకు సరిపడునట్లు చేసిన పయి కారికల సమన్వయమె యథర్వణాభిప్రేత మనుటకును సందియము లేదు.

వాగనుశాసనుఁడు తన భారత భాగములో దీర్ఘ పూర్వక శకటప్రాసము నీక్రిందియొక్క పద్యములో మాత్రము ప్రయోగించి యున్నాఁడు.

కం. కాఱడవిఁ బఱచు మృగముల, నూఱడక వధించి డస్సి యున్నతని శ్రమం.
బాఱఁగ నెడఁ బరితాపము, తీఱఁగఁ బై వీచె నన్నదీ పవనంబుల్.

(భార. ఆది. ౮ అ. ౧౯ ప) (శబ్దర),

ఈ పద్యములోని ప్రాసస్థలము లందలి " కాఱడవి, ఊఱడక, ఆఱఁగ, తీఱఁగ " అను శబ్దములలోని ఱకారములు నన్నయ భారత భాగములోని యతి ప్రాసస్థల ప్రయుక్త రేఫములతో (సంస్కృతి శబ్దగతములు మున్నగు నిశ్చిత రేఫములతో) సాక్షాత్సంబంధమునఁ గాని పరంపరా సంబంధమునఁ గాని యెచ్చటను మైత్రినంది యుండమిం జేసియుఁ, దర్వాతి మహాకవులు వానిని శకట ప్రాసములలోనె ప్రయోగించి యుండుటం జేసియు నవి శకటములె యనియు, తత్కారణమున 'ఆ, ఈ, ఊ' అను దీర్ఘములకుఁ దర్వాత శకటములు నన్నయ ప్రయుక్తములై యున్నవనియు నిశ్చితమగుచున్నది. నన్నయేతర మహాకవుల ప్రయోగములలో 'ఏ, ఓ' అనువానికిఁ దర్వాత సయితము ఱకారముల ప్రయోగమున్నను వాగనుశాసనుఁ డెచ్చటను యతి ప్రాసస్థలములలోఁ బ్రయోగించి యుండమిం జేసి పై కారికలలో నథర్వణుఁడు 'ద్వివిధ' శబ్దము. 'ఎ, ఒ' లకుఁ జెందకుండ 'ద్వివిధా దిదుతశ్చన్యుః' అని సమాస ఘటితముగఁ బ్రయోగించి యుండెననియుఁ జెప్పుట యెంతయు యుక్తి యుక్తముగను విశ్వసనీయముగను నున్నది.

(౭౧౨)— పయివాగనుశాసన పద్యములోని 'ఆఱు' ధాతువు 'ఉపశమిల్లు' అను నర్థమున వాడఁబడియుండుటం జేసి 'నిండారు' అను నర్థమున 'ఆరు' అని రేఫయుతముగఁ బ్రయోగించిన యాతని ప్రయోగములు విరుద్ధములు కానేరవు.

కం. "ధీరమతి యుక్తిఁజేసి వి, చారింపఁగ నిక్కువంబు సర్వజన స్వ,
ర్గారోహణ సోపానం, బారఁగ ధర్మంబ చూవె యతి రమ్యంబై."

(అర. ౧ ఆ. ౨౫ ప.)

మధ్యాక్కర. "ఆ రాజు గుణములు ... ... కరుణ నాయందుఁ గావింపు, మారంగ ... ." (అర. ౨ ఆ. ౨౨ ప.)

ఇట్లె నన్నయ భట్టారకుఁ డర్థభేదము నాశ్రయించియే 'నెరయు, నెఱయు' అను ధాతు ద్వయమును విభిన్నములుగ నంగీకరించి స్థలాంతరములందుఁ బ్రయోగించి యున్నాఁడు. కాన నట్టివి చూచి రేఫ ద్వయ మైత్రిని నన్నయ భట్టు సైత మంగీకరించెనని భ్రమింపరాదు.

(౪౧౩) పయిరీతినె నన్నయభట్టపద్య యతిప్రాసస్థలములలో నెచ్చటను రేఫమునకుఁ దర్వాతఁగాని రంగనాథకవిగారు సమన్వయించినట్లు (౪౦౪ వి) పదాదినిగాని ఱ కారను లేమింజేసియు, వెనుక నుదాహరించినరీతి రంగనాథకవిగారి సమన్వయము ప్రక్రమవిరుద్ధమై యసంగతమై యుండుటం జేసియు 'నమరా' అనుపాఠము ప్రమాదపతిత మనియు నా వ్రాసిన 'నమవా' అనుపాఠమె యధర్వణాభిప్రేత మనియుఁ జెప్పుటకు సందేహము లేదు. ఈ క్రింది తిక్కయజ్వ ప్రయోగములను బట్టి యధర్వణుని నాఁటికిఁ బదాది శకటములును మహాకవిసమ్మతములై యుండెనని యంగీకరింపక తీరకున్నను నట్టివి నన్నయ ప్రయుక్తములు కామింజేసి యధర్వణుఁడు పై కారికలలో నట్టి పదాది శకటముల నుపదేశించి యుండె ననుట యెంతమాత్రమును బొసఁగ నేరదు.

(౪౧౪)—నన్నయభట్ట పద్య యతిప్రాసస్థలములలో నెచ్చటను జకారమునకుఁ దర్వాత రేఫముగాని ఱకారముగాని ప్రయోగింపఁబడి యుండమింజేసి పయి కారికలలో జకార ప్రసంగ మప్రసక్తమై యున్నది. మఱియు నీకారికలు నన్నయ ప్రయోగమాత్ర విషయములు కావనియు సకల కవి ప్రయుక్త రేఫ ఱకార విషయకములనియు నంగీకరించు రంగనాథ కవిగారి పక్షమునకు విరుద్ధముగ జకారమునకుఁ దర్వాత ద్వివిధ రేఫములును గల శబ్దము లితర కవి ప్రయోగములలో ననేకములు గలవనియు నందును నలఘువు లున్న స్థలములకన్న లఘువు లుండెడిచోటులే యధికసంఖ్యాకములై యున్నవనియు నీవఱకు విశదీకరించి యున్నాను.

కావున 'చజో' అను పాఠమును "నాస్తి జకారస్య" అను పాఠమును లేఖక పాఠకాది ప్రమాదజనితము లనుటకు సందేహము లేదు. ఇంక సకారమునకుఁ దరువాతవలెనె బకారమునకుఁ దర్వాత నయితము రేఫము మాత్రమె

నన్నయ యతిప్రాసస్థలములలో నుండుటంజేసి సకారమునకుఁ దర్వాత నలఘు వుండదని చెప్పినట్లై బకారమునకుఁ దర్వాత నయిత మలఘు వుండదని కారికాకర్త చెప్పెననుటయె యెంతయు విశ్వసనీయమై యుండుటంజేసి 'చసా' 'నాస్తి బకారస్య' అను నా వ్రాసిన పాఠములును నా చేసిన యచటి సమన్వయమును నెంతయు యుక్తియుక్తములై యున్నవనుటకు సందేహము లేదు.

(౮౧౫)— పయి నుదాహరించిన నన్నయ ప్రయుక్త యతిప్రాసస్థలములలో నెల్లయెడలను నవ్యభిచరితముగ 'సుప్తిజ్' ప్రత్యయములలోని రేఫములు లఘువులుగానే యుండుటంజేసి రేఫ అకారాన్యతరస్థితి దిఙ్మాత్ర ప్రదర్శనక్షమమగు "ద్వివిధాదిదుత ... .." ఇత్యాద్యనుగమములలోఁ జేర్పక 'సుప్తిజ్' ప్రత్యయరేఫములు లఘువులె యని ప్రత్యేకముగ "క్రియాంతే చాన్యవన్నేచ ." అనుదానిచే సుస్పష్టముగ నుపదేశించుట యత్యావశ్యకమై యున్నది. 'అందొలు, ఇందుఅము' అను వానిలోని 'ఉ' అనునది బహువచన ప్రత్యయముగఁ జింతామణిలో నెచ్చట నుపదేశింపఁ బడియుండలేదు. 'లాంతాత్తుగఁకో' 'సుజసో స్సమూ ప్రయా చ తత్ర స్తః' 'సర్వేషాం బహువచనే రు ఇతిస్యాత్' అని యిట్లు 'రు' అనునది మాత్రము 'సుప్తిజ్' ప్రత్యయములలోఁ జేర్పఁబడినది. కాఁగా 'పందఱు' మున్నగు వానిలోని 'ఉ' అనుదానిని సుప్ప్రత్యయముగఁ గారికాకర్త పరిగణించి యుండఁడయ్యెను. "భవం త్యజసి వాచిత్వే ఙ్వాంతా శ్శబ్దా మనోహరాః, జడతా వాచకత్వే తు స్స్యాంత తా తత్ర దృశ్యతే" అని చెప్పుచున్న వికృతివివేకప్రక్రియను బట్టి నయిన మధ్వాచుఁడు 'ఉన్ని' 'అందొలు' మున్నగునవి బహువచనాంత నిపాతములుగా మాత్రమే యంగీకరించెనని చెప్పుటకు సందేహము లేదు.

(౮౧౬)—నన్నయ భారతభాగమున హలంతరసంయుక్తరేఫము లొకపద్యమునఁ బ్రయోగింపఁబడి యుండుటజేసియు హలంతరపరక సంయోగమున శకటస్థితి కవిసమ్మతము కామింజేసియు రేఫ ఱకారములలో నేదే నొకటి యుండఁదగు తావుల నుపదేశించు పై కారికలలో "అససంయుతాః" అను దళముండుట యెంతయు నావశ్యకమై యున్నది.

(౮౧౭)—సంయుక్తస్థలములలో శకటమును నుండవచ్చునని రంగనాథ కవిగారు విపులముగాఁ జర్చించి యున్నారు. ఆ విషయమిట విమర్శింపఁ బడుచున్నది. హలంతరసంయుక్త రేఫప్రాస మొక్కచోట మాత్రమె నన్నయ భాగతభాగమునఁ గలదు.

ఉ. తూర్పరుణంబు గాఁదొడఁగె దుష్టనిశాచరవేళ యయ్యెడున్,
మార్పుము కాలయాపన సమర్పక, యప్పిశితాశిఁబట్టి పా,
లార్పఁగనేల? నావుడు బలాఢ్యుఁడు భీముఁడు మల్లవిద్య నే,
ర్పేర్పడఁగా హిడింబు బలహీనపరాక్రముఁ జేసెఁ జెచ్చెరన్.

(భార. ఆది. ౬ ఆ. ౨౧౬ ప.)

ఈ పద్యములోని 'తూర్పు' మున్నగువానిలోని హలంతరసంయుక్త రేఫములుగాని యా శబ్దములలో స్వరలోపము గలుగని స్థితిలో నుండెడి యా చోటులలోని యసంయుక్త రేఫములుగాని యలఘువులో లఘువులో యను విషయమును నిర్ణయించుటకుఁ దగిన యాధారములు నన్నయభట్ట పద్య యతి ప్రాస ప్రయోగములలో లేవు. అథర్వణుఁడు "అనిశ్చయో భవేద్యత్ర, గ్రామ మానుషనామసు. రేఫయో ర్నిశ్చయ స్తత్ర, రేఫమాత్రైకగోచరః" అని యిట్లు స్థలాంతరములందు శకార నిశ్చయము లేనపుడు రేఫమునె నిలుపవలెనని చెప్పియుండుటచేతను, 'జిహ్వా మాన మ్యోచ్యతే త, చ్ఛకటం గురు సంజ్ఞితమ్' అను శకటరేఫ నిర్ణయవచనము చొప్పునఁ గలుగవలసిన యశిథిలమగు నుచ్చారణగౌరవ మవ్యవహిత హలంతరోచ్చారణ ప్రతిబంధమునఁ బరిక్షీణమగుట యనుభవసిద్ధమై యుండుటచే నసంయుక్తతలోని యలఘురేఫము నైతము సంయుక్తతావస్థలో లఘువగు చనఁదగి యుండుటచేతను, బై పద్యములోని 'తూర్పు' మున్నగు ప్రాసస్థలగత హలంతర సంయుక్తరేఫములు లఘువులె యని యెన్నఁదగును.

(౪౧౮)— ఈ క్రింద తిక్కన సోమయాజి ప్రయోగమునుబట్టి పై నన్నయభట్ట ప్రయుక్తములగు 'తూర్పు' మున్నగువానిలోని రేఫములు లఘువులే యని నిశ్చయింపవచ్చును.

కం. నేర్పరి పెక్కు విధంబుల, నార్పఁగ బొమ్మలు నటింగి యాడెడు చందం,
బేర్పడఁ గాన్పుము కాల స,మర్పిత కార్యకరులైన మానవుల దెసన్.

(భార. శాంతి. ౧ ఆ. ౨౮౩ ప).

ఇందు 'సమర్పిత' అను సంస్కృత శబ్దములోని 'ర్పి' అనుదానికి ప్రాసములుగాఁ బ్రయోగింపఁబడిన వగుటంజేసి 'నేర్పరి, ఏర్పడ, ఆర్పఁగ' అను శబ్దములలోని సంయుక్త రేఫములు లఘువులె యనుటకు సందియము లేదు. వీనిలోని 'ఆర్పఁగ, ఏర్పడ' అను శబ్దములలోని 'ర్ప' అనునవి పై నన్నయభట్ట పద్యప్రాసగతములై యుండుటఁజేసి యా పద్యములోని తూర్పు, మార్పుము' అను వానిలోని సంయోగములందలి రేఫములును లఘు

వులె యని సిద్ధాంతితమగుచున్నది. మఱియు శబ్దరత్నాకరమునఁ 'పాలారుచు' అను ధాతువులోని రేఫము లఘువుగనే యుదాహరింపఁబడి యున్నది.

గీ. 'ఏఱుకొని వత్తు రాఁకలి తీఱకుండు' అను తిక్కయజ్వ ప్రయోగమునుబట్టి 'ఏర్పడు' శబ్దమునకు మూలమగు 'ఏఱుపడు' శబ్దములోని రేఫము 'అలఘు' రేఫమనక తీరదుగదా. ఇట్టి వానిలో స్వరలోపమున నేర్పడెడి సంయోగము రేఫప్రాసమునఁ బ్రయుక్త మగునపు డసంయుక్తతావస్థలోని శకటము స్వరలోపములో హలంతరసంయుక్త మగునపుడు లఘువగునని యంగీకరింపక తీరదుగదా. కావుననే ప్రౌఢవ్యాకరణకర్త యీ క్రిందిరీతిని సూత్రించెను.

(౪౧౯)—'అలఘు రేఫంబు లుత్తాచ్చమగుచో లఘు రేఫంబగు' "త్రిలింగ లక్షణ శేషము (ముక్తలక్షణ వివేచనము. ౨ సూ).

(౪౨౦)—పయి సందర్భమునుబట్టి యీ క్రింది తిమ్మకవి రంగనాథ కవుల యభిప్రాయములు సరికావని యంగీకరింపవలసి యున్నది.

లక్ష-గీ. అరయ గురు రేఫ హల్లుతో బెరసినపుడు,
ప్రాసముల విశ్రమముల రేఫములతోడఁ,
గలసియుండును సుకవిపుంగవుల కృతులఁ
జగదవనసూత్ర గిరి తనూజా కళత్ర.

ఉదాహరణము :—.

ఉ. నూఱ్వురు నొక్కచందము మనోగతి సైరణ చేసి నన్నునా,
సర్వకులంబు నుత్తమ యశంబున నుంచితి రమ్మలార. ... ...

(ఎఱ్ఱాప్రెగడ రామాయణము).

కం. కార్చిచ్చు గవసి మృగముల, నేర్చుకరణి నేఁడు భీష్ముఁ డేఁచినకడిమిన్,
బేర్చి మనభీముఁ బొదవెళ, రార్చుల నవ్వీరుఁ గన్నులారం గంటే.

మఱియు (భార. భీష్మ. పర్వాల. 3 ఆ. ౨౪౫ ప)

సీ. హయమేధ పర్యంతమైన శ్రౌతము బహుస్మృతులుఁ బుత్త్రినకు
వేఱ్వేఱఁ దెలిపె. ... ...

(భీష్మ. పర్వాల. 3 ఆ. ౨౪౬ ప).

కం. ... ... మా! ఱ్మలయుచుఁ దాఁకుచు మదాత్తరభసోజ్జ్వలులై.

(భార. ద్రోణ. పర్వాల. 3 ఆ. ౨౪౭ ప).

(౭౧)—సంయోగస్థలములందు మాత్రము రేఫఱకారములకు యతిప్రాసమైత్రి యంగీకరింపనగు ననెడి యీ తిమ్మకవి యభిప్రాయము మిక్కిలి యయుక్తికముగ నున్నదనుటకు సందేహము లేదు. మఱియు నిటఁ దిమ్మకవి పయి నుదాహరించిన మూఁడవస్థలమున ఱకార ఋకారములకును యతిమైత్రి నంగీకరింపవలసిన వాఁడయ్యెను. యణాదేశాది సంబంధములనుబట్టి ఋకార రేఫములకు సంబంధము గలదనుట యుక్తముగాని ఋకార ఱకారములకు సంబంధము గలదనుట యుక్తము కాదుగదా. అట్టి సంబంధశూన్యవర్ణములకు సంయోగమున మాత్రము యతిమైత్రి గలదనుటకంటె సంయోగమున నలఘువు లఘువుగా మాఱు ననుట యెంతయు యుక్తముగదా. వర్ణాంతర సంయోగమున నక్షరములు మాఱుచుండు ననుటలో వింత యేమున్నది? ద్రుత సంశ్లిష్టములగు కచటతపలు గజడదబలుగా మాఱుచుండ లేదా? వర్గద్వితీయ చతుర్థముల ద్విత్వములలోని మొదటి వర్ణమునందలి సోష్మత్వము మాసిపోవలేదా?

శా. అద్ధావాగ్విబుధ మ్మహోవచనక వ్యాహార మాహావచ,
స్స్విద్ధ మ్మాః కృతితాం గతః కలిరితి శ్రీ సూక్తివిద్యాధర,
మ్మిన్నద్దాద్ధత్యై మగాల్లయంహీ కుధియా మిత్థం వదత్కిన్నర,
మ్మన్ధీరాగ్రణి గెల్పుటుత్సవమునం దయ్యె న్నభం బయ్యెడన్.

(ఆముక్త మాల్యద).

(౭౨)—రంగనాథకవి యట్టి సంయోగములలో ద్వైరూప్యము నంగీకరించె ననఁగా రేఫ విశిష్టముగను ఱకార విశిష్టముగను శబ్దద్వయము నంగీకరింపవలెనని చెప్పెను.

"అన్య వర్ణములతో సంశ్లేషము వచ్చినను గురుత్వ లఘుత్వ వైపరీత్యము గలుగదని యెఱుంగఁదగును. ఇఁకఁ దిక్కనాదులు:—

'కం. సర్పముఖ శరము గలదని, దర్పంబునఁ గ్రీడిఁ దొడరఁ దలఁపకు హరి పెం,
పేర్పడఁగ నదియ కాదటఁ, దీర్పవలయు వాని నెల్లఁ దీర్చును మనకై.'

ఇందులోని 'తీఱ్పుము' అను శబ్దము గురురేఫకముగ నీ క్రింది పద్యములోఁ బ్రయోగింపఁబడియె.

'కం. వేఱొక తెఱఁగున నొరులకు,
మాఱాడక యునికి లెస్స మనుజేంద్రుకడన్,
దీఱమిగల చోటులఁ దా,
మీఱి కడఁగి వచ్చి పంపు మేకొనవలయున్. (భా)

ఈ శబ్దములకు నీ ప్రయోగములె ప్రమాణమగుటం జేసి రూపాంతరములని చెప్పినం గొంతి మేలు. సంశ్లేషాభావమున లఘు రేఫములు గానరాలేదు గావునం బై వాక్యమునందుం గొంత యను విశేషణమును వ్రాసితిమి" (ద్విరేఫ. 3 ఆ. ౧౧౧-౧౧౨ పుటలు).

రంగినాథకవియొక్క యిక్కల్పన మాయని యనుకొన్నట్లు కొంతి మేలును గాంజాలదు. స్వరలోప పక్షమున "తీర్చు, తీఱ్చు" అను రెండు రూపములును నుండుననియు, స్వరలోపాభావ పక్షమున 'తీఱుచు' అను అకార రూపము మాత్రమె యుండుననియుం జెప్పుటచేత స్వరలోపమునం బాక్షికముగ నయిన శకటము రేఫ మగుచున్నదను విషయము ఘట్టకుటీ ప్రభాత న్యాయమున సుర్వారి మగుచున్నదని యాతండెట్లు తెలుపుడయ్యెనో తెలియకున్నది. ఇంక స్వరలోప పక్షమునందలి రేఫ వైశిష్ట్యమునకు సాంస్కృతిక రేఫ సంయోగి ప్రాసము ప్రమాణ మగుచున్నట్లు అకార వైశిష్ట్యమునకుం దగిన ప్రమాణ మెమని తలంచెనో తెలియకున్నది.

అకార వైశిష్ట్యమున కీ క్రింది ప్రయోగములు ప్రమాణము లని యొకప్పు డెవ్వరేని చూపుదురేమో? "... ...కంటికెఱ। తెప్పయుంబోలె మాటయి నెఱిం బను లారసి..." (భార. ఉద్యోగ పర్వ. 3 ఆ. ౧౪౪ ప).

ఉ॥ కన్। తెప్పలం గప్ప నీదొక తఱిక్ ... .. (సనుచ). (సర్వ. 3 ఆ. ౧౪౧).

ఇట్లు హలంతర పూర్వక రేఫ సంయోగములందు శకటము నుచ్చరించుటలో బాధలేకుండుట యనుభవ సిద్ధమై యున్నది. ఇట్టి చోటులలోని శకటము రేఫముగా మాఱునని కల్పించుకొనవలసిన యావశ్యకతను జూపు ప్రయోగమును నగపడదు. కావుననె ప్రౌఢవ్యాకరణకారాదులు శకటము మీందిస్వరము లోపించునపుడే యది లఘు రేఫ మగునని సూత్రించి యుండిరి. (౪౧౯ వి.) కర్ణాటభాషలో సైతమిట్లె శకటము లుప్తాచ్క మగునపుడు రేఫ మగునని నాగవర్మ సూత్రించి యున్నాండు. "అకారస్య రేఫః" అకారస్య స్థానే వ్యంజనేషు పరేషు రేఫో భవతి—ఉ॥ మార్కణె, మార్కొరల్, మార్దని, మార్పడె, మార్మడి." (కర్ణాటక భాషా భూషణము ౫ పరిచ్ఛేదము. ౧-౨౧ సూ.) కర్ణాటక శబ్దానుశాసనమున నీ విషయము మిగుల విపులముగ సూత్రింపం బడెను.

పయి సందర్భమును బట్టి శకటము లుప్తాచ్క మగునపుడు మాత్రమె రేఫముగా మాఱుననియుం బదాది శకటము పూర్వ పదాంత్య హల్సంయుక్త మగునపుడు రేఫముగ మాఱు సంప్రదాయము లేదనియు విశద మగుచున్నది.

(౨౩)—భారతము లక్ష్మీపత్యవధానిగారు హలంతర సంయుక్తములె గాక దీర్ఘ పూర్వకములు పదాది గతములు సైతము శకటములు కానేరవనియు నవి రేఫములె యగుననియు వ్రాసిరి. ఇతఁడు భారతమునందలి కవిత్రయమువారి ప్రయోగముల నెల్లఁ బ్రమాణముగ నంగీకరించుచు వానిని మాత్రమె తన గ్రంథమునందు శకట రేఫ నిర్ణయవిషయమున లక్ష్యములుగఁ జూపియున్నాఁడు. మఱియు, 'కవిత్రయ సమీరితాః, ఆచఖ్యుర్మహాభారత పారగాః, జగుర్భారత పారగాః,'' అని యిట్లు తన గ్రంథమున స్వరసములగు ననేక స్థలములందుఁ బ్రశంసించుచుఁ దన గ్రంథముయొక్క భారత ప్రయోగ మూలకత్వమును విశద పఱుచుచు వచ్చెను.

'శ్లో॥ అనోభి ర్ద్విత్వ మనసాం। న రేఫై శ్నేతరై రపి।
తస్మా ద్ద్విత్వ యుతా స్సర్వే। శకటా ఏవ నేతరే॥ ౨౩

శ్లో॥ యే త్వన్య వర్ణ సంయుక్తా। స్తే రేఫాః స్యు రసంశయః॥ ౨౪

శ్లో॥ రేఫోవా శకటోవాపి। హ్రస్వ పూర్వే ప్రదృశ్యతే।
దీర్ఘ పూర్వేతు రేఫః స్యా। న్న భవే చ్ఛకటః క్వచిత్॥ ౨౭

శ్లో॥ ప్రథమస్య న శాకట్యం। దీర్ఘ పూర్వస్య నోభవేత్।
లఘు పూర్వ ద్వితీయస్య। తృతీయస్య చ వా భవేత్॥ ౨౯

శ్లో॥ లఘు పూర్వం లఘుపరమ్... ...శకటం పరికీర్తితమ్॥'' ౩౦

(శకట రేఫ నిర్ణయము).

మఱియు నీ శకట రేఫ నిర్ణయకర్త దీర్ఘ పూర్వక రేఫములు హ్రస్వ పూర్వకము లయ్యేనేని యవి శకటములుగా మాఱునని చెప్పియున్నాఁడు.

''శ్లో॥ యే దీర్ఘ పూర్వాః స్యుః ప్రాగ్వై। యది తే హ్రస్వ పూర్వకాః।
భవంతి శకటా స్తేతు। ప్రాసాద్యై ర్బాధితం వినా''

(శకట రేఫ నిర్ణయము ౨౬ ప.)

ఈ విషయము నప్పకవి యీ క్రిందిరీతిని బ్రతిఘటించుచున్నాఁడు.

''సీ॥ చేకూఱె ననుటకుఁ జేకుఱె నని యిట్లు,
పొడుగు లెల్లను హ్రస్వములుగఁ జేసి।
పలికెడి వేళ రేఫములును ఱాలును,
మునుపటి యట్లన తనరుచుండు॥''

(అప్పకవీయము ౨ ఆ. రేఫాక్షర సీసమాలిక) (చూ. ౧౦౬ పుట).

(౨౪)—ద్విత్వములోనివి శకటములె యనుటలో నెవ్వరికిని విప్రతిపత్తి లేదు. అట్టి ద్విత్వములో నొకటి లోపించినను బరిశిష్టము శకటమె యగు

నని యీ క్రిందిరీతి నడిదము సూరకవి చెప్పియున్నాఁడు. దీనికిని నెవ్వరును భిన్నాభిప్రాయులై యుండలేదు.

"ఆ॥ వె॥ ఊఁది పలుకుచోట నొగిఁదేల్చి పలికిన।
రేఫగాదు శకటరేఫ గాని॥" (కవిసంశ. ౨ తరంగము. ౨౯ ప).

ఇఁకఁ గవిత్రయమువారి ప్రయోగము లెల్లరకును బ్రమాణములై యుండఁగాఁ బయిరీతి నభిప్రాయ భేదము లెట్లు గల్గెనో? లక్ష్మీపత్యవధాని తిక్కనాదుల ప్రయోగములలో ధారాళముగా నున్న పదాది శకటాది ప్రయోగముల కెట్టి సమాధానములను గల్పించుకొని వానిని రేఫములుగ నంగీకరించి యుండెనో? యను విషయములను బరిశీలింప వలసియున్నది.

(ర-౨౫)—దీర్ఘ పూర్వాక్షరములకును హ్రస్వ పూర్వాక్షరముల కును బ్రాసము లేకుండుటచేతను దీర్ఘపూర్వకములలో సంస్కృత శబ్దము లందు అకారము లుండకుండుటచేతను నాచ్ఛిక దీర్ఘపూర్వక రేఫములెల్ల వివాదస్థములై యగుటచేతను దీర్ఘపూర్వక రేఫములలో శకటములు గలవని నిరూపించుట కాధారమె లేదయ్యెను. ఇఁకఁ బదాదిగత అకారము లనఁబడు చున్న వానిలో నొక్కటికయిన నిర్వివాదములగు హ్రస్వపూర్వక శకట ములతోడి ప్రాసము భారతమున లేదయ్యెను. ఇఁక నట్టి నిర్వివాద హ్రస్వ పూర్వక శకటములతోఁ దీర్ఘ పూర్వక శకటను లనఁబడుచున్నవానికిని బదాది శకటము లనఁబడుచున్నవానికిని నీ క్రిందిరీతిని నన్నయేతర కృత భారతభాగ పద్యములలో యతిమైత్రి మాత్ర మగపడుచున్నది. కేవలము భిన్నములగు నక్షరములకు నయుతము యతిమైత్రి సర్వసమ్మతమై యుండుటంజేసి యట్టి దీర్ఘపూర్వక స్థలములందును బదాది స్థలములందును అకారములు గలవని యంగీకరింపవలసిన యావశ్యకత లేదయ్యెను. కావున నట్టి చోటులందు రేఫములై యున్నవనియు, నట్టి ప్రయోగముల ప్రామాణ్యమునంజేసి రేఫ అకారములకు యతిమైత్రి మాత్ర మంగీకరింపఁదగు ననియు శకటరేఫ నిర్ణయకర్త యీ క్రిందిరీతిని సిద్ధాంతీకరించినవాఁ డయ్యెను.

శ్లో॥ అపరస్పర సంబాధాః । ప్రాస, ప్రాస యతిష్వమీ ।
తదన్యయతిషు త్వేషాం । సంబంధో దృశ్యతే మిథః ॥

'చ. ... ...తీ, రునకోడఁ బాటు గల్గిన నెఱుంగమి వెట్టరె ... ...
'చ.... ...నూ, రును రథముల్ శతంబును మెఱుంగుల మొత్తము ...''
'ఉ. ... ...కంటికిన్, రెప్పయుఁబోలె మాటయి నెఱిం బనులారసి ...'

'కం. ... ..., రిచ్చవడియె వారి మొన దఱిమికొని వచ్చెన్
'కం. ... ..., రాయో కాకిట్లు రూపఱిక విననేర్చెన్.
ఉ. ... ... వేదనన్, రోలుచు రోఁజఁగా బలుమఱుం బొరలంబడ ... ...'
(భారతము. శకటరేఫ నిర్ణయము, ౪౪ పుట)

పయి మార్గము ననుసరించి దీర్ఘపూర్వక శకటము లనఁబడుచున్న వానిని బదాది శకటము లనఁబడుచున్నవానిని రేఫములుగానే నిశ్చయించి గ్రంథకర్త భారత ప్రయోగములనెల్లఁ జాలవఱ కీక్రిందిరీతి నుదాహరించెను.

శ్లో॥ దీర్ఘాత్పరే రేఫ ఏవ । నభవే చ్ఛకటః క్వచిత్ ।
రేఫత్వ విశ్వాసార్థం హి । దీర్ఘప్రాసాః ప్రదర్శితాః ॥

—ఆరడి, మారట, కారులు, వీరిడి.—

ఉ. ఆరడిఁ బోకయుక్ ఫలము నందుటయుం గని పల్కనేరమిన్,
మారట నోరిదాసనయి మాటలు చిత్తమునందు నిల్పకేఁ,
గారులు ప్రేలెదు విను(డు కర్ణను నెగ్గను గాన్ప నల్కమై,
వీరిడియైన మానిసికి వెండి వివేకము గల్గనేర్చునే. (భార. ఉద్యో).
—కారడవి, ఊరటకున్, శ్రమంబారఁగ, తీరఁగ.—

కం. కారడవిఁ బఱచు మృగముల,
నూరటకుం దిగిచి డస్సి యున్నతని శ్రమం,
బారఁగ నెడఁ బరితాపము,
తీరఁగఁ జై వీచె నన్నదీపవనంబుల్. (భార. ఆదిపర్వము).

పయి రీతినె అకారాది శబ్దము లనఁబడుచున్న వానిని రేఫాదిశబ్దములు గనే సూత్రించి యుదాహరించి యున్నాఁడు.

శ్లో॥ సాదీ హ్యూతి స్సభా రిక్తం । ద్వే గరు ద్రేఫ పూర్వకాః. ౫౧.

(' సాది = రవుతు, హ్యూతిః = రంపు, సభా = రచ్చ, రిక్తమ్ = రిత్త, రిచ్చ, ద్వే = రెండు, గరుత్ = రెక్క ' అనునవి, రేఫ పూర్వకాః = రేఫ పూర్వకములు).

ఉ. రెక్కలు సించి కంఠమున రేకులు వాపి శిరంబు వ్రచ్చి ... (భార.)

క. కని యుత్తరుండు గరుపా,
రిన మేనును దలఁకు మనము రిచ్చవడిన చూపును ... ...
(భార. శకటరే. ౬౫ పుట.)

(౪౨౬)—అష్టభాషావతార బిరుదాంచితుఁడును నించుమించుగఁ గృష్ణదేవరాయల కాలములోని వాఁడును నగు వెల్లంకి తాతంభట్టు తన కవి చింతామణిలోఁ బై శకటరేఫనిర్ణయ గ్రంథమార్గమునే యవలంబించి యీ క్రిందిరీతిని వ్రాసియున్నాఁడు.

ఆ. వె. . దీర్ఘముమీఁద, బండిఱాను లేదు పద్మనాభ.

(వర్ణనియమాధికారము. ౧ ప. చెన్నపురి ప్రాచ్య లిఖిత పుస్తక భాండా గారములోని 11-14-6 నెంబరు మాతృక)

క. ఇలరేఫ అకారమ్ముల,
వళి చెల్లినఁ జెల్లుఁగాని వసుమతిఁ బ్రాసం,బులు చెల్లవు... ...
(కవిచింతామణి.వళిప్రాసాధికారము. ౨౦ తాటాకు. పై మాతృకయె.)

(తాతంభట్టు కవి చింతామణిలో శ్రీనాథుని నైషధపద్యములును బిల్లల మఱ్ఱి పినవీరభద్రుని శృంగార శాకుంతలపద్యములు నుదాహరింపఁబడినవి. కాఁగా నతఁడు క్రీ. శ. ౧౫౦౦ సంవత్సరము ప్రాంతమువాఁడు కానోపును.)

(౪౨౭).—శకటరేఫ నిర్ణయ గ్రంథమునందువలెనె దీనియందును బయిరీతియుక్తులనె యాశ్రయించి గ్రంథకర్త యిట్లు చెప్పె ననఁదగును. అట్టియుక్తులకు సమాధానము చెప్పకయె యప్పకవ్యాదు లీ క్రిందిరీతిని నిరసించుట యుక్తమై యుండలేదు.

సీ. "వెల్లంకి తాతన బొల్లెను బండిఱా, నిడుదపైఁ గలుగదు నిక్కమనుచుఁ,!
గావున నేను దీర్ఘములపైఁ గలపెద్ద, ఱాలోకకొన్ని యేర్పఱుతు నింక."
(అప్పకవీ. ౨ ఆ. రేఫాక్షరసీసమాలిక.)

కం. వెల్లంకి తాతయార్యుఁడు, దెల్లముగా శకటరేఫ దీర్ఘంబులపైఁ,
జెల్లదని పలికె నదియుఁ, గల్ల వితర్కింపఁ బ్రౌఢకవి సమ్మతులన్.
(సర్వలక్షణ సా. 3 ఆ. ౭ ప.)

ఆ-వె. పదము మొదల నిడుదఁ దుదిఁ దద్భవంబుల,
రేఫగాని శకటరేఫ గాదు,
నిక్కమనుచు సుగుణనిధి దిట్టకవి వేంక,
నార్యవరుఁడు నుడివె నది హుళిక్కి. (సర్వలక్షణ సా. 3 ఆ. ౧౦ ప.)

(౪౨౮)—అప్పకవికిఁ దర్వాతివాఁడును దిమ్మకవికి సమకాలికుఁడును నగు నడిదముసూరకవి తన కవిసంశయవిచ్ఛేదమున శకటయుతశబ్దముల నెను బదిరైదిటిని మాత్రమే పేర్కొని యుదాహరించి యున్నాఁడు. ఈతఁ డప్ప

కవి తిక్కనకవుల ననుసరింపక శకటరేఫ నిర్ణయగ్రంథకర్తవలెనె పదాదిశకటములను హలంతర సంయుక్తశకటములను దీర్ఘపూర్వకశకటములను నంగీకరించి యుండలేదు. ఇతఁడీ సందర్భమున నన్నయభట్ట భారతభాగస్థిత యతిప్రాసస్థలములందలి శకటములనెల్ల నొకపట్టికగాఁ జేర్చి వానికెల్ల నన్నయభట్ట పద్యముల నుదాహరించి యున్నాఁడు. తక్కిన తిక్కన యెఱ్ఱాప్రెగడల ప్రయోగములనుండి తనకు సమ్మతములగు కొన్నిటిని మాత్రమె చూపియున్నాఁడు. ఆ సందర్భమున నన్నయభట్టారకుని పద్యములలోని యతిప్రాసస్థలస్థిత శకటయుత శబ్దములనెల్లఁ జూపియు నట్టియెడల దీర్ఘపూర్వకములగు 'కాఱడవి, ఊఱడక, ఆఱఁగి, తీఱఁగ' అనువానిని హలంతర సంయుక్తములగు 'తూఱ్పు, మాఱ్పుము, వాలాఱ్చఁగి, ఏఱ్పడ' ననువానిని జూపి యుండలేదు. వానిపద్యములను సైతము నుదాహరించి యుండలేదు. దీనినిబట్టి పరిశీలించునపుడప్పకవీయమును జూచినవాఁడయ్యు సూరకవి దీర్ఘపూర్వకశకటములను హలంతర సంయుక్తశకటములను నంగీకరింపలేదని విశదము కాకమానదు గదా.

(౪౨౯)—శకటరేఫ నిర్ణయగ్రంథకర్త సూరకవి మున్నగువారు పయి నుదాహరించినరీతిని యుక్తిని గల్పించికొని సిద్ధాంతీకరించినను నీమార్గము గ్రాహ్యముకాదని చెప్పక తీరకున్నది. తెనుఁగుభాషలోనే గాక యితర ద్రావిడభాషలలో నయితము హ్రస్వపూర్వక శకటములతోఁపాటుగ దీర్ఘపూర్వకశకటములును బ్రసిద్ధములై వాడఁబడుచుండఁగా, నట్టివానికి సాక్షాత్సంబంధమునఁ గాని పరంపరా సంబంధమునఁ గాని భారతకవులు సంస్కృత శబ్దగతములు మున్నగు నిర్వివాద లఘురేఫములతో మైత్రిని కలిగింపని నియమముతోఁ బ్రయోగించి యుండఁగా, నట్టివి ఱకారములు కావని చెప్పుట సరికాదనక తీరదు. మఱియు 'ఆఱు'=(ఐదునొకటి) అను దానిలోనిది రేఫమనియు 'అఱువది' (ఆఱు + పది) అను దానిలోనిది శకటమనియుఁ జెప్పుట యయుక్తిక మనకతీరదుగదా. ("వికలం ఛిద్రితం షష్టిః ... షష్టిః = అఱువది" శకటరేఫ నిర్ణయము ౪ పుట.) ఇంతియగాక 'ఆఱు' అనునది యైదునొకటి యనునర్థమునందును 'ఉపశమిల్లు' అను నర్థమునందును, శకటముతోనె తెనుఁగునందేగాక తమిళ కన్నడములందునుఁ బ్రసిద్ధమై వాడఁబడుచున్నది. ఇట్లె "ఈడేఱు (సిద్ధించు) నూఱు (శతము) మీఱు (అతిక్రమించు) మాఱు (ప్రతి)" అనునవి మొదలగు ననేకశబ్దములు తెనుఁగునందేగాక తమిళ కన్నడములందును మహాకవులచే శకటముగఁ బ్రయోగింపఁబడియున్నవి. ఇంతేగాక యట్టి శకటమునందావేశించి యుండెడి టకారము వాని ద్విరుక్తరూపముల ధాతువులలోను వానినుండి వెలసిన ప్రకృతులలోను గపడు చున్నది. తమిళము:—"ఆఱు = (ఉపశమిల్లు) ఆఱ్ఱు = ఆఱ్ఱు= (ఉపశ

మిల్లఁజేయు) ఊఱు = (నీరూఱు) ఊట్ఱు = ఊట్ట్రు (ఊట) (ఊట అని తెలుఁగునను గలదు.) కీఱు = (గోసు) కీట్ఱు = కీట్ట్రు = (గీటు) (తెలుఁగునందును గీఱు ధాతువునుండి 'గీటు' అనునది పుట్టుచున్నది.) తేఱు = (తేటపడు) తేట్ఱమ్ = తేట్ట్రమ్ = (తెలివి) (తెలుఁగునందును 'తేఱు' ధాతువునుండి 'తేట' అని పుట్టుచున్నది.) తూఱు (నింద) తూట్ఱు = తూట్ట్రు = (నిందించు) నీఱు = (భస్మము) నీట్ఱై = నీట్ట్రై = (భస్మమును) నూఱు = (శతము) నూట్ఱై=నూట్ట్రై= (నూటిని) మాఱు = (ప్రతి) మాట్ఱామ్‌తాయ్ = మాట్ట్రామ్‌తాయ్=(మాఱుటతల్లి) వేఱు = (అన్యము) వేట్ఱుమై = వేట్ట్రుమై = (వేఱుపడుట.)

ఇట్లుచ్చారణమునఁ బ్రసిద్ధమగుచున్న దీర్ఘపూర్వకశకటము లేదని చెప్పుట సరికాదుగదా.

పరిశీలింపంగాఁ బదాదిరేఫములు శకటములు కావని చెప్పుటయే యుక్తముగ నగపడుచున్నది. పదాదిశకటము లనఁబడుచున్నవి ప్రాచీనమహాకవుల ప్రాసములచే నెచ్చటను బ్రమాణీకరింపఁబడి యుండలేదనియు యతులలో నిర్వివాదశకటములతో వానికి మైత్రియున్నను నచట అకారకల్పనము చేసికొన నక్కఱలేదనియు వర్ణాంతరములకువలెనే యచటి పదాదిరేఫములకును శకటములతో మైత్రి చెల్లుట విరుద్ధము కాదనియు నీ వఱకు వ్రాసియే యున్నాను. తెలుఁగులోనేగాక యితర ద్రావిడభాషలలో సైతము పదాదిని శకటము లంగీకరింపఁబడి యుండలేదు. తమిఴ భాషలోఁ బదాదిని ఱకారమే గాక రేఫమును నుండనేరదు. కన్నడభాషలోఁ బదాదిని శకటమంగీకరింపఁబడదు. "ఱంచె, ఱెంచె = (కుథము = ఏనుఁగుమీఁది ఆస్తరణము) ఱిక్కట= (శూన్యము) ఱెప్పు = (ప్రహరణము) ఱోదాడు = (వికృతాంగుని నవ్వుట)" అను నాల్గుశబ్దములకు మాత్రము పలిగన్నడమున (ప్రాచీనకర్ణాట) శకట ప్రాసములు గలవనియుఁ దక్కిన కిట్టెలు కోశములోనివి ప్రాచీనకర్ణాట భాషలోనివి కావనియుఁ గర్ణాటపండితులు చెప్పుచున్నారు. అట్లు వ్యావహారిక భాషనుండి కిట్టెలుగా రెత్తి వ్రాసిన పదాదిశకటయుతపదములు సైతము "ఱక్కె, ఱట్టె, ఱప్పె, ఱవకె, ఱొప్పు, ఱొబ్బె" అనునవి మాత్రమే యై యున్నవి. కాఁగా నట్టిప్రాచీనకర్ణాట ప్రయుక్తశబ్దములు నాల్గును రేఫ ఱకారమైత్రి నంగీకరించి ప్రయుక్తములైనవే యోమో యని యాలోచింపవలసి యున్నది.

(౪౩౦)— తమిఴ కర్ణాట భాషలయందుఁ దద్భవములలో ఱకారస్థితి యంగీకరింపఁ బడదు. నన్నయభట్టారకుని ప్రాసస్థలములం దెల్లఁ దద్భవశబ్దములలో రేఫములె ప్రయోగింపఁబడి యున్నవి. తిరముగ, అచ్చెరువు, పరికించు,

గూఁడి, రవణ, పేర్మి, పరుసము, గారవము.'' మున్నగు తద్భవపదములలోని రేఫము లెల్ల నిర్వివాదములగు రేఫముల ప్రాసములందే యున్నవి.

కం. గురువచన ... ... |శిరముగ ... ... (ఆది. ౭ ఆ. ౨౧౬ ప.)

కం. ఉరగకళేబర ... ... అ| చ్చెరువిది ... ... (ఆది. ౧ ఆ. ౧౫౬ ప.)

ఇట్లె తక్కినవానిని బ్రయోగించెను (చూడుఁడు ౪౦౭ వి.)

పయిరీతిని నన్నయభట్ట ప్రయోగములందె గాక తక్కిన భారత కవుల ప్రయోగములందును దద్భవములలో శకటములు లేవనచు భారతము లక్ష్మీపత్యవధానిగారీ క్రింది రీతిని జెప్పియున్నారు.

" శ్లో. ... ... శకట మతద్భవ మతత్సమమ్ '' (శకట ౪౬ పుట) అట్లయినను శబ్దరత్నాకర ప్రౌఢవ్యాకరణకారుఁడును, రంగనాధకవియు నహోబలపతియుఁ దద్భవములందు శకటముల నంగీకరించి యుదాహరించియున్నారు.

" అఱ ... ... నై. సగము. 'అఱచందురుని క్రొత్తమెఱుఁగులు' (హరి. ఉ. ౭. ఆ.) '' (శబ్దరత్నా)

"నను పాఱు శబ్దస్య యాఽ తద్భవత్వం తర్హి గురు రేఫః కథమితి చేన్నైష దోషః ఉక్కెఱ, కఱకు, మొఱకు ఇత్యాది తద్భవేష్వపి తచ్ఛ్రవణాత్. అత ఏవాథర్వణః లఘ్వ్యానురోధేన ఉచ్చారణస్య కల్ప్యత్వ మాహ'' (అహో. ౩౦౮ పుట) ''

" వెఱ. వై. స. అన్యము. 'కం. చఱచి యొకచేతఁ గూర్మము వెఱచేత గజంబుఁబట్టి ... ... (భా౦. ఆది. ౨ ఆ.) ... ... ఇట్లు వెఱ, చెఱ, ఇత్యాద్యనేక శబ్దములందు శకటరేఫము కనఁబడుచుండఁగా చిన్నయసూరిగారు 'శకటరేఫము తత్సమతద్భవములందు లేదు' అనిచెప్పుటకు అభిప్రాయమేమో తెలిసినదికాదు. '' అని శబ్దరత్నాకరమున వ్రాయఁబడెను. " తద్భవమునందును నలఘురేఫము గలదు. '' (ప్రౌఢవ్యాకరణము సంజ్ఞా. ౯ సూ) "వృత్తి:—కఱకంఠుఁడు గరకంఠ శబ్దభవము ... ...'' అని పెక్కు శకటయుత తద్భవములు చూపఁబడెను.

తే-గీ. అఱిసె వెఱవారు కఱడు పంకఱయు మొఱకు;
తత్తఱంబును బిఱికియుఁ దద్భవముల,
గురువులై కానఁబడు హ్రస్వపరమునను గృ,
పాణధారాహత కబంధబాహుబంధ ॥ ... ...

తే-గీ. కాఱె జాఱుట చాఱలు చూఱలాడె,
తీఱు పాఱుఁడు ఊఁడు సొన్నాటి దీర్ఘ,

పరిముల్లై బండికాలు తద్భవములందుఁ,
గానఁబడుఁ బ్రాత రుత్ఫుల్లకమల నేత్ర. (ద్విరేఫ 3 ఆ. ౧౦౭. ౧౦౮.)

(౪౩౧)—పయివానిలో 'ఱఱ, వెఱ, కఱకంఠుఁడు' అనునవి నన్నయభట్టారక ప్రయోగములలోఁ బ్రాసములం దగపడు చున్నవి. అందలి 'వెఱ' శబ్దప్రయోగ మీవలఁ జూపఁబడినది (౪౩౦ వి.)

కం. అఱపోఱడు కుఱుచచేతులు, నోఱవ శకింౕబు ... (అరణ్య. ౨ ఆ. ౧౩౫)

కం. ..., కఱకంఠా క్షమియింపుము, నెఱి ... . (అరణ్య. ౧ ఆ. ౩౨౭ ప.)

అనియిట్లు తెక్కున 'ఱఱ, కఱకంఠుఁడు' అనునవియును బ్రయుక్తములై యున్నవి. అట్లైనను నన్నయభట్టారకుఁడు తద్భవములందు శకటముల నంగీకరించెనని యొప్ప నక్కఱలేదు. వీనిలోని 'ఱఱ' శబ్దము 'అఱ్ఱ' (పెట్టెలోనగు వానిలో నొకభాగము) అనుదానిలో నొక అకారము లోపింపఁగా మిగిలిన రూపము. కావున అకార ఘటితమగు 'ఱఱ' శబ్దము దేశ్యమనియు, రేఫవంతమగు 'అర' శబ్దము 'అర్థ' శబ్దభవమనియు, గ్రహింపనగును. నన్నయభట్టు రేఫఘటితమగు 'అర' శబ్దమును బ్రయోగించియే యుండలేదు.

వెఱశబ్దము శబ్దరత్నాకరకర్త యుదాహరించిన

కం. చఱచి యొకచేతఁ గూర్మము, వెఱచేతం గజముఁబట్టి ... ...(ఆది. ౨ ఆ. ౭౦ ప.) అనుచోట నేగాక "సీ. .. .. వెఱవారు సనకుండ నెఱుఁగక సనిరేని ... ...(ఆది. ౮ ఆ. ౧౧౫ ప.) అను చోటను సఘుతము నన్నయభట్టుచే శకట ప్రాసస్థలమునఁ బ్రయుక్తమై యున్నది.

ఈ రెండు స్థలములందును 'పిఱుఁదు' శబ్దసంక్షేప రూపమగు 'పిఱు' శబ్దముగాని 'పిఱ్ఱ' శబ్దసంక్షేప రూపమగు 'పెఱ' శబ్దముగాని నన్నయ ప్రయుక్తమైయుండునని నా యభిప్రాయము. లేదా వానిని సంబంధించిన వెఱ శబ్దము కూడ దేశ్యమైయున్నదని యంగీకరించినను సంగీకరింపవచ్చును. తమిళ దేశ్యభాషలో సయితము 'పిఱ' శబ్దము 'అన్యము, వెనుక' అనునర్థములు గల్గియున్నది. కన్నడమునందు "పెఱగు'=పృష్ఠభాగము. (పెఱతు)= అన్యము" అనునవి గలవు. ఇంక నన్నయ యెచ్చటను రేఫప్రాసమున పరశబ్దభవమగు 'పెర' శబ్దపు రేఫమును బ్రయోగించియే యుండలేదు. కావునఁ దద్విషయమునిచట వ్రాయ ప్రసక్తియే లేదు.

ఇఁక 'కఱకంఠుఁడు' అను దానిని విమర్శింపవలసి యున్నది. ఇయ్యది మిశ్రబహువ్రీహి కాదనియు 'గరకంఠ' శబ్దభవమనియు నం దనాంధ్రవర్ణమగు ఱకారముండుటచే గ్రామ్యమైనదనియు మహాకవిప్రయుక్తమగుటచే

ననింద్యగ్రామ్యముగా నంగీకరింపఁబడినదనియుఁ ద్రిలింగలక్షణ శేషకర్త యభిప్రాయపడి యున్నాఁడు.

"తద్భవములందును నలఘురేఫము గలదు" (ప్రౌఢ. సంజ్ఞా. ౯ సూ.).

కలకంఠుఁడు ... ...కలకంఠుఁడు గరకంఠ శబ్దభవము ... ..."

"కలకంఠుఁడు బహువ్రీహి" (ప్రౌఢ. సమాస. ౧౭ సూ.) (చూ. సంజ్ఞా ౯ సూ. ఉ.) దీని సహోబలపండితుఁడు మిశ్రబహువ్రీహి యనెఁ గాని యది యట్లగుట దుర్ఘటము."

"కలకంఠుఁడు. వై. గ్రా. వి. శివుఁడు, గరళకంఠుఁడు" (శబ్దరత్నాకరము) (ఇందలి 'గ్రా' అనుదానికి ననింద్యగ్రామ్యమని యర్థము. గ్రా=గ్రామ్యము (అనింద్యము) శబ్దరత్నాకర సంజ్ఞావివరణ పట్టిక).

గరకంఠ శబ్దభవమనియే కాని నంగీకరించినపు డీతండు 'కలకంటుఁడు' అనియే యంగీకరింపక యందు 'ఠ'కార మున్నదని యంగీకరింపవలసిన యావశ్యకత యేమో తెలియకున్నది. అచటి 'ఠ'కారము ప్రాసాది నిబద్ధమయి యుండ లేదుగదా. అట్లయినను 'కంటము' అను కంఠ శబ్దభవ మాంధ్రవాఙ్మయమునఁ బ్రసిద్ధమై యుండుటం జేసియుఁ (కంటసరి - మెడనుధరించెడి యొకానొక సొమ్ము-కణ్ఠసరః" "కంటెయ = కంటె- మెడనంటియుండెడి యొకానొకసొమ్ము—కణ్ఠికా" అని యిట్లు వైకృత దీపికలో వ్రాయఁబడెను. శబ్దరత్నాకరమునందును నీ రెండు శబ్దములును వైకృతములుగఁ జూపఁబడినవి. కాని వీనికి బ్రయోగములు చూపఁబడ లేదు.) దాళపత్ర మాతృకలలోనెల్ల "ఠ" కార పాఠమె యగపడుచుండుటం జేసియు నీ క్రిందిరీతి సహోబల పండితీయమునఁ బడియున్న లేఖకప్రమాదాది కృతమగు తప్పు పాఠమునుఁ జూచి యది సరియేయని భ్రమించి యుండుటం జేసియు నీతఁడట్టి స్వాపేక్షానుకూల పాఠము నంగీకరించెనేమో యని తోఁచుచున్నది. ఈ సందర్భమున సహోబల పండితీయమున నీ క్రిందిరీతిని వ్రాయఁబడి యున్నది.

"కలకంటుఁడు ఇత్యత్ర మిశ్రబహువ్రీహిః, 'కలకంట ముఖా హితా' ఇత్యథర్వణే నోక్తమ్. ముఖశబ్దేన దినవెచ్చము ఇత్యాద్యాః గృహ్యంతే"
(అహో. ౪౩౬ పుట).

"చుట్టుకైదువు దాల్పు ఇత్యాదౌపువర్ణకః, నలువ ఇత్యాదౌ హ్రస్వః సమాసాంతః, వేఁడివెలుఁగు ఉకార స్సమాసాంతః." "క్వచిదంతిమ వర్ణస్య, సమాసాంతత్వ మిష్యతే" ఇత్యథర్వణః.

"కఱకంటుఁడు" ఇత్యత్ర టకారః, ఔపవిభక్తిక వదితి దృష్టాంతకథ నేన తేషా మిష్టైషామపి యథాప్రసిద్ధి విధాన మేవేతి విజ్ఞాయతే."

(అహో. ౪౪౬ పుట).

పయిరీతి నహోబలపండితీయమున రెండుచోట్ల నీ విషయము స్పృశింపఁ బడియున్నది. లేఖకాది ప్రమాదవశమున నిట నంతటను 'ట' కారము చోట 'ఠ' కారము పడియున్నది. సహజముగా నున్న ఠకారము చోట మరల నద్దాని నే సమాసాంతముగా విధించినట్లు వివరించి యుండుననుట కేవలము నసంభవమగుటంజేసి యచట 'ట' కారమె యహోబల పండిత ప్రయుక్తమనుటలో సందేహము లేదు. టకారను సమాసాంతము వచ్చె నను పక్షములో సైతము 'కఱ + కంఠము' అను విగ్రహముగల మిశ్ర బహువ్రీహి యశాస్త్రీయ మగుటచేత నద్దాని సాధుత్వము నథర్వణుఁడు ప్రత్యేకించి సూత్రించుట యనావశ్యకము కానేరదు.

పయిని వ్రాసిన ప్రౌఢవ్యాకరణ ఫక్కియు నహోబల పండిత ఫక్కియు నన్నయాథర్వణాభిప్రేతములని విశ్వసింపఁదగి యుండ లేదు. మఱియు "కఱకంటుఁడు" అను గరకంఠ శబ్దభవము నంగీకరించి తమన్నను నన్నయ భట్టు 'హంసపదము = అంచపదము; హంసయాన = అంచయాన' అను రీతిగల యట్టి సిద్ధసమాస తద్భవములను బ్రయోగించెననుట విశ్వసనీయము కానేరదు. ఇఁక "కఱకంఠా" అను పాఠమును నప్రసిద్ధమగు మిశ్రబహువ్రీహిని నంగీకరించునపుడు 'కఱ+కంటము' అను నపుంసక సమఘటిత బహువ్రీహినే యంగీకరించుట యుక్తము. ఈ పక్షమునందును నపుంసక సమఘటిత బహువ్రీహి యప్రసిద్ధమగుటచే నథర్వణుఁడు దీనికి సాధుత్వమును ప్రత్యేకముగా సూత్రించుట యావశ్యకమె.

అథర్వణుఁడు "కఱకంట ముఖాహితాః" అనియే పఠించెనో లేక "కఱకంఠ ముఖాహితాః" అనియే పఠించెనో నిర్ణయించుటకుఁ దగిన ప్రబలాధార మగపడకున్నది. అచట సమాస పదమునకు సాధుత్వమును సూత్రించుటంజేసి సమాస విషయక మయియున్న యేదోయొక లక్షణ విరోధ ముండుటంజేసి మహాకవి ప్రయుక్తమగుటచే దాని సాధుత్వమును బ్రత్యేకించి సూత్రించెనని మాత్రము నిశ్చయింప వచ్చును. కాఁగా నన్నయ ప్రాసస్థలములలో నెచ్చటను వైకృతములందు శకటరేఫము గలదని నిర్ణయించు నాధారము లేమింజేసి యిచట నయితము "కఱ" = (నల్లని) అను దేశ్యపదమే నన్నయ ప్రయుక్త మయ్యెననియు నయ్యది 'కంఠము' శబ్దముతోఁగాని 'కంటము' శబ్దముతోఁగాని బహువ్రీహిగా సమసించెననియుఁ

జెప్పుట యుక్తముగాని దీనినిబట్టి తద్భవములలో ఱకారము నన్నయ సమ్మత మని సాధించుట యుక్తము కాదు.

అప్పకవి "... ... ... పదముల, తుదలను సంస్కృత పదములందును దద్భ, వములయందును ఱకారములు లేవు" అని చెప్పియుఁ దదనుకూలముగ "అరి కప్ప మర సగ మరుదు వింత" అని రేఫాక్షర సీసమాలికలో నుడివియు "అఱచేత నఱకాల ... అఱమఱ ... అఱపొఱదు గుజ్జు" అనియు, "వెఱ యిత గార్థంబు పిఱు సని పోవుట" అనియుఁ జెప్పియుండుట నరయఁగా నాతనికిని బైని వ్రాసిన నా యభిప్రాయమె గలదని తోఁచకమానదు గదా. అందును "అఱ పొఱదు గుజ్జు" అను నప్పకవి పద్యభాగమునుబట్టి యాతఁడచట నన్నయ పద్య భాగమునె యనుకరించె ననియు నచటి 'అఱ' శబ్దమును దేశ్యముగా భావించె ననియు విశదము కాక మానదుగదా. సీ. 'ఎల్లవారు నెఱుఁగ నొల్లని ధర్మువు। బేల నీకు నెఱుఁగ నేల వలసెఁ। జిఱుతవాని కింత పఱుసఁదనమ్ములు। సన్నె వృద్ధ జనము లున్నచోట.' (భార. సభా. ౨ ఆ. ౨౨౦ సర్వ. 3 ఆ. ౯౯ ప).

అను తిమ్మకవి వ్యుదాహృతినిబట్టి నన్నయ 'పఱుసఁదనము' అను తద్భవ శబ్దములో శకటమును బ్రయోగించెనని శంకింపరాదు. శబ్దరత్నాకరమున నిట్టి ఱకారఘటిత వైకృతిను చూపఁబడలేదు. ద్విరేఫవర్ణ దర్పణమునఁ బైపద్యమిాక్రిందిరీతి నుదాహరింపఁబడి యున్నది.

"ఎల్లవారు నెఱుఁగ నొల్లని ధర్మువు।
బేల నీకు నెఱుఁగ నేల వలసె।
జిఱుతవాని కింత తుఱుసంటి తనములు।
సన్నె వృద్ధ జనము లున్నచోట." (ద్విరే. 3 ఆ. ౮౬ పుట).

శబ్ద రత్నాకరమున 'తుఱుసలి' శబ్దము చూపఁబడకున్నను 'తఱుసలి= దే. వి. ఉద్ధతుఁడు' అను నొక శబ్ద ముదాహరింపఁబడి యున్నది. నేఁటి ముద్రణములలోఁ బై పద్యమున "తఱుసంటి పలుకులు" అనియున్నది. కావునఁ బయి సభాపర్వ పద్యమున "పఱుసఁ దనమ్ములు" అనునది నన్నయ ప్రయుక్తము కాదనియు "తుఱుసంటి తనములు" లేదా "తఱుసంటి పలుకులు" అనునది నన్నయ ప్రయుక్తమనియు గ్రహింప నగును. ఇచటి వికర్ణుని పలుకు లుద్ధతము లనఁజనునుగాని పరుషము లనఁదగవు. మఱియు వృద్ధు లున్న చోటఁ బారుష్యము తగదనుట కన్న నౌద్ధత్యము తగదనుట స్వారసికమై యుండు ననుటకు సందేహములేదు. పారుష్యము చిఱుత వానికే గాక పెద్ద వానికిని దగనిదే. ఔద్ధత్యము పెద్దలయెదుటఁ జిఱుతవానికి మాత్రమె తగ దనుట యుక్తము.

పయిరీతిని సమాధానాంతరములు లేని తద్భవ పదస్థ శకటములు నన్నయ ప్రాసములలో దొరకనపు డతఁడు తద్భవములందు అకారమును సమ్మతించెనని నిశ్చయించుట కేవలము నన్యాయ్యము కదా.

(౮౩_౨)—పయిరీతిని నన్నయ ప్రయోగములలో నున్న 'అఱ, వెఱ, కఱ,' శబ్దములను బరిశీలింపక వానిని బట్టి యుత్తరోత్తర మహాకవులు నన్నయ భట్టారకుఁడును దద్భవములలో శకటములను బ్రయోగించెనని తలంచి తద్భవములందు అకారముల నంగీకరించి వానిని ధారాళముగా అకార ప్రాసములలోఁ బ్రయోగింప సాగిరని తోఁచు చున్నది.

కం. వేఱొక ... ...; కాఱియ ... ... (హరి- ఉ. ౧ ఆ. శబ్దరత్నాకర)

కం. పాఱిన నాతని వెనుకన ... ..., కాఱియఁ బెట్టితి ...

(భార. అను. ౫ ఆ. శబ్దరత్నా)

(కాఱియ—కారికా శబ్ద భవము, "కారికా = యాతనా",
(సర్వశబ్ద సంబోధిని) "కారికా యాతనాయామ్."

(శబ్దస్తోమ మహానిధి).

చం. ఎఱిఁగి యెఱింగి ... ..., మొఱకుఁదనంబు ... ... (రామా. ద్విరేఫవర్ణ దర్పణము. 3 ఆ. ౧౦౮ పుట.) (మొఱకు మూర్ఖ శబ్దభవము.)

కం. మఱి తెరలు సిక్కములు వం, కఱబోనులు ... ... (యయాతి చరిత్రము ద్విరేఫ. 3 ఆ. ౧౦౭ పుట.) (వంకఱ వక్ర శబ్ద భవము.)

గీ. "... గోఱజంబు జున్ను చాఱపప్పు" (స్వారోచిషమను సంభవము. ౪ ఆ. శబ్ద రత్నాకరము) గోఱజము గోరోచనా శబ్దభవము.

మ. ... అ, త్తఱి నేసెన్ ... గఱిదోఁపన్ ... (ఉ. హరి. ౪. ఆ. శబ్దరత్నా.)
(గఱి. గరుచ్ఛబ్ద భవము.)

"క. ఉఱవగు నారుగ పంటలు,
గొఱియల పాడియును ..." (భార. అర. ౪ ఆ. ౨౯౫)

అను నెఱ్ఱాప్రెగడ పద్యములో శకట ప్రాసమున గొఱియ శబ్ద అకార మగపడుచున్నది. దీనిరూపాంతరములు, 'గొఱ్ఱియ, గొఱ్ఱె' అనునవి గాన నిందలి అకార స్థితికి విప్రతిపత్తి లేదు. ఇయ్యది కురరీ శబ్దభవమని వైకృతదీపికలోను బుధుషోత్తమకవీయములోను వ్రాయఁబడి యున్నది. "గొఱ్ఱియ" శబ్దము శబ్దరత్నాకరమునందు వైకృత మనియె వ్రాయఁబడి

శ్లో. లఘు ర్భవే ద్గురుః కుత్ర । చి ద్గురుశ్చ లఘు ర్భవేత్,
ఉచ్చారణస్య కల్ప్యత్వా । న్నిదానం తత్ర సద్వచః.

నది. "ఉత్క్రోశ, కురరౌ సమౌ" (అమర. ౨ కాండ. సింహాది. ౨౩ శ్లో) "కుర తీతి కురరః కురశబ్దే" (గురు బాలప్రబోధిక.) "కురర. పు. కవతే, కుజ శబ్దే. క్రరన్. ఉత్క్రోశపక్షిణి" "కురరీ. స్త్రీ. కురర జీష్. కురరపక్షి స్త్రియాం, మేష్యాంచ" (శబ్దస్తోమ మహానిధి) తద్భవములలో శకటములేదను పక్షమున కిది బాధకమయి యున్నది.

అట్లయినను కురరీ శబ్దమునకు 'మేషీ' అను నర్థము నవ్యకోశములలోఁ గలదే గాని నామలింగానుశాసనాది ప్రాచీన కోశములలో లేదు. "కురరీ గణైః కృత రవ స్తరవః" (భారవి). అని పక్షిపరముగ మాత్రమె కవి ప్రయోగములును నగపడు చున్నవి. ప్రాచీన తమిళ మహాకవులును (శకటము తద్భవములలో నంగీకరింపని వారు) దీనిని సంబంధించిన 'కొఱి' శబ్దమును, 'పఱి' గన్నడ కవులు కుఱి శబ్దమును శకట ప్రాసములలో 'గొఱ్ఱె' అను నర్థముననే దేశ్యముగనే వాడియున్నారు. 'కుఱుంబ' అనునది కన్నడము నందును "కుఱుమ్" అనునది తమిళమునను అజా జీవి జాతి వాచకములై యున్నవి. దీనిని బట్టి కురరీ శబ్దమునకు ద్రావిడ భాషల మూలముననె మేషీ పరార్థము లభించెనాయని యాలోచింప వలసియున్నది. గొఱ్ఱె మున్నగునవి ద్రావిడ దేశ్యములు.

(౪౩౩)—రేఫోచ్చారణమునందలి గౌరవలాఘవము లుచ్చరించు వారి యత్నమును బట్టి యుండు నను కారణమున దద్భవ శబ్దము లందును గొందఱు కవులు శకటోచ్చారణను నంగీకరించుట సంభవించెననియు నెన్నఁ దగును. అట్లగుటంజేసియే ద్రావిడ భాషలలోఁ బరస్పరము నభిన్నములని యంగీకరింపఁ దగిన శబ్దములలో నొక భాషయందు శకటమును వేఱొక భాషయందు రేఫమును నుండుట పెక్కుచోటులం దగపడుచున్నది. ఇంత యేల ! ఆంధ్రభాషయందే నన్నయేతర కవుల గ్రంథములలో నొకచోట గురువుగా వాడఁబడినదే వేఱొకచోట లఘువుగా వాడఁబడుటయుఁ గలదు. ఇఁక నొకరు గురువుగా వాడిన దానిని వేఱొకరు లఘువుగా వాడిరని వేఱుగఁ జెప్పనేల ? ఇట్టి వాడుకలు సైతము మహాకవి సమ్మతము లగుటచేఁ బ్రమాణీకరింపఁ బడుచున్నవి. ఈ విషయమునే యథర్వణుఁ డీ క్రిందిరీతిని సూత్రించి యున్నాఁడు.

(౪౩౪)—వ్యాఖ్య:—లఘురిత్యాదిః—కుత్రచిత్ = ఒకానొకప్పుడు, (నన్నయేతర ప్రయోగములలో) గురుః = అలఘు రేఫము, లఘుః = లఘు రేఫము, భవేత్ =అగును, లఘుశ్చ = లఘు రేఫము సైతము, గురుః=అలఘు

రేఫము, భవేత్ = అగును, ఉచ్చారణస్య = ఉచ్చారణము, కల్ప్యత్వాత్ = కల్పించుకొనఁ దగినదగుటవలన, తత్ర = వాని గౌరవ లాఘవముల విషయమున, సద్వచః=మహాకవి ప్రయోగములు, నిదానమ్=మూలము లగుచున్నవి. ప్రమాణము లగునని భావము.

ఒకానొక యాధునిక పండితుఁడీ యథర్వణ కారికకు నై రీతి నర్థము చేయక ఛందశ్శాస్త్ర ప్రసిద్ధములగు గురుత్వ లఘుత్వములు పాదాంతము లందుఁ గాదాచిత్కముగా మాఱుచుండునని యర్థము చేసెను. (బసవ పురాణ పీఠిక. ౯౬ పుట). పాదాంత లఘువు వికల్పముగ గురువగుట ఛంద శ్శాస్త్రము నందును బ్రయోగములందును గలదు గాని యచటి గురువు లఘువగుట యెచ్చటను లేదు. కావున నట్టి యర్థము ప్రామాదిక మనుటకు సందేహము లేదు.

"కుత్రచిదేకస్యైవ గురుత్వం లఘుత్వం చాప్యస్తి, 'లఘు ర్భవే ద్గురుః కుత్రచి ద్గురుశ్చ లఘు ర్భవేత్ ... ...' ఇత్యథర్వణ వచనాత్" (అహో. ౧౪౯ పుట) అని యిట్లహోబలపండితుఁడు నా వ్రాసినరీతినె దీని కర్థము చేసి 'తొరఁగు, తొఱఁగు' అను ద్వైరూప్యము నుదాహరించెను.

ద్విరేఫవర్ణ దర్పణకర్తయగు నోగిరాల - రంగనాథకవియుఁ నై రీతి నే యర్థముచేసి చతుర్థాశ్వాసమునందెల్ల నట్టి యుభయ రేఫక పదములకె మహాకవిప్రయోగములను జూపి యున్నాఁడు. "శ్లో॥ లఘు ర్భవేదిత్యా ద్యథర్వణ కారిక నుదాహరించి యీ క్రిందిరీతిని వ్రాసియున్నాఁడు.

"అనఁగా నొక శబ్దమునందలి రేఫమునకె లఘుగురూచ్చారణములు కల్పించుకొని ప్రామాణికకవులు లఘువుగను గురువుగను బ్రయోగించుటచేత రూపద్వయము గలిగెఁ గావున నట్లు వానిని యథేచ్ఛముగఁ బ్రయోగించు కొనవచ్చుననుట." (ద్విరేఫవర్ణ. ౪ ఆశ్వా. ౧౧౩ పుట).

(౪౩౫)—ప్రౌఢవ్యాకరణ కర్తయుఁ బ్రకృత సూత్రమునకు రేఫఱ కారపరముగనె యర్థము చేసెనుగాని యొక్కొక్క శబ్దమె ద్వైరూప్యము గల్గి యుండునను నభిప్రాయమును గ్రహింపలేను. "దీర్ఘపూర్వకమగు లఘురేఫము హ్రస్వపూర్వక మగుచో నలఘు రేఫంబగు"

కం. వెఱవక కలలోఁ జేసిన, కొఱగామికి వగచుచోట గుణరత్నము చే। కుఱి నీకు ... ... (ఉ. హరి. ౫ ఆ. మొ. ... ...

"లఘు ర్భవే ద్గురుః కుత్ర । చిద్గురుశ్చ లఘు ర్భవేత్ ... ..."

అని యథర్వణాచార్యులు ... ... (చేకూరు-లఘు రేఫము ... .) (ప్రౌఢవ్యాకరణము. ముక్తలక్షణ వివేచనము).

ప్రౌఢవ్యాకరణ కర్తయే శబ్దరత్నాకరమున 'కూరు' అను ధాతువును మాత్ర ముదాహరించెను. కాని 'చేకూరు' అను ధాతువును జూపియుండలేదు.

కం. "వారొక యాగ్రహవృత్తిన్ । గూరియు .. ..." అను భారతోద్యోగపర్వ ప్రయోగమునుబట్టి కూరుధాతువు రేఫయుక్తమనుటకు సందేహములేదు గాన 'చేకూరు' ధాతువు రేఫ యుక్తముగ నాతఁడు తలంచె నందమన్న శబ్దరత్నాకరమునందె 'చేకూఱు' ధాతు వుదాహరింపఁబడి యున్నది. పయి సందర్భమునుబట్టి యేక కర్తృకములైనను శబ్దరత్నాకర ప్రౌఢ వ్యాకరణములు పరస్పర విరుద్ధములై యున్నవనక తీరదు.

సీ. చేకూఱె ననుటకుఁ జేకుఱెనని యిట్లు, పొడుగులెల్లను హ్రస్వములుగఁ జేసి,
పలికెడువేళ రేఫములును ఱాలును, మునుపటి యట్లనే తనరుచుండు.

(అప్ప. ౨ ఆ. ౧౯౬ ప).

పయి రీతి నప్పకవి 'చేకుఱు' అను ధాతువునకు మొదటిరూపము సయితము ఱకార ఘటితమగు 'చేకూఱు' అనునదియే యని చెప్పియున్నాఁడు. ఇఁకఁ బయి నుదాహరించిన రీతిని 'కూరు' ధాతువునుబట్టి 'చేకూరు' ధాతువు నంగీకరించినను ప్రౌఢవ్యాకరణకర్త చెప్పినట్లు 'చేకుఱు' అనియే గాక 'చేకురు' అను రేఫఘటిత రూపమును నీ క్రిందిరీతిని బ్రయోగములం దగపడుచున్నది. అట్లె, "పలుమఱు, పలుమరు, వేమఱు, వేమరు" అను చోటులందును ద్వైరూప్య మగపడుచున్నది. మీఁదు మిక్కిలిగ 'వేమారు' అను రేఫఘటిత రూపమే యగపడకున్నది. శబ్దరత్నాకరమునందు సైతము వారార్థమున 'మాఱు' శబ్దము మాత్రమె చూపఁబడి యున్నది. ఇంతియగాక 'ఆరయ' మున్నగు వాని రూపాంతరములగు 'అరయు' మున్నగువానిలో నట్టి మార్పుగలదని యెవ్వరును జెప్పఁజాలరు గదా.

పయి సందర్భమునుబట్టి పై నుదాహరించిన ప్రౌఢవ్యాకరణ సూత్రము నిరాధారమును నవ్యాప్తిదోష దూషితమును బ్రయోగ విరుద్ధమును నగుచున్న దనకతీరదు. కావున "లఘు ర్భవే ద్గురు" రిత్యాద్యథర్వణ కారికకుఁ బ్రౌఢ వ్యాకరణకర్త చేసికొన్న యర్థము సరికాదని గ్రహింపవలెను.

చ. "హరిపద సేవఁ జేయుచు ... ... చే, కురుటది యబ్రమే ... ..."

(ద్విరేఫవర్ణ. ४ ఆ. ౧౧౫ పుట. రామా).

కం. 'మఱి యా రఘువీరు ... ... చే, కుఱు ... ..."

(ద్విరేఫ వర్ణ. 3 ఆ. ౯౬ పు. రామా).

కం. 'తెఱవక కలలోఁ జేసిన, కొఱగామికి వగచుచోట గుణరత్నము చే, కుఱె ...

(ఉ. హరి. ౫ ఆ. శబ్ద).

చం. 'దురముల వారు వంపుగమి ద్రొక్కఁగ లేచిన దుమ్ము ... ... వే,
మరు ... ... (ద్విరేఫవర్ణ. ౨ ఆ. ౨౫ పుట. యయాతి).

మ. 'స్మర దంతావళరీతి బృంహితముతై ... . ప, ల్మఁగు .. ..'
(ద్విరేఫవర్ణ. ౪ ఆ. ౧౨౨ పుట. రామాభ్యు).

కం. 'విఱుగుట నొచ్చుట .. .. పలు । మఱు నాడెదవు ... .'
(శబ్దరత్నాకరము. భార. భీష్మ 3 ఆ.)

మ. గదతోడం గద చుట్టిరా ... . మా, ఱుదెసం గైకొనుచుం గడంగి
పలుమాఱుం దాఁకుచున్ ... ... (శబ్ద౭. భార. శల్య. ౨ ఆ.)

కం. మీఱిన మానులు కినుకను, మాఱులుగికి ... . వే, మాఱు ... ...
(ద్విరేఫవర్ణ. ౪ ఆ. ౧౨౪ పుట. నృసింహపురా).

పయి ప్రయోగములనుబట్టి ప్రకృతమగు "లఘుర్వ్వే వేదత్వాద్యథర్వణ కారికకు నా వ్రాసిన వ్యాఖ్యయె యుక్తమని విశదమగుచున్నది గదా.

(౮౩౬)—ఒక్క శబ్దములోని రేఫమే యొకచోట రేఫ ప్రాసములోను మఱొకచోట ఱకార ప్రాసములోను నొక్క కవిచేతనే ప్రయుక్తమగునపుడు పై రీతి నథర్వణాచార్యుఁడా శబ్దమునకు నిపాత న్యాయమున రేఫ ఱకార ఘటిత రూపద్వయము నంగీకరించెనే గాని రేఫఱకారమైత్రి నచటఁ బ్రమాదముననో యజ్ఞతనో కవి చేసెనని చెప్ప సాహసింపఁడయ్యె. మహాకవు లని యంగీకరించుచు నట్టి లోపములను గల్పించుట కేవలము నసంగతము కదా. మహాకవి యెక్కడ? అజ్ఞత, (లేదా) యసమర్థత యెక్కడ? ఛందో యతి ప్రాసాదుల నిర్బంధమున నపప్రయోగమును యుక్కడ? ఇట్టి ధర్మములు తేజస్తిమిరములవలెఁ గేవలము విరుద్ధములు గదా. అజ్ఞతను నసమర్థతను బ్రమాదమును గవియం దంగీకరించునపు డాతఁడు ప్రామాణికుఁ డెట్లగును? వ్యాకరణము ప్రయోగమూలక మగుటంజేసి యొక మహాకవి ప్రయోగమునుబట్టి కల్పించికొన్న సూత్రముచే మఱొక మహాకవి ప్రయోగము ప్రమాణమని నిశ్చయించుటకన్న నసంగత ముండునా? ఈ పక్షమున 'ప్రయోగమూలం వ్యాకరణమ్' అను సిద్ధాంతి మున్మూలితమె యగును గదా. కావుననె యథర్వణుఁడు 'నాన్యేషాం వైధర్మ్యం లఘ్వలఘూనాం రయోస్తు నిత్యం స్యాత్' అని వాగనుశాసనుఁడు చెప్పియుండుటచే న ద్దానికి విరుద్ధముగ నట్టి చోటులందు రేఫద్వయమైత్రి యంగీకరింపఁ దగునని చెప్పఁ జాలఁడయ్యె.

శ్లో॥ "అనయో స్సంగతిం యస్తు। కరోతి కవితాకృతౌ ।
అస్యా అత్యంత దుష్టత్వా। ద్దుష్కవి స్సహి కథ్యతే॥" (వికృతి)

అని యిట్లు రేఫ ఱకారమైత్రిని గాఢముగా నిరసించి యున్నాఁడు. రేఫ ఱకారమైత్రి యగ్రాహ్యమను సిద్ధాంతము నంగీకరించుటచేతనే గదా యథర్వణుఁడు "కం. ఎఱు కని యెఱుఁగక ..., కఱకంఠా ... ..." అను నన్నయభట్టు పద్యములో గరకంఠ శబ్దప్రయోగము నంగీకరింపక 'కఱకంఠ' శబ్దప్రయోగము నంగీకరించి యద్దానికి "కఱకంఠ ముఖాహితాః" అని యిట్లు నిపాతన్యాయమున సాధుత్వమును గల్పించిన వాఁడయ్యెను. ౘ ? ట ?

కొందఱీ సందర్భమున మహాకవి ప్రయోగమె యైనను నొక్కదానిని బ్రమాణముగ నంగీకరింపరాదని చెప్పెదరు. మహాకవులు ప్రయోగ విశేషములను జూపుటకు గ్రంథముల రచించి యుండలేదుగదా. సందర్భవశమున మార్పరాని ప్రాసాదిస్థలముల ప్రయుక్తములై కవిప్రయోగించినవే యని నమ్మఁదగినవి పెక్కులెట్లు లభించును? ఒక్కచోట మాత్ర మతఁ డపప్రయోగము చేసెననుట యెట్లు పొసఁగును? కావుననె యట్టి యొక్కొక్క ప్రయోగమునే మూలముగఁ జేసికొని యుత్తరోత్తర కవు లద్దానిని బ్రయోగించుచుండుటయు సంప్రదాయమై యున్నది. 'కఱకంఠా (టా ?)' అను నొక్క నన్నయప్రయోగమునే గదా యాధారముగాఁ జేసికొని తిక్కయజ్వయు నద్దానిని దనభారత భాగమున సైతము ప్రయోగించి యుండెను.

కం. తెఱఁ గెట్టిదియో నామది,
నెఱుఁగ మదాత్మోపహార మిచ్చెద నీకుం,
గఱకంఠ (ట ?) వరము నాకుఁ బ,
గఱఁ బరిమార్పంగ శక్తి గలుగుటయు సుమీ.

(భార. సౌప్తి. ౧ ఆ. ౧౨౧ ప).

ఇంతయేల! రేఫఱకారముల కుచ్చారణ భేదమంతరించిన కాలములో వాని యతిప్రాసమైత్రి యంగీకరింపఁబడు నెడల నిఁక రేఫఱకారములకు లఘ్వలఘుభేదమును జెప్పుటయె వ్యర్థమును నిర్మూలమును నిరాధారమును నగును గదా.

(౪౩౭) — తమిళ కర్ణాట భాషా పండితు లీ విషయమునఁ జెప్పెడి విషయములు సయుక్తికములై యున్న ట్లగపడదు. ఆ భాషలలో నిట్టి వ్యత్యాసమెచటనేని మహాకవి గ్రంథములలో నగపడినపు డచ్చట నేదేని సమాధానాంతరమును జెప్పఁ జూతురు. అట్లు సమాధానము కుదుర నపు డాప్రయోగము ప్రామాదిక మనిగాని యతిప్రాస నిర్బంధ కృతమని గాని చెప్పుదురు. తమిళ భాషలో 'కంబరు' మహాకవి రామాయణమున ధరాశబ్దభవమగు 'తఱై' శబ్దములోని ఱకారము ప్రాసస్థలప్రయుక్తము కాఁగా నయ్యది తద్ద

వమే కాదనియు దేశ్య మనియుఁ జెప్ప సాహసించు చున్నారు. పఱగన్నడ మున (ప్రాచీన కర్ణాటమున) "పిఱి = విడుచు, ముఱి = విఱుగు" అను రెండు శబ్దములలో మాత్రమె ద్వైరూప్యము నంగీకరించి తక్కిన చోటులం దెచ్చటనైన ద్వైరూప్యము ప్రయుక్తమైనచో నది యప్రమాణ మనియె చెప్పుదురు. హొసగన్నడమున రేఫఱకార భేదమే యంతరించి యంతటను రేఫమె వెలసి యుండుటచేఁ దద్విషయము నిచటఁ బ్రసంగింప వలసిన ప్రసక్తియే లేదు. షట్పదీ వృత్త కావ్యములు బయలుదేఱిన దాదిగా ననఁగా (క్రీ. శ.) బదుమూఁడవ శతాబ్దము మొదలుగ హొస గన్నడము ప్రత్యేక వ్యక్తి నందినది. తమిళ భాషలో నేఁటికిని నాంధ్రమునందు వలెనె వ్యావహారిక భాష కట్టి ప్రత్యేక వ్యక్తి మత్త్వ మంగీకరింపఁ బడలేదు. కాఁగా నందును ఱకారమును ఱకారమును నేఁటి కవులచే నయితము పాటింపఁ బడుటయే సంప్రదాయమైయున్నది. కాఁగాఁ దమిళభాషలో నర్వాచీన కవుల గ్రంథములలోఁ గాని యతిప్రాస నియమమును బెట్టుకొన్నది మొదలుగాఁగల ప్రాచీనకాలపు గ్రంథములలోఁ గాని రేఫ ఱకార మైత్రిగాని వాని ద్వైరూప్యముగాని యంగీకరింపఁ బడలేదు. అట్టి ప్రయోగ మెచట నేని పడినచో నది యప్రమాణముగనె నిరసింపఁ బడును. తమిళ పఱగన్నడములలో నిట్టి గాఢతమ నియమము పాటింపఁబడుచున్నను దమిళ పండితులుగాని కర్ణాటపండితులుగాని యీ విషయమునఁ దమ వాఙ్మయము నాంధ్ర పండితులవలెఁ బరిశోధించి యుండలేదు. కావున వారి యభిప్రాయములు స్థూల దృష్టిచేఁ గల్గినవే యనియుఁ బూర్తిగాఁ బ్రమాణీకరింపఁ దగినవి కావనియుఁ జెప్పుట సాహసము కాదు.

(౪౩౮)—ఆంధ్రలాక్షణికు లన్ననో యట్లుగాక ప్రాచీనాంధ్ర వాఙ్మయమునందలి యతి ప్రాసాది స్థానగత రేఫఱకారముల నెల్లఁ బరిశోధించి మహాకవిప్రయోగముల కెల్లఁ బ్రామాణ్యము నంగీకరించి ద్విరేఫ పదముల నంగీకరించి వాని నిర్ణయమును జేసిరేగాని మహాకవి ప్రయోగములను నిరసింపలేదు.

(౪౩౯)—అథర్వణాచార్యుఁ డొక్క నన్నయభట్టారక భారత భాగ యతి ప్రాసస్థల ప్రయోగములను మాత్రమె బాగుఁగఁ బరిశోధించి దిక్ప్రదర్శనముగా వెనుక వ్రాసిన రీతిని "క్రియాంతే చాన్యవర్ణేచే" త్యాదనుగమములను సూత్రించి యున్నాఁడు. తాళ్ళపాకము తిరుమల దేశికుం డీ విషయమున మొట్ట మొదట గొప్పపరిశోధనము చేసి తనకు లభించి యున్న మహాకవిప్రయోగములలోని రేఫ ఱకారముల నెల్ల నిరూపించి

యున్నాఁడు. తర్వాత నాతని గ్రంథము నాధారముగఁ జేసికొని మఱికొన్ని ప్రయోగ విశేషములను వెదకి యప్పకవి కొంత పెంచి రేఫ అకార నిర్ణయమును జేసి యున్నాఁడు. వారి నిర్ణయపు ఫక్కి నిట దిఙ్మాత్రముగ నిరూపించుచున్నాను.

(౪౪౦)—తాళ్లపాకము తిరుమలయ్యాగారి రేఫ అకార నిర్ణయ పద్యములాంధ్రసాహిత్య పరిషత్పత్రికా సంపుటములో నున్నవి (3 వాల్యము ౪30 పుట. చెన్నపురి విశ్వ విద్యాలయ పుస్తక భాండాగారము). ఇందు లేఖకాదికృత స్ఖాలిత్యములు మెండుగఁ గలవు. ఇందు రేఫ ఘటిత శబ్దము లేఁబది కందములతోను అకార శబ్దములేఁబది కందములతోను జెప్పఁబడినవి. అకార పదములను జెప్ప మఱొక యాటవెలఁదియుఁ గలదు. ఇవి చెప్పుటకు ముందుగ గ్రంథాదిని దిరుమలయ్యాగారీ క్రిందిరీతిని జెప్పియున్నారు.

కం. శ్రీ వేంకటేశ నీకుం,
గావించెద నంకితంబుగా ఱా రేఫల్,
వావిరి నేర్పఱిచిన కృతి,
శ్రీ వనితా నాథ రామ చే ౘను కృష్ణా.

కం. అచ్చుల హల్లుల వరుసన,
వచ్చిన రేఫంబును ఱాలు వర్ణించెద ము౯,
మెచ్చఁగ నాదికవీశ్వ
లచ్చుపడం గృతులఁ జెప్పి నటువలెఁ గృష్ణా.

ఇట్లుపక్రమించి యీ క్రిందిరీతి నుపసంహారించెను—

కం. నుఱనుఱ యనియెడు చోటను,
సాఱఁజొచ్చుట యనుట ఱాలు చొప్పడె నిటవై,
మఱఁ గలిగనేని తెలియుఁడు,
తఱ చెందును లేపు కృతులఁ దలఁపఁగఁ గృష్ణా.

గీ. క్షీర నీర విభేదము చేసినట్లు,
ధరణి రేఫ అకారముల్ తాళ్లపాక,
తిరుమలాఖ్యుఁడు వేర్వేఱ దేటపఱిచె,
నుచితమిది గాదె పరమ హంసోత్తమునకు.

పరమహంసోత్తముఁ డనుటచే నీతఁడు సన్న్యాసియై యుండి దీనిని రంచిఁచెనని విశదమగుచున్నది. ఇది మిక్కిలి వింతయైన విషయము. దీనిచే నాతనికాంధ్ర లక్షణ విషయమునఁ గల గౌరవము సువ్యక్తమగుచున్నది. తాన

జేసిన రేఫ ఱకార విభాగము ప్రాయో విషయకమనియు నేందేని యుండి పోయినచోం బ్రయోగములను బట్టి తెలియనగు ననియును నిరహంకారము గాఁ జెప్పికొనెను.

(౪౪౧)—అట్టి కొఱంతఁ దీర్చుటకే యప్పకవి యత్నించి యీ క్రింది రీతి నుపక్రమించెను.

సీ. శ్రీకామెపల్లె పురీ గోపికాజార,
యసుర సంహార నీ కంకితముగ,
నాదికవీంద్ర కావ్యములెల్ల శోధించి,
క్రమత హ్రస్వములు దీర్ఘములునైన,
యచ్చులమీఁదను హల్లులమీఁదను,
గలుగు రేఫ ఱకారములు వచింతుఁ,
దాళ్ళ పాకాన్వయోదధి పూర్ణ ధవళదీ,
ధితి పెద్ద తిరుమల దేశికుండు,
మొదలైన వారలు మునుపు రచించిన,
యవి యెల్లఁ జాలవా యనఁగ వలదు,
వెండియు నొక కొన్ని వెదకి కూర్చితిఁ గవి,
రాజులు మేలని ప్రస్తుతింప.

(౨ ఆ. ౧౯౬)

'తిరుమల దేశికుండు మొదలైనవారలు' అను నప్పకవి వాక్యముచే నింకను గొందఱట్టి పరిశోధనము చేసిన ట్లగపడును గాని వా రెవ్వరో తెలియకున్నది.

గీ. ప్రకృతి శబ్దానుశాస నోభయకవిసఖు,
శంభుసేవక సోమ భాస్కరులచేత,
భారతాదుల విభజింపఁబడియెఁ దొల్లి,
గరివరద రేఫములును ఱకారములును. (౧౯౭)

కం. తెలిపితి నన్నయ భట్టా,
దుల కావ్యములందు నాకు దొరకిన రేఫం,
బులు ఱాలు మఱియు నెందులఁ,
గలిగినఁ దగదనక యవియుఁ గైకొను టొప్పున్.

(అప్ప. ౨ ఆ. ౨౧౭)

ఇట్లుగ నప్పకవియుఁ దుదికి సశేషముగనె యుపసంహరించి నట్లు చెప్పికొని యున్నాఁడు.

తిరుమలయ్యయు నప్పకవియు నాయా రేఫ ఱకార శబ్దములను బేర్కొనుటలో నాయా శబ్దముల వెనుక వాని వాని యర్థములను గొన్ని యెడలఁ జూపుచువచ్చిరి. మఱికొన్నిచోటులం దాయా గ్రంథములలోని ప్రాసాదిస్థలములందలి పదసందర్భమును జూపుచు వచ్చిరి. ఇట్టివానిని జూచునపుడు వారు బాగుగఁ బరిశోధించి మహాకవి ప్రయోగములనె యేర్చి కూర్చిరని రూఢిగఁ దోఁచకమానదుగదా. ఆ ఫక్కికను దిఙ్మాత్రముగఁ జూపెద.

కం. పరిగొని, పరిచను దెంచుట ... ... (తిరుమ. ౩౬ ప.)

కం. అఱపొఱడు గుజ్జు ... ... ఒఱవశరీరము మన్మథు, నొఱపులు (తిరుమ. ౨ ప.)

సీ. పరిచను దెంచుట పఱిగొను పరిపరి ... ... (అప్పక.)

కం. అఱపొఱడు కుఱుచ చేతులు। నొఱవ శరీరంబు ... ... మన్మథు।
నొఱపులఁబడి యెడునితండు ... ... (భార. అర. ౨ ఆ).

చ. పరిచను దెంచె గోగణము పక్షై నన న్వని. ... . (భార.విరా. ౪ ఆ).

పయిరీతి నున్న లక్ష్యలక్షణముల సంబంధమును బరిశీలించునపు డా ప్రాచీనాంధ్ర లాక్షణికులు చేసిన పరిశోధన పరిశ్రమ మెంతయు శ్లాఘాపాత్రమని యెవ్వరికేని తోఁచకపోదు. పయిరీతి నున్న తిరుమలాప్పకవుల గ్రంథములను సరిగ సంస్కరింపక "ఒఱవ = శరీరము; కుఱు = కంటు" అని యిట్లు ప్రమాద భూయిష్ఠముగ సంస్కర్తలు ముద్రింపించుట యెంతయు శోచనీయము.

వీరివెనుకఁ గూచిమంచితిమ్మకవి సార్వభౌముఁడు తనసర్వలక్షణ సారసంగ్రహమునందలి మూఁడవయాశ్వాసలో రేఫ ఱకార విమర్శనమును మాత్రమె చేసియున్నాఁడు. ఈతఁడును గొప్పపరిశోధనముచేసి యనేకములగు ప్రయోగముల నేర్చికూర్చి యప్పకవి చెప్పిన రేఫ ఱకారములనెల్ల నొఁగాదనుచు విపులముగ విమర్శించి యున్నాఁడు.

(౭౭౨).—ఇంకను బద్దెపూఁడి భద్రన్నగారు చేసిన రేఫఱకార శబ్దముల పద్యములు నల్వదెన్మిదియు గణమవరపు వేంకటకవిగారి రేఫనిర్ణయ తారావళియు నాంధ్రసాహిత్య పరిషత్కార్యస్థానపు మేనేజరుగారగు బ్ర. శ్రీ క్రొత్తపల్లి సూర్యారావుగారు దయతో వ్రాసి పంపినందున నాకు లభించినవి. కాని వానియం దుదాహృతులుగాని విమర్శనములుగాని లేవు. అయ్యవి యసమగ్రములు. మఱియును పై గ్రంథములకన్న వీనిలో విశేషశబ్దములు లేవు.

సీ. శ్రీకరముగఁ బూర్వకృతుల రేఫ అకారములకు నిర్ణయరీతి తెలివిడిగను,
దెలిపెదఁ దద్భవముల దేశ్యముల గ్రియాపదముల కడపటి వర్ణములు బ
హుల్రీహులివి యెల్ల నొప్పును రేఫలై కడమ అకారముల్ గాఁ దనర్చుఁ,
గావున రెంటికిఁ గల పేళ్లకారాది తారావళి యొనర్చిదాని వరుస,
తే-గీ. నాదిమ కవీశ్వరుల యుదాహరణ లెల్ల, వ్రాసికవులకు నుపకృతిచేసినాఁడ,
పరమహంసపాల్ నీళ్లునేర్పఱచునటులఁ, బంకజాతా త్తనీకాశ వేంకటేశ.

ఇట్లు వేంకటకవివ్రాసిన రీతినుండెడి యుదాహరణ గ్రంథము లభింప దయ్యె "తద్భవముల దేశ్యముల... కడపటి వర్ణములు బహుబ్రీహులివి యెల్ల నొప్పు రేఫలై" అనువాక్యము చింత్యమై యున్నది. అతఁ డీ వాక్యము నెట్లు సమర్థించి యుదాహరించెనో తెలియకున్నది.

(౪౪౩)—ఆధునికుఁడగు నోగిరాల రంగనాథకవి పూర్వలక్షణ గ్రంథములలోని ప్రయోగముల నెల్ల సంగ్రహించి ద్విరేఫ వర్ణదర్పణమను నొక గ్రంథమును నాలుగాశ్వాసములుగా రచించి రేఫఱకార నిర్ణయవిషయమును విరివిగా వివరించెను. ఇంక బహుజనపల్లి సీతారామాచార్యులవారి శబ్దరత్నాకరము రేఫ అకార విషయమునే గాక యాంధ్రభాషావిషయముల ననేకములను బూర్ణముగఁ జక్కఁజేయుచున్నదని వేఱుగ వ్రాయనక్కఱలేదు. సీతారామాచార్యులవారి శబ్దరత్నాకర కోశమును ముద్రింపకమును పయలఘు కౌముది యను నొక శకటరేఫ శబ్దముల కోశమును ముద్రించిరి.

శబ్దరత్నాకరము 1887 (క్రీ. శ.) సంవత్సరముననె ముద్రితమయ్యెను. ద్విరేఫ వర్ణదర్పణమన్ననో 1903 (క్రీ. శ.) సంవత్సరమున ముద్రితమయ్యెను.

పయిగ్రంథములె గాక భారతము లక్ష్మీపతిగారి శకటరేఫ నిర్ణయము నడిదము సూరకవిగారి కవిసంశయవిచ్ఛేదములోని రెండవభాగమును నీ శకట రేఫ నిర్ణయవిషయమున రచింపఁబడియున్నవి.

(౪౪౪)— పయిగ్రంథములను బట్టి పరిశీలింపఁగా నన్నయభట్టారకుఁడు తప్పఁ దక్కిన వారెల్లఁ గొలఁదిగనో గొప్పగనో ద్విరేఫక శబ్దములను బ్రయోగించిన వారె యనవచ్చును. ఈ క్రింది ప్రయోగములనుబట్టి నన్నయ భట్టారకుఁడును నొకద్విరేఫకశబ్దమును బ్రయోగించెననియు నట్టి ప్రయోగమునె మూలముగాఁ గొని యుత్తరోత్తరు లట్టివాని నధికముగఁ బ్రయోగింపసాగిరనియుఁ గొందఱు తలంచుచున్నారు.

కం. తరళనయ నాబ్జదళములు, నెరయఁగఁ బై ముస్సు సల్లి నృపసుతుఁ బూజిం,
చిరి నవకుసుమ మయాలం, కరణవిశేషముల నచటి కాంతలు ప్రీతిన్.
(ఆది. ౩ ఆ. ౧౫౭ ప.)

మాలిని. "నరునకు ... ...విమానంబుల్ నభోభాగ మెల్లన్" నెరసి వెలుఁగుచుండన్ నిర్జరశ్రేణిఁ గోడన్ (ఆది. ౮ ఆ. ౧౯౬ పసి.)

సీ. ... ...పదఘట్టనం బునఁ జదిసి తాలు, ఆ. వె. నుఱుముగాఁగ నిట్లు నెఱ
యంగ సత్వంబు, మెరసి రాతి రెల్ల నుఱుకపవన, తనయుఁ డరిగె
(భార. ఆది. ౬ ఆ. ౧౬౦ ప.)

పై రీతి నొక్కశబ్దమె రేఫ శకట ప్రాసములలోఁ బ్రయోగింపఁబడినట్లగ పడుచున్నను మొదటి రెండు పద్యములలోను గల రేఫ ప్రాసములోని నెరయు ధాతువు "ఆచ్ఛాదించు" అను నర్థముగల సకర్మకమును మూఁడవ పద్యము లోని ఱకార ప్రాసమునందలి నెఱయుధాతువు 'నిండగు' అను నర్థముగల యక ర్మకమును నగుటచేతి నచట రేఫఱకార సాంకర్యము లేదని గ్రహింపనగును. నన్నయభట్టారకుఁ డింక నెచ్చటను ద్విరేఫకశబ్దమును బ్రయోగించియుండమిం జేసి యిచట నా వ్రాసినరీతినె యాతఁడు తలంచియుండెననుట యెంతయు విశ్వ సనీయమై యున్నది. భారతము లక్ష్మీపత్యవధాని నాపలెనే యీ నన్న య ప్రయోగము లర్థభేదయుక్తము లని వ్రాసెను గాని యాతఁ డట్టియర్థము లను జూపుటలోఁ బై చోట భిన్నాభిప్రాయుఁడై యున్నాఁడు.

పలితాని క్రియా స్నాయుః, ఫేనో యోగో న పూర్వకాః, ... పలి తాని = నరలు, ... క్రియా = ఒనరించు, ... స్నాయుః = నరము ... ... ఫేనః = నురువు ... . యోగః = నెరయుట. ఈ శబ్దము యోగార్థ మైనయెడల రేఫము. ప్రకాశార్థమైన శకటము.

(శకటరే. ౭౩. పుట.)

ఖండనం ధూళనం చైవ, క్షోదనం చాస్తిచాలకాః, నిజం స్ఫుటం ప్రకా శోవా, సపూర్వాః శకటాః స్మృతాః, ... ప్రకాశోవా = నెఱయుట. ఈ శబ్దము ప్రకాశార్థకమైన శకటరేఫము. సంయోగార్థమైన శకటముకాదు, ...

(శకటరే. ౨౯ పుట.)

ఇట నా చెప్పిన యర్థభేద మింతకన్న యుక్తతరముగ నున్నదని తోఁచెడిని.

పయిరీతి నర్థభేదమును వివక్షించి స్థలాంతరములందును నన్నయభట్టు రేఫ ఱకారములతో మఱొక శబ్దమును ప్రయోగించి యున్నాఁడు.

మధ్యాక్కర ! 'ఆరాజుగుణములు ... ... కరుణనాయందుఁ గావింపు, మారంగ' ... ... (అర. ౨ ఆ. ౨౨ ప.)

కం. కాఱడవిఁ బఱచు మృగముల, నూరడక వధించి డస్సి యున్నతని శ్రమం, బాఱఁగ నెదఁ బరితాపము, తీఱఁగఁ బై వీచె నన్నదీ పవనంబుల్.
(భార. ఆది. ౮ ఆ. ౧౯ ప.)

పయి పద్యములలో 'నిండారు' అనునర్థమున రేఫయుక్తమగు 'అరంగి' అనునదియు 'ఉపశమిల్లు' అనునర్థమున అకారఘటితమగు "అఱఁగ" అను శబ్దమును నన్నయభట్టుచేఁ బ్రయోగింపఁబడె ననుటలో సందేహము లేదుగదా.

నన్నయ భట్టారకునకుఁ దర్వాతివారు ప్రయోగించిన ప్రయోగములలోఁ బై రీతిగల యర్థభేద మగపడదు.

కం. నాయుల్ల మరయ నినుమో, తాయో కాకిట్లు రూపఱక వినవేర్చెన్.

(భార. భీష్మ. 3 ఆ. ౪౧౯ ప.)

కం. చేతఁగొని యుప్పు నమలుట, రాతిపయిని నినుముగొనుట
రాత్రి దధిమధూ, పేతంబుగఁ గుడుచుట....

(భార. అను. ౪ ఆ. ౧౦౦ ప.)

కం. భూరిశ్రవ నుండొక్కఁడ, వీర వినోదంబు సలుప వేఁడుకమై దు,
ర్వారతమై వచ్చెద, మేరుకొనుము సంగరమున కిటు మాలోనన్.

(ద్విరేఫ. ౪ ఆ. ౧౨౩ పు. భార.)

గీ. ...తృణధాన్యమల్ప, మేఱికొని వత్తు రాకలి తీఱకుండు.

(భార. అశ్వమే. ౪ ఆ. ౨౨౦ ప.)

క. కురుసేన గదా .. ..., పెరిఁగిన ... (భార. ఉద్యో.)

సీ. తఱచుటమ్ముల నేదు పెఱిఁగిన చందంబు.... (భార. కర్ణ ౧ ఆ.)

చం. హరిపదసేవ ... ... ఫలంబు లెల్లఁజే, కురుటది యబ్రమే....

(భాస్కర. ద్విరే. ౪ ఆ. ౧౧౫ పు.)

కం. మఱియరా రఘువీరులు నీ,
ముఱు మొండెము వేగ దగ్ధముగఁ జేయఁగఁ జే,
కుఱునీకు.... ... (భాస్కర. ద్విరేఫ. 3 ఆ. ౯౬ పు.)

ఇంక నొక పదమునె యొకరు రేఫ ప్రాసమునఁ బ్రయోగించి యుండఁగా నింకొకరు అకార ప్రాసమున వేసియున్నారనుట యొక వింతకాదుగదా.

కం. ధరణిఁగడుఁ బేదవారును, ...ముం, దరసంగ్రహింతురు. ...

(భార. అరణ్య. 3 ఆ. ౨౪౧ ప.)

చ. చిఱుత తనంబునన్ ... ...ముం, దఱ నటుపొావ నిచ్చితి.

(భార. ఉద్యో. 3 ఆ.)

వికృ—లఘువ శ్శాఖ శైలాగ్న్యయో ర్న్యే ఖగతి బర్హిషః।
అన్యేంతరిక్ష సదృశో। న్యేన యుక్తాః కదాపిచ॥

సీ. ... ...,మఱి మ్రొక్కనది వీరి కెఱుఁగుట తక్క.
(భార. అను. ౪ ఆ. ౧౦౫ ప.

ఆ. వె. ... ...అధికభక్తి, నెరఁగి ప్రియమువలికి తెరువిత్తు రిట్టిద.... ...
(భార. ఆది. ౭ ఆ. ౧౧౩ ప.

కం. అఱకట నిడి... ..., ఒఱగిన గాలవుని. ... ... (భార. ఉద్యో.)

చం. ధరణి నాత్మలోఁ దలచి... ...నిద్రలేక తా, నొరగుచు లేచుచున్...
(భాస్కర. కిష్కింధా.)

ఇట్టి ద్విరేఫక శబ్దములు వెక్కుగలవు. వానినెల్ల నేతత్ ప్రకరణాంతమునఁ జూపుచున్నాను.

(౨౨౫)—వ్యాఖ్య:—లఘువ ఇత్యాది:—మహాకవి ప్రయోగముల లోని రేఫ ఱకారములను గొన్నిటిని దెలిసికొనుట కథర్వణుఁడు మార్గాంతరముల నలంతిగ నస్వరసముగఁ జూపుచున్నాఁడు.

అన్యే = కొందఱు, శాఖ శైలాగ్న్యయః = తరుపర్వతాగ్ని వాచకములు, లఘవః = లఘు రేఫ యుక్తము లగుచున్న వనెదరు. అన్యే = కొందఱు, ఖగతి బర్హిషః = పక్షితృణ వాచకములును, (ఖగతి శబ్దము తిర్యక్కులకును నుపలక్షణ మగుచున్నది. అట్లె తృణశబ్దమును లతాదికముల కుపలక్షణ మగుచున్నది.) లఘురేఫ యుక్తములె యనెదరు. అన్యే=మఱికొందఱు, అంతరిక్షసదృశః = వ్యోమసాదృశ్యవాచకములును, లఘురేఫ యుక్తములె యని చెప్పెదరు. యుక్తాః = ద్విత్వాక్షరములు, కదాపిచ = ఎచ్చటనైనను ననఁగా శాఖ్యాది వాచకములయందును, న = లఘురేఫములు కానేరవు.

ఉదా:—శాఖ:—ఉసిరిక, రావి, నేరేడు మొ.

శైల:—తరిగొండ, బంగరు గట్టు మొ.

అగ్ని:—ఎరగలి, వైరవులు, ఎరియు, దరికొను మొ.

ఖగతి:—ఊసరవెల్లి, పూరేడు, తగరు, గొరు మొ.

బర్హిః:—పూరి, పోరక, వరి, అగురు, వెసర, గలిజేరు, నల్లేరు మొ

అంతరిక్ష:—ఉప్పరము మొ.

సదృశ:—సరి, దొర, కరణి, మాదిరి, పురుడు మొ.

ద్విరుక్త:—మఱ్ఱి, గుఱ్ఱము, జెఱ్ఱి, గొఱ్ఱియ, ఇఱ్ఱి మొ.

ఈ విషయములనె చాలవఱకు శకట రేఫ నిర్ణయకర్త యీ క్రింది రీతి ననుసరించి యున్నాఁడు.

శ్లో. అథ రేఫ సమామ్నాయః, క్రియతే శ్రూయతాం విభో,
... ..., వాచకాస్తరు వీరుధామ్. (౪౭ పుట.)

తిర్యగ్వాచీరః (౫౩ పుట) ... .. గిరి వాచకాః (౯౨ పు.)

ఉదా:—ఉసిరిక ... నారికెడము, ఇవి వృక్షాది వాచక రేఫములు. ద్విత్వముతోఁ గూడి కొనినవి శకటములె మఱ్ఱి మొదలైనవి.''

(శకట రేఫ నిర్ణయము.)

పై రీతి గల నియమము లవ్యాప్త్యాది దోష దూషితములు నేక దేశ మాత్ర నిరూపకములు నగుటచేఁ బ్రయోజన కారులు కావను తలంపున నథర్వణుఁడు "అన్యే, అన్యే" అని యిట్లస్వరసముగాఁ జూపి యున్నాడు. "నయుక్తాః కదాపిచ" అనునది స్వరసము గావున నా వాక్యమున నట్లు 'అన్యే' అను దానిని బ్రయోగింప లేదు. ఒక్క శాఖ్యాది వాచకములలోనే గాక దేని యందును ద్విరుక్తము రేఫము కానేరదని తెలుపుటకయి 'కదాపిచ' అను దళమును నిల్పియున్నాఁడు. పయి సూత్రములు "ఆఱుగ, (అప్పకవి) గఱిక, గఱుసు, చిప్పఱ, చెఱస, కోఱికె, మిఱుఱు, తేఁగు (అప్పకవి) తెల్లు, తేఁచు, తేల, మున్నగు శబ్దములందుఁ బ్రవర్తింపఁ జాలవు గదా.

ఈ సందర్భమున మిక్కిలి విపులముగ శకట రేఫ నిర్ణయ గ్రంథకర్త సూత్రములను జూపి యున్నాఁడు. అందుఁ గొన్నిటి నిటఁ జూపుచున్నాను:

"తత్సమాస్త ద్భవా స్సంఖ్యా, స్సర్వనామాన ఏవచ.
భవంతిహి వినా రేఫా, విశేషవిధి బాధితైః. (శకటరే ౪౯ పుట.)

(దీనికి బాధకములగు విశేష విధులు ముందుఁ జూపఁబడును).

తద్వద శ్లేషు చార్యంతా, రేఫా స్స్యుర్జాతి వాచకాః,
... ...రస్త్రతయో, లఘుత్ర్యక్షర కర్మసు ... ...
రేఫాః కర వరాంతాశ్చ, గరాంతా గరి పూర్వకాః,
మరాంతాః పురి పూర్వాశ్చ,
పిర్యంతాశ్చ పురాంతకాః, విర్యంతాః కరి కిర్యంతాః,
రుజ్జంతాః

రుగ్వంతాశ్చ పరాంతాశ్చ, పాంతా రేఫా హ్యబాధితాః,
తరాద్యంతా రిసేంతాశ్చ, సురాద్యాశ్చ సపూర్వకాః,
బాదయశ్చైవ రేఫాః స్యుః, సర్వ త్రాబాధితా ఇమే, ...

పై వానికి బాధకములగు విధులను సైతమిట్లు చెప్పెను.
షష్టి రర్ధనఖం తథా, (శకట రే. ౨ పుట)
ఉభా వియంత స్సర్వేచ, కియంతః కతి చాగ్రతః, [౨౫పు)
జ్యేష్ఠత్వ కన్యా త్వాద్యాశ్చ, దపూర్వాః శకటాః స్మృతాః, (శకట

షష్టిః = అఱువది, ఉభౌ = ఇద్దఱు, ఇయంతః = ఇంద ఱు, సర్వే = అంద ఱు, కియంతః = ఎందఱు, కతి = కొందఱు, అగ్రతః = ముందఱ, జ్యేష్ఠత్వ = పెద్దఱికము, కన్యాత్వాద్యాః = కన్నెఱికము, లేతఱికము. ఇల్లఱికము, మొ. ఈతని మతమున దీర్ఘపూర్వక శకటము లేదు గాన 'ఆఱు, నూఱు' మున్నగు నవి శకటములని యీతఁడు చెప్పఁడు.

(౨౨౬)—పయివానిలో ననేక విషయములను రంగనాథకవి సంగ్రహించి యున్నాఁడు.

గీ. "తఱచు త్రిలఘు క్రియాపదాంత్యంబు క్రూర,
రేఫ మర్యంత జాతి ధర్మిపదగతము,
రాగమంబు నాగమి ణిజర్థాదికంబు,
లాంత జస్ రేఫమును లఘు వబ్జనాభ."

త్రిలఘు క్రియాపదాంత్యంబు—తఱరె, పొఱరె, అఱరె మొ.
క్రూరః—అద్రుఱ, విద్రుఱ, మొ. అర్యంతజాతి ధర్మిపద
గతముః—జాలరి. పూజరి మొ. రాగమంబు—జవరాలు మొ.
ఆగమి ణిజర్థాదికంబు —రావించు, రప్పించు, రాము, రమ్ము మొ.
లాంతజస్ రేఫము—బాలురు మొ.

ఎ. గీ. అంగ నాధమ సంబుద్ధి యారదాగ, మము త దేత త్కిమాత్మ యుష్మ దభిధేయ। ములు ... ...జనగణ, నాపదోర్వంతములు నవియే పరాత్మ," అంగనా సంబుద్ధి—చెలియరో, అధమ సంబుద్ధి—ఓరి. ఆరదాగమము—రాములార. తదాదులు—వారు, వీరు, ఎవరు, తారు, మీరు. జనగణనా పదోర్వంతములు - ఇరువురు మొ.

గీ॥ సర్వ కతిచి ద్ద్వి కియ దియ చ్ఛబ్దవాచ్య, ముల ఱిక ప్రత్యయంబుల ... ...గురువె ... ... (ద్విరేఫ. ౧౧౯. పుట.)

(వికృ) కేచి ద్వదంతి చ లఘూన్ । బిందు బాణ శిలీముఖాన్
తథా వదంతి కేచిత్తు । హార్యంఘ్రి ఖ శరాన్ పరాన్
వేద్యా శ్చైతే ప్రయోగేషు । స్యు రుచ్చారణ భేదతః
యథాయథం ప్రయోగార్హా । రేఫా స్సర్వే ప్రయోగతః॥
అనిశ్చయో భవే ద్యత్ర । గ్రామ మానుష నామసు ।
రేఫయో ర్నిశ్చయ స్తత్ర । రేఫమాత్రైక గోచరః ॥

---

(౪౪౭) వాఖ్య—కేచిదిత్యాది—వెనుకటి సూత్రములవంటి వానినె మఱికొన్నిటిని నస్వారసనుగనె చూపి స్వమతోపన్యాసమున నుపసంహరించుచున్నాఁడు. కేచిత్ = కొందఱు, బిందు బాణ శిలీముఖాన్—బిందు = అనుస్వారవాచకమును (అరనున్న) బాణ = శరవాచకములను(జిరా, లకోరి, పరిగోల, నారసము) శిలీముఖాన్ = భ్రమరవాచకములను (మొగరంబము మురునల్లె) లఘూన్ = లఘురేఫయుతములనుగా, వదంతి = చెప్పుచున్నారు. తథా = అట్లే, కేచిత్తు = మఱికొందఱన్ననో, హార్యంఘ్రి … …హరి=సింహవాచకములను, (తెఱనోటిమెకము) అంఘ్రి = పాదవాచకములను (అఱకాలు) ఖ = అనుస్వారవాచకములను, (ఆఱనున్న నెఱనున్న) శరాన్ = కాశతృణవాచకములను, (ఱెల్లు) పరాన్ = ఇతరములగు నలఘువులనుగా, వదంతి = చెప్పుచున్నారు.

వెనుకటి కారికలలోఁ జెప్పఁబడిన వాని కపవాదముగ నిందు. 'తిర్యగ్వాచులగు తెఱనోటి మెకము మున్నగునవి శకటయుక్తములై యున్నవనియు, నర్ధశబ్దభవమగు నరశబ్దమున్నను దేశ్యమగు 'అఱ' శబ్దముతోనున్న "అఱకాలు" మున్నగునవియుఁ గలవనియుఁ దృణవాచకము పదాది గతము నగు ఱెల్లుశబ్దము శకటయుతమై యున్నదనియుఁ, జెప్పఁబడెను.

ఏతేచ=ఇవియెల్ల, ఉచ్చారణ భేదతః = వారువారుచ్చరించు నుచ్చారణముల భేదమువలన, ప్రయోగేషు = ప్రయోగములందు, వేద్యాః = తెలిసికొనఁదగినవి. స్యుః = అగుచున్నవి. సర్వే రేఫాః = లఘ్వలఘురూపములగు సమస్తరేఫములును, ప్రయోగతః = మహాకవి ప్రయోగములనుండి, యథాయథమ్ = యథాస్వరూపముగా, మహాకవులచే నెట్లు ప్రయుక్తములగునో యట్లు, ప్రయోగార్హాః = ప్రయోగింపఁదగిన వగుచున్నవి. అంతియ కాని "లఘువ శ్శాఖ శైలేత్యా ద్యనుగమములె సరియనుచుఁ దలంపరాదని భావము.

(౪౪౮) వ్యాఖ్య—అనిశ్చయఇత్యాది:—గ్రామమానుష నామసు=మహాకవుల పద్యములందలి యతిప్రాసాది స్థలములలోఁ బ్రయోగములు దొర

కని గ్రామవాచకములలోను, మనుష్యవాచకములలోను, యత్ర = ఎచ్చట, రేఫయోః = రేఫఱకారములయొక్క, అనిశ్చయః = నిర్ణయము కలుగకుండుట, భవేత్ = సంభవించునో, తత్ర = అచ్చట, రేఫమాత్రైకగోచరో నిశ్చయః = రేఫమాత్రమునకే ముఖ్యముగా విషయమగుననెడి నిశ్చయము గ్రాహ్యమని యర్థము. గ్రామ మానుషశబ్దములు తెక్కలి సంజ్ఞల కుపలక్షణములు. 'కాకరపఱ్ఱు, నిడమఱ్ఱు' మున్నగుచోట్ల ద్విరుక్తరేఫము లగుటంజేసి ఱకారద్వయనిశ్చయమే కలుగుచున్నదనియు నట్టివి యీ సూత్రమునకు లక్ష్యములు, కావనియు నెన్నదగును. అట్లే 'రాముఁడు, రమణమ్మ' మున్నగునవి సంస్కృతశబ్దములుగాన నచట రేఫనిశ్చయమె కలుగుచున్నదని గ్రహింపనగును. ఇఁక 'కారాడ, కోరాడ' మున్నగు గ్రామాదినామములలో నెట్టి నిశ్చయమును లేనందున వానిలో నీసూత్రము చెప్పిన రేఫములనే నిశ్చయింపవలెనని గ్రహింపవలెను.

(౪౪౯)—ప్రకృతములగు 'లఘువశ్శ్మఖి' త్యాదికారికలను నహోబల పండితీయమున నించుక పాఠభేదములతో నున్న వానిని దీసికొని ద్విరేఫదర్పణకర్త యిట్లు వేఱువిధమున సమన్వయించెను.

శ్లో॥ లఘువ శ్శ్మఖి శైలాగ్ని యోన్యే ఖ గజ బర్హిణః ।
వేద్యా శ్చైతే ప్రయోగేషు । న్యు రుచ్చారణ భేదతః ।
కేచి ద్వదంతి చ లఘూన్ । బిందు బాణ శిలీముఖాన్ ।
తథా వదంతి కేచిత్తు । హార్యంఘ్రి ఖ శరాన్ పరాన్ ।
హార్యంఘ్రి శబ్ద స్యాకాశ పర్యాయత్వేన బిందు వాచకః ।

(అహో. ౧౪౯)

అహోబల పండితీయములోని పై గ్రంథము నీ క్రిందిరీతిని రంగనాథకవి యాంధ్రీకరించెను.

గీ. శౌరి మున్నూట యెనుబది శకటరేఫ,
ములును మున్నూట డెబ్బదిమూఁడు రేఫ,
ములును దగు లక్ష్యముల వీనిఁ దెలియవలయుఁ,
దద్వి దుచ్చారణ ప్రభేదంబు వలన.

గీ. పరఁగ నేనూఱు శకటరేఫములు రేఫ,
ములును నేనూట యేఁబది వెలయు ననుచుఁ,
గొంద ఱార్యులు పలికిరి కొందఱ నెట్టి,
దాని నంగీకరించె నథర్వణుండు.

శ్లో॥ యథాయథం ప్రయోగార్హా । రేఫాస్స ర్వే ప్రయోగతః॥ "

కం. గురు లఘు రేఫము లన్నియుఁ,
బురాతనకవి ప్రయోగములఁ గనుఁగొని సం,
కరభావ మందుఁ జేయక,
యురుమతులు యథేష్టముగఁ బ్రయోగింపుఁ డిలన్.

(ద్విరేఫవర్ణ దర్పణము. ౧ ఆ. ౬ పుట).

శ్లో॥ "అన్యేంతరిక్ష ఖద్యోశో । న్యేన యుక్తాః కదాపిచ ॥

(అథర్వణకారిక)

టీక. అన్యే = ఉక్తవ్యతిరిక్తములును, యుక్తాః = ద్విత్వవిశిష్టములును నగు గురురేఫములు, అంతరిక్ష ఖద్యోశః = ఇన్నాళ్ళు, ఎవి, కదాపిచ = ఎప్పుడును, అన్యే = లఘురేఫములు, న = కావు .. ..." (ద్విరేఫ, ౧౧౦ పుట).

పయి రీతినె తరువాతి యాధునిక వైయాకరణులును నవిమర్శితముగ వ్రాయ సాగిరి.

(౮౫౦)-—పై యథర్వణాచార్య వచనములు సంఖ్యా కథనము చేయ లేదనియు వానియర్థము వేఱనియు నీవఱకు నేను వివరించియే యున్నాను. అప్పకవియుఁ బెదతిరుమలయ్యయు వారి గ్రంథములలోఁ బై సంఖ్యల నియ్యనేలేదు. వా రిచ్చిన శబ్దములను బైవారు లెక్కించి వ్రాసిరా యని యాలోచించుటకును వలనుపడకున్నది.

కం. ఆఱడి యన నడలాఱఁగ,
నాఱంచులు నాఱు చవులు నాఱని తేజం,
బాఱమ్మునఁ బాపము పో
టాఱె ననఁగ ఱాలు కృతుల నమరెను గృష్ణా.

కం. వెఱమూకలు వెఱచేతను,
బఱిపఱియలు సేయుటనఁగఁ బఱిపోయె ననన్ ... ..."

(తిరుమలయ్యగారి రేఫ ఱకార నిర్ణయము)

అను రీతి నా యా శబ్దములను బ్రయోగించిన కవుల ప్రయోగముల సందర్భాదులను జూపుచు వారొక్కొక్క శబ్దమునె పలు విధముల నుదాహరించుచు వచ్చుటచేత రేఫఱకార శబ్ద సంఖ్యా కథనమును వా రుద్దేశించియే యున్నట్లగపడదు.

పరిశీలింపఁగా 'కాకులలెక్క'ను బోలు నిష్ప్రయోజనమగు నీ సంఖ్యా గణనము పయి యథర్వణకారికలకర్థ మనుట యెంతమాత్రమును విశ్వసనీయ మైయుండలేదు. వెనుకను వివరించిన రీతిని నన్నయభట్టారకుని పద్యములలోని

యతిప్రాసస్థలములందలి రేఫ ఱ కారములనే యథర్వణుఁడు "ద్వివిధాదిదుత" ఇత్యాది సూత్రములచేత నిరూపించి యుండుటంజేసి యనంతరోక్తకారికలలో సంఖ్యాకథనమును గావించినను నట్టి నన్నయ యతిప్రాసస్థల ప్రయుక్తరేఫఱ కార ఘటితశబ్దముల సంఖ్యనే చెప్పియుండెనని నగును. అట్టివి రేఫము లెను బదేడును శకటము లఱువదిమూఁడును మాత్రమె యై యున్నవి. ఇంక "లఘుర్భ వేద్గురుః క్వచి| చిద్గురుశ్చ లఘుర్భవేత్" అను చోప్పున "క్వచిత్" అని చెప్పిన మార్పునందంతటి వైషమ్యము నాతఁ డంగీకరించి యుండు ననుట యెంతమాత్రమును విశ్వాసపాత్రము కానేరదుగదా. ఇంతియకాక ద్విరుక్త శకటఘటితశబ్దములు రెండునందలి యర్థము చేసెనేగాని రంగనాథకవి రెమారమి పదిశబ్దములకన్న హెచ్చుగ నుదాహరింపఁ డయ్యెను.

మఱియుఁ బయి యాథర్వణ కారికల సందర్భమునుబట్టి చూచినను వాని సంఖ్యాపరమగు నర్థము గ్రంథకర్త్రభిప్రేతము కాదని యంగీకరింపకతీరదు. "లఘువః శిఖ" త్యాది శ్లోకములఁ బ్రయోగములనుబట్టి రేఫఱకారఘటిత శబ్దముల సంఖ్యలు తేలినని నగునని చెప్పుటమాత్రమె ప్రసక్తమై యుండునుగాని 'యుచ్చారణభేదమువలన' అనుదళమును నందు నిలుపుట ప్రసక్తము కానేరదు. ప్రయోగములలోని శబ్దములను లెక్కించి చెప్పినపు డుచ్చారణభేదమును బ్రసంగింపవలసిన పనిలేదుగదా. నా వ్యాఖ్యపక్షమునం దన్ననో యీయాజాతుల శబ్దములు లఘువులనియు నిట్టిజాతులలో నయితము కొన్ని యలఘువులు గలవని కొందఱు ఉచ్చారణ భేదమునుబట్టి తలంచుచున్నా రనియుఁ జెప్పుట యెంతయు సుప్రసక్త మయియుండును. ఇంతియగాక "యథాయథం ప్రయోగార్హా| రేఫాస్సర్వే ప్రయోగతః" అను నర్థర్చ మునకు సంఖ్యాకథనపక్షమునఁ బ్రసక్తియే యగపడదు. మూఁడువందలని చెప్పినవారును నయిదువందలని చెప్పినవారును బ్రయోగముల ననుసరించియే చెప్పియుండుటంజేసి యిట్టి సంఖ్యాభేది ముత్తరోత్తర పరిశోధనాతిశయ ప్రాప్త మని మాత్రమేగదా చెప్పవలసియుండును. ఇఁకఁ బ్రయోగములనుబట్టి యథాస్వరూపముగాఁ బ్రయోగింపవలెనని చెప్పవలసిన ప్రసక్తి యేమున్నది? నాచేసిన వ్యాఖ్యాపక్షము నందన్ననో యొకపక్షమువారు తిర్యగాది వాచక ములు రేఫయుతములని సామాన్యవిధానము చేయఁగా నితరులు తద్విరుద్ధ ములగు విశేషప్రయోగములను జూపు సందర్భములోఁ బ్రయోగములకు నిర్ణాయకత్వమును బ్రసంగించుట మిక్కిలి యావశ్యకమై యుండును. మఱియు "అన్యేంతరితః ఖ దృశో| న్యేన యుక్తాః కదాపిచ" అనుదానిమీఁది కారికలో "కేచిత్" "కేచిత్తు" అని చెప్పఁబడి యుండుటంజేసి యిందలి "అన్యే" అనుదానికి రేఫద్వయపరముగా నర్థము లభించుట దుర్లభము.

మఱియు నందు లఘ్వలఘు రేఫముల శబ్దములసంఖ్య చెప్పఁబడెనేగాని రేఫములు చెప్పఁబడలేదు. అది యట్లుండఁగా నట్లు మొదటి "అన్యే" అను వాక్యమునకు "ఉక్తవ్యతిరిక్తములైన యనఁగా నీవఱకుఁ జెప్పఁబడిన లఘ్వలఘురేఫములకన్న వేఱైన ద్విత్వరేఫములు రెండువందలు" అని యర్థము చేసినపుడు తదనంతరప్రతియగు 'అన్యే' అనుదానికి లఘురేఫములను నర్థము వచ్చుట యెంతమాత్రమును సంభవింప నేరదుగదా.

పయిరీతి నికారికల యర్థము దుర్గ్రాహ్యమై యుండుటచేతనే లేఖకపారకాదులవలనఁ గల్గియుండనోపు ననుచు నాఁ జేసిన యలంతి సవరణములు (శిఖ—శాఖ; ఖగజ—ఖగతి; ఖద్యృశః—స్పృశ) శంకాస్పదములు కానేరవనియు నవి కేవలము సంభావ్యములనియు, నా చేసిన వ్యాఖ్యానము పయి కారికలకు సరియై యున్నదనియు విమర్శకులగు విద్వాంసులు గ్రహింతురు గాక.

(౪౫౧)—'ద్విరేఫవర్ణనిర్ణయము, సర్వలక్షణసారసంగ్రహము' అను గ్రంథములందును శబ్దరత్నాకరకోశమునందును రేఫఱకారఘటిత శబ్దములకు విపులముగఁ బ్రయోగములు చూపఁబడియున్నవి. అట్టివాని నెల్లఁ బునరుక్తముగ మరలఁ జూపనేల యని యిచట వానిలోని విమర్శనీయ శబ్దములనె యొక పట్టికగఁ జూపుచున్నాను. ఇందాయా శబ్దములను సంబంధించిన తమిళ కన్నడ భాషలలోని శబ్దములందలి రేఫఱకారస్థితులు విశదపడుటకయి యట్టి సంబంధముగల శబ్దములు మాత్రము చూపఁబడును. మఱియు లేఖక ముద్రాపకాదికృత ప్రమాదకలుషిత శబ్దములు వాని సాధురూపములఁ దెల్పుటకై యిటఁ జూపఁబడును. ఆయాశబ్దముల రేఫఱకార స్థితుల విషయమునఁ దిరుమలయ్య మున్నగువారి యభిప్రాయములు మున్నగునవి వివరణమున సూచింపఁబడును. మొదటి గడిలోని సంఖ్యలుగల శబ్దముల విషయమున నీ పట్టిక ముగిసిన పిదప విపులమగు విమర్శనము చేయఁబడును. రెండవగడిలో శబ్దరత్నాకర సమ్మతములగు (రేఫ) ఱకారములతోడి శబ్దములు చూపఁబడును. శబ్దరత్నాకర విరుద్ధముగఁజూపవలసినపు డట్టిశబ్దములు త్యాజ్యచిహ్నములలో()నిల్పఁబడును. మూఁడవ గడిలో నా యా శబ్దముల యర్థములు చూపఁబడును. నాలుగయిదు గడులలో నా యా శబ్దములను సంబంధించిన తమిళ కన్నడశబ్దములు చూపఁబడును. ఆఱవగడిలో నా యా శబ్దములవిషయమున లఘుటీకగ వివరణము వ్రాయఁబడును. అద్దానియందు నిల్పెడి గుఱుతుల వివరము ముందుగ నిటఁ జూపఁబడుచున్నది.

(ప్ర. లే) = తత్వ నిర్ణాయక ప్రయోగములు చూపఁబడ లేదు.
— = క్రింద గీఁత గలది రేఫ ఱకారములలో ప్రసిద్ధశబ్దము.
ప్ర = తత్వనిర్ణాయక ప్రయోగము.
తి = తిరుమలయ్యగారి రేఫ ఱకార నిర్ణయ సమ్మతి.
అ = అప్పకవీయ రేఫ ఱకార సీసముల సమ్మతి.
(తిరుమలయ్య గ్రంథము దీనికి మూలము)
స = సర్వలక్షణ సారసంగ్రహ సమ్మతి.
(అప్పకవీయము దీనికి మూలము)
ద్వి = ద్విరేఫవర్ణ దర్పణ సమ్మతి.
ఎల్ల = పయినాల్గు గ్రంథముల సమ్మతి.
శబ్ద = శబ్దరత్నాకరము.
ల = లక్ష్మీనారాణీయకోశము, దాని సమ్మతి.

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకరపు తెల్గు శబ్దము.	అర్థము.	తమిళ శబ్దము.	కన్నడ శబ్దము.	విశేష విషయములు.
	అనుఉసుసు...	క్రమమునం దగు ధ్వన్యను కరణము	...	...	(ప్ర. లే)
౧	అనుఉసురను.	"	...	...	అ. స. (ప్ర. లే)
	అక్కఱ	అపేక్ష	అక్కఱై	అట్కలు అట్కత్తు	వ్యు. (శబ్ద. భార. ప్ర.)
	అగ్గిర	జోరా	..	...	శబ్ద. (ఉరా)
	(అగ్గిఱ)	"	...	...	ఎల్ల. (ప్ర. లే)
	అఱ	సగము, కీడు	అఱై = గరి	...	ఎల్ల. (హరి. ఉ. శబ్ద. భార. ప్ర)
	అర	సగము	అరై	అరె	ఎల్ల.
	అఱకము	అజీర్తి [ము	...	అఱమె. అట్కమె	
	అఱకడ	స్కంధప్రదేశ	...	...	ఎల్ల. నల్లుగును 'అఱకట - అఱకటము'
	(అఱక + కడ)	అఱక=స్కంధ	...	...	నిరి (ప్ర. లే). ద్విరేఫ వర్ణదర్పణకర్త
	అఱకడము	[ము	...	...	'అఱ్ఱు' శబ్దసంబంధి యనెను.
	అఱక్రమ్మ	కవియు	...	...	ఎల్ల. అప్పకవీయములోని 'అఱకమ్మట' తప్పు. (శబ్ద. ఇట్టి శబ్దపల్లవము లేదు)

	అఱగొడ్డము	అకార్యము	...	...	ద్వి. ఇందు 'అఱగొట్టము, అఱగొండము' = సాహసకృత్యము. (ప్ర. లే.)
	అఱగొఱ	న్యూనత	అరై కుఱై		ద్వి. (శబ్ద. నై. ప్ర.)
	అఱచు	కూయు	అఱై = కొట్టు. వాద్యము	అఱుచు	ద్వి.
	అఱడు	జడకుచ్చు మీఁదిపూస	...	...	అ. స. ద్వి. (అప్పలోని 'అరటు' తప్పు. (ప్ర. లే).
	అఱఫా	,,	...	...	(ప్ర. లే).
౧	అఱమర్ర(లు)	సందేహము. భేదము	...	...	అ. స. ద్వి = (శబ్ద. మర. నై. ప్ర. అఱ నిర్వ. ప్ర. మ ఱ 'ఱాకు' ప్ర. లే).
	అరమర అరమరము	,,	...	...	...
౩	అఱవఱలు	సూక్ష్మఖండములు-శుష్కము	...	...	ఎల్ల
	అరవరలు	,,	...	...	ద్వి.
	అఱవము	తమిళభాష	అరువా. అరువర్ = తమిళదేశీయులు	...	ద్వి.
	అఱు	తుయించు - కంఠము.	అరుగు= తుయించు=అఱ్ఱు=అఱు	అఱు = తుయించు	

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిళము.	కన్నడము.	విశేష విషయములు.
	అఱుఁగు } అఱువు }	క్షయించు - జీర్ణించు.	అరుగు=క్షయించు. అఱవు=నశించు	...	తి. అ. స.
	(అఱుఁగు)	వేదిక	...	...	అ. ద్వి. (ప్ర లే.)
౮	అఱుఁగు	వేదిక	సమీపము	...	...
	అఱువు	దక్కించు	కోయు, అఱు=కోయు	...	...
	అఱువది	ఆఱుపదులు	అఱుపదు	అఱువత్తు	ద్వి.
	ఆఱడి	నింద	...	ద్వేషము	ద్వి.
	ఆఱు	ఉపశమిల్లు	ఆఱు; [ఆఱ్ఱు=(ట్రు) ఉపశమిల్లఁ జేయు]	ఆఱు (శోషణే)	ఎల్ల
౫	(ఆరు)	ఉపశమిల్లు	...	...	ద్వి.
	ఆఱు	ఐదునొకటి	ఆఱు	ఆఱు	
	ఆఱు	నూఁగారు	...	...	
	(ఆఱు)	,,	...	...	స. ద్వి. (స. ప్ర.)

ఆఱుగ } ఆరుక }	సస్యవిశేషము ,,	...	...	శబ్ద. (భార. ప్ర.) ద్విరేఫ. లో, ఆరిక.
ఆఱికె	,,	...	...	అ. స. (ప్ర. లే.)
ఆఱుచు	బొబ్బరించు	ఆర్	ఆర్.	అ. (ఆఱవులు). ల. ద్వి. ఆఱావులు (ప్ర. లే.)
(ఇఱులు)	చీకటి	...	...	తి. అ. (ప్ర. లే.)
ఇఱులు	,,	ఇరుళ్	...	ద్వి. స. (నై ష.)
ఇఱుకటము	ఇఱుకు నోటు	ఇఱుగు = ఘనీభవించు. ఇ	ఇడికిటి=నిబిడము	అ. స. ద్వి. (ఇఱకటము)తి. ఇఱికిటము.
ఇఱుకాటము	,,	ఱుక్కు = బిగించు.		
ఇఱుకు	నొక్కుపడు	...	...	ద్వి.
ఇఱుసు	బండి యుత్తము	...	...	
(ఇఱుసు)	,,	...	...	అ. స. ద్వి.
ఈడేఱు	సిద్ధించు	ఈడేఱు	ఈడేఱు	
ఉక్కిఱిబిక్కిఱి	ఊపిరి తిరుగనిది	...	...	
(ఉక్కిఱిపడు)	ఊపిరి తిరుగకుండు	...	...	తి. ద్వి. (ద్వి. భార. ప్ర.)
ఉఱవు	అధికము - ఉచితము	ఉఱవు - బాంధవము	...	తి. అ. ద్వి. (శబ్ద. భార. ప్ర.)

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిళము.	కన్నడము.	విశేష విషయములు.
	ఉరవు	అధికము. ఉచితము.	...	...	ద్వి. (శబ్ద. ఉ. హారి. ప్ర.)
	ఉఱు	తగు - లక్ష్యపెట్టు	ఉఱు=సిద్ధించు, వర్ధిల్లు	ఉఱు=వర్ధిల్లు	ఎల్ల
	ఉరు	తగు	...	...	ఉరవుధాతువే దీనికాధారము.
	ఉఱిది	దార్ఢ్యము- స్థైర్యము	ఉఱుది	...	ద్వి.
	(ఉఱుకరి)	వేగిరకాఁడు	..	...	అ. స. (ప్ర. లే.)
	ఉఱియు	ఇల్లుకాఱు	ఉఱై = వర్షబిందువు. ఖడ్గకవచము	ఒఱె=వర్షబిందువు. ఖడ్గకవచము	ద్వి
	ఉఱుము	గర్జించు	పంది అఱచు	...	ద్వి.
	(ఉరుము)	యుద్ధములో నఱచు. జగడమునగద్దించుట.	గర్జించు,పిడుగు. గర్జనము	...	అ.
	ఉసుఱు. వై.	ప్రాణము	ఉయిర్	ఉసిర్	'అను' సంస్కృతము.

	(ఊఱు)	నీరూరు	ఊఱు - ఊట్రు (ట్రు)=ఊట	...	ఎల్ల.
౬	ఊరు	,,	...	...	ద్వి. ల. (ద్వి. అభిలషించు)
	ఊరుఁగాయ	ఉపదంశము	...	...	స. (ఊఱుంగాయ)
	ఎదురు	ఎదిరించు	ఎదిర్	...	తి. స. ద్వి. (శబ్ద. భార. ప్ర.)
	(ఎదుఱు)	,,	...	...	తి. అ. ద్వి.
౭	ఎఱఁగు	దిగు-మ్రొక్కు	ఇఱజ్గు = దిగు ఇఱఙ్గు = మ్రొక్కు	ఎఱగు	ఎల్ల.
	ఎరఁగు	,,	...	...	
	ఎఱక	తెక్క	ఇఱకు	ఎఱంకె	
	ఎఱచి	మాంసము	ఇఱైచ్చి	...	ద్వి.
	(ఎఱవు)	యాచితకము	...	...	తి. అ.
	ఎర వు	,,	ఇరవు - ఇరవల్ = యాచితకపు వస్తువు	...	స. ద్వి. (స. భార. ప్ర.)
	ఎఱబఱికము	రోఁత	...	...	ద్వి.
	(ఎఱపఱికము)	,,	...	...	అ. స. ద్వి. (ప్ర. లే.)
	ఎఱుక	(తెలివి) సోఁద	...	...	ద్వి.
	(ఎఱికె)	,,	...	...	అ.

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిళము.	కన్నడము.	విశేష విషయములు.
	ఎఱుకత	సోదె చెప్పునది	...	...	
	(ఎఱికత)	,,	...	...	స. (ల. ఎఱికెత)
	ఎఱుఁగు	తెలియు	అఱి	అఱి	ఎల్ల
	(ఎరుఁగు)	,,	...	...	భాగ. ప్ర. కలదు. దీనిని తిమ్మకవి నిరసించెను.
	ఏమఱు	ప్రమాదపడు	ఏమాఱు (ఏమరు = సౌఖ్యపడు.)	...	ద్వి.
	ఏఱు	నది	యాఱు	...	ద్వి.
	ఏఱుచు	ఏర్పఱుచు	ఏఱ్పడుత్తు	...	అ. స. ద్వి.
	ఏఱు	ఎంచు	...	...	
	(ఏరు)	ఎంచు	...	...	ద్వి. (భార. ప౯. ద్వి)
	ఒఱఁగు	వంగు, వ్రాలు	ఉఱంగు = నిద్రచేఁ దూఁగు	ఒఱంగు=వ్రాలు	ఎల్ల. (భార. ప౯.)
	ఒరగు	,,	...	...	ద్వి. (భాస్క. ప౯.)
	ఒఱటు	దుశ్శీలుఁడు	అరట్టన్. అరట్టు = దుశ్శీలము	ఒఱంట (ఒఱంటు = దుశ్శీలత)	

	ఒఱ	ఖడ్గకోశము	ఉఱై	ఒఱె	ద్రా.
	ఒఱపు	ఉపాయము - ఒప్పిదము- తాపము	ఉఱైప్పు = దృఢము	...	ద్రా.
౬	ఒరయు	రాయు	ఉరై	...	
	ఒఱలు	మ్రోఁగు- విలపించు	అరఱ్ఱు(ట్టు) = రోదనము చేయు	ఒఱలు = రోదనశబ్దము చేయు	ద్రా.
	కఱ	నలుపు	కఱై	కఱె	
	కఱకంఠుఁడు	ఈశ్వరుఁడు	కఱైక్కండన్ కఱై = మెడ	...	ద్రా.
	కఱకఱి	బాధ	...	...	ద్రా. తె.
	కరకరి	క్రౌర్యము	...	...	ఎల్ల
	కర్ఁగు	ద్రవించు - కరఁగించు	కరై	...	ఎల్ల
౭	(కఱఁగు)	,,	...	కఱగు=ద్రవించు	ద్రా.
	కఱటి	వంచకుఁడు	...	...	ఎల్ల
	కఱుదు	నేర్పు	కరుత్తు=తలంపు, కరుదు = ఆలోచించు	...	ద్రా.

విమర్శ నంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిటిము.	కన్నడము.	విశేష విషయములు.
	కఱచు	నేర్చికొను-కొఱుకు	కటి	...	ద్వి.
	కఱి, కఱియ	నలుపు	కరియ=నల్లని, కరిదు=నల్లది	కరిదు=నలుపు	
	హాొంతకాఱి	జేగజెట్టి	...	...	
	(హాొంతకాఱి)	,,	...	...	అప్ప. స. (చింత్యము.)
	కారుపోతు	అడవినున్న-కాసరము	..	...	
	(కాఱుపోతు)	,,	...	...	ఎల్ల
	కాఱులు	కల్లలు- పరుష వచనములు	...	...	స. ద్వి.
	(కారులు)	,,	...	...	తి. అ.
	(పట్టు)కాఱు	పట్టుకాఱు- సందంశము	...	...	
	(కారు)	,,	...	...	అ. స.
	కాఱు	స్రవించు- వర్షించు	కాల్	కఱె	ద్వి.

	కారు	వర్ష కాలము- నలుపు	మేఘము. వర్ష కాలము	...	
	కిఱుకు	చిక్కు	గొలుకుట	...	
	(క్రిక్కిఱియు)	మిక్కిలి యిఱియు	...	కిక్కిఱి=సంకటస్థితి	ద్వి,
	కుఱు	కుఱుచది	కుఱుమై= పొట్టితనము; కుట్టు(ట్రు)యిర్ = కుట్టుసురు	కిఱుదు-అల్పము, సమాసమున 'కుఱు'	ఎల్ల.
	కుఱుఁగలి	సమీపము	కుఱుగల్=పొట్టి అగుట- సమీపించుట	..	ద్వి.
	కురులు	ముంగురులు	కురల్	...	ద్వి.
౧౦	(కుఱులు)	,,	...	...	అ. స.
	కుఱుకు	(ప్రోవు)	కుఱుక్కు= అడ్డముగ - నడుము	...	
	(కుఱుకొను)	కుఱుచగు	...	...	తి. అ. స.
	కుఱువు	తొడ	కుఱంగు	...	
	కూర	వ్యంజనము	...	...	అ. ద్వి

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిళము.	కన్నడము.	విశేష విషయములు.
	(కూఱి)	వ్యంజనము	...	...	స. (బహుళాశ్వ. ప్ర)
౧౧	కెఱియుట	విజృంభించుట	...	...	అ. స.ద్వి.
౧౨	కొఱ (ప్రాణము)	చిన్నప్రాణము	కుఱై = కొఱంత	కొఱతె = కొఱంత	ద్వి.
	(కొఱప్రాణము)	,,	...	...	తి. అ. స. (ప్ర. శే.)
	కొఱకు (కొఱ)	చతుర్థీవిభక్తి	కుఱై - కార్యము	...	అ. స. ద్వి.
	కొఱకు	,,	...	...	ద్వి. (ఆము. ప్ర.)
౧౩	(కొరడా)	గుఱ్ఱపు చబుకు	...	...	హిందీపదము.
౧౪	కొఱడు	వంకరగాక సరిగానుండు నింద్రధనువు	...	...	
	కొఱడు	స్థాణువు- ఆయుధ విశేషము	కుట్టు(ట్రు) కుఱడు = పట్టుకాఱు	...	తి. అ. స.
	కొఱవ	ఒక తక్కువ జాతి	కుఱవన్ కుఱత్తి	కొఱవ = నీచతస్కరుఁడు	
	కొఱవి	కొంత కాలిన కట్టెయ	...	...	

	కోఱవి	కురవకము	కుఱా,	...	ద్వి.
	కోఱుకు	కఱచు	కఱి	కుఱుకు	ద్వి.
	కోఱ	దంష్ట్ర	కోఱైప్పల్లు= వక్రదంతము	కోఱ = పల్లు	ద్వి.
౧౫	క్రమ్మఱు	మరలు	...	...	తి. అ. ద్వి.
	(క్రమ్మరు)	,,	...	...	తి. అ. స. (ప్ర. లే.)
౧౬	గరగరిక	నైర్మల్యము	...	...	స. ద్వి.
	గఱగఱిక	,,	...	...	తి. అ. (ప్ర. లే.)
	గరిఁటె	గంటె	...		
	గఱిఁటె	,,	కరండి	...	ద్వి.
	గరిసె	ధాన్యపుగరిసె-కోట్టు	..	...	
	(గఱిసె)	,,	...	...	అ. స. ద్వి. (ప్ర. లే.) సర్వలోని 'గఱుని' తప్పుకావలెను.
	గఱి	ఱెక్క-ఆకు	...	వృక్షపర్ణము- పక్షి ఱెక్క	ద్వి.
	గఱిక	పచ్చగడ్డి	అఱుకు	కుఱంకె	ద్వి.
	గఱువ	గర్వ	...	పెత్తనము	
	గిఱుపుట	కన్నుత్రిప్పుట	...	...	తి. (ప్ర. లే.)
	కిఱుపుట	,,	...	...	అ. ద్వి. (ద్వి. గకారము కేచిన్మతము)

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిళము.	కన్నడము.	విశేష విషయములు.
	గీఱు	గోఁకు	కీఱు-కీఱు(ట్టు)= గీఁత	...	
	గుత్తి	గుఱుతు- లక్ష్యము	కుఱి	...	ఎల్ల.
	(గురి)	,,	...	...	ద్వి. (భాస్క. ప్ర.)
	గుఱుతు	,,	కుఱిప్పు	...	ద్వి. (భార. ప్ర.)
	గుఱిచి	కూర్చి విభక్తి	కుఱిత్తు	కుఱితు	ద్వి.
	గుఱించి	,,	...	...	ద్వి.
	గుఱు	గుఱుక	కుఱట్టై	...	
	గుఱుక	,,	..	...	
	గొఱక	ఇనుపబాణము	...	...	ద్వి. (మనుచ. ప్ర.)
	గొఱకకత్తి	అలుఁగుగల చేతి కత్తి	...	...	
	(గొఱకట్టి)	,,	...	...	అ. స. (స. 'గుఱుకట్టిలు' కాదు)
	గొఱవంక	శారిక	...	...	స. (మనుచ. ప్ర).
	(గొఱవంక)	,,	...	...	అ. (ఇది తిమ్మకవి చింత్యమనెను)
	గొఱియ- గొఱె	గొఱ్ఱె	కొఱి	కుఱి	ద్వి.

	గొఱుగు	క్షౌరము చేయు	చిరై	...	ద్వి.
	చరువు (తత్సమము)	హవ్యము	...	...	
	(చఱువు)	,,	...	...	అ. స.
౧౭	చఱి	కొండచఱియ	చరివు	...	ద్వి.
	(చిఱుకొట్టు)	దుఃఖించు	...	...	
	(చిఱిమి)	దుఃఖము.	...	...	
	(చిఱిమి)	వ్యసనము.	...	...	అ. స. (ప్ర. లే.)
	(చిఱికొట్టు)	వ్యసనపడు.	...	...	అ. స. ద్వి. (ప్ర. లే.)
	చిఱు	చిఱుతశబ్ద సంక్షేపరూపము	చిఱు	కిఱిఁగు	ద్వి.
	చిఱుత	చిఱుతపులి	చిఱుత్తై (ఆధునికపద[ము)	...	ద్వి.
	చీరు	చీల్చు -పిల్చు	...	...	అ. స. ద్వి. (అప్పకవి చీల్చుట యను నర్థమున రేఫము లేదనెను.)
౧౮	చీఱు	చీల్చు	చీఱు=కోపించు చీఱ్ఱమ్(ట్ట్రమ్)= కోపము	... ..	తి. అ. స.
	చూపఱు	చూచువారు	...	...	ఎల్ల. (భార. ప్ర. సర్వ.)
	(చూపరు)	,,	...	...	స. (శృంగారనైషధ. (ప్ర.)
	చూఱ	కొల్ల	చూఱై	...	అ. స. ద్వి. (భా. ప్ర).

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిళము.	కన్నడము.	విశేష విషయములు.
	(చూ౦ర)	కొల్ల	...	...	స. (రంగనా. కవిక. ప్ర.)
	చెఱ	బంధనాలయము-బంధనము.	చిఱై	సెఱెమనె=కారాలయము	
	చెఱ్ఱము	నాసాపుటము	..	...	ద్వి. (మనుచ. ప్ర)
	చెరము	,,	...	...	ద్వి. (రంగనా. భాస్క. ప్ర.)
	చెఱకు	ఇక్షువు	...	...	
౧౯	చెఱ్ఱంగు	వస్త్రాంచలము	...	సెఱంగు	ఎల్ల.
	(చెరంగు)	,,	...	...	ఎల్ల.
	చెఱుచు-చెఱచు	చెడఁజేయు	చెఱ=అడ్డగించు కోపించు	...	అ. స. ద్వి. (భార. ప్ర.)
	చెఱచు చెరచు	,,	...	...	అ. (ప్ర. లే.)
	చెరలాడు	విహరించు	..	...	(ప్ర. లే.)
	(చెఱ్ఱలాడు)	,,	...	...	అ. స. ద్వి. (ప్ర. శ్లే.)
	చెఱ్ఱువు	తటాకము	చిఱై	కెఱె	ఎల్ల. (భార. ప్ర.)
	(చెరువు)	,,	...	...	తి. అ. స. (ఆము. ప్ర.)
	చెఱ్ఱువుట	గ్రుచ్చుట	చెరుకు	...	ఎల్ల. (భార. ప్ర. శబ్ద)

	(చెఱువుట)	గ్రుచ్చుట	...	...	ఆ. తి. (స. ఇందలి శకటము చింత్యము)
	(చేకూర్చు)	సిద్ధించు	...	...	తి. స. ద్వి.
౨౦	చేకూఱు	,,	...	...	అ. ల.
	చేకుఱు	,,	...	...	తి. అ. ద్వి.
	(చేకుఱు)	,,	...	...	ద్వి.
౨౧	చేర	ప్రసృతి=ఇఱచు కవంచినచేయి	చేఱంగాఁ / చిఱ్ఱాంగాఁ	... ...	స.
	(చేఱ)	...	...	..	అ. ద్వి.
	చేరు	సమీపించు. త్రా	...	...	స. (కళా. ప్ర.)
	(చేఱు)	త్రాడు [డు	.	...	అ. ద్వి. (ప్ర. లే.)
	చెఱు	చింతపండు రస ము కాచినది	...	...	(ప్ర. లే).
	చోరు	,,	...	...	
	(చోఱు)	...	చాఱు=ఆకులర సము. చాత్రై (త్రై) ష్టిచెందు=రస ము పిండు	...	అ. ద్వి. స. (హార. ప్ర.) ద్వి.
		[లుండు		...	
	చోఱ చోఁఱ	మత్స్యము బా	చుఱ-చుఱా		ద్వి. (ఉ. హరి. ప్ర).
	జరగు } జరుగు }	ప్రాఁకు = ప్రస ర్పిల్లు	...	...	తి. అ. స.

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిళము.	కన్నడము.	విశేష విషయములు.
	(జఱుగు)	(ప్రా)కు = (ప్ర)వర్తిల్లు	...	...	
	(జఱుగొను)	జడిగొను }	...	...	తి. అ. స. { శబ్ద రత్నాకరాదులలో నిది లేదు; కాని 'జఱ్ఱున' అను దానినిబట్టి యిది రావచ్చును.
	(జఱుపుచ్చు)	వడిగొల్పు } [ము			
	(జటిజటి)	అనుకరణశబ్ద	...	...	అ. స.
	జాజటి	ఎఱ్ఱనిది	...	...	తిరుమలయ్య పద్యములలో నిది 'జాజఱి' కాదు. 'జాజర' యుఁ గాదు. 'జాజటి'యె. సర్వ. లో రెండుసార్లు 'పూజటి' గలదు. అందొకటి 'జాజటి' కానోపును.
	జాజఱి	ఎఱుపుగలది	...	...	ద్వి. అర్యంతముగాన రేఫము వింత కాదు..
	జాజర	వంచన [పలు	...	...	
	జాఱు	జాఱు. పోవు= ఎ	...	జాఱు=స్ఖలనమగు	
	(జారు)	,,	...	...	అలఘు కౌముదిలో నొక కవి దీనిని (ప్ర)యోగించినట్లున్నది.

జిలకఱ	జీరకము	సీరకమ్	...	
జీలకఱ	,,	,,	...	
జుంజుఱు	గుబురు	...	...	
జేవురు, జేగురు	ఎఱుపు	...	...	(ప్ర. లే.)
జొఱజొఱ	అనుకరణశబ్ద[ము	...	...	అ. స.
జోఱు	వాన కుఱియుట లోఁసధ్వన్యనుకృతి	...	సోఱు= జలపతనము	
డగ్గఱు	సమీపించు	...	...	ఎల్ల (ద్వి. భార. ప్ర.)
డగ్గరు	,,	..	...	ద్వి.
తరలు	ప్రయాణమగు }	...	...	ఎల్లరును దీనిని ద్విరేఫకమె యనిరి. శబ్ద రత్నాకరకర్త చేసిన యీ యర్థవిభాగమునకు మూల మగపడదు.
తఱలు	చలించు = } [విడుచు			
(తరులు)	ఎళులు	...	...	స. (యయా. ప్ర.)
తఱులు	వళులు	...	...	తి. అ. స.
తఱి	త్రాఁడు లోనగు వాని యొత్తుడు రేఖ. [డు	ఏనుఁగు కట్టు స్తంభము	...	
తఱుగరి	తఱుగు బేరగాఁ	...	...	తి. ఆ. స.

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిళము.	కన్నడము.	విశేష విషయములు.
	తఱుగఱి	తఱుగు బేరగాఁ [డు	...	...	ద్వి. అత్యంతమైనను జాజఱియందువలె అకార ముండనోపును.
	తఱుగు	కొలగారము	తఱుగు	...	
	తఱుగు	ఖండించు	తఱి	తఱి [ము	ద్వి.
	తఱుసలి	గర్వి	...	తఱిసల్ = నిశ్చయ	(భార. ప్ర. శబ్ద.)
౨౨	తారు	తాము, సంచరించు	...	...	(శబ్ద. రాఘవపాం. ప్ర.)
	తాఱు	నుఱుఁగుపడు	...	తాఱుంతట్టు= సంచరించు	ఎల్ల.
	తాఱుమాఱు	విపర్యాసము	తాఱుమాఱు	తాఱుం తట్టు=వికీర్ణ పతనము	
౨౩	తిర్రి	జటః; సుడి	తిరి= సంచరించు తిరుంబు = మర [లు	...	
	(తిఱి)	,,	...	...	అ. స. ద్వి.
	తిర్రుగలి	ఘరట్టము=పిండి విసరు శిలా యంత్రము	తిరికల్ = ఘరట్టము, నవ్యశబ్దము	...	

	(తిఱుగలి)	ఘరట్టము.	...	...	అ.
౨౪	తిర్రుగు	సంచరించు=మ ఱల్చు. పరివే ష్టించు	తిరి=సంచరించు. తిరుంబు=మర లు	...	స. ద్వి. (తి. అ. సంచరించు)
	(తిఱుగు)	,,	...	...	స. (తి. అ. చుట్టివచ్చు)
౨౫	తీఱు	నశించు, సంధి	తీర్=విడుచు,	...	తి. అ. స. (ద్వి. విధము)
	తీరు	చక్కన, విధము చక్కఁబడు	ముగియు, తిరుత్తు=దిద్దు, చక్కఁజేయు	...	తి. అ. స. (ద్వి. విధము) ('చక్కనగు' అను నర్థమె లెస్స)
	(తుజాతి)	ధనికుఁడు	...	...	తి. అ. స. (ప్ర. లే.)
	తుఱుగు	క్రుక్కు	...	దట్టముగా, మిశ్రిత మగు	
	తుఱుము	కొప్పు	...	తుఱంబు	ద్వి.
	తూఱు	చొచ్చు	డొంక	...	ఎల్ల.
	తూరు	,,	...	...	(రేఫము కేచిన్మతమని శబ్దర. తూరుపు శబ్దము కలదు గదా. ఎట్లు ?)
	తూఱుపు	ప్రాగ్దిశ	...	...	ద్వి. (జై. భార. ప్ర.) తిమ్మకవి నిరసించెను.
	తూరుపు	,,	...	...	తి. అ. స.
	తెఱపి	అవకాశము	...	తెఱపు	ద్వి.
	తెఱ్ఱు	తెఱపి	తిఱ=తెఱచు	తిఱ=తెఱచు	

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిళము.	కన్నడము.	విశేష విషయములు.
	తెర	యవనిక, అల	తిరై	తెరె	
	(వా) తెఱ్ఱ	అధరోష్ఠము	...	బాయ్దెఱె	ఎల్ల
౨౬	(వా) తెర	,, [సంధి	...	...	స. ద్వి.
	తెలుఁగు	విధము, చక్కన.	తెలుఙ్	తెలు	ఎల్ల. (భార. ప్ర.)
	(తెరఁగు)	,,	...	...	తి. అ. స.
	తెలుప	స్త్రీ	తెరివై = వింశతి వత్సర స్త్రీ	..	ద్వి.
	తేలు	తేటపడు, కలుగు	తేలు - తేట్ట్రమ్ = తెలివి	...	అ. స. ద్వి.
౨౭	తేరు	కలుగు (తేటపడు), రథము	తేర = రథము. విమర్శించు	...	అ. స. ద్వి.
౨౮	తోర్గలు	కలుగుట, మా	...	...	తి. అ. స.
	(తోఱలు)	,, [రుట	...	...	తి. అ. స. (ప్ర. శే.)
౨౯	తోరఁగు	స్రవించు, ప్రవహించు, పడు.	...	...	తి. అ. స. } ద్విరేఫ వర్ణదర్పణమునందు శబ్దరత్నాకరము నందువలె సర్వవిభాగము చేయఁబడను.
			...	...	
	తోరుఁగు	,, [వ్రాలు	...	...	
	తొఱఁగు	విడుచు	తుఱ	...	తి. అ. స.

దూఱు	నిందించు, నింద	తూఱు = నింద, తూఱ్ఱు(ట్రు)=నిందించు -సీరుచల్లు, తూఱ్ఱ(ట్ర) ల్ =తుంపరవాన	దూఱు	ద్వి. (ఆముక్త. ప్ర.) ఈ ప్రయోగము తిమ్మకవిచే నిరసింపఁబడెను.
(దూఱు)	,,	...	...	ఎల్ల.
దొఱయు	పొందు, కలుగు	...	దొరె=ప్రాప్తించు	
దొఱయు	కల్గు, పోలు సమానమగు	...	దొరె=సామ్యము	
నఱకు	ఖండించు	...	...	
నఱుకు	,,	నఱుక్కు	...	ద్వి.
నఱుజు	అణువు	...	నొరజు = అణువు, మశకము	ద్వి.
నాఱు	మొలక	నాఱు, నాఱ్ఱె = (ౖై) నాఱును.	...	
నిగుఱు	భస్మము	నీఱు, నెఱ్ఱె(ఱై)= భస్మమును	...	
నివుఱు	,,	...	...	
నిఱుపేద	మిక్కిలి పేద	...	నెఱె=సమగ్రత్వము	ద్వి.

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిళము.	కన్నడము.	విశేష విషయములు.
	నీఱు	భస్మము	నీఱు	...	ఎల్ల.
	(నీరు)	,,	...	...	తి. అ. స. (ప్ర. లే.)
	నుఱుము	పొడిచేయు	నుఱుక్కు	...	ద్వి.
	నూఱు	శతము, మర్దించు	నూఱు, నూత్ఱు (త్ఱు)=నూటిని	నూఱు	ఎల్ల.
	(నూరు)	శతము	...	...	ఇందలి రేఫమును దిమ్మకవి నిరసించెను.
	నెఱి	నిండు	నిఱై	నెఱె=సమగ్రత	ద్వి.
3౦	నెఱయు	నిండగు	నిఱై	,,	ఎల్ల } నన్నయభట్టు "నెఱయు = నిండగు, నెరయు = ఆచ్ఛాదించు" అని వాడెను. (౪౪౪. వి.)
	నెరయు	నిండగు	.	..	ఎల్ల
	నెఱవు	పూర్తి	నిఱైవు	...	ద్వి.
	నెఱను	జీవస్థానము	నిఱమ్=వర్ణము. మర్మస్థానము.	నెఱం=జీవస్థానము. మర్మస్థానము.	
	నెఱవేఱు	సిద్ధించు	నిఱైవేఱు	...	
3౧	నెఱ్ఱి	క్రమము, న్యాయము, వక్రత	నెఱి = మార్గము, క్రమము. న్యాయము.	...	ఎల్ల

నెరి	అందము=వక్రత	...	...	స. (శబ్ద. 'వక్రత' అనునపుడే ద్విరేఫకము)
నెఱులు	వెండ్రుకలు	...	...	ద్వి.
నెఱిక	వస్త్రపుఁ గుచ్చు	...	నిఱి	
నేఱు	అవక్రము	నేర్=ఎదురుగా, చిన్నగా	నేఱితు=అవక్రముగ	
పక్కెఱ	గుఱ్ఱము లోనగువాని యంగీ	...	...	స. ద్వి.
(పక్కెర)	,,	పక్కఱై	...	అ. దీని శకటమును దిమ్మకవి నిరసించెను.
పదరు	చలించు, ఆక్షేపించు	...	...	(ప్ర. లే.)
(పదఱు)	,,	పదఱు=వణఁకు	...	తి. అ. స. (ప్ర. లే.) తిరుమలయ్యగారి పద్యములలోని 'చెదఱు' తప్పు, 'పదఱుట' అని యుండవలెను.
పడమఱ	పశ్చిమము	...	...	అ. స. ద్వి. (ప్ర. లే.)
పడమర	,,	...	...	(ప్ర. లే.)
పఱ	అన్యము, గొప్ప	పిఱ=అన్యము	పెఱతు=అన్యుఁడు	
పరఁగు	ప్రసరించు	పరవు = వ్యాపించు పరప్పు=విప్పు	పరె=ప్రసరించు	ఎల్ల. (రేఫకు. శబ్ద. భార. ప్ర.)
పఱఁగు	,,	...	...	(తాకు శబ్ద. ఉ. హరి. ప్ర.)

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిలిము.	కన్నడము.	విశేష విషయములు.
	పఱతెంచు (పఱచు+ తెంచు)	పాఱివచ్చు	...	...	ఎల్ల.
	(పరతెంచు)	,,	..	...	స. (ఉత్త. రామా. ప్ర.)
	పరి	సేన, అశ్వపఙ్క్తి	పరి = అశ్వవేగము	...	తి. అ. స. (ద్వి- రేఫ మాత్రమునె యంగీకరించెను గాని యప్పకవి ఆ సంగీకరించెననియు నది దుర్లంఘమనియుఁ జెప్పెను. శబ్దర. లోని విభాగము నెవ్వరును జేయలేదు.
3_౨	పఱి (పఱియశబ్ద సంక్షేప రూపము)	వృత్తి యందు "కొల్ల" యని యర్థము	పఱి = అపహరించు	పఱి=త్రెంచు	తి. అ. స.
	పఱియ	ఖండము	...	పఱి=త్రెంచు	ద్వి.
	పఱిగొను	అపహరించు	పఱిగొను= అపహృతిమగు	...	
33	పఱుసందనము	పారుష్యము	...	...	అ. స. ద్వి.
	పఱుసందనము	,,	...	...	అ. స.
	పఱువు	పరిపాకము	...	...	తి. స. ద్వి.

	(పఱువు)	పరిపాకము	...	...	అ. దీని తాను దిమ్మకవి నిరసించెను.
౧౦.౪౮	పలుమాఱు (పలుమారు)	మాటిమాటికి	...	...	ఎల్ల.
	పలుమఱు	...	...	...	
	పలుమరు	...	...	...	
	పల్మాఱు	...	...	...	
	పాఱ	ఖననసాధనము	పారై=గడ్డపాఱ పాఱై=బండనేల	పాఱె	
	పాఱు	పరుగెత్తు ప్రవహించు	గ్రద్ద	మీఁదికెగురు	ఎల్ల.
౩౮	పారు	పరుగెత్తు	...	...	ద్వి. (మనుచ. ప్ర.) (శబ్ద. ధావనార్థమందు మాత్రమె రేఫము.)
	పాఱుఁడు	బ్రాహ్మణుఁడు	పార్ప్పాన్ = విప్రుఁడు. పార్ =చూచు	పార్వం=విప్రుఁడు. పార్ =చూచు	ద్వి.
	పిఱుదు	నితంబము; వెనుక.	పెఱకు=తర్వాత పిఱ = అన్యము. వెనుక.	పెఱగు = పృష్ఠభాగము. సమాసమున పెఱతు= అన్యము	ద్వి.
	(పీఱు)	చినుఁగు	...	...	అ. స. (ప్ర. లే.)
	పీరు	,,	...	...	

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిళము.	కన్నడము.	విశేష విషయములు.
	వెఱ్ఱి	అన్యుఁడు, తేనపట్టు	పిఱ = అన్యము. వెఱకు=తర్వాత	వెఱగు = పృష్టభాగము	తి. అ. ద్వి. (భార. ప్ర.)
	వెర	అన్యుఁడు	...	...	(మూర్కు౦. ప్ర. శబ్ద.)
	వెఱిక	గోనెమోపు	..	పేఱు = పసుల నడ్డి మీఁద వేసెడిది	
	వెఱుకు	వెల్లగించు, మోయు	పెఱుక్కు=ఏఱు సంగ్రహించు	...	
	వెర్రుఁగు	పరిధ్లు, దధి	పెరుగు=పరిధ్లు	పెఱు=ఘనీభావము	తి. అ.
౩౫	వెఱుగు	విజృంభించు, యత్నించు	...	...	తి. అ. ఇందలి శకటమును దిమ్మకవి నిరసించెను.
	వెరుగు	తెగు	...	...	
	(పొఱక)	గడ్డిపోచ	...	..	తి. (ప్ర. లే.)
	పొర్రక	,,	...	...	అ. (ప్ర. లే.)
	పొఱడు	గూను	...	పొఱంబెన్=గూను నడ్డి	
	పొరి	పొలి, బలి	...	...	తి. అ. ద్వి.
	పొర్రిగొను	చంపు	...	...	

	పౌటివ్రోవు	చచ్చు, కలఁగు	...	...	(నిర్వ. ప్ర. శబ్ద)
	పౌఱివ్రోవు	,,	...	...	తి. అ. ద్వి. (భార. ప్ర. శబ్ద)
	బజాఱు	అంగడి	...	...	(ప్ర. లే.) హిందీపదము. హిందీలో శకటము లేదు.
	బఱటు	గీఱు	పిఱుఁడు (వాఁడు [కపదము)	బెఱుటు= నఖచ్ఛేద [నము	
	(బలముఱి)	బలము గలవాఁడు	...	...	అ. ద్వి. ల. (ప్ర. లే.)
	బిరుసు	కాఠిన్యము	...	..	
౩౬	బిఱుసు	,,	...	...	అ. స. ద్వి.
	బిఱబిఱ	త్వరగా	..	...	తి. అ. స. (చంద్ర. ప్ర. శబ్ద)
	బిరబిర	,,	...	...	(విష్ణుపు. ప్ర. శబ్ద)
	బీఱ	ఒకానొకతీఁగ	పీర్, పీర్క్	...	
౩౯	బీరువ్రోవు	బలహీనమగు	...	...	స.
	బీఱువ్రోవు	,,	...	బీఱువడు = వెంకె వాఁడుతాలు రువ్వ	ఎల్ల. (భార. ప్ర. శబ్ద)
	(బుఱుజు)	కోటగోడదిబ్బ	...	...	అ. స. (ప్ర. లే.)
	బురుజు	,,	...	..	అ. స. ద్వి. (ప్ర. లే.) హిందీ పదము.ఇందు శకటము లేదు.
	మఱక	మచ్చ	మఱు = కళంకము, మచ్చ	..	

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిళము.	కన్నడము.	విశేష విషయములు.
	మఱక	మేఁకపడ్డ	మఱి = మేఁకపిల్ల	...	
	మఱగాలు	కృత్రిమ పాద ము	...	...	(ప్ర. లే.)
	(మఱుగాలు)	,,	...	...	అ. స. ద్వి. (ప్ర. లే.)
32	(మఱఁగు)	పరిచితమగు	...	...	ఎల్ల.
	మరగు	,,	...	...	తి. అ. ద్వి.
	మఱచు	విస్మృతిఁజెందు	మఱ	మఱె = మఱెవం = మఱచెను	
	మఱలు	మళ్ళు	...	...	ఎల్ల (ద్వి. లో. భార. ప్ర.)
	మఱలు	,,	...	మఱల్	అ. స. ద్వి. (రామా ప్ర. ద్వి.)
	మఱు మఱుఁగు మఱువు	ప్రచ్ఛన్నమగు ఉడుకు	మఱై = దాఁగు; మఱుకు = తపించు, దుఃఖించు	మఱె = దాఁగు	ద్వి.
	మఱున మఱు	మఱునాఁడు	మఱునాళ్	మఱు = పరదినము. తర్వాతిది	ద్వి.
35	మారిమసంగు	చంపు	...	...	తి. అ. స. ల. [చెను.)
	మాఱిమసంగు	,,	...	...	తి. అ. (అ. చింతామణి తిమ్మకవి నిరసిం

	మాఱాడు (మాఱు+ఆడు)	బదులు చెప్పు	ఒకదాని కొకటి చెప్పుట, పగగొనుట	...	
	మాఱు [ము {మాఱుమొగ మాఱుమాట}	ప్రతి, నశించు తడవ. అన్యము	పగ, ప్రతి,విడుచు. మాఱుకొల్=మాఱుకొను; మాఱ్ఱా(త్రా)మ్ తాయ్=మాఱుటతల్లి	ప్రతిఘటించు	ఎల్ల.
౩౯	మాఱు	ప్రతి	...	...	దీనికి 'తడవ' అని యర్థము చెప్పుట లెస్స.
	మాఱుతుండు	శత్రువు, మాఱ్పువాడు	...	...	(ప్ర. లే.)
	(మాఱ్తుతుండు)	...	...	...	ఆ. స. ద్వి. (ప్ర. లే.)
	మీఱు	అతిశయించు, అతిక్రమించు	మీఱు	మీఱు=అతిక్రమించు	ఎల్ల.
	మీరు	,,	...	...	(ప్ర. లే.) కొందఱు ప్రయోగించిరని శబ్దరత్నాకరమున నున్నది.
౪౦	ముందఱ	మొదలు, మునుపు. ఎదురు	ముందు అ = (ముందు+ ఉఅ)	...	ఎల్ల
	ముందర	,,	...	...	

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిళము.	కన్నడము.	విశేష విషయములు.
౮౧	(ముచ్చిఱు)	వ్యసనపడు	...	..	అ. స. ద్వి.
	(ముచ్చిఱితనము)	వ్యసనము	...	...	
	ముచ్చిరు	వ్యసనపడు	...	...	
	ముచ్చిరి	దుఃఖ	... [రొద	... [రొద	
	మొర్రయు	ధ్వనిచేయు	ముర్ = తుమ్మెద	మొరె = తుమ్మెద	ఎల్ల.
	(మొఱయు)	...	...	...	అ. స. (ప్ర. లే.) అప్పకవీయ సీసములలో దీని ద్వైరూప్యము కలదు. పట్టికలో నుదాహృతిలేదు.
	మొఱ	మొఱ్ఱ	ముఱై = మొఱ్ఱ, న్యాయము, క్రమము	...	ద్వి.
	మొఱి	మొఱ్ఱి	మూరి. మురి.	...	
	ఱంకు	వ్యభిచారము	...	...	ఎల్ల.
	(రంకు)	,,	...	...	ల. (ప్ర. లే.) శ్లో॥ "రంకురమ్ర)గే మహాదేవే। వ్యభిచారే ధురంధరే" అని విశ్వ మేదినీ కోశములలోఁ గలదనియు నది త్యాగ శబ్ద

				మునకుఁ బ్రకృతి యనియు వ్రాసిన ద్వి రేఫవర్ణదర్పణకర్త వీనిని దద్భవము లనకుండుటకుఁ గారణము తెలియకు న్నది.
ఱంకియ	వృషభధ్వని	...	...	ద్వి.—"అంకెలు గర్జలై యడర ఱాఁగ దనంబున (హరి.పూ. ౭ ఆ) "ఱాపు దనంబున" అని శబ్దరత్నాకరపాఠము.
ఱాకె	,,	...	...	
(రంకె)	,,	...	...	అ. ల. (ప్ర. లే.)
ఱంతు	కలకలధ్వని	...	...	అ. స. ద్వి.
౮_౨ రంతు	(కలకల ధ్వని) రతి. ద్యూతా దిక్రీడ.	...	...	స.
ఱట్టు	నింద-ఉపద్రవ ము	...	ఆోడాడు=పరిహాసిం చు	ఎల్ల. (ఉ. హరి. ప్ర. శబ్ద)
రట్టు	,,	...	...	(రాఘవపాం. ప్ర. శబ్ద)
రట్టడి	ఉపద్రవ కారి	...	...	ఎల్ల. (నీలా. ప్ర. శబ్ద)
(ఱవ)	ఖండము, వజ్ర పుఁ దునుక	...	...	అ. స. ద్వి.
రవ	,,	...	...	(నరసభూపాలీయాది ప్ర. శబ్ద)
రవరవ	స్పర్ధ,కోపవికృతి	...	...	(విజయ. ప్ర.)

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిళము.	కన్నడము.	విశేష విషయములు.
	ఱవఱవ	స్పర్ధ, కోపవికృతి	...	...	అ. స. ద్వి. (అచ్చ. రా. ప్ర. శబ్ద)
	(అవళి)	ధ్వని	...	..	ల. ('అ' చింత్యమని తిమ్మకవి వ్రాసెను.)
	రవళి	,,	..	...	స. (యయాతి. ప్ర.)
౪౩	(రాగిల్లు)	రంజిల్లు	...	...	తి. అ. స.
౪౪	ఱాచు	రుద్దు, ఒరయు,	అరై - అరక్కు	అరె (= పేషణే)	తి. ..
	ఱాపు	రాయిఁచి	...	...	తి. అ.
	రాచు	రుద్దు. ఒరసికొను	..	...	అ. స. ద్వి.
	రాపు	రాయిఁచి	...	...	అ. స. ద్వి.
	ఱాయి	శిల	...	..	ఎల్ల. (భార. ప్ర. సర్వ.)
	రాయి	,,	...	...	స. ద్వి. (భార. ప్ర. సర్వ.)
	ఱింగు	ఱెక్కలగాలి చప్పుడు	...	...	స. ద్వి. (పారిజా. ప్ర. సర్వ.)
	రింగు	,,	...	...	(చమత్కారమంజరి. ప్ర. శబ్ద.) ఇది యనుకరణశబ్దము
	ఱికము	భావార్థక తద్ధితము	...	...	ద్వి. (భార. ప్ర.)
	రికము	,,	...	...	(ప.భా. ప. శబ్ద.)

	ఱిచ్చ	నిశ్చేష్టత	...	...	స. (భార. ప్ర.)
	(రిచ్చ)	,,	..	...	తి. అ.
	రీతి	విధము	...	...	అ. స.
౪౩	(ఈ-రీతి)	,,	...	...	అ.
	ఱువ్వ	విసరివైచు	...	...	అ. (ఆము. ప్ర. శబ్ద.)
	రువ్వ	,,	...	...	(పాండురం. ప్ర. శబ్ద.)
౪౩	రూపించు	నిరూపించు	...	...	తి. అ.
	ఱెక్క	పక్షము	ఇఱకు(ఇఱక్క, నవ్య.)	ఎఱంకె	ఎల్ల. (భార. ప్ర. శబ్ద.)
	రెక్క	,,	...	...	(ప్రభా. ప్ర.) (ఇందలి రేఫమును దిమ్మకవి నిరసించెను.)
	ఱెప్ప	కనుఱెప్ప	...	...	ఎల్ల. (నైష. ప్ర.)
	రెప్ప	,,	...	...	(కళా. ప్ర.)
	ఱేకు	పుష్పదళము. ఈఁక, తగడు	...	...	తి. అ. స. (భార. ప్ర.)
	రేకు	,,	...	...	(రామా. ప్ర.)
	(ఱేఁగు)	బదరి	...	...	తి. అ. స. (భార. ప్ర. సర్వ.)
	రేఁగు	,,	...	...	ద్వి.
	ప్రేఱేచు	ప్రేరించు	...	...	
	పెరరేచు	,,	...	...	(ఉ. రా. ప్ర.)

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిళము.	కన్నడము.	విశేష విషయములు.
	పేఱ్తేచు వెఱతేచు	పేర్చించు	...	...	అ. స. ద్వి. (ప్ర. లే.)
	ఱేపు	ప్రాతఃకాలము పర దినము	...	...	(భార. ప్ర.)
	ఱేపు	,,	...	...	తి. అ. స. అప్పకవీయ పట్టికలోను సర్వలక్షణసారసంగ్రహములోను నిది యుండుటచేత నప్పకవీయ సీసములోని ఱేను నేత్యాది స్థలములోని 'తెప్ప' అనుచో 'ఱేపు' అని యుండియుండు ననఁదగును. (భీమ. ఖం. ప్ర. శబ్ద.)
	ఱేయు	విజృంభించు	...	...	ఎల్ల. (యయాతి. ప్ర. శబ్ద.)
	రేయు	,,	...	...	(ప్ర. లే.)
౪౫	రేవు	నద్యాదు లందు దిగుచోటు	...	...	ద్వి.
	(ఱేవు)	,,	...	..	తి. అ. స.
	ఱేను	చుల్కన, చుల్కనిది	...	...	(ప్ర. లే.)

(ఱేను)	,,	...	...	అ. (ప్ర. లే.)
ఱొమ్ము	వక్షము	...	...	అ. ద్వి. (అచ్చ. రా. ప్ర.) ఇట్లు ప్రయోగించియుఁ దిమ్మకవి యిందలి 'ఱ' చింత్యమనుట వింతగ నున్నది.
రొమ్ము	,,	ఉరమ్	ఉర	స. (రంగ. ప్ర.) ఈ ప్రయోగము ప్రక్షిప్తమేమో యని శబ్దరత్నాకరకర్త సందేహించెను. కాని యిది తద్భవముగాన నిందలి రేఫము నిర్వివాదమనఁ దగును.
రోయు	వెదకు, రోఁతపడు	...	...	తి. స. ద్వి. (ద్వి. అసూయపడు) (తిరు. రోఁతపడు)
౪౬ (ఱోయు)	,,	...	...	?. ద్వి. (ప్ర. లే.) (ద్వి. వెదకుట)
౪౭ ఱోలు	విలపించు, ఉలూఖలము	...	..	స. (స. విలపించు)
(రోలు)	,,	ఉరల్	ఉరల్	అ. స. (స. ఉలూఖలము)
౪౮ రోవెలఁది	వేశ్య	...	...	అ. ల. ఇది రై శబ్ద తత్సమరూపము కాదనియు, 'రై' శబ్దపు తద్భవరూపమనియు నప్పకవి తలంచియుండును.
వఱుగు	ఎండఁబెట్టిన కాయ దినుసు	...	...	ద్వి. (ఆము. ప్ర. ద్వి.) (పాండురంగ. ప్ర. శబ్ద)

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిళము.	కన్నడము.	విశేష విషయములు.
	(వఱుగు)	ఎండబెట్టిన శా	...	...	అ. స.
	వఱ	మేర[యదినును	వరై	వరం=సీమ,వరెగం= వఱకు	
	వఱడు	నక్క	...	బళ్ళ=నక్క	ద్వి.
	(వరపు)	అవగ్రహము	...	...	అ. స. ద్వి. (ప్ర. లే.)
	వఱపు	,,	వఱప్పు	బఱం	(నారా. పంచ. ప్ర. శబ్ద.)
	వఱువట్లు (వట్టు + వట్టు)	మిక్కిలి శోషిల్లు	బఱ్ఱు (ట్రు)	బఱ్ఱు(బత్తె = శుష్కసతి)	ద్వి.
	వఱువాయి	ప్రాతఃకాలము	...	బఱువాయి = శోషణారంభము	
	వఱ్ఱు	ప్రవాహము	బఱ్ఱు(ట్రు) = శోషిల్లు	,,	
౨౬	వాతెఱ	అధరోష్ఠము	...	బాయ్దెరె	ఎల్ల.
	వాతెర	,,	...	...	స. ద్వి.
౪౩	వారించు	నివారించు	...	...	తి. అ. స. ('వారు' అను వైకృతధాతువు కలదు.)
	వాఱు	సన్ననితోలు	వార్	వాఱు=చర్మపట్టిక	
	విఱివి	విస్తృతి	...	...	స. (మార్కం. ప్ర. శబ్ద)

	విరివి	వి_స్తృతి	విరివు	బిరి=(వికసనే)	స. ద్వి. (కవికర్ణ. ప్ర. ద్వి.) ఇది విరియు ధాతుజన్యము కానోపును.
	విరియు	వికసించు	...	బిరి=వికసించు	(భార. ప్ర. శబ్ద.)
	(విఱివిడి)	వి_స్తృతి	...	...	అ. స.
	విరివిడి	,,	...	...	
	(విఱిగాలి)	ఈదరగాలి	...	...	ఎల్ల.
	(విఱివ్రోవు)	వికసించు	...	...	అ. స. ద్వి.
	(విఱివ్రోటు)	ద్వేషము	... [ముఁడు	...	ద్వి.
	వీఱిఁడి	మూర్ఖుఁడు	వీఱు= సర్వో_త్త	...	ద్వి.
	వెఱ	భయము	విరువు=భీతిల్లు	...	ద్వి.
	వెఱఁగు	విస్మయము	...	బెఱగు	ఎల్ల. (ద్వి. భార. ప్ర.)
	వెరఁగు	,,	...	...	ద్వి. (ప్రభా. ప్ర. శబ్ద. ద్వి.)
౪౮	వేమాఱు	పలుమారు	...	...	ఎల్ల.
	వేమార్తు	,,	...	..	ఎల్ల.
	వేమఱు	,,	...	...	ఎల్ల.
	వేమరు	,,	...	...	ఎల్ల.
	వేఱిమి	భేదము	వేఱ్ఱు(ట్రు)మై	బేఱె	
౪౯	వేఱు	అన్యము	వేఱు	బేఱె	ఎల్ల.
	వేరు	అన్యము, చెట్టు మూలము	...	బేర్ = వృక్షమూలము	ద్వి.

విమర్శ సంఖ్య.	శబ్దరత్నాకర శబ్దము.	అర్థము.	తమిళము.	కన్నడము.	విశేష విషయములు.
	నుఱునుఱ	(నుక్కుటలోని ధ్వన్యను కరణము	...	...	అ. స. (ప్ర. లే.)
౫౦	(మురనుర)	,,	...	...	
	సొన్నారి	అగసాలెవాఁడు	...	...	(ప్ర. లే.) స్వర్ణకారి శబ్దభవము. లేదా 'అరి' ప్రత్యయాంతము. (సొన్నము+అరి)
	(సొన్నాఱి)	,,	...	...	అ. స. ద్వి. (ప్ర. లే.)
౮౩	సౌరము	ఒకమతము	...	...	అ.
	(హజారము)	ఆస్థాన మండపము	...	...	అ. స. (ప్ర. లే.)
	హజారము	,,	...	...	(ప్ర. లే.)



పై నుదాహరింపఁబడిన అకార యుతశబ్దములలోఁ గొన్నిటి విషయ మునఁ గొంత విశాలముగాఁ బ్రయోగములు చూపవలసియుండుటం జేసి విశేష విషయములనెడి గడిలోఁ జూపుట కవకాశము లేదయ్యెను. అట్టి శబ్దము లను యథాసంఖ్యముగా నిచట విమర్శించుచున్నాను.

౧. అఱ. అర.

(౪౫౩)—'అఱ్ఱ=గది' అనుదాని సంక్షేపరూపము, అఱ. అర్ధ శబ్ద భవము, అర. కావునను రెండుశబ్దములకును బ్రయోగములు కలవు. తమి ళమునందును " 'అఱై'=గది. 'అరై'=సగము" అను రూపములుగలవు. కన్నడ మున 'అరె=సగము' అను రూపము గలదు. (౪౩౧. విష.)

అకారమునకు:—కం. "అఱపొఱడు కుఱుచ చేతులు। నొఱవ శరీరంబు ... ...(భార. అరణ్య. ౨ ఆ.)

ద్విపద. 'అఱగాను లసియాడ నలసయానముల।
మెఱపులో ...(రంగ. రా. సర్వ. 3 ఆ ౧3. ౨౪. పద్య.)

సీ. 'అఱవిరి తమ్ముల నుఱక తెగడి'
(భార. విరా. సర్వ. 3 ఆ. ౧3. ౨౪ ప).

సీ. అఱ చందురుని క్రొత్త మెఱుఁగులు (హరి. ఉత్తర. భా. ౭ ఆ.)

కం. "పిఱుదం గురు ధరణీపతి। యఱ చేతన్ ... ..."
(భార. స్త్రీ. సర్వ. 3 ఆ. ౨౧ ప)

రేఫమునకు:-కం. "అర పై కమ్మను జేయని। హరి వాసరమునకు ..." (రుక్మాం౧గ)

సీ. "అర విడు కొప్పుల విరుల వాసనకు" (కళాపూ.)

కం. "మరుఁడు వెడ వింటఁ దొడిగిన। యర విరి నును నల్ల గల్వ ..."(కవికర్ణ.)

(౪౫౪)—౨-అఱమర—అరమర. అరమరము—

అకారమునకు:-కం. "అఱువది వేల ... । అఱమఱ లేని మక్కువ ..."
(రామా. ద్వి. ౪ ఆ. ౧౧౪ పు)

కం. "మఱియు నొకమాట ... । అఱమర లేక దృఢంబుగ । నెఱుక ..."
(నిర్వచ. శబ్ద.)

రేఫమునకు:—చ. నురవగులార ... । అరమర లేక వింటి ..."
(రామాభ్యు. ద్విరే. ౧౧౪ పుట.)

ఉ. "తా మది నమ్మ కున్నది ... ను। త్రాముఁడ వంచు నీ యరమరం బున ..." [illegible]

'మఱి' శబ్ద ఱాకు యతి ప్రాస స్థల స్థిత ప్రయోగము నెవ్వరును నియ్య లేదు.

(౮౫౫)— 3. అఱవఱలు. అరవరలు— ఱకారమునకు:—

కం. "అఱవఱలైన రథంబులు। నెఱి దప్పన్ ..." (భార. భీష్మ. ౨ ఆ. శబ్ద)

రేఫమునకు:—కం. "విరహాగ్నివలన దేహము। లరవరలై ... ...

(విష్ణు. ౭ ఆ. శబ్ద).

కం. "తరు లెల్ల ... । అరవరలై ..."

(హరి. ఎఱ్ఱా. ద్వారే. ౪ ఆ. ౧౧౪ పుట.)

(౮౫౬)—౪. అఱుఁగు. అరుఁగు.—

అప్పకవీయ పట్టికలో 'పెండ్లియఱుగు' అని యున్నది. ద్విరేఫవర్ణ దర్పణమున "అఱుగువేదిక" అని వ్రాయఁబడియున్నది. ఇందులకు రంగనాథ కవి ప్రయోగము నియ్యలేక యప్పకవీయములోని"అఱలేక చను టఱుగఱపు కొనుట" అను నప్పకవి సీసభాగమును జూపెను. భావార్థక ట వర్ణాంతముగఁ దక్కిన చోటులందువలె నిచటఁ బ్రయోగింపఁబడమిచే నప్పకవి 'అఱుగు' శబ్దము వేదికార్థముననే పేర్కొనెనని తోఁచుచున్నది. సర్వలక్షణ సార సంగ్రహమున "అఱుగు లఱిసె" (అఱుగు టఱిసె పా.) అని యున్నది. తత్త్వ నిర్ణాయక ప్రయోగము నెవ్వరు నీయలేదు. శబ్దరత్నాకరమున వేదికార్థము 'అరుఁగు' అనునది రేఫతోనే చూపఁబడినది. ఇందీయఁబడిన 'అరుంగు మెఱుంగు మెట్టికల్' అను ప్రయోగము యతిప్రాసస్థము కాదు. లాక్షణికు లయ్యయు నప్పకవియు 'అఱుఁగు' = 'జీర్ణించు' అను ధాతువును బేర్కొనలేదు. 'అఱుఁగు = తక్కువయగు' అను దానితోఁ దీని యదిగతార్థమని తెలంపఁ యుందురు.

(౮౫౭)—౫. ఆఱు = ఆరు = ఉపశమించు.

ఎల్లరును దీనిలో ఱకారమె గల దనిరి. తమిళకన్నడములందును దీనిలో ఱకారమె గలదు. ద్విరేఫవర్ణ దర్పణకర్త మాత్ర మిది ద్విరేఫక మనెను. ఇతఁడు రేఫస్థితికి "కం. కౌరవుల ... శ్రమ। మారున్ ..." (భార. శాంతి. ద్వి. ౪ అ.) అనుదానిని బ్రమాణముగఁ జూపెను. ఈ పద్యమునే "ఆరు=నిండారు" అను ధాతువులోని రేఫమునకుఁ బ్రమాణముగాఁ దిమ్మ కవి "శమ। మారున్" అను పాఠముతోఁ జూపెను. ఇది కర్ణుని జంపినందులకుఁ బశ్చాత్తాపపడుచున్న ధర్మజుఁడు పల్కిన వాక్యము.

క. కౌరవులు సేయు నవమతి। కారణముగఁ గోపమెత్తుఁ గర్ణుని వదనాం।
భోరుహముం గనుఁగొన శ్ర (శ. పా) మ। మారున్ నావశముగాక యంత
న ఱుదిన్. (భార. శాం. ౧ ఆ ౧౩ ప.)

కొరవులు చేయు నవమతికిఁ గోపము వచ్చెడిదనియుఁ, గర్ణునిఁ జూచిన తోడనె యట్టి కోపము నెట్టన శాంతించుచుండెడిదనియు రంగనాథకవిగా రర్థముచేసిరి. కొరవులుచేయు నవమానమునకుఁ గోపమువచ్చెడి దనియుఁ గర్ణునిఁ జూచినంతనె యనివార్యముగా మనమున శాంతి నిండారు చుండెడి దనియుఁ దిమ్మకవిగారి పాఠమున కర్థము. ఈ రెండును సరియె యై యుండుట చేత, నిందొకటిని నిరసించుట కవకాశములేదు. కావునఁ బ్రయోగాంతరము లేకుండుటం జేసి 'ఆరు=ఉపశమిల్లు' అను రేఫయుత ధాతురూపము నీ వివాద స్థప్రయోగ ప్రామాణ్యమాత్రమున నంగీకరించుట సరికాదని తోఁచెడిని.

(౪౫౮)—౬. ఊఱు=ఊరు=నీరూఱు.

(ఊఱుఁగాయ = ఊరుఁగాయ=ఆవ రస మూఱు మామిడికాయ.) ఎల్ల రును దీనిలోని శకటము నంగీకరించిరి. తమిళభాషలోను నీశబ్దమున శకటమె కలదు. తెనుఁగులో సైతము, 'అకార'మును స్థిరపఱుపఁ జాలు 'ఊట' అను శబ్ద మగపడుచున్నది. అట్లయినను శబ్దరత్నాకర లక్ష్మీనారాయణీయ కోశ ములలో నిందు రేఫ మంగీకరింపఁబడి యున్నది.

శకటమునకు:—ఉ. " ..ఊఱించుచు నాడె మిన్నగమి తేని కుమా రకుఁ డింటిముంగలన్."   (హరవి. సర్వ. 3 ఆ. ౧౬౦ ప.)

కం. "ఆరేఁడు ... । నూఱువిధంబులు ... । ఊఱుంగాయ ... ...
(బహుళాశ్వ. సర్వ. 3 ఆ. ౧౬౧.)

కం. "కాఱుమెఱుఁగు ... । ఊఱుంగాయలు ..."
(బహుళా. సర్వ. 3 ఆ. ౧౬౨.)

రేఫమునకు:—సీ. "తా సుధామయుఁడయ్యుఁ దరుణి కెమ్మోవి ను, ధారసంబునకు నోరూరుచుండు."   (తారాశ. ద్విరే. ౨ ఆ. ౩౬ పుట.)

(రంగనాథకవి యీ ప్రయోగమునిచ్చి 'ఊరు' శబ్దము 'అభిలషించు' అను నర్థమున రేఫవంత మనుట సరికాదు. దీనికిని జలోద్గమమె యర్థ మనఁ దగును.)

మ. " ...జిగు । క్కొను పచ్చళ్ళును బాయసాన్నములు నూరుంగాయ లున్ ...(ఆముక్త.) (దీనిని దిమ్మకవి రేఫ అకార సాంకర్యమున కుదాహ రించుట సరికాదు. ఈ శబ్దము ద్విరేఫక మనుటయె లెస్స.)

(౪౫౯)—౭-ఎఱఁగు = ఎరఁగు = దిగు, మ్రొక్కు—

ఇందుఁ దమిళ కన్నడములలో శకటమె యుండుట వింత. నన్నయ దీనిలో రేఫమును బ్రయోగించియుండఁగా నెల్లరును దీనిలో శకటమే గల దనుటయు వింతయె.

రేఫమునకు:—ఆ. వె. ... అధికభక్తి । నెఱఁగి ప్రియము వలికి తెరు విత్తు రిట్టిద । ..." (భార. ఆది. ౭ ఆ. ౧౧౨ ప.)

అకారమునకు:—సీ. మఱి మ్రొక్కునది వీరి కెఱఁగుట తక్క—" (భార. అను. ౫ ఆ. ౧౦౫ ప).

కం. "ఎఱఁగిన వప్పెను ద్రేఁగున । విఱుఁగుటయును శాఖ." (భార. అను. ౧ ఆ. ౨౩౭ ప.)

(౪౬౦)—ఱ. ఒఱయు=ఒఱపెట్టు. రాచ—

తిరుమలయ్య, యప్పకవి, చిన్నయసూరియు నిందు రేఫమాత్రమె గల దనిరి. శబ్దరత్నాకరము నందును నట్లె యున్నది. తమిళమునందును నిది 'ఉఱై' అను రూపముతో నున్నది. కాని ద్విరేఫత్వ మప్రామాణిక్త దీనిని ద్విరేఫకముగ నంగీకరించి యీ క్రింది ప్రయోగము లిచ్చెను. పారిజాతమునఁ గలవనుచు లక్ష్మీనారాయణీయ కోశకర్త "ఒఱయిక, ఒఱియిక= ఘర్షణము" అను రెండు శబ్దముల నుదాహరించెను.

ఆ. వె. "ఎలమిఁ గడచి పోవుఁ బిలుచుఁ గ్రమ్మఱ వచ్చి
ముక్కుముక్కు మీఁద మోపుఁ జొట్టు ।
నేఁచి తిరుగు నీఁక నీఁకలఁతో రాయు ।
నొఱయుఁ జిత్రగతుల మెఱయు నవ్వ." (భార. ద్వి. ౪ ఆ. ౧౧౯ పుట.)

రంగనాథకవి యుదాహరించిన యీపద్యమునందు "రాయు" అని ప్రయోగింపఁ బడియుండుటం జేసి మరలఁ బునరుక్తముగఁ దదర్థకమె యగు 'ఒఱయు' అనునది ప్రయుక్తమయ్యె ననుట సరికాదు. మఱియు నచట 'ఒఱయు' అనునది కేవలముగాఁ బ్రయోగింపఁబడెనో కాని చేపతో నొరయునో చెప్పఁ బడమింజేసి యచట 'ఒఱయు' అనుదానికి సంగతియును లేదు. కాఁగా నచట 'ఒఱలు' = (విలపించు) అనునది ప్రయుక్తమయియుండునని యూహింపవలసియున్నది. ఇట్లె సర్వలక్షణసార సంగ్రహమునందును నిప్పటి ముద్రణములలో 'ఒఱయు' ధాతువు పడియున్నది. ఇచటను 'ఒఱలు' అనునదే గ్రంథకృత్ప్రయుక్తమనఁదగును. దీనికిమూలమనఁదగు నప్పకవీయమున 'ఒఱలు' కలదుగాని 'ఒఱయు' లేదు - 'ఒరయు' అనుచోటి రేఫమునకు సందేహమే లేదు.

చ. ఉరుతరవాల ... ... మింటితో । .. ... నొరయుచు (రామా య.ద్వి. ౪ ఆ. ౧౧౪ పు).

కం. ఒరసి కొనిపోవ నత్తఱి । సురసైన్యం బార్చుట...
(ఉ. రా. ద్వి. ౪ ఆ. ౧౧౪ పుట.)

చ. ఒరపువహించి జానకి ... ... । పరిసరభూమి ... ... (ఉ. రా. ౬ ఆ.)

(౪౬౧)——౯. కరఁగు = కఱఁగు = ద్రవించు——

ఎల్లరును దీనియందు రేఫమేగలదనిరి- ద్విరేఫవర్ణదర్పణకర్త మాత్ర మిది ద్విరేఫక మనెను. తమిళములోనిది 'కరై' అను రూపముతో నున్నది. కర్ణాటమున 'కఱగు' అను శకటరేఫ రూపమే గలదు.

రేఫమునకు:—— ఎ. గీ. "కరఁగి నేరిమి వాటంచి కరువుగట్టి"

(భార. విరా. ౨ ఆ. శబ్ద.)

"సీ. కరఁచెనె నీరుగా సురపహేతి" (వసు. ద్విరే. ౪ ఆ. ౧౧౫ పు.)

అకారమునకు:——చ. "కొఱలెడి తేజుచేఁ బసిఁడిగుబ్బలియున్మతి వెండికొం డయుం । గఱఁగు నటంచు ... ..." (యయాతి. ద్విరే. ౪ ఆ. ౧౧౫ పు.)

(౪౬౨)——౧౦. కురులు-కుఱులు——

అప్పకవీయమున 'సీ. కుఱుమాపు కుఱుగంటు కుఱుచకురుల' అను చోటను 'కుఱుచ' శబ్దార్థస్పష్టతకయి 'కురుల'ను పదము చెప్పఁబడెనేగాని 'కుఱులు' అను అకారఘటితశబ్దమును జూపుటకుఁగాదని తోఁచెడిని. తిరుమలయ్యగారు దీనిని జెప్పకుండుటయు నిట్టి యభిప్రాయమును బలపఱుచుచున్నది. కాని తిమ్మకవ్యాదు లిచట నప్పకవి "కుఱులు" (వెండ్రుకలు) అను అకార ఘటిత శబ్దమును జూపెనని తలంచి తాము నద్దానిని బేర్కొన సాగిరని తోఁచుచున్నది. తిమ్మకవి యీక్రింది ప్రయోగమును జూపెను.

" ఇందుబింబముమీఁది కందు చందంబునఁ, గుఱులు నెమ్మొగమున నెఱసియాడ " (భార. విరా.) (సర్వ. ౩ ఆ. ౪౧ ప.)-కాని నెరయు ధాతువు ద్విరేఫకమగుటచే నీప్రయోగము 'కుఱులు' అను శకటరూపమును నిర్ణయింపఁజాలదు. కావుననె శబ్దరత్నాకరకర్తయు రంగనాథకవియు దీనిలోఁ గేవల రేఫముమాత్రమె గలదని నిశ్చయించుకొనిరి.

గీ. 'ఇరులు గెలిచిన యంతఃపు రేందు ముఖులు కురులు' (నైష. సర్వ.౩ఆ.౪౦.ప.)

చం. " సురతసుఖంబు ... ... నీ । కురులకు ... ... "

(జై. భార. ద్వి. ౨ ఆ. ౧౪ పుట)

(౪౬౩)——౧౧. కెఱయుట ? ——

అప్పకవి తిమ్మకవి రంగనాథకవియు దీనిని బేర్కొనిరి. దీనికర్థము నెవ్వరును నీయలేదు. రంగనాథకవి తెలియదనెను. తిరుమలయ్య దీనిని జెప్పలేదు. కాఁగా"కిఱుపుట కెలయును(త్రిప్పు టతిశయించును)"అని యప్పకవి చెప్పఁగాఁ

దిమ్మకవ్యాదుల నాఁటి శచటి 'కెలయు' అనుదానిచో 'కెఱయు' అని ప్రమాద పతితమై వెలసెనా యని యాలోచింపవలసియున్నది. కావుననె యిది శబ్ద రత్నాకరకర్తచే నుపేక్షింపఁబడెననియు నెన్నవగును.

(౪౬౪)— ౧౨. కొఱప్రాణము = కొరప్రాణము—

తిరుమలయ్య, యప్పకవి, తిమ్మకవియు నిందు రేఫమునె పేర్కొనిరి. రంగనాథకవి శబ్దరత్నాకరకర్తయు దీనిలో శకటమే గలదనిరి (రంగనాథకవి, యప్పకవియుఁ వీనిని ద్రుతకార్యముతో వ్రాయుట సరికాదు.) తమిఱ కన్నడ ములలో నల్పార్థక కొఱశబ్దము అకారఘటితమై యున్నది. ఇందలి రేఫ మునకుఁ బ్రయోగము నెవ్వరును నియ్యలేదు—కొఱంతశబ్దము దీనిని సంబంధించినదే యననగును.

క౦. "జుఱుజుఱుకని నెత్తురు వెలి । కుఱుకుచు ... ... । కొఱప్రాణముతోఁడ (అను. 3 ఆ. శబ్ద).

కం. "ముఱిముఱిచీఁకటి ... ...నం। దఱురాజులు ... ... ఎల్లిటికెఁ ।
కొఱగల ... ..." (ఉ. హ. ౪ ఆ. శబ్ద).

(౪౬౫)— ౧౩ కొరడా—

గుఱ్ఱమును దోలు చబుకని దీని కర్థము. ఇదిహిందీపదము. రేఫయుతము. దీనినెవ్వరును జెప్పలేదు. అప్పకవీయపట్టికలో "గుఱ్ఱపుకొఱడ" అని నిర్మూలముగఁ బడియున్నది. అప్పకవిరేఫ ఱకార సీసములలో నిది యఁగపడదు "కొఱ కొఱలాడుట కొఱంత తక్కువ పండ్లు కొఱుకుట కోపంబు కొఱఁడువడుట" (అప్ప క. ౨ ఆ.) అని మాత్రమే యప్పకవిచెప్పెను. ఇచటనేగాక పెక్కుచోటులలో నప్పకవీయ రేఫ ఱకార శబ్దముల పట్టికలు ప్రమాద భూయిష్ఠములై యున్నవి.

(౪౬౬)—౧౪. కొరడు—కొఱడు—

'కొరడు' అనఁగా గుడ్లగూబయు నింద్రధనువును. 'కొఱడు' అనఁగా, స్థాణువు, ఆయుధవిశేషము. అప్పకవీయమునందలి "పండ్లు కొఱుకుట కోపంబు కొఱడువడుట" అనుదానినిబట్టి చూడఁగా 'కొఱడు' శబ్దముయొక్క 'స్థాణువు' అనునర్థ మాతనిచే వివక్షింపఁబడె నని తోఁచుచున్నది. కాని యప్పకవీయ శకటశబ్ద పట్టికలో "కొఱడు=ఆకాశమునఁ బొడుచునది" అని యసంగతముగా నున్నది. శబ్దరత్నాకరమునందును "కొఱడుపాఱు = తిమురుపట్టు" అని యున్నది. తిరుమలయ్య పద్యములలో నర్థము చెప్పఁబడలేదు "కాఱడవి కొఱడు కుఱుమా పనఁగా" అనిమాత్రమె యున్నది. తిమ్మకవి పద్యములలో "కొఱ కు కొఱలుట కొఱగామి కొఱకు కొఱవి" అనినేఁటి ముద్రణములలోఁబడుట ప్రామాదికము. అచట రెండుసార్లు పడియున్న 'కొఱకు' శబ్దములలో నొకట

'కొఱడు' అని యప్పకవీయము మూలముగఁ గొను స్వభావముగల తిమ్మకవి ప్రయోగించి యుండు నని యెన్నఁదగును.

(౪౬౭)—౧౫. క్రమ్మఱు, క్రమ్మరు—

తిరుమలయ్యయు నప్పకవియు దీనిని ద్విరేఫకముగ నెంచిరి. రంగనాథకవి శబ్దరత్నాకర కర్తవలెనె యిందు శకటమునె చెప్పెను. తిమ్మకవి దీనిలో రేఫమును మాత్రమె యంగీకరించెను. కాని యిందలి రేఫమున కెవ్వరును బ్రయోగమును జూపలేదు.

మ. "పఱచుం దవ్వుగ ... ... గ్ర। మ్మఱి చూచున్ ... ..."

(భార. అర. ౬ ఆ. ౩౨ ప.) (అప్ప. ౨ ఆ. ౨౦౬. ప.)

కం. "। ... మఱొకఁడు సేసినపాపము ... ... క్ర। మ్మఱఁ దనకె కుడువ వలయును। ..." (రామా. ద్విరే. ౩ ఆ. ౯౫ పుట.)

(౪౬౮)—౧౬—గర గరిక-గఱ గఱిక—నైర్మల్యము—

అప్పకవి యిందు శకటమునె యంగీకరించెను. తిరుమలయ్య పద్యములలో గఱిశబ్దమును గుఱుశబ్ద సంక్షేపరూపమగు గుఱు శబ్దమును వేఱొకచోట నైనత నుండుటచే మఱొకచోటఁ గల 'గఱి గుఱుకలు' అనునది 'గఱ గఱికలు' అనునదిగా నాతనిచేఁ బ్రయోగింపఁబడి యుండుననియు నదియె యప్పకవి వాక్యమునకు మూలము కానోపు ననియుఁ దోఁచుచున్నది. కాని, తిమ్మకవి యిందలి ఱకారము చింత్య మనెను. శబ్ద రత్నాకరమున నిందు రేఫమె చూపఁబడెను. ఱకారమున కెవ్వరును బ్రయోగము నీయలేదు. రంనాథకవియు నిందు రేఫ మాత్రమునె చూపెను.

కం. "సిరివంటిది ... ... । గరగరికలఁ దనరెడు ... (యయాతి సర్వ. ౩ ఆ. ౪౫ ప.)

కం. "పరమ సుమనో ... ... । గరగరికల గరిమ ...

(కళా. సర్వ. ౩ ఆ. ౪౬ ప.)

(౪౬౯)—౧౭—చఱువు = హవ్యము—

ఇది 'చరువు' అను తత్సమముయొక్క వైకృతరూపమని యప్పకవి చెప్పినట్లు తిమ్మకవి తలంచెనని తోఁచుచున్నది.

"సీ. చఱువును భుజియించి చెఱఁగుఁబట్టి" (అప్పక. ౨ ఆ.)

"ఎ. గీ. చఱువును (చెఱువున - ముద్రిత పుస్తకము) ద్విజు ల్భుజించుట, చెఱువుటయును। చెఱు వనఁ దటాకమగు ..." (సర్వ. ౩ ఆ. ౪౯ ప).

ఇట్లు చెప్పిరేగాని దీనికిఁ బ్రయోగము నియ్యలేదు. అప్పకవి తటాకవాచక చెరువు శబ్దమును రేఫసీసములోఁ జెప్పియుండుటచేతను, ద్విరేఫ పట్టి

కలోఁ జేర్చకుండుటచేతను బై అకార సీసపద్యమున 'భుజియించి' అను దానితోఁ జెప్పుటచేతను నాతఁడద్దానిని హ్రస్వవాచకముగనె ప్రయోగించె నని తిమ్మకవి తలంచియుండును. కాని, భారతప్రయోగ సిద్ధమైయున్న చెఱువుశబ్ద ఱకారము నప్పకవి చెప్పలేదనుట విశ్వాస విదూరముగ నున్నది. అప్పకవి పద్యములోని 'భుజియించు' శబ్దము తిటాకార్థమునకుఁ గేవల బాధకము కానేరదు కావున "చెఱువున భుజియించి చెఱఁగుఁ బట్టి" అని యప్పకవి చెప్పియుండునని యెన్నఁదగును.

(౪౭౦)—౧౮—చీరు—చీఱు—

తిరుమలయ్యగారు దీనిని ఱకార ఘటితముగఁ జేర్కొనిరి. అప్పకవి పిల్చుట యను నర్థమున నిందు రేఫమనియుఁ, జీల్చుట యను నర్థమున ఱకారమనియుఁ జెప్పెను. తిమ్మకవి యర్థద్వయమునను దీనిని ద్విరేఫకముగ నంగీకరించి యప్పకవికి వైమత్యముగల పక్షములకుఁ బ్రయోగములు చూపెను.
"చీఱుట రెండుగా-" "చీరుట పిలుచుట" (అప్పకవీయము. ౨ ఆ.)

శా. పాఱఁడు లేచి దిక్కులకు .. ... । చీఱఁడు మాతృసంఘము ...

(భాగ. ౭ స్కం. సర్వ. - అ. ౧౭౭.)

ఉ. సారథిఁ గూర్చి యశ్వముల ... ... । చీరి శరాసనంబు పొడిచేసిన ..

(భార. శల్య. సర్వ. ౩ ఆ. ౧౭౮ ప.)

ఉ. ఘోరగదా విదారణ విఘూర్ణిత శాత్రవ కుంభి కుంభముల్ ।
చీరుచు ... .. (భార. ఉద. ఉ ఆ. శబ్దర.)

శా. ఈ రూపంబున సంస్కృతిం దొరఁగి మీకే చింతలం జెంతలం ।
జీరంగోరక ... ... (ఉ. హరి. ౪ ఆ. శబ్దర.)

ఎవ్వరును జీల్చుట యను నర్థమునందలి ఱకారమునకుఁ బ్రయోగమ నియ్యలేదు. అట్టి ప్రయోగము దొరకలేదని శబ్దరత్నాకరమున వ్రాయఁబడెను. రంగనాథకవి రెండ నర్థద్వయమునందును రేఫమునె యంగీకరించి యప్పకవిని బ్రమాణముగాఁ జూపుట యసంగతము.

(౪౭౧)—౧౯—చెఱఁగు—చెరఁగు—

ఎల్లరును దీనిని ద్విరేఫకముగా నంగీకరించిరి. అప్పకవీయము నందలి 'చెఱకబట్టు' అనుచో 'చెఱఁగుబట్టి' అని పఠింపనగును. శబ్దరత్నాకరమున మాత్ర మిందు రేఫము చూపఁబడలేదు.

రేఫమునకు—

చ. "రంగు మెఱుంగు బంగరు చెరంగుల రెంటెము నాల్గుకొంగులన్

(బహులాశ్వ. సర్వ. ౩ ఆ ౫౧. ప.)

చ. "రవియను దివ్వె కేతువు చెరంగునమూసి... ..." (ఆముక్త. సర్వ. ఆ. 3 ౫౧౦ ప).

గీ, "అవని గంపింప లలిత పీతాంబరంబు।
చెఱఁగు దూలఁ జక్రాంశులు తుఱఁగలింప"

(భాగ. షష్ఠ. సర్వ. 3 ఆ. ౫౩ ప.)

(౪౭౭)——౨౦——చేకూరు, చేకురు, చేకూఱు, చేకుఱు——

ఈ విషయ మీవఱకు విపులముగఁ జర్చింపఁ బడెను. (౪౩౫ వి.)

ఇట్లె పలుమాఱు, పలుమారు, పలుమఱు, పలుమరు, పల్మరు మున్నగు వానిని గ్రహింపవలెను.

(౪౭౩)——౨౧. చేర = చేఱ = ప్రసృతి——

అప్పకవి యిందు శకటమునే చూపెను. రంగనాథకవి యక్కవినె ప్రమాణించెను. అమిబమున నిది 'చేఱన్గె' అని శకటయుతముగనె యున్నది. తిమ్మకవి యిందు రకారము చింత్య మనెనె కాని రేఫమునకుఁ బ్రయోగమును జూపలేదు. శబ్దరత్నాకర కర్తయు దీనియందు రేఫమే యంగీకరించి యీక్రింది ప్రయోగము నిచ్చెను.

ఉ. " .. .. నన్నులంటిమా। చేరలఁగొల్వఁ గావలయు ... ...।
ఊరులు ... ... కోమ్ములోని సిరి।
గారము ..." (విజయ. ౧ ఆ. ౭౭ ప.)

(౪౭౪)——౨౨——తాఱు. తారు——

'అడఁగు' అను నర్థమున దీనిలో ఱకారమనియు, 'సంచరించు' అను నర్థమునఁ రేఫమనియు శబ్దరత్నాకర కర్త విభాగము చేసెను. కాని, తక్కిన వారెల్ల దీనిని ఱకార ఘటితముగనె చూపిరి. శబ్దరత్నాకర కర్త దీనిలో రేఫము గలదనుటకు "సీ. "కానలోఁ దారు మృగంబులకై వడిఁ గైకొని యస మాస్త్ర నిర్మలనఁ। చేయుచు..." (రాఘవ రా. ౧ ఆ.) అనువానిని బ్రమాణముగఁ జూపెను. "అడవిలో సంచరించు మృగంబులకై, వడితో నస్త్రములను గైకొని" యని రామాయణార్థమును 'అడవిలో తాము మృగముల యాకృతిని ధరించి పిలిచేయుచు' అని భావార్థమును శబ్దరత్నాకరకర్తచేఁ జేయఁబడెను. కావున నాత్మార్థక సర్వనామ బహువచనమున రేఫమె యనుట నిశ్చయముగుటంజేసి రామాయణపక్షములోని 'సంచరించు' అను నర్థమునందును రేఫమె యనక తీరదనియాతఁ డభిప్రాయపడె ననఁదగును. అట్లయినను దత్పిద్యమున సర్వనామ శబ్ద మనావశ్యకమగుటంజేసి రెండుపక్షములలోను 'తాఱు' అను ఱకారఘటితమునె యంగీకరించి యుభయపక్షము లందును గత్యర్థమునె చెప్పినను క్షతిలేదు గాన నీప్రయోగ మందలి రేఫ

మును స్థిరపఱుపఁజాలదు. పయి మార్గము ననుసరించియే యప్పకవి "తాఱు మెకంబు లీ తీఱున" అని యిట్లు పయిరాఘవపాండవీయ పద్యమును దలంపించుచుఁ జెప్పె నని విమర్శకులకుఁ దోఁచక మానదు. ఇఁక శబ్ద రత్నాకర మున నీయఁబడిన తక్కిన ప్రయోగములు యతి ప్రాసస్థలస్థములు కామిం జేసి యకించిత్కరములనఁదగును.

కర్ణాట భాషలోని "తాఱు=శోషణే" అను ధాతువు దీని 'అడఁగు' 'మఱుఁగుపడు' అను నర్థముల కనుకూలమై యున్నది. మఱియు కన్నడములో 'తాఱుంతట్టు = సంచరించు' అనియుఁ గలదు. కాన నివియెల్ల యర్థములం దును ఱకార ఘటితమె యనఁదగును.

ఉ. "వేఱొక చాపమెత్తి... ...। తాఱు తెఱంగు సేసి— ..."

(శబ్ద. ఉ. హరి. ౩ ఆ.)

(౪౨౫)—౨౩—తిరి = తిఱి—తిరుగలి = తిఱుగలి
(౪౨౬)-౨౪-తిరుగు = తిఱుగు-

'తిరుగు + కలు" అని తిరుగలి శబ్దమునకు వ్యుత్పత్తి నెన్నునది. కాఁగాఁ బయి మూఁడుశబ్దములును నభిన్న శబ్ద మూలకములె యనఁదగును. 'మఱలిరచ్చు = చుట్టిరచ్చు' అను నర్థమున నిందు శకటమును 'సంచరించు' అను నర్థమున రేఫమును దిరుమలయ్యయు నప్పకవియుఁ జూపిరి. తిమ్మకవి యంతటను నివి ద్విరేఫకమె యనెను. రంగనాథకవి 'తిరుగు' ధాతువులోని ది రేఫమేయని చెప్పియు "తిఱి వెట్టుట = దురద గలుగుటచేతఁ జెవిలో వత్తి వెట్టి త్రిప్పట" అనుచో శకటము నంగీకరించుట వింత.

మఱియు నప్పకవి 'తిఱుగలి' శబ్దములో శకటమును జెప్పఁగా నదితన పక్షమునకు విరోధించునని తలఁచి కావలయును నప్పకవీయములోని 'తిఱు గలి' శబ్దమును 'తుఱగలి' శబ్దముగా మార్చి యట్టి నిర్బిందుక తుఱగలి శబ్ద మునకు విఱుగుడుపా టర్థమనియు, సబిందుక తుఱఁగలి శబ్దమునకుఁ బ్రకాశ మర్థ మనియు రంగనాథకవి యుదాహరించెను. నిర్బిందుక తుఱగలి శబ్దమునకు "చ. వెఱవకుమో కుమార ...। తుఱగలి లేక సమ్మదముతోఁ గమనింపుము— " (భీమ. ౨ ఆ) అను దానిని బ్రమాణముగఁజూపెను. కానియీ పద్యమును శబ్దరత్నాకర కర్త యుదాహరించుటలో "తుఱఁగలిఁగొన్న సమ్మదముతో" అనియిట్లు ప్రకాశార్థక సబిందుక తుఱఁగలి శబ్దమే కుదురుపడు పాఠముతోఁ జూపి యుండుటచే రంగనాథ కవిగారి నిర్బిందుక తుఱగలి శబ్దము నిర్మూల మనఁదగి యున్నది. కావున నప్పకవి చెప్పినది నిర్బిందుక తుఱగలి శబ్దము కాదనియు 'తిఱుగలి' శబ్దమే యనియు గ్రహింపఁ దగును.

రేఫమునకు :—"చ. సుర విశిఖ ప్రయోగములు ... ...
నేల దిద్దిరం। దిరిగె ... ..."
(భార. అరణ్య. ౪ ఆ. ౯౪ నన్నయ పద్యము.)

కం. "తిరిగిన పందల నేటికిఁ। బురికొల్పఁగ .. । కురుపతి .. ..."
(భార. ద్వి. ౨ ఆ. ౨౦ పుట.)

అకారమునకు :—ఎ. గీ. ఉడుకుఁ గన్నీరు ... । తిఱిగి పొగులంగ వే
సరి నెఱయ మనల। యవ్వులఁ దిరుగుచు నున్నది...
(భార. స్త్రీప. ౨ ఆ. ౪౫ ప. సర్వ. 3 అ. ౬౮ ప.)

ఉ. "ఉఱుకుంగుంభ యుగంబుపై హరిక్రియన్ హుమ్మంచుఁ బాదంబులన్।
దిఱుగుం గండము వెన్నుఁదన్ను ... .."
(భాగ. అష్ట. స్కం. సర్వ. 3 ఆ. 20 ప.)

"కం. తిఱిగిన కవులం గనుఁగొని। వెఱవకుఁడని విల్లుపూని ... ...
(రామాభ్యు. సర్వ. 3 ఆ. ౬౯ ప.)

రంగనాథకవి 'తిరుగు' ధాతువులో శకటము నంగీకరింపమింజేసి పై ప్రయోగములలో రామభద్రకవి ప్రయోగము నుపేక్షించి బమ్మెర పోతనామాత్యుని ప్రయోగము ప్రమాణీకరింపఁ దగినది కాదనియు స్త్రీపర్వ పద్యమున 'తిరిగి పొగులంగ వేసలి విరియమేన' అను పాఠ మున్న దనియుఁ జర్చించెను. అట్లయినను దిరుమలయ్యాయు నప్పకవియు 'తిఱుగు' అను చో శకటము నంగీకరించుట చేతను దిమ్మకవి పై స్త్రీ పర్వ పద్యములో 'తిఱిగి పొగులంగ వేసరి నెఱయ' అని యుదాహరించుట చేతను నీ పాఠమె తిక్కయజ్వ ప్రయుక్త మనియు 'వేసలివిరియమేన' అను రంగనాథకవి పాఠము కల్పితమనియు గ్రహింప నగును. ఇంతియ కాక 'వేసలివిరియమేన' అను పాఠము పక్షమున 'తిరిగి పొగులంగ' అనునది యసంగతమును నగుచుండుటచేత సయితము రంగనాథకవి పాఠము నిరసింపఁ దగియున్నది.

సీ. చూడు మిమ్మున్నదియ సుతుఁజూచి వదన మల్లార్చుచుఁ, బ్రాణేశు నాననంబు
పైఁ జూడ్కి యడరించి పాతితలంబున నందంద నెమ్మొగ మడిచికొనుచు
మరలఁ బుత్త్రునిదెస కరిగిన మనసుపే, రడలున మునుఁగంగ నతనిచెన్ను
మోమునఁ దనమోము మోపి మూర్ఛిల్లుచుఁ దెలిసి వల్లభునురస్థ్సలము గ్రుమ్ము
గీ. నుడుకుఁగన్నీరఁ దడియంగ నొఱగుచును వి। చేష్టయై యూరకుండుచుఁ
జెలులతోడఁ। దిరిగి పొగులంగ వేసలి విరియ మేన। నవ్వులఁ దిరు
గుచు నున్నది యక్కటకట. (భార. స్త్రీప. ౨ ఆ. ౪౫ ప.)

గాంధారి దుర్యోధన శవంబు కడకుఁ బోయి యేడ్చుచు నచట నున్న కృష్ణునితోఁ బ్రసంగించు సందర్భమున దుర్యోధనుని శవముపైని నాతని కుమారుఁడు లక్ష్మణుని శవముపైని బడి యావలకేడ్చి వేసరి యవులఁ దిరుగుచున్న కోడలిని శ్రీ కృష్ణునకుఁ జూపి యామె చేసిన ప్రసంగ మీ పద్యమున వర్ణింపఁబడెను.

"గాంధారి... ... ...అప్పుత్త్ర శవంబుకడకుఁ బోయి. తరల విపుల వక్షము మీఁద నశ్రులు వెల్లి గొల్పుచు వ్రాలి... ... ...

(స్త్రీ-౨ ఆ-౨౬--౨౭ ప.)

వ. దుర్యోధనవల్లభ, నిరీక్షించి మాధవు నుద్దేశించి యిట్లనియె... ...

(స్త్రీ-౨ ఆ. ౪ 3)

ఈ సందర్భమునుబట్టి దుర్యోధనుని శవమును నాతనిపుత్త్రుఁడు లక్ష్మణ కుమారుని శవమును నున్న యా చోటఁ బ్రకృతమున నున్నది గాంధారియనియు నవులఁ దిరుగుచున్నది దుర్యోధనపత్ని యనియుఁ దేలుచున్నది. కావున నీ పద్యమున వర్ణింపఁబడిన దుర్యోధన సతీ దుఃఖ వ్యాపారము లావఱకు జరుపఁబడినవే గాని యపుడు జరుగుచున్నవి కానేరవు. కాఁబట్టి యామె వదన మల్లార్చుచు నెమ్మొగ మడిచి కొనుచు మూర్ఛిల్లుచు నొఱగుచు విచేష్టయై యూరకుండుచుఁ దిరిగి పొగులంగ నవులఁ దిరుగుచున్న దన్న యీ పాఠము సంగతమై యుండలేదుగదా. ఇంక నట్లు దుఃఖించుచు తిఱిగి పొగులంగ వేసరి చెలులతోడ నవులఁ దిరుగుచున్న దన్న యర్థముగల "తిఱిగి పొగులంగ వేసరి నెఱయ మనల। యవులఁ దిరుగుచున్నది" అను పాఠమే సుసంగతమై యున్నదనియు నదియె కవిహృదయమనియుఁ జెప్పుటకు సందేహములేదు. కాని 'నెరయు' అను రూపమును నుండుటచే నిది యంత ప్రబల ప్రమాణము కానేరదు.

బమ్మెర పోతనామాత్యుని ప్రయోగములు ప్రమాణములు కావన్న యపమార్గమును దిమ్మకవి నిరాకరించిన విషయ మీ వఱకు వివరించియే యున్నాను. (౩౭౧ విష) 'తిఱుగు' ధాతువులోఁ బైరీతిని దిక్కయజ్వ పోతనామాత్యులు శకటమును వాడఁబట్టియే రామభద్రకవియు రామాభ్యుదయమునఁ బ్రయోగించెననుట యుక్తము. అద్దానిని రంగనాథకవి తడవనే లేదు.

(౪౭౭)——౨౫-తీఱు=నశించు; తీరు=చక్కఁబడు——

'తీరనికోపము, తీరనికినుక,' అని యిట్లు తిరుమలయ్యాయు నప్ప కవియుఁ దిమ్మకవియు రేఫముతో దీనిని బేర్కొనిరి. 'తీఱు' అని ఱకారమును సయుక్తి మిందుఁజూపిరి. అప్పకవీయములోని ద్విరేఫక శబ్దముల పట్టికలో

"తీరనికినుక, తీఱిన మిట్టగ్రుడ్లు" అని యున్నది. వీనినిబట్టి పరిశీలింపఁగా శబ్దరత్నాకరకర్త చేసిన యర్థవిభాగము (తీరు= చక్కఁబడు విధము; తీఱు= నశించు, సంధి) సరికాదనియు 'చక్కనగు, చక్కన' అనున వె దీని యర్థములనియు నిది ద్విరేఫకమనియు నంగీకరించు టుచితమని తోఁచుచున్నది. ఈ చక్కన యనఁగా నీయొప్పిదము. అనఁగా నీప్రకార మనునర్థ మీమార్గమున సులభమె యగును. శబ్దరత్నాకర విభాగమునకుఁ దగిలిన బాధలును దీనికి సోఁకవు.

క. 'కాఱడవి ... ఎదఁ బరితాపము। తీఱఁగ ... ..' (భార. ఆది. ౪ ఆ.)
(పరితాపను చక్కఁబడుట యనఁగాఁ బరితాపము నివర్తిల్లుటే గదా.)

చ. "... ... రాజ్యము పాలులేక తీ। ఱున కొడఁబాటు గల్గిన నెఱుంగమి వెట్టరె ..." (భార. ఉద్యో. ౩ ఆ) ఇట శబ్దరత్నాకరకర్త పక్షము బాధితముకాఁగా 'తీఱు' అనుదానికి 'సంధి' అను నసంబద్ధార్థ మంగీకరింప వలసివచ్చెను. నా పక్షమున 'తీఱునకొడఁబాటు గల్గినన్= చక్కనగుట కంగీకరించినచో' అను నర్థము పై పద్యమున సుసంగతమగుచున్నది. ఈ భారత ప్రయోగమె దీని ద్విరేఫకతాంగీకారమునకుఁ బ్రబలప్రమాణ మగుచున్నది.

"కం. ఈ రాజున కివముగ నొక।తీరున ...

(యయాతి. సర్గ 3 ఆ ౧౯౦ ప.)

ఆ. వె. మాఱువల్కనొండు తీఱుసేయ (ఉ. రా. సర్గ. 3 ఆ ౧౯౧ ప)
అను నుదాహృతుల నిచ్చి తిమ్మకవి యంగీకరించిన ప్రకారార్థము నందలి దీని ద్విరేఫకత్వము సయితము నా వ్రాసినపక్షమునకె యనుకూలమగుచు నంతటను దీని ద్విరేఫకత్వమును దోఁపఁ జేయుచున్నది.

ద్విపద. "ఓరి నీ గర్వోక్తు లుబ్బును మదము।తీఱెనె యనుడు ..." అను రంగనాథ రామాయణ ప్రయోగము సయితము శబ్దరత్నాకర విభాగమునకు బాధక మగుచు (కావుననె యిది ప్రక్షిప్తమని యాతఁడు తలంచెను) నంతటను దీని ద్విరేఫకత్వమును బలపఱుచుచున్నది.

ఉ. "తీరిన తత్తడిం జవగతిం బుటముల్ దుమికించు చాడ్పునం।దీరని తత్తడిం జవగతిం బుటముల్ దుమికించి వాఁగెఁ బెం। పారబిగించి ... ..." అను చంద్రాంగద చరిత్రప్రయోగమునఁ దీరిన (చక్కఁబడిన) యనఁగా 'అనభిజ్ఞత నివర్తించిన' అని యభిప్రాయ మెన్నునది.

రంగనాథకవి దీనికొక్క ప్రకారార్థమునె చెప్పుటకును నట్టియర్థమున ద్విరేఫకత్వము నంగీకరించియు ద్విరేఫక శబ్దప్రదర్శన సందర్భమునఁ జెప్పకుండుటకును గారణము తెలియరాకున్నది.

(౪౭౮)—౨౬-వాతెఱ=వాతెర; తెఱ=తెర—'తెఱచు=ఆవరణము తీయు' అనుదానిలో ఱకారమెగలదు. 'తెర=చీర' అనుదానిలో రేఫమే గలదు. 'తోరంబు తెరయుఁదొరఁగుట' అని యిట్లు యవనికార్థమున రేఫమే యుండునని తిరుమలయ్యగారు చెప్పియున్నారు. కావున 'తెర' శబ్దము ద్విరేఫకమని రంగనాథకవి చర్చించుట సరిగ్గాయుండలేదు. తమిళము నందును నిట్లే శబ్దార్థభేదము లున్నవి. కర్ణాటమున మాత్ర మర్థద్వయమునందును శకటమె గలదు. ఇంక 'వాతెఱ=వాతెర=అధరోష్ఠము' అనునది ద్విరేఫకముగ వాడఁబడియున్నది. కాన "వాయి + తెఱపి = వాతెఱ; వాయి+తెర = (దంతవసనము)=వాతెర." అని యిట్లు పక్షద్వయమునందును శబ్దావయవముల నెన్నవగును. తిరుమలయ్యయు నప్పకవియు 'వాతెర' అను రేఫఘటితరూపము నంగీకరింపలేదు. తిమ్మకవి రంగనాథకవులు మాత్రమె దీనికి ద్విరేఫకత్వము నంగీకరించిరి.

శకటమునకు—చ. నెఱికురులుఁ ... వా। తెఱయును ..

(భార. ఆది. సర్వ ౩ ౬ ౭౨ ప.)

రేఫమునకు:—కం. 'గురువొడఁ జైత్రుఁడొందనఁ। గరములు ... వా। తెర ..."

(పారిజాతా. సర్వ. ౩ ౬. ౭౧ ప.)

(౪౭౯)—౨౭-తేఱు=తేరు=తేటపడు—

అప్పకవి దీనిని ద్విరేఫక శబ్దపట్టికలోఁ జూపలేదు. తిమ్మకవి దీని శకటమునె యుదాహరించెను. కాని యుభయులును 'తేఱు=తేరు' అను రెండు రూపములను జేర్కొనిరి. అప్పకవి రేఫపద్యములో "తేరెద మనుచు నేతేర తేరకు తేర ..."అనియు ఱకార పద్యములో "ఇంతెకుఁదేఱుదురు ..." అనియుఁ జెప్పెను. తిమ్మకవియు" తేఱుఁదు రసంగ బాడిఱాల్ త్రిపురవైరి"అని ఱకారము తోను " గంజతేరు " అని రేఫముతోను జెప్పెను. రంగనాథకవియు దీనిని ద్విరేఫకముగానె యుదాహరించెను.శబ్దరత్నాకరకర్త మాత్ర మిది "కలుగు" అను నర్థమునందె ద్విరేఫకమనియు. "ప్రసన్నతనొందు" అనునర్థమున శకటయుతమె యనియు విభాగము చేసెను. కాని యాతఁడిచ్చిన ప్రయోగములను మఱికొన్ని యితర ప్రయోగములను బరిశీలించునపుడు మాత్రమట్టి విభాగమున కానశ్యకత యగపడదు. అంతటను "ప్రసన్నతనొందు" అనియే యర్థమనియు నందిది ద్విరేఫక మనియు గ్రహింపనగును.

ఱకారమునకు—" ఉ. తూఱుపు ... ... । మీఱ ... ... । తీఱిచి ... ...

ప్రమదంబు మోములం। దేఱఁగ ... ..(జై. భా. ద్విరే.

౪ ఆ. ౧౦౩ పు)

కం. తేలుదురు రిపులు సక్కట। మీఱుదురు ... ...(భాస్క. సర్వ ౩ఆ. ౧౯౨ ప)

ఉ. ... ...సోయగంబుప్పైఁ। దేఱఁగఁ బ్రౌఢదంపతుల తీఱునఁ జెంపసలారి రిద్దఱున్॥ (ఉ. హరి. ౭ ఆ. శబ్ద.)

రేఫమునకు—కం—వారనోర్యస్యము ... ... నేత్రముల ఁజిఱునగవుల్। తేరఁగ ... ... (నైష. ద్వి రే. ౪ ఆ. ౧౨౩.)

సీ॥ ... ... మునిదంపతులు తమ కంబులు తేర నెయ్యంబు మీఱ। ననిచినఁ దత్ప్రియాతనయుం డవారిత ... ..." (రాఘవ. ౧ ఆ. శబ్ద.) (ఇందు భారతార్థమున "తమకంబులు = మోహావేశములు, తేరన్ = పైకిఁదోఁచునట్లుగ" అనియు, రామాయణార్థమున "తమకు, అంబులు=జలములు, తేరన్ = తెచ్చుటకు" అనియు నర్థము నెన్నునది)

జలాదిక మందలి కాలుష్య మడుగుపడఁ బోఁగా నిర్మలమైనది మీఁద భాసిల్లును. అట్టి యర్థమునే రామాయణార్థమునను పచరింపఁ జేసికొనవలయును.

(౮౮౦)—౨౭- తొరలు, తొఱలు

శబ్దరత్నాకరమున నిందు రేఫము మాత్రమే యంగీకరింపఁ బడెను. తిరుమలయ్య మున్నగువారెల్ల నిది ద్విరేఫకమనిరి. కాని యెవ్వరును అకారమునకుఁ బ్రయోగ మియ్యలేదు.

ద్విప "తొరెడు జగత్కృష్ట దోషంబు వాయ। నిరుమేల నారతు లిచ్చు నల్లొలయ" (భాగ. శబ్ద.)

ఈ ప్పకవీయము నని "తొఱలుట కలయుట" అనుచో "తొఱలుట కలుగుట' అని పఠింపనగును. తిరుమలయ్య పద్యములోని "తొఱయుట చీఱఁగ" అనుచో "తొఱలుట తీఱఁగ" అని పఠింపనగును. ద్విరేఫవర్ణదర్పణములోని యీ సన్నివేశమునందలి గ్రంథము తొరఁగు శబ్ద విమర్శన గ్రంథములోఁ గలసిపోయి సందిగ్ధ శూన్యమైయున్నది.

(౮౮౧)—౨౮- తొరఁగు, (తొరుఁగు) తొఱఁగు—

తిరుమలయ్యయు నప్పకవియుఁ దిమ్మకవియుఁ నిది ద్విరేఫక మనిరి. రంగనాథకవియు శబ్దరత్నాకరకర్తయు నిది 'విడుచు' అనునర్థమున అకారయుతమనియు "పడు (చ్యుతమగు, కాఱు, రాలు) వ్రాలు, స్రవించు, ప్రవహించు" ఁనునర్థములందు రేఫయుతమనియు విభజించిచెప్పిరి. అనఁగా నిం దకర్మకత్వమున రేఫమును సకర్మకత్వమున అకారమును గ్రాహ్యములని తెలుచున్నది. "తొఱఁగుట పడుడనుట" అను తిరుమలయ్య గారివాక్యము

దీనిని బ్రతిఘటించుచున్నది. (పడుదు=పడుట) అట్లయినను బ్రయోగము శబ్దరత్నాకర విభాగముననే యనుకూలముగ నున్నట్లగపడుచున్నది.

తిమ్మకవి ఱకారఘటిత మని తలఁచి యుదాహరించిన

తే॥ గీ॥ పొగడ ప్రూఁకుల మొదలను బువ్వురసము
తొఱఁగ నెత్తావియందును నెఱయనొప్పె"

అను నృసింహ పురాణ పద్యము (సర్వ-3 ఆ-౮౦ ప) మాత్రము పై విభాగమునకుఁ బ్రతికూలముగ నున్నది. కాని "నెరయు" అను రేఫఘటిత రూపము సయితము నృసింహపురాణమున

మ॥ ధరణీ మండలి ... ... । నెరయం బంకజ సంభ వాలయము ... ..."
(నృసింహ-ద్వి రే-౪ ఆ-౧౧౯ పుట)

అని యిట్లు వాడఁబడి యుండుటచేతఁ బయి పద్యములోనిది 'తొరఁగు' అను రేఫఘటితశబ్దమే యనఁదగునుగాన నది ప్రతికూలముకానేరదు.'తొఱఁగు త్రోవు = తప్పించుకొనిపోవు' అనుదానిలో ఱకారము మాత్రమే గలదని సర్వ సమ్మత మైనను నా శబ్దపల్లవములోనిది సకర్మక 'తొఱఁగు' శబ్దమే యనుటలో విప్రతిపత్తి యగపడదు. "తొరుఁగు" అని శబ్దరత్నాకరమున నుదాహరింపఁబడినదిగాని దీని యుకార మధ్యత్వమును సాధించు ప్రయోగ మీయఁబడలేదు.

రేఫమున కుదాహృతులు:—

సీ॥ పొరలెత్తి ఘనసార తరువులఁ దనుదాన తొరఁగెడు
పచ్చకప్పురపు రజము ।   (మను. సర్వ. 3 ఆ. ౭ ౪ప)

చ॥ చరణహతిక్ష లతాతరులు ... ... మహిం ।
దొరఁగఁగ ... ... (భారత. ఆది. సర్వ 3 ఆ ౭౬ ప).

క॥ పరిజనములు కన్నీరులు । తొరఁగఁగ నడలొందు ... ...
(భార. ఆశ్రమ-సర్వ-3ఆ-౭౪ప);

సీ॥ పరమాత్మపదముల దొరఁగివాఱెడు నేటి తరఁగల ... ...
(నృ-పురా-సర్వ-3ఆ- ౭౭ప);

ఱకారమునకు:—

చ. "మఱియొక టేను జెప్పెద ... ... మేఁ । దొఱఁగుట యొప్పదే ... ...
(భార. కర్ణ. సర్వ. 3ఆ ౭౮ప)

(౨౮-౨)—30-నెరయు = నెఱయు—

దీని నెల్లరును నెల్లయెడలను ద్విరేఫకముగ నంగీకరించిరి. నన్నయభట్ట ప్రయోగములలో మాత్ర మిది 'ఆచ్ఛాదించు' అను నర్థమున రేఫ యుత

ముగను 'నిండారు' అనునర్థమున అకార యుతముగాను నున్నది. (౪౪ ౪ విష) అప్పకవి తిరుమలయ్యాల పద్యములలో 'నెరనుట' అని ముద్రణములు గలవు. కాని యచట 'నెరయుట' అని సవరింపనగును. తమిళ కన్నడములలో నిది శకటముతోనె యున్నది.

రేఫమునకు:—క. తరళనయనాబ్జ దళములు। నెరయఁగఁ బై మున్ను సల్లి నృపసుతుఁ బూజిం। చిరి ... ... (భార. ఆది. 3 ఆ. ౧౪౯)

(దృగబ్జదళములు నృపసుతు నాచ్ఛాదించు నట్లు సల్లి)

మాలిని. "నరునకు ... ... విమానంబుల్ నభోభాగమెల్లన్ । నెరసి వెలుఁగు చుండన్ . (విమానములు నింగిని గప్పి వెల్గఁగా) (భార.ఆది.౮ఆ౧౯౬ప)

మ. అరవిందోదరమూర్తిభానుఁడు ... ... । నెరసెన్ జీఁకటి కార్మొగుల్ జగతిపై ... .. (వసుచ. సర్వ. 3ఆ. ౮౭ప) (నెరసెన్=నిండెను)

క. వరమకుటరత్న ... ... మతి । నెరపె సుపర్వులకు ... ... (నెరపె= నిండారఁజేసె. బుద్ధినిగల్గించెను) (కవికర్ణ. సర్వ. 3 ఆ ౯౦)

అకారమునకు :—సీ. "... తాలు॥ఆ-వె॥ నుఱుము గాఁగ నిట్లు నెఱయంగ సత్వంబు। మెఱసి ... ..." (భార. ఆది. ౬ ఆ. ౧౬౦ ప.) (నెఱయన్ = నిండుగా)

గీ. ఆయుధంబులు విడిచితి నంతమీఁద। మెఱసి బలవిక్రమంబులు నెఱపువాఁడ" (భార. ఉద్యో. సర్వ. 3. ఆ. ౯౪ ప). (నెఱపు = నిండారఁ జేయు).

(౪౮౩)—౩౧—నెఱి = నెరి—

తిరుమలయ్యాయు నప్పకవియు రంగనాథకవియు నిందు శకటమునె యంగీకరించిరి. తిమ్మకవి దీనిని ద్విరేఫకముగఁ బేర్కొనెను. శబ్దరత్నాకర కర్త 'వక్రత' అను నర్థమున మాత్ర మిది ద్విరేఫక మనెను.

చ. నెఱి కురులున్ విలోలసిత నేత్ర యుగంబును దేనె లొల్కు వా।
తెఱయును ... నే। నెఱిఁగినయంతనుండి ...

(భార. ద్విరే, 3 ఆ. ౯౦ పుట.)

సీ. మొలక చీఁకటి జలజల రాల్పఁగా రాఁదె నెరులు మించిన వీరి కురులయందు. (పాండు. ౧ ఆ. శబ్దర.)

(౪౮౪)—౩౨—పరి. - పఱి—

తిరుమలయ్యాయు నప్పకవియు దీనిని ద్విరేఫకముగ నెంచిరి. అప్పకవీయ ద్విరేఫక పద పట్టికలో "పరి చనుదెంచుట = సేన వచ్చుట - పరి గొను = చుట్టికొను", పరివేఁయి = వేష్టనమున, పఱిమార్చుట = చంపుట" అను శబ్దములుగలవు. వీనిలో 'పఱిమార్చుట' అనుచో అకారము చింత్యమని

తిమ్మకవి నిరసించెను. రంగనాథకవి యట్టి ప్రయోగములు లేకున్నచో నప్పకవి యేల చెప్పు నని యీ క్రిందిరీతిని సందేహించెను. 'పరిమార్చు' శబ్దములోని 'పరి' శబ్దము 'పఱియ=ఖండము' అనుదాని సంక్షేపరూప మని శబ్దరత్నాకర కర్త వ్యక్తపఱచెను.

సీ. కొఱ తూఱుపును పఱుగులు ఱంకె ఱిచ్చ క్ర
మ్మఱ శాఱులు లఘుత్వ మహితములని
ఎరవు పక్కెర కురుల్ గొరవంక గొరకలు పరిమార్చె నెరయుట గరగరికలు
పరువము నారును వరుగులు కోయుట కేగు నాలిక గుస రేఫము లని
యప్పకవీశ్వరుం డనియె నాతఁడు ప్రయో
గములనెచ్చటనైనఁ గాంచఁబోలు ..." (ద్వి రే. ౪ ఆ. ౧౨౫ పుట.

శబ్దరత్నాకరకర్త "పఱిగొను" అనుదానికి 'అపహరించు' అను నర్థమును గలదనియు నట్టియెడ నది ఱకార మాత్రయుతమనియుఁ దక్కిన యెడల నది రేఫయుతమె యనియు వ్రాసెను.

రేఫమునకు—చ. "పరి చనుదెంచె గోగణముఁ బట్టె నన న్విని ... వి।
స్ఫురణము ... ... (భార. విరా. ౪ ఆ. ౫౦ ప) (పరి=సేన)

చ. "పరిమెయిఁ గాఱి ... తె। చ్చి నసుభక్త ... .." (భార. శాంతి 3 ఆ. ౫౦౫ ప.) (పరిమెయిన్=పరివేష్టనముచే.)

సీ. పరిమార్పఁ జాల రెవ్వరు పెక్కుభంగుల ... ...
(భాగ. స్త్రీ. స్కం ౩ ఆ. ౧౨౪ ప.)

కం. పరిభవ కరుఁడగు కీచకుఁ। బరిమార్చుట ... ...
(భార. విరాట. సర్వ. ౩ ఆ. ౧౬. పుట.)

ఱకారమునకు:—క. నెఱి దప్పంబడి పెల్లుగ
నొఱలెడి నర వాజి కరుల యులి వభిమన్యుం
డఱిముఱిఁ బడుటకు వగ మదిఁ
బఱిగొన నిల పెలుచ నఱచు భంగిఁ జెలంగెన్
(భార. ద్రోణ. ౨ ఆ. శబ్ద.)

పఱిగొనన్ = దుఃఖము మనస్సును బరివేష్టింపఁగా = ఆవరింపఁగా నని యర్థము. దీనిని నీ క్రిందిపద్యమును శబ్దరత్నాకర కర్త 'అపహరించు' అను నర్థమున కుదాహరించెను. ఇం దపహరించుట యను నర్థముకన్న నావరించుట యను నర్థమె యిక్కడి స్వారసికమై యున్నది. కావుననె తిరుమలయ్యాయు నప్పకవియు దీనిని ద్విరేఫకముగా నెంచిరి.

క. నెఱిమాలి బంఁదె వెట్టిన। నఱిముఱిఁ జంపినను గజము నశ్వము మ్రుచ్చై,
పఱిగొనిన నట్టి వారలఁ। గొఱులఁ దిగిచి చంపుటొప్పుఁ గువలయ పతికిన్॥
(విజ్ఞా. ప్రా. కాం. శబ్ద).

ఇందలి 'పఱిగొను' శబ్దమునకు 'అపహరించు' అను నర్థము సరియై యున్నను నట్టి యర్థముకన్న (పఱిగొను = పరివేష్టించు = ఆవరించు = ఆక్రమించు) 'ఆక్రమించు' అను నర్థము స్వారసికముగ నగపడుచున్నది. 'మ్రుచ్చై' అను పదము మూలములో నుండుటచేత దాని వెనుక మరల 'అపహరించు' అను నర్థముగల పద మనావశ్యక మగును. అచట 'ఆక్రమించు' అను నర్థముగల పదమె స్వారసికమై యుండును.

(౪౮౫)—౩౩. పఱుసఁదనము—పరుసఁదనము—

ఈ 'పరుస' శబ్దము 'పరుష' శబ్ద భవమగుటచేత నిందు రేఫ ముండుటలో విప్రతిపత్తి లేదు. అట్లయినను నీ క్రింది యొక భారత ప్రయోగ పాఠాంతర ముండుటంజేసి యిందు శకటమును సైత మంగీకరించి యప్పకవి తిమ్మకవులు దీనిని ద్విరేఫక మనిరి. రంగనాథకవి తద్భవములలోఁ గ్వాచిత్కముగా శకటముల నంగీకరించినను నతఁడు చూపిన యా పట్టికలో (ద్విరే. ౩ ఆ. ౧౦౭ పుట). నీ పదము లేనందున నిందాతఁడు శకటము నంగీకరింప లేదనఁ దగును. శబ్దరత్నాకరమునందును నీ శబ్దమున ఱకారము చూపఁబడలేదు.

రేఫమునకు:—క. తురగము ... ...అ। ప్పరుసఁదన మేమి చెప్పుదు।...
(భార. ద్రో. సర్వ. ౩ ఆ. ౯౭ ప.)

ఱకారమునకు—ఆ. వె. చిఱుతవానికింత పఱుసఁదనమ్ములు। సన్నె ... ...
(భార. సభా. సర్వ. ౩ ఆ. ౯౮ ప.)

ఇచట "చిఱుత వానికింత తఱుసంటి పలుకులు" అని యుండవలయు ననియు "పఱుసఁదనమ్ములు" అను పాఠము నన్నయాభిప్రేతము కాదనియు నీవఱకె విశదీకరింపఁ బడెను. (౪౩౧ విష.) కాఁగా 'పఱుసఁదనము' అను ఱకార ఘటిత రూపము నకుఁ బ్రమాణ మగపడకున్నది.

(౪౮౬)—౩౪-పాఱు = పారు—

తమిళ కన్నడములలో నీ శబ్దము ఱకారముతోనె యున్నది. తిరుమలయ్యయు నప్పకవియుఁ దిమ్మకవియు నిందు ఱకారమును మాత్రమె యంగీకరించిరి. రంగనాథకవియు శబ్దరత్నాకర కర్తయు ధావనార్థమున నిది ద్విరేఫకమని యంగీకరించిరి. ఈ క్రింది ప్రయోగములను బట్టి యిది యెల్లెడలను ద్విరేఫకమె యని యంగీకరించు టుచితము.

అకారమునకు—క. వేఱొక విలుగొని యమ్ముల। గీఱి... ... ...
పాఱ నతఁడు... (భార. ద్విరే. 3 ఆ. ౧౦౨ పు.)

చ. వేఱొక చాపమెత్తి...। పాఱఁగఁజేసి జేసి...
(ఉ. హరి. ద్విరే. ౭ ఆ. ౧౦౨ పు.)

రేఫమునకు—శా. శ్రేణుల్ గట్టి నభోంతరాళమునఁ బారెం బక్షులు...
(మనుచ. 3 ఆ. శబ్ద).

మ. ...రాట్నంపు గుం। డ్రలు నాఁ దేనె కొలంకులం బారలి పారన్ విచ్చు
పంకేరుహం। బుల... ... (ఆముక్త. సర్వ. 3 ఆ. ౨౫౦ ప.)

మనుచరిత్రాముక్త మాల్యదల ననేక స్థలములందుఁ బ్రమాణీక రించియుఁ దిమ్మకవి పై పద్యములను రేఫద్వయ సాంకర్యమున కుదాహరించి నిరసించుట విమర్శ సహమై యుండలేదు. పై రీతిని "పరుగెత్తు, ప్రవహించు" అను రెం డర్థములందును రేఫ ప్రయోగ ముండుటచే ధావనార్థమందు మాత్రమె యిది ద్విరేఫకమను వారి యభిప్రాయము పరాస్త మగుచున్నది

(౪౮౭)—౩౫—పెఱుఁగు = పెరుఁగు—

తిరుమలయ్యాయు నప్పకవియు రంగనాథకవియు దీనిని ద్విరేఫకముగ నంగీకరించిరి. తిమ్మకవి యిందలి అకారము చింత్యమని నిరసించెను. శబ్ద రత్నాకరమున "వర్ధిల్లు, దధి" అను నర్థములంగో బిందుపరక రేఫమనియు, 'విజృంభించు యత్నించు' అను నర్థములలో అకారమనియు, విభజింపఁ బడె ను. 'వర్ధిల్లు విజృంభించు' అను నర్థములకు భేద మగపడదు. శబ్ద రత్నాకర మున 'కడఁగు- ఉద్యమించు' అను నర్థమున కుదాహరింపఁ బడిన ప్రయోగ ములును 'వర్ధిల్లు' అను నర్థమునకె సరిపడి యుండుటచేత నట్టి యర్థాంతరము నంగీకరింప వలసిన యావశ్యకత లేదు. కన్నడమున నిది ఘనీ భావార్థమున అకారముతోనె యున్నది. తమిళమున 'వర్ధిల్లు' అను నర్థమున రేఫముతో నున్నది. కాఁగా నిది యెల్లెడలను ద్విరేఫకమె యని యంగీకరించుట యుక్తము. ('తెగు' అను నర్థమున నిది నిర్బిందుకము కేవల రేఫ ఘటితము) రేఫమున కుదాహృతులు :—

చ. పరమ పతివ్రతన్ ... ...దుష్టభావనం।
బెరిఁగితి నీ నిమిత్తమున... ... ...(భార. సభా. ౨ ఆ. ౨౫౫ ప).

తే. గీ. పెరుఁగు నడలునుఁ। దనముక్కు చెరమ లదర। (భాస్కరరా.)

దీనిని అకారమునకు రంగనాథకవి యుదాహరించుట సరికాదు. ప్రాచీ నులు "చరమ" అనియె సమ్మతించిరి. శబ్ద రత్నాకరమున నిది రేఫకే యుదా హృతము.

క. కురుసేనగదా ... ...। పెరిఁగిన మంటల ... ...(భార. ఉద్యోగ.)

అకారమున కుదాహృతులు :

సీ. తఱుచుటమ్ములు నేదు వెఱిఁగిన చందంబు ... ...
(భార. కర్ణ. ౧ ఆ) (ద్వి రే. ౪ ఆ. ౧౨౦ పుట.)

ద్విపద. పెఱుఁగుట లెల్లను బెక్కువదక్కి। తఱుగుటకై కాక ... ...
(రం. రా. ద్విరే. ౪ ఆ. ౧౨౦ పు).

(౪౮౭) ౩౮ బిఱుసు = బిరుసు

అప్పకవియుఁ దిమ్మకవియు నిందు శకటమునే చూపిరి. శబ రత్నాకర కర్త దీనిని ద్విరేఫకముగ నంగీకరించెను.

రేఫమునకు: గీ. తిరుగఁడొక మాత్రమున వచ్చు బిరుసు చూడ।
(కళా. ౩ ఆ. శబ్ద)

(అప్పకవి మతమున నిది అకారోదాహృతియె. 'తిరుగు'లో నితని మత మున అకారముగదా).

చ. బిరుసుగ నేటికిం దఱచు పేర్లేదు.... ... ...। పరుసఁదనంబు।... కురియు ... ...। దురమున ... ...(జై. భా. ౭ ఆ. ౩౯ ప. శబ్ద)

అకు:—

కం. ఉఱుకుచునె కఠినముష్టిన్। నెఱిచెడ ... ...ఏ। త్రెఱ ... । బిఱుసున వెనుకకు గుదించి ... ..." (కళా. ౮ ఆ. శబ్ద.)

(౪౮౯)—౩౭- మఱగు = మరగు

తిరుమలయ్యయు నప్పకవియు దీనిని ద్విరేఫకముగ నెంచిన ట్లున్నది. "మఱవు మిఱుమిట్లుగొనన్" "మఱువులన నూటు" "మైమఱువులన్" అని మూఁడుచోటుల శకటపద్యములలోఁ జెప్పి యుండుటచే వీనిలో మొదటిదగు 'మఱవు' అనునది యీ శబ్దమె కానోపును. "మనముల్ మరపఁగవలె" అనియు 'మరలుట మరిగించుట' అనియు నితఁడు రేఫపద్యములలోఁ జెప్పుటచేత నందు 'మరపు' అనునది దీని ప్రేరణరూప మనఁదగును. అప్పకవియు నిట్లె యీ రేఫ అకారములు రెంటికిని జెప్పెను. ఇది యీ గ్రంథములలో నుకారమధ్యముగఁ బడుట ముద్రణస్ఖాలిత్య మనఁదగును. తిమ్మకవి దీనిలో రేఫమును బేర్కొన లేదు. రంగనాథకవి దీనిని ద్విరేఫకమని యుదాహరించెను.

అకారమునకు:— రగడ. కఱచి చఱచి యఱచి పఱచు కపిని బంపు నచ్యుతునకు। మఱిగి తిఱిగి ... ... (అప్పకవీయ. ద్వి. ౪ ఆ. ౧౨౧ పు)

రేఫమునకు:—

కం. ... ... । తరుణీసంగతి నుండఁగ। మరగిన ... ... (రామా. ద్విరే. ౪ఆ. ౧౨౧ పు).

కం. హరిచేష్టితములు క్రమమున । మరగి ... ... (విట్ఠా. హరి. ద్విరే. ౪ఆ. ౧౨౧ పు)

(౪౯౦) ౩౮— మారిమసఁగు = మాఱిమసఁగు—

ఇది శబ్దరత్నాకరమున లేదు. తిరుమలయ్యయు నప్పకవియు దీనిని ద్విరేఫకముగఁ జెప్పిరి. తిమ్మకవియు రంగనాథకవియు దీనిలో రేఫమాత్రమునె యంగీకరించిరి.

ఆ. వె. నారసములఁ బొదివి మారి మసంగిన। ట్లైనఁ జూచి నరుఁడు ననిల।
నుతుఁడు ... ... (సర్వ. ౩ ఆ. ౨౧౩ ప. భార. భీష్మ.)

'మారి'అనునది సంస్కృత సమమగుటచేత నద్దాని విషయమున రేఫఱకారవిమర్శనము చేయుట యసంగతమని శబ్దరత్నాకర హృదయమై యుండును. కాని "మారి = ఒకానొక గ్రామదేవత; మారిమసఁగు = చంపు" అని పారిజాత కోశమునఁ గలదనుచు లక్ష్మీనారాయణీయమున నుదాహరింపఁబడెను. అయ్యవి యచ్చాంధ్రకోశములు. అచ్చతెల్గు కావ్యములలో నీశబ్దమునకు వాడుకగలదు. దీనిని ద్విరేఫకముగఁ జెప్పిన తిరుమలయ్యయు నప్పకవియు నియ్యది మారీశబ్దభవమని తలంచినట్లు తోఁచుచున్నది. (రత్న పిమర్శమును నిట్టిదె)-అర్థమునందు మార్పు వెలసినను దద్భవ మనఁబడునుగదా.

(౪౯౧)—౩౯-మాఱు. మారు— (బీఱువ్రోవు)—

కం. ... ... ।మఱుఁగున విహరించి మఱఁది మాఱుమొగము ప ।ల్మఱు"

అనియిట్లు తిరుమలయ్య దీనిలో శకట రేఫమునె చెప్పెను.

సీ. "బీఱువ్రోవక యిను మాఱు మాఱడుగుట ...।మాఱుమాటాడుట మాఱుమొగమ్ము ... వేమాఱు ... ..." అని యిట్లప్పకవి మాఱుశబ్దమున నెల్ల యర్థములందును ఱకారమునె యంగీకరించెను. రంగనాథకవియు నప్పకవి చొప్పుననే చెప్పెను. తిమ్మకవి యీ క్రింది భారత పద్యమున శకార్థము చేసికొని 'మారు' శబ్దమునందును దానితోఁ బ్రాసముగల

{" గీ. బీఱువ్రోయె రథ్యంబులు మాఱు మొగము । ... ...
(భార. భీష్మ. సర్వ. ౩ఆ. ౨౦౪)}

బీఱువ్రోవుశబ్దమునందును రేఫ ఱకారములు రెండిటిని నంగీకరించెను. శబ్దరత్నాకరకర్తయుఁ దిమ్మకవివలెనె భ్రమించి 'మారు' శబ్దమున రేఫమునె యంగీకరించెను.

"మారు. దే. వి. ప్రతి. ఆ. వె. 'అమరసైన్యములును దమయంత వర్తింప। నేరకునికి నాకు మారు మొగము ।గా నొనర్పవలసెఁగాదె... ... ...'
(భార. ఉద్యో. ౨ ఆ. ౧౭౨ప.)" (శబ్దరత్నాకరకోశము)

"ఆ. వె. అమర సైన్యములును దమయంత వర్తింప।
నేరకునికి నాకు మారుమొగము । గా నొనర్పవలసె... ...
(సర్వ. 3 ఆ. ౨౦౫)

ఇందులో మారుమొగమనుట రేఫముగాఁ బ్రయోగించినాఁడు గనుక బీరు పోవుటను మాఱుమొగ మనుటను రేఫ ఱకారములు రెండును గలవు"
(సర్వ. 3 ఆ. ౨౦౫).

పై శబ్దరత్నాకర సందర్భమును దిమ్మకవిగారి యీ సందర్భమును కేవలము ప్రామాదికములయి యున్నవి. తిమ్మకవి యనుకొన్నట్లు మారుశబ్దము ద్విరేఫకమె యైనను నద్దానితోఁ బ్రాసముగల్గినంత మాత్రమున కేవలరేఫము తోఁబ్రాసమును జూపఁజాలనపుడు 'బీఱుపోవు' శబ్దమున రేఫమెట్లు స్థిర పడునని యాతఁడు తలంచెనో తెలియకున్నది. అది యట్లుండఁగాఁ దిమ్మక వియు శబ్దరత్నాకరకర్తయు ననుకొన్నట్లు పై యుద్యోగ పర్వపద్యమునఁ దిక్క యజ్వ 'మారుమొగము శబ్దమును బ్రయోగించియే యుండలేదు. ఇఁక 'కుమారు' ననఁగాఁ గుమారస్వామిని 'మొగముగా నొనర్పవలసె' ననఁగా సేనాపతిగాఁ (అమరసైన్యములకు) జేయవలసెనని యచటఁ దిక్కయజ్వ సందర్భపఱిచెను. అచటి గ్రంథసందర్భముం జూపెదను.

'వ. అక్షౌహిణీ నాయకుల సమకట్టి రారాజు పితామహు పాలికి వారిం దోడ్కొని చని ... ... చేతులు మొగిచి యిట్లనియె.

చ. నెఱిఁ బడి యాజి నీ మొనలు నేరవు గూడి తగం జరింప ... ...
ఆ. వె. అమరసేనలును దమంతన వర్తింప । నేరకునికి, నా, కుమారు, మొగము। గా నొనర్పవలసెఁగాదె సమస్తసే। నలను నీవ యరసి నడపవలయు.
(భార. ఉద్యో. ౨ ఆ. ౧౭౨-౧౭౩-౧౭౪ ప.)

పయిసందర్భమును గ్రహింపక తిమ్మకవియు శబ్దరత్నాకర కర్తయు న పార్థమును జేసికొని 'మారు' అను రేఫరూపమును జెప్పిరిగాన నయ్యది పైని వివరించినరీతిని నిర్మూల మగుచున్నది. కాఁబట్టి "మారు, బీరుపోవు" అను రేఫఘటిత రూపములు లే వని యెన్నునది.

(౪౯౨) ౪౦. ముందఱ = ముందర

ఎల్లరును నిందు శకటమునె చూపిరి. శబ్దరత్నాకరకర్తమాత్రము దీనిని ద్విరేఫకముగా వ్రాసెను. దీనికిఁ దర్వాతిదెయగు ద్విరేఫవర్ణ దర్పణమున

నిట్లు వ్రాయకుండుట వింతగనున్నది. (1887 (క్రీ. శ.) సంవత్సరమున శబ్ద రత్నాకరము ముద్రితమయి యున్నది. 1903 సంవత్సరమున ద్విరేఫ వర్ణ దర్పణము ముద్రితమైనది.) ఇట్లు చూచికొనకుండుట ద్విరేఫవర్ణ దర్పణమున ననేకస్థలముల నగపడుచున్నది.

ఉదా: చ. చిఱుతతనంబునం దగవు చిత్తమునం దలపోయలేక ముం ।
దఱ నటు వ్రావ నిచ్చితి ... (భార. ఉద్యో. 3 ఆ. శబ్దర).

రేఫమునకు:—కం. ధరణిఁ గడుపేదవారును । పురిటికి ... ముం । దరసంగ్ర
హింతు రవి మన । కరుదు ... (భార. అర. 3 ఆ. శబ్ద).

(౪౯౩) ౪౧ (ముచ్చిఱు - ముచ్చిఱితనము - ముచ్చిరు - ముచ్చిరి)

అప్పకవియుఁ దిమ్మకవియు "ముచ్చిఱితనము" అను దానిని మాత్రము ఱకార ఘటితముగఁ జూపిరి. అర్థము తెలుపలేదు. శబ్ద రత్నాకరములో "ముచ్చిరు" = (శోకించు) "ముచ్చిరి" (= శోకము నొందినవాఁడు) అనునవి రేఫయుతములుగాఁ జూపఁబడినవి. ఎవ్వరును రేఫ ఱకారములకు యతి ప్రాసస్థలస్థిత ప్రయోగముల నియ్యలేదు. రంగనాథకవి "ముచ్చిఱు" (=వ్యసనపడు) అని యిట్లు శబ్ద రత్నాకరార్థమును నప్పకవి శకటయుత శబ్దమును మేళగించి చూపెను.

ఉ. "ముచ్చిరనేల నేఁ గలుగ ముద్దియ ...(భార. ఉద్యో. 3 ఆ. శబ్దర.)

చ. మును మనచేత భంగపడి ముచ్చిరి యుండుటఁజేసి పాండునం।
దనులు ... ...(భార. ఉద్యో. ౪ ఆ.) (ఈ ప్రయోగములు యతిప్రాసస్థల ఘటితములు కామింజేసి రేఫ ఱకారములను నిర్ణయింపనేరవుగదా)

(౪౯౪)—౪౨- ఱంతు = అంతు—

అప్పకవియు రంగనాథకవియు దీనిలో ఱకారమును మాత్రమె యంగీకరించిరి. తిమ్మకవి దీనిని ద్విరేఫకముగా వ్రాసెను. శబ్దరత్నాకరకర్త 'కలకలధ్వని' అనునర్థమున నిందు ఱకారమనియు, 'క్రీడ, రతిక్రీడ, ద్యూతక్రీడ' అనునర్థములలో నిందు రేఫమనియు వ్రాసియున్నాఁడు. అయినను గ్రీడలో సైతము గేలిసేయుట, కరతాళాది ధ్వనులుచేయుటయు నుండును గాన నిట్టి విభాగము వాని ప్రత్యేకతను జూపఁజాలదు. ప్రయోగములును గ్రీడాపరముగాఁగాని ధ్వనిపరముగాఁగాని యర్థముచేయుట కనువుగనే యున్నవి. కాన నట్టి యర్థములందుఁ దిమ్మకవి చెప్పినట్లు దీనిని ద్విరేఫక మనుటయె లెస్స.

రతిక్రీడార్థమునందలి రేఫమునుమాత్రము సాధించు యతిప్రాసాది స్థలగత ప్రబల ప్రయోగము నెవ్వరును నీయలేదు. కానియది వైకృతమగుటచేత నందు రేఫ ముండుటలో సందేహ ముండనేరదు. రంతుశబ్దము రతిశబ్దభవమని వైకృతదీపికయందును బురుషోత్తమ కవీయమునందును వ్రాయఁబడెను. కాని రంతృ శబ్దభవమనుట యుక్తతరమై యుండును.

అకారమునకు—సీ. అంతులో మేర మీఱి దోకప్పుడును ఘనశ్రీలఁ బొంగి యును నీ సింధుకన్య (వసుచ. సర్వ. 3 ఆ. ౧33ప).

ఇచట సముద్రుఁడు ధ్వనిచేయుచు మేర మీఱునని యర్థము.

ఉ. అంతులు మీఁదుమిక్కిలిగ ఆఁగతనంబున దొమ్మిచేసి దు।
ర్దాంతపరాక్రమోన్నతులు దానవదైత్యులు ... ...
(భీమ. సర్వ. 3 ఆ. ౧33 ప. శబ్దర.)

('అంతులు మీఱి-అంతులుమీఱు' అని పాఠాంతములు) (ఇచట అంతులనఁగా నఱపులు మున్నగువాని ధ్వనులు)

రేఫమునకు—

శా॥ రంతుల్ సేయకు కుక్కుటాధమ దరిద్రక్షుద్ర శూద్రాంగణ
ప్రాంతోలూఖల మూలతండుల కణగ్రాసంబుచేఁ గ్రొవ్వి దు
ర్దాంత స్వానిల భిన్నహృత్ఫణిపణాం తర్మాంస మాధుర్యమే
చెంతం గోలు ఖగేంద్రు చెంగటను నీ జంజాటముల్ సాగునే ॥
(శ్రీనాథుఁడు. సర్వ. 3 ఆ. ౧3౦).

(ఇచట రంతులనఁగా ఉద్ధత ధ్వనులు)

ఉ ...నిశా। తాంగజు బాణకైరవ సితాంబుజ మత్తచకోర బాలసా।
నంగ తటిన్నికాయముల రంతులు సేసెఁ వాడిచూపులన్ ।
(శ్రీనాథ. సర్వ. 3 ఆ. ౧౨౯ ప).

(ఇందు 'రంతులు చేయు టనఁగాఁ బరిహసించుట. పరిహాసను కరతాళాది కలకలధ్వని పూర్వకమెగాన నిదియు 'ధ్వని' అను నర్థమునుండి గౌణముగా లభించినదే యనవచ్చును.)

మ. విని యా రంతు దురంతశైల మథనా విర్భూత సింధూద్ధత ।ధ్వనియో ..
(వసుచ. ౨ ఆ.) (ఇచటధ్వని యనునర్థము నిర్వివాదమెకాని యిందలి రంతు శబ్దములోని రేఫము యతిప్రాసనిబద్ధము కాదయ్యె)

(౪౯౫)—౪3. రాగిల్లు, రూపించు, రీతి,రోవెలఁది,వారించు, సౌరము-

వెనుక వ్రాసిన '3౮. మారిమసంగు' శబ్దములోని మారి శబ్దమువలెనె ఘువియు సంస్కృతసమములుగ శబ్దరత్నాకర కోశమున నుదాహరింపఁ

బడినవి. అయినను మారిశబ్దమువలెనే యివియును సంస్కృతమునలేని యర్థ విశేషాదులను బట్టి వైకృతము లని తలంచికావలయు నాంధ్రలాక్షణికులు వీని నచ్చతెన్గులుగా గణించి యీ సందర్భమునఁ బ్రసంగించిరని తోఁచుచున్నది. వీనికిని నచ్చతెనుంగు కావ్యములలోఁ బ్రయోగముండుటపైతము పైవిషయ మునకు సాధకమైయున్నది. పైవానిలోని 'వారించు' అనుదానికిఁ బ్రకృతి యగు 'వారు' ధాతువు 'వారక' 'వారని' మున్నగురూపములతో నాచ్ఛిక ముగ వాడఁబడుచుండుట సర్వసమ్మతము. అట్లే 'రోవెలంది' శబ్దములోని రో శబ్దమునకు మూలమనఁదగు 'రోయి' శబ్ద మాచ్ఛికమనుటకు విప్రతిపత్తి యే లేదు.

రాగిల్లు:— 'రాగించు' అను రూపము మృగ్యమగుటచే 'రాగిల్లు' అనునది 'రంజిల్లు' అనుదానికి వైకృతమని తలంచిరి కాఁబోలు!

రూపించు:—'రూపు' అను తద్భవశబ్దము వెలయుచుండుటచేత నద్దాని నుండి 'రూపించు' అనియేర్పడె నని తలంచి యుందురేమో?

రీతి:—రీతిశబ్దమునకు 'తెనుఁగు నావేశముగల శబ్దరత్నాకర సంభోధినీ కోశములలో ప్రకారార్థ కత్వము వ్రాయఁబడినను సంస్కృతశబ్దవిషయమునఁ బ్రామాణికము లనఁదగు శబ్దస్తోమ మహానిధి వాచస్పత్య శబ్దార్థ చింతామ ణ్యాదులలోఁ బ్రకారార్థకత్వము వ్రాయఁబడలేదు. కాఁగా నిట్టియర్థమున నియ్యది వైకృతమని తలంచి యుందురేమో?

సారము:—

వెనుక వ్రాసిన మారిశబ్దము గ్రామదేవతా విశేషమునకు సంజ్ఞయ గుచు నాచ్ఛిక మనఁబడునట్లె మతవిశేషమునకు సంజ్ఞయగుచు నియ్యదియు నాచ్ఛికముగాఁ దలంపఁబడెనా యనియాలోచింపవలసి యున్నది. ఆచ్ఛిక కావ్య ములలో సంజ్ఞావాచకములు వాడఁబడు సంప్రదాయము గలదు గదా.

'రాగిల్లు, రూపు' మున్నగువాని యాకారమునుబట్టి తద్భవత్వమును గల్పించుటయుఁ గొందఱు లాక్షణికుల కభిమత మనఁదగును. సంస్కృతశబ్దము నకుఁ దెనుఁగు విభక్తులు చేర్చుటలోఁ గలిగెడి వర్ణవికారములనుబట్టి పైతము వానికిఁ దద్భవత్వమును గొందఱంగీకరించుటయుఁ గలదు. కవిసంశయ విచ్ఛేద మున 'వయసు, తపసు, మనసు, వృద్ధు, మూర్ఖు, దుష్టు, ధూర్తు' అను శబ్ద ములు వైకృతములుగా సాధింపఁబడినవి. 'కుండ, పన్నీరు, కళంకు, వర్గు మీను, నాదు, వాదు' మున్నగువాని తద్భవత్వము సర్వసమ్మతమేగదా.

పయి సందర్భమును బట్టి 'రాగిల్లు' ప్రభృతులు వైకృతములని తలంచి యప్పకవ్యాదు లీ సందర్భమున నీ క్రిందిరీతిని జెప్పిరని యెన్నదగును.

సీ. "రాగిల్లుటయును రారా యనుటయు" "రీతి గాదనక యీ రీతి రూపించుట ...రూపరి రూపు రూక" "రోజు రోఁకలి రోలు రోవెలంది" "వారువ మళ్వంబు వారని కోపంబు వారించు కొనుటయు వారకములు."

"గీ. సౌరు సౌరంబు నోడ బేహారి వింత"

సీ.॥ "మారట మిత్తియై మారి మసంగుట""మాఱి మసంగుట మాఱుపడుట"

(అప్పకవీయ రేఫ ఱకార సీసమాలికలు. ౨ ఆ. ౧౯౬-౧౯౭ ప.)

(౪౯౬)—౪౪-ఱాచు = రాచు; ఱాపు = రాపు

తమిళ కన్నడములలో నీ శబ్దము రేఫముతో నున్నది. తిరుమలయ్య యిందు ఱకారమునె చెప్పెను. అప్పకవి దీనియం దుభయరేఫములను జెప్పియు దీనిని ద్విరేఫకశబ్ద పట్టికలోఁ జేర్పకుండుట వింత. "ఱాచు నీలపు ఱాయి" "రాచుట రాఁజుట రాయుట" (అప్పకవీ. ౨ ఆ). తిమ్మకవి దీనిలోని ఱకారము చింత్యమనెను. రంగనాథకవియు దీనిలో రేఫమాత్రమునె చెప్పెను.

రేఫమునకు—

ఉ. .. .. పాపముల్ । రాచుట యొండెగా కిహ పరంబుల కూరక దూరమై ... ... (మనుచ. ద్విరేఫ ౨ ఆ. ౪౫ పుట.)

శా. "రారాపిల్ల భుజాంగదంబుల మణుల్ రాలంగ ... (మను. ౪ ఆ. ౭౪.)

ఉ. "రాపఱవఁ గాను నిన్నరయ రాచిన శూలిని గాను ... (మాదయ్య గారి మల్లయ; రాజశేఖ. సర్వ. 3 ఆ. ౨౧౭ ప.)

ఱకారమునకు:—

ద్విపద. "ఏచిన గురుభక్తి నెల్లలోకముల । ఱాచిన కొడుకు నాఱడి జంపికొంటి." (రంగ. రా. అయో. ౭౪.)

ఉ. అంకెలు గర్జలై యడర ఱాపుఁదనంబున ... ... (హరి. పూ. ౮ ఆ. ౭౪.) ("అంకెలు గర్జలై యడర ఱాఁగతనంబున" అని యిట్లిది రంగనాథ కవిచే నుదాహరింపఁబడి యుండుటంజేసి యీ యుదాహృతి మానినను మాన వచ్చును. మఱియు 'రంకె' అను రేఫరూపమె తిరుమలయ్య, యప్పకవి మున్నగువారిచే నంగీకరింపఁబడి యున్నదిగాన నిది 'ఱాపు' అను దాని కంతగా సాధకమును గాఁజాలదు.)

(౫౯౭)—౫౪-ఱేవు = రేవు—

తిరుమలయ్యయు నప్పకవియుఁ దిమ్మకవియు నిందు ఱకారమును జెప్పిరి. రంగనాథకవియు శబ్దరత్నాకర కర్తయు నిందు రేఫమాత్రమును యంగీకరించిరి. తిమ్మకవి యిందు రేఫమును సాధించు ప్రయోగముల నుదాహరించి రేఫద్వయసాంకర్యమున కుదాహరించుట యసంగతము.

ఱకారమునకు:—

ద్విపద "ఱేసి చూడఁగ రాని ఱేవు చక్కటికి" (రంగ. రా. సర్వ. 3 ఆ. ౨౨౯ ప.)

చ ... ...ఒప్పమిగా। ఱిన యది యన్న దీజలము ఱేవును మంచిది ... ... (ఎఱ్ఱా. రామా. సర్వ. 3 ఆ. ౨౩౦ ప.)

రేఫమునకు:—

గీ. "వనధి సర్వాంకషం బయ్యు నలయుపనికి। రేవులన కాని చొరరాని రీతి నధిప। (కవికర్ణ. ౪ ఆ. శబ్దర.)

శా. "రేవుల్ మావు మతంగజంబును మణి శ్రీఖండ ముక్తాదియున్। రా వాణిజ్యముఁ బెంచి యేలఁగ నగున్ ... ...(ఆముక్త ౪ ఆ. ౨౫౪. శబ్దర.)
(సర్వ. 3 ఆ. ౨౪ 3ప.)

ఇయ్యది 'కరవాకపట్టణము' అను నర్థమున కుదాహరణముగా శబ్దరత్నాకరమునఁ జూపఁబడెను. రంగనాథకవి దీనిని జలావతరణ ప్రదేశార్థముననే యుదాహరించెను. (ద్విరే. ౨ ఆ. ౫౬ పు.)

పయి రెండుపద్యములనే గాక యీ క్రిందిపద్యమును సైతము తిమ్మకవి రేఫద్వయసాంకర్యమున కుదాహరించుట సరికాదని యీ వఱకు వ్రాసియే యున్నాను.

సీ. "రేఖలై మీఁదటి రేవులై యొప్పు ప, న్నాగంపుఁ గడపళ్ల బాగు నెఱప" (కళాపూ. సర్వ. 3 ఆ ౨౪౬ ప.)

ఇందు "రేఖలై మీఁదటి రెప్పలై" అను పాఠమె నేటి ముద్రణములలోఁ గలదు. శబ్దరత్నాకరకోశమునందును "ఱెప్ప" అను పాఠమె యుదాహరింపఁబడెను. ఈ పద్యము దృష్టుల వర్ణనములోని దగుటచేత నిందు 'రెప్ప' అను పాఠమె కవి ప్రయుక్తమనియు 'రేవులై' అన్నది లేఖకాది కృత ప్రమాద పాఠమనియు నెన్నఁదగును. కాఁగా నీ పద్యము ప్రకృతోదాహృతి కుపకరింపదని గ్రహింపవలెను.

(౫౯౮)—౫౬—ఱోయు = రోయు—

తిరుమలయ్య 'రోయక' అని చెప్పుటచేత 'రోఁతపడు' అను నర్థమునందు రేఫయుతమని యాతఁడు చెప్పినట్లు తోఁచుచున్నది. అప్పకవి

సీ. "ఱోయుట వెదకుట ఱోఁతపడుట" అని యిట్లు రెండర్థములందును నిది ఱకారఘటితమె యని చెప్పెను. ఈ యప్పకవి వాక్యము తప్ప దీని ఱకారమునకుఁ బ్రమాణ మగపడదు. 'రోయుట ఱకార మగుట చింత్యము' అని తిమ్మకవి వ్రాసెను. "ఒకానొక ఆధునికకవి దీనిని 'వెదకు' అను నర్థమునందు శకటరేఫముగాఁ బ్రయోగించియున్నాఁడు. అది యాదరణీయము కాదు" అని శబ్దరత్నాకరకర్త వ్రాసెనే కాని యాకవి యెవ్వఁడో తెలుపలేదు. రంగనాథకవి 'అసూయార్థమున (ఏవ) నిందు రేఫమనియు 'వెదకు' అను నర్థమున ఱకారమనియు విభజించి యప్పకవికిఁ దాను భిన్నాభిప్రాయుఁడై యయ్యుఁ బ్రయోగాంతరము లేక కావలయును 'వెదకు' అను నర్థమునందలి ఱకారమున కా యప్పకవి వాక్యమునె ప్రమాణముగఁ జూపెను.

ఉ. క్రూరత రొప్పి యించుకయు రోయక పైకొని యెల్లభంగులన్"

(భార. భీష్మ. సర్వ. ౩ ఆ. ౨౩౮ ప.)

కం. ... ...పు। త్త్రుల నేమని విందు నేను రోయకయింకన్."

(భార. ద్రోణ. సర్వ. ౩ ఆ. ౨౩౭ ప.)

ఉ. "... ..ఆత్మపరాక్రమోన్నతుల్। రోయను గానవాంతరము రోయను ... ...(రామాభ్యు. ౫ ఆ. శబ్దర.) ('వెదకు' అను నర్థమున కిది మాత్రమె యుదాహృతమయి యున్నది.)

(౪౯౯)—౪౭-ఱోలు = రోలు—

సీ. "రోఁజు రోఁకలి రోలు రోవెలంది" (అప్పక. ౨ ఆ.) అని యప్పకవి రేఫ సీసములో మాత్రమె దీనిని జెప్పెను. రోఁకలి శబ్ద సాహచర్యమున దీని నులూఖలార్థమున మాత్రమె పేర్కొనెనాయని యాలోచింపవలసియున్నది. తిమ్మకవియు నట్లె "రోలు రోఁకలి రోఁజు టం చోలిఁ బలుకు" అని చెప్పి 'ఱోలు'=విలపించు, అను దాని కీ క్రిందిపద్యమును ఱకారోదాహరణముగా నిచ్చుట నరయఁగా నాతఁడును నులూఖలార్థమున దీనిలో రేఫమునే యంగీకరించి విలాపార్థమున ఱకారమును జెప్పెనని తేలుచున్నది. శబ్దరత్నాకరమున దీనిలో రెండర్థములందును ఱకారమె చూపఁబడినదిగాని యులూఖలార్థ ఱకారమునకుఁ బ్రమాణ మీయఁబడదయ్యె. తమిళ కన్నడములలో నులూఖలార్థమున నిది రేఫ ఘటితముగనె యున్నది. 'విలపించు'అను నర్థమున సైతము దీనిలో నొకానొక కవి రేఫమును ప్రయోగించె ననియు నది సాధువు కాదనియు శబ్దరత్నాకరకర్త వ్రాసెనెకాని యాకవి ప్రయోగమును జూపఁడయ్యె. విలాపార్థమునందలి ఱకారమునకుఁ దిమ్మకవియు శబ్దరత్నాకరకర్తయు నీ క్రింది పద్యము నుదాహరించిరి.

ఉ. ... ...సమయించె నుగ్రుఁడై । ఆలఁగ రోఁజఁగాఁ బలుమఱుం
బొరలంబడి లాల గ్రక్కన । వ్రాలు మగండు
(భార. సౌప్తి. ౧ ఆ.)

'పలుమరు' అను రేఫ ఘటితరూపము సైతము వెలయుచుండుటం జేసి (శబ్దరత్నాకరముననే యుదాహరింపఁ బడెను.) (౪౩౫ విష.) యీ ప్రయోగము దీని అకారమును నిర్ణయింప సమర్థము కాఁజాలదు.

చ. పిరిగొని తాల్చు నెట్టెముగఁ బ్రేవులు చుట్టి కపాలపాత్రలో । విరియఁ గలంచుఁ గ్రొమ్మెదడు వెంద్రుక లేటి తొలంగవైచుఁ బ । ల్మరుఁ బుకిలించు నెత్తురు... .. .. (ఉ. హరి. ౨ ఆ. శబ్దర.)

కం. పలుమరుల సొబగు చందముఁ
బలుమరు నగు నంగపటిమఁ బాటిల్లుదు రా
నలుగురు రా సుతు లుగ్రా
నలు గురు లతులప్రతాప నైపుణికతనన్॥ (రామా. 3. ఆ. శబ్దర.)

మ. స్మరదంతావళ రీతి బృంహితముల్గా ... ప । ల్మరు ..."
(రామాభ్యు. ద్విరేఫ. ౪ ఆ ౧౯౨ పుట.)

(౫౦౦)—౪౮—వేమాఱు = వేమారు = వేమఱు = వేమరు.—

ఈ విషయ మీవఱకు విపులముగాఁ జర్చింపఁబడి యున్నది—(౪౩౫ విష.) 'పలుమాఱు, పలుమారు, పలుమఱు, పలుమరు, పల్మారు' అను రూపములను వలెనె గ్రహింపవలెను.

(౫౦౧)—౪౯—వేఱు=వేరు.—

తమిళ కర్ణాటములలో నన్యార్థమున నిందు అకారము వెలయుచున్నది. తిరుమలయ్యయు నప్పకవియుఁ దిమ్మకవియు నిందు శకటమాత్రమునే యంగీకరించిరి. రంగనాథకవియు శబ్ద రత్నాకర కర్తయు దీనిని ద్విరేఫకముగ నంగీకరించిరి.

అకారమునకు:—ఉ. ఆఱు రసంబులం జవులయందలి క్రొత్తలువుట్టనిచ్చలున్ ।
వేఱొకభంగిఁ బాకములు విన్నను వొప్పఁగ సంఘటించి ...
(భార. విరా. ౧ ఆ. శబ్దర.)

క. "వేఱొక విలుఁగొని యమ్ములు। గీఱ మెఱుఁగు నారసములు గిరికొల్పిననో।
టాఱె మెయిన్ గ్రొన్నెత్తురు। వాఱ నతఁడు వేరిమీఁదఁబడి మూర్ఛిల్లెన్".
(భార. ద్రో. సర్వ. 3 ఆ. ౨౪౨ ప.)

రేఫమునకు:—

తే. గీ. వేరె యరదంబు నెక్కి యా శూరవర్యు । లు ... ...
(జై. భా. ద్విరే. ౪ ఆ, ౧౨౪ పుట.)

ఉ. వేరన లేదు; (డు:?)ధారుణి నవీనతరాంధ్ర కవిత్వ సంపదా। ధార రసజ్ఞులైన ... (అహోబల పండితీయము. ౪౯౦ పుట. ద్వి రే. ౪ఆ. ౧౨౪ పు.)

తే. గీ. పాండురాజ తనూజుల పాలికర్థి। నిమ్మహారాజు పనుపంగ నేఁగి ధర్మ। పుత్త్రుఁ గాంచితి నాతండు మైత్రి మెఱయ। గౌరవుల సేమ మెల్ల వేర్వేర నడిగె" (భార. ఉద్యో. ౨ ఆ. ౧౧౬ ప.)

దీనిని జూచియే పినవీరభద్రాదులు 'వేఱు' అను రేఫరూపమును బ్రయోగించిరని తోఁచుచున్నది. కాని భారతమున నెల్లెడలను దీనిలో అకారమె ప్రయుక్తమయి యుండుటం జేసి యిచ్చట రేఫమును దిక్కన యజ్వ ప్రయోగించియుండునా యని యాలోచింపవలసియున్నది. నేఁటి ముద్రణములలో "కౌరవుల సేమ మెల్లఁ బేర్వేర నడిగె" అను పాఠాంతరము వెలయుచున్నది. "పేరన్ + పేరన్ = పేర్పేరన్ = పేర్వేరన్" అనురీతి నిచట "పేరు" శబ్దము ప్రయోగింపఁ బడెనె గాని 'వేఱు' శబ్దము ప్రయోగింపఁ బడలేదని యీ పాఠాంతరమువల్లఁ దేలుచున్నది. ధర్మరాజు కౌరవుల క్షేమమును పేరుపేరు వరుసల నడిగె ననునర్థమును సంగతమె యై యున్నది.

(౫౦—౨)—౫౦. నుఱునుఱ=నురనుర.—

సీ. "వెఱచుట వెఱఁగు నివ్వెఱ నుఱ నుఱ్క్రుక్కట" (అప్ప. ౨ ఆ.)

అని యిట్లప్ప కవి దీనిలో అకారమునె చెప్పెను.

క. "నుఱునుఱ నుఱ్క్రుక్కటయును బెం। పఱి "

(సర్వ. 3 ఆ. ౧౪౭ ప.)

అని యిట్లు తిమ్మకవియు దీనిని అకార యుతముగనె చెప్పెను. శబ్దరత్నాకరమునందును నిది అకారముతోనే యున్నది. అట్లయినను నిది యీ ముక్త మాల్యదలో రేఫయుతముగఁ బ్రయుక్తమై యున్నందున ద్విరేఫకముగఁ జూపఁబడెను.

అకారమునకు:—

"చ. ఎఱుఁగని ... లా। వఱి ... । గిఱుపఁగ ... వానిమై। నుఱునుఱ నుఱ్క్రుక్కనొక్క (నిర్వ. ౭ ఆ. శబ్దర.)

"చ. ... ఎదు। ర్పడ మఱి సార్సులై నురనురం దుది నుఱ్లగ నుఱ్క్రుక్కనోయనన్".

(ఆముక్త. ద్వి రే. ౪ ఆ. ౧౫౯ పుట.)

"రేఫ పూర్వక సంయోగములో అకారము నిలువదని యీ వఱకు సిద్ధాంతీకరించి యుండుటచేత (౪—౨౦-౪—౨౨ విమ.) నీ యీ ముక్తమాల్యదా ప్రయోగమున 'ఎదుఱ్పడ' అని యిట్లు అకారమె గలదని చెప్పుటకు వలనుపడదు. అట్లు చెప్పిన రంగనాథకవి మతము సరికాదనియు నీ వఱకు నిరాక

చిం — శ్లో॥ అద్యః క్రియాసు భూతార్థ ద్యోతిన మాద్యగం వినా సర్వః।
యశ్రుతి మార్యా లఘుయం ప్రవదంతి ప్రాణతః పరం ప్రాణమ్॥

రింపఁబడియె యున్నది. మఱియు "నుఱనుఱ" అనునది ధ్వన్యనుకరణ మగుట చేత నే రేఫమును జెప్పినను క్షతిలేదు.

(౫౦౩)—వ్యాఖ్య. అద్యఇత్యాది:—

సంస్కృతప్రాకృతములలోన లెఁ గాక తెనుఁగులోఁ బ్రకృతిభావమునఁ (స్వరసంధిలోని) బరపదాదిస్వరము సార్వత్రికముగ యకార శ్రుతిగలదియు లఘూచ్చారణము గలదియు నగుచున్నదని చెప్పుచున్నాఁడు.

క్రియాసు = క్రియలయందు, భూతార్థద్యోతినమ్= భూతార్థమును దెలిపెడి యకారమును, అద్యగమ్ = పదాది గతయకారమును, వినా = విడువఁగా మిగిలిన, సర్వః = అన్నిచోటులందలిదియు, అద్యః = అకార యుక్త యకారమే యగును.

యశ్రుతిమ్ = యకారశ్రుతి గలిగిన, ప్రాణతః పరమ్ = అచ్చునకుఁ బర మైయున్న, ప్రాణమ్=అచ్చును, లఘుయమ్ = లఘుయకారమునుగా, ఆర్యాః =పూజ్యులు, (వైయాకరణులు) ప్రవదంతి = చెప్పుచున్నారు.

లేదా—"ప్రాణతఃపరమ్=స్వరమునకుఁబరమగు, ప్రాణమ్=స్వరమును, యశ్రుతిమ్ = యకారశ్రుతిగల దానిగను, కావున నే లఘుయమ్ = లఘుయ కారమునుగాను, ఆర్యాః = పూజ్యులు, ప్రవదంతి = చెప్పుచున్నారు." అని యోజింపనగును.

(౫౦౪)— సంస్కృతభాషలోఁ బదాంతస్వరసంధిలో వచ్చు యకార వకారములకు మాత్రమే వైకల్పికముగా లఘు యకార వకా రాదేశములు చేయఁబడును.

"వ్యోర్లఘు ప్రయత్నతరః శాకటాయనస్య (౮-3-౧౮) పదాంత యోర్వకార యకారయోర్లఘూచ్చారణౌ వయౌ వాస్తోఽశిపరే"(సిద్ధాంత కౌముది, స్వాదిసంధి).

"శ్రియై+ఉద్యతః = శ్రియాయుద్యతః. గురౌ+ఉత్కః=గురావుత్కః" అను నివి మున్నగు చోటులందలి యకార వకారములు సంస్కృత లఘూచ్చారణోదాహరణము లయి యున్నవి.

తమిళ కర్ణాటకములలో స్వరసంధియందుఁ దెనుఁగులోవలె నొక్క యకారము వినఁబడుటయేగాక వకారమును వినఁబడుచున్నది. కాని యట్టి యవలను దత్తద్వైయాకరణులు స్వరద్వయ వ్యవధాయక వర్ణకములనుగా మాత్రమె చెప్పిరిగాని వానికి లఘ్వలఘుతలను వివరింపలేదు.

తమిళభాషలో నట్టి స్వరసంహితా వ్యవధాయక వర్ణములను నిలుపుట యావశ్యకమని చెప్పఁబడలేదు. అట్టి వర్ణములు నిల్చిన నిలువవచ్చు నని ప్రాచీనుఁడగు తొల్కాప్పియరు చెప్పియుండెను.

" ఎల్లామొళిక్కుమ్ ... ..." (తొలు. ౧౪౧ సూ.)

అజంతశబ్దములకు స్వరము పరమగునపుడు వాని నడుమ నొకహల్లు నిలువ వచ్చును. దానికి "ఉడమ్ పడు మెయ్"= (నడుమ నిల్చు హల్లు) అనిపేరు (ఇట్లు తొలుకాప్పియ రీ వ్యవధాయక వర్ణయోగమును నియతముగాఁ జెప్పకున్నను గవిప్రయోగములం దియ్యది నియతమయి యుండుటం జేసి నన్నూలు వ్యాకరణకర్త యవలు నియతముగా వ్యవధాయకములగు నని సూత్రించెను).

కర్ణాటభాషలో నట్లుగాక యే యే స్థలములలో య వలను నిలుపవలెనో యేయేస్థలములలోవానిని నిలుపరాదో యను విషయము విపులముగా సూత్రింపఁబడెను. అట్లు నిలుపరాని చోటులను సంస్కృతములోని "స్త్రియాఉద్యతః, గురాఉత్కః" అను వానినివలెను, ప్రాకృతములోని "లో ఓ"(=లోకో)మున్నగు వానివలెను స్వరసంహితగనే పలుకవలె నని కర్ణాటవైయాకరణులు తలంచి యున్నారు.

ప్రాచీనుఁడగు నాగవర్మ యీక్రిందిరీతిని సూత్రించి యున్నాఁడు.

" ఏదోదంతా నిపాతాః స్వరేపరే ప్రకృత్యా."

(కర్ణా. భాషా. ౨౫ సూ.)

ఏకారాంతములును నోకారాంతములును నగు నిపాతములకు స్వరము పరమగునపుడు సంహితలో, నే వ్యవధాయక వర్ణమును నిలువదు. ప్రకృతిభావము కలుగును. ఉదా. ఎలె ఇదాప్రుదా=ఓ యీ ఖిది యేమి? ఓహో ఇరలిం = ఓహో కాకుండుఁడు.

" ప్లుతాశ్చ " (కర్ణా. భాషా. ౨౬ సూ.)

త్రిమాత్రాక స్వరమునకు స్వరము పరమగునపుడు ప్రకృతిభావము కలుగును. ఉదా. ఎలెఅణ్ణా ఇత్త, బా = ఓయీ యన్నా యిక్కడికి రమ్ము.

ఈ విషయమున నీ క్రిందిరీతిని గర్ణాటశబ్దానుశాసనకర్త మిక్కిలి విపులముగ సూత్రించి యున్నాఁడు.

" పొసత్వాదిః" (కర్ణా. శబ్దా. ౪౬ సూ.)

పొసత్వాది ర కారాన్తః స్వరేపరే ప్రకృత్యా తిష్ఠతి ... ...

ఉదా. పొస ఆనె = (క్రొత్తయేనుఁగు) ... ...

'గడాదిః' (కర్ణా. శబ్దా. ౪౭ సూ).

... ... గడాది గణపఠితా శ్శబ్దాః స్వరేపరే వా ప్రకృత్యా తిష్ఠంతి ... ...

ఉదా. తాంగడ అంగజం = తానుగదా మన్మథుఁడు.

"శ్లోకార్థమ్" (కర్ణా. శబ్దా. ౫౦ సూ.)

శ్లోక శ్ఛందోబద్ధ కందవృత్తాదిః. తస్యార్థమ్ =సమభాగః. స్వరాంతం శ్లోకార్థం స్వరేపరే ప్రకృత్యా తిష్ఠతి.

'అనుకరణమ్' (కర్ణా. శబ్దా. ౫౧ సూ).

స్వరాంత మనుకరణం స్వరేపరే వా ప్రకృత్యా తిష్ఠతి.

ఉదా. యక్షోయాచృ శ స్త్రాదృశో బలి ఎంబు_క్తి.

'అద్విఃకృత్యా' (కర్ణా. శబ్దా. ౫౨ సూ.)

ద్విఃకృత్యా అకార మనుకరణం స్వరే పరే నిత్యం ప్రకృత్యా తిష్ఠతి.

ఉదా. దంభై ర్వినా యః క్రియతే స ధర్మ ఎం ! బు... ... ...

ప్లుతః ప్రకృత్యా ॥ (కర్ణా. శబ్దా. ౬౧ సూ.)

ప్లుతసంజ్ఞకా వర్ణా స్స్వరే పరే ప్రకృత్యాతిష్ఠంతి.

ఉదా. అక్కా 3 ఇల్లిబా = (అక్కా ఇచటికి రమ్ము)

'ఋ' (కర్ణా. శబ్దా. ౬౨ సూ.)

ఋ వర్ణే ఇ వర్ణే చ పరే స్వరః ప్రకృత్యా తిష్ఠతి—

ఉదా. అయనద ఋతు = (అయనము యొక్క ఋతువు) ఆ ఋకారం = (ఆ ఋకారము).

"ఆదే" (కర్ణా. శబ్దా. ౬3 సూ.)

ఆ కారః అవర్ణేపరే ప్రకృత్యా తిష్ఠతి.

ఉదా. ఆ అరసం = (ఆ రాజు) ... ... ఐదౌతోః ప్లిష్ట వర్ణత్వా త్తత్రైవ భవతి—ఆ ఐశ్వర్యం = (ఆ యైశ్వర్యము). ఆ ఔన్నత్యం = (ఆయౌన్నత్యము).

'నిపాతాః' (కర్ణా. శబ్దా. ౬౪).

నిపాతాః స్వరే పరే ప్రకృత్యా తిష్ఠంతి. ఉదా. ఒరమె అరల్ద తావరె = (ఒకటి, వికసించిన కమలము; (లేదా) ఇంచుక వికసించిన కమలము. అరె ఎడె హస్తి శిక్షణ విచక్షణర్ = ఒక చోట గజ శిక్షకులు.

'ఓనిపాతే' (కర్ణా. శబ్దా. ౬౫).

అవర్ణో నిపాత స్వరే పరే ప్రకృత్యా తిష్ఠతి—

ఉదా. ఆతన ఎ = అతని యొక్కయే—

(౫౦౫)—సంస్కృతభాషలో వెనుక నుదాహరించిన రీతిని బదాంత స్వరసంధిలో వచ్చెడి యలఘు యవలచోట లఘు యకార వకారము లాదేశముగ వచ్చునపుడె యవి సార్వత్రికముగా నిల్చును. అచటి పాఠకములగు

నలఘు యకార వకారములు కొన్నియెడల లోపించుటయు నట్లు లోపించు నపు డచటి స్వర సంహితను బ్రకృతి భావముగాఁ (శుద్ధ స్వరములుగానే) బలుకుటయు సంప్రదాయమై యున్నది.

"లోప శ్శాకల్యస్య" (౮-౩-౧౯) అవర్ణ పూర్వయోః పదాన్తయో ర్యవయో ర్లోపోవా ఽ శిపరే. పూర్వత్రా సిద్ధమితిలోప శాస్త్ర స్యాసిద్ధత్వా న్న స్వర సంధిః-హర ఏహి, హరయేహి; (హరే+ఏహి) విష్ణఇహ, విష్ణవిహ; (విష్ణో+ఇహ) శ్రియా ఉద్యతః శ్రియా యుద్యతః (శ్రియై+ఉద్యతః) గురా ఉత్కః, గురావుత్కః (గురౌ+ఉత్కః).

"ఓతోగార్గ్యస్య" (౮-౩-౨౦) ఓకారా త్పరస్య పదాంత స్యాలఘు ప్రయత్నస్య యకారస్య నిత్యం లోపఃస్యాత్ - గార్గ్యగ్రహణం పూజార్థమ్- భో అచ్యుత, లఘుప్రయత్నపక్షే - భోయచ్యుత-పదాంతస్యకిమ్-తోయమ్" (సిద్ధాంతకౌముది - స్వాదిసంధి ప్రకరణము.)

ప్రాకృతభాషలోఁ గొన్ని శబ్దములలోఁ బదాదీతర హల్లు లోపింపఁగా నేర్పడిన స్వరసంహితలో "అవర్ణద్వయ" మధ్యమున మాత్రమె లఘుతర యకారశ్రుతి కలుగునని చెప్పఁబడియున్నది. కాఁగాఁ దక్కినచోటులం దెల్ల స్వరసంహితనె శుద్ధ స్వరోచ్చారణముతోనె పలుకవలయునని విశదమగుచున్నది.

"యశ్రుతిః" (౧-౩-౧౦) ప్రాయో లుగిత్యాదినా కాదీనాం లోపే సతి యో అవశిష్యతేఽవర్ణః స అవర్ణాత్పరో లఘు ప్రయత్నతర యకారశ్రుతి ర్భవతి - (ఆ అవో) = ఆయవో = (ఆతపః) = ఎండ. (అవర్ణపూర్వకత్వ మాత్రముననే కాదులచోట యత్వ మాదేశమగు ననుచు 'యత్వమవర్ణే' అని చండుఁడు సూత్రించెను. (చండవ్యా. ౩ విధా. ౩౯ సూ.) ఉదా-పి అ ఇ = పియ ఇ = (పిబతి).

తెలుఁగునం దట్లుగాక స్వరమాత్రమునకుఁ బరమగు స్వరమాత్రము య శ్రుతిగల దగుననియు నట్టి యకారము లఘూచ్చారణము గలదగుననియుఁ బ్రకృత చింతామణి సూత్రము ఏకాణించుచున్నది. అవ్యవహిత స్వరోచ్చారణము శ్రమావహకమును, నసహజమును, నగుటచేతఁ దెనుఁగున నట్టి స్వరసంహిత, నిత్యమునుగను సార్వత్రికముగను లఘు యకార వ్యవధాపితమై యుండునని ప్రకృత చింతామణీసూత్ర నిర్గళితార్థము నెన్నునది.

(౫౦౬)—పరరూపసంధి రానపు డాస్వరముల నడుమ యకారము వ్యవధాయక మగునని చెప్పెడి యీ సూత్రము సంధిప్రకరణములోఁ జెప్పఁదగినదే యైనను నంతస్థముల లఘ్వలఘుతలను నిరూపించు నీ ప్రకరణములోఁ జెప్పుట సైతము సుసంగతమె యగుచున్నది.

'వూరు, వ్రేకటి, వ్రొడ, మున్నగు వ్యావహారిక శబ్దములలోని వకారము 'ఆయూరు, అనియేకటి, తెచ్చెనోడ' మున్నగురీతిని సంధివేళలం దగపడమింజేసి యది శబ్దసిద్ధము కాదనియు నద్దానిని బదాది నుచ్చరించుటలో వకారముగఁ బల్కుట యపభ్రష్టమేయనియుఁ దలంచుచున్నట్లే 'యెన్నఁడు, యేఁబది మున్నగు చోటులందును "అతఁడెన్నఁడునురాఁడు, దానితో నేఁబది" మున్నగురీతిని యకారము సంధిలో నిలువమింజేసి యదియు నపభ్రష్టోచ్చారణ సిద్ధమె యనఁదలసినచ్చుచుండఁగాఁ జింతామణికర్త పదాది యకారమును సాధువుగా నంగీకరించిన వాఁడగుటంజేసి (వి. ౫౧౯) యది యపభ్రష్టమను నభిప్రాయమును వారించుచుఁ బదాది యకారము గలదనియు నది యలఘు యకార మనిపించుకొనుననియుఁ బ్రకృతకారికలోఁ బూర్వార్థమున నుసంగతముగ విశదపఱచియున్నాఁడు. ఇట్లు వ్యావహారిక స్థితికిఁ బ్రామాణ్యము నిచ్చునపుడు "యన్నడు, యాఁబది (యాభై) మున్నగు వాడుకలను బట్టి వానిని'అ'వర్ణయుత యకారము లనఁదగియున్నను సంధివేళలలో నయ్యవి "వాఁడన్నఁడును రాఁడు, దానితో నాఁబది" మున్నగురీతి నత్వయుతములుగ నుండక "వాఁడెన్నఁడును రాఁడు, దానితో నేఁబది" మున్నగురీతి నెత్వయుతములయి వెలయుచుండుటం జేసి, యచటి "అత్వము" ఉపభ్రష్టమని నిరాకరించుటకయి చింతామణికర్త సందేహ నిర్ణాయకముగాఁ బదాదిని 'అ'వర్ణయు తాలఘు యకార మనఁగా శబ్దావయవ యకార మొండె నేరదని సైతము ప్రకృతసూత్రమున నుసంగతముగ విశదపఱచియున్నాఁడు.

మఱియు "యెన్నఁడు = యన్నఁడు, యేఁబది = యాఁబది, పోయెను = పోయను. ఆయెను = ఆయను" మున్నగు చోటులలోని యకార మెత్వ విశిష్టమా? అత్వవిశిష్టమా? అను సందేహమును నివారించుటకు మాత్రమె ప్రకృతసూత్రము రచింపఁబడెను: గాని, ప్రకృత సూత్రోక్త స్థలేతర స్థలములందెల్ల యకార మత్వయుతమె యని నిర్ణయించుటకుఁ గాదని గ్రహింపవలెను. అట్లు కానిచో "చేయుది, చెయ్యుప్పు, చేయుట, పోయిరి, పోయి" మున్నగు నకారేతర స్వరయుత యకారస్థలము లెల్ల విరోధించును గదా.

(౫౦౭)—బాలసరస్వతియుఁ బ్రకృతసూత్రమునకు నెత్వాత్వముల సందేహమును నిర్ణయించుటయె ప్రధానోద్దేశముగ వ్యాఖ్యచేసియున్నాఁడు.

"క్రియాను = క్రియాపదములందు, భూతార్థద్యోతితమ్ = భూతార్థములందుఁ గనుపించునదియు, ఆద్యగమ్ = నామాదినుండునదియు, నగు యకారమును వినా = వినాగా, సర్వః = సమస్తమైన, యః = యకారము, అత్ = తలకట్టనుట. చనియె వినియె నను నివి మొదలగు క్రియాభూతా

వికృ: —భావి క్రియాసు యస్య స్యా, దేత్వ మేవ ప్రయోగతః
డోలా భూషో త్తరీయాణి, వినైత్వం నాస్తి మధ్యమే॥

రసిత యకారములును యెలమి, యేమి, యేలాగు, యెచటికి, యెంతయును, నివి మొదలయిన నామాది యకారములను వినాగా మిగిలిన యకారము లన్నియుఁ దలకట్టుగాఁ దెలియునది. ప్రాణతః = అచ్చుకంటె, పరమ్ = పర మైన, ప్రాణమ్ = అచ్చును, యశ్రుతిమ్ = యకారము వినఁబడుదానిఁగాను, లఘుయమ్ = లఘుయకారముఁగాను, ఆర్యాః = పెద్దలు, ప్రవదంతి = పలుకు దురు - (బాలసర. 17-18. సూత్రముల వ్యాఖ్య.)"

అకారమేగాక, 'ఆ, ఉ, ఊ, ఒ, ఓ, ఔ, (ఐ)' అను నచ్చులతోఁ గూడిన సంహితాగమ యకారములెల్ల (అదియా, అదియు, అది యూరు, మొద) లఘు యకారములె నై యుండఁగాఁ బయికీతిని "మిగిలిన యకారము లన్నియుఁ దలకట్టుగాఁ దెలియునది" అని వ్రాయుట దక్కిన స్వరముల చోట సందేహము గలుగదను తలంపున 'అకారమును' మాత్రమట్లు వక్కా ణించెనని తోఁచక మానదుగదా. అట్లు కానిచో 'చెయిది, చెయువు, చేయు ట,' మున్నగు చోటులందెల్ల యకారము తలకట్టు గలదనియే యాతఁడసం గతముగ వ్రాసె ననవలసి వచ్చునుగదా.

(౫౦౮)— ప్రకృత సూత్రము నప్పకవి తెల్గించుటలో సయిత మిట్లు దీనిని సందేహ నిర్ణయ విషయకముగనె యెంచి యున్నాఁడు.

"అద్యః క్రియాసు భూతా ద్యర్థ సముద్ద్యోతినం వినా సర్వః".

సీ. ఆంధ్రోక్తి మొదల నాద్యంతస్థ ముండదు ప్రాణమై యది గనుపట్టుఁగాని।
నుడుగుల నడుమను గడను యాకెందును దలకట్టు దక్క నెత్వంబులేదు।
యాను భూతాది క్రియాద్యోతితములఁ జూపట్టు నెత్వము దలకట్టుగాదు।
తలకట్టు వక్రముల్ దాల్చు నీ రెండును సలఘు యకారంబు లనఁగఁ బరఁగు॥
(అప్పకవీయము. ౨ ఆ. ౧౭౫ ప.)—

("ఆంధ్రోక్తి మొదల నాద్యంతస్థ ముండదు" అను విషయమును, "భూతాద్యర్థ సముద్ద్యోతిన" మ్మను చింతామణి పాఠాంతరమును ముందు విమర్శింపఁ బడును.)

(౫౦౯) వ్యాఖ్య:—భావీత్యాది:— అథర్వణాచార్యుఁడును 'అద్య' ఇత్యాది చింతామణి కారిక యకారము మీఁది యెత్వాత్వములను నిర్ణ యించుచున్న దనుతలంపుతోనె దానిని వివరించుచుఁ జింతామణిలోఁ జెప్పఁ బడని పరిశిష్ట విషయములను జూపుచున్నాఁడు.

భావి క్రియాసు = భవిష్యదర్థక క్రియలందలి, యస్య = యకార మునకును, ప్రయోగతః = పోయెదను, పోయెదు, పోయెడి మున్నగు

ప్రయోగములవలన, ఏత్వమేవ = ఎత్వేమి, స్యాత్ = అగును - పోయదను మున్నగు రీతిగల వాడుక లపభ్రష్టములనుట. భావిక్రియలలో "చేయుదును, పోయుదువు" మున్నగు నుత్వవిశిష్ట యకారములు సైతము వెలయు చున్నను, నచట సందేహము కలుగదనియు 'ఎత్వాత్వ' సందేహ విషయము నందే నిర్ణయించుట యావశ్యకమనియుఁ దలంచి యీరీతిని జెప్పెననుటకు సంది యము లేదు గదా. ఇక్లి నామములందును నెత్వాత్వ సందేహ నిర్ణాయ కముగా సూత్రించుచున్నాఁడు.

(౫౧౦) వ్యాఖ్య - డోలేత్యాది - డోలా = డోలార్థకమగును ఉయ్యేల శబ్దమును, భూషా = భూషాశబ్దార్థకమగు, తాయెతు శబ్దమును, ఉత్తరీయాణి = ఉత్తరీయ శబ్దార్థకమగు పయ్యెదశబ్దమును, వినా = విడువఁగా; మధ్యమే = నామపద మధ్యభాగ గత యకారము మీఁద, ఏత్వమ్=ఎత్వము, నాస్తి = లేదు. 'ఉయ్యాల, పయ్యాద' అను రూపములు సైత మధర్వణుని నాఁటికిఁగవి ప్రయోగ గౌరవము నందలేదని యెఱుంగునది.

తర్వాత భాస్కర శ్రీనాథాదు లట్టివాడుక పదములకును గ్రాంథికతా గౌరవమును బ్రసాదించిరి. అట్టి ప్రయోగములను జూచికొనక ముద్దరాజు రామనాదులు పయి వికృతి వివేక కారికను బండితి పరంపరాయాతముగా విని స్వగ్రంథములందుఁ దద్విషయములను సూత్రించుటయుఁ దరువాతి కూచి మంచి తిమ్మకవి యట్టివారి సూత్రముల కతిచారమును జూపుటయు సంభ వించెను.

తే. తాయెతులు నుయ్యేలయుఁ బయ్యెదయును దక్కఁ।
గలుగ దెత్వంబు మధ్య యకారమునకుఁ।
దుదిని క్రియఁ దక్క నెత్వంబు గలుగ దాది।
నత్వ మొందదు దెలుఁగున నబ్జనాభ. ... ... (కవిసంజీవని)

తే. తాయతులు నుయ్యాలయుఁ బయ్యాదయు ననంగ ఁ।
గలుగ దత్వంబు మధ్య యకారమునకు।
ననుచు మును ముద్దరాజు రామన వచించెఁ।
గాని యత్వంబు గృతులందుఁ గలదు శర్వ.

ఉయ్యాల యని 'అత్వము' వచ్చుటకు—

సీ. గీ. ... ...। అబ్జనాభుని తూఁగు టుయ్యాలలు గంటె।
... ... (భీమ ఖండము.)

క. ఉ। య్యాల నూఁపూచుఁ బెనుపఁ దొడఁగె నావర శిశువున్. (కళా)

శా. ఉ। య్యాలో జొంపము లంచు: బాడుదురు భిల్లాంభోజ పత్రేక్షణల్.
(చాటుధార)

చ. కదరినవేఁడి బాష్పములు... ... ...ప।
య్యెద దడియంగఁ గానఁబడె నంచిత నిర్మల రత్నభూస్థలిన్.
(భాస్కరరా. సర్వలక్షణసార సంగ్రహము ౧ ఆ. ౧౯౫-౧౯౬)

(౫౧౧)—తిమ్మకవికిఁ బూర్వుఁడె యయ్యు నప్పకవి, పయి రీతిని బ్రయోగ విశేషములను వెదకి యుదాహరింపలేదు. మఱియు వానిలో వక్రస్థితియున్న మాట నిజమె యనియుఁ జెప్పెను. కాని,పయి శబ్దములు సమాన పదములు గాననియు సమాస పదములనియు నక్కారణమున నామపదమధ్యమున నెచ్చటను నెత్వ విశిష్ట యకారము గలదని యంగీకరింప నక్కఱలే దనియు నీ క్రిందిరీతిని వ్రాసియున్నాఁడు

తే. గీ ధరణి నుయ్యాల పయ్యెద తాయెతులను।
గల యకారంబులకు వక్రములు నిజంబు।
ముద్దరాజు రామన వాని మూఁటిని బద।
మధ్య యాలని చెప్పె నిమ్మాట మిథ్య. ౧౫౪

తే. గీ. ఊఁచు నెల కా కగుటచేత నుయ్యె లయ్యెఁ।
బయిని నెద కున్కి వక్రోక్తిఁ బయ్యె దయ్యెఁ।
దల్లి కాపునకై కట్టఁదగిన యెత్తు।
తేలఁబల్కఁగఁ దాయెతు ద్రేశ్యమునను. ౧౫౫

వ. హేలా శబ్దమునకుఁ దద్భవము'ఏలా. అదికుఱుచ కాకువు చేయఁగా హ్రస్వముగాఁ బల్కిన 'ఎల' అయినది. హృదయ శబ్దమునకుఁ దద్భవము 'ఎద' ఆయెను. దానికి... ...వక్ర సమాసము పయ్యెద యాయెను.

('ఎదపయి = పయ్యెద' అనుటయె వక్రసమాసము.)

ఎత్తులనఁగా దక్షిణదేశమున దండ లనిపేరు. దానిజడ్డను దేలఁబలికిన 'ఎతు'లాయెను. తాయి యనఁగాఁ దల్లి. ... ...

అట్లుగనుక శబ్దాదినున్నవి అచ్చులుగాని హల్లులుగావు. సంధిచేతను లఘు యకారములైనవి. ఇవి మూఁడును బ్రత్యేక పదములుగాని, యేకపద ములుగావు. వీనిని దెలియక ముద్దరాజు రామన, కవిలోకసంజీవనిలోను జెప్పి కొనిన పద్యము. ... ... (అప్పక. ౨-ఆ-౧౫౬.)

నిక్ష:—ఆ ద్య్వవర్ణాన్తు హ త్త్వేన సగృహ్యాంతే కదాపిచ
ప్రాణాత్ప్రాణో లఘు ర్యః స్యాత్ స హల్పాచ్చ క్వచి ద్భవేత్
చే ద్యత్వం తస్య కల్ప్యం స్యాత్

అప్పకవి చేసిన యీ యాక్షేపణము ముద్దరాజు రామన మాట య టుండఁగా నథర్వణుని దాఁకుచున్నది. అప్పకవి చెప్పిన యవయావార్థము లొకప్పుడు సరియే యని యంగీకరించు పక్షమున నయితము, 'ఎల' శబ్దము హేలా శబ్దార్థముతోడను, 'ఎతు' శబ్దము రతిబంధార్థముతోడను దెలుఁగు నఁ బ్రసిద్ధములయి యుండమిం జేసియు "పయి+ఎద" 'తాయి+ఎతు' అను జంటల సంధులు తెనుఁగు వ్యాకరణములలోఁ బ్రసిద్ధములై యున్న సంధి సూత్రములచే సాధించుట కవకాశము లేమింజేసియుఁ గ్రమముగ 'పయ్యెల, పయ్యెద' అనురూపాంతరములు వెలయుటంజేసియు వానిని బ్రత్యేక ప్రసిద్ధ ములగు రెండేసి శబ్దముల జంటలనుగాఁ జెప్పుటకు వలనుపడదుగాన, నీవిషయ మున నథర్వణాదుల కక్షతను గల్పించుట సరియైయున్న ట్లగపడదు. ఏకపద మనఁగా సమాసము గాన నవి యేకపదములు గావనుట బొత్తిగా సరిపడదు. ప్రత్యయాగమాదులు నయిత మొకప్పుడు శబ్దాంతరములయి యుండెడి వనెడి శబ్దతత్త్వ శాస్త్రజ్ఞ సిద్ధాంతము చొప్పున సమానపదములు సైతము ప్రత్యేక శబ్దములజంటలె యని యంగీకరింపక తీరమింజేసి యప్పకవి సమానపదము లనుకొనుచున్న 'పోయెను, పోయెదను' మున్నగునవి సైతము ప్రత్యేకశబ్ద మేళనసిద్ధములే యని యంగీకరింపక తీరదుగదా.

ఇంక నప్పకవి యనుకొన్నటు లవి పృథక్ఛబ్దములె యనుపక్షమున నాంధ్ర దేశీయోచ్చారణమున నాద్యంతస్థాదులుగనె యుండఁదగియుండుటం జేసి యాతఁడను నట్లవి యఁకారాది పదములనియు సంధివేళను వాని మొదట లఘుయకారము నిల్చునవియుఁ జెప్పి నన్నయభట్టును సైతమాక్షేపించుటకు వీలుపడదు గదా. ఆపక్షమున నవి యలఘు యకారాదులే యనియు సంధి వేళను "సర్వత్రాజ్యదత్యాది చింతామణి సూత్రముచేత నట్టి యలఘు యకారము లోపించుననియుఁ జెప్పుటలో ననుపపత్తి యేమియు లేదుగదా.

(౫౧-౨)వ్యాఖ్య-ఆ ద్యవర్ణా స్త్వి త్యాది:—

వ్యవహారమున సంధివశమున సంహితాకార్యముగా వచ్చిన 'అత్వావిశిష్ట పదాది యకారము లావయవికములు కామింజేసి యలఘు యకారము లనిపిం చుకొనఁజాలవనియు నవి లఘు యకారములనఁదగు ననియుఁ జెప్పుచున్నాఁడు. ఆది = అచ్చాంధ్రశబ్దము మొదటనున్న అ వర్ణాస్తు. 'అ, ఆ,' వర్ణములు సంహితాకార్యభూత యకారవంతములయినను, కదాపిచ = ఎట్టియెడలనైనను

హాల్త్వేన = హల్లుగాననుట, నగృహ్యంతే=గ్రహింపఁబడవు. ప్రాణాత్ =స్వరముకంటెఁ బరమైన, ప్రాణః=స్వరము, లఘుః, యః, స్యాత్ =లఘు యకార యుక్తమగును. సః =ఆ లఘుయకారము, క్వచిత్ = ఒకప్పుడు, హల్ భవేత్ =హల్లుగ నుపయోగింపఁబడవచ్చును. క్వచిచ్చ=ఒకప్పుడు, అచ్చభవేత్ =స్వరముగనే యుపయోగింపఁబడును. చేత్ = అట్లు లఘుయకారమయినపుడు, తస్య = దానియొక్క, యత్వమ్ = యకారరూప హల్త్వము, కల్ప్యంస్యాత్ =కల్పింపఁదగిన దగును. శబ్దసిద్ధము కాదని భావము. అనఁగా సచ్ఛాంద్రపదాది నున్న స్వరము స్వరపరకత్వమున యకారవంతమయినను నట్టి యకారము చ్చారణ సౌకుమార్యార్థ కల్పితమెగాని పదాది యకారమనిపించుకొనదని భావము.

"ఆయతి వసుశోభ నాకృతీత్యాది స్థలములలో "ఆ+అతిప" అనియు, 'ఆ+యతి' అనియు ఛేదమగుటంజేసి యచటి కల్పిత యకార మొకయర్థమున స్వరముగనే వాడఁబడినను నర్థాంతరమునఁ బదాది హల్లుగఁ బరిగణింపఁబడి నదిగదా. అట్లయినను నది యర్థాంతరమున నాగమభూతమె యగుటంజేసి యాచ్ఛికావయవిక పదాది యకార మనిపించుకొనదని తాత్పర్యము.

(౫౧౩)—పయి యథర్వణ కారికలోని "ప్రాణాత్ ప్రాణో లఘుర్యః స్యా" త్తనెడి దానికిఁ బ్రాణముకన్నఁ బరముగనున్న ప్రాణమె యనఁగా స్వరమె లఘు యకారముగాఁ బరిగణింపఁ బడునని యర్థముచేసి యచట యకారాగమమును జేయనక్కఱలేదనియు నచటి స్వరమందే లఘుతర యకార శ్రుతి గల్గునుగాని యకారమును వ్రాయ నక్కఱలేదనియుఁ "యశ్రుతిమార్యాల ఘుయం ప్రవదంతి ప్రాణతః పరం ప్రాణ" మ్మనెడి చింతామణి కారికలోని శ్రుతిశబ్దస్వారస్యముచేత సైత మీయభిప్రాయము రూఢమూలమగుచున్న దనియుఁ బయి బాలసరస్వతీయములోని "అద్యః క్రియాస్వీత్యాది కారిక టీకయందలి "యః=యకారము, అత్ =తలకట్టనుట; చనియె విసియె నను నివి మొదలగు క్రియాభూతార్థసిత యకారములును ... వినాగా మిగిలిన యకార లన్నియుఁ దలకట్లుగాఁ దెలియునది" అను పఙ్క్తులను బట్టి యట్టి లఘు యకారము తలకట్టనుటచే 'అ'కార రూపమె యను నభిప్రాయము బలపడుచున్న దనియు గీర్తిశేషులగు కళాప్రపూర్ణ వేదము వెంకటరాయ శాస్త్రుల వారి విసంధి వివేక గ్రంథాశయముచొప్పునఁ జెప్పుట సరికాదు.

హాలంతరముపై నిల్చినప్పుడే 'అ' కారము తలకట్టనిపించుకొనును గాన బాలసరస్వతీయ టీకలోని 'తలకట్టనుట' అను దానికిఁ దలకట్టుగల యకారమనుట' అని యర్థము చెప్పకతీరదు. ఇంతయేల! "యవలు ద్వివిధములు. అచ్చుమీఁది యచ్చునకు వచ్చిన యకారము లఘు యకారము. ప్రథమాంత

ముమీఁది పకారమున కాదేశముగా వచ్చిన వకారము లఘువకారము'' అని యిట్లు నాన్యేషామిత్యాది సూత్రవ్యాఖ్యలో యకారస్థితిని బాలసరస్వతి కంఠోక్తముగ వక్కాణించియే యున్నాఁడు. మఱియు లఘుయకారమును లిపిలోఁజూపనపుడు "అ+అది = అయ్యది" మున్నగువాని లేఖనమెట్లు పొసఁగును? ఇంతియగాక, పైనుదాహరించిన "ఆయతిన సుశోభనాకృతి" అనుచోటి శ్లేషార్థము లెట్లు సుఘటితము లగును? మఱియు లిపియుచ్చారణస్థ ధ్వన్యనుమాపకత్వమె ప్రయోజనముగాఁ గలదగుటంజేసి యశ్రుతి గల్గునపు డద్దానిని లేఖనమునఁ జూపుట యావశ్యకముకాదా? కావునఁ జింతామణి సూత్రములోని యశ్రుతిశబ్ద స్వారస్యముచే నచటి యకారశ్రుతి లఘుతరమై యుండునని మాత్రమె గ్రహింపనగును. ఇట్లె ప్రాకృత వ్యాకరణ కర్తలును యశ్రుతి శబ్దమును వివరించి యున్నారు.

'యశ్రుతిరః' ౧-౩-౧౦) ప్రాయో లుగిత్యాదినా, కాదీనాం లోపే సతి యోవశిష్యతేఽవర్ణః సః అవర్ణాత్పరో లఘుప్రయత్నతర యకారశ్రుతిర్భవతి. (ఆగవో = ఆయవో) ప్రాకృతపుస్తకములలో నెతి మిట్లు యకారము వ్రాయక "ఆ అవో" అనురీతిని వ్రాయుట నిర్మూలమె యనుటకు సందియము లేదు. చండకృత ప్రాచీనవ్యాకరణమున "యశ్రుతి" అని చెప్పక యత్వమె యాదేశముగ విధింపఁబడెను. మఱియు, నిందులో 'అ' వర్ణద్వయ స్వరసంహితలో మాత్రమె యకారము వచ్చునని చెప్పఁబడలేదు. అవర్ణపూర్వకత్వమాత్రమున 'క' కారాదుల కోట యకారాదేశము విధింపఁబడెను.

"యత్వ మవర్ణే" (చండ. వ్యంజనవిధాన ము. ౧౦ సూ.) "ఏకారవర్గతృతీయయో రవర్ణే స్థితయోః, ఏకే యత్వం భవతి. కాకః=కాయో. నాగాః=నాయా. ..."

అహోబలపతియు నీ విషయమునఁ దెనుఁగులో యకారాగమము వచ్చునని యే వ్యాఖ్య చేసియున్నాఁడు. "క్రియాసు భూతార్థప్రకాశకం నామాద్యగం చ యకారం వినా, యః, అత్=కారో వా భవతి" (అహో. ౧౫౦ పుట.)

అకారవత్త్వార్థము సులభముగా నుండునని నేను 'అద్యః'' అనుదానిని సమాసపదముగ వ్యాఖ్యచేసితిని. అట్లయినను, అత్ = అకారో వా , అను నహోబలపతి వ్యాఖ్యయు సరియే యగుఁడగును. చింతామణికర్త స్థలాంతరమున నిట్టి ప్రయోగమును జేసియున్నాఁడనుట తీరదు. "అద్దంత్య స్తాలవ్యశ్చ ద్వ్యక్రః" (అం. చిం.)

(౫౧౮):—"అద్యవర్ణాస్తు ..." అను కారిక నహోబలపతి పయిరీతి నర్థముచేసికొనలేదు. పదాది యకారము తెల్గున నమ్మతముకాదని యథర్వ

ణుని సిద్ధాంతముగ నంగీకరించెను. "వికృత్యాదిగతో యోత్ర। స్యాచ్ఛబ్దాంతరయోగతః। ప్రాణమాత్రావశేష స్స్యా। దత్ర శ్రీకవిసమ్మతేః" అని యిట్లు ధర్వణుఁడు శ్రీకవిమతమును వివరించి యుండుటచేత నయ్యాది పదాది యకారమధర్వణమతము కాదను పక్షమునకు బాధకముకాదని సమర్థించుకొనెను.

"అప్పకవి పుస్తకేతు "అద్యః క్రియాను భూతాద్యర్థ సముద్ద్యోతినం వినా సర్వః ఇతి పాఠః స్థితః. ఆదిశబ్దేన పోయెదన్ చనియెదన్ ఇత్యాదావేత్వం సిద్ధమ్. పూర్వపాఠే త్వేత న్నగృహ్యాతే; కల్పనాగౌరవ మతీ వాపద్యతే; నచోచ్చారణ లాఘవమేన తస్య ప్రయోజనమ్, తదర్థం కల్పనా గౌరవ మంగీకార్యమితి వాచ్యమ్. తదభావేపి బాధకాభావేన తదపేక్షయాఽతికల్పనా గౌరవస్యానుచితత్వాత్. ఆద్యవర్ణాస్తు హాత్త్వేన నగృహ్యంతే కదాపిచేత్యధర్వణాచార్యస్య స్వసిద్ధాంతవచనాచ్చ. తస్మాదప్పకవి పుస్తకపాఠ ఏవ సాధురితి ప్రతిభాతి. సర్వత్రాజ్వ త్కార్యమితి సూత్రంతు తత్పుస్తకే నదృశ్యత ఏవ తేన 'ఎవ్వఁడు' ఇత్యాదా యత్వమాదా న పండిత హృదయంగమమ్. కించ 'వికృతి పదాదా ప్రథమాంతస్థ తృతీయానునాసికా న స్తః। క్వచిదపి న స్త ఉదోతౌ దంతోష్ఠభవస్య వికృతి శబ్దాదా' ఇతి చ తత్పుస్తకే స్థితమ్."

(అహో. ౧౫౫-౧౫౬ పుటలు.)

ఈ సందర్భమున నహోబలపతి బొత్తిగ 'ప్రమాద' పడిన ట్లగపడుచున్నది. అప్పకవిపుస్తక పాఠము చింతామణి కర్త్రభిప్రేత మగునా? కాదా? యను విచారణమే చేయలేదు. ఆ పాఠము బాలసరస్వతికి లభించిన చింతామణి పాఠమునకన్న యుక్తముగా నున్నదని మాత్రమె చెప్పుచున్నాఁడు. అట్టి యుక్తతను సాధించుటలో నాధారముగఁ జూపిన "ఆద్యవర్ణాస్త్వి"త్యాద్యధర్వణ వచనము నా వ్రాసినరీతిని సమన్వయింపఁదగి యుండుటచేతనది బాలసరస్వతీయ పాఠమున కనుకూలమె గావున, నది యప్పకవికి సాధకము కానేరదుగదా. ఉచ్చారణ లాఘవము నపేక్షించి కల్పనాగౌరవము నంగీకరింపనగు ననెడి కోటి నెత్తియు దానిని సరిగ వారింపకయే విడిచెను. లోక వ్యవహారమే భాషాస్థితిగ్రహణమున కాధారమై యుండుకాలమున 'యెవ్వఁడు' మున్నగు రీతిని వాడుకలో బదాది యకారము ప్రసిద్ధమై యుండఁగా ద్రావిడ భాషాంతరములలో నయితము వెనుక వ్రాసినరీతి నట్టియెడల యకారస్థితి రూఢమై (౫౧౭. వి)యుండఁగా నట్టిస్థితి నంగీకరించి సంధికాలమునఁ బ్రయోగములలో నయ్యాది యగపడమింజేసి తల్లోపముసూత్రించుట యుక్తముగాని ప్రక్రియాలాఘవమునకయి యెఱిఁగిన సహజస్థితికి విరుద్ధముగఁ బ్రక్రియాకల్పనముచేయుట యుక్తముకాదు గదా. మఱియు నప్పకవి పుస్తకములో 'సర్వత్రాజ్వది"త్యాది కారికలేదని యహోబలపతి వ్రాయు

టయు వింతగనె యున్నది. అప్పకవీయనులో సర్వత్రాజ్వాదిత్యాది కారికయు దాని కాతఁడు స్వమతానుకూలత ఘటింపఁగోరి మార్గాంతరమునఁ జేసిన వివరణమును వెలయుచునే యున్నవి. అప్పకవీయ పాఠ విచారణ యుక్తాయుక్తతలు ముందు విపులముగ విమర్శింపఁబడును.

మఱియు "సర్వ త్రాజ్వత్వాచార్య మితి సూత్రంతు తత్పుస్తకే న దృశ్యత ఏవ" అను వ్రాతను బట్టి చూడఁగా నట్టి 'సర్వత్రా జ్వది'త్యాది కారికయుఁ పదనుకూలమగు "ఆద్యః క్రియా స్వి"త్యాది ప్రకృత సూత్రములోని "ఆద్యగమ్" అను దళమును జింతామణి కర్తృకృతములు కావనియు నహోబలపతి తలంచినట్లు ధ్వనిత మగుచున్నది. ఆ పక్షమున నాతఁడనుకొన్నట్లు శ్రీ కవిమతముచేతనయినను నధర్వణుఁడు సంధివేళలోఁ బదాది యకార లోపమును "వికృత్యాదిగతో యోత్ర! స్యా చ్ఛబ్దాంతర యోగతః! ప్రాణ మాత్రా వశేష స్స్యా దత్ర శ్రీ కవిసమ్మతేః॥"(అహో, ౧౫౨ పుట) అని యిట్లు సూత్రింపవలసిన ప్రసక్తి యేమో తెలియరాకున్నది. ఇంతియ కాక యప్పకవీయ పాఠమే చింతామణి కర్తృకృతమను పక్షమున "భూతాద్యర్థేత్యాది శబ్దను"చేతనే 'పోయెద' నిత్యాది భావిక్రియాకథనము లభించుచుండఁగా "భావిక్రియాను యస్యస్యా! దేత్వమేవ ప్రయోగతః" అని యధర్వణుఁడు క్రొత్తగాఁ బూరించునట్లు సూత్రింపనేల? అట్లె యప్పకవీయ చింతామణిలో "వికృతి పదాదౌ ప్రథమాంతస్థ తృతీయానునాసికానన్తః" అని యుండుటయే నిజమైనపు డధర్వణుఁడు మరలఁ బునరుక్తముగ "ఆద్య వర్ణాన్తు పూర్త్వేన న గృహ్యంతే కదాచిచ" అను కారిక నహోబలపతి యనుకొన్న యర్థముతో సూత్రించి యుండుట యెట్లు పొసఁగును? అట్లె "వికృత్యాదౌ భవేన్నణః" అనుదానిని సైత మధర్వణుఁడు సూత్రింపనేల ?

పయి సందర్భమును బట్టి యధర్వణుని నాఁటికిఁ జింతామణిలో "అద్యః క్రియాస్వి"త్యాది ప్రకృత సూత్రములో 'ఆద్యగమ్, అను దళమును "సర్వత్రా జ్వత్వాచార్య" మిత్యాది కారికయు వెలయు చుండెడివనియు "భూతాద్యర్థ సముద్ద్యోతిన" మ్మను పాఠమును "వికృతి పదాదా వి" త్యాది కారికయు నర్వాచీనముగఁ బ్రక్షిప్తము లయ్యెననియుఁ జెప్పుటకు సందేహము లేదు.

వెనుక వివరించిన రీతిగ "ఆ ద్యవర్ణాస్త్వి" త్యాది కారికకు "ఆద్యగమ్మ"ను చింతామణి పాఠమునకు నవిరుద్ధముగ నర్థము సందిష్టపడియుండుటం జేసి యధర్వణునకు పదాది యకార నిషేధ తాత్పర్యము గలదని కల్పించుటకుఁ బ్రసక్తిలేదు. అధర్వణుఁడును సర్వత్రాజ్వాదిత్యాది చింతామణి కారికకు ద్రుతపూర్వక సంధిలోఁ బదాది యకారము స్వర సదృశమగునని

యర్థము చేసికొన్నవాఁ డగుటచేత ద్రుతపూర్వకత్వమునందే గాక, ఉకారాది పూర్వకత్వమునందును సజ్వత్త్వాతిదేశము 'అతఁడేడి' మున్నగు స్థలములలో నావశ్యక మగుటంజేసి శబ్దాంతరయోగమాత్రమునఁ బదాది యకార లోపమును "వికృత్యాదిగతో యో త్రే"త్యాది కారికచే సూత్రించి సవరించెనే గాని పదాది యకారస్థితి మతాంతర విషయమనుట కద్దానిని సూత్రింపలేదు. ఇట్లివి విభిన్నవిషయకము లగుటచేతి "ఆ ద్యవర్ణాస్త్వి"త్యాది కారికయొక్కయు "వికృత్యాదీ" త్యాది కారికయొక్కయుఁ బ్రణాళినిఁ బరిశీలించునపు డవి మతద్వయోపన్యాస తాత్పర్యకములని యెవ్వరికేని తోఁచనేరదుగదా. 'ఆ ద్యవర్ణాస్త్వి'త్యాది కారిక "అద్యః క్రియాస్వి"త్యాది సంజ్ఞా పరిచ్ఛేదస్థ కారికకు సవరణమై యుండఁగా వికృత్యాదీత్యాది కారిక "సర్వత్రాజ్వది"త్యాది సంధిపరిచ్ఛేదస్థ కారికకు సవరణమై యున్నది. మఱియు సధర్వణుఁడు శ్రీకవిమతము నాదరించి యద్దానిని మతాంతరముగా నంగీకరించి వికృత్యాదీత్యాది రూపమున సూత్రించునపుడు "ఆద్య వర్ణాస్తు హా త్త్వేన సగృహ్యాంతే కదాపిచ" అని ఇట్లు "కదాపిచ" అనుచు నత్యంత నిరాకృతిని జేసి యుండఁడు గదా.

(౫౧౫)—అప్పకవియో యాతనికిఁ బూర్వులో యహోబలపతి వలెనే స్థూల దృష్టిని బరిశీలించి పదాది యకారము నంగీకరించు "ఆద్యగ"మ్మనుపాఠమును, దీనివేసి "భూతాద్యర్థసముద్ద్యోతి న"మ్మని సవరించి వికృతి పదాదావిత్యాది పాఠాంతరమును సైతము స్వాభిప్రేతోపపత్తి ప్రదర్శనార్థముగఁ జొనిపిరని గ్రహింపవలయును. కానియీప్రక్షిప్తకల్పనమునకు విరుద్ధమయియున్న 'సర్వత్రా జ్వ'దిత్యాది కారిక సహోబలపతితలంచినట్లు తీసివేయక దానికి మార్గాంతరమున సప్పకవి యర్థముచేసియు నున్నాఁడు. పదాదిని యకారము లేదనుట గ్రాంథిక భాషా విషయ మనియు, సర్వత్రా జ్వవిత్యాది సూత్రము వ్యవహారమునఁ బదాది నగపడుచున్న యకారము సంధికాలమునఁ గ్రాంథిక భాషలో లోపించునని చెప్పుచున్నదనియు 'వ్రూరు' మున్నగు చోట్లులందలి వకారము వలెన'యెవరు'మున్నగు చోటులందలి యకారమును బ్రత్యేక ప్రయోగమున వ్యవహారస్థమై యున్నను సంధివేళ నట్టి వకారమువలెనే యకారమును నగపడమింజేసి యట్టి వ్యావహారిక వకార యకారములు గ్రాంథిక భాషలో నంగీకరింపఁబడ నేరవనియు నట్టి విషయమునే "వికృతి పదాదౌ ప్రథమాంతస్థ తృతీయానునాసికౌ న స్తః । క్వచిదపి న స్త ఉదోతౌ దంతోష్ఠ భవస్య వికృతి శబ్దాదౌ" అను కారిక చెప్పుచున్న దనియు, నిట్లు వికృతిపదాదా విత్యాది కారికకును సర్వత్రా జ్వదిత్యాది కారికకును సాం

గత్యము నప్పకవి కల్పించిన ట్లాతని యీ క్రింది యాంధ్రీకరణమువలన విశద మగుచున్నది.

ఉ. ఆరయ వైకృతోక్తులఁ బదాదుల యందు యకార ముండదా ।
తీరునఁ బల్కు వ్రాఁతి గణుతింపఁగ నచ్చగు దాని డాఁపలన్ ।
నీరజనాభ నాంతములు నిల్పిన నచ్చటఁ బ్రాణసంధి చె ।
న్నారు నితండు చైద్య వసుధాధిపు నేపడఁగించె నేఁడనన్.

(అప్ప. ౫ ఆ. ౮౦ ప.)

క. శృంగాత్య వక్రయుగముల। సాంగత్యము వాసి నాంధ్రసంస్కృతములనా।
దిం గలుగి వట్టి వ్రాఁత ధ । రం గలయు ద్రుతాంతములను బ్రాణము లట్లన్.

కం. ముంగా మురుగులు నాలుగు ।
నుంగరములు మూఁడు నేఁడు నోడ్డాణంబుల్. (అప్ప. ౫. ఆ. ౮౨-౮౩ ప.)

ఇట్టి యప్పకవీయ సమన్వయ మంతమాత్రమును సరికాదు. వ్యావహారికపదములను మూలముగా గ్రహించి వానినుండి గ్రాంథికరూపములను సాధించు ప్రక్రియ చింతామణిలోనే గాక యే వ్యాకరణమునందును లేదు. రాముఁడుచేత మున్నగు వ్యావహారికరూపములను మూలముగాఁగొని రాముని చేత మున్నగు గ్రాంథికరూపములను సాధించుట యదృష్టచరము. మఱియు నట్టి యప్పకవీయ పద్ధతియే చింతామణికర్త్రభిప్రేతమైనయెడల నప్పకవివలెనే యాతఁడును 'సర్వత్రాజ్వద'త్యాది సూత్రముచే 'యెవరు' మున్నగు శబ్దములలోని యకారమునకు సంధివేళను లోపమును సూత్రించినట్లె వూరు మొదలగు శబ్దములలోని వకారమునకు సైతము సంధిలో, లోపమును సూత్రించి యుండఁడా ?

(౫౧౬):—ఇఁక 'వూరు' మొదలగుస్థలములం దెల్లఁ బదాది వకారము వ్యవహారస్థమై యున్నను సంధివేళల నిలువమిం జేసి పదావయవముగా నంగీకరింపఁబడలేదో యట్లే 'యెవరు' మున్నగు చోటులందు సైతము పదాదిని వ్యవహారస్థమైయున్న యకారము సంధివేళ నిలువనికారణమునఁ బదావయవముగా నంగీకరింపరాదని శంకింపరాదు. ఈ విషయమున యవలకుఁ గొంత సామ్య మున్నను గొంత భేదమును వెలయుచున్నది. లోకవ్యవహారమును బట్టి శబ్దములను గ్రహింపక తీరకున్నను యథాస్థితముగా వ్యావహారిక స్థితిని గ్రహించుటకును వలనుపడదు. ఆ విషయమున వైయాకరణులు కొన్ని నియమములను బాటించుట సంప్రదాయమై యున్నది. 'ఒకయూరు' మున్నగు

స్థలములందు వూరుప్రభృతి శబ్దముల వకారము నిలువకుండుటయేగాక యాచోట యకారము నిల్చుచున్నది. 'యెప్పుడు' మున్నగు స్థలములలోని పదాది యకారమన్నవో 'అదియెప్పుడు,' మున్నగురీతిని సంధిలో ననేకస్థలములందు నిల్చుటయు 'అదెప్పుడు, వచ్చెనెప్పుడు' మున్నగు కొన్ని స్థలములలో లోపించుటయు మాత్రమె కలదు గాని దానికి బదులుగా వేఱొక సంహితా వ్యవధాయక వర్ణము నిల్చుటలేదు. ఇంక నట్టియెడల 'అదియెప్పుడు' మున్నగు చోటులందు సయితము సహజ యకారము పోవుచునే యున్నదనియు నాగమ యకారము వచ్చుచున్నదనియును గదా చెప్పవలయును. అంతకంటె సహజ యకారమె నిల్చుచున్నదనియు 'అదెప్పుడు' మున్నగు చోటులందు మాత్రమె లోపించు చున్నదనియుఁ జెప్పుట యుక్తియుక్తము కాదా? 'అది యతఁడు' మున్నగుస్థలములందుఁ బ్రత్యేకావస్థలో 'అతఁడు' మున్నగు చోటులందు యకారస్థితి లేనందున నచట యకారాగమము చేయుటయుక్తము గాని యెప్పుడు మున్నగుచోట్ల సహజముగా నున్న యకారమును విడిచికొని వేఱు యకారాగమము చేయవలయుననుట యుక్తము కాదుగదా. పదాదియకారమువలెఁబదాది వకార మెన్నఁడును సంధివేళలందు నిల్చియుండనేరదు గదా.

(౫౧౭)—'యెవ్వఁడు, యెన్నఁడు, యేఁబది,' మున్నగు శబ్దములలో యకారోచ్చారణము గలదనుటకు, వాని పరిణామములు 'యవ్వఁడు, యన్నఁడు, యాఱై' అను నాకారములతో వెలయుచుండుటయె ప్రబలనిదర్శనమనవచ్చును. అవి 'ఎ'కారాదికములుగనే వాడఁబడియున్నచో నట్టి పరిణామములు సంభవింపనేరవుగదా.

ఎత్వవిశిష్ట పదాది యకారోచ్చారణము నాఁటిదియు నేఁటిదియుఁ గాక మిక్కిలి ప్రాచీనమై యున్నదనియు నద్దాని పరిణామము లనఁ దగునవియు వానిపరిణామములనఁ దగినవియుఁ దమిళ కర్ణాటభాషలలో నగపడుచుండుటం జేసి చింతామణికర్త యెత్వవిశిష్టపదాది యకారాంగీకారము చేయుట యుక్తమెయని చెప్పవచ్చును.

నన్నయాంగీకృత శబ్దములు.	తమిళము	కన్నడము	అర్వాచీనాంధ్ర వైయాకరణ సమ్మతములు.
యేను	యాన్	ఆమ్	ఏను
యేఱు	యాఱు ఆఱు	...	ఏఱు
యేనుఁగు	యానై ఆనై	ఆనై	ఏనుఁగు

నన్నయాంగీకృత శబ్దములు.	తమిళము	కన్నడము.	అర్వాచీనాంధ్ర వైయాకరణ సమ్మతములు.
యేఁడు	యాణ్డు	...	ఏఁడు
యేలు	ఆళ్	ఆళ్	ఏలు
యెఱుఁగు	అఱి	అఱి	ఎఱుఁగు
యేయది	యావదు యాదు	అవుదు	ఏయది
యేవారు యెవరు యేరు	యారు	ఆర్	ఏవారు
యేవాఁడు యెవఁడు	ఎవన్	ఆవం	ఏవాఁ

పయివానిలో 'ఎవణ్ణాది' రూపములు ప్రాచీనములనియు నుచ్చారణ సౌకర్యార్థక యకారయుక్తములగు నెత్వవిశిష్ట పదాది యకారరూపములు వానిపరిణామములనియు, నట్టి యెత్వవిశిష్ట యకారయుతశబ్దముల పరిణామ ము లత్వవిశిష్ట యకార ఘటిత శబ్దములనియు వాని పరిణామములు లుప్త పదాదియకారకశబ్దములనియు శబ్దతత్త్వశాస్త్ర సంప్రదాయముచొప్పున నంగీ కరింపకతీరదుగదా. 'యేఱు' మున్నగు శబ్దములందలి పదాదిస్థ తాలవ్యము లగు యకారముల మీఁద మరలఁ దాలవ్యాచ్చగు నెత్వము పలుకుటకంటె నట్టి 'ఎవర్ణము' వానియందలి కంఠ్యత మూలమున 'అ' వర్ణముగాఁబలుకుట సుఖతరముగానుండు ననుటకు సందేహములేదుగదా. ఇట్టి పరిణామమునందిన 'ఆత్వ' విశిష్టపదాది యకారములు తమిళమున దొల్కాప్పియరు నాఁటికే గ్రాంథికతావస్థ నందఁదగిన సాధు వ్యవహారస్థితి నందుటచేతఁగావలయు నాతఁ డు వాని సాధుత్వము నీ క్రిందిరీతిని సూత్రించెను.

"ఆవొ... ... ..." (తొల్. ౬౫ సూ.)

యకారము 'ఆ'కారము తోఁగూడి పదాదిని నిల్చును.

ఇట్లె 'యావదు' మున్నగువాని పరిణామములె యనఁదగు 'అవుదు' మున్నగునవి సాధువులనుచుఁ గర్ణాట వైయాకరణులును సూత్రించి యున్నారు.

పయిరీతి నెత్వవిశిష్ట పదాదియకారయుత శబ్దములెగాక వాని పరిణామములును వానిపరిణామములును భాషాంతరములలోఁ దత్తద్వైయాకరణులచేత గ్రాంథికములుగా నంగీకరింపఁ బడునపుడు చింతామణికర్త తననాఁటికి సద్వ్యవహారమునందుఁ బ్రత్యేకప్రయోగములలోను సంధిస్థలములలోను వెలయుచున్న యెత్వవిశిష్టపదాది యకారమును గ్రాంథికముగాను నావయవికముగాను నంగీకరించుట యుక్తమేయనుటకు సందేహము లేదుగదా.

(౫౧౮)— అద్యఃక్రియా స్విత్యాది సూత్రము "యెన్నఁడు = యన్నఁడు, ఆయెను = ఆయను," మున్నగు స్థలములందలి యకారాలోపరిస్థములగు నెత్వాత్వములను నిర్ణయించు తలంపున సూత్రింపఁ బడినదగుటం జేసి 'ఇత్వ' విశిష్టపదాది యకారాంగీకార మందు స్మరింపఁబడలేదుగాని తుల్యన్యాయమున, 'యిప్పుడు, యిగువది' మున్నగుచోటులలోని పదాది యకారము సైతము గ్రాంథికమనియు, నావయవికమనియుఁ జింతామణికర్త తలంచియుండునని యెన్నఁదగును. అట్లయిన 'యింద్రుఁడు' మున్నగు స్థలములందును, బదాది యకారము నంగీకరింపవలదా యని శంకింపఁజనదు. "యేధితము, యేకము" మున్నగు చోటులందువలెనే 'యింద్రుఁడు' మున్నగుచోటులందును వాడుకలో నెత్వేత్వములు యకారము మీఁద వెలయుచున్నను నవి సంస్కృత శబ్దములగుటచేతను నేఁటి యాంధ్రవ్యవహారము సంస్కృత, శబ్దగ్రహణ సాధకము కాకుండుటచేతను సంస్కృతభాషాసంప్రదాయమును బట్టి యట్టియెడలఁ బదాది యకారాభావము నిశ్చయింపఁదగి యుండుటచేతను వానిలోని పదాది యకారమును గ్రాంథికముగా నంగీకరింపకుండుట విరుద్ధము కానేరదు.

(౫౧౯)—పరిశీలింపఁగా నెత్వవిశిష్టపదాది యకారఘటిత శబ్దములకుఁ గేవలమగు 'ఎత్వ' ఘటితరూపమె మూలమనియుఁ నచటి యకారము చ్చారణ సౌకర్యార్థముగఁ జేరినదే యనియుఁ జెప్పుటలో విప్రతిపత్తిలేదు. ఈ పక్షముననిట్టి పదాదియకారమును గ్రాంథికముగా నంగీకరించునపుడు తుల్యన్యాయమున "వూరు వొకటి, వొడ," మున్నగు శబ్దములలోని యుచ్చారణసౌకర్యార్థకమె యగు వకారము మాత్ర మేల గ్రాంథికముగఁ జింతామణికర్తయంగీకరింప రాదని శంకింపఁజనదు. జన్యమాత్రము పరిణామరూపమనుటలో విప్రతిపత్తిలేనపు డిట్టి శబ్దములలో నెవ్వి పరిణామరూపములు కాకుండును? అట్లయినను దత్తత్కాల వ్యవహారస్థ శబ్ద ప్రపంచమునుండి వానివాని సద్వ్యవహార యోగ్యతావిశేష తారతమ్యములనుబట్టి తత్తచ్ఛబ్దము

లకుఁ దత్తత్కాలిక పండితకవులు గ్రాంథికతా గ్రాంథికతల నెన్నికను జేయుచుండుట సంప్రదాయమగుటంజేసి యట్టి శంక కించుకేని యవకాశము లేదు.

తెల్గులో సరళోచ్చారణము విస్తరించియున్న నేఁడుసైతము 'జల్లు' శబ్ద మసాధు వనియు 'చల్లు' శబ్దము సాధువనియుఁ దలంచుచున్నాముగదా. ఇట్టి వెన్ని లేవు?

పయిరీతిని యాయా శబ్దముల ద్రావిడభాషా చరిత్రమును బట్టియు సాధ్వసాధుతా నిర్ణయముచేయుటకు వలనుపడదు. సాధ్వసాధుతా నిర్ణయము తత్తత్కాలిక కవిపండితాధీనము మాత్రమె యై యుండును. (ప్రాచీన ద్రావిడభాషలో "అ ఇ ఉ" అనునవి ప్రాచీనతమ నిర్దేశక సర్వనామశబ్దము లనుట సర్వసమ్మతమైయున్నను, వాడుకలోని 'అదుగో, అరుగో, ఇదుగో, ఇరుగో,' మున్నగునవి యపశబ్దము లనియు, వాడుకలోలేని "వాఁడుగో, వారుగో, వీఁడుగో, వీరుగో" మున్నగు నవి సుశబ్దములనియుఁ దలంపఁబడుచుండలేదా?.)

(౫_౨౦)—వ్యాఖ్య. వికృత్యాదావిత్యాది :—వికృత్యాదౌ =తద్భవ పదాదిని, ణః = ణకారము, నభవేత్ = కాదు; ఉండదని భావము.

యకారము మీఁది యెత్వాత్వముల సందేహమును వారించు ప్రసంగమునఁ జింతామణి పదాది నత్వ విశిష్టయకార ముండనేరదని సూచింపఁగా నద్దానిని సవరించుటలో నథర్వణుఁడును యకారవిషయమును వివరించి తత్ప్రసంగవశమునఁ దద్భవముల మొదట ణకారమును లేదని చెప్పెనుగాన నిది యప్రసక్తము కానేరదు.

అథర్వణుఁడు సంస్కృతభవములగు ప్రాకృతశబ్దములను సయితము వికృతులలోనె చేర్చినవాఁ డగుటంజేసియుఁ బ్రాకృతపదాదిని వైకల్పికముగా ణకారముండుట సుప్రసిద్ధమగుటంజేసియు నట్టి ణకార మట్టి వికృతుల మొదటఁ గొండఱ వాడుకలలో నగపడుటంజేసియు నట్టి సందేహమును వారించుట కయి దీని నుపదేశించె నని చెప్పఁదగియుండుటంజేసి యీ నిషేధ మప్రసక్త మనిగాని యసంభవ విషయ నిషేధమనిగాని యనావశ్యకమనిగాని చెప్పుటకు వలనుపడదు.

ప్రాకృతభాషలలోఁ బదాది నకారము గలదనుటకుఁ బ్రమాణము:—

"ఆదేస్తువా (౧-౩-౫౩.) న ఇత్యనువర్తతే. ఆదే నకారస్య ణో వాస్యాత్. నరః = ణరో = నరో; నతః=ణఓ = నఓ;"

(షడ్భాషాచంద్రిక - ౫౫ పుట.)

"నోణః" (వరరుచి-౨ పరి. ౩ సూ.)

(చి॥) నాన్యేషాం వైధర్మ్యం।లఘ్వలఘూనాం రయోస్తు నిత్యం స్యాత్।
(వికృ) కశ్చి ద్వదతి సాంగత్యం। యతా వేవానయో స్తథా।
అవద చ్చాత్ర సాంగత్యం।ప్రాసే ష్వపి చ కశ్చన।
అనయో స్సంగతిం యస్తు। కరోతి కవితాకృతౌ।
అస్య అత్యంత దుష్టత్వా। ద్దుష్కవి స్సహి కథ్యతే॥

శ్లో॥ నివృత్తావ రయు క్తస్యే। త్యధికార స్తతఃపరమ్।
సర్వత్ర నస్య ణత్వం స్యాత్। వానం వాణం నసీ ణఈ॥
(వరరుచి కృతకాత్యాయన సూత్ర వృత్తిరూప ప్రాకృతమంజరి).
"వాదౌ" (౮-౧-౨౨౯ సూ.)

అసంయుక్త స్యాదౌ వర్తమానస్య నస్య ణో వా భవతి. ణరో=నరో (నరుఁడు.) ణఈ = నఈ (నది.) (హేమచంద్రుని శబ్దానుశాసనము.)

(౫_౧౧)—వ్యాఖ్య. నాన్యేషామిత్యాదిః—అన్యేషామ్ = రేఫవ్యతిరిక్తములగు లఘ్వలఘు య వ ల లకు, వైధర్మ్యమ్ = యతిప్రాసవిరోధము, న= లేదు; - రయోస్తు = రేఫ రకారములకన్ననో, నిత్యంస్యాత్ = అట్టి యతిప్రాసవిరోధము నిత్యముగా నగును.

ఇచటఁ బరస్పర విరోధముగల ర ఱల కేకశేషసమాస మెట్లు పొసఁగు నని శంకింపరాదు. ర ఱ లకు లఘ్వలఘుతా భేదముమాత్రమే యుండుటచే వానికి వర్ణపార్థక్యము లేమింజేసి (౧౮౭. ౨౬౮. వి) సిద్ధమగు నేకశేషము వచ్చుట విరుద్ధము కానేరదు. సూత్రములోఁ జెప్పఁబడిన వైధర్మ్యము యతిప్రాసాది శబ్దాలంకార విషయముల మాత్రమె యని గ్రహింపవలెను - ఏకశేషసమాసము భిన్నాకారకములు భిన్నలింగములు మున్నగువానికిని సమ్మతమేగదా.

"విరూపాణామపి సమార్థానామ్" వక్రదండశ్చ కుటిలదండశ్చ = వక్రదండౌ... ...'పుమాన్ స్త్రియా' (౧-౨-౬౭) హంసీ చ హంసశ్చ = హంసౌ; "వృద్ధోయూనా తల్లక్షణ శ్చే దేవ విశేషః"(౧-౨-౬౫)గార్గ్యశ్చ 'గార్గ్యాయ ణశ్చ గార్గ్యౌ... ..." (సిద్ధాంతకౌముది. ౨౦౧ పుట.)

(౫_౨_౨)—వ్యాఖ్య. కశ్చిదిత్యాదిః—కశ్చిత్ = ఒకకవి, అనయోః= ఈ రేఫ ఱకారములకు, యతావేవ = యతి విషయమునందు మాత్రమె,

సాంగత్యమ్ = మైత్రిని, వదతి = చెప్పుచున్నాఁడు; ప్రయోగించుచున్నాఁడనుట; కశ్చన = వేఱొకఁడు, ప్రాసేష్వపి చ= ప్రాసములందును, సాంగత్యమ్= మైత్రిని; అవదత్ =పలికెను; ప్రయోగించెననుట. అస్యాః = ఈ రేఫ అకార యతి ప్రాసమైత్రీఘటనము, అత్యంతదుష్టత్వాత్ = గొప్పదోషమగుటచేత, యస్తు = యే కవి, అనయోః = ఈ రేఫ అకారములకు, సంగతిమ్= మైత్రిని, కవితాకృతౌ = కవిత చేయుటలో, కరోతి = చేయుచున్నాఁడో, సః = ఆ కవి, దుష్కవిః = దుష్కవి యని, కథ్యతేహి = చెప్పఁబడును గదా. అనయోస్సంగతింయస్తు కరోతీత్యాద్యుత్తరకారిక యనుబోధమునఁ బూర్వకారికలలోని 'కశ్చిత్, కశ్చన' శబ్దములు కవిపరములెగాని లాక్షణిక పరములు గావనుచు నెఱుంగనగును.

రేఫ అకారముల యతిప్రాస మైత్రి మున్నగు నెల్లవిషయములును లఘుర్వాలఘువశ్చే' తీత్యాది సూత్ర వ్యాఖ్యానావసరమున విపులముగా విశదీకరింపఁబడెను. కాన నిట వి స్తరించి చర్చింపలేదు.

ఇది యంతస్థప్రకరణము.



న న్న యా థ ర్వ ణీ య ము.

దం త్యా తా ల వ్య చ జ ప్ర క ర ణ ము.

(చి) అద్దంత్యా స్తాలవ్య శ్చు ర్వక్ర స్స్యా న్మిథ స్సవర్ణశ్చ॥

వై యా క ర ణ పా రి జా త మ నె డు

సీ తా రా మ పం డి తీ య వ్యా ఖ్య.

VI దం త్యా తా ల వ్య చ జ ప్ర క ర ణ ము.

౫౩—వ్యాఖ్య-అద్దంత్యా ఇత్యాదిః—ఆచ్ఛాంధ్ర భాషలో, అత్ = అకారవంతమగు, చుః=చవర్గము (చకారజకారములు) దంత్యాః = దంతస్థానీయమును నగుచున్నది. వక్రః = వక్రవంతమగు ననఁగా నెత్త్వవిశిష్టమగు, చుః = చవర్గము(చకార జకారములు) తాలవ్యాః=తాలుస్థానీయమాత్రమెయగుచున్నది. అట్టి చవర్గము, మిథః = అన్యోన్యమును, సవర్ణశ్చ = యతిప్రాసాది మైత్రీరూపసావర్ణ్యము గలదియు నగుచున్నది. అహోబలపతియు "అత్ = అకారవాన్——వక్రః = ఏకారవాన్" (అహో. ౧౪౯ పుట) అనియే వ్యాఖ్య చేసియున్నాఁడు. కాని "అత్రవికృతౌ దంత్యశ్చుః చవర్గః అత్ అద్వాన్ భవతి——" అని యిట్లు "అద్వత్త్వ వక్రవత్త్వములు" విధేయములుగా నన్వయింపఁబడెను. అట్లయినను "మిథస్సవర్ణశ్చ" అను నుత్తరసూత్రములో దంత్యతాలవ్యములకు సావర్ణ్యము చెప్పఁబడుచున్నందునఁ దదనుకూలముగ నిందు దంత్యత్వ తాలవ్యత్వములకు విధేయత యుండున ట్లన్వయించుట సరళమను తలంపున నట్లు వ్యాఖ్య చేయఁబడెను.

చప్పుడు, చేప, మున్నగు నత్వవిశిష్ట చకార జకారములను బలుకునపుడు నాలుక మధ్యభాగము తాలువును దాఁకుటయేగాక నాలుకయొక్క పార్శ్వము దంతములకును, దాఁకును. చెవి, జేజే మున్నగు నెత్వవిశిష్ట చ జలను బల్కునపు డట్టి దంత్యత యుండదు. కేవలముగ నాలుకయొక్క మధ్యభాగము తాలువును దాఁకుటమాత్రమె సంభవించును? ఈ విషయ మీ వఱకు విపులముగవిశదపఱిచియె యున్నాను (విమ. ౧౫-౭). ఉకార మిద్వర్ణము గాఁగల వర్గాదివర్ణము తద్వర్గానుస్వారములకెల్ల సంజ్ఞయగునని 'అణుది త్సవర్ణ

స్య చా ప్రత్యయః' అను పాణినీయ సూత్రము చెప్పుచున్నది. అట్టి సంస్కృత సంప్రదాయమె యిచట వాడఁబడినను నచ్చాంధ్రమున నన్నయప్రయోగ ములలో విసర్గద్వితీయ చతుర్థములును ఇకారమును లేమిం జేసి ప్రకృత సూత్రములోని చ శబ్దము చజలకు మాత్రమే సంజ్ఞ యగునని గ్రహింప వలయును.

ఎత్వాత్వములకు యతిమైత్రి లేమిం జేసియు సంస్కృతాంధ్రములు రెంటను నెత్వయోగమునఁ దాలవ్యతయె వెలయుచుండుటచేతను నట్టి యాచ్ఛిక తాలవ్య చజలకు దంత్య చజలతోడి యతిమైత్రి కుదాహృతి లభింపనేరదు. ప్రాసమైత్రికి మాత్రమె యుదాహరణములు లభించును.

ఉ. ఇంచుకయేని పాపమున కెన్నఁడు రోయక యెల్లవారి బా।
ధించి మనుష్య మాంసములు దించును క్రొవ్వితి వాని నెల్లఁ గ్ర।
క్కించెద నీ మదాంధ్య ముడిగించెద నిప్పుడ కాలు ప్రోలి కే।
గించెదఁ జక్కనై నిలుము గిట్టి రణంబున రాక్షసాధమా॥

(భార. ఆది. ౭ ఆ. ౨౭౭ ప).

ఇఁక నత్వ వైశిష్ట్యమునందును సంస్కృత చజలు తాలవ్యములె యగును గాన, వానితో నత్వ విశిష్టాచ్ఛిక దంత్య చజలకు మాత్రము యతి మైత్రి విషయమున నయిత ముదాహరణములు లభింపవచ్చును.

ఆ. వె. అనఘ యిది సురాసురాంశావతార కీ।
ర్తనము దీని వినినఁ జవిలి భక్తిఁ।
జదివినను సమస్త జనులకు సఖిలదే।
వాసురాదు లిత్తు రభిమతములు.

(భారత. ఆది. ౩ ఆ. ౭౪ ప).

ఈ విషయమునే యహోబలపతి యీక్రిందిరీతిని వివరించి యున్నాఁడు.

"అత్ర త్త్యో దంత్య శ్చు రాద్యాయాం తాలవ్య శ్చుశ్చ మిథః అన్యో న్యంయతి ప్రాసయోః సవర్ణశ్చ భవేత్. "చదలేటి బంగారు జలరుహంబుల తూండ్లు భోజనంబులు మాకుఁ బువ్వుఁబోఁడి" ఇత్యాదిక మత్రోదా హార ణమ్. వక్ర చ వర్గస్యతు సంస్కృత చవర్గేణ దంత్య చ వర్గేణ చ ప్రాసమైత్రీ మాత్రమస్తి. ప్రాసే స్వరమైత్ర్యపేక్షాయా అభావా దితి జ్ఞేయమ్." (అహో. ౧౪౯ పుట).

"చఱకు = చెఱకు, జండా = జెండా, చాట = చేఁట, జాన = జేన, చాద = చేఁద, చాప = చేఁప" మున్నగు చోటులందు 'అత్వ విశిష్టము సాధువా? ఎత్వ విశిష్టము సాధువా?' అనెడి సందేహమును వారించుటకు

మాత్రమె ప్రకృత సూత్రమును సైతము చింతామణికర్త సూత్రించెనే గాని యాచ్ఛిక చజ లెట్టియెడల దంత్యములో యెట్టి యెడలఁ దాలవ్యములో యను విషయమును సాకల్యముగ వివరింపఁ దలఁచి సూత్రించి యుండలేదు. ఇతర వర్ణముల కట్టి స్థాన ప్రయత్నాదులను వివరింపక వీనికి మాత్రము చెప్పనేల యనియు,నట్టివి పలుకుబడివల్లను సంస్కృత వ్యాకరణాభ్యాసమువల్లను దెలియఁగలవనియుఁ దలంచియుండును. అట్లగుటనే "ఇ ఈ ఎ ఏ లంగూడిన చజలు తాలవ్యంబులు"(౮సూ). "అ, ఆ, ఉ, ఊ, ఒ, ఓ, ఔలంగూడినచజలు దంత్యములు."(౯సూ.)(బాలవ్యా.సంజ్ఞా.)మున్నగువిషయములను సూత్రింప లేదు. అట్లె కానిచో వక్రవంతములు తాలవ్యములని చెప్పియుండఁడు గదా. "ఏజఖ్యోవక్రః" అనుచొప్పున 'ఒ ఓ'లు సయితము వక్రములె యగుటచేతఁ దద్విశిష్ట చజలును దాలవ్యములె కావలసి వచ్చునుగదా. వెనుక నుదాహరించినరీతిని 'చాప=చేఁప' మున్నగు వానిలో 'అత్వమా? ఎత్వమా?' అను సందేహము పొడముట కలదుగాని, యెచ్చటనేనియు 'అత్వమా? ఒత్వమా?' అను సందేహము నొదవించు నుదాహృతు లుండ నేరవుగదా. ఆకారణము చేతఁ బ్రకృత సూత్రములోని వక్రశబ్ద మెత్వ మాత్ర పరమెయని యెన్న నగును.

మత్స్యార్థకమగు 'చాప' మున్నగు శబ్దముల వ్యావహారికోచ్చారణములోని చకారము తాలవ్యముగాఁ బలుకఁబడుచుండుట చేతను, నట్టి చకారాచ్ఛిక మగుటచేతను నచట 'చేఁప' అని పలుకవలెను గాని 'చాప' అని 'ఆ' కారముతోఁ బలుకరాదనియు నట్టి యత్వ వైశిష్ట్యమె యున్నచో నాస్తరణార్థక మగు 'చాప' శబ్దమునందువలె దంత్యోచ్చారణమె వెలసియుండుననియుఁ బ్రకృత సూత్ర ముపదేశించుచు సందేహనిర్ణయముఁ జేయుచున్నది. ఇట్లె "చెయ్వు, చెద్దు, చైదము" మున్నగు శబ్దములలోని చకారమును దాలవ్యముగనే పలుకఁబడుచుండుటఁ జేసి యద్దానిమీఁది స్వరము వక్రరూపమె గాని 'చైవు, చైది—చైదము, మున్నగు రీతి నుండెడి యుత్వ పూర్వాంశకమగు నైకారము కాదనియు గ్రహింపవలయును. అర్వాచీనుఁడగు పిండిప్రోలు లక్ష్మణ కవి వ్యావహారిక వాసనాబలముచేఁ బయి నియమము నుల్లంఘించి యచట నైత్వము నంగీకరించెనని యీ క్రింది యాతని ప్రయోగమువలన విశద మగుచున్నది.

"చైవుల సాకిరి చాయ మగఁడు" (ఆంధ్రనామ సంగ్రహము, దేవవర్గు).

(౫-౨౮)—అద్దంత్య ఇత్యాది చింతామణి సూత్రముచేత "చంద్రుఁడు" మున్నగు సంస్కృతసమ శబ్దములందును తాలవ్యతా శ్రుతిచే

ప్రాకృతే తద్భవే చాపి। చజౌ దంతభవౌ స్మృతౌ॥

నెత్వ విశిష్టతా భ్రాంతి కలుగునేమో యను తలంపున 'చజల' దంత్య తా లవ్యతా భేదము తద్భవ దేశ్యములందు మాత్రమె యని యథర్వణుఁడు విశదీకరించుచున్నాఁడు.

వ్యాఖ్య— ప్రాకృతి ఇత్యాది. ప్రాకృతే = ఆంధ్ర దేశ్యమందును, తద్భవేచాపి = వైకృతి శబ్దములందును, చజౌ = చజలు, దంతిభవౌ = దంత్యములుగ, స్మృతౌ = చెప్పఁబడినవి - అట్లని వీనికిఁ దాలవ్యత లేకపోలేదు - చప్పుడు, చాప, మున్నగువాని యుచ్చారణమున జిహ్వాయొక్క పార్శ్వములు దంతములను దాఁకుటయే గాక జిహ్వామధ్యము తాలువును దాఁకును. కావున నివి దంత్యములును దాలవ్యములును ననఁదగును. అట్లయినను గురు పాండవ వ్యవహార న్యాయమున వీనికి దంత్యములను వ్యవహారము కలుగుచున్నదని గ్రహింపవలెను. ఈ విషయ మీయథర్వ వర్ణోత్పత్తి వివరణ సందర్భమున విపులముగా విమర్శింపఁబడి యున్నది. (వి-౧౫౮).

ఈ యథర్వణ సూత్రమును బట్టి తత్సమ శబ్దములలోని చజలకు దంత్యత లేదని తేలుచున్నది. అట్లయినను సంస్కృతి చజలమీఁదఁ దెనుఁగు స్వరము నిల్చునపుడు వానియందు దంత్యోచ్చారణము వెలయుచుండుట చేత నవి దంత్యములు కానోపునని కొందఱు తలంచు చున్నారు.

"సంస్కృత సమములం దికారాంతము లయిన శబ్దముల యుపధా చజలు బహువచనంబు పరంబగు నపుడు దంత్యము లగును. ... ఉ. అర్చి - అర్చులు; రోచి - రోచులు; వీచి = వీచులు; రాజి - రాజులు; వాజి - వాజులు; మఱియు రాజశబ్దం బొక్కటి దంత్య యుక్తంబు కానంబడియెడి... ..." (బాల. సంజ్ఞ. ౧౦ సూ).

ఇట్లు చెప్పుటకన్న సంస్కృత చజలు ఆంధ్రలక్షణ విహిత స్వరముతోఁ గూడినపుడు దంత్యము లగునని చెప్ప టుచితము. ఆ పక్షమున రాజ శబ్దమును బ్రత్యేక నిపాతముగా నంగీకరింప నక్కఱలేదు. మఱియు బాలవ్యాకరణముచే సిద్ధింప నట్టియు వాడుకలో నున్నట్టియు "అచ్చులు" (స్వరములు) మున్నగు చోటులందలి దంత్యతయు సంగ్రహింపఁ బడును. గుప్తార్థ ప్రకాశికాకర్త యిచటి చకారము దంత్యము కాదనియు 'ముద్ర' అను నర్థములోని యిందలి చకారము దంత్యమనియు వ్రాయుట వాడుకకు సరిపడి యుండలేదు. 'అర్చులు' అను నప్పటి వాడుకలోని దంత్యతకు సాధుత్వము నిచ్చుటకును, 'అచ్చులు' అనుచోటి వాడుకలోని దంత్యతకు సాధుత్వము నియ్యకుండుటకును దగిన యుక్తి యేమియు లేదు గదా.

పయి విషయముల నంగీకరించుచుఁ త్రిలింగ లక్షణ శేషకర్త 'రాజు' శబ్దమునందలి దంత్య జకారోచ్చారణము దాని వైకృతత్వమున నిర్వాహ్య మగు నని కొందఱు తలంచెడి తలంపు నిట్లు సూత్రించెను.

"రాజువైకృతంబని కొంద ఱందురు." (అపుడుతత్సమంబు నందలి చజలు దంత్యములు కావనియూహించునది). ఉదా:—

తే. గీ. రాజుమాడుఁగఁ జెప్పంగ రాని కడిమి।
నీటియలఁ గుఱ్ఱమిన్న నొంచిరి లేటి మగల। (య. ౨ ఆ).

అనియిట్లచ్చాంధ్రకావ్య ప్రయోగమును జూపి యద్దాని వైకృతత్వ మును నిర్ణయించెను. ఇట్లీతఁడు ప్రత్యేక ప్రయుక్త రాజశబ్ద జకారమునకు దంత్యతను వైకృతత్వమున నిర్వహించినను సిద్ధసమాసరూప తత్సమశబ్దాంత గతరాజు శబ్దజకారమునకును బాలవ్యాకరణము చెప్పిన దంత్యత నంగీకరింపక తీరదని తలంచి యీక్రిందరీతిని సూత్రించెను.

"ఒకానొక చో జకారంబు భయంబు నగు" (ప్రౌఢ. సం. ౫) "శ్లేష యందు జకారమొక్కటియ యొకయర్థమున దంత్యమును వేఱొకయర్థమునఁ దాలవ్యము నయ్యెడు ననియర్థము."

"ఉదా—అకట పాండురాజ యశమెన్నవైతి" (రాఘ. ౧ ఆ). (ఇట జకారము భారతార్థమునందు దంత్యము. రామాయణార్థమునందుఁ దాల వ్యము నని యెఱుంగవలయు.)"

పయిరీతిని 'పాండురాజే' అనుసంబోధనములోని జేకారము దంత్యమే యని యంగీకరించెను. ఇట్లే భీమరాజే మున్నగు స్థలములందును వాడుకలో నున్న దంత్యతను బట్టి తత్సమములందును నిట్టియెడల చజలకు దంత్యత నంగీ కరింపక తీరదని బాలవ్యాకరణాను సారముగఁ బ్రౌఢవ్యాకరణకర్తయు నంగీ కరించెను. కాని, 'పాండురాజే, భీమరాజే, నోచేలు, వీచేలు, రాజేలు, (రాజి), వాజేలు,' మున్నగు తత్సమ శబ్దస్థలములలోని దంత్యత యప భ్రష్టమనియు నయ్యది యంగీకార్యము కాదనియు నచట, "పాండురాజు, భీమరాజు" మున్నగురీతిని దాలవ్యత నుచ్చరించుటయే సాధువనియు నప్పకవి యీ క్రిందిరీతిని జర్చించియున్నాఁడు.

"తే.గీ. దంత్య తాలవ్య చజలకు ధరణి వ్రాయు।
తెఱఁగు శుద్ధాంధ్రలిపిని భేదంబు కలిమి।
ద్వ్యర్థకృతులను దలకట్టు లనుచు నొకట।
నిదియు నొకదాన నదియును నిడఁగరాదు॥

(రాఘవపాండవీయమునందు)

ఆ. వె॥ ఎంచ వేట రారె యితరు లే మనసుతో ।
దానసంగసుఖము దప్పఁ ద్రోచి ।
తనర పాండురాజ యశమెన్న వైతతి ।
కూర్మిఁ దశరథశి కులము సోయ ॥ (౧ ఆ. ౨౯ ప.)

(పాండురి+అజయశము) (రామాయ.) [పాండురాజ+యశము.] (భార.)

వా॥" .. .. ఆంధ్రప్రకృతియందు దంత్యములు లేవు. గనుక శుద్ధసంస్కృతమైన పాండురాజ శబ్దమునందుఁగల జకారము తాలవ్యమే కాని దంత్యము కానేరదు. ఇది తెలియక కేవలాంధ్రములు దంత్యాక్షరముగా నుచ్చరించు వారిని లాక్షణికులనుటయు కాదు. అట్లగుటంజేసి కవితాప్రవర్తకులయిన వారు పరాజుగా రింతనట్టును విచారించి (తాలవ్యముగానే) ప్రయోగించిరి."
(అప్పకవి-౨ ఆ-౧౨౫-౧౨౬ ప. ౬౫ పుట)

బాలవ్యాకరణకర్తాప్రకాశకాదులు, పైయప్పకవీయ గ్రంథమునకును బాలవ్యాకరణమునందలి విషయములకును నైకమత్యము లేకుండ సరిపెట్టుటకుఁ దలఁచి యప్పకవి తాలవ్యమనుచున్నది 'రాజుఁడు' శబ్దసంబోధనమగు 'రాజ' యన్నదేగాని, 'రాజ' శబ్దసంబోధనమగు 'రాజ' అన్నది కాదనుచు, ఈ క్రింది కీర్తి వసంగతముగా వ్రాసియున్నాఁడు.

"ఇచ్చటఁ బాండురాజ శబ్దమునకుఁ బాండువనెడి మితినియందుఁ బ్రకాశించు మన్నవృత్తిస్థానంబు, నక్షత్రార్థంబున నుండె ప్రత్యయమువచ్చినది. కావున నిచ్చటి పాండురాజ శబ్దంబు "పాండురోగము ప్రకాశించువాఁడా" అనిన విశేషార్థమిచ్చును, కాని 'పాండు నామముగల రాజా' అనిన నృపాది విశేషార్థంబియ్య నేరదు. విశేషార్థకంబై ప్రసిద్ధంబైన రాజశబ్ద జకారంబు దంత్యంబని వ్యాకరణకర్తల తాత్పర్యంబు, విశేషణార్థకంబైన రాజశబ్ద జకారంబు దంత్యంబుగా నేరదనియే వారి తాత్పర్యంబు... . ...
"కాఁబట్టి భాగవతమునందును బాండురాజ శబ్ద జకారంబు తాలవ్యంబనియే యూహింపఁదగి వలయును. కావుననే యప్పకవిగారు తమగ్రంథంబునందలి ద్వితీయాశ్వాసమునందే నీపద్యంబునే యుదాహరించి 'శుద్ధసంస్కృతమైన పాండురాజ శబ్దంబునందు గల జకారము తాలవ్యమేకాని దంత్యము కానేరదు. ... ...' అని భాగవతార్థమునందును జకారము తాలవ్యమనియే సిద్ధాంతీకరించిరి క్రియావాచకమైన రాజు శబ్దంబుతో విశేషణార్థము నిచ్చునట్టి యీ పాండురాజశబ్దముయొక్క ప్రథమావిభక్తిరూపము 'రాముఁడు' అనునట్లు 'పాండురాజుఁడు' అనియే యుండవలెను. ఈ వ్యాకరణమందలి తత్త్వము పరి

చ్ఛేదములోని డెబ్బది యెనిమిదవ సూత్రము ప్రసిద్ధంబైన (రాజు) నృపాది విశేష్యార్థక రాజశబ్దమునకే చెల్లును" (బాల-గు- ప్రకాశిక-బాలవ్యాకరణపు సంజ్ఞా ౧౦ సూ. వ్యాఖ్య).

పై వ్రాత కేవలము అసంగతమనుటకు సందేహము లేదు. పాండురాజ శబ్దములోని జకారము శుద్ధసంస్కృతమగుటచేత నది సంస్కృతసంప్రదాయము చొప్పునఁ దాలవ్యమే కాని దంత్యము కాదని గదా యీతఁడు చెప్పుచున్నాఁడు. ఈగుప్తార్థప్రకాశికా కారుఁడు సాధించిన వ్యాఖ్యాతాత్పర్యమగు నప్రసిద్ధమగు రాజు శబ్దము మాత్రము శుద్ధసంస్కృతమనియు ప్రసిద్ధ రాజు శబ్దము శుద్ధసంస్కృతము కాదనియుఁ జెప్పుట యుక్తమా? [illegible] సిద్ధి తెలియఁ [illegible] చెప్పుట యన్యాయ్యము. ఉప్పుకవి ప్రసిద్ధ రాజు శబ్దము నుజ్జగించి యా సూత్రమున నప్రసిద్ధరాజు శబ్దమును గ్రహించె ననుట కించుకేని యాధారము కలదా?

మఱియు నీబాలవ్యాకరణ గుప్తార్థప్రకాశికాకర్త యప్పకవి మతము ననుసరించుచుఁ బ్రాకృతవ్యాకరణములోని [illegible] సూత్రసి "ఒకారౌక చౌ జకారౌ [illegible]" అను సూత్రమును [illegible] లోఁ [illegible] యుక్తిని [illegible] యున్నాఁడు.

"[illegible] [illegible] మునకు [illegible] తాలవ్య [illegible] బు [illegible] [illegible] బు. [illegible] బుగ [illegible] [illegible]? [illegible] [illegible] [illegible] [illegible]; తాలవ్యములుగా [illegible] [illegible] ము సంభవించును" (బాల-సంజ్ఞ ౧౦ సూత్రపు వ్యాఖ్య).

ఇట్లు చెప్పుచుట [illegible]? [illegible] 'ముఖే [illegible]' అని వానికి సావర్ణ్యము [illegible]! శ్లేషమున నిట్టి యైక్యము సుప్రసిద్ధము కాదా? [illegible] శబ్దములకును లఘు [illegible] శబ్దములకును శ్లేషమున [illegible] సుప్రసిద్ధములు కావా? "యమకాదౌ భవే [illegible]" అను సాహిత్య [illegible] సూక్తి చొప్పున వర్ణా [illegible] ములకును నైక్యానుసంధానము శ్లేషమునఁ బ్రసిద్ధము కాదా? ఇట్టి శబ్దాదిని [illegible] సామ్యము [illegible] భంగాభంగశ్లేష మెట్లు చదువ నగును? [illegible] [illegible] గ్రంథము నుభయార్థములందును [illegible] గా [illegible] గ్రంథమును [illegible] నలయునని యు నీక్రింది రీతిని జెప్పికొని యున్నాఁడు.

క॥ ఒక కథ వినియెడితఱి నే
నొక కథపై దృష్టి యిడిన నొకయర్థముఁ దోఁ
పక పోవుఁ గాన నేకా
ర్థకావ్యము లట్లట్లు విరచింపవలె నొక కథనొకటిన్॥

(రాఘవ. ౧ ఆ-౧౫ ప. పీఠిక.)

ఇట్టి నిట్లు వ్యవహారవశమున సంస్కృత చజలకు సాత్వత కిగ్గింపు డట్టి స్థితి నంగీకరించుటయా? అపభ్రష్టమని దాని నిరాకరించుటయా? యను విషయమును నిర్ణయించుటకు, దంత్య తాలవ్య చజలకు సామాన్యముగ నుచ్చరింపఁ బట్టించి యత్రతత్ర శ్లేషార్థ నిబంధనల మాత్రమే ప్రయోగింపు లుపచరించిరి. కాని, యొక్క మార్గమే నిర్ణయమున కాధారము నున్నది.

విభక్తి నిమిత్తకములగు మార్పులతోను దంతకమాత్రమునను సంస్కృత శబ్దములందు మార్పులైనను నవి వైకృతములనఁ బడును గాని, తత్సమములుగా నెన్నఁబడుట సంప్రదాయము కాదు.

'రాజు, మంచము' మున్నగు చోటులందుఁ గల్గిన దంత్యత విభక్తి నిమిత్తము కాదు. కేవి యట్టి దంత్యత వానికి వైకృతత్వాపాదకమగుచున్న దనుటకు సందేహము లేదు. కావున. 'వాంఛరాజు, మనుహరాజు, ఫన్నరాజు' మున్నగు సిద్ధసమాసములుగాను 'చంచులు, పాచులు' మున్నగు సామశబ్దములుగాని వైకృతములు కావచ్చి వానివాని యాకృతి సంస్కృత యప్పటి చెప్పిన ట్లపభ్రష్ట మనరాదు. కాఁగా వైకృతములని యంగీకరింపఁదగిన 'రాజు. పలరాజు, మంచము' మున్నగు శబ్దములలోని చజల దంత్యత సాధు వనియు, వైకృతము లనరాని 'ఫన్నరాజు. మనరాజు' మున్నగు తత్సమముల లోని చజలందు గల వాడుకలోని దంత్యోచ్చారణ మపభ్రష్టమనియుఁ జెప్పుటకు సంశయము లేదు.

మఱియు 'వాంఛరాజ' యను విశాఖల సంబోధనమునందు నెవ్వ రును 'రాజ' యను చోటునందువలె దంత్యముగాఁ బలుకు వాడుకయు లేదు. 'రాజీవ కులలోచన రాఘవ చంద్రరాజవాసిని.' మున్నగు మనుచరిత్ర పద్యములోని 'రాజవా' అను చోటి జకారమునువలెనే 'వాంఛరాజ' అనెడి సంబోధనమునందును దాలవ్యముగానే యుచ్చరించి జకారమును బలుకుట రూఢమైయున్నది.

(...) — ప్రకృత మనుసరింతము. "ప్రాకృతే తద్భవేచాపి" త్యాది ప్రకృతి సూత్రములోని ప్రాకృతశబ్దమునకును సమాసాలంకృత్యాదులు ప్రాకృతసమాజములు వైకృతపరముగానే యర్థముచేసిరి. కాని యద్దానికి

నా చెప్పినట్లాంధ్ర దేశ్యపరముగా నర్థముచేయుటయే యుక్తమని గ్రహింపవలయును.

ప్రకృతులనఁగా దేశీయులగు ప్రజలు. వారి సంబంధమైన దనఁగా వారి వాడుకలోని భాష ప్రాకృత మనఁబడును. ఈ పద్ధతినిబట్టి భాషాప్రపంచమెల్ల దేశ్యమే యనఁదగును. అట్లయినను తత్సమ తద్భవ దేశ్య విభాగమును బట్టి తత్సమ తద్భవేతరము దేశ్యముగా నెన్నఁబడుచున్నది. కాఁగా నెల్లభాషలలోను నట్టి దేశ్యభాషాభాగము సమయవాక్యమునుబట్టి ప్రాకృతమనుటలో, విప్రతిపత్తి యెంత మాత్రమును లేదు. కాన, ప్రకృతమున నాంధ్రభాషలోని పదములనుగూర్చి ప్రసంగించుచుండుటచేత నిచటి ప్రాకృతశబ్ద మాంధ్రదేశ్య పరమనుటకు సందేహము లేదు. ఈ విషయ మీసూత్రమున మిక్కిలి విపులముగా విమర్శింపఁబడియున్నది. (వి. ౭ ౨.)

ఇయ్యది వ్రాసిన పూర్వ సమయవాక్యమునుబట్టి ప్రాకృతశబ్ద మెల్ల భాషలలోను దేశ్యభాగమునకుఁ జెల్లుచున్నదైనను, నద తత్సమ తద్భవ దేశ్యాత్మకములగు మహారాష్ట్రీ శౌరసేనీ మాగధీ పైశాచీ ద్వితీయాపభ్రంశరూప భాషావిశేషములకు రూఢమై సంజ్ఞయై వెలయుచుండుటం జేసి యీ సంస్కృతమున నప్పకవ్యాదులు పదిలముగా భ్రమించి యీ క్రిందిరీతిని వివరించియున్నారు. అం దప్పకవి కవిసృష్టివిధే కారిక నుద్ధరించి గొంచనమై యుండుటం జేసి యథార్థమునుగనె యనిపించుచున్న యీ క్రింది యథర్వణకారికా వచనము నాతఁడు క్రింది రీతిని వివరించెను.

తే॥ "ప్రకృతులను రెంటిరెండు రూపముల నమరి ।
తద్భవములు ప్రత్యేక మాంధ్రంబు లగుచుఁ ।
చంద్రునకుఁ జందురుండని సంస్కృతమునఁ ।
జంద్దుఁడని ప్రాకృతమున సిద్ధమునను ॥

చందురు శబ్దము సర్థ సంస్కృత శబ్దమునకే యయిన తద్భవము గాని సంస్కృతముచేత నయిన ప్రాకృతమువలన నయినది గాదు.

చజౌ తజ్జే ప్రాకృతేచ దంత్యావేవ న సంశయః.

టీక ... ఇటను నథర్వణకారికా వచనముచేత నిదియు సంస్కృతజాతమైన తద్భవము గనుక మొదలనున్న చకారము దంత్యమయి తెలుఁగుచేయఁగా 'చందురుండు' అని యయినది ... ...'చంద్ర' అయెను. ఇది ప్రాకృతభాష గనుక నిదివఱకు చెప్పిన యథర్వణ వచనమున నాదినున్న చకారము దంత్యవర్ణ మాయెను. అనఁగా తత్సమము (ప్రాకృతసమము) చేయఁగా 'చంద్దుఁ' డని నిల్చెను. కాఁబట్టి యీ మాట సంస్కృతమునఁ బుట్టిన ప్రాకృతమున నే

యయిన తద్భవముగాని శుద్ధ సంస్కృతమున నయినదిగాదు.... ... ..." (అప్పక- ౧ ఆ. ౮౫) ('చంద్ర. చందురుడు' అనును ముద్రణము తప్పు).

ఈ యథర్వణోక్త వచనమును మనమున నిడికొని స్థలాంతరమున నప్పకవి యీ క్రింది పద్యమును జెప్పె ననవచ్చును.

తే॥ దంత్యములు నరవంకలు దైవభాషఁ ।
గనము; తాలవ్యములఁ దలకట్లులేవు * ।
ప్రాకృతము నందుఁ దద్భవ పదమునందు ।
దంత్యములె కాని తాలుజాతములు లేవు ॥
(*అత్వమైతెశిష్యమునఁ దాలవ్యములుండ వని భావము)

వ॥ వక్రమునకుఁ దద్భవము వంకగనుక నరవంకలనఁగాఁ గుఱుచ యెత్వములు ... ..." అప్పక- ౨ ఆ-౧౨౩)

అహోబలపతి పయి యథర్వణోక్త వచనము "ప్రాకృతే తద్భవేచాపి" త్యాది ప్రకృతసూత్రమును విమర్శించి పయి యప్పకవి యభిప్రాయముతోనే యీ క్రిందిరీతిని వ్రాసియున్నాఁడు.

" జాందము శౌరసేనీతత్సమః (ఇచటి 'తద్భవః' అనును ముద్రణము తప్పు) నతుతద్భవః. తథాహి. ప్రాకృతపది త్యతిదేశాత్. "ద్య య్య ర్యాం జ" ఇతిజాదేశః. 'దస్తస్య శౌరసేన్యా మఖో రచోస్తోరి' తి సూత్రేణ తస్య దాదేశే తద్రూపసిద్ధమ్. నచ తాలవ్య జకారేణ వైలక్షణ్యమ్ " ప్రాకృతే తద్భవేచాపి । చజౌ దంతభవౌ స్మృతా" విత్యథర్వణాచార్యేణోక్తత్వాత్. ప్రాకృతే=ప్రాకృతసమే ఇత్యర్థః ... ...ఏవంస్థితే జాందశబ్దః శౌరసేనీతద్భవఇతి సరస్వత్యోక్తమ్. తద్విచారమాంద్యనైవ. ప్రాకృతే తద్భవే చాపీత్యథర్వణ సూత్రే ప్రాకృతశబ్దస్య ప్రాకృతసమపరత్వం నరసింహ గ్రంథరీత్యావ్యాఖ్యాతమ్. వస్తుతస్తు ప్రాకృతశబ్దస్యప్రాకృతపరత్వమేవ. "చజౌతజ్జే ప్రాకృతే చ।దంత్యావేవ న సంశయ ఇత్యథర్వణాచార్య వచనాత్. (అహో ౧౨౭-౧౨౮ పుటలు).

ఇచటియహోబలపతి ప్రసంగము నరయఁగా నాతఁ డథర్వణోక్త వచనమును మహారాష్ట్రిప్రాకృత తద్భవ పరముగా నర్థము చేసినట్లు వ్యక్తమగుచున్నది. అట్లు కానిచో నథర్వణ జాథర్వణ వచనములు తుల్యమగు శబ్దరచనముతో నుండునపు డథర్వణోక్త పచనమునుబట్టి ప్రాకృతేతద్భవే చాపీత్యాది సూత్రములోని ప్రాకృతశబ్దము ప్రాకృతసమాంధ్రశబ్దపరము కాదనియుఁ బ్రాకృతభాషా పరమే యనియును బ్రసంగించియుండఁడు గదా. అథర్వణ ఫక్కి-కా వచనము తెనుఁగును గూర్చియె చెప్పఁబడినపు డందలి ప్రాకృత శబ్దమునకు సైతము ప్రాకృతసమ మర్థ మను నరసింహవ్యాఖ్యకుఁ బ్రతిబంధ ముండదు

గదా. ఇఁక నావచనము ప్రాకృతమునుగూర్చి చెప్పఁబడినదని గ్రహించినచో "మహారాష్ట్రోద్భవాం భాషాం ప్రకృష్టాం ప్రాకృతం విదుః" అను చొప్పున ప్రాకృతేచ = మహారాష్ట్రియందును, తజ్జే = తద్భవములలోను, చజౌ = చజలు, దంత్యావేవ=దంత్యములే" అనియర్థము చేయవచ్చును. తన్మూలమున ప్రాకృత భవములందలి చజలకు నరసింహ వ్యాఖ్యచే లభింపని దంత్యతయుఁ జెప్పఁబడినదగును. ఈ రీతి నప్పకవి వ్యాఖ్యాతలపక్షముల యభిప్రాయము లభిన్నములు కాఁగలవు. కాని వీరి యీ వివరణములను బట్టి తెనుఁగున 'వైకృతశబ్దములలో మాత్రమె 'చజ' లకు దంత్యత చెప్పఁబడినదని తేలుచున్నది. కాఁగా వీరిద్దఱి వివరణములనుబట్టియు నాంధ్ర దేశ్య పదము లందలి చజలకుఁ బ్రసిద్ధమయి యున్న దంత్యత యసిద్ధమగుచున్నది.

ఆంధ్ర దేశ్యములందు 'చజ'ల దంత్యత యలవాటయి యున్నపుడే వైకృతములలో నట్టిదంత్యత ప్రవేశించియుండు ననుట యుక్తముకాని దేశ్యమునలేని యుచ్చారణము వైకృతములలో గల్గెననుట యుక్తముకాదు. మఱియుఁ బ్రాకృతభాషయందు 'చజ'లకు దంత్యత గలదని చెప్పుట యుచితఁ బ్రసక్తమునుగాదు. ప్రాకృత సమములు నైతము వెనుక వివరించినరీతిని దద్భవములలోనివే యగుటచేతఁ బ్రాకృతసమములను గూర్చి వేఱుగఁ జెప్ప నక్కఱలేదు. మఱియు నాంధ్ర దేశ్యములందలి చజల దంత్యత రూఢమై యుండుటచేత వాని విషయమును జెప్పుట యత్యావశ్యకమైయున్నది.

కాఁగా"ప్రాకృతే తద్భవేచాపీ" త్యాది ప్రకృత సూత్రమునందలి ప్రాకృత శబ్దము నా వివరించినరీతి నాంధ్ర దేశ్యపరమె యనియుఁ బ్రాకృత భాషాపరముగాని ప్రాకృతసమ రూపాంధ్రపదపరముగాని కానేరదనియు గ్రహింపవలయును.

(౫౨౬)—**మఱియుఁ బ్రాకృతములో నీ దంత్యోచ్చారణము ప్రసిద్ధ**మయి యున్నదా యను విషయము పరిశీలింపవలసి యున్నది. నేఁటి మరాటీ భాషలో నీ దంత్యోచ్చారణము గలదని కాల్డువెల్లుదొరగారిక్రింది యర్థము నాంగ్లమున వ్రాసి యున్నారు.

"మరాటీభాషయందును దెలుఁగు భాషయందును చవర్గ ప్రథమ ద్వితీయ తృతీయ చతుర్థ వర్ణములు (మరాటీలో ఛ ఝ లు గలవు) ఇ ఈ ఎ ఏ ఐ స్వర యోగమునఁ దమకు సహజమగు సంస్కృతాది భాషా ప్రసిద్ధమైన తాలవ్యతతోనే యుచ్చరింపఁ బడును. కాని తద్భిన్న స్వరయోగమున సరళములుగా నుచ్చరింపఁ బడుచున్నవి. అనఁగా చకారము 'త్స' అనునదిగను జకారము'ద్జ' అనునదిగను బలుకఁబడుచున్నవి. ఇట్టి వింత యుచ్చారణ

మీ రెండు భాషలలో మాత్రమె యగపడుచున్నది. సంస్కృతములోఁ గాని తక్కినయే యుత్తర దేశపు భాషలలోఁ గాని యిట్టి యుచ్చారణము లేదు. ఈ యుచ్చారణము తెల్గునుండి మరాటీలోనికి వచ్చినదో, మరాటీ నుండి తెలుఁగులోనికి వచ్చినదో చెప్పుటకు నేను సాహసింపఁ జాలను. ఈ విషయమున నా రెండు భాషలకును సంబంధము గలదని మాత్రము చెప్పఁగలను." (కాల్డువెల్లు. రివైజ్డు ఎడిషను. ౧౪౧ పుట. ౪ పేరా.)

ఇట్టి వ్రాఁత కనుకూలముగా మహారాష్ట్రీప్రాకృత భాషలో నిట్టి యుచ్చారణ ముండెడిదేమో యనియూహించుటకీ క్రింది వరరుచి సూత్ర మించుక యవకాశము నిచ్చుచున్నది.

"చవర్గస్య స్పష్టతా తథోచ్చారణః"

చవర్గస్య యథా స్పష్ట స్తథోచ్చారణో భవతి. (భామహ వృత్తి)

(ప్రాకృత ప్రకాశము ౧౧ పరిచ్ఛేదము. ౫ సూ. ౧౭౮ పుట).

ఇట్లు మాగధీ భాషలో మాత్రమె చవర్గమునకు స్పష్టోచ్చారణము గలదని విశేషించి చెప్పుటచేతఁ దక్కిన ప్రాకృతములలో, నందును 'ప్రాకృత షట్క మూలభూత మహారాష్ట్రీ ప్రాకృతములో 'చ' వర్గము నకస్పష్టోచ్చారణమేదో కలదని తోఁచక మానదు. ఈ స్పష్టతాస్పష్టత లెట్టివో యిచటను నిరూపింపఁ బడలేదు; కాని పై సందర్భమును బట్టి మహారాష్ట్రీ ప్రాకృతములోని 'చ' వర్గమునకు స్పష్టత యనఁగా సహజమగు తాలవ్యతా రూప శుద్ధోచ్చారణము లేదనియు నస్పష్టత యనఁగా దంత్యత్వ తాలవ్యత్వ రూప మిశ్రోచ్చారణము గలదనియుఁ జెప్ప నగునా యని యాలోచింప వలసియున్నది.

ఇట్టి దంత్యోచ్చారణము మహారాష్ట్రీ ప్రాకృతమందే యున్నచో నయ్యది తదనుశాసన సందర్భమున వరరుచి సూత్రములలో నయినఁ జెప్పఁ బడి యుండవలదా? ప్రాకృత ప్రకాశమందే గాక యే ప్రాకృత వ్యాకరణములోను నట్లు చెప్పఁబడ లేదు. వెనుక నుదాహరించిన రీతి నాంధ్రభాషలోని వైకృత ప్రక్రియలో నట్టి దంత్య చజాదేశము చెప్పఁబడి యుండ లేదా? (౧౨౦ వి). "అలఘు ల (ల̇) కారస్థితి మహారాష్ట్రీ ప్రాకృతమునఁ జెప్పఁబడ కున్నను నద్దాని స్థితిని సిద్ధముగాఁ జేసికొని పైశాచీ ప్రాకృతమున నట్టియలఘుల(ల̇)కారమునకలఘు లకారాదేశము విధింపఁ బడినట్లు (ళోలః) యిచటనుచవర్గము యొక్క యస్పష్టోచ్చారణము మహారాష్ట్రీ ప్రాకృతమునఁ జెప్పఁబడకున్నను నద్దానిని సిద్ధముగాఁ జేసికొని యిట్లు మాగధియందు నస్పష్టోచ్చారణము విధింపఁబడె" నని సమాధానము చెప్పుట కవకాశము లేదు.

లకారము యొక్క యలఘూచ్చారణము వెనుక నుదాహరించిన రీతిని సంస్కృత భాషలోనే ప్రాకృతానుశాసన కాలమునాఁటికే ప్రసిద్ధమై యుండుటంజేసి ప్రాకృత వ్యాకరణములో నద్దానిని వేఱుగ నాదేశింప నక్కఱ లేకపోయెను - చవర్గము యొక్క యస్పష్టోచ్చారణ మట్లు సంస్కృతమున నుండెడి దని నిరూపించుట కవకాశ మేమియు లేమింజేసి పై రీతిని నలఘు లకార సామ్యమున సమాధానమును జెప్పుట కెంతమాత్రమును నవకాశము లేదు.

మాగధీ భాషానుశాసన సందర్భములో 'చ' వర్గమునకు స్పష్టోచ్చారణము గలదని చెప్పఁబడుట సైత మీ ప్రాకృత ప్రకాశము నందుఁ మాత్రమె యగపడుచున్నది. అట్టి విధానమె యావశ్యకమైన యెడలఁ దర్వాతి సిద్ధ హేమచంద్ర శబ్దానుశాసనములోఁ గాని షడ్భాషా చంద్రికాదీని ప్రాకృత వ్యాకరణములలోఁ గాని యట్టి చవర్గ స్పష్టోచ్చారణము సూత్రింపఁబడి యుండెడిదా? కాఁగా నా కాలపు మగధదేశీయ వ్యవహారమున 'చ' వర్గ మస్పష్టముగా ననఁగా శయ (చ=శ. జ=య) వర్ణాద్యుచ్చారణానంతర్యాది రూపముగా నుండుటచేత నట్టి వ్యావహారి కాస్పష్టోచ్చారణము గ్రాంథిక మాగధిలో నుండరాదని వరరుచి యట్లు సూత్రించెనని యూహింప నగును. అట్టి శవర్ణోచ్చారణసాంకర్యము కాలక్రమున 'చ్ఛ' కార స్థలమందు మాత్రము గ్రాంథిక నందుఁ జేరిఁ గావలయుఁ బ్రాకృత ప్రకాశికేతరములగు హేమాద్యనుశాసనములం దెల్ల చ్ఛకారమునకు 'శ్చ' అనునది యాదేశింపఁబడియున్నది.

"చ్ఛస్య శ్చోఽనాదౌ" (౮-౪-౨౯౫) మాగధ్యా మనాదౌ వర్తమానస్య చ్ఛస్య తాలవ్య శకారాక్రాంత శ్చో భవతి; గశ్చ (గచ్ఛ) పిశ్చిలే (పిచ్ఛిల) పుశ్చది (పృచ్ఛతి) లాక్షణికస్యాపి ఆవన్న వశ్చలే (ఆపన్న వత్సల) ... ." (సిద్ధ హేమచంద్ర శబ్దా)

"చోఽనాదౌ శ్చః" (౩-౭-౩౭)

అనాదౌ వర్తమానస్య లాక్షణిక స్యాలాక్షణికస్యచ చ్ఛస్య శకార సహిత చకారో భవతి. పిచ్ఛిలః = పిశ్చిలే. లాక్షణికస్య—ఆపన్న వత్సలః = ఆవన్న వచ్ఛలో = ఆవణ్ణ వశ్చలే. వృక్షః = వచ్ఛో = వశ్చే. ఇత్యాద్యూహ్యమ్." (షడ్భాషా చంద్రిక, మాగధ్యనుశాసనము ౧౮౬ పు.)

ఇట్లు నూతనముగా వాడుకనుండి గ్రహింపవలసిన దానిని గ్రహించి హేమాదులు తెక్కడ వ్యావహారికాపభ్రష్టోచ్చారణములను వివరించుట (వరరుచివలె) యనావశ్యకమని తలంచి మాగధిలో చవర్గ స్పష్టతా విధానమును జేయమాని రని గ్రహింప నగును.

మఱియు నస్పష్టత యనునపుడు పయిరీతిని సమానస్థానిక వర్ణాంతరో చ్చారణ సాంకర్యము గలదనుట యుక్తముగాని భిన్నస్థానిక వర్ణాంతరో చ్చారణ మిశ్రణ మున్నదనుట యుక్తము కాదు. ఇంతియగాక వరరుచిచెప్పిన మూ గధిలోని యా స్పష్టత సయితము చవర్గ సాధారణముగా ననఁగా ఇకార సాధారణముగాను సకల స్వరయోగ సాధారణముగాను జెప్పఁ బడుటం జేసి యట్టి స్పష్టత, వర్గ పంచమేతర చవర్గీయములందు మాత్రమె 'ఇ ఈ ఎ ఏ ఐ' స్వరేతర ప్రాణయోగమున మాత్రమె నేఁటి మరాటీ భాషలో వెలయు చున్న దంత్యోచ్చారణ రూపమయిన స్పష్టతా భావమునకుఁ బ్రతియోగి యని యూహించుట సరిగాయి యుండనేరదు గదా.

పరిశీలింపఁగా నీ దంత్యోచ్చారణము ద్రావిడ భాషలనుండియే మరాటీ భాషలోఁ బ్రవేశించినదని తోఁచుచున్నది. ఇట్టి దంత్యోచ్చారణము తమిళమునను నాంధ్ర కర్ణాటములందును బ్రచురముగ నగపడుచుండుట చేతను గౌడ భాషలలో నొక్క మరాటీ భాషయందు మాత్రమె యది వెల యుచున్న దనుటచేతను నట్టి యుచ్చారణమా ద్రావిడభాషల సంపర్కము ననె మరాటీలోఁ బ్రవేశించె నని చెప్పుట మిక్కిలి యుక్తమయి యుండును.

(౫_౨౭)—కాల్డువెల్లుగారు బాగుగాఁ బరిశీలింపక యీ దంత్యో చ్చారణము "ఆంధ్రము, మరాటీ, అను భాషలలోమాత్రమె గలదని చెప్పి యున్నను నియ్యది తమిళ కర్ణాటములలో సయితము విశాలముగ వ్యాపించి యున్నదని చెప్పవచ్చును.

తెనుఁగునందలి చకారము మీఁద 'అ ఆ ఉ ఊ ఒ ఓ ఔ' లు నిల్చు నపు డద్దాని యుచ్చారణమున దంత్యత యున్నను దాలవ్యతయు మిశ్రితమై యుండును గాని కర్ణాటభాషలో నట్టియెడల నది కేవల దంత్యముగనే యనఁగా సకారముగనే సాధారణముగా మాఱిపోవుచున్నది. 'అందును బదాది నట్టి చకారము మిక్కిలి తఱుచుగ సకారరూపము నందిపోయినది. "చలుకు = కిం విమోచనే, చాళిసు = చాంచల్యే, చాడ్ = రాహా, చక్కలి = దంతురతా భావే" అని యిట్లత్యల్పసంఖ్యాక ధాతువులు మాత్రమె కర్ణాట శబ్దమణిదర్పణ ధాతుపాఠములో నగపడుచున్నవి. సకారపరిణామ మందినవన్నియో మిక్కిలి యధికముగా వెలయుచున్నవి. 'ఇ ఈ ఎ ఏ' లతోఁ గూడిన చకారములం దిట్టి సకార పరిణామము కన్నడమున సాధారణముగ లేదనవచ్చును. తమిళమున ద్విత్వస్థలములు ననునాసిక యుక్తస్థలములును దప్పఁ దక్కినచోటులం దెల్ల "చ"వర్ణము దంత్య సకారముగానే పలుకఁబడుచున్నది. తమిళభాషలో సకార లిపి లే నందున నీ యుచ్చారణము నాడుకలో మిక్కిలి కలుషితమై

ఇది శ్రీమదాంధ్ర భాషానుశాసన ప్రథమ ద్వితీయాచార్యాంధ్రవ్యాకరణ సామ్రాజ్యధుర్య నన్నయభట్టార కాథర్వణాచార్యకృత నన్నయాథర్వణీయాఖ్య లక్షణ గ్రంథరాజంబునందలి సంజ్ఞాపరిచ్ఛేదంబున మొదటిభాగము సంపూర్ణము.

యున్నది గాని "అ ఆ ఉ ఊ ఒ ఓ ఔ" లతోఁ గూడినపుడు చకారము దంత్యసకారముగాను "ఇ ఈ ఎ ఏ" లం గూడినపుడు దాలవ్య శవర్ణము గాను బలుకఁబడుచున్నదని చెప్పవచ్చును.

పయి సందర్భమునుబట్టి ద్రావిడభాషలలో నుచ్చారణ సౌలభ్యాపేక్షచే సరళోచ్చారణము వచ్చినపుడే తమిళ కర్ణాటములలోని సరళతర మనఁదగు నీ సకారోచ్చారణమును దెలుఁగు దంత్యచకార దంత్యజకార దంత్య శకారోచ్చారణములును నచ్చియుండు ననియుఁ గాలక్రమమున నట్టిద్రావిడ సకారోచ్చారణము మరాటీభాషలో సైతము చేరెననియు నిర్ణయింపనగును.

ఇది దంత్యతాలవ్య చ జ ప్రకరణము.

ఇది శ్రీవత్స సగోత్ర పవిత్ర శ్రీమద్వేంకటాంబా ముఖలింగేశ్వర విద్వత్పుత్త్ర శ్రీమచ్చింతామణ్యుపాఖ్య షడ్దర్శనీపారంగత నారాయణాఖ్య పండిత కవీంద్ర శమనిచయాగంప గురుప్రకాండ పాదపద్మ మధుకర వివిధప్రబంధ శాస్త్ర గ్రంథ నిర్మాణ... ర్శన వీరసింహమంజరీ ప్రబంధ సుమ సమర్చి తా... వాగ్దైవత వజ్ఝల చిన సీతా రామస్వామి శా... విరచిత సీతారామ పండితీయాపాఖ్య వైయాకరణ పారిజాతాఖ్య నన్నయాథర్వణీయ వ్యాఖ్యానమున సంజ్ఞా పరిచ్ఛేదమందలి ప్రథమ భాగము సంపూర్ణము.



International Telugu